
వేదాంగాలు

నిఘంటువు

ఆంధ్ర వాచస్పత్యము - 1


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050006100


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

ఆంధ్రవాచస్పత్యము

అను నీయకారాది

ఆంధ్ర ప్రతిపదార్థ పర్యాయపద నిఘంటువు

శ్రీ శ్యామలకామశాస్త్రీయము.

ఆంధ్రవిద్యావాచస్పతి

కొట్ర శ్యామలకామశాస్త్రిచే

వ్రాయఁబడినది.

ఆకారాది ఔకారాంతమువఱకుఁగల

మొదటి సంపుటము.

కొట్ర శ్యామలకామశాస్త్రి అండ్ సన్స్,

వారిచే ప్రకటితము.

కరప, కాకినాడ.

శ్రీ లక్ష్మీ ముద్రాక్షరశాల, జగన్నాధపురం, కాకినాడ.

1938.

శ్రీ ఆంధ్రవాచస్పత్యము.



కృతిభర్త్రి : కొట్ర సుబ్బమ్మగారు.
(భర్త : జగన్నాథశాస్త్రిగారు.)



కృతికర్త :
కొట్ర శ్యామలకామశాస్త్రి.



కృతికర్తపుత్రుఁడు :
కొట్ర మాణిక్యసుబ్రహ్మణ్యశాస్త్రి.

FOREWORD.

There has been no comprehensive dictionary in the Telugu Language upto this time. The Government has not undertaken this responsibility, though it is getting a Tamil lexicon published; nor has any Literary Society shouldered the burden. The Surya Raya Andhra Nighantu has no doubt been under contemplation and preparation for over two decades, but so far even its first volume has not come out. It is therefore encouraging to find Sjt. Kotra Syamala Kamasastry garu publishing a much needed and long over-due exhaustive Telugu dictionary.

The author has already had previous experience in Telugu lexicography, having been the collaborator of his father's work, Lakshminarayaniyam. The present work is a much more comprehensive one with greater scope. It not only includes a much larger number of words than any purely Telugu or Sanskrit-Telugu dictionary now in existence, but also has got certain special features of its own. It is a dictionary of synonyms and antonyms. The author has also included technical and scientific words found in Telugu books for which there has so far been no provision made in any Telugu dictionary, though attempts at times have been made for the publication of a Telugu Scientific Glossary, as such. The present dictionary will be of great use also to all authors and writers in Telugu. Scientific phraseology in Telugu is still in a nebulous state and it is therefore necessary that there should be at least one such dictionary including all the scientific words so for used in Telugu Literature, which are none too many.

The author has given the various shades of meanings for each word both in Sanskrit and Telugu separately and has also quoted authorities from standard Telugu Literature wherever necessary. Further, the author has incorporated also several alien words which are in current use in Telugu parlance and journalism, though not as yet adopted in

orthodox literature. Most of such words, it will be found, are from Hindustani and are generally common to all Indo-Aryan languages. Hundreds and thousands of these words have long been current coin in Telugu also, and for historical reasons have come to stay, how-ever much certain orthodox scholars may try to avoid them. We cannot ignore the hard fact that about 80 lacs of our Telugu brothers are resident in the Nizam's dominions, and about 70% of their Telugu vocabulary is really Hindustani. The use of Hindustani words in the South Indian vernaculars is bound to increase owing to the gradual spread of Hindi as our National Language. The author has introduced several other innovations like illustrative diagrams for convenience of reference and thus tried to make the dictionary as exhaustive and as useful as it is possible for any individual to make.

It is also a matter of great satisfaction that he is trying to be within easy reach of the ordinary man's purse. Considering the quantity of the work, labour, skill and trouble involved in the compilation of such a huge work, the price fixed is certainly very moderate.

The author deserves our congratulations and every encouragement for his courage and pains in undertaking such a monumental work.

Cocanada,
20th Sept, 1934.

Komanduri Satakopachary,
M. A., B. L.,

శ్రీ

ఆంధ్రవాచస్పత్యము.

పండితాభిప్రాయములు.

మహారాజరాజశ్రీ రావుసాహెబ్ గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు

పర్లాకిమిడి. ప్రస్తుతము రాజమహేంద్రవరము.

(ఆంధ్రవాచస్పత్యమునకు నెం 1 రు చందాదార్లు).

బ్ర. శ్రీ. ఆంధ్రవిద్యావాచస్పతి కొట్ర శ్యామల కామశాస్త్రులవారి సన్నిధికి.

నే. గిడుగు వేంకట రామమూర్తి అనేక నమస్కారములు చేసి చేయుంగల విన్నపములు:—

మహాశయా, మీరు రచించి ప్రకటిస్తూఉన్న ఆంధ్రవాచస్పత్యమును గురించి నా అభిప్రాయము తెలియజేయ వలసినదని నన్ను కోరినారు. అయితే, అక్కడక్కడ గ్రంథము కొంచెము పైపైనచూచి చెప్పేవారి అభిప్రాయమునకు ఏమి విలువ ఉంటుందని నేను గ్రంథమంతా చూడలేక, ఊరుకొన్నాను. గాని మీఆజ్ఞ దాట శక్యముకాకుండా ఉన్నందున, నేను చూచినవిషయములు ఆధారముగా నా ఆశయము మనవిచేయుటకు సాహసించినాను.

మీవాచస్పత్యములో పొరపాటులుకొన్ని ఉన్నా, ఇప్పుడున్న నిఘంటువులలో ఉత్తమ మయినదని చెప్పడానికి జంకను. శబ్దరత్నాకరములో, తప్పులు లోపాలు వేలున్నవి. అట్లే శ్రీ సూర్యారాయాంధ్ర నిఘంటువులోనున్నా. మీ పుస్తకము ఆబాలగోపాలము అందరికి ఉపచరిస్తుంది. సూర్య. నిఘంటువు సంస్కృతము చదువుకొనే వారికోసము రచించినదట; పండితుల సందేహాలు తీర్చగలదట. అయినా దానిలో లేనిమాటలు అనేకము వాచస్పత్యములో ఉన్నవి; తైపారువేసి, చూచి, మరీ చెప్పుతున్నాను.

అదేమోకాని, సూర్యా. లో ఇంగ్లీషు మొదలయిన అన్యదేశభాషలలోని మాటలు— తెలుగువారి వాడుకలో ఉన్నవే—చేరలేదు "ఇంగ్లీషు" అనే మాటయినాలేదు. "ఆంగ్లము" అనేదీలేదు, శబ్దరత్నాకరములో "ఎకరము" "ఇన్ స్పెక్టరు" మొ॥వి వందలున్నవి. వాచస్పత్యములో అన్యదేశ్యాలువేలున్నవి. ఆంధ్రసారస్వతములో "ఇంగ్లీషు" మాటలు చేరినవే; వాంప వింకిలో ఉన్నవి. ఇంగ్లీషు నిఘంటువులో—సామాన్యమయిన దానిలోనే—"ఇండియా", "హిందూ" మొ॥వి ఉన్నవి ఈలోకములోనున్న ప్రఖ్యాతభాష లన్నిటనుండిన్ని ఇంగ్లీషులోచేరిన శబ్దాలున్నవట! వాడుకలో వేరుదన్ని ఉన్నమాటలు భాషయొక్క అంగములే కాక తప్పదు.

ఇకను, నేటివ్యవహారమందున్న మాటలు, గ్రంథాలలో లేనివాని, గ్రామ్యాలుగా పరిగణించి త్యజించిన ఆంధ్రసాహిత్యపరిషత్తువారు ప్రకటించినట్టి సూర్యారాయాంధ్రనిఘంటువులో వాడుక మాటలుకొన్ని తప్పి దారిదూరినవి, ఏలాగుననో; మీరు "లక్ష్మీనారాయణీయము" లోనే "చాలా" మొ॥ శబ్దాలు చేర్చియున్నారు వాచస్పత్యములో బుద్ధిపూర్వకముగానే "వాడుక మాటలు" అనేకముగా స్వీకరించి, "భాషాపరిణామము" "భాషాపరివర్తనము" మొదలయిన సిద్ధాంతములను అనుసరించిన వారయినారు

భాషా పాండిత్యము పరిపక్వమయి ఉన్న ఫ్రాన్సు, ఇంగ్లండు, జర్మనీ దేశములలో రచితమయిన నిఘంటువులు క్రమేణ చక్కబడుతున్నవి. ముప్పై ఏండ్లక్రితం అచ్చుపడ్డ ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు డిక్షనరీ మొదటి సంపుటంలోని లోపాలూ దోషాలూ తొలగించి మరి ఒకసంపుటము ఇప్పుడు ప్రకటించినారు ఆనిఘంటు రచయితలు మనతెలుగుభాషలో "పాండిత్యము" అనదగిన ఫలము లభింపజేసే కృషి ఎవరూ ఇంకా మొదలు పెట్టలేదు. విశ్వవిద్యాలయాలలో అట్టికృషికి అనుకూల్యముగా ఇంకా ఏర్పడలేదు అట్టికృషి ఇంగ్లీషుభాషా విషయమున ఇంగ్లండులో 1830 వ సం॥ మొదలుకొని జరుగుతున్నది. మన తెలుగు భారతమయినా నిర్దుష్టముగా పరిష్కరించగల పండితులు ఇంకా ఆవిర్భవించలేదు ఇంగ్లీషు నిఘంటువుమాదిరిని 1912 వసం॥ లో తమనిఘంటువు రచింపబూనుకొన్న సాహిత్య పరిషత్తువారి పాపము తజ్జ్ఞులకు హాస్యాస్పదముగా కనబడినది సూర్యారాయ నిఘంటువుకున్నూ ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు నిఘంటువుకున్నూ హస్తిమశకాంతరమున్నది

మీవాచస్పత్యము నిర్విఘ్నముగా సమాప్తిపొంది మీకున్నూ ఆంధ్రలోకమునకున్నూ కీర్తిని సంపాదించుగాక.

రాజమహేంద్రవరం.
2—3—1938.

ఇట్లు,
సే. గి॥ వేం॥ రామమూర్తి.

మహోపాధ్యాయ, మధ్వ శ్రీకాశీ కృష్ణాచార్యులుగారు,

అవధాని శిరోమణి, గుంటూరు. (12—1—38).

బ్రహ్మశ్రీ, కోట్ర శ్యామలకామశాస్త్రిగారు రచించిన "ఆంధ్రవాచస్పత్యము" అనెడు నిఘంటురత్నము, ఔకారాది పదాంతమువఱకును నొకసంపుటముగా ముద్రితమయి నాకడకు వచ్చినది. దానిని నేను దాదాపు పూర్తిగాఁజూచితిని. ఏతద్గ్రంథకర్తలొనర్చిన శ్రమ సార్థకమగుటయేగాక, ఈనిఘంటువువలన నవశ్యలభ్యమగు లాభము నొందవలసిన వారు ఆంధ్రభాషాభిమానులందఱునైయున్నారు. ఇతర నిఘంటువులలో లేని విశేషములెన్నియో యీనిఘంటువునందుంటచే, నిది సంస్కృతాభ్యాసముగల విద్వాంసులకుఁగూడ మహోపకారకమని నాదృఢాభిప్రాయము. ఈకాలమున నిట్టి నిఘంటువులే అత్యవసరములు.

ఆశయము.

విద్వాన్ శ్యాడీ వేంకటశాస్త్రిగారు.
శ్రీ సారస్వత పరిషత్తు

మాడుగుల.
12-2-1938.

శ్రీయుత కొటని శ్యామల కామశాస్త్రి లిఖితాంధ్ర వాచస్పత్యనామక సంస్కృత నిఘంటు కాంతర్గతాకారాద్యకారాంత ఈకారాది ణకారాంత శబ్ద సర్వస్వసమన్విత ప్రథమ ద్వితీయ భాగస్థ విశేషవిషయముల నవలోకించి మొత్తముమీఁద గీర్వాణవాచస్పత్య పీయూష లోకన సంజనితా మందానందానంత సంతోషిత స్వాంతుండనయి యేతద్గ్రంథకర్తృపాండిత్య సామర్థ్యంబుల నపరిమితములుగఁ బరిగణింపఁగలిగితి.

అంతర్న్యస్త విశేషముల నాగ్రంథ రాజమే ప్రేక్షకుల కనేకముఖంబుల నత్యంత మనోజ్ఞముగ నుద్ఘోషించుచుండుటంబట్టి మఱల నేనకాగ్ర్యముపన్యస్తి విస్తరభీరుత్వమున భావించితి.

శ్లో. సారస్వతాదివిజ్ఞానసర్వస్వయాస్త్రిలార్ణవః ।
వాచస్పత్యంథవేత్త్వశ్రీవిజ్ఞపాత్యంసదాముదా ।
విజ్ఞానసమ్పదాంధామసప్రియామస్సవాదుర్గుణాః ।
తస్మాన్మాన్యమిదంతేషాంవిద్యావజ్ఞానసాధనాత్ ॥

ఆంధ్రవిద్యావాచస్పతి శ్యామల కామశాస్త్రిగారికి, అభినందనసభ.

(ది 7-1-38 తేది $4\frac{1}{2}$ గం. నుండి 7గం. వఱకు.)

ది8-1-1938 ఆంధ్రదినపత్రిక
14వపారటనుండి

మదాస్సు,
జనవరి 8 —

“ సర్వవిధముల నిరాధారముగనున్న ఆంధ్రభాషాభివృద్ధికై ఇరువది సంవత్సరముల దుర్భర పరిశ్రమతో శ్రీ ఆంధ్రవాచస్పత్యమను అకారాది పరిశిష్ట పదార్థ పర్యాయ పద నిఘంటువును తయారుచేసిన ఆంధ్రవిద్యావాచస్పతి కొటని శ్యామలకామశాస్త్రిగారిని అభినందించుటకు నిన్న సాయంకాలము పచ్చయ్యప్ప కళాశాల ఆంధ్రవిద్యార్థిసంఘమువారి యాజమాన్యమున బహిరంగసభ జరిగెను. సభకు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు చాలామంది హాజరైరి.

బ్రహ్మశ్రీ. విద్వాన్ టి. విశ్వనాథశాస్త్రిగారు సభకు అధ్యక్షత వహించిరి

ఆంధ్రభాషాభివృద్ధికి ప్రముఖులు చేసిన చేయుచున్న కృషిని సభాధ్యక్షులు వివరించిరి. విజ్ఞానసర్వస్వము గ్రంథరూపమున తయారుచేయుటకు శ్రీయుత కాశీనాథుని నా

శ్వరరావు పంతులుగారు చేయుచున్న కృషిని వీరు ప్రశంసించిరి. ఆంధ్రభాషాభివృద్ధికై కీర్తివాంఛలేకుండా పాటుపడుచున్న శ్రీయుత పంతులుగారికి చిరాయురారోగ్యములు ప్రసాదింపవలెనని వీరు దేవుని ప్రార్థించిరి. ఆంధ్రవాచస్పత్యము పండితులకు పరమానందమైనది. విద్యార్థులకు వియత్సురభి యైనది. పాఠశాలలకుఁ బారిజాతంబైనది. కళాశాలలకుఁ గల్పతరువైనది. పుస్తకభాండాగారంబులకు నిస్తుల నిధానంబైనది. కవులకు చింతామణి. నిఘంటువులకెల్ల నిరుపమానశిరోమణి. ఆంధ్రపుస్తకంబుల కమూల్యాభరణము. ఇందువాడుకపదములలో ప్రతిపదార్థములు, అర్థములు, పర్యాయపదములు, తద్విశేషార్థ నిఖిలపర్యాయపదములు, ప్రత్యర్థములను, భాషాభాగాదులు, ప్రకృతివైకృతులు, రూపాంతరములు, వ్యాకరణాద్యంశములు, నాటకలక్షణములు, ఛందోలక్షణములు, కావ్యలక్షణములు, న్యాయములు, జాతీయములు, సంఖ్యానామకపదములు, ప్రయోగాధారములగు లోకోక్తులును గలవని కామశాస్త్రిగారు తమ గ్రంథమునుండి నిదర్శనములను సభవారికి చూపించిరి. ఆంధ్రలోకము తమ గ్రంథమును స్వీకరింపవలెనని విన్నవించిరి.”

☞N. B.—విద్యార్థులును, ఉపాధ్యాయులును నిఘంటుకర్తగారు చేసిన పరిశ్రమకు శ్రీ భగవంతుఁడు వెంటనే తోడ్పడి నిఘంటుముద్రణము పూర్తిగావించుగాక యని ప్రార్థించుచు నిఘంటుకర్తగారిని కొనియాడిరి. వెంటనే ఉపాధ్యాయులును, విద్యార్థులును చందాదార్ల మగుచున్నామని హెచ్చరించిరి. సభ జయప్రదముగా జరుగుటకు తగు యేర్పాట్లుగావించిన శ్రీ పచ్చయ్యప్ప పాఠశాలాధ్యక్షులను శ్రీ శ్యామల కామశాస్త్రిగారు ప్రశంసించిరి. సభకరతాళధ్వనులతో ముగిసినది.

ఆంధ్ర విద్యా వాచస్పతి కొట్ర శ్యామల కామశాస్త్రిగారికి.

అభినందన సభ. (ది 16-2-1938).

కనగాల, రేపల్లెతాలూకా (గుంటూరు).

సర్వవిధముల నిరాధారముగనున్న ఆంధ్రభాషాభివృద్ధికై ఇరువది వత్సరములు అహోరాత్రములు దుర్భరపరిశ్రమగావించి ఆంధ్రవాచస్పత్యమను అకారాది ప్రతిపదార్థ పర్యాయపదనిఘంటువును తయారుచేసిన ఆంధ్రవిద్యా వాచస్పత్యాది బిరుదాంకితులగు బ్ర. కొట్ర శ్యామల కామశాస్త్రిగారిని అభినందించుటకు కనగాల జాతీయ బాలభారతి గ్రంథాలయమువారి యాజమాన్యమున బహిరంగసభ జరుపఁబడినది. సభకు పండితులును పాఠశాలల ఉపాధ్యాయులును, గ్రామస్థులును, డాక్టర్లును, విద్యార్థులును మున్నగువారు పెక్కుమంది హాజరైరి.

ఉభయభాషాప్రవీణ శ్రీమాన్ వేదాల వేంకట తాతాచార్యులవారు

సభకు అధ్యక్షత వహించిరి.

"ధనుర్విద్య కర్జునునివలె" సాహిత్యవిద్యకు [illegible]లై నిర్వహించుచుండిన శ్రీ శ్యామల కామశాస్త్రిలవారి "ఆంధ్రవాచస్పత్యము" యొక్క కృషిని అధ్యక్షులు విశేషము ప్రశంసించిరి. మఱియు భాషాపోషకులు వదాన్యశేఖరులునగు మహారాజులు చేయింపవలసిన పనిని శ్రీశాస్త్రిగారొక్కరు నడుముకట్టిచేయుట వింతలలోని గొప్ప వింతయనియు, ఈ మహనీయకోశ మాంధ్రమండల మాబాలగోపాలము స్వీకరింపఁదగినదనియు, ఇట్టి మహాకార్యమునకుఁబూనుకొనిన శ్రీ శాస్త్రిగారికి భగవంతుఁడు చిరాయురారోగ్యములు ప్రసాదింపవలెననియు అధ్యక్షులు దేవునిప్రార్థించిరి. కవిపండితులు డా॥ కోటంరాజు కోటీశ్వరరావు పంతులుగారును, డాక్టరు ముక్కామల సోమసుందరరావు పంతులుగారును, అధ్యక్షుల ఉపన్యాసమును బలపఱచిరి. శ్రీ శ్యామల కామశాస్త్రిగారు పూర్వపు విద్యావిధానమునకును, ఇప్పటి విద్యావిధానమునకును హస్తిమశకాంతరము గలదుగాన యిప్పటి విద్యావిధానమునకు వెంటనే మార్పుగలిగించి పూర్వపురీతిని ఆంధ్రనామసంగ్రహము మున్నగు తెలుఁగునిఘంటువులను, అమరము మున్నగు సంస్కృత నిఘంటువులను ప్రారంభవిద్యగా నేర్పఱచిన యెడల భాషాభివృద్ధికి కారణమగునని విన్నవించుచు తమ "ఆంధ్రవాచస్పత్యము" లోని విషయములను సోదాహరణపూర్వకముగ నుపన్యసించి సభ్యులనానందాబ్ధినోలలాడించిరి. కస్తూరి కుటుంబరావు పంతులుగారియొక్కయు అధ్యక్షులయొక్కయు అంత్యోపన్యాసములతో సభ జయప్రదముగా కరతాళధ్వనులతో ముగిసినది.

——

బ్రహ్మశ్రీ పండిత, సోమంచి సూర్యనారాయణశర్మగారు. కరప. (19-8-87.)

నిఘంటు సామాన్యమువలెఁగాక పీఠికాకారులవాక్ప్రకారమిందు గొప్పవిశేషముగలదు. సహృదయులకోశవిజ్ఞానసర్వస్వపుఁ బోఁకయునోఁచేటకది యొక్క హేతువు. పెక్కేల? తమ దాల్చిన ఆంధ్రవిద్యావాచస్పతీత్యాది మహద్బిరుదావళిచే నీబృహత్కోశమునకును ప్రకృతకోశోద్ధతిచే స్వకీయఘనబిరుదజాలమునకును సార్థకత సమకూర్చు సదుద్యమమియ్యది సర్వధాస్తవనీయము.

చాలినన్ని పరికరములులేకున్నను శ్రీమంతులయాశ్రయముఁబడయకున్నను ఏసమాజమో ఏజమీదారుఁడో పూనుకొనవలసిన—ఆంధ్రభోజునకైన నచిరాచరణ సాధ్యముకాజాలని—ఈమహోద్యమమున కేవలసామాన్య ప్రజాసాహాయ్యమునందుగల విశ్వాసముతో స్వధర్మరతులై వారధిదాఁటిన వీరపావనికైవడి భాషాసాగరముఁ దరింపనుఱికిన యుపహాయకూరులీయన. కాఁగాక! అనల్పలమున వీరికృషి ఫలవంతమగు శుభసూచనా సౌరభ మితఃపూర్వమే మాఘ్రాణపర్వమాయె. "క్రియాసిద్ధిస్సత్త్వేభవతి" కదా.

ఏతత్సత్కృతి దేశభాషాభిమానుల యథాసత్కృతినందుఁగాక! శ్రీశ్యామలకామశాస్త్రిగారికి సత్కీర్తిసంధాయక మగుఁగాక!!

ఉభయభాషాప్రవీణ, బ్రహ్మశ్రీ మూలా సూర్యనారాయణశాస్త్రిగారు,

విజయనగరము.

ఆర్యా! నమస్కారములు.

"భారతిరామ కథార్థముల్ విభా । సిలఁగనగంటి పండొలిచి చేతికి నిచ్చినరీతి" (కళాపూర్ణోదయము) "లక్ష్మీనారాయణీయము"ను శుద్ధాంధ్ర ప్రతిపదార్థ పర్యాయపద నిఘంటువును బాల్యమున వ్రాసినవిూకు నేఁడు "ఆంధ్రవాచస్పత్యము"ను ప్రతిపదార్థ పర్యాయపద నిఘంటువును ఉభయభాషలయందును సమకూర్చుటయనఁ "గొట్టిన పిండియయ్యె." ఎన్ని వేలు ఖర్చుపెట్టినను - ఎన్ని లక్షలువ్యయము చేసినను - పర్యాయపదనిఘంటువులీ వఱకాంధ్రమండలమున వెలువడి యుండలేదు గదా !

ఇప్పట్టున మన మాతృభాషకును మనదేశభాషకును పర్యాయపద నిఘంటువులేని లోటు మందీర్చి "నిత్యకళ్యాణముఁ, బచ్చతోరణమునై జనులందఱునుల్లసిల్లఁగన్" (విజయవిలాసము) అనురీతిని భాషాచతురుల కెంటినొసఁగి పున్నెము గట్టుకొనన వారలు మీరలేగదా ! మీరు కృతకృత్యులును సుకృతులునునైరి నేఁడుగదా ఆంధ్రమాతగర్భము ఫలించినది. మీకృషి పున్నమ చంద్రుని పగిది చిరస్థాయి యగుఁగాక ! ! !

మహారాజశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహము పంతులుగారు,

రాజమహేంద్రవరము. (29_4_1938).

మహారాజశ్రీ కొట్ర శ్యామలకామశాస్త్రిగారు విరచించుచున్న "యాంధ్రవాచస్పత్యము" మహానిఘంటువును నేను చదివించుకొని వినుచున్నాను.

ఇది 'యాంధ్రవాచస్పత్యము'ను పేరేగాని 'సంస్కృత వాచస్పత్య' మనిగూడ చెప్పవచ్చును. ఆంధ్ర గీర్వాణ భాషలయందుఁగల శబ్దజాలము చాలమట్టుకీ నిఘంటువున నర్థములతోను ఉదాహరణములతోను పర్యాయపదములతోను మఱియెన్నియో విశేషాంశంబులతోను వివరింపఁబడియున్నది.

ఆంధ్రసారస్వతమునకీ గ్రంథము మహోపకారకమని చెప్పుట కే సందేహమును లేదు. వీరిప్రయత్నము మిక్కిలి శ్లాఘాపాత్రమైనది. చిరశ్రమైక సాధ్యమైన యీగ్రంథమునకు ఆంధ్రమహాజనులు తగు ప్రోత్సాహమిచ్చి యాదరింతురుగాక !

మహారాజశ్రీ వాడ్రేవు శేషగిరిరాయకవిగారు, మేనేజరు హిందూ ఎయిడెడ్ గరల్సుస్కూలు, మడికి, చొప్పెల్ల. రామచంద్రపురం తా॥ (20-4-1988)

బ్రహ్మశ్రీ ఆంధ్రవిద్యావాచస్పతి కొట్ర శ్యామలకామశాస్త్రి మహాశయులకు సానమస్కారపూర్వకముగా నర్పించిన యభినందనపద్యములు

శా. తూచాతప్పక వాంధ్ర సంస్కృతపదా ♦ స్తోకంపు సద్వ్యార్థముల్
ప్రాచీనాధుని కావ్యశేష కవితా ♦ భావానుషంగంబుగా
వాచస్పత్యము నాకు నంటునొకరిం ♦ పన్ జన్మసాఫల్యమై
యాచంద్రార్కము నంత మొందిని యశం ♦ బార్జించితో! చాలదే ॥

క. కరకంగలదీకోశము
కలకంగల దఖిలశాస్త్ర ♦ గ్రంథార్థములన్
కరపంకజ సంశోధన
కరమై కవిలోకకల్ప ♦ కముసై చెలఁగున్.

ఉ. ఈమహనీయ కోశమటు ♦ లేమహనీయుఁడు కూర్పఁగల్గె "ము
న్నీ మహి రెండు బాసలకు ♦ "నేనె సమర్థుఁడ !" నంచుఁగూర్చితో
శ్యామలకామశాస్త్రి ! నిను ♦ సంభవ మొందిన యాంధ్రమాతయుం
బ్రేముడిఁగన్న మాతయును ♦ బెంచిన మాతయు నెంతధన్యలో !!

మహారాజ శ్రీ, కవిశేఖర, భోగరాజు నారాయణమూర్తి పంతులుగారు. టీచరు. యమ్, ఆర్, కాలేజ్; సంస్థానకవులు. విజయనగరము.

విద్వదవతంసమా !

తమ యాంధ్రవాచస్పత్యము నన్నద్భుతానంద పరవశుంజేసినది. భాషాపోషకులు, వదాన్యశేఖరులునగు మహారాజులు వేలకొలఁది విచ్చించుచుండఁగొందఱు విద్వాంసులు సంవత్సరములకొలఁదిఁబనిసేయుచుఁగొనసాగింపవలసిన యీమహాకార్యమును, 'ధమర్విద్యాకర్షుసునిం' బోలు సాహిత్యవిద్య కసహాయశూరులై నిర్వహింపఁబూనిన మిమ్మాంధ్రదేశము వేనోళ్ళ శ్లాఘించుచున్నది. తమకోశము కేవలము కోశమాత్రమ్మగాక, విజ్ఞానసర్వస్వము లెఱుంగున వివిధవిషయ వివరణవిజ్ఞాన విపులంబై, భాషకుఁజిరకాలమునుండియుఁ దొలంగనికొఱంత నచిరకాలముననె తొలఁగించినది. మీమహోద్యమము నిర్విఘ్నముగఁగొనసాగుఁగాక !

ఉ॥ ఈ మహనీయకోశము న ♦ హీనపరిశ్రమ కోర్చి కూర్చియా
సోమ దివాకరంబగు య ♦ శోవిభవంబును గొంటివెన్నియో
నోములు నోచి గాంచిన త ♦ నూజుఁడవై తివి తెన్గుమాతకో
శ్యామల కామశాస్త్రి బుధ ♦ సత్తమ ! నీకుఁజిరాయురున్నతుల్.

శ్రీ వేదమూర్తులైన బ్రహ్మశ్రీ కొట్ర శ్యామల కామశాస్త్రిగారికి.

నమస్కారములు.

ఆర్యవర్యా,

మీచే రచింపఁబడిన "ఆంధ్రవాచస్పత్యము" నేటివఱకు ప్రచురింపఁబడిన మూఁడుసంపుటములను చూచితిమి. చాల ఆనందము కలిగినది. ఇందనేక శబ్దరత్నాకర మొక్కటియే తెనుఁగు భాషకు ముఖ్యముగ శరణ్యమైయుండెను. సూర్యారాయ నిఘంటువొక్కటి బయలుదేరినది వింటిమి కాని, నేఁటికి కాంచుభాగ్యమబ్బదయ్యెను. విజ్ఞానసర్వస్వమును వ్రాయఁగంకణము కట్టుకొనెడి విబుధవరేణ్యులకు—మీ ఆంధ్రవాచస్పత్యము కుడిభుజము కాఁగలదు. ప్రకృతులకు వికృతులు కూర్చఁబడినవి. పర్యాయపదములీయఁబడినవి. లోకోక్తులు-న్యాయములును చేర్పఁబడినవి. ఇవియవియననేల ? ఈ వఱకు నిఘంటువులలో లేనియాంశము లెన్నెన్నియో యిందున్నవి. పుణ్యక్షేత్రముల నామములనుగూర్చి వ్రాసినట్లే—చారిత్రకముగాఁ బ్రసిద్ధికెక్కిన ముఖ్యనగరరాజముల పేళ్లనైనను చేర్చిన ఇంకను బాగుండెడిది. ఉదా:—కలకత్తా (కాళీఘట్టము). తరువాత అన్యదేశీయములైనను-మహమ్మదీయ స్త్రీయనెడి అర్థమిచ్చు-బీబీ-బాబు. ఇట్టి శబ్దములనుకూడ కూర్చుదురుఁగాక. ఇకార్యము అనుబంధమున జరిగినను జరుగవచ్చును. ఏమైనను ఆంధ్రవిద్యావాచస్పతీత్యాదిబిరుదాంకితులగు మీచే రచింపఁబడిన ఆంధ్రవాచస్పత్యము సాహిత్యమును సంపాదించుకొను విద్యార్థులపాలి కామధేనువై—కవీశ్వరులపాలి కల్పవృక్షమై ప్రకాశించుననుటలో నతిశయోక్తి లేశమయినను లేదు. ఇట్టి గ్రంథరాజముల రచింపను ప్రకటింపను పరమేశ్వరుండు మీకు చిరాయురారోగ్యైశ్వర్యములఁ బ్రసాదించుఁగాక.—

ఇట్లు, బుధజనవిధేయులు.

1. N. Virabhadraswamy, బి. ఏ., యల్. టి.-హెడ్మాస్టరు—మ్యునిసిపల్ హైస్కూలు, విజయనగరము. ది 16—6—38 సం॥

2. వ్యాసావజ్ఝల సత్యనారాయణమూర్తి. మ్యునిసిపల్ హైస్కూలు తెనుఁగుపండితుఁడు అనకాపల్లి.

శ్రీ

ఆంధ్ర వాచస్పత్యము.

పండితాభిప్రాయములు.

సరసచతుర్విధ కవితా సామ్రాజ్యధురంధరులు, బ్రహ్మశ్రీ నాదెళ్ళ
పురుషోత్తమ కవిగారు, బందరు.

చ॥ బిరుదములెన్నియేనయును § పెద్దగు శ్యామల కామశాస్త్రి, సు
స్థిరతర దీక్షనూని యొక § శ్రేష్ఠ నిఘంటువొనర్చె సూర్య రా
ణ్ణరపతి వావిళాన్వయుల § నైపుణినీయది మించెఁగాదె ! యీ
శ్వర కరుణాసమృద్ధికిని § సామ్యమెదా ? నియోద్ధియేకదా.

క౦॥ కడుకడిమిది వెలుకడి యీ
పుడమిని వ్యాపింపఁగనుత § భూరియశంబే
ఈఁడె యంకఁగాంచుఁ గావుత !
నడఁగెను భాషాభిమాను § లానుకానంగన్.

కవిభూషణ గోరుగంతు అచ్యుతసూర్యనారాయణ శర్మగారు.
కొత్తపేట.

మ॥ అమరాధీశుని యంతవాఁడొక సహా § యత్వమ్ముసన్ వర్తిలన్
సుమనస్సంఘముతోడు గానమరతన్ § జొప్పారియున్ వ్రాయలేఁ
దమరాచార్యుఁడు దీనిఁబోలఁగల దీ § వ్యత్కోశమేనాఁటి కాం
ధ్రమునంగాదల యాద్యయందయినఁద § ద్యం బాంధ్రవాచస్పతీ !

మ॥ ఎవరోజ్జ్వలము సెట్లువాడిరో యటుం § చేకొగ్రి చిత్తంబులోఁ
గవిరాడ్గ్రంథములన్ విమర్శనముగా § గాలించి తత్సార భూ
తవచోరత్నములన్ని యేర్చి మన యాం § ధ్రంబందుఁ గోశంబు నిం
తవిశేషంబున వ్రాసినారె యెవరై § నన్ మున్ను విద్వన్మతీ !

మ॥ "ఆంధ్రపదాకరం" § బాదిగా గోశంబు లెందుఁ గోరిక దీర § నలరుచున్న
సముధి కోగాధమా § "శబ్దరత్నాకరం" బందు నిచ్చెలు వోల § లాడుచున్న
సరసలోకాదృత § "శబ్దార్థచంద్రిక" యందు సంతతమాట § లాడుచున్న
మారిసన్నుత "లక్ష్మీ § నారాయణీయంబు" నందు సేర్పసమాట § లాడుచున్న

తే॥ గీ॥ యాంధ్రభాషావధూటి య § య్యమరభాష
కీడు గాఁజేల దయ్యనీ § విపుడు క్రొత్త
కొత్తఁబలుకులఁ బలికించి § కోశమిట్లు
మర్పకుండిన యాంధ్రవా § ఙ్మయధురీణ!

శా॥ కావ్యజ్ఞానములేని వాఁడెయయినన్ § గానీ తెనుంగందునన్
భవ్యంబైనఁగవిత్వముం బలుకఁగా § వాంఛించు చేనిన్ భవత్
సృష్టంబైన నిఘంటురాజమున వా § చస్పత్యముం జూచుచో
దివ్యచ్ఛబ్దపరంపరల్ దెలిసి సం § ధించున్ లసత్కావ్యముల్.

కం॥ మిముబోటి పెద్దలిటు కో
శమొలాపాదించి తగవా § సంగినఁగాదే
కమిఁదీర నాంధ్రభాషా
కుమారులింపార వాడు § కొనుట సుధీంద్రా!

వైయాకరణ చిలుకూరి చల్లయ్యశాస్త్రిగారు. కంచుమర్తి.

కం॥ వాచస్పతి వీవగుటను
వాచస్పత్యముఁ దెనుఁగునఁ § బలికితి వాద్యన్
వాచస్పత్యము వ్రాసెను
వాచస్పతి యెంతు రమరి § బాసమువారే.

గీ॥ ఏపదార్థములందు లో § టెంతలేక
సౌమనస్యంబు వాటిల్ల § సకలశబ్ద
ములను జేరిచి కూరిచి § పోల్కిలేని
యిట్టి కోశంబు రచియింప § నేరికగును.

తే॥ గీ॥ గాలికింబోవు మాటల § గట్టిపెట్టి
సంస్కరించి నిఘాఢిఁగో § శమును కూర్చి
కవికుమారుల పలుకుల § కలవు చూపి
యాంధ్రవాఙ్మయ జలధి పెం § పొరిచావు!

కం॥ శ్రీరమణుఁడక్షయముగని గ్రు
పోరస మొల్కఁగను నాంధ్ర § వాచస్పత్యం
బారూఢ విబుధ గౌరవ
హైరంజిలం గాఁత! ధరణి § నైరిదవయునఁగా.

బ్ర॥ రావూరి చిట్టివేంకట సుబ్రహ్మణ్యముగారు. బి. యె., బి. యల్.,
రా జ మ ం డ్రి.

శా॥ ఆనందాబ్ధిని నోలలాడితిని భా § షా! మీదు ప్రజ్ఞావిశే
షానూనంబగు సత్క్రియాఫలము "వా § చస్పత్యమం" గాంచి భా
షా నవ్యోత్తమ ముఖ్యభూషణము వి § జ్ఞానాధిసర్వస్వముల్
నానాసత్పదముల విస్తరణముల్ § మాన్యాతి సుశ్లాఘ్యముల్.

ఉ॥ ప్రాకటరీతి నాబుధుఁడు § ప్రాజ్ఞులు మెచ్చనుతింప శబ్దర
త్నాకరముల్ రచించి తిరిద § శబ్దములేగను నేఁడు నిత్యన
వ్యాకృతినున్న యాంధ్రమున § కయ్యదిచాలనిదయ్యె నింతలో
మీకృతి యిట్లుపుట్టుట స § మీకృత పుణ్యముగాదె భావమున్.

ఉ॥ మీరలు బంధులోకతన § మిమ్ము నుతించుట కాదురాజస
త్కారమునన్ ఫలింపఁదగు § కార్యముగాని మఱొంటఁగాదు మీ
పేరుపుచేసదీక్షమెయి § నిర్వహణంబొనరించి కావ్యతో
దారయశో విశేషమున § ధన్యతఁగాంచిరి యాంధ్రభూమిలోన్.

మ॥ అతుల ప్రాభవ వైభవోన్నతుఁడు కూ § ర్మారాయభూపాలుఁడా
యతనిర్మాణ విధానదక్షతనసం § ఖ్యార్థంబు వెచ్చించినా
మితనానార్థనిఘంటురాజమును ని § ర్మింపంగ లేఁడాయెనే
కత మో నేఁటికిఁగూడ మీరలది చ § క్కంగఁ జేసినారొక్కరుల్

గీ॥ ఎంతకాలమో గతియించె § నింతదనుక "సూర్యరాయాంధ్రకోశంబు" § కార్యనిలయ
ప్రాంగణము దాఁటవేలేదు § రాజవర్యుఁ డెంతవెచ్చించినను § దురదృష్టమేమొ!

గీ॥ అట్టియెడననన్యసా § హాయ్యమునను పరిమిత ద్రవ్యసంపత్తి § బహుళకష్ట
సాధ్యమైన యీకార్యంబు § సకలవిషయ పూర్ణముగ నిర్వహించిరి § పూన్కితోడ.

చ॥ ఆప్తులయిన మాదృశుల § కందఱకున్ సతతంబుగర్వ సం
ప్రాప్తికిఁ గారణంబయిన § యత్నమునన్ చరితార్థులౌచు సం
తృప్తిమెయిన్ సరస్వతికి § తీరనిలోపము శీఘ్రమేదిశా
వ్యాప్తి నిఁబొంది మీకృతి ము § దావహమయ్యెడు! నాంధ్రకోటికిన్.

తే॥ గీ॥ సతమితోధికమున సర § స్వతికి సేవ
సలుపమీ కాయురారోగ్య § ములనొసంగ
సకలలోకైక నాధుని § చరణపద్మ
ములను సతత నమస్కార § ముల భజింతు.

సంస్థానకవి, సత్యవోలు కామేశ్వరరావుగారు, కిర్లంపూడి.

చ॥ ప్రభువుల యాఁత శేమునిలు § వంబడఁజాలక తూలిభావుల్
ప్రభఁ జెడుచుండ నీదునన § పద్యనిఘంటువు వింతవైద్యుఁడై
యుభయ పదంబులంబలు బ § లోన్నతిఁగూరిచి నిల్వఁబెట్టి దా
నభయ మొసంగుచుండె దశ § యద్దిర! శ్యామల కామధేనువే!

మహారాజరాజశ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు.

C. R. REDDY.

Padma- Prabhasa.
Chittoor (N. A)
16—1—1935.

ఆర్యా!

తమచే విరచింపఁబడుచుండు "యాంధ్రవాచస్పత్యము" అమూల్యమైన నిఘంటువు. దీనిచే వారలు మాతృభాషకుఁ జేయుచుండు కృషి వర్ణనాతీతము. ఇదియెంతయు సమగ్రమైన సంహిత. ఈ మహాగ్రంథము కారణముగ తమకు నమర్త్యకీర్తి సంఘటిల్లుననుటకు సందేహము లేదు. కృతి నిర్విఘ్నముగ నవిరామముగఁ బరిపూర్తిఁ జెందుఁగాక !

బ్రహ్మశ్రీ ఆంధ్రవ్యాసనిపుణ, బాలకవిసింహ, సాహిత్యసరస్వతి, పండితేత్యాది అవ్వారి సుబ్రహ్మణ్య శర్మగారు, వంగిపురము, ప్రత్తిపాడు P O. గుం॥ జి॥

బ్రహ్మశ్రీ 'ఆంధ్రవిద్యావాచస్పతి, కావ్యనిధి, జ్ఞానగుణాకర, సాహిత్యసరస్వతి, ఆంధ్రవాఙ్మయమహోదధి.' విబుధాభిరాములగు కొట్రు శ్యామలకామశాస్త్రిలవారి సముఖమునకు, మహాశయా ! నమస్కారములు.

తమరాదృతిమెయి పాముఁబంపిన "యాంధ్రవాచస్పత్యము" 1, 2 సంచికలు 24-11-1934 వ తేదీని యందినవి. పరమానందించితిని అమూలాగ్రము తిరుగఁజేసికొని పఠించితిని. తమరిట్టి మహాకార్యమునకు జీవితమును వినియోగించుటఁ గడులగ్గు. శబ్దరత్నాకరము, శబ్దార్థచంద్రిక గాఁగల నిఘంటువులీ వాచస్పత్యమువలెఁ బర్యాయపదముల బహుళములుగాఁ జూపలేదు. కవికుమారుల కయ్యది గడుకలిమగా నున్నది. తమ నిఘంటురాజ మద్వితీయమనుండక బోధనాపద్ధతిగలె నున్నది. ఎట్లన; పే 102 జీలో వ్రాసిన "అనుప్రాసము సం. వి. అ. పుం. శబ్దసామ్యముఁ గలిగి యుండునట్లు చెప్పిన యొక శబ్దాలంకారము: చూ, అలంకారము. 3" అనుదానికి 171 పేజీ యందు లిఖించిన నీక్రిందియలంకారము సంబంధముఁ గలిగి యున్నది.

"అలంకారము. సం వి, అ. పు. 1. శైసేత: చూ, భూషణము. 2; 2. సరిగమాది వర్ణసందర్భము: చూ, స్వరము. 2; 3 అలంకారములు రెండు విధములు.—1. శబ్దాలంకారము, 2. అర్థాలంకారము; శబ్దాలంకారములు.—అర్థము విచారించక శబ్దమువినఁగనే చెవులకింపుగా వినఁబడునవి. ఇందులో ననేక భేదములుఁగలవు. 1. ఛేకానుప్రాసము, 2. వృత్త్యనుప్రాసము, 3. లాటానుప్రాసము, 4 యమకము—ఇందు పదయమకము—పాదయమకము—ముక్తపదగ్రస్తము—సింహావలోకనము, 5. అంత్యానియమము. 6. పునరుక్తవదాభాసము. మొదలయిన. అనుప్రాసము మొదలగునవి. అర్థాలంకారములు:—అర్థము ప్రధానముగాఁ గలిగి కావ్యశోభాహేతువులైనవి. 1. అతద్గుణము, 2. అతిశయోక్తి, 3. అత్యుక్తి, 4. అధికము, 5. అనన్వయము, 6. అనుగుణము, 7. అనుజ్ఞ, 8. అనుమానము, 9. అన్యోన్యాలంకారము, 10. అపహ్నవము, 11 అప్రస్తుతప్రశంస... ....విధురము ఉపలాలకము, ఉల్లాసితము. 7=69; అం. 4. అష్టాదశపదార్థములలో నొకటి: చూ, అష్టాదశపదార్థములు." ఇవ్విధమగు సంబంధముఁగలిగి పర్యాయపదములతో [illegible]

పారిభాషికపదములతోను, చిత్రపటములతోను రూపొందుచున్న తమ యాంధ్రవాచస్పత్యము తమ "యాంధ్రవాచస్పతి, సాహిత్యసరస్వతి" బిరుదములకుఁ దగియున్నది.—చిత్రపటములు ప్రయోజనకారిగా నేమొ యను సందేహము. తీసివేయుఁడని చెప్పను —మీయిష్టము.

నేను "ఉపమానేయములు." అను శీర్షికమున 'అంధకరదీపికాన్యాయము, అంధకూపన్యాయము, తిలతండులన్యాయము' గాఁగలవానిలో నెనుబది న్యాయములను సేకరించి గ్రంథరూపముఁ జేయవలయునని సంకల్పించి తత్ప్రయత్నమున నుంటిని. తమ యాంధ్రవాచస్పత్యమున యుపమానేయన్యాయములు బహుళములుగా నుంటం జేసి మత్ప్రయత్నమును విరమించితి.

వారిశబ్దనిఘంటు స్వరూపమునకు. తమ నిఘంటువునకుఁ గొన్ని విషయములందు భేదాభిప్రాయములుఁ గన్పట్టుచున్నయవి. అయినను నతురాభ్యాసుఁడైన యాంధ్రవ్యుత్పత్తి సులభముగా బోధపడునట్లు వాచస్పత్యమింత కడుసంతసము. "సమానానాముత్తమశ్లోకో౽స్తు" అను సూక్తి తమపట్ల సార్థకము. తమపూనిక సర్వదా దిగ్విజయమగుఁగాక! ఆంధ్రరాష్ట్రమున, ఆంధ్రుల ప్రతిగృహమునఁ దమ వాచస్పత్యము గృహలక్ష్మివలె కాఁపురముచేయుఁగాక! వినోదినిగా వినోదముఁ జేయించుఁగాక! చంద్రికవలెఁ బ్రకాశించుఁగాక! నమస్కారములు.

బ్రహ్మశ్రీ జనమంచి సీతారామస్వామిగారు, ప్రధానాంధ్రపండితుఁడు, మ్యునిసిపల్ హైస్కూలు, అనకాపల్లి.

విపశ్చిద్వరేణ్యా!

మీనిఘంటుపద్ధతి నన్నద్భుతానంద రసనిమగ్నుఁగావించినది. ఆయుత్తమగ్రంథము భవదాంధ్ర గీర్వాణ భాషావైశారద్యమునకు నిదర్శనమై, పండితులకుఁ బరమమిత్రమై, విద్యార్థులకుఁ గామధేనువై, కళాశాలలకుఁ బెన్నిధానమై, పాఠశాలలకుఁ జింతామణియై యాంధ్రహస్తముల కమూల్యభూషణమై, గ్రంథాలయములకుఁ గల్పతరువై, నిఘంటువులకు శిరోరత్నమై, వరాజిల్లునని నేను విశ్వసించుచున్నాను. గుణగ్రహణ పారీణులును, భాషాభిమానులును, మహాకార్యసాహాయ్యాచరణ తత్పరులునగు నాంధ్రులెల్లరుఁ దప్పక మీకు సముచితప్రోత్సాహముఁ గలిగించి చరితార్థులగుదురు గాక! సర్వేశ్వరుఁడు మీసదుద్యమమును సఫలీకృతముఁ గావించుగాక!

బ్రహ్మశ్రీ నాదెళ్ల సుధాదక్షిణామూర్తిశాస్త్రిగారు, బందరు.

మిత్రమా!

మున్ను తెన్నుమాలిన దేశ్యపదముల యడవిందడవి శుద్ధాంధ్ర పర్యాయపద జాలంబులం జేర్చి కూర్చియున్న కృతహస్తులగు మీకు బహుళనైఘంటిక కావ్యాధారసంయుతముగా "ఆంధ్రవాచస్పత్యము"ను నిర్వహించుటయున్న 'గొట్టినపిండి' కాదా!

ఇంకనిది యఖిలాంధ్ర శబ్దపర్యాయ పదోద్ధారకమును, మహాకవి ప్రయోగాధార స్ఫారకమునౌట రచయితలకుం బఠితలకుం గూడ మహోపకారమును లక్ష్మీనారాయణ యశస్స్మారకమునై యాంధ్రభాషాయోషావక్ష హారాయమానంబుగా ధారుణీతలంబున నలరారఁదగియెడు.

శా. భూపాలుల్ యశమున్వణిక్కులు ధనం బుంగోరి రూకల్ప్రతిం
బూనంగానది యర్థసాధ్యమగుట న్నూత్నంబుగా నేర్చెనే!
యీనైఘంటిక మర్థసాధకముగా నింపున్ బ్రయత్నించు న
[illegible]

శ్రీ భారతీతీర్థప్రధాని
శ్రీయుత బుఱ్ఱా శేషగిరిరావుగారు.

విజయనగరము.

బ్రహ్మశ్రీ కొట్ర శ్యామలకామశాస్త్రిగారు ప్రకటించుచున్న "ఆంధ్రవాచస్పత్యము"ను చదువుచున్నాను. శబ్దనిర్వచనములు చాలా జ్ఞానదాయకములుగా నున్నవి. ఇది కేవలము నిఘంటువుగానే కాక విజ్ఞానసర్వస్వముగ కూడ ఉపయోగపడఁగలదని చెప్పవచ్చును.

విజయనగరము శ్రీ శ్రీ శ్రీ మహారాజావారి ఆంగ్లేయకళాశాల, ఆంధ్రగీర్వాణభాషాధ్యాపకులు శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులవారు, దాసన్నపేట, విజయనగరము.

తూర్పుగోదావరిజిల్లా కాకినాడపుర సమీపమునన్న కరప యను గ్రామమందు నివసించు కేటు బ్రహ్మశ్రీ కొట్ర లక్ష్మీనారాయణశాస్త్రిగారు తమ యపారవైదుష్యపారావారపరీవాహముగా "లక్ష్మీనారాయణీయము" అను స్వనామాంకితమగు నొక అచ్చతెనుఁగు నిఘంటువు రచించి ఆంధ్రలోకమున శ్లాఘాపాత్రులైరని మనమందఱము సంతసిల్లుచుండఁగా వారి పుత్రులగు శ్యామలకామశాస్త్రిగారు "కుమ్భః పరిమితమమ్భః పిబతి కుమ్భసమ్భవోమ్భోధిం! అతిరిచ్యతే సుజన్మా కశ్చిజ్జనకం నిజేన ధామ్నైవ." అని పండితరాజు నుడివినట్లు తొల్లి బంగాళాదేశమం దుద్భవించిన "తర్కవాచస్పతి" యను మహాపండితుఁడు సంస్కృతవాఙ్మయమునకు రచించిన "వాచస్పత్యము" అను మహానిఘంటువును బోలినది సకలాంధ్రగీర్వాణశబ్దజాలములతోఁ గూడినది యగు "వాచస్పత్యము"ను నొక పెద్దనిఘంటువునుగూర్చి లోకమునఁ బ్రకాశింపఁజేసిరి. ఇది కతిపయ కాలములోఁ బూర్ణముగా ముద్రితముగానున్నది. ఇదివఱకు వాడుకలోనున్న ఆంధ్రనిఘంటువులన్నిటికంటె విపులతరమయి వ్యాపకమైయున్నది. ఇటుపైని నిఘంటువ్యాసనిర్మాణమున కవసరముండదని నాయభిప్రాయము. కామశాస్త్రిగారికి సర్వేశ్వరుఁడు చిరాయురారోగ్యైశ్వర్యాదులనొసంగి వీరిచే నిట్టి లోకోపకృతుల నింకఁ జేయించుచుండవలయునని నాయాశంస.

ఘంటాశతగ్రంథకరణధురీణ శతావధానవిద్యాతిలక పౌరుషనామాంకిత పండితభూషణాది వేమూరి శ్రీరామశాస్త్రిగారు, గురుకులాశ్రమము, బెజవాడ.

చ. కరపనిఘంటుపుస్తకము § కావలెనన్న పదార్థబోధలన్
కరపమె యానటంచు కవి § కాంక్షితమై కలకాలముండియా
కరపకుఁగూడ మెప్పిడుచుఁ § గర్తగనుండిన కామశాస్త్రినిన్
గురుకులవాసి కెవ్వనిలఁ § గూడకనుండునొ కూర్మిమీఱుటన్.

క. భయభావల కభయంబును
భయభావల కొక్కవాచ ◆ స్పత్యనిఘంటున్ ?
దయచేయు కామశాస్త్రికి
నయకానావినయబోధ ◆ నామకీయలన్.

క. నాదిక్షు కరపకోశము
శుద్వైనము రావుపైకి ◆ యునకోశగతిన్
రావుల - జయంతియనదే
[illegible] యా నగరపురికి ◆ [illegible].

అష్టావధాని, వైద్యరాజు, శ్రీయుత పాలంకి సూర్యనారాయణ కవిగారు, ఉప్పాడ, పిఠాపురము.

శా. ఏరీ పండితులాంధ్రలోకముల నో ♦ లిన్ నూత్నరీతి నీవలెన్
స్ఫారప్రస్ఫుట శబ్దరత్నఘటిత ♦ ప్రాగల్భ్యభృద్ఘంటికం
కావ్యాళిన్ రచియించి సర్వజన తా ♦ హ్లాదంబుఁ గల్గించిరే
భారంబెంచక నిర్వహించితివి వ ♦ వ్వా యాంధ్రవాచస్పతీ!

క. ఊహింపరానిపద సం
దోహంబెటు సంగ్రహింప ♦ దొరకుపడెనొకో
సాహిత్య సరస్వతి నీ
సాహితియటుగాక వేరు ♦ చందముగలదే.

చంపకమాలిక.

అనఘులు సత్ప్రభాంతరము ♦ లందు గడుంగడు సన్నుతింపఁగా
ననుపమకీర్తి సంస్కృత స ♦ మాంధ్రపదంబులు గ్రామ్యదేశసం
జనితములౌ కృతిప్రక ♦ చక్కఁగ జొక్కఁడఁగూర్చి శేముషీ
ఘనధిషణుంగ నొప్పితివి ♦ వాక్పతిపాటన పూర్వకర్తలే
తనివి దొలంగఁ జాలిరె ప ♦ దంబులఁ గూర్చి నిన్నుబోలఁగా
ఘనవిధి భవద్యశంబు కను ♦ భంగములన్ దిగన్తమై ప్రదీప్తమై
దనరెడి యాంధ్రవాఙ్మయ సు ♦ ధానిధి జ్ఞానగుణాకరాలస
ద్ఘన బిరుదాంకనీదగు ని ♦ ఘంటువు భూస్థలినద్వితీయమై
జనహితమై పరాత్పరుని ♦ సత్కృపసర్వము శీఘ్రగామియై
దినదినవృద్ధి నొందుత ♦ ధీమత శ్యామల కామశాస్త్రియే
జనపమతైన నింతరథి ♦ సంబునఁ గూర్చి ముద్రణంబుతో
ననువుగ కల్లనీను మహి ♦ మాతిశయంబది యొట్టిదో కృ వా
గ్వనితఁ గడ్వదీర బుధ ♦ వర్గముతోఁ దులఁదూగి రెల్లరున్.

బ్రహ్మశ్రీ విద్వాన్ తూ. శా. విశ్వనాథశాస్త్రిగారు: తెలుఁగు పండితులు పచ్చయప్ప కాలేజి, మింటుస్ట్రీటు, మదరాసు.

విపశ్చిద్వరేణ్యా!

"యదిపంతిగుణాశ్లాఘ్యా, వికసంత్యేవతే స్వయమ్" న్న విధముఁదను 'యాంధ్రవాచస్పత్యము'ను గురించి యితరులు అభిప్రాయముల నియ్యవలసిన ప్రసక్తియుండదని మదీయాశయము. పెండియు "పరత్న మన్విష్యతి మృగ్యతే హి తత్" త్తనునట్లు మే మెల్లరము దానికై వెదకుచున్న వారలమే.

మహాశయా! ఇక్కాలమున భాషాసేవకులమని వాగాడంబరములఁ బ్రకటించుకొనువారి కంటెఁ దమయుద్యమమెన్నియో మడుంగులు విద్వజ్జనశ్లాఘాపాత్రమై వెలయుచున్నది. వేయేల! మీ వాచస్పత్యము మీ భాషాసేవను, పారమార్థిక బుద్ధిని, తమ యశేషగ్రంథపరిచితిని వేనోళులఁ జాటుచున్నది. వేదములఁ బలెఁ దమ నిఘంటురాజము సంతతము పూజ్యమై యాంధ్రులపాలిటి కల్పతరువై తమ శాశ్వతయశము నార్జించి యిచ్చుఁగాత! యని యాశించుచున్నాను. తమరు ధన్యులరు. చిత్తగింపఁ బ్రార్థితులము. ఇవియె పెక్కునతులు.

బ్ర॥ కన్నేపల్లి మార్కండేయ శర్మగారు,
లఖందిడ్డి, కోటబొమ్మాళిపోష్టు, గంజాంజిల్లా.

ఆర్యా!

మీనిఘంటువు పూర్వము వెలువడిన నిఘంటువులకంటె పర్యాయపదములు, వ్యతిరేకపదములు, అన్యభాషాపదములు చూపుట చాల యుపయుక్తకరముగనున్నది.

మీరు ఆంధ్రవిజ్ఞాన సర్వస్వముపయోగించుచున్నట్లు కనఁబడదు. దానిలో కొన్ని యుపయుక్తములైన పదములు వాని మీనిఘంటువునఁ గనఁబడలేదు. అట్టివి మీరు వీలైనన్ని వాడుకకు తెత్తురుగాకయని నాకోరిక. ఒక్కొక్కమాట ఏయేభాషలనుండి ఎట్లుమార్పుచెంది ప్రస్తుతరూపముదాల్చినదో చూపుట చాల యుపయోగకరము. అది చాల కష్టమేయగును. పూర్వులెవ్వరును నిట్టిది పూనుకొనకపోవుటచే మఱింతభారము మీపైఁబడినది. మీరు విశేషప్రయాసకులోనై నిఘంటువును ప్రచురించుట మిగుల ప్రశంసనీయము.

సోదరకవులు:—ఉభయభాషాప్రవీణ బూరుగుల సత్యనారాయణశాస్త్రిగారు,
బూరుగుల సూర్యనారాయణమూర్తిగారు.
అమృతలూరు, తెనాలితాలూకా.

తమరు దయతోనంపిన "ఆంధ్రవాచస్పత్యము" భాగములనందుకొంటిమి. కడుంగడు సంతసించితిమి.

నానాటికి నూత్నశోభను గైసేసికొనుచున్న యాంధ్రభాషా యోషామధురాకృతిఁ గాంచఁగలయున్న నవయావాదర్శంబు నిఘంటువేయనుట నిక్కువము. సూక్ష్మదర్శినీ యంత్రమువలె నిఘంటువు భాషాసర్వస్వమును తద్రహస్యములను అంది పుచ్చుకొనునట్లు చేయఁగలుగును.

విపులమై, పదార్థబోధ సౌలభ్యసంపాదకమై యొప్పుచున్న మీ "యాంధ్రవాచస్పత్యము" వెలుఁగుల తపఃఫలమనవచ్చును. పారిభాషిక పదములచేతను, నానార్థపర్యాయపదములచేతను, అన్యదేశ్యములచేతను నూత్నపరిశోధనా విషయములచేతను సాంఘిక (Social) రాజకీయ (Political), ఆర్థిక (Economical), సైద్ధాంతిక (Philosophical) పదబాహుళ్యముచేతను, మీ "ఆంధ్రవాచస్పత్యము" తనకుఁదానై యొకవిధమున నవనవోన్మేషమును సంపాదించుకొని ప్రకాశించుచున్నదనుట నిశ్చయము. ఆంధ్రవిజ్ఞాన సర్వస్వమువలె నతిదీర్ఘము గాక, శబ్దరత్నాకరాదులకంటె మిన్నయై, పరిపుష్టిగొంది యియ్యది సర్వజనాదరణపాత్రమై యొప్పుచున్నది.

తమ యాంధ్రవాచస్పత్యము ప్రతియాంధ్రుని హస్తమును అలంకరించుఁగాత! ఇతోధికముగ మీయత్నములు పల్లవించి, కుసుమించి, ఫలించును గావుత!

మ॥ మల్లెల శ్రీరామమూర్తిగారు, బెజవాడ.

మహాశయా, కృతానేక సాష్టాంగ నమస్కారములు.—

తమ విరచితంబైన "ఆంధ్రవాచస్పత్యము" ౨ భాగములు చేరినవి. ఆంధ్రభాషా విషయమైన తమ ఈ కార్యదీక్ష అత్యంతశ్లాఘనీయముగ నున్నది. ఎంతయో ధనసహాయమున్నఁగాని చేయఁజాలని మహాత్కార్యమును తమరు చులకనగా, స్వతంత్రముగా, ధైర్యముతో చేయఁగలుగుచున్నందులకు తమరినభినందించుట భాషాప్రియుల విధియని నాయభిప్రాయము. ఎన్నఁడో ప్రారంభించిన "శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటువు" ఏ పరిస్థితులలోనున్నదో ఎప్పటికి ఆంధ్రుల హస్తముల నలంకరించుటనో యని చింతించుసమయమున తమనిఘంటువు బయలువడి ఆంధ్రులకు ముదముచేకూర్చినది. తమ యాంధ్రవాచస్పత్యము అనేక పదములతో, నూతనవాక్యములతో నిండి ఆంధ్రభాషకు కల్పవృక్షమువలె నున్నది. ఈగ్రంథము శాశ్వతమై, తదితరనిఘంటువులకెల్ల నాయకమణియై, ఆంధ్రనిఘంటురాజమై పూజింపఁబడుననుటకు సందియములేదు. తెలుఁగుభాషలో సమగ్రమగు నిఘంటువులేని కొఱతను నూతనపద్ధతులతో తమరు తీర్చినందుకు ఆంధ్రలోకము తమకు ఋణపడియున్నది. ప్రఖ్యాతిఁగాంచిన అనేకమంది గీర్వాణాంధ్రాంగ్ల భాషావిశారదులు, పండితోత్తములు తమ ఉద్యోగమును తమపాండిత్య ప్రకర్షణాదులను గొప్పగ శ్లాఘించి, సంతోషించి, తమకు చేయూఁతనిచ్చుచుండుటను బట్టియే తమ నిఘంటుప్రాశస్త్యము వేనోళ్ళ చాటుచున్నది. ఇయ్యది మహాపవిత్రవంతమగు శాశ్వతమైనకార్యము. తమకు శాశ్వతకీర్తిని కలుఁగఁజేయనున్నది. తమ మాతృభాషాభిమానము వర్ణనాతీతము.

ఈగ్రంథము పరిసమాప్తమగువఱకు ఎట్టివిఘ్నములును రాకుండుటకై శ్రీకృష్ణభగవానుని ప్రార్థించుచున్నాను.

అచిరకాలమున ఈ గ్రంథరాజము పరిసమాప్తమై, ఆంధ్రదేశీయుల హస్తముల నలంకరించి తమనామము తెలుఁగుదేశమున ఆచంద్రార్కము యింటింట కీర్తింపఁబడవలెనని కోరుచున్నాను.

ఉభయభాషాప్రవీణ. బ్ర॥శ్రీ ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారు, N.H స్కూలు, తెలుఁగు పండితులు, రామచంద్రపురము.

మహాశయా! వందనములు.

నేను విజయనగరం మహారాజావారి సంస్కృతకాలేజీలోనున్న 'వాచస్పత్యము' అను నొక మహోదధివంటి నిఘంటువును తిలకించుచూచుట తటస్థించెడిది. అప్పుడు మన తెనుఁగుభాషకిట్టి మహోపకారముచేయు మహితానుభావు లాంధ్రావనిపై పుట్టరేదా! అనేదైన్యభావము కలిగెడి. నాఁటికి నేఁడు తమ మహాప్రయత్నము, మాతృభాషాదరముచూచి గాఢమగునిట్టూర్పు పుచ్చితిని. తెలుఁగు తల్లియదృష్టము పండినదని హృదయపూర్వకముగు మనవి.

ఉభయభాషాప్రవీణ ఫైనల్, ఓరుగంటి వేంకటనరసింహముగారు, పెదనందిపల్లి అగ్రహారము.

ఆంధ్రవాచస్పత్యముపై నిటీవల "ప్రబుద్ధాంధ్ర" యను పత్రికయందు శ్రీ గన్నవరపు సుబ్బరామయ్యగారు, శ్రీ విద్వాన్ టి. అరుణాగం పిళ్లెగారలు ప్రకటించిన విమర్శనము. "ప్రాథమికవిద్య" యను పత్రికయందు శ్రీ. [illegible]

ప్రతి విమర్శనమును చదివితిని. మొదటివిమర్శన మెంతమాత్రమును సహేతుకముకలదిగాలేదు. నిందార్థాయిత్వమగు వాక్యములతో నిండియున్నది. వారిపాహాసమటుండనిండు. ప్రతివిమర్శనముబట్టి యాంధ్రవాచస్పత్యము నందిసుమంతయు దోషములేదని స్పష్టపడుచున్నది. మఱియు ప్రతి విమర్శకులుంగూడ 'కుంతల' మను పదములో 'ల' అచ్చుతప్పని పొరపడిరి. అది అచ్చుతప్పుకాదు. [ఈఁటియ......కుంతలమను నాయుధము] (కుంతలము క్రొత్తఆయుధము కాబోలును!) అని మొదటి విమర్శకుల వ్రాఁత; ప్రతి విమర్శకులు 'ల' అచ్చుతప్పనిరి. ఇది ప్రతివిమర్శకుల పొరపాటు. దీని విషయమై శబ్దార్థకల్పతరువులో నిట్లున్నది. "కుంతలః అదంతఃపుంసి...... ।కేశే। తలవెండ్రుకలు। ...... ।పుంసి। దేశభేదే ॥ కుంతలదేశము। పుంసి। జవే। వేగము। లాంగలే। నాఁగలి।......।పుంసి। సర్పే। పాము। ఆయుధభేదే॥ కుంతాయుధము" అని కలదు. మఱియు విమర్శకులు 'తప్పులసాఁతఱ' యని ప్రకటించిన సర్వశబ్దసంబోధిని యందుగల 'కుంతల' మనుపదమెట్లున్నదో కనుఁడు. "కుంతలః. అ. పుం. కేశః, ౨. దేశవిశేషః, ౩. జవః, ౪ లాంగలమ్, ౫. సర్పః, ౬. ఆయుధవిశేషః" అని కలదు. దీనింబట్టి యిది అచ్చుతప్పుకాదని తేలుచున్నది. పలశబ్దమును పలలశబ్దమునుం గూడ నొకయర్థముననే యున్నట్లు కుంతలశబ్దమును కుంతశబ్దమునుగూడ నొకయర్థముననే అనఁగా నాయుధవిశేషమను నర్థముననే కలవు.

శ్రీ కామశాస్త్రిగారు ప్రమాణములేకుండ నేదియును వ్రాయలేదు. శ్రీశాస్త్రిగారు కుత్సితబుద్ధిగల విమర్శకుల వ్రాఁతలంబాటింపక తమయుద్యమమును వేయి మడుంగులు పెంపొందించి శీఘ్రముద్రణముఁ గావింతురుఁగాక! కుత్సితవిమర్శనములను లోకముపాటింపకుందురుఁగాక! శ్రీ శాస్త్రిగారికి పరమేశ్వరుఁడు! తోడ్పడుఁగాక!!!

Vidwan Ganti Venkatarao.

"Repalle"
38, Royapettah High Road
Mylapore, Madras.
8—8—1935

మహాశయా, కృతానేకసాష్టాంగ నమస్కారములు.

మీనిఘంటు పద్ధతిఁజూచి యమందానందకందళిత హృదయుఁడ నైతిని. విపులమై పారిభాషిక పదయుక్తమై, నానార్థపర్యాయపదభూయిష్ఠమై, అన్యదేశ్యపదాలంకృతమై, నూత్న పరిశోధనా విషయంబులచేతను, ఆర్థిక, రాజకీయ, సాంఘికీయాది పదబాహుళ్యముచేఁ జెన్నొప్పు మీ నిఘంటురాజ మమర్త్యకీర్తిఁ బడయుట నిస్సంశయము.

ఇట్టి యుద్గ్రంథమునకుఁ గళంక మాపాదించుటకు కొందరల్పజ్ఞులు, జేయు వ్యాఖ్యానములనుగూర్చి చూచు భాగ్యము నాకు కలిగినది. ఆవ్యాఖ్యానముఁ జూచి నంతనే మహాత్ముఁడగు భర్తృహరినుడివిన—

"శ్లో॥ అల్పస్సుఖమారాధ్యః సుఖతర మారాధ్యతే విశేషజ్ఞః
జ్ఞానలవ దుర్విదగ్ధం బ్రహ్మాపినరంనరంజయతి."

యను శ్లోకము జ్ఞప్తికి వచ్చెను.

తమ మాతృభాషాభిమానము వర్ణనాతీతము; శ్రీ పరమేశ్వరుని కృపవలన మీనిఘంటువు అచిరకాలమున పరిసమాప్తమై, ఆంధ్రుల హస్తముల నలంకరించి అచంద్రార్కము కీర్తియుఁ

ఆంధ్రవిద్యా వాచస్పతీత్యాది బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ కొట్ర శ్యామలకామశాస్త్రిలవారికి.

ఆర్యవటము శ్రీసదాపథ ప్రదర్శనీ ఆయుర్వేద వైద్యశాలాధ్యక్షుఁడు ఆయుర్వేద వైద్యనిపుణుఁడు మర్ల బుచ్చివేంకటశాస్త్రి మనవి—

ఆర్యా, తమరు ౨౫ వత్సరములు పాఠశాలోపాధ్యాయులుగనుండి పెక్కు పరీక్షలయందారితేరి "లక్ష్మీనారాయణీయము" ను అచ్చతెనుఁగు నిఘంటువును అమూలాగ్రము సమగ్రముగ మీతండ్రిగారి యాజ్ఞానుసారము వ్రాసినవారై కీర్తిని ఆంధ్రమండలమంతటను వెదజల్లియుండిరి. కావుననే "ఆంధ్రవాచస్పత్యము" వ్రాయుటయనిన కొట్టిన పిండియయ్యె.

లోకహితార్థము సుప్రసిద్ధములగు అనేక నిఘంటురాజములను, ప్రబంధాదులను, ప్రకృతిశాస్త్రాదులను సంగ్రహించి పర్యాయపదజాలంబుల మంచిధారణాశక్తితో గ్రహించి అకారాదిగ గుంపుగుంపులుగ నేకముఖముచేసి సంఘటింగావించి ముద్రింపించుచున్న "ఆంధ్రవాచస్పత్యము" ను నిరుపమాననిర్దోష నిఘంటురాజములోని అంశ, అపరాజితమన్నగు కొన్ని పదార్థములు వ్యర్థములనియును, కొన్నపదములు దోషార్థములనియును గ్రంథసాక్ష్యములేక పాడిమాటలచే అల్పవిమర్శకజ్ఞానముతో "ప్రబుద్ధాంధ్ర" పత్రికలో నొక విమర్శనము పడినది. అది లోకసామాన్యమే.

ఏమన.— అధ్యాత్మములో రామహృదయమున "చలద్దృష్టిఁజూడ ననికిపట్లు భ్రాంతమైనట్లు" అనియున్నది. అనఁగా తననేత్రములు తిరుఁగఁగా ప్రపంచము తిరుగుచున్నట్లు, కనిపించుటస్వభావము. మఱియు పంచమవేదమగు భారతమునకొన్ని తప్పులున్నట్లు, తమ యవివేకబుద్ధిఁ తోఁచి దిద్దనుద్యమింప దండిమొదలగుకవులకు పక్షిరూపమున వ్యాసమహర్షి నవవ్యాకరణములు చదివి దిద్దమని బుద్ధిచెప్పినట్లు విమర్శకుల అసహనదోషమని యుపేక్షింపక పిచ్చుకమీఁద చంద్రాయుధ ప్రయోగమువలెనో, చిన్నపామునైన పెద్దకఱ్ఱతో చంపవలెననియో. విమర్శకులవ్రాఁత న్యాయముకాకున్నను నిఘంటుకర్తను నిరసించి, పండితులను తిరస్కరించి, ప్రమాణగ్రంథముల నప్రమాణగ్రంథములని సందేహింపక వట్టి దురాలాపములను యంత యవివేకులైన పలుకుటకు సిద్ధపడుదురాయను లోకసామాన్యుల సంశయచ్ఛేదమునకై అల్పవిమర్శకుల విమర్శనమునకు ప్రతివిమర్శనము సవిమర్శనముతో ఉదాహరణములతో బ్ర॥ నూకల సూర్యనారాయణ శాస్త్రిలవారు వ్రాసిరి. దానిని 'ప్రాథమికవిద్య' అను పత్రికారాజమున సాంతముగఁ జదివితిని. అమూల్యమగు నిట్టి ప్రతివిమర్శనము అల్పవిమర్శక సంఘమువారికి నుపయోగింపకపోయినను, ముందెవ్వరికిని నిట్టియసందర్భపు విమర్శనములను వ్రాయసాహసింపఁజేయకుండునని నేనూహించెద. ఈప్రతివిమర్శనము నిజముగా "చిక్కులగుఱ్ఱమునకు కక్కుల కళ్లెమే." తమరీ యల విమర్శక సంఘమువారి యజ్ఞానజనితములగు విమర్శనములను సరకుఁగొనక మీధైర్యసాహసముల నియమండింపఁజేసి అచిరకాలములో "ఆంధ్రవాచస్పత్యము" ను పూర్తిచేయుదురుఁగాక. సర్వేశ్వరుఁడు సదా తోడ్పడుఁగాక. సరస్వతీదేవి మీకోర్కెలను సఫలముఁజేయుఁగాక. మీకు పరమేశ్వరుఁడాయురారోగ్య భోగభాగ్యాదులొసంగి రక్షించుఁగాక!

మంగళం మహత్.

విజయనగరము మహారాజావారి సంస్కృతకాలేజీ పండితులు,
శ్రీ ఆకెళ్ళ అరుణాచల శాస్త్రిగారు.

"శ్యామల కామశాస్త్రీయము—ఆంధ్రవాచస్పత్యము" అను నిఘంటురాజము ఆంధ్ర గీర్వాణభాషలం బరిజ్ఞానము సంపాదింపఁదలఁచిన వారలకెంతయు నుపయోగకరమైనదని విమృష్టపాతబుద్ధులగు వారలకెల్లరకును సువిదితము. ఈనిఘంటువును ముద్రించునపుడు మొదటి యొకటిరెండు సంచికలలో నచ్చటచ్చట నొకటిరెండు ప్రమాదములు పడినవి. అవి యేవియైన గావచ్చును. ఇంతటి మహత్తరకార్యమునకుఁ బూనుకొని అసహాయులై శ్రీ కామశాస్త్రిగారు కావఁజేయుచున్న మహోపకారము ప్రశంసనీయమగును. గాని, యొర్వియోశేకములనేరి లోకమున కొమటనుంచి 'గోరంతలు కొండంతలు' చేసి చెప్పుట భాషాభిమానులగువారి కెంతమాత్రమును దగనిపని. అట్టివారి కుత్సితవచనములను వినక శ్రీ కోటి శ్యామలకామశాస్త్రిగారత్యంతోత్సాహముతో తమ యుద్యమమును కొనసాగింతురుఁగాక! భగవానుఁడు రక్షించుఁగాక యని కోరుచున్నాఁడను.

శ్రీ దువ్వూరి జగన్నాథశర్మగారు, గంధర్వమహల్, విజయనగరము.

అయ్యా! నమస్తే! తమచే రచింపఁబడు "వాచస్పత్యము"ను శ్రద్ధతో నవలోకించితి నమందానందమందితి.

వారికారికావళి కుటుంబములోని భక్తజనులు ఆంధ్రలోకము కొఱకు తమలో ఇట్టి పనికి తలపెట్టిన పాండిత్యమును, ఓర్మిని ప్రసాదింపఁజేసియుంచిరి. ఇట్టియెడ మీసేఁతసంద్ర మీఁదుకొని వచ్చినవాని తెంపువంటిదియై ఆశ్చర్యము గొల్పినది. పర్యాయపదములనన్నిటిని నిఘంటువునందొక్క కోష్ఠికలో నవసరమునకందిచ్చు గుదికూర్పునకు మీతండ్రిగారును, పిమ్మట తామును ఆంధ్రారణ్యమున ఏనుఁగు నడకనడచి అడ్డంకులను పెకలించి విశాలమగు బాట నేర్పఱచిరి. మీరలు వంద్యులు కారె!

భళీ! ఇదివఱకుఁ బ్రకటితములైన నిఘంటువులకే కాక శ్రీసూర్యరాయ—వావిళ్ళాది రాఁగల నిఘంటువులకుఁ గూడ పర్యాయపదసూచీకరణమం దైతే తమ నిఘంటువు మాతృస్థానము కాఁగలదని నానమ్మకము. తొలుతఁ బుట్టిన నిఘంటువులకును ఉత్తరతః పుట్టిన నిఘంటువులకును మధ్య నుదయించిన మా "వాచస్పత్యము" మాతృస్థానమెట్లు కాఁగలదని సంశయింపనేల! బుద్ధివైభవమున కందరానిది కాని, క్రమభంగమునది కాని కలదా! అనన్యసామాన్యమైన మాతృస్థానము నిరూపించు నేర్పు కలిగినప్పుడే-ఔ-వాచస్పత్య కామశాస్త్రీయాదుల ప్రతిభ. నేను తమపనికి ఎంతయో సంతసించినాను. ఈదిశలో ఇందులకు నావలనైన సెట్టిచేయూఁతకైన నేనున్నాను. తమకార్యము నిర్విఘ్నముగ జరుగఁగలదు.

కళ్ళా అచ్యుతరామశర్మగారు, విజయనగరము, సంస్కృతకళాశాల.

ఆంధ్రభాషార్ణవాది నిఘంటువులను గాలించి నిర్దుష్టముగను, విస్పష్టముగను విరచింపఁబడిన "ఆంధ్రవాచస్పత్యము"న నెఱకులున్నవనియు నిఘంటురాజములెల్ల తప్పులపాఁతలనియు ననిన విమర్శకుల విమర్శనముఁజూడ గ్రంథముల తిన్నఁగఁ జూచుకొనక చేసిన కుటిలవిమర్శనమని తేటతెల్లమగుచున్నది. "శ్రేయాంసి బహువిఘ్నాని." అనునట్టుల శ్రేయోదాయకములగు వైభవములకు బహువిఘ్నములు కల్పించుచున్నను వానిని కన్నెత్తి చూడక నిర్లక్ష్యముగ నీనిఘంటు రాజమును త్వరలో ముద్రించి యాంధ్రలోకమున కొసఁగి యాంధ్రభాషాయోషామణి యాశిస్సుల నందఁగోరుచున్నాఁడను.

పదముల పట్టిక.

అక్షరము	శబ్దరత్నాకరము 5873		ఆంధ్రవాచస్పత్యము 12309								
	సంస్కృత పదములు	తెనుఁగు పదములు	సంస్కృత పదములు	తెనుఁగు పదములు	అంకములు	పారిభాషికములు	జాతీయములు	శాసనపదములు	ఆంగ్లపరిభాషాపదములు	వాడుక పదములు	లోకోక్తులు
అ	1521	855	2800	1223	254	633	8	—	47	20	14
ఆ	626	260	1062	475	69	259	5	3	23	18	8
ఇ	61	261	182	432	14	48	2	19	27	3	9
ఈ	29	119	56	183	6	3	2	0	0	0	2
ఉ	619	273	933	400	74	137	8	24	1	8	2
ఊ	36	102	83	132	3	22	—	—	—	1	—
ఋ	29	—	65	—	—	—	—	—	—	—	—
ౠ	—	—	1	—	—	—	—	—	—	—	—
ఌ	—	—	1	—	—	—	—	—	—	—	—
ౡ	—	—	1	—	—	—	—	—	—	—	—
ఎ	—	353	—	645	3	32	6	5	112	7	6
ఏ	44	160	142	218	14	63	3	2	29	3	3
ఐ	20	20	41	27	9	5	1	3	7	0	0
ఒ	—	308	—	445	3	15	5	8	5	8	5
ఓ	15	110	49	150	—	11	—	3	20	—	—
ఔ	34	18	66	15	2	5	—	—	7	1	—
	3034	2839	5482	4445	451	1433	40	67	278	84	49

పీఠిక.

శ్రీమత్పరదేవతాయైనమః.

మానవాభివృద్ధికి సమకాలికకలితత్వ మెట్లు ముఖ్యమో యట్లే సారస్వతాభివృద్ధికి సమకాలికకలితత్వము ప్రధానము. కవికిఁ గోశమే కల్పతరువు. పండితునకుఁ గోశమే భర్మాగారము.

పెక్కేల? తగినకోశములు లేకున్న సారస్వతాభివృద్ధియే యుండనేరదు. హెచ్చగు సారస్వతాభివృద్ధిగల తావులందు కోశసమృద్ధి హెచ్చుగాఁగలదు. కాని మన యాంధ్రసారస్వతవిషయమున మాత్రము మయ్యది తగు సమృద్ధిలో లేదు. ఇటఁ గోశమున నిఘంటువని నా తాత్పర్యము.

ఇప్పటికి మన కాధారభూతములుగ నున్న నిఘంటువులు మూఁడు విధములుగ నున్నవి. మొదటివిధము:— పర్యాయపదములఁ దెలుపు పద్యరూపనిఘంటువులు — అమరము, ఆంధ్రభాషార్ణవము మున్నగునవి. ఇయ్యవి యొక్కొక్క శబ్దమునకు ఎన్నెన్ని పర్యాయపదములు కలవో సులభముగఁ దెలుపఁగలవు. కాని శబ్దార్థముల నన్నిటిని వివరింపఁగలేవు. అంతియగాక యింతున్న శబ్దజాలమును కోశబద్ధముగ కలిగియుండును గాని పరిపూర్ణస్థితియం దుండఁజాలదు. ఏదేనిశబ్దముంగూర్చి తెలిసికొనఁ దలఁచినవానికి నాశబ్ద మీనిఘంటువుల లభించుటయే దుర్ఘటము. కావున నీవిధమగు నిఘంటువుల వలని లాభము భాషాజ్ఞానము సంపాదించుకొనువారి కంతగా నుండనేరదు.

రెండవవిధము:— నానార్థనిఘంటువులు. ఇవి కేవలము లోపమునవి. ఇయ్యవియును పైరీతి లోపములు కలవియే.

మూఁడవవిధము:— అకారాదిశబ్దములు కలిగియుండు పెద్దనిఘంటువులు— సర్వశబ్దసంబోధిని శబ్దరత్నాకరము లోనగునవి. ఇయ్యవి పదమును సులభముగఁ జూచుకొనుటకుఁదగు నవకాశమును గలిగియున్నవి. నానార్థములనుగూడ నిచ్చుచున్నవి. కాని పర్యాయపదముల నొసంగవు. కాఁబట్టి యీనిఘంటువుల ప్రయోజనమును గొంతవఱకు సంకుచితమయియే యున్నది. ప్రస్తుతమునఁ బైరీతి నిఘంటుజాల మెంతయున్నను కవులకును బండితులకును గలుగు వాంఛను బూర్తిఁ దీర్పలేకున్నవి.

ఆహేతువుచే నాలోపము దీర్పనిఘంటువు విరచించి లోకోపకార మొనర్ప ఆంధ్రవిద్యావాచస్పతి, కావ్యనిధి, జ్ఞానగుణాకర, సాహిత్యసరస్వతి, ఆంధ్రవాఙ్మయమహోదధి బిరుదాంకిత బ్రహ్మశ్రీ కొట్ర శ్యామలకామశాస్త్రులవారాంధ్రులధన్యులఁ గావింప నీ 'యాంధ్రవాచస్పత్యము' ను నిఘంటురాజమును బహుకాలము బహుప్రయాసపడి విరచించిరి. ఇందు నొక్కొక్కశబ్దముంగూర్చి యెన్నెన్ని విశేషములు తెలిసికొనవలసియుండునో యన్నియుఁ గరతలామలకముగ నొసంగఁబడియున్నవి. ఇది యాంధ్రసారస్వతమునకుఁ గలిగిన గొప్పలాభము. ఇందున్న విశేష మితరనిఘంటువులు వేనియందును లేదు. ఇదివఱకెట్టి నిఘంటువు పుట్టియుండలేదు. పుట్టు యును నుండలేదు. ఇందనంతములగు సంస్కృతశబ్దజాలమును సహారముగు నాంధ్రశబ్దజాలమును గూడఁ జూడఁగలరు. అయ్యవి యకారాదిక్రమముగ నుండుటచేఁ జూచుకొనువారికిఁ జాల యుపయుక్తముగ నుండును. ఒక్కొక్కశబ్దమున

కొన్నిన్ని యర్థములుగలవై నవియున్నియు నిందీయఁ బడియున్నవి. అంతియేగాక యొక్కొక్కపదమున కొన్నిన్ని పర్యాయపదము లుభయభాషల యందును గలవై యవియున్నియునుగూడ నొసంగఁబడియున్నవి. ప్రతిపదమునకుఁ బర్యాయపదములపట్టిక నంతను నిచ్చుచువచ్చిన నిఘంటువు కతివిపులమై పెరుగుటకైన నలవిగాకుండును. కావున నాలోపమును నివారించుటకై పర్యాయపదజాలము నేదో యొకప్రధానపదమునకు దనిచ్చి తక్కిన పదములకడ దీని పర్యాయముల నాపదము కడఁ జూడు కొనవలసినదని తెలుపఁబడి యుండును. ఎట్లన:—"అంగము" అను పదము తీసికొనుఁడు. దానినిగూర్చి యీనిఘంటువులో నిట్లు వ్రాయఁ బడియున్నది.

అంగము. సం. వి. అ. న. 1. అవయవము: చూ, విశేషము. 3; 2. ఉపాయము: చూ, ఉపాయము; 3. ఒడలు: చూ, శరీరము; 4. అప్రాధాన్యము: చూ, అప్రధానము; 5. అంగదేశము: చూ, దేశము; స. 6. మత్సంజ్ఞ: చూ, ఆఱు. 1; విణ. 7. అవయవములుగలది, అంగి, అవయవి; 8. సమీపించినది: చూ, సమీపము. 2; తద్వి—అం 9. సేనాంగములు.—రథము, గజము, తురగము, పదాతి. (4); పంచాంగములు.—తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము (5); శరీరాంగములు.—కరములు రెండు, చరణములు రెండు, ఉరము, లలాటము, భుజములు రెండు. (5); కన్యాదానాంగములు.—వాగ్దానము, ఫలదానము, కన్యాసంవరణము, కన్యాదానము, నిరీక్షణము. (5); వేదాంగములు.—శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము. (6); వేదోపాంగములు.—మీమాంసము, న్యాయశాస్త్రము, పురాణము, ధర్మశాస్త్రము. (4); రాజ్యాంగములు.—స్వామి, అమాత్యులు, సుహృదులు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము. (7); సభాసప్తాంగములు.—విద్వాంసులు, కవీశ్వరులు, భట్రాజులు, గాయకులు, పరిహాసకులు, ఇతిహాసకులు పౌరాణికులు. (7); యోగాంగములు.—యమము నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధ్యానము, ధారణ, సమాధి. (8); యోగయమాంగములు.— సత్యము, దయ, క్షమ, ధృతి మితాహారము, ఆర్జవము, బ్రహ్మచర్యము, అస్తేయము, అహింస, శౌచము. (10); నాట్యోపయోగాంగములు.— శిరస్సు, దృష్టి, తారలు, పుటలు, భ్రూవులు, నాసికము, గండములు, అధరము, చిబుకము, ముఖము, కంఠము, హస్తములు, వక్షము, జఠరము, పార్శ్వములు, కటి, ఊరులు, జంఘలు, చరణములు. (19); రాగాంగములు.—మధ్యమాది, మాళవశ్రీ, తోడి, బంగాళము, భైరవము, వరాటి, ఘూర్జరి, గౌడము, కోలాహలము, వసంతకము, ధన్యాసి, దేశి, దేశము. (13); రాగోపాంగములు—ద్రావిడి, ఘూర్జటి, వరాటి, మలహరి. (4), వరాట్యుపాంగములు.—కాంతీవరాటి, ద్రావిడవరాటి, సైంధవవరాటి, ఉపస్థానవరాటి, హతస్వరవరాటి, ప్రతాపవరాటి (6); తుండ్యుపాంగములు.—ఛాయాతుండి, కుసుమతుండి. (2); ఘూర్జర్యుపాంగములు.—మహారాష్ట్రఘూర్జరి, సౌరాష్ట్రి, దక్షిణ, ద్రావిడ. (4); వేళావళ్యుపాంగములు.—ఘంటి, ఛాయ, కాంత ప్రతాపము. (4); క్రియాంగములు.—భావక్రియ, స్వభావక్రియ, శివక్రియ, మకరక్రియ, త్రినేత్రక్రియ, కుముదక్రియ, హంసక్రియ, ఆదిక్రియ, ఇంద్రక్రియ, నాగకృతి, ధాన్యకృతి, విజయక్రియ. (12); దే వి. (1) రీతి, చందము. "ఉ. అంగము లోకువా పసిఁడి యంగము" కొన్నెలయంక నెన్నసత్." Da. 1, ఆ. 40: చూ, విధము. 1; (2) అందము, సొగసు: చూ, సౌందర్యము.

ఈపదము సంస్కృతమునను తెనుఁగునను


గూడఁ గలదు. కాన సంస్కృతమునందెన్ని యర్థములున్నవో యవియన్నియును 'సం' అను సంజ్ఞక్రిందను. వికృతిఁ దెలుఁగునందెన్ని యర్థములున్నవో యని యన్నియునుగూడ 'వి' అను సంజ్ఞక్రిందను సంగ్రహముగ నీయఁబడినవి. మఱియును నానాపదముల పర్యాయములఁ దెలిసికొనుటకై యొక్కెడఁ జూడవలెనో యవియునుగూడఁ దెలుపఁబడియున్నవి.

ఎట్లన:—అంగము. సం. వి. అ. పుం. 1 అవయవము: చూ, విశేషము. ౪; దీనింబట్టి "అంగము" అను శబ్దమునకు మొదటియర్థము అవయవమనియు, నీయవయవపర్యాయపదములు విశేషము అనుపదముక్రింద మూఁడవయర్థములో చూచుకొనవలెననియు తేలుచున్నది. తక్కినవన్నియు నిట్లే చూచుకొనవలెను

ఇతర నిఘంటువులందలి సంకేతాక్షరముల చూచుకొనునట్లే యుండును. సంకేతాక్షరముల పట్టికను చూచుకొనవలెను. కావున పదముయొక్క నానార్థములును బర్యాయపదములును సులభముగాఁ జూచుకొనుటకుఁ దగినయవకాశము చక్కఁగ నీయఁబడినది. కాన నీనిఘంటువుయొక్క లాభ మపారమని వేఱుగఁ జెప్పనక్కఱలేదు గదా! మఱియును ప్రతిశబ్దముయొక్కయు నానార్థములను బర్యాయపదములను నీయది సులభముగఁ దెలుపుచుండుటయే గాక నిర్దిష్టపద మొకగణములోఁ జేరినదగునెడల నాగణముకూడ వ్యుత్పత్తిగ నాపదముక్రింద నీయఁబడియుండును.

ఎట్లన:—"అంగము" అను శబ్దము బహువిధగణములలోఁ జేరినదైయున్నది. కాఁబట్టి యాగణవివరణమంతయుఁ బైపదముక్రింద నీయఁబడియున్నది. ఇంకను నిందుఁ బారిభాషికపదవివరణమును, జాతీయములును, న్యాయాదికమును గూడ నీయఁబడియున్నవి. పారిభాషికపదవివరణమునకు.—అందశబ్దముక్రింద నీయఁబడియున్న "అండపోషకయుతులు" "అనాసపండు—భ్రమ్యసమూహపరిణామ ఫలము" "జీడిమామిడిపండు—వృంతపరిణామ ఫలము" మున్నగునవి యుదాహరణములు; జాతీయములకు.— "అందెవేసిన చేయి" "అడుగునకు మడుగులొత్తుట" మున్నగునవి యుదాహరణములు; న్యాయములకు.—"అంకోలబీజన్యాయము" మున్నగునవి యుదాహరణములు, మఱియు నానాపదములచే బోధింపఁబడు పదార్థముల రూపము లోకమునకుఁ దెలియుటకై రూపపటములుఁగూడ నిందొసంగఁబడినవి.

ఎట్లన —"అనాసపండు—వృస్వసమూహ పరిణామఫలము" అనిపదము ఆపండుయొక్క రూపపట మిట్లిచ్చుట నీయఁబడియున్నది.



ఈవిధముగా రూపపటములనిచ్చుట నిదివఱ కాంగ్లేయ నిఘంటువులందు అరుదుగఁ గలదు. ఆమార్గమును నిందవలంబింపఁబడినది.

మఱియు నానాపదములక్రింద నేయేశాస్త్రీయలక్షణములు తెలుపవలసియున్నవో యవి గూడ నిందొసంగఁబడియున్నవి.

ఎట్లన.—"అతిశయోక్తి" అనిపదము ఒకయలంకారమని మాత్రము సర్వశబ్దసంబోధినిలోఁ దెలుపఁబడియున్నది. ఇందన్నను ఆయలంకారమునుగూర్చి తెలుపఁదగినదంతయుఁ దెలుపఁబడియున్నది.

ఎట్లన.—అతిశయోక్తి. సం. వి. ఇ. స్త్రీ. ఉపమేయముఁ గప్పివేసి ఉపమానము మాత్రము కవి ప్రౌఢోక్తిమూలముగాఁ జెప్పఁబడినది. ఇది సప్తవిధములనున్నది. సంబంధ, అసంబంధ, అక్రమ, చపల, అత్యన్త, అభేద, భేదకాదిభేదము. "మేడలఁ గ్రీడలాడుచేడెలు స్వర్గదీకములమాలఁ ముట్టించుచున్నారు": చూ, అలంకారము. ౪.

మఱియును నిందు లోకమునకెల్లను వలసిన ధర్మశాస్త్రలక్షణములుఁగూడ నీయఁబడినవి.

ఎట్లన.—అతికృచ్ఛ్రము. పా. చాంద్రాయణాదిప్రాయశ్చిత్తవ్రతములలో నొకటి. ఏకభుక్తము, అయాచితాన్నభక్షణము, నక్తభోజనము వీనిని మూడేసి దినము లాదరించునప్పుడు పట్టెడు పట్టెడు అన్నము తినవలయును. ఇటుల తొమ్మిదిరోజులు చేసినతరువాత మూఁడుదినము లుపవసించి యుండుట.

ఇట్లే సందర్భానుసారముగ వ్యాయశాస్త్రీయలక్షణములు సోదాహరణముగ నొసంగఁబడియున్నవి ఇట్లేయుంగునను వ్యాకరణము, నిరుక్తము, జ్యోతిషము, వైద్యము మున్నగువానికి సంబంధించిన లక్షణములన్నియు నొసంగఁబడియున్నవి.

ఎట్లన.—అద్దాదులు పా. అద్దాదుల కించు పరంబగునప్పుడు గుగాగమంబగు. అప్పాదులకు విభాషనగు. ఉ. అద్దము + ఇంచు = అద్దము + గు + ఇంచు = అద్ద + గు + ఇంచు = అద్దగించు. ముత్తర్ణమునకు లోపము. ఇట్లు ఓర—ఓరగించు; చిత్రము—చిత్రగించు; ఇత్యాదులు అద్దాదులు. అప్ప-అప్పగించు-అప్పించు-ఒప్ప- ఒప్పగించు ఇత్యాదులు అప్పాదులు. (తత్స) లోపము- లోపించు - లోపగించు ననియునగు

రమున్న. పా. యా- అనున్న. అర్థానుస్వారము:—ప్రశ్నార్థకబోధకంబగు పదంబునను పరిణామార్థకంబైన "ఎఁడు" వర్ణకంబునను, మధ్యమపురుష బహువచనంబునను, ఆఁడుది- ఏఁడు- కాఁడు- గాఁడు- నూఁడు- చూఁడు- తూఁడు- తేఁడు- తోఁడు- నాఁడు- కేఁడు- కీఁడు- మాఁడు- మూఁడు- వ్రాఁడులు అను పదంబులందును ముత్తర్ణకంబునకు ముందర్థానుస్వారము కలదు. ఇత్యాది వివరణములు కలవు.

ఇంతియేగాక శబ్దము ఉపసర్గాముల కూడిక వ్యత్యాసము కలిగియుండును. కావున పదమునకు చేరు "యుపసర్గము" ను శబ్దాన పదాంతార్థము వచ్చునో అదికూడ నిందుఁజూపఁబడెను.

ఎట్లన.—అతి. 1. ... 2. ఉప. "అతి" యను ఉపసర్గతోఁ జేరినశబ్దములు.— అతిక్రమము, అతివృష్టి, అతిరేకము, అతిశయము, అతిరానీతము.

అతిక్రమము సం. వి. అ. పుం ... ...

4. (ఇచ్చట "అతి" యనునది ధాత్వర్థమును "దాఁటిపోవు" అనునర్థముగా మార్చినది.)

అతివృష్టి సం. వి. ఇ. స్త్రీ. ... ...

8. ("అతి"యను ఉపసర్గయిచ్చట వృష్టిశబ్దముతో సమసించి "మిక్కిలి" యనునర్థమునిచ్చినది.)

అతిరేకము సం. వి అ. పుం. ... ...

2. ("అతి"యను ఉపసర్గ ఇట ధాత్వర్థమును "ఆధిక్యము"ను నర్థమునకుమార్చినది.) సంస్కృతపదవివరములలో ధాతురూపములుఁగూడఁ జూపఁబడినవి. "అతి" ప్రథమార్థమునుగమఁడు

ఇంతియేగాక తత్సమములకు తద్భవరూపములును, తద్భవములకు తత్సమరూపములును వాయాతావులందు కనుపఱుపఁబడినవి.

ఎట్లన—అగస్తి. సం. వి. ఇ. పుం. ...
2—అగిసి - అగసియ - అగిసె - అవిసె ఈ: యూ, కుకనాసము. 1; అగిసి. వై. వి=అతసి. అగస్తిః యూ, కుకనాసము. 1.

సాధారణముగా శబ్దరత్నాకరాదులం దీయఁబడిన రీతిగనే యొకపదమెట్టి యంతముగలదో యది యేయని లింగాదిభేదములును, పదమెట్టిదో లోనిదో యావివరమును నిందీయఁబడెను.

ఎట్లన.—అ. సం. వి. అ. పుం 1. నుండి 14 వఱకు; న. 15 నుండి 19 వఱకు; స్త్రీ. 20; అవ్య. 21 నుండి 68 వఱకు; వై. అవ్య. (1) నుండి (9) వఱకు; వై. న. (10);

అంటు దే. వి. 1 నుండి 10 వఱకు; న. 19. 11 నుండి 14 వఱకు.

ఇంద్రాంధ్రపదముల విషయములో శబ్దరత్నాకరాదులందువలెనే మహాకవుల ప్రయోగములుగూడఁ జూపఁబడియున్నవి.

ఇతర నిఘంటువులందుఁగల విశేషము లన్నియు నిందుఁగలవు. కాని యిందున్న విశేషము లన్నియు నితర నిఘంటువులలో లేవు. పెక్కులేల! ఇందు సర్వస్వమును గలదు. దీనిని నిఘంటు సామాన్యముగా నెంచఁదగినది కాదు. ఇంచుమించుగా శబ్దార్థసర్వస్వమనవచ్చును. ఈమహోన్నత నిఘంటువును లిఖించినవారు ఆంధ్రవిద్యా వాచస్పతి శాస్త్రాది బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ కొట్రు శ్యామల కామశాస్త్రిగారని యిదివఱకే చెప్పియున్నాను. వీరు "లక్ష్మీనారాయణీయము" అను సర్వార్థశుద్ధాంధ్ర నిఘంటువును రచించిన కొట్రు లక్ష్మీనారాయణశాస్త్రులవారి పుత్రులు. ఆనిఘంటు రచనలో వారికిఁదోడు పడినవారు. వీరి సంస్కృతాంధ్ర పాండిత్య మపారము. వీరి బిరుదములే వీరి ప్రజ్ఞను వెల్లఁ జాటుచున్నవి. అట్టి యఖండపండితులు కావుననే యీయమూల్య నిఘంటువును తృప్తికరముగ విరచింపఁగలిగిరి. తారానాథతర్కవాచస్పతిచే విరచింపఁబడిన వాచస్పత్యమువలెఁ బెద్దగను నీయది యుపయోగించునని చెప్పుటకు సందియ మింతయు నుండనేరదు. అంతకంటె నెక్కుడగుననియుఁ జెప్పవచ్చును. కావున దీని కీయఁబడిన "వాచస్పత్యము" అను పేరు సార్థకమగుటకు సంశయ మింతయులేదు. దీనిని శబ్దకల్పద్రుమ మనియుఁ జెప్పవచ్చును. ఇదియంతయు స్వభావోక్తియేగాని యతిశయోక్తి కాదు. లోక మీనిఘంటు రాజముయొక్క లాభమును బాగుగఁ దెలిసికొని దీనిఁ దప్పకఁ బ్రతియింట నుంచుకొని సదా వాడుకొని లాభము నొందఁదగినది.

ఈవిధముగా గ్రంథకర్తగారికిఁ బ్రోత్సాహము నొసఁగఁదగినది. అందుచేతనే విద్యాసంస్థలవారును దొరతనమువారును నీనిఘంటు తెల్లజమునకుఁ దగు వ్యాప్తిని సర్వవిధములఁ గలిగింపఁదగినది. పరమేశ్వరుఁ డీయుద్గ్రంథరాజమును విరచించిన శ్రీ శాస్త్రిగారికిని నీనిఘంటు తెల్లజమునకును శాశ్వత యశస్సు కలుగునట్లను గ్రహించుఁగాక.

కాకినాడ,
10-8-1984.

ఇట్లు,
కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి.

విజ్ఞప్తి.

"జయతి సకలవిద్యా జన్మభూమి ర్జగత్యాం
జనిత సరసచేత స్సంప్రతోషాద్య భాషా
తదను వదన లీలాదత్త వీణావిహారా
తరళ యతిచ శిల్పం కావ దేవాంధ్రభాషా."

సమస్తవిద్యలకుఁ బుట్టినిల్లయి సరసులకు సంతోషము నొసఁగూర్చు సంస్కృతభాష సర్వోత్కృష్ట గుణాతిశయంబులతో వెలుఁగుచున్నది గదా! ఆభాషకు ముద్దుఁబట్టి యనందగు తెనుఁగు భాష యెంతకాలము దనతల్లి పోకడల ననుసరించి నిలపెట్టుచున్నదో యంతకాలము బండితుల యాఁదలల నూటించు వాసివన్నెలఁ జెన్నలరఁగలదని రసజ్ఞులకు వేఱె చెప్పనక్కఱలేదు.

ప్రపంచంబునందును వాఙ్మయప్రపంచంబునందును సామాన్యంబుగ సంచరించు మానవకోటికిఁ బదార్థంబు లెంతయావశ్యకములో పదార్థంబులు నంతయావశ్యకములే. అట్టిపదార్థంబుల నెల్ల ప్రోగుచేసి కోశంబులుగా నెలకొల్పి తత్తదుపయోగవిధంబులు సర్వజన సామాన్య సౌభాగ్యకరంబులుగాఁ గావించుకొనుట ప్రధానకర్తవ్యమని యాచరణసిద్ధము. కనుకనే ప్రపంచాధికారులతోఁబాటు భాషాప్రపంచాధికారులును నమూల్యములగు పదార్థములతో గోశంబుల సంతరింప సమకట్టిరి.

లోకము సౌఖ్యమునకే యాచుచుండును. నిఘంటురచన ప్రారంభించి మహామేధావులయిన పండితులు కొలఁదికాలమునకే భాషాలంకారంబులై యనర్ఘములయిన కోశములచే వాఙ్మయము వెలయించుకొనిరి. నాఁడు నాఁటికి నుద్భవించు నిఘంటువు లొకదాని కొకటి చిన్నమెత్తుండిన పోలిక నానార్థంబుల నొసంగి వాడుకొను విధం బెఱింగించి యాద్యాంధ్రభాషాపాఠకులగు కవికుమారులకు నీసుమంతయైనఁ గష్టంబుగలిగింపవయ్యె.

అది యట్లుండఁ దల్లిచాటున నేలోటును లేక నీటుదేలిన మన తెనుఁగుకన్నెకుఁ బ్రాయము ముంచుకొంచినది. నింపుసొంపులఁ బెంపలరు పరువంపు జవ్వనంబున నవ్యంబుదీర కలకల నవ్వుచుండు [illegible]

సరంబుల గరఁగింప నేర్పఱచినది. నాఁడు మొదలు తల్లినిబడిచి యొంటినుండనేర్చినది. స్వయముగాఁ గోశసంపాదనకుఁ దనపుత్రులఁ బ్రోత్సహించినది.

అట్టిసమయమునను శ్రీ శ్రీ మార్తండశ్రీగారయిన కోటి లక్ష్మీనారాయణశాస్త్రిగారు "లక్ష్మీనారాయణీయము" ను పేరిట శుద్ధాంధ్ర ప్రతిపదార్థపర్యాయపదనిఘంటువు సంఘటించి తెలుఁగు కవికుమారుల కోశదారిద్ర్యముఁ దీర్చిరి. సకలాంధ్ర లోకచంద్రికాయమానమైన దాని కీర్తిని నేను వేఱె వ్రాయఁగ సాహసింపను.

నేఁటికిఁ బదపదార్థవిజ్ఞానమునకు కొన్నియేని కోశములు నిలువంబడియున్నవి. అయినను వానిలో నొక్కటియుఁ బర్యాయములగు పదములనెల్ల దెలుప సాహసింపలేదు. ఏలయన! నొకమాటకు సరియయినమాట లాద్యాంధ్రముల నెన్నెన్నియో యుండును. అవియన్నియు నొక్కచోటను నొక్కఁడు క్రోడీకరించి వ్రాయవలయునన్న నెంత గ్రంథ సామగ్రియుండవలయునో యెంతకాలము పట్టునో యెంతపాండిత్యము గావలయునో యెంత యోపిక యుండవలయునో యెంత ధారణ యుండవలయునో యెంతపరిశ్రమ చేయవలయునో యాలోచించినఁ బాఠకులకే తెలియఁగలదు.

అయినను "నసాహస మనారుహ్య నరో భద్రాణిపశ్యతి" యను చొప్పున నీఘనకార్యమునకుఁ దొరకొనిరి, మహాకార్యములట్లుఁ గృతజ్ఞతముజూపు మహోదారు లాంధ్రదేశంబున లేకపోవరను దలంపున నెట్టకేలకుఁ బండిత జన సాహాయ్యంబున నీనిఘంటు రాజము దలఁచినరీతి నాంధ్రప్రతి పదార్థపర్యాయపదముల సోదాహరణంబుగా సంతరించి వ్రాయఁగలిగినందులకుఁ దోడ్పడిన నిర్హేతుక పరమేశ్వర కరుణాకటాక్ష విలాసంబు నన్వహంబుఁ బ్రార్థింపుచున్నాఁడను.

ఈనిఘంటురాజమునకు నియుక్త కాగ్రేసర [illegible]

బ్రహ్మయ్యశాస్త్రిలవారు విశేషపరిశ్రమకోర్చి యీకృతి వ్రాయించి నన్నుం గృతార్థుం జేసినందుల కెంతయు సంతసించి వారికిఁ గృతజ్ఞతతో వందన సహస్రంబు లర్పించుచున్నాఁడను.

“ ప్రమాదో ధీమతామపి ” యను నుడువు దెలిసిన బుద్ధిశాలురు నా యీమహాకార్యమునఁ గలిగిన దోసఁగుల మన్నింపకపోరని తలంచుచున్నాఁడను.

ఇట్లు, బుధజనవిధేయుఁడు,

కొట్ర శ్యామలకామశాస్త్రి,

నిఘంటుకర్త.

గ్రంథకర్తృవంశానుక్రమణిక.

శా॥ శ్రీ మద్దివ్య తపో విభూతికల రాశీవాసుమండే ద్విజ
శ్యామోదంబును జూపె వాని కొడుకాహా ! యెంతవాఁడంచు ని
ష్టీవంబా భయభక్తి యుక్తి మునులున్ జేమోడ్పఁ బేరున్న కౌ
శికోటేమేయుండగు కౌశికుండలరు భవ్యాప్తస్మృత్యాధారమై.

క॥ అతని గోత్రమ్మున గో
త్రీతల సుపవిత్రమగుచుఁ దనరెను గొట్ర
ఖ్యాతాన్వయ మన్వయవి
ఖ్యాతంబయి సకలవిప్రగణ సన్నుతమై.

క॥ కొండంత ధైర్య మొప్పఁగఁ
గొండన్న యనంగ దానఁ గొండొక బుధవ
ర్యుం డొప్పెఁ దగిరి గుణమణి
మండల మండనుఁడు చంద్రమండల యశుఁడై.

చ॥ అయ నయశోభిల్లి వెలుఁగు నాతనికిన్ ద్విజరాజ మౌళికిన్
నయనములట్లు గల్గిరి జన స్తవనీయులు మల్ల సోమయా
ఖ్య యనఁగ వేంకటార్యుఁడన శ్రీ దగు తమ్మనవాఁగఁ బుత్రిల
త్యాగము సుకృత్యముల్ గనుచు సుమనోహరుల పావనాత్ములై.

మ॥ లలితాలీల కలాకలాపములచే శ్లాఘింపఁగా నొప్పుచా
రలరార్ వేంకట భూసురాగ్రణి సుకీర్తిశ్రీకంబుఁ గీర్తించు కో
మల కీర్తిన్ వెలుఁగొందఁగా దశదిశా మత్తేభ దంతంబులన్
దెలుపుల్ వన్నెలు పెట్టినందు, శశిలోదిద్దిన్ గర్వాంతకుల్.

సీ॥ సోమయాజులుఁడు కొండు సోమయాజి యనంగ నాతని పుత్త్రులం బాద్యుఁడయ్యె
శేముషీ గురుఁడైన రామశాస్త్రియుఁ దదీయ సుతుల రెండవ యాతఁడయ్యె
మల్లయ్య శర్మ నామంబు కలిగిన తదీయపుత్త్రులను తృతీయుఁడయ్యె
శంకర పద పంకజాత బంభరము వేంకటసూరి శాస్త్రవరయుఁడయ్యె

గీ॥ మహిఁ జతుర్థాశ్రమ విభిన్న ధర్మంబులనఁగ
దనరు దైవత ధేను పాదంబులనఁగ
విమల తేజస్వులై వారు వెలసి రఖిల
భాగ్య భోగ్యము లంది యవ్వారిలోన.

క॥ ఉల్లసిత మల్లికా సుమ
పల్లవిత యశస్వి నిగమ జలజాసనుఁడౌ
మల్లయ సూరికిఁ గామమ
చెల్లెన్ ధర్మార్థ కామసిద్ధిని సతిగాం.

చ॥ అతులిత భాగ్య భోగ్య మహిమాతిశయంబుల నీఁడు లేక యుం
చిత మతి వచ్చిపోవు బుధశేఖర పంక్తి బహూకరింప వా
రలి మదకుంభి యిచ్చిన సదాశివ శక్తిని దత్పురాణ దం
పతులకు లేక లేక యొకపట్టి జనించెఁ గులంబు నిల్పఁగన్.

ఉ॥ ఆసుతుఁ డుద్భవించు సమయంబున నీవృతి యొక్క వన్నె సం
తోషముతోఁ దదీయమతితోడను జూడఁగఁ జేసి చెప్పఁ డంత్
భాసుర సత్కృపారసముఁ బర్వఁగఁ జేసెఁ గులాది దేవతల్
వాసిగ దీవనల్ కలుగ వచ్చిరి చెచ్చెర సమ్ముదమ్మునన్.

క॥ శ్రీ నారాయణకృప ల
క్ష్మీనారాయణుఁడు నాఁగ వెలఁగుచుఁ బట్టిం
నానుత తేమద పెంచి
మానిని కీర్తిపై నిధి మాని నిరూఢిన్.

సీ॥ బ్రహ్మణ్య గణ్య సుబ్రహ్మణ్య ధీమణి నందనుం డగ్రపుత్రుండు గాఁగ
సోమ సోమనికాయ ధామయశుఁడు మల్లసోమయాజి ద్వితీయసుతుఁడు గాఁగ
గోవింద వందనా భావుండు గోవిందవరబుద్ధి, మూఁడవపట్టి గాఁగ
విద్వద్విధేయత వెలయునన్ శ్యామలాకామశాస్త్రిఁ గనిష్ఠుఁ గాఁగఁ గాంచి

గీ॥ "లక్ష్మినారాయణీయ" మలక్ష్మిఁ దనరు । పేఁడులేని నిఘంటు మాతోడఁ జాటు
గాంచి భువినెల్ల దనపేరు మించి, మాటు । ప్రోయ, వర్తించె మాతండ్రి, భూరియశుఁడు.

కం॥ అగణిత వినతండ్రి యవన్
ఖ్యాతిం గొన్నట్టి వేంకనార్యుఁడు నరసాం
బాతిలకము గాంచిన స
త్పూరి జగన్నాథశాస్త్రి సొంపారఁగడున్.

కం॥ అభ్యుదయశాలి భాసిత
సుబ్బమ్మ యనంగ భార్య సుగుణంబులకున్
నిబ్బరపుఁ బట్టుఁ గొమ్మ క
రుబ్బాంధవ కీర్తి శీల గురువైభవయై.

కం॥ ఆదంపతులకు లోపం
బేదియు లేదయినఁ గాని యించుక పుత్రో
త్పాదము గొఱయయ్యెను బు
త్రీ దర్శిత సుఖము దక్క స్థిర సుస్థిరయై.

తే॥ గీ॥ పుణ్యలోకంబు లందింప భూరి వంశ
కీర్తి నిలుపంగ విష్ణుంబుఁ బూర్తిసేయ
కోరఁ డెట్లో దత్తుండు నట్లయనుచు
నను గుమారునిగాఁ గైకొనిరి వారు.

కం॥ పన్నెండవ యేఁటాదిగ
నన్నుం గొన్నట్టివారు నాపితరు లటం
చెన్నుచు వారల యానతి
నెన్నఁడు జవదాఁట కంటి నెల్లరు వొగడన్.

సీ॥ పితృభక్తి మూర్తిభవింప సేవించి వారల దీవనలకుఁ బాత్రమునుగాంచి
జనని వేంకటరమణమ్మ యర్ధాంగిగా గార్హస్థ్యకర్మలన్ గడుపఁగాంచు

పలుకుఁ దప్పకయ సుబ్రహ్మణ్యుఁ డస్మత్కులమాతండుఁ గొలువ సమ్మోదముఁగొంచు
భగవంతుఁ డిచ్చినపాటిసంపదలు సద్వినియోగ మొనరించి కొనుచు మనుచు

గీ॥ నేఁటికిట్లాంధ్ర భాషా వధూటి కర్థ । కోశమొకటి యసమాన కోశమొకటి
వ్రాసి వాసియు వన్నెయువఱలవిబుధు । లందఱిబహూకృతికిఁ బాత్రుఁడైనవాఁడ.

ఇట్లు, బుధజనవిధేయుఁడు,

కరప, కాకినాడ తా॥
తూ॥ గోదావరిజిల్లా.

కొట్ర శ్యామల కామశాస్త్రి,
నిఘంటుకర్త.

నియమ విధాన క్రమము.

1. ఈనిఘంటువునందలి పదములన్నియు అకారాదిక్షకారమువఱకు ప్రాసాక్షరాది నియమముతో వ్రాయఁబడును.
2. ప్రతి అర్థమునకును అకారాదిక్షకారమువఱకుగల పర్యాయపదములు తద్విశేషములతో ప్రాసాక్షరాది నియమముతో వ్రాయఁబడును. (ఉదా, సదనము, తృణము, ధాన్యము, ధేనువు, మత్స్యము, యుద్ధము, వాయువు, సర్పము, స్వరము మొ.)
3. కకారము తరువాత క్షకారమును, హకారము తరువాత ళకారమును వ్రాయఁబడును.
4. సంస్కృతపదములకు ప్రత్యయములుఁ జేర్చి వ్రాయఁబడును.
5. ఇందు నిర్దిష్టములగు సంస్కృతపదములు రమారమి 50,000 ను, తెనుఁగుపదములు 30,000 ను, పారిభాషికపదములు మున్నగునవి 20,000 ను కలసి ఒకలక్షవఱకుఁ గలవని అంచనా వేయఁబడెను.
6. ప్రతిపదమునకును, భాషాభాగమును, అర్థమును, గూఢపదములకు ప్రయోగములును, నానార్థములును, ప్రత్యర్థమునకు పర్యాయపదములును తద్విశేషములతో వ్రాయఁబడును. (ఉదా, అ- అంకము- అంగము- వాయువు- వీణె- స్వరము- సదనము, మొ.)
7. మఱియు తత్సమములకు తద్భవములును, తద్భవములకు తత్సమములును, రూపాంతరములును గనుపఱుపఁబడును. (ఉదా, అంచె పదము, అగసి-అరసి. మొ.)

8. పర్యాయపదములు శీర్షికాపదములైనపుడు పైన వ్రాయఁబడిన వివరణాదులను వ్రాసి పర్యాయపదములగువాని, తద్విశేషములను కనఁగొనుటకై తద్గణాద్యపదతదర్థసంఖ్య చూ, అను గుఱుతుతో సూచింపఁబడును. (చూ. అ-అమ్- అంకము- అంగము మొ.)

9. వేఁట, యుద్ధము మొదలగు వివిధవృత్తులకును, ప్రకృతిశాస్త్రములు, గణితము, ధర్మశాస్త్రము, జ్యోతిషము, వైద్యము, భూగోళము, వ్యాకరణము, సంజ్ఞావివరణములు, వ్యాయామములు, జాతీయములు. మున్నగు వివిధశాస్త్రములకును, సంబంధించిన పారిభాషిక పదములు, వ్యావహారిక పదములు అకారాదిగ సాహిత్యపదములతో నవసరమగు చిత్తరువులతో కలఁబోసి కూర్పఁబడును. (చూ యుద్ధము, అనాసపండు, అండపోషక యుతులు అక్షిపంజరము, అదూరదర్శకము, అస్పృశ్యము, అంతర్దశ, అంతకసన్నిపాతము- అక్షాంశరేఖలు- అడ్డాదులు- అరసున్న, అతి- అతిరేకము- అంగము- అజహల్లక్షణ- అంకోలబీజన్యాసము- అంజవేసినచేయి- అడ్డసవాలు మొ.)

10. చెట్టునకు*: గుఱుతు చూపఁబడినది. (చూ, అక్కలకర- అక్రారం- అగసి- అతసి.)

11. ఇందుఁ గ్రియాపదములకు ధాతురూపములును, నామపదములకుఁ బ్రథమైక వచన రూపములును వ్రాయఁబడును.

12. సంస్కృతము, ప్రాకృతము, దేశ్యము, గ్రామ్యము, వాడుక. పారిభాషికము, జాతీయము, ఉపసర్గ లిత్యాదియాయా సంజ్ఞ లిడఁబడును. విశిష్టమగు అన్యదేశ్యము దేశ్యముతోఁ జేర్పఁబడినదిగాన దానికిఁ బ్రత్యేకముగా సంజ్ఞ యిడఁబడదు.

13. ద్వయమునకు అవయవములైన పదముల యొక్క సంజ్ఞలను ఆయాశబ్దములకడఁ జూచునది. అనగా "అందాక" అనుచో అంతశబ్దముయొక్క సంజ్ఞను అంతకడను, దాఁకశబ్దముయొక్క సంజ్ఞను దాఁకకడను జూడవలయునని యర్థము. ఇట్లు తక్కినచోట్లను దెలియవలయును. (వైకృతమును దేశ్యమును మిశ్రమమైన పదము.)

14. ఒక్కొకచో నించుక రూపభేదముగల శబ్దము దాని మొదటిరూపముకడనే రూపాంతరమని వ్రాయఁబడును. (చూ, అకటవికటము. మొ.)

15. ఒక్కొకయెడ "ము వర్ణాంత" రూపము ము వర్ణములేని శబ్దరూపముకడనే రూపాంతరమని వ్రాయఁబడును (చూ, అగ్గలిక మొ.)

16. కొన్నిచోట్ల తెనుఁగుపదమునకు ఇయాంతరూపము, ఏదంతరూపము రెండును వ్రాయఁబడును. కొన్నియెడల ఇయాంతరూపముకడ ఏదంతరూపమును, ఏదంతరూపముకడ ఇయాంతరూపమును వ్రాయఁబడును (చూ, అందకత్తియ- అగిసియ మొ, మఱియు అటె- అటో- మొదలగువాని భేదములను గుర్తింపవలయును.)

17. ఉకారలోపముగల అల్గులోనగు వాడుకలోని పదములు ఒక్కొకయెడ ప్రత్యేకముగ వ్రాయఁబడవు. (చూ, అలుగు మొ.)

18. దేశ్యక్రియలయందు ఇంచుకు వచ్చెడు సామాన్యప్రేరణరూపములు ప్రత్యేకముగా వ్రాయఁబడును. (అడఁగించు, ఇప్పించు మొ.)

19. తేటగాఁ దెలియఁదగుచోట్ల తఱచుగఁ దెనుఁగుపదములకు సంస్కృతపదముల

తోడను, సంస్కృతపదములకుఁ దెనుఁగు పదములతోడను అర్థముతో వ్రాయఁబడును.

20. ఒకపదము సంస్కృతముగాను తెనుఁగుగాను నున్నయెడల ముందు సంస్కృతార్థములును వెనుక తెనుఁగర్థములును క్రమముగా వ్రాయఁబడును. అట్టిచోటుల సంస్కృతార్థములకు బ్రాకెట్టులేని విడిఅంకెలును, తెనుఁగర్థములకు బ్రాకెట్టుగల అంకెలును గుఱుతిడఁబడును. (చూ, అ- అంకము- అంగ- అంగము మొ.)

21. ఒకపదము విశేష్యము, విశేషణము, సర్వనామము, అవ్యయము, క్రియయగునెడల ముందు విశేష్యార్థములును వెనుక విశేషణార్థములును, నావెనుక క్రియార్థములును వ్రాయఁబడును. (చూ, అంటు, ఎత్తు, ఒడ్డు మొ.)

22. ఇందుఁ గొన్నిటికి గ్రంథవిస్తరభీతిచే ప్రయోగములు సంగ్రహముగా వ్రాయఁబడియుండుటవలన అర్థములు విశదములు కానియెడల నయుదాహరణములకు ముందువెనుకలను ఆగ్రంథములయందు విశదముగాఁ జూచుకొనవలయును.

23. ప్రయోగములు దొరకియు పాఠభేదములతోఁ గూడియుండుటవలన నట్టిచోట్ల అశ్వాసాదిపద్యసంఖ్యలు వ్రాయఁబడును.

24. చదివెడివారికిఁ జక్కఁగా దెలియుటకై యిందు అర్థములోనగునది తఱుచుగ సంధి లేక వ్రాయఁబడును. నియమబాహుళ్యముచే నీక్రమము కొన్నియెడలఁ దప్పినను దప్పియుండును.

25. క్రొత్తగ నచ్చటచ్చటఁజేరిన నియమవిధానాద్యులను పాఠకులాయాసందర్భాదులంబట్టి గ్రహించుకొనవలెను.

26. తెనుఁగున వాడుకలోనికివచ్చిన యన్యదేశ్యాది శబ్దములు కొన్ని చేర్పఁబడినవి. ఇట్టి పదములకు గ్రంథదృష్టాంతాదులు దొరకుట దుస్సాధ్యము. అవి వాడుకయం దున్నట్టే గ్రహింపవలెను.

27. రూపాంతరములలో కొన్నిమాత్ర మచ్చటచ్చట శిష్టకాపదములుగనియుక నాయా పదములకడనే చూపఁబడినవి.

28. గ్రంథసంకేతాదిపట్టికయందుఁ జేరనిగ్రంథములు పెక్కులుండును. అట్టిచోట్ల నాయాగ్రంథములపేర్లు వ్రాయఁబడును.

29. సంజ్ఞావివరణపట్టికయందుఁజేరని గుఱుతులు మెండుగనుండును. అట్టిచోట్ల వాడుకనుబట్టి తెలిసికొనవలెను.

30 బుద్ధిమంతులిందుల పొరపాట్లు దెలిపి దిద్దించి నన్నుఁ గృతార్థుఁజేయుదురని ప్రార్థించెద.

31. ప్రబంధాదులు పెక్కుముద్రణాలయములందు ముద్రింపఁబడినకారణమున పాఠభేదములు వ్రాయనలవికానన్నిఁగాన్పించుచున్నవి ఆకారణమునఁ గొన్నిచోట్ల సుశబ్దాపశబ్దనిర్ణయమును, అర్థనిర్ణయమును దుస్సాధ్యముగనున్నది. అట్టిచోట్ల అట్టి పదములుగల పద్యము నుదాహరింపకయే నాబుద్ధికిఁ దగినరీతిని అర్థనిర్ణయాదులను వ్రాసితిని. అట్టిచోట్ల పాఠకులకు గ్రంథపరిశీలనమవసరమగునేని చూచుకొనుటకనువుగ నట్టిప్రబంధాదులయొక్క అశ్వాసాదులను పద్యములయొక్క సంఖ్యను వివరించి పాఠకమహాశయుల కాపరిశ్రమ వదలిచేసితిని.

ఇట్లు,
నిఘంటుకర్త.

సంజ్ఞావివరణపట్టిక.

అ.	అకారాంతము. (ఇట్లు ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ఏ, ఓ, ఔ, చ్, జ్, ట్, డ్, ణ్, న్, ప్, భ్, ర్, ల్, శ్, ష్, స్, హ లనువర్ణములుకలవో ఆయా అంతరములుగా చెప్పఁబడిన వనెను.)
(అ.ఆ.అ.)	(పుంలింగవిశేషణమైనప్పుడు) అకారాంతము. (స్త్రీలింగవిశేషణమైనప్పుడు) ఆకారాంతము. (నపుంసకలింగవిశేషణమైనప్పుడు) అకారాంతము.
అం.	అంతము. (సంజ్ఞావివరణము.)
అం, ప్రే.	అంతర్భావిత ప్రేరణము.
అ, క్రి.	అకర్మక క్రియ.
అప్ర.	అప్రసిద్ధము.
అర.	అరవము.
అవ్య	అవ్యయము.
ఆం.	ఆంగ్లేయము.
ఆ.	ఆత్మనేపది.
ఉప.	ఉపపదము, ఉపసర్గ.
ఏ.	ఏకవచనాంతము.
కన్న.	కన్నడము.
క్రి. విణ.	క్రియావిశేషణము.
గ్రా.	గ్రామ్యము.
చూ.	చూడుము. (సంస్కృత, తెలుఁగు పర్యాయపదములకొఱకు)
జా.	జాతీయము. (దేశీయము.)
తద్వి.	తద్విశేషములు.
(తె. ప.)	తెలుఁగు పర్యాయపదములు.
దే.	దేశ్యము
ద్రు.	ద్రుతాంతావ్యయము.
ద్వ.	ద్వయము. (వైకృతము దేశ్యమును మిశ్రమైన పదము.)
ధా.	ధాతువు. (క్రియాపదము.)
న.	నపుంసకలింగము.
ని.	నిపాతము.
ప.	పరస్మైపది. [నర్దు.)
పా.	పారిభాషికపదము. (టెక్నికల్
పుం.	పుంలింగము.
పుం, న.	పుంనపుంసకలింగము.
పుం, స్త్రీ.	పుం స్త్రీలింగము.
పై.	పైయర్థము.
ప్రా.	ప్రాకృతము.
ప్రే.	ప్రేరణము.
బ.	బహువచనాంతము.
మి	మిశ్రము. (సంస్కృతాంధ్రములు కలిసిన శబ్దము.)
మొ.	మొదలైనవి.
రూ	రూపాంతరము.
వా.	వాడుక.
వి.	విశేష్యము
విణ.	విశేషణము
వై.	వైకృతము (తద్భవము) (ప్రాకృతసమమును సంస్కృతప్రాకృతభవమునైన పదము.)
శబ్.	శబ్దీకరణము.
శా.	శాసనపదములు.
సం.	సంస్కృతసమము. (తత్సమము.)
(సం. ప.)	సంస్కృతపర్యాయపదములు.
స.	సర్వనామము.
స, క్రి.	సకర్మక క్రియ.
స్త్రీ	స్త్రీలింగము.
హిం	హిందూస్తానీ.
*	వృక్షలతాది వాచకమగుటను తెలియఁజేయును.
...	ఈగుఱుతునడుమ కొన్ని యక్షరము లుండును.
=	తత్సమ తద్భవ (ప్రకృతి వికృతి) రూపములచూపించు గుఱుతు
“ ”	పద్యమున కుతట్టులనుగుఱుతు. (మిగతగుఱుతు లాయా పదముల కడ గ్రహించుకొనవలెను)

గ్రంథసంకేతాది వివేచనపట్టిక.

సంకేతములు.	నామములు.	సంకేతములు	నామములు.
	సంస్కృత నిఘంటువులు	ఆం. భా. వా.	ఆంధ్రభాషావాగనుశాసనము
అభి.	అభిధానరత్నమాల	ఆము.	ఆముక్తమాల్యద
అమ.	అమరకోశము	ఉ, రా.	ఉత్తర రామాయణము
అ, పా.	అమరపదపారిజాతము	ఉ, హరి.	ఉత్తర హరివంశము
త్రి.	త్రికాండశేషము	ఉ, హరిశ్చం	ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము
ధ.	ధన్వంతరి నిఘంటువు	ఉప	ఉపన్యాసదర్పణము
నా.	నానార్థరత్నమాల	కవి.	కవిజనరంజనము
మే.	మేదినీకోశము	కవిక.	కవికర్ణరసాయనము
విశ్వ.	విశ్వకోశము	కవిస.	కవిసర్పగారుడము
శ, క.	శబ్దార్థకల్పతరువు	కళా.	కళాపూర్ణోదయము
సం, అ.	సంస్కృతాంధ్ర నిఘంటువు	కళింగ.	కళింగదేశచరిత్ర
స, సం.	సర్వశబ్దసంబోధిని	కా.	కావ్యాలంకారసంగ్రహము
హా.	హారావళి	కాశీ.	కాశీఖండము
	మిశ్రాంధ్ర నిఘంటువులు.	కాళ.	కాళహస్తిమాహాత్మ్యము
ఆం	ఆంధ్రదీపిక	కుచే.	కుచేలోపాఖ్యానము
పు.	పురుషోత్తమకవీయము	కాలా.	కాలామృతము
శ, ర.	శబ్దరత్నాకరము	కృష్ణ.	కృష్ణరాయవిజయము
శ, చం.	శబ్దార్థచంద్రిక	కృష్ణా.	కృష్ణాభ్యుదయము
	అచ్చతెనుఁగు నిఘంటువులు	చంద్ర.	చంద్రభానుచరిత్రము
బాల.	బాలచంద్రోదయము	చంద్రా.	చంద్రాంగదచరిత్రము
ల.	లక్ష్మీనారాయణీయము	చమ.	చమత్కారమంజరి
వై.	వైకృతదీపిక	చెన్న.	చెన్నబసవపురాణము
శు, పా.	శుద్ధాంధ్రపద పారిజాతము	జై.	జైమినిభారతము
	అచ్చతెనుఁగు పద్యనిఘంటువులు.	ధర్మజ	ధర్మజరాజసూయము
ఆం భా.	ఆంధ్రభాషార్ణవము	దశా.	దశావతారచరిత్రము
ఆం, ప.	ఆంధ్రపదాకరము	ద్వా.	ద్వాత్రింశత్సాలభంజికాకథలు
ఆం, సం.	ఆంధ్రనామసంగ్రహము	నవ	నవనాథోపాఖ్యానము
ఆం, శే.	ఆంధ్రనామశేషము	నళ.	నళచరిత్రము
సాం.	సాంబనిఘంటువు	నిర్వ	నిర్వచనోత్తరరామాయణము
వెం.	వెంకటేశ్వర ఆంధ్రము	నీలా.	నీలాసుందరీపరిణయము
	లక్ష్య గ్రంథములు.	నై.	నైషధము
అచ్చ.	అచ్చతెనుఁగు రామాయణము	పం, నా	పంచతంత్రము (నారాయణకవి)
అధ్యా.	అధ్యాత్మ రామాయణము	పం, వెం.	పంచతంత్రము (వెంకటనాథకవి)
అని.	అనిరుద్ధచరిత్రము	పండి.	పండితారాధ్యచరిత్రము(ద్విపద)
అప్ప.	అప్పకవీయము	పద్మ.	పద్మపురాణము

సంకేతములు.	నామములు.	సంకేతములు.	నామములు.
ర.	పరమయోగివిలాసము	వసు.	వసుచరిత్రము
రా.	పరాశరస్మృతి	వా.	వాశిష్ఠరామాయణము
ా.	పారిజాతాపహరణము	వి. పు.	విష్ణుపురాణము
ాంచా.	పాంచాలీపరిణయము	విక్రి.	విక్రమార్కచరిత్రము
ాండు.	పాండురంగమాహాత్మ్యము	విజ.	విజయవిలాసము
ు. చ.	పురూరవచరిత్రము	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము
్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము	విష్ణు.	విష్ణుమాయావిలాసము
్రభు.	ప్రభులింగలీల	వీర.	వీరభద్రవిజయము
్రభు.	ప్రభులింగలీల (ద్విపద)	వేమ.	వేమనసూత్రరత్నాకరము
స.	బసవపురాణము	వైజ.	వైజయంతీవిలాసము
హు.	బహులాశ్వచరిత్రము	శం.	శంఖలిఖితస్మృతి
్రి.	బ్రహ్మోత్తరఖండము	శశాం.	శశాంకవిజయము
	భర్తృహరి	శివ	శివయోగసారము
ద్రా.	భద్రాపరిణయము	శుక.	శుకసప్తతి
ల్లా.	భల్లాణచరిత్రము	శృం	శృంగారరసాలవాలము
ాగ.	భాగవతము	శేష.	శేషధర్మము
ాగ.	భాగవతము (ద్విపద)	షో.	షోడశకుమారచరిత్రము
ాను.	భానుమతీపరిణయము	సంజ్ఞా.	సంజ్ఞావివరణదర్పణము
ార.	భారతము (18 పర్వములు)	సకల	సకలకథాసారసంగ్రహము
).	భీమేశ్వరపురాణము	సత్య	సత్యభామాసాంత్వనము
ో.	భోజరాజీయము	సమీ.	సమీరకుమారవిజయము
ార్క.	మార్కండేయపురాణము	సర్వా.	సర్వార్థసారసంగ్రహము
ై	మైరావణచరిత్రము	సా.	సారంగధర (శంభుకవి)
య	యయాతిచరిత్రము	సా	సారంగధర (చే. వేం.)
త్న.	రత్నపరీక్ష	సురా.	సురభాండేశ్వరము
స.	రసమంజరి	వ్యా	వ్యాకరణము
సి.	రసికజనమనోభిరామము	స్వా.	స్వారోచిషమనుసంభవము
ా.	రామాయణము	హం.	హంసవింశతి
ా.	రామాయణము (రంగనాథుఁడు)	హర.	హరవిలాసము
ాజ.	రాజరాజనరేంద్రపట్టాభిషేక	హరి, న.	హరిశ్చంద్రనలోపాఖ్యానము
ా, వి.	రాజవాహనవిజయము [సంచిక	హరి.	హరివంశము
ాఘు.	రాఘవపాండవీయము	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము (శంకర
ాజ.	రాజశేఖరవిలాసము	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము (గౌరన
ామా.	రామాభ్యుదయము	శం. ని.	తెనుఁగునకు ఇంగ్లీషు (పి. శంకర
ుక్మాం.	రుక్మాంగదచరిత్రము		నారాయణగారి) నిఘంటువు.
ుక్మి.	రుక్మిణీపరిణయము		(మొదలగునవి.)
క్ష.	లక్షణసారసంగ్రహము		
క్ష్మీ.	లక్ష్మీనృసింహపురాణము		
ర్ణన.	వర్ణనరత్నాకరము (1-3)		

శాస్త్రములు.

1. వేదము, శాస్త్రము
2. వ్యాకరణము
3. నిరుక్తము
4. జ్యోతిషము
5. కల్పము
6. ఛందస్సు
7. మీమాంస
8. న్యాయశాస్త్రము
9. పురాణములు
10. ధర్మశాస్త్రము
11. ఆయుర్వేదము
12. పాకశాస్త్రము
13. అర్థవేదము
14. కామశాస్త్రము
15. ధనుర్వేదము
16. మల్లశాస్త్రము
17. గజశాస్త్రము
18. వ్యూహశాస్త్రము
19. అశ్వశాస్త్రము
20. పురుషసాముద్రికము
21. స్త్రీ సాముద్రికము
22. గాంధర్వవేదము
23. భావాధ్యాయప్రమేయము
24. అలంకారములు
25. నాటకలక్షణము (కృం. స.)
26. కావ్యలక్షణము (కృం. స.)
27. ఛందోలక్షణము (కృం. స.)
28. గాంధర్వవేదము (రాగాధ్యాయము)
29. గాంధర్వవేదము (తాళాధ్యాయము)
30. భరతశాస్త్రఫలము
31. చతుష్షష్టి విద్యావివరణములు
32. క్షేత్రగణితము (మొదలగునవి)

ప్రకృతిశాస్త్రములు.

1. భౌతికశాస్త్రము (పై. న. గారు)
2. రసాయనశాస్త్రము (వే. వి. శర్మగారు)
3. మహమ్మదీయమహాయుగము కే.వి.ల.గారు
4. పదార్థవిజ్ఞానశాస్త్రము (మ. సా.గారు)
5. ఆంధ్రులచరిత్ర (చి. వీ. గారు)
6. వ్యవసాయశాస్త్రము (గో. జో. గారు)
7. పరిణామవాదము (చిం. దీ. గారు)
8. వృక్షశాస్త్రము (టి. సాలమన్ రాజుగారు)
9. శారీరశాస్త్రము, ఆరోగ్యబోధిని (విజ్ఞాన
10. జంతుశాస్త్రము (అ. ల. గారు)
11. స్వీయచరిత్రము (కం. వీ. గారు)
12. హిందూమహాయుగము (కే. వి. ల. గారు)
13. జీవశాస్త్రము (అ. ల. గారు)
14. హిందూదేశకథాసంగ్రహము (కే. వి. ల. గారు)
15. ఢిల్లీదర్బారు
16. అర్థశాస్త్రము (సి. రా. రెడ్డిగారు)
17. చంద్రగుప్తచక్రవర్తి (ప.వి.స్వామిగారు)
18. రాణీసంయుక్త (దే. మ. గారు)
19. వ్యవహారకోశము (ది. వేం. శి. గారు)
20. శాస్త్రపరిభాష (ది. వేం. శి. గారు)

(మొదలగునవి.)

☞ గ్రంథసంకేతాదిపట్టికయందుఁ జేరనివానినామము లాయాపదములకడనే జూపఁబడును.

శ్రీ

ఆంధ్రవాచస్పత్యము

అను

ఆంధ్ర ప్రతిపదార్థ పర్యాయపద నిఘంటువు.

శ్రీ శ్యామల కామ శాస్త్రీయము.

"శ్లో. వాగర్థా వివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే।
జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ.॥"

అ

అ. సం. వి. అ. పుం. 1. అచ్చులలోని మొదటి యక్షరము, అకారము: చూ, వర్ణము. 1; 2. విష్ణుఁడు: చూ, విష్ణువు. 1; 3. నలువ: చూ, బ్రహ్మ. 1; 4. ముక్కంటి: చూ, శివుఁడు; 5. గాలి: చూ, వాయువు; 6. శిఖ, జొట్టు: చూ, సిగ. 3; 7. గాయత్రి లోనగునది (చూ, ఓమ్. చూ, గాయత్రి): చూ, మంత్రము. 1; 8. మిక్కిలి నిర్బంధించుట: చూ, బలవంతము; 9. గుత్తము: చూ, పాదము; 10. బండిని లాగుకొనిపోవు గుండ్రని చట్రము: చూ, శకటము. 1; 11. కుక్కుట శిరస్సు: చూ, కోడితల; 12. చంద్రబింబము: చూ, బింబము. 6; 13. [illegible]: చూ, బృహస్పతి; 14. కాఁచేలు: చూ, వృత్తము. 4; న. 15. గౌరవము: చూ, సన్మానము; 16. కారణము: చూ, హేతువు. 1; 17. తోడవు: చూ, భూషణము. శ్రీ; 18. కాలం చాఁచి పెట్టిన [illegible]: చూ, పాపము. 1; 19. కూడుకొన్న శబ్దార్థములయొక్క భావ కర్మములు: చూ, సాహిత్యము. 1; స్త్రీ. 20. గట్టామాలి, గౌరి: చూ, పార్వతి. 1; అవ్య. 21. అభావార్థకము: చూ, శూన్యము. 1; 22. నఞర్థకము: చూ, లేదు. 2; 23. నిషేధార్థకము: చూ, వద్దు; 24. కించిదర్థకము: చూ, స్వల్పము; 25. అంగీకారార్థకము: చూ, సమ్మతము. 1; 26. ఉత్ప్రేక్షార్థకము: చూ, పుట్టుక; 27. యుద్ధార్థకము: చూ, యుద్ధము; 28. అంగణార్థకము: చూ, ముంగిలి. 2; 29. వాంఛార్థకము: చూ, వాంఛ; 30. అంతఃపురార్థకము: చూ, సదనము. 1; 31. అవధారణార్థకము: చూ, సత్యము; 32. ఉత్కృతము, ఊఁకొట్టుట: చూ, ఉ. 11; వై. అవ్య. (1) పంజరాంకదాని లేమిని తెలుపును. "చ. ఇది శతవృద్ధ మాజనిని యిప్పుడు మృత్యువుఁ బొందెరిట్లు, సేయుడను కుల ప్రయుక్త

మగుచున్న సనాతన ధర్మ మిత్తెఱంగ దనాన కర్మమెల్ల మదిగా నిదిగా మును నిశ్చయించి మా, మొదలిటి వారొనర్చు విధమున్ గొనియాడితి మేము నిర్వ్యోడన్." భార. విరా. 1, ఆ. 179; "గీ. ఎవ్వరికిఁ గాఁగ ధరణియు నెల్ల సుఖముఁ, గోరెదము వార లందఱు వీరవచ్చి, ప్రాణములు నర్థములు నొల్లఁబాటు సేసి, కయ్యమునఁ జావనఱు ముటఁ గంటిగాదె." భార. భీష్మ. 1, ఆ. 182: చూ, కాకేమి; (2) తనంతట అనునర్థము తెలుపును. "ఉ. అమ్మ సరస్వతీ పరమహర్షము సన్నుతియించి తీవు నా, కిమ్మగ సర్వ ధర్మములు నీవ యెఱుంగుదు వంశ మెల్లఁ బూ, తమ్ముగ నీదుచర్యనని ధాత పడంతియొయానతిచ్చె." కళా. 4, ఆ. 128· ఎ, ఏ; (3) బొత్తిగా అను వర్థమును తెలుపును. "ఎ, గీ. కులము పాడినడపఁ దలఁపఁడ పతి సెడఁ, దలచె నేనిఁ గొడుకు పలచినట్టి, వాఁడుగాన యతని పరిశ్రితమాన్పలేఁ, డింత కంటెఁ గలదె యడరుమాకు." భార. ఉద్యో. 3, ఆ. 9; (తలఁపఁడ=తలఁపనే తలఁపఁడు) "చ. పెక్కుభంగులఁ బురికొల్పి నెవ్వరును గోత్రుల సేయగ రేమి సెప్పుదున్." భార. ద్రోణ. 3, ఆ. 59; (ఈయర్థమున క్రియల వ్యతిరేకార్థక రూపములతో యనుప్రయుక్తమగును.): చూ, ఏవి; (4) అలస్యము లేమిని దెలుపును. "సీ. వడిఁజొచ్చి దిరిగి మొగ్గరము మదావళములు దోన రూపతీన యాధోరణులును." జై. 5, ఆ. 193; (5) క్రియలకు ప్రార్థనార్థకమందు వికల్పముగ నను ప్రయుక్తమగును. "క. కనుఁగొండ యితని ధైర్యము, వెనుగొండను." శాండు. 1, ఆ. 58; (6) ఇది స్వరభేదము లేక ప్రశ్నించిన విషయముయొక్క వ్యతిరేక నిశ్చయమును తెలుపును. "ఉ. పుష్పబాణాసను పుష్పబాణ నివహమ్ములతుం గుతిరియుతి నిట్టినా, యాసనిరాకరింపఁ దగవా మగవాఁడవు కావ యర్జునా." హర. 4, ఆ. 129: చూ, ప్రశ్నము. (7) సంశయమును దెలుపును. "ఉ. అంతటమూర్ఛదేరి పులియాయెలఁగా యెనుపోత సింగమా, కాంతుము." కళా. 4, ఆ. 108; చూ, సంశయము; (8) నిశ్చయమును తెలుపును. "సీ. కామించి యున్నఁ దత్కామ రాగంబున యతిరేకమునఁ జేసి యాత్మఁ గాంచి. గీ. తనకుశుక్లపాతం బైన." భార. ఆది. 5, 131; "సీ. చేనఁబండిన విత్తు చేనికఁ ఫలకాంక్షఁ బేర్మి గ్రమ్మఱ వెదపెట్టునట్లు." కుమా, సం. 1, ఆ. 48: చూ, సత్యము; (9) ఒకానొకప్పుడు వాక్యాలంకారమును దెలుపును. "చ అది సభయే ప్రియంబెసఁగ నార్యులు నిల్వరయేని యార్యులే, మదిఁదలఁపంగ హాగలు సముచిత ధర్మము పల్కలేని." భార. ఉద్యో. 2, ఆ. 70; వై. స. (10) సమాసపూర్వపదముగా నున్న తచ్ఛబ్దార్థకమును దెలుపును. 'అ' అనుదానికి కొన్నిచోట్ల వచ్చెడి యాదేశము. "అ + కడ=అక్కడ; అ + కన్య=అక్కన్య" మొ.

అష్. సం. వి. ఆ. వ. 1. కారణము: చూ, హేతువు. 1; 2. తోడవు: చూ, భూషణము. 2; 3. కాలు చాఁచి పెట్టిన యడుగు: చూ, పాదము. 1; 4. ఔన్నత్యము: చూ, పాదవు. 2; 5. అంజలి: చూ, దోసిలి; 6. ఆజ్ఞ: చూ, సెలవు; 7. సప్తస్వరముల కాలప్రమాణము: (చూ, షడ్జము) చూ, స్వరము. 2; 8. ఉదాయి: చూ, యుద్ధము; 9. కట్య, నలుచేదర చోటు: చూ, ముంగిలి. 2; 10. అంతఃపురము: చూ, సదనము. 1; 11. గౌరవము: చూ, సన్మానము.

అంక. దే. వి. 1. పైపు: చూ, పార్శ్వము. 2; 2. మెడమీఁదనున్న కాఁడి మొదలగువానిని మెడక్రిందికిఁ దెచ్చుకొనుట: రూ-అంకియ- అంకె, అణక.

అంకకాఁడు. దే. విశే. 1. (అంకము + కాఁడు.) మచ్చేకీఁడు. "గీ. ఎలసియే ప్రొద్దుఁగనువాఁడ నీకమరుఁడుకలహమున కంకకాఁడయి కాలు ద్రివ్వ." ఆము. 5, అ. 84: చూ, మాత్సర్య శీలుఁడు; 2 దేహమందలి పుట్టుమచ్చేలులో నగువానిగుఱుతు గలవాఁడు. "చ. హిమకరుఁడంకకాఁడు మధువెప్పుడుజాతి విరోధి." కవిక. 3, అ. 98: చూ, గుఱుతుగలవాఁడు.

అంకగణితము. పా. అంకెలతోఁజేయు లెక్క. (చూ, గణితము.)

అంకణము. వై. వి. =అంగణమ్ (రూ.-అంగణము-అంగనము అనికొందఱు) కక్ష్య, నలువేపరపు చోటు. "అది యెన్నియంకణముల యిల్లు.": చూ, ముంగిలి. 2.

అంకతి. సం. వి. ఇ. పుం. 1.అగ్ని. చూ,వహ్ని.1; 2. జ్వాల: చూ, మంట. 2; 3. తామర*: చూ, పద్మము. 1; 4. అఁడుగుతి: చూ, భగము. 12; 5. గాలి: చూ, వాయువు; 6. నలువ: చూ, బ్రహ్మ. 1.

అంకనము. వై. వి.=అంకనమ్. చిహ్నము: చూ, లక్షణము. 1.

అంకపాలి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆలింగనము: చూ,సంశ్లేషము; 2. ఉపమాత:చూ ,దాది; 3. అరుఁగు: చూ, వేదిక; 4. ఏఱుమద్ది * చూ, మద్ది; 5. కొంగు: చూ, పైఁజాఱు; 6: చూ, తొడ.

అంకపాలిక. సం. వి. అ. స్త్రీ. 1. ఆలింగనము: చూ, సంశ్లేషము; 2. అరుఁగు: చూ, వేదిక; 3: చూ, తొడ; 4. ఏఱుమద్ది *: చూ, మద్ది.

అంకపేలి. సం. వి. ఈ. స్త్రీ. నాగమల్లిపూ*: చూ, మాల్లిని పసుపు.

అంకపొంకములు. దే. వి. బ. (అంకము + పొంకములు.) (రూ- అంకపొంకాలు-అంకాపొంకములు-అంకాపొంకాలు.) 1.వేగము: చూ, వేగము. 3; 2. కోపము : చూ కోపము; 3. పగ: చూ, విరోధము. 1; 4. అధికము: చూ, హెచ్చు. 1; విశే. 5. ఉగ్రము, భయమును పుట్టించునది. చూ, భయంకరము.

అంకము. సం. వి. అ. పుం. 1. = అంకియ- అంకె. ఒకటి మొదలగు సంఖ్యలను దెలుపు నట్టి రేఖ: చూ, సంఖ్య. 1; 2. తొడపై భాగము: చూ, తొడ; 3. చిహ్నము, గుఱుతు: చూ, లక్షణము. 1; 4. చోటు: చూ, స్థానము. 1; 5. అపరాధము: చూ, నేరము; 6. వాక్యార్థము నభినయించుట; చూ, వ్యంజకము. 1; 7. పదార్థము నభినయించుట: చూ, నాటకము. 1; 8. పదివిధములయిన రూపకములలో నొకటి: చూ, రూపకము; 9. తోవ. చూ, మార్గము. 2; 10. జగడము. చూ, యుద్ధము; 11. చేరువ: చూ, సమీపము; 12. గాయత్రి లోనగునది: (చూ, ఓమ్, గాయత్రి) : చూ, మంత్రము. 1; 13. ఒమ్ము: చూ, వక్షము; 14. శాస్త్రదిగంబాదులచేఁ గలుగు వర్గరీతి జ్ఞానము: చూ,బుద్ధి; వ.15. దుష్కృతము: చూ, పాపము; 16 కష్టము, కడగండ్లు: చూ, శోకము; 17. వేలుపు: చూ, మాన్యర్థము; దే. వి. (1) దూఱు. "ఉ. పొంపుఁగావ్యలక్షణము పోకడెఱుంగక దిట్టమాటలై, కొంకక వంకరర్థములు గూర్చి సభాస్థలిఁబొగ్గులట్టువి,శ్వంకఁ జరింతుమనక సుకవి సంఘము పల్కులమెచ్చ కూఁకే, యంకము చేయవచ్చు నలయయ్యలమున్న గఁబ్రస్తుతించెదన్." హై. 1, అ. 13:చూ, నింద.1.

అంకమ్మ. ద్వా. వి. (అంకు + అమ్మ.) ఒకగ్రామదేవత: చూ, మహాలక్ష్మి. 3.

అంకవన్నియ. ద్వా. వి. (అంకము + వన్నియ.) గుఱ్ఱము నెక్కుట కాలుపెక్కుల నమర్చిన మెట్టు, (రికాబు): చూ, పన్నె. 13. (రూ-అంకపన్నె.)

అంకవిద్య. సం. వి. అ. స్త్రీ. గణితము, లెక్క: చూ, సంఖ్య. 1. (చూ, గణితము)

అంకశయ్య. సం. వి. అ. స్త్రీ. 1. చావు: చూ, మరణము; 2. నేలపడక. చూ, మృతశయ్య; 3. వల్లకాడు: చూ, శ్మశానము; 4. పాడె: చూ, శవయానము.

అంకాపొంకములు. దే. వి. బ. (అంకము + పొంకములు.): చూ, రూ-అంకపొంకములు (రూ-అంకాపొంకాలు-లోపము.- "క. కింకరులచేత నంటన్, లంకకు వేగం బనందినన్ విని యంకా, పొంకాలు చరి కొనంగ ని,రం కుశ సాహససమర్థుఁడగు దశముఖుఁడున్." రామా. 7, ఆ. 49.)

అంకాలమ్మ. ద్వా. వి. రూ-అంకమ్మ: చూ, మహాలక్ష్మి. 3. (అంకాళమ్మ అనియు)

అంకారించు. వా. స. క్రి. 1. లంగరుయెత్తు, ఓడ సాఁప యెత్తిపోవు; 2. సిద్ధపఱచు.

అంకించు. సం. స. క్రి. 1. పొగడు, "వ. అని మఱియు సముచిత సంభావణంబుల నంకించుచున్న పరమ వైష్ణవీ రత్నంబును." భాగ. 8, స్కం. 134: చూ, స్తుతించు; దే. అ. క్రి. (1) సంతోషించు. "వ. పంకజభవాండ మండపంబు సంకుచేసిన పొంకంబున నంకించుచు" వసు. 4, ఆ. 28: చూ, సంతోషించు, స. క్రి (2) ఆడించు "ఎ, గీ. ఖడ్గ ఘంకింప వైష్ణవికరముఁబట్టి, వాంఛితం బెద్ది వేఁడుము వరమునవిన." హై. 9, ఆ. 144: చూ, శిక్షించు (3) త్రిప్పియాడు. "నా మొగ్గ మద్దమంకించి." నిర్వ. 8, ఆ. 38: చూ, త్రిప్పు; (4) బొంగిలించు. "క. సంకెలఁబడ్డవారే, యంకింతురు నీదు రాజ్యమార్గము నసువుల్." కృష్ణా. 2, ఆ: చూ, మ్రొచ్చిలించు.

అంకితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎంచఁబడినది: చూ, గణితము. 2; 2. గుఱుతిడఁబడినది; 3. కృతియిడఁబడినది; 4. మచ్చవేయఁబడినది; 5. బిరుదిడఁబడినది. మొ.

అంకితుఁడు. సం. వి. అ. పుం. 1 గుఱుతిడఁబడినవాఁడు; 2. కృతిపొందఁబడినవాఁడు, కృతిభర్త.

అంకినీము. దే వి. గుఱ్ఱపుజీనునకు వేయు నలంకారము: చూ, హయము.

అంకియ. వై. వి. 1.=అంకము. రూ-అంకె, ఒకటి మొదలగు సంఖ్యలను తెలుపునట్టి రేఖ: చూ, సంఖ్య. 1; 2. లోఁకువ. రూ- అంకె: చూ, పశము. 1.

అంకియము. దే. వి. ఎద్దు మొదలగు వానిపై నొక పార్శ్వపు భారము: రూ-అంకెము, అండియము- రూ-అండెము: చూ, పెరిక.

అంకిలము సం. వి. అ. పుం. అంకురము: చూ, మొక్క. 1.

అంకిలి. దే. వి. 1. తాలుమూలము: రూ-అంకు (సం,ప):— తాలుమూలము; 2. ఆపద. "క. ఇంకని జలములు గలిగిన, యంకొక్కయగాధసరసి నిడినంజాలున్, సంకోచింపక మమునీ, యంకిలిఁబాపుటకు నీవయర్హుఁడ వనినన్." పంచ. నా. 1, ఆ. 222: చూ, విపత్తు; 3. కలఁత. "క. అని యారడిఁలఁగఁ బలికిన, వినియంకిలి దేఱు చిత్తవృత్తి గలుగు నం,గన యుద్భుడిగన్." భార. ఉద్యో. 3, ఆ: చూ, సంతాపము; 4. అడ్డము. "ఎ, గీ. మహీధరము పేరయు వంకిలిమాసుటయును." [illegible] 3, ఆ. 11: చూ, వారణము. 1.

అంకిలిపడు. ద్వి. అ. క్రి. అశ్వంతరమగు. "క. దైవికమై, యంకిలి పడియెడి పనులకు, సంకటపడుటదియు నొక విచారమె చెపుడా." భో. 6, ఆ. 376: చూ, నట్టువడు.

అంకిలిపెట్టు. దే. స. క్రి. అడ్డగించు "వాఁడా యతిశక్తి నన్ను నిటనంకిలి పెట్టినయప్డు" రా. సుం, కాం. 71 :చూ, వారించు.

అంకు. దే. వి. 1. రూ- అంకమ్మ: చూ, మహాలక్ష్మి. 3; 2. తాలుమూలము చూ, అంకిలి. 1.

అంకుటము. సం. వి. అ. పుం. గడియమాఁకును దీసెడి వంకర యినుపకమ్మి, కుంచె కోల :చూ, బీగము.

అంకుఁడు. దే. వి. దేవుఁడు చూ, వేలుపు.

అంకురము. సం వి. అ. పుం. 1. రూ-అంకూరము మొలక: చూ, మొక్క. 1; 2 జలము: చూ, సలిలము; 3. నెత్తురు చూ, రక్తము. 1; 4. రోమము. చూ, వెండ్రుక. 1.

అంకురములు. పా. ఏకదళబీజము, ద్విదళబీజము అని ద్వివిధము.

అంకురాలి. సం. వి. ఈ. స్త్రీ. నాటుటకుఁ గాను దఱచుగా విత్తులఁబోసి మొలపించిన మొలకలు, కోఁగు: చూ, నారు. 1.

అంకురించు. సం. అ. క్రి. కందళించు చూ, మొలకెత్తు.

అంకురితము. సం. విశే. (అ. ఆ. అ.) మొలకెత్తినది: చూ, సంభూతము. (రూ-అంకూరితము.)

అంకుశదుర్ధరము. సం. వి. అ. పుం. మదపుటేనుఁగు: చూ, హస్తి.

అంకుశన్యాయము. సం. వి. అ. పుం. గొప్పయేనుఁగు చిన్నదియగు నంకుశమునకు లోఁబడి నరీతి.

అంకుశము. సం. వి. అ. పుం. 1 = అంకుసము, ఏనుఁగు కుంభస్థలముమీఁద బొడిచెడియాయుధము. (చూ, సృణి.) :చూ, బాణము. 1.

అంకుశరేఖలు. ఆం. పాదరేఖలలోని విశేషము, రాజమాత్య లక్షణము: చూ, లక్షణము. 1. (పాదమందు అంకుశ, కుండల, మాలికాదిరేఖలున్న భాగ్యవంతులగు రాజులకు లగ్గయగునను శాస్త్రము.)

అంకుసంబుమాద్రి. ద్వి. వి. మాల: చూ, నక్షత్రము. 1.

అంకుసము. వై. వి.=అంకుశము: చూ, అంకుశము.

అంకూరము. సం వి అ. పుం. రూ-అంకురము, మొలక: చూ, మొక్క. 1.

అంకూరితము. సం.విశే: చూ, రూ-అంకురితము.

అంకె. వై. వి. 1 =అంకము. అదను: చూ, సమయము.1; 2. మెడమీఁదనున్న కాఁడి మెడక్రిందికిఁ జేర్చుకొనుట. చూ, రూ-అంక. 2; స. 3.=అంక. ఒకటి మొదలగు సంఖ్యలను దెలుపునట్టి రేఖ. చూ, సంఖ్య. 1, 4.=అంక. లోఁకువ చూ, నశము. 1 (రూ-అంకియ)

అంకెగొను. ద్వి. స. క్రి. (అంకె + కొను) ఆచ్ఛాదించు. "గీ. మబ్బులందలి పూర్తిక్రాతిరవిమధ్య మంకెగొనఁగఁ, జిక్కుపడక చరించు నంకొక్క కరటి." రా, వి. 3. ఆ. 49: చూ, మూయు. 1.

అంకెన. దే. వి. ఒకరకపు పండ్లచెట్టు: చూ, వృక్షము.

అంకెము. దే. వి 1. గుఱ్ఱము నెక్కుట కిరుప్రక్కలమర్చిన ఇనుపమెట్టు, (రికాబు): చూ, అంకవన్నియ; 2. అండెము: చూ, రూ-అంకియము.

అంకెవన్నియ. ద్వి. వి. (అంకెము + వన్నె యు.) రికాబు. (అంకెకట్టమున కిక్కడ పొస్గ సర్థము.) "సీ. గోతెంధికంబులఁ గొమరొందు కన్లెంబు వఱ్ఱపు టెలంకెవన్నెయాలును." ఈ,

రా. 7, ఆ. 397. చూ, రూ-అంకవన్నియ (రూ. అంకెవన్నె.)

అంకెవన్నె. ద్వ. వి. —పై—

అంకోడము. సం. వి. అ. పుం. రూ-అంకో లము. ఊడుగు.*: చూ, మహాయమళపత్రిక.

అంకోల. సం. వి. ఆ. స్త్రీ. అగ్నిమంథని *: చూ, తక్కోలకము.

అంకోలగిరి. సం. వి. ఇ. పుం. ప్రియంగువు *: చూ, పేరింకణము.

అంకోలబీజన్యాయము. సం. వి. అ. పుం. నేల కు రాలిన ఊడుగువిత్తనములు ఆ ఊడుగు చెట్టుకు బడఁగానే మరల మ్రానును అంటినరీతి.

అంకోలము. సం. వి. అ. పుం: చూ, రూ-అం కోడము *.

అంక్యము. సం. వి అ. పుం. 1. కరక్కాయ వంటి మృదంగము; చూ, ఢక్క; విశే. 2. ఎం చేఁదగినది: చూ, సంఖ్యేయము.

అంగ. సం. అవ్య. 1. సంబోధనార్థకము: చూ, సంబోధనము; 2. సంతోషమును తెలుపుట: చూ, సంతోషము; 3. కైముతిక న్యాయము; అం. 4. శుక్రాదుల నాలుగింటిలో నొకటి: చూ, శుక్రాదులు; దే. వి. (1)=అంఘ్రి. కాలు చాఁచిపెట్టిన యడుగు: చూ, పాదము. 1.

అంగచ్ఛేదము. పా. శరీరమండలి యొక భాగ మును ఛేదించుట: చూ, అంగవికర్తనము.

అంగజ. సం. వి. ఆ. స్త్రీ. కూఁతురు: చూ, పుత్రిక. 1.

అంగజము. సం. వి. అ. న. 1. నెత్తురు: చూ, రక్తము. 1; 2. మత్తు: చూ, మదము. 1; 3. రోమము: చూ, వెండ్రుక. 1; విశే. (అ. ఆ అ.) 4. దేహమునఁబుట్టినది.

అంగజుఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు: చూ, పుత్రుఁడు. 1; 2. మరుఁడు: చూ, మన్మథుఁడు.

అంగజాల. దే. వి. క్రొజ్జా. "వ. పాదసాదపారి సావిదల్లులు హస్త పల్లవంబులు పట్టితివిచిచిన నప్పంకజాక్షి కంకణ ఝుణ ఝుణత్కారం బుగాఁగెంగేలు గుదిలిచి తివిచికొని వికటకుటి లభ్రుకుటి నట భీషణ ఫాల ఫలకయ్యె కలక లం గటికిననగవునగి కన్నులనిప్పులురుల హుం కారంబునేసిన...అంగజాలలు కాలు కాలఁ జెనఁచుకొనిచోఁపక ట్టుపడంగూలిన." కాశీ. 6. ఆ. 227; సారం. 2, ఆ. 270: చూ, సావిదల్లుఁడు.

అంగజాలుఁడు. దే. వి.—పై.—

అంగడి. దే. వి. 1. పసారము, వలుసరకులుం చుకొని యమ్ముడుచోటు. "చ. కొనుఁడు పదార్థ రత్నములు గోరినవానిన యిత్తు మన్నైఅం, గునఁ బచరింతు రంగడులఁగోమటు లవ్వరి సిద్ధరత్నముల్." భార. ఆది. 8, ఆ. 73: చూ, దుకాణము; 2. అగసాలెలోనగువారుప ని చేయుచోటు. "మ. జిత సౌవర్ణ రుచులగు నం దవరె వర్షావేళ మిన్నంగడిన్." చంద్రా. 4, ఆ. 17: చూ, దుకాణము; 3. రాజసభ, కొలువుకూటము, దివాణము "క. పవనజా గదయును నీగాం, డివమును నెటఁబోయె వంగడికిఁ బాంచాలిం, దివిచికొని వచ్చె నెడ." భార. ఉద్యో 4, ఆ. 193: చూ, సభ. 2; 4. గ్రామస్థులు చేరి వ్యవహారము చేయుచోటు, "గ్రామకార్యంబు దీర్చ నంగడికివచ్చి." పాండు. 3, ఆ: చూ, సభ. 2; 5. న్యాయాధిపతి న్యాయము విచారించు చోటు. "ఉ. అంగడి మూడు మాడలును వద్దుగ దండుగ వానిపైఁ జడుగ." విజ్ఞా ప్రా. కాం 42: చూ, సభ. 2

అంగణము. సం. వి. అ. న. 1.=అంగనము. కట్టు వలఁచేవరపు చోటు: చూ, ముంగిలి. 2; 2. ఆకాశము: చూ, విన్ను.

అంగద. సం. వి. ఆ. స్త్రీ. 1. దక్షిణ దిక్కు

వందలి యాఁడేనుఁగు: చూ, హస్తి; దే. వి. (1) కోపము. "చ. అ, య్యనిమిషనాథుఁ బట్టుకొని యంగదవృత్తుఁడు మిగ్రింగ" భార. ఉద్యో. 1, ఆ. 123: చూ, కోపము; (2) వగ. "చ. పాల కవణంపు లేని నికఁ బూనఁగఁ జాలనటంచు నేలతో,య్యాలి కత్తె వెల్వు హజ్జఁబడి యంగదలోఁ దన చేందమం తయున్, బోలుపుగ విన్నవించుకొనఁ బోయె నో కో యన మబ్బు తోఁపకుం, బలువుగఁ గ్రమ్మి దుమ్మెగసి పాలెవడిన్ సురగాడ్పు పెంపునన్." అచ్చ. కిష్కి. కాం, రామా. 5, ఆ 224; అచ్చ. అయో. కాం. 55· చూ, శోకము; (3) ఆయతము. "ఉ. అంగ దఁదత్స్వయంవర మహా మహా నైగన కేళి హాలాతికిన్, గ్రంగన గంటపైఁ గొడుపు వ్రాలుట యెన్నఁడునాఁటనుండియున్, సంగగముం గరంబుగ మనంబున భావనసేయ నైరి యా, మంగళకార్య నిష్ఠులయి మర్త్యమ లోకమునన్ మహీపతుల్." నై. 3. ఆ, 25, కుమా, సం. 12, ఆ. 806: చూ, యత్నము; (4) ఆపద, ఉపద్రవము. "ద్వి. అంగదు యౌవరాజ్యమునందునునిచి, యంగదలేని సౌఖ్యముఁబొందు మీవు." రా. కిష్కి. కాం. "క. ఓరాయఁడ యీయంగద, కోరు వలేకిటకు వచ్చె నూళ్ళన్నియు." నీలా. 2, ఆ. 58: చూ, విపత్తు; (5) ఆకలి. "చ. అఱుగుచె యుక్కుగుండు కడునంగద మిగ్రింగిన." రా. అర, కాం. 2, ఆ. 121.; నై. 8, ఆ. 178: చూ, బుభుక్ష; దే. అవ్య. (6) సంతాపార్థకము : చూ, సంతాపము.

అంగదట్టము. దే. వి. (అంగము + దట్టము.) స్త్రీలు మొలఁగట్టుకొను వస్త్రము,పావడ "సీ. తతవితంబా భోగధవ కాంతుకములోని యంగదట్టపు కావిరంగువలన, శశికాంతమణి పీఠి జాజువాఱఁగ." పా్య. 3, ఆ. 27: చూ, వస్త్రము.

అంగదము. సం. వి. అ. న. కేయూరము, సందికడియము: చూ, భూషణము 2.

అంగదములు. అం. దశధ్రువలుగాక మిగిలిన శుభావర్తముల (సుడులు) కు నాగంతుకము లని నామములు. వానిలో నివి రెండు అంగదములు: చూ, ఆగంతుకములు. (అనుబంధములో చూడుము)

అంగదీర్ఘవంతము సం. వి. త్. పుం. ఒకానొక పిట్ట: చూ, పక్షి.

అంగదుఁడు. సం.వి. అ. పుం. 1. వాలిపుత్రుఁడు: చూ, వానరము; 2. భరత మహారాజు కొడుకు: చూ, పుత్రుఁడు. 1.

అంగనేశస్త్రీ. అం. ముఖ్యమగు వేశ్యస్త్రీలలో నొకతె: (చూ, వేశ్యస్త్రీలు.) : చూ, స్త్రీ.

అంగన. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉత్తరదిక్కునందలి యాఁడేనుఁగు; చూ, హస్తి; 2 ఆఁడుది: చూ, స్త్రీ; 3.శరీర సౌష్ఠవముగల యాఁడుది. చూ, స్త్రీ, 4. కన్యారాశి: చూ, రాశి. 2; అం. 5. అష్టదిగ్గజముల భార్యలలోనొకతె: చూ, దిగ్గజ భార్యలు.

అంగనము. సం. వి. అ. న. 1. పయనము: చూ, ప్రయాణము; 2. అంగళ. మొలనూలు; చూ, భూషణము. 2; 3. అంగణము. వలువేదర పు చోటు: చూ, ముంగిలి. 2

అంగపంచకము. అం. ఉపాయము, సహాయము, దేశకాల విభజనము, ఆపదకుఁ బ్రతిక్రియ, కార్యసిద్ధి. (5)

అంగపాలి. సం. వి. ఈ. స్త్రీ. ఆలింగనము: చూ, సంశ్లేషము. (రూ-అంగపాళి.)

అంగప్రాణములు. అం. విరామము, ద్రుతము, లఘువు, గురువు, ప్లుతము, కాకపాదము. (6)

అంగబిల్ల. దే. వి. (అంగము + బిల్ల) ఆఁడువారు మొలను గట్టెడి వెండి బంగారముల బిల్ల: చూ, భూషణము. 2.

అంగభవుఁడు. సం. వి. అ. పుం. మరుఁడు: చూ, మన్మథుఁడు.

అంగమచ్చెము. దే. వి. (అంగము + మచ్చెము.) చిహ్నము, గుఱుతు. "శా. ఓనా పోరుదవా వనుంగలఁచి యేలా యింక నీతోడ నెం, తేసేమింపఁగనాడఁజక్కనిదిగో నీయంగమచ్చెంబు నా, చేనీలోనని రాజు తావలెఁగదా చెక్కుంతు నీకీలు కీల్ గాని యిందులకేమి తాఱుమనికేల్ బొమ్మ తాటించుచున్." సారం. 2, ఆ. 137; "క. దైత్యుని యంగమచ్చెములు గన్గొని." రామా. 5, ఆ. 266: చూ, లక్షణము. 1.

అంగమర్దనము. సం. వి. అ. న. ఒడలు పిసుకుట: చూ, సంవాహనము. 1.

అంగమర్దము. సం. వి. అ. పుం.—పై—

అంగమర్దకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఒడలు పిసుకువాఁడు: చూ, సంవాహకుఁడు.

అంగమర్ది. సం. విణ. (న్. ఈ. న్.)—పై—

అంగమర్దుఁడు. సం. విణ (అ ఆ. అ.)—పై—

అంగము. సం. వి. అ. న. 1. అవయవము: చూ, విశేషము. 3; 2. అనువు: చూ, వెరవు; 3. ఒడలు: చూ, శరీరము; 4. అప్రాగ్ర్యము: చూ, అప్రధానము; 5. అంగదేశము; చూ, దేశము; స. 6. షట్సంజ్ఞ: చూ, ఆఱు. 1; విణ. 7. అవయవములు గలది: అంగి, అవయవి; 8. సమీపించినది : చూ, సమీపము 2; తద్వి.- అం. 9. సేనాంగములు.-రథము, గజము, తురగము, పదాతి. (4); పంచాంగములు.-తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము. (5); శరీరాంగములు.-కరములు రెండు, చరణములు రెండు, ఉరము, లలాటము, భుజములు రెండు. (8); కన్యాదానాంగములు.-వాగ్దానము, ఫలదానము, కన్యాసంవరణము, కన్యాదానము, నిరీక్షణము. (5); వేదాంగములు.-శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము. (6); వేదోపాంగములు.- మీమాంసము, న్యాయశాస్త్రము, పురాణము, ధర్మశాస్త్రము. (4); రాజ్యాంగములు.- స్వామి, అమాత్యులు, సుహృదులు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము. (7); సభాసప్తాంగములు.- విద్వాంసులు, కవీశ్వరులు, భట్రాజులు, గాయకులు, పరిహాసకులు, ఇతిహాసకులు, పౌరాణికులు. (7); యోగాంగములు.- యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధ్యానము, ధారణ, సమాధి. (8); యోగయమాంగములు.- సత్యము, దయ, క్షమ, ధృతి, మితాహారము, ఆర్జవము, బ్రహ్మచర్యము, అస్తేయము, అహింస, శౌచము. (10); నాట్యోప యోగాంగములు.- శిరస్సు, దృష్టి, తారలు, పుటలు, భ్రువులు, నాసికము, గండములు, అధరము, చిబుకము, ముఖము, కంఠము, హస్తములు, వక్షము, జఠరము, పార్శ్వములు, కటి, ఊరులు, జంఘలు, చరణములు. (19); రాగాంగములు.- మధ్యమాది, మాళవశ్రీ, తోడి, బంగాళము, భైరవము, వరాటి, ఘూర్జరి, గౌడము, కోలాహలము, వసంతకము, ధన్యాసి, దేశి, దేశము. (13); రాగోపాంగములు.- ద్రావిడి, ఘూర్జరి, వరాటి(?), మలహరి. (4); వరాట్యుపాంగములు.- కాతనీవరాటి, ద్రావిడ వరాటి, సైంధవ వరాటి, ఉపస్థాన వరాటి, హతస్వర వరాటి, ప్రతాప వరాటి. (6); తోడ్యుపాంగములు.- ఛాయాతోండి, తురుష్కతోండి. (2); ఘూర్జర్యుపాంగములు.- మహారాష్ట్రఘూర్జరి, సౌరాష్ట్రి, దక్షిణ, ద్రావిడ. (4); వేళావళ్యుపాంగములు.- చుంబి, ఛాయ, కాంత, ప్రతాపము. (4); క్రియాంగములు.- భావక్రియ, స్వభావక్రియ, శివక్రియ, మకరక్రియ, త్రినేత్రక్రియ, [illegible]

క్రియ, భామక్రియ, టంకక్రియ, ఇంద్రక్రియ, నాగకృతి, ధాన్యకృతి, విజయక్రియ. (12); 10 తాళప్రాణకళా భేదము: చూ, స్వరము. 2, (చూ, తాళము. 2) (ఇత్యాది); దే. వి. (1) రీతి, చందము "ఉ. అంగము సోరువా పసిండి 'యంగము' క్రొన్నెలవంక పెన్నొసల్." విజ. 1, ఆ. 40: చూ, విధము. 1; (2) అందము, సొగసు చూ, సౌందర్యము.

అంగమొల. మి. వి. (అంగము + మొల.) వస్త్రహీనమైన మొల. (ఇక్కడ అంగశబ్దము వ్యతిరేకలక్షణము నిచ్చుచున్నది) (శ.ర) చూ, దిసమొల.

అంగమొలవాఁడు. ద్వ. వి. బట్టఁగట్టనివాఁడు. చూ, దిగంబరుఁడు [శిశువు.

అంగమొలవేల్పు. ద్వ. వి. దిసమొలవేల్పు: చూ,

అంగరంగ వైభవములు జా. పెక్కు సంపదలు అంగరంగ వైభవములు.; శరీరస్థల వైభవములు. "అంగరంగ వైభవముల సమగ్రంబులయిన యారగింపుల" సారంగధర చరిత్ర (చూ, రంగరంగ వైభవములు)

అంగరక. దే. వి. పైనధరించే చొక్కాయ చూ, వస్త్రము.

అంగరకా. వా. వి. —పై.—

అంగరక్ష. సం. వి. ఆ. స్త్రీ. 1. = అంగరేకు. -పై.- 2. = అంగరేకు. శిశువుల శరీర రక్షణార్థము చేయు క్రియ: చూ, రక్ష. 2.

అంగరక్షకుఁడు. సం. విశే. రక్షణార్థముకూడఁ బోవుబంటు: చూ, భటుఁడు. 1.

అంగరపూవియలు. దే. వి. ఒకానొక భక్ష్యము: చూ, భక్ష్యము.

అంగరాగము. సం. వి. అ. పుం. 1. చందనాదుల పూఁత: చూ, పూఁత. 2. తావి: చూ, పరిమళము. 1; 3. గంధము: చూ, వాసన. 1.

అంగరాజు. సం. వి. అ. పుం 1. రాజునకు తరువాత రాజు, యువరాజు: చూ, రాజు. 1; 2. అంగాధిపుఁడు, కర్ణుఁడు: చూ, రాధేయుఁడు.

అంగరుల్లె. దే. వి. చూ, రూ- అంగరొల్లె.

అంగరుహము. సం. వి. అ. న. రోమము: చూ, వెండ్రుక. 1.

అంగరేకు వై. వి. = అంగరక్షా. 1. పైనధరించే చొక్కాయి. "పాటక హార్యంబు లంగరేకుల వాసు." షట్. 3, ఆ. చూ, వస్త్రము. (రూ-అంగరేకు); 2 శిశువుల శరీర రక్షణార్థము చేయు క్రియ. చూ, రక్ష. 2. (రూ-అంగరేకు)

అంగరొల్లె. దే. వి. ఒకానొక భక్ష్యము. "వ. గారెలు బూరెలు పోరుండెలంగరొల్లెలు. గూల్పాపిడ లాదిగాఁగల భక్ష్యంబులు." హంస. 1, ఆ. 105. చూ, భక్ష్యము. (రూ- అంగరుల్లె)

అంగరేకు. వై. వి. = చూ, రూ- అంగరేకు.

అంగలారుచు దే. అ క్రి. 1. వగచు: చూ, దుఃఖించు 5; 2. భీతిచేసఁలుచు. చూ, విలపించు. (రూ-అంగలార్చు.- భీతిచే నఱచు "చ. అ, కళవునాడువాల భుజగింగని గోండ్రని యంగలార్చుచున్." అను 3, ఆ. 19; "ఉ. పెన్నఁబెట్టుకొని పేరిక నేఁటిక నంగలార్చఁగన్."సారం. 2, ఆ.60; హంస. 4, ఆ. 229.)

అంగలారుపు. దే. వి. వగ. చూ, శోకము. (రూ- అంగలార్పు.- రంగారాయచరిత్ర. 3, ఆ. 233.)

అంగవస్త్రము. సం. వి. అ. న. ఉత్తరీయము: చూ, వస్త్రము.

అంగవస్త్రాదిమము. సం. వి. అ. పుం. శ్వేతయూకము, చీరపేను: చూ, యూకము.

అంగవించు. దే. అ. క్రి. 1. ఉత్సహించు. సై. 7, ఆ. 49: చూ, యత్నించు; 2. చేరు. పద్మ. 3, ఆ. 123: చూ, సమీపించు; 3. తెగఁబడు. పాండు. 3, ఆ. 51: చూ, సాహసించు; స. క్రి. 4. అతిక్రమించు. సై. 5, ఆ. 145: చూ, దాఁటు 6.

అంగవికర్తనము. పా. చూ, అంగచ్ఛేదము.

అంగవికలుఁడు. సం. విశే. 1. అవయవములు పోయినవాఁడు: చూ, లేవఁజాలనివాఁడు; 2. మూర్ఛిల్లిన వాఁడు: చూ, మూర్ఛితుఁడు. 1.

అంగవికృతి. సం. వి. ఇ. స్త్రీ. మూర్ఛ: చూ, రోగము. 1.

అంగవిక్షేపము. సం. వి. అ. పుం 1 అవయవములకదలిక: చూ, విక్షేపము. 4; 2. వాక్యార్థము నభినయించుట: చూ, వ్యంజకము. 1. (చూ, అభినయము) (చూ, నృత్యము.)

అంగసంగము. సం. వి అ. పుం. శరీరముల కలయిక: చూ, సంయోగము.

అంగసంస్కారము. సం. వి. అ. పుం. స్నానముచే దేహమునందలి మురికిని పోఁగొట్టుట: చూ, తలయంటు. 1.

అంగహారము. సం. వి. అ. పుం. అవయవముల కదలిక: చూ, విక్షేపము. 4.

అంగహీనము. సం. విశే. అవయవలోపము: చూ, అపాంగము. 3

అంగహీనుఁడు సం. వి. అ. పుం. 1. వికలాంగుఁడు: చూ, లేవఁజాలని వాఁడు; 2. మదనుఁడు: చూ, మన్మథుఁడు.

అంగళి. సై. వి. 1.=అంగణ. నలుచేదరపు చోటు. చూ, ముంగిలి. 2; 2.=అంగణ. మొలనూలు: చూ, భూషణము. 2.

అంగళ్ళవాడ దే. వి. 1. పలుసరకు లుంచుకొని యమ్మెడు చోటు, పసారము: చూ, దుకాణము; 2. అంగడివీధి: చూ, వీధి. 5.

అంగాంగీభావ సంకరము. సం. వి. అ. పుం. అలంకార విశేషము: చూ, అలంకారము. 3.

అంగాధిపుఁడు సం. వి. అ. పుం. అంగరాజు, కర్ణుఁడు: చూ, రాధేయుఁడు

అంగారకమణి. సం వి. ఇ. పుం. అంగారక గ్రహమునకు ప్రియమగుమణి, పగడము: చూ, రత్నము. 1.

అంగారకము. సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1. 2 గుంటగలగర *. చూ, భృంగరాజము. 1; 3. పచ్చగోరంట*: చూ, మహాసహ.

అంగారకర్పరము. సం. వి. అ. పుం. సువర్ణాది లోహములు కరఁగెడు మూస: చూ, మూస.

అంగారకవారము. సం. వి. అ. పుం. మంగళవారము: చూ, వారము. 1.

అంగారకితము. సం. విశే. బొగ్గుగాఁజేయఁబడినది: చూ, అంగారితము. 3.

అంగారకుఁడు. సం. వి. అ. పుం. కుజుఁడు: చూ, రాహువు. 2.

అంగారగంధ. సం. వి. ఈ. స్త్రీ. ఇంగువ: చూ, హింగువు.

అంగారగమన. అం. అఱువదినాలుగు తంత్రములలో నొకటి: చూ, తంత్రములు.

అంగారణి. సం. వి. ఈ. స్త్రీ. 1. కుంపటి: చూ, పొయ్యి. (రూ-అంగారిణి.); 2. సూర్యుఁడు విడిచినదిక్కు. (రూ-అంగారిణి.)

అంగారధాని. సం. వి. ఈ. స్త్రీ. కుంపటి: చూ, పొయ్యి. (రూ-అంగారధానిక.)

అంగారపాత్రి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

అంగారపాలి. సం. వి. ఇ. స్త్రీ. నిప్పులమీఁద కాల్చిన రొట్టె: చూ, భక్ష్యము.

అంగారపోణి. —పై.—

అంగారమంజరి. సం. వి. ఈ. స్త్రీ. నిప్పువన్నె గుత్తుల కానుగ *: చూ, కానుగ్నము.

అంగారమంజరి. సం. వి. ఈ. స్త్రీ: చూ, అంగారమంజరి *.

అంగారము. సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2. నిప్పులేని బొగ్గు: చూ, వహ్ని. 1; 3. ఇంగుది, గార. * : చూ, హింగుది.

అంగారములు. పా. ద్విమాంగారము, కల్యాంగారము, దీపాంగారము, శిలాంగారము. (4)

అంగారవల్లరి. సం. వి. ఈ. స్త్రీ: చూ, అంగార మంజరి *.

అంగారవల్లి. సం. వి. ఈ. స్త్రీ. 1. చిఱుతేకు*: చూ, బారంగి; 2. కరంజకము *: చూ, శాడఘ్నము; 3. బండి గురి వెంద *: చూ, తులాబీజము; 4. గుంజ, గురిజ, గురివెంద *: చూ, శ్వేతపాకి (రూ-అంగారవల్లిక.)

అంగారశకటి. సం. వి. ఈ. స్త్రీ. కుంపటి: [చూ, పొయ్యి

అంగారి. సం. వి. ఇ. స్త్రీ.—పై.—

అంగారిక. సం. వి. ఆ. స్త్రీ 1.—పై.—; 2: చూ, చెఱకుగడ; 3. మోదుగు మొగ్గ: చూ, మోదుగు.

అంగారిత. సం. వి. ఆ. స్త్రీ. 1. కుంపటి: చూ, పొయ్యి; 2. మోదుగు మొగ్గ: చూ, మోదుగు.

అంగారితము. సం. వి. అ. న. 1. మోదుగు మొగ్గ తొడగడము: చూ, ఉత్కలిక; పుం. 2. మోదుగు మొగ్గ: చూ, మోదుగు; విశ. 3. బొగ్గుగా చేయఁబడినది: చూ, అంగారకితము.

అంగారుఁడు. సం. వి. అ. పుం. 1. రూ-అంగారకుఁడు: చూ, రాహువు 2; 2. మాంధాతతోఁ బోరినయొక రాజు: చూ, రాజు. 1.

అంగార్ధపీడితము. సం. వి. అ. న. రతిబంధభేదము: చూ, రతిబంధము. (ఇట్లు-అంగార్ధనిపీడితము.)

అంగార్య. సం. వి. ఆ. స్త్రీ. బొగ్గులరాసి: చూ, వహ్ని. 1.

అంగి. సం. విశ. (న్. ఈ. న్.) 1. అవయవములుగలది: చూ, అంగము. 7; 2. దేహముగలది: చూ, శరీరము; 3. ముఖ్యమైనది: చూ, శ్రేష్ఠము; దే. వి. (1)=అంగిక. మోఁకాళ్లదాఁక వ్రేలాడు చొక్కాయి; పైనధరించు చొక్కాయి; చూ, వస్త్రము. (రూ-అంగీ. అంగరక)

అంగిక. సం. వి. ఆ. స్త్రీ. 1. అవిక: చూ, వస్త్రము, 2. =అంగి. మోఁకాళ్లదాఁక వ్రేలాడు చొక్కాయి, పైనధరించు చొక్కాయి సమా. 1, ఆ. 74: చూ, వస్త్రము.

అంగికము. సం. వి. అ. న. కనుబొమలుఁ గదల్చుట మొదలగునది, అభినయవిశేషము (చూ, అభినయము.) చూ, వ్యంజకము. 1.

అంగిటిగుంట ద్వ. వి కుత్తుక మొదటనుండు గుంట. రామా. 8, ఆ. 155. చూ, వాపిక.

అంగిటిముల్లు. దే. వి. 1. గళాంకురము, కుత్తుక లోపలఁగలిగెడురోగము. బస. 53, పారట. 24, పం: చూ, రోగము 1; 2 కుత్తుక మొదటనుండుగుంట. బస. 52, పారట. 23, పం: చూ, వాపిక.

అంగిరసుఁడు సం. వి. అ. పుం. 1. నవబ్రహ్మలలో నొకఁడు. చూ, బ్రహ్మ. 1; 2. సప్తఋషులలో నొకఁడు చూ, ముని. 1.

అంగిరస్సు. అం. మహీనతానము లేడింటిలో నొకటి: చూ, మహీనతానములు.

అంగిరుఁడు. సం. వి. అ. పుం చూ, అంగిరసుఁడు.

అంగిలి. దే. వి. అంతర్గళము, లోకుత్తుక, దశ. 1, ఆ. 196; చూ, మెడ.

అంగలిగుంట. ద్వ. వి. కుత్తుక మొదటనుండు గుంట. రూ-అంగిటిగుంట: చూ, వాపిక.

అంగీ. దే. వి.=అంగిక. మోఁకాళ్లదాఁక వ్రేలాడు చొక్కాయి, పైనధరించే చొక్కాయి: చూ, వస్త్రము.

అంగీకరించు. సం. అ. క్రి, స. క్రి. అనుమతించు. భార్గ. 1, ఆ. 45; చూ, సమ్మతించు.

అంగీకారము. సం. వి. అ. పు. 1. అనుమతి: చూ, సమ్మతము. 1; పా. 2. వ్యాపారములో హుండీలు మున్నగు వానినిఒప్పుకొనుట.

అంగీకృతము. సం. విశే. అంగీకరింపఁ బడినది: చూ, స్వీకృతము. [రము.

అంగీకృతి. సం. వి. ఇ. స్త్రీ. చూ, అంగీకా

అంగీయము. సం. విశే. శరీరసంబంధ మయినది.

అంగు. దే. వి. 1. రీతి, చందము. చంద్రా. 6, ఆ. 9: చూ, విధము. 1; 2. సొగసు. య. 8, ఆ. 52: చూ, సౌందర్యము.

అంగుటము. వై. వి. 1.=అంగుష్ఠః. బొట్టనవ్రేలు. భార. అర. 2, ఆ. 104; కళ. 1, ఆ. 162: చూ, వేలు.2; 2. వ్రేలు: చూ, వేలు. 1.

అంగుదుదుడిపి. దే. విశే. పోడిగొట్టు: చూ, సూచకుడు. 1. (రూ. అంగుదుదుదుకు.)

అంగురి. సం. వి. ఇ. స్త్రీ. రూ. అంగులి: చూ, తొండముచివర.

అంగురీయకము. వై. వి. =అంగులీయకః. ఉంగరము: చూ, భూషణము. 2.

అంగులి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, రూ-అంగురి; 2. వ్రేలు: చూ, వేలు. 1. (రూ-అంగుళి.)

అతిక్రమించే. సం. స.క్రి. తరించే : చూ,

అతిక్రాంత. అం. ఆకాశచారులు పదియార్గురిలో నొకఁడు: చూ, ఆకాశచారులు.

అతిక్రాంతము. సం. విశే. 1. అతిక్రమించినది, మీఱినది: చూ, అతీతము; అం. 2. ఆకాశమండలములు పదింటిలో నొకటి: చూ, ఆకాశమండలములు; 3. కరణములు నూటయొనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

అతిక్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. మీఱుట చూ; పర్యయము.

అతిఖట్వుఁడు. సం. వి. అ. పుం. మంచమును మించిన పొడవుగలవాఁడు.

అతిఖరము సం. వి. అ. పుం. 1: చూ, కాకివెదురు *; విశే. 2. మిగుల తీక్ష్ణమయినది.

అతిగండము. సం.వి అ. పుం. 1. విష్కంభాది యోగము లిరువదేడింటిలో నొకటి: చూ, యోగములు; విశే 2. పెద్దచెక్కిళ్ళుగలది.

అతిగుహ. సం. వి. ఆ. స్త్రీ· చూ, మయ్యాకుపొన్న *: [చూ, పద్మము. 1.

అతిచర. సం. వి. ఆ. స్త్రీ. మెట్టతామర *:

అతిచారము. పా. గ్రహము లొక రాశియందు తన నియమితకాలమంతయునుండక ముందు రాశికిఁబోవుట: చూ, గ్రహగతులు.

అతిచిత్రితము. అం. మార్గప్రాణము లాఱింటిలో నొకటి: చూ, మార్గప్రాణములు: (చూ, తాళము.)

అతిచ్ఛత్ర. సం. వి. ఆ. స్త్రీ. 1.అవాక్పుష్పి*: చూ, సదాప.(రూ-అతిచ్ఛత్రిక.); 2. ఏనుఁగుతుమ్మి *: చూ, స్తంబేర.

అతిచ్ఛత్రము. సం. వి. అ. పుం. పుడ్డికాముంచి:* చూ, తృణము. 1.

అతిచ్ఛిద్రము. అం. తాళమార్గము లాఱింటిలో నొకటి: చూ, తాళమార్గములు.

అతిజగతి. అం. ఇరువదియాఱు ఛందస్సులలో నొకటి: చూ, ఛందస్సులు.

అతిజవుఁడు. సం. విశే. మిక్కిలివడిగ నడచు వాఁడు: చూ, జంఘాలుఁడు.

అతితీవ్రదండన. పా. ఉరిశిక్ష.

అతిదీర్ఘాతిహ్రస్వాంగము, పా. విధవాలక్షణము: చూ, లక్షణము. 1.

అతిథి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. విందునకు పిలువఁబడిన వాఁడు : చూ, విందు 4; 2. కాలనియమములేక అన్నార్థియై వచ్చిన వాఁడు, అనిత్యముగవచ్చువాఁడు, పరదేశమునందుండివచ్చినవాఁడు: చూ, విందు. 4; పుం. 3. పగపు: చూ, శోకము; 4 కోపి: చూ, కోపనుఁడు; 5. కుశునికొడుకు: చూ, పుత్రుఁడు. 1.

అతిథిక్రియ, పా. 1 ఆతిథ్యము - మనుష్యయజ్ఞము-నృయజ్ఞము- పరులనుఆదరణచేయుట: చూ, విందు. 2; అం 2. నిత్యషట్కర్మలలోనొకటి: చూ, కర్మలు; 3. పంచమహాయజ్ఞములలో నొకటి: చూ, యజ్ఞములు.

అతిథిపూజ. —పై.—(రూ. అతిథిపూజనము)

అతిథిపూజాసమయము. పా. గ్రహసమయములిరువదేడింటిలో నొకటి: చూ, గ్రహసమయములు. (భోగము.)

అతిథిసత్కారము. పా: చూ, అతిథిక్రియ. 1.

అతిథిసపర్య. పా.—పై.—

అతిదేశము. సం.వి. అ. పుం. 1. ఒకచోటచెప్పఁబడినదానిని సామ్యముఁబట్టి మఱియొకచోట నుపయోగ పఱచుట; 2. బదులు: చూ, మాఱు. 1.

అతిధృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ధైర్యశాలి: చూ, దిట్టఁడు; అం. 2. ఇరువదియాఱు ఛందస్సులలో నొకటి: చూ, ఛందస్సులు.

అతిను. సం. వి. ఊ. న. ఓడకుమించినసీరు: చూ, సలిలము. [నాఁటినది.

అతినౌ. సం. విశే. ఊ. ఓడఁగడచినది, ఒడఁ

అతినౌక. సం. వి. అ. స్త్రీ: చూ, అతిను.

అతిపథము. సం. వి. అ. పుం. సత్పథము, మంచి త్రోవ: చూ, మార్గము. 1. [నవాఁడు.

అతిపథుఁడు. సం. విశే. మార్గమునతిక్రమించ

అతిపరిచయన్యాయము. పా. మిక్కిలిపరిచయముచేత మనుష్యుని యందనాదరముకలుగు రీతి. [పర్యాయము.

అతిపాతము. సం. వి. అ. పుం. మీఱుట: చూ,

అతిబల. సం వి అ స్త్రీ. 1. గాలివానతోఁ గూడినవాన: చూ, వాన. 1; 2. విశ్వామిత్రుఁడు రామునకుపదేశించిన బల, అతిబల అను రెండు విద్యలలో నొకటి; 3. సహదేవ*. చూ, ముత్తపులగము; 4. అడవిప్రత్తి* : చూ, ప్రత్తి; 5. చిట్టాముదము*: చూ, వ్యడంబకము; విశే. 6. మిక్కిలిబలముగలది.

అతిబలుఁడు. సం. విశే. 1. బలవంతుఁడు · చూ, లావరి; 2. జేముఁడు: చూ, యముఁడు.

అతిభూమి. సం. వి. ఇ. స్త్రీ అతిశయము: చూ, హెచ్చు. 2.

అతిభేదము. సం. వి. అ. పుం. గ్రహణి: చూ, రోగము. 1.

అతిమధురము. సం. వి. అ. న. 1: చూ, యష్టిమధుకము*; విశే. 2. మిక్కిలితియ్యనిది: చూ, మధురము. 1. [న్యాయాధిపతి.

అతిమాత్రికుఁడు. సం. విశే. గొప్పవాఁడు: చూ,

అతిమాత్రుఁడు. సం. విశే. అతిశయవంతుఁడు: చూ, హెచ్చుగలవాఁడు.

అతిమాత్రము. సం. క్రి. విశే, అ. న. 1. మెల్లు: చూ, హెచ్చు. 2; విశే. 2. ఎక్కువైనది: చూ, హెచ్చు. 1; అం. 3. అర్థదోషములు పదునెనిమిదింటిలోనొకటి: చూ, అర్థదోషములు.(లోకాతీతమయినదానినిగాఁ జెప్పుట)

అతిమానము. అం. హేయగుణములు పదునాలింటిలోనొకటి: చూ, హేయగుణములు.

అతిముక్తకము. సం. వి. అ. పుం. 1. తెల్లమల్లె*: చూ, తినాసము; 2. పూలగురివెంద*: చూ, శ్వేతపాకి; 3. నల్లతుమికి*: చూ, తుమికి.

అతిముక్తము. సం. వి. అ. పుం.—పై.—; విణ. 4. కూడికలేనిది: చూ, నిష్ఫలము.

అతిముక్తుఁడు. సం. విణ. మిగులనాసక్తిగలవాఁడు. చూ, లుబ్ధుఁడు. 2.

అతిమూత్రము. సం. వి. అ. న. ఉచ్చ హెచ్చుగా వెలువరించే రోగము: చూ, రోగము. 1.

అతిమేచక. సం. వి. అ. స్త్రీ. నల్లదింటెన*: చూ, దింటెన.

అతిరక్తము. సం. విణ. 1. అధికమైనది: చూ, హెచ్చు. 1; 2. ముత్తియములలోని యెఱ్ఱని దోషము: చూ, ముత్యము.

అతిరథుఁడు. సం. వి. అ. పుం. పెక్కువిలుకాండ్రతోఁ బోరెడి యోధుఁడు: చూ, భటుఁడు. 1.

అతిరసము. సం. వి. అ. పుం.—అతిసె, భక్ష్యవిశేషము: చూ, భక్ష్యము.

అతిరాత్రము. సం. వి. అ. పుం. 1. యజ్ఞభేదము: చూ, యజ్ఞము; అం. 2. సోమయజ్ఞము లేడింటిలో నొకటి. చూ, సోమయజ్ఞములు.

అతిరిక్తము. సం. వి. అ. పుం. ఇంగిలీకము: చూ, హింగుళము; విణ. 2. హెచ్చినది: చూ, హెచ్చు. 1. [పద్మము. 1.

అతిరుహా. సం. వి. అ. స్త్రీ. మెట్టతమ్మి*: చూ,

అతిరేకము. సం. వి. అ. పుం. అతిశయము: చూ, హెచ్చు. 2; ఉప. 2. (అతియనుఉపసర్గయిచ్చట ధాత్వర్థమును 'హెచ్చు' అను నర్థమునకుమార్చినది.) [మేషము. 1.

అతిరోమశము. సం. వి. అ. పుం. మేఁక: చూ,

అతిలుబ్ధుఁడు. సం. విణ. మిక్కిలిపిసినిగొట్టు: చూ, లోభి.

అతివ. దే. వి. వనిత, ఇంతి, అఁడుది: చూ, స్త్రీ.

అతివక్త. సం. విణ. వాక్మి, తానుపలుక నిశ్చయించిన యర్థమును లెస్సగా నిర్వహించేవాఁడు: చూ, వక్త. 2.

అతివస. వై. వి.—అతివిషా*: చూ, విష.

అతివాదము. సం. వి. అ. పుం. పరుషముగా మాటలాడుట: చూ, పరుషము. 2.

అతివాసము. వై. వి.—అధివాసగమ్, శ్రాద్ధదినమునకు ముందుదినము: చూ, అధివాసరము.

అతివాహికుఁడు. సం. వి. అ. పుం. నరకమందున్న యాతనాజీవుఁడు. [విష.

అతివిష. సం. వి. అ. స్త్రీ.—అతివస*: చూ,

అతివృష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. దేశమునకు హానికరమైన హెచ్చువాన: చూ, వాన. 1; అం 2. ఈతిబాధలాఱింటిలో నొకటి: చూ, ఈతిబాధలు; ఉప. 3. (ఇచటవృష్టిశబ్దముతో సమసించి 'మిక్కిలి' యనునర్థమునిచ్చినది).

అతివేలము. సం. క్రి. విణ, అ. న. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; విణ. 2. అధికమైనది: చూ, హెచ్చు. 1. [శక్తి. 1.

అతిశక్తిత. సం. వి.అ. స్త్రీ. అధికబలము: చూ,

అతిశక్వరి. అం. ఇరువదియాఱు ఛందస్సులలో నొకటి: చూ, ఛందస్సులు.

అతిశయము. సం. వి. అ. పుం. . 1. అధిక్యము: చూ, హెచ్చు. 2; ఉప. 2. (అతి యను ఉపసర్గ ఇట ధాత్వర్థమును 'అధిక్యము' ను నర్థమునకు మార్చినది).

అతిశయవంతుఁడు. సం. విణ. (క. ఈ. క.) ఏకాంతుఁడు: చూ, హెచ్చుగలవాఁడు.

అతిశయించే. సం. అ. క్రి: చూ, మున్ను రించు.

అతిశయిల్లు. సం. అ. క్రి.—పై.—

అతిశయోక్తి. అం. ఉపమేయమును గప్పివేసి ఉపమానమాత్రము కవి ప్రౌఢోక్తిమాత్రముగాఁ జెప్పఁబడినది. ఇది పదునైదవిధములు.

ష్టన్నది. సంబంధ, అసంబంధ, అక్రమ, చపల, అత్యంత, అభేద, భేదకాది భేదములు. "మేడలఁ గ్రీడలాడు చేడెలు, స్వర్ణదీశమలములఁ దురించుచున్నారు." : చూ, అలంకారము. 3.

అతిశాయనము. సం.అవ్య. ఎక్కుడు: చూ, కిమ్.

అతిశాయి. సం. విశే. (న్. ఈ. న్.) అతిశయించినది: చూ, హెచ్చు. 2

అతిశీతిలాంశము. పా. షష్ట్యంశములలో నొకటి: చూ, షష్ట్యంశములు.

అతిశృంగకము. సం వి.అ. పుం. 1. అతిశృంగకమను చేఁప. చూ, మత్స్యము. 1; విశే. 2. పెద్దకొమ్ములు గలది.

అతిశోభనము. సం. విశే. ముఖ్యమైనది: చూ, శ్రేష్ఠము.

అతిసర్జనము. సం. వి. అ. న. 1. ఈవి: చూ, దానము. 1; 2. దోసము: చూ, పాపము. 1

అతిసారకి. సం. విశే. (న్. ఈ. న్.) అతిసారరోగము గలవాఁడు: చూ, వ్యాధితుఁడు.

అతిసారకుఠారము. పా. ఒక ఘుటికౌషధము.

అతిసారనుత్తు. సం. వి. ద్. పుం. కొడిసె* చూ, వత్సకము.

అతిసారము. సం. వి. అ. పుం. గ్రహణిరోగము: [చూ, రోగము. 1.

అతిసౌరభము. సం. వి. అ. పుం. మిక్కిలి పరిమళముగల తియ్యమామిడి*: చూ, మామిడి.

అతిస్థూలమహాశృంగము. పా. విధవాలక్షణము చూ, లక్షణము. 1.

అతిస్పృశ. సం. వి. ఆ. స్త్రీ. పూతిగడ్డ*: చూ, [పునుఁగు.

అతిహసితము. సం. వి. అ. న. శరీరకంపముతోఁ గూడినవవ్వు: చూ, హాస్యము. 1; అం. 2. హాస్యము లాఱింటిలో నిడియథమము: చూ, హాస్యములు.

అతీంద్రియము. సం. విశే. శ్రోత్రాదీంద్రియములచే నెఱుఁగరానిది, ప్రత్యక్షము కానిది: చూ, కంచెమించు. 2.

అతీతకాలము. పా. కాలదోషము.(లిమిటేషన్.)

అతీత. అం. టక్కుజభాష లిరువదియొకటింటిలో నొకటి. చూ, టక్కుజభాషలు:(చూ, భాష1.)

అతీతము. సం. విశే. 1. కడచినది: చూ, అతిక్రాంతము; అం. 2. తాళగ్రహములు నాలుగింటిలో నొకటి: చూ, తాళగ్రహములు.

అతీవ. సం. అవ్య. చాల: చూ, మిగుల.

అతుకు. దే. వి. రూ-అదుకు. 1. సంధానవసనఖండము: చూ, మాసిక. 1; 2. మాటు: చూ, టంకపుపాడి; 3. బట్టలకుట్టు: చూ, తున్నవాయము; 4. అతికినతావు; అ. క్రి. రూ-అదుకు. 5. కూడు: చూ, సంధించు. 1; 6. అదుకు. చూ, సంధించు. 2; స. క్రి. రూ-అదుకు. 7. అతికించు, కూర్చు: చూ, సంధించు 3; 8. పొందు, కలియు: చూ, ప్రాపించు; 9. తాఁకు: చూ, స్పృశించు.

అతుకుఁబడి. దే. వి. అమరకము చేయుట: చూ, అమరకము.

అతుకువేయు. దే.స.క్రి కూర్చు: చూ, సంధించు.3.

అతులము. సం. విశే. సరిలేనిది: అతులితము, అన్యము, అసమానము.

అతులితము. సం. విశే.—ఐ.—

అతులుఁడు. సం. విశే: చూ, ఈడులేనివాఁడు.

అతుల్యలంబము. పా: చూ, విషమచతుర్భుజము.

అతుల్యవిక్రమము.సం.వి.అ. పుం: చూ, సింహము.

అతృప్తుఁడు. సం. విశే: చూ, తనివిలేనివాఁడు.

అత్త. సం. వి.-అ. స్త్రీ. 1. అక్క: చూ, జ్యేష్ఠ 4; 2. అమ్మ: చూ, మాత. 1; దే. వి. (1) మగనితల్లి: అత్తమ్మ, అత్తయ్య. (సం.ప.):- అంబిక; (2) భార్యతల్లి: అత్తమ్మ, అత్తయ్య. (సం. ప.):—అంబిక; (3) తండ్రి తోఁబు

ట్టువు: చూ, మేనత్త; (4) మేనమామభార్య: చూ, మాతులాని; అం. (5) గయాపిండదానార్హులు ముప్పదియాఱుగురిలో నొకతె: చూ, గయాపిండదానార్హులు.

అత్తడము. దే. వి. కాగితపు అట్ట: చూ, అట్ట.4.

అత్తడి. దే. వి. గోడిగబుఱుతువు. (గోడిగ=ఆఁడు గుఱ్ఱము.): చూ, రూ-నత్తడి:చూ,హయము.

అత్తపత్తి. దే. వి: చూ, సోఁకుడుముడుఁగు *.

అత్తమిల్లు. దే. అ. క్రి. 1. పండుకొను. అచ్చ. బాల.కాం.158:చూ,శయనించే, 2. క్రమ్ము. జై. 2, ఆ.97: చూ,వ్యాపించే; 3. అస్తమ్. అస్తమించే. కాశీ. 1, ఆ. 122: చూ, నింగి వడు; 4. ఒఱగు. స్వా. 2, ఆ. 27: చూ, వ్రాలు. 3; 5. ఉపశమించే:చూ, స్రుక్కు. 4; 6. చెడు: చూ, నశించే.

అత్తము. దే. వి. 1. అరటిపండ్లగెల, రూ-అత్తెము:చూ,గెల; 2. పూలగుత్తి:చూ, పూగుత్తి; 3. గెలలలోనొకభాగము; 4. సస్యగుచ్ఛము. వరిపొట్టకఱ్ఱ: చూ, పొట్టకఱ్ఱ; 5. గుంపు: చూ, సమూహము; వా. 6. అంటము, చేరము. (వ్య.)

అత్తమ్మ. ద్వ. వి. (అత్త.+అమ్మ.): చూ,అత్త. (1), (2), (3), (4), (5).

అత్తయ్య. ద్వ. వి.—పై.— [మము. 1.

అత్తరము. దే. వి. తొందరపాటు: చూ, సంభ్రమము. 1.

అత్తరు. దే. వి. 1. రూ-అత్తరువు. తావినూనె: చూ, పరిబోధనము; అం. 2. గంధములు ఎనిమిదింటిలో నొకటి: చూ, గంధములు.

అత్తఱి. దే. వి. (ఆ+తఱి.) ఆసమయము.

అత్తలము. దే. వి. రూ-అత్తళము. 1. కుంతము, పొడుచునట్టియొకఆయుధము. భార. శల్య. 1, ఆ. 381: చూ, బాణము. 1; 2. బల్లెము, చెముడాకువంటి అలుఁగుగల బాణము. శాం. 3, ఆ. 57: చూ, బాణము. 1.

అత్తవారు. వా. వి. భార్యపుట్టింటివారు; భర్త పుట్టింటివారు.

అత్తి. సై. వి. 1. అంజూరు*: చూ, మేడి; 2. ఏనుఁగు: చూ, హస్తి.

అత్తిక. సం. వి. అ. స్త్రీ. నాట్యపరిభాషయందు అక్క: చూ, అంబిక. 1. [యిల్లు.

అత్తిల్లు. వా. వి. భార్యపుట్టినయిల్లు; భర్త పుట్టిన

అత్తు. దే. వి. 1. రూ-హత్తు, మైనపుగుడ్డ: చూ, వస్త్రము; అ. క్రి. రూ-హత్తు. 2. పొందు. విజ్ఞా, వ్య, కాం. 126: చూ, ప్రాపించే; 3. కలుగు. పంచ. నా. 1, ఆ. 119: చూ, పుట్టు. 2; 4. యుక్తమగు: చూ,సరిపడు. 2; పా. 5. అకారము. చూ, వర్ణము. 1.

అత్తుకొను. దే. అ. క్రి. 1. పొందు: చూ, ప్రాపించే; 2. కలుగు: చూ, పుట్టు. 2; 3 జతపడు: చూ, నాతపడు; 4. కత్తరిగలయు: చూ, సంకరమగు.

అత్తెము. దే. వి. 1. రూ-అత్తము: చూ, గెల: సై. వి. 2.=హస్తత్రాణమ్. హస్తకవచము. ఉ. రా. 7, ఆ. 402; చూ, వారవారణము (చూ, వస్త్రము); 3. మైనపుగుడ్డ: చూ, వస్త్రము.

అత్తెసరు. దే. వి. (అత్తు+ఎసరు.) 1. గంజివారకుండ నన్నముతో నిమిడిపోవునట్లు పెట్టెడియెసరు. "అత్తెసరు మెతుకులు."; 2. వెందటబియ్యము కడిగి నీటితో నింపి పొయ్యిమీఁదనుంచునది, కోష్ణజలము, ఎసరు: చూ, నఖంపచము. (రూ-బ. అత్తెసర్లు.)

అత్యంతకోపనుఁడు. సం. వి. అ. పుం. చండుఁడు, మిక్కిలికోపించేవాఁడు: చూ, కోపనుఁడు. [వాక్యగతము అని ద్వివిధము.

అత్యంతతిరస్కృతవాచ్యములు. అం. పదగతము,

అత్యంతము. సం. క్రి. విశే, అ. వ. 1. అతిశయము: చూ, సాంద్రే. 2; 2. కడు: చూ, మిక్కుటము; 3. అధికమైనది: చూ, సాంద్రే.

1; అం. 4. సంఖ్యాభేదములు ముప్పదియా రింటిలో నొకటి: చూ, సంఖ్యాభేదములు.

అత్యంతయుక్తి. పా. రతిబంధభేదము: చూ, రతిబంధము.

అత్యంతవంతుఁడు. సం. విశే. త్రి. మిక్కుటము గలవాఁడు: చూ, అనవరతుఁడు.

అత్యంతాతిశయోక్తి. అం. అలంకారభేదము కారణము లేకుండఁగనే కార్యము జరుగుట. చూ, అలంకారము. 3.

అత్యంతాయ. సం. అవ్య. 1: చూ, అతీవ; 2. మిక్కిలి: చూ, హెచ్చు. 2.

అత్యగ్నిష్టోమము. అం 1 సహీనతానము లేడింటిలో నొకటి: చూ, సహీనతానములు; 2. సోమయజ్ఞము లయిదింటిలో నొకటి: చూ, సోమయజ్ఞములు. హెచ్చు. 1.

అత్యధికము. సం. విశే. మిక్కిలి హెచ్చు. చూ,

అత్యప్రత్యక్షము. సం. విశే. అతీంద్రియము, ఇంద్రియముల కగుపడనిది: చూ, కంచెమించు 2.

అత్యమ్లపర్ణ. సం. వి. ఆ. స్త్రీ. పుల్లబచ్చెలి *. చూ, బచ్చెలి.

అత్యయము. సం. వి. అ. పుం. 1. మీఱుట: చూ, పర్యయము; 2. చేటు: చూ, రత్త; 3. జోహారు: చూ, నమస్కారము; 4. తప్పు: చూ, నేరము; 5. మనఃపీడ: చూ, శోకము; 6. చావు: చూ, మరణము.

అత్యరాళము. సం. వి.అ. పుం. 1. అరాళమనెడి యేనుఁగుకంటె మిక్కిలి ప్రమాణముగల యేనుఁగు: చూ, హస్తి. (ఇది నింద్యము); విశే. 2. నానావిధవక్రము: చూ, వంకర.

అత్యర్కము. సం. వి. అ. పుం. వెల్లజిల్లేడు *: చూ, జిల్లేడు.

[illegible]ము. సం. విశే. చెవులకు వినవింప యినది (చలుకు): చూ, సాంత్వము. 3. (చూ, శబ్దము. 2.)

అత్యర్థము. సం. క్రి. విశే, అ. న. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; విశే. 2. అధికమైనది: చూ, హెచ్చు. 1. [స్వల్పము.

అత్యల్పము. సం.విశే. మిక్కిలి కొంచెము: చూ,

అత్యష్టి. అం. ఇరువదియాఱు ఛందస్సులలో నొకటి. చూ, ఛందస్సులు.

అత్యాకారము. సం. వి. అ. పుం. తిరస్కారము: చూ, వహేళనము. [పర్యయము.

అత్యాదానము. సం. వి. అ. న. మీఱుట: చూ,

అత్యారూఢము. సం. విశే 1. సమారూఢము, లెస్సగా నెక్కఁబడినది; 2. అత్యధికము; చూ, హెచ్చు. 1.

అత్యావశ్యకము. సం.విశే. పేరాస: చూ, వాంఛ.

అత్యాహితము. సం. వి. అ. న. 1. మిక్కిలి వెఱపు: చూ, భయము. 1; 2. బ్రదుకుఁగోరని పని; విశే. 3. కూడఁబడినది. చూ, సంయుక్తము.

అత్యుక్త అం. ఇరువదియాఱు ఛందస్సులలో నొకటి: చూ, ఛందస్సులు.

అత్యుక్తి. అం. అలంకారభేదము, అద్భుతకావ్య వర్ణనము. "దాతవీవగుమండయాచకులె కల్పతరువులైరి." : చూ, అలంకారము. 8.

అత్యుక్షిప్తతల. అం. అశ్వశాస్త్రమునందలి ముఖరజ్జువులు పదునాలుగింటిలో నొకటి: చూ, ముఖరజ్జువులు. [చూ, మలము. 1.

అత్యుషిత. సం. వి.ఆ. స్త్రీ. పెట్టగట్టిన పెంటిక:

అత్యూహము. సం. వి అ పుం. 1. నీటికాకి*: చూ, శైవలము. 1; 2. ఎనిమిదేండ్లుగల స్త్రీల మొలనూలు: చూ, భూషణము. 2.

అత్రము. సం. వి. అ. న. పరమాన్నము: చూ, పాడము. (1)

అత్రి. సం. వి. ఇ. పుం. 1. నవబ్రహ్మలలో నైదవవాఁడు: చూ, బ్రహ్మ. 1; 2. ఒక ఋషి: చూ, ముని. 1; అం. 3. సప్తఋషు లలో నొకఁడు:చూ, మహర్షులు (చూ, గోత్రము); 4. మూలస్మృతులు పదునెనిమి దింటిలో నొకటి: చూ, స్మృతులు.

అత్రిజాతుఁడు. సం. వి. అ. పుం.చేందురుఁడు: చూ, హిమాంశువు.

అత్రినేత్రభువు. సం. వి. ఉ. పుం.—పై.—

అత్రిస్మృతి. అం. మూలస్మృతులు పదునెనిమి దింటిలోనొకటి: చూ, స్మృతులు.

అత్వసంధి. పా. ఉదా-అమ్మ + అడిగెను. అత్తు నకచ్చు పరమైనపుడు సంధిబహుళము.

అదంత్రము. వై. విశే.=అతంత్రమ్:చూ, అతం త్రము. [ములులేనిది.

అదంతము. పా.1.అకారముతుదనుగలది; 2.దంత

అదక. దే. వి. పాఁత చెప్పు: చూ, పాదుక.

అడటు. దే. వి. 1. గరువము. కాశీ. 6, ఆ. 22: చూ, హుంకారము; 2. క్రొవ్వు. స్వా. 5, ఆ. 24: చూ, మదము. 1.

అదత్తి. సం. విశే. ఇ. తిండిపోతు:చూ, భక్ష కుఁడు.

అదద్భుజ. సం. వి. ఆ. స్త్రీ. కరుబూజాదోస*: చూ, దోస.

అదనము. వై. విశే. =అధికమ్,అధికమైనది:చూ, హెచ్చు. 1. [కుఁడు.

అదనశీలుఁడు. సం. విశే. తిండిపోతు:చూ, భక్ష

అదను. దే. వి. కాలము, రూ-పాదను: చూ, సమయము. 1.

అదటైనవాఁడు. దే. వి. ఆఁకలిగొన్నవాఁడు: చూ, ఔఘస్యవు. [న్చు 1.

అదభ్రము. సం. విశే. అధికమైనది: చూ, హె

అదమాయింపు దే. వి: చూ, మందలింపు. 2.

అదము. సం. వి. అ. పుం. 1. యజ్ఞార్థమైన అపూపము:చూ, పురోడాశము. 1; 2. ఇద మ్, ఈశబ్దమునకు అముహదర్శక ప్రథమైక వచనము:చూ,ఇయ్యది; పా. 3. అయొడైక్ అను రాసాయనిక పదార్థము.

అదయుఁడు. సం. విశే. దయలేనివాఁడు: చూ, నిర్దయుఁడు.

అదరము. వై. వి.=అధరమ్: చూ, పెదవి.

అదరించు. దే. స.క్రి. రూ-అగలించు. 1. గద్దిం చు. చూ, బెదరించు; 2. అడలఁగొట్టు:చూ, బెదరించు, 3: చూ, కదలుచు.

అదిరిపాటు. దే. అవ్య: చూ, దబ్బాటు.

అదరు. దే. వి. (రూ-అదరుగడ-అదురు-అడలు-అడుకు-అలుకు-అరుకు). 1. వెఱపు : చూ, భయము. 1; 2. భయచలనము; 3. కదలుట: చూ, చలనము. 1; అ. క్రి. రూ-అదురు. 4. అడలు:చూ, భయపడు; 5. కదలు:చూ, చలించు

అదరుగడ. దే. వి. వెఱపు: చూ, భయము. 1.

అదరులు. దే. వి. బ. మిడుఁగుఱులు. భార.అర. 5, ఆ. 151: చూ, వహ్ని. 1.

అదర్శనము. సం. వి. అ. న. 1. కల: చూ, స్వ ప్నము. 1; 2. కానరాకుండుట: చూ, వినా శము; పా. 3. అక్షరములులోనగునవి కనఁ బడకపోవుట.

అదలించు. దే. స. క్రి: చూ, రూ-అదరించు

అదలు. దే. అ. క్రి. 1. బెదరు: చూ, భయపడు; స. క్రి. 2. భయపెట్టు: చూ, బెదరించు.

అదలుచు. దే. ప్రే.రూ-అదల్చు. కోపమునగద్దిం చు: చూ, బెదరించు. [తర్జనము.

అదలుపు. దే. వి. రూ-అదల్పు. దట్టన: చూ,

అదల్చు. దే. ప్రే: చూ, రూ-అదలుచు.

అదల్పు. దే. వి: చూ, రూ-అదలుపు

…అడప. దే. వి. 1. శైలదీర్ఘకోణము: చూ, కోన2. 2. ఇంటిఅడ్డు: చూ, బాడిగ.

అదవద. దే. వి. 1. కలఁత. రామా. 5, ఆ. 177 చూ, సంతాపము; విశే. 2. చింత, కలవరము: చూ, పశ్చాత్తాపము; 3. అల్లకల్లోలము చూ, వ్యత్యయము.

అదవదపడు ద్వి. అ. క్రి. కలఁతపడు: చూ, సంక్షోభించే. [మము. 1

అదవదలు. దే. వి. తొందరపాటు: చూ, సంభ్ర

అదాటు. వై. అవ్య: చూ, అదిరి. [ముగ్ధకి.

అదాహ్వ. సం. వి. ఈ. స్త్రీ. కోరింటాకు చూ,

అది. దే. స. ఆశబ్దమునకు అమహదర్థక ప్రథమైకవచనము. రూ-అద్ది. "అయ్యాఁడుది, అప్పశ్వాది, అజడపస్తువు." మొ. చూ, ఆయా.

అదిగాక. వా. అవ్య, క్రి. విశే మఱియును చూ, మఱియు. [8, ఆ. 133 చూ, ఏ

అదిగో. దే. ద్రి. చూపుటను తెలుపునది కళా

అదిగొ. దే. ద్రి.—పై—

అదితి సం. వి. ఇ. స్త్రీ. 1. గౌరి చూ, పార్వతి 1; 2. పుడమి: చూ, భూమి. 1; 3. దేవతలతల్లి చూ, దేవమాత; 4. పునర్వసునక్షత్రము: చూ, నక్షత్రము. 1.

అదితినందనుఁడు. సం. వి. అ. పుం. దేవుఁడు చూ, వేలుపు. [చూ, నక్షత్రము 1.

అదితిభము. సం. వి. అ. న. పునర్వసునక్షత్రము

అదిర. దే. అవ్య. రూ-అదిరా-అద్దిర-అద్దిరా. ఆశ్చర్యార్థకము, ఔరా. పాంచా. 5, ఆ. 67: చూ, అంత. 1.

అదిరి. దే. అవ్య. ఉన్నట్టుండి. చూ, ఉబ్బాటు

అదిరిపడు ద్వి. అ. క్రి. ఉలికిపడు. చూ, వణఁకు. 2.

అదిరిపాటు. ద్వి. అవ్య: చూ, అదిరి.

…నము. సం. వి. అ. పుం. 1. ఏనుఁగు: చూ, హస్తి; విశే. 2. దీనముకానిది. [దిట్టఁడు.

అదీనుఁడు. సం. వి. అ. పుం. ధైర్యశాలి: చూ,

అదుకు. చూ, రూ-అతుకు.

అదుము. దే. స. క్రి. 1. అడఁగఁజేయు: చూ పిసుకు. 3; 2. నొక్కు: చూ, పిసుకు. 1

అదుముడు దే. వి. ఒగయిక: చూ, పీడనము.

అదుముడుపడు. ద్వి. అ. క్రి: చూ, ఒత్తుపడు.

అదురు. దే వి: చూ, రూ-అదిరు 1—2—3; అ. క్రి చూ, రూ-అదిరు 4—5.

అదురుఁగోవి. దే. వి. (అదురు + కోవి)(వానియందు యినుపగొట్టములు నాటించి వానియందు మందుగిట్టించి అదురునట్లు వేసెడు వేటు: చూ, అదురువేటు.

అదురుఁదిగ్గు. దే. వి. (అదురు + దిగ్గు) ఒకరకమువసరోగము. హరి. ప్రా. 6, ఆ. 46; భాగ. ద. 1, ఆ. 286. చూ, గొరసెగాలి. (చూ, పసరోగము.) [ఆ. 48.

అదురుగడ. దే. వి: చూ, అదరు ఉ. రా. 2,

అదురుగుండియ. దే విశే. రూ, అదురుగుండె. పిరుగుండెవాఁడు: చూ, పిఱికి.

అదురుగుండె. దే. విశే.—పై.—

అదురుచు. దే. అ క్రి. రూ-అదురు, అదుర్చు, అదుర్చు. కదలు: చూ, చలించు.

అదుర్చు. దే. అ. క్రి.—పై.—

అదురువేటు. దే. వి: చూ, అదురుగోవి.

అదుస. దే. విశే. స్థిరములేనిది, రూ-అద్దుస: చూ, అస్థిరము.

అదువకాఁపు. దే. వి. రూ-అనువుకాఁపు: చూ, అడ్డకాఁపు.

అదువుకాఁపు. దే. వి.—పై.—

అదువుకాఁపురము. దే. వి. రూ-అనువుకాఁపురము. అడ్డకాఁపురము: చూ, జోకాఁపు.

అదూరదశకము. పా. పదికిదగ్గఱనుండు లెక్క—గలది. (రెండవదశక మనఁదలి పదునాలుగు పదికి దగ్గఱయగునది; అట్లే పందొమ్మిది యిరువదికి దగ్గఱయగునది; అదూరదశక పద్ధతిని పదునాలుగు పదిలోలెక్క, పందొమ్మిది యిరువదిలోలెక్క.) ఇంగ్లీషులో యీపద్ధతి పదులకు చేరువయగు ఉజ్జాయింపు (అప్రాక్సిమేషన్) అందురు.

అదూరము. సం. విణ. సమీపించినది: చూ, సమీపము. 1.

అదూషితము. అం. వ్యానకగణబంధంబు లిరువదియొకటింటిలో నొకటి. ఇది పదివిధములు.- వ్యానతము, నిర్వ్యటితము, నిఘాతకము, చటకవిలసితము, జుప్పము, వరాహఘాతకము, వృషాభిఘాతకము, హైనుకము, ఐభము, మార్జారము. (10): చూ, వ్యానకగణబంధములు.

అద్మకుక్షి. సం. విణ. శ. కుక్షిడ్డివాఁడు: చూ, కుక్షిడ్డి.

అదృశ్యమగు. మి. అ. క్రి. కనఁబడకపోవు: చూ, [పమ్మపోవు.

అదృశ్య. పా. అఱువదినాలుగు కళలలో నొకటి: చూ, కళలు.

అదృశ్యము. సం. విణ. దృశ్యముకానిది. (దృశ్యము=చూడఁదగినది.): చూ, కంచేమించే 2.

అదృశ్యుఁడు. సం. విణ: చూ, కానరానివాఁడు.

అదృష్టతరము. పా. షోడశ సంధులలో నొకటి: చూ, షోడశసంధులు.

అదృష్టము. సం. వి. అ. న. 1. అగ్నిజలాదుల వలనఁబుట్టెడు కీడులు.-ఐంద్రి, దురదృష్టము అనఘము, దైవఘటన, దౌర్భాగ్యము, భాగ్యము. ఆది శబ్దము చేతవ్యాధి దుర్భిక్ష మూషిక శలభములవలని భయముల; మఱియు దృష్టాదృష్టఫల ప్రదాయకములలో రెండవది. మోక్షము; 2. భాగ్యము: చూ, సంపత్తి 1; విణ. 3. చూడఁబడనిది, ముందుగా తెలియఁబడనిది: చూ, కంచేమించే. 2.

అదృష్టవంతుఁడు. సం. వి. త. పుం: చూ, సంపన్నుఁడు.

అదృష్టశాలి. సం. వి. న. పుం —పై.—

అదృష్టహీనుఁడు సం. వి. అ. పుం: చూ, పెట్టిపుట్టనివాఁడు.

అదృష్టి. సం. వి. ఈ. స్త్రీ. రోషముచేఁగ్రూరమైనచూపు: చూ, దృష్టి. 2.

అదె. దే. క్రి. రూ-అదే. చూపుటను తెలుపును: చూ, ఏ.

అదే. దే. క్రి.—పై.—

అదేయము. సం. విణ. ఈయఁగూడనిది, ఈయఁదగనిది. (భార్యాది.)

అదైవము సం. విణ. 1. అదృష్టములేనిది; 2. దైవములేనిది: అదోషము.

అదోషము. సం. వి. అ. పుం. 1. దోషములేక యుండుట; విణ. 2: చూ, అదైవము. 2.

అద్ద. వై. వి. 1.=అర్ధమ్. రూ-అద్దము, సగము: చూ, సగము; 2. అరసోల: చూ, నికుంచకార్థము; 3. నూర్చక వేసిన కుప్పయొక్క క్రిందిసగముభాగము: చూ, వడివేటు.

అద్దకము. దే. వి. వస్త్రమునకువేయురంగు: చూ, వర్ణము. 6.

అద్దగోడ. వై. వి.=అర్ధకుడ్యమ్. వంటయింటి లోనద్దనపదార్థములు మఱుఁగుగా నుండుటకై అడ్డుగా నమర్చినగోడ: చూ, మఱుగుగోడ.

అద్దమరేయి. వై. వి.=అర్ధరాత్రిమ్. (అద్ద + రేయి.) అపరాత్రి: చూ, రాత్రి.

అద్దము. వై. వి. 1.=అర్ధమ్: చూ, సగము; 2.= అబ్దః. ముఖముచూచుకొనుగాజుబిల్ల: చూ, ముకురము. (ఒకప్రక్క—నుకళాయిపూసినది.)

అద్దరి. దే. వి. ఆవలిదరి: రూ-అద్దలి-అదలి-ఆతల-అవతల-ఆవల-అవ్వల-అవల: చూ, పారము. 1.

అద్ది. దే. స: చూ, రూ-అది.

అద్దించే దే. స. క్రి. 1. ఫలపరిమితి నూహించే: చూ, ఊహించే; 2. ఉనుచే చూ, గంగుపేయు; 3. అద్దు: చూ, ముంచే

అద్దిగను దే. వి. కావగి. సా. 1, ఆ. 73 చూ, గగణము. [నేబాసు.

అద్దిటి. దే. అవ్య. ప్రశంసనార్థకము: చూ,

అద్దిటియ్యా. దే. అవ్య.—పై.—

అద్దియు. దే. వి. రూ-అద్దె చూ, బాడిగ.

అద్దిగ దే. అవ్య. (అద్ది + గ) చూ, రూ-అ ఉ, రా. 6, ఆ. 135 (పినికిఅన్న అయ్యాలు అను ప్రయుక్తంబులగు —అద్దిగన్న, అద్దిరయ్య): [డబ్బాటు.

అద్దిపాటు. ద్వ. అవ్య. ఉన్నట్టుండి: చూ,

అద్దిరా. దే. వి. (అద్ది + రా.): చూ, రూ-అద్దిగ

అద్దు దే. స. క్రి. చూ, అద్దించే 1, 2, 3.

అద్దువ. దే. విణ: చూ, రూ-అదువ.

అద్ద. దే. వి: చూ, రూ-అద్దియ

అద్దకాఁపు. దే. వి: చూ, అదుకకాఁపు.

అద్దెకాఁపురము. దే. వి: చూ, అదువకాఁపురము.

అద్దెటి. దే. అవ్య: చూ, అద్దిటి.

అధ్రిగు. సం. వి. ఇ. స్త్రీ. యజ్ఞపశుమేఢ్రస్థానావయవము.

అద్భుతదృష్టులు. పా. రసదృష్టులైనిమిదింటిలో నొకటి: చూ, రసదృష్టులు.

అద్భుతపడు. మి. అ. క్రి: చూ, వెఱఁగొందు

అద్భుతము. సం. వి. అ. న. 1. ఆశ్చర్యము, అబ్రము: చూ, వింత. 1; అం. 2. ఉద్భుతము, నవరసములలో నొకటి: చూ, రస [illegible]. 3. ఆశ్చర్యమయినది: చూ, వింత. 1; 4. లోకముకన్నలోనగు ఉత్పాతము: చూ, లోకమేకన్ను. [శివుఁడు.

అద్భుతశయనుఁడు. సం. వి. అ. పుం: చూ,

అద్మ్యాతిము. సం. వి. అ. న. కాళ్లలోనిఁబడుట.

అద్మని. సం. వి. ఈ. స్త్రీ. 1. విషముచేర్చిన నీటికల్లపాత్రము: చూ, పాత్రము. 6; 2. యజ్ఞమునందు పశుభక్షణము. [సుఁడు.

అద్మరుఁడు. సం విణ. తిండిపోతు: చూ, భక్షు

అద్య. సం. అవ్య. 1. పడచెడిపగలు: చూ, పగలు; 2. ఇప్పుడు. చూ, సాంప్రతము. 2.

అద్యతనము. సం. విణ. నేటిది, ఇప్పటిది.

అద్యశ్వము. సం. వి. ఇ న. ఇప్పుడు చూ, సాంప్రతము. 2. [చూ, పొదుఁగు.

అద్యశ్వీనము. సం. విణ. ఆవుపొదుఁగు చేయుట:

అద్రి. సం. వి. ఇ పుం. 1. కొండ: చూ, పర్వతము; 2. శిల: చూ, రాయి; 3. చెట్టు: చూ, వృక్షము; 4. ఏడులను అంకెపు సంకేతము. చూ, సప్తకము; 5. ఇగులకొంగ: చూ, సూర్యుఁడు, 6. పరిమాణభేదము.

అద్రికాకము. సం. వి. అ. పుం. కొండకాకి: చూ, వాయసము. 1.

అద్రిప్రదక్షిణసమయము. పా. గ్రహసమయము లరువదేడింటిలోనొకటి(దారిద్ర్యము.): చూ, గ్రహసమయములు. [చూ, పర్వతము.

అద్రిరాజు. సం. వి. అ పుం. హిమవత్పర్వతము:

అద్రివాసుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

అద్రుచే దే. అ. క్రి: చూ, యా-అదురుచే.

అద్వయవాది. సం. వి. న. పుం. జైనులదేవత: చూ, బుద్ధుఁడు. 1.

అద్వైతము. సం. వి. అ. న. 1. భేదములేమి: చూ, బుజ్జగింత. 1; అం. 2. జీవేశ్వరుల కైక్యముచెప్పు మతము. "జీవోబ్రహ్మైవ నాపరః," "బ్రహ్మసత్యం జగన్మిథ్య" యని

చెప్పు శంకరులమతము; మతములు మూఁడిం టిలో నొకటి: చూ, మతములు.

అద్వితీయకము. సం. వి. అ. పుం. తాళప్రాణ కళాభేదము: చూ, తాళము 2.

అద్వైతి. సం. వి. ఇ. పుం. జీవేశ్వరులకైక్యము చెప్పుమతముగలవాఁడు.

అధ. సం. అవ్య. మా-అథో. * 1. మంగళము: చూ, శుభము. 1; 2. అనంతరము: చూ, పిమ్మట; 3. ఆరంభము: చూ, యత్నము; 4. ప్రశ్న, సవాలు: చూ, ప్రశ్నము; 5 = అంత. యావత్తు: చూ, సర్వము; 6. అంగీ కారము: చూ, సమ్మతి. 1; 7. అధికారము. చూ, ప్రక్రియ; 8. చెదరినవాని నొకటిగా ప్రోగు చేయుటయను సముచ్చయార్థకమును తెలుపును: చూ, సముచ్చయము 1; 9.మా ఱుదల: చూ, వికల్పము. 2; 10. ఉదాహ రణము, దృష్టాంతము: చూ, నిదర్శనము. 1; 11. అధికారార్థకము, అదనము, ఎచ్చు: చూ, హెచ్చు. 1; 12 స్తుత్యర్థకము: చూ, స్తో త్రము; 13. మెడను సమముగాఁజేయుట

అధఃకరణము. సం. వి. అ. న. 1. అధఃకార ము:చూ, క్రింద పఱచుట; 2.అధఃకారము: చూ, తక్కువపఱచుట; 3.=అతిక్రమము మట్టుమీఱినకార్యము: చూ, అతిక్రమము.

అధఃకరించు సం. స. క్రి.= అతికరించు, క్రిం దుపఱచు: చూ, తగ్గించు.

అధఃకారము. సం. వి. అ. పుం. 1. అధఃకర ణము: చూ, క్రిందు పఱచుట; 2. అధఃకర ణము: చూ, తక్కువపఱచుట.

అధఃకృతము. సం. విశే. 1. క్రిందుపఱుపఁబ డినది: చూ, అధరితము. 1; 2, తక్కువప ఱుపఁబడినది: చూ, అధరితము. 2.

అధకిం. సం. అవ్య. అంగీకారార్థకము, అవును: చూ, సమ్మతి. 1. [చూ, బాణము. 1.

అధవాళ్రము. సం. వి. అ. న. ఇంద్రునివిల్లు:

అధమక్షేత్రములు. పా. నాభి,శ్రవణము, స్తనా గ్రము, మణిబంధము,హనువు, కంఠము.(6).

అధమపక్షము. పా. చిట్టచివరకు, కనీసము.

అధమమగు. మి. అ. క్రి: చూ, క్రిందుపడు.

అధమము. సం. విశే. 1. తక్కువైనది: చూ, హీనము. 1; 2. నిందింపఁబడినది; 3. అస్ఫు టమైనది. (కావ్యము.): చూ, అస్ఫుటము; అం. 4. హస్తక్షేత్రములు మూఁడింటిలో నొ కటి: చూ, హస్తక్షేత్రములు.

అధమర్ణుఁడు. సం. విశే. అప్పు పుచ్చుకొన్న వాఁడు. చూ, ధనగ్రాహకుఁడు.

అధమాధమము. సం. విశే. మిక్కిలిచెడ్డది.

అధమాధముఁడు. సం. విశే. మిక్కిలిచెడ్డవాఁడు.

అధమాపారితక్రియ. సం. వి. ఆ. స్త్రీ. నాట కాంగభేదము: చూ, నాటకము. 1.

అధముఁడు. సం. విశే. నీచుఁడు: చూ, హీనుఁడు. [చూ, చుంబనములు.

అధరకము. అం చుంబనములుపదింటిలో నొకటి:

అధరచుంబనము. అం. చుంబనములు పదునైదిం టిలో నొకటి: చూ, చుంబనములు.

అధరము. సం. వి. అ. పుం. 1.=అదరము. ఓష్ఠము, మోవి: చూ, పెదవి; అం. 2. కళా స్థానములు పదునాలింటిలో నొకటి, పెదవి: చూ, కళాస్థానములు; 3. స్త్రీలక్షణాంగ ము లేఁబదియొనిమిదింటిలో నొకటి:చూ, స్త్రీ లక్షణాంగములు; 4. చుంబనస్థానములు తొ మ్మిదింటిలో నొకటి:చూ, చుంబనస్థానములు: 5. నాట్యోపయోగాంగములు పండొమ్మిదిం టిలో నొకటి: చూ, అంగము. 9; చూ, నా ట్యోపయోగాంగములు; 6. అధరములు.— వివర్తితము, కంపితము, విస్ఫురితము, వినిగూ హితము, సందష్టకము, సముద్గము.(6); 7. మ ధ్యమహస్తక్షేత్రము లయిదింటిలో నొకటి: చూ, మధ్యమహస్తక్షేత్రములు; విశే. 8.క్రిందిది: చూ,

అధరము. 8; 9. తక్కువైనది: చూ, హీనము. 1.

అధరితము. సం. విశే. అధఃకృతము.

అధరీణుఁడు. సం. విశే. పరులచేత నిందింపఁబడ్డవాఁడు: చూ, వెలివాఁడు. 1.

అధరుఁడు. సం. విశే: చూ, అధముఁడు.

అధరేణ. సం. అవ్య. చేరువ: చూ, సమీపము. 1

అధరేద్యుః. సం. అవ్య: చూ, నిన్న.

అధరోష్ఠము. అం. సాముద్రికశాస్త్రమునందలి లక్షణాంగములు ఏఁబది యొనిమిదంటిలో నొకటి: చూ, లక్షణాంగములు.

అధర్మము. సం. వి. అ. పుం. ధర్మముకానిది: చూ, ఉపరాగము. 3

అధర్వణుఁడు. సం. వి. అ. పుం. 1. అధర్వణవేదముఁ దెలిసిన బ్రాహ్మణుఁడు: చూ, బ్రాహ్మణుఁడు; 2. శుభాశుభ వైదిక కర్మములను చేయించుచు మేలుకీడులను తెలుపుచుండెడి యాచార్యుఁడు చూ, యాజ్ఞికుఁడు; 3. ముక్కంటి: చూ, శివుఁడు.

అధర్వవేదము. అం. 1. చతుర్వేదములలో నొకటి: చూ, వేదములు; 2. విద్యలు పదునాలుగింటిలో నొకటి: చూ, విద్యలు. (అధర్వణవేదము అనియు.)

అధర్వుఁడు. సం. వి. న్. పుం. 1. జేన్నిగట్టు: చూ, బ్రాహ్మణుఁడు; 2. ఒకానొకఋషి: చూ, ముని. 1.

అధవా. సం. అవ్య. లేదా నొచే దిత్యర్థకము, అలాగు కాకపోయినచో: చూ, కిం వా.

అధస్థలము. పా. 1. దృష్టిక్రియలు పదునెనిమిదింటిలో నొకటి : చూ, దృష్టిక్రియలు; 2 హస్తప్రచారములుపదునైదింటిలోనొకటి: చూ, హస్తప్రచారములు.

అధార్మికుఁడు. సం. విశే. ధర్మబుద్ధి లేనివాఁడు: చూ, దూ-అధార్మికుఁడు. [యుండుట.

అధార్ష్ట్యము. సం. వి. అ. న. సాహసము లేక

అధి. సం. ఉప. 'అధి' యను ఉపసర్గతోఁ జేరిన శబ్దములు.—అధికరణము, అధికము, అధ్యయనము, అధిక్షేపము, అధిగమము; సం. అవ్య. 2. అధికము: చూ, హెచ్చు. 1: 3. ముక్కంటి: చూ, శివుఁడు; 4. కార్యము: చూ, పని. 2; 5. నడనడి: చూ, వర్తనము. 1; 6. ఉపకము: చూ, సలిలము.

అధికతాదాత్మ్యరూపకము అం. ఒకానొకరూపకాలంకారము: చూ, అలంకారము. 8.

అధికపదము. అం. వాక్యదోషము లిరువది నాలుగింటిలో నొకటి: చూ, వాక్యదోషములు. ఉ. యోగిరణమున నభిముఖుఁడై చచ్చిన వీరుఁడును సూర్యమండలాకారమును భేదించి పోవుదురు. ఇందు 'ఆకారము' అధికము. అక్కఱలేని పదములఁ జేర్పరాదు. (లేనిపోనిమాటలు చెప్పట.)

అధికప్రసంగము. సం. వి. అ. పుం. సంబంధములేని ప్రసంగము: చూ, అప్రస్తుతప్రసంగము. [చ్చు. 3.

అధికమగు. వి. అ. క్రి. హెచ్చు: చూ, హె

అధికమాసము. సం. వి. అ. పుం. ఒకసంవత్సరములోని పండ్రెండు మాసముల లో నే దేనియొక్క టేని రెండుమాఱులు గలిగినయందు మొదటినెల. దీనిని మలమాసమని వాడెదరు: చూ, మలమాసము. (చూ, మాసము. 1)

అధికము. అం 1. ఒకయర్థాలంకారము, ఆధారముకంటె నాధేయముగాని ఆధేయముకంటె నాధారముగాని హెచ్చేగుట ఉ. "నిదానోదక మందుధరణియొక దీవియయ్యె": చూ, అలంకారము. 8; 2. సం. వి. అ. పుం. క్రయవిక్రయములవలన వచ్చిన విశేషధనము: చూ, లాభము. 1; విశే. 3. అదనము: చూ, హెచ్చు. 3; ఉప. 4. (ఇచట 'అధి' యనునది ప్రాతిపదికమై 'క' అను తద్ధిత ప్రత్యయమును బొందినది.)

అధికరణము. సం. వి. అ. న. 1. ఆధారము, ఆదరువు: చూ, ప్రాపు. 2; పుం. 2. వడ్రంగి చెక్కెడుమ్రానునకు ఊఁతగా క్రిందనుంచెడి బల్లలోనగు కాఁడిదుంగ: చూ, దాఁగలి. 1; 3. కాఁచిసాగఁగొట్టెడు ఇనుము బంగారులోనగు వానికి ఊఁతగాక్రిందనుండు ఇనుపముద్ద: చూ, దాఁగలి 3; అం. 4. కారకములారింటిలోనొకటి: చూ, కారకములు; (ఆధారము -కర్తకుగాని కర్మకుగాని సంబంధించి జరిగెడుస్థితి.—రాజు పీఁటమందుండెను. ఇచ్చట పీఠమధికరణము; దేవునియందు భక్తి. ఇచ్చట దేవుఁడధికరణము.); ఉప. 5. (ఇచ్చట 'అధి' అనునది ధాత్వర్థమును 'ఆధారమ' నునర్థముగా మార్చినది.); పా. 6. అధికరణమనఁగా నాధారము. అది మూఁడువిధములు.— ఔపశ్లేషికము, వైషయికము, అభివ్యాపకము. (3)

అధికరించు. సం. స. క్రి. చేదువు: చూ, పరించు.

అధికర్ధి. సం. వి. ఇ. పుం, స్త్రీ. అధికమైన సంపదగలవాఁడు: చూ, సమృద్ధుఁడు.

అధికవర్షపాతము. పా. అతివృష్టి.

అధికవృద్ధిన్యాయము. పా. వృద్ధిప్రయోజనన్యాయము, యథావృద్ధిన్యాయము.

అధికసంఖ్య. పా. 1. బలాధిక్యము, బహుమత్యము; వా. 2. పెద్దఅంకె.

అధికాంగము. సం. వి. అ. న. నడికట్టు: చూ, వస్త్రము.

అధికాంగుఁడు. సం. వి. అ. పుం. అధికమైన అంగము గలవాఁడు.

అధికాభేదరూపకము. అం. ఒకానొక రూపకాలంకారము: చూ, అలంకారము. 3.

అధికారము. సం. వి. అ. పుం. 1. అధిక్రియ: చూ, ప్రక్రియ. 1; 2. చెల్లుబడి : చూ, ప్రాబల్యము; అం. 3. అనుబంధములు నాలుగింటిలో నొకటి: చూ, అనుబంధములు; పా. 4. ఆధిపత్యము.

అధికారి. సం. వి. న్. పుం. అధ్యక్షుఁడు, అధికారము కలవాఁడు: చూ, న్యాయాధిపతి.

అధికుఁడు. సం. వి. అ. పుం.—పై.—

అధికురాలు. మి. వి. బ. యజమానురాలు: చూ, స్త్రీ. [కారి.

అధికృతుఁడు. సం. వి. అ. పుం: చూ, అధి

అధికోపమము. అం. 1. వాక్యదోషము లిరువదియొకటింటిలో నొకటి: చూ, వాక్యదోషములు. ఉ. హెచ్చుపదముండిన నధికోపమము. "అయింతిపూచిన తీఁగవలెనున్నది." ఇందుఁ 'బూచిన' యను పదమెక్కుడుగ నున్నది. తీఁగ నింతి యుపమానోపమేయములు; ఆరాజు విరోధుల స్త్రీలు వికలముఖులై వాడిన పద్మకుముదములుగల వేసఁగి నదులవలెనైరి. పద్మమునకు ముఖమునకు నుపమానోపమేయములు సరిపోగాఁ గుముదశబ్దమధికము ; 2. అర్థదోషములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, అర్థదోషములు. ఉ. అల్పుని గొప్పవానితోఁబోల్చుట అధికోపమము. ఉ. కొలనిలోని కొంగలు మునివరులంబోలియుండెను. వాని తలలోని పేను శంకరు శిరస్సులోని చంద్రునివలెనుండెను.

అధిక్రియ. సం. వి. ఆ. స్త్రీ: చూ, అధికారము. 1.

అధిక్షిప్తము. సం. విశే. 1. ఉంచేఁబడినది: చూ, ప్ర్యాధము; 2. నిందింపఁబడినది:, చూ, హీనము. 2; 3. బెదరింపఁబడినది.

అధిక్షిప్తుఁడు. సం. వి. అ. పుం. నిందితుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

అధిక్షేపము. సం. వి. అ. పుం. 1. దూఱు: చూ, నింద. 1; 2: చూ, బెదరింపు; ఉప. 3. (ఇచ్చట ధాత్వర్థమును 'ఆక్షేపించు' అను నర్థమునకు మార్చినది.)

అధిక్షేపించే. సం. స. క్రి: 1: చూ, నిందించే, 2. భయపెట్టు: చూ, బెదరించే

అధిగతము. సం. విణ. 1. చేయఁబడినది: చూ, చరితము; 2. పొందఁబడినది: చూ, ప్రాప్తము. 1.

అధిగమము. సం. వి. అ. పుం. 1. చేయుట: చూ, చటనము; 2. పొందుట: చూ, ప్రాప్తము. 1; 3. లాబము: చూ, లాభము. 1; ఉప. 4. (ఇచ్చట వ్యర్థమైనది.)

అధిగమించే సం. క్రి. 1 చేయు. చూ, చరించే, 2. ఎఱుకపడు: చూ, విదితమగు; 3. పొందు చూ, ప్రాపించే

అధిచ్ఛత్రిము. సం. వి అ. పుం:చూ,తుమికి.

అధిజ్యము సం. విణ. ఎక్కుపెట్టినది.

అధిత్యక. సం. వి. అ. స్త్రీ. కొండమీఁదినేల చూ, భూమి. 1.

అధిదైవికము. అం. తాపములు మూఁడింటిలో నొకటి: చూ, తాపము.

అధినగ్నిక సం. వి. ఇ. స్త్రీ వివాహముకాని పదునొకండు వత్సరముల కన్యక చూ,స్త్రీ.

అధిపతి. సం విణ. ఇ. అధిపుఁడు: చూ, ప్రభువు. 2

అధిపికము. సం. వి. అ. పుం. 1. కోఁతి: చూ, వానరము; 2. తుమ్మెద: చూ, భ్రమరము. 1; 3 కోయిల: చూ, పికము.

అధిపుఁడు. సం. విణ. చూ, అధిపతి.

అధిభువు. సం. విణ. ఉ.—పై.—

అధిమాసము. సం.వి అ.పుం:చూ,అధికమాసము.

అధియోగము. పా సప్తమ వష్టాష్టమములలో నేయొకదాని యందైనను శుభగ్రహములుండుట.

అధిరోహణము. సం. వి. అ. న. 1. ఆరోహణము, ఎక్కుట: చూ, ఎక్కుడు. 5; పా 2. సింహాసనమునకు వచ్చుట.

అధిరోహించే. సం. స. క్రి. ఆరోహించే చూ, ఎక్కు. 6.

అధిరోహిణి. సం. వి. ఈ. స్త్రీ.చూ, నిచ్చెన

అధివసించే సం. అ. క్రి చూ,వసించే.

అధివాసము. సం. వి. అ. పుం. 1. చోటు: చూ, స్థానము. 1; 2. వాసెనకట్టుట: చూ, వాసెన; 3. గంధమాల్యాదులచేత వస్త్ర తాంబూలాదులయొక్క సంస్కారము:చూ, సంస్కారము. 1; 4. నాగరంగము *:చూ, నారింజ; 5. కయిసేఁత: చూ, సపర్య.

అధివాసనము. సం. వి. అ. పుం, న = అధివాసము: చూ, అధివాసము.

అధివిన్న. సం. వి. ఆ. స్త్రీ. 1. మొదటి పెండ్లాము, సపతి తనముచేత దుఃఖించినది: చూ, భార్య; 2. రేయి: చూ, రాత్రి; 3 పితలను గురించి చేయుహోమాదులందుఁ జెప్పునట్టి యుద్దేశత్యాగము: చూ, స్వాహాకారము. [మఱలఁ బెండ్లియాడుట.

అధివేదనము. సం. వి. అ. న. భార్యయుండఁగ

అధిశయనము. సం. విణ. ఘృతాదికద్రవ్యస్పర్శనము: అధిశ్యానము.

అధిశ్యానము. సం. విణ. —పై —

అధిశ్రియిణి. సం. వి.ఈ.స్త్రీ చూ, ప్రాయ్య.

అధిష్ఠాత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) అధిష్ఠించువాఁడు. (ఈకారాంతము అధిష్ఠాత్రీ.)

అధిష్ఠానము. సం. వి. అ. న. 1. చోయమేసు: చూ, బండికన్ను; 2. ఆక్రమణము: చూ, పురి. 4; 3. కోశబలమువలనఁ గలిగిన తేజము: చూ, ప్రభావము. 1; 4. ఒక పట్టణము: చూ, దేశము; 5. వ్యవస్థాకరణము; 6. ఆరోపణము: చూ, ఆరోపము; పుం. 7: చూ, విమర్శనము; 8. నర్తనము: చూ,

నృత్యము; 3. ధాన్యపుకొట్టు, గాదె: చూ, కుంటసాల.

అధిష్ఠించే. సం. స. క్రి. ఆశ్రయించియుండు.

అధిసంధి. పా. అసాధ్యసంధి.

అధీతము. సం. విశే. అధ్యయనింపఁబడినది.

అధీతి. సం. వి. ఇ. స్త్రీ. 1. అధ్యయనము, గురుముఖమున అను పూర్వీగ వేదముఁ జేయుట: చూ, ఉపక్రమము; వి. న్. పుం. 2. అధ్యయనము చేసినవాఁడు.

అధీనమగు. మి. అ. క్రి: చూ, లోఁబడు.

అధీనము. సం. విశే. లోఁకువ: చూ, వశము.1.

అధీనముచేయు. మి. స. క్రి: చూ, వశపఱచు.

అధీనుఁడు. సం. విశే. ఒకరికిలోఁబడినవాఁడు: చూ, పరాధీనుఁడు.

అధీర. సం. వి. ఆ. స్త్రీ. 1. మధ్యయను నాయిక; 2. ప్రగల్భయను నాయిక; 3. మధ్యాప్రగల్భలలో రెండవది, అన్యాసక్తుఁడైనను పతినేమి యుననక పరాఙ్ముఖియయినది: చూ, మధ్యాప్రగల్భలు.

అధీరుఁడు. సం. విశే. వ్యసనాదులచేత వ్యాకులపడిన వాఁడు: చూ, వెఱపరి.

అధీశుఁడు. సం. వి. అ. పుం. సమస్తసామంతులచేత సేవింపఁబడురాజు: చూ, ప్రభువు.2.

అధీశ్వరుఁడు. సం. వి. అ. పుం. — పై.—

అధుతము. సం. విశే. చలింపఁబడనిది.

అధునా. సం. అవ్య. ఇప్పుడు: చూ, సాంప్రతము. 2.

అధూసరచ్ఛదము. సం. వి. అ. పుం. మధురముగాఁబలికెడు హంస, కలహంస: చూ, హంస. 1.

అధృష్టుఁడు. సం. విశే: చూ, నిష్ప్రయోజకుఁడు.

[illegible]పర్యాయము. అం. అలంకారభేదము: చూ, అలంకారము. 3.

అధైర్యపడు. మి. అ. క్రి. బెదరు: చూ, భయపడు.

అధైర్యము. సం. వి. అ. న. ధైర్యములేమి: చూ, పిఱికికంద.

అథో. సం. అవ్య: చూ, రూ-అధ. 1 మొదలు 13 వఱకు; 14. వేఱుమతములలోని విశేషము; 15. సంశయగ్రాహకము: చూ, సంశయము; 16. ఒకపనియందుఁ బ్రవేశించిన వానిని వేఱుపనికిఁ బంచుకొనుట: చూ, అన్యాదేశము

అధోంశుకము. సం. వి. అ. న. మొలను ధరించెడి వస్త్రము: చూ, వస్త్రము.

అధోక్షజాయనమః అం. (అధోక్షజః=జ్ఞాతృత్వాభావాత్ - హీనం, ప్రత్యక్షజ్ఞానంయస్యసః ఇంద్రియాగోచరత్వాత్ పంచమహాభూతేంద్రియాగమ్య ఇత్యర్థః) సమస్తేంద్రియములచే తెలిసికొనఁబడనివస్తువు కొఱకు నమస్కారము: చూ, ఓమ్.

అధోక్షజుఁడు. సం. వి. అ. పుం. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

అధోగతము. అం. 1. హస్తప్రచారములు పదునైదింటిలో నొకటి: చూ, హస్తప్రచారములు; 2. భ్రామమండలములు పదింటిలో నొకటి: చూ, భ్రామమండలములు.

అధోగతుఁడు. సం. విశే. తక్కువస్థితిని పొందినవాఁడు. [చూ, బరివెంక

అధోపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. పక్కి *:

అధోభాగము. సం. వి. అ. పుం. 1. క్రింది: చూ, దిగువాటు; అం. 2. హస్తక్షేత్రములు పదుమూఁడింటిలో నొకటి: చూ, హస్తక్షేత్రములు.

అధోభువనము. సం. వి. అ. న. పాతాళలోకములలో నొకటి: చూ, లోకము. 1.

అధోభూమి. పా: చూ, అంతర్భూమి.

అధోముఖము. సం. విశే. 1. దిగుముఖముగలది: చూ, తలకెడవు; అం. 2. శిరోభేదములు తొమ్మిదింటిలో నొకటి: చూ, శిరోభేదములు; 3. శిరఃక్రియలు పదునేడింటిలో నొకటి: చూ, శిరఃక్రియలు; 4. బాహుక్రియాచారములు పదింటిలో నొకటి: చూ, బాహుప్రచారములు. [పుష్పి *.

అధోముఖి. సం. వి. ఈ. స్త్రీ: చూ, అధో

అధోముఖుఁడు. సం. వి. అ. పుం. దిగుముఖము గలవాఁడు: చూ, అవాచీనుఁడు.

అధోయంత్రము పా ముడిచిరివేయుపఱచే యంత్రము: చూ, బట్టీ

అధోరేయుఁడు. సం. వి. అ. పుం. ముఖ్యుఁడు కానివాఁడు: చూ, అముఖ్యుఁడు.

అధోలోకములు. అం. అతలము, వితలము, సుతలము, తలాతలము, మహాతలము, రసాతలము, పాతాళము. (7)

అధోవృత్తము. పా: చూ, ఊర్ధ్వవృత్తము.

అధోహలము. సం. వి. అ. న. ఏఁడికోలలేనినాఁగలిదుంప: చూ, లాంగలము. 1.

అధ్యక్షము. సం. విశే. 1. చక్షురాదీంద్రియగోచరమయినది, ఐంద్రియకము: చూ, వెల్లడి; 2. నల్లగురివెంద *: చూ, తులాబీజము; 3. పాము: చూ, సర్పము.

అధ్యక్షించే. సం స. క్రి. చేకొనగాపాడు: చూ, రక్షించే.

అధ్యక్షుఁడు. సం. వి. అ. పుం. 1. అధికారి. (ప్రెసిడెంటు.): చూ, న్యాయాధిపతి; 2. జమదగ్ని కొడుకు: చూ, పరశురాముఁడు; 3. గ్రామాధికారి: చూ, మునసబు.

అధ్యగ్నిశ్యకము. అం. 1. స్త్రీధనము లాఱింటిలో నొకటి, వివాహవేళ అగ్నిహోత్రుని సన్నిధియందు చదివింపఁబడు స్త్రీధనము: చూ, స్త్రీధనములు.

అధ్యయనము. సం. వి. అ. న. 1. చూ, అధీతి; అం. 2. షట్కర్మములలో నొకటి: చూ, కర్మములు; ఉప. 3. (ఇచటనిరర్థకమైనది)

అధ్యవసాయము. సం. వి. అ. పుం. ప్రయాసము: చూ, యత్నము. [చూ, యుద్ధము.

అధ్యాఖ్యానము. సం. వి. అ. న. కల్లసిగడము.

అధ్యాఖ్యానుఁడు. సం. వి. అ. పుం. లేనిదోషముల నిరూపించువాఁడు.

అధ్యాత్మము సం. అవ్య. మోక్షవిషయమయిన జ్ఞానము, పరమాత్మస్వభావము: చూ, బుద్ధి.

అధ్యాత్మ రామాయణము. పా. శ్రీరాముని పరమాత్మగాఁ జెప్పి తదనుకూలముగా వ్యాసపుత్రుఁడు రచించినకావ్యము: చూ, కావ్యనాటకములు

అధ్యాత్మికము సం అవ్య. 1 చూ, అధ్యాత్మము; అం. 2. తాపములు మూఁడింటిలో నొకటి: చూ, తాపములు.

అధ్యాపకుఁడు. సం. వి. అ. పుం వేదశాస్త్రములు చెప్పించేవాఁడు: చూ, గురు. 2.

అధ్యాపనము అం. 1. షట్కర్మములలో నొకటి: చూ, కర్మములు; సం. వి. అ. న. 2. వేదముఁ జదివించుట

అధ్యాయము. సం వి. అ. పుం. 1. అజ్జము: చూ, వేదము; 2 గ్రంథభాగ విశేషము: చూ, సర్గము. 1.

అధ్యావహనికము. అం. పుట్టినింటనుండి వచ్చి యింటికి పోవునపు డియ్యఁబడు స్త్రీధనము, స్త్రీధనము లాఱింటిలో నొకటి: చూ, స్త్రీధనములు. [చూ, పురి 4.

అధ్యాసనము. సం. వి. అ. న. ఆక్రమణము.

అధ్యాహారము. సం. వి. అ. పుం. 1. వాక్యపూరణమునకయి లేనిపదములు కొన్నిటిని తెచ్చుకొనుట: చూ, అంతేపదము; 2. అపూర్వార్థకమును త్ప్రేక్షించుట. చూ, తర్కము 2.

అధ్యూఢ. సం. వి. ఆ. స్త్రీ. మొదటిపెండ్లాము, అధివిన్న: చూ, కృతసాపత్నిక (చూ, భార్య.)

అధ్యూఢుఁడు. సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు. [చూ, పాఠకుఁడు,

అధ్యేత. సం. వి. ఋ. పుం. చదువువాఁడు:

అధ్యేషణ. సం. వి. ఆ. స్త్రీ. పూజ్యులను సత్కారపూర్వకముగ నొకకార్యమున నియోగించుట, అడిగికొనుట (అనికొందఱు.): చూ, పని. 1.

అధ్రువము సం. విశే. నశించునది, అనిత్యమైనది: చూ, పరిమృతము.

అధ్వగ. సం. వి. ఆ. స్త్రీ. 1.ఆకాశగంగ:చూ, నది; 2: చూ, లొట్టిపిట్ట

అధ్వగుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, సూర్యుఁడు; 2. దారినడచేవాఁడు: చూ, పాంథుఁడు; విశే. 3. దారినడచేవాఁడు: చూ, పాంథుఁడు. [పాంథుఁడు.

అధ్వనీనుఁడు. సం. వి. అ. పుం. తెరువరి: చూ,

అధ్వన్యుఁడు. సం. వి. అ. పుం.—పై.—

అధ్వము. సం. వి. న్. పుం. 1. త్రోవ: చూ, మార్గము. 1; 2. నాలుగుమార్గములు కలియు దారి, చేదుకము, చతుష్పథము: చూ, మార్గము. 1; 3. కాలము: చూ, సమయము. 1; 4. నిదురలోనగు సమయములందు శత్రువుల పైఁబడుట; పా. 5. అధ్వకాలనిర్మాణంబుల "౦కి" యగు. అధ్వమనఁగా దూరము. ఒకస్థలమునకు మఱియొకస్థలమునకుఁగల దూరము చెప్పవలసి వచ్చినపుడును, ఒకకాలమునుండి మఱియొకకాలమునకుఁగల విళంబము చెప్పవలసి వచ్చినపుడును, "ఉండి" యగును. ఉ. ఆయూరినుండి యీయూరికి నొకయామడ. చైత్రమునుండి ఫాల్గునమువఱకు పండ్రెండు నెలలు. (ఈ. "ఉండి" విభక్తియము అవ్యయమని యొక్కార్థకము కావనియు నెఱుంగునది.) అదియొక్కవిభక్తి, "ఉండి" యగు. ఉ. అదినుండి-మొదటినుండి-వెలినుండి-వెలుపలనుండి-పైనుండి-క్రిందనుండి - అంతనుండి - ఎందుండి - అందుండి ఇత్యాది. [యజ్ఞము.

అధ్వరము. సం. వి. అ. పుం. జన్నము: చూ,

అధ్వరుఁడు. సం. వి. అ. పుం అష్టవసువులలో నొకఁడు: చూ, వసువులు

అధ్వర్యుఁడు. సం. వి. అ. పుం. యజ్ఞమునందు యజుర్వేద తంత్రము నడుపువాఁడు : చూ, ఋత్విజుఁడు. 1.

అధ్వవిభాగము. పా. ఈఛందంబును బ్రస్తరించుట కెన్నియంగుళముల స్థలము కావలెనని సరిచెప్పుట. ఛందస్సంఖ్యను దానంబుట్టిన వృత్తసంఖ్యతోఁగల్పి రెట్టించి యందొకటి తీసివేయగా నన్నియంగుళముల స్థలము:చూ, ప్రత్యయములు.

అధ్వానము. సం. వి. అ. పుం. అమార్గము. చూ, దారిలేమి. (అధ్వాన్నముఅని యువాడుక.)

అధ్వానముచేయు. వి.స.క్రి.దారిలేకుండజేయు.

అధ్వాన్నము. సం. వి అ. పుం. దారిలోనిఅన్నము: చూ, సాదము.(1.)

అన. సం. అవ్య. 1. ఏమియులేమి, అభావార్థకము: చూ, శూన్యము. 1, దే. వి. (1) రూ-అప్ప-అన్న. చూ, జ్యేష్ఠుఁడు. 1; (2)ఏఱులోనగువానినీళ్లువెలికిఁబోకుండుటకు కట్టినకట్ట, అనకట్ట: చూ, సేతువు. 1; (3)చొఁగువట్టిమిక్కిలిశేతఁగొమ్మ.కళా.6,అ211: చూ, లేట; అవ్య. (4) ఇంకను. రూ-అనఁగ-అనఁగా-అనాఁగ-అనా:చూ, మఱి.2.

అనంగమాత. సం. వి. ఋ. స్త్రీ: చూ, లక్ష్మి

అనంగము. సం. వి. అ. న. 1. ఆకాశము:చూ, వ్యోమము. 1; 2.గుండె:చూ, హృదయము

అనంగలతిక. షc. వి. ఆ. స్త్రీ. స్వర్గమందుండువేశ్య: చూ, వేశ్య.

అనంగలీలము. అం. జన్యతాళముల లోనొకటి: చూ, జన్యతాళములు. [అసమ్మతి.

అనంగీకారము. సం. విశే. సమ్మతిలేనిది: చూ,

అనంగుఁడు. సం. వి. అ. పుం. 1. చూ, మన్మథుఁడు; విశే. 2. అంగములేనివాఁడు; అం. 3. మహారాజులు పదియాఱుగురిలో నొకఁడు. చూ, మహారాజులు. (చూ, రాజు. 1.)

అనంటి. దే. వి. రూ-అనఁటి. అరఁటి*: చూ, రంభ. 2.

అనంత. సం. వి. ఆ. స్త్రీ. 1. నేల: చూ, భూమి. 1; 2. గౌరి. చూ, పార్వతి. 1; 3. ఉసిరిక *: చూ, శ్రీఫలి. 1; 4 కరక * చూ, హరీతకి; 5 దూర్వ, గఱిక*: చూ, తృణము. 1; 6. తెల్లగొబ్బి *: చూ, హాలిని; 7. తిప్పతీఁగె*: చూ, సోమవల్లి; 8. తీఁటకసింద*: చూ, సముద్రాంత 1; 9, నీరుపిప్పలి *: చూ, శకులాదని. 2; 10. మామెన* చూ, శారిబ; 11. దున్నునపుడు కఱ్ఱుచే నేర్పడిన రేఖ. చాలు: చూ, సీత. 2; 12. వాయవ్యమూల: చూ, దిక్కు. 1 (చూ, హరిత్తు, చూ, దిక్కులు, దిశలు,); 13 పౌర్ణమి, శుక్లపక్షమునందు పదునేనవతిథి: చూ, పున్నమ; 14. బుద్ధుని భార్య: చూ, స్వాహా. 2. (చూ, భార్య)

అనంతము. సం. వి. అ. న. 1. ఆకసము: చూ, వ్యోమము. 1; విశే. 2. మేర లేనిది: చూ, అపారము; అం. 3. సంఖ్యాభేదములు ముప్పదియాఱింటిలో నొకటి: చూ, సంఖ్యాభేదములు.

అనంతరము. సం. క్రి. విశే, అ. న. 1. పిదప: చూ, పిమ్మట; విశే. 2. వెనుకటిది: చూ, వెనుక. 1.

[illegible], సం. వి. అ. పుం. 1. ధర్మ రాజు యొక్క [illegible]: చూ, సంకు. 1; విశే. 2. ఎన్నికకుమీరిన జయముగలది.

అనంతశయనము. అం. 1 క్షేత్రము నిరువదినాలుగింటిలో నొకటి: చూ, క్షేత్రముల; వా. వి. 2. శైవులకటుక. [చూ, విష్ణువు. 1.

అనంతశయనుఁడు. సం. వి. అ. పుం. విష్ణుఁడు:

అనంతసముద్భవ. సం. వి. ఆ. స్త్రీ. తెల్లగఱిక*: చూ, తృణము. 1.

అనంతుఁడు సం. వి. అ. పుం 1.—పై.—; 2. శేషుఁడు: చూ, సర్పము; 3. చూ, బలరాముఁడు; 4. బుద్ధభేదము: చూ, బుద్ధుఁడు. 1.

అనఁగ. దే. క్రి. ఇంకను: చూ, రూ-అన. (4)

అనఁగా. దే. క్రి.—పై.— [శగించే. 1.

అనఁగి పెనఁగు దే. అ. క్రి. కలయు: చూ, పే

అనఁగు. దే. అ. క్రి.—పై.—

అనఁటి. దే. వి: చూ, అనంటి. * [టాకు.

అనఁటియాకు. ద్వ. వి. కదళీపత్రము: చూ, అరఁ

అనకట్ట. దే. వి. రూ-ఆనకట్ట. ఏఱులోనగువాని నీళ్ళు వెలికిఁబోకకట్టెడుకట్ట. చూ, సేతువు. 1.

అనక్షరము. సం. విశే. 1. తిట్టు, ఉచ్చరింపఁగూడనిది: చూ, శాపము. 1; 2. పైఁగఁగాఁ జెప్పినది (మాట.): చూ, శబ్దము. 2.

అనగ్నిక. సం. వి. ఆ. స్త్రీ. పత్తి: చూ, పత్తి.

అనఘము. సం. విశే. 1. దోషములేనిది, పాపములేనిది: చూ, నిర్దోషము; 2. నిర్మలము, తేరినది: చూ, ప్రసన్నము. 2; 3: మనోజ్ఞము, ఇంపైనది: చూ, సౌందర్యము. (హృద్యము)

అనఘుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2: చూ, పాపరహితుఁడు. [మలినము. 3.

అనచ్ఛము. సం. విశే. కలఁకఁబాఱినది. చూ,

అనడుహి. సం. వి. ఈ. స్త్రీ. ఆవు: చూ, ధేనువు.

అనడ్వాహము. సం. వి. హా. పుం. ఎద్దు: చూ, వృషభము. 1.

అనడ్వాహి. సం. వి. ఈ. (స్త్రీ): చూ, అనడుహి.

అనద. హై. విశే. 1.=అనాథ. నాథుఁడులేనిది: చూ, విధవ; 2. అల్పుఁడు: చూ, హీనుఁడు; 3. దిక్కులేనిది (స్త్రీ), విధవ: చూ, (స్త్రీ).

అనదితనము. హై. వి.=అనాథత్వమ్. దిక్కులేమి: చూ, అనాథత్వము.

అనదగనము. అం. చుంబనముల పనులైనదింటి లోనొకటి: చూ, చుంబనములు.

అనధిష్ఠుఁడు. సం. విశే. నేర్పరి: చూ, సమర్థుఁడు.

అనధ్యయనము. సం. వి. అ పుం. విద్యార్థులు చేయఁగూడని కాలము; (వేదము వల్లెవేయు వారు పర్వదినములయందును, ఇంగ్లీషు చదువువారు శనివార ఆదివారముల యందును విశ్రాంతితీసికొనుకాలము.) (మేషకర్కాటకతులా మకరసంక్రాంతులయందును, నీరానుల యందొకటిన్నర దివసమును, 1-8-14-15-30- ఈతిథులును, క్షయకాలము నందు దశముల 1-8 తిథులు అయిదు ఘడియలుండినను, వృద్ధియందు 3 ఘడియలును, వృద్ధిక్షయములు లేకయుండఁగా4 ఘడియలును, సాయంకాలమందు 7-18 తిథులలో క్షయవృద్ధి సామ్యముల యందుఁగ్రమముగా 6-8-4 ఘడియలు 8-14 తిథులుకలిసియున్న తిథలును అనధ్యయనములు.): అనధ్యాయము.

అనధ్యాయము. సం. వి. అ. పుం.—పై.—

అనన్యజుఁడు. సం. వి. అ. పుం: చూ, మన్మథుఁడు.

అనన్యము. సం. విశే. అదే: చూ, ఏ.

అనన్యవృత్తి. సం. విశే. ఇ. 1. ఒకవిషయము నందే మనస్సునిలిపినవాఁడు: చూ, ఏకాగ్రుఁడు; 2. ఏకాగ్రచిత్తము.

అనన్యసామాన్యము. సం. విశే. మఱియొకదానితో సమానము కానిది: అనన్యాదృశము, అనన్యాదృశ్యము.

అనన్యాదృశము. సం. విశే.—పై.—

అనన్యాదృశ్యము. సం. విశే: చూ, అనన్యసామాన్యము.

అనన్వయము. అం. 1. ఒకఅర్థాలంకారము. ఉపమానము లేకయుండుట. "గగనము గగనమువంటిది, సముద్రము సముద్రతుల్యము." "దాతృత్వంబునఁగర్ణుఁబోలువాఁడుకర్ణుఁడే" "అతనికతండెసాటి చతురబ్ధిపరీత, మహీతలంబునన్." విజయ: చూ, అలంకారము. 3;- సం. విశే. 2 అన్వయములేనిది.

అనపరాధి. సం. విశే. (న్. ఈ. న్.) అపరాధి కానివాఁడు: చూ, నిరపరాధి.

అనపరార్థ్యుఁడు. సం. వి.అ. పుం. అనపరార్థ్యుఁడు, అత్యుత్తమమైన వానిగా పరిగణింపఁబడినవాఁడు: చూ, శ్రేష్ఠుఁడు. 2.

అనపాయము. సం. విశే. రూ-అనపాయి. అపాయములేనిది.

అనపాయి. సం. విశే.—పై.—

అనయము. సం. వి. అ. పుం 1. కీడు: చూ, హాని. 2; 2. ఆపద: చూ, విపత్తు; 3. దురదృష్టము: చూ, అదృష్టము. 1; 4. ద్యూతాదివ్యసనము; 5. తప్పు: చూ, నేరము; దే. క్రి. (1) అత్యంతము, కడు. భార. విరా. 2, అ. 22: చూ, మిక్కిలి; (2) అవశ్యము. భో. 2, అ. 28: చూ, ఆవశ్యకము; (3)ఎల్లప్పుడు. కళా. 3, అ. 46: చూ, సతతము. 2.

అనరానిమాటలు. వా. వి. బ. తిట్లు.

అనరు. దే. వి. 1. సంకటము, ఇక్కట్టు: చూ, శోకము; 2. బ. జీవస్థానము, కీలకము: చూ, మర్మము. 1.

అనర్గళము. సం. విశే. అడ్డంకిలేనిది: చూ, నిరర్గళము. [చూ, నిరర్గళుఁడు.

అనర్గళుఁడు. సం. విశే. అడ్డంకి లేనివాఁడు:

అనర్ఘము. సం. విశే. వెలలేనిది: చూ, గబ్బాటు.

అనర్ఘ్యము. సం. విశే. అర్ఘ్యముకానిది; (అర్ఘ్యము=వెలపెట్టఁదగినది; పూజ[illegible].)

అనర్థకమగు. వి. అ. క్రి. లోపడు: చూ, లోంచు. 2.

అనర్థకము. సం. విశే. 1. పరస్పరాన్వయములేనిది, సాముదాయార్థము లేనిమాట. (దశదాడిమములు షడపూపములు లోనగునది.) అసత్యపు పలుకు: చూ, వితథము.

అనర్థము. సం. వి. అ. పుం. 1. కీడు: చూ, హాని. 2; విశే. 3. అర్థములేనిది: చూ, అపార్థము.

అనర్హము. సం. విశే: చూ, అపాత్రము.

అనర్హుఁడు. సం. విశే: చూ, అపాత్రుఁడు.

అనలప్రియ. సం. వి. ఆ. స్త్రీ: చూ, మానేరు.*

అనలము. సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2. జఠరకోశములోని జాఠరికరస సంబంధమగు వహ్ని, జఠరాగ్ని: చూ, వహ్ని. 1; అం. 3. అగ్నిభేదములు నాలుగింటిలో నొకటి: చూ, అగ్నులు. 3.(చూ, వహ్ని. 1); 4. అధర్వణవేదము నందలి ఆగమము లిరువదెనిమిదింటిలో నొకటి: చూ, ఆగమములు.

అనలుఁడు. సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2. విభీషణుని మంత్రి: చూ, మంత్రి. 1; 3. అష్టవసువులలో నొకఁడు: చూ, వసువులు.

అనవటిల్లు. దే. అ. క్రి: చూ, ఉమ్మగిల్లు.

అనవద్యము. సం. విశే: చూ, శ్రేష్ఠ్యము.

అనవధానత. సం. వి. ఆ. స్త్రీ: చూ, ప్రమాదము.

అనవధి. సం. విశే. ఇ: చూ, అపారము.

అనవరతము. సం. క్రి. విశే, అ. న. 1. ఎల్లప్పుడు: చూ, సతతము. 2; విశే. 2. ఎడతెగనిది: చూ, సాంద్రము. 2.

అనవరతుఁడు. సం. విశే. మిక్కుటముగలవాఁడు: చూ, అత్యంతవంతుఁడు.

అనవరార్థ్యము. సం. విశే. ముఖ్యమైనది: చూ, శ్రేష్ఠ్యము.

అనవరార్థ్యుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ- అనవరార్థ్యుఁడు. [చూ, అసమయము.

అనవసరము. సం. విశే. సమయము తప్పినది:

అనవస్కరము. సం. విశే. కడుగుట లోనగువానిచేత గాగరికైనది: చూ, శోధితము.

అనశనము. సం. వి. అ. పుం, న: చూ, పస్తు.

అనశ్వరము. సం. విశే. నిత్యమైనది. చూ, శాశ్వతము.

అనసూయ. సం. వి. ఆ. స్త్రీ. 1. అత్రిమహర్షి భార్య: చూ, భార్య; అం. 2. సాత్త్వికగుణము లెనిమిదింటిలో నొకటి: చూ, సాత్త్వికగుణములు

అనస్సు. సం. వి. స. న. బండి: చూ, శకటము. 1.

అనా. సం. అవ్య. 1. లేదనుట, కాదనుట: చూ, శూన్యము. 1; దే. ద్రి. (1): చూ, రూ- అన. (4)

అనాంధ్రార్థయుక్తములు. పా. గావు, పర, గీవి, రెవ, ఢాక, మస్తోం ఇత్యాదులు.

అనాఁగ. దే. ద్రి: చూ, రూ-అన. (4)

అనాకారి. సం. క్రి. విశే: చూ, కురూపి.

అనాగతము. సం. వి. అ. పుం. 1 భవిష్యత్కాలము, రాఁగలకాలము: చూ, భవిష్యత్తు; అం. 2. కాలగ్రహములు నాలుగింటిలో నొకటి: చూ, కాలగ్రహములు; విశే. 3. రాఁబోవునది: చూ, భవిష్యత్తు.

అనాగతార్తవ. సం. వి. ఆ. స్త్రీ. నగ్నిక, పెండ్లిలేని పదియేండ్లపడుచు, సమర్తాడనిపడుచు: చూ, స్త్రీ. [పుష్ప.

అనాఘ్రాతపుష్పము. పా. వాసనచూడఁబడని

అనాచారము. సం. వి. అ. పుం. 1. ఆచారములేమి: చూ, దురాచారము; 2. మాలిన్యము:

చూ, మలినము; విశే. 3. ఆచారములేనిది: చూ, దురాచారము; అం. 4. అజ్ఞానదాయకములతొమ్మిదింటిలోనొకటి: చూ, అజ్ఞానదాయకములు.

అనాథకి. సం. వి. న్. పుం. రూ-అనాధకి. సన్న్యాసి: చూ, ముని. 1.

అనాతురము సం. విశే. ఉత్సాహములేనిది: చూ, నిరుత్సాహము.

అనాగిరణము. సం. వి. అ. న. ఆవాఏగణ చేయఁబడ్డది: చూ, ఉపావృతము.

అనాదరము. సం. వి. అ. పుం. ఆదరణలేమి చూ, వహేళనము.

అనాదరించే మి. స. క్రి: చూ, తిరస్కరించే

అనాది సం. విశే. ఇ. 1. ఆదితెలియనిది.(ఆది_మొదలు.); వై. వి. (1) చింతలేనిది: చూ, అనాధిని.

అనాదిజటిలుఁడు. సం.వి. అ.పుం:చూ,శివుఁడు

అనాదీయము. సం. విశే. మిక్కిలిపురాతనమయినది.

అనాద్యవర్ణములు. పా. సంస్కృత భాషలో లేనివి. ఉ.-ఎ ఒ ఁ చే జే ఱ.

అనాధ. సం. విశే. 1.=అనద. నాథుఁడులేనిది: చూ, విధవ: చూ,(స్త్రీ); 2 =అనద. దిక్కులేనిది;(స్త్రీ):చూ, విధవ: చూ, స్త్రీ.

అనాధకి: చూ, రూ-అనాథకి.

అనాధత్వము. సం. విశే.=అనదతనము: చూ, అనదతనము. [చూ, అనాది. (1)

అనాధిని. సం. వి.ఇ.స్త్రీ.=అనాది. చింతలేనిది:

అనామకుఁడు. సం. వి. అ. పుం; చూ, పేరులేనివాఁడు.

అనామతరువు. జా. 1. పేరులేనిచెట్టు; 2. నామకత్వములేనిది, నామకత్వము లేనివాఁడు. (స్త్రీపురుషాదులు.)

అనామతు. వా. వి. 1. నమ్మకముమీఁద, అల్పకాలమొక వస్తువునిచ్చుట; 2. ఒకవస్తువును వాడుకొనక యూరకుండుట.

అనామతుబుక్కు. వా. వి. చిరాను జమకట్టక జ్ఞాపకముకొఱకు వేఱుగా వ్రాసికొనిన పద్దుల చిన్నపొత్తము. [వాఁడు.

అనామధేయుఁడు. సం. విశే: చూ, పేరులేని

అనామయము. సం. వి. అ. న. 1. ఆరోగ్యము: చూ, కల్యత్వము; పుం. 2. చందనపుచెక్క: చూ, అగరుచెక్క.

అనామిక. సం. వి. ఆ. స్త్రీ. బొట్టనవ్రేలు మొదలు నాల్గవదగు పవిత్రపువ్రేలు, ఉంగరపువ్రేలు: చూ, వేలు. 1.

అనామికాదిరేఖ. సం. వి. ఆ. స్త్రీ. చేదువును దెలిపెడి రేఖ: చూ, హస్తరేఖలు.

అనాయకము. సం. విశే. రాజులేనిది: చూ, అరాజకము.

అనాయత్తము. దే. విశే: చూ, స్వతంత్రము.

అనాయాసకృతము. సం. వి. అ. పుం. ఆయాసములేక చేయఁబడిన కషాయాదులు: చూ, ఫాంటము.

అనాయాసమరణము. పా.ఆయాసములేనిచావు: చూ, మరణము.

అనాయాసము. సం. వి. అ. పుం. 1. ఆయాసములేమి; విశే. 2. ఆయాసములేనిది.

అనారతము. సం. క్రి. విశే: చూ, అనవరతము.

అనార్యతిక్తము. సం. వి. అ.పుం. నేలవేము*: చూ, భూనింబము.

అనావృష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. దేశమునకు హానికలుగునట్లు బొత్తిగా వాన లేకపోవుట: చూ, ఎఱవు; అం. 2.ఈతిబాధలాఱింటిలో నొకటి: చూ, ఈతిబాధలు.

అనాస. దే. వి. గోపిక *; చూ, [illegible]

అనాసపండు. దే. వి. 1. మొగలిపనసపండు, పుష్పులపండు, (పుష్పసమూహపరిణామఫలము.)(చూ, గుంజకాయలు)

అనాసపనస. దే. వి: చూ, అనాస.

అనాసిక. సం. వి. అ. స్త్రీ.—పై.—

అనాసికము. సం. విణ. ముక్కునఁబలుకఁబడనిది.

అనాసికుఁడు. సం. విణ. ముక్కులేనివాఁడు: చూ, ముక్కిడి.

అనాహతము. సం. విణ. 1. చలువచేయనిది (వస్త్రము.): చూ, వస్త్రము; అం. 2. వెన్నెముకలయందుగల షట్చక్రములలో నొకటి: చూ, షట్చక్రములు; 3. నాదములు రెండింటిలో నొకటి: చూ, నాదములు.

అనాహాలము. సం. వి. అ పుం. మాలకాని యొకానొక నీచజాతి.

అని. దే. వి. 1. కయ్యము చూ, యుద్ధము; 2. అల్లిక మొదలు: చూ, రూ-అన్ని. 2; స. వి. 3: చూ, రూ-అన్ని. 1; అవ్య. 4. సవి, ఈప్రకారము అనునర్థమును తెలుపును చూ, సావి. 2; 5. ప్రకారమును తెలుపును చూ, విధము 1; 6. తలఁచుటను తెలుపును: చూ, స్మృతి 1; 7. కారణమును తెలుపును: చూ, హేతువు. 1; 8. ప్రసిద్ధిని తెలుపును: చూ, ప్రసిద్ధి. 1.

అనికి. దే. వి. 1. నడల్పునోరుగలకుండ: చూ, పాత్రము. 6; 2. సేఁల, అల్లిక: చూ, వ్యూతి. [రసాలము. 3

అనిక్షువు. సం. వి. ఉ. పుం. నల్లచెఱుకు: చూ,

అనిత్యము. సం. విణ. నిత్యముకానిది.(నిత్యము=శాశ్వతము.): చూ, క్షణభంగురము.

అనిదంపూర్వము. సం. విణ. అపూర్వము చూ, క్రొత్త. 2.

అనిన. దే. క్రి. చెప్పిన, చెప్పినయెడల: చూ, రూ-అన్న. 2.

అనిపించు. దే. అ. క్రి. 1. కనఁబడు: చూ, ప్రత్యక్షమగు; స. క్రి. 2. కపటముగాఁబ్రవర్తించు చూ, నటించు. 3. (మాటను) చెప్పించు; 4. (బలవంతముగా) పలికించు; 5. తానుచ్చరించుమాటకు మాట సహాయముగా సంగీతాది స్వరములయందు సహాయముగా అనునటుల చేయు.

అనిబద్ధవంతము. సం. విణ. నోటితోపాడెడు సంగీతము. చూ, స్వరము. 2.

అనిమిషత్వము. సం. వి. అ. న. ఈశ్వరత్వము: చూ, దైవత్వము. [మత్స్యము.1.

అనిమిషము. సం. వి. అ. పుం. చేఁప: చూ,

అనిమిషుఁడు. సం. వి. అ. పుం. రూ-అనిమేషుఁడు: చూ, వేలుపు. [మిషము.

అనిమేషము. సం. వి. అ. పుం: చూ, రూ-అని

అనిమేషుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-అనిమిషుఁడు. [గళము.

అనిరుద్ధము. సం. విణ. అడ్డంకిలేనిది: చూ, నిర

అనిరుద్ధుఁడు. సం. వి. అ. పుం. 1. మన్మథుని కొడుకు. చూ, విశ్వకేతువు; విణ. 2 అడ్డగింపఁబడనివాఁడు, బంధరహితమైనవాఁడు.

అనిర్ణయచాంద్రాయణము. పా. ఒకానొకచాంద్రాయణవ్రతము. (చూ, కృచ్ఛ్రము.)

అనిర్దిష్టము. సం. విణ. నిర్దిష్టములేనిది: చూ, అనిశ్చయము.

అనిర్దిష్టములు. పా. ఇవిప్రశ్నార్థకములు, సంబంధములు, తదితరములు అని మూఁడువిధములు.

అనిర్వచనీయము. సం. విణ. చెప్పనలవిఁగానిది.

అనిలజుఁడు. సం. వి. అ. పుం. 1. ఎఱ్ఱమూతికోఁతి: చూ, వానరము; 2. తోఁడేటికడుపువాఁడు, భీమసేనుఁడు: చూ, సహోదరుఁడు. 3. ఆంజనేయుఁడు: చూ, వానరము.

అనిలము. అం. నలుబదితొమ్మిది వాయువులలో నొకటి: చూ, వాయువు.

అనిలి. సం. వి. న్. పుం. ఆంజనేయుఁడు: చూ, వానరము.

అనిలుఁడు. అం. నలుబదితొమ్మిది వాయువుల లోనొకటి: చూ, వాయువు; 2. అష్టవసువులలో నొకఁడు: చూ, వసువులు.

అనివారణము. సం. విశ: చూ, అనిరుద్ధము.

అనివారణుఁడు. సం. విశ: చూ, నిరర్గళుఁడు.

అనివార్యము. సం. విశ. నివార్యముకానిది. (నివార్యము—విచారింపఁదగినది.)

అనిశము. సం. క్రి. విశ, అ. న. 1 ఎల్లప్పుడు: చూ, సతతము. 2; 2. కడు: చూ, మిక్కుటము.

అనిశ్చయము. సం. విశ. నిశ్చయములేనిది: అనిర్దిష్టము, అనిశ్చితము.

అనిశ్చితము. సం. విశ.—పై—

అనిష్టము. సం. వి. అ. న. 1. ఇష్టములేమి: చూ, కోఁత. 2; విశ, 2. ఇష్టములేనిది: చూ, అప్రీతి. 2.

అనీకము. సం. వి. అ. పుం, న. 1. కయ్యము: చూ, యుద్ధము; 2. దండు: చూ, సేన. 1.

అనీకస్థము. సం. వి. అ. పుం. 1. గుఱుతు చూ, లక్షణము. 1; 2. శత్రువీరుల పేళ్లున్న దుసుఁజెక్కి, శూరులుబిరుదుగా కాలి పెద్దవ్రేలిని ధరించెడు ముద్రిక: చూ, భూషణము. 2; 3. స్త్రీలు కాలి పెద్దవ్రేలిని ధరించెడు ముద్రికావిశేషము: చూ, భూషణము. 2; 4. రాజ్యాంగములను గాపాడువారి సమూహము: చూ, సమూహము;5: చూ, కోటలు*; 6. యుద్ధభూమి: చూ, భూమి. 1

అనీకస్థుఁడు. సం. వి. అ. పుం. 1. యుద్ధమునందు నిలిచినవాఁడు; 2. ఏనుఁగులను శిక్షించుటయందు నేర్పరియైనవాఁడు; 3. రాజునకంగరక్షణముచేయువాఁడు.

అనీకిని. సం. వి. ఈ. స్త్రీ. 1. దండు: చూ, సేన. 1; 2. సేనావిశేషము. అక్షౌహిణిలో పదియవభాగము. రెండువేల నూటయేనుబది యేడురథములు, అన్నియేనుఁగులు, ఆఱువేల యేనూట యేబదియొకటి గుఱ్ఱములు, పదివేలందొమ్మన్నూట ముప్పది యేడు కాల్బురును గలది: చూ, సేన. 1.

అను. సం. అవ్య. 1. పశ్చాదర్థకము, వెంట: చూ, వెంబడి; 2. సాదృశ్యము, పోలిక: చూ, సమానము. 2; 3. అసదు: చూ, హీనము 1; 4. నిడివి: చూ, దైర్ఘ్యము; 5. అనుపూర్వ్యము, ఒకటివెంబడి యొకటి: చూ, విధము. 1; 6. సహితమనునర్థమును తెలుపును, కూడ చూ, సహితము; 7. గుఱుతు: చూ, లక్షణము. 1; 8. హేతువును తెలుపును: చూ, హేతువు. 1; 9. ఇటువంటివాఁడు అనిచెప్పుట; 10. పంపకము, వంతు: చూ, భాగము. 1; 11. ఒకటివెనుక నొకటి వ్యాపింపనిచ్చు: చూ, వీప్స; 12. దగ్గఱ: చూ, సమీపము. 1; ఉపసర్గలమీఁది యర్థములు;— 13. దయ; 14. అవబోధము; 15 అన్వయము; 16. అనుమతము; 17. నియోగము; 18. సాంత్వనము; 19. సేవ; 20. ఆసక్తి; 21. ఆనుపూర్వి; 22. ఎల్లప్పుడు; 23. ఇచ్ఛ; 24. మేలు; 25. ఉత్సాహము; 26. పశ్చాత్తాపము; 27. వాసనకలుగఁజేయుట; 28. అలంకరించుట; 29. అడుగుట; 30. ఆచారము; 31. ఆలోచించుట; 32. అనుకూలము; 33. వెదకుట; 34. వరుస; 35. యాచించుట; 36. మంగళము; 37. ఆదరణ;ఉప. 38. 'అను' అను ఉపసర్గలతోఁజేరినశబ్దములు — అనుకంప, అనుకూలము, అనుక్షణము, అనుగమనము, అనుగ్రహము; దే. స. క్రి. (1) భాషించు, మాటాడు. "ఇట్లని యొనె: చూ, వచించు. (2) అనిచెప్పు. "ఇంద్రాదులకుఁబ్రియంబుసేయు మనిన."; (3) అనియడుఁగు. "ఏను మీకిష్టంబుగాదూరకొ యేమిసేయుదుననిన." భార. అర. 2. ఆ.

అనుఁగు. దే. విశే. 1. చెలికాఁడు: చూ, స్నేహితుఁడు. 1; 2. తొలుత: చూ, మొదలు. 4; 3. మనోజ్ఞము ఇంపైనది: చూ, హృద్యము; 4. ముఖ్యుఁడు: చూ, శ్రేష్ఠుఁడు. 2, 5. ప్రేమింపఁబడినది: చూ, ముద్దు.

అనుఁగుఁగత్తియ. ద్వి. విశే (అనుఁగు + కత్తియ.) చెలికత్తె. రూ. అనుఁగుఁగత్తె చూ, సఖి. 1.

అనుఁగుఁగత్తె. ద్వి. విశే. — పై —

అనుఁగుఁదనము. దే. వి. పొత్తు. చూ, స్నేహము. 1.

అనుకంప. సం. వి. ఆ. స్త్రీ 1: చూ, దయ; ఉప. 2. (ఇచట 'అను' అనునది సాత్వార్థమున 'కంపనము' ను నర్థములోనికిమార్చినది.)

అనుకంపము. సం. వి. అ. న — పై. —

అనుకరణము. సం వి. అ. న. పోలిక: చూ, సమానము. 2. [పోలికపాట

అనుకరణశబ్దము పా వ్యాకరణ శబ్దమైన

అనుకరించు సం. స. క్రి. అనుకరణము చేయు.

అనుకర్షణము. సం. వి. అ. పుం. 1. కల్లుతాఁగెడుగిన్నె, లొట్టి. చూ, పాత్రము. 6; 2 ఆకర్షణము: చూ, లాగు. 3; 3. భూమిని అనక క్రిందనెత్తుగా నేర్పఱచియుండు బ్రానితుండు, కోడిపేఁట. చూ, నొగచివర.

అనుకర్షము. సం. వి. అ. పుం. — పై. —

అనుకల్పము. సం. వి. అ. పుం. ముఖ్యకల్పమున కంటె నధమమైన వేదవిధానము: గౌణవిధి

అనుకామీనుఁడు. సం. విశే. 1. స్వేచ్ఛగా నడచువాఁడు; 2. యుద్ధాదులకు స్వేచ్ఛగాఁ బోవువాఁడు. [నము. 2

అనుకారము. సం. వి. అ. పుం. పోలిక. చూ, సమా

అనుకారి. సం. విశే. (న్. ఈ. న్.) పోలునది: చూ, సమానము. 2. [పిదపడ. 2

అనుకు. దే. విశే. ముద్దగాక పలువేసైనది: చూ,

[illegible]కుఁడు. సం. విశే: చూ, పలవుకాఁడు.

అనుకూలపడు. ని. అ. క్రి: చూ, పొందుపడు.

అనుకూలము. సం. విశే. 1. అనుగలము. అనుకూల్యముగలది: చూ, స్నేహము. 1; ఉప. 2 (ఇచట 'కూల' శబ్దముతో సమసించి 'అనుకూల్యము' ను నర్థము నిచ్చుచున్నది.)

అనుకూలించు. సం. అ. క్రి: చూ, అనుకూలపడు.

అనుకూలుఁడు. అం. 1 శృంగార రసాలంబన పురుషులు నలుగురిలో నొకఁడు: చూ, ఉపనాయకులు చూ, పతులు; విశే. 2 అనుకూల్యముగలవాఁడు.

అనుకొను. దే. అ. క్రి. నమ్ము: చూ, భావించు.

అనుకృతి. సం వి. ఇ. స్త్రీ. పోలిక. చూ, సమానము. 2.

అనుక్తవిషయవస్తూత్ప్రేక్ష. అం. అలంకార భేదము: చూ, అలంకారము. 3 (చూ, హేతువు. 2.) [2: చూ, విషయసూచిక.

అనుక్రమణిక. సం వి. ఆ. స్త్రీ. 1: చూ, పరిపాటి;

అనుక్రమము. సం. వి అ. పుం. 1. అనుక్రమణిక: చూ, పరిపాటి; 2. ఒకటనొకటి యొకటి: చూ, విధము. 1.

అనుక్రోశము. సం. వి. అ పుం: చూ, దయ.

అనుక్షణము. సం. క్రి. విశే, అ. న. 1: చూ, ప్రతిక్షణము; ఉప. 2. (ఇచట "క్షణ" శబ్దముతో సమసించి 'ప్రతి' అనునర్థము కలదిగానైనది.)

అనుగంత. సం విశే. (ఋ. ఈ. ఋ) వెంబడించువాఁడు: చూ, సహాయుఁడు. 1.

అనుగతము. సం. విశే. 1. పొందఁబడినది: చూ, ప్రాప్తము. 1; 2. వెంబడింపఁబడినది.

అనుగతి. సం. వి. ఇ స్త్రీ: చూ, వెంబడి

అనుగతోత్పత్తులు. పా. చూ, ఉపసర్గములు.

అనుగమనము. సం. వి. అ. న. 1 చూ, అనుగతి; ఉప. 2. (ఇచట 'గమ్' ధాతువుతో సమసించి "అనుసరించు" అనునర్థము కలదయినది.)

అనుగమము. సం. వి. అ. న. 1. చూ, అనుగతి; 2. ఒకలక్షణము కెక్కింటికి సరివాఁకుట

అనుగమించే. సం. స. క్రి. చూ, వెంబడించే

అనుగము. సం. విణ. వెంబడించేది: చూ, అనుపదము. [సరసోఫు. 1.

అనుగలమగు. మి. అ. క్రి. జోడుపడు చూ,

అనుగలము. వై. విణ. 1. సహాయము. చూ, వెంబడి, 2. అనుకూలము. మైత్రి: చూ, స్నేహము 1; 3. పోలిక: చూ, సమానము 2.

అనుగవంతి. సం. వి. ఈ. స్త్రీ. అంచే, బట్ట మొదటిబద్దె. చూ, బద్దె. 1.

అనుగవీనుఁడు. సం. వి. అ. పుం. గొల్లవాఁడు: చూ, మహాశూద్రుఁడు [యుఁడు. 1.

అనుగుఁడు. సం. విణ. తోడివాఁడు: చూ, సహా

అనుగుణము. అం. 1. ఒకయర్థాలంకారము, తన రూపగుణము లన్యసన్నిధచే హెచ్చుగుట. "నల్లగలువలు నీకటాక్షములచే నధిక నీలము లయ్యె". చూ, అలంకారము 3, (చూ, హేతువు. 2.); సం. విణ. 2. తగినది చూ, యోగ్యము. 2.

అనుగుణ్యము. సం. విణ. 1. చూ, యోగ్యము. 2, 2. ఒకానొకవల. చూ, వల. 1.

అనుగ్రహము. సం. వి. అ. పుం. 1. ఏలుకొనుట: చూ, పాకతము. 2; ఉప. 2. (ఇచటధాత్వర్థమును "ఏలుకొను" అనునర్థముగా మార్చినది.)

అనుగ్రహించే. సం. స. క్రి. ప్రియముతో పుచ్చుకొను, ఏలుకొను. చూ, పుచ్చుకొను.

అనుచరుఁడు. సం. విణ. తోడివాఁడు: చూ, సహాయుఁడు. 1.

అనుచితము. సం. విణ. ఉచితముకానిది. (ఉచితము=తగినది.): చూ, కీల. 8.

అనుచే. దే. స. క్రి. 1. రూ. అన్చు. అరుగఁజేయు, పుచ్చే: చూ, పంపు. 11; 2. అజ్ఞాపించే: చూ, సెలవిచ్చే.

అనుజ. సం. వి. అ. స్త్రీ: చూ, చెల్లెలు.

అనుజీవకుఁడు. సం. వి. అ. పుం. 1 చూ, సేవకుఁడు; 2 కార్యాలోచన యోగ్యుఁడగు ప్రధానమంత్రి: చూ, మంత్రి 1.

అనుజీవి. సం. వి. ని. పుం. చూ, సేవకుఁడు.

అనుజుఁడు. సం. వి. అ. పుం. చూ, తమ్ముఁడు.

అనుజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆజ్ఞ: చూ, సెలవు; అం. 2. ఒకయర్థాలంకారము, దోషమందు గుణము కన్పట్టి యాదోషమునె కోరుట "ఆపదలందె హరిస్మరింపఁబడు గాన నయ్యాపదలె కావలెనని కోరుట": చూ, అలంకారము. 3.

అనుజ్ఞాతుఁడు. సం. విణ. ఆజ్ఞాపింపఁబడినవాఁడు: చూ, ఆజ్ఞాతుఁడు.

అనుజ్ఞానము. సం. వి. అ. న. ఆజ్ఞ: చూ, సెలవు.

అనుట. దే. వి. చెప్పుట. చూ, ప్రస్తావము 2.

అనుతర్షణము. సం. వి. అ. పుం. 1 కల్లుత్రాగెడు గిన్నె: చూ, పాత్రము. 6; 2 కల్లు వడ్డించేట: చూ, సరకము. 5; 3. కల్లుత్రాగుట: చూ, సరకము. 2; 4. కల్లుమీఁదితమి: చూ, సరకము. 4. [5. చూ, వాంఛ.

అనుతర్షము. సం. వి. అ. పుం. —పై—;

అనుతర్షించే. సం. స. క్రి: చూ, త్రాగు.

అనుతాపపడు. మి. అ. క్రి: చూ, పశ్చాత్తాపపడు.

అనుతాపము. సం. వి. అ. పుం. 1: చూ, పశ్చాత్తాపము; 2. ఒకానొక జ్వరము: చూ, రోగము 1. [శ్రేష్ఠ్యము

అనుత్తమము. సం. విణ. ముఖ్యము: చూ,

అనుత్తముఁడు. సం. విణ: చూ, శ్రేష్ఠుఁడు. 2.

అనుత్తరము. సం. విణ. 1. ఉత్తరదిశకానిది.

దక్షిణపు గిళ: చూ, హరిత్తు; 2 మాఱు మాటలేనిది, జవాబులేనిది; 3 మీఁదుకానిది, ముఖ్యమైనది; 4 శ్రేష్ఠముకానిది; 5. ముఖ్యము; చూ, శ్రేష్ఠము.

అనుత్తముఁడు సం. విశే. 1. మఱువాటలేనివాఁడు; 2. ఉత్తముఁడు చూ, శ్రేష్ఠుఁడు 2

అనుదాత్తము. పా వేదమునందలి స్వరభేదము (ఉదాత్త.-ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము.): చూ, స్వరము 2 [ప్రశిథిలము

అనునయము. సం. వి. అ. పుం. ఊఱడింపు చూ,

అనుప్రాసము. పా 1. కాలపాత్రములు పండ్రెండింటిలో నొకటి చూ, కాలపాత్రములు, 2. తాళాంగము లాఱింటిలో నొకటి, చూ, తాళాంగములు. [ప్రియము.

అనునయము. సం. వి. అ. పుం. ఊఱట చూ,

అనునయించు సం. స. క్రి చూ, ఓదార్చు.

అనునాసికము. సం. వి. అ పుం. 1. ముక్కుతో పలుకఁబడుఅక్షరము: చూ, వర్ణము. 1, విశే 2. ముక్కుతో పలుకఁబడునది; అం 3. గాయకుని దోషములలోనొకటి చూ,(గాయకదోషములు. అనుబంధములో చూడుము)

అనునాసికములు పా.- ఙ ఞ ణ న మ.

అనునీతుఁడు. సం. విశే: చూ, ఊఱడింపఁబడినవాఁడు.

అనుపదము. సం. విశే. 1. వెంబడించునది: చూ, అనుగము; అవ్య. 2 అప్పుడప్పుడు: చూ, ఎడపడడప; అం. 3. చుంబనములు పదియింటిలోనొకటి; చూ, చుంబనములు.

అనుపది. సం. విశే. న్: చూ, వెదకెడువాఁడు

అనుపదీన సం. వి. ఆ. స్త్రీ. కాలికిసరిపడ్డ చెప్పు: చూ, పాదుక.

అనుపదుఁడు. సం. విశే: చూ, సహాయుఁడు. 1.

అనుపపత్తి. సం. వి. ఇ స్త్రీ. ఉపపత్తిలేమి (ఉపపత్తి కానిది.) సంపాదనము లేకుండ ఇబ్బంది.

అనుపమ సం. వి. ఆ స్త్రీ. 1. దిక్కరిణులలో నొకటి: చూ, దిక్కరిణులు; 2. [illegible] 3 [illegible] 4 [illegible]

అనుపము సం. విశే పోల్చుటకు సమానమైనదిలేని (పోల.) చూ, సాటి 1.

అనుపముఁడు. సం.విశే: చూ, సౌందర్యవంతుఁడు.

అనుపయుక్తము. సం. విశే. ఉపయుక్తముకానిది (ఉపయుక్తము ఉపయోగపడినది)

అనుపరి. దే. వి: చూ, సుంకరి.

అనుపల్లవి. అం. 1. అలంకారభేదము చూ, అలంకారములు. 3. (చూ, పల్లవి 2.); 2. ప్రత్యక్షాది ప్రమాణములలో నొకటి: చూ, ప్రత్యక్షాదిప్రమాణములు; 3 నవవిధలంకారములు పదునెనిమిదింటిలో నొకటి; చూ, నవవిధలంకారములు.

అనుపల్లవము. సం. వి. ఇ. పుం. పల్లవి వెంబడి చరణము: చూ, స్వరము. 2.

అనుపల్లవి. సం. వి. అ. పుం.—పై.—

అనుపసూరి. ద్వ. వి. (అనుము+సూరి.) గుండుసూది: చూ, సూది.

అనుపానము. సం. వి. అ. న 1. మందుతోఁ గూడఁజేర్చి పుచ్చుకొనెడివస్తువు: చూ, కషాయము.2; 2. అన్నముతోఁగూడ భుజింపఁదగినకూరలు మొదలగు సాధనములు చూ, వ్యంజనము. 1

అనుపు. దే. వి. 1. ప్రయాణమైపోవువానికి తోడుపంపుట. కాశీ. 4, ఆ. 61. 2. సుంకము: చూ, సుంకము. 1; 3. పొంచియుం

డుట, వేటకాని గాఁగుడుపల్లము: చూ, మాటు. 3; స. క్రి 4. ఆజ్ఞాపించు: చూ, కొలకచేయు, 5. అడిగిఁజేయు, పుచ్చు చూ, పంపు 11.

అనుప్రాసము. అం. శబ్దసామ్యముగలిగి యుండునట్లు రచనయొక్క శబ్దాలంకారము అప్ప 3, ప. 391-392. చూ, అలంకారము 3 (చూ, హేతువు, 2)

అనుప్లవుఁడు సం. విశే. తోడివాఁడు చూ, సహాయుఁడు. 1

అనుబంధి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఎక్కిలి చూ, హిక్క. 1; 2. చూ, దాహము.

అనుబంధము. సం. వి. అ. పుం. 1. జరుగుచో స్థానాని ననుసరించుట. చూ, వెంబడి; 2. కట్టు: చూ, బంధము. 1; 3. తప్పుబయలుపఱచుట, 4 (వ్యాకరణమున) ప్రకృతి ప్రత్యయాదులచేఁ జేరెడి యక్షరము: చూ, వర్ణము 1; విశే 5. చేర్పఁబడినది; చూ, ఉపాంగము, 6 చూ, స్వల్పము.

అనుబంధములు. అం. అధికారము, సంబంధము, విషయము, ప్రయోజనము. (4)

అనుబంధించు సం. స. క్రి. తోడరు: చూ, వెంబడించు.

అనుబంధుఁడు. సం. వి. అ. పుం. తల్లిదండ్రులుఁగాని పెద్దలననుసరించి నడుచు కొడుకులోనగువారు: చూ, పుత్రుఁడు. 1.

అనుబోధము. సం. వి. అ పుం అత్తరు: చూ, పరిబోధనము.

అనుభయతామాత్రప్యరూపకము. అం. కావ్యాలంకార విశేషము. చూ, అలంకారము. 3. (చూ, హేతువు. 2.)

అనుభయోక్తిరూపకము అం.—పై.—

అనుభవము. సం. వి. అ పుం. 1. కుడుపు: చూ, భుక్తి. 2; 2. ఎఱుక: చూ, బుద్ధి.

అనుభవశాలి. సం. విశే. (న్. ఈ న్.) అనుభవముకలవాఁడు: అను. వి.

అనుభవి —పై.— [భుజించు. 2.

అనుభవించు. సం. స. క్రి. పొందు: చూ,

అనుభావము. సం. వి. అ. పుం. 1 భావమును దెలిపెడి ముఖవిలాసాదులు. కారణమైన విభావముచేఁగలుగు రసముపలనఁబుట్టిన కటాక్షాది వికారములు చూ, వ్యంజకము. 1. (ఇవిఅయిదు. అక్షేపము, ఆకృతి, చేష్ట, భావబోధకము, సంజ్ఞ.); అం. 2 భావములైదింటిలోనొకటి: చూ, భావములు: పుం. 3. బలిమి: చూ, శక్తి 1; 4. నిశ్చయము. చూ, సత్యము. [చూ, ఉపభోగ్యము.

అనుభావ్యము. సం. విశే. అనుభవింపఁదగినది:

అనుభుక్తము. సం. విశే అనుభవింపఁబడినది: చూ, భుక్తము. [భుక్తి. 2.

అనుభుక్తి. సం. వి. ఇ. స్త్రీ. కుడుపు: చూ,

అనుభూతము. సం. విశే. చూ, అనుభుక్తము.

అనుభూతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, అనుభుక్తి

అనుభోగము. సం. వి. అ. పుం.—పై—

అనుమఁడు. వై. వి.=హనుమాన్: చూ, వానరము అచ్చ. యు, కాం. 407.

అనుమంతిగాఁడు వై. వి.—హనుమాన్. హనుమత్. హనుమంతుని సామర్థ్యమువంటిసామర్థ్యముకలుగుట చేతకుక్కకియ్యఁబడిన పేరు. స్వా. 4, ఆ. 32: చూ, నివఁగి. 2.

అనుమత. సం. వి. ఆ. స్త్రీ. మొదవగడ్డి*: చూ, తృణము. 1.

అనుమతము. సం. వి. అ. న. 1. అంగీకారము: చూ, సమ్మతి. 1; విశే. 2. అంగీకరింపఁబడినది: చూ, సమ్మతి. 1.

అనుమతి. సం. వి. ఇ. స్త్రీ. 1. అంగీకారము: చూ, సమ్మతి. 1; 2. ఒకకళతక్కువైన చంద్రుఁడుగల పున్నమ: చూ, పున్నమ.

అనుమతించే సం. స. క్రి: చూ, సమ్మతించే

అనుమానసము. అం. అష్టసిద్ధులలోనొకటగు ప్రాకామ్యము(ప్రాకామ్యము_అనుమనసము, అస్వప్నము, ప్రాకామ్యము, స్వాచ్ఛంద్యము) చూ, సిద్ధులు.

అనుమరణము. సం. వి. అ. న. 1. ఒకరివెంట ననుసరించి వెళ్ళపోవుట చూ, మరణము, 2. భార్య భర్తతోఁగూడ చితిఁజొచ్చుట చూ, సహగమనము [సందేహించే.

అనుమానపడు. మి. అ. క్రి. సందియించే చూ,

అనుమానము. సం. వి. అ. న. 1 ఊహించుట చూ, యోచన; 2. సందేహము: చూ, సంశయము; అం. 3 ఒకయర్థాలంకారము. (సాధనసంపత్తిచే సాధ్యవస్తువనుమేయింపఁబడుట). చూ, అలంకారము. 3, 4 ప్రత్యక్షాది ప్రమాణములలో నొకటి చూ, ప్రత్యక్షాదిప్రమాణములు, 5. తార్కిక ప్రమాణములు నాలుగింటిలోనొకటి చూ, తార్కికప్రమాణములు; 6. రసవదలంకారములు పదు దింటిలోనొకటి: చూ, రసవదలంకారములు

అనుమానించే సం. అ. క్రి. 1: చూ, యోచించే; 2: చూ, అనుమానపడు.

అనుము. దే. వి. 1. నిష్పావము, పైపిడినుసు*. చూ, శ్వేతబిందుకము; 2. ఒప్పు, అందము చూ, సౌందర్యము; అం. 3. ధాన్యములు తొమ్మిదింటిలోనొకటి. చూ, ధాన్యములు

అనుమునుము. జా. అగునో కాదో.

అనుముష్టికము. సం. వి. అ. పుం. విషముష్టిచెట్టులోని భేదము: చూ, ముసిఁడి.

అనుమేయము. సం. విశ. ఊహింపఁదగినది.

అనుమోదము. సం. వి. అ. పుం. 1 హర్షము. చూ, సంతోషము; 2. అంగీకారము: చూ, సమ్మతి. 1.

అనుమోదించే. సం. అ. క్రి. 1. ప్రమోదించే: చూ, సంతోషించే; 2. అనుమతించే, చూ, సమ్మతించే

అనుయాయి. సం. విశ. (స. ఈ. న.) సేవకుడు: చూ, సహాయుఁడు. 1. [ప్రశ్నము.

అనుయుక్తము. సం. విశ. అడుగఁబడినది చూ,

అనుయోగము. సం. వి. అ. పుం. అడుగుట చూ, ప్రశ్నము. [యుగు చూ, చిసుగ్గు.

అనురక్తమగు. మి. అ. క్రి. అనురాగముగలది

అనురక్తము సం. విశ. అనురాగముగలది చూ, ప్రియము. [మి. చూ, స్నేహము. 1.

అనురక్తి. సం. వి. ఇ. స్త్రీ. అనురాగము, కూరిమి

అనురహసము సం. వి. అ. న. ఏకాంతము, ఇద్దఱికంటె ఎక్కువమంది లేనిది. చూ, రహస్యము. 1.

అనురాగము. సం. వి. అ. పుం. చూ, అనురక్తి.

అనురాత్రము. సం. అవ్య. ప్రతిరాత్రియును.

అనురాధ. సం. వి. ఆ. స్త్రీ. సా_అనూరాధ: చూ, నక్షత్రము 1 [గ్యము. 2.

అనురూపము. సం. విశ. తగినది చూ, యోగ్యము. 2.

అనురూపాలింగనము. అం. ఆలింగనములు పదునాలుగింటిలో నొకటి చూ, ఆలింగనములు.

అనురోధము సం. వి. అ. పుం. అనువర్తనము, అనుసరించి నడచుట చూ, వెంబడి

అనులాపము సం. వి. అ. పుం. ముహుర్భాషణము, మాటిమాటికిఁ జెప్పెడుమాట చూ, మాట 1.

అనులాపించే సం. స. క్రి. మాటిమాటికిఁ జెప్పు.

అనులేపనము. సం. వి. అ. న. 1 చందనాదులపూఁత: చూ, పూఁత. 8; అం. 2. అలంకారములయిదింటిలో నొకటి. చూ, అలంకారములు.

అనులోమజుఁడు. సం. వి. అ. పుం. ఉత్తమజాతిపురుషునికిని తక్కువజాతి స్త్రీకినిఁ బుట్టినవాఁడు.

అనులోమము. పా. 1. ఆరోహణక్రమముగలది. అప్ప. 4, ఆ. 364; 2. ఒకానొకశబ్దాలంకారము. చూ, శబ్దాలంకారములు.

అనుపస్త్రికము. అం. చుంబనవిశేషములలోనొకటి: చూ, చుంబనములు. [మగలఁ జెప్పు.

అనువదించు. సం. స. క్రి. ఒకరు చెప్పినదానిని

అనువయించు. సం. స. క్రి. గుణ్ణులలోనగువారి (సేయు) చూ, సేయు. 1

అనువరి. దే. విశే. (అనువు + అరి) ఉపాయశాలి. ఉ, హరి. 5. ఆ. 105. చూ, సమర్థుఁడు.

అనువర్ణములు. అం. 1. గంగాజలవర్ణి, మేఘవర్ణి, కపిలవర్ణి, శుకవర్ణి, నీలోత్పలవర్ణి, కుముదవర్ణి, నీలవర్ణి, మధుపుష్పవర్ణి, సితాసితవర్ణి, అంజనవర్ణి, రక్తపాటలము, సింధువారకము, (12.) (అశ్వశాస్త్రములోనివి.); 2 సర్గములు మూఁడింటిలోనొకటి: చూ, వర్ణములు.

అనువర్తనము. సం. వి. అ. న. చూ, అనుగోధము.

అనువర్తించు. సం. స. క్రి. చూ, అనుబంధించు

అనువాకము. సం. వి. అ. పుం. అజ్జము: చూ, వేదము. [దానిని మరలఁ జెప్పుట.

అనువాదము. సం. వి. అ. పుం. ఒకరు చెప్పిన

అనువాది. సం. వి. న్. పుం. పాటకాఁడు: చూ, సీకారి.

అనువిద్ధము. సం. విశే. కూడినది. చూ, సంయుక్తము. [చూ, నఖక్షతములు

అనువిమత. అం. నఖక్షతములాఱింటిలోనొకటి.

అనువు. దే. వి. 1. చేందము. ఉ, హరి. 5. ఆ. 304: చూ, విధము. 1; 2 ఎత్తుగడ: చూ, వెరవు; 3. అవకాశము. కళా. 3, ఆ. 120: చూ, తెఱపి. 1; విశే. 4. యుక్తము: చూ, యోగ్యము. 2. [సమకట్టు. 3

అనువుచేయు. ద్వ. స. క్రి. సిద్ధపఱచు: చూ,

అనువుపడు. ద్వ. అ. క్రి. యుక్తమగు: చూ, సరిపడు. 2.

అనువృత్తము. సం. విశే. ఒకవిధమయిన సహజదృష్టి గలది; అం. 2. దృష్టిక్రియలు పదునెనిమిదింటిలో నొకటి: చూ, దృష్టిక్రియలు; 3. దృష్టిభేదములెనిమిదింటిలో నొకటి: చూ, దృష్టిభేదములు.

అనువ్రతుఁడు. సం. విశే. ఒకరివ్రతము ననుసరించి చేయు వ్రతముగలవాఁడు: చూ, వ్రతి. 2.

అనుశయము. సం. వి. అ. పుం. 1. జెసుగుపన్నదాని ననువర్తించుట, అనుబంధము. చూ, వెంబడి; 2. పగ. చూ, విరోధము. 1; 3 అలమట: చూ, పశ్చాత్తాపము.

అనుశాయి. సం. వి. న్. పుం. పుణ్యపాపరూప కర్మములకు ఫలభూతములైన స్వర్గనరకాదుల ననుభవించిన పిమ్మట శేషించిన పుణ్యపాపముల వాసనగలవాఁడు.

అనుశాసకుఁడు. సం. వి. అ. పుం. బోధించువాఁడు: చూ, బోధకుఁడు. 2.

అనుశాసనము. సం. వి. అ. న. ఆనతి. చూ, సెలవు.

అనుశాసనికపర్వము. అం. రూ-ఆనుశాసనికపర్వము. భారతపర్వములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, పర్వములు (ఇది వాడుకలోనిది)

అనుశ్రుతి. సం. వి. ఇ. స్త్రీ. ప్రస్తావనవిషయము ననుసరించిన యితర జనసంభాషణముల వినికి: చూ, వినికిడి.

అనుషంగము. సం. వి. అ. పుం. 1. కూడిక: చూ, సంయోగము; 2: చూ, వాంఛ.

అనుష్టుప్పు. సం. వి. బ్. స్త్రీ. 1. ఛందస్సులిరువదియాఱింటిలో నొకటి: చూ, ఛందస్సులు. (రూ- అనుష్టుప్పు = పాదమునకు ఎనిమిది అక్షరములుగల చిన్నశ్లోకము.); 2. వలువరాణి: చూ, సరస్వతి. 1.

అనుష్ఠానము. సం. వి. అ. న. నడవడి: చూ, వర్తనము. 1.

అనుష్ఠాపనము. సం. వి. అ న ఆచారికర్మము

అనుష్ఠించు సం. స క్రి: చూ, వర్తించు

అనుష్ఠితము. సం. విశ. ఆచరింపఁబడినది. చూ, ఆచరితము.

అనుష్ఠేయము సం. వి. అనుష్ఠింపఁదగినది, నడపఁదగినది చూ. ఆచరణీయము

అనుష్ణము. సం. విశ. వేఁడిలేని. చూ, శీతలము.5.

అనుష్ణవాహకములు. పా. వేఁడిని గ్రహింపఁజేయని పదార్థములు.

అనుష్ణుఁడు. సం. విశ. 1: చూ, సోమరి, 2 తాపములేనివాఁడు: చూ, వేఁడిమి లేనివాఁడు.

అనుసంధానము. సం. వి. అ. న. 1. కూర్పు చూ, సంధానము. 1; 2. శిక్షాగ్రంథములు చేయునపుడు: చూ, పఠనము.

అనుసంధించు. సం స. క్రి. 1. కూర్చు: చూ, సంధించు 2; 2. శిక్షాగ్రంథములు పఠించు చూ, పఠించు. [రించు

అనుసరణము. సం. వి. అ పుం. చూ, [illegible]

అనుసారణి. సం. వి. ఈ. స్త్రీ వెంబడినడచునది, షడ్జస్వరములఁబలుకు రెండవతీఁగ : చూ, స్వరము. 2.

అనుసారము. సం. వి. అ. పుం 1: చూ, అనుసరణము; 2. తెల్ల తుమ్మ *: చూ, విట్ఖదిరము. [అనుయాయి.

అనుసారి. సం. విశ. (స్. ఈ. స్.) : చూ,

అనుసు. దే. వి. గదాదండములు లోనగువానికి వేసెడి యినుములోనగువాని కడియము. చంద్రా. 1, అ. 63: చూ, తొడుపు. 4.

అనుస్మరణము. సం. వి. అ. న: చూ, వాంఛ

అనుస్యూతము. సం. వి. అ. పుం. 1. ఒకానొక వల: చూ, వల. 1; విశ. 2. ఎడతెగనిది: చూ, సాంద్రము. 2.

అనుస్వారము. సం.వి.అ.పుం. బిందువు, సొన్న: చూ, సున్న. 1. (సున్న యొక్కయును, అచ్చునకు వెనుక నేయుండి పలుకఁబడును గనుక దాని కనుస్వారమని పేరుకలిగెను. పండు ప్+అ, ం, డ్+ఉ, అనియగును. నిక్కము నిజమైనవర్ణములు ప్ + డ్ అనునవి. కావున 'పండు' అనుమాటలోని సున్న అచ్చు యున అకారమునకు వెనుక నేయున్నది అనుస్వారమునకు బిందువని పేరు. (ఇది వ్యాకరణము, ఛందస్సు మొదలగు గ్రంథములు.)

అనుహారము సం. వి. అ. పుం రూ-అనువాదము. అనుకారము, పోలిక: చూ, అనుకరణము. 2.

అనుహారము సం. వి. అ. పుం —పై—

అనూకము సం. వి అ. న. 1. వంశము. చూ, సంగడము; 2. పవిత్రచరిత్రము, మంచినడత: చూ, శీలము. 2; 3. అలవాటు చూ, స్వభావము; పుం. 4. పూర్వజన్మము: చూ, మొదటిపుట్టుక; 5. కల్లు చూ, బాణము 1.

అనూరుఁడు. సం వి అ పుం జన్మములేనివాఁడు.

అనూచానుఁడు. సం. వి. అ. పుం. 1. గురువు వలన శిక్షించి పడంగములతోడ వేదాధ్యయనము చేసిన బ్రాహ్మణుఁడు. చూ, బ్రాహ్మణుఁడు, విశ. 2 వినయముగలవాఁడు; చూ, విధేయుఁడు, 3. సమర్థుఁ. చూ, సమర్థుఁడు.

అనూఢ సం వి ఆ. స్త్రీ. పెండ్లికానిపడుచు: చూ, స్త్రీ

అనూనకము. సం. విశ. 1. రూ-అనూనము. అంతయు: చూ, సర్వము; 2. తక్కువలేనిది.

అనూనము. సం. విశ.—పై.— [స్త్రీలు.

అనూప. అం. దేశస్త్రీలు వారొకరె: చూ, దేశ

అనూపము. సం. వి. అ. పుం 1. ఎనుబోతు: చూ, మహిషము; 2. కప్పయొక్కనోరు: చూ, రంధ్రము. 1; 3. నెమలి: చూ, మయూ

రము. 3; 4. మున్నీరు: చూ, సముద్రము; విశే. 5: చూ, అనుపము. 2.

అనూపుఁడు. సం. వి. అ. పుం. ఒకానొకరాజు: చూ, రాజు 1. [రాధ.

అనూరాధ. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-అను

అనూరుఁడు. సం. వి. అ. పుం. రూ-అనూరువు చూ, సూరసూతుఁడు.

అనూరువు.—పై.— [ఋణధంగనము.

అనూర్జితము. సం. విశే. నిత్యముకానిది: చూ,

అనృజుఁడు. సం. విశే. ఉ. 1. కుటిలవ్యాపారయుఁడు, దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 2. ఇంద్రజాలము మొదలగు గారడీవిద్యలు చేయువాఁడు: చూ, పాత్రిహారికుఁడు. [అఋణి

అనృణి. సం. విశే. ఇ. అప్పులేనివాఁడు: చూ,

అనృతము. సం. వి. అ. న. 1. కృషి, దున్ని పైరు పెట్టుట: చూ, వ్యవసాయము 2; విశే. 2 అసత్యమయినది: చూ, వితథము.

అనేకకాకువివేకము. అం. సుగుణము లిరువదిని మిదింటిలో నొకటి: చూ, సుగుణములు.

అనేకపము. సం. వి. అ. పుం.=ఏనుఁగు: చూ, హస్తి.

అనేకపముఖస్వామి. సం వి. న్.పుం. గణపతి, ఏనుఁగు మోముసామి. చూ, వినాయకుఁడు. 1.

అనేకపస్వరము. సం. వి. అ. పుం.=ఏనుఁగు సారము, వీణయందును కంఠమునందునుబుట్టు స్వరవిశేషము: చూ, స్వరము. 2.

అనేకము. సం. న. అధికమయినది: చూ, హెచ్చు 1.

అనేకపద్బాహువ్రీ. పా. ద్విగుసమాసములలోనొకటి త్రిలోకములు-పంచభూతములు. (చూ, ఏకపద్బాహువ్రీగువు.) చూ, సమాసము. 1.

అనేడమూకుఁడు. సం. విశే 1. ఏడమూకుఁడు: చూ, చెవిటిమూఁగ; 2. అంధుఁడు: చూ, గ్రుడ్డి; 3. వివేకములేనివాఁడు, ఎఱుకలేని వాఁడు: చూ, వ్యాధుఁడు. 2; 4. పాలబాలపడు: చూ, శిశువు.

అనేడుఁడు. సం. విశే. వివేకములేనివాఁడు: చూ, వ్యాధుఁడు. 2.

అనేహస్సు. సం. వి. స్. పుం. 1. ఒంటికంటి గాము, శుక్రుఁడు: చూ, రాహువు. 2; 2. ఏకాక్షుఁడు. చూ, ఒంటికంటివాఁడు; 3. కాలము: చూ, సమయము. 1.

అనైకాంతికుఁడు. సం. వి. అ. పుం. నిశ్చయములేనివాఁడు.

అనో. సం అన్య. 1. మనసుయొక్క కాని రూపముయొక్క కాని మాఱుపాటు: చూ, విస్మృతి; 2. స్త్రీ సంభోగకాలమందు స్త్రీ కంఠమునఁ బుట్టిన పావురపు కూఁతవంటి ధ్వని: చూ, స్వరము. 2; 3. ఆకృతి: చూ, రూపు. 3.

అనోకహము సం. వి. అ. పుం. చెట్టు: చూ, వృక్షము.

అనౌచిత్యము. సం. వి. అ. న. అయుక్తము: చూ, అగ్రాహ్యము. 3.

అన్న. దే. వి. 1. అగ్రజుఁడు. రూ- అనః చూ, జ్యేష్ఠుఁడు 1; 2 తండ్రి: చూ, పితరుఁడు; ద్రి. 3. చెప్పినయెడల: చూ, రూ- అనిన.

అన్నకోశము. అం. కోశములయిదింటిలో నొకటి, జఠరకోశము: చూ, కోశములు.

అన్నగంధి. సం. వి. ఈ. స్త్రీ. ఆమరోగము: చూ, రోగము 1.

అన్నగళ. దే. వి. కొజ్జో: చూ, సొఖిడల్లుఁడు. (అప్ర.)

అన్నగళి. దే. వి. —పై.—

అన్నగుడ. దే. వి. —పై.—

అన్నదమ్ములు. అం. పిండదానకరు లేడుగురిలో నొకరు: చూ, పిండదానకరులు (చూ, గయాపిండదానార్హులు); 2. సోదరులు.

అన్నన్న. దే. అవ్య. (అన్న + అన్న.) ఆశ్చర్యమును దెలుపును. రూ-అన్నా. కాశ. 1, ఆ. 149: చూ, వింత. 1.

అన్నపురాసి. వ్య. వి. కుంభము, అన్నపుఁబ్రోవు: చూ, సాదము. (1)

అన్నప్రాశనము. సం. వి. అ. న. బిడ్డలకు మొట్టమొదట పరమాన్నము తినిపించెడియొక శుభకర్మము, పదియాఱుకర్మములలో నొకటి: చూ, కర్మములు.

అన్నభార్య. అం. 1. మాతలయిదుగురిలో నొకతె. చూ, మాతలు; 2. చూ, వదినె.

అన్నభేది. సం. వి. ఇ. స్త్రీ. ఇనుముయొక్క గంధకద్రావకము చేరికవలననైన ఉప్పు. చూ, లవణము. 1.

అన్నభేదిభస్మము. పా. అజీర్ణరోగులకు మందు. కాసీసభస్మము (అన్నభేదినిమ్మరసమునతడిపి పుటముఁబెట్టిన గొల్లని భస్మము అగును.)

అన్నమదము. అం మదము లెనిమిదింటిలో నొకటి: చూ, మదములు.

అన్నము. సం. వి. అ. న. 1 వంటకము, తినుటకుపయుక్తమైన పదార్థము: చూ, సాదము (1), విశ. 2. తినఁబడ్డది: చూ, భుక్తము.1; అం. 3. భోగము లెనిమిదింటిలో నొకటి. చూ, భోగములు.

అన్నరసము. సం. వి. అ. న. 1. చూ, వాయువుడు; వా. 2. ధాతువము, అన్నసారము.

అన్నా. దే. అవ్య. ఆశ్చర్యార్థకము. రూ-అన్నన్న. అచ్చ. అ, కాం. 110: చూ, వింత. 1.

అన్ని. ద్వ. స. ఏ. అంతశబ్దమునకు అమహద్గకబహువచనాదేశము; 1. సమస్తము, అంత చూ, సర్వము; 2. అల్లిక మొదలు. చూ, రూ-అని. 2; విశ. 3. అంతసంఖ్యగలది. యెన్నో కొన్ని.

అన్నింటవిసుగుఁబుట్టుట. అం. మన్మథావస్థలు పదింటిలో నొకటి: చూ, మన్మథావస్థలు

అన్నితిండికాఁడు వ్య. వి. అగ్ని. చూ, వహ్ని.1.

అన్నిఁదినువాఁడు. వ్య. వి.—పై.—

అన్ను. దే. వి. 1. ఆఁడుది. చూ, స్త్రీ; 2. నేర్పు, ఒయ్యారము: చూ, విస్మృతి.

అన్నుకొను గే. అ. క్రి. పరవశమగు. సా. 5, ఆ. 22 చూ, విస్మృతిఁబొందు. (క్రి) అన్నుకొలుపు)

అన్నువ. దే. వి. 1. ఆఁడుది: చూ, స్త్రీ; విశ 2. అల్పము. భార. ఆది. 7, ఆ. 224. చూ, స్వల్పము.

అన్నువు. దే. వి: చూ, అన్ను 2.

అన్నెకాఁడు. వ్య. విశ (అన్నెము + కాఁడు) అన్యాయకారి "అన్నెకాఁడైవాఁడు నావల పిల్లవారు దూఱు చేసెనే." క్షేత్రియ: చూ, బొంకులాఁడు.

అన్నెకారి. వై. విశ. —అన్యాయకారిణి. "అన్నెకారి చాడిబిన్నాఁడు." క్షేత్రియ.

అన్నెము. వై. వి. 1.—అన్యాయము. అధర్మము: చూ, ఉపరాగము 3; వై. స 2.—అన్యత్, అన్యము. నన్నుఁగూడిన నాఁటనుండి యన్నెమెఱుఁగఁడు." క్షేత్రియ: చూ, వరాయి.

అన్మ. దే. వి. 1: చూ, రూ- అనుము[1], 2. అందము. రూ-అనుము: చూ, సౌందర్యము.

అన్య. అం. 1. పరకీయలలోనొకతె, ఇతరునిచే హస్తమైన పరపురుష భోగముగలది. చూ, పరకీయ; 2 సామాన్యనాయికలలోనొకతె చూ, సామాన్యనాయికలు.

అన్యజుఁడు. సం వి. అ. పుం. చూ, [illegible] 2.

అన్యతరము. సం. స. 1. రెంటిలో నొకటి; విశ. 2. ఒకటియొకటి. చూ, ఇతరము.

అన్యతరుఁడు. సం. విణ. మఱియొకఁడు: చూ, పరాయివాఁడు. [నొకవాఁడు.

అన్యతరేద్యువు. సం. అవ్య. రెండుదినములలో

అన్యత్పర్యాయోక్తము. అం: చూ, అన్యాపదేశోక్తి.

అన్యత్పర్యాయోక్తి. అం.—పై.—

అన్యత్ర. సం. అవ్య. మఱియొక్కడనైనను.

అన్యథా. సం. అవ్య. మఱియొకవేళ.

అన్యదేశ్యములు. పా. ఇతరదేశములపదములు. ఇవి లోకమున నిదివఱకు రూఢిగవ్యాపించినవియై యుండవలెను (సరియైనయాంధ్రపదములేనిచో నెచ్చటనైనఁగ్వాచిత్కముగ వాడినవాడవచ్చునుగాని విచ్చలవిడి వాడరాదు)

అన్యద్విషము. అం: చూ, అన్యాపదేశోక్తి.

అన్యధా. సం. అవ్య. మఱియొకలాగున.

అన్యధాకరించు. ఎం. స. క్రి. మఱియొకలాగునసేయు. భార. ఆది. 7, ఆ. 254: చూ, వెఱుసేయు.

అన్యపు. సం. వి. ఆ. స్త్రీ: చూ, సోమిద.*

అన్యబంధురి. సం. వి. ఆ. స్త్రీ. భోగముది: చూ, వేశ్య.

అన్యము. ఎం. స. 1. అన్నము: చూ, పరాయి, విణ. 2. సరిలేనిది: చూ, అతులము.

అన్యవర్ణస్త్రీనిఁ బెండ్లియాడుట. అం. కలియుగవర్జ్యము లిరువదింటిలో నొకటి: చూ, కలియుగ వర్జ్యములు. [వాయసము. 1.

అన్యవాహము. సం. వి. అ. పుం. కాకి: చూ,

అన్యస్త్రీ. ఎం. వి. ఈ. స్త్రీ. మఱియొక ఆఁడుది: చూ, స్త్రీ.

అన్యాకరణము. సం. వి. అ. న. వింటినారియొక్క లెగ్గము చూ, స్వరము. 2.

అన్యాతుల్యయోగిత. అం: చూ, అన్యాపదేశోక్తి

అన్యాదృశము. సం. విణ. మఱియొకటితో సరియైనది.

అన్యాయకారి. సం. విణ. ఇ. పుం.=చూ, అన్యాయకాడు. [అన్యాయకారి.

అన్యాయకారిణి. సం. వి. ఈ. స్త్రీ.=చూ,

అన్యాయము. సం. విణ =అపన్యాయము: చూ, ఉపరాగము. 3.

అన్యార్థము. అం. పదదోషములు పదునేడింటిలో నొకటి: చూ, పదదోషములు.

అన్యాపదేశోక్తి. అం. అలంకారభేదము: చూ, అలంకారము. 3 (చూ, హేతువు. 2.)

అన్యాసంగతి. అం.—పై.—

అన్యుఁడు. సం. స: చూ, పరాయివాఁడు.

అన్యేద్యువు. సం. అవ్య: చూ, మఱునాఁడు.

అన్యోన్యము. సం. వి అ. న. 1. ఇతరేతరము: చూ, పరస్పరము; అం. 2. పరస్పరశోభవర్ణించుట, ఒక అర్థాలంకారము. "మణిచేఁగంకణము కంకణముచే మణియువెలుఁగును." : చూ, అలంకారము. 3.

అన్యోన్యబంధుప్రవచనము అం. సామపంచకములో నొకటి చూ, సామపంచకము.

అన్వక్షు. సం. విణ. (చ్. ఈ. చ్.) : చూ, అనుచరుఁడు.

అన్వర్థుఁడు. సం. విణ. 1.—పై.—; అం. 2 పరశురామావతారము: చూ, అవతారములు. [నొకటి: చూ, చుంబనములు.

అన్వర్థము. అం. చుంబనములు పదునైదింటిలో

అన్వయము. సం. వి. అ. పుం. 1. కులము: చూ, వంగడము; 2 అన్వవాయము, గోత్రము: చూ, ప్రవరము. 1; 3. పొందిక: చూ, సంయోగము; పా. 4. దస్తావేజులలోనగు వానియొక్క అర్థమును తెలియఁజేయుట; విణ. 5. వాక్యములలో నురడు శబ్దసంబంధమును దెలియఁజేయునది.

అన్వయించు. సం. స. క్రి: చూ, పొందికపఱచు.

అన్వయుఁడు. సం. వి. అ. పుం. మూలపురుషుఁడు: చూ, కూటస్థుఁడు.

అన్వర్థము. సం. వి. అ. న. 1. చుంబనవిశేషము: చూ, చుంబనము; విశే. 2. పొసఁగిన యర్థము గలది. [సంగడము

అన్వవాయము. సం. వి. అ. పుం. కులము: చూ,

అన్వాచయము. సం. వి. అ. పుం. రెండింటిలో నొకదానికి నర్థాత్సిద్ధి కలుగుట.

అన్వాటీకము. సం. వి. అ. పుం. క్రముకము. చూ, పోఁక.

అన్వాదేశము. సం. అవ్య. ఒకపనియందుఁ బ్రవేశించినవానిని వేఱుపనికిఁ బుచ్చుకొనుట: చూ, అథో. 16.

అన్వాసనము. సం. వి. అ. న. 1. దీపపువత్తి: చూ, వత్తి; 2. పరిచర్య, కొలువు: చూ, శుశ్రూష 2; 3. వంత చూ, శోకము, 4. వడ్లవాండ్రు పనిచేయుశాల చూ, సదనము. 1.

అన్వాహార్యము. సం. వి. అ. న. నెలనెలఁ జేయు పిండపితృయజ్ఞాదికము, మాసికము: చూ, సాంవత్సరికము.

అన్వితము. సం. విశే. 1. రూ-అన్వీతము కూడుకొన్నది: చూ, సంయుక్తము; వి. అ. న. 2. లెక్కకలియఁగూడుట. చూ, యోగము; అం. 3 చుంబనములుపదింటిలో నొకటి చూ, చుంబనములు.

అన్వితుఁడు. సం. విశే. సుఖమునొందిన మనస్సుకలవాఁడు: చూ, విమనుఁడు

అన్విష్టము. సం. విశే. వెదకఁబడినది: చూ, మృగితము.

అన్వీక్షికి. అం. అక్షపాదుఁడు మొదలయినవారు చేసిన తర్కశాస్త్రము, సాంఖ్యయోగ లోకాయతికములు, రాజవిద్యలు నాలుగింటిలో నొకటి: చూ, విద్యలు.

అన్వీక్షణము. సం. వి. అ. న: చూ, వెదకుడు.

అన్వీతము. సం. విశే: చూ, రూ-అన్వితము. 1

అన్వేషణ. సం. వి. అ. స్త్రీ. 1. తద్దినముకొఱకు బ్రాహ్మణుని వెదకుట: చూ, పర్యేషణ; 2. వెదకుట చూ, వెదకుడు.

అన్వేషణము. సం. వి. అ. న.—పై.—

అన్వేషించు. సం. స. క్రి. వెదకు: చూ, వెతకు.

అన్వేషితము. సం. విశే. చూ, అన్విష్టము.

అన్వేష్ట. సం. విశే: చూ, అనుపది.

అప. సం 1. ఉపసర్గము; "అపకీర్తి, అపజయము." మొ; అర్థ 2. అన్యపదార్థము, వేఱువస్తువు; 3. ఎడఁబాటు: చూ, విశ్లేషము; 4. పొట్టి చూ, హ్రస్వము; 5. ఉద్ఘాటనము: చూ, తెఱచుట; 6. అడ్డగించుట. చూ, వారణము. 1; 7. వెడలింపఁబడుట: చూ, వెడలఁగొట్టు; 8. ఈవి: చూ, వితరణము; 9. విహీనాంగకము, తక్కువ చూ, స్వల్పము; 10. చలించుట చూ, లోపము. 1; ఉప. 11. 'అప' అను ఉపసర్గతోఁ జేరిన శబ్దములు.—అపకర్షము, అపకారము, అపకీర్తి, అపకృష్టము, అపగతము, పై. వి. (1) -అమ్మకు తండ్రి: చూ, [illegible]రుఁడు; (2). -అమ్మ తల్లి [illegible]. 2, ఆ. 20: చూ, మాత 1; (3).- అక్క: చూ, జ్యేష్ఠ. 4. (రూ-అప్ప.)

అపక. దే. వి: చూ, రూ-అగప.

అపకర్షము. సం. వి. అ. పుం. 1. ఆకర్షణము: చూ, లాగు. 3; 2. కొఱతపాటు: చూ, తక్కువపాటు; ఉప. 3. (ఇచట "అప" అను నది ధాత్వర్థమును 'తక్కువ' యను నర్థమునకు మార్చినది.)

అపకారము. సం. వి. అ. పుం. 1. కీడు: చూ, హాని. 2; ఉప 2. (ఇచట ధాత్వర్థమును 'కీడు' అను నర్థమునకు మార్చినది.)

అపకారి. సం. విశే. (పు. స్త్రీ. న.) అపకారము చేయువాఁడు: చూ, హానికరుఁడు.

అపకీర్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. చెడుపేరు: చూ, బన్నము 2; ఉప. 2. ఇచేట కీర్తిశబ్దముతో సమసించి,'అభావార్థము' ను దెల్పుచున్నది.)

అపకృష్టి. సం. వి. ఇ. స్త్రీ: చూ, అపకారము.

అపకృష్టము. సం. విశే. 1. తక్కువైనది: చూ, హీనము. 1; ఉప. 2. (ఇచేట ధాత్వర్థమును 'అధమము' అను నర్థమునకు మార్చినది.)

అపకృష్టి. సం. వి. ఇ. స్త్రీ. ఆకర్షించుట: చూ, లాగు. 3.

అపక్రమభిన్నము. పా. లవము పెద్దదిగను హారము చిన్నదిగనుండునది. 4/2, 8/4, 12/6 మొ.

అపక్రమము. సం. వి. అ. పుం. 1. యుద్ధమువలనఁ బాఱుట: చూ, పలాయనము; అం. 2. అర్థదోషములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, అర్థదోషములు.

అపక్రమించు. సం. అ. క్రి. యుద్ధమువలనఁ బాఱు: చూ, వెనుదీయు. 1.

అపక్రయము. సం. వి. అ. పుం. కొనువస్తువులు లోనగువానివెల: చూ, విలువ.

అపక్రాంతము. అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

అపక్రాంత. అం. ఆకాశచారులుపదునాఱింటిలో నొకటి: చూ, ఆకాశచారులు.

అపక్వము. సం. విశే. 1. పండనిది, పచ్చిది, లేఁతది: చూ, లేఁత. 1; 2. ఉడకనిది, పరిపాకముఁబొందనిది: చూ, కషణము. 1.

అపక్షీయతే. అం. భావవికారము లాఱింటిలో నొకటి: చూ, భావవికారములు.

అపక్షేపణము. అం. తర్కశాస్త్రమునందలి పంచవిధకర్మములలో నొకటి: చూ, కర్మములు.

అపఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, అపకీర్తి.

అపగ. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రాప్యాదులు; 2. రూ-అపగ. ఏఱు: చూ, నది.

అపగతము. సం. వి. అ. పుం. 1. పోయినది: చూ, అస్తము. 2; ఉప. 2. (ఇచేట నిరర్థకమైనది.)

అపగమము. సం. వి అ. పుం: చూ, ప్రయాణము.

అపగల్భ్యము. సం. వి. అ. పుం. 1. కాశ్మీరమంటపము; విశే. 2. దోషములేనిది: చూ, నిర్దోషము.

అపగల్భ్యుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

అపఘనము. సం. వి. అ. పుం. 1. ఒడలు: చూ, శరీరము; 2. అవయవము: చూ, విశేషము. 3.

అపచయము. సం. వి. అ. పుం. 1. తగ్గుదల: చూ, వెలితి. 2; 2. పూజ: చూ, సపర్య; 3. కీడు: చూ, హాని. 2.

అపచయించు సం. స. క్రి. పువ్వులుకోయు: చూ, చిదుము. 4. [పూజితము.

అపచాయితము. సం. విశే. పూజింపఁబడినది: చూ,

అపచాయితుఁడు సం. విశే. పూజింపఁబడినవాఁడు: చూ, పూజితుఁడు. 1.

అపచారము. సం. వి అ. పుం. పెద్దలయెడల చేసినతప్పు: చూ, నేరము.

అపచితము. సం. విశే: చూ, అపచాయితము.

అపచితి. పం. వి. ఇ స్త్రీ. 1. పూజ: చూ, సపర్య; 2. పాప పరిహారార్థము చేసెడి కర్మము: చూ, ప్రాయశ్చిత్తము; 3. ఖర్చు, వ్యయము: చూ, వెచ్చము. 1; 4. తగ్గుదల: చూ, వెలితి. 2; 5. కీడు: చూ, హాని. 2; 6. నాశము, చేటు: చూ, రుత్తు; 7. ప్రత్యపకారము: చూ, ప్రతీకారము.

అపచితుఁడు. సం. విశే: చూ, అపచాయితుఁడు.

అపజయము. సం. వి. అ. పుం. ఓటు: చూ, పరాజయము. [ప్రాప్తము. 1.

అపటాంతరము. సం. విశే. కదిసినది: చూ,

అపటి. సం. వి. ఈ. పుం. తెర: చూ, వస్త్రము.

అపటువు. సం. వి. ఉ. పుం. 1. పదునాఱేండ్లకు లోఁబడినపిల్లవాఁడు: చూ, శిశువు; విశే. ఉ. తెలివిగొంటు: చూ, వ్యాధితుఁడు.

పతల్పకము. సం. వి. అ. న. అర్ధచంద్రాకారమయిన తలగడ: చూ, లోడు.

అపతోక. మి. వి. అ. స్త్రీ. రూ-అవతోక. ఈమేకపోయిన యావు: చూ, ధేనువు.

అపత్నీకుఁడు. సం. వి. అ. పుం. భార్యపోయినవాఁడు.

అపత్యము. సం. వి. అ. న. 1. పాలపాపఁడు: చూ, శిశువు; 2. పుత్రపౌత్ర పారంపర్యము: చూ, సంతానము. 3.

అపత్రప. సం. వి. అ. స్త్రీ. స్వభావమునకుఁడ గనిపనులు మొదలగునవి చేయుటచేఁగలిగిన సిగ్గు: చూ, సిగ్గు.

అపత్రపిష్ణువు. సం. విశే. ఉ. లజ్జయే స్వభావముగాఁగలవాఁడు: చూ, సిగ్గరి.

అపథము. సం. వి. అ. న, పుం. తప్పుదారి చూ, మార్గము. 1. [రూ- అపపథ్యము.

అపథ్యము. సం. విశే పథ్యముకానిది చూ,

అపదంశక్షమము. సం. వి. అ.పుం: చూ, మా?గ.

అపదంశము. సం. వి. అ. పుం. సాగాతాగున పుడు తినునట్టిమాంసము మొదలగునవి [ము.

అపదాంతరము. సం.విశే: చూ, రూ-అపటాంతర

అపదానము. సం. వి. అ. న. 1. కడచినపని. చూ, రూ-అవదానము; 2. నఱకుట: చూ, నఱకుఁడు; 3. నిర్మలమైనపని: చూ, ప్రయోజనము. 1. [చూ, శూన్యము. 1.

అపదార్థము. సం. వి. అ. న. ఏమియులేమి

అపదిశము. సం. వి. అ. న, అవ్య. మూలవాటు, రెండు దిక్కులకు నడిమిభాగము చూ, దిక్కు. 1 (చూ, పారిత్తు)

అపదూఱు. మి. వా. వి. నిరాపనింద, ఊఱక మోపిననింద: చూ, నింద. 1.

అపదేశము. సం. వి. అ. పుం. 1. కపటము, పరప్రార్థ మొకటి యుద్దేశించినట్లు తెలిపి యొకటిచేయుట: చూ, వ్యాజము.1; 2. కారణము: చూ, హేతువు. 1; 3. ఖ్యాతి: చూ, ప్రసిద్ధి. 1; 4. చోటు: చూ, స్థానము. 1; 5. గుఱుతు: చూ, లక్షణము. 1.

అపధ్వంసము. సం. వి. అ. పుం. 1. వదలుట: చూ, విమోచనము; 2: చూ, అపదూఱు, 3. పాడిచేయుట: చూ, సురుము.

అపధ్వస్తుఁడు. సం. విశే. 1. వెలివేయఁబడ్డవాఁడు: చూ, వెలివాఁడు. 2; 2. పరులచేత పీడింపఁబడినవాఁడు: చూ, అపచూర్ణితుఁడు. 3. దూఱఁబడినవాఁడు: చూ, నిందితుఁడు. 4. విడువఁబడినవాఁడు: చూ, పరిత్యక్తుఁడు.

అపనమ్మకము. మి. వా. వి. నమ్మకములేమి: చూ, అవిశ్వాసము. [అ, 130

అపనమ్మిక. మి. వా. వి.—పై.—పారిశ్ర. 5,

అపనయము. సం. వి. అ. పుం. 1. కీడు: చూ, హాని. 2; 2. విడుపు: చూ, విమోచనము.

అపనయించే సం. స. క్రి. తొలఁగు: చూ, విసర్జించే. [చూ, సంసక్తము.

అపనాంతరము. సం. విశే. కదసినది, చేరినది:

అపనింద. సం. వి. అ. స్త్రీ: చూ, అపదూఱు.

అపనీతము. సం. విశే. విడువఁబడినది: చూ, సముజ్ఝితము.

అపనీతములు. వా.పా. యివి వాతాపనీతములు, జలాపనీతములు అని ద్వివిధము (చూ, అపనీతము).

అపనుదము. సం. విశే. తొలఁగించునది. ఉ, హరి. 6, అ. 19: అపనోది.

అపనెపము. మి. వా. వి: చూ, అపదూఱు.

అపనేయము. సం. విశే. తొలగింపఁదగినది.

అపనోదనము. సం. వి. అ. పుం. తొలఁగింపు: చూ, విమోచనము.

అపనోది. సం. విశే. (న్. ఈ. న్.): చూ, అపనుదము. [వాఁడు.

అపన్నతి. సం. వి. ఇ. పుం. విరాళచేసికొనిన

అపన్నసత్త్వ. సం. వి. ఆ. స్త్రీ. రూ-ఆపన్నసత్త్వ, గర్భిణి: చూ, మేలాలు.

అపన్యాయము. సం. విణ. న్యాయములేనిది: చూ, ఉపరాగము. 3.

అపపాడి. మి. వా. వి. అన్యాయము, అన్నెము మార్క. 8, ఆ. 113: చూ, ఉపరాగము. 3. [బన్నము. 2

అపప్రథ. సం. వి. ఆ. స్త్రీ. అగౌరవము చూ,

అపభ్రంశము. సం. వి. అ. పుం. 1: చూ, అపశబ్దము; 2. పడుట: చూ, పతనము; అం 3. ప్రాకృతభాషాభేదము లారింటిలో నొకటి: చూ, ప్రాకృతభాషాభేదములు; 4. వ్యాకరణములు తొమ్మిదింటిలో నొకట. చూ, వ్యాకరణములు; 5. భాషలు ఎనిమిదింటిలో నొకటి: చూ, భాషలు. [శోకము

అపమర్దము. సం. వి. అ. పుం. బాధ: చూ,

అపమిత్యకము. సం. వి. అ. న: చూ, అక్లిష్టము. 1.

అపమృత్యువు. సం. వి. ఉ. పుం, స్త్రీ. తటాలునకలిగిన చావు: చూ, మరణము.

అపయశము. సం. వి. స. న: చూ, అపఖ్యాతి

అపయానము. సం. వి. అ. న: చూ, అపక్రమము. 1.

అపర. సం. వి. ఆ. స్త్రీ. 1. మనుష్యాది గర్భస్థపిండమునకు రక్షకముగా మీఁదికప్పుకొని యుండు తోలుసంచి: చూ, మావి. 2; 2. గౌరి: చూ, పార్వతి. 1.

అపరంజి. దే. వి. మేలిమి: చూ, లోహము. 1.

అపరక్రియ. సం. వి. ఆ. స్త్రీ. అంత్యకర్మము, చచ్చినవానిగురించి వెనుక చేయు కర్మము: చూ, కర్మములు.

అపరదినము. సం. వి. అ. న: చూ, మఱునాఁడు.

అపరభాగము. సం వి. అ. పుం: చూ, అండ. 3.

అపరము. సం. వి. అ. న. 1. రూ. అవరము. ఏనుఁగు వెనుకటిపిక్క లోనగుకాలు: చూ, హస్తి; స. 2. అన్యము: చూ, పరాయి; 3. క్రిందిది: చూ, అధరము. 3; 4. ఊర్ధ్వభాగము: చూ, మీఁదు. 2; విణ. 5. వెనుకటిది: చూ, వెనుక. 1; 6. తరువాత: చూ, పిమ్మట; 7. ఇటుగడవాత: చూ, ఈవల. 2; 8. కొంతమంది: చూ, కొందఱు; 9. దగ్గఱనుండునది. [చూ, రాత్రి.

అపరరాత్రము. సం. వి అ. పుం. _అపరాత్రి:

అహఃప్రితుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

అపరస్వరము. సం. వి. అ. న. 1: చూ, అజస్రము; 2. గుంపుగూడినడచుట; విణ. 3. ఎడతెగని క్రియగలది: చూ, సతతము. 2.

అపరస్పరుఁడు. సం. విణ. అనేకులు చేరి చేయునట్టి పనిగలవాఁడు.

అపరాజయ. సం. వి. ఆ. స్త్రీ. వాయువేగము: చూ, వేగము. 3

అపరాజిత. సం. వి. ఆ. స్త్రీ. 1. గౌరి: చూ, పార్వతి. 1; 2. తక్కొలగి: చూ, వైజయంతి; 3. ఎఱ్ఱవిష్ణుక్రాంతి: చూ, విష్ణుక్రాంత; 4. నల్లవిష్ణుక్రాంతి: చూ, విష్ణుక్రాంత; 5. బ్రాహ్మి, బమ్మి*: చూ, సోమిద, 6. నల్లనేలగుమ్ముడు*: చూ, భూమికర్బూరపు; 7. ఈశానునిదిక్కు: చూ, హరిత్తు.

అపరాజితము. సం. వి. అ. పుం. ఇంద్రునితేరు. చూ, శకటము. 1; పా. 2. ఒకానొకవృత్తము. (ఉ.-న-న-ర-స-వ గణములుగలిగి తొమ్మిదవ యక్షరము యతిగాఁగల పదునాలుగవ ఛందస్సునందలి వృత్తము): చూ, వృత్తము. 1.

అపరాజితుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణుఁడు: చూ, విష్ణువు. 1; 2. ముక్కంటి: చూ, శివుఁడు; అం. 3. ఒకానొక రుద్రుఁడు: చూ, రుద్రులు; విణ. 4. అనిర్జితుఁడు, జయింపఁబడనివాఁడు: చూ, అజితుఁడు.

అపరాత్రి. మి. వా. వి.=అర్ధరాత్రము: చూ, రాత్రి.

అపరాతుల్యయోగిత. అం: చూ, అపరివిషమము.

అపరాద్ధపృషత్కుఁడు. సం. వి. అ. పుం. గురి తప్పి సెగసిన విలుకాఁడు. [ము.

అపరాద్ధము. సం. విశే. తప్పినది. చూ, అభిపన్న

అపరాధము. సం. వి. అ. పుం. 1 తప్పు: చూ, దోషము; పా 2. నేరము.

అపరాధి. సం. విశే. (స్త్రీ. ఈ. న.) తప్పు గలవాఁడు: చూ, వ్యాగసుఁడు 2.

అపరాలు. దే. వి. బ. పైరుధాన్యము, దక్షిణపుగాలి చేఁబండెడు పెసలులోనగు కాయధాన్యము: చూ, ధాన్యము.

అపరావృత్తినిలయము. సం. వి. అ పుం. వండి కొండ: చూ, పర్వతము.

అపరాసంగతి. అం. అలంకార భేదము: చూ, అలంకారము 3. (చూ, హేతువు. 2.)

అపరాహ్ణము. అం. కాలములు మూఁడింటిలో నొకటి: చూ, కాలములు. (దినము మూఁడు భాగములైనప్పుడు కడపటిభాగము అయిదు భాగములైనప్పుడు నాలవభాగము.)

అపరిమితము. సం. విశే. పరిమితము కానిది (పరిమితము=మితము.): చూ, అపార.

అపరిమితాయుర్దానము. పా. 120 సంవత్సరములకాలముకన్న నెక్కువకాలము జీవించుట.

అపరివిషమము. అం. అలంకార భేదము. చూ, అలంకారము. 3. (చూ, హేతువు. 2.)

అపరుఁడు. సం. వి. అ. పుం: చూ, తమ్ముఁడు.

అపరేద్యుః. సం. స, అన్య: చూ, మఱునాఁడు.

అపర్ణ. సం. వి. ఆ. స్త్రీ. 1. గౌరి: చూ, పార్వతి. 1; విశే. 2. ఆకులులేనిది; 3. అప్పు తీర్చినది.

అపలపింపు. సం. స. క్రి: చూ, మఱుఁగువెట్టు.

అపలభ. సం. వి. ఆ. స్త్రీ. ధారణాశక్తిగలబుద్ధి. మేధ: చూ, బుద్ధి.

అపలాపము. సం.వి.అ.పుం. 1. మొదటచెప్పిన మాటను కాదని వేఱువిధముగాఁ జెప్పుట, అటమటింపు: చూ, మఱుఁగుమాట; 2. సంబంధము: చూ, సంశ్లేషము.

అపవనము. సం. వి. అ. న. మనుష్యులువేసి పెంచినతోట ఆరామము: చూ, వనము. 2.

అపవర్కము. సం. వి అ. న. 1. ఓవరి అంతర్గృహము, లోగది: చూ, సదనము. 1; 2. అనేకవిధకాంతులుగల మేఘము: చూ, మేఘము. 1.

అపవర్గము. సం వి. అ. పుం. 1. ముక్తి: చూ, మోక్షము. 1; 2. ముగింపు: చూ, సమాప్తి; 3. దానము: చూ, వితరణము; 4. నెఱవేఱుట: చూ, సిద్ధి. 1.

అపవర్జనము. సం. వి. అ. న. 1. విడుపు. చూ, విమోచనము; 2. ముక్తి: చూ, మోక్షము. 1; 3. దానము, ఈవి: చూ, వితరణము; 4. ఆకాశము: చూ, వ్యోమము. 1; 5. సత్రము, అన్నదానగృహము. చూ, సదనము. 1.

అపవర్తనము. సం. వి. అ. న. మిక్కిలి తక్కువపనులనుండి మరలుట.

అపవాదము. సం. వి. అ. పుం. 1. దూఱు: చూ, నింద. 1; 2 ఆజ్ఞ: చూ, సెలవు; 3. నమ్మిక: చూ, విశ్వాసము; 4. సెమిల్లకలయిక: చూ, సంయోగము.

అపవాదుఁడు. సం. వి. అ. పుం: చూ, తెలుపలవాఁడు. [గ్యవధానము. 3.

అపవారణము. సం. వి. అ. న. మఱుఁగు: చూ,

అపవిత్రుఁడు. పా. ఆచమించునపుడు శిరస్సునుగాని కంఠమునుగాని కప్పుకొనినను, కచ్చె విడిచినఁగాని, జుట్టుముడి విరియఁబోసికొనిగాని, యజ్ఞోపవీతరహితుఁడైగాని యుండువాఁడు.

అపవిద్ధము. అం. 1. బాహుప్రచారములు పదింటిలో నొకటి: చూ, బాహుప్రచారములు; 2. కరణములు నూటయేనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

అపవిద్ధుఁడు. అం. తల్లిచేతఁగాని, తండ్రిచేతఁగాని, యుభయులచేతఁగాని విడువఁబడఁగా తెచ్చి పెంచుకొన్న కొడుకు, పుత్రులుపన్నిద్దఱిలో నొకఁడు: చూ, పుత్రులు.

అపవిష సం. వి. ఆ. స్త్రీ. అతివస*: చూ, విష.

అపవేష్టితకము. అం. హస్తపాణములు పండ్రెండింటిలో నొకటి: చూ, హస్తపాణములు.

అపశదుఁడు. సం. విణ. రూ-అపసదుఁడు: చూ, హీనుఁడు.

అపశబ్దము. సం. వి. అ. పుం. అపభ్రంశము. తొట్రుపుమాట: చూ, శబ్దము. 2.

అపశబ్దుఁడు. సం. విణ. వ్యాకరణవిరుద్ధముగ శబ్దించువాఁడు, గ్రామ్యవాది.

అపష్ఠువు. సం. వి. ఉ. పుం. 1. కాలము: చూ, సమయము. 1; విణ. 2. వాటము తప్పినది: చూ, ప్రతికూలము.

అపసంస్కృతము. సం. విణ. పదదోషములలో నొకటి. ఉదా.-దర్శనము, స్పర్శనము, అను శబ్దములను దరిశనము, స్పరిశనము అని వ్రాయరాదు. సంస్కృతశబ్దములందలి సంయుక్తవర్ణములను విడఁదీసి వ్రాయుటతప్పు. నైవేద్యము అనుదానిని నయివేద్యమనరాదు: చూ, పదదోషములు. (చూ, కావ్యదోషములు)

అపసదుఁడు. సం. విణ: చూ, రూ-అపశదుఁడు.

అపసధ్యము. అం. ఔపాసనాగ్ని, పంచాగ్నులలోనిది యొకటి: చూ, అగ్నులు. (చూ, వహ్ని. 1.) [విమోచనము.

అపసరణము. సం. వి. అ. పుం. విడుపు: చూ,

అపసరము. సం. వి. అ. పుం.— పై.—

అపసిల్లచేయు. వి. అ. క్రి: చూ, విసర్జించు.

అపసిల్లు సం. అ. క్రి. తొలఁగు: చూ, విరియు. 5.

అపసర్జనము. సం. వి. అ. న. 1. విడుపు: చూ, విమోచనము; 2. దానము: చూ, వితరణము; 3. చంపుట: చూ, వధము.

అపసర్పుఁడు. సం. వి. అ. పుం. చారుఁడు: చూ, వేగువాఁడు.

అపసవ్యజానువు. అం. మల్లశాస్త్రమునందలి ప్రచారములు ముప్పదిరెండింటిలో నొకటి: చూ, ప్రచారములు.

అపసవ్యము. సం. విణ. 1. దక్షిణభాగము. కుడి: చూ, వలపల (చూ, వాఁత్తు.); 2. వాటముతప్పినది: చూ, ప్రతికూలము.

అపసారము. సం. వి. అ. పుం. తలఁగుడు: చూ, విమోచనము.

అపసృతము. అం. పార్శ్వక్రియలయిదింటిలో నొకటి: చూ, పార్శ్వక్రియలు.

అపస్కరము. సం. వి. అ పుం. నొగకాఁడి బండికన్ను మొదలయిన రథావయవము చూ, రూ-అపస్కరము. 2.

అపస్నాతుఁడు. సం. విణ. చావునిమిత్తము స్నానముచేసినవాఁడు; పుత్రాదులచేత సంస్కారార్థమై స్నానముచేయించఁబడిన శవము పేళ్లఁ నుబోధినీకారుఁడు: చూ, మృతస్నాతుఁడు.

అపస్నానము. సం. వి. అ. న చావునిమిత్తమయిన స్నానము: చూ, స్నానము. 1.

అపస్మారము సం. వి అ. పుం. 1. మోహా[illegible] ఖాలచేఁగలిగెడి యాశేశము: చూ, అపస్మృతి. 1; 2. తిఱువుమఱువుమాటల రోగము: చూ, రోగము. 1.

అపస్మారి. సం. విశే. (న. ఈ. న.) అపస్మారము కలవాఁడు: చూ, మూర్ఛితుఁడు. 2.

అపస్మృతి. సం. వి. ఇ స్త్రీ. 1: చూ, అపస్మారము; అం. 2. సంచారి (రి) [illegible]

[illegible]యష్పదిమూఁడింటిలో నొకటి (విస్మృతి, మఱపు.- ఓచెలులార! మన చెలికత్తెకు [illegible] వేశించెను. కావున హితము [illegible] నామంబు [illegible] యత్నం [illegible] మడువుచే [illegible] దవా!)' చూ, సంచారి(రి)భావములు.

అపస్వరము. సం. వి. అ. పుం. స్వరస్థానము తప్పఁజెప్పిన స్వరము. చూ, స్వరము 2.

అపహాంతిహాము. సం. వి. అ. పుం. ఎద్దు (యు.- అపహాంతిహాము.)' చూ, వృషభము. 1.

అపహాము. సం. విశే. చెఱుచునది.

అపహరణము. సం. వి. అ. న. చూ, ముచ్చిలి

అపహరించు. సం. స. క్రి. చూ, ముచ్చిలించు. [చూ, ముచ్చు. 1.

అపహర్త. సం. విశే. (బు. కా. బు) దొంగ.

అపహసించు. సం. అ. క్రి. 1. [illegible] చూ, [illegible]రించు. 3, స. క్రి. 2. [illegible] [illegible]క్కరించు. 3.

అపహసితము. సం. వి. అ. న. [illegible] (ఇది [illegible] ము.): చూ, హాస్యము. 1.

అపహస్తము. అం. [illegible] చూ, గతిబంధము.

అపహారము. సం. వి. అ. పుం. 1. దొంగతనము: చూ, ముచ్చిలి; 2. తగ్గుదల: చూ, వెలితి. 2; 3. కీడు: చూ, హాని.2; 4: చూ, మొసలి; 5. జోడము: చూ, వ్యవహారము.4; 6. గుజ్జుపుమాతి చేఁప: చూ, మత్స్యము.1.

అపహారుఁడు. సం. వి. అ. పుం: చూ, అపహర్త. [సితము.

అపహాసము. సం. వి. అ. న: చూ, అపహ

అపహాస్యము. సం. వి. అ. న.—పై.—

[illegible]తము. సం. విశే. దొంగిలింపఁబడినది: చూ, ఉపాత్తము. 2. [గము. 1.

అపహృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, అపహా

అపహ్నవము. అం. 1. ఒక యర్థాలంకారము. ఉపమేయవస్తువును గాదని యుపమానము నే చెప్పుట: చూ, అలంకారము. 3; 2. చెలిమి: చూ, స్నేహము. 1; 3. అపలాపము, నిజము నుదాఁచుట: చూ, మఱుఁగుమాట. (చూ, [illegible] .2.)

అపహ్నుతి. అం. ఒక యర్థాలంకారము: చూ, అపహ్నవము. 1. (పోలుపు .2)

అపాంక్తేయుఁడు. సం. విశే. 1. పంక్తియందు భుజింపఁదగనివాఁడు. చూ, అపాత్రుఁడు; పా 2. [illegible] శాస్త్రనిషిద్ధమని [illegible] వివాహమాడిన [illegible]. చూ, బ్రాహ్మణుఁడు.

అపాంగము. సం. వి. అ. పుం 1. కడకన్ను: చూ, నేత్రము. 1, 2. బొట్టు: చూ, [illegible] 1; విశే. 3. అంగహీనుఁడు: చూ, అంగహీనము.

అపాంపతి. సం వి. ఇ. పుం: చూ, సముద్రము.

[illegible] పా. [illegible]సులలో నొకటి: చూ, [illegible] ములు. [illegible]

అపాకృతము. సం. విశే. [illegible] చూ,

అపాచి. సం. వి. ఈ. స్త్రీ 1. [illegible], [illegible] చూ, [illegible] (చూ, దిక్కు); 2 పడమటిదిక్కు. రూ- అవాచి: చూ, దిక్కు.

అపాత్రము సం. వి. అ. న చూ, [illegible]ము.

అపాత్రము. సం విశే: చూ, అనర్హము

అపాత్రుఁడు. సం. విశే: చూ, అనర్హుఁడు

అపాదానము. సం. వి. అ. న. 1. ఎడఁబాటు [illegible] పాయునో అది; అం. 2 కారక [illegible] టిలో నొకటి: చూ, కారకములు. అపాదానము= రెండువస్తువులలో నొకవస్తువు విడిపోగా నొక్కటి స్థిరముగానున్నది. మఱియు:-

భయము, జుగుప్స, పరాజయము, ప్రమాదము, గ్రహణము, భవనము, త్రాణము, విరామము, అంతర్ధి, వారణము ఇవి కేనివలన వచ్చెనో యది యపాదానమగును. అపాదానార్థమునఁ బంచమియగు - చెట్టువలనఁ బండువడెను — ఇచటఁ బండువిడిరాఁగా నక్కడ నిలిచియున్నది చెట్టు కావున నది యపాదానము. శత్రువలన భయము.— ఇచట భయము శత్రువివలనఁ గలిగినది గావున శత్రు వపాదానము. సంసారమువలన జుగుప్స — (ఏవగింపు) ఇచట జుగుప్స సంసారమువలన గలిగినది గావున సంసారమపాదానము. వైరివలనఁ బరాజయము.— ఇచట వైరి అపాదానము శక్తివలనం బ్రమాదము — ఇచట శక్తి యపాదానము గురువువలన విద్య గ్రహించెను.— ఇచట గురువు అపాదానము. హిమవత్పర్వతమువలన గంగ పుట్టినది.—ఇచట హిమవత్పర్వత మపాదానము. రాముఁడు రాక్షసులవలన యజ్ఞమును రక్షించెను.— ఇచట రాక్షసు లపాదానము. వాఁడు చేమవలన విరమించెను — ఇచట చేమ యపాదానము. కృష్ణుఁడు తల్లిచేనఁ డాఁగెను.— ఇచటఁ దల్లి యపాదానము రాముఁడు దెబ్బలవలన సేనల వారించెను — ఇచట దెబ్బ యపాదానము. ఈ యర్థాదులు వచ్చినపుడు విధించిన పంచమి హేత్వర్థమంగు వచ్చునని తాత్పర్యము.

అపానము. సం. వి. అ. న. ఊపిరి లోనికిఁ దీయుట, నిశ్వాసము, నిట్టూర్పు : చూ, వాయువు.

అపానము. సం. వి. అ. పుం. 1: ముడ్డి; అం 2. మూడిగాలి, పంచవాయువులలోనొకటి. చూ, వాయువు; 3. ప్రాణములయిదింటిలో నొకటి: చూ, ప్రాణములు.

అపామార్గకము. సం. వి. అ. పుం. తుమ్మ *: చూ, ఖిట్టదిరము.

అపామార్గము. సం. వి. అ. పుం. 1. ఉత్తరేణి*: చూ, శైఖరికము; 2. ఎఱ్ఱయుత్తరేణి *: చూ, శైఖరికము. [హాని. 2.

అపాయము. సం. వి. అ. పుం. కీడు: చూ,

అపావారము. సం. వి. అ. పుం. చూ, సముద్రము.

అపారము. సం. వి. అ. న. 1. ఇద్దరి: చూ, ఈవల; 2. తుదిలేని లెక్క: చూ, అసంఖ్యము; విశే. 3 తుదిలేని లెక్కగలది, మేర లేనిది, దరిలేనిది: అనంతము, అనవధి, అత్యంతము; (తె. వ)—అబ్ధము.

అపారుఁడు సం. విశే. తుదిలేనివాఁడు చూ, అంతరహితుఁడు.

అపార్ధము. సం. అర్థదోషములలో నొకటి. చూ, అర్థదోషములు (చూ, దోషములు)

అపావృతము సం. విశే. 1 కప్పఁబడినది: చూ, పరిచ్ఛన్నము 2. విప్పఁబడినది, విడువఁబడినది చూ, విఘటము.

అపావృతుఁడు. సం. విశే. చూ, స్వతంత్రుఁడు.

అపాశ్రయము సం. వి. అ. పుం. 1. ఒఱగు దిండు. చూ, సోఁడు; విశే. 2. ప్రాపుపోయినది.

అపాశ్రయుఁడు. సం. విశే. ఆశ్రయరహితుఁడు, ప్రాపుపోయినవాఁడు. [వధము.

అపాసనము. సం. వి. అ. న. చేంపుట: చూ,

అపాస్తము. సం. విశే. నివర్తింపఁబడినది, మఱలఁబడినది: చూ, నివర్తితము.

అపి. సం. అవ్య. 1: చూ, అవధారణ; 2. వేఱనవాని నొకటిగా ప్రోగుచేయుట: చూ, సముచ్చయము. 2; 3. ప్రశ్నార్థకము: చూ, ప్రశ్నము; 4. సంశయార్థకము: చూ, సంశయము; 5. కలపోయుట: చూ, సంభావనము,

...: నిర్బంధము: చూ, బలాత్కారము; 7. మఱుఁగు: చూ, వ్యవధానము. 3; 8. ఏకకాలిక ... కము: చూ, ఏకమ్ 2; 9. పదార్థము: చూ, వస్తువు; 10. సార్థకము: చూ, నిశ్చయము; 11. గ్రంథభాగవిశేషము: చూ, సర్గము. 1; 12. వెలుఁగు చూ, వెలుగును. 1, 13. మూగవానిచేష్ట; ఉప. 14. "[illegible]" యను ఉపసర్గతోఁ జేరిన శబ్దములు — అపనర్థము, అపిధానము.

అపిధానము. సం. వి. అ. న. 1. మఱుఁగు: చూ, వ్యవధానము. 3, ఉప 2. (ఇచేట "అప" అనునది ధాత్వర్థమును "కప్పు" అనునర్థమునకు మార్చినది.)

అపినద్ధము. సం. విణ 1. కట్టఁబడినది. (వస్త్రము.) చూ, వస్త్రము; 2. తొడుగఁబడినది. (కవచము): చూ, వారవాణము; ఉప. 3. (ఇచేటనర్థమైనది.)

అపిధవము. సం. వి. అ. పుం తిరస్కారము చూ, వహేలనము.

అపుఁడు. సం. వి. అ. పుం. ఎనమండ్రువసువులలోనొకఁడు: చూ, వసువులు (రూ-అపువు.)

అపుడు. ద్వ. వి. ఏ. 1. ఆకాలము. రూ-అప్డు చూ, రూ-అప్పుడు; ఒ. 2. — పై —

అపుణ్యము. సం. విణ. పుణ్యముకానిది. చూ, పాపము. 1.

అపుత్రవంతుఁడు. సం. విణ. బిడ్డలులేనివాఁడు: అనపత్యుఁడు, అపుత్రుఁడు.

అపుత్రుఁడు. సం. విణ. — పై. —

అపునర్భవము. సం. వి. అ. పుం. ముక్తి: చూ, మోక్షము. 1.

అపురూపము. వై. ఒ. = అపూర్వమ్. మునుపు లేనిది; కళా. 6, అ. 217: చూ, క్రొత్త. 2.

అపుష్టార్థము. అం. పదదోషములు పదునేడింటిలో నొకటి: చూ, పదదోషములు. (ప్రస్తుతోపయోగము లేనిప్రయోగము.) ఉదా.- [illegible] అనగా [illegible] [illegible] చెంపెనని యర్థము. ఇచేట "[illegible]" అను [illegible] ఇట్లు చెప్పుట ... [illegible] గాపుష్టార్థము (కు. పు.): చూ, పదదోషములు. [వే. శి.

అపుష్పము. సం. వి. అ. పుం అత్తి: చూ,

అపృష్టపరిహారణము. అం. మల్లశాస్త్రపరిహారములు ముప్పదిరెండింటిలో నొకటి: చూ, పరిహారములు. [ధ. శ్య. ము.

అపూపము. సం. వి. అ. పుం. — అప్పము: చూ,

అపూపకము. సం. వి అ. పుం. — పై —

అపూపికుఁడు. సం. విణ. పిండివంటలు చేయువాఁడు: చూ, వంటవాఁడు.

అపూర్ణి. సం. వి. ఇ. స్త్రీ. పరిపూర్ణముగానిది: చూ, అసంపూర్ణము.

అపూర్ణము. సం. విణ. 1. — పై. —; అం. 2. వాక్యదోషము లిరువదినాలుగింటిలో నొకటి: చూ, వాక్యదోషములు. ఉ. వాక్యము క్రియాన్వయంబుల సరిపోనియెడల నపూర్ణము "తమదేశముపరదేశీయుని గొలఁదోలు" "తమదేశమునుండి విదేశీయులఁ బాఱఁదోలు." అనివ్రాసినవాని యభిప్రాయము.

అపూర్వము. సం. విణ: చూ, అపురూపము,

అపూర్వవాది. సం. వి. స. పుం. మీమాంసశాస్త్రము తెలిసినవాఁడు: చూ, మీమాంసకుఁడు. [చూ, వి. లు.

అపూర్వవిధి. అం. విధులు మూఁడింటిలోనొకటి:

అపృచ్ఛోత్తరన్యాయము. పా. అడుగకుండ జవాబుచెప్పుట తప్పు అనురీతి.

అపేక్ష. సం. వి. ఆ. స్త్రీ. 1. ఇచ్ఛ: చూ, వాంఛ; 2. అధికమైనకోరిక: చూ, వాంఛ.

అపేక్షణీయము. సం. విణ. కోరఁదగినది: చూ, వాంఛనీయము. [వాంఛించు.

అపేక్షపడు. మి. అ. క్రి. అక్కఱపడు: చూ,

అపేక్షపెట్టు. మి. స. క్రి :చూ, ఆసపెట్టు.

అపేక్షించు సం. స. క్రి. కోరు: చూ, వాంఛించు. [వాంఛితము.

అపేక్షితము. సం. విణ. కోరఁబడినది: చూ,

అపేక్ష్యము సం. విణ. కోరఁదగినది: చూ, వాంఛనీయము. [చనము.

అపేలము. సం. విణ. తొలఁగినది: చూ, విమో

అపైశునము. సం. వి. అ. న. న్యాయబుద్ధి: చూ, సత్యము. 1.

అపోగండఁడు. సం. వి. అ. పుం. 1. రూ-ఆపోగండఁడు. పాలపాపఁడు: చూ, శిశువు; విణ. 2. చొట్టపోయిన శరీరముగలవాఁడు. అంగవికలుఁడు: చూ, లేవఁజాలనివాఁడు; 3. పలులుగలవాఁడు: చూ, రూ-ఆపోగండఁడు.

అపోటకి. సం. వి. ఈ. స్త్రీ. మట్టుబచ్చలి: చూ, బచ్చలి.

అపోసానము. వై. వి.=ఆపోశనమ్. భోజనమప్పుడు పుడిసిట జలముపోసికొని మంత్రపూర్వకముగాఁబుచ్చుకొనుట, రూ-ఆపోసనము-ఆపోసనము-ఆపోసము చూ, శుద్ధాచమనము.

అపోహము. సం. వి అ పుం లేనిది ఊహించుట; ఊహించుట: చూ, యోచన.

అప్డు చూ, రూ-అపుడు. [ధేనువు.

అప్తువు. సం. వి. ఉ. స్త్రీ. యజ్ఞపసువు: చూ,

అప్తార్యామము, అం. సోమయజ్ఞము లయిదింటిలో నొకటి. చూ, సోమయజ్ఞములు.

అప్ప. వై. వి. 1.—అమ్బికః. రూ-అప. తండ్రి. అచ్చ. యయ, కాం. 65: చూ, పితరుఁడు; 2.= అమ్బా. రూ-అప, తల్లి: చూ, మాత. 1; 3. అక్క, రూ-అప: చూ, జ్యేష్ఠ. 4; 4. అన్న: చూ, జ్యేష్ఠుఁడు. 1; వై. అవ్య. 5. ఆశ్చర్యమును తెలుపును. రూ-అప్పా. ఆమ్రేడితమందు అప్పప్ప. సా. 1, ఆ. 81: చూ, వింత. 1.

అప్పఁగించు. వై. స. క్రి.=అర్పణ: చూ, వశము అగు; 2 =అర్పించు. పదిలముగా కాపాడుమని యొప్పగించు: చూ, ఒప్పగించు.

అప్పగింత వై. వి.=అర్పణమ్: చూ, ఒప్పగింత.

అప్పచి వై. వి. రూ-అప్పచ్చి. అపూపమను భక్ష్యము: చూ, భక్ష్యము.

అప్పవిలు దే. వి. బ. రూ-అప్పచ్చిలు చంద్రి. 2, ఆ. 6: చూ, బాలక్రీడ.

అప్పచ్చిలు. దే. వి. బ.—పై.—

అప్పటము. దే. విణ. తేటనది: చూ, పరిశుద్ధము.2.

అప్పటి. దే. అవ్య. పునర్గ్రహకము: చూ, పండితము.

అప్పడము. వై. వి. అప్పటా. ఒకభక్ష్యము. శశా. 7, ఆ. 81: చూ, పత్యము.

అప్పణ. వై. వి.—అర్పణ. రూ-అప్పన, ఆజ్ఞ: చూ, సెలవు. [వరుణుఁడు. 1.

అప్పతి. సం. వి. ఇ. పుం. నీటిఱేఁడు చూ,

అప్పన. వై. వి. 1. అర్పణ: చూ, రూ-అప్పణ. శుక 2, ఆ. 215, 2 పన్ను: చూ, పిస్తు.1.

అప్పనము. వై. వి. 1. రూ-అప్పన, పన్ను: చూ, పిస్తు 1; 2. కట్నము, కానుక: చూ, లంచేము; 3 = అర్పణమ్. అప్పగింత: చూ, ఒప్పగింత. వా. 4. ఉచితము. "అప్పనపు మెతుకులుతిన్నాను."

అప్పనసేయు. వై. స. క్రి. 1. (అప్పనము + సేయు) చెప్పు: చూ, పంచించు; 2. అప్పగించు: చూ, వశపఱచు.

అప్పము. అం. 1. అష్టవసువులలో నొకటి: చూ, వసువులు; వై. వి. (1)=అపూపః. గుడాపూపమను భక్ష్యము: చూ, భక్ష్యము.

అప్పళము. వై. వి. 1.—అర్పటః. రూ-అప్పడ

ము: చూ, ధత్యము; 2. అప్పాళి. అప్పళింత. చూ, చేఅపు. 1; 3. వేగిరము: చూ, వేగము. 3.

అప్పళములు. నై. వి బ: చూ, బాలక్రీడ.

అప్పళించే. నై. స. క్రి 1. తాఁకు: చూ, స్పృశించే; 2. కప్పు. స్వా. 5, ఆ. 85: చూ, మూయు. 1; 3. వేఁచే: చూ, పరిపాలించే, 4. ఆక్రమించే చూ, మొగరించే; 5. గ్రహించే. నై. 6, ఆ. 133 చూ, పుచ్చుకొను; 6 తిరిపాపనొత్తు. ఉ, రా. 6, ఆ 207 చూ, పాత్రము. 4; 7. మన్నులోనగువానిని ఒకముగా పూయు నై. 2, ఆ 141 చూ, పూయు; నై అ క్రి. 8 ఉత్సాహించే, సమకట్టు. చూ, యుత్నించే [చే-పు

అప్పళింత. నై. వి. -ఆస్ఫాలనము. చేప్పట చూ,

అప్పసము. దే. అవ్య 1 ఎల్లప్పుడు. శుక. 1 ఆ. 339: చూ, సతతము. 2; వి. 2. మను ష్యులచేరఁ ద్రిప్పఁబడిన చిన్న నీటికాలువ: చూ, నది.

అప్పా. నై. అవ్య రూ-అప్ప. ఆశ్చర్యార్థకము. రా, వి. 1, ఆ. 59: చూ, వింత. 1.

అప్పాటున. దే. అవ్య. రూ-అపాటున: చూ, డబ్బాటు.

అప్పాదులు. పా. అప్పాదులకు నడియగు. ఉదా. అప్ప-అప్పన, ఉజ్జి-ఉజ్జెన. మొ.

అప్పిచ్చినవాఁడు. అం. 1. గయాపిండదానార్హులు ముప్పదిమూడుమందిలో నొకఁడు. చూ, గయాపిండదానార్హులు; 2. చూ, ఋణదాత.

అప్పిచ్చే. ద్వ. స. క్రి; చూ, బదులిచ్చే.

అప్పిత్తము. సం. వి.అ. న. అగ్ని చూ, వహ్ని.1.

అప్పీలు. వా. వి. క్రిందికోర్టు తీర్పుపై పైవ్యాయ పథవారి తీర్పునకై విన్నపము.

[illegible] సం. వి. స్త్రీ. బ. 1. జలము: చూ, నీ లము; దే. వి. (1) అప్పు: చూ, బాకీ. 2; అం. 3. ద్రవ్యములు తొమ్మిదింటిలో నొకటి; చూ, ద్రవ్యములు; 4. మూర్తులు ఎనిమిదింటిలో నొకటి: చూ, మూర్తులు; 5. పంచభూతములలో నొకటి: చూ, పంచభూతములు.

అప్పుడప్పుడు. ద్వ.వి.స (అప్పుడు + అప్పుడు) చూ, ఎడపదడప.

అప్పుడు. ద్వ. వి. ఏ (అ + పొద్దు.) 1. ఆ కాలము. సప్తమ్యర్థకాలవాచకము... అంకె, అపుడు-రూ-అప్డు; ప్రి. 2 — పై —

అప్పుడే వా. వి. 1 చూ, ఇప్పుడే; 2. అంతకు ముందే; 3 ఆవెంటనే.

అప్పుతాకే. మి.వి. ఆకాశము చూ, వ్యోమము.1.

అప్పుపడు. దే. అ. క్రి రూ-అప్పువడు: చూ, ఋణపడు. [చూ, అష్టకష్టములు.

అప్పుపడుట. అం. అష్టకష్టములలో నొకటి

అప్పుపుచ్చుకొను. అం. వివాదములు పదునెనిమిదింటిలో నొకటి. చూ, వివాదములు.

అప్పుయిచ్చే. దే. స. క్రి చూ, ఋణమిచ్చే.

అప్పులకాఁపు. దే. వి. అప్పుపుచ్చుకొన్నవాఁడు: చూ, ధనగ్రాహకుఁడు.

అప్పులపోశు. దే. వి.— పై.—

అప్పులవాఁడు. కే. వి. అప్పిచ్చినవాఁడు చూ, ఉత్తమర్ణుఁడు.

అప్పువడు. దే. అ. క్రి: చూ, రూ-అప్పుపడు.

అప్పువిడుదల. ద్వ. వి చూ, పిగణన ము.

అప్రికాశము. సం. వి. అ. న. అగ్నిజిహ్వ, కానరానిచుక్క, బొమ్మచుక్క: చూ, నక్షత్రము. 1.

అప్రికాఖండము. అం. దానకీనును దగ్గరగా, కొండలేని దేశము, నిర్మలమైన నీటి, పొలాలులేని సుక్క, కమలములేని కొలను, కాలువలేని భూమి, కొండలేని గ్రామము, పగడములేని యాఁడది, చెట్టులేని యూరు.(?)

అపరికృతానేకవిషయశ్లేషము. అం. ఒకానొక అలంకారము: చూ, అలంకారము. 3 (చూ, హేతువు 2.) [చూ, స్వస్తము. 2.

అపరిగుణము. సం. విశే. వ్యాకులతఁబొందినది

అపరిగతాళము. సం వి.అ. పుం: చూ, నాగము.2.

అపరిపత్తి. సం వి. ఇ. స్త్రీ. ఏమియుఁగానఁ చేయరాకపోవుట [బన్నము. 2

అపరిశిష్ట. సం వి. అ. స్త్రీ. అగౌరవము చూ,

అపరిహాతము. సం. విశే. నాశములేనిది చూ, శాశ్వతము.

అపరిత్రీతము. అం. (అపరిత్రీతకము) పదదోషములు పదునేడింటిలో నొకటి: చూ, పద దోషములు. (శాస్త్రపురాణాదులలోని మాటలువాడుట.) ఉ. పరిమాణంబు విష్ణు రక్షించెను గాక పరిమాణము విష్ణునామపర్యాయంబుగా విష్ణుసహస్రనామ శ్లోకంబునఁ గలదు. కావుననిది యెల్లరకు సుబోధకము గామియె నిషేధించుటకుఁ గారణము.(ఉ॥ద॥) (చూ, కావ్యదోషములు.) [కంచుమించు. 2.

అపరిత్యక్తము. సం. విశే. కనుపించేది: చూ,

అపరిత్యక్తవిజయజ్ఞానము. అం. అభిజ్ఞలాఱింటిలోనొకటి: చూ, అభిజ్ఞలు.

అపరిధానము. సం. వి.అ. న. పరిధానము కానిది అంగము, అప్రాగ్ర్యము, ఉపసర్జనము, గుణము.

అపరిమాణము. సం. వి. అ. న. తప్పుపరిమాణము, పరిమాణము చేసి తప్పుచెప్పిన నేరము: చూ, నేరము. [చూ, వేలుపు.

అపరిమేయుఁడు. సం. వి. అ. పుం: దేవుఁడు:

అపరియుక్తము. అం. పదదోషములు పదునేడింటిలో నొకటి: చూ, పదదోషములు. (కవులు పరియోగించనిది.) ముద్దిమున్నగు నీచజనులచే వాడఁబడుశబ్దములను బ్రయోగింపరాదు. ముద్దివిషయమై చెప్పవలసివచ్చినప్పుడు తదర్థబోధకమగు పిఱుఁగుశబ్దమును ప్రయోగింపవలెను. బూతులు కావ్యరచనయందుపయోగింపరాదు సంభోగాదళర్థములకు వెనుకగా బ్రాహ్మలింద్యములు (ఉ॥ద): (చూ, కావ్యదోషములు)

అపరియోజకము. సం. విశే: చూ, వ్యర్థము; అం. 2. పదదోషములు పదునేడింటిలో నొకటి. విశేషములేకుండుట: చూ, పదదోషములు. (చూ, కావ్యదోషములు) [పకుఁడు.

అపరియోజకుఁడు. సం. విశే: చూ, నిష్ప్రయో

అపరియోజనము. సం. విశే: చూ, అపరియోజకము. [పాటు.

అపరివృత్తి. సం వి. ఇ స్త్రీ: చూ, మరలఁ

అపరిశస్తము. సం. విశే: చూ, ఓగు.

అపరిసక్తనిషేధన్యాయము. పా. వెనుకటి గ్రంథమువలన నెద్దియేని యొకటి సంబంధములేని స్థలమందుఁగూడ బ్రసక్తించినప్పుడు దానిని నిషేధింపవలయును గాని ప్రసక్తించేదిని నిషేధింపఁగూడదను ఎట్లనిన.—ప్రాతఃకాలంబునఁబువ్వులు వికసించును. అనువాక్యముచే, నెల్లపూవులు వికసించుట చెప్పఁగాఁగలువపువ్వులకుఁగూడ వికాసము ప్రసక్తించినది. కావునఁ గలువలు వికసించవని నిషేధించవలయును. ఇది ప్రసక్తనిషేధము. చీఁకటి తెల్లగానుండదు. అని చెప్పుట అప్రసక్తనిషేధము అనురీతి.

అపరిసిద్ధము. వా. సం. విశే. పరిసిద్ధముకానిది.

అపరిసిద్ధి. సం. విశే: చూ, రహస్యము.

అపరిసిద్ధోపమము. అం. అర్థదోషములు పదునెనిమిదింటిలోనొకటి: చూ, అర్థదోషములు.

అపరిస్తుతతుల్యయోగిత. అం. ఒకానొక అలంకారము: చూ, అలంకారము. 3. (చూ, హేతువు. 2.) (ఇట్లు అపరిస్తుత పరికల్పన అపరిస్తుతపరిసంగము.)

అప్రస్తుతప్రసంగము. అం. 1. —పై.—; 2. వి. అ. పుం. సంబంధములేని సంభాషణ: చూ, అధికప్రసంగము.

అప్రస్తుతము. సం. విణ. సంబంధము లేనిది: చూ, అసంగతము. 2. [చూ, భూమి. 1.

అప్రహతము. సం. విణ. దున్ననిది. (నేల):

అప్రాకృతము. సం. విణ. 1. చేయఁబడినది: చూ, ఉపసంపన్నము. 1; 2. విధింపఁబడినది: చూ, [illegible]; 3. అపూర్వమగు బంగారము, మంచిబంగారము, [illegible] చూ, లోహము 1.

అప్రాకృతుఁడు. సం. విణ. చూ, [illegible]

అప్రాగ్ర్యము. సం. [illegible] చూ, [illegible]ధానము.

అప్రా[illegible]. సం. వి. ఇ. స్త్రీ. చూ, [illegible].

అప్రాణిద్యూతము. అం. [illegible], [illegible] [illegible] [illegible].

అప్రాప్యము. సం. విణ. [illegible] చూ, వెక్కసము. 3.

అప్రాప్తి. సం. వి. ఇ. స్త్రీ. —పై—

అప్రామాణికుఁడు. సం. విణ. ప్రామాణికుఁడు కానివాఁడు.

అప్రావృతము. సం. విణ 1. తెరచి: చూ, స్వతంత్రము; 2. చేట్టుకొనఁబడినది: చూ, సంవృతము; 3. విధింపఁబడినది: చూ, విహితము. [డు.

అప్రియుఁడు. సం. విణ: చూ, అపాంక్తేయుఁడు.

అప్రియము. సం. విణ. ప్రియముకానిది: చూ, వ్యళీకము. 1.

అప్రీతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రీతిలేమి: చూ, క్రోధ. 2; విణ. 2. ఇష్టముకానిది : చూ, [illegible]. 2.

అప్లుతము. అం. మల్లశాస్త్రమునందలి ప్రచారములు ముప్పదిరెండింటిలో నొకటి: చూ, ప్రచారములు.

అప్సర సం. వి. స. స్త్రీ.= అచ్చర. రూ- అప్సరస: చూ, అచ్చర.

అప్సరస. సం. వి. స. స్త్రీ. —పై —

అబ్బరము. సం. వి అ. పుం. చేఁప: చూ, మత్స్యము. 1.

అబ్జము సం వి. అ. న చూ, అంభోజము.

[illegible] సం వి. ఆ. స్త్రీ. [illegible]: చూ, [illegible].

అ[illegible]ము. సం. [illegible] న. 1. [illegible] [illegible] ([illegible]) [illegible] చూ, [illegible] 1, 2. [illegible] చూ, [illegible]. 3.

అ[illegible]ము సం వి అ. పుం 1 చూ, [illegible]; 2. [illegible]

[illegible] [illegible]. 4.

[illegible] —[illegible]— [అగప.

[illegible] చూ, [illegible]

[illegible]ము సం [illegible] 1. [illegible] 6, ఆ. 36 చూ, [illegible]; వి 2 [illegible] [illegible] చూ, [illegible]. 2. (చూ, [illegible]) [ముఖుఁడు.

అబద్ధముఖుఁడు. సం. విణ. [illegible] చూ,

అబల. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడుది: చూ, స్త్రీ; విణ. 2. బలములేనిది. చూ, అశక్తము. 2 [2: చూ, దుర్బలుఁడు.

అబలుఁడు. సం. విణ. 1: చూ, నిస్సారుఁడు;

అబాంధము. సం. విణ. అడ్డుపాటులేనిది: చూ, నిరర్గళము.

అబాధకము. సం. విణ —పై.—

అబాధకుఁడు. సం. విణ. 1. అడ్డంకిలేనివాఁడు: చూ, నిరర్గళుఁడు; 2: చూ, శాంతుఁడు.

అబాధము. సం. విణ: చూ, రూ- అబాంధము.

అబిసీలు. దే. వి. బ. వాహ్యాళి, వేడుకగా తిరుగట. చంద్రాం. 4, ఆ. 192: చూ, విహారము. 1.

అబ్జ. సం. వి. ఆ. స్త్రీ. 1. లచ్చి: చూ, లక్ష్మి. 1; 2. సురాభేదము: చూ, సుర. 1.

అబ్జజుఁడు. సం. వి. అ. పుం. నలువ: చూ, బ్రహ్మ. 1.

అబ్జదళము. సం. వి. అ. న. చూ, తామరరేకు.

అబ్జబాంధవుఁడు. సం. వి. అ. పుం: చూ, [సూర్యుఁడు

అబ్జభవుఁడు. సం. వి. అ. పుం: చూ, అబ్జజుఁడు.

అబ్జము. సం. వి. అ. న. 1. చూ, అంభోజము 1; 2: చూ, అంభోజము. 2; 3. ఉప్పు: చూ, లవణము. 1, పుం, న. 4. శంఖము: చూ, సంకు 1; పుం. 5. ఎఱ్ఱగన్నేరు *: చూ, హయమారకము; 6: చూ, అర్బుదము. 1: 7. నీరుప్రబ్బలి *: చూ, ప్రబ్బలి; 8. ము[illegible] *: చూ, రాజకశేరుక.

అబ్జయోని. సం. వి. ఇ. పుం. నలువ: చూ, [బ్రహ్మ. 1.

అబ్జవాహనుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

అబ్జారి. సం. వి. ఇ. పుం. చేందమామ: చూ, హిమాంశువు.

అబ్జుఁడు. సం. వి. అ. పుం. 1. —వై.—; [2. వైద్య: చూ, వైద్యుఁడు.

అబ్దము. సం. వి. అ. పుం. 1. ఏఁడాది: చూ, సంవత్సరము; 2. అద్దము: చూ, ముకురము; 3. కొండ: చూ, పర్వతము; 4. ఒకానొక కొండ: చూ, పర్వతము; 5. తుంగ *: చూ, తృణము. 1; 6. మబ్బు: చూ, మేఘము. 1; 7. కుండ: చూ, భాండము. 3.

అబ్దుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2: చూ, సూర్యుఁడు.

అబ్ధి. సం. వి. ఇ. పుం. 1: చూ, సముద్రము; 2. కొలను. చూ, సరస్సు. 1; 3. ఏఱు: చూ, నది; న. 4: చూ, నాలుగు.

అబ్ధికఫము. సం. వి. అ. పుం. సముద్రపు నుఱుఁగు: చూ, ఫేనము.

అబ్ధిజ. సం. వి. ఆ. స్త్రీ. లక్ష్మీదేవి: చూ, [లక్ష్మి. 1.

అబ్ధిజము. సం. వి. అ. న. 1. కల్పవృక్షము: చూ, వేలుపుఁజెట్టు; 2. ఉప్పు: చూ, లవణము. 1.

అబ్ధిజుఁడు. సం. వి. అ. పుం. 1. వైద్య: చూ, వైద్యుఁడు; 2. చూ, అబ్జారి; 3. రాహువు, తలగాము. చూ, రాహువు. 1-2; 4 చూ, సూర్యుఁడు.

అబ్ధినవనీతము. సం. వి. అ. న. అమృతము: [చూ, సుధ. 1.

అబ్ధినవనీతుఁడు. సం. వి. అ. పుం: చూ, అబ్జారి.

అబ్ధిఫల్గుము. సం. వి. అ. పుం. పగడము: చూ, రత్నము. 1.

అబ్ధిమేఖల. సం. వి. ఆ. స్త్రీ. పుడమి: చూ, [భూమి. 1.

అబ్ధివధువు. సం. వి. ఉ. స్త్రీ. 1. ఏఱు: చూ, నది.

అబ్బ. దే. వి. 1.=అమ్మకు. తండ్రి: చూ, పితరుఁడు. 1; అవ్య. 2. సంతాపార్థకము. (ఆక్షేపించితమందు అబ్బబ్బ. అబ్బబ్బా.) రూ- అబ్బా: చూ, సంతాపము.

అబ్బకాఁడు. ద్వి. విణ: చూ, మూర్ఖుఁడు.

అబ్బరము 1. వై. వి.=అద్భుతమ్. ఆశ్చర్యము: చూ, వింత. 1; విణ. 2. మేలైనది. అచ్చ. యయా. కాం. 188: చూ, అపారము. 3.

అబ్బాటు. దే. వి. 1. అకస్మాత్తు: చూ, దబ్బాటు; 2. జనసమ్మర్దము వలనఁగలిగెడు కాఁక. హంస. 5, ఆ. 71: చూ, సంతాపము.

అబ్బాయి. దే. వి. 1. బాలుఁడు: చూ, శిశువు; 2. కొమరుఁడు: చూ, పుత్రుఁడు. 1.

అబ్బాలాడు. దే. అ. క్రి. (అబ్బాలు + ఆడు) తొట్రుపడు: చూ, సంభ్రమించు.

అబ్బి. దే. వి. రూ-అబ్బీ. 1. బాలుఁడు: చూ, శిశువు; వా. 2. వయస్సువచ్చినవారికిఁబిలుపు [లోఁబడు

అబ్బీ — పై —

అబ్బు. వై. అ. క్రి. రూ-అబ్బ-అప్పి. దొరకు: చూ,

అబ్బురపడు. వై. అ. క్రి. (అబ్బురము + పడు) రూ-అబ్రపడు: చూ, వఱఁగొను.

అబ్బురపాటు. వై. వి. (అబ్బురము + పాటు.) రూ-అబ్రపాటు. ఆశ్చర్యము: చూ, వింత.1.

అబ్బురపువల్లు. పా. సొన్న, మొక్కజొన్న, కొర్ర మొదలగు కొన్ని జాతులలో కొంచె ముగాని కర్రగా వుంచుండి బయలుదే నేలలోనికిఁజొచ్చు అసామాన్యపువేళ్లు (అడ్వెంటిషస్ రూట్సు.)

అబ్బురము. వై వి, విశ రూ-అబ్రము. 1 అద్భుతమ్ చూ, వింత. 1; విశ. 2 ప్రాశస్త్యమ్, అపురూపము కళా. 5, ఆ 151 చూ, కీర్తి. 2.

అబ్బెంద. దే. వి. ఒకానొక వృక్షము. య 4, ఆ, 28. చూ, వృక్షము.

అబ్బెసము. వై. వి. = అభ్యాసం. కాశీ. 5. ఆ 232; నై. 1, ఆ. 65. చూ, స్వభావము.

అబ్రపడు. వై. అ. క్రి: చూ, రూ-అబ్బురపడు

అబ్రము. వై. వి, విశ=. చూ, రూ-అబ్బురము

అబ్రహ్మచర్యకము. సం. వి. అ. న. స్త్రీపురుషులకలయిక, రతి: చూ, సంభోగము.

అబ్రహ్మణ్యము. సం. విశ. 1. చేంపతగనిది చూ, అవధ్యము; (నాట్యమందు అభ్యుఁడనుమాట.

అబ్రహ్మణ్యుఁడు. సం. విశ.చేంపఁదగనివాఁడు.

అబ్ధి. సం. వి. ఇ. పుం: చూ, సముద్రము

అభంగము. ఆం. జన్యతాళములు తొంబదియాఱింటిలో నొకటి: చూ, జన్యతాళములు.

అభంగురము. సం. విశ. భంగురముకానిది. (భంగురము = నశించునది.)

అభగుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

అభయ. సం. వి. ఆ. స్త్రీ. కరక: చూ, వాని తకి.

అభయము. సం. వి. అ. న. 1. రక్షణము: చూ, ఆట్టివేసు; విశ. 2. భయములేనిది: చూ, నిర్భయము.

అభయుఁడు. సం. విశ చూ, నిర్భయుఁడు.

అభరుక్కు. సం. వి. జ. పుం. రోగములేనివాఁడు: చూ, వృకము.

అభవుఁడు. సం. వి. అ. పుం. 1. చూ, శివుఁడు; విశ. 2. పుట్టుకలేనివాఁడు.

అభాగ్యము. సం. వి. అ. న. 1. దౌర్భాగ్యము: చూ, దీపత్వము, విశ. 2. భాగ్యములేని, ఎట్టిది: చూ, కీపతనము.

అభావము. సం. వి. అ. న. 1. ఏమియులేమి: చూ, నాశము 1; 2. లోపు: చూ, మరణము.

అభావవిరక్తన్యాయము. పా. వివాదార్థమై వచ్చియున్నది యున్న గొట్టెకొన్నపిగాఁతో మనకేమి ప్రయోజనముఅని యూరకుండుకీల.

అభావుఁడు. సం. విశ: చూ, బీదవాఁడు.

అభాషణము. సం. వి. అ. న. మాటలేమి: చూ, మౌనము. [మూఁగ. 3.

అభాషణుఁడు. సం. విశ. మూఁగవాఁడు: చూ,

అభాసబహువ్రీహి. పా. ఉ.—మూఁడుకన్నులవాఁడు; బహువ్రీహి—చలికాలుఁగు;ఉపమానగర్భబహువ్రీహి.— తమ్మికంటి చూ, సమాసము. 1

అభాసము. వా. విశ భిన్నాభిప్రాయము కలిగియుండునది: చూ, అభాను.

అభాను. వా. విశ. — పై —

భి. సం. అవ్య. 1. గుఱుతు: చూ, లక్షణము. 1; 2. ఇటువంటిదని చెప్పుట; 3. మరలమరల: చూ, రెండియు; ద్వి 4. అంశము, వంతు: చూ, భాగము. 1; 5. అభిముఖము, ఎదురు: చూ, ముందఱ. 1; ఉప. 6. 'అభి' అను ఉపసర్గతోఁ జేరిన శబ్దములు.—అభిభారము, అభివాదము, అభిషేకము, అభివృద్ధి, అభియానము. [నలపుకాఁడు.

భికుఁడు సం. విశే. రూ-అభీకుఁడు చూ,

భికృతి. అం. 1. ఛందస్సులిరువది యారింటి లోనొకటి: చూ, ఛందస్సులు; స. 2 ఇరువదియైదు.

భిక్రమము. సం. వి. అ. పుం: చూ, అతిక్రమము. 2; 2. ఒకటివెంబడి యొకటి.

భిక్ష్ణము. సం. అవ్య. రూ- అభీక్ష్ణము. 1. అనిశ్చరద్ధకము, మఱిన్ని మాటిమాటికి: చూ, శశ్వత్తు; 2 శీఘ్రము: చూ, వేగము. 3; 3 ముఖ్యము: చూ, శ్రేష్ఠము; 4. ఎల్లపుడు: చూ, సతతము. 2.

భిఖ్య. సం. వి. ఆ. స్త్రీ 1. నామధేయము: చూ, పేరు. 1; 2. చూ, యశస్సు; 3. కాంతి: చూ, వెలుతురు. 1. [ప్రాప్తము. 1.

భిగతము. సం. విశే. పొందఁబడినది. చూ,

భిగమనము. సం. వి. అ. న. 1. చెలిమి: చూ, స్నేహము. 1; 2. జయమునకయి యెదురుకొనిపోవుట: చూ, లూటీ. 4.

భిగమము. సం. వి. అ. పుం. .—పై —

భిగమ్యము. సం. విశే. పొందఁదగినది: చూ, ప్రాప్యము. [అభిపన్నము.

భిగ్రస్తము. సం. విశే. మ్రింగఁబడినది: చూ,

భిగ్రహణము. సం. వి. అ. పుం. ఎదురుగా కౌఁగిలించుట, తెరువాటు: చూ, ముచ్చిలి

భిగ్రహము. సం. వి. అ. పుం. 1. ఎదురుకొనిపోయి మీఁదఁగ్రమ్మిండుట: చూ, లూటీ. 4; 2. పగతెదురు: చూ, లూటీ. 4; 3: చూ, మర్యాద; 4: చూ, అభిగ్రహణము.

అభిగ్రహుఁడు. సం. వి. అ. పుం. అభియుక్తుఁడు: చూ, పగతెదురు.

అభిఘరించు. సం. స. క్రి. నెయ్యిమిడుచు, ద్రవద్రవ్యమును బొట్టుబొట్టుగామిడుచు. చూ, మిడుచు.

అభిఘాతము. సం. వి. అ. పుం. 1. తాడనము, కొట్టు: చూ, మొత్తు. 1; పా. 2. అభిఘాతజ్వరము. (దప్పి, ఒడలునొప్పి, చెమట, కల్లులుపల్కుట, చేల్లన, గగుర్పాటు, జ్వరతీవ్రముగలది.) చూ, రోగము. 1.

అభిఘాతి. సం. వి. న్. పుం. పగవాఁడు: చూ, శత్రువు. 1. [తైలము. 2.

అభిఘార. సం. వి. ఆ. స్త్రీ. నెయ్యి: చూ,

అభిఘారము. సం. వి. అ. పుం. 1. తిరుఁగఁబోఁత: చూ, పోగుప్తు; వా. 2. నెయ్యివడ్డించుట.

అభిచరించు. సం. అ. క్రి: చూ, సంచరించు.

అభిచరుఁడు. సం. విశే. తోడివాఁడు: చూ, సహాయుఁడు. 1.

అభిచారము. సం. వి. అ. పుం. హింసార్థమైన హోమకర్మము: చూ, హింసాకర్మ.

అభిజనము. సం. వి. అ. పుం. 1. జన్మభూమి: చూ, పుట్టుచోటు; 2. కులము: చూ, వంగడము; 3. కులాగతమైన టెక్కెములోనగు బిరుదు: చూ, బిరుదము; 4. పొగడిక: చూ, స్తోత్రము; 5. గోత్రము: చూ, ప్రవరము. 1.

అభిజాతుఁడు. సం. విశే. 1. మంచికులమునఁ బుట్టినవాఁడు, అంగములతో వేదము చేదువు కొన్నవాఁడు: చూ, సజ్జనుఁడు; 2. చేదువరి: చూ, విద్వాంసుఁడు; 3. తగవరి: చూ, న్యాయాధిపతి.

అభిజిత్తు. సం. వి. త్. స్త్రీ. 1. పగటఁబదునాలుగు గడియలమీఁద రెండుగడియల కాలము;

2. కానరాని చేక్క, కామ్మరిక్క: చూ, నక్షత్రము. 1.

అభిజ్ఞలు. అం. దివ్యదృష్టి, దివ్యశ్రోత్రము, పూర్వనివాసానుస్మృతి, పరచిత్తజ్ఞానము, అపరిక్షయవిజయజ్ఞానము, వియద్గమనాగమనప్ర్యాహాది లక్షణమయినబుద్ధి. (6.)

అభిజ్ఞానము. సం. వి. అ. న. 1. గుఱుతు: చూ, లక్షణము. 1; 2. తెలివి: చూ, బుద్ధి.

అభిజ్ఞానశాకుంతలము. అం. కాళిదాసకృతము: చూ, కావ్యనాటకములు.

అభిజ్ఞుఁడు. సం. విశే. నేర్పరి చూ, సమర్థుఁడు.

అభితప్త. అం. సంచారిభావమునఁబుట్టినదృష్టులిరువదెంటిలో నొకటి: చూ, సంచారిభావమునఁబుట్టినదృష్టులు.

అభితము. సం. వి. అ. న. 1. దగ్గఱ: చూ, సమీపము. 1; 2. ఇరుదెసలు: చూ, పార్శ్వము. 2; 3. శీఘ్రము: చూ, వేగము. 3; 4. అంతయు: చూ, సర్వము; 5. ఎదుట: చూ, ముందఱ. 1.

అభిత్రికము. అం. తిర్యక్కరణబంధము లెనిమిదింటిలో నొకటి: చూ, తిర్యక్కరణబంధములు.

అభిదర్శించే. సం. స. క్రి. చూచే: చూ, [వీక్షించే.

అభిధ. సం. వి. ఆ. స్త్రీ. శబ్దవృత్తి సంకేతితములగు పదపదార్థముల సంబంధము: చూ, వృత్తి.— ఇవి మూఁడు.— అభిధ, లక్షణ, వ్యంజన. [పేరు 1

అభిధానము. సం. వి. అ. న. నామము: చూ,

అభిధామూలధ్వని. అం. వివక్షితాన్యపరవాచ్యము, అసంలక్ష్యక్రమవ్యంగ్యము, గసాదిరూపము. [చూ, సూచకము. 6.

అభిధాయకము. సం. విశే. తెలియఁజేయుట:

అభిధేయము. సం. వి. అ. న. 1: చూ, అభిధానము; 2. శబ్దార్థము: చూ, టీక.

అభిధ్య. సం. వి. ఆ. స్త్రీ. పరద్రవ్యాపేక్ష: చూ, వాంఛ.

అభినందనము. సం. వి. అ. న. సంతోషించుట చూ, సంతోషము; 2: చూ, సంతోషము.

అభినంది. సం. వి న్. పుం. తాళప్రస్తారభేదము.జన్యతాళములుబతోంబదియారింటిలో నొకటి: చూ, జన్యతాళములు.

అభినందించే. సం. అ. క్రి. 1: చూ, సంతోషించే; స. క్రి. 2: చూ, స్తుతించే.

అభినయదర్పణము. అం. భరతశాస్త్రగ్రంథములలో నొకటి: చూ, భరతశాస్త్రగ్రంథములు.

అభినయము. సం వి. అ. పుం. గనయొక్కగాని ఇతరులయొక్కగాని యభిప్రాయములను దెలుపు హస్తాదిచలనము (ఇవి చతుర్విధము.- 1. ఆహార్యము = నూతనాకారముల చేఁ గలిగినది; 2. వాచికము = వాక్కుచేతఁగలిగినది, 3. ఆంగికము = అంగము చేతఁగలిగినది; 4. సాత్త్వికము = సత్త్వముచేతఁగలిగినది.); చూ, వ్యంజకము 1.

అభినయములు. అం. ఆంగికము, వాచికము. ఆహార్యము, సాత్త్వికము. (4)

అభినయరాగసమృద్ధి. పా. అభినయించి సభికుల రంజించేఁటి. [యుతములు. (2)

అభినయహస్తములు. పా. సంయుతములు, అసం

అభినయించే. సం. స క్రి. అంగన్యాసాగులచే అర్థమును సూచించే.

అభినవగుప్తుఁడు అం. శాస్త్రపరిన గ్తులలో నొకఁడు: చూ, శాస్త్రపరిన గ్తులు.

అభినవము. సం. విశే. క్రొత్త: చూ, నూతనము.

అభినవోద్భిజ్జము. సం. విశే. క్రొత్త మొలక: చూ, మొక్క. 1. (మందు.

అభిని. సై. వా. వి.=అహిఫేనమ్ : చూ, నల్ల

అభినిపాలు. సై. వా. వి. నల్లమందుపాలు.

అభినిర్ముక్తుఁడు. సం. వి. అ. పుం. సూర్యుఁడస్తమించువేళ నిద్రించేవాఁడు.(వ్యతి-: చూ, అభ్యుదితుఁడు.)

అభినిర్యాణము. సం. వి. అ. పుం. గెలువనిచ్చయించినరాజు ప్రయాణము, యాత్ర: చూ. ప్రయాణము.

అభినివేశము. సం. వి. అ. పుం. 1. చొరవ చూ, ప్రవేశము; 2. గ్రహణము, పుచ్చుకోలు: చూ, ప్రతిగ్రహము. 1; 3. ఏదేనొక పనిని తప్పక చేసెదనని దృఢముగా చెప్పుట: చూ, ప్రతిజ్ఞ. 1.

అభినిష్ఠానము. సం. వి. అ. పుం. 1. అక్షరము చూ, వర్ణము. 1; 2. రెండుసున్నలు: చూ, విసర్జనీయము. 1.

అభినీతము. సం. విశే. 1. న్యాయముతోఁగూడినది: చూ, యోగ్యము. 2; 2. సంస్కరింపఁబడినది; 3. కోపముఁగలది: చూ, అయుక్తము. [ణుఁడు

అభినీతుఁడు. సం. విశే. కోపి: చూ, కోప

అభినుతము. సం. విశే. స్తుతింపఁబడినది: చూ, స్తుతము.

అభినుతి. సం. వి. ఇ. స్త్రీ. స్తుతి, పొగడ్త: చూ, స్తోత్రము. [స్తుతించే

అభినుతించే. సం. స. క్రి. పొగడు: చూ,

అభిన్నత. సం. వి. ఆ. స్త్రీ. భేదములేమి: చూ, బుజ్జగింత. 1.

అభిన్నము. సం. విశే. అంతయు: చూ, సర్వము.

అభిన్యాసము. సం. వి. అ. న. 1. పెట్టుకొనుట, ఉంచుట: చూ, పెట్టుకోలు; పా, 2. సంధ్రిలక్షణములుగల యొకరోగము.(వాతపిత్తశ్లేష్మములకలయికఁగలది.)

అభిపన్నము. సం. విశే. 1. తప్పినది: చూ, అపరాద్ధము; 2. గ్రహింపఁబడినది: చూ, అభిగ్రస్తము; 3. ఆపదపొందినది: చూ, ఆపద్గతము; 4. శరణుఁజొచ్చినది; 5. ప్రసిద్ధికెక్కినది: చూ, విఖ్యాతము; 6. అంగీకరింపఁబడినది: చూ, సమ్మతము.

అభిపన్నుఁడు. సం. విశే. 1. అంగీకరింపఁబడినవాఁడు: చూ, ఒప్పుకోలుకాఁడు; 2. ఆపద పొందినవాఁడు: చూ, కడగండ్లమారి; 3. తప్పుచేసినవాఁడు: చూ, దోషి; 4. కనికరముగలవాఁడు: చూ, దయాళువు; 5. శత్రువులచే నాక్రమింపఁబడినవాఁడు; 6. శరణుఁజొచ్చినవాఁడు; శరణు చొరఁదగినవాఁడు: చూ, శరణీయుఁడు. [చూ, రత్నము. 1.

అభిపల్లవము. సం. వి. అ. పుం. పగడము:

అభిప్రాయభేదము. పా. ఉద్దేశము వేఱగుట.

అభిప్రాయము. సం. వి. అ. పుం. తలఁపు చూ, విషయము. 4.

అభిప్రేతము. సం. విశే. తలఁపఁబడినది: చూ, ఇతము. [చూ, పహేలనము.

అభిభవము. సం. వి. అ. పుం. తిరస్కారము:

అభిభవించే సం. స. క్రి. అనాదరించే: చూ, తిరస్కరించే.

అభిభావము. ఉప. ఇచట 'అభి' అనునది ధాత్వర్థమునుతిరస్కారముఅను నర్థమునకు మార్చినది.

అభిభావితము. సం. వి. అ. న. రతి, కలయిక: చూ, సంయోగము. [చూ, పహేలనము.

అభిభూతము. సం. విశే. తిరస్కరింపఁబడినది:

అభిభూతుఁడు. సం. వి. అ. పుం. ఆత్మగంధుఁడు, విజయముగలవాఁడు: చూ, విజయి.

అభిమంత్రణము. సం. వి. అ. న. 1. పిలుపు: చూ, సంబోధనము; 2. మంత్రముచే సంస్కరించుట.

అభిమంత్రించే. సం. స. క్రి. 1. పిలు: చూ, పిలుచే; 2. మంత్రముచేసంస్కరించే.

అభిమంత్రితము. సం. విశే. పిలువఁబడినది: చూ, ఆహూతము.

అభిమతము. సం. వి. అ. న. 1. అంగీకారము చూ, సమ్మతము; 2. సమ్మతియైనది: చూ, సమ్మతము.

అభిమరము. సం. వి. అ. పుం. 1. రూ-అభీమరము. కయ్యము: చూ, యుద్ధము; 2. చంపుట: చూ, వధము; 3. కట్టు: చూ, బంధము. 1.

అభిమర్దము. సం. వి. అ. పుం. 1. కయ్యము: చూ, యుద్ధము; 2. రాయిడి: చూ, పీడనము

అభిమర్శనము. సం. వి. అ. న. ప్రేమమున శరీరము అల్లనతడవుట: చూ, నిమురుట.

అభిమర్శించు. సం. స. క్రి. ప్రేమమున శరీరము అల్లనతడవు: చూ, నిమురు. [శత్రువు. 1.

అభిమాతి. సం. వి. ఇ. పుం. పగతుఁడు: చూ,

అభిమానజము. అం. ప్రేమపంచకములో నొకటి: చూ, ప్రేమపంచకములు.

అభిమానప్రీతి. అం. చతుర్విధప్రీతులలో నొకటి: చూ, చతుర్విధప్రీతులు.

అభిమానము. సం. వి. అ. పుం. 1. (ధనాదుల చేఁగలిగెడు) గర్వము: చూ, అహంకారము; 2. తెలివి: చూ, బుద్ధి; 3. చెలిమి; చూ, స్నేహము. 1; 4. చంపుట: చూ, వధము; 5. పొగడిక: చూ, స్తోత్రము.

అభిమాని. సం. విశే. (న్. ఈ. న్.) అభిమానముగలవాఁడు.

అభిమానించు. సం. స. క్రి: చూ, సన్మానించు.

అభిమానుఁడు. సం. వి. అ. పుం. బుద్ధదేవుఁడు: చూ, బుద్ధుఁడు. 1.

అభిముఖపుచేరిక. వి. వా. వి. సూర్యరశ్మి సోఁకుటకనువుగా నేర్పడిన ఆకులయెదురుచేరిక. (జిల్లేడుఆకులఅమరిక.) (అపోజిట్టు) చూ, ఆకుల అమరికలు. [మోహరించు. 1.

అభిముఖమగు. వి. అ. క్రి. ఎదురగు: చూ,

అభిముఖము. సం. విశే. ఎదురుమొగమైనది: చూ, ముందఱ. 1.

అభిముఖుఁడు. సం. విశే. ఎదుటనున్నవాఁడు: చూ, సమ్ముఖుఁడు. [శత్రువు. 1

అభియాతి. సం. వి. ఇ. పుం. పగతుఁడు: చూ,

అభియానము. సం. వి. అ. న. 1. జయమునకై ఎదురుకొనిపోవుట: చూ, లూటీ. 4; ఊప. 2. (ఇచట ధాత్వర్థమును 'యుద్ధమ' ను వర్గమునకు మార్చినవి.)

అభియుక్తుఁడు. సం. విశే. అసగలాఁడు చూ, లుబ్ధుఁడు. 2; 2. అభిగ్రహుఁడు: చూ, పగకెదురు. [డు: చూ, పగదాం.

అభియోక్త. సం. వి. ఋ. పుం. పగకెదిరించువాఁ

అభియోగము. సం వి. అ. పుం. 1. ఎదురుకొనిపోయి యాక్రమించుట, అభిగ్రహము: చూ, లూటీ. 4; 2. పగకెదిరించుట: చూ, దాడి. 1; 3. పూనిక: చూ, యత్నము: 4. తిట్టు: చూ, శాపము. 1; 5. ఒట్టు: చూ, శపథము; 6. అమృతముకాఅుట; 7 అపకీర్తి: చూ, బన్నము. 2; 8: చూ, అపమానము; పా. 9. వ్యాజ్యము, సివిలుక్రిమినలుచర్య.

అభియోగి. సం. వి. న్. పుం. చూ, అభియోక్త.

అభియోగించు. సం. స. క్రి: చూ, పగకెదిరించు.

అభిరతి. సం వి. ఇ. స్త్రీ. ఇచ్ఛ: చూ, వాంఛ.

అభిరామమణి. అం. ఒకానొక కావ్యము: చూ, కావ్యనాటకములు. [సౌందర్యము.

అభిరామము. సం. విశే. ఒప్పిదమైనది: చూ,

అభిరుచి. సం. వి. ఇ. స్త్రీ. 1. పేరాస: చూ, వాంఛ; 2. కాంతి: చూ, వెలుతురు. 1.

అభిరుద్గత. అం. షడ్జగ్రామగతమూర్ఛన లేడింటిలో నొకటి: చూ, షడ్జగ్రామగతమూర్ఛనలు.

అభిరూపము. సం. విశే: చూ, అభిరామము.

అభిరూపుఁడు. సం. విశే. 1. ఒప్పిదముగలవాఁడు: చూ, సురూపుఁడు. 1; 2. పండితుఁడు:

చూ, విద్వాంసుఁడు; 3. తగినవాఁడు:చూ, పూజితుఁడు.

అభిలషించు. సం. స.క్రి. కోరు:చూ, వాంఛించు

అభిలాపము. సం. వి. అ. పుం. ధ్వని, అలికిడి: చూ, స్వరము. 2.

అభిలావము. సం. వి. అ. పుం. పైరు మొదలగు నవి కోయుట, కోఁత: చూ, లవనము.

అభిలాష. సం. వి. అ. పుం. 1. కోరిక: చూ, వాంఛ; అం. 2. విప్రలంభములు నాలుగింటిలో నొకటి: చూ, విప్రలంభములు.

అభిలాషకుఁడు. సం. విశే. (ఏవిషయమందైనను తెంపులేని) ఆసగలవాఁడు. చూ, లుబ్ధుఁడు. 2

అభిలాషి. సం. విశే. ఇ.—పై.—

అభివందనము. సం. వి. అ. న. నతి: చూ, నమస్కారము. [చూ, వందారువు.

అభివాదకుఁడు. సం. విశే. మ్రొక్కువాఁడు·

అభివాదనము. సం. వి. అ న. 1, గోత్రనామములు చెప్పి పాదములు సోఁక మ్రొక్కుట చూ, నమస్కారము; ఉప. 2. (ఇచే ధాత్వర్థమును "నమస్కారము" అను నర్థమునకుమార్చినది.) [నియావు: చూ, ధేనువు.

అభివాన్య. సం. వి. ఆ. స్త్రీ. దూడలు బ్రతుక

అభివీక్షించు. సం. స.క్రి. చూచు·చూ, వీక్షించు

అభివృద్ధి. సం. వి ఇ. స్త్రీ. 1. అతిశయము. పెంపు: చూ, హెచ్చు. 2; ఉప. 2. (ఇచేట 'అభి' యనునది వ్యర్థమైనది.)

అభివేదనము. సం. వి. అ. న. 1. ఆక్రాంతి, ఆయువు: చూ, పురి. 4; 2. వేఱుపెండ్లము సంపాదించుట; 3. మున్నపోతునుగట్టెడికన్నె చూ, కన్నె. 7.

అభివ్యక్తము. సం. విశే. స్పష్టపఱచునది, ఐంద్రియకము: చూ, వెల్లడి.

అభివ్యక్తి. సం. వి. ఇ. స్త్రీ. రూఢిరూపము తోఁచుట: చూ, ప్రతిబింబము. 1.

అభివ్యాపించు. సం. అ. క్రి: చూ, వ్యాపించు.

అభివ్యాససన్నిపాతలక్షణము. పా. నాలవి త్తోకా పత్రములు ఏకమై ముఖము మెఱుఁగుగనుండి అధిక నిద్రఁగలిగియుండుట. (అసాధ్యము.)

అభిశంసనము. సం.వి.అ.న.దూఱు:చూ,నింద.1.

అభిశస్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. దూఱుట: చూ, నింద. 1; 2. వేఁడుట: చూ, యాచన.

అభిశస్తుఁడు. సం. విశే. 1. పరస్త్రీ గమనాది దోషములచే దూఱఁబడినవాఁడు, అపకారితుఁడు: చూ, దోసకారి.

అభిశాపము. సం. వి. అ. పుం. ఊరక మోపిన నింద: చూ, నింద. 1.

అభిషంగము. సం వి. అ. పుం. రూ-అభీషంగము. 1. అవమానము: చూ, బన్నము. 2; 2. ఒట్టు: చూ, శాపము. 1; 3. తిరస్కారము: చూ, పరాభవము; 4. తిట్టు. చూ, శపథము.

అభిషవము. సం. వి. అ.పుం. 1. కల్లుతేట. చూ, సురామండము; 2. జన్నము:చూ, యజ్ఞము; 3. మునక: చూ, స్నానము. 1; 4. సోమపానము, 5. కల్లుత్రాగునపుడు తినుటకై యావాలు మొదలయిన వానిచేతఁ బాగచిన మాంసపుముక్క: చూ, మాంసము.

అభిషిక్తము. సం. విశే .తలయంటు: చూ, స్నానము. 1.

అభిషుతము. సం. వి. అ. పుం. పులియఁబెట్టిన కడుగునీరు: చూ, శుక్తము. 1.

అభిమరము. సం. వి. అ. పుం. రూ-అభీమరము: చూ, యుద్ధము.

అభిషువు. సం. వి. ఉ. పుం. రూ-అభిషువు, కిరణము: చూ, మయూఖము. 1.

అభిషేకము. సం. వి. అ. పుం. మునక: చూ, స్నానము. 1; (అభిషేకములు.—రాజ్యాభిషేకము, మూర్ధాభిషేకము, పాదుకాభిషే...

షేకము.); అం. 2. షోడశోపచారములలో నొకటి, స్నానము: చూ, ఉపచారములు; ఉప. 3. (ఇచట "అభి" యనునది నిరర్థకము.)

అభిషేకించే సం. స. క్రి: చూ, మునిగించే.

అభిషేణనము. సం. వి. అ. న. సేనతో శత్రువు నెదుర్కొనిపోవుట: చూ, లూటీ. 4.

అభిష్టుతము. సం. విణ. పొగడఁబడినది: చూ, స్తోత్రము.

అభిష్యందము. సం. వి. అ. పుం. 1. కంటితెవులు చూ, బిడాలము 2; 2. మిక్కిలికారుట చూ, స్రవణము; 3. మిక్కిలి సంపద, పెంపు: చూ, సమృద్ధి, 4. రాగద్వేషాదులఁ బుట్టిన క్లేశము: చూ, శోకము.

అభిష్వంగము సం. వి. అ. పుం. 1. పేరాస: చూ, వాంఛ; 2. తిట్టు: చూ, శాపము. 1.

అభిసంధము. సం. వి. అ. పుం. కంటితెవులు: చూ, బిడాలము.

అభిసంధానము. సం. వి. అ. న. మోసపుచ్చుట. [చూ, వంచన.

అభిసంపాతము. సం. వి. అ. పుం. పోరు. చూ, యుద్ధము.

అభిసంహితుఁడు. సం. విణ. దుర్భాషచే [ముఁబడ్డవాఁడు.

అభిసరుఁడు. సం. విణ. తోడివాఁడు: చూ, సహాయుఁడు. 1.

అభిసరించే సం. స. క్రి. ప్రియులొకరొకరి నుద్దేశించే: చూ, గుటించే.

అభిసారి. సం. విణ. (పు. ఈ. పు.) 1. ఒకటి నుద్దేశించి పోవువాఁడు; అం. 2. భోగవ్యూహము లయిదింటిలో నొకటి: చూ, భోగవ్యూహములు.

అభిసారిక. అం. నాయిక లెనమండ్రిలో నొకతె: చూ, నాయికలు. (ప్రియునిఁగూర్చి సంకేతస్థలమునకుఁబోయెడి నాయిక — దూతి, దాసి, సఖి, చేటి, ధాత్రేయి, ప్రాతివేశిని, లింగిని, శిల్పిని యనువారుసహాయులు.)

అభిహారము సం. వి. అ. పుం. 1. పగకదిరించుట: చూ, లూటీ. 4; 2 దొంగతనము: చూ, ముచ్చిలి; 3. యుద్ధమునకు సమస్తబలము నాయిత్తపడుట: చూ, సన్నాహము.

అభిహితము. సం. విణ. భాషితము, చెప్పఁబడినది: చూ, శబ్దము. 2.

అభీకుఁడు. సం. వి. అ. పుం. 1. కవిత్వము చెప్పువాఁడు, కవి: చూ, మాటలల్లువాఁడు; 2. ముక్కంటి: చూ, శివుఁడు; విణ. 3. భయము లేనివాఁడు: చూ, నిర్భయుఁడు; 4. రూ-అభిసుఁడు: చూ, వలపుకాఁడు; 5. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2; 6. లంజెకాఁడు: చూ, విటుఁడు.

అభీక్ష్ణము. సం. అవ్య: చూ, రూ-అభిక్ష్ణము.

అభీప్సితము. సం. విణ. కోరఁబడినది: చూ, వాంఛ.

అభీమారము. సం. వి. అ. పుం. చూ, రూ-అభి [మారము.

అభీరుపత్రి. సం. వి. ఈ. స్త్రీ. పిల్లపీచేగ*: చూ, శతమూలి.

అభీరువు. సం. వి. ఉ. స్త్రీ 1.—పై—; విణ. [2. భీరువు కానిది.

అభీశువు. సం. వి. ఉ. పుం. రూ-అభీషువు: 1. కిరణము: చూ, మయూఖము. 1; 2. రజ్జువు, పగ్గము: చూ, సూత్రము. 1.

అభీషువు. సం. వి. ఉ. పుం.—పై—

అభీష్టము. సం. వి. అ. న. 1. కోరిక: చూ, వాంఛ; విణ. 2. కోరఁబడినది: చూ, వాంఛ; 3. మనస్సునకు హితమైనది: చూ, హృద్యము.

అభూతము. సం. విణ. జరగనిది.

అభేదత్వము. సం. విణ. భేదములేనిది, కలుపుఁగోలు: చూ, బుజ్జగింత. 1.

అభేదము. సం. వి. అ. పుం.—పై—

అభేద్యత. పా. ఇతరపదార్థములను తనలోఁ బ్రవేశింపనీయనిశక్తి.

అభేద్యము. సం. విశే. భేదింపఁదగనిది: అచ్ఛేద్యము: చూ, సాంద్రము. 2.

అభోజనము. సం. వి. అ న. ఉపవాసము: చూ, లంకణము

అభోజ్యభోజనము. అం. అజ్ఞానదాయకములు తొమ్మిదింటిలో నొకటి: చూ, అజ్ఞానదాయకములు.

అభ్యంక. సం. వి. ఆ. స్త్రీ, పుం. ఒకటిరెండు సార్లురత్నలు వేసినయావు: చూ, ధేనువు.

అభ్యంగము. సం. వి. అ. పుం. తలయంటు చూ, స్నానము. 1.

అభ్యంజనము. సం. వి. అ. పుం —పై.—

అభ్యంతరించు. మి. అ. క్రి: చూ, నట్టునడు

అభ్యంతరము. సం. వి. అ న. 1 ఎల్లదిక్కులకు నడిమిచోటు: చూ, మండలము. 1, 2. నడిమిచోటు. చూ, సందు. 6; 3 అడ్డము. చూ, నిరోధము. 1; విశే. 4: చూ, అంతరం.

అభ్యక్తము. సం. విశే: చూ, అక్తము.

అభ్యగ్రము. సం. వి. అ. న. 1. దాఁపు: చూ, సమీపము. 1; విశే. 2. దాఁపైనది: చూ, సమీపము. 1.

అభ్యనుజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ చూ, సెలవు.

అభ్యమితుఁడు. సం. విశే: చూ, వ్యాధితుఁడు.

అభ్యమిత్ర్యణము. సం. వి. అ. పుం. శత్రువున కెదురుగాఁబోవుట: చూ, లూటీ. 4.

అభ్యమిత్రీయము. సం. వి. అ. పుం.—పై—

అభ్యమిత్రీణుఁడు. సం.విశే. మగఁటిమితో నెప్పుడు శత్రువుల కెదురుగాఁ బలుమాఱు మోహరించువాఁడు: చూ, పగదారి.

అభ్యమిత్రీయుఁడు. సం. విశే. —పై.—

అభ్యమిత్ర్యుఁడు. సం. విశే. —పై.—

అభ్యర్చన. సం. వి. ఆ. స్త్రీ. పూజ: చూ, సపర్య.

అభ్యర్చించు. సం. స. క్రి: చూ, పూజించు.

అభ్యర్చితుఁడు. సం. విశే. పూజింపఁబడిన వాఁడు: చూ, పూజితుఁడు. 1.

అభ్యర్ణము. సం. వి. అ. న. 1. దగ్గఱ: చూ, సమీపము. 1; విశే. 2. సమీపమైనది: చూ, సమీపము. 1.

అభ్యర్థి పా. సహాయముకోరువాఁడు, ఒక పదవి కొఱకు ప్రయత్నించు వ్యక్తి.

అభ్యర్థించు సం. స. క్రి 1: చూ, అపేక్షించు; 2. ప్రార్థించు చూ, వేఁడికొను.

అభ్యర్థితుఁడు. సం. విశే 1. కోరఁబడినవాఁడు; 2 చూ, ప్రార్థితుఁడు

అభ్యర్హితుఁడు. సం విశే చూ, సమర్థుఁడు.

అభ్యవకర్షణము. సం. వి. అ. న. నాటినముల్లు లోనగు వానినూడదీయుట; పైనున్న విస్తారమైన గాఢము మొదలైనవానిఁ దెలుపుట (అని కొందఱు): చూ, నిర్హారము.

అభ్యవస్కందనము సం. వి. అ. న. మోసమున పరచక్రము నాక్రమించుట, గోఁపుడు, ముట్టడి (అని కొందఱు): చూ, లూటీ. 4.

అభ్యవహారము. సం. వి. అ. పుం. భోజనము, సాపడుట: చూ, సాపాటు.

అభ్యవహరించు సం. స. క్రి. భుజించు: చూ, సాపడు. [భుక్తము. 1.

అభ్యవహృతము. సం. విశే. తినఁబడినది: చూ,

అభ్యసనము. సం. వి. అ. న.: చూ, అభ్యాసము.

అభ్యసనీయము. సం. విశే. అభ్యసింపఁబడినది: అభ్యసితము, అభ్యస్తము.

అభ్యసించు. సం. స. క్రి. అలవాటుచేయు: చూ, వాడుకపడు.

అభ్యసితము. సం. విశే: చూ, అభ్యసనీయము.

అభ్యస్తము. సం. విశే. —పై.—

అభ్యాంతుఁడు. సం. విశే: చూ, వ్యాధితుఁడు.

అభ్యాఖ్యానము. సం. వి. అ. న. అపవాదము, కల్లనిగడము: చూ, యుద్ధము.

అభ్యాగతి. సం. వి. ఇ. పుం. భోజనసమయమునకు వచ్చినవాఁడు: చూ, పరదేశి.

అభ్యాగతుఁడు. సం. వి. అ. పుం. —పై.—

అభ్యాగమము. సం. వి. అ. పుం. 1. కయ్యము: చూ, యుద్ధము; 2: చూ, ఎదురుకొనిచేచుట; 3. అడుపు: చూ, మొత్తు. 1; 4. దాఁపు: చూ, సమీపము. 1; 5. పగ: చూ, విరోధము. 1; 6. చావు: చూ, మరణము.

అభ్యాగారికుఁడు. సం. విశే. కుటుంబమునందు మిక్కిలి ఆశగలవాఁడు. చూ, లుబ్ధుఁడు 1.

అభ్యాఘాతము. సం. వి. అ. న. పైఁబడుట

అభ్యాదానము. సం. వి. అ. న. అభిముఖముగా స్వీకరించుట, ఆరంభము: చూ, యత్నము.

అభ్యాధానము. సం. వి. అ. న. ఉంచుట: చూ, పెట్టుకోలు.

అభ్యామర్దము. సం. వి. అ. పుం. జగడము [చూ, యుద్ధము.

అభ్యాశము. సం. వి. అ. న. 1. అంచె-అంసె, దాఁపు: చూ, సమీపము. 1; విశే. 2. సమీపమైనది: చూ, సమీపము. 1.

అభ్యాసదనము. సం. వి. అ. న: చూ, రూ-అభ్యాసాదనము.

అభ్యాసపడు. మి. అ. క్రి: చూ, వాడుకపడు.

అభ్యాసము. సం. వి. అ. న. 1. దగ్గఱ: చూ, సమీపము. 1; 2. అభ్యసనము, అలవాటు: చూ, స్వభావము; విశే. 3. దాఁపైనది: చూ, సమీపము. 1.

అభ్యాసయోగము. అం. శ్రీనుపంచకము నందొకటి: చూ, శ్రీమపంచకము.

అభ్యాసాదనము. సం. వి. అ. న. దోఁపుడు, ముట్టడి (అని కొందఱు.): చూ, లూటీ. 4.

అభ్యాసాధనము. సం. వి. అ. న. —పై.—

అభ్యుండి. స్థం. వి. ఈ. స్త్రీ. కుంటెనకత్తియ: చూ, కంభళి.

అభ్యుచ్చయము. అం. ఆరోహివర్గకాలంకారములు పండ్రెండింటిలో నొకటి: చూ, ఆరోహివర్గకాలంకారములు. (చూ, అలంకారము. 3.)

అభ్యుత్థానము. సం. వి. అ. న. ఇంటికివచ్చిన పెద్దలకుఁజేయు మర్యాద: చూ, అభ్యాగమము. 2.

అభ్యుదయము. సం. వి. అ. పుం. 1. మేలుకొలుపు: చూ, శుభోదయము; అం. 2. రహీనతానములేడింటిలో నొకటి: చూ, రహీనతానములు.

అభ్యుదితుఁడు. సం. వి. అ. పుం 1. సూర్యుఁడు ఉదయించువేళ నిద్రించువాఁడు. (వ్యతి: చూ, అభినిర్ముక్తుఁడు.); విశే. 2. పుట్టినవాఁడు: చూ, ఉదితుఁడు.

అభ్యుక్షించు. సం. స. క్రి. 1. చిల్లరించు: చూ, చల్లు 1; 2: చూ, మీఁదకొత్తు.

అభ్యుపగమము. సం. వి. అ. పుం. 1. ఇయ్యకోలు. చూ, సమ్మతము; 2. పుచ్చుకోలు: చూ, పరిగ్రహము. 1; 3. దాఁపు: చూ, సమీపము. 1.

అభ్యుపపత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. అనుగ్రహము: చూ, సాకతము. 2; 2. దానసమ్మానములతోటి స్వీకారము: చూ, పరిగ్రహము. 1.

అభ్యూషము. సం. వి. అ. పుం. 1. ఉడికినగుగ్గిళ్లు: చూ, పౌలి; 2. నానఁబెట్టినగుగ్గిళ్లు: చూ, పౌలి; 3. నానఁబెట్టి వేఁచిన గుగ్గిళ్లు: చూ, పౌలి. (రూ-అభ్యూషము-అభ్యోషము.)

అభ్యూషము. సం. వి. అ. పుం. —పై.—

అభ్యోషము. సం. వి. అ. పుం.—పై.—

అభ్రకభస్మము. పా. ఇది త్రివిధము.—సహస్ర పుటము, శతపుటము, అమృతీకరణయుక్తము (ఇది త్రియలమీఁదనడచును)

అభ్రకము. సం. వి. అ. న. 1. గిరిజము: చూ, తేగడ; 2. ఒకానొక ఔషధభస్మము:చూ, భస్మములు; పా. 3. తరుకు తేకులవంటి ఖనిజము; అం. 4. రదక్షతములు పదింటిలో నొకటి: చూ, రదక్షతములు.

అభ్రగము. సం. వి. అ. పుం. పిట్ట: చూ, పక్షి.

అభ్రజము. సం. వి అ. పుం: చూ, వానకోయిల. 2. [రాహువు. 2.

అభ్రపిశాచకము. సం. వి. అ. పుం: చూ,

అభ్రపుష్పము. సం.వి.అ.పుం: చూ, ప్రబ్బలి*.

అభ్రమయూరన్యాయము. పా. మేఘమును జూచిన నెమలికి సంతోషమనురీతి.

అభ్రమాతంగము. సం. వి. అ. పుం. ఇంద్రుని యేనుఁగు, ఐరావతము: చూ, హస్తి.

అభ్రమార్గవము. సం.వి.అ.పుం:చూ,ముల్లంగి.*.

అభ్రము. సం. వి.అ.న. 1: చూ,అభ్రకము. 1; 2.=ఉస్వరము. ఆకసము:చూ, వ్యోమము.1; 3. మబ్బు: చూ, మేఘము. 1; 4. బంగారు: చూ, లోహము. 1; 5. సురలోకము: చూ, స్వర్గము.

అభ్రమువు. సం. వి. ఉ. పుం: చూ, మెుఱపు.

అభ్రిష్టన్యాయము. పా. తనకుచితమైన ధర్మము వలనఁ జలింపకయుండుట అనురీతి.

అభ్రి. సం. వి. ఇ. స్త్రీ. 1.=అబక. ఓడలో నుండు కట్టిగుద్దలి, కొయ్యగుద్దలి, లవణాదులు త్రవ్వునట్టి మ్రానిగుద్దలి: చూ, కీలి. 2; 2. బ్రహ్మపట్టణము: చూ, బ్రహ్మపురి.(చూ, దేశము.)

అభ్రియము. సం.విశే. మబ్బునఁబుట్టినది(అగ్ని): చూ, వహ్ని. 1.

అభ్రేషము. సం. వి. అ. పుం. న్యాయము: చూ, సత్యము. 1.

అమ. సం. వి. అ. స్త్రీ. 1. =అమవస: చూ, సూర్యేందుసంగమము. (బహుళపక్షమందలి పదునైదవతిథి.); అవ్య. 2. సహార్థము,కూడ: చూ,సహితము; 3. దగ్గఱ:చూ,సమీపము.1; వై. వి. (1)=అమ్మ, అమ్మ: చూ,మాత. 1; (2)=అమ్మ. అక్క: చూ, సహోదరి.

అమంగళము. సం. వి. అ. న. 1. చేటు. చూ, హాని. 2; విశే. 2. అశుభమైనది:చూ, ఓగు.

అమండము. సం. వి. అ. పుం.=ఆముదము.చూ– ఆమండము.*: చూ, వ్యాడంబకము. [వాఁడు.

అమందము. సం. విశే. చులుకైనది.

అమంది. సం. వి. న్. పుం. తల్లిమాటఁజెల్లించు

అమరము. సం. వి. అ. న. గంత్రిగధము, పెంటిబండి: చూ, శకటము. 1

అమడకాయ. వా. వి: చూ, జెంటకాయ.

అమడపిల్లలు. వా. వి. బ. అంటిపెట్టుకొనిన బిడ్డలు, జెంటలు.

అమడమాటలు వా. వి. బ. 1. ముందొకటి చెప్పి దానికి విరుద్ధమగునట్లు మఱియొకటిచెప్పుట; 2. రెండర్థములగునట్లు మాట్లాడుట; 3. మడతమాటలు.

అమడలు. వై. వి. బ. 1. కవబిడ్డలు: చూ,యమళశిశువులు. "కుశలవులమడలు."; 2.=యమళక్. తృణధాన్య విశేషము: చూ, ధాన్యము.

అమతి. సం. వి. ఇ. పుం. 1: చూ, యముఁడు; 2: చూ, హిమాంశువు; 3: చూ, మూర్ఖుఁడు.

అమత్రము. సం. వి. అ. న. 1. కంచుగిన్నె: చూ, పాత్రము. 6; 2. అన్నాదులుభుజించెడుపాత్ర: చూ, పాత్రము. 6.

అమయు. దే.అ.క్రి. ఉపయుక్తమగు. ఉ,హరి– 4, ఆ. 218: చూ, పొందుపడు.

అమర. సం. వి. అ. స్త్రీ. 1. ఇంద్రుని పట్టణము, అమరావతి: చూ, దేశము; 2. [illegible]

కము: చూ, స్తంభము. 1; 3. గతిక *: చూ, తృణము. 1; 4. తిప్పతీఁగ. *: చూ, సోమవల్లి; 5. జరాయువు: చూ, మావి. 2.

అమరకము. దే. వి. పాళెపట్టు దొరలకియ్యఁబడు కొలఁదిసీమ, ముక్తాకును, శిస్తునకును రయితునకు అమరకము చేయఁబడిన నేల: అతుకుఁబడి, అమరము. [గు *.

అమరమంజరి. సం. వి. ఈ. స్త్రీ: చూ, లొద్దు

అమరము. సం. వి. అ. పుం. 1: చూ, పొదరసము; 2. పొగడ *: చూ, వకుళము; దే. వి. (1) అతుకుఁబడి: చూ, అమరకము; పా. (2) (అమరకోశము, నామలింగానుశాసనము అమరసింహుఁడు వ్రాసిన సంస్కృత నిఘంటువు.) (సం అని కొందఱు)

అమరశిలాగంధకము. పా. అంగడి మందు వస్తువు, కడ్డీగంధకము: చూ, గంధకము.

అమరశేషము. పా. త్రికాండశేషము. (పురుషోత్తమకవి విరచితమగు సంస్కృత నిఘంటువు)

అమరసర్షప. సం. వి. ఆ. స్త్రీ: చూ, వాయింట*.

అమరారామము. అం. ఆరామములయిదింటిలో నొకటి: చూ, ఆరామములు.

అమరావతి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, అమర. 1; అం. 2. దిక్పాలురపట్టణములు ఎనిమిదింటిలో నొకటి: చూ, దిక్పాలురపట్టణములు.

అమరాశనము. సం. వి. అ. న. నెయ్యి: చూ, తైలము. 2.

అమరి. సం. వి. ఇ. న. ఊర్మి: చూ, ఉమ్మి.

అమరించే. దే. స. క్రి, అ. క్రి: చూ, సమ్మతించే.

అమరిక. దే. వి. 1. చందము: చూ, విధము. 1; 2 అందము, సొగసు: చూ, సౌందర్యము.

అమరు. దే. అ. క్రి. 1. అంగీకరించే. పాండు. 1, అ. 107: చూ, సమ్మతించే; 2. యుక్తమగు, అనువుపడు: చూ, సరిపడు. 2; 3. అయిత్తపడు. ఉ, హరి. 6, అ. 147: చూ, సంతవకట్టు; 4. సమకూడు. అచ్చ. బాల, కాం. 179: చూ, సిద్ధించే.

అమరుకము. అం. అమరుకుని విరచితము: చూ, కావ్యనాటకములు. [అమర్చు.)

అమరుచే. దే. ప్రే: చూ, అమరించే. (రూ-

అమరుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, వేలుపు; 2: చూ, శివుఁడు; 3. అమరసింహుఁడు.

అమర్త్యుఁడు. సం. వి. అ. పుం: చూ, వేలుపు.

అమర్యాద. సం. వి. ఆ. స్త్రీ. 1. మర్యాద లేమి: చూ, బన్నము. 2; విణ. 2. మర్యాద లేనిది: చూ, ఆగ్రహము. 3. [ణుఁడు.

అమర్షణుఁడు. సం. విణ. కోపి. చూ, రోష

అమర్షము. సం. వి. అ. పుం. 1. కోపము: చూ, రోషము; 2. రోషమను వ్యభిచారీభావము: చూ, రోషము; 3. అశాంతి, ఓరువలేనితనము: చూ, సూడు. 1.

అమల. సం. వి. ఆ. స్త్రీ. 1. నేలయుసిరిక*: చూ, భూమ్యాలకి; 2. లచ్చి: చూ, లక్ష్మి. 1; 3. ఒకరకము మ్రానికొఱముట్టు : చూ, బొడ్డుపుడక. [చూ, శ్రీఫలి. 1.

అమలకికము. సం. వి. అ. పుం. ఉసిరిక *:

అమలము. సం. వి. అ. న. 1: చూ, అభ్రకము. 1; విణ. 2. మురికిలేనిది: చూ, ప్రసన్నము. 2.

అమలావతి. సం. వి. ఈ. స్త్రీ. 1. వరుణుని పట్టణము: చూ, దేశము. [వర్ణము. 6.

అమలినము. సం. వి. అ. పుం. తెలుపు: చూ,

అమలు. వా. వి. 1. రివెన్యూవసువులు; 2. పరిపాలన ఆచరణలో పెట్టుట; 3. చర్య.

అమలుఁడు. సం విణ. పవిత్రమైనవాఁడు: చూ, మహానీయుఁడు.

అమవస. వై. వి. = అమావస- రూ- అమాస- అమావాస్య: చూ, సూర్యేందుసంగమము.

అమహాత్తు. హి. స్త్రీలు, జంతువులు, తిర్యక్కు-లు, జడములు, దానివిశేషణములు. ఉదా.—సీత-ఆవు- చెట్టు.

అమా. సం. వి. అ. స్త్రీ. 1.=: చూ, అమావస; అవ్య. 2. కూడ: చూ, సహితము; 3. నికటము: చూ, సమీపము. 1.

అమాంతగాఁడు. దే. వి. (అమాంతము + కాఁడు.): చూ, చిల్లగచేరగాఁడు.

అమాంతము. దే వి. 1: చూ, చిల్లగచేరము; అవ్య. 2. అకస్మాత్తు: చూ, డబ్బాటు.

అమాందస్తా. వా వి తాంబూలాదులనలగఁగొట్టుకొను ఇనుపఱోలు (రూ-అమానుదస్తా.)

అమాంబాపతు. వా వి. అన్ని బాపతులు, అన్ని రకములు, అన్ని సంగతులు.

అమాంసశోణితము. అం. భక్తులనిమిదంటిలో నొకటి: చూ, భక్తులు.

అమాంసుఁడు. సం. విశే: చూ, బక్కవాఁడు

అమాత్యుఁడు. సం. వి. అ. పుం. ప్రెగ్గడ: చూ, మంత్రి. 1.

అమాత్యులు. అం. రాజ్యాంగము లేడింటిలో నొకటి.(చూ,అంగము. 9.): చూ, రాజ్యాంగములు.

అమానస్యము. సం. వి. అ. న. 1. నొగులు: చూ, శోకము; 2. రూ-అమనస్యము, ప్రసవవేదన: చూ, ఓడ్డకుట్టు.

అమానుదస్తా. వా. వి: చూ, రూ-అమాందస్తా.

అమానుషము. సం. విశే.మనుష్యకృతముకానిది: చూ, అమానుష్యము.

అమానుష్యము. సం. విశే.—పై.—

అమాయకుఁడు. వా. సం. విశే. మాయతెలియంగనివాఁడు. [విశే. 2. సిద్ధము.

అమారు. దే. వి. 1. ఓడ లంగరుమోకు; వా.

అమార్గము. సం. విశే: చూ, దారిలేమి.

అమావస. సం.వి.అ.స్త్రీ. 1.రూ-అమావసి-అమావస్య- అమావాసి- అమావాస్య=: చూ, అమావస- అమాస; అం. 2. పంచపర్వములలో నొకటి: చూ, పర్వములు.

అమావసి. సం. వి. ఈ. స్త్రీ.=—పై.—

అమావస్య. సం. వి. అ. స్త్రీ.=—పై —

అమావాసి. సం. వి. ఈ. స్త్రీ.—పై —

అమావాస్య. సం. వి. అ. స్త్రీ.=—పై —

అమాస. పై వి = అమావాస్య. —పై.—

అమిజి. వా. వి. కూలిలేమి: చూ, వెట్టి.

అమిజికాఁడు. వ్యా. వి. కూలిలేక చేసెడు పనివాఁడు. చూ, వెట్టివాఁడు.

అమిత్రుఁడు. సం. వి. అ పుం. 1. పగతుఁడు: చూ, శత్రువు. 1; 2: చూ, సూర్యుఁడు; 3. దిట్టతనములేనివాఁడు: చూ, నిష్ప్రయోజకుఁడు.

అమిషము. సం. వి. అ. న. చూ, మాంసము.

అమీ. సం. వి. ఈ. స్త్రీ. = . చూ,అమాస.

అమీష. సం. వి. అ. స్త్రీ. పొట్టేలు. చూ, మేషము. 1.

అమీఘురము. సం. వి. అ. పుం. —పై.—

అమీన్-అమీను. వా. వి. చిన్నప్రదేశముల మీఁది న్యాయాధిపతి, కోర్టు ఉద్యోగి.

అమీరు. వా. వి. ప్రభువు.

అముక్తాన్వితము. అం. రతులు నాలుగింటిలో నొకటి: చూ, రతులు. [యుఁడు.

అముఖ్యుఁడు. సం. వి. అ. పుం: చూ, అధారే

అముత్ర. సం. అవ్య. 1. (త్రల్ప్రత్యయాంతావ్యయము); 2. జన్మాంతరము, చావుతరువాత కలిగెడు శరీరము: చూ, ప్రేత్య.

అముష్యపుత్రుఁడు. సం. వి. అ. పుం. మంచికులమునఁబుట్టినవాఁడు: చూ, సద్వంశోద్భవుఁడు.

అముష్యాయణుఁడు. సం. వి. అ. పుం. 1. —త్రై.—; ప్రసిద్ధికెక్కిన గోత్రముగల తండ్రి కొడుకు: చూ, పుత్రుఁడు. 1.

అమూదృక్కు. సం.వి.శ్.పుం. అటువంటివాఁడు: చూ, రూ-అమూదృక్షుఁడు, అమూదృశుఁడు.

అమూదృక్షుఁడు. సం. విణ. —త్రై.—

అమూదృశుఁడు. సం. విణ —త్రై.—

అమూర్తము. సం విణ. రూపము లేనిది.

అమూల్యము. సం. విణ. వెలలేనిది చూ, క్రి[illegible]నము.

అ[illegible]ళికము. సం. వి. అ పుం: చూ, వట్టివేరు. *

అమృణాళము. సం. వి. అ. న. 1. ఉశీరము* చూ, వట్టివేరు, 2. నీరు వట్టివేరు*: చూ, వట్టివేరు.

అమృత. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉసిరిక*: చూ, శ్రీఫలి. 1; 2. కరక*: చూ, హరీతకి, 3. తిప్పతీఁగ*: చూ, సోమవల్లి; 4. పిప్పలితీఁగ*: చూ, పిప్పలి 1; 5 అమృతఫల: చూ, స్వాదుఫల, 6. చేఁతిపొట్ల* చూ, పొట్ల.

అమృతిక. సం. వి. ఆ. స్త్రీ. నెయ్యి: చూ, తైలము. 2

అమృతకలశము. సం. వి. అ. న. 1. అమృతపు కుండ: చూ, పాత్రము. 6; 2 భక్ష్యవిశేషము: చూ, భక్ష్యము.

అమృతనిర్గమము. సం. వి. అ. పుం. నీరుల్లి*: చూ, పలాండువు.

అమృతనిర్గముఁడు. సం. వి. అ. పుం: చూ, హిమాంశువు.

అమృతపత్త్రము. సం. వి. అ. పుం. నెమిలడుగు*: చూ, పూతికరజము.

అమృతఫల. సం. వి. ఆ. స్త్రీ. 1. ద్రాక్షావిశేషము*: చూ, అమృత. 5; 2. ఉసిరిక*: చూ, శ్రీఫలి. 1.

అమృతఫలము. సం. వి. అ. పుం. 1. చేఁతిపొట్ల*: చూ, పొట్ల; 2. భక్ష్యవిశేషము, అమృతఫలాలు, (పాలు పిండి కలిపి చేసిన పిండివంట): చూ, భక్ష్యము.

అమృతము. సం. వి. అ. న. 1. ఉదకము: చూ, సలిలము; 2. కైవల్యము: చూ, మోక్షము.1; 3: చూ, అబ్ధినవనీతము; 4. నెయ్యి: చూ, తైలము. 2; 5. యాచింపక బ్రతుకుట: చూ, అయాచితము; 6. దేవతలును, అతిథులును భుజింపఁగామిగిలిన యన్నాదులు: చూ, విఘసము; 7 అన్నము, ప్రసాదము: చూ, సాదము. (1); విణ. 8. అందమైనది, మనోజ్ఞము: చూ, హృద్యము; అం. 9. పంచామృతములు.— ఉదకము, పాలు, పెరుఁగు, నెయ్యి, తేనె. (5)

అమృతరసాయనము. అం ఒకానొక రసాయనము: చూ, రసాయనములు.

అమృతలత. సం.వి.ఆ. స్త్రీ. చూ, సోమవల్లి.

అమృతనామ్ని. సం. [illegible]. స్త్రీ. మృదుమధుర పలుకు:(చూ, సాంఖ్యము 3) చూ, [illegible] 2.

అమృతా[illegible]ములు [illegible] హ్రస్వములు, [illegible]ములు, దీర్ఘములు, [illegible] లు గాఁ జెట "గ, ఒ, డ, ల, ఇ, స" లు, అంట "ర" 3-5-7-11 స్థానములందు "అ, క, చ, ట, త, ప, య, ఉ" లు నిల్వరాదు. కృత్యాదిని "స, ర, చ, ధ, జ"లుంచరాదు. ఆదిపద్యమున నీ యానియమము. గ్రంథాదిని శ్రీకారము శ్రేయస్కరము.

అమృతహస్తము. సం. వి. అ. పుం. 1 రోగి చేతి నాడెము పరీక్షింపఁగనే రోగికి ఆరోగ్యము కలుగునట్లు చేసెడి వైద్యునిహస్తము: చూ, హస్తము; వా. 2. కోటిగుణితముగాఁజేసెడి దాతహస్తము

అమృతహస్తుఁడు. సం. వి. అ. పుం. 1. రోగి చేతినాడెము పరీక్షింపఁగనే రోగికి ఆరోగ్యము కలుగఁజేయు వైద్యుఁడు; 2 [illegible]: చూ, వైద్యుఁడు; వా. 3. కోటిగుణితము గాఁజేసెడిహస్తముగలదాత.

అమృతాంధసుఁడు. సం. వి. స్. పుం. దేవుఁడు: చూ, వేలుపు.

అమృతాంశము. పా. షష్ట్యంశములలో నొకటి: చూ, షష్ట్యంశములు. (17-38.) [శువు.

అమృతాంశువు. సం. వి. ఉ. పుం: చూ, హిమాం

అమృతాశనసమయము. పా. గ్రహసమయములు ఇరువదేడింటిలో నొకటి (తృప్తినిఁబొందు ను.) : చూ, గ్రహసమయములు.

అమృతాహరణుఁడు. సం. వి. అ. న. గరుత్మంతుఁడు: చూ, హరివాహనుఁడు.

అమృతుఁడు. సం. వి. అ. పుం. 1. దేవుఁడు: చూ, వేలుపు; 2. వెజ్జు: చూ, వైద్యుఁడు.

అమృతోద్భూతము. సం. వి. అ. పుం. నీరుల్లి*: చూ, పలాండువు. [చూ, శత్రువు. 1.

అమృష్యుఁడు. సం. వి. అ. పుం. పగతుఁడు:

అమెరికా. అం. ఖండములయిదింటిలో నొకటి (ఉత్తరఅమెరికా దక్షిణఅమెరికాఅనిద్వివిధము.): చూ, ఖండములు. [మలము. 1.

అమేధ్యము. సం. విశే. ఏరుగడము : చూ,

అమేయము. సం. విశే. 1. మితియిడతగనిది; అం. 2. సంఖ్యాభేదములు ముప్పదియాఱింటిలోనొకటి: చూ, సంఖ్యాభేదములు.

అమేషా. హమేషా. పా. క్రి. విశే. 1 ఎల్లప్పుడు; 2. ప్రత్యేకము.

అమైథునుఁడు. సం. వి. అ. పుం. ముంజితాడులోనగువానిధరించివేదముచదివిబ్రహ్మచర్యవ్రతము నందుండువాఁడు: చూ, బ్రహ్మచారి.

అమోఘ. సం. వి. ఆ. స్త్రీ. 1. కరక*: చూ, హరీతకి; 2. చిత్రతండులము*: చూ, వాయువిళంగళము; 3. కలిగొట్టు*: చూ, స్థాలి. 2; 4. రామబాణము: చూ, బాణము. 1; విశే. 5. వ్యర్థముకానిది, ఫలముతోఁ గూడినది : చూ, సార్థకము.

అమోఘము. వా. సం. విశే: చూ, అమోఘ. 5.

అమ్మ. దే. వి. అవ్య. 1. రూ-అమ. తల్లి: చూ, మాత. 1; 2. పూజ్యస్త్రీ: చూ, స్త్రీ; అవ్య. 3. ఆశ్చర్యార్థకము, ఔర. (ఉచ్చారితము-అమ్మమ్మ.): చూ, అమ్మక్కా.

అమ్మకచెల్ల. ద్వ. అవ్య. (అమ్మ + అక + చెల్లెలు.) విజ. 1, ఆ. 88: చూ, అమ్మక్కా.

అమ్మకము. దే. వి. విపణము: చూ, విక్రయము.

అమ్మక్కా. వై. అవ్య. (అమ్మ + అక్కా.) ఆశ్చర్యార్థకము, ఔర: చూ, వింత. 1.

అమ్మగారు. ద్వ. వి. బ. రూ-అమ్మవారు 1. పూజ్యురాలగు బ్రాహ్మణస్త్రీ: చూ, స్త్రీ; 2. పూజ్యస్త్రీ: చూ, స్త్రీ. [వింత. 1.

అమ్మచెల్ల. ద్వ. అవ్య. ఆశ్చర్యార్థకము, చూ,

అమ్మనబొంట్లు. దే. వి. బ. బాలికాక్రీడావిశేషము, దొంగతొస్తులు: చూ, బాలికాక్రీడ.

అమ్మనములు. దే. వి. బ. 1. రూ-అమ్మనలు —పై.—; 2. అమ్మనలాడు సాధనములు. రూ-అమ్మనలు.

అమ్మనలు. దే. వి. బ.—పై.— [మాతామహి.

అమ్మమ్మ. వా. ప. (అమ్మ + అమ్మ) తల్లితల్లి: చూ,

అమ్మయము. సం. విశే. 1. జలమయము: చూ, సలిలము; 2. నీటియందుఁబుట్టినది.

అమ్మయ్య. వా. వి. (అమ్మ + అయ్య) 1. తల్లితండ్రి: చూ, మాతామహుఁడు; 2. నడచుటలోనగు వానియందలి బడలికచే గలుగునసుకరణము: చూ, హాహా.

అమ్మరో. ద్వ. అవ్య. (అమ్మ + రో.) రూ-అమ్మకో. పాంచా. 5, ఆ. 78: చూ, అమ్మక్కా.

అమ్మరో. ద్వ. అవ్య. —పై.—

అమ్మవారు. ద్వ. వి. బ: చూ, రూ-అమ్మగారు. 1-2; 3. రూ-అమ్మోరు. మారియను స్త్రీదేవత, అటులమ్మ, అట్లమ్మ, పొంగులమ్మ; ఒకానొక గ్రామదేవత: చూ, మహాలక్ష్మి. 4. (మసూరికము. స్ఫోటకము.)

[illegible]. వై. వి.=అమ్బికా. 1. పెండ్లికానిపడుచే: చూ, స్త్రీ; 2. పదునాలుగేండ్లకులోఁబడినపిల్ల: చూ, స్త్రీ; 3. కూఁతురు: చూ, పుత్రిక.1.

[illegible]. వై. వి.=అమ్బికా.—వై.—

[illegible]. వై. వి.—వై.—

[illegible] వై. వి. 1.=అమ్బకమ్. రూ-అ[illegible]: చూ, బాణము. 1; 2. హస్తరేఖలువెనిమిదింటిలో నొకటి: చూ, హస్తరేఖలు; దే. స. క్రి. 3. విక్రియము చేయు. చూ, విక్రయించు.

[illegible]మ్ముడు. దే. వి. అమ్మకము. చూ, విక్రయము.

[illegible]మ్ముడువోవు. దే. అ క్రి. (అమ్ముడు+పోవు.): చూ, వెలపోవు.

అమ్ములపొది. ద్వ. వి. తూణీరము. రూ-అంబులపొది: చూ, బాణము. 1.

అమ్ములమెత్త. వా. వి. (భీష్ముఁడు భారతయుద్ధమునఁబడిపోయినపుడు అర్జునుడు భీష్మునికొఱకు నిర్మించిన) బాణములశయ్య: చూ, అంపశయ్య.

అమ్ము వేటు నేల. ద్వ. వి. ధన్వంతరము, బాణము పోయి పడునంత దూరముగల నేల. వి, పు. 4, ఆ. 190: చూ, వింటిపట్టు.

అమ్మెఁ[illegible]. దే.వి.ఉన్నపాటున:చూ,డబ్బాటు.

అమ్మెత్తు. ద్వ. వి. అదుముడు: చూ, పీడనము.

అమ్మోనియా. పా. సున్నమును నవాసారమును గలుపఁగావచ్చు ఘాటయిన వాయువు:చూ, వాయువు.

అమ్మోరు. వా. వి. 1: చూ, రూ-అమ్మవారు. 3; 2. తెలివిలేనివాఁడు.

అమ్రము. సం. వి. అ. పుం. రూ-ఆమ్రము*: చూ, మామిడి. [చూ, బచ్చలి.

అమ్లకలంబ. సం వి. ఆ. స్త్రీ. పుల్లబచ్చలి*:

అమ్లగంధకామ్లము. సం. వి. త్. పుం. ఏఱువంగ*: చూ, వంగ. [ఆక్సిజన్.

[illegible]. [illegible], ప్రాణవాయువు:చూ, వాయువు.

అమ్లము. సం. వి. అ. పుం. రూ-అంబ్లము:చూ, పుల్లన. 1. [క*: చూ, పులిచింత.

అమ్లలోణిక. సం. వి. ఆ. స్త్రీ. రూ-అమ్లలోణి

అమ్లవేతసము. సం. వి. అ. పుం. రూ-అమ్లవేతసము, పుల్లప్రబ్బలి*: చూ, ప్రబ్బలి.

అమ్లానము. సం. వి. అ. పుం 1.రూ-ఆమ్లానము-అమ్లాయనము, తెల్లపెద్దగోరఁట *: చూ, మహాసహ; 2. పెద్దరేకులుగల చేమంతి *: చూ, సేమంతి; విశే. 3. వాడనిది; 4 నిర్మలమయినది: చూ, ప్రసన్నము. 2. [పత్రి.

అమ్లామ్లిక. సం.వి.ఆ. స్త్రీ. చింత*:చూ, బహు

అమ్లాయనము. సం. వి. అ. పుం: చూ, రూ-అమ్లానము. 1. *.

అమ్లిక. సం. వి. ఆ. స్త్రీ. 1. పులుపు: చూ, పుల్లన. 1; 2. త్రేంచుట: చూ, తేనుపు; 3. చింత*: చూ,బహుపత్రి; 4. అమ్లలోణిక*: చూ, పులిచింత.

అయ. వై. వి. రూ-అయ్య 1 =ఆర్యః. తండ్రి; చూ, పితరుఁడు. 1; 2. పూజ్యుఁడు: చూ, మహనీయుఁడు. [నిరర్గళము.

అయంత్రితము. సం. విశే. అడ్డములేనిది: చూ,

అయఃకాంతము. సం. వి. అ. పుం. రూ-అయస్కాంతము, సూదంటురాయి: చూ,రాయి.

అయఃపచి. సం. వి.ఇ.పుం. అగ్ని:చూ,వహ్ని.1.

అయఃప్రతిమ. సం. వి. ఆ. స్త్రీ.ఇనుపపమిడె: చూ, మూర్తి. (చూ, పాత్రము. 3.)

అయగారు. ద్వ. వి. రూ-అయ్యగారు-అయవారు-అయ్యవారు. 1. ఉపాధ్యాయుఁడు:చూ, పంతులు. 1; 2. పూజ్యుఁడు: చూ, మహనీయుఁడు; 3 పూజ్యుఁడగు బ్రాహ్మణుఁడు: చూ,బ్రాహ్మణుఁడు; 4. జనకుఁడు,తండ్రి: చూ, పితరుఁడు. 1.

అయథార్థవర్ణుఁడు సం. వి. అ. పుం. చారుఁడు: చూ, వేగువాఁడు.

అయనము. సం. వి. అ. న. 1. త్రోవ: చూ, మార్గము. 1; 2. మూఁడుఋతువులుఁగూడిన కాలము, సూర్యుని దక్షిణోత్తరదిశలపోక. (అయనములు.—ఉత్తరాయనము, దక్షిణాయనము); 3. ఇల్లు: చూ, సదనము.1;4. అలవాటు: చూ, స్వభావము.

అయము. సం. వి. అ. పుం 1. మేలుగలుగఁజేసెడికర్మము; 2 మేలుగలుగఁజేసెడి దైవము; 3. కప్పము: చూ, సిస్తు. 1. (రూ-ఆయము.)

అయరొ ద్వి. అవ్య. (అయ+అయ+ఒ.) సంతాపార్థకము: చూ, సంతాపము. (రూ-అయయో)

అయయో. ద్వి. అవ్య. —పై.—

అయల్లకము. సం. వి. అ. న: చూ, తహతహ.

అయవారు. ద్వి. వి: చూ, రూ-అయగారు.

అయస్కాంతము. సం. వి.అ. పుం: చూ, రూ-అయఃకాంతము.

అయస్కారము. సం. వి. అ. పుం. ఏనుఁగు పిక్కముందటిచోటు: చూ, హస్తి.

అయస్కారుఁడు. సం. వి. అ. పుం. కమ్మరి: చూ, కర్మకారుఁడు (చూ, స్వర్ణకారుఁడు)

అయస్తంభిని. సం. వి. ఈ. స్త్రీ. లింగాకారపు దొండ*: చూ, దొండ. [లోహము. 1.

అయస్సారము. సం. వి. అ. న. ఇనుము: చూ,

అయస్సు. సం. వి. స్. న. 1.—పై.—; పుం. 2. అన్నము: చూ, పాదము. (1)

అయాచితము. సం. వి. అ. న. యాచింపకబ్రతుకుట: చూ, అమృతము. 5.

అయాతయామము. సం. విశే. క్రొత్తది: చూ, నూతనము.

అయారము. సం. వి. అ. పుం. కాట్యదకూర్ధ కాంగభేదము: చూ, నాటకము. 1.

అయారె. ద్వి.అవ్య.(అయా + రె.)రూ-అయారే. ఆశ్చర్యార్థకము: చూ, వింత. 1.

అయారే. ద్వి. అవ్య.—పై.—

అయి సం. అవ్య. 1. చేటికాది సంబోధనార్థకము, అరె: చూ, ఓసీ; 2. అడుగుట:చూ, స్తోత్రము; 3. వేఁడికొనుట: చూ, ప్రార్థన; 4. ఊఱడించుట.చూ,సమాశ్వాసము; వి. అ. పుం. 5. శుభప్రాపకమయిన విధిగలవాఁడు.

అయిందా. వా. వి. ఇఁకముందు.

అయితి. దే. వి. రూ-ఐతి, అలవి. చూ, శక్యము.

అయితే. దే. ద్రి. త్వర్థకము.

అయిదవది. దే. స. రూ-ఐదవది: చూ,పంచమము.

అయిదు. దే. స. రూ-ఐదు. ఉ,హరి. 3,ఆ.29: చూ, పంచకము.

అయిదుగురు దే, స. బ. ఏవురు' చూ, రూ-ఐదుగురు (ఐగురకు మహన్మహత్యర్థకరూపము.)

అయిదుకులములు. వా. వి. బ. 1/6 ఏఁబలము: చూ, ఏఁబలము.

అయిదుతూములు. వా.వి.బ. ఇరువదికుంచములు: చూ, ఏఁదుము.

అయిదునాళ్లు. దే. వి. బ. అయిదుదినములు: చూ, ఏనాళ్లు. 1. [చూ, ఏనూఱు.

అయిదునూఱులు. దే. స బ. అయిదువందలు:

అయిదు వదిచేయు. దే. అ. క్రి.1.యుద్ధమువల్ల నఁబాఱు. రూ-ఐదువదిచేయు. కళా. 8, ఆ. 99: చూ, వెనుదీయు. 1; 2. నమస్కరించు: చూ, మ్రొక్కు.

అయిదు వదిచేయుట. జా. నమస్కరించుట. అనఁగా అయిదయిదుగానున్న రెండుచేతుల వ్రేళ్ళను గలిపి వదిచేయుట. "సాఖంతభూకాంతలు ... ... [illegible] పైదువదిసేయఁగా." " [illegible]

...నరసున, సువిదలక్షాభరంబున శోభ టించి, కైయుదుపదినేసి వలరాజా నంతవాఁడు, నరయసెవ్వానిసామ్య జయాజయములు." పై. 7, అ. 168.

అయిదు పదులు. దే. స. బ: చూ, ఏఁబది.

అయిదు వందలు. దే. స. బ: చూ, ఏనూఱు.

అయిదుమంది. దే. స. బ. ఏవురు: చూ, రూ-ఐదుమంది.

అయిదుమోములవేల్పు. ద్వ. వి. రూ-ఐదుమోములవేల్పు, ముక్కంటి: చూ, శివుఁడు.

అయిదువ. ద్వ. వి. (అయిదు + పన్నెలుగలది) మాంగల్యముగలస్త్రీ. రూ-ఐదువ: చూ, స్త్రీ. (పన్నె=మంగళసూత్రము, పసుపు, కుంకుమము, గాజులు, చెవ్వాకు.)

అయిదువరాలు. ద్వ. వి. (అయిదువ + ఆలు) రూ-ఐదువరాలు.—పై.—

అయిన. దే. ద్రి. ముందు చెప్పఁబడినదానికివిరుద్ధమయిన యర్థమును దెలుపును: చూ, రూ-ఐన.

అయినిల్లు. దే. వి. అంతర్గృహము. రూ-ఐనిల్లు చూ, సదనము. 1.

అయిపు. దే. వి. రూ-ఐపు. తప్పు: చూ, నేరము.

అయిపోవు. దే. అ. క్రి. రూ- ఐపోవు 1. ముగియు. "వాఁడుద్యోగముచేసి అయిపోయినది.": చూ, సరిపోవు. 3; 2. వెచ్చమైతీఱు. "సంబారములన్నియు అయిపోయినవి." : చూ, చెల్లు. [శోధన.

అయిమాయిషి. వా. వి. అజమాయిషి: అంచనా,

అయిమూల. దే. వి. రెండుదిక్కులకు మధ్యభాగము. రూ-ఐమూల: చూ, వారిత్తు. 1.

అయిర. దే. వి. రూ-ఐర. కంటిరెప్పలు: చూ, విడాలము. 2. [ముగు: చూ, సరిపడు. 2

అయిరకొను. దే. స. క్రి. రూ-ఐరకొను.యుక్త

అయిరువు. దే. వి. రూ-ఐరువు. అగ్ని: చూ, ...

అయిరేని. దే. వి. ఏ. బచ్చెవరుచేసిన పెండ్లి కుండలు. రూ-ఐరేని: చూ, భాండము. 3.

అయిరేనికడవలు. దే. వి.—పై.—(రూ-ఐరేనికడవలు.)

అయిలారము. దే. వి. రూ-ఐలారము. ఒకానొకమాలిక*: చూ, వృక్షము. [మీరైపమ్పె.

అయివచ్చె. దే. అ. క్రి. రూ- ఐవచ్చె: చూ,

అయిపజీ. వా. వి. రాబడి,సొమ్ము,మూలధనము.

అయుక్తము సం. విశే. యుక్తముకానిది (యుక్తము—తగినది): చూ, అగ్రాహ్యము. 3.

అయుగ్మపర్ణము. సం. వి. అ. పుం. ఏడాకుల పొన్న*: చూ, పొన్న.

అయుతము. సం. వి. అ. న. 1. చూ, పదివేలు; విశే. 2 కూడుకొననిది.

అయె. సం. అవ్య. 1. కోపము. చూ, కోపము; 2. శో. చూ, శోకము; 3. వేగిరపాటు: చూ, సంభ్రమము. 1; 4: చూ, అయి. 1.

అయో. ద్వ. అవ్య, నై. అవ్య (అయ + ఓ.) రూ-అయ్యో. సంతాపార్థకము: చూ, సంతాపము.

అయోగము. సం. వి. అ. పుం. 1. ఎడబాటు: చూ, విరహము; 2. కూడికలేమి: చూ, అసంగతి; 3. మానిన ప్రయత్నము; 4. కపటము: చూ, వ్యాజము. 1; 5. కఠినప్రయత్నము: చూ, రూ-అయోగము; 6. కవచము: చూ, వారవాణము.

అయోగసంబంధాతిశయోక్తి. అం. అలంకారవిశేషము: చూ, అలంకారము. 3. (చూ, హేతువు. 2.)

అయోగ(వు)ఁడు. సం. వి. (ఉ) అ. పుం. భార్యావియోగమైనవాఁడు: చూ, విధురుఁడు.

అయోగ్యుఁడు. సం. విశే. యోగ్యుఁడు కాని ...: చూ, ...

అయోగ్రము. సం. వి. అ. వ: చూ, గోకలి.
అయోఘనము. సం వి. అ. పుం:చూ, సమ్మెట.
అయోధ్య. సం. వి. ఆ. స్త్రీ. 1.= అయొాధ్ద, అయోధ్యాపట్టణము: చూ, దేశము; అం 2. పుణ్యనగరములేడింటిలో నొకటి: చూ, పుణ్యనగరములు. [ము
అయోనామము. సం. వి. న్. న. చూ, మిరియ
అయోనిజుఁడు. సం. విణ. గర్భమందుఁ బుట్టని వాఁడు.
అయోమయము. సం విణ. 1. ఇనుముది: చూ, ఆయసము; 2. గట్టి: చూ, బెడిదము.
అయోముఖము. సం. వి. అ. పుం. 1. దక్షిణ సముద్రతీర పర్వతము: చూ, పర్వతము; 2. ఒకరకముపాత్రము: చూ, పాత్రము. 6; 3: చూ, గోకలి
అయ్య. వై. వి. 1.=ఆర్యః. రూ-అయ. తండ్రి చూ, పితరుఁడు. 1; 2. రూ-అయ. పూజ్యుఁ డు. కళా. 3, ఆ. 38: చూ, మహనీయుఁడు.
అయ్యగారు. ద్వ. వి: చూ, రూ-అయగారు.
అయ్యది. దే. స. (అ + అది.) ఆశబ్దమునకు అమ హదర్థక ప్రథమైక వచనము: చూ, రూ-అయది.
అయ్యమ్మ. వా. వి. (అయ్య + అమ్మ) తండ్రి తల్లి: చూ, పితామహి.
అయ్యయొ. ద్వ. అవ్య. (అయ్య+అయ్య+ఒ.) రూ-అయ్యయో-అయ్యయ్యో. సంతాపార్థక ము: చూ, సంతాపము.
అయ్యయో ద్వ. అవ్య.—పై.—
అయ్యయ్యో. ద్వ. అవ్య —పై.—
అయ్యరె. ద్వ. అవ్య (అయ్య+రె.) రూ-అయ్య రే. ఆశ్చర్యార్థకము, ఔర: చూ, వింత. 1.
అయ్యరే. ద్వ. అవ్య.—పై —
అయ్యలా. వై. అవ్య. సంతాపార్థకము, "అయ్య లు తాళలేనని యయ్యుకొన్న తక్షణలో వి- వియ్యాన యుఁకఁడమినిలుచలేనవశాను." శ్రీ- తర్రియ: చూ, సంతాపము.
అయ్యవారు. ద్వ. వి: చూ, రూ-అయవారు.
అయ్యారె. ద్వ. అవ్య.(అయ్యా+రె.)చూ, రూ-అయ్యారె. విజ. 1, ఆ. 404.
అయ్యారే. ద్వ. అవ్య.—పై.—
అయ్యు. దే. ద్రి (అయి + యు) మీఁదవిరుద్ధ ధర్మముకలుగుటను తెలుపును.
అయ్యెడ. దే. ద్రి. అంద: చూ, తత్ర.
అయ్యొ. ద్వ. అవ్య, వై. అవ్య.=అహో. (అ య్య + ఒ.) రూ-అయ్యో. సంతాపార్థకము: చూ, సంతాపము.
అయ్యో. ద్వ. అవ్య, వై. అవ్య.—పై.—
అయొాధ్ద. వై. వి.=అయోధ్య:చూ, అయోధ్య.
అర. వై. వి._అర్థమ్. రూ-ఆ: చూ, సగము.
అరంధనికుఁడు. సం. విణ: చూ, వంటవాఁడు.
అరఁగు. దే. వి. రూ-అరుఁగు-అఱుఁగు-అఱుఁగు: చూ, వేదిక.
అరఁటాకు. దే. వి. (అరఁటి + ఆకు.): చూ, రూ-అంటాకు. 1. [ఫ. 2.
అరఁటి. దే. వి. కదళి. రూ-అంటి*: చూ, రం
అరఁటిపండొలిచి చేతికిచ్చుట. జా. విస్పష్టము చేయుట. "భారతరామకథార్థముల్ విభా, ఒలఁగనరంటిపండొలిచి చేతికి నిచ్చినరీతి." కళా. 1, ఆ. 6.
అరక. దే.వి. 1. రూ-అఱక-అఱకడ. మూఁపు: చూ, స్కంధము. 1; 2. ఎద్దులఁగట్టి దున్ను టకు సిద్ధపఱచిన నాఁగలి: చూ, లాంగల ము. 1; వా. 3. అర్తి: చూ, రోగము. 1.
అరకము. సం. వి. అ. న. నాఁచు*: చూ, శైవాలము. [చూ, కోలికుఁడు.
అరకాఁడు దే. వి. (అరక + కాఁడు.)రయితు:

అరకాణి. దే. వి. పైసన్నర: చూ, ఏగాని.

అరకాలు. దే. వి. రూ-అఱకాలు: చూ, పాద తలము. [లకిరించిచోటు:చూ,హస్తి.

అరక్షము. సం. వి.అ. పుం. ఏనుఁగుకుంభస్థలము

అరఖు. వా. వి. 1. ద్రవరూపమయిన ఔషధము; 2. చీట్లాటయందలియెట్టినిరంగుముక్క: చూ, సేక. 2.

అరఁగన్ను. ద్వ. వి.(అర + కన్ను.) సగముమూయఁబడిన కన్ను: చూ, లోచనము

అరగడము. దే. విశే. ముసలివాఁడు: చూ, వృద్ధుఁడు. 1.

అరగడి. దే. వి. అద్దుగోడ: చూ,మఱుఁగుగోడ

అరగడియ వై.గ.-అర్ధఘటిక. పండ్రెండు నిమిషములు: చూ, గడియ. 1.

అరగర్దము. సం. వి.అ.పుం 1. నీరుపాము:చూ, సర్పము; 2. నల్లత్రాఁచు: చూ, సర్పము,

అరగలి. ద్వ. వి. (అర + కలిమి) 1. అనుమానము: చూ, సంశయము; 2. పెడమొగము చూ, మాఱు మొగము.

అరగలిగొను. ద్వ. అ. క్రి. (అరగలి + కొను.) చూ, సరిదేహించు. [చూ, గూఁడు 2

అరగూఁడు.ద్వ.వి. గోడయందేర్పఱచినగూఁడు:

అరచేట్ల ద్వ. వి. 1. అంగరక: చూ, వస్త్రము; 2. పొగాకుచేట్లలో సగము: చూ, చేట్ట 7; 3. స్త్రీలమొలకుఁ గట్టుకొనుపావడ, తాబందు: చూ, వస్త్రము. [చూ, దశావస్థలు

అరచేటు. అం.దశావస్థలలో నొకటి.(అఱచేటు):

అరచెయి. ద్వ. వి. కరతలము. రూ. అరచేయి- అరచెయ్యి- అఱచెయి- అఱచెయ్యి- అఱచేయి: చూ, హస్తము. 1.

అరచేతికిఁబండ్లువచ్చు. జా. ఎక్కువ కార్యము వచ్చుట. (రూ-అఱచేతికిఁ బండ్లువచ్చు.— "ఉ. అంఱుగులందిగి పోపోనీ, యఱచేతంబండ్లువచ్చినప్పుడు చుమ్మురం, 'గఱచెదవ్రగాని." కళా. 3, ఆ. 218. "ఖతిదప్పితప్పుచేఁతలఁ బొలలక యిపుడోడినట్టి పాలఁగుకఁదేసీ, యఱచేతఁ బండ్లువచ్చినఁ, గఱకువ్రగాకిఢు కార్ముక ప్రతిపక్షా." (నిరంకుశోపాఖ్యానము.) (ఎన్నటికిని జరుగనికార్యము.)

అర(ఱ)చేతిలో నిమ్మపండు. జా. సౌఖ్యముగానుంచేవలసిన వస్తువు "విభుం,డరి (ఱ) చేలోపలినిమ్మపంటివలె నత్యాసక్తిమన్నింప." సార. 2, ఆ. 112.

అరజోట్టు. ద్వ. వి. ఒకగకముకోడి:చూ,పుంజో.

అరడ. దే. వి, ఏఱు గాఁటఁదగిన సాధనము: చూ, హోడము.

అరడా దే. వి కత్తిరొయిఱుముక్క ముచట కట్టెడిభూష: చూ, కుప్పె. 8.

అరణము. వై. వి = హారణమ్. వివాహకాలమందు అల్లునకును ఆఁడుబిడ్డకును మామగారిచేసియఁబడు ధనాదికము: చూ, హారణము.

అరణా. వా. వి. అర్ధణా, ఒకరూపాయిలో ముప్పదిరెండవపంతు, అఱుపైసలు.

అరణి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1.త్రచ్చినిప్పుఁబుట్టించేకొయ్య; పుం. 2. కూరనెల్లి*:చూ, శ్రీపర్ణము. 1; 3. పిన్ననెల్లి *. చూ, శ్రీపర్ణము. 1.

అరణ్యకులుత్థము సం. వి. అ. న. అడవియులపలు. (రూ- అరణ్యకూలూత్థము.) : చూ, సరటి. [చూ, మహిషము.

అరణ్యజము. సం. వి. అ. పుం కాఱుదున్న.

అరణ్యము. సం. వి. అ. న. 1.= అడవి: చూ, విపినము; పుం. 2. యతి సంప్రదాయభేదజ్ఞానార్థచిహ్నము: చూ, లక్షణము.

అరణ్యరుదితన్యాయము. వా. అడవిలో సేడ్చుచున్నవాని నాదరించి యోదార్చువాఁడుండఁడనుకీతి. (ఇట్లే అరణ్యరోదనన్యాయము.)

అరణ్యరోదనము. హా. అడవిలో యేడ్పు. (వ్యర్థప్రయోజనము.) "అరణ్యరుదితంకృతమ్, శవశరీరముద్వర్తితమ్." కువలయానందము.

అరణ్యవాసిని. సం. వి. ఈ. స్త్రీ. 1. పుల్లబచ్చలి*: చూ, బచ్చలి; 2: చూ, చేతరాని*.

అరణ్యవాస్తుకము. సం. వి. అ. పుం: చూ, కుణంజము. [చూ, వృకము.

అరణ్యశునకము. సం. వి. అ. పుం. తోఁడేలు

అరణ్యాని. సం. వి. ఈ. స్త్రీ. పెద్దయడవి: చూ, విపినము.

అరత. వై. దళి.= అరాత్. సమీపమునందు. రాఘు. 4, అ. 146: చూ, సమీపము. 1.

అరతత్రిపము. సం వి. అ. పుం. కుక్క: చూ, శునకము.

అరతి. సం. వి. ఇ. స్త్రీ. 1. తెంపు: చూ. విరామము; అం. 2. ద్వాదశావస్థలలో నొకటి: చూ, ద్వాదశావస్థలు.

అరతూము. ద్వ. వి. ఇరుస, రెండుకుంచెములు: చూ, తూము. 3.

అరత్ని. సం. వి. ఇ. పుం. 1. చిటికెనవ్రేఁచిన మూర: చూ, రత్ని; 2. చాఁచినచిటికెనవ్రేలుగల పిడికిలితోఁగూడిన మూర: చూ, మూర. 1; 3. రెండుజేనలకొలఁది హస్తము: చూ, మూర. 1; 4. కూర్పరము: చూ, మోఁచేయి.

అరదండ. దే. వి. రెండుచేతులకుఁ దగిలించెడు సంకెల: చూ, శృంఖలము. 3.

అరదండాలు. వా. వి. బ. —పై.—

అరదము వై. వి.=రథః.బండి:చూ, శకటము1..

అరదేసి. దే. వి. రూ- అరిదేసి: చూ, బింకు.4

అరప. దే. వి: చూ, మంచె. [పంచకము.

అరపది. వై. స. రూ_అఱపది. అయిదు: చూ,

అరపనిమిషము. దే. వి. బ. మునివాడ్లి పైపెదవి మీఁది కురకంటువ్రేఁలవరుస: చూ, మీసము.

అరపలము. వై. వి.= అర్ధపలమ్. కర్షమొత్తము నిడుసాఱుమాషముల యెత్తు: చూ, పలము.1 —

అరపు. దే. వి: చూ, రూ- అఱపు.

అరమర. ద్వ. వి. (అర + మఱలుట.) రూ-అరమరిక- అరమరము. 1. అనుమానము: చూ, సంశయము; 2. భేదము: చూ, వేఱుపాటు.

అరమరము. ద్వ. వి. —పై —(భేదమునకు.- నై. 8, ఆ. 75.)

అరమరిక. ద్వ. వి. —పై.—(భేదమునకు — "అరమరికలేని చెట్టలు." క్షేత్రయ)

అరవిరాతుమున. అం. మల్లశాస్త్రములోని మొనలు పండ్రెండింటిలో నొకటి : చూ, మొనలు.

అరము. సం. వి. అ. న. 1. బండికంటియాకు: చూ, శిఘ్రము. 2; క్రి.విశే.న. 2.త్వరితము: చూ, వేగము. 3, విశే. 3. వేగముగలది: చూ, వేగము. 3; అవ్య. 4. చివర: చూ, తుద; 5. వెల్లువ: చూ, ప్రవాహము. 1; 6. నిశ్చయార్థకము: చూ, నిశ్చయము; విశే. 7. ఉపద్రవములేనిది: చూ, నిరుపద్రవము.

అరముడి. దే. క్రి. విశే. మాటిమాటికి: చూ, శశ్వత్తు. [రూ_అరమోడ్చు.

అరమోడుచు. దే. స. క్రి. సగముముడుచు.

అరమోడ్చు. దే. స. క్రి. —పై.—

అరమోడుపు. దే. వి. సగము ముడుపు. రూ- అరమోడ్పు.

అరమోడ్పు. దే. వి. —పై.— [చేయు.

అరమోముచేయు. ద్వ. అ. క్రి. నిర్లక్ష్యము.

అరయిక. దే. వి. పరిమాణములచేత విషయమునుపరిశోధించుట: చూ, వెదకుట.

అరయు. దే. స. క్రి. రూ- అరయు. 1. ఆపేక్షించు: చూ, వెదకు; 2. విచారించు: చూ, విచారించు. 1.

అరయుట. దే. వి. చూ, అరయుట.

అరరము. సం. వి. అ. న. 1. కవాటము: చూ, తలుపు; 2. ఆకు: చూ, పర్ణము. 1: 3. కుట్టుడాకు: చూ, విస్తరి. (అడ్డాకు, మోదుగఆకు, మఱ్ఱిఆకు, పనసఆకు లోనగువానిని వాడుదురు.)

అరరివిష్కంభి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. కవాటము: చూ, తలుపు; 2. తలుపునకు వేసెడి గడియ: చూ, విష్కంభము. 2.

అరరుఁడు. సం. వి. అ. పుం. 1. ముక్కంటి: చూ, శివుఁడు; 2. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 3. చందురుఁడు: చూ, హిమాంశువు.

అరస. దే. వి. కొండమీఁది కాలిత్రోవ, కురస. రూ- కురువ. నరవ: చూ, మార్గము. 1.

అరవడి. దే. వి. ఋణము: చూ, బాకి. 2.

అరవఱలు. దే. విశే. బ 1. రూ- అఱవఱలు తునుక. చూ, శకలము. 4: 2. ఎండినది. వి, పు. 7, ఆ. 358: చూ, శుష్కము 2, 3. చిన్నచిన్నముక్కలు: చూ, శకలము. 4.

అరివరి. దే. వి. రూ- అరుసరి. అప్పుపుచ్చుకొనువాఁడు: చూ, ధనగ్రాహకుఁడు.

అరవాయి. వై. వి. 1. న్యూనత: చూ, వెలితి. 2; 2. అధైర్యము: చూ, పిఱికితనము; 3. జంకు: చూ, సంకోచము. 3.

అరవాయిగొను. ద్వ. అ. క్రి. (అరవాయి + కొను.) 1. జడియు: చూ, భయపడు; 2. వెనుకదీయు: చూ, సంకోచించు.

అరవిందము. సం. వి. అ. న. 1. తామర*: చూ, పద్మము. 1; 2. పడమటి మున్నీటియందు వరుణుని తోఁట: చూ, వనము. 2; అం. 3. మన్మథబాణములయిదింటిలో నొకటి: చూ, మన్మథబాణములు. (లక్ష్మి. 1.

అరవిందాలయ. సం. వి. ఆ. స్త్రీ. లచ్చి: చూ,

అరవిందాలయము. సం. వి. అ. పుం. పడమటి మున్నీటి నడుమనుండు వరుణునిసభ: చూ, సభ. 2.

అరవిరి. ద్వ. వి. సగమువిరిసిన మొగ్గ, వికసింపఁగల పరువైనమొగ్గ: చూ, మొగ్గ. 1.

అరవీసము. ద్వ. వి. 1. శాకినీద్వయము; వా. 2. వరిగింజెలో సగముఎత్తుగల బంగారుతూనిక.

అరవుసు. దే. వి. రూ- అరువుసు. తునుక: చూ, శకలము. 4.

అరసంజె. వై. వి.- అసురసంధ్య. ప్రదోషము: చూ, సాయంకాలము.

అరసము. వై. వి - హర్షః. రూ- అరసము-అరిసెము. అనుమోదము: చూ, సంతోషము.

అరసావు. ద్వ. వి (అర + చావు.) మూర్ఛ: చూ, రోగము. 1.

అరసున్న. పా. మహదర్థకబోధకంబగు పదంబునను పరిమాణార్థకంబైన "ఎఁడు" వర్ణకంబునను, మధ్యమపురుష బహువచనంబునను, ఆఁడుది- ఏఁడు- కాఁడు- గాఁడు- గూఁడు- చూఁడు- తూఁడు- తేఁడు- తోఁడు- నేఁడు- నాఁడు- వేఁడు- మాఁడు- మూఁడు - ప్రాఁడులు అనుపదంబులందును దుసర్గకంబునకు ముం దఱసున్న గలదు; మహత్త్వార్థబోధకంబగు "ఆఁడి" యందు 'డి' వర్ణకంబునకు ముందర సున్నయుండును; యకారము కడపటంగల ధాతువుల కృదంతరూపంబులందలి తవర్ణకంబునకు ముందరసున్నయుండును; దీర్ఘాక్షరము ముందుగాఁగల 'ము' వర్ణకమునకు సొప విభక్తికమైన 'చ' యాదేశమైనపుడు దానికి ముందుగ "ంచ" చరసున్నయుండును, 'ను' వర్ణము కడపటఁగల విశేష్యములకు రూపాంతరమున 'ను' కుమాఱుగా 'కు' వర్ణము గాని "గు" వర్ణకముగాని వచ్చినపుడు వానిముందరసున్నయుండును; కేవలతెలుపు 'ఇఁడి'

ప్రత్యయంబున "డి" వర్ణమునకు ముం దర మున్నయుండును; అనునాసికాక్షరముగల ప్రకృతిశబ్దము తద్భవరూపమున ననునాసిక స్థానంబున నిందునున్నయేని; యరసున్న యేని వచ్చును; వికృతిహ్రస్వంబులకు పను నాసికములు పరములగుచో రూపాంతరం బున హ్రస్వంబునకు దీర్ఘంబును, ననునాసిక స్థానంబున నర్ధబిందువునగు; హ్రస్వఖండంబు వైకల్పికంబుగఁ బూర్ణంబగు; దీర్ఘముమీఁది ఖండంబు ఖండంబ; అఁట, ఇఁక, చుఁడు అనుపదంబులందక్కఁ లొలికుటచపై అరసు న్నయుండదు. ఇత్యాది: రూ-అఱసున్న. (సం. వ.) ఁ—అర్ధబిందువు, ఖండానుస్వా రము.

అరళము. సం, వి. అ. న: చూ, తలుపు.

అరళువు. సం. వి. ఉ. పుం: చూ, శోణకము *.

అరాచేకము. వై. విణ.=: చూ, అరాజకము.

అరాజకము. సం. విణ.= అరాచేకము: చూ, అనాయకము.

అరాజి. సం. వి. ఈ. స్త్రీ: చూ, బొమ్మమేడి*.

అరాతి. సం. వి. ఇ. పుం: చూ, అరి. 1.

అరాళకటకాముఖము. అం. నృత్తహస్తము లిరు వదితొమ్మిదింటిలో నొకటి: చూ, నృత్త హస్తములు.

అరాళము. సం. వి. అ. పుం. 1. మదపుటేనుఁ గు: చూ, హస్తి. (నింద్యము.); 2. సర్జరసము: చూ, సర్జరసము; 3. అభినయహస్తవిశేషము, బొటనవ్రేలిని వంచిచూపుడువ్రేలి మొదటఁ గూర్చి చూపుడువ్రేలినివంచి తక్కినవ్రేళ్ళ ను జక్కఁగాఁ జాఁచిపట్టినది: చూ, వ్యంజ కము. 1; 4. వంగ, వురువకము *: చూ, శ్వసనము; 5. వంకరైనది: చూ, వంకర; అం. 6. అసంయుతహస్తములు నలుబదిరెం డింటిలో నొకటి: చూ, అసంయుతహస్తములు.

అరాళవాలము. సం. వి. అ. పుం. పుంగుర్రో, చూ, పెండ్రిక. 1

అవగీతుఁడు. సం.విశే. 1. వంగినవాఁడు; 2. ప్రసిద్ధుడైన నిందితుఁడు: చూ, వెలివాఁడు. 1; 3. పలుమాఱు చూడఁబడనివాఁడు.

అవగీర్ణము. సం. విశే. పొగడఁబడినది: చూ, స్తోత్రము. [వ్యవధానము. 3.

అవగుంఠనము. సం. వి. అ. న. మఱుఁగు:చూ,

అవగుణము. సం. వి. అ. పుం. చెడుతలఁపు: చూ, దుర్గుణము.

అవగ్రహణము. సం. వి. అ. న. 1: చూ, వ్యవధానము. 3; 2: చూ, అవగణన.

అవగ్రహము. సం. వి. అ పుం. 1. ఏనుఁగు నొసలు: చూ, హస్తి; 2. రూ-అవగ్రాహము. అనావృష్టి: చూ, వఱపు; 3. అడ్డపాటు: చూ, వ్యవధానము. 3; 4. స్వాతంత్ర్యములేమి: చూ, అస్వతంత్రము.

అవగ్రాహము. సం. వి. అ. పుం. రూ-అవగ్రహము: చూ, వఱపు. [చూ, రంధ్రము. 1.

అవఘట్టము. సం. వి. అ. పుం. గర్తము, బిల్లము:

అవఘళము. దే. వి. 1. చేట్టుట. పాండు. 1, అ. 117: చూ, వ్యాపనము; 2. బలిమి: చూ, శక్తి. 1; విశే. 3. అధికమైనది: చూ, [illegible] 1.

అవఘళించే. దే. అ. క్రి. 1. కలియు. కాశీ. 1, అ. 45: చూ, వ్యాపించే; 2. తుల్యముగు, జోడుపడు. కాశీ. 2, అ. 47: చూ, సరిపోవు. 1; స. క్రి. 3. అతిక్రమించే, మీఱు. స్వా. 3, అ. 19: చూ, దాఁటు. 6.

అవఘళుఁడు. దే. వి. వ్యాపించేవాఁడు: చూ, వ్యాపకుఁడు. [చూ, పక్షి.

అవచక్రము సం. వి. అ. పుం. ఒకానొక పిట్ట:

అవచూడము. సం. వి. అ. పుం. 1. టెక్కెపు గుడ్డయొక్క క్రిందికొనకుచ్చు: చూ, జెల్లి. 6; 2. పిల్లజోట్టు: చూ, పిక. 4.

అవచూర్ణనము. సం. వి. అ. న. పొడిచేయుట: చూ, చూర్ణనము. [చూ, అవధ్వస్తము.

అవచూర్ణితము. సం. విశే. పొడిచేయఁబడినది:

అవచూర్ణితుఁడు. సం. విశే. పరులచేత నిదింపఁబడ్డవాఁడు: చూ, వెలివాఁడు. 1.

అవచూలకము. సం. వి. అ. పుం. రూ-అవచూలకము.- అవచూలికము. 1. వింజామరము, పట్టుత్రివ విసనకఱ్ఱ: చూ, సురఁటి; 2. జెండాను వ్రేలాడుకుచ్చు: చూ, సురఁటి.

అవచూలము. సం. వి. అ. పుం. గడ్డము మీసముల వెండ్రుకలు: చూ, వెండ్రుక. 1.

అవచ్ఛదము. సం. వి. అ. పుం. రూ-అవచ్ఛాదము, మఱుఁగు: చూ, వ్యవధానము. 3.

అవచ్ఛాదము. సం. వి. అ. పుం.—పై.—

అవచ్ఛిన్నము. సం. విశే. 1. ఛేదింపఁబడినది; 2. వేఱుపఱుపఁబడినది.

అవచ్ఛాలకము. సం. వి. అ. పుం: చూ, రూ-అవచూలకము.

అవచ్ఛాలికము. సం. వి. అ. పుం.—పై.—

అవచ్ఛేదము. సం. వి. అ. పుం. 1. వంతు:చూ, భాగము. 1; 2. భేదము:చూ, వేఱుపాటు.1.

అవచోటము. వై. క్రి. విశే. అకస్మాత్తు: చూ, దళ్ళాటు.

అవజ్ఞ. సం. వి. అ. స్త్రీ. తిరస్కారము: చూ, వహేళనము; 2. ఒకానొక అలంకారము. (అధికారప్రియముక గ్గియు ఫలసిద్ధిలేకుండుట.) "ఉ. బ్రహ్మవాహనమయ్యు హంస కామక తూండ్లే తినును.": చూ, అలంకారము. 3.

అవజ్ఞాతము. సం. విశే. అశుభమైనది: చూ, ఓగు. 2. [డు: చూ, పరిభూతుఁడు.

అవజ్ఞాఁడు. సం. విశే. తిరస్కరింపఁబడినవాఁ

అవటము. సం. వి. అ. పుం. 1. బిలము, బొక్క: చూ, రంధ్రము. 1; 2. గర్తము, పల్లము: చూ, రంధ్రము. 1; 3. కూపము, నూయి: చూ, నుయ్యి; 4. పక్షిపిల్ల: చూ, పక్షి; 5. నింబము*: చూ, వేము; 6. నీరుల్లి*: చూ, పలాండువు: విశే. 7. మోసమున బ్రదుకునది.

అవటీట. సం. వి. ఆ. స్త్రీ. చేప్పటముక్కు: చూ, నతనాసిక.

అవటీటము. సం. వి. అ. న. 1. —పై.—; విశే. 2. చేప్పటముక్కుగలది.

అవటువు. సం. వి. ఉ. పుం, స్త్రీ. 1. కృకాటిక, పెడతల (పెడతలయందలి ముచ్చిలి గుంట అని కొందఱు.): చూ, శిరము. 1; వి. ఉ. పుం. 2. అల్పుఁడు: చూ, హీనుఁడు; 3. నూయి: చూ, నుయ్యి; 4. గర్తము, పల్లము: చూ, రంధ్రము. 1.

అవడు. దే. వి: చూ, అపదూఱు.

అవతంసము. సం. వి. అ. పుం. 1. అలంకారార్థమై చెవులకుఁబెట్టు పువ్వులసొమ్ములు: చూ, భూషణము. 2; 2. సిగబంతి: చూ, భూషణము. 2. [చూ, శేంబరము. 1.

అవతమసము. సం. వి. అ. న. తగ్గిన చీఁకటి:

అవతరణము. సం. వి. అ. న. 1. అవరోహణము: చూ, దిగుట; 2. దాఁటుట: చూ, లంఘ; [illegible] [illegible]: చూ, [illegible]. 1; 4. [illegible]: చూ, భూ[illegible]. 2.

అవతరించు. సం. అ. క్రి. రూ-అవతరిల్లు. 1. దిగు: చూ, దిగు. 4; 2. ఉద్భవించు: చూ, పుట్టు. 2.

అవతరిల్లు. సం. అ. క్రి.—పై.—

అవతల. ద్వ. వి. (అవల + తల.) రూ-అవల-అవ్వల-ఆవల. 1. ఆవలిప్రదేశము: చూ, పారము. 1; 2. అనంతరము: చూ, పిమ్మట.

అవతలి. ద్వ. విశే. అనంతరము: చూ, పిమ్మట.

అవతారము. సం. వి. అ. న. 1. అవరోహణము: చూ, దిగుట; 2. సముద్రమునందు సరకులు ఎగుమతి దిగుమతి చేయుచోటు: చూ, రేవు; 3. కరవాక: చూ, భూమి. 1; 4. నద్యాదులయందు మనుష్యులు దిగుటకనువుగా నేర్పఱచిన దారి: చూ, రేవు; 5. కోసేఱు: చూ, సరస్సు. 1; 6. జన్మము: చూ, పుట్టుక; 7. కంపుఁదుమ్మ*: చూ, విట్ఖదిరము; 8దళసంజ్ఞ(చూ పస్);9. ఒడలు: చూ, శరీరము; 10. మఱియొక జన్మము: చూ, పుట్టుక; 11. వసంతర్తువు: చూ, వసంతము. 1.

అవతారములు. అం. మత్స్యము, కూర్మము, వరాహము, నారసింహము, వామనము, పరశురామము (అన్వర్థుఁడు), శ్రీరాముడు, బలరాముడు, బౌద్ధము, కలికి-కల్కి. (10.)

అవతారమెత్తు. మి. అ. క్రి. జన్మించు: చూ, పుట్టు. 2.

అవతారిక. సం. వి. అ. స్త్రీ. గ్రంథముఖమున వ్రాయఁబడు తదుత్పత్తిక్రమము: చూ, విషయసూచిక.

అవతీర్ణము. సం. విశే. 1. దిగినది; 2. దాఁటఁబడినది: చూ, ఉత్తీర్ణము. [తోఁక.

అవతోఁక. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-అవ[illegible]

అవదంశము. సం. వి. అ. పుం. 1. [illegible] చూ, [illegible]; 2. [illegible] [illegible]

అవదగాకి. దే. విశే. దుష్టుఁడు. పంచ. పే. 1, అ. 300: చూ, వ్యాధుఁడు. 2.

అవదాతము. సం. వి. అ. పుం. 1. తెల్లన:చూ, వర్ణము. 6; 2. పచ్చన: చూ, వర్ణము. 6: విశే. 3. తెల్లనిది: చూ, వర్ణము. 6; 4. పచ్చనిది: చూ, వర్ణము. 6; 5. తేరినది:చూ, చూ, ప్రసన్నము. 2; 6. ముఖ్యము: చూ, శ్రైష్ఠ్యము.

అవదాతుఁడు. సం. విశే. తెల్లనివాఁడు.

అవదానము. సం. వి. అ. న; చూ, రూ-అపదానము.

అవదారణము. సం. వి. అ. న. 1: చూ, చీల్చుట; 2. గుద్దలి: చూ, ముద్గరము.

అవదాహము. సం. వి. అ. న. 1. నీరువట్టివేరు*: చూ, వట్టివేరు; 2. ఉశీరము*: చూ, వట్టివేరు.

అవదీర్ణము. సం. విశే. 1. చీల్పఁబడినది: చూ, దుగ్రితము; 2. కరఁగింపఁబడినది: చూ, దుగ్రితము.

అవదూఱు. దే. వి: చూ, రూ-అపదూఱు.

అవదోహము. సం. వి. అ. న. క్షీరము: చూ, పాలు. 1. [హీనము. 1.

అవద్యము. సం. విశే. తక్కువైనది: చూ,

అవద్యుఁడు. సం. విశే: చూ, అవదగాకి.

అవధరము. సం. వి. అ. న: చూ, అవధారు.

అవధరించే. సం. అ. క్రి. 1: చూ, ఎచ్చరికపడు; స. క్రి. 2. ధరించే: చూ, వహించే.

అవధానము. సం. వి. అ. న: చూ, హెచ్చరిక.

అవధానములు. అం. చతురంగము, కవిత్వము, వార్తయుట, వేదువుట, గణితము, సంగీతము, ... చెప్పుట, వ్యస్తాక్షరి. (8.) తద్వికేష ... శతావధానము. పెం.

అవధాని. సం. విశే. (8. తె. 8.) అవధానము కలవాఁడు. తద్వి.- అష్టావధాని, శతావధాని.

అవధాయకుఁడు. సం. విశే.—పై.—

అవధారణపూర్వపదకర్మధారయసమాసము. పా. అవధారణా పదము పూర్వమందుఁ గలది. అవధారణయనఁగా నొకవస్తువును మఱియొక వస్తువుగనిశ్చయించుట. ఉ. అజ్ఞానాంధకారము. అజ్ఞానము, అంధకారము (చీఁకటి) ఇవి వేఱువేఱువస్తువులయినను అజ్ఞానమునే చీఁకటిగా నిశ్చయించుటచేత అయినది. దీనికి రూపకసమాసమనియుఁ బేరు. ఇట్లు విద్యాధనము, సంసారసాగరము: చూ, సమాసము. 1.

అవధారణము. సం. వి. అ. న. 1. నిశ్చయము: చూ, నిజము. 2; 2.=: చూ, అవధారు.

అవధారు. వా. పై. వి.=అవధారణమ్: చూ, వినుము. 1. (దీనినివర్తమానతృతీయమధ్యముగాఁ జెప్పవచ్చునుగాని ప్రయోగములందంతట నీట్లేయున్నది.)

అవధి. సం. వి. ఇ. పుం. 1. గ్రామద్వయమధ్యసీమ: చూ, సీమ. 1;2. ఎడము:చూ,సందు.6; 3. బిలము: చూ, కక్ష. 1; 4. వేళ:చూ, సమయము. 1; 5.బిలము:చూ, రంధ్రము.1; 6. సంగతి బోధపఱచుకొనుట; 7. అవర్తము: చూ, సుడి. 1; 8. కొస:చూ, సుద. 2 [చూ, ముని. 1.

అవధీరణము. సం. వి. అ. న: చూ, అవగణన.

అవధీరితము. సం. విశే. తిరస్కరింపఁబడినది: చూ, పరాభవము.

అవధూత. సం. వి. అ. పుం. రూ-అవధూతుఁడు:

అవధూతము. సం. విశే. 1. దిగంబరత్వము; 2. కదలింపఁబడినది; అం. 3. కిరఃక్రియలు చదువేదింటిలో కొకటి: చూ, కిరఃక్రియలు.

అవధూతుఁడు. సం. వి. అ. పుం, 1: చూ, అవ ధూత; విణ. 2. కదలింపఁబడినవాఁడు.

అవధ్యము. సం. విణ. 1. వధ్యముకానిది. (వధ్య ము=చేంపఁదగినది.): చూ, అబ్రహ్మణ్యము.1; 2. అర్థములేనిది: అనర్థము, అవ్య-అలమ్.

అవధ్యుఁడు. సం. వి. అ. పుం. వధ్యము కాని వాఁడు.

అవధ్వంసము. సం. వి. అ. పుం. 1. పొడిచే యుట: చూ, సురుము; 2. విడుపు: చూ, విమోచనము; 3. దూఱు: చూ, నింద. 1.

అవధ్వస్తము. సం. విణ. 1: చూ, అవచూర్ణితము; 2: చూ, అపనీతము; 3. దూఱఁబడినది: అధిక్షిప్తము, అపగీతము.

అవనతమగు. సం. అ. క్రి. ఒఱగు: చూ, వ్రాలు. 3.

అవనతము. సం. విణ. వంగినది: చూ, భుగ్నము. 1.

అవనద్ధము. సం. వి. అ. న. చర్మాచ్ఛాదితమర్ద లాదివాద్యము: చూ, స్వరము. 2.

అవనము. సం. వి. అ. న. 1. తృప్తిఁబొందించుట: చూ, తృప్తి; 2: చూ, రక్షణము.

అవనాట. సం. వి. ఆ. స్త్రీ. చేప్పటముక్కు: చూ, నతనాసిక. [సికుఁడు.

అవనాటుఁడు. సం. వి. అ. పుం: చూ, నతనా

అవనాయము. సం. వి. అ. పుం. 1. పడఁద్రో యుట: చూ, నియాతనము; వై. విణ. (1)= అన్యాయః. న్యాయములేనిది: చూ, ఉప రాగము. 3.

అవని. సం. వి. ఇ. స్త్రీ. నేల: చూ, భూమి. 1.

అవపథ్యము. సం. విణ: చూ, రూ-అపథ్యము.

అవపాతము. సం. వి. అ. పుం. ఏనుఁగులోనగు వాని పట్టునపుడు అవిపడుటకై త్రవ్వి మీఁద కేలికరైన కఱ్ఱలను కంపలను పఱచనగాఁ గప్పి అపైని కొద్దిగా మట్టి పఱచి నేలమట్టుగా చేసినపల్లము: చూ, వారి. 6.

అవబోధము. సం. వి. అ. పుం. 1. మేలుకొని యుండుట: చూ, మేలుకోలు; 2. బోధించు ట: చూ, బోధనము.

అవభృథము. సం. వి. అ. పుం. యజ్ఞము కడపటా న్యూనాతిరిక్తదోష పరిహారార్థము చేయుకర్మ ము: చూ, దీక్షాంతము.

అవభ్రట. సం. వి. ఆ. స్త్రీ: చూ, అవనాట.

అవమతము. సం. విణ. అవమానింపఁబడినది: చూ, నింద. 1.

అవమతి. సం. వి. ఇ. స్త్రీ. 1. అగౌరవము: చూ, బన్నము. 2; 2: చూ, అవగణన.

అవమతుఁడు. సం. విణ: చూ, అవగణితుఁడు.

అవమము. సం. వి. అ. పుం. 1. మూఁడుతిథులు గూడినవారము: చూ, వారము; 2. తక్కువై నది: చూ, హీనము. 1.

అవమర్దము. సం. వి. అ. పుం. పరులచేఁగలుగు రాయిడి: చూ, పీడనము.

అవమర్యాద: చూ, రూ- అమర్యాద.

అవమర్శము. సం. వి. అ. పుం. నాట్యముయొ క్క నాలవసంధి: చూ, నాటకము. 1.

అవమానన. సం. వి. ఆ. స్త్రీ: చూ, అవగణన.

అవమానపడు. మి. అ. క్రి. మోసపడు: చూ, భంగపడు.

అవమానపెట్టు. మి. స. క్రి: చూ, భంగించు.

అవమానము. సం. వి. అ. న. 1: చూ, అవ మతి. 1; 2: చూ, అవమతి. 2; జం. 3. విగ్రహము లిరువదింటిలో నొకటి: చూ, విగ్రహములు.

అవమానముచేయు. మి. స. క్రి: చూ, భంగించు.

అవమానించు. సం. స. క్రి. —పై.—

అవమానితము. సం. విణ: చూ, అవమతము.

అవమానితుఁడు. సం. విణ: చూ, అవమతుఁడు.

[illegible]. సం. విశే: చూ, అవదగాకి.

అవయవము. సం. వి. అ. పుం. కరచరణాదులు: చూ, విశేషము. 3.

అవయవి. సం. విశే. (క. ఈ. న.) అవయవములు గలది: చూ, అంగము. 7.

అవర. సం. వి. అ. స్త్రీ: చూ, రూ_అవర.1.

అవరజ. సం. వి. అ. స్త్రీ. ఒకని తరువాతఁగాని ఒకతె తరువాతఁగాని పుట్టిన తోఁబుట్టువు: చూ, సహోదరి.

అవరజుఁడు. సం.వి.అ.పుం:చూ,సహోదరుఁడు.

అవరణము. సం. వి. అ. పుం. ఊలిమిరి. *. చూ, శ్వేతపుష్పము. [విశాంతి. 2.

అవరతి. సం. వి. ఇ. స్త్రీ. ఊటట : చూ,

అవరము. సం. వి. అ. న. 1. ఏనుఁగు వెనుకటి పిక్కలోనగుకాలు: చూ, రూ_ అవరము; 2. వెనుకటిది: చూ, వెనుక. 1.

అవరవర్ణుఁడు. సం. వి. అ. పుం. నాలవకొలమువాఁడు: చూ, శూద్రుఁడు.

అవరాహము. సం. వి. అ. పుం. గుజ్జుపుమూతిమీను: చూ, మత్స్యము. 1.

అవరీణము. సం. విశే. ధిక్కరింపఁబడినది: చూ, ధిక్కృతము.

అవరీణుఁడు. సం. విశే. తిరస్కరింపఁ బడినవాఁడు, వెలివేయఁబడినవాఁడు. (అని కొందఱు): చూ, వెలివాఁడు. 1.

అవరుద్ధము. సం. విశే. అడ్డగింపఁబడినది: చూ, రుద్ధము. 1.

అవరూపము. సం. విశే. వికారస్వరూపము, కురూపితనము.

అవరోధనము. సం. వి. అ. న. 1. రూ_ అవరోధము. అంతఃపురము: చూ, సదనము. 1; స్త్రీ. 2. అంతఃపురకాంత: చూ, స్త్రీ.

[illegible] వి. అ. పుం. 1.—పై.—; 2. —పై.—; 3. అడ్డము: చూ, నిరోధము. 1; 4. అడ్డపాటు: చూ,వ్యవధానము 3; 5: చూ, స్వర్గము. [నిరోధించే.

అవరోధించే. సం. స. క్రి. అడ్డగించే: చూ,

అవరోహణము. సం. వి. అ. పుం. రూ_ అవరోహము: చూ, దిగుట.

అవరోహము. సం. వి. అ. పుం. 1.—పై.—; 2. మఱ్ఱిలోనగువానిఊడ, వడుగొమ్మ: చూ, శిఫ. 1; 3. చెట్టుమొదలనుంచి కొనకెగఁ బ్రాఁకెడితీఁగె, ఎక్కుడుతీఁగె (కాఁకర బీఱ మొ.); 4. ఇంద్రునిపట్టణము: చూ, దేశము; 5: చూ, స్వర్గము; 6: చూ, పిఱ్ఱి.

అవరోహివర్ణగతాలంకారములు. అం : చూ, అలంకారము. 3. (చూ, హేతువు. 2.)

అవర్ణము. సం. వి. అ. పుం. దూఱు: చూ, నింద. 1.

అవల. దే. వి. 1. రూ_ అవ్వల. అవలికొన: చూ, పారము. 1; 2. రూ_ అవ్వల. అనంతరము: చూ, పిమ్మట; 3. అవ్రిక్క.

అవలంబనము. సం. వి. అ. న. ఆశ్రియము: చూ, ప్రాపు. 2.

అవలంబము. సం. వి. అ. పుం. —పై.—

అవలంబించే సం. స. క్రి. ఆశ్రియించే:చూ, ప్రాపుగొను.

అవలంబితము. సం. విశే. 1. ఆశ్రియింపఁబడినది: చూ, సంశ్రితము; 2.రతిబంధభేదము: చూ, రతిబంధము.

అవలక్షగువు. సం. వి. ఉ. పుం. వేంద్రుఁడు: చూ, హిమాంశువు.

అవలక్షణము. సం. వి. అ. న. 1.చెడుగుణము: చూ, లక్షణము. 1; 2. కుష్ఠము: చూ, మండలము. 3.

అవలేపనము. సం. వి. అ. న. నాకుట: చూ, లేహనము.

అవభగ్నము. సం. వి. అ. పుం. వడుము: చూ, మధ్యము. 1; విశే. 2. కోలుపడునది: చూ, లంబమానము; 3. తగులఁబడినది.

అవలగ్నుఁడు. సం. వి. అ. పుం. పాలుఁదా్రగుశిశువు: చూ, శిశువు.

అవలలము. సం. వి. అ. పుం. కుసూలము, పాణిక: చూ, ఘంటసాల. (చూ, సదనము.1.)

అవలాశము. సం. వి. అ. న. తెమడ: చూ, శ్లేష్మము.

అవలిసాఁడు. ద్వ. వి: చూ, అవలిసాఁడు.

అవలిప్తము. సం. విశే. 1. పూయఁబడినది; 2. గర్వము నొందినది: చూ, ఉద్వృత్తము

అవలీఢము. సం. విశే. నాకఁబడినది; అం. 2. అవర్తరూపము లెనిమిదింటిలోనొకటి: చూ, అవర్తరూపములు. [లాఘవము.

అవలీల. సం. వి. అ. స్త్రీ. తేలిక : చూ,

అవలుంఠనము. సం. వి. అ. న. భూమిమీఁది పొరలిక: చూ, లుంఠనము. [లుంఠితము.

అవలుంఠితము. సం. విశే. పొర్లాడినది: చూ,

అవలేపము. సం. వి. అ. పుం. 1. చందనాదుల పూఁత: చూ, పూఁత. 3; 2. గర్వము: చూ, హంకారము; 3. తొడవు: చూ, భూషణము. 2; 4. దూఱు: చూ, నింద. 1.

అవలోకనము. సం. వి. అ. న. 1. చూపు: చూ, లక్షణము. 3; పా. 2. జరిగిన సంగతిని కనిపెట్టుట. (అబ్జర్వేషన్.)

అవలోకించే. సం. స. క్రి. చూచే: చూ, వీక్షించే.

అవలోకితము. సం. విశే. 1. చూడఁబడినది; అం. 2. దృష్టిభేదము లెనిమిదింటిలో నొకటి: చూ, దృష్టిభేదములు; 3. దృష్టిక్రియలు పదునెనిమిదింటిలో నొకటి: చూ, దృష్టిక్రియలు; 4. సంచారివర్ణ గతాలంకారములు ఇరువదియొదింటిలో నొకటి: చూ, సంచారివర్ణగతాలంకారములు.

అవలోకితుఁడు. సం. వి. అ. పుం. బుద్ధభేదము: చూ, బుద్ధుఁడు. 1.

అవలోడనము. సం. వి. అ. న. చక్కఁగా విమర్శించుట: చూ, పరామర్శము.

అవల్గుజము. సం. వి. అ. పుం: చూ, సోమరాజి *. [వాదము.

అవవాదము. సం. వి. అ. పుం: చూ, రూ-అప

అవశకునము. సం. వి. అ. పుం. 1. దుశ్శకునము, ప్రయాణికులకు అశుభసూచకపు గుఱుతు; (దుశ్శకునములు-పంచాంగమునందుఁగలవు.). 2. తోఁకచుక్క లోనగు ఉత్పాతము: చూ, తోఁకచుక్క. రూ-అపశకునము, దుశ్శకునము.

అవశము. సం. విశే. వశముకానిది: చూ, అస్వాధీనము. [శేషము. 1.

అవశిష్టము. సం. విశే. మిగిలినది: చూ,

అవశేషము. సం. వి. అ. పుం. మిగులు: చూ, శేషము. 1. [శేషించే.

అవశేషించే. సం. అ. క్రి. మిగులు: చూ,

అవశ్యము. సం. క్రి. విశే, అ. న. 1. అగత్యము: చూ, నెట్టన, 2. నిత్యమైనది: చూ, శాశ్వతము; 3. పూనిక: చూ, యత్నము.

అవశ్యాయము. సం. వి. అ. పుం. 1. మంచు: చూ, హిమము. 1; 2. గర్వము: చూ, హంకారము.

అవష్టంభము. సం. వి. అ. పుం. 1. ఊఁత: చూ, ప్రాపు.2; 2. గర్వము: చూ, హంకారము; 3. పూనిక: చూ, యత్నము; 4. బంగారు: చూ, లోహము. 1; 5. మ్రానుపాటు: చూ, స్తంభనము. 1.

అవష్టబ్ధము. సం. వి. అ. పుం. 1. ఇప్ప*: చూ, మధూకము; విశే. 2. ఆక్రమింపఁబడినది: చూ, పూరి. 4; 3. ఆశ్రయింపఁబడినది: చూ, సంశ్రితము; 4. కట్టఁబడినది: చూ,

, [illegible]ధానితము. 1: 5. పథ్యాలించినది: చూ, నమితము. 2.

వసక్తిక. సం. వి. అ. స్త్రీ: చూ, మంచేము.

వసడి. వి. వా. వి. అగడు: చూ, నింద. 1.

వసధము. సం. వి. అ. న. ఇల్లు: చూ, సదనము. 1.

వసధ్యము. అం: చూ, రూ-అపసధ్యము.

వసన్నము. సం.విశ. 1. కడముట్టినది; 2. నశించినది: చూ, పరిమృతము.

వసరదార్లు. వి. వి. బ. 1. ఒకజాతి ధాన్యము: చూ, ధాన్యము; వా. 2. స్వలాభముఁగోరి కావలసినపుడుతోడ్పడువారు.

వసరనైవేద్యము. వా. 1. ఒరులకుతన ఉపకృతికై యిచ్చు బహుమతి; 2. మహానివేదన సిద్ధముకానందువలన ముందుగనిచ్చు గుడాదికనైవేద్యము. [సంభ్రమించు

వసరపడు. వి. అ. క్రి. తొందరపడు: చూ,

వసరపెట్టు. వి. స. క్రి: చూ, బాధించు.

వసరము. సం. వి. అ. పుం. 1. కాలము, వేళ: చూ, సమయము. 1; 2. వర్షము: చూ, వాన. 1; 3. మంత్రివిశేషము: చూ, మంత్రిము. 1.

సర్గము. అం. అష్టవిభూతులలో నొకటియగు ప్రాకామ్యము:(చూ, అనుమననము.) చూ, సిద్ధులు. [చూ, మత్స్యము. 1.

సాధ్యము. సం. వి. అ. న. ఉలచేపచేప:

సాదము. సం. వి. అ. పుం. 1. నాశము: చూ, రుత్తు; 2. కడ: చూ, నుడ. 2.

సానము. సం. వి. అ. న. 1.—పై.—; 2. రూ-అవసాయము. ముగింపు: చూ, సమాప్తి. 1; 2. క్రియాంతము.

సాయము. సం. వి. అ. పుం. 1. రూ-అవసానము. ముగింపు: చూ, సమాప్తి. 1; 2. నిశ్చయము: చూ, నిశ్చయము. [illegible]; 3. [illegible]: చూ,

[illegible]షము. 1.

అవసితము. సం. విశ. 1. ఎడ్లచే నూర్చఁబడినది. (ధాన్యము.): చూ, ధాన్యము; 2. తెలియఁబడినది: చూ, విదితము. 1; 3. ముగింపు: చూ, సమాప్తి. 1; అ. న. 4. వయసము: చూ, పరిణామము.

అవస్కంధము. సం. వి. అ. పుం. 1. నిద్రించుటలోనగు సమయములందు శత్రువులపైఁబడుట: చూ, యుద్ధము; 2. కునికిపాటు: చూ, ప్రమీల; 3. నిద్రించుటలోనగు సమయములందు శత్రువులపైఁబడిచంపుట: చూ, వధము.

అవస్కరము. సం. వి. అ. పుం. 1. కుండయందుగునసుండు అంటు: చూ, అవకరము. 3; 2. గర్భావయవము. రూ-అపస్కరము: చూ, కడు. 7; 3. స్త్రీపురుషుల గుహ్యి: చూ, భగము. 12; 4. విరుగుడము: చూ, మలము. 1; 5. పావళోళ్లు: చూ, పాదుక; 6: చూ, ముడ్డి; విశ. 7. దాఁచఁదగినది.

అవస్త్యము. సం.వి.అ.న. ఇల్లు: చూ, సదనము.1.

అవస్థ. సం. వి. అ. స్త్రీ. కాలకృతమైన స్థితివిశేషము.

అవస్థలు. అం. 1. దశావస్థలు.—దర్శనము, మనస్సంగమము, సంకల్పము, జాగరము, కార్శ్యము, అరతి, అలజ్జ, ఉన్మాదము, మూర్ఛ, మరణోద్యమము. (ఇట్లు పదిఅని కొందఱు.) ద్వాదశావస్థలు.—దర్శనము, మనస్సంగమము, సంకల్పము. జాగరము, కార్శ్యము, అరతి, అలజ్జ, ఉన్మాదము, మూర్ఛ, మరణోద్యమము, జ్వరము, సంతాపము. (ఇట్లు పండ్రెండు అనికొందఱు): చూ, దశావస్థలు, చూ, ద్వాదశావస్థలు; 2. జాగ్రత్, స్వప్నము, సుషుప్తి. (3); 3. బాల్యము, యౌవనము, కౌమారము, వార్ధక్యము. (4); 4. జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తి, మూర్ఛ, మరణము

(5); 5. గ్రాహములకు అవస్థలు.—దీప్త, స్వస్థ, ముదిత, శాంత, శక్త, పీడ, దీన, వికల, ఖల, భీతి. (10) [నము. 1.

అవస్థానము. సం. వి. అ. న. చోటు: చూ, స్థా

అవస్థితము. సం. విణ. 1. జ్ఞాతము, తెలియఁబడినది: చూ, విదితము. 1; 2. పోలినది: చూ, సమానము.2; 3. పోయినది:చూ, గతము.2; 4. అడ్డగింపఁబడినది: చూ, రుద్ధము. 1; 5. ముగింపు: చూ, సమాప్తి 1.

అవస్యందిత. అం. భూచారులు పందొమ్మిదిమందిలో నొకరు: చూ, భూచారులు.

అవస్వన్యము. సం. వి. అ. పుం. 1. కేకి: చూ, మయూరము; 2. అమృతము: చూ, సుధ.1

అవస్వన్యుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2. రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

అవహంలిహము. సం. వి.అ. పుం. రూ-అపహంలిహము. ఎద్దు: చూ, వృషభము. 1.

అవహారకము. సం. వి. అ. న. గుజ్జుపుమూతిమీను: చూ, మత్స్యము. 1.

అవహారము. సం. వి. అ. పుం. 1. జోదము, యుద్ధములోనగువాని యందలి యూఁట: చూ, పరిశ్రయము; 2. లతాకారముగఁ జుట్టుకొని పాణిహింసఁజేయు చేఁప, గ్రాహము:చూ, మత్స్యము.1; 3. రూ-అపహారము. మొసలి: చూ, మత్స్యము. 1. [చూ, మ్రిచ్ఛ. 1.

అవహారుఁడు. సం. వి. అ. పుం. దొంగ:

అవహాలిక. సం. వి. అ. స్త్రీ. కంచెకోట:చూ, ప్రాచీనము. 1.

అవహితము. సం. విణ. అవధానము నొందినది.

అవహిత్థ. సం. వి. అ. స్త్రీ. 1. గౌరవకౌటిల్యాదులచేఁ జేయు హర్షాద్యాకారముల మఱుఁగుపాటు. (రూ-అవహిత్థము.); అం 2. సంచారిభావములు ముప్పదిమూఁడింటిలో నొకటి: చూ, సంచారిభావములు. (అనుబంధములో 649 పొరటచూడుము).

అవహిత్థము. సం. వి. అ. పుం. 1. అభినయమువ విశేషము: చూ, వ్యంజకము. 1; 2: చూ రూ-అవహిత్థ. 1-2; అం. 3. సంయుతహస్తములు ముప్పదిరెండింటిలో నొకటి: చూ సంయుతహస్తములు.

అవహిద్ధకము. అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి:చూ, కరణములు. [విభీతకము

అవహేతము. సం. వి. అ. పుం. తాండ్రి*: చ

అవహేలనము. సం. వి. అ. న. రూ-అవహేళనము: చూ, అవగణన. స

అవహేళనము. సం. వి. అ. న.—పై.—

అవాంతరజాతులు. అం. హరిణి, తురగి, హస్తిని.

అవాంతరము. సం. విణ. లోపలిది.

అవాంతరములు. అం. ఇంద్రజాల విశేషములు.—మహేంద్రజాలము, గజకర్ణము, గోకర్ణము, గారడి, కనుకట్టు. (5).

అవాంత్రము. వా. వి. ఆపద: చూ, విపత్తు.

అవాక్పుష్పి. సం.వి.ఈ. స్త్రీ. 1. పెద్దసదాప*. (అధోముఖపుష్పములు కలది.): చూ, సదాప; 2. బమ్మదండి*: చూ, బ్రహ్మదండి.

అవాగ్భవుఁడు. సం. విణ. దక్షిణదిక్కునఁ బుట్టినవాఁడు. [ము. 1.

అవాగ్రము. సం. విణ. వంగినది: చూ, భుగ్న

అవాచి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-అపాచి.

అవాచీనము. సం. విణ. 1. దక్షిణదిక్కునందుఁ బుట్టినది; 2. తారుమారైనది: చూ, వ్యత్యయము; 3. తలవంచుకొన్నది.

అవాచీనుఁడు. సం. విణ. 1: చూ, అధోముఖుఁడు; 2. మూఁగవాఁడు: చూ, మూఁగ. 1.

అవాచ్యదేశము. సం. వి. అ. పుం. [illegible] చూ, భగము. 11.

అవిద్య. సం. వి. అ. స్త్రీ: చూ, అజ్ఞానము.

అవిధము. అం. పరిచారములు ముప్పదిరెండింటిలో నొకటి: చూ, పరిచారములు.

అవిధి. సం. వి. ఇ. పుం. ఇక్కట్టు: చూ, శోకము.

అవినాభావసంబంధన్యాయము. పా. ఒకదాని కొకటి సంబంధించియుండుట. కుండకు మట్టికివలెనను రీతి.

అవినీతి. సం. విణ. పరులసేడ్పించెడి స్వభావముగలయాఁడుది: చూ, స్త్రీ.

అవినీతుఁడు. సం. విణ. అడఁకువలేనివాఁడు, గురువుచే శిక్షింపఁబడనివాఁడు: చూ, సముద్ధతుఁడు.

అవిభక్తత. సం. వి. అ. న. విభక్తముకానిది, ఉమ్మడి: చూ, పొత్తు. 8. (విభక్తము=భాగింపఁబడినది.)

అవిభక్తులు. పా. విభక్తముకానివారు, ఉమ్మడిగానున్న కుటుంబము.

అవిమరీసము. సం. వి. అ. పుం: చూ, గొఱ్ఱెపాలు.

అవిముక్తము. సం. వి. అ. పుం. 1. కాశీపట్టణము, వారణాసి, (బనారస్.): చూ, దేశము; విణ. 2. విడువఁబడినది: చూ, హీనము. 3.

అవిమృష్టవిధేయాంశము. అం. అప్రధానవర్ణము. పదదోషములు పదునేడింటిలో నొకటి: చూ, పదదోషములు. (చూ, దోషములు)

అవియు. దే. అ. క్రి. 1. చెడు: చూ, నశించే; 2. పగులు: చూ, ఛేదిల్లు. 2.

అవిరతము. సం. క్రి. విణ, అ. న. 1. ఎల్లప్పుడు: చూ, సతతము. 2; విణ. 2. ఎడతెగనిది: చూ, సాంద్రము. 2.

అవిరామము. సం. వి. అ. న. విరామములేమి: చూ, పశ్చాత్తాపము.

[illegible]. దే. వి. 1. [illegible]: చూ, [illegible]; 2. [illegible]: చూ, [illegible]. 2.

అవిలంఘనము. సం. క్రి. విణ, అ. న. 1. త్వరితము: చూ, వేగము. 2; 2. తడిగలది: చూ, వేగము. 3.

అవిలంబితము.—పై.—

అవివక్షితవాచ్యము. అం. లక్షణామూలధ్వనులు రెండింటిలో నొకటి: చూ, లక్షణామూలధ్వనులు. [నిర్వివాదము.

అవివాదము. సం. విణ. నిర్వివాదమైనది: చూ,

అవివాహితుఁడు. సం. వి. అ. పుం. పెండ్లిలేనివాఁడు: చూ, కుంటుఁడు.

అవివేకము. సం. వి. అ. పుం: చూ, అజ్ఞత.

అవివేకి. సం. విణ. (న్. ఈ. న్.): చూ, మూర్ఖుఁడు.

అవిశ్వాసము. సం. వి. అ. పుం. నమ్మకములేమి. అపనమ్మకము, అపనమ్మిక.

అవిస్మృతము. అం. పరిచారములు ముప్పదిరెండింటిలోనొకటి: చూ, పరిచారములు.

అవిషాణి. సం. వి. ఇ. స్త్రీ. అరఁటి*: చూ, రంభ. 2.

అవిసి. వై. వి.=అతసి*: (దీనిఆకుపసరురాసిన గవదలు కుదురును): చూ, శుకనాసము. 1.

అవిసిపోవు. వై. అ. క్రి. పగులు: చూ, ఛేదిల్లు. 2.

అవిసియ. వై. వి.=అగస్త్యః. రూ-అవిసె. అతసి*: చూ, శుకనాసము. 1.

అవిసె. వై. వి.—పై.—

అవిసోఢము. సం. వి. అ. న: చూ, గొఱ్ఱెపాలు.

అవిస్థూల. సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగుయొక్క మందబుద్ధి పరిహరించుట: చూ, హస్తి.

అవిస్పష్టము. సం. వి. అ. న. అర్థము తెలియరానిమాట: చూ, శబ్దము. 2.

అవీచి. సం. వి. ఇ. పుం. 1. నరకములు [illegible] [illegible]టింటిలో నొకటి: చూ, [illegible] [illegible]. 2. [illegible]

అభీర. సం. వి. అ. స్త్రీ. 1. మగఁడును బిడ్డలు గలిగిన యాఁడుది: చూ, స్త్రీ; విశే. 2. బలిమిలేనిది: చూ, అశక్యము. 2.

అవు: చూ, రూ-అగు. 1, 2, 3. [ఔకాఁపు

అవ్రకాఁపు. దే. వి. అర్ధకాఁపురము: చూ, రూ-

అవుఁగదా. దే. అవ్య. రూ-అవుఁగదే-ఔఁగదా-ఔఁగదే: చూ, వింత. 1.

అవుఁగాక. దే. అవ్య. అంగీకారార్థకము. అట్లైకాని, అవును రూ-ఔఁగాక: చూ, సమ్మతి.1.

అవుఁగు. దే. వి. రూ-ఔఁగు: చూ, భత్యము

అవుగాములు. దే వి. బ. 1. కలిమిలేములు. రూ-ఔగాములు: చూ, కష్టసుఖములు, 2 న్యాయాన్యాయములు. రూ-ఔగాములు. చూ, యుక్తాయుక్తములు; 3. మంచిచెడ్డలు. రూ-ఔగాములు: చూ, మేలుగీళ్ళు.

అవుజు. దే. వి. రూ-ఔజు. 1. పంకము. చూ, బురద; 2. కాలువ: చూ, నది; 3. పనియందు నేర్పరి: చూ, పనివాఁడు. (సమర్థుఁడు.)

అవుడు. దే. వి. రూ-ఔడు. 1. క్రిందిపెదవి: చూ, రూ-ఔడు; 2. దంతము: చూ, పల్లు.1

అవుడుకఱచు దే. స. క్రి. కోపావేశమున క్రిందిపెదవి కఱచు, సంతాపమున క్రిందిపెదవి కఱచు: చూ, రూ-ఔడుకఱచు.

అవుదల దే. వి. తల. రూ-ఔదల: చూ, శిరము.1

అవుదు. దే. వి. రూ-ఔదు. 1. కాలువ: చూ, నది; 2. పనియందు నేర్పరి: చూ, పనివాఁడు. (సమర్థుఁడు)

అవును. దే. అవ్య. రూ-ఔను. 1. అంగీకారార్థకము: చూ, సమ్మతి. 1; 2. యథార్థకము: చూ, సత్యము. 1.

అవ్రసె. వా. అవ్య. రూ-అవ్రసే. ధార్యమువిలుచుటకు తెలుగుపదము.(గోదావరీమండల ప్రాంతమున గొల్లవారియొక్క వాడుక.)

[illegible]

అవురా. దే. అవ్య. ఆశ్చర్యార్థకము, రూ-ఔరా; చూ, వింత. 1.

అవురడి. దే. వి. రూ-ఔరడి. తిరస్కారము: చూ, పరిహాసము.

అవురు. దే. వి. చూ, రూ-అగురు *. 1.

అవురుగంటవేరు. దే. వి. ఉశీరము*: చూ, వట్టివేరు [రము. 1.

అవుల. దే. వి. రూ-ఔల. అవలపరి. చూ, పా

అవులు. దే. అ. క్రి. రూ-ఔలు. గలిబిలుగు: చూ, రాలు.

అవులుచేయు. వా. స. క్రి. రూ-ఔలుచేయు. మెత్తగాఁజేయు, పట్టుచేయు. "నల్లమందు అవులుచేసినది."

అవులెమ్మ. దే. అవ్య. అంగీకారార్థకము. రూ-ఔలెమ్మ చూ, సమ్మతి. 1.

అవురే. దే. అవ్య—పై.—(రూ-ఔరే.)

అవుసు. దే. వి. రూ-ఔసు. 1. వస్త్రభూషణాదుల శోభ: చూ, సౌందర్యము; 2. యౌవనాదులవలనఁగలుగు గర్వచేష్ట: చూ, విలాసము. [సౌందర్యవంతుఁడు.

అవుసుకాఁడు. ద్వ. విశే. రూ-ఔసుకాఁడు: చూ,

అవేక్ష. సం. వి. అ. స్త్రీ. 1. ఎచ్చరిక: చూ, హెచ్చరిక; 2: చూ, కాపుదల; 3. పూర్వము అనుభవించిన దానిని మఱలఁగోరుట.

అవేలము. సం. వి. అ. పుం. 1. అపలాపము: చూ, మఱుఁగుమాట; 2: చూ, పోఁకవాడి.

అవోక్షణము. సం. వి. అ. న: చూ, చేల్లాట.

అవ్యండ. సం. వి. అ. స్త్రీ: చూ, దూలగొండి.*

అవ్యక్తనిస్వనము. సం. వి. అ. పుం. పైకితెలియని చప్పుడు: చూ, స్వరము. 2.

అవ్యక్తము. సం. వి. అ. న. 1: చూ, పరమాత్మ-(పంచుఁడు); 2. ప్రకృతి వికారము లైన మహదాదితత్త్వము; విశే. 3. ప్రకాశము కానిది, తెల్లము కానిది: చూ, రహస్యము

ము; అం. 4. ప్రకృతులెనిమిదింటిలో నొకటి: చూ, ప్రకృతులు; 5. గాయకదోషములు పదునాలుగింటిలో నొకటి: చూ, గాయకదోషములు.

అవ్యక్తరాగము. సం. వి. అ. పుం. ఇంచుక యెఱుపు: చూ, వర్ణము. 6.

అవ్యక్తుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2: చూ, శివుఁడు.

అవ్యక్తురాలు. మి.వి. 1. ఆలోచనలోనికి తీసికొనివచ్చు శక్తిలేనిది, తెలివిలేనిది, ఊహలేనిది (ఆఁడుది.) చూ, స్త్రీ; వా. 2. ఈడేఱనిది (ఆఁడుది.) (అనికొందఱు.)' చూ, స్త్రీ.

అవ్యథ. సం. వి. ఆ. స్త్రీ. 1. కరక*: చూ, హరీతకి; 2. మెట్టతామర*: చూ, పద్మము.1; 3: చూ, సోఁకుడుముడుఁగు. *.

అవ్యథము. సం. వి. అ. పుం 1 పాము' చూ, సర్పము; విశే. 2. దుఃఖములేనిది.

అవ్యథిషుఁడు. సం.వి.అ.పుం' చూ,సూర్యుఁడు

అవ్యయము. సం. వి. అ. పుం,న.1. చాదిశబ్దవిశేషము; అ. పుం 2. క్షేమము: చూ, శుభము. 1; విశే. 3. వెచ్చములేనిది; 4. లింగరహితమయిన అవ్యయము; అం. 5.సంఖ్యాభేదములు ముప్పదియాఱింటిలోనొకటి:చూ, సంఖ్యాభేదములు.

అవ్యయీభావము. సం వి. అ. పుం. పూర్వపదార్థప్రధానమవ్యయీభావము. ఉ. యథాశక్తి, శాకప్రతి, మధ్యేసముద్రము (ఇదిసంస్కృతమందేయున్నది (అని కొందఱు)ఉత్తరపదార్థప్రధానము తత్పురుషము. ఇది సమానాధికరణము, వ్యధికరణము అనిద్వివిధము: చూ, సమాసము. 1.

అవ్యయుఁడు. సం. వి. అ. పుం. 1. చూ, విష్ణువు [illegible] 2: చూ, శివుఁడు.

[illegible]

శ్నము చేయనివానిపేరు: చూ, [illegible].

అవ్యవహితము. సం. విశే. వ్యవహితముకానిది. (వ్యవహితము=వ్యవధానమైనది.): చూ, ప్రాప్తము. 1. [చూ, సంసక్తుఁడు.

అవ్యవహితుఁడు. సం.విశే. మిక్కిలిదగ్గఱవాఁడు:

అవ్యాజభక్తి. సం. వి. అ. స్త్రీ: చూ, బలుతక్కిసి. .1

అవ్యాజపాలిని. అం. తంత్రములుఅఱువది నాలుగింటిలోనొకటి: చూ, తంత్రములు.

అవ్యాజము. సం. వి. అ. పుం. 1. కపటములేమి; విశే. 2. కపటములేనిది.

అవ్యాపారవ్యాపారన్యాయము. పా. కూయుచున్నగాడిద మేయుచున్నగాడిదను చెఱచెననుకీతి.

అవ్యాప్తి అం. లక్షణములకుఁ గలిగెడి త్రిదోషములలోనొకటి. చూ, త్రిదోషములు.

అవ్వ. వై. వి.=అమ్మ: చూ, రూ-అవ. (1), (2), (3).

అవ్వరో. దే. వి. ఓతల్లీ, (వా-అమ్మరో)

అవ్వల. దే.వి. 1. (అ + వలను):చూ,రూ-అవల.

అవ్వాకులు చెవ్వాకులు. వా. వి. బ. నిరుపయోగము మాటలు.

అవ్వారి. వై. విశే=అపారమ్. పరిమితముకానిది (పరిమితము= మితము.): రూ-అవారి; (సం.ప) :—అపరిమితము.

అశక్తము. సం.విశే సక్తముకానిది. (శక్తము= ఓపినది): చూ, ఈచే.

అశక్తి. సం. వి. ఇ. స్త్రీ. శక్తిలేమి.

అశక్తుగు. మి. అ. క్రి: చూ, నిస్సత్త్వముగు.

అశక్తుడు. సం. వి. అ. పుం. 1. బలములేనివాఁడు, 2.నిరుపయోగి; వా. 3. తెలివిలేనివాఁడు.

[illegible]

[illegible]

అశనము. సం. వి. అ. న. 1. అన్నము: చూ, సాదము. (1); 2. భోజనము: చూ, పాపాటు; 3: చూ, తేఁగిస.*

అశనాయ. సం. వి. ఆ. స్త్రీ. ఆఁకలి: చూ, బుభుక్ష. [చూ, జిఘత్సువు.

అశనాయితుఁడు. సం. వి.అ. పుం. క్షుధితుఁడు:

అశని. సం. వి. ఇ. పుం. 1: చూ, పిడుగు; 2. మెఱుపు: చూ, విద్యుత్తు. 1; 3. రూ-అశని. ఇంద్రాయుధము: చూ, బాణము. 1.

అశబ్దవాది. సం. వి. న్. పుం. యోగవిశేషముగల వాఁడు: చూ, సాంఖ్యుఁడు.

అశరీరము. అం. వాక్యగోషములు ఇరువదినాలు గింటిలో నొకటి. చూ, వాక్యదోషములు (చూ, దోషములు.)

అశరీరవాక్కు. సం. వి. చ్. స్త్రీ. శరీరాకారము చూపకనే ఆకసమునుండి వినిపించే శబ్దము: చూ, స్వగము. 2. (చూ, శబ్దము 2.)

అశరీరవాణి. సం. వి. ఇ. స్త్రీ.—పై.—

అశరీరి. సం. వి. ఇ. పుం.—పై.—

అశాలాకము. సం. వి. అ. న. పుట్టలో పెట్టిన తేనె: చూ, మధువు. 5. [క్షణభంగురము.

అశాశ్వతము. సం. వి. అ. న. నిత్యము కానిది: చూ,

అశాస్త్రీయము. సం. విణ. 1. శాస్త్రసంబంధము కానిది; 2. చట్టవిరుద్ధమైనది; 3. న్యాయము లేనిది; 4. చెల్లఁగూడనిది.

అశితంభవము. సం. వి. అ. న. 1. అన్నము మెండు లగునది; పుం. 2. తనివి: చూ, తృప్తి.

అశితము. సం. విణ. రూ-అశితము. తినఁబడినది: చూ, భుక్తము. 1.

అశిరస్కుఁడు. సం. వి. అ. పుం. రాహుగ్రహము: చూ, రాహువు. 1 2. [వంధ్య.

అశిశ్వి. సం. వి. ఈ. స్త్రీ. గొడ్డురాలు: చూ,

అశీతాంశుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

అశీతి. సం. వి. ఇ స్త్రీ, ఏ. వ: చూ, ఎనుబది.

అశీతితమము. సం. విణ: ఎనుబదవది.

అశీతిద్వయము. సం. వి. అ. న. ఎనుబదిరెండు వన్నములుగల వేదభాగము: చూ, వేదము.

అశుచి. సం. విణ. ఇ 1. పరిశుద్ధము కానిది: చూ, మలినము; పుం. 2. అశౌచము: చూ, మైల. 4.

అశుచియగు. వి. అ. క్రి. 1. ముఱికిదగు: చూ, మైలపడు. 1; 2. మలినమగు: చూ, మైలపడు. 2. [లినము.

అశుద్ధి. సం. వి. అ. పుం. ముఱికి: చూ, మ

అశుద్ధము. సం. విణ.—పై.—

అశుని. సం. వి. ఇ. స్త్రీ: చూ, రూ-అశని. 3.

అశుభచిహ్నము. సం. వి. అ. న. చెడుగుఱుతు: చూ, లక్షణము. 1.

అశుభము. సం. వి. అ. న. 1. అమంగళము, కీడు చూ, హాని. 2; 2 చెడుగుఱుతు: చూ, లక్షణము. 1; విణ. 3. అశుభమైనది: చూ, ఓకు. 2.

అశుభావర్తములు. అం. అశ్వములకుఁగలిగెడు ఆవర్తములు — ఉత్తరోష్ఠావర్తి, నాసాపుటావర్తి, ప్రిపాణోత్తరప్రదేశావర్తి, ప్రోధావర్తి, గండావర్త, అశ్రుపాతావర్తి, నేత్రకూటావర్తి, భ్రూమధ్యావర్తి, కర్ణాగ్రావర్తి, హిదావర్తి, (201 పుటచూడుము.)

అశ్మనుఁడు. సం. వి. అ. పుం. గరుత్మంతునియన్న: చూ, సూరసూతుఁడు.

అశ్మపుష్పము. సం. వి. అ. న. శైలేయము *: చూ, రాపువ్వు.

అశ్మభేది. సం. వి. ఈ. స్త్రీ: చూ, అశ్మగర్భజము *.

అశ్మము. సం. వి. న్. పుం. శిల: చూ, రాయి.

అశ్మయోని. సం. వి. ఇ. పుం: చూ, తామ్రపత్రిక *.

అశ్మరి. సం. వి. ఈ. స్త్రీ. నీరుకట్టురోగము: చూ, మూత్రకృఛ్రము.

అశ్మరీఘ్న. సం. వి. అ. స్త్రీ. ఉలిమిడి. (కన్న-ఉరిమిరిబసలె.) *: చూ, శ్వేతపుష్పము.

అశ్మసారము. సం. వి. అ. పుం. 1. ఇనుము: చూ, లోహము. 1; 2. ఇంద్రనీలము. చూ, రత్నము 1.

అశ్రిద్ధ. సం. వి. ఆ. స్త్రీ.=అసడ. ఉపేక్ష చూ, మందెమేలము. 1.

అశ్రిపుఁడు. సం. వి. అ. పుం. నైరృతి: చూ, మూలకోఁడు.

అశ్రము. సం. వి. అ. న. 1. రూ-అస్రము. కన్నీరు: చూ, రోదనము. 2; 2. కత్తిలోనగు వానివాయి: చూ, వాదర.

అశ్రాంతము. సం. క్రి. విశే, అ. న. 1. అజస్రము, ఎడతెగనిక్రియ: చూ, సతతము. 2; విశే. 2. ఎడతెగనిది: చూ, సాంద్రము. 2.

అశ్రి. సం. వి. ఇ. స్త్రీ. 1. అంచు: చూ, చెంగు; 2. తీక్ష్ణధార, కత్తిలోనగు వానివాయి: చూ, వాదర.

అశ్రువు. సం. వి. ఉ. న. 1. రూ-అస్రువు. కన్నీరు: చూ, రోదనము. 2; 2. కల్కము: చూ, పుసి; అం. 3. సాత్త్విక భావము లెనిమిదింటిలో నొకటి. చూ, సాత్త్వికభావములు.

అశ్లాఘ్యగుణోత్కర్షసారము. సం. వి. అ. పుం. అలంకారభేదము: చూ, హేతువు. 2.

అశ్లీలము. సం. వి. అ. న. 1. మూర్ఖునిమాట: చూ, గ్రామ్యము. 1; 2. శబ్దదోషవిశేషము: చూ, గ్రామ్యము 2; 3. అసభ్యపుమాట: చూ, గ్రామ్యము. 3; 4. పామరజనవాక్యము: చూ, గ్రామ్యము. 4; అం. 5. అర్థదోషములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, అర్థదోషములు, 6. పదదోషములు పదునేడింటిలో నొకటి: చూ, పదదోషములు.

అశ్వ. సం. వి. ఆ. స్త్రీ. 1 అశ్వగంధ *: చూ, పెన్నేరు; 2 ఆఁడుగుఱ్ఱము: చూ, హయము; అం. 3. చేతనరత్నములు తొమ్మిదింటిలో నొకటి: చూ, చేతనరత్నములు; 4. మహాదానములు పదునాఱింటిలో నొకటి: చూ, మహాదానములు; 5. తంత్రములిరువదినాలుగింటిలో నొకటి చూ, తంత్రములు.

అశ్వంతము. సం. వి. అ. పుం. నోవు. చూ, మరణము. (రూ-అస్వంతము.)

అశ్వంతరి. సం. వి. ఈ. స్త్రీ. 1. పడిగలది: చూ, వేగవతి; 2. ఇంద్రుని గుఱ్ఱము, ఉచ్చైశ్రవము: చూ, హయము; 3. అరుంధతి: చూ, అరుంజోతి.

అశ్వకంచుకీరసము. పా. ఒకానొక రసౌషధము.

అశ్వకర్ణకము. సం. వి. అ. పుం. ఏపె *: చూ, మద్ది.

అశ్వకర్ణము. సం. వి. అ. పుం.—పై.—

అశ్వక్రాంత. అం. షడ్జగ్రామగత మూర్ఛన లేడింటిలో నొకటి: చూ, షడ్జగ్రామగత మూర్ఛనలు.

అశ్వక్రాంతము. అం. 1. స్త్రీస్థానకములు మూఁడింటిలో నొకటి: చూ, స్త్రీస్థానకములు; 2. సహీనతానము లేడింటిలో నొకటి: చూ, సహీనతానములు.

అశ్వఖురజము. సం. వి. అ. పుం. కంచరగాడిదె, వేసరము: చూ, రాసభము.

అశ్వఖుగము. సం. వి. అ. పుం. తెల్లదింటెన *: చూ, దింటెన.

అశ్వగంధ. సం. వి. ఆ. స్త్రీ. చూ, పెన్నేరు *.

అశ్వగంధారిష్టము. పా. అపస్మారము, బుద్ధిభ్రమ, ధాతుక్షీణములకు పనిచేయు ఒకానొక ఔషధము.

అశ్వగంధాదిగుటి. పా. ఒకానొక ఔషధము. ఇది సామాన్య అశక్తతను పోగొట్టి నరములకు బలమునిచ్చును.

అశ్వగంధాదిఘృతము. అం. ఘృతములు పదింటిలో నొకటి: చూ, ఘృతములు.

అశ్వగంధాదిమార్గము. పా. ఒకానొక ఔషధము.

అశ్వగతి. పా. ఒకానొక వృత్తము. ఈవృత్తమునం దొకొక్క పాదమున నైదు భకారములును దొకకగురువునుగలిగి పదింట యతిగల పదునారవఛందస్సు నందుద్భవించిన వృత్తము. ఉదా.—అంగములైన భకారములాఱగును గాంతమునై, పొందిపదింటవిరామముఁ-బూనినయశ్వగతిం, గందపమానమహోన్నత-గాత్రుని శౌరినిగో, విందునిఁబ్రస్తుతి సేయఁగ-వేడుక యయ్యెఁజుమీ." చూ, వృత్తము. 1.

అశ్వత. సం. వి. ఆ. స్త్రీ. అశ్వధర్మము.

అశ్వతగము. సం. వి. అ. పుం. 1. కంచరగాడిదె, వేసరము: చూ, రాసభము; 2. ఒకరకపుపాము: చూ, సర్పము.

అశ్వతిక్తము. సం. వి. అ. పుం. నేపాళవేము *: చూ, తృణనింబము.

అశ్వత్థ. సం. వి. ఆ. స్త్రీ. శుక్లపక్షమందు పదునేనవతిథి: చూ, పున్నమ.

అశ్వత్థపత్రిన్యాయము. సం. వి. అ. పుం. గాలి యుండినను లేకున్నను గూడఁగదలు చుండున నుకీతి.

అశ్వత్థపత్త్రిభగము. సం. వి. అ. న. అదృష్టముగల స్త్రీచిహ్నము: చూ, లక్షణము. 1.

అశ్వత్థము. సం. వి. అ. పుం. 1. బోధిద్రుమము*: చూ, రావి; 2. కలకోవ్వి *: చూ, ప్లక్షము.

అశ్వత్థసన్నిభ. సం. వి. ఆ. స్త్రీ. అశ్వత్థిక, కండ్లరావి *: చూ, రావి.

అశ్వత్థామ. సం. వి. న్. పుం. ఈశ్వరుని కొమారుఁడు. (ద్రోణాచార్యుని గుఱ్ఱమునరుఁబుట్టిన వాఁడు.) చూ, గౌరిశాయనుఁడు.

అశ్వత్థిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, అశ్వత్థసన్నిభ*. (రూ-అశ్వధ్థిక.)

అశ్వత్థుఁడు. సం. వి. అ. పుం. 1. వెన్నుఁడు: చూ, విష్ణువు 1 ; 2. వినుకెంపు: చూ, సూర్యుఁడు; 3. అగ్ని, అగిని, అగ్గి: చూ, నిప్పు. (రూ-అశ్వధ్థుఁడు.)

అశ్వదంష్ట్ర. సం. వి. ఆ. స్త్రీ. గోక్షురకము *: చూ, పల్లేరు.

అశ్వద్రువు. సం. వి. ఉ. పుం. బర్బ్యాగము, గుమ్మ* చూ, విట్టదిరము.

అశ్వధారలు. అం. అస్కందితము, ధోరితకము, రేచితము, వల్గితము, ప్లుతము. (5.)

అశ్వధృవస్థానములు. అం. గు ఱ్ఱ ము న కు సుళ్లుండెడిస్థానములు.(సుళ్లుండుస్థానములు—తువరిగ శాకంఠపక్షుస్ఫక్వబాహు కేశాంతకక్ష మూలరంధ్రోపగంధ్రవక్షోదళకమ్.):చూ,అశ్వ లక్షణస్థానములు.

అశ్వనామము. సం. వి. న్. న. నైరృతిమూలయిల్లు: చూ, గృహము. 1.

అశ్వపంక్తి. సం. వి. ఇ. స్త్రీ. గుఱ్ఱములవరుస: అశ్వాతరము.

అశ్వపాలకుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱములను రక్షించువాఁడు.

అశ్వప్రతిగ్రహేష్టి. అం. పహీనతానములేడింటిలో నొకటి: చూ, పహీనతానములు.

అశ్వబలీవర్దము. సం. వి. అ. పుం. గుఱ్ఱము ఎద్దులు వీనిగుంపు.

అశ్వభక్ష్య. సం. వి. ఆ. స్త్రీ. ముద్దఖర్జూరము*: చూ, మధుఖర్జూరిక.

అశ్వమహిషిక. సం. వి. ఆ. స్త్రీ. గుఱ్ఱమునకును దున్నపోతునకునుగల పగ.

అశ్వము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము: చూ, హయము; 2. పురుషజాతి విశేషము: చూ, జాతులు.

అశ్వమేధపర్వము. అం. భారతపర్వములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, భారతపర్వములు. "గీ. అభిమతంబగు నశ్వమేధాదికద్వి, పర్వయుతమై చతుర్దశ పర్వమనఁగ, నాశ్వమేధికపర్వమత్యంతవివిధ, వస్తువిస్తరమగు బుధవరుల సభల."

అశ్వమేధప్రకరణము. అం. భరతశాస్త్రగ్రంథములు యిరువదింటిలో నొకటి: చూ, భరతశాస్త్రగ్రంథములు.

అశ్వమేధము. సం. వి. అ. పుం. 1. ఒకానొక యజ్ఞము: చూ, యజ్ఞము; అం. 2. సహీనతానము లేడింటిలో నొకటి: చూ, సహీనతానములు.

అశ్వమేధి. సం. వి. ఇ. పుం. అశ్వమేధయజ్ఞము చేసినవాఁడు: చూ, నారాయణుఁడు. 7.

అశ్వమేధీయము. సం. విశే. (అ. ఆ. అ.) యాయావరము, అశ్వమేధమున కుపయోగపడు గుఱ్ఱము: చూ, హయము.

అశ్వయుక్కు. సం. వి. జ్. స్త్రీ. గుఱ్ఱపుఁజుక్క, అశ్విని: చూ, నక్షత్రము. 1.

అశ్వరథప్రతాపభంగము. సం. వి. అ. న. భోగవతీలక్షణము: చూ, లక్షణము. 1.

అశ్వలక్షణం. అం. కళలఱువది నాలుగింటిలో నొకటి: చూ, కళలు.

అశ్వలక్షణస్థానములు. అం: చూ, అశ్వధ్రువస్థానములు.

అశ్వలలిత. పా. ఒకానొక వృత్తము. ఈవృత్తిచ్ఛందోక్కక్క పాదమున—న, జ, భ, జ, భ, జ, భ, వగణములుగలిగి పదుమూఁడవ యింట యతిగాఁ గల యిరువది మూఁడవ ఛందమునందుఁబుట్టినవృత్తము. ఉదా.—"సలలితవిశ్వ విక్రమముఁ జ్ఞ - జల్పజభవంబుల శ్వలలితస్, జెలువు గూర్చి సత్కవులు జల్లి". చూ, వృత్తము. 1.

అశ్వలాలం. సం. వి. అ. పుం. నలికండ్లపాము: చూ, సర్పము.

అశ్వలావకము. సం. వి. అ. పుం. ఆశ్వలాయన దర్భగడ్డి *: చూ, తృణము 1.

అశ్వవారుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱపుఁగాఁపరి: చూ, వల్లభపాలకుఁడు.

అశ్వవాలకము. సం. వి. అ. పుం: చూ, అశ్వలావకము *.

అశ్వవాలము. సం. వి. అ. పుం: చూ, గుఱ్ఱపుతోఁక.

అశ్వవాహుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱపురౌతు. చూ, సాది. 1.

అశ్వవిక్రయికుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱములను విక్రయించువాఁడు: చూ, హేలావుకుఁడు.

అశ్వవిదుఁడు. సం. వి. అ. పుం. నలుఁడు: చూ, బాహుకుఁడు.

అశ్వవైద్య. అం. కళలఱువది నాలుగింటిలో నొకటి: చూ, కళలు.

అశ్వవైద్యుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱములకువచ్చు రోగములను బాగుచేయు వైద్యుఁడు.

అశ్వశాల. సం. వి. ఆ. స్త్రీ. గుఱ్ఱాలసాల: చూ, వాజిశాల.

అశ్వశిక్ష. సం. వి. ఆ. స్త్రీ. గుఱ్ఱపుసాధకము.

అశ్వశిక్షకుఁడు. సం. వి. అ. పుం గుఱ్ఱపుసాధకము చేయించువాఁడు: చూ, రేవంతుఁడు.

అశ్వసంచారమార్గములు. అం. సమ, ఉన్నత, వి

సమాంబుకీర్ణ, శుద్ధ, సతాగ్ర, తృణవీరుదాశ్య, స్థాణుపరికీర్ణ, ఉపలసంపరికీర్ణ, పాశోశ్వన్నత.

అశ్వహృదయపరిజ్ఞానము. అం. సారథి రథికునియొక్క యుత్సాహము, దర్పము, ఇంగితము, హర్షము, ఖేదము, దైన్యము, పారవశ్యము, బలము, దుర్బలము, నిమిత్తములను దశలక్షణంబులను బరికించుచు మూఢత్వము, ప్రమత్తత్వము, గర్భబోధవాత్సల్యము, భీరుత్వంబును లేక రథంబునడుపవలయును: అవాంతరము, వాహనారోహణము.

అశ్వాతరము. సం. వి. అ. పుం. 1. అడవి: చూ, విపినము; 2. ధాన్యమునకు పట్టుకీటకము: చూ, పచ్చచిలుక; 3. చూ, అశ్వపంక్తి; 4. చూ, అశ్వమేధము.

అశ్వాభరణము. సం. వి. అ. పుం. గుఱ్ఱపు అలంకారము. చూ, భాండము. 2.

అశ్వారూఢుఁడు. సం. వి. అ. పుం: చూ, అశ్వవాహుఁడు.

అశ్వారోహ. సం. వి. ఆ. స్త్రీ. అశ్వగంధ *. చూ, పెన్నేరు

అశ్వారోహణ. అం. అఱువదినాలుగు కళలలో నొకటి. చూ, కళలు.

అశ్వారోహుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, అశ్వవాహకుఁడు; 2. గుఱ్ఱములను గిరిప్పువాఁడు: అశ్వికుఁడు. రూ-ఆశ్వికుఁడు.

అశ్వావర్గభేదము. సం. వి. అ. పుం. గుఱ్ఱమునకుఁ గలుగు నొకానొకనుడి.

అశ్వాశము. సం. వి. అ. పుం. చణకము: చూ, సెనగలు.

అశ్వి. సం. వి. ఈ. స్త్రీ. వృషజాతిపురుషునియందిష్టముగల స్త్రీజాతివిశేషము. చూ, స్త్రీ.

అశ్వికుఁడు. సం. వి.అ.పుం: చూ, అశ్వారోహుఁడు.

అశ్విని. సం. వి. ఈ. స్త్రీ: చూ, అశ్వయుక్కు.

అశ్వినీసుతులు. సం. వి. అ. పుం. దేవతల వైద్యులు: చూ, అశ్వులు.

అశ్వినులు. సం. వి. న. పుం.—వై.—

అశ్వీనము. సం. వి. అ. న. గుఱ్ఱముచేత ఒకదినము పోఁదగిన త్రోవ: చూ, మార్గము. 1.

అశ్వీయము. సం. వి. అ. న. 1. గుఱ్ఱపుసమూహము, విణ. 2. గుఱ్ఱమునకు హితమైనది.

అశ్వుఁడు. సం. వి. అ. పుం. అశ్వజాతిపురుషుఁడు.

అశ్వులు. సం. వి. న. పుం. అశ్వినీదేవతలు. (అశ్వినీసుతులు.—దస్రులు, స్వర్వైద్యులు. అశ్వినీదేవతలు.—ఆశ్వినేయులు, నాసత్యులు.)

అశ్వేతరము. సం. వి. అ. పుం. రూ-అశ్వేతరము. కంచరగాడిదె: చూ, రాసభము.

అశ్వోత్పత్తులు. అం. శ్రీవృక్షకము, రోచమానము, పుసువకము, పంకము, పుటము, నిశారింతి, పరిఘము, పరితోదము, గతిశ్రీ, లుఠనము. (10.)

అషడక్షీణము. సం. విణ. (అ. ఆ. అ.) 1. షట్కర్ణికంజై, నన్యులెఱుఁగనిది. (మంత్రములోనగునది.); 2. షట్పాదులు లేనిరోజు కాలము: చూ, మంతనము.

అష్ట. సం. వి. ఆ. స్త్రీ. 1. ఎనిమిది తంతులుగల వీణ: చూ, వీణె; న. 2. ఎనిమిదిచేతులు గల్గెనుకొనబడ్డవాడు.

అష్టక. సం వి. ఆ. స్త్రీ. శ్రాద్ధవిశేషము. చూ, కర్మములు.

అష్టకము. సం. వి. అ. న. 1.=అష్టము. వేదభాగము, పరాయితము: చూ, వేదము; 2. ఎనిమిది: చూ, దశ్చి; అం. 3. పాకయజ్ఞము లయిదింటిలో నొకటి: చూ, పాకయజ్ఞములు.

అష్టకష్టములు. అం. దాస్యము, దారిద్ర్యము, భార్యలేకుండుట, స్వయంకృషి, చేఁజాచి యడుగుట, అడిగినలేదనుట, అప్పుపడుట, త్రోవనడచుట.(8.)

అష్టకాంగము. సం. వి. అ. న. జూజపు పలక: చూ, నయపీఠ.

అష్టగణలక్షణము. పా.—య, ర, త, భ, జ, స, న, మ, లలో యగణమునకు ఒకలఘువును రెండుగురువులును, రగణమునకు ఆదిగురువు మధ్యలఘువు అంత్యగురువును, తగణమునకు ఆదిమధ్యగురువులును అంత్యలఘువును, నగణమునకు మూఁడులఘువులును, భగణమునకు ఒకగురువును రెండులఘువులును, జగణమునకు ఆదిలఘువు మధ్యగురువు అంత్యలఘువును, సగణమునకు ఆదిమధ్యలఘువులును అంత్యగురువును, మగణమునకు మూఁడుగురువులును యుండును. ఈయెనిమిది గణముల నేర్పరచు గణములందుకు. తక్కినవి యుపగణములు.

అష్టదళపద్మబంధము. పా.—"సీ. గనధా నక్రానసగా-ప్రకటితలసా-తాక్రమక్షత్రాపాఖ్యతేరా, రాధేయత్రాపకనాగా-ప్రవిమల సుగుణా-గావవర్యాసపగరా, రుధిపగ్యాపవగా-ప్రకటదను? దై-తాపడ పోషమారా, రాఘుంగ్భాషోవపతా-ప్రమనిస్పగుణ-గాసక్రానధారా." అష్ట. 4, ఆ.289

పు.—"క. జలనిధికన్యకాం ల క ల-సాగసనేత్రహిమాంశులోచనా, సలలితవాక్యసూరినుత-సామజవైరికపోలుంబి నా, సలిలజసత్రినాభి సర-సాఘనమాధవ శౌరిగోపికా, జలనిభాస్యపోషక-సారిపుమానువిరంచిసంగితా." కవిజనవశీకర ఎం౧ద్రోదయము 2,ఆ.158.

అష్టదిక్పతులు, వారిపురములు. సా. "సీ. అమరావతీపురంబమరవిభుండేలు- వహ్నితేజోవతీపురంబన లుఁడేలు, శ్రాద్ధదేవుండేలు సంయమినీపురం-బసుర నాయకుఁడు పుణ్యవతినేలు,సమలావతీపురంబంబు నాయకుఁడేలు-వాయువేలును గంధవతిపురంబు, నలకాపురంబు యక్షాధీశ్వరుండేలు-నైశాని యేలు జన్ద్రాగ్రపాళి." కాశీ. 3, ఆ. 204.

అష్టపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. చూ, పట్టె.1 *.

అష్టపదములు. పా: చూ, ఆహూషము.

అష్టపాత్తు. సం. వి. ద్. పుం. ఎనిమిదికాళ్ళమెకము. చూ, శరభము.

అష్టభోగములు. అం. గంధము, తాంబూలము, పుష్పము, భోజనము, వస్త్రము, సతి, స్నానము, సంయోగము. (8.)

అష్టమంగళము. అం. అశ్వములయొక్క చిత్రవర్ణములు ముప్పదిటిలో నొకటి: చూ, చిత్రవర్ణములు.

అష్టమము. సం. స. 1 చూ, ఎనిమిదవది; అం. 2. లగ్నకారకత్వములు పండ్రెండిటిలో నొకటి చూ, లగ్నకారకత్వములు. (ఆయువు, మృతి, పరాభవము, గుహ్యము, దుఃఖము, కలహము, గండము, ఋణము, అంగహీనము, శిరచ్ఛేదము, మేహబాధ్యము, దుర్గములు చేయును)

అష్టమాధిపత్యము. పా. సూర్యచంద్రులకు అష్టమాధిపత్యదోషములేదు. లగ్నాధిపతికి యష్టమాధిపత్యమువచ్చినప్పుడట్టిదోషములేదు; తులాలగ్నమునకు శుక్రుఁడును, మేషలగ్నమునకు కుజుఁడును అష్టమాధిపతులయినను వారికట్టిదోషములేదని కొందఱిబుధులమతము.

అష్టమి. సం. వి. ఈ. స్త్రీ. ఎనిమిదవతిథి. చూ, తిథి. 1.

అష్టమీచంద్రనిటలము. సం. వి. అ. న. రాజపత్నీలక్షణము: చూ, లక్షణము. 1.

అష్టమీవ్రతము. పా. "తే. అష్టమీవ్రతమెట్లన్న నష్టదళము, లలరఁబద్మంబు తండులంబుల నమర్చి, పూజలొనరించి మెట్టుల పాదువుసాంపు, దనరనొక హోమకుండమత్తతి సమర్చి... నేకడ సంకల్పసిద్ధి నెసఁగుచునుండున్." శ్రీరంగమాహాత్మ్యము. 8, ఆ.

అష్టముఁడు. సం. విణ. ఎనిమిదవవాఁడు.

అష్టమూర్తి. సం. వి. ఇ. పుం. 1. ముక్కంటి. చూ, శివుఁడు; పా. 2. ఒకానొకవృత్తము. ఈవృత్తమునందొక్కొక్కపాదమునను, స, ర, స, గ, భ, జ, యగణములతోఁగూడి తొమ్మిదింటను, పదునేడవయింటను యతులుగలిగి యిరువదినాలుగవ ఛందస్సునందుద్భవించిన వృత్తము. ఉ.—"శ్రీకృష్ణుంగనక వస్త్రింజెప్పిణావగనైన్య- న్నితకు శేశఁడు నాథుర్." అప్ప. 4, ఆ: చూ, వృత్తము. 1.

అష్టమూర్తులు. పా. పంచభూతములు.5, సూర్యచంద్రులు.2, పురుషుఁడు. 1.= (8.)

అష్టమోఘ. సం. వి. ఇ. పుం. ఒకానొకపులుఁగు. చూ, పక్షి. (చూ, మూ-అష్టమోఘ.)

అష్టగసనీసమాలిక. పా. ఒకానొక పద్యము.(చూ, అప్ప. 1, ఆ 39) చూ, వృత్తము. 1.

అష్టవక్రము. సం. విణ. (అ. ఆ. అ.) వక్రమైనది. చూ, వంకర.

అష్టవర్గము. అం. కృషి, వాణిజ్యము. కథముఖ, దుర్గము, సేతుబంధనము, కన్యాదానము, వనాదానము, శూన్యనివేశనము. (8.)

అష్టవిధకందము. పా. చిత్రకవిత్వ విశేషము, "కరండేశిగణంబులనై, నుండిన గణమాగిగాఁగి- నొనగఁగఁజేయువర్, ఖండితసాంధక ఘూటుకి, తాండజయష్టవిధకంద- మనఁగాఁబగఁగుర్." ఉ.—"క. తనకితొలసను కనలచు గొనబయిగిలి పెడుకనుగొలు-కులఁదగుఁబెలుచ, ఘనులను గలయం బెనఁపువఁ, గనుచుంగలుములఁజని పెనుఖలశృంఖలనై." అప్ప. 4, ఆ.422,423 చూ, వృత్తము. 1.

అష్టవిధవివాహములు. పా."క. కమలదళనయనవినుమా, గ్షమ బ్రాహ్మ్యము దాసుమ దైవక్ ప్రాజాప, త్యము పైశాచ్యము గాంధ, ర్వము దైవము రాక్షసము వివాహాష్టకమా." పక్కివేంకట నరసకవికృతశకుంతలాపరిణయము. 3, ఆ: చూ, వివాహము.

అష్టశక్తులు. పా. "తే. సరసిజాలయసావిత్రి సర్వభద్ర, విమలపద్మమహాదేవి విలసదీశ, జాహ్నవియనంగ నెనమండ్రుశక్తులెపుడుఁ, బాదుగంబులు వీతురు చక్రిమోళ్ల." మహాలక్ష్మీపరిణయము. 1, ఆ. 25. పుట.

అష్టస్థానపరీక్షాస్థానములు. పా. నాడి, స్పర్శ రూపము, శబ్దము, నేత్రములు, మూత్రము, పురీషము, నాలుక.

అష్టశ్రవసుఁడు. సం. వి. స. పుం. నలువ చూ, బ్రహ్మ. 1.

అష్టాంగలవణము. పా. సుగాత్యాయుషమువల్ల గెలుగు అమిసికి పనిచేయు ఘుటికాంధము.

అష్టాకపాలము. అం. నిస్సీహీనతానము లేడింటిలో నొకటి: చూ, నిస్సీహీనతానములు.

అష్టాపకి. సం. వి. ఈ. స్త్రీ. ఎనమఁగుము చూ, ఎన్మంగుము.

అష్టాదశకము. సం. వి. స. పదునెనిమిగి.

అష్టాదశవర్ణనములు. అం. నాదము, శ్రుతి, స్వరము, గ్రామము, మూర్ఛన, తానము, వర్ణము, అలంకారము, గమకము, జాతి, రాగము, గానము, భాష, భాషాంగము, విభాష, అంతరభాష, ఉపాంగము, క్రియాంగము.(18.)

అష్టాదశము. సం. విణ. 1. పదునెనిమిదివస్తువులు; 2. పదునెనిమిదవది.

అష్టాదశమూలకషాయము. పా. యష్టిమధుకము, తుంగకాయలు, వెలగవేళ్లు, నేలవేము, నేలమునఁగ, పెద్దమునఁగ, తక్కోలలువేళ్ళు, ముత్తవపులగముచేళ్ళు, మారేడువేళ్ళు, పాఘవేళ్ళు, పెద్దగుమ్మడివేళ్ళు, దుష్టపువేళ్ళు, వాకుడువేళ్లు, నేలతాడిదుంపలు, నల్లవుప్పి, నేలపొన్న, వావిలివేళ్ళు, జిల్లేడువేళ్ళు, ఉరమిడివేళ్ళు, చిత్రమూలము. ఈచెప్పినవేళ్ళు కషాయముపె

ట్టి అష్టభాగముగా కాచి దింపుకొని ఆ కషాయము సేవించిన సమస్తదోషములు, సమస్తజ్వరములు, సమస్త వాయువులు హరింమును. పథ్యము చెప్పి డిచేయవలయును.

అష్టానీకము. అం. అసంహతవ్యూహములా ఎనిమిటిలో నొకటి: చూ, అసంహతవ్యూహములు.

అష్టాపదము. సం. వి. అ. న. 1. సొగటాలపాళి: చూ, శారిఫలము; పుం, న. 2. బంగారు: చూ, లోహము. 1; పుం. 3. ఎనిమిదికాళ్ళ మెకము: చూ, శరభము; 4. కైలాసము, వెండికొండ: చూ, పర్వతము;





5. లూత: చూ, సాలెపురుగు; 6. పూర్వదిగ్దిక్పదనక్షత్రము: చూ, నక్షత్రము. 1.

అష్టాపది. సం. వి. ఈ. స్త్రీ: చూ, మల్లె. *. 1.

అష్టాపదుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చతురంగ మాడువాఁడు: చూ, సందెగాఁడు.

అష్టారక్తము. సం. వి. అ. పుం. ఎఱ్ఱఉత్తరేణి *: చూ, శైఖరికము.

అష్టారచక్రవంతుఁడు. సం. వి. త్. పుం. పూర్వ జైనవిశేషము: చూ, బుద్ధుఁడు. 1.

అష్టావధానము. సం. వి. అ. పుం. ఎనిమిది భిన్నాభిప్రాయములొక్కమారు తెలిపుచ్చు మేధాశక్తి: చూ, అవధానము.

అష్టావధాని. సం. వి. ఇ. పుం. ఎనిమిదిమందికి తొనిమిది భిన్నాభిప్రాయములొక్కమారు తెలిపుచ్చు మేధాశక్తి గలవాఁడు: చూ, అవధాని.

అష్టాశతము. సం. వి. అ. న: చూ, ఎనమన్నూఱు.

అష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. భోజనము: చూ, సాపాటు; ఈ. స్త్రీ. 2. ఛందస్సు లిరువదియారింటిలో నొకటి: చూ, ఛందస్సులు.

అష్ఠీలము. సం. వి. అ. పుం. అదర్శము: చూ, ముంజెమొలనూలు.

అష్ఠీవత్తు. సం. వి. త్. పుం. జానువు: చూ, మోఁకాలు.

అష్టైశ్వర్యములు. అం. దాసి, ధనము, ధాన్యము, బంధుఁడు, భృత్యుఁడు, వస్త్రము, వాహనము, సుతుఁడు. (8.)

అష్టోత్తరశతము. సం. వి. అ. న: చూ, నూటయెనిమిది.

అసంకీర్ణ్యములు. పా. నొక్కటిక్యము కాని వస్తువులు.

అసంఖ్యేయము. సం. విశే. (అ. ఆ. అ.) లెక్కపెట్టలేనిది: అగణితము, అపారము.

అసంగతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కూడనిది: చూ, నిష్ఫలము; 2. పొసఁగనిది: అసంబంధము, అసంబద్ధము.

అసంగతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఒకానొకఅర్థాలంకారము. కార్యకారణములకు భిన్నదేశత్వము విరుద్ధముగఁగల్గుట. "మేఘములు విషముగ్రోలఁ బథికాంగనలు మూర్ఛిల్లిరి": చూ, అలంకారము. 3; విణ. 2. కూడికలేమి: అయోగము.

అసంగవచనము. సం. వి. అ. న. తడఁబడక ఏదువుట, తురాయణము: చూ, పఠనము.

అసంతుష్టి. సం. విణ. (అ. ఆ. అ.) సంతుష్టి కానిది: అప్రాప్తము.

అసందర్భము. సం. వి. అ. పుం. సందర్భములేమి.

అసంపూర్ణము. సం. విణ. (అ. ఆ. అ.) సంపూర్తి కానిది: అపూరణి, అసమగ్రము, అసంపూర్తి; (తె. ప.) అందదుకు.

అసంపూర్తి. సం. వి. ఇ. పుం. సంపూర్తిలేమి.

—పై.—

అసంశ్రిత్యకారిత్వము. అం. తంత్రములయిదిలో నొకటి: చూ, తంత్రములు.

అసంబంధము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కూ

కలేనిది: చూ, నిష్ఫలము; 2. పొసఁగనిది: చూ, అసంగతము. 2.

అసంబద్ధము. సం. విణ. (అ. ఆ. అ.)—వై.—

అసంబాధ. పా. ఒకానొక వృత్తము ఇందొక్కొక్క పాదము మ,త,న,స, గగ ములతోఁ గూడి పండ్రెండవయింట యతిగాఁ గల చతుర్దశ ఛందమ్మునందుఁ బుట్టినవృత్తము. ఉ.—"వాలాయంబుజ సత్కవిజనములు- వంశప్రియాన్, వాలాయజ గోవిందపదద్వయ- వాగ్జాల్యాకా లిందీప్రాకేళ మతనసు- గప్రాప్తిన్, జాలా భాస్వద్విక్రియమునను న-సంబాధన్." అప్ప. 4, ఆ: చూ, వృత్తము. 1.

అసంభవము. సం. విణ.(అ. ఆ. అ.)1.కలుగనిది: అహితము; 2. ఒకానొకయర్థాలంకారము ఇట్లు జేయగుననియెవఁడెఱుఁగుననియెన్నుట. ఉ.— "గొల్లపిల్లవాఁడు గోవర్ధనమెత్తుననియెవ్వఁడను కొనును.": చూ, అలంకారము.8.

అసంభావ్యత. సం. వి. అ. న. సాధ్యము కానిది: చూ, అసాధ్యము.

అసంభావ్యము. సం. విణ. (అ. ఆ. అ.) సాధ్యములేనిది: చూ, అసాధ్యము.

అసంయుతము. సం. వి. అ. పుం. అభినయహస్తములు రెండింటిలో నొకటి: చూ, అభినయహస్తములు.

అసంయుతహస్తములు. బం. అరాళము, అర్ధచంద్రము, అర్ధపతాకము, అర్ధసూచీముఖము, అలపల్లవము, ఊర్ణనాభము, కటకాముఖము, కపిత్థము, కపిలము, కర్తరీముఖము, ఖంజము, ఖండచతురము, గజతుండము, చంద్రకళ, చతురము, తామ్రచూడము, త్రిపతాకము, త్రిశూలము, పతాకము, పద్మకోశము, బాణము, భ్రమరము, మణి, మయూరము, ముకుళము, ముష్టి, మృగశీర్షము, యష్టికము, రాజమండలము, లాంగూలము, వంశాళము, విరళము, శిఖరము, శుకతుండము, సందంశము, సర్పచతురము, సర్పశీర్షము, సాంగశము, సాలపద్మము, సింహాముఖము, సూచి, స్వర్ణకంఖము, స్వస్తికము, హంసపక్షము, హంసాస్యము. (45) (28 విధములని 45 విధములని ద్వివిధము)

అసంశ్రియ. సం. వి. ఆ. స్త్రీ. రుదంతిక: చూ, స్రవంతి.

అసంహతము. సం. వి. అ. పుం. బలములు వేఱువేఱుగాఁ దీర్చిన వ్యూహభేదములయిదింటిలో నొకటి: చూ, వ్యూహభేదములు.

అసంహతవ్యూహములు. బం. అష్టానీకము, అర్ధచంద్రికము, ద్వితీయము, ప్రథమము, శృంగాటకము, సర్వతోముఖము. (6)

అసకృత్తు. సం. అవ్య. అభీక్ష్ణము. 1, ముహురర్థము, మాటిమాటికి: చూ, శశ్వత్తు.

అసద్దు. వై. వి.=అశ్రద్ధా. ఈ పేరు: చూ, మందమేలము. 1.

అసతి. సం. వి. ఈ. స్త్రీ. కులట: చూ, జంకులాఁడి.

అసతీసుతుఁడు. సం. వి. అ. పుం. కౌలటేయుఁడు: చూ, జంకులాఁడికొడుకు.

అసత్యము. సం. వి. అ. న. 1. అబద్ధము, కల్ల: చూ, వితథము; 2 పరస్పరాన్వయము లేనిది (మాట.) బొంకు: చూ, వితథము. "క. వినుమిచ్చెదననియీవియు,గొనియెదననిపలికిపిదపఁగొనకునికి యసత్యవ్రతంబులు సత్యవ్రతమునకుం దొలఁగంగమనకుభూవరతగునే." భార, శాం. 4, ఆ. 180.

అసత్యవాదము. బం. అజ్ఞానదాయకములుతొమ్మిదింటిలోనొకటి: చూ, అజ్ఞానదాయకములు.

అసత్యుఁడు. సం.విణ. (అ. ఆ. అ.) అప్రియముగాఁ బలుకువాఁడు: చూ, ముఖరుఁడు.

అసత్ప్రలాపము. బం. అజ్ఞానదాయకములుతొమ్మిదింటిలోనొకటి: చూ, అజ్ఞానదాయకములు.

అసదర్థనిదర్శన. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక అలంకారము: చూ, హేతువు. 2

అసదర్థవాదము. అం. అర్థవాదములుమూఁడింటిలో నొకటి: చూ, అర్థవాదములు.

అసదు. వై. వి.=అసత్. 1.అల్పము. "అసదుగాను." చూ, స్వల్పము; 2. నికృష్టము, తక్కువైనది. "సీ. గాంగేయ కుంభజకర్ణుల మిగిలెడుఁగాదేని సముఁడగుఁ గానియసదు,గాఁదలఁపఁగరాదు" భార. శల్య. 1, అః చూ, హీనము. 1.

అసదృశము. సం. విశే. (అ. ఆ. అ.) సమము కానిది

అసనపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. సోమిందః: చూ, సోమిద.

అసన. సం. వి. ఆ. స్త్రీ. ఉసిరిక: చూ, శ్రీఫలి. 1.

అసనము. సం. వి. అ. న. 1. చిమ్ముటవ: చూ, విక్షేపము.4; పుం 2. సర్జకము: చూ, వేఁగిస.

అసభికుఁడు. సం.విశే. అ.పుం. ద్యూతకారుఁడు, జూదమాడించువాఁడు: చూ, పందెకాఁడు.

అసభ్యము. సం. విశే. (అ. ఆ. అ.) సభకుయోగ్యము కానిది

అసభ్యుఁడు. సం. వి. అ. పుం సభాపూజ్యత లేనివాఁడు.

అసమంజసము. సం. విశే. బాగు కానిది: చూ, దుర్ఘాతము.

అసమగ్రము. సం. విశే. (అ. ఆ. అ.) పూర్ణము కానిది: చూ, అసంపూర్ణము.

అసమయము సం. విశే. (అ. ఆ. అ.) సమయము తప్పినది: అకాలము, అనవసరము.

అసమర్థము. సం. వి. అ. పుం. 1. కావ్యదోషములలోనొకటి: చూ, కావ్యదోషములు; విశే. 2. సమర్థము కానిది; అం. 3. పదదోషములు పదునేడింటిలోనొకటి: చూ, పదదోషములు.

అసమర్థసమాసము. సం. వి. అ. పుం. సమాసములలో నొకటి. "ఆనుముద్ధూళియన్ మర్త్యః శివభాగవతో యది, అరిషడ్వర్గతిస్తస్య భయం నాస్తి దానవ." భగవతీభక్తః-భాగవతః, శివేభాగవతః-శివభాగవతః, షణ్ణాంవర్గః-షడ్వర్గః, అరీణాంషడ్వర్గః-అరిషడ్వర్గః, సూర్యం నపశ్యంతీత్యసూర్యంపశ్యాః ఇత్యేవమాదయః. "ప్రాయికమేపాంకథితంప్రాగ్ధాన్యంచాతిమాలాదౌ, దన్తోష్ఠే ద్విత్రాద్రౌ నైరత్వుపప్రతీత్యాదౌ." మాలామతిక్రాన్తః-అతిమాలః, దన్తశ్చఓష్ఠశ్చతయోః సమాహారః- దన్తోష్ఠమ్, ద్వౌవాత్రయోవా-ద్విత్రాః, సూపస్యలేశః-సూపప్రతి, శాకస్యలేశః-శాకప్రతి.

అసమశరుఁడు. సం. వి. అ. పుం మరుఁడు, బేసితూపులవాఁడు: చూ, మన్మథుఁడు.

అసమాధానము. సం. వి. అ. న. చూ, అసమ్మతి

అసమానము. సం విశే: చూ, అతులము.

అసమానాంతరరేఖలు పా. సమానాంతరముగా లేకవీటవాలుగా నుండునట్టిగీఁతలు. (క్రికెడ్ లైన్.)



అసమాప్తక్రియ. పా. కార్యముపూర్ణముగముగియనట్లుచెప్పునది.ఉ.-హనుమంతుఁడు సముద్రము దాఁటిలంకఁజొచ్చి సీతఁజూచిమాటలాడి రాక్షసులఁజంపిలంకఁగాల్చి మరలివచ్చెను. మొ.

అసమీక్ష్యకారి. సం. విశే. (న్. ఈ. న్.) చక్కఁగాయోచింపక యేపనినేనిచేయువాఁడు: చూ, జాల్ముఁడు.

అసమీక్ష్యకారిత్వము. సం. విశే. (అ. ఆ. అ.) చక్కఁగా యోచింపక యేపనినేని చేయుట,

అసము. వై. వి. 1.=యశః. కీర్తి: చూ, యశస్సు; దే. వి. 2. ప్రేమము:చూ, స్నేహము.1; 3. గర్వము. "చ. అసమున మీఁదెఱుంగక మహాగ్రహవృత్తిఁగడంగి చెచ్చెరన్, బసులకుఁ

గూయి గాఁ జేసియెబ్బాఁపఁడు." భాగ. విరా. 5, ఆ. 384: చూ, హుంకారము

అసముఁడు. సం. వి. అ. పుం. అద్వయవాది: చూ, బుద్ధుఁడు 1.

అసమేషువు. సం. వి. ఉ. పుం. మరుఁడు, బేసి తూపులజోదు: చూ, మన్మథుఁడు.

అసమోపమము. అం. అర్థదోషములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, అర్థదోషములు.

అసమ్మతి. సం. విణ. 1. సమ్మతిలేనిది; అనంగీకారము, అసమాధానము; (తె. ప.):-ఎఱపటికము, ఒప్పమి

అసర. వై. వి.=అసుర. రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

అసరవేయు. దే. స. క్రి. ఆలస్యము చేయు: చూ, తడయు.

అసరసంజె. వై. వి.=అసురసంధ్యా ప్రదోషకాలము, రాత్రియొక్క మొదలు: చూ, సాయంకాలము (రూ-అసరసంజె-అసరసంద)

అసరు. దే. వి. ఆకుపసరు. "సీ. ఒక్కనాఁడత్త పస్పి పెల్లాటిదర్భ, గంటిఁ గాఁర యసరుగా తిన నర్తించె." భార. శల్య. 2, ఆ 160: చూ, పసరు. 2

అసలార. దే. క్రి. విణ. ఒప్పిదముగా: చూ, సరిగా.

అసలారు. దే. అ. క్రి. అతిశయిల్లు "ప్రియమసలారఁగ." భార. అను. 2, ఆ: చూ, ముమ్మరించు

అసలు. దే. వి. 1. పంకము: చూ, బురద; 2. మూలధనము: చూ, సంచిమొదలు

అసలుఁబుట్టువు. దే. వి. (అసలు + పుట్టువు) పంకజము, తామర *: చూ, పద్మము. 1.

అసలుకొను. దే. అ. క్రి: చూ, పంకిలమగు

అసలువైకము. అం. పరిశీలింపఁజేయఁగూడనివి పదునొకటింటిలో నొకటి: చూ, పరిశీలింపఁజేయఁగూడనివి

అసలుమినహాభూమి. పా. మినహాయింపఁబడి (పన్నులేని) నేల. (రూ-అసల్ మినహా భూమి)

అసవు. సం. వి. ఉ. పుం. ఉసులు, ప్రాణము: చూ, ప్రాణము. 6.

అసహత. సం. వి. అ. స్త్రీ. అసహనము, ఓర్వమి: చూ, సూడు. 1.

అసహనపడు. మి. అ. క్రి. ఈర్ష్యపడు: చూ, మూడుకొను. 2.

అసహనము. సం. విణ. (అ. ఆ. అ.): చూ, అసహత.

అసహనుఁడు. సం. వి. అ. పుం. 1. శత్రుఁడు: చూ, శత్రువు. 1; విణ. 2. ఓర్వలేనివాఁడు: చూ, సూడుకాఁడు.

అసహాయత. సం. వి. అ. పుం: చూ, దిక్కుమాలినతనము.

అసహాయశూరుఁడు. సం. వి. అ. పుం. సహాయములేకనే యుద్ధమందు నిపుణత్వముఁ గనఁబఱచువాఁడు: చూ, ఒంటరీఁడు. 1.

అసహాయుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) సహాయములేనివాఁడు: చూ, ఒంటరీఁడు. 2.

అసహిష్ణుఁడు. సం. విణ. ఉ. రూ-అసహిష్ణువు: చూ, సూడుకాఁడు.

అసహిష్ణుత. సం. వి. అ. పుం. ఓర్వలేమి: చూ, సూడు. 1.

అసహిష్ణువు. సం. విణ. ఉ.: చూ, రూ- అసహిష్ణుఁడు.

అసహ్యత. సం. వి. అ. న. ఓకరింత: చూ, రోఁత. 2.

అసహ్యపడు. మి. అ. క్రి: చూ, రోఁతపడు.

అసహ్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. సహింపఁగూడనిది: చూ, రోఁత. 2.

అసహ్యించు. సం. అ. క్రి: చూ, రోఁతపడు.

అనపాయ్యుఁడు. సం. వి. అ. పుం. 1. పగవాఁడు: చూ, శత్రువు 1; 2. రోఁతకలవాఁడు:చూ, రోఁతకాఁడు.

అసాంప్రదాయము. సం. విణ. (అ. ఆ. అ.) సాంప్రదాయవిరుద్ధము, సాంకర్యమునొందినది.

అసాఁకు. దే. అవ్య. ప్రశంసనార్థకము,బళీ.రూ-పాసాదు. "క. బుధుల్, పాదనకాత్రివు లెల్లన, సాదన జేగ కెట్లఁదొడరి సాదన సేయుఁ౯." రామా. 3, ఆ. 149. (పెద్దలయాజ్ఞను శిరసావహించుటయందువర్తించునుం.): చూ, సెబాసు.

అసాధారణము. సం. విణ. (అ. ఆ. అ.) 1. సాధారణము కానిది; 2. ఎక్కువ అధిక్యతగలది; 3. విలక్షణ శ్రేష్ఠమైనది; 4. అత్యుత్తమమైనది. (ఇట్లు అసామాన్యము.)

అసాధువు. సం. విణ. ఉ. సాధువు కానిది.

అసాధ్యత. సం. వి. అ. న. సాధ్యము కామి:చూ, అసాధ్యము.

అసాధ్యము. సం. విణ. (అ. ఆ. అ.) సాధ్యము కానిది: వి. అసంభావ్యత, అసాధ్యత, విణ. అసంభావ్యము.

అసాధ్యసన్నిపాతము. పా. వృద్ధావాసన్ని, అంతకసన్ని, భగ్ననేత్రిసన్ని, అభిన్యాసనన్ని, కంఠకుబ్జసన్ని, రక్తోష్ఠసన్ని, శీతాంగసన్ని యీయేడు నసాధ్యములు.

అసాధ్యాతిసారము. పా. మలము మిశ్రిమవర్ణముగ వెడలినను, తెనెవర్ణముగ వెడలినను అతిశయముగ వెడలినను దుర్గంధమై వాతలుచున్నను, కంపుసహింపరానిదిగానున్న నసాధ్యము.

అసామాన్యము. సం. విణ. (అ. ఆ. అ.). చూ, అసాధారణము.

అసారము. సం. విణ. (అ. ఆ. అ.) సారములేనిది. (దూది మొ.): చూ, ఫల్గువు. 2.

అసి. సం. వి. ఇ. పుం. 1. అస్త్రము,ముప్పదియంగుళములకు మెక్కువగలకత్తి: చూ, రిష్టి. 2; అవ్య. 2. త్వమర్థకము, నీవనుట:చూ, త్వమ్; 3. ఒకానొక వాక్యాలంకారము: చూ, హేతువు. 2; అం. 4. ఆయుధములు ముప్పదిరెండింటిలో నొకటి చూ, బాణము. 1; దే.ఉప. (1) అల్పార్థకము. అసి, కోఁత, అసిగాయము. మొ.

అసిఁబోవు దే. అ. క్రి. (అసి + పోవు) తప్పిపోవు. "సీ. అసిఁబోవు టెట్లు నాయసిఁబోవు మెకము లంజెంచు నాచేయుమ్ము చిలుకుటుమ్ము" రామా. 2, అ: చూ, తప్పిపోవు.

అసిక్ని. సం వి. ఈ. స్త్రీ. 1. శరీరాయాసముచే జీవనముచేయుచు అంతఃపురమునందు మెలఁగెడి ప్రాయపు ఆఁడుది.=నెఱియని వెండ్రుకలు గలది: చూ, స్త్రీ; 2. ఒకానొక యేఱు: చూ, నది.

అసిగాయము. మి. వి. కత్తితోనఱకుట.

అసిగ్లాడికము. సం. వి. అ. పుం. వెల్లుల్లి * : చూ, లశునము. (దీనిగడ్డయేమాత్రిమం.)

అసితపక్షము. సం. వి. అ. పుం. అమవసతోఁజేరి ముందుండు పదియేనుదినములు, కృష్ణపక్షము: చూ, పక్షము. 1.

అసితము. సం. వి. అ. పుం. 1. నీలము, నలుపు చూ, వర్ణము. 6.

అసితాంగము. సం. వి. అ. పుం. 1. అస్త్రము, ముప్పదియంగుళములకు నెక్కువఁగలకత్తి: చూ, రిష్టి. 2; విణ. 2 నల్లని దేహముగలది.

అసితాననము. సం. వి. అ. న. కొండముచ్చు: చూ, వానరము.

అసితాద్రిశేఖరుఁడు. సం వి. అ. పుం బుద్ధభేదము: చూ, బుద్ధుఁడు. 1.

అసితార్చి. సం. వి. స్ పుం. అగ్ని:చూ, నిప్పు.

అసితుఁడు. సం. వి. అ. పుం 1. శని, చాయకొడుకు: చూ, గ్రహము. 1; విణ. 2. నల్లనివాఁడు: చూ, నల్లనయ్య.

అసిదంష్ట్రము. సం. వి. అ. పుం. మొసలి: చూ, మత్స్యము. 1.

అసిద్ధవిషయఫలోత్ప్రేక్ష. సం. వి. ఆ. స్త్రీ. అలంకారభేదము: చూ, హేతువు. 2.

అసిద్ధవిషయహేతూత్ప్రేక్ష. సం. వి. ఆ. స్త్రీ. —పై.—

అసిధరుఁడు. సం. వి. అ. పుం. 1. నైరృతి: చూ, మూలకోఁడు; 2. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు

అసిధారావ్రతము. పా. ఉత్కృష్టమైన వ్రతము. సౌందర్యవతియు, యౌవనవతియు నైన స్త్రీతో నేకశయ్యయందు శయనించియు మెయందు మనసైనఁ బ్రసరింపకుండుట.(కత్తిమీఁదిసాము)

అసిధావకుఁడు. సం. వి. అ. పుం: చూ, సానలవాఁడు.

ఆక్రోశసమయము. పా. గ్రహసమయములలో నొకటి, ఇయ్యది వ్యసనమును బొందించును: చూ, గ్రహసమయములు.

ఆక్యుపెన్సీరైట్. ఆం. జిరాయితీ హక్కుగల రయితు, అనుభవప్రహక్కుగల రయితు.

ఆక్రోశించు. సం. స. క్రి. తిట్టు: చూ, శపించు.

ఆక్షను. ఆం. ఏలము, ఎవఁడు హెచ్చుగా పాటఁబాడిన వానికి విక్రయించు, బహిరంగక్రయము.

ఆక్షపాదకుఁడు. సం. వి. అ. పుం. 1. పదార్థము లేదని యొప్పికొనిన నయ్యాయికుఁడు; 2. తర్కశాస్త్రముఁ జదివినవాఁడు: చూ, తార్కికుఁడు.

ఆక్షారణ. సం. వి. ఆ. స్త్రీ. మైథునమునుగూర్చి ఘోషించుట, అమ్మకు నాలికి తిట్టుట: చూ, శాపము. 1.

ఆక్షారితుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) పరస్త్రీగమనాదులచేత దూఱఁబడినవాఁడు: చూ, దోసకారి.

ఆక్షికుఁడు. సం. వి. అ. పుం. జూదరి: చూ, పందెకాఁడు.

ఆక్షిప్తము. అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

ఆక్షిప్తము. సం. విశ. (అ. ఆ. అ.) 1. ఆక్షేపింపఁబడ్డది; 2. ఎగుగవేయఁబడ్డది; అం. 3. ఆరోహివర్ణగతాలంకారములు పండ్రెండింటిలో నొకటి: చూ, ఆరోహివర్ణగతాలంకారములు; (చూ, అలంకారము. 3.); 4. అవరోహివర్ణగతాలంకారములు పండ్రెండింటిలో నొకటి: చూ, అవరోహివర్ణగతాలంకారములు. (చూ, అలంకారము. 3.)

ఆక్షిప్త. అం. ఆకాశచారులు పదునాలుగురిలో నొకరు: చూ, ఆకాశచారులు.

ఆక్షిప్తరేచితము. అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

ఆక్షిప్తుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ఆక్షేపింపఁబడినవాఁడు.

ఆక్షీబము. సం. వి. అ. పుం. రూ-అక్షీబము. మునగ *: చూ, శిగ్రువు. 1.

ఆక్షీరివృక్షము. సం. వి. అ. న. 1. అంతటుపాలుగల చెట్లవనము; అన్య. 2. క్షీరవృక్షము వఱకు.

ఆక్షుణ్ణము. సం. విశ. (అ. ఆ. అ.) 1. చెక్కగా పొడిచేయఁబడ్డది; 2. చెక్కగా వాడుకఅయినది.

ఆక్షుత్క్షామము. సం. వి. అ. న. అంతటు ఆఁకలిచేత చిక్కినది.

ఆక్షేత్రము. సం. వి. అ. న. 1. దివ్యక్షేత్రము: చూ, పుణ్యక్షేత్రము; అన్య. 2. క్షేత్రము వఱకు.

ఆక్షేపకము. సం. వి. అ. పుం. వాతరోగములలో నొకటి: చూ, రోగము.

ఆక్షేపకుఁడు. సం. వి. అ. పుం. 1. వ్యక్తముకాకుండ మాటలాడువాఁడు, నత్తిగలవాఁడు: చూ, లోహలుఁడు; 2. కిరాతుఁడు: చూ, వ్యాధుఁడు. 3. ఆక్షేపించువాఁడు: చూ, వెక్కసి. 1.

ఆక్షేపము. సం. వి. అ. పుం. 1. ఆక్షేపాలంకారము. తాను చెప్పినదానినె విచారణవలన నిశ్చయించుట. "ఉ. చంద్రునిఁజూపుమవును. ప్రియాముఖమున్నదిగదా.": చూ, అలంకారము. 3; 2. అడ్డము: చూ, నిరోధము. 1; 3. ఏవగింపు: చూ, నింద. 1; 4. ఈడుపు: చూ, లాగు. 3; 5. తిట్టు: చూ, శాపము. 1; 6. బెదరు: చూ, భయము. 1; విశ. 7. ఈడవఁబడినది: చూ, ఆకృష్టము; అం. 8. సంచారివర్ణగతాలంకారము లిరువదయిదింటిలో నొక

టి: చూ, సంచారివర్ణగతాలంకారములు' చూ, అలంకారము. 3.

ఆక్షేపించు. సం. స. క్రి. 1. అడ్డగించు: చూ, నిరోధించు; 2. దూఱు : చూ, నిందించు; 3. ఆకర్షించు, తిగియు: చూ, రమ్ము; 4. అపహసించు: చూ, వెక్కిరించు.

ఆక్షైకాయత్తము. సం. విణ. (అ. ఆ. అ.) ఇంద్రియాధీనుల సంబంధము.

ఆక్షోటము. సం. వి. అ. పుం. కొండగోనుగు *. (కన్న-బెట్టుదగోనుమర.): చూ, స్వాదుమజ్జాఫలము.

ఆక్షోళము. సం. వి. అ. పుం.—పై.—

ఆక్షౌహిణేయము. సం. వి. అ. న. అక్షౌహిణి సంబంధమైనది.

ఆఖండలుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు: చూ, వేలుపఱేఁడు.

ఆఖనికము సం. వి. అ. పుం. 1. వరాహము, పంది: చూ, సూకరము; 2. ఎలుక: చూ, మూషికము.

ఆఖనికుఁడు. సం. వి. అ. పుం. కన్నపుదొంగ: చూ, మ్రుచ్చు. 1.

ఆఖరు. హిం. చివర.

ఆఖాతము. సం. విణ. (అ. ఆ. అ.) నలుప్రక్కల త్రొవ్వఁబడినది.

ఆఖుపాషాణము. సం. వి. అ. పుం. ఇలి పాషాణము, ఉల్లిపాషాణము: చూ, సౌవీరము. 2.

ఆఖుభుక్కు. సం. వి. జ్. పుం. 1. పిల్లి: చూ, మార్జాలము; 2. దొమ్మరివాఁడు, లఘువిద్యాజీవి: చూ, వంశవర్తి.

ఆఖువాహనుఁడు. సం. వి. అ. పుం. గణపతి: చూ, వినాయకుఁడు. 1.

ఆఖువిషఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. దేవతాడి *: చూ, దేవతాళము.

ఆఖువు. సం. వి. ఉ. పుం. 1. ఎలుక: చూ, మూషికము; 2. దీర్ఘదేహి, పందికొక్కు: చూ, మూషికము; 3. సూకరము: చూ, పంది.

ఆఖూద్ధము. సం. వి. అ. పుం. ఎలుకలు బయలు వెడలుట.

ఆఖేటకుఁడు. సం. వి. అ. పుం. మృగయుఁడు: చూ, వేఁటకాఁడు.

ఆఖేటము. సం. వి. అ. పుం. మృగవ్యము: చూ, వేఁట. 3.

ఆఖోటము. సం. వి. అ. పుం. క్షీరేష్టము, ఒకగిక పుపోక *: చూ, పోఁక.

ఆఖ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. నామధేయము: చూ, పేరు; న. 2. చక్కఁగఁజేర్చి పొగఁటినపిండి, ఉపకారిక: చూ, భక్ష్యము.

ఆఖ్యాత. సం. వి. ఋ. పుం. అతివక్తృ, వాక్కు: చూ, వక్త. 1.

ఆఖ్యాతము. సం. విణ. (అ. ఆ. అ.) చెప్పఁబడినది, పలుకఁబడినది. (వ్యాకరణమునందు ధాతువులమీఁద విధింపఁబడిన తిఙ్కు): చూ, మాట. 1.

ఆఖ్యానము. సం. వి. అ. న. చెప్పుట: చూ, ప్రస్తావము. 2.

ఆఖ్యాయకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఏదేనొకవిషయమును వివరించి చెప్పువాఁడు. (అకారాంతమైనప్పుడు ఆఖ్యాయికా అని రూపము. ఇట్లుంతట నెఱుంగునది.) : చూ, వ్యాఖ్యాత.

ఆఖ్యాయిక. సం. వి. ఆ. స్త్రీ. కావ్యభేదము, వాస్తవార్థముగల హర్షచరితాది గ్రంథము. వాఙ్మయభేదమని కొందఱు: చూ, పరికథ.

ఆఖ్యేయము. సం. విణ. (అ. ఆ. అ.) చెప్పఁదగినది: చూ, వక్తవ్యము.

ఆగంతుకము. సం. విణ. (అ. ఈ. అ.) కాలనియమములేక వచ్చునది: చూ, ఆహార్యము.

ఆగంతుకుఁడు. సం. విణ. అతిథి, భోజనసమయ

మునకు వచ్చినవాఁడు, అభ్యాగతుఁడు: చూ, పరదేశి.

ఆగంతువు. సం. విశే. ఉ.—వై.—

ఆగడకాఁడు. ద్వ. విశే. (ఆగడము + కాఁడు.) ఆ కార్యము చేయువాఁడు: ఆగడీఁడు.

ఆగడపలు. దే. వి. బ. మేఘపంక్తి, ఆడెపలు: చూ, మేఘము. 1.

ఆగడము. వై. వి.=ఆగస్. 1. అపకటము, అపరాధము: చూ, నేరము; 2. చెఱుపు: చూ, ప్రతికూలము.

ఆగడీఁడు. ద్వ. విశే. (ఆగడము + ఈఁడు.) ఆ కార్యము చేయువాఁడు: ఆగడకాఁడు.

ఆగడులు. దే. వి. బ. ఆగడములు (వా.) చూ, కొంటెపనులు

ఆగతమగు. మి. అ. క్రి. అగుగుడెంచు: చూ, వచ్చు. 2.

ఆగతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. వచ్చినది, ఉపాగతము: చూ, ఏతము, 2. పొందఁబడినది: చూ, ప్రాప్తము. 1.

ఆగమనము. సం. వి. అ. న. రూ- ఆగమము, రాక: చూ, రాకడ.

ఆగమము. సం. వి. అ. న. 1. రూ-ఆగమనము: —పై.—; 2. దేవపూజావిధానమును తత్సంబంధివిషయములను తెలుపునట్టి శాస్త్రము: చూ, శాస్త్రములు; 3. వ్యాకరణమున.— అధికముగా వచ్చెడి వర్ణము.

ఆగము. సం. వి. స్. న. 1. తప్పు: చూ, నేరము; 2. దుష్కృతము: చూ, పాపము.

ఆగాడి. దే. వి. తేలికయైన రెండవపాలి ధాన్యము: చూ, ధాన్యము. (గింజ గట్టిలేని వడ్లు).

ఆగార్యము. వై. వి.=ఆగస్, అపకటముఁ గొంచెమును గొప్పగా చేసి కావించెడు అలుపు ఏడ్పు లోనగునది. ఇది వాడుకలోనిది: రూ-ఆగాయిత్యము.

ఆగామి. సం. విశే. (న్. ఈ. న్.) 1. అనాగతము, కాఁగలది, కాఁబోవునది: చూ, భవిష్యత్తు; 2. అంతటఁ బోవునది.

ఆగాయిత్యము. వై. వి.=చూ, రూ-ఆగార్యము.

ఆగిడి. వా. ఆటంకము. (పనులు ఆగిడీ అయినవి, పెండ్లి ఆగిడి పడినది.) (రూ- ఆగిడీ.)

ఆగిడీమాటలు. వా. పని నెఱవేఱకుండుటకుఁగాను చెప్పెడిమాటలు.

ఆగుబ్బతిలు. దే. అ. క్రి. అతిశయించు. "ఉ. గుబ్బమెఱుంగుఁ జన్గవ గ-గుర్పొడుచన్ మదిలోని కోర్కులాగుబ్బతిలంగఁ జూచె". స్వా. 2, ఆ. 28: చూ, ముమ్మరించు.

ఆగుబ్బు. దే. వి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. అధికము: చూ, హెచ్చు. 1.

ఆగుబ్బుకొను. దే. అ. క్రి. అతిశయించు. "సీ. ఒకవంక జాలసముద్భూతసమజాత ఘుమఘుమామోద మాగుబ్బుకొనఁగ." శేష. 2, ఆ: చూ, ముమ్మరించు.

ఆగురి. సం. వి. ఇ. స్త్రీ. ప్రతిజ్ఞాపత్రము.

ఆగువు. సం. వి. ఊ. స్త్రీ. ఒప్పుకోలు: చూ, సమ్మతి. 1.

ఆగ్నాయి. సం. వి. ఈ. స్త్రీ. అగ్నిభార్య, స్వాహా: చూ, భార్య.

అగ్నినిర్యాసము. సం. వి. అ. న. అగ్నిజ్వాల: చూ, నిప్పు.

ఆగ్నీధ్రుఁడు. సం. వి. అ. పుం. అగ్నిని ప్రకాశింపఁజేయువాఁడు, పదియాఱుగురు ఋత్విజులు, యాజకులు అనువారలలో నొకఁడు: చూ, ఋత్విజుఁడు. 1.

ఆగ్నేయము. సం. వి. అ. న. 1. దశాహశ్రాద్ధము, పదియవనాఁడుఁ జేయు శ్రాద్ధము: చూ, కర్మములు; 2. సర్గప్రతిసర్గాదిపంచలక్షణములతోఁ గూడినబ్రహ్మాదిపదునెనిమిదింటిలో నొకటి: చూ, పురాణములు; 3. అగ్నిజ్వాల: చూ,

నిప్పు; అం. 4. దిక్కులెనిమిదింటిలో నొకటి: చూ, దిక్కులు; 5. కర్మములు పదునాలింటిలో నొకటి: చూ, కర్మములు.

ఆగ్నేయస్నానము. అం. స్నానములేడింటిలో నొకటి: చూ, స్నానములు.

ఆగ్నేయాస్త్రము. అం. అస్త్రములేబదిమూఁడింటిలో నొకటి: చూ, అస్త్రములు.

ఆగ్నేయి. సం. వి. ఈ. స్త్రీ. 1. కృత్తికానక్షత్రము, మంగలికత్తిగాపుచుక్క: చూ, నక్షత్రము. 1; 2. ఆగ్నేయమూల, అగ్నిమూల. చూ, దిక్కు. 1.

ఆగ్రయణము. అం. పాకయజ్ఞము లయిదింటిలో నొకటి: చూ, పాకయజ్ఞములు.

ఆగ్రయణేష్టి. అం. హవిర్యజ్ఞము లయిగింటిలో నొకటి: చూ, హవిర్యజ్ఞములు.

ఆగ్రహము. సం. వి. అ. పుం. 1. కోపము: చూ, కోపము; 2. అనుగ్రహము: చూ, సాకతము; 3. ఆసక్తి, అపేక్ష: చూ, వాంఛ; 4. క్రమము తప్పుట: అక్రమము, అనౌచిత్యము, అమర్యాద, అయుక్తము; (తె. ప.):—అడ్డాదిడ్డి; 5. గ్రహణము, పుచ్చుకోలు: చూ, ప్రతిగ్రహము. 1.

ఆగ్రహాయణి. సం. వి. ఈ. స్త్రీ. మృగశిరోనక్షత్రము, జింకతల చుక్క: చూ, నక్షత్రము. 1.

ఆగ్రహాయణికము. సం. వి. అ. పుం. మార్గశీర్షమాసము: చూ, మాసము. 1.

ఆగ్రహించు. సం. స. క్రి. 1. కోపగించు: చూ, రోషించు; 2. మాత్సర్యముగొను: చూ, మచ్చరించు.

ఆగ్రియుఁడు. సం. విశే. (అ. ఆ. అ.): చూ, అగ్రగణ్యుఁడు.

ఆగ్రేయ. సం. వి. ఆ. స్త్రీ. అగ్రజ, అప్ప: చూ, జ్యేష్ఠ. 4.

ఆగ్రేయుఁడు. సం. వి. అ. పుం. పూర్వజుఁడు అన్న: చూ, జ్యేష్ఠుఁడు. 1.

ఆఘాటము. సం. వి. అ. పుం. 1. అలతి, వశము: చూ, శక్యము; 2. హద్దు, ఎల్ల: చూ, సీమ. 1.

ఆఘాతనము. సం. వి. అ. న. వధ్యస్థానము: ఆఘాతము.

ఆఘాతము. సం. వి. అ. పుం. 1.—వై.—; 2. హద్దు, ఎల్ల: చూ, సీమ. 1; 3. తాడనము, దెబ్బ: చూ, మొత్తు. 1; 4. గుద్దు: చూ, పేశీకోశము.

ఆఘాతించు. సం. స. క్రి. చంపు: చూ, సంహరించు.

ఆఘాతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) మృగపక్ష్యాదుల మాంసము విక్రయించి జీవించువాఁడు, కసాయి; మృగపక్ష్యాదులఁ జంపి మాంసము విక్రయించి జీవించువాఁడు, వైతంసికుఁడు: చూ, సంహారకుఁడు.

ఆఘారము. సం. వి. అ. పుం. ఘృతము, నెయ్యి: చూ, హవిస్సు. 2.

ఆఘూర్ణనము. సం. వి. అ. న. తిరుగుడునొక్కు: చూ, మఱి.

ఆఘూర్ణితము. సం. విశే. (అ. ఆ. అ.) తిరుగుడు పడినది, ఆవృత్తము: చూ, ఉద్భ్రాంతము.

ఆఘోషణము. సం. వి. అ. న. ఓర్వలేనితనమున అడిపోసికొను: చూ, రవ్వ. 1.

ఆఘోషించు. సం. అ. క్రి. 1. అఱచు: చూ, విలపించు; 2. ధ్వనించు, మ్రోఁగు: చూ, శబ్దించు.

ఆఘ్రాణభేదికతైలము. పా. శుద్ధిచేసిన సేపాళములపప్పు కుండలో వేసి కుండక్రిందిభాగమున రంధ్రము పొడిచి, దానిక్రింద మఱియొక కుండను బెట్టి చీలయిచ్చి యాకుండను ధరణి

యెత్తున బాతి పురమువేసిన తైలము క్రింది కుండలోనికి దిగును, ఆతైలమును భద్రపఱచుకొని యేపుష్పనకయినను రాచి వాసనచూడుమని యిచ్చిన అన్నిసారులు విరోచనము లగును; ఇష్టమువచ్చిన భోజనము చేయవచ్చును. పథ్యము లేదు.

ఆఘ్రాణము. సం. వి. అ. పుం. మూచూచుట: చూ, మూర్కొనుట.

ఆఘ్రాణించు. సం. స. క్రి. మూచూచు: చూ, మూర్కొను.

ఆఘ్రాతము. సం. వి. అ. న. 1. అలంకారణముల ధ్వని, నగల చప్పుడు: చూ, స్వనము. 2; విణ. 2. మూర్కొనఁబడినది; 3. ఆక్రమించినది, అతిశయించినది.

ఆచంద్రతారకము. పా. సూర్యచంద్రు లున్నంతవఱకు: ఆచంద్రార్కము.

ఆచంద్రార్కము. పా. —పై.—

ఆచమనము. సం. వి. అ. న. 1. ఆపోశనము, భోజనమప్పుడు పుడిసిట జలము పోసికొని మంత్రపూర్వకముగఁ బుచ్చుకొనుట, (అమృతమస్తు): చూ, శుద్ధాచమనము, 2. ఓం కేశవాయస్వాహా, నారాయణాయస్వాహా, మాధవాయస్వాహా, (అచ్యుతాయనమః, అనంతాయనమః, అచ్యుతానందగోవిందాయనమః) అనుచు ముమ్మారు చూపుడువ్రేలు పొడవుగా నిలిపి పుడిసిట జలము పోసికొని మంత్రపూర్వకముగఁ బుచ్చుకొనుట; ఆచమనీయము. 3. షోడశోపచారములలోనొకటి: చూ, ఉపచారములు; 4. కురువేరు: చూ, హ్రీబేరము.

ఆచమనీయము. సం. వి. అ. న. ఆచమనము: చూ, ఉపచారములు.

ఆచమించు. సం. స. క్రి. చూపుడువ్రేలు పొడవుగా నిలిపి పుడిసిట జలము గ్రహించి మూఁడుమార్లు పుచ్చుకొను, ఆపోశనించు: చూ, వారుచు. 1.

ఆచరణము. సం. వి. అ. న. అనుష్ఠానము, నడపడి: చూ, వర్తనము. 1.

ఆచరణీయము సం. విణ. (అ. ఆ. అ.) నడపఁదగినది, ఆచరింపఁదగినది.

ఆచరించు. సం. స. క్రి. నడచు: చూ, వర్తించు.

ఆచరితము. సం. విణ. (అ. ఆ. అ.) నడపఁబడినది: చూ, ఉత్తేజితము.

ఆచాంతము. సం. విణ. (అ. ఆ. అ.) ఆచమింపఁబడినది.

ఆచాంతి. సం. వి. ఇ. స్త్రీ. ఆపోసనము: చూ, శుద్ధాచమనము.

ఆచామకము. సం. వి. అ. న. పీకదాను: చూ, పాత్రము. 6.

ఆచామము. సం. వి. అ. పుం. 1. నిస్రావము, గంజి, అన్నరసము: చూ, వార్పుడు; 2. అన్నమునుండు గంజిపై మీఁగడ: చూ, వారుపుడు.

ఆచారపరిమాణశబ్దము. సం. వి. అ. పుం. ఒకానొక అలంకారము: చూ, హేతువు. 2.

ఆచారము. సం. వి. అ. పుం: చూ, ఆచరణము; అం. 2. రసవదలంకారములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, రసవదలంకారములు.

ఆచార్య. సం. వి. ఆ. స్త్రీ. వేదవ్యాఖ్యానము చేసెడు ఆఁడుది: చూ, స్త్రీ.

ఆచార్యకము. సం. వి. అ. న. ఉపాధ్యాయత్వము: చూ, ఒజ్జెనము.

ఆచార్యత్వము. సం. వి. అ, న. —పై.—

ఆచార్యవ్యవస్థాదండనీతి. అం. కామందకప్రకరణములు యిరువదింటిలో నొకటి: చూ, కామందకము.

ఆచార్యాణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆచార్యుని పెండ్లాము, యా—ఆచార్యాని: చూ, భార్య;

2 తనంతటనే మంత్రవ్యాఖ్యానము చేసెడు స్త్రీ: చూ, స్త్రీ. (రూ-ఆచార్యాని.)

ఆచార్యాని. సం. వి. ఈ. స్త్రీ. —పై.—

ఆచార్యుఁడు. సం. వి. అ. పుం. 1. వేదవ్యాఖ్యానము చేయువాఁడు: చూ, మహనీయుఁడు; 2. గురువు: చూ, ద్రోణుఁడు. 2; 3. ఋషి: చూ, ముని. 1.

ఆచితము. సం. వి. అ. న. 1. పదిబారువుల కొలఁది; 2. బండితోఁ దేఁ దగినంత బరువు, బండి బరువు: చూ, శాకటము; విణ. 3. కప్పఁబడినది: చూ, ప్రచ్ఛన్నము. 2; 4. సంగ్రహింపఁబడినది; 5. పఱపఁబడినది: చూ, ఆస్తీర్ణము; పుఁ. 6. ఇరువదివేల పలములయెత్తు.

ఆచీర్ణము. సం. విణ. (అ. ఆ. అ.) చేయఁబడినది.

ఆచోకి. హిం. ఆచూకీ,కూపీ, (నేరగాని) జాడలు తీయుట.

ఆచోదనము. సం. వి. అ. న. మృగవ్యము: చూ, వేఁట. 3. (రూ-ఆచ్ఛోదనము.)

ఆచోలము. సం. వి. అ. పుం. కెంజాయచప్పు, కూర్చము: చూ, ప్రవక-

ఆచ్ఛము. సం. విణ. (అ. ఆ. అ.) అంతట పరిశుద్ధమైనది.

ఆచ్ఛాదనఫల. సం. వి. ఆ. స్త్రీ. కార్పాసము*: చూ, ప్రత్తి.

ఆచ్ఛాదనము. సం. వి. అ. న. 1. అడ్డపాటు: చూ, వ్యవధానము. 3; 2. దోమముసుగప్పుట; 3. కోక: చూ, వస్త్రము; 4. తోఁబుటు: చూ, నిషేధము.

ఆచ్ఛాదించు. సం. స. క్రి. కప్పు: చూ, మూయు. 1.

ఆచ్ఛికము. పా. అచ్చతెనుఁగు "తత్సమేతరభాషేయ మచ్ఛేతి కథయా వదః." తత్సమవ్యతిరిక్తమయినది ఆచ్ఛికభాష. లేక అచ్చతెనుఁగనియుఁ జెప్పఁబడును. ఇది దేశ్యము. తద్భవము మాత్రము కలసినది.

ఆచ్ఛికసమాసము. పా. అచ్చతెనుఁగుమాటలు కలిసిన పదసమూహము.

ఆచ్ఛురితకము. సం. వి. అ. న. 1. నఖక్షతవిశేషము: చూ, నఖక్షతము; 2. ఒకానొకనవ్వు: చూ, హాస్యము. 1.

ఆచ్ఛోదనము. సం. వి. అ. న: చూ, రూ-ఆచోదనము.

ఆచక్కి. దే. వి. ఆస్థానము, ఆచోటు: చూ, తత్ర.

ఆచోకి. దే. వి. (ఆ + చూడికి.) అంగుల రహస్యము, జాడ, రూ-ఆచోకి: చూ, సూచన.1.

ఆచోకి. దే. వి. —పై.—

ఆచోటు. దే. వి. ఏ: చూ, ఆచక్కి.

ఆజకము. సం. వి. అ. న. ఆజము, మేఁకలమంద: చూ, మేషము. 1.

ఆజగవము. సం. వి. అ. న. శివధనుస్సు, రూ-అజగవము: చూ, బాణము. 1.

ఆజము. సం. వి. అ. న: చూ, ఆజకము.

ఆజలోమి. సం. వి. ఈ. స్త్రీ. పెద్దనీలి*: చూ, రంజని.

ఆజవంజవము. సం. వి. అ. పుం. కుటుంబము, ఆలుబిడ్డలతోడియునికి: చూ, సంసారము. 1.

ఆజానజదేవతలు. అం. దేవత లయిదుగురిలో నొకరు: చూ, దేవతలు.

ఆజానుబాహువు. సం. వి. ఉ. పుం. 1. సంపత్తు దీర్ఘాయుస్సు మొదలగునవి గలవాని గుఱుతు: చూ, లక్షణము. 1; 2. దీర్ఘశరీరముగలిగిన బలముగలవాని గుఱుతు: చూ, లక్షణము. 1.

ఆజాజీవి. సం. వి. ఇ. పుం. మేఁకలమంద బ్రదుకుగా గలవాఁడు, రూ-అజాజీవి: చూ, మేఁకలఁగాఁపరి.

ఆజానేయదేవతలు. అం. దేవతలయిదుగురిలో నొకరు: చూ, దేవతలు.

ఆజానేయము. సం. వి. అ. పుం. మేలుజాతి గుఱ్ఱము: చూ, హయము.

ఆజామోదనస్యము. పా. వాము, సైంధవలవణము, మిరియాలు, వెల్లుల్లి, సమభాగాలు జిల్లేడుచిగుళ్ళరసమున నస్యముచేసిన అపీనసజ్వరములు నశించును.

ఆజి. సం. వి. ఇ. స్త్రీ. 1. జగడము: చూ, యుద్ధము; 2. మిట్టపల్లములు లేని నేల: చూ, భూమి. 1; 3. క్షణకాలము, చిటిక: చూ, ప్రెల్లుడి.

ఆజినము. సం. వి. అ. న. రూ-అజినము, చర్మము: చూ, తోలు 1.

ఆజినయోని. సం. వి. అ. పుం, స్త్రీ. జింక: చూ, హరిణము. 1.

ఆజినుఁడు. సం. వి. అ. పుం. మేఁకలమందగలవాఁడు: చూ, అజాజీవి.

ఆజీవము. సం. వి. అ. పుం. జీవనోపాయము, బ్రదుకుతెరువు: చూ, బ్రదుకు. 1.

ఆజుబాజు. పా. దగ్గఱలో.

ఆజువు. సం. వి. ఊ. స్త్రీ. 1. కూలిలేనిపని: చూ, వెట్టి; 2. బలాత్కారముగా నరకమునందు త్రోబ్బుటవలన బాధ: చూ, దుఃఖము.

ఆజృంభితము. అం. ఉత్తానకరణబంధములు నలుబదొకటింటిలో నొకటి: చూ, ఉత్తానకరణబంధములు.

ఆజైత్రము. సం. విణ. (అ. ఆ. అ.) అంతటు జయశీలము.

ఆజోఘుష్యమాణము. సం. విణ. (అ. ఆ. అ.) అంతటు మిక్కిలి శబ్దించునది.

ఆజ్ఞ. సం. వి. ఆ. స్త్రీ.=ఆన, అనుజ్ఞ, ఇది ఇట్లు చేయవలసినదనెడి ఉత్తరువు: చూ, సెలవు.

ఆజ్ఞప్తి. సం. వి. ఇ. స్త్రీ.=ఆన.—పై.—

ఆజ్ఞాచక్రము. సం. విణ. (అ. ఆ. అ.) కన్నెమకయందుగల షట్చక్రములలో నొకటి: చూ, షట్చక్రములు.

ఆజ్ఞాతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆజ్ఞాపింపఁబడినవాఁడు: అనుజ్ఞాతుఁడు.

ఆజ్ఞానుమోదము. సం. వి. అ. పుం. ఆజ్ఞను శిరసావహించుట.

ఆజ్ఞానువర్తి. సం. వి. ఇ. పుం. చెప్పిన ఉత్తరువును శిరసావహించి చేయువాఁడు.

ఆజ్ఞానుసారి. సం. వి. ఇ. పుం.—పై.—

ఆజ్ఞానువర్తిని. సం. వి. ఇ. స్త్రీ. చెప్పిన ఉత్తరువును శిరసావహించి చేయునట్టి ఆఁడుది: చూ, స్త్రీ.

ఆజ్ఞానుసారిణి. సం. వి. ఇ. స్త్రీ.—పై.—

ఆజ్ఞాపత్రము. పా. అనుజ్ఞాపత్రము.

ఆజ్ఞాపనము. సం. వి. అ. న. ఆజ్ఞ: చూ, సెలవు.

ఆజ్ఞాపించు. సం. స. క్రి. ఆనతిచ్చు: చూ, సెలవిచ్చు.

ఆజ్ఞాపితము. సం. విణ. (అ. ఆ. అ.) ఆజ్ఞాపింపఁబడినది.

ఆజ్ఞాభంగము. పా. ఆజ్ఞోల్లంఘనము.

ఆజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) రూ-అజ్ఞుఁడు: చూ, మూర్ఖుఁడు; (తెలివిలేనివాఁడు, తెలియఁజెప్పినను విననివాఁడు.)

ఆజ్ఞోల్లంఘనము. పా. ఆజ్ఞాభంగము.

ఆజ్యధార. సం. వి. ఆ. స్త్రీ. ఇర: చూ, నేతిచాలు.

ఆజ్యము. సం. వి. అ. న. 1. నెయ్యి: చూ, తైలము. 2; 2. ధూపద్రవ్యము: చూ, సరళదేవదారుబంక.

ఆజ్యావేక్షణము. పా. పీడాపరిహారమునకై నేయి లేక నూనెలో ముఖమును చూచుట.

ఆజ్యాహుతి. సం. వి. ఇ. స్త్రీ. నేతిహోమము: చూ, హోమము. 2.

ఆఝల్లరీరవము. సం. అవ్య. 1. ఝల్లరియను వాద్యవిశేషముయొక్క శబ్దము కలిగినది మొదలు; 2. ఝల్లరియను వాద్యవిశేషముయొక్క శబ్దము కలిగేవఱకు.

ఆట. దే. వి. 1. దూఱు, "సీ. ఆటలు పసిబిడ్డ యాటలై పెంపెక్కె రోజులయాటలఁ బడ నోగితముఁ." లక్ష్మీ. 2, ఆ: చూ, నింద. 1; 2. నర్తనము, వాక్యార్థము నభినయించుట: చూ, నృత్యము; 3. క్రీడ చూ, విలాసము. 1; 4. ఎగతాళి: చూ, పరిహాసము; 5. నువ్వులు లోనగువాని గానుగలో వేసి త్రిప్పుట, "వ. నరేంద్రపంక్తి నడుమంత్రపు సంపదచేతఁ గ్రొవ్వుచునీఁ, దెలుఁగక సాటివత్తునని వచ్చిన నాటకుఁ బెట్టఁ గుందదే." భాస్క. 2, ఆ: చూ, గానుఁగాడు, 6. ఆస్థానము, అక్కడ: చూ, తత్రి; అం. 7. తాళము లేడింటిలో నొకటి: చూ, తాళము. 2; అం. 8. శోధనములు యెనిమిదింటిలో నొకటి: చూ, శోధనములు.

ఆటంకపఱచు. వి. స. క్రి. అఁపు. అడ్డము చేయు.

ఆటంకము. దే. వి. అడ్డంకి: చూ, నిరోధము. 1. (దీనిని పురుషోత్తమకవీయ మందు సంస్కృతముగా వాడియున్నారు.)

ఆటకి. సం. వి. ఆ. స్త్రీ. కొలిమితిత్తి మొదట నుండెడి సరము.

ఆటకడాలు. దే. వి. బ. రూ-ఆటగడలు: చూ, ధాన్యము.

ఆటకత్తియ. ద్వ. వి. నర్తకి, ఆటవెలఁది: చూ, లాసిక. (రూ-ఆటకత్తె.)

ఆటకము. సం. వి ఆ. పుం. 1 కాఁకటిమూఁగ: చూ, భృంగరాజము; 2. అశ్వష్టిక, అఁడు ఊరఁబిచ్చుక: చూ, పిచ్చుక.

ఆటకాఁడు. దే. వి. నట్టువుఁడు, "గీ. ఆలరి తొలుకరి పేరిటి యాటకాఁడు, మీటు బాటిల్ల కలరాజా మెచ్చు వడసి, పథికజనమానధనము లపహరలీలఁ, గొల్లలాడెను భువనంబు లుల్లసిల్ల." రామా 6, ఆ. 18. (ఇతరములయిన యాట లాడువానికిని ఈపేరు చెల్లును.) "గీ. ఓరి యాటకాఁడ యారీతి యబ్బపుల్లా, పొగడ టనఁగ మెచ్చు పుట్టదిందు." ఇక్కడ ఆటదానికి దొమ్మరివాఁ డర్థము ప్రభా. 1, ఆ ఇత్యాదులు: చూ, నర్తకుఁడు 1

ఆటగొట్టు దే వి మూఁడుకట్టలుగల గొట్టు దున్నిన పొలముమీఁద దున్నెడు యంత్రము చూ, పాపటము.

ఆటడగ్గియ. ద్వ వి క్రీడార్థము ఏర్పఱుపఁబడిన నడఁబావి: చూ, సుంగ్య

ఆటతిప్ప దే వి క్రీడార్థము ఏర్పఱిచిన కొండ ఆటపట్టు: చూ, పర్వతము

ఆటతోఁట. దే వి 1. ఉద్యానవనము, ఆగము, "సీ. నీవును వాలియు నేడును నాడఁన నయమునఁ బాటించు నాటతోఁట మధువనంబు" భార. ఆర 7, ఆ 9: చూ, వనము 2; 2 ప్రమదవనము, అంతఃపురస్త్రీల మాత్రము విహరించుతోఁట. "ఉ. పూని నాటతోఁటవలపుల్ గల క్రొప్పుఁ గమ్మదూపుఁ, దేనియ యేటి కాలువలు తీర్పఁగ నోక లేనిదోప్పద, శ్రీనిధి యాధరాధిపతి చేయ." రామా. 8, ఆ: చూ, వనము 2

ఆటపట్టు. దే. వి. 1: చూ, ఆటతిప్ప; 2. ఆటపాక: చూ, నాట్యశాల; 3. వాసస్థానము చూ, వీడుపట్టు. "చ. కలుములకాటకోడల నిగారపు తెల్లని మేనిచాన పల్కులసిరి కాటపట్టు" రసికజనమనోరంజకము. (చూ, గృహము. 1.)

ఆటపాక. దే. వి. నాటకశాల: చూ, నాట్యశాల. (చూ, గృహము. 1.)

ఆటపైఆట. పా. పేకాటలో నొకరకపు ఆట,

ఆటప్రాయము పా. ఆటలాడుకొను వయస్సు.

ఆటరి. దే. వి. ఆటకత్తియ: చూ, లాసిక.

ఆటరూషము. సం. వి. అ. పుం. రూ-అటరుషము, అటరూషము. అడ్డసరము *. (కిన్న— అడ్డసరదగిడ.): చూ, వైద్యమాత.

ఆటలు. పా. బాలక్రీడావిశేషములు, బాలిక్రీడావిశేషములు ఇత్యాదులు.

ఆటవికుఁడు. సం. వి. అ. పుం : చూ, అడవిమానిసి.

ఆటవిడుపు. దే. వి. 1 ఆడుకొనుటకై విద్యార్థులను కొంతసేపు వదలిపెట్టుట; 2. దినగండతీయు సెలవొసంగుట: చూ, సెలవు. 3.

ఆటవెలది. దే. వి. 1. భోగముది: చూ, వేశ్య; 2. ఆటకత్తె: చూ, లాసిక; 3. ఒకానొకవృత్తము. ఇందు ఒకటిమూడు పాదములందు మూడు సూర్యగణములును రెండు ఇంద్రగణములును, రెండు నాలుగు పాదములయందు ఐదేసి సూర్యగణములును గలిగి ప్రతిపాదమునను నాలుగవ గణాద్యక్షరము యతిగాగల పద్యము. "ఇనగణత్రయంబు- నింద్రద్వయంబును, హంసపంచకంబు- నాటవెలది.": చూ, వృత్తము. 1.

ఆటాడు. దే. అ. క్రి. క్రీడించు: చూ, చెరలాడు.

ఆటి. సం. వి. ఇ. స్త్రీ= ఆడి. జలపక్షివిశేషము, ఒకరకము బాతు: చూ, శరారి.

ఆటీకనము. సం. వి. అ. న. లేగలగమనము.

ఆటీతము. సం. వి. అ. పుం: చూ, సంది *.

ఆటీలకము. సం. వి. అ. న. మూడలున్నచోట అటుచెప్పఁబడుచున్నదనుట.

ఆటు. దే. వి. తాడనము, అడుపు: చూ, మొత్తు. 1.

ఆటుపోటు. ద్వ. వి. వగ: చూ, దుఃఖము

ఆటువారము. ద్వ. వి. బిచ్చము: చూ, యాచన.

ఆటోపము. సం. వి. అ. పుం. తొందఱ: చూ, సంభ్రమము. 1. (సంభ్రమము=తాను దేశించిన పనియందు మనస్సుతగిలినమీఁదట కలుగు తొందఱ.); 2. గర్వము: చూ, హంకారము; 3. కపటము, పరద్రోహార్థమొకటి యుద్దేశించినట్లు తెలిపి యొకటిచేయుట: చూ, వ్యాజము. 1.

ఆటోపించు. సం. అ. క్రి. 1. తొట్రుపడు: చూ, సంభ్రమించు, 2. గర్వించు: చూ, హంకరించు.

ఆట్రిగడ్డలు. గే. వి. బ. రూ-ఆట్రిగడలు: చూ, ధాన్యము.

ఆట్రిగడలు. గే. వి. బ.—పై.—

ఆట్లుడు. దే. వి. దుష్టుఁడు. చూ, వ్యాధుఁడు.2.

ఆట్లుమ్మ. గే. వి. ఒకానొక పిశాచరోగము. (బిడ్డపాట్సు.)

ఆట్లాట. దే. వి. (ఆటలు + ఆట.) క్రీడ: చూ, విలాసము. 1.

ఆట్లాడు. దే. అ. క్రి. (ఆటలు + ఆడు.) క్రీడించు: చూ, చెరలాడు.

ఆఠకుఁడు. సం. వి. అ. పుం. అంకటు టక్కుగలవాఁడు.

ఆఠీను. పా. తలకట్టులేని దవలెనుండు పేకముక్కలరకములు నాలుగింటిలోని ఎఱ్ఱనిముక్కలు.

ఆడ. దే. వి. ఏ. అస్థానము, అచేక్కి. "గగడ. అలమినను జిగురువకునగునె కంటకమాడఁ, జులుకువునె వేట్లొక్కచోటఁ గంటకమాడ." చూ, తత్రి.

ఆడంబరము, సం. వి. అ. పుం. 1. యుద్ధమందలి సంరంభము, యుద్ధ (వాద్యపు)మ్రోఁత, పటహము: చూ, స్వరము. 2; 2 యుద్ధమునకు సన్నద్ధుఁడగుట; 3 తొందఱ: చూ, సంభ్రమము. 1; 4. ఏనుఁగుయొక్క గీఁక: చూ, బృంహితము; 6 ప్రారంభము, అయితము: చూ, యత్నము.

ఆడతనము. అం. ఉత్తమస్త్రీ సామాన్యలక్షణము లలో నొకటి: చూ, ఉత్తమస్త్రీ సామాన్య లక్షణములు.

ఆఁడకీశ. వా. బాలిక. (భిడా్రచలప్రాంతాదుల యందు వాడుక.)

ఆఁడబ్బి వా. స్త్రీలక్షణములుగల పురుషుఁడు.

ఆఁడమళయాళము. వా ఆఁడువారిసంఘము

ఆడగము. సం వి. అ. పుం. ఆయితము: చూ, యత్నము.

ఆడాడ. దే ద్రి 1 అందంద:చూ, మతిమతి; 2 అచ్చోటచ్చట: చూ, అక్కడక్కడ

ఆడాలు. దే. వి ఒకానొకచెట్టు: చూ,వృక్షము.

ఆడి సం వి. ఇ స్త్రీ. ఆడెలు. "క. ఆడి ఒకసాంపరాయము, వేడుకఁజెప్పినను విన నవి ఘన్న ములడఁగుఁగ." మార్కం. 2, ఆ. 20: చూ, శరారి.

ఆడించు. దే. స. క్రి అంకించు: చూ, జళి పించు.

ఆడిక. దే. వి. 1. దూఱు : చూ, నింద. 1; 2. బాలక్రీడా విశేషము: చూ, బాలక్రీడ.

ఆడికపడు. ద్వ. అ. క్రి. తిట్టుపడు. "ప్రజలచే నాడికపడుదును." శై. 8, ఆ: చూ, దూఱు పడు.

ఆడికోడలు. దే. వి. బాలక్రీడా విశేషము: చూ, బాలక్రీడ.

ఆడికోలు. దే. వి. 1. కప్పను, పన్ను:చూ,పిస్తు. 1; 2. దూఱు. "క. కుల మెంచి ంాడికోళ్ళ కుఁ దలఁకరుసడి వావికరుసఁ దలఁచరు." హంస. 5, ఆ: చూ, నింద. 1.

ఆడిట్. హిం అం. లెక్కలతనిఖీ, విమర్శన, గణి తశోధన.

ఆడిటరు. హిం. అం. లెక్కవిమర్శకుఁడు, గణిత శోధకుఁడు, మజుందారు.

ఆడితప్పు. దే. అ. క్రి. ముందుఆడిన నిజమును త ప్పుగామార్చి చెప్పు.

ఆడిపోసికొను. దే. స. క్రి. దూఱు: చూ, నిం దించు.

ఆడు. దే. అ. క్రి. 1. అల్లాడు. "ఈమాటవిన్న దిమొదలు నాకు చేయి కాలు ఆడలేదు.": చూ, చలించు; 2. ఆటాడు, క్రీడించు: చూ, చేరలాడు; 3. చిందుద్రొక్కు: చూ, నర్తించు; 4. స్నానముచేయు: చూ, నీళ్ళా డు; 5. నాటు. "క. తోడన హయమూతుల నో, నాడఁగనేయుటయు నతఁడు నలిగి." భార. కర్ణ. 2, ఆ: చూ, మొలవేయు; 6. చె గఁాడు, మలయు. "సీ. వాహ్యాళి భూమిరే వంత నైషధులట్లు హయరత్నములనెక్క యా డనేర్చు." భీ. 1, ఆ: చూ, విహరించు; 7. తి రుగు. "గీ. అడరి కురుసేనపై గ్రద్దలాడఁజొ చ్చె." భార. భీష్మ. 3, ఆ: చూ, సంచరిం చు; స. క్రి. 8. దూఱు "సీ సత్కీర్తిచే సుధాకర దేవసరకుల నాడియు పరకులనాడ కుండు." కా 1, ఆ: చూ, నిందించు; 9 భా షించు, మాటాడు: చూ, వచించు; 10. ఆచ రించు, నడపు "జూదమునీతో నాడఁగడఁ గెదను." భార అర. 2, ఆ: చూ, వర్తించు; 11 నువ్వులులోనగువాని గానుగలోవేసి త్రిప్పు.

ఆడుకొను. దే. స. క్రి. 1. దూఱు: చూ, నిందిం చు; 2. ఆటలాడుకొను. "బంతిఆట ఆడుకొ నుచున్నారు" "కోతికొమ్మచ్చి యాడుకొను చున్నారు." వ్యాజ్యమును ఆడుకొనుచున్నా రు." మొదలగునవి.

ఆడువరి. దే వి. కోటకొఱడు, అలంగము: చూ, వప్రము.

ఆడె. దే. వి. 1. కడితమునందు ఏకదేశము; 2. ఏ ఱుజోడి * : చూ, ధాతకి.

ఆడెపలు. దే. వి. మేఘపుగంపగలు, మొగిలుదొం తకలు: చూ, మేఘము. 1. (రూ-ఆడెబలు.)

ఆడెలు. వై. వి. 1.—పై—; 2. బాతు చూ శరారి; 3. కొక్కెర: చూ, బకము; (రూ-ఆడేలు.)

ఆఢకము. సం. వి. అ. న. నాలుగుకుంచముల కొలఁది, ఆఢకి: చూ, తూము. 3.

ఆఢకి. సం. వి. ఈ. స్త్రీ. 1.—పై.—; 2. తొవరధాన్యము: చూ, ధాన్యము, 3. అడవికందిగింజ, అడవితొగరి, కంది *: చూ, సురాష్ట్రజము. 3; 4. తొగరిమన్ను: చూ, సురాష్ట్రజము. 2.

ఆఢకికము. సం విణ (అ. ఆ అ) తూమెడు విత్తులు విత్తఁదగిన నేల తద్విశేషములు — ద్రోణికము: చూ, భూమి 1

ఆఢ్య సం. వి. ఆ స్త్రీ ధనికురాలు, డబ్బుగలది. (స్త్రీ.)

ఆఢ్యంభవిష్ణువు సం వి అ పుం ఆఢ్యుఁడు కాఁదగినవాఁడు.

ఆఢ్యము సం విణ స్వాధీనముకలిగియుండుట

ఆధ్యాయనము సం వి అ. న. పెద్దమనిషి తోవ.

ఆఢ్యుఁడు సం విణ (అ. ఆ అ) 1. ధనికుఁడు, అచ్చుకుప్ప: చూ, సంపన్నుఁడు; 2 పొగిడింపఁదగిన వాఁడు; 3 మంచి మనస్సుగల వాఁడు.

ఆఢ్యేషితము. సం. వి. అ. న. ప్రభుచేత నిచ్ఛింపఁబడినది.

ఆఢ్యోదితము. సం. వి. అ. న. ప్రభుచేతఁ జెప్పఁబడినది.

ఆఢ్యోక్తము. సం. వి. అ. న. ప్రభుమాట.

ఆఢ్యోద్ధత్యము. సం. వి. అ. న. ప్రభుగర్వము.

ఆణవీనము. సం. వి. అ. న. నల్లవడ్లు పండెడు నేల: చూ, భూమి. 1.

ఆణి. సం. వి. ఇ. పుం. స్త్రీ. 1. ఇరుసు తుదిచీల, చీలయమేకు: చూ, బండికన్ను. (రూ-ఆణీ, అణి.); 2. అంచు, కొంగు: చూ, చెంగు; 3. ఎల్ల: చూ, సీమ. 1; 4. అడ్డసార. "ఆణాల తోడ నాడితిమి." పారిజా: చూ, పాచిక; దే. వి. (1) మౌక్తికము, ఆణిముత్తియము: చూ, రత్నము. 1; (2) రూ-ఆణీ, కీలకము: చూ, మర్మము. 1.



ఆణికాఁడు. దే. విణ. రూ-ఆణీకాఁడు, మర్మముఁ దెలిసినవాఁడు: చూ, మర్మజ్ఞుఁడు.

ఆణిపూస. దే. వి. మౌక్తికము, ముత్తెపుచిప్పవలన విడువఁబడినది. "సీ. వేణుజాతిముత్తైన యాణిపూసలనెంతు రూడుగపండ్లకు నీకుఁగాఁగ." కాశీ. 1, ఆ: చూ, రత్నము. 1.

ఆణిపోటు. దే. వి. జీవస్థానమునందు పొడిచిన పోటు: చూ, పోటు. 4.

ఆణిమ. దే. వి. మేలుతరము: చూ, శ్రైష్ఠ్యము.

ఆణిముత్తెము. దే. వి: చూ, ఆణిపూస.

ఆణియ. దే. వి. రూ-ఆణె, దద్రురోగము: చూ, దద్రువు.

ఆణియము. దే. వి. మాగాణి, రూ-ఆణెము: చూ, దేశము.

ఆణీ. సం వి. ఈ. స్త్రీ: చూ, రూ-ఆణి.

ఆణీకాఁడు. దే. వి: చూ, రూ-ఆణికాఁడు.

ఆణె. దే. వి: చూ, రూ-ఆణియ.

ఆణెము. దే.వి. 1.—పై.—; 2: చూ, రూ-ఆణియము.

ఆత్. సం. అవ్య. 1. కొంచెము: చూ, స్వల్పము; పా. 2. కాకిని యెగురఁగొట్టుటయందగు ధ్వన్యనుకరణము. "ఆత్ కాకి, అన్ కాకి, హాన్ కాకి." అని గోదావరీమండలమున వాడుక.

ఆతంకము. సం. వి. అ. పుం. 1. తాపము: చూ, సంతాపము; 2. పేయటుక్క పాలలో మజ్జిగ

మిథించుట, చేమిరి: చూ, తోడు. 4; 3. మద్దెలమోతి: చూ, స్వరము. 2; 4. జేడుపు: చూ, భయము. 1; 5. తెగులు: చూ, రోగము. 1; 6. శివునిధనువు: చూ, బాణము. 1; 7.=అడ్డంకి: చూ, నిరోధము. 1.

ఆతంకితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) అధురుగుండియ: చూ, వెఱపరి.

ఆతంచనము. సం. వి. అ. పుం. 1. పేరుటకై పాలలో మజ్జిగ మిదుచుట, చేమిరి: చూ, తోడు. 4; 2. పాతిఱ: చూ, లిబ్బి. 1; 3. తనివి: చూ, తృప్తి; 4. కరగించుట; అవ్య. 5. త్వరితము: చూ, వేగము. 3.

ఆతఁడు. దే. స ఏ. (ఆ + డు) ఆమనుష్యుఁడు. ఆ శబ్దమునకు మహదర్థక పూర్వైకవచనము.-ఇక్కడ తవర్ణము ఆగమము. ఇట్లు ఈతఁడు, ఏతఁడు వీనికిని, అమనుష్యుఁడు.—ఆశబ్దమునకు మహదర్థక పూర్వైకవచనము: చూ, రూ-అతఁడు.

ఆతగాఁడు. దే. స. ఏ. (ఆతఁడు + గాఁడు.) అమనుష్యుఁడు. గూ-అతగాఁడు: చూ, రూ-అతఁడు.

ఆతట్టు. దే. వి. ఆవైపు. (నెల్లూరుమండలప్రాంతములలో వాడుక.): చూ, ఆదిక్కు.

ఆతతము. సం. విశే. (అ. ఆ. అ.) విరివియయిన: చూ, విపులము. (నిడుపు వెడల్పు మొ॥ వానిచేత పొడవైనది.)

ఆతతాయి. సం. విశే. (న. ఈ. న.) 1.=ఆతతాయి: చూ, వ్యాధుఁడు. 2; 2. చంపను ద్యుక్తుఁడైనవాఁడు. (వీరాఱుగురు.—ఇంటు నిప్పిడువాఁడు, విషము పెట్టువాఁడు, కత్తిగొని నఱకువాఁడు, ధనము దోచుకొనువాఁడు, సేల నపహరించువాఁడు, ఒకనిభార్యను చెఱపట్టువాఁడు,)

ఆతను. దే. స: చూ, అతఁడు.

ఆతపత్రము. సం. వి అ. న. 1. గొడుగు: చూ, ఛత్రము; 2 గుర్రిడ్డికామంచి*: చూ, తృణము. 1.

ఆతపత్రిక సం. వి. అ. స్త్రీ. 1. చేఁతలాసి*: చూ, చేఁతరాసి; 2. దంతి*: చూ, దంతి.

ఆతపనీయము. సం. వి. అ పుం వ్రీహిధాన్యము: చూ, ధాన్యము.

ఆతపము. సం. వి అ. పుం. ఎండ: చూ, వెలుఁగు 3

ఆతరము. సం వి అ పుం ఓడ కిచ్చెడు కూలి, కేవు: చూ, తరపణ్యము

ఆతరుఁడు సం వి అ. పుం ఓడదాఁటించువాఁడు: చూ, తరపణ్యుఁడు.

ఆతర్పణము సం. వి అ న 1 తనివి: చూ, తృప్తి, 2 మంగళార్థమైన పూఁత: చూ, పూఁత. 3.

ఆతల దే వి ఆకలిదరి: చూ పారము 1,

ఆతాపి సం వి న్ పుం 1 చిల్లము, గీపరపిట్ట: చూ, పిన్నపిట్ట; 2. చెముడుకాకి: చూ, వాయసము, 1

ఆతామ్రఫలము సం వి అ పుం అంకోలము (కిన్న-అంకోలె)*: చూ, ఊడుగు

ఆతాయి సం, వి ఇ పుం. 1 చీపరపిట్ట: చూ, పిన్నపిట్ట; 2. చెముడుకాకి: చూ, వాయసము 1; 3 చీపురు: చూ, సమ్మార్జని

ఆతి సం వి ఇ స్త్రీ. ఆడేలు: చూ, శరారి.

ఆతిథేయము సం వి అ న అతిథిసత్కారము, పరులను ఆదరణచేయుట: చూ, విందు 2; విశే 2. అతిథికి యోగ్యమైన యన్నాదులు: ఆతిథ్యము.

ఆతిథ్యము. సం. వి. అ. న. 1. అతిథిక్రియ: చూ, విందు. 2; 2. అతిథులకొఱకయిన యన్నాదులు: ఆతిథేయము; 3. తిథి లేనిదిగా నుండుట.

ఆతిథ్యుఁడు. సం. వి. అ. పుం. విందునకుపిలువఁబడినవాఁడు: చూ, విందు. 4.

ఆతుది. దే. వి. దినభవము: చూ, నాఁటిది.

ఆతుమ. వై. వి. 1,= ఆత్మ: చూ, పరమాత్మ; 2.=ఆత్మ, జీవాత్మ: చూ, హంసుఁడు.

ఆతురత, వై. వి. తొందఱపాటు: చూ, సంభ్రమము. 1.

ఆతురపడు. మి. అ. క్రి. (ఆతురము + పడు.) శ్రమపడు, లంపటుపడు: చూ, వేసరు. 2.

ఆతురము. సం. వి. అ. న.= ఆత్రము. తొందఱ: చూ, సంభ్రమము. 1.

ఆతురుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) 1. తెగులుగొంటు: చూ, వ్యాధితుఁడు; 2. ఆసక్తుఁడు: చూ, లుబ్ధుఁడు. 2.

ఆతోద్యము. సం. వి. అ. న తతము, ఆనద్ధము, సుషిరము, ఘనము. (వీణె, మద్దెల, పిల్లనగ్రోవి, తాళము.) మొదలగు చతుర్విధ వాద్యములు, వాదిత్రము: చూ, స్వరము. 2. (ఆతోద్యము=ఘనము.); 2. అంకుశము, అంకుసము: చూ, సృణి.

ఆత్తగంధము. సం. విశ. (అ. ఆ. అ.) తిరస్కరింపఁబడినది. రూ-ఆత్తగర్వము: చూ, పహేలనము.

ఆత్తగంధుఁడు. సం. వి. అ. పుం. రాజుచేత గర్వమునణఁచఁబడిన వాఁడు.

ఆత్తగర్వము, సం. విశ. (అ. ఆ. అ.) : చూ, ఆత్తగంధము.

ఆత్తము. సం. విశ, (అ. ఆ. అ.) 1. పొందఁబడినది: చూ, ప్రాప్తము. 1; 2. అపహరింపఁబడినది: చూ, ఉపాత్తము. 2

ఆత్మ. సం. వి. న్. పుం. 1.= ఆతుమ: చూ, పరమాత్మ; 2. =ఆతుమ, జీవాత్మ: చూ, హంసుఁడు; 3. మోక్షవిషయమైన జ్ఞానము, పరమాత్మస్వభావము: చూ, బుద్ధి; 4. గుండె: చూ, హృదయము. 2; 5. ఒడలు: చూ, శరీరము; 6. అలవాటు: చూ, స్వభావము; 7. చేవ, ధైర్యము: చూ, స్థైర్యము, 1; 8. ప్రయత్నము: చూ, యత్నము; 9. శ్రోత్రాదిదశేంద్రియములు గాక మనస్సనఁబడు ఏకాదశేంద్రియము: చూ, హృషీకము, (చూ, ఇంద్రియము.); 10. గాలి : చూ, వాయువు; అం. 11. కుమారులు నాలుగింటిలో నొకటి: చూ, కుమారులు; 12. ద్రవ్యములు తొమ్మిదింటిలో నొకటి: చూ, ద్రవ్యములు.

ఆత్మంభరి. సం. విశ. ఇ. తన పొట్టపోసికొనువాఁడు: చూ, పొట్టకూటివాఁడు.

ఆత్మకము. సం. విశ. అనుగుణ్యమైనది.

ఆత్మకీయము. సం. విశ. తన సంబంధమైనది: చూ, స్వకీయము.

ఆత్మగంధుఁడు. సం. వి. అ. పుం. జయింపఁబడినవాఁడు: చూ, విజయి.

ఆత్మగతము. సం. విశ. మనస్సునందు చేరినది.

ఆత్మగుప్త. సం. వి. ఆ. స్త్రీ. కండూర *: చూ, దూలగొండి.

ఆత్మఘాతకుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ఆత్మహత్య చేసికొనువాఁడు.

ఆత్మఘోషము. సం. వి. అ. పుం. 1. కాకి: చూ, వాయసము. 1; 2. తనధ్వని: చూ, స్వరము. 3.

ఆత్మజ. సం. వి. ఆ. స్త్రీ. 1. కూఁతురు: చూ, పుత్రిక. 1; విశ. 2. తనయందుఁబుట్టినది.

ఆత్మజుఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు: చూ, పుత్రుఁడు. 1; విశ. 2. తనయందుఁబుట్టినవాఁడు.

ఆత్మజ్ఞానము. సం. వి. అ. న. మోక్షవిషయమైన బుద్ధి: చూ, బుద్ధి.

ఆత్మజ్ఞుఁడు. సం. వి. అ. పుం. 1. మోక్ష విషయమైన జ్ఞానముగలవాఁడు; 2. పండితుఁడు: చూ, విద్వాంసుఁడు.

ఆత్మతుష్టి. అం. రసవదలంకారములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, రసవదలంకారములు.

ఆత్మతుష్టిప్రమాణశబ్దము. సం. వి. అ. పుం. అలంకారవిశేషము: చూ, హేతువు. 2.

ఆత్మదర్శకము. సం. వి. అ. న. అద్దము, రూ-ఆత్మదర్శము: చూ, ముకురము.

ఆత్మదర్శము. సం. వి. అ. పుం.—పై.—

ఆత్మనివేదనము. అం. భక్తిలక్షణములు తొమ్మిదింటిలో నొకటి: చూ, భక్తిలక్షణములు.

ఆత్మనీనము. సం. విణ. (అ. ఆ. అ.) తనకిష్టము గునది: ఆత్మహితము.

ఆత్మనీనుఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు: చూ, పుత్త్రుఁడు. 1; 2. భార్య తోడఁబుట్టినవాఁడు, బావ: చూ, స్యాలుఁడు.

ఆత్మనేపదము. పా. క్రియాపదముయొక్క భేదము. (ఆత్మనేపదకర్త్రర్థకము, ఆత్మనేపదకర్మార్థకము, ప్రేరణాత్మనేపద కర్త్రర్థకము, ప్రేరణాత్మనేపద కర్మార్థకము అని భేదములు.)

ఆత్మనేపదకర్త్రర్థకము. పా. కొను అను బంధము గలది. (మైత్త్రుఁడు వంటకమును వండుకొనియెను.)

ఆత్మనేపదకర్మార్థకము. పా. కొనుపడు రెండును అను బంధములుగఁగలది. (మైత్త్రునిచేత వంటకము వండుకొనఁబడియెను.)

ఆత్మప్రశంస. సం. వి. ఆ. న. తన్నుఁదా మెచ్చుకొనుట: చూ, ఆత్మస్తుతి.

ఆత్మభువు. సం. వి. ఉ. పుం. 1. నలువ, బమ్మ: చూ, బ్రహ్మ. 1; 2. మరుఁడు: చూ, మన్మథుఁడు; 3. ఈసరుఁడు: చూ, శివుఁడు; 4. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 5. కొడుకు: చూ, పుత్త్రుఁడు. 1; స్త్రీ. 6. కూఁతురు: చూ, పుత్త్రిక. 1.

ఆత్మయోని. సం. వి. ఇ. పుం. 1. నలువ: చూ, బ్రహ్మ. 1; 2. మరుఁడు, డెందమ్ముమాలి: చూ, మన్మథుఁడు.

ఆత్మరక్షణవిధి. అం. కామందక ప్రకరణములు యిరువదింటిలో నొకటి: చూ, కామందకము.

ఆత్మలు. అం. జీవాత్మ, అంతరాత్మ, పరమాత్మ, నిర్మలాత్మ, శుద్ధాత్మ, జ్ఞానాత్మ, మహదాత్మ, భూతాత్మ, సకలాత్మ (9.)

ఆత్మవంచన. సం. వి. ఆ. స్త్రీ. తన్నుఁగా మోసగించుకొనుట.

ఆత్మవీరుఁడు. సం. వి. అ. పుం. 1. మనుష్యాది జంతువు: చూ, ప్రాణి. 1; 2. బావమఱఁది కొడుకు, తోఁబుట్టువుకొడుకు: చూ, మేనల్లుఁడు. 1; 3. శృంగారనాయక సచివులలో నొకడు (శృంగారనాయకునకు సచివులు నలుగురు.—పీఠమర్దుఁడు, విటుఁడు, చేటుఁడు, విదూషకుఁడు.): చూ, సచివుఁడు.

ఆత్మసంపర్కము. పా. పుష్పము తనయందుండు పురుషకేసరములలోని పుప్పొడిని తన స్త్రీకేసరముగుండా అండాశయములోనికిఁ బంపుట. సంపర్కములు:—ఆత్మసంపర్కము- పరసంపర్కము, వాయుసంపర్కము మొ.

ఆత్మస్తుతి. సం. వి. ఇ. న. తన్నుఁదాఁ బొగడుకొనుట: ఆత్మప్రశంస.

ఆత్మహితము. సం. విణ. (అ. ఆ. అ.) తనకిష్టమగునది: ఆత్మనీనము.

ఆత్మానుమము. అం. షోడశసంధులలో నొకటి: చూ, షోడశసంధులు.

ఆత్మార్థకము. పా. తనయట్లు తమయట్లు ఇట్లు కరణిమాడ్కులను గ్రహించునది.

ఆత్మార్థము. పా. ఆత్మార్థంబు కర్తృపదంబైనచో దాని లింగవచనంబులె విశేషణ క్రియలకునగు. ఆత్మార్థములు.— తాను, తాము. ఇందేది కర్తృవాచకముగానుండునో దాని

లింగము దాని వచనంబె విశేషణంబునకును క్రియకును నగు. ఉ. రాముఁడు రావణుంబరిమార్చి సీతయుందాను సౌమిత్రిసహితంబుగఁ బుష్పకారూఢుండై సాకేతంబునకే తెంచె. ఈ వాక్యమునందు తాను కర్తృపదము. తాను అనఁగా రాముఁడు. ఇది పులింగము కావునఁ బుష్పకారూఢుండను విశేషణము పుంలింగమండెయున్నది. తాను ఏకవచనము కావున 'ఏతెంచె' అను క్రియకు నేకవచనంబున నున్నది. సీతారాములు తామభిమానించినవారికి దయాళుర్తై సకల సౌఖ్యంబులొసగూర్తురు. ఇక్కడ తాము బహువచనంబునను న్నది. కావునఁ క్రియయు బహువచనంబున నున్నది.

ఆత్మాశి. సం. వి. న్. పుం. చేఁప: చూ, మత్స్యము. 1.

ఆత్మీయము. సం. విశ. (అ. ఆ. అ.) ఇతరులతో సంబంధములేనిది, తనది: చూ, స్వాంత్రము.

ఆత్రిగాఁడు. దే. విశ. (ఆత్రము + కాఁడు.) త్వరపడెడువాఁడు: చూ, వేగిరకాఁడు.

ఆత్రము. వై. వి. ఆతుర, తొందఱ: చూ, సంభ్రమము. 1.

ఆత్రేయి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఋతుమతి, ముట్టుది: చూ, రజస్వల; 2. గోదావరి నదిలోపుట్టిన సప్తగోదావరులలో నొకభాగము: చూ, నది; 3. అత్రిభార్య: చూ, భార్య.(ఇది శబ్దార్థకల్పతరువులోనిది.); 4. అత్రికూఁతురు. (ఇది సంస్కృత ఆంధ్ర నిఘంటువులోనిది.); 5. ఒకానొకగోత్రము: చూ, ప్రవర.

ఆత్రేయుఁడు. సం. వి. అ. పుం. 1. చంద్రుఁడు: చూ, చంద్రుఁడు; విశ. 2. అత్రిమహాముని కొడుకు: చూ, ముని. 1.

ఆద. దే. వి. 1. గుండె: చూ, హృదయము. 2; వై. వి. 2.=ఆధి. మనోవ్యథ, వంత: చూ, దుఃఖము; 3. ఆరాటము, విచారము. "క. లేదింకం బగయని ధను,రాదుల దెసవాహనముల యందును సంత్యక్తాదరులై పగతురు స్వేదాద మఱచి నిద్రితోఁదురదితతి పొడువక." భార. సౌ. 1, ఆ; "క. వినియితఁడియ్యదియు నెఱుం,గని మృగుఁడువో తెఁబల్కఁగాఁదొడఁగె మనం,బున నింత యాదగల్గిన,ననుమునుకాసనొనఁగాగణం బేమియొకో." భో. 4, ఆ. 316: చూ, సంతాపము.

ఆదంత్రము. సం. విశ. (అ. ఆ. అ.) పళ్ళులేనిది: చూ, రూ-అదంత్రము.

ఆదట. దే. వి. 1. ధర్మము: చూ, పుణ్యము. 1; 2. చెలిమి. "క. ఆదటమును వాసినభి,న్నోదరులును సోదరులును నొక్కటిరైయొనక."విష్ణు. వ్య. కాం. 141: చూ, స్నేహము. 1; 3. తనివి: చూ, తృప్తి; అవ్య. 4. అనంతరము, పిదప: చూ, పిమ్మట.

ఆదటపోవు. దే. అ. క్రి. (ఆదట + పోవు.) తనియు. "అయ్యనఘుఁడు దానిఁజిత్తమునవాదట పోవకచూచె." భార. ఆది. 4, అ:చూ, తృప్తిపడు.

ఆదత్తుఁడు. సం. వి. అ. పుం. 1. లంకెమానిసి, కుదువయుంచిన మానిసిఁడు: చూ, సేవకుఁడు.

ఆదమఱపు. దే. వి. పుస్నెము: చూ, పుణ్యము. 1; 2. కలఁతనొందకుండుట, తత్పరత: చూ, ప్రమాదము.

ఆదరణ. సం. వి. అ. పుం. గౌరవము: చూ, మర్యాద. (రూ-ఆదరణము.)

ఆదరణీయము. సం. విశ. (అ. ఆ. అ.) ఆదరింపఁదగినది.

ఆదరబాదర. దే. క్రి. విశ. అతిత్వరగా: (రూ-. ఆదరబాదరగా.)

ఆదరము. సం. వి. అ. పుం. 1. ప్రియమైనది: చూ, సౌందర్యము; 2. గౌరవము : చూ, మర్యాద.

ఆదరించు. సం. స. క్రి. 1. పాటించు: చూ, సంభావించు; 2. గౌరవించు: చూ, సన్మానించు.

ఆదరువు. దే. వి. 1.=ఆధారః, ఆసరా: చూ, ప్రాపు. 2; 2. ఇల్లు: చూ, గృహము. 1.

ఆదర్శగజన్యాయము. పా. అంతయేనుఁగు చిన్నయద్దములోఁ గాన్పించునమరీతి.

ఆదర్శనము. సం. వి. అ. న. 1. దర్శనము, చూపు: చూ, లక్షణము. 3; 2. అద్దము, ముఖము చూచుకొను గాజుబిళ్ళ: చూ, ముకురము.

ఆదర్శన్యాయము. పా. అద్దమువలె నిర్మలముగా నుండునమరీతి.

ఆదర్శమలినన్యాయము. పా. అద్దమునకు మకిలిపట్టుకొనిన సులువుగాపోవునమరీతి.

ఆదర్శము. సం. వి. అ. పుం. 1. 2: చూ, ఆదనము; 3. ఆష్టీలము: చూ, మురజకెంపులనూలు; 4. అర్థవివరణము: చూ, టీక; 5. ప్రతిదైన (నకలు) పుస్తకము: చూ, ప్రతి. 2.

ఆదర్శితము. సం. విణ. (అ. ఆ. అ.) చూపఁబడినది. ఆలోకితము.

ఆదా. హిం. లాభము, ఆదాయము.

ఆదానము. సం. వి. అ. న. 1. గ్రహణము, పుచ్చుకోలు: చూ, ప్రతిగ్రహము. 1; 2. గుఱ్ఱముయొక్క అలంకారము: చూ, భాండము. 2; 3. రోగకారణము.(స్కంధత్రయము.—ఆదానము, నిదానము, చికిత్స: చూ, వైద్యశాస్త్రస్కంధములు;స్కంధపంచకము.—రూపము, వేదనము, విజ్ఞానము, సంజ్ఞ, సంస్కారములు. ఇవి బౌద్ధశాస్త్రోక్తములు : చూ, స్కంధము.); 4. అంబులపొదినుండి బాణమును ఎత్తుట.

ఆదాయము. సం. వి. అ. పుం. 1. లాభము:చూ, లాభము. 1; 2. ఆయము: చూ, వచ్చుబడి; 3. ధనము."గీ. ఇవ్విధంబున నాదాయ మెల్లజెల్ల, నిచ్చెలునకు వెలయాండ్రియిచ్చియిచ్చి.' శేన. 4, ఆ: చూ, విత్తము. 1; 4. కామప్రకీర్ణసంధు సంగరము.

ఆదాయి. సం. వి. న్. పుం. చిందపిట్ట: చూ, పిన్నగ్రద్ద.

ఆదారిక. సం. వి. ఆ. స్త్రీ.= ఆధారి.

ఆది. సం. విణ 1. మొదటిది: చూ, మొదలు 4; ఇ. పుం. 2 ప్రథమము: చూ, మొదలు. 4. అవ్య. 3. ప్రకారము: చూ, పెలుతురు. 1; దే వి. (1) చిహ్నము, గుఱుతు: చూ, లక్షణము. 1.

ఆదికము. సం. వి. అ. న. మొదలగు వానిని దెలుపును.

ఆదికవి. పా. వాల్మీకి.

ఆదికారణము. సం. వి అ. న మొదటిహేతువు

ఆదికొను. దే. అ. క్రి. కన్నువేయు: చూ, దృష్టించు.

ఆదిక్కు. సం. వి. శ్. పుం. (తె. ప.):—అతట్టు, అప్రక్క, అవంక, అవల, అవైపు.

ఆదిగా. సం. అవ్య. మొదలగునవిగా. "అదిగాఁగల వస్తువు లెల్ల."

ఆదితము. సం. సాంతావ్యయము. 1. మొదటు; 2. మొదలగునది; 3. మొదటనుంచి.

ఆదితాళము. సం. వి. అ. పుం. 1. తాళభేదము, ఎనిమిది అక్షరముల కాలము: చూ, తాళము. 2; అం. 2 జన్యతాళములుమూటియొకటింటిలో నొకటి: చూ, జన్యతాళములు. (చూ, తాళము. 2.)

ఆదితేయుఁడు. సం. వి. అ. పుం. దేవుఁడు : చూ, వేలుపు.

ఆదిత్య. సం. వి. ఆ. స్త్రీ. సలంకరాణి: చూ, సరస్వతి. 1; అం. సహానకానము లేడింటిలో నొకటి: చూ, సహానకానములు.

ఆదిత్యహృదయము. పా. సూర్యపరమైనట్టియు, విష్ణుపరమైనట్టియు రామాయణాంతర్గమగు స్తోత్రము.

ఆదిత్యభక్త. సం. వి. ఆ. స్త్రీ. పొద్దుతిరుగుడు*: చూ, సూర్యానువర్తిని.

ఆదిత్యవారము. సం. వి. అ. పుం. భానువారము, ఆదివారము, తొలివారము: చూ, వారము.2.

ఆదిత్యాంశము. పా. షష్ట్యంశములలో పదునాఱవది: చూ, షష్ట్యంశములు.

ఆదిత్యుఁడు. సం. వి. అ. పుం. 1. దేవుఁడు: చూ, వేలుపు; 2. ఎండదొర: చూ, సూర్యుఁడు.

ఆదిత్యులు. పా. వీరు పండ్రెండుగురు—ఇంద్రుఁడు, ధాత, పర్జన్యుఁడు, త్వష్ట, పూషుఁడు, అర్యముఁడు, భగుఁడు, వివస్వంతుఁడు, విష్ణువు, అంశుమంతుఁడు, వరుణుఁడు, అజఘన్యుఁ

ఆదిత్స. సం. వి. ఆ. స్త్రీ. కోరిక: చూ, వాంఛ.

ఆదిదేవుఁడు. సం. వి. అ. పుం. లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1.

ఆదిపర్వము. అం. భారతపర్వములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, పర్వములు.

ఆదిభిక్షువు. సం. వి. ఉ. పుం తొల్లింగమయ్య: చూ, శివుఁడు.

ఆదిభౌతికము. అం. తాపములు మూఁడింటిలో నొకటి: చూ, తాపములు.

ఆదిమము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రథమము: చూ, మొదలు. 4.

ఆదిమాంధ్రులు. పా. ఒకానొక తెగవారు. (పంచములు.)

ఆదియూధిక. సం. వి. ఆ. స్త్రీ. దాసనము* (కన్న-దాసవాలీ.): చూ, హాయజీవనమారకము.

ఆదిరాజు. సం. వి. న. పుం. పృథుచక్రవర్తి జైన్యుఁడు: చూ, రాజు. 1.

ఆదివరాహుఁడు. సం. వి. అ. పుం. లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1.

ఆదివారము. సం. వి. అ. పుం: చూ, ఆదిత్యవారము.

ఆదివెలమలు. పు. వి. బ. వెలమలలో నొక తెగవారు.

ఆదిశక్తి. శక్తులయిదింటిలోనొకటి: చూ, శక్తులు.

ఆదిశక్తులు. సం. వి. ఈ. స్త్రీ. సరస్వతి, లక్ష్మి, పార్వతి. (3).

ఆదిశేషుఁడు. సం. వి. అ. పుం. సర్పరాజు: చూ, సర్పము.

ఆదిష్టము. సం. వి. అ. న. 1. భుజింపఁగా మిగిలిన పదార్థము, ఉచ్ఛిష్టము: చూ, ఎంగిలి; విణ. 2. భుజింపఁగా మిగిలినది; 3. ఆనతియ్యఁబడినది; 4. ఉపదేశింపఁబడినది: చూ, ఉపదిష్టము; 5. ఏర్పఱుపఁబడినది: చూ, విహితము; అం. 6. షోడశసంధులలో నొకటి: చూ, షోడశసంధులు.

ఆదిహేవాళవర్ధని. అం. భిన్నషడ్జవిభాషలు నాలుగింటిలో నొకటి: చూ, భాష. 1.

ఆదీనవము. సం. వి. అ. పుం. 1 ఆయాసము, అతలకుతలము: చూ, శ్రమము. 1; 2. దోషము: చూ, నేరము; న. 3. రాగద్వేషాదులతోఁ గూడిన దుఃఖము: చూ, దుఃఖము; విణ. 4. దోషము: చూ, నేరము; 5. కష్టము: చూ, దుఃఖము.

ఆదీనపుణ్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రతిక్రియ లేనివాఁడు: చూ, దుగంతుఁడు.

ఆదుకొను. దే. అ. క్రి. 1. కాల్చు. "ఆదుకొన్న కావరమున." రాఘ. 4, ఆ: చూ, దహించు; స. క్రి. 2. పాటించు. "క. అనిశము సిరులం బాదుకొని." రుక్మి. 1, ఆ: చూ, సంభావించు.

ఆదుర్దా. వా. జడుపు: చూ, భయము. 1. (వాడుక.)

ఆదృతి. సం. వి. ఇ. స్త్రీ. ప్రియమైనది: చూ, ముద్దు.

ఆదృతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆదరింపఁబడినవాఁడు; 2. ఆదరించువాఁడు.

ఆదేయము. సం. విణ. (అ. ఆ. అ.) గ్రహింపఁదగినది: చూ, ఉపాదేయము.

ఆదేశము. సం. వి. అ. పుం. 1. ఆజ్ఞ: చూ, సెలవు; 2. ఉపదేశము, మంచిమాట: చూ, హితవచనము; 3. మంత్రోపదేశము. "బ్రహ్మోపదేశము" ఇత్యాది; 4. వ్యాకరణము:—ఒకటిని పోఁగొట్టి వచ్చు మఱియొకవర్ణము లోనగునది.

ఆదేశించు. సం. స. క్రి. ఆజ్ఞాపించు: చూ, సెలవిచ్చు.

ఆదేష్ట. సం. వి. ఋ. పుం. 1. ఆజ్ఞాపించువాఁడు; 2. అధ్వర (యజ్ఞము) తంత్రము నుపదేశించువాఁడు: చూ, యజ్ఞకర్త.

ఆదేష్ట్రుఁడు. సం. వి. అ. పుం.—పై.—

ఆద్యంతరహితము. సం. వి. అ. న. 1. నశింపనిది, అనశ్వరము: చూ, శాశ్వతము; విణ. 2. మొదలు తుది లేనిది.

ఆద్యమాషకము. సం. వి. అ. పుం. అయిదు గురిగింజల యెత్తు.

ఆద్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రథమము, మొదటిది: చూ, మొదలు. 4; 2. ముఖ్యము, మేలుతరము: చూ, శ్రేష్ఠము; 3. తినఁదగినది: చూ, భక్ష్యము; 4. మునుపటిది: చూ, పూర్వము. 1.

ఆద్యుదుంబరి. సం. వి. ఈ. స్త్రీ. కమ్మమేడి* (కన్న-కల్లత్తి.): చూ, మేడి.

ఆద్యూనము. సం. విణ. (అ. ఆ. అ.) పదిమంది కూడి పానముచేయుస్థలము, అపానము: చూ, పానగోష్ఠిక.

ఆద్యూనుఁడు. సం. విణ. ఒకరిచేతికూటికి కనిపెట్టుకొనియుండువాఁడు.

ఆద్వయికుఁడు. సం. వి. అ. పుం. అద్వయికప్రవర్తకుఁడు.

ఆథర్వణము. సం. వి. అ. న. అథర్వమంత్రసమూహము. (అథర్వుఁడను ఋషిచేఁ జెప్పఁబడిన వేదము. అభేదోపచారమువలన అథర్వమనఁబడును.) అథర్వమంత్రములసమూహము పేళ్ళు—కారీషము, వార్మణము, సాహసము. (శ.)

ఆథర్వణుఁడు. సం. వి. అ. పుం. అథర్వణవేదము చదివినవాఁడు.

ఆధర్షణము. పా. ద్రోహవిచారణ.

ఆధాతువు. సం. వి. ఉ. స్త్రీ. ఆధారిక, పెక్కు కాళ్ళుగల ఒకజాతిజెఱ్ఱి: చూ, జెఱ్ఱి.

ఆధానము. సం. వి. అ. న. 1. న్యాసము, ఉంచుట: చూ, పెట్టుకోలు; 2. కప్పుట: చూ, స్థాపనము; 3. తొలుపు: చూ, ధగణము. 1; పుం. 4. కట్టుగట్టి నీళ్ళు నిల్పిన మడుగు, హ్రదము: చూ, సరస్సు. 1.

ఆధానికము. సం. వి. అ. పుం. ఆధానికమను ఉత్సవము. (ఆధానికము, పుంసవనము, సీమంతోన్నయనము లూ-సీమంతము ఇవి శుభకర్మములు.)

ఆధారకుండము. సం. వి. అ. న. కుండలు లోనగునవి యుంచెడు కుదురు, కుదురు, చుట్టుకుదురు: చూ, మట్టు. 3.

ఆధారదండము. సం. వి. అ. పుం. వెన్నెముక: చూ, శల్యము. 1.

ఆధారము. సం. వి. అ. పుం. 1.=ఆదరువు, ఆసరా: చూ, ప్రాపు. 2; 2. చెఱువు: చూ, సరస్సు. 1; 3. కుదురు, ఆవాపము: చూ, పాదు. 1; 4. గుద్ద: చూ, ముడ్డి; 5. మోసికొనియుండు ఆధారము. "ఆధారచక్రము."

ఆధారశక్తి. పా. సర్వలోకభారము వహింపఁగల శక్తి.

ఆధారాధేయసంబంధము. అం. సంబంధములు తొమ్మిదింటిలో నొకటి: చూ, సంబంధములు.

ఆధారి. సం. వి. ఈ. స్త్రీ. కోరిందః : చూ, ధార్య. (రూ-ఆధారిక.)

ఆధారిక. సం. వి. అ. స్త్రీ. 1.—పై.—; 2: చూ, ఆధాతువు.

ఆధార్మికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ధర్మబుద్ధి లేనివాఁడు; రూ-అధార్మికుఁడు.

ఆధి. సం. వి. ఇ. పుం. 1.=ఆద, వంత, మనోవ్యథ: చూ, దుఃఖము; 2. అగావు: చూ, తాకట్టు; 3. కలుగుననెడి ఆశ: చూ, వాంఛ; 4. వ్యసనము, సేగి: చూ, దుఃఖము; 5. ఇల్లు, ఉనికిపట్టు: చూ, గృహము. 1.

ఆధిక్యము. సం. వి. అ. న. గొప్పదనము, అతిశయము: చూ, హెచ్చు. 2.

ఆధిదైవికము. సం. విణ. తాపత్రయములలో నొకటి: చూ, తాపత్రియములు.

ఆధిపత్యము. సం. వి. అ. న. దొరతనము: చూ, ప్రభుత్వము.

ఆధిభౌతికము. సం. విణ. (అ. ఈ. అ.) భూతములవలనఁ గలిగినది. (భూతము=పృథివ్యాది.) తాపత్రియములలో నొకటి: చూ, తాపత్రియములు.

ఆధిమన్యవము. సం. వి. అ. న. జ్వరమువలనఁ గలిగిన వేడిమి: చూ, జ్వరాగ్ని.

ఆధివేదనికము. సం. విణ. (అ. ఆ. అ.) అధివేదననిమిత్తమైనది. స్త్రీధనము. (అధివేదనము=భార్యయుండఁగ మఱలఁ బెండ్లియాడుట.)

ఆధీగవము. సం. వి. అ. పుం. సామభేదముల చతురుపాయములలో నొకటి: చూ, ఉపాయములు.

ఆధీగవుఁడు. సం. వి. అ. పుం. 1. తల్లితోడఁ బుట్టినవాఁడు: చూ, మేనమామ; 2. మునిభేదము: చూ, ముని. 1.

ఆధీతము. సం. వి. అ. న. 1 చక్కఁగా అధ్యయనము చేయఁబడ్డది; 2. కొంచెము అధ్యయనము చేయఁబడ్డది.

ఆధీన్యము. సం. వి అ. న. అధీనత్వము: చూ, అగపాటు. 2.

ఆధుతము. సం. విణ. (అ. ఆ. అ.) కదలింపఁబడినది: చూ, ప్రేంఖితము.

ఆధునికము. సం. విణ. (అ. ఆ. అ.) 1. సద్యఃకాలసంబంధమయినది: చూ, ఇప్పటిది; 2. నవీనము, క్రొత్త: చూ, నూతనము.

ఆధునికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) క్రొత్తవాఁడు: చూ, నూతనుఁడు.

ఆధూతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కదలింపఁబడినది: చూ, ప్రేంఖితము; అం. 2. శిరఃక్రియలు పదునేడింటిలో నొకటి: చూ, శిరఃక్రియలు.

ఆధృతము. సం. వి. అ. న. అంతట లేక కొంచెము ధరింపఁబడ్డది.

ఆధేయపర్యాయము. సం. వి. అ. పుం. అలంకారవిశేషము: చూ, హేతువు. 2.

ఆధేయము. సం. విణ. (అ. ఆ. అ.) ఉంచతగ్గది.

ఆధోరణుఁడు. సం. వి. అ. పుం. ఆరోహుఁడు, మావటివాఁడు: చూ, హస్త్యారోహుఁడు.

ఆధోరూపిక. సం. వి. అ. స్త్రీ. 1. అధోరూపమయిన యభిప్రాయము యొక్క ప్రసిద్ధి; 2. అధోరూపమయిన పనియొక్క ప్రసిద్ధి.

ఆధ్మాతము. సం. వి. అ. న. చేక్కఁగా ఊఁతకఁబడినది.

ఆధ్మాతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చేప్పుడు చెయ్యఁబడ్డది; 2. కాల్చఁబడినది; 3. గాలి:

చూ, వాయువు; 4. వాతరోగము: చూ, రోగము. 1; 5. దధి: చూ, పెరుగు 1.

ఆధ్యాత్మికము. సం. విశే. (అ. ఈ. అ.) ఆత్మ వలనఁ గలిగినది.

ఆధ్యానము. సం. వి. అ. న. 1. చింత, తలఁపు: చూ, స్మృతి. 1; 2. ఇష్టానిష్టములగు పనులను గుఱించి యాలోచించుట; అం. 3. సంచారి భావములు ముప్పదిమూఁడింటిలో నొకటి: చూ, సంచారిభావములు

ఆన. వై. వి. 1.=ఆజ్ఞ, ఉత్తరువు: చూ, సెలవు; అన్యదే. 2. క్రీస్తుశకసూచన. (ఆన=హూణ శకః 1934, స్న=ఫసలీ 1344, శాలివాహన శకాబ్దాః 1856, కల్యాద్యబ్దాః 5035; ఇవి సమానములు.)

ఆనంగ్గుఁడు. సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు; 2. ముక్కంటి: చూ, శివుఁడు; విశే. 3. స్వారస్యము నెఱుఁగువాఁడు, వ్యవహారజ్ఞాన మామూలాగ్రము గ్రహించిన వాఁడు.

ఆనంద. సం. వి. అ. పుం. ప్రభవాది అఱువది సంవత్సరములలో నొకటి: చూ, సంవత్సరములు. (రూ-ఆనందము.)

ఆనందకాననము. సం. వి. అ. న. కాశి, బనారస్, వారణాసి: చూ, దేశము.

ఆనందథువు. సం. వి. ఉ. పుం. సంతోసము: చూ, సంతోషము.

ఆనందనము. సం. వి. అ. న. 1.—పై—; 2. చుట్టములు మొదలగువారి సాలింగనాదులచే సంతోషపఱచుట: చూ, సభాజనము.

ఆనందని. సం. వి. ఈ. స్త్రీ. బ్రహ్మపట్టణము: చూ, దేశము.

ఆనందపటము. సం. వి. అ. న. పెండ్లిలో వధూవరుల కిచ్చెడు వస్త్రము, నవోఢావస్త్రము. “నవోఢావస్త్ర మానందపట మిచ్ఛంతి సూరయః.” హారావళి: చూ, వస్త్రము.

ఆనందభైరవి. పా. నాభి, ఇంగిలీకము, మిరియాలు, పిప్పళ్ళు, వెలిగారము ఈవస్తువులను బాగుగ శుద్ధిచేసి సమభాగములు తీసికొని కల్వాన వైచి నిమ్మపండ్లరసమున మర్దించి గుంజాప్రమాణముగ మాత్రలు చేసి నీడను ఎండించి ఒకమాత్ర యిచ్చిన సమస్తరోగములు పోవును. ఇచ్ఛాపథ్యము. మఱియొకవిధము— ఇంగిలీకము తు 1, నాభి తు 2, పిప్పళ్ళు తు 1, మిరియాలు తు 1, శొంఠి తు 1, ఈవస్తువులు కల్వాన వైచి నిమ్మపండ్లపులుసున మూఁడుదినములు విడవకుండ మర్దనచేసి తుప్పెలు కట్టి కార్క్ గలిగిన గాజుసీసాలలో భద్రపఱచి వాడుకొనేది. అజీర్ణము, అగ్నిమాంద్యము, జ్వరములు మొ॥ హరించును

ఆనందమయకోశము అం కోశములయిదింటిలో నొకటి: చూ, కోశములు.

ఆనందము. సం. వి. అ. పుం 1. సంతోసము: చూ, సంతోషము; 2. ఆకసము: చూ, మిన్ను; 3. వర్షించెడు సూర్యకిరణము; 4. ప్రభవాది అఱువది వత్సరములలో నొకటి: చూ, రూ-ఆనంద; 5. సన్యాసుల సంప్రదాయమును దెలిపెడి గుఱుతు: చూ, లక్షణము. 1; అం. 6. మానసిక పూజాకుసుమములు పదునాలింటిలో నొకటి: చూ, మానసిక పూజాకుసుమములు.

ఆనందాత్మ. సం. వి. న్. పుం. నలువ: చూ, బ్రహ్మ. 1.

ఆనందాలయము. సం. వి. అ. పుం. చంద్రుని యొక్క లోకము: చూ, దేశము.

ఆనందించు. సం. అ. క్రి. సంతోసించు: చూ, సంతోషించు.

ఆనందగజపతి. పా. 1757-వ సంవత్సరమున బొబ్బిలియుద్ధములో వీరస్వర్గము గాంచిన విజయరామగజపతిమహారాజుగారికి పితరుఁడు. ఈతఁడు బాలుఁడై యున్నకాలమున యీతని జ్యేష్ఠసోదరుఁడును, ఉషాభ్యుదయమను శృంగార రస ప్రబంధకర్తయునగు శ్రీపూసపాటి వేంకటపతిమహీపాలుఁడే రాజ్యభారమును వహించి తమ్మునికిగాఁ బరిపాలన మొనర్చెను; కళింగదేశచరిత్ర. 138 పుట.

ఆనందతీర్థులు. పా. పురుషోత్తమమహాతీర్థులశిష్యులగు నీయానందతీర్థులు భగవత్పాదాచార్య యను బిరుదమునొంది ద్వైతమతసిద్ధాంతప్రకారము వ్యాససూత్రములకు భాష్యమును వ్రాసిరి. వీరి శిష్యులు నరహరితీర్థులు కళింగదేశమున మండలిక పదవియందుండి శబరులు శ్రీకూర్మముపై దండెత్తివచ్చినపుడు దానిని సంరక్షించిరి కళింగదేశచరిత్ర. 624. పుట.

ఆనందితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. సంతోషము నొందినది; 2. సంతోష పెట్టఁబడినది.

ఆనందుఁడు, సం. విణ. (అ. ఆ. అ.) సంతోషముగల మనస్సుకలవాఁడు: చూ, హృష్టుఁడు.

ఆనందోబ్రహ్మ. పా. ఆనందమయమగుబ్రహ్మ, అంతయు ఆనందమయము.

ఆనకట్ట. దే. వి. ఏటియడ్డకట్ట: చూ, సేతువు.1.

ఆనకదుందుభి. సం. వి. ఇ. పుం. శ్రీకృష్ణుని తండ్రి: చూ, వసుదేవుఁడు.

ఆనకము. సం. వి. అ. పుం. 1. కరక్కాయవంటి మృదంగము, అంక్యము: చూ, వీణె; 2. భేరియను వాద్యవిశేషము: చూ, వీణె; 3. మృదంగాది ధ్వని విశేషము: చూ, స్వరము. 2; 4. ఉఱిమెడి మబ్బు: చూ, మేఘము. 1; 5. ఆఁడుగుఱి: చూ, భగము. 12.

ఆనతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. వంగినది: చూ, భుగ్నము 1; 2. చివర కొంచెముక్రిందికి వంగినది.

ఆనతి. వై. వి.=ఆజ్ఞప్తి. ఆజ్ఞ: చూ, సెలవు.

ఆనతిచ్చు. ద్వ. స. క్రి. (ఆనతి + ఇచ్చు.) ఆజ్ఞాపించు. "వంశమెల్లఁ బూతమ్మగు నీదు వర్యనని ధాతపడంతియు యానతిచ్చె." కళా. 4, ఆ. 125: చూ, సెలవిచ్చు. (రూ-ఆనతి యిచ్చు.—"మాతృము తెరవానతియీవే." భార. శాం. 4, ఆ.)

ఆనద్ధము. సం. వి. అ. న. మృదంగాది చర్మవాద్యము: చూ, వీణె. 2; విణ. 2. కట్టఁబడినది: చూ, సందానితము. 1.

ఆనద్ధవాద్యములు. అం. ఝల్లరి, మురజము, భేరి, పటహము, కరడ, కుడుక్క, హుడుక్క, ఢక్క, డమరుకము, నిస్సాణము, సోల్లుక, బాణము, తుంబురి, దుందుభి, మద్దెవు, డిండిమము, ఝర్ఝరము, పణవము. (18.)

ఆననము. సం. వి. అ. న. 1. ముఖము: చూ, వదనము. 2; 2. నోరు: చూ, వదనము. 1.

ఆనఁబెట్టు. ద్వ. స. క్రి. ఆజ్ఞనిమ్ము.

ఆనప. దే. వి. అలాబువు *: చూ, సొర. (రూ-ఆనబ.)

ఆనపకాయ. ద్వ. వి. 1. నాగస్వరపుకాయ: చూ, సొర; 2. శాకములలో నొకటి, కూర అనబ: చూ, సొర; పా. 3. వీణకు పైభాగమున నమర్పఁబడు కాయ; 4. పైపెంకు కండకాయ. (బూడిదెగుమ్మడి,గుమ్మడి మున్నగువానివంటిది.) (ఆనబకాయ.)

ఆనమితము. సం. విణ. (అ. ఆ. అ.) కంపఁబడినది.

ఆనము. సం. వి. అ. పుం. ఊపిరి వెలికిఁబుచ్చుట, ఉచ్ఛ్వాసము: చూ, శ్వాసము.

ఆనయనము. సం. వి. అ. పుం. 1. ఆపత్తి, పొందించుట: చూ, పొందింపు; 2. ఆహరణము, ఆహృతి: చూ, తెచ్చుట.

ఆనయించు. సం. స. క్రి. కొనివచ్చు: చూ, తెచ్చు.

ఆనర్తము. సం. వి అ. పుం. 1. అటుపాక: చూ, గృహము.1; 2. ఉదకము: చూ, నీరు; 3. పోరు: చూ, యుద్ధము; 4 పశ్చిమసముద్రతీరమున ద్వారకకు సమీపమునున్న దేశము: చూ, దేశము; బ. 5. మనుష్యులు: చూ, ప్రజ; 6. ఏఁడాది: చూ, సంవత్సరము; 7. ఇష్టము లేమి: చూ, రోఁత. 2.

ఆనవాలు. దే. వి. 1. రూ-ఆనాలు, గురుతు: చూ, లక్షణము. 1; 2. (ఆన + పాలు.) జున్ను, కూర్చిక, ఇవురఁగాచినపాలు "సీ. పాలఁ బోల్ వయఃకునీ పాలుసేయుట కిజ యానపాలన్నట్టు లానవాలు." శకాం. 4, ఆ: చూ, పాలు. 1. (రూ-ఆనాలు.)

ఆనవాలుపట్టు. దే. స. క్రి. గురుతుపట్టు: చూ, గుర్తించు.

ఆనాది. దే. వి. కిరాతుఁడు: చూ, వ్యాధుఁడు.1.

ఆనాయము. సం. వి. అ. పుం. 1 చేఁపవల: చూ, వల 1; 2. అంతట తీసికొనిపోవుట.

ఆనాయ్యము. సం. వి. అ. పుం. గార్హపత్యాగ్నిలోనుండి యెత్తి దక్షిణాగ్నియందుంచిన అగ్ని: చూ, నిప్పు.

ఆనాలు. దే. వి. 1. గురుతు: చూ, లక్షణము. 1; 2. కూర్చిక, జున్ను, ఇవురఁగాచినపాలు. "మ. కలమాన్నంబు ఘృతంబుఁ బాయసము శాకవ్రాతముల్ పిండివంటలుఁ బాల్ వెన్నయు జున్ను వెన్నయిడి యానాలుక్కెరల్ చక్కెరల్, ఫలముల్ పానకముల్." రాజశేఖర చరిత్రము: చూ, ఆనవాలు. 2.

ఆనాహము. సం. వి. అ. పుం. 1. దైర్ఘ్యము, నిడుపు: చూ, పొడవు. 2; 2. మలమూత్రబంధరోగము. ఇరువాయికట్టు: చూ, మూత్రకృచ్ఛ్రము.

ఆనించు. దే. అ. క్రి. అదుగఁజేయు, ఆను: చూ, పిసుకు. 2.

ఆనిక. దే. వి. 1. ఆశ్రయము, ఆసరా: చూ, ప్రాపు. 2; 2. బలిమి: చూ, శక్తి.1; 3. త్రాగుడు: చూ, పానము. 1.

ఆనియ. దే. వి. దద్రురోగము. రూ-ఆనె: చూ, దద్రువు.

ఆనిర్హ్వతము. సం. వి అ. పుం. 1. దేవతల గుంపు; 2. ప్రాణిసంఘము.

ఆనిగ్హ్వరుఁడు. సం. వి. అ. పుం లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1.

ఆనిలి. సం. వి. ఇ. పుం ఆంజనేయుఁడు: చూ, వానరము.

ఆనీవదర్శి. సం. వి. న్ పుం బుద్ధభేదము: చూ, బుద్ధుఁడు. 1.

ఆనీతము సం. విశే. (అ. ఆ. అ.) 1. పొందింపఁబడినది. చూ, ప్రాప్తము. 1; 2. తేఁబడినది.

ఆనీలయష్టిక. సం వి. ఆ స్త్రీ. ఆంబుదసాలి *: చూ, మూలుగు. 2.

ఆను. దే. వి. 1. జీవస్థానము, కీలకము: చూ, మర్మము.1; 2. ప్రథమము, మొదటిది: చూ, మొదలు. 4; స. క్రి 3. తిను: చూ, సాపడు; 4. అడ్డగించు: చూ, నిరోధించు; 5 పానము చేయు, త్రాగు. "భావకామృతం, బానఁగ జేసెనా చెవులు" భార. అను. 1, ఆ: చూ, త్రాగు; 6. అణఁచు, అదుము. "మోహాకృష్ట సత్పూలంబున నాని." శకా. 3, ఆ. 266: చూ, పిసుకు. 3; 7. అదుగఁజేయు. "ఆనఁగ రానికోపమున." కాశీ. 2, ఆ: చూ, పిసుకు.3.

8. ధరించు, తాలుచు: చూ, వహించు; అ. క్రి. 9. అనికయగు. "ఇంపుసొంపారంగ నానియాని." భార. అర. 6, అ: చూ, వహించు,

ఆనుకత్తి. దే. వి. ఊనుకొనెడు కత్తి: చూ, పట్టుంగొమ్మ.

ఆనుకూల్యమగు. వి. అ. క్రి. అనుకూలపడు: చూ, పొత్తుపడు.

ఆనుకూల్యము. సం. వి. అ. న. ?ద్దిక: చూ, స్నేహము. 1

ఆనుకొను. దే. అ. క్రి, స. క్రి. అనికయగు: చూ, వహించు

ఆనుగ. దే. వి. ఆనబా*: చూ, సాఅ

ఆనుగము. దే. వి. రూ.—పై.—

ఆనుగు. దే. వి.—పై—

ఆనుగుణ్యము. సం. వి. అ. న. అనుగుణభావము, ఒద్దిక: చూ, స్నేహము. 1.

ఆనుడుబిల్ల. దే. వి. ఒఱగుదిండు: చూ, లోడు.

ఆనుపూర్వి. సం. విశే. న, ఈ. స్త్రీ. 1. అనుక్రమము, వరుసక్రమము, ఒకటి వెంబడి యొకటి: చూ, విధము. 1; 2 అనుక్రమణిక: చూ, పరిపాటి

ఆనుపూర్వ్యము. సం. వి. అ. న —పై—

ఆనువు. దే. వి. బలము: చూ, శక్తి. 1.

ఆనుషంగిక. పా. ఒకదానితోపాటుగా నుండుట.

ఆనుషంగికసాక్ష్యము. పా. అనుబంధిక సాక్ష్యము

ఆనె. దే. వి: చూ, రూ—ఆనియ.

ఆనేత. సం. విశే. (బు. ఈ. బు.) 1: చూ, పొందించువాఁడు; 2: చూ, తెచ్చువాఁడు.

ఆనేతవ్యము. సం. వి. అ. న. 1. అనయము: చూ, తెచ్చుట; విశే. 2 పొందింపఁదగినది: ఆనేయము; 3 తేఁదగినది: ఆనేయము, అహార్యము.

ఆనేయము. సం. విశే. (అ. ఆ. అ.) 1: చూ, ఆనేతవ్యము. 2; 2: చూ, ఆనేతవ్యము. 3

ఆన్వయికుఁడు. సం. వి. అ. పుం. కొలకతిష్ఠుఁడు: చూ, కొలఁడు.

ఆన్వీక్షికి. సం. వి. ఈ. స్త్రీ. దండనీతి, దండనశాస్త్రము; (ఇందు విజ్ఞానము తెలుపఁబడును. అనఁగా నయానయములు తెలుపఁబడును.): చూ, విద్యలు.

ఆపంనఖము. సం. వి. అ. పుం. పెద్ద గోకుమాడ్రు *: చూ, కాకోటము.

ఆపక్వము. సం. వి. అ. న. గుగ్గిళ్ళు: చూ, పేలి.

ఆపగ. సం. వి. ఆ. స్త్రీ. ఏఱు: చూ, నది.

ఆపణము. సం. వి. అ. పుం. నిషద్య, అంగడి: చూ, దుకాణము.

ఆపణికుఁడు. సం. వి. అ. పుం. వణిగ్వ్యాపారము చేయువాఁడు: చూ, వణిజుఁడు.

ఆపత్కాలమునరక్షించువాఁడు. అం. పితలు అయిదుగురిలో నొకఁడు: చూ, పితలు.

ఆపత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1 ఆపద, ముప్పు: చూ, విపత్తు; 2. పొందించుట: చూ, పొందింపు.

ఆపత్ప్రాప్తుఁడు. సం. వి. అ. పుం. ఆపదఁబొందినవాఁడు: చూ, కడగండ్లమారి.

ఆపద. సం. వి. ద. స్త్రీ. ఇడుమ, ముప్పు: చూ, విపత్తు.

ఆపదకుఁబ్రతిక్రియ. సం. విశే. అంగపంచకములో నొకటి: చూ, అంగపంచకము.

ఆపద్గతము. సం. విశే. (అ. ఆ. అ.) ఆపదఁబొందినది: అభిపన్నము.

ఆపన్నగ్రాముఁడు. సం. విశే. (అ. ఆ. అ.) గ్రామముఁ బొందినవాఁడు.

ఆపన్నము. సం. విశే. (అ. ఆ. అ.) ఇడుమగలది; 2. పొందఁబడినది: చూ, ప్రాప్తము. 1.

ఆపన్నసత్త్వ. సం. వి. ఆ. స్త్రీ. రూ-ఆపన్నసత్త్వ. గర్భిణి: చూ, చూలాలు.

ఆపన్నుఁడు. సం. వి. అ. పుం, విణ. ఆపదఁబొందినవాఁడు: చూ, కడగండ్లమారి.

ఆపమిత్యకము. సం. వి. అ. న. ఒకవస్తువునిచ్చి మారుగాపుచ్చుకొన్న మఱియొక వస్తువు, మారకము: చూ, వినిమయము.

ఆపము. సం. వి. అ. న. జలసమూహము, నీరుకుప్ప: చూ, నీరు. 1.

ఆపరేషను. ఆం. 1. వ్యాపారక్రియ; 2 శస్త్రచికిత్స.

ఆపవనము. సం వి. అ. న. కాఁగు: చూ, పాత్రము. 6.

ఆపవారుకము. సం. వి. అ. పుం. శిల, రాయి: చూ, రాయి.

ఆపసోపాలుపడు. ద్వ. అ. క్రి. ఉస్సురసురను "వీఁడు అలసి ఆపసోపాలుపడుచున్నాఁడు." తాపమునం దగు ధ్వన్యనుకరణక్రియ: చూ, హాహాహా.

ఆపస్తంభస్మృతి. ఆం. మూలస్మృతులు పదునెనిమిదింటిలో నొకటి: చూ, స్మృతులు.

ఆపస్సు. సం. వి. స్. న. నీరుకుప్ప: చూ, నీరు. 1.

ఆపాటున. దే అవ్య ఉన్నట్టుండి: చూ, దబ్బాటు.

ఆపాతము. సం. వి. అ. పుం. 1. పడుట: చూ, పతనము; 2. అవలీల, తేలిక: చూ, లాఘవము; 3. తత్కాలము, అకాత్తు: చూ, దబ్బాటు.

ఆపాతలిక. ఛా. వైతాళీయజాతివృత్తములలో నొకటి. ఇందు పెుందటిపాదమున నాలుగులఘువులును నొక భగణ, గగములును, కడమపాదమునందు నెనిమిది లఘువులు నొక భగణము, గగము గలిగి, పెుందటిపాదమున యేడింట, కడమ పాదమున తొమ్మిదింట యతిగల వృత్తము: చూ, వృత్తము. 1.

ఆపాదకము. సం. విణ (అ. ఆ. అ.) కలిగించునది: చూ, ఉపపాదకము.

ఆపాదనము సం. వి. అ. న. కలిగించుట: చూ, ఉపపాదనము.

ఆపాదించు. సం స. క్రి. సృష్టిచేయు: చూ, సృజించు.

ఆపాదితము. సం. విణ. (అ. ఆ. అ.) కలిగింపఁబడినది· చూ, ఉత్పాదితము.

ఆపాదిల్లు సం అ. క్రి. జన్మించు: చూ, పుట్టు. 2. (ప్రే. ఆపాదించు.)

ఆపానము. సం. వి. అ. న. 1. అనేకులు గుంపుఁగూడి వ్యాపారముచేయుచోటు; 2. అనేకులు కల్లు త్రాగెడిచోటు: చూ, పానగోష్ఠిక.

ఆపితము. సం. విణ. (అ ఆ అ.) పొందఁబడినది: చూ, ప్రాప్తము 1.

ఆపీడము సం. వి. అ. పుం 1. అదుముడు: చూ, పీడనము; 2. శిరోభూషణము, సిగ నిడిన పూలదండ: చూ, భూషణము. 2; 3. గోడ బయటికి వచ్చిన గృహదారువిశేషము.

ఆపీడితము. సం. విణ. (అ ఆ. అ.) నలపఁబడినది.

ఆపీతము సం. విణ. (అ. ఆ. అ.) 1. త్రాగఁబడినది; 2. అత్యల్పము, మిక్కిలి కొంచెము: చూ, స్వల్పము; 3. భేదము: చూ, వేఱుపాటు. 1; 4. పీతవర్ణమైనది: చూ, వర్ణము. 6.

ఆపీనము. సం. వి, అ న. పాలచేత నిండియుండునది, ఊధము: చూ, పొదుఁగు.

ఆపు. దే. స. క్రి. ఆపుచేయు: చూ, ఉత్తంభించు.

ఆపుచేయు. దే. స. క్రి. —పై—

ఆపుఁడు. సం. వి. అ. పుం. అష్టవసువులలో నొకఁడు: చూ, వసువులు.

ఆపూతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అంతట పరిశుద్ధమైనది; 2. కొంచెము పరిశుద్ధమైనది.

ఆపూపికము. సం. వి. అ. న. రూ-అపూపము, అప్పచ్చి: చూ, భక్ష్యము.

ఆపూపికుఁడు. సం. విణ (అ. ఆ. అ.) పిండివంటలు చేయువాఁడు లేక అమ్మువాఁడు: చూ, భక్ష్యంకారుఁడు.

ఆపూప్యము. సం. వి. అ న. అన్నము: చూ, పాదము. 1.

ఆపృక్తము సం. వి. అ. న. అంతట కలిసినది

ఆపృచ్ఛనము. సం. వి. అ. న. చుట్టములులోనగు వారిని ఆలింగనాదులచేత సంతోషపఱచుట; యాత్రాదులయందు బంధువులు లోనగువారి యాజ్ఞఁ బడయుట. (అని కొందఱు), ఆనందనము: చూ, సభాజనము.

ఆపె. ద్వ. స ఏ. (ఆ + అప.) రూ-ఆమె: చూ, ఆకె.

ఆపేశలము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అంతట మృదువైనది; 2. కొంచెము మృదువైనది.

ఆపోసనము. వై. వి.=ఆపోశనమ్. రూ-అపోసనము-అపోసానము: చూ, శుద్ధాచమనము.

ఆపోక. దే. వి. తనివి: చూ, తృప్తి.

ఆపోక్లీబములు. పా. జన్మలగ్నమునకు 3-6-9-12 రాసులు.

ఆపోగండఁడు. సం. వి. అ. పుం. 1. పొట్టివాఁడు: చూ, వామనుఁడు 2; 2. పాలపాపఁడు: చూ, శిశువు; విణ. 3. భయశీలుఁడు: చూ, పిఱికి; 4. వళులు గలవాఁడు: చూ, రూ-అపోగండఁడు; 5. చొట్టపోయిన శరీరముగలవాఁడు: చూ, లేవఁజాలనివాఁడు.

ఆపోవు. దే. అ. క్రి. (ఆదట + పోవు) ఆదట పోవు: చూ, తృప్తిపడు.

ఆపోవుట. దే. వి. తనివి: చూ, తృప్తి.

ఆపోవువాఁడు. దే. వి. తృప్తిపడువాఁడు, ఆప్యాయితు: చూ, తనియువాఁడు.

ఆపోశనము. సం. వి. అ. న.=ఆపోసనము: చూ, శుద్ధాచమనము.

ఆపోశనించు. సం. స. క్రి. ఆపోశనము చేయు: చూ, వారుచు.

ఆపోసనము. వై. వి =ఆపోశనమ్. ఆచమనము, రూ-ఆపోసనము, అపోసానము: చూ, శుద్ధాచమనము.

ఆపోసము. వై. వి.=——వై.——

ఆప్తము. సం. విణ. (అ ఆ. అ.) 1. పొందఁబడినది: చూ, ప్రాప్తము. 1; 2. ఆప్తమైనది; 3. సత్యమైనది: చూ, సత్యము. 5.

ఆప్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. కలిమి: చూ, సంపత్తి. 1; 2. చెలిమి: చూ, స్నేహము. 1.

ఆప్తుఁడు. సం. వి. అ. పుం. 1. చెలికాఁడు: చూ, స్నేహితుఁడు. 1; 2. అయ్యవారు, పవిత్రమయినవాఁడు, అమలుఁడు: చూ, మహనీయుఁడు.

ఆప్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. నీటికుప్ప: చూ, నీరు. 1; 2. నీటఁ బుట్టిన సమస్తవస్తువులు; 3. చెంగల్వకోష్టు*: చూ, పారిభాష్యము; 4. క్షౌద్రము, తేనె: చూ, మధువు. 5.

ఆప్యాయనము. సం. వి. అ. న. 1. తనివి: చూ, తృప్తి; 2. సంతోసము: చూ, సంతోషము; 3. బంధువులు చేరుట: ఆప్యాయము

ఆప్యాయము. సం. వి. అ. న. బంధువులు చేరుట: ఆప్యాయనము

ఆప్యాయానము. సం. వి. అ. న. మంచిపుడోలి: చూ, పాలకి.

ఆప్యాయిత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) ఆపోవువాఁడు: చూ, తనియువాఁడు.

ఆప్యాయితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తృప్తిపడినవాఁడు: చూ, తనిసినవాఁడు.

ఆప్రిక్క. దే. వి: చూ, అదిక్క.

ఆప్రిచ్ఛనము. సం. వి. అ. న. ఒకానొకనిమునకు వచ్చిన చుట్టమును జూచునప్పుడు కలిగిన సుఖానుభవము. (రూ-ఆప్రిచ్ఛన్నము.)

ఆప్రిపదీనము. సం. విశే. (అ. ఆ అ.) పాదాగ్రము కప్పియుండు చీర: చూ, వస్త్రము.

ఆప్లవము. సం వి. అ. పుం. అభిషవము, మునక: చూ, స్నానము 1 (రూ-ఆప్లావము.)

ఆప్లావము సం. వి. అ. పుం స్నానీకవ్రతము

ఆప్లుతుఁడు. సం విశే (అ. ఆ. అ) 1 వేదము నదివిన వెనుక వేరొక యాశ్రమమునుపొందక వ్రతయుక్తుఁడై తీర్థస్నానశీలుఁడై యుండు బ్రహ్మచారి: చూ, స్నాతకుఁడు; 2. స్నానము చేసినవాఁడు: చూ, స్నాతుఁడు.

ఆఫలోదయకర్మ. సం. వి. అ పుం ఫలముకలిగెడు వఱకు పనిచేయువాఁడు.

ఆఫీసు. ఆం. కచ్చేరి, ఉద్యోగశాల.

ఆఫుల్లము సం వి. అ. న. 1 కొంచెము వికసించినది; 2 అంతట వికసించినది.

ఆఫ్రికా. ఆం. ఖండము లయిదింటిలో నొకటి: చూ, ఖండములు.

ఆబ. దే వి. 1. కనీనిక, కంటిపాపగ్రుడ్డు. "వాని యాబ లణఁగెను": చూ, బిడాలము. 2; 2. కనీనిక, కంటినల్లగ్రుడ్డులోనిప్రతిఫలనము: చూ, తారకము. 1.

ఆబంధము. సం. వి. అ. పుం. 1: చూ, గడ్డకట్టుట; 2. దృఢముగాఁ గట్టుట; 3. నాఁగటికాడికిఁ గట్టెడు పగ్గము: చూ, వల్లె. 2; 4. పశుబంధ రజ్జువు: చూ, వల్లె. 2; 5 చెలిమి: చూ, స్నేహము. 1; 6. ఆభరణము, తొడవు: చూ, భూషణము. 2.

ఆబద్ధము. సం. వి, అ, పుం. అలంకారము, తొడవు: చూ, భూషణము. 2.

ఆబలు. దే. వి. బ. సగ్గపుబీజములు రూ-ఆవలు: చూ, సగ్గపము.

ఆబాదు. పా. జనసంకీర్ణము.

ఆబాధ. సం వి. ఆ స్త్రీ అంగలార్పు: చూ, దుఃఖము.

ఆబాలగోపాలము. పా. చిన్నలు మొదలు పెద్దల వఱకు. (అందఱు.)

ఆబాలవృద్ధము. పా. —పై.—

ఆబిడ. గ్రా స. (ఆ + బిడ్డ.) ఆఁడుది, రూ-ఆబిడె: చూ, అక్క.

ఆబిడె. దే. స. —పై.—

ఆబుకారి. ఆం. రూ- అబ్కారి. (ఎక్సైజు.)

ఆబూతి వై వి =ఆభుక్తి "వీని కాబూతి యపడ వేయుదురు.": చూ, పెనుతిండి.

ఆబూతికాఁడు. వై. విశే. తిండిపోతు: చూ, భిక్షుకుఁడు.

ఆబూరు. అన్యదే శ గౌరవము "నీవు చెప్పిన పనిచే ఆబూరు దక్కదు." (వా.): చూ, మర్యాద. (ఆబోరు- ఆబోసు. వా.)

ఆబ్కారి. ఆం రూ-ఆబుకారి

ఆబ్దికము సం. వి. అ న. గద్దినము. మృతినొందిన వారికి ప్రతి వత్సరమునఁ జేసెడి కర్మము: చూ, సాంవత్సరికము.

ఆభ. సం వి ఆ స్త్రీ. కాంతి: చూ, వెలుతురు 1.

ఆభరణము, సం, వి, అ, న, 1. తొడవు: చూ, భూషణము. 2; ఆం, 2. అలంకారము లయిదింటిలో నొకటి: చూ, భూషణము. 2. (చూ, అనులేపనము.)

ఆభాణకము. సం వి. అ. న 1 చక్కఁగా మాటలాడుట: చూ, సంభాషణము; 2. బంధుమిత్రులతో మాటలాడుట.

ఆభాసము. సం వి అ పుం. 1. ప్రకాశము: చూ, వెలుఁగు. 3; 2. కాంతి: చూ, వెలుతురు. 1; 3. ప్రతిఫలనము, మాఱురూపము తోఁచుట: చూ, ప్రతిబింబము, 1.

ఆభాస్వరము. పా. అఱువదినాలుగు భాస్వరదేవతలు.

ఆభిజాత్యము. సం. వి. అ. న. అభిజాతభావము.

ఆభినివేశము. అం. మానసికపూజాకుసుమములు పదునాఱింటిలో నొకటి: చూ, మానసికపూజాకుసుమములు.

ఆభిముఖ్యము. సం. వి. అ. న. అభిముఖభావము, అభిముఖముగా నుండుట.

ఆభిషువు. సం. వి. అ. పుం. రూ—ఆభీషువు. కిరణము: చూ, మయూఖము. 1.

ఆభీరపల్లి. సం. వి. ఈ. స్త్రీ. గొల్లపల్లె: చూ, దేశము.

ఆభీరము. సం. వి. అ. పుం. ఒకానొక దేశము. చూ, దేశము.

ఆభీరి. సం. వి. ఈ. స్త్రీ. 1. గొల్లది: చూ, మహాశూద్రి; 2. గొల్లవానిభార్య: చూ, మహాశూద్రి; అం. 3. పంచమజభాషలుపదింటిలో నొకటి: చూ, భాష. 1

ఆభీరిక. అం. మాళవకైశికిజభాషలు పదుమూఁడింటిలో నొకటి: చూ, భాష. 1

ఆభీరుఁడు. సం. వి. అ. పుం. 1. గొల్లవాఁడు: చూ, మహాశూద్రుఁడు; 2. నాపితుఁడు, ఓడవాఁడు: చూ, సంగు.

ఆభీలము. సం. వి. అ. న. 1. కష్టము, బాధ: చూ, దుఃఖము; 2. భయానకరసము, నవరసములలో నొకటి: చూ, రసములు; విణ. 3. భయమును పుట్టించునది: చూ, ఉదగ్రము.

ఆభీలుఁడు. సం. వి. అ. పుం. నీటిఱేఁడు: చూ, వరుణుఁడు. 1.

ఆభీషువు. సం. వి. ఉ. పుం. 1. కిరణము, కళ: వెలుతురు 1; 2. త్రాడు: చూ, పాశము 1.

ఆభుక్తి. సం. వి. ఇ. స్త్రీ.=చూ, అభుక్తి.

ఆభుగ్నము. సం. విణ. (అ. ఆ. అ) కొంచెము వంకరైనది; అం. 2. పక్షిక్రియలయిదింటిలో నొకటి: చూ, పక్షిక్రియలు.

ఆభూషితము. సం. విణ. (అ. ఆ. అ) అంతట లేక కొంచెము భూషింపఁబడినది.

ఆభోగము. సం. వి. అ. పుం. 1. వస్తువులయొక్క—గాని గుణములయొక్క—గాని నిండు: చూ, పరిపూర్ణత; 2. ప్రయత్నము, పూనిక: చూ, యత్నము; 3. వరుణుని ఛత్రము: చూ, ఛత్రము.

ఆమ్. సం. అవ్య. ఒకఁడు చెప్పినదాని నంగీకరించుట: ఆమ.

ఆమ. సం. అవ్య. 1—చూ.—; 2. అవునా, కాదా; 3. తెలిసి అవునని ఒప్పుకొనుట.

ఆమండము. సం. వి. అ. పుం.=ఆముదము. ఏరండము * (కన్న—నాముడగిడ.) చూ, వ్యాడంబకము (గూ—అమండము)

ఆమండితము. సం. విణ. శృంగారింపఁబడినది, అలంకృతమైనది.

ఆమంత్రణము. సం. వి. అ. న. 1.=ఆమతి. ఆహ్వానము, పిలుపు: చూ, సంబోధనము; 2. మిత్రములు మొదలగువారిని అతిథిగవారులచే సంతోషపఱచుట: చూ, సభాజనము; 3. యాత్రాదులయందు బంధువులలోనగువారి యనుజ్ఞఁబడయుట: చూ, వీడ్కోలు. 1.

ఆమంత్రించు. సం. స. క్రి. ఆహ్వానించు: చూ, పిలుచు.

ఆమంత్రితము. సం. విణ. (అ. ఆ. అ) పిలువఁబడినది: చూ, ఆవాహితము.

ఆమగంధి. సం. వి. ఇ. స్త్రీ. అపక్వమైన మాంసాదుల గంధముగలది, ఉడకని మత్స్య మాంసాదుల కంపుగలవస్తువు: చూ, విస్రము.

ఆమడ. దే. వి. నాలుగుకోసుల దూరము: చూ, యోజనము.

ఆమతి వై. వి.= ఆమన్త్రణమ్. ఆహ్వానము: చూ, సంబోధనము.

ఆమతించు. వై. స. క్రి. 1. ఆహ్వానించు. "ఈ రాజులఁబిల్వఁ బంపుము ధరాసురసంఘము నామతింపుము." భార. అర. 6.అ: చూ, పిలుచు; 2 వైకసేయు. "గీ ఓలిఁదగుచోట్ల వారిఁగూర్చుండఁబెట్టి, తమ్మలమ్ములు మంచి గంధములు జింక, పొక్కిలియుఁ గప్పురము గంధపొడిమొదలగు, మంచిసరకులచే నామతించియంత" అచ్చ. బాల,కాం. 166. చూ, పూజించు.

ఆమతింపు. వై వి.=ఆమన్త్రణమ్ ఆహ్వానము, పిలుపు. చూ, సంబోధనము.

ఆమతిలు. వై. అ. క్రి ఒప్పించు. చూ, పుట్టు 2. "ఇంపామతిలంగనిల్వ" య. 1, ఆ.—(రూ-ఆమతిల్లు.)

ఆమతిల్లు. వై. అ. క్రి. రూ.—వై.—

ఆమద్రవ్యములు. పా. పాత్త్రయందుంచు బియ్యము, కూరలు, తాంబూలము, దక్షిణ మొదలగు వస్తుసముదాయము. (పాత్త్రగ.)

ఆమనస్యము. సం వి. అ. న. 1. రూ-అమానస్యము, ప్రసవవేదన: చూ, బిడ్డకట్టు; 2. వంత: చూ, దుఃఖము.

ఆమని. దే. వి. 1. వసంతఋతువు=చైత్త్రవైశాఖమాసములు, నవకారు, పూఁదఱి, పువ్వుసమయము. ఒకఋతువు: చూ, మాసద్వయము; 2. గ్రీష్మఋతువు=జ్యేష్ఠఆషాఢమాసములు, వెట్టకారు, ఒకఋతువు: చూ, మాసద్వయము; 3. ఉత్సవము. చూ, పండుగ. 2; 4. పండ్లగొలుక్కువృద్ధి: చూ, ఫలసమృద్ధి; 5. మిక్కిలి సంపద: చూ, సమృద్ధి; 6. పండినపంట రొయ్యిడిచేయింపెడి తావు, కళ్ళము : చూ, ఖలము. 4.

ఆనుపూర్వకము. సం. వి. అ. న. అనుక్రమము, వరుస: చూ, విధము. 1.

ఆనుబంధము. సం. వి. అ. పుం. 1. స్తోత్రము చేయఁబడుట; 2. అజీర్ణమువలనఁబుట్టిన రోగము: చూ, రోగము. 1.

ఆనుబంధుఁడు. సం. వి. అ. పుం. కొడుకు: చూ, పుత్త్రుఁడు. 1.

ఆమము. సం. వి. అ. పుం. 1. తెగులు: చూ, రోగము. 1; 2. ఆమరోగము: చూ, రోగము. 1; విణ. 3. ఉడకనిది: చూ, కచ్చము.1; వై. వి. (1) = ఆవాప. రూ-ఆవము. కుమ్మరివాని ఆమము, కుండలుకాల్చు చోటు: చూ, కావు.

ఆమయము. సం. వి. అ. పుం. తెగులు: చూ, రోగము. 1.

ఆమయాంశము. పా. షష్ట్యంశములలో ముప్పదియేఁవది: చూ, షష్ట్యంశములు.

ఆమయావి. సం. విణ. (న్. ఈ. న్.) తెవులుగొంటు: చూ, వ్యాధితుఁడు.

ఆమరము. సం. వి. అ. న. 1. కురువేరు * : చూ, హ్రీబేరము; 2. అమరావతి, ఇంద్రుని పట్టణము: చూ, దేశము.

ఆమరి. సం. వి. ఈ. స్త్రీ. ఆమరియను ఆఁడుది: చూ, స్త్రీ.

ఆమర్షము. సం. వి. అ. పుం. కోపము : చూ, రోషము.

ఆమలకము. సం. వి. అ. న. 1: చూ, ఉసిరికాయ. ఆమలకి; పుం, న. 2. ఆమలకి, ఉసిరిక *: చూ, త్రిఫలి. 1.

ఆమలము. సం. వి. అ. పుం. అశ్వత్థము * : చూ, రావి.

ఆమలకి. సం. వి. ఈ. స్త్రీ: చూ, ఆమలకము. 1. 2; 3. నేలయుసిరిక*: చూ, భూమ్యామలకి.

ఆమలకీదళము సం. వి. అ. న. అకుపత్త్రి *: చూ, రోమకము.

ఆమవడ. వై. వి. మజ్జిగపులుసులోనగు వానియందు నానవేసిన వడ: చూ, భక్ష్యము.

ఆమాశయము. అం జాఠరికరసములో ఆహారపదార్థములను జీర్ణింపఁజేయు మొదటితిత్తి, అన్నకోశము, కోశములయిదింటిలో నొకటి: చూ, కోశములు.

ఆమిక. వై. వి.=అహమహమిక. రూ-ఆము. నావరము: చూ, మదము. 1.

ఆమిక్ష. సం. వి. ఆ. స్త్రీ. 1 కూకు : చూ, పాలవిఱుగుడు; 2. ఇవురఁగాచిన పాలు, కూర్చిక, జున్ను: చూ, పాలు. 1; 3. ఈనిన అయిదాఱుదినములలోని పాలు: చూ, పాలు.1.

ఆమిత. వై. వి. = ఆమంత్రణమ్. ఆహ్వానము: చూ, సంబోధనము.

ఆమితి. వై. వి.= ఆమంత్రణమ్ —వై.—

ఆమిదము. వై. వి. = ఆముండ. ఏరండతైలము. రూ-ఆముదము. దివ్వెచేమురు: చూ, తైలము. (ఇది విరేచనకారి. చంటిబిడ్డలకు ఉగ్గుగా ఆముదము వాడెదరు. ఉగ్గాముదమునకు చిట్టి ఆముదపు గింజలు శ్రేష్ఠము.)

ఆమిషము. సం. వి. అ. పుం, న. 1. రూ-ఆమిషము. పొలసు: చూ, మాంసము; 2. తనపని చేకూర్చుకొనుటకై యొకనికి రహస్యముగానిచ్చు ధనము: చూ, లంచము; 3. లాభము, ఒదువు: చూ, లాభము. 1; 4. సుఖము, సంతోసము: చూ, సంతోషము; న. 5. కరంజకము, కానుగ *: చూ, కాదఘ్నము; విణ. (అ. ఆ. అ.) 6. అనుభవింపఁదగిన వస్తువు; 7. పన్ను: చూ, సిస్తు. 1; 8. ఆస, కోరిక: చూ, వాంఛ; విణ.9 చేక్కఁదనము మొదలయినది.

ఆమిషాశి. సం. వి. ఇ. పుం, న్. విణ. మాంసము ను దినువాఁడు: చూ, రక్కసుఁడు.

ఆమిషి. సం. వి. ఈ. స్త్రీ. 1. జటామాంసి *: చూ, మాంసి. 1; 2. ఒకరోగము : చూ, రోగము. 1.

ఆమీలనము. సం. వి. అ. న. కొంచెము కన్నుమూయుట.

ఆమీలితము. సం. వి. అ. పుం. కొంచెము కన్నుమూయఁబడ్డది.

ఆమీవత్కము. సం. వి. అ. న. దేవదారు * : చూ, సూక్ష్మదారువు.

ఆమీషము. సం. వి. అ. న. రూ- ఆమిషము. పొలసు: చూ, మాంసము.

ఆము. సం. వి. అ. న. 1.= ఆమిక. మత్తు: చూ, మదము. 1; వై. వి. (1)= అహమ్. గర్వము: చూ, హంకారము; (2)= అహమ్. మత్తు: చూ, మదము. 1.

ఆముకవియు. దే. అ. క్రి. (అలము + కవియు.) క్రమ్ము: చూ, వ్యాపించు.

ఆముకొను. దే. అ. క్రి. (అలము + కొను.) —వై.—

ఆముక్తమాల్యద. పా. శ్రీకృష్ణదేవరాయలు రచించిన యాముక్తమాల్యదను పెద్దనార్యుఁడు రచించినట్లు వాద ప్రతివాదములు కలవు; రాజరాజనరేంద్ర పట్టాభిషేక సంచిక. 177. పుట.

ఆముక్తము. సం. విణ. (అ. ఆ. అ.) కట్టఁబడినది (వస్త్రము.): చూ, వస్త్రము; 2. తొడుగఁబడినది (కవచము.) : చూ, బొందడము; 3. భోగించి విడిచినది.

ఆముఖము. సం. వి. అ. పుం. చెప్పుట : చూ, ప్రస్తావము. 2.

ఆముత్రికము. సం. విణ. (అ. ఆ. అ.) పరలోక సంబంధమయినది: ఆముష్మికము.

ఆముదపుచెట్టు. ద్వ. వి. (కన్న-హారుకుగిడ.) *: చూ, వ్యడంబకము.

ఆముదపుగింజలశుద్ధి. వా. ఆముదపుపప్పు సేవా శ్రములకు శుద్ధిచేసినట్లు చేయవచ్చును. లేదా కొబ్బరికాయనీళ్ళలో నుడకఁబెట్టిన శుద్ధియగును.

ఆముదపుపిండి. వా. చెఱుకు, అల్లము, పసుపు, మిర్చి, వంగ, అరఁటి, తమలపాకులు మొదలగు సస్యములకుపయోగము. పశువులకొమెరువు కలిపివేసిన శ్రేష్ఠము.

ఆముదము. వై. వి. 1.= ఏరండము: చూ, తైలము; 2. ఆముదపుగింజలు: ఆముదములు, ఆముదాలు.

ఆముదములు. వై. వి. బ. ఆముదపుగింజలు: చూ, ఆముదము. 2.

ఆముదాలు. వై. వి. బ.—వై.—

ఆముదాలవలస. వా. దంతవక్త్రుని కోటగల ముఖ గాలవలసయను గ్రామ విగ్రామమునకు సమీపమునమున్నది; కళింగదేశ చరిత్ర. 190. పుట.

ఆముష్మికము. సం. విణ. (అ. ఈ. అ.) పరలోకసంబంధమైనది: చూ, ఆముత్రికము.

ఆముష్యాయణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ప్రసిద్ధులుఁడైన తండ్రివలనఁ బుట్టినవాఁడు, అంగములతో వేదముఁ జదువుకొన్నవాఁడు: చూ, సజ్జనుఁడు.

ఆమూలము. సం. క్రి. విణ. కడవెళ్ళ: చూ, మూలమట్టు.

ఆమూలాగ్రము. సం. అవ్య. అడుగుమొదలు కొనవఱకు: చూ, సమూలము.

ఆమృదితము. సం. వి. అ. న. 1. చక్కఁగా తొక్కఁబడ్డది; 2. కొంచెము తొక్కఁబడ్డది.

ఆమృష్టము. సం. వి. అ. న. 1. చక్కఁగా తోమఁబడినది; 2. కొంచెము తోమఁబడినది.

ఆమె. ద్వ. స. ఏ. (ఆ + అవు.) తత్సతి. రూ- ఆపె: చూ, ఆక.

ఆమెత. వై. వి. 1.= ఆమంత్రణమ్. ఆహ్వానము. రూ-ఆమిత: చూ, సంబోధనము; 2. ఉత్సవము: చూ, పండుగ. 2; 3. ఆతిథ్యము, విందు, పగలను భోజనాదికముచే ఆదరణచేయుట. "పేటికు మ్మొదలకా మెతలు పెట్టి." ర. సి. 4, ఆ. చూ, విందు. 2.

ఆమేరసింగగ్రామము. శా. స్వేతకాధిష్ఠానవాసియు, సకలకళింగాధరాజైన ఇంద్రవర్మదేవుని రాజ్యములో నొక గ్రామము. ఈ గ్రామమును ఇంద్రవర్మదేవుఁడు తన యశోపుణ్యాభివృద్ధికై జాతుకర్ణస గోత్రుండగు చండస్వామి యను బ్రాహ్మణునకు దానముచేసెను; 18. ఇంద్రవర్మదేవుని తామ్రశాసనము కళింగదేశ చరిత్ర. 85. పుట.

ఆమోద. సం. వి. ఆ. స్త్రీ. జయంతికి*: చూ, సోమిద.

ఆమోదము. సం. వి. అ. పుం. 1. దూరముగా వ్యాపించెడి పరిమళము: చూ, పరిమళము. 1; 2. చందనము, గంధము: చూ, సుగంధము; 3. సంతోసము: చూ, సంతోషము.

ఆమోది. సం. వి. ఈ. స్త్రీ. 1. కర్పూరాది వాసన: చూ, ముఖవాసన; ఇ. పుం. 2. పదియేడు వత్సరముల యేనుఁగు: చూ, హస్తి.

ఆమోదించు. సం. అ. క్రి. సంతోషించు: చూ, సంతోషించు.

ఆమ్నాతము. సం. వి. అ. పుం. గుంపు: చూ, సమూహము.

ఆమ్నాతుఁడు. సం. వి. అ. పుం. 1. శిక్షింపఁబడువాఁడు: చూ, శిక్షితుఁడు; 2. సద్గుణసంపన్నుఁడు: చూ, సజ్జనుఁడు.

ఆమ్నాతకము. సం. వి. అ. పుం. నల్లగోరంటు*: చూ, గోరంటు.

ఆమ్నాయము. సం. వి. అ. పుం. 1. తొలి వేదు వు: చూ, వేదము; 2. గురుపరంపరాగతమైన యుపదేశము, ఉపదేశము, మంచిమాట: చూ, హితవచనము; 3. సద్గురుపరంపరాగతమైన రహస్యోపదేశము : చూ, సంప్రదాయము; 4. అభ్యాసము: చూ, స్వభావము; 5. కులము: చూ, వంశము; 6. చేదువుకు : చూ, పఠనము.

ఆమ్రము. సం. వి. అ. పుం. రూ-అంబ్రము చూతము, రసాలము *: చూ, మామిడి.

ఆమ్రవణన్యాయము పా. అనేకవృక్షజాతులు గల తోఁటలోఁ గొన్ని మామిడిచెట్లున్నయెడల దానిని మామిడితోఁటయను రీతి.

ఆమ్రసేకపితృతర్పణన్యాయము. పా. మామిడిచెట్టుమొదటనే పితృతర్పణముచేసినచోఁ జెట్లకు నీరుపోసినట్లును పితృతర్పణము చేసినట్లును గూడనగు ననురీతి.

ఆమ్రాతకము. సం. వి. అ. పుం.=అంబాళము నల్లమామిడి *: చూ, మామిడి.

ఆమ్రేడించు సం. అ. క్రి. ద్విరుక్తమగు. "వ. సంయమిశ్వగ తిలకంబుల వికస్వరస్వరంబుల నామ్రేడించు వేదమంత్రపఠనంబుల వలన." పా. 5, అ.

ఆమ్రేడితము. సం. వి. అ. న. 1. రెండు మూఁడుమాఱులు చెప్పఁబడినమాట. సంతోషసంభ్రమములచేత రెండు మూఁడుమాఱులు పలుకబడిన శబ్దము. 2. వ్యాకరణమున—ద్విరుక్తమురియొక్క రూపము.

ఆమ్లకము. సం. వి. అ. పుం. చింత * : చూ, తింత్రిణి.

ఆమ్లఖళము సం. విశ.(అ. ఆ. అ) దప్పళము: చూ, పులుసు. 2.

ఆమ్లదళము. సం. వి. అ. పుం. చింత. * (కన్న-హుణిసె.): చూ, తింత్రిణి.

ఆమ్లపంచక. సం. వి. ఆ. స్త్రీ. పుల్లదంపగ పస *: చూ, దంపరసము.

ఆమ్లపాటలము. సం. వి. అ. న ఆమ్రాతకము, అంబాళము, నల్లమామిడి *: చూ, మామిడి.

ఆమ్లవల్లిక. సం. వి. ఆ. స్త్రీ. కన్యకంటిధాన్యము: చూ, ధాన్యము.

ఆమ్లము. సం. వి. అ. పుం 1.రూ-అంబ్లము: చూ, పుల్లన 1; విశ 2.—దై—; అ. న. 3.బదరామ్ల తింత్రిణీఫలముల ముద్ద: చూ, చింగపండు; 4. రూ-ఆమ్లిక, చాంగేరి *: చూ, పులిచింత.

ఆమ్లలోణిక. సం. వి. ఆ. స్త్రీ చాంగేరి*: చూ, పులిచింత.

ఆమ్లవేతసము. సం. వి. అ. పుం. రూ-అమ్లవేతసము. పుల్లప్రబ్బలి *: చూ, ప్రబ్బలి.

ఆమ్లాతకము. సం. వి. అ. పుం.= అంబాళము. ఆమ్రాతకము, కపీతను, నల్లమామిడి *: చూ, మామిడి.

ఆమ్లానము. సం. వి. అ. పుం. 1. పెద్దగోరంట*. చూ, గోరంట; విశ. 2. అంతటువాడని. 3. కొంచెముబాడినది; 4. నిర్మలమైనది

ఆమ్లి. సం. వి. ఈ. స్త్రీ. భ్రమణిక, పుల్లబచ్చలి (కన్న-హులిబసళె.): చూ, బచ్చలి.

ఆమ్లిక. సం. వి. ఆ. స్త్రీ. రూ-ఆమ్లిక. చింత*: చూ, తింత్రిణి.

ఆయక. ద్వ. వి. (ఆ + అక.) తత్సమ. రూ-ఆయక్క: చూ, అక్క.

ఆయకట్టు హిం. (ఆయము + కట్టు.) 1. ధనమువచ్చుబడియొక్క నిర్ణయము; 2. ఒకతూముక్రింద నీటిచే తడుపుటకు నిర్ణయింపఁబడిన నేల. "ఆయకట్టు రిజిస్టరు." ; 3. గ్రామములోనిధరాయులవిస్తీర్ణము (తెనుఁగువకాయకు.) "చెఱువు ఆయకట్టు." మొ.

ఆయకము. దే. వి, అగాధు: చూ, తొకట్టు

ఆయకశస్త్రాభిక్షుఁడు. సం. వి. అ. పుం. వాఁడి లయాయుధముచేతఁ జీంపఁబడనివాఁడు.

ఆయకాఁడు. మి. వి. (ఆయము + కాఁడు.) కరణములోనైన ఊరి ఉద్యోగస్థుఁడు, కరణము: చూ, పంజీకరుఁడు.

ఆయక్క. ద్వ. వి. (ఆ + అక్క.): చూ, రూ-ఆయక.

ఆయతి. సం. వి. అ. స్త్రీ. సంగీతశ్రుతి జాతివిశేషము: చూ, స్వరము. 2.

ఆయతనము. సం. వి. అ. న. 1. ఇల్లు: చూ, గృహము. 1; 2. వర్తులదేవాలయము: చూ, వేలుపుటెంకి; 3. దేవాలయము: చూ, వేలుపుటెంకి; 4. బౌద్ధాలయము, చైత్యము: చూ, వేలుపుటెంకి; పుం. 5. దేవతరువు * : చూ, రచ్చ; 6. యజ్ఞశాల, చైత్యము: చూ, గృహము. 1; పా. 7. ద్రవపదార్థములకు వేఁడిమి కలుగఁజేసినయెడల(పొందుమార్పు.) ఆయతనము వృద్ధియగును. ఇట్లగుట "వ్యాకోచము." ఉ. తవ్వెడు నేయి కరగించిన హెచ్చును; పేరుకొనఁబెట్టిన తగ్గును. ఇట్లాయతనము తగ్గుట "సంకోచము." అనిపేరు.

ఆయతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. దీర్ఘము నిడివి: చూ, పొడవు. 2; వై వి.= ఆయత్నమ్. ఉత్సాహము, ఆయత్తము: చూ, యత్నము; అం. 2. స్త్రీస్థానకములు మూఁడింటిలో నొకటి: చూ, స్త్రీస్థానకములు.

ఆయతసంప్రదర్శనము. అం. సామపంచకములయిదింటిలో నొకటి: చూ, సామపంచకములు.

ఆయతి. సం. వి. ఇ. స్త్రీ. 1. దీర్ఘము, నిడువు: చూ, పొడవు. 2; 2. కోపమువలనఁ గలిగిన తేజము: చూ, ప్రభావము. 1; 3. రాఁగలకాలము: చూ, భవిష్యత్తు; 4. ఆయము: చూ, వచ్చుబడి, 5 బహుళము, చాల: చూ, విస్తారము. 1; 6. కూడుకొనుట, కూడిక : చూ, సంయోగము; దే. వి. (1). జ్యేష్ఠాదిమాస చతుష్టయము, సంవత్సరమునందు మూఁడవభాగము, కందాయము: చూ, కారు. 1.

ఆయతికాఁడు. మి. విణ. ధనార్జనపరుఁడు, సొమ్ము పోగుచేయువాఁడు.

ఆయత్తము. సం. విణ. (అ. ఆ. అ.)=ఆయతము. లోకువ, పరాధీనము: చూ, వశము. 1.

ఆయత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1 —వై—; 2. ఎల్ల. చూ, సీమ. 1; 3. చెలిమి : చూ, స్నేహము. 1; 4. దినము, అహము : చూ, పగలు.

ఆయత్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఒకరికి లోఁబడినవాఁడు: చూ, పరాధీనుఁడు.

ఆయత్నము. సం. వి. అ. న.=ఆయతము. ప్రయత్నము: చూ, యత్నము.

ఆయది. దే. స. (ఆ + అది.) అశబ్దమునకు అపహాదర్థక ప్రథమైకవచనము: అది రూ-అద్ది-ఆయ్యది.

ఆయన. దే. స. (ఆ + అన.) అతఁడు, ఆమనుష్యుఁడు. వీనియందలి అశబ్దమునకు మహదర్థక పూజ్యైకవచనము: చూ, అతఁడు.

ఆయప. ద్వ. స. (ఆ + అప.) తత్సతి. రూ-ఆయమ: చూ, అక.

ఆయపఱచు. దే. స. క్రి. సాగుబడిచేయు: చూ, సాగుచేయు.

ఆయమ. ద్వ స. (ఆ + అమ.) తత్సతి రూ-ఆయప చూ, అక.

ఆయము. సం. వి. అ. పుం. 1. ఆదాయము: చూ, వచ్చుబడి; 2 భాగధేయము, పన్ను: చూ, సిస్తు. 1; వై. వి. (1) గుఱ్ఱముల చావడి: చూ, వాజిశాల; (2)= ఆయువు, కీలకము: చూ, మర్మము. 1.

ఆయర్లు. దే. వి. అక్కలి: చూ, వాత్సల్యము.

ఆయలె. దే. అవ్య. (ఆ + అ + లెమ్మ.) అనాదరమును దెలుపును. "చ. అలరెఁ బ్రియాళి వార్త ప్రియమాట వసంతముఁ బాడ నప్పుడ, వ్వెలఁది సపత్నిభక్తికిని వేల్పులు మెత్తురు గాన రాగమల్, చలమునఁ దన్నుఁ బాడఁగ వసంతుఁడు తా దయసేసెఁ గాక యా, యలె నిజశక్తినాయనుచు నాపసఁబొం గొదవెట్టె నీసునల్." ఆము. 5, ఆ: చూ, వహేలనము.

ఆయల్లకము. సం. వి. అ. న. ఎడఁబాటు: చూ, విరహము.

ఆయవాగము. వై. వి.=యాయావరః. ధాన్యాదుల యాచన: చూ, యాచన.

ఆయవి. దే. స. తదర్థకామవాద్యావశబహువచనము.

ఆయశ్శూలికుఁడు. సం. వి. అ. పుం. తీక్ష్ణమగు కర్మగలవాఁడు: చూ, తీక్ష్ణకర్మ.

ఆయసము. సం. వి. అ. న. 1. అశ్మసారము, ఇనుము: చూ, లోహము. 1; 2. ఇనుపది: అయోమయము.

ఆయసి. సం. వి. ఈ. స్త్రీ. బచ్చెలి* (కన్న-బసళి.): చూ, బచ్చెలి.

ఆయుస్పాగ్రము. సం. వి. అ. న. పోఁకాలి మొదలు: చూ, ప్రజంఘాగ్రము.

ఆయస్తము. సం. విశే. (అ. ఆ. అ.) 1. కొట్టఁబడినది: చూ, ఆహతము; 2. కోపము నొందినది: అభినీతము; 3. ఉంపఁబడినది: చూ, ఉపహితము; 4. నిశ్చలమయినది: చూ, ప్రసన్నము. 2; 5 తోయఁబడ్డది: చూ, విద్ధము; 6. దుఃఖమునొందినది: చూ, దుఃఖితము; 7. వాఁడి చేయఁబడినది.

ఆయస్తుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కోపగింపఁబడ్డవాఁడు: చూ, రోషణుఁడు

ఆయాతము. సం. విశే. వచ్చినది.

ఆయానము. సం. వి. అ. పుం. అంకుశము: చూ, సృణి.

ఆయామము సం. వి. అ. పుం 1. దైర్ఘ్యము, నిడుపు: చూ, పొడవు. 2; అవ్య. 2. యామము వఱకు.

ఆయాసకరము. సం. విశే. ఆయాసముతో కూడినది.

ఆయాసపడు. మి. అ. క్రి. (ఆయాసము + పడు.) శ్రమపడు, లంపటపడు: చూ, వేసరు. 2.

ఆయాసపాటు మి. వి. అలసట: చూ, శ్రమము. 1.

ఆయాసపెట్టు. మి. స. క్రి. అలపటపెట్టు: చూ, శ్రమపెట్టు.

ఆయాసము. సం. వి. అ. పుం. 1. క్లేశము, లంపటు: చూ, శ్రమము. 1; 2. ఉత్సాహము, కడంక: చూ, యత్నము.

ఆయిటి. దే. వి. బూరుగు*. "ఆ. ఊఁతనీరు చెలఁదినేఁత మూటాయిటి, దూదియెండ పసుపుతొత్తియక్క, గంబు మేను దీని గహిఁ బుణ్యనమ్ముకట, కప్పురంబువెట్టి యుప్పుగొమటు." ఆము. 6, ఆ: చూ, శాల్మలి.

ఆయితపడు. ద్వ. అ. క్రి. (ఆయితము + పడు.) రూ-ఆయిత్తపడు. సిద్ధమగు: చూ, సంతనకట్టు.

ఆయితపాటు. ద్వ. వి. (ఆయితము + పాటు.) రూ-ఆయిత్తపాటు. సన్నసన్నహనము: చూ, సర్వోఘము.

ఆయితపెట్టు దే. స. క్రి. (ఆయితము + పెట్టు.) సిద్ధముచేయు. "సర్వము నాయితపెట్టి." విజ. 2, ఆ: రూ-ఆయిత్తపెట్టు.

ఆయితము. దే. వి, వై. వి 1.=ఆయత్త. సన్నాహము, ఉత్సాహము. రూ-ఆయిత్తము: చూ, యత్నము; విశే 2. ఆయత్తమైనది, రూ-ఆయిత్తము. "గీ. విశద, వ్వాదయుఁడై తలఁచెగ యాయితము చేసి." భాగ. విరా. 3 ఆ: చూ, సిద్ధము. 2.

ఆయితముచేయు. దే. స. క్రి. రూ-ఆయిత్తము చేయు: చూ, సన్నాహముచేయు.

ఆయిత్తపడు. దే. అ. క్రి: చూ, రూ-ఆయితపడు.

ఆయిత్తపాటు. ద్వి. వి: చూ, రూ-ఆయితపాటు

ఆయిత్తపెట్టు. దే. స. క్రి: చూ, ఆయితపెట్టు.

ఆయిత్తము. దే. వి, వై. వి. 1.=ఆయత్త: చూ, రూ-ఆయితము. 1; విశే. 2. ఆయిత్తమైనది: చూ, రూ-ఆయితము.

ఆయిత్తముచేయు. దే. స. క్రి: చూ, రూ-ఆయితముచేయు.

ఆయిదము. వై. వి.=ఆయుధ శస్త్రము. అమ్ము: చూ, బాణము. 1.

ఆయిని. సం. వి. ఈ. స్త్రీ. వచ్చుబడిగల స్త్రీ: చూ, స్త్రీ.

ఆయిన్. సం. వి. న్. పుం. ఆదాయముగలవాఁడు.

ఆయివారము. వై. వి.=యాచనావరః, ధాన్యాదుల భిక్షము. రూ-ఆయవారము: చూ, యాచన.

ఆయీ. వై. వి.=ఆర్యా. పూజ్యురాలు: చూ, స్త్రీ.

ఆయీరితము సం. వి. అ. న. వరుంబడిగలదానిచే చెప్పఁబడినది.

ఆయుఃపరిమాణము. అం. ప్రకాశింపఁజేయఁగూడని పదునొకండుకర్మలలో నొకటి: చూ, ప్రకాశింపఁజేయఁగూడనివి.

ఆయుధము. సం. వి. ధ్. స్త్రీ, అ. న.=ఆయుధము: చూ, బాణము. 1. (ముప్పదిరెండు ఆయుధములు బాణము. 1.కు డఁ జూడనది.)

ఆయుధశాల. సం వి. అ. స్త్రీ. బాణములుంచు ఇల్లు, అంబసాల: చూ, గృహము. 1.

ఆయుధాగారము. సం. వి. అ. పుం. —పై.—

ఆయుధాభ్యాసము. అ. కళ లఱువదినాలుగింటిలో నొకటి: చూ, కళలు.

ఆయుధికుఁడు. సం. విశే. (అ. ఆ. అ) ఆయుధము చేత బ్రదుకువాఁడు: చూ, శస్త్రజీవుఁడు.

ఆయుధీయుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) —పై.—

ఆయుధేంద్రము. సం. వి. అ. న. విష్ణుచక్రము, సుదర్శనము: చూ, బాణము. 1.

ఆయురేఖ. సం. వి. అ. స్త్రీ. జీవితకాల లక్షణము: చూ, లక్షణము. 1.

ఆయుర్దాయము షా. (ఆయుః + దాయము.) మనుష్యులకు 120 సంవత్సరములు పరమాయుర్దాయము. కాని వారివారి ప్రభావాదులచేతను 120 సంవత్సరములకంటె నెక్కువ కాలము జీవించువారరుదుగ నుందురు. ఇది త్రివిధము. 1. అల్పాయుర్దాయము = 32 సంవత్సరముల వఱకు; 2. మధ్యాయుర్దాయము=70 సంవత్సరములవఱకు; 3. పూర్ణాయుర్దాయము = 120 సంవత్సరములవఱకు.

ఆయుర్లక్షణము. సం. వి. అ. న: చూ, ఆయురేఖ.

ఆయుర్వేదము. సం. వి. అ. పుం. 1. రోగచికిత్సాశాస్త్రము: చూ, వైద్యము; అం. 2. విద్యలు పదునెనిమిదింటిలో నొకటి: చూ, విద్యలు.

ఆయువు. సం. వి. స్. న. 1. జీవితకాలము: చూ, వయస్సు; 2. కీలకము: చూ, మర్మము. 1; 3. నెయ్యి. (కన్న-తుప్ప.): చూ, తైలము; అం. 4. ఆయుస్థానము, లగ్నకారకత్వములు పండ్రెండింటిలో నొకటి; (చూ, అష్టమము. 2.): చూ, లగ్నకారకత్వములు; 5. ఎనిమిది, అష్టకము: చూ, దచ్చి.

ఆయుష్కరము. సం. విశే. (అ. ఆ. అ.) ఆయుస్సును వృద్ధిచేయునది.

ఆయుష్కర్మము. సం. వి. న్. న. మంగలిపని; చూ, ముండనము.

ఆయుష్మంతము. సం. వి. త్. పుం. 1. విష్కంభాదియోగము లిరువదియేడింటిలో నొకటి రూ-ఆయుష్మత్తు: చూ, యోగములు; విశే. 2. చిరకాలము బ్రతుకునది: ఆయుష్యము.

ఆయుష్మంతుఁడు. సం. వి. త్. పుం. దీర్ఘాయుష్మంతుఁడు: చూ, పూర్ణాయుర్దాయవంతుఁడు.

ఆయుష్మత్తు. సం. వి. త్. పుం: చూ, రూ-ఆయుష్మంతము. 1.

ఆయుష్మాన్. అం. యోగము లిరువదేడింటిలో నొకటి: చూ, యోగములు.

ఆయుష్యము. సం. వి. అ. న. 1. ఆయువు: చూ, వయస్సు; విశే. 2. ఆయువు గలది ఆయుష్మంతము.

ఆయుస్సు. సం. వి. అ. న. 1. రూ-ఆయుష్యము: చూ, వయస్సు; 2. ఆయుస్థానము: చూ, ఆయువు. 4; 3. జీవస్థానము, కీలకము: చూ, మర్మము. 1.

ఆయుస్థానములు. పా. జన్మలగ్నమున కష్టమస్థానమును (అష్టమస్థానమున కష్టమస్థానమును, అనఁగా) తృతీయస్థానమును నయియున్నవి.

ఆయుస్థానాధిపతులు. పా. తృతీయాష్టమాధిపతులు.

ఆయుఃకారకుఁడు. పా. శని.

ఆయెడ. వై. క్రి. అట, అచ్చట: చూ, తత్ర.

ఆయెనా. సముచ్చ అయినదా, అయినచో. (వా.)

ఆయెను. దే. అవ్య. క్రి. అయినది, బహువార్థకము, ఆస.

ఆయోనము. సం. వి. అ. న. పరుంబడికి యజమానత్వము: ఆయోమైశ్వర్యము.

ఆయోమనుఁడు. సం. వి. అ. పుం. పరుంబడికి యజమానుఁడు.

ఆయోమైశ్వర్యము. సం. వి. అ. న: చూ, ఆయోనము

ఆయోగము. సం. వి. అ. పుం. 1. గంధమాల్యాదుల కానుక; 2. మోక్షవిషయమయిన జ్ఞానము, తెలివి: చూ, బుద్ధి; 3. చేష్ట, చేఁత: చూ, పని. 2; 4. తెగులు: చూ, రోగము. 1; 5. మిక్కిలి చుట్టుట, వ్యాకృతము: చూ, ప్రగ. 4; 6. కపటము: చూ, వ్యాజము. 1; 7. ఎడఁబాటు: చూ, విరహము; 8. కఠినప్రయత్నము: చూ, రూ-ఆయోగము. 5; అవ్య. 9. ఉరువలుకు.

ఆయోగుఁడు. సం. వి. అ. పుం. 1. వైశ్యస్త్రీకి శూద్రునివలనఁ బుట్టినవాఁడు; 2. భాగ్యవియోగమయినవాఁడు.

ఆయోధనము. సం. వి. అ. న. 1. జగడము: చూ, యుద్ధము; 2. చంపుట: చూ, వధము.

ఆర. సం. వి. ఆ. స్త్రీ. 1.=ఆరె. మాదిగవాని సూది. రూ-ఆరె ఎడారె: చూ, చర్మభేదిక; దే. అవ. (1) సంబోధనమునందు వచ్చెడి ఆగమము. "రాములార." మొ.

ఆరంగుపువక్క. దే. వి. మేలగు ఒకవిధమయిన వక్క, పూగఖండము: చూ, వక్క.

ఆరంగము. దే. వి. —పై.—

ఆరంజోతి. వై. వి.=అరుంధతి. వశిష్ఠుని భార్య. "క. చీరచెఱంగులు ముడియిడి, కూరిమి చిటికెనలు పట్టికొనఁ గూరిచి తా, రారంజోతిని గను నిం, పారఁగ మ్రొక్కించి గప్పు డాలిఁగ మగనిన్." నీలా. 3, ఆ: చూ, నక్షత్రము. 1.

ఆరంబము. వై. వి. 1.=ఆరంభమ్. ప్రయత్నము: చూ, యత్నము; 2. = ఆరంభమ్. ప్రారంభస్థానము: చూ, మొదలు. 4.

ఆరంబించు. వై. వి.=ఆరంభించు. తలపెట్టు: చూ, యత్నించు.

ఆరంభము. సం. వి. అ. పుం.=ఆరంబము. 1; 2. —పై.—; 3. గర్వము: చూ, పొంకారము;

4. తొందఱపాటు: చూ, సంభ్రమము. 1; 5. చొప్పుట: చూ, వధము; 6. చెప్పుట: చూ, ప్రస్తావము. 2.

ఆరంభశూరత్వము. పా. ప్రారంభమున శౌర్యము గనుపుట.

ఆరంభించు. సం. అ. క్రి.=ఆరంభించు తలపెట్టు: చూ, యత్నించు.

ఆరకాటి. దే. వి. ఓడనడపువాఁడు, నావికుఁడు: చూ, సరంగు.

ఆరకాఁడు. దే. వి. కృషీవలుఁడు, కమతకాఁడు: చూ, వ్యవసాయి.

ఆరకూటము. సం వి. అ. పుం, న. పిత్తలము ఇత్తడి: చూ, లోహము 1.

ఆరక్తమూల. సం. వి. ఆ. స్త్రీ దాసనము*: చూ, హయజీవనహారకము.

ఆరక్షము. సం. వి. అ. పుం. 1. ఏనుఁగుకుంభస్తనముల క్రిందిచోటు, కుంభములసంధి (అని కొందఱు.): చూ, హస్తి; విణ. 2. రక్షింపఁదగినది.

ఆరక్షుఁడు. సం. వి. అ. పుం. 1.=ఆరకుఁడు. బంటు: చూ, తలారి; 2. దక్షిణనాయకుఁడు, జేముఁడు: చూ, యముఁడు; 3. రక్షింపఁదగినవాఁడు, అవిత: చూ, రక్షకుఁడు.

ఆరగించు. వై. స. క్రి.1.=ఆహరించు. తిను, భుజించు: చూ, సాపడు; 2. పానముచేయు: చూ, త్రాగు.

ఆరగింత. వై. వి.=ఆహారః. ఆహారము, తిండి, సాపడుట: చూ, సాపాటు.

ఆరగింపు. వై. వి.=ఆహారః—వై.—

ఆరఁగూరుట. దే. వి. లెస్సగా నమరుట, క్షేమయుక్తము. "సీ. బాలార్క బింబంబులో నారఁగూరిన యంధకార మవ." పారిజాతాపహరణము: చూ, లెస్స. 2.

ఆరగ్వధము. సం. వి. అ. పుం. కర్ణికారము, రేల*: చూ, రేల.

ఆరఘట్టము. సం. వి. అ. పుం. 1. నూతినుండి నీళ్ళు వెలుపలికిఁ దెచ్చుట కేర్పఱచిన యంత్రవిశేషము, ఏతాము: చూ, తలము. 2; 2. లోఁతుగల నూయి. (సీతకాపురము - పెద్దాపురము - రాజమహేంద్రవరము మున్నగుస్థలములందలి నూతులు.) "శృంగాపురపు చేంతాళ్ళు ఆరఘట్టముల కుపయోగింతురు." : చూ, నుయ్యి.

ఆరజము. సం. వి. అ. పుం.=ఆరజేము. అవజము, ఢంక, డంగురము, వీరణము: చూ, వీణె.

ఆరజేము. దే. వి. 1.=ఆరజమ్.—వై.—; 2. అవ్యక్తమధురధ్వని. "పావురము లారజేంబులు పలుకుచోట." స్వా. 3, ఆ. 110: చూ, స్వరము. 2; 3. ఇంపు, అందము. "గీ. తుణ్యాచిహ్నంబు లఘుసంబున ఘటింప, సిగ్గువడుగాని కరనఖశిఖరలసిత, జాతి నూత్నక్షతాంకముల్ సమ్మతించు, నారజేమిమీతి యాదుర్వేహారహారి" పాండు. 3, ఆ: చూ, సౌందర్యము; విణ. 3. కలకలము, గుంపునఁ బుట్టిన పెద్దమ్రోఁత. "రగడ. ఇంతి పావురపురొద యేల వినె నారజేము." స్వా. 3, ఆ. 84: చూ, స్వరము. 2; 4. ఒప్పిదమైనది, మనోజ్ఞము. "సీ. నైక సడల్చి యారజేపుఁ బైఁటఘటించి యదిమేలొ యిదిమేలొ యనుచు నడుగు." శశాం. 2, ఆ: చూ, రమ్యము. 3.

ఆరట. దే. వి. వేడుకగా తిరుగుట, వాహ్యాళి: చూ, విహారము. 1.

ఆరటపడు. ద్వ. అ. క్రి. (ఆరటము + పడు.) తపించు: చూ, సంతాపించు.

ఆరటపాటు. ద్వ. వి: చూ, ఆరట.

ఆరటపెట్టు. దే. స. క్రి. (ఆరటము + పెట్టు.) పరితపింపఁజేయు.

ఆరటము. దే. వి. 1. రూ-అరాటము: చూ, సంతాపము; 2. గూ-ఆరాటము. విరహాత్యాసనము: చూ, దుఃఖము

ఆరటించు. దే అ క్రి. పరితపించు, గురపిల్లు: చూ, సంతాపించు

ఆరట్టజము. సం. వి. అ. పుం. ఆరట్టదేశపుగుఱ్ఱము: చూ, హయము

ఆరట్టము. పా హిందూదేశముయొక్క పశ్చిమోత్తరమున నుండు ఒకానొక దేశము: చూ, దేశము.

ఆరడము. దే. వి. పూనిక: చూ, యత్నము.

ఆరడి. వై. వి రూ-అఱడి. దూఱు : చూ, నింద 1.

ఆరడిసేయు. వై స. క్రి. దూఱు చూ, నిందించు.

ఆరణపక్కి. వై వి. కహ్వము, కొక్కెరము : చూ, బకము.

ఆరణి సం. వి ఇ. పుం 1. కుక్కుటము: చూ, కోడి; 2 ఆవర్తము: చూ, నీటిసుడి.

ఆరణ్యకాండ అం. రామాయణకాండలేడింటిలోనొకటి: చూ, కాండలు.

ఆరతి సం వి. ఇ. స్త్రీ. 1. ఊఱట : చూ, విశ్రాంతి. 2; వై. వి. (1)= ఆరాత్రికమ్. నీరాజనము: చూ, రూ- హారతి.

ఆరనాళకము సం. వి. అ. న. కడుగు : చూ, శుక్తము. 1.

ఆరనాళము. సం. వి. అ. న.—పై.—

ఆరబము. వై. వి. 1. సస్యము "అకేడునకవానల్ కల్గకమాని వారబము లెండంజొచ్చె." వి, పు. 2, ఆ. 166: చూ, సస్యము; 2.=ఆరంభమ్. పూనిక: చూ, యత్నము; 3.=ఆరంభమ్. ప్రథమము: చూ, మొదలు. 4.

ఆరబ్ధము. సం. విశ. (అ. ఆ. అ.) ఆరంభింపఁబడినది: చూ, ప్రారబ్ధము. 2.

ఆరభటము. సం. వి. అ. పుం. ధ్వని : చూ, స్వరము. 2.

ఆరభటి. సం. వి. ఈ. స్త్రీ. 1. రూ-ఆర్భటి —పై.—; 2. ఒకానొకవృత్తి. (ఇవి నాలుగు.—కైశికి, ఆరభటి, సాత్వతి, భారతి.): చూ, వృత్తులు; 3 ప్రౌఢిమము, విజ్ఞానము: చూ, సామర్థ్యము. 1.

ఆరభటుఁడు. సం. వి. అ. పుం. పెక్కుకలుకాండ్రతోఁబోరెడి గొప్పవాఁడు : చూ, భటుఁడు. 1.

ఆరభి. సం. వి. ఇ. స్త్రీ. ఒకానొకరాగము: చూ, స్వరము. 2.

ఆరము. సం. వి. అ. పుం. అగ్ని: చూ, నిప్పు.

ఆరయు. దే. స. క్రి. 1. రూ-అరయు. అన్వేషించు: చూ, వెదకు; 2. రూ-అరయు, వివరించు: చూ, విచారించు. 1.

ఆరయుట. దే. వి. రూ-అరయుట. అన్వేషణము: చూ, వెదకుట.

ఆరవము. సం. వి. అ. పుం. రూ- ఆరావము. ధ్వని: చూ, స్వరము. 2.

ఆరాచి. సం. వి. ఇ. స్త్రీ.=తూఁచు త్రాసు: చూ, త్రాసు(ఇందు ఆధారము (ఫల్క్రమ్.) రెండు కొనలకు మధ్య నున్నది. ఆధారమునకును కొనకును మధ్య నుండు భాగము భుజము (ఆరమ్.) అనఁబడును. ప్రతి తులాదండమునకును రెండు భుజములుండును. లక్షణములు.—1. దాని రెండుభుజములును సమానమైన పొడవుకలిగి యుండవలెను. లేనియెడల, అసమానమైన బరువులు సమానముగా నున్నట్టు కనఁబడును. 2. దాని యాధారము, సరిగా దండమధ్యమున నుండి,యచ్చటనే యది త్రేలాడఁదీయఁబడవలెను. 3. దాని యాధారము, ఘర్షణములేక, దండమును మిక్కిలి సులభముగా తిరుగనియ్య

వలెను; లేనియెడల, ఎంతబరువైనను, దండము ను తిరుగునట్లు చేయక, తక్కువభేదములు చూపలేకపోవును. ఘర్షణముతగ్గించుటకు సాధారణముగా, దానియాధారము. "కత్తియం చు" (నైఫ్ యడ్జి) వలె చేయఁబడును.

ఆరాట. దే. వి. రూ-ఆరాటము: చూ, సంతాపము.

ఆరాటపెట్టు. దే. అ. క్రి. తపించు : చూ, సంతాపించు.

ఆరాటము. దే. వి: చూ, రూ-ఆరాటు. వి, పు 1, అ. 147.

ఆరాటించు. దే. అ. క్రి: చూ, ఆరాటపెట్టు.

ఆరాత్. సం. వి. త్. అవ్య 1.=అరతి. సమీపమునందు: చూ, సమీపము. 1; 2. దూరమునందు: చూ, దూరము; 3. అశుభము, కీడు: చూ, హాని. 2; 4. తొడపై భాగము: చూ, ఒడి, 2; 5. అందము : చూ, సౌందర్యము; 6. కల్లమాట: చూ, వితథము.

ఆరాత్రికము. సం. వి. అ. న.= ఆరతి. నీరాజనము: చూ, హారతి.

ఆరాధకుఁడు. సం, విశే. (అ. ఆ. అ.) ఆరాధించువాఁడు, అర్చకుఁడు, పూజకుఁడు : చూ, పూజారి.

ఆరాధన. సం. వి. అ. న. రూ- ఆరాధనము. పూజ: చూ, సపర్య.

ఆరాధనము. సం. వి. అ. న. 1. —పై—; 2. సంతోషము: చూ, సంతోషము; 3. పొందు: చూ, లాభము. 1; 4. వంట: చూ, సూపకారము.

ఆరాధనీయము. సం. విశే. (అ. ఆ. అ.) ఆరాధింపఁదగినది: ఆరాధ్యము.

ఆరాధించు. సం. స. క్రి. సంతసపఱచు: చూ, పూజించు.

ఆరాధితము. సం. విశే. (అ. ఆ. అ.) ఆరాధింపఁబడినది.

ఆరాధ్యము. సం. విశే. (అ. ఆ. అ.): చూ, ఆరాధనీయము.

ఆరాధ్యుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. శైవమతస్థుఁడు; 2. పూజింపఁబడువాఁడు.

ఆరామము. సం. వి. అ. పుం. 1.=ఆరాము. మనుష్యులు వేసి పెంచినతోఁట, ఉపవనము: చూ, వనము. 2, 2 =ఆరాము, ఇంటిదొడ్డి ఆవరణలోని తోఁట: చూ, వనము. 2; 3, ఒక రకపు చేఁప. చూ, మత్స్యము. 1.

ఆరామములు. అం. ద్రాక్షారామము, భీమారామము, అమరారామము, కుమారారామము, క్షీరారామము. (5.)

ఆరామశాకము. సం. వి. అ. న. 1. కన్నీరు: చూ, రోదనము. 2; 2 తోఁటకూర: చూ, మారిషము.

ఆరామశీతల. సం. వి. ఆ. స్త్రీ. గొడపాల *: చూ, దేవ ఁధ.

ఆరాము. వై. వి =ఆరామము: చూ, ఆరామము

ఆరాముఖము. సం. వి. అ. న. ఒకరకపుబాణము: చూ, బాణము. 1; అం. బాణాగ్రములు పదింటిలో నొకటి: చూ, బాణాగ్రములు

ఆరాళికుఁడు. సం విశే (అ ఈ. అ.) అడబాల: చూ, వంటవాఁడు.

ఆరావము. సం. వి. అ పుం: చూ, రూ-ఆరవము.

ఆరికె. దే వి. రూ-అరుక. క్షుద్రమగు సస్యము: చూ, సస్యము. 1.

ఆరితేఱు. దే. అ. క్రి. ధైర్యవంతుఁడగు: చూ, గడికట్టు.

ఆరిమిత్రుఁడు. అం. ద్వాదశరాజమండలములు పండ్రెండింటిలో నొకటి: చూ, ద్వాదశరాజమండలములు.

ఆరియము. వై. వి =చూ, ఆరాసము.

ఆరిరంస. సం. వి. ఆ. స్త్రీ. అంతటు "మింపగల యును అను ఇచ్ఛ: చూ, వాంఛ.

ఆరివేరపుఁదపసి. వై. వి. (ఆరివేరము + తపసి.) నారదుఁడు, ముళ్ళయాటి: చూ, ముని. 1.

ఆరివేరము. సం వి. అ. పుం 1. రేలు* చూ, ఓల; వై. వి. (1) రూ-ఆర్వేరము. కలఁత. "ఎ, గీ. తల్లిదండ్రులకోక మూఁచు, సాపకియ్యండు చెంపగభాగ మనుచు, పంచనాపాటవంబునఁ గొంచుఁ బోయి, యారివేరంబు చేసిన చరణ మున" కాశీ. 5, ఆ. చూ, క్షోభము. 1; (2)=ఆరివీర్య రూ-ఆర్వేరము. పగ: చూ, విరోధము. 1; (3)=ఆరివీర్య రూ-ఆర్వేరము. కలహము: చూ, యుద్ధము.

ఆరు. దే. వి 1. నూఁగరు: చూ, గోమరాజి; అ. క్రి. 2, అంగీకరించు: చూ, సమ్మతించు; 3. నిండు. "విప్రులకు నాహారం బపూపాజ్య పూర్వకమై తిద్దయుఁ దృప్తిగాఁ మనసారం బెట్టి." (మనసారన్=మనఃపూర్తిగా అనుట.) భో. 3, ఆ. (అడఁగారు, ఒప్పారు ఇత్యాదు లయం దిది వ్యాపారమాత్రబోధక మగును.): చూ, మెండుకొను. 3; 4. జన్మించు. "ఉ. కర్ణుఁడా, భూరమణున్ వడిన్ గదిసి ఘోరశరంబులు మేన నింప నా, వ్యారుటయుం దొలంగ నతఁడు." భా. కర్ణ. 3, ఆ: చూ, పుట్టు. 2.

ఆరుఁడు, సం. వి. అ. పుం 1. అంగారకగ్రహ ము: చూ, గ్రహము. 1, 2. కప్పుమేనిగాము, శని: చూ, గ్రహము. 1.

ఆరుక. దే వి: చూ, రూ-ఆరికె.

ఆరుగ. దే. వి. 1. —పై —; బ. 2. ఆరుగ్లు: చూ, ధాన్యము.

ఆరుచు. దే. క్రి: చూ, రూ-అర్చు.

ఆరుగూటు. దే. వి 1. దోషముయొక్క ప్రకట నము. "ఆరుగూటుచేసి నన్నలయించిన వాని దే." క్షేత్రయ: చూ, రద్దు. 2; విశే. 2. దోష ముయొక్క ప్రకటనమైనది: చూ, రద్దు 2.

ఆరుగొండ ద్వ. వి. 1. అగ్గాకము* (కన్న-ఆ రుదిన.) చూ, దొండ; వై. వి. 2=అగ్గాకు. బాల, నల్లగోరంట*: చూ, గోరఁటు.

ఆరుద్రపురుగు వై వి. వాన కురిసి నేల తడి గా నుండునపుడు కలుగునట్టి పట్టువంటి దేహము గల యొకానొక పురుగు. (ఆరుద్ర=ఆర్ద్ర ము.): చూ, పట్టుపురుగు.

ఆరుపు దే. వి 1. ప్రణాదము. రూ-అర్పు: చూ, స్వరము. 2; 2. సింహనాదము, ఏనుఁ గులు మొదలయినవి భయపడుటకై కేకలు వేసెడి ధ్వని. రూ- అర్పు: చూ, స్వరము.2.

ఆరుపోరు దే. వి సంకులరణము. ఎడ తెగని యు ద్ధము చూ, యుద్ధము

ఆరుమూఁడగు. దే. అ క్రి రూ-ఆఱుమూఁడగు గచ్చువిచ్చగు: చూ, వైకల్యగు.

ఆరుమూఁడు. దే. వి. రూ-ఆఱుమూఁడు. గచ్చు విచ్చు: చూ, వైకల్యము.

ఆరురుక్షువు. సం విశే. ఉ. 1. ఎక్క నిచ్ఛగల వాఁడు; 2. మోక్షము నిచ్ఛగలవాఁడు.

ఆరులు. దే. వి. బ. సస్యవిశేషము, ఆరికెదుబ్బు లు: చూ, సస్యము. 1.

ఆరువు. సం. వి అ. పుం. 1. ఒకానొక చెట్టు: చూ, వృక్షము; 2. కర్కటకము, ఎండ్రకా య: చూ, పీత; 3. పంది: చూ, సూకరము

ఆరూఢపతితుఁడు. సం. వి. అ. పుం ఎక్కిపడిన వాఁడు.

ఆరూఢము, పా. ఆరూఢము లెనిమిదివిధములు. 1. లగ్నారూఢము=దీనికే పద మని పేరు; 2. కోశపదము=దీనికే కోశారూఢ మనియు వాడఁబడును; 3. వాహనపదము; 4. మంత్రి

పదము=సుతపదమని వాడుక కలదు; 5. దార పదము; 6. భాగ్యపదము; 7. నృపపదము= దీనికే రాజ్యపద మనియును గలదు; 8. ఉప పదము. వీటిని అష్టపదములందురు. (1 ఏభావ మునకు ఆరూఢము కనిపెట్టవలెనో ఆభావము నకు ఆభావాధిపతి యెన్నవరాశియం దుండునో దాని కన్నవరాశి ఆపేరుగల ఆరూఢమన బడును. 2, ఏభావమునకు ఆరూఢము కనిపెట్ట వలెనో ఆభావాధిపతి ఆభావమందే యున్న యెడల, అదియే ఆపేరుగల ఆరూఢ మనc బడును.)

ఆరూఢమూలము. సం. విణ. (అ. ఆ. అ.) వే ళ్ళూcగా వేరు దిగినది.

ఆరూఢలగ్నము. పా. జన్మలగ్నమునకు జన్మల గ్నాధిపతి యెన్నవయింటయందునో ఆయిల్లు మొదలు అన్నవరాశి ఆరూఢలగ్నమగును. ఉ. ఒకజాతకునకు జన్మలగ్నము కుంభము. కుంభాధిపతి కుంభలగ్నమునకు 12 వ రాశియ యిన మకరమందుండెను. గనుక మకరమునకు 12 వ రాశియయిన ధనుస్సు ఆరూఢమయి నది. గనుక ఆరూఢలగ్నము ధనుస్సు.

ఆరూపకము. సం. అవ్య. రూపకాలంకారము వలెను.

ఆరూపితము సం. అవ్య. తెల్లజిల్లేడు వలెను.

ఆరూఢి. సం. వి. ఇ. స్త్రీ. అధిరోహణము: చూ, ఎక్కుడు. 5.

ఆరె. దే. వి. 1. ఏలుబాలి*: చూ, ధాతకి; వై. వి. 2.=ఆరా. చెప్పులు కుట్టెడు సూది, ఆర: చూ, చర్మ ఛేదిక; 3.=ఆరా. ఆయుధ విశేషము. "వ. పేరెలమిం దలపడిన వీరుల వారెలం జీతి వాలులు వోసినట్లు చేసియు." ఉ, హరి 6, అ: చూ, బాణము, 1; వై. విణ. 4. మరాటివాcడు: చూ, మహా రాష్ట్రుcడు; అవ్య. 5. ప్రశ్నబోధకము: చూ, సెబాసు.

ఆరెకుcడు. వై వి.=అరకుcడు. కలవరి: చూ, గిలారి

ఆరెగోల దే. వి. తోత్రము: చూ, ముల్లుగోల.

ఆరెతీcగ. దే. వి. పానీయవల్లి*: చూ, సువవి కాఫల.

ఆరెపువ్వు. ద్వ. వి. ఏలుబాలి*: చూ, ధాతకి.

ఆరెబొట్టె. ద్వ. వి. కోడి కాలివ్రేళ్ళకు వెనుక తట్టున సూదివలె చుక్కలివాడిగా యుండెడు ఒంటిగోరు.

ఆరెము. దే. వి. 1 అంతరభావ, దారిద్ర్యభావ: చూ, భావ 1; వై. వి. 2.= ఆరెము: చూ, ఆరామము

ఆరెవడ్లు. ద్వ వి. సూదులవంటి తోcకలు గల ఒకరకము వడ్లు, ఆరువలు: చూ, ధాన్యము.

ఆరేవతము. సం. వి అ. పుం. రేల*: చూ, రేల.

ఆరోగణము. వై. వి.=ఆహారగ ఆరోహణ. రూ-ఆరోగిణము: చూ, సాపాటు

ఆరోగిణము. వై. వి.= —వై— (రూ-ఆరోగణము.)

ఆరోగిణచేయు దే. స క్రి. భుజించు: చూ, సాపడు.

ఆరోగ్యము. సం. వి, అ. న. రోగములేక యుండుట: చూ, కల్యత్వము

ఆరోగ్యశాస్త్రము, పా. మానవదేహ మందలి నానావిధభాగముల పనులనుగూర్చియు, విధులను గూర్చియు, ఆరోగ్యస్థితియం దెట్లు ఆయా పనులు నెఱవేర్పcబడునో అట్టిరీతులను గుఱిం చియు తెలుపు శాస్త్రము

ఆరోపణము. సం. వి. అ. పుం. ఆరోపించుట: చూ, రూ-ఆరోపము.

ఆరోపము, సం. వి. అ. పుం.—వై.—: అధిష్ఠానము, ఆరోపణము;-అవ్య. అతి.

ఆరోపించు. సం. స. క్రి. ఆరోపణము చేయు: చూ, పాదుకొట్టు.

ఆరోపితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆరోపింపఁబడినది: చూ, ఉపాహితము; 2. ఎక్కింపఁబడినది.

ఆరోహకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఎక్కెడువాఁడు.

ఆరోహణము. సం. వి. అ. న. 1. ఎక్కుట: చూ, ఎక్కు. 5; 2. నిశ్శ్రేణి: చూ, నిచ్చెన; 3. మొలక: చూ, మొక్క 1; 4. తంతియు, మెట్టు: చూ, సోపానము; 5. =ఆరోగణము: చూ, సాపాటు.

ఆరోహము. సం. వి. అ. పుం. 1. రూ-ఆరోహణము: చూ, ఎక్కుడు. 5; 2. స్త్రీకటిస్థలి*: చూ, మూసేరు; 3. దైర్ఘ్యము, నిడుపు: చూ, పొడవు 2; 4. నితంబము: చూ, పిఱ్ఱ; 5. ఉన్నతి, ఎత్తు: చూ, పొడవు 3; 6. తూము లోనగు వాని కొలఁతవి శేషము; విణ. 7. ఉన్నతము, పొడవయినది: చూ, పొడవు. 2

ఆరోహించు. సం. స. క్రి. అధిరోహించు: చూ, ఎక్కు. 6.

ఆరోహి. సం. వి. ఇ. పుం. సంగీతాలంకార భేదము: చూ, హేతువు 2.

ఆరోహివర్ణగతాలంకారములు. అం. అభ్యుచ్చయము, ఆక్షిప్తము, ఉద్గీర్ణము, ఉద్వాహితము, త్రివర్ణము, నిష్కర్షము, ప్రేంఖితము, బిందువు, విస్తీర్ణము, వేణువు, సంధిప్రచ్ఛాదితము, హాసితము. (12.) (చూ, అలంకారము. 8.)

ఆరోహివర్ణము. అం. వర్ణచతుష్కములో నొకటి: చూ, వర్ణచతుష్కము.

ఆరోహుఁడు. సం. వి. అ. పుం. 1. మావటివాఁడు: చూ, హస్త్యారోహుఁడు; 2. గుఱ్ఱపురౌతు: చూ, రౌతు. 1.

ఆరోహ్యము. సం. వి. అ. పుం. ఏఱు దాఁటు పుట్టి: చూ, దోని. 1

ఆర్జ్యమొసఁగు. అం. వాదన, వివాదాంశముక్కు సారాంశమును అధికారికి మనవిచేయుట.

ఆర్గ్వధము. సం. వి. అ. పుం. రూ-ఆరగ్వధము*: చూ, రేల.

ఆర్చి. సం. వి. ఈ. స్త్రీ. కృతమంత్రిపాద భేదము.

ఆర్చిబిషప్పు. పా. ఒకానొక క్రైస్తవమతగురువు.

ఆర్చు. దే. అ. క్రి. 1. అఱచు, ధ్వనించు: చూ, శబ్దించు; 2. గోవాదులు బొబ్బరించు: చూ, శబ్దించు; ప్రే. 3. ఆఱుధాతువునకు ఆఱించు: చూ, ఆర్పించు; 4. విసరు: చూ, వీచెంచు; 5. ఆఱఁజేయు; 6. ఉపశమింపఁజేయు; 7. తడియాఱఁజేయు; 8. నశింపఁజేయు. (రూ- ఆర్చు, ఆఱుచు)

ఆర్జకుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) గడించువాఁడు: చూ, సంపాదకుఁడు

ఆర్జనము. సం. వి. అ. న. గడన: చూ, సంపాదనము. (రూ-ఆర్జనము.)

ఆర్జవము. సం. వి. అ. న. 1. తిన్నఁదనము: చూ, తిన్నన; పుం. 2. గాంధారము*: చూ, పర్ణాసము; అం. 2. రౌగయమాంగములు పదింటిలో నొకటి: (చూ, అంగము. 9.), రౌగయమాంగములు; 3. సుజ్ఞానదాయకములు పదునాలుగింటిలో నొకటి: చూ, సుజ్ఞానదాయకములు.

ఆర్జించు. సం. స. క్రి. గడించు: చూ, సంపాదించు.

ఆర్జితము. సం. విణ. (అ. ఆ. అ.) సంపాదింపఁబడినది: చూ, సంపాదితము.

ఆర్జుని. సం. వి. ఈ. స్త్రీ. 1. రూ-ఆర్జుని. బాహుద యను నది: చూ, నది; 2. అనిరుద్ధుని భార్య: చూ, ఉషాకన్య; 3. రూ-ఆర్జుని. పుట్టిని, తానుపుకత్తె: చూ, కంఝళి; 4. తెలుపు: చూ, ఆంతులాఁడి.

ఆర్టిక్యులర్ సర్ ఫేస్. ఆం ఎముక ఏముక సరిగా అతుకుటకు వీలుగానుండునట్లు ఒకదానిమీఁద నొకటి వెన్నుపూసలన్నియు నుండి పై ఎముక పైరెండు నున్నటిప)దేశములు స్లేంటెంగు (దొప్పలు) గా నుండుట.

ఆర్డరు. ఆం ఆజ్ఞ: చూ, సలవు

ఆర్తకంఠధ్వని. సం. వి. ఇ. పుం. ఏకుపు: చూ, స్వరము 2

ఆర్తగళము సం వి. అ. పుం 1.=ఆరుదొండ. నల్లగోరంట*: చూ, గోరంట; 2 =ఆరుదొండ తుజాలకము*: చూ, దొండ; 3. తుండకేరి, బింబిక*: చూ, దొండ.

ఆర్తజనరక్షణ. పా పేదల (స్త్రీలు మొ॥) సంరక్షణవిధి.

ఆర్తము. సం. విశే. (అ. ఆ. అ) దుఃఖము నొందినది: చూ, దుఃఖితము.

ఆర్తవము. సం. వి. అ. న. 1. స్త్రీఋతువు : చూ, ముట్టు 1; 2. పువ్వము, పువ్వు: చూ, సుమము. (ఈ మిశ్రితపువ్వు పటము.ఇందు రక్షకపత్రములు,ఆకర్షణపత్రములు,పురుషకేసరములు, స్త్రీ కేసరము, అండాశయము కలవు.); విశే 3. ఋతుసంబంధమైనది



ఆర్త్రాపరములు పా మిడుతలును, గొల్లభామలును ఈయమలోనున్నవి. ముందుజత రెక్కలు చిన్నవి. వెనుకటివివెడలులు. గుడ్లు పొరచేగప్పఁబడును. ఇవి పద్ధికయందుసంచరింపను.

ఆర్తి. సం. వి ఇ. స్త్రీ. 1. ఇడుమ: చూ, దుఃఖము; 2. అటని. కోటి: చూ, వింటికొన్న; పై. వి. (1)=ఆరాత్రిక మ్. రూ-ఆరతి: చూ, హారతి; ఆం. 2. సంచారీభావములు ముప్పది మూఁడింటిలో నొకటి: చూ, సంచారీభావములు

ఆర్తుఁడు. సం విశే. (అ. ఆ. అ.) దుఃఖముతో నున్నవాఁడు: చూ, దుఃఖితుఁడు.

ఆర్త్విజ్యము. సం. వి. అ న ఋత్విజునిభావము.

ఆర్థి. సం వి. ఈ. స్త్రీ. సదృశాది శబ్ద ప్రయోగముకలఁ బూర్ణోపమాభేదము

ఆర్దితము. సం విశే. (అ. ఆ. అ.) 1. యాచింపఁ బడినది; 2 హింసింపఁబడినది; వి. అ. న. 3. వాతరోగము: చూ, రోగము 1.

ఆర్దము ద్వ. వి. (ఆఱు + తూము.): ఆఱుతూములు రూ-ఆఱ్ఱుము.

ఆర్ద్ర. సం. వి. ఆ. స్త్రీ 1 ఆర్ద్రానక్షత్రము, కాలిని: చూ, నక్షత్రము. 1, విశే. 2 తడిసినది: చూ, శోదము.

ఆర్ద్రించు. ఋ. అ. కి) తడియు: చూ, నాను. 2

ఆర్ద్రిక. ఆం ఘృతములు పదింటిలో నొకటి: చూ, ఘృతములు.

ఆర్ద్రకము. సం వి. అ న 1 = అల్లము(కన్న-నాపికొంత.)*:చూ, శృంగిబేరము (అజీర్ణము పోగొట్టును) 2. అరుదిపురుగు: చూ, పట్టుపురుగు.

ఆర్ద్రత. సం. వి ఆ. స్త్రీ తడి:చూ, పదను 2

ఆర్ద్రతామాపకము పా. వాయువుయొక్క ఆర్ద్రతనుగని పెట్టు సాధనము (హైగ్రోమీటర్.) అంతరిక్ష విద్యాధికారులు ప్రయోగించుపట్టికల కిదియే ప్రధానము

ఆర్ద్రము. సం. వి. అ. న. 1. అల్లము *: చూ, శృంగిబేరము; విశే 2 తడిసినది:చూ శోదము.

ఆర్ద్రవస్త్రము సం వి. అ. న. తడిబట్ట : చూ, పిడప.

ఆర్థికన్యాయము. పా జీవితమందుఁగల ధర్మము. (ఎకనమిక్ లా)

ఆర్థికపరిస్థితులు. పా. జీవితమందుఁగల మంచి చెడ్డలు.

ఆర్థికశాస్త్రము పా. అర్థశాస్త్రము(ఎకనమిక్సు.)

ఆర్ధికము. సం. వి. అ. న. వడ్డిచేతఁ బ్రదుకుట: చూ, వృద్ధిజీవనము.

ఆర్థికోత్పాపము. పా. ఆర్థికక్షోభ.

ఆర్పు. దే. వి. 1 ప్రణాదము, బొబ్బరింత: చూ., రూ-ఆరుపు. 1; 2 సింహనాదము : చూ, రూ-ఆరుపు. 2; స. క్రి. 3. అణుపు: చూ, దక్కించు.

ఆర్ఫనేజీ. ఆం అనాథబాలబాలికా శరణాలయము.

ఆర్భాటము. వై. వి.=ఆర్భట. ధ్వని, చప్పుడు: చూ, స్వరము. 2.

ఆర్బిట్రేషన్. ఆం మధ్యవర్తిత్వము.

ఆర్భటము సం. వి అ. పుం. = ఆర్భాటము రూ-ఆరభటము. ధ్వని, చప్పుడు: చూ, స్వరము. 2

ఆర్భటి సం వి. ఈ. స్త్రీ = ఆర్భాటము. —వై.—

ఆర్య సం. వి. అ స్త్రీ. 1. బాలిక, పదునాలుగేండ్లప్రాయముగల ఆఁడుది: చూ, స్త్రీ; 2. దుర్గ: చూ, పార్వతి. 1; 3. పూజ్యస్త్రీ: చూ, స్త్రీ; 4. ధాన్యవిశేషము : చూ, ధాన్యము; 5. తల్లి: చూ, మాత; 6. ఆర్యాగీతి. కందపద్యభేదములలో నొకటి. ఇది పథ్యాకందముకన్న నొకగురువు అధికముగా నుండును. ఇదియే సహజ కందంబనఁబడును. (చూ, కందము): చూ, వృత్తము. 1.

ఆర్యకము. సం. వి. అ. న పితృకార్యము. ఆబ్దికము: చూ, సాంవత్సరికము.

ఆర్యపుత్రుఁడు. సం. వి. అ. పుం. (నాట్యపరిభాషయందు.) పెనిమిటి: చూ, మారిషుఁడు.

ఆర్యమిశ్రుఁడు. సం వి. అ. పుం గౌరవింపఁబడువాఁడు: చూ, మర్యాదకుఁడు.

ఆర్యాణి. సం వి ఈ. స్త్రీ. పూజ్యురాలు: చూ, స్త్రీ.

ఆర్యావర్తము. సం. వి అ. పుం. 1 పుణ్యభూమి హిమవత్పర్వతమునకును వింధ్య పర్వతమునకును నడుమనుండు దేశము: చూ, దేశము; ఆం 2. దేశము లేబదిరెండింటిలో నొకటి: చూ, దేశములు.

ఆర్యి సం. వి. ఆ. స్త్రీ. పూజ్యుని యిల్లాలు: చూ, భార్య

ఆర్యుఁడు. సం. వి అ. పుం. 1. (నాట్యపరిభాషయందు) పెనిమిటి : చూ, మారిషుఁడు; 2. శ్రేష్ఠు. చూ, పొడదల్లుఁడు; విణ. 3.= అయ్య. పూజ్యుఁడు: చూ, మహనీయుఁడు; 4.= అయ్య. తండ్రి . చూ, పితరుఁడు; 5. మంచికులమునఁ బుట్టినవాఁడు: చూ, సజ్జనుఁడు; 6. న్యాయము తెలిసినవాఁడు

ఆర్వేరము. వై. వి.= అరివీర్య రూ-అరివేరము: చూ, అరివీర్యము.

ఆర్షజగతి సం. వి. ఈ. స్త్రీ. ఋషిప్రోక్తమైన జగతీఛందస్సు: చూ, ఛందస్సులు.

ఆర్షపంక్తి. సం. వి. ఇ స్త్రీ ఋషిప్రోక్తమైన పంక్తిచ్ఛందస్సు: చూ, ఛందస్సులు.

ఆర్షబృహతి. సం. వి. ఈ. స్త్రీ. ఋషిప్రోక్తమైన బృహతీ ఛందస్సు: చూ, ఛందస్సులు

ఆర్షభి. ఆం. శుద్ధజాతులేడింటిలో నొకటి: చూ,. జాతులు

ఆర్షభ్యము. సం. వి. అ. పుం. ఆఁబోతుగా విడువఁదగిన కోడెదూడ: చూ, వృషభము 1

ఆర్షము. సం వి. అ. పుం. 1. ధర్మార్థము వరునివలన గోమిథునము పుచ్చుకొని కన్యకనిచ్చి యథాశాస్త్రముగాఁ జేయు వివాహము: చూ, వివాహము; 2. పదమునొక్క నడుమను పాదముయొక్క కొనను రెండవపాదము గలిగిన మూఁడుపాదముల మంత్రము: చూ, మంత్రము. 1; విణ. 3. ఋషిది; ఆం. 4. వివాహము లెనిమిదింటిలో నొకటి: చూ, వివాహములు.

ఆర్షిగాయత్రి. సం. వి. ఈ. స్త్రీ. ఋషిప్రోక్తమైన గాయత్రీ ఛందస్సు: చూ, ఛందస్సులు

ఆర్షిత్రిష్టుప్పు. సం. వి. భ్. స్త్రీ. ఋషిప్రోక్తమైన త్రిష్టుప్ఛందస్సు: చూ, ఛందస్సులు.

ఆర్ష్యనుష్టుప్పు. సం. వి. భ్. స్త్రీ. ఋషిప్రోక్తమైన యనుష్టుప్ఛందస్సు: చూ, ఛందస్సులు.

ఆర్ష్యుష్ణిక్కు. సం. వి. హ్. స్త్రీ. ఋషిప్రోక్తమైన ఉష్ణిక్ఛందస్సు: చూ, ఛందస్సులు

ఆర్హతి. సం. వి. అ. స్త్రీ, స. పూజ్యత్వము, రూ-ఆర్హత: చూ, యోగ్యత.

ఆర్హతి. సం. వి. ఇ. స్త్రీ, స.—పై.—

ఆర్హతుఁడు. సం. వి. అ. పుం. జైనశాస్త్రమెఱిఁగినవాఁడు.

ఆఱఁగట్టు. దే. స. క్రి. (ఒట్టు) ఆఱవేయు: చూ, ఎండవేయు

ఆఱడి. దే వి. 1. దూఱు. "సీ. రక్తాక్ష మౌక్తికాంచిత మూర్ధభాగశాలి నాఱడిరిత్త చేంపు కొంటి." జై. 7, అ. 34: చూ, నింద. 1; విణ 2. పొల్లు, వమ్ము, ప్రయోజనములేనిది: చూ, వ్యర్థము.

ఆఱడిపడు. ద్వి. అ. క్రి. 1. పొల్లవోవు "ద్వి. నూఱువేలేండ్లు సన్నుతి లేక, యాఱడిపడి భస్మమై యున్నవారు" రా. బాల, కాం: చూ, వ్యర్థమగు; 2. తిట్టువడు: చూ, దూఱువడు.

ఆఱడిపెట్టు. ద్వి. అ. క్రి.—పై—

ఆఱడిపోవు. ద్వి. అ. క్రి.—పై.— (రూ-ఆఱడివోవు.)

ఆఱపసంద్రము. ద్వి. వి. పాలసముద్రము: చూ, సముద్రము.

ఆఱవేయు. దే స. క్రి. చూ, ఆఱఁగట్టు.

ఆటాపు. దే. వి. ప్రమాదము, అరుపు: చూ, స్వరము. 2. (బ. ఆటాపులు)

ఆఱు. దే స. 1. ఐదున్నొకటి: చూ, సంఖ్యము; 2. నూఁగారు: చూ, రోమరాజి; అ. క్రి. 3. అడఁగారు: చూ, శుష్కి. 4; 4 చెడు: చూ, నశించు; 5. తడితీయు, ఎండు: చూ, ఎండుకు. 8.

ఆఱుకుంచెములు వై. వి ఆఱుస: చూ, షట్ప్రసి. "షట్ప్రసిపేరాఱుసయాన వెలయు." ఆం, భా. ద్వి. వై.

ఆఱుగుఱు. దే. స. ఆఱుమంది. (ఆఱు కు మహత్త్వార్థక రూపము.) రూ-ఆఱువ్రురు

ఆఱుమీ. దే. స్త్రీ. చూ, రూ-ఆఱ్ప.

ఆఱుతూములు. దే. వి. బ: చూ, ఆర్ద్దము.

ఆఱుపలము. మి వి. రూ-ఆఱ్పలము. (పలము=నాలుగు కర్షములయెత్తు.): చూ, పలము. 1

ఆఱుపు. దే. వి: చూ, రూ-అఱుపు.

ఆఱుము. దే. వి: చూ, ఆర్ద్దము.

ఆఱుమాడగు. దే. అ. క్రి. చూ, రూ-ఆఱుమాడగు; ఆం, శ. 9.

ఆఱుమాడు. దే. వి: చూ. రూ-ఆఱుమాడు.

ఆఱుమోములవేలుపు. ద్వి. వి షణ్ముఖుఁడు, జేమిలిముత్తల: చూ, స్కందుఁడు.

ఆఱువ. దే. వి. పీను: చూ, దేశము.

ఆఱువాఱు. దే. వి. బ. (ఆఱు + వాదులు.) కొంచెము ఎండుట.

ఆఱువ్రురు. దే. స: చూ, రూ-ఆఱుగురు.

ఆఱుస. ద్వి. వి. (ఆఱు + కుంచెము.): చూ, ఆఱుకుంచెములు.

ఆఱ్తుము. ద్వి. వి. (ఆఱు + తూము.): చూ, రూ-ఆర్ద్దము

ఆలంకి. దే వి. 1. కురిచీవంటి పల్లకి: చూ, పాలకి; 2. బాలక్రీడా విశేషము: చూ, బాలక్రీడ.

ఆలంకిగుడి. ద్వి. వి. —పై—. రా, వి. 2, అ. 23.

ఆలంకులు. దే. వి. బ. —ప్రై.— వి, పు. 7, ఆ. 802.

ఆలంబనవిభావము. అం విభావములు రెండింటి లో నొకటి: చూ, విభావములు. (స్త్రీపురు షాదులాలంబన విభావము=రసాధారమనుట.)

ఆలంబము. సం. వి. అ. పుం. ఆశ్రయము, ఊఁత: చూ, ప్రాపు. 2.

ఆలంబించు. సం. స. క్రి. ఆశ్రయించు. ఊఁత కొను: చూ, ప్రాపుగొను.

ఆలంభము. సం. వి. అ. పుం. 1. చంపుట: చూ వధము; 2. తాఁకుడు: చూ, స్పర్శము.

ఆలఁగాఁపరి. దే. వి. 1. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 2. గొల్లవాఁడు. చూ, మహాశూద్రుఁడు. (రూ- ఆలఁగాఁపు- ఆలకాఁపరి- ఆలకాఁపు.)

ఆలకము. సం. వి. అ. పుం పెద్దనీలి * చూ, రంజని.

ఆలకి. దే. వి. 1. నాధుఁడులేనిది చూ, విధవ; 2. దిక్కులేనిది (వాఁడు.) : చూ, విధవ; 3 ఒకరిమాట వినని అఁడుది: చూ, స్త్రీ.

ఆలకించు. వై. స. క్రి. 1.= ఆలక్షించు పాటించు. "సీ. అంచేలార యాలకించివినుఁడు." చంద్రా. 4, ఆ. 59: చూ, సంభాళించు; 2. ఆకర్ణించు: చూ, విను. 2.

ఆలక్షించు సం. స. క్రి. 1.= ఆలకించు: చూ, సంభాళించు; 2. చూచు: చూ, వీక్షించు.

ఆలగోఁడు బాలగోఁడు. దే. వి. విపరీతధ్వని, పెడబొబ్బ, మొత్తుకోళ్ళు: చూ, స్వరము 2.

ఆలతి. వై. వి.= ఆలప్తిః. రూ-ఆలత్తి- ఆళతి: చూ, స్వరము. 2.

ఆలత్తి. వై. వి.= ఆలప్తిః.—ప్రై.—

ఆలన. దే. వి. ఏలుబడి. "నాఆలన చూడరు." చూ, రక్షణము. (నాఆలనపాలన చూడరు అని వాడుక.)

ఆలపించు. వై. స. క్రి.= ఆలాపించు. రాగము తిన్నఁగా తీయు: చూ, ఆలాపించు.

ఆలపోఁతు. దే. వి. రూ-ఆఁబోతు: చూ, వృషభము. 1.

ఆలప్తి. సం. వి ఇ. స్త్రీ.= ఆలతి-ఆలత్తి: చూ, స్వరము. 2 (రూ-ఆలాప్తి.)

ఆలపాల్యలము. సం. అవ్య. పలుకవలదనుట.

ఆలము సం. వి. అ. న. 1. రూ-ఆళము. తేలు కొండిముల్లు: చూ, అలము. 2; 2. రూ- ఆలము పసుపువర్ణము గల మట్టి: చూ, హరిదళము; దే. వి. (1) ఆక్రోశము: చూ, మండి మేలము. 2; వై వి. (2) హరః. జగడము: చూ, యుద్ధము.

ఆలముచేయు. ద్వ. స. క్రి. 1. యుద్ధముచేయు; 2. అల్లడముచేయు

ఆలమెకము ద్వ. వి. నక్క: చూ, సృగాలము.

ఆలయము. సం. వి. అ. పుం. 1. ఇల్లు : చూ, గృహము. 1; (ఇట్లు అనాథశరణాలయము, ముద్రణాలయము, విద్యాలయము. మొ.); 2. దేవాలయము: చూ, వేలుపుటింటి.

ఆలరి. దే. విశే. దుశ్శీలుఁడు, శీలస్వభావాదుల చేత నిందితుఁడు. "ఉ. పోలుఁ బురే సరోజభవ సత్ప్రవృత్తిఁ దొలంగి కూఁతు ని, ట్లాలరి వైరమింప హృదయంబునఁ గోరుట ధర్మరీతియే." భాగ. 3, స్కం. చూ, వ్యాధుఁడు. 2.

ఆలఱేఁడు. దే. వి. ఎద్దు, బసవఁడు: చూ, వృషభము. 1.

ఆలవట్టము. వై. వి. 1.=ఆలావర్తమ్. వస్త్రము తో గుండ్రముగాఁ జేసిన విసనకఱ్ఱ : చూ, సూరెపాను; 2 =ఆలావర్తమ్. గుడ్డగొడుగు: చూ, ఛత్రము.

ఆలవాలము. సం. వి. అ. న. ఆవాలము: చూ, పాదు. 1.

ఆలసము. వై. వి.=ఆలస్యమ్: చూ, విలంబము. 1.

అలసించు. వై. అ. క్రి.=అలస్యమ్ అలక్ష్యము చేయు: చూ, తడయు.

అలస్యము సం. వి. అ. న. 1.=అలసము చూ, విలంబము. 1; 2. జడ్డుదనము: చూ, సోమరితనము; 3. మిఱుకు: చూ, పర్యాయము; పుం. 4. జలమూషకము, నీరుపంది: చూ, మత్స్యము. 1; అం. 5. సంచారీభావములు ముప్పదిమూఁడింటిలో నొకటి: చూ. సంచారీభావములు. (స్మర మనోహరం డగు వరుం దలంచుచు నక్కరంగాక్షి సరసంగ లసరసిజాక్షులు తన్నుం బిలువ నెగాదిం ఱామిం గాని మారు నుడువకుండె.)

అలస్యసమయము. పా. గ్రీహాసమయము లిరువదియేడింటిలో నొకటి చూ, గ్రీహాసమయములు. (మిక్కిలి భయమును గలిగించును.)

అలస్యుఁడు. సం. వి. అ. పుం. అలసుఁడు, బద్ధకుఁడు: చూ, సోమరి.

అలాగు. దే. అవ్య. రూ-అలాగు: చూ, ఁధా 2.

అలాజ్యము. సం. వి. అ. న. వంటకిట్టియలు: చూ, వంటచెఱకు.

అలాత. అం. ఆకాశచారులు పదునాలుగిరిలో నొకరు: చూ, ఆకాశచారులు.

అలాతము. అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

అలానము. సం. వి. అ. పుం, న. 1. ఏనుఁగును కట్టు కంబము: చూ, స్తంభము. 1;2 పగ్గము: చూ, సూత్రము. 1.

అలానిక. సం. వి. ఆ. స్త్రీ. తములపాకులతీఁగె*: చూ, నాగవల్లి.

అలాప. అం. గాంధారగ్రామగతమూర్ఛన లేడింటిలో నొకటి: చూ, గాంధారగ్రామగతమూర్ఛనలు.

అలాపనము. సం. వి. అ. న. 1. బంధుమిత్రసంభాషణము, నిండుమాట: చూ, సంభాషణము; 2. రాగాలాపము; చూ, అలప్తి.

అలాపము. సం వి. అ. పుం. —వై.— అలాపి. అం. శ్రుతు లిరువదిరెండింటిలో నొకటి: చూ, శ్రుతులు.

అలాపించు. సం. స. క్రి. రాగము దిస్సగా నీడ్చు: చూ, రూ-ఆలపించు.

అలాపిని సం. వి. ఈ. స్త్రీ. 1 వల్లకి: చూ, వీణె; అం. 2. తతవాద్యము లిరువదింటిలో నొకటి: చూ, తతవాద్యములు.

అలాప్తి. సం వి ఇ. స్త్రీ = అలతి- అలప్తి: చూ, రూ-అలప్తి.

అలాబువు. సం. వి. ఊ. స్త్రీ. చూ, రూ-అలాబువు *.

అలాయము. సం. వి. అ. న. 1. అశ్వశాల: చూ, గృహము. 1; వై. వి. (1) గాబు: చూ, పాత్రము 6; విణ. (2) అయిత్తమైనది: చూ, సిద్ధము. 2.

అలార్తి. సం. వి. ఈ. స్త్రీ.= అలతి- అలప్తి: చూ, అలప్తి.

అలావము. సం. వి. అ. పుం వైర్లు మొ॥ కోయుట: చూ, లవనము.

అలావర్తము. సం. వి అ. న.=చూ, అలవట్టము.

అలి. సం. వి. ఇ. స్త్రీ. 1. శ్రేణి: చూ, పంక్తి.1; 2. చెలికత్తె: చూ, సఖి. 1; 3. తేలు: చూ, వృశ్చికము. (రూ-అళి.); దే. వి. (1) పెండ్లాము: చూ, భార్య; విణ. (2)తక్కువైనది. "మ. మగఁడా నీవు జగంబుచొప్పు మిగులన్ మానంబు వాటించితు వాలిగ స్వర్గంబగుమాట వాటిలెనె." నిర్వ. 5, అ: చూ, హీనము. 1.

అలింగనము. సం. వి. అ న. కవుఁగిలింత: చూ, కౌఁగిలి.

అలింగనములు. అం. 1. పరిపాలింగనము, దృఢాలింగనము, సర్వాలింగనము, స్పృష్టకాలింగనము, పృథకాలింగనము, అనురూపాలింగనము, గూహనాలింగనము, కుచాలింగనము, లాటికా

లింగనము, నిరూపణాలింగనము, లతావేష్టితాలింగనము, వృక్షాధిరూఢాలింగనము, తిలతండులాలింగనము, క్షీరజలాలింగనము. (14.); 2. అజాతస్మరాలింగనము, జాతస్మరాలింగనము. వీనిలో అజాతస్మరాలింగనము నాలుగు విధములు.- స్పృష్టకము, విద్ధకము, ఘృష్టకము, పీడనము; జాతస్మరాలింగనము యెనిమిదివిధములు.-లతావేష్టితము, వృక్షాధిరూఢము, తిలతండులము, నీరక్షీరము, ఊరూపగూహనము, జఘనోపశ్లేషము, కుచాశ్లేషము, లలాటము.

ఆలింగితము. సం. విణ. (అ. ఆ. అ.) కవుఁగిలింపఁబడినది చూ, ఉపగూఢము.

ఆలింగ్యము. సం. వి. అ. పుం. 1 గోపుచ్ఛము వంటి ఆకారముగల మృదంగము, ఆగోకు మద్దెల: చూ, మృదంగము 1, విణ. 2. కవుఁగిలింపఁదగినది

ఆలించు. వై. స. క్రి.=ఆలకించు: చూ, ఆలకించు.

ఆలిందకి సం. వి. ఈ. స్త్రీ. ఉడుత చూ, చిక్రోడము. (రూ-ఆలిందకి.)

ఆలిందము. సం. వి. అ. పుం. ఇంటిచోఁపా.

ఆలింపన. సం. వి. ఆ. స్త్రీ. తనివి చూ, తృప్తి.

ఆలిగొను. దే. స. క్రి. (ఆలి + గొను.) 1. అపహసించు: చూ, వెక్కిరించు. 8; 2. తిరస్కరణము: చూ, వంచించు.

ఆలిచిప్ప. దే. వి. జలశుక్తి (జలసామాన్యమునందెల్లఁ బుట్టునది.): చూ, సంకు. 1.

ఆలిప్తము. సం. విణ. (అ. ఆ. అ.) పూయఁబడినది

ఆలిప్రిదేశము. శా. ఉత్తర ఒరిస్సా రాజగు ముకుందదేవుని చంపి యాతనిమంత్రికుమారుఁడగు రామచంద్రదేవు ఉత్తర ఒరిస్సారాజ్యము నేలుచుండెను. ముకుందదేవుని పుత్రుఁడు ఢిల్లీచక్రవర్తిని శరణు వేఁడఁ జక్రవర్తి రాజామానసింహునిఁ బంపెను. అతఁడు రామచంద్రదేవుని ఒరిస్సారాజుగా నియమించి ముకుందదేవునిపుత్రునకు యీ ఆలిప్రిదేశము నిచ్చెను తరువాత కొంత కాలమునకు రామచంద్రదేవు కటకమునను్న ఆఫ్ఘనులకు సహాయము నొసర్చుచుండెనని విని తిరిగి మానసింహుఁడు ఒరిస్సాపై దండెత్తి ఆఫ్ఘనుల నోడించి ఒరిస్సాదేశము మొగల్ రాజ్యములో కలిపివేసెను. ముకుందదేవుని కొడుకగు తెల్ (తెలుఁగు) రాజునకు ఆలిప్రిదేశము పూర్తిగా నిచ్చివేసెను. కళింగదేశచరిత్ర. 662. పుట.

ఆలిప్స. సం. వి. ఆ. స్త్రీ. పొందనిచ్ఛ.

ఆలిప్సుఁడు సం. వి. అ. పుం. పొందుటకు యిచ్ఛయించినవాఁడు: చూ, వలపుకాఁడు.

ఆలీకులము సం. వి. అ. న. చెలికత్తెలగుంపు.

ఆలీఢము. సం. వి. అ. న. 1. విలుకాఁడు కుడికాలు ముందటికి చాఁచి నిలుచుట: చూ, సమపదము; 2. విలుకాఁడు రెండు కాళ్ళు సమముగానుంచుకొని నిలుచుట: చూ, సమపదము; విణ 3. నాకఁబడినది; అం. 4. విలుకాని స్థానము లయిదింటిలో నొకటి: చూ, విలుకానిస్థానములు; 5. అశ్వసంచారమార్గములు తొమ్మిదింటిలో నొకటి: చూ, అశ్వసంచారమార్గములు; 6. పుంస్థానకము లాఱింటిలో నొకటి: చూ, పుంస్థానకములు

ఆలీనమీనము. సం. వి అ. న. అంతట దాఁగిన మత్స్యములు గలది.

ఆలీనము. సం. వి అ. న. 1. పోఁతము: చూ, లిబ్బి; విణ. (అ. ఆ. అ.) 2. అంతట లయించియున్నది.

ఆలీనలులాయము. సం. వి. అ. న. అంతటదాఁగిన ఎనుములు గలది.

ఆలీయమానము. సం. విణ. (అ. ఆ. అ.) అంతట లయించుచున్నది.

ఆలు. దే. వి. 1. పెండ్లాము (దీనికి వ్యుత్పత్తియందు ఆఁడుది యనిమాత్ర మర్థము. "జవరాలు, ధీవరాలు." మొ॥): చూ, భార్య; బ. 2. ఆవులు: చూ, ధేనువు; 3. స్త్రీవాచకమందు వచ్చునది. "జవరాలు, ముద్దరాలు." మొ॥

ఆలుక. సం. వి. అ. స్త్రీ. 1 =ఆలకి. గిండికంటి కుండ: చూ, పాత్రము. 6; 2.=అనుగ. అనబు*: చూ, సొఱ.

ఆలుకము. సం. వి. అ. పుం. 1. ఆలువు, గెనుసు*: చూ, గెనుసుదుంప; 2. చేమగడ్డ*: చూ, చేమ; 3. అనుగు*: చూ, సొఱ.

ఆలుతితము. సం. విణ. (అ. ఆ. అ.) అంతట పొర్లింపఁబడ్డది.

ఆలుండి. దే. వి. పవిత్రచరిత్రము: చూ, శీలము.2.

ఆలుబ్ధకము. సం. వి. అ. న. అంతట బోయలు గలది.

ఆలుబ్ధుఁడు. సం. వి. అ. పుం. మిగుల లోభి: చూ, లోభి.

ఆలులేదుచూలులేదు కొడుకుపేరు సోమలింగము. లో. ఒకానొక లోకోక్తి, ఏమియు లేనిదే పేర్లు పెట్టుట.

ఆలువు. సం. వి. ఉ. స్త్రీ. 1. రూ-ఆలూవు. గిలంతిక, సన్నమెడగలచెంబు: చూ, పాత్రము. 6; న. 2. రూ-ఆలూవు. కడిమి*: చూ, నీపము; 3. రూ- ఆలూవు. గెనుసు*: చూ, గెనుసుదుంప; 4. రూ-ఆలూవు. ప్లవము: చూ, పడవ.

ఆలూనము. సం. వి. అ. న. అంతటకోయఁబడ్డది.

ఆలూనశాలికులము. సం. వి. అ. న. కోయఁబడిన సంబావుగలక్షేత్రము: చూ, భూమి. 1.

ఆలూవు. సం. వి. ఉ. స్త్రీ: చూ, రూ-ఆలువు.

ఆలెగాఁడు. దే. వి. పరిచారకుఁడు: చూ, సేవకుఁడు. 1.

ఆలుపొయ్యి. దే. వి. ఒకసారిగా నాలుగయిదు పాత్రములు వేఱువేఱుగాఁ బెట్టి వండునట్లు గృహించిన పొయ్యి, గాఁడిపొయ్యి: చూ, పొయ్యి.

ఆలేఖనము. సం. వి. అ. న. 1. గరా-ఆలేఖ్యము. లిఖితము: చూ, వ్రాఁత; 2. రూ-ఆలేఖ్యము. చిత్తరువువ్రాయుట: చూ, చిత్తరువు.

ఆలేఖని. సం వి. ఇ. పుం. 1. చిత్తరువు వ్రాసెడు తూలిక: చూ, లేఖిని; 2 వ్రాయుసీసపు పోఁతపుల్ల, పెన్సిలు: చూ, లేఖిని.

ఆలేఖ్యకృత్తు సం. వి. త్. పుం. చిత్తరువు వ్రాయువాఁడు: చూ, ముచ్చి.

ఆలేఖ్యము. సం. వి. అ. న: చూ, రూ-ఆలేఖనము.

ఆలేహ్యము. సం. వి. అ. న. ఆస్వాదింపఁదగినది.

ఆలోకనము. సం. వి. అ. న. 1. రూ-ఆలోకము. చూపు: చూ, లక్షణము 3; 2. ఎండ: చూ, వెలుఁగు. 3; 3. బట్టువాఁడు చేయు స్తోత్రము: చూ, స్తోత్రము.

ఆలోకము. సం వి. అ. పుం. 1 రూ-ఆలోకనము చూపు: చూ, లక్షణము 3; 2. కొలువు: చూ, కుల్య. 2.

ఆలోకించు. సం. స. క్రి. చూచు: చూ, వీక్షించు.

ఆలోకితము. సం విణ. (అ ఆ. అ.) 1. చూడఁబడినది, స్వాభావమయిన దృష్టివిశేషము: చూ, ఆదర్శితము; అం. 2. దృష్టిభేదము ఎనిమిదింటిలోనొకటి: చూ, దృష్టిభేదములు; 3. దృష్టిక్రియలు పదునెనిమిదింటిలో నొకటి: చూ, దృష్టిక్రియలు.

ఆలోచన. సం. వి. అ. స్త్రీ., అ. న. తలఁపు: చూ, యోచన.

ఆలోచించు. సం. స. క్రి. 1. తలఁచు: చూ, యోచించు; 2. అరయు; చూ, విచారించు.1.

ఆలోడనము సం. వి. అ. న. కలఁత: చూ, క్షోభము. 1.

ఆలోడించు. సం. స. క్రి. కలఁగఁజేయు: చూ, కలఁగుండుపెట్టు.

ఆలోడితము సం. విణ. (అ. ఆ. అ.) కలఁచఁబడినది: చూ, మలినము. 3.

ఆలోన. దే అవ్య. ఇట్లుండఁగా : ఆలోపల, ఇంతలో.

ఆలోపల. దే. అవ్య. —పై.—

ఆలోమోద్గమము. సం. అవ్య. రోమము మొలిచినది మొదలు.

ఆలోలము. సం. విణ. (అ. ఆ అ.) 1. కదలు: చూ, చలనము. 1; 2. విషయలంపటము, కార్యమునకొఱకు చలయుట.

ఆలోలితము. అం. శిరఃక్రియలు పదునేడింటిలో నొకటి: చూ, శిరఃక్రియలు.

ఆలోలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. చంచలుఁడు, కాముకుఁడు: చూ, వలపుకాఁడు; 2. స్త్రీయందాసక్తిగలవాఁడు.

ఆలోళితము. అం. శిరోభేదములు తొమ్మిదింటిలో నొకటి: చూ, శిరోభేదములు.

ఆల్బకారాపండు. పా. ఆరుకఫలము (హిందీ-ఆలుబుకారా, అర-ఆల్ పాకడాఫళం.) ఇది పైత్యశాంతి చేయును

ఆవ. దే వి. 1. నిమ్నము, మిక్కిలి పల్లపుప్రదేశము: చూ, బాడవ; 2. వరిపండు నేల, చేను: చూ, పొలము. 2; 3. ఆవ*. (క్రూసిఫరే కుటుంబములోనిది, పుష్పదళములు క్రాసుగా ప్లస్ + గుర్తువలెనాలుగు ఉండును.): చూ, సర్షపము, బ. 4. సర్షపబీజములు, ఆవలు: చూ, సర్షపము. (ఆవాలు అని వాడుక.)



ఆవంక. దే. వి: చూ, అదిక్కు.

ఆవంత. దే. వి. గొప్పవెత.

ఆవకాయ. దే. వి. ఊరుఁగాయ: చూ, రుచిఁగాయ. (బెల్లపు ఆవకాయ, అల్లపుఆవకాయ, వెల్లుల్లి ఆవకాయ మొదలగునవి.)

ఆవగింజలు. దే. వి. బ. సర్షపబీజములు : చూ, సర్షపము.

ఆవగుండ. దే వి ఊరుఁగాయపిండి.

ఆవజము. పై వి.=ఆగజః. రుంజ అను వాద్యము: చూ, వీణ.

ఆవటము దే వి 1. మైత్రి,పొత్తు: చూ, సంయోగము; విణ. 2. పొందికయైనది. "ఎ, కీవలయుసంపద లందె నావటము వటము." భాగ. 4, స్కం, 186 చూ, సంయుక్తము

ఆవటముచేయు దే. స. క్రి. పొందికపఱచు. "సీ. మోఁచేతి వంపుగా ముడిచిపట్టినకేల వరదాభయంబు లావటముచేసి." పాండు. 2,ఆ. 229: చూ, పొందికపఱచు.

ఆవటించు దే. ప్రే. అనుకూలపడు: చూ, పొందుపడు.

ఆవటిల్లు దే అ. క్రి. పై =ఆవాహ. "గీ. అతఁడుఁ గొలపాత్రిణములనుండి హరువు దెరువు, లావటిలఁ దెల్ప." రామా. 5, ఆ. 175: చూ, పొందుపడు.

ఆవట్టజము. సం. వి. అ. న పారశీకాశ్వము: చూ, హయము.

ఆవడ. దే వి. 1. కార్పణ్యం: చూ, బీఱ. 2; 2. రూ-ఆవుపడ. మజ్జిగపులుసులోనగు వానియందు నానవేసిన వడ: చూ, భక్ష్యము.

ఆవడి. దే. వి. రూ-హోవడి. ఉపద్రవము. "క. మానుగజగముల యావడి, మానుపఁగాఁగోరి." అచ్చ. సుం, కాం: చూ, విపత్తు.

ఆవణ్యపురి. శా. క్రి, శ 388 సంవత్సరమున వధూవల్లభమల్ల దేవనందివర్మ అను బాణరాజు 12,000 గ్రామములను యీపురిరాజధానిగాఁ జేసికొని పరిపాలించెను. రాజరాజ రేంద్ర పట్టాభిషేక సంచిక. 98. పుట.

అవలిస్నఅమ్మకుయేలఁబారినదట. లో. ఒకానొక లోకోక్తి.

అవపనము. సం. వి. అ. న. 1. నాఁగు, గూనః చూ, పాత్రము. 6; 2. గోనియః చూ, గోనె.

అవపాలు. దే. అ. క్రి. భారముదయించు, జ్ఞప్తికివచ్చు: చూ, స్ఫురించు. 2.

అవము. వై. వి. 1.= ఆవాపః. కుమ్మరి కుండలు లోనగునవి కాల్చుటకేర్పఱచిన (కావు): చూ, కావు 5, 2 దూషడింపు: చూ, నింద. 1; 3.= వారి. జేగడము, లడాయి : చూ, యుద్ధము.

అవరణలు. షా. పశువులనుండియు, ఇతర మృగములనుండియు, దొంగలనుండియు, తమసస్యములకు నష్టము కలుగకుండ కాపాడుకొనుటకు వ్యవసాయదారుఁడు తన పొలముచుట్టు కట్టు హద్దులు. ఇవి రెండువిధములు.–ఇటుక, రాయి మొదలగువానిచే కట్టఁబడుగోడలును, కంప, కఱ్ఱలు వీనిచే నేర్పఱచు కంచెలును ఒకవిధమయినవి. కిత్తనార, బొమ్మచెముడు మొదలగు ముండ్లచెట్లను వరుసగా పాఁతుటవలన నేర్పడునావరణలు మఱియొకవిధమైనవి.

అవరణము సం. వి. అ న. ఆచ్ఛాదనము, నడుమ: చూ, వ్యవధానము. 3.

అవరణములు. అం. పృథివ్యప్తేజోవాయ్వాకాశాహంకార మహత్తత్త్వములు. (7); ప్రకృతితోఁ గూడ అష్టావరణములగు (8.)

అవరించు. సం. స. క్రి. చుట్టుకొను : చూ, వేష్టించు.

అవరించుకొను. మి. స. క్రి.—పై.—

అవరింత. దే. వి. 1. రూ–అవలింత: చూ, హాళిక; 2. ఆక్రమణము: చూ, పురి. 4.

అవర్షనము. సం. వి అ. న. ఆకర్షణము, ఈడ్పు: చూ. లాగు 3.

అవర్జా. హిం. వి. అసామివారీలెక్క. (కాతా.) (లెడ్జరు.)

అవర్త. సం. వి. ఆ. స్త్రీ. నేలతామర *: చూ, పద్మము. 1.

అవర్తనము. సం. వి. అ. న. 1. అప్రవృత్తి: చూ, మరలఁబాటు; 2. పాఠముయొక్క వల్లె: చూ, వల్లె. 4.

అవర్తని. సం. వి. ఈ. స్త్రీ. నులితడ *: చూ, మహాబల.

అవర్తనీయము. సం. విశే. (అ. ఆ అ.) 1. మరలఁదగినది; 2. వల్లింపఁదగినది.

అవర్తకము. అం. అలంకారములేడింటిలోనొకటి: చూ, అలంకారము. 3

అవర్తము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱపు సుడి: చూ, ...యము; 2. నీటి సుడి: చూ, సుడి. 1, 3. శరీరమందలి సుడి: చూ, సుడి. 1; 4. రోమావర్తము: చూ, సుడి. 1; 5 భ్రూమధ్యావర్తము: చూ, సుడి. 1; 6. మెడపై సుడి చూ, సుడి. 1; 7. గాలిసుడి: చూ, సుడి. 1, (ఇత్యాదులు); 8. అప్రవృత్తి: చూ, మరలఁబాటు; 9 పాఠముయొక్క వల్లె: చూ, వల్లె 4; 10. ఆవర్తకమను మేఘము: చూ, మేఘము. 1; అం. 11. మేఘములు నాలుగింటిలో నొకటి: చూ, మేఘములు; 12. మేఘములు తొమ్మిదింటిలో నొకటి: చూ, మేఘములు; 13 ఆవర్తరూపము లెనిమిదింటిలో నొకటి: చూ, అవర్తరూపములు; 14. భూమమండలములు పదింటిలో నొకటి: చూ, భూమమండలములు; 15. కరణములు నూటయొనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

అవర్తరూపములు. అం. అశ్వమునకు క్రిందిపెదవియందుఁగల సుళ్ళు. శుక్తి, ఆవర్తము, ముఖసంఘాతము, పాదుక, అర్ధపాదుక, అవలీఢము కనపడు నుదుటను. (8.)

ఆవర్తించు. సం. స. క్రి: చూ, వర్తించు.

ఆవర్తితము. సం విణ. (అ. ఆ. అ.) 1. మరలినది: చూ, నివర్తితము; 2. వర్తింపఁబడినది; అం 3 జంఘాక్రియలైదింటిలో నొకటి చూ, జంఘాక్రియలు.

ఆవల. దే. వి (ఆ + వలను) 1. అప్రక్క: చూ, అదిక్కు; 2. అనంతరము: చూ, పిమ్మట.

ఆవలి. సం. వి ఇ స్త్రీ. 1. చాలు : చూ, పంక్తి. 1; దే. వి. (1) రూ-ఆవళి. ఉపద్రవము: చూ, విపత్తు; 2. ఇబ్బంది, కష్టము: చూ, దుఃఖము; (3) అధికము : చూ, హెచ్చు. 1.

ఆవలించు. సం. అ. క్రి. రూ-ఆవులించు: చూ, జృభించు.

ఆవలింత. దే. వి: చూ, రూ-ఆవరింత.

ఆవలిమొన్న. ద్వ. వి. మొన్నటికి పూర్వదినము

ఆవలివాఁడు ద్వ. వి. ఎల్లుండికి పరదినము: ఆవలియెల్లుండి.

ఆవలియెల్లుండి. ద్వ వి.—పై.—(ఆవలియెల్లుండికి పరదినము=అటావలి యెల్లుండి.)

ఆవలఈవల. ద్వ. క్రి. ఈప్రకారముగ : చూ, ఇటుల.

ఆవశము. సం. వి. అ. పుం. ఇష్టానిష్టములగు పనులయందుఁగలిగెడి తొందర: చూ, సంభ్రమము. 1.

ఆవశ్యకము. సం. వి. అ న. 1, అక్కఱ: ఆవశ్యము, అవ్య-అవశ్యము; (తె ప):— అక్కఱ; తద్వ:—మిక్కిలి అక్కఱ.—ఆత్యావశ్యకము; విణ. 2. అక్కఱైనది: ఆవశ్యము.

ఆవశ్యము.—పై.—

ఆవసథము. సం. వి. అ. న. ఇల్లు : చూ, గృహము. 1.

ఆవసితము. సం. విణ. (అ. ఆ. అ.) బుద్ధము, ముగించినది. (ధాన్యము): చూ, ధాన్యము.

ఆవసితరి. సం. వి. ఇ స.—పై.—

ఆవహము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కలిగించునది: చూ, ఉపపాదకము; అం. 2. వాయువులేడింటిలో నొకటి: చూ, వాయువులు.

ఆవహించు. సం. ప్రే. అవతరించు: చూ, పుట్టు.2.

ఆవహిద్ధము. అం. స్త్రీప్రసాధకములు మూఁడింటిలో నొకటి: చూ, స్త్రీప్రసాధకములు.

ఆవహిల్లు సం. అ. క్రి.—పై.—

ఆవళి: చూ, రూ-ఆవలి.

ఆవాపకము. సం. వి. అ. పుం. బంగారపు నూడిగము: చూ, భూషణము. 2. (అందు దాని చేతి పట్టిగా సిఅని కొందఱు.)

ఆవాపము. సం. వి. అ. పుం. 1. రూ- అవాపము: చూ, పాదు. 1; 2. విత్తడము: చూ, విత్తుట; 3.=ఆవము: చూ, కావు. 5; 4. పరరాష్ట్ర చింత. (ఇది స్వరాష్ట్రచింతన తంత్రమనఁబడును.); చూ, తంత్రము.2; 5. తాళప్రాణక్రియాభేదము: చూ, తాళము. 2, 6. ఓడబోఁటించిన కూలి: చూ, తరపణ్యము; 7. వ్యథ: చూ, దుఃఖము; 8. మంగలిపని : చూ, ముండనము; అం. 9. నిశ్శబ్దక్రియలు నాలుగింటిలో నొకటి: చూ, నిశ్శబ్దక్రియలు.

ఆవాయకము. సం. వి. అ. పుం: చూ, ఆవాపకము.

ఆవాలము. సం. వి. అ. న. ఆవాపము : చూ, పాదు. 1.

ఆవాలు. దే. వి. బ. ఆబలు. (హిందీ-రాయీ, అర-కదుఘూ.): చూ, సర్షపము. (ఆవాల పిండి లోపలకిచ్చిన వాంతి చేయును. వాత నొప్పులలోను కలరావాంతులలోను ఆవాలపట్టిని వేయుదురు: చూ, ఆవ.

ఆవాసము. సం. వి. అ. పుం. ఇల్లు: చూ, గృహము. 1.

ఆవాహనము. సం. వి. అ. న. 1. పిలుపు: చూ, సంబోధనము; 2. షోడశోపచారములలో నొకటి: చూ, ఉపచారములు.

ఆవాహించు. సం. అ. క్రి. అనుకూలపడు: చూ, పొందుపడు.

ఆవాహితము. సం. విశే. (అ. ఆ. అ.) పిలువఁబడినది: అభిమంత్రితము, ఆకారితము, ఆమంత్రితము.

ఆవి. సం. స్త్రీ. అవ్య. 1. కనఁబడినది; దే. వి. (1) తాపము. "మ. విహరించుచో పలయానిలంబచేటఁదావిం జెల్లి సెమ్మేని యా,విహరించుంబిక నాదముల్ చెవికిఁ గావించుం జేవుక్ పోదమా" విజ 2, ఆ. 58: చూ, సంతాపము; (2) ఊపిరి. "గీ. అసురయోధను ముక్కున నావిగలుగఁ, బుడమినీకీఁడు." భార. ఉద్యో. 3, ఆ: చూ, శ్వాసము; (3) ఆవిరి: చూ, ఔష్ణ్యము.

ఆవించు. దే. స. క్రి. వాసెనమీఁదఁ బెట్టి ఆవిరితోఁ బక్వము చేయు. "వ. కీచకతండులంబులం బిండిఁగొట్టి కొట్రింబోసి యుప్పిగొప్పలుగాఁజేసి యావించిన కుడుముల బోనలు" కాశీ. 4, ఆ. 36: చూ, ఉప్పు. 2.

ఆవిగ్నము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-అవిగ్నము *; విశే. 2. ఆవేగము నొందినది.

ఆవిడ. దే. స. ఏ. రూ-ఆవిడె: చూ, అక్క.

ఆవిడి. దే. వి. రూ-ఆవళి ఉపద్రవము: చూ, విపత్తు.

ఆవిడె. దే. స. ఏ: చూ, రూ-ఆవిడ.

ఆవిధము. సం. వి. అ. పుం. రత్నాదులకు బెజ్జము వేయు వజ్రపు పోగర, ఆస్ఫోటని: చూ, వైధని.

ఆవిద్ధ. అం. ఆకాశచారులు పదునాఱుగురిలో నొకరు: చూ, ఆకాశచారులు.

ఆవిద్ధము. సం. విశే. అ. (అ. ఆ. అ.) 1. చేక్కఁగా తొలువఁబడినది; 2. ఆవిధము: చూ, వైధనిక; 3. కొట్టఁబడినది, ఆయస్తము: చూ, ఆహతము; 4. ఉంచఁబడినది: చూ, ఉపహితము; 5. వంకరైనది: చూ, వంకర.

ఆవిద్ధవక్త్రము. అం. నృత్తహస్తములు యిరువదితొమ్మిదింటిలో నొకటి. చూ, నృత్తహస్తములు.

ఆవినము. సం. వి. అ. న. నిధి: చూ, లిబ్బి.

ఆవిరి. దే. వి. ఊష్మము చూ, ఔష్ణ్యము.

ఆవిరినాఁగళ్ళు. పా. ఇంగ్లాండు, అమెరికా మొదలగు దేశములందు వాడుదురు. అవి ఏకఖండములుగను, చేదునుగను, నుండువిశేష ఃస్త్రీరముగల వోట్లుమాత్రము ముపయోగింపఁబడును: చూ, ఇనుపనాఁగలి.

ఆవిరిపెట్టినయెముకలు. వా. ఇందు రమారమి $2\frac{1}{4}$ % నత్రజనియు $25\frac{1}{2}$ % స్ఫురత్వంచామ్లజనిదమును ఉండును.

ఆవిరియంత్రము పా. దీనిసహాయముచేతనీరుతోడుటకు మధ్యావర్తన జలాకర్షములను నొకవిధమగు యంత్రములు సామాన్యముగనుపయోగింపఁబడును

ఆవిర్లు. దే. అ. క్రి చెమటఁగలదియగు: చూ, చెమటపోయు.

ఆవిర్భవించు. సం. అ. క్రి. అవతరించు: చూ, పుట్టు. 2.

ఆవిర్భవిల్లు. సం. అ. క్రి.—పై.—

ఆవిర్భావము. సం. వి. అ. పుం. జన్మము: చూ, పుట్టుక.

ఆవిర్భూతము. సం విశే. (అ. ఆ. అ.) పుట్టినది, ప్రభూతము: చూ, సంభూతము.

ఆవిలకము. సం. విశే. (అ. ఆ. అ.) కలఁకఁబాఱినది: చూ, మలినము. 3.

ఆవిలము. సం. వి. అ. పుం.—పై.—

ఆవిలి. దే. వి. మాంత్రికుఁడు ఉపయోగించెడి కాఁచపాత్రి. (మాంత్రికుఁడు = మంత్రవిద్య నెఱిఁగినవాఁడు.): చూ, పాత్రము. 6

ఆవిష్కరణము. సం. వి. అ. న. ఖ్యాతి చూ, ప్రసిద్ధి. 1.

ఆవిష్కరించు. సం. స. క్రి. ప్రకటించు: చూ, వెల్లడించు.

ఆవిష్కృతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రకటింపఁబడినది: చూ, ప్రకటితము; 2. వెలయింపఁబడినది.

ఆవిష్కృతి. సం. వి. ఇ. స్త్రీ. ఖ్యాతి: చూ, ప్రసిద్ధి. 1.

ఆవిష్క్రియ. సం. వి. ఆ. స్త్రీ. —పై—

ఆవిష్టము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆవేశము కొన్నది; 2. చొచ్చినది.

ఆవిష్టుఁడు. సం. వి. అ. పుం. ప్రేతాదులచే యెవఁడు గ్రహింపఁబడి పలవరించునో వాఁడు: చూ, ప్రేతవాహుఁడు.

ఆవు. దే. వి. గోవు: చూ, ధేనువు. (వృత్తియందు అంత్యవర్ణలోపము వికల్పముగ నగు.— ఆఁగుదుపు, ఆఁబడ్డ, ఆఁబెయ్య, ఆఁమంద మొ.)

ఆవుఆవు కుమ్ములాడి లేఁగ కాలు విఱుగఁద్రొక్కినట్లు. లో. ఉదా.— "ఆవునావును గుమ్ములాడ నడిమి లేఁబెయ్య కాళ్ళు విఱిచినట్లు రాజురాజునుం బోట్లాడి దూత కెగ్గు సేయ దగ్గరుదే." (నీతిచంద్రిక —విగ్రహము.)

ఆవుకుఁడు. సం. వి. అ. పుం. (నాట్య పరిభాష యందు) తండ్రి.

ఆవుత్తుఁడు. సం. వి. అ. పుం. (నాట్యపరిభాష యందు) బావ. రూ-ఆవృత్తుఁడు.

ఆవుతోఁక. దే. వి. ఆఁదోఁక: చూ, గోవాలము.

ఆవురించు. దే. అ. క్రి: చూ, రూ-ఆవులించు.

ఆవురింత. దే. వి: చూ, రూ-ఆవులింత.

ఆవురు. దే. వి. బావురు, గోదనార్త ధ్వనులయందగు ధ్వన్యనుకరణము. "ఉ. దేవుఁడొ మానిసో యని మదిందలపోఁతలు వాకొనా నినిన్, కేవురుమేయుచేందముల నిందరయునిర్పిద రిష్టు మాఁగయున్, పాపులవోరు నీయెడను పాదతలంబునఁ దన్నినట్లుగా, నీవొకయింత యావురని యేడ్వఁగదన్న కుమార రత్నమా" పర.2, ఆ: చూ, హాహాహా.

ఆవురుమను. దే. అ. క్రి. బావురుమని (బావురుమని) ఏడుచు: చూ, విలపించు.

ఆవులపట్టించినవాఁడు అర్జునుఁడు. లో. ఒకానొకలోకోక్తి.

ఆవులించు. దే. అ. క్రి. రూ-ఆవలించు: చూ, జృంభించు.

ఆవులింత. దే. వి: చూ, రూ- ఆవురింత : చూ, హాక్షిక.

ఆవులేనియిల్లు అం. నిరర్థకము లేదిండిలోకొకటి: చూ, నిరర్థకములు.

ఆవూకుఁడు. సం. వి. అ. పుం. తండ్రి : చూ, పితరుఁడు.

ఆవృతము. సం. విశే. (అ. ఆ. అ.) చుట్టఁబడినది: చూ, సంవృతము.

ఆవృత్తము. సం. విశే. తిరుగుడుపడినది : చూ, ఆఘూర్ణితము.

ఆవృత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1 : చూ, తడవ; 2 అపరివృత్తి: చూ, మరలఁబాటు; 3. కంఠపాఠము, వల్లె: చూ, వల్లె. 4.

ఆవృత్తిదీపకము. సం. వి. అ. న. ఒకానొక అలంకారము. పద, అర్థ, ఉభయములను త్రివిధములచే ధర్మైక్యమందుట : చూ, అలంకారము. 3.

ఆవృత్తు. సం. వి. త్. స్త్రీ, న. 1. రీతి: చూ, విధము. 1; 2. స్వాధ్యాయక్రమము, అనుక్రమణిక: చూ, పరిపాటి.

ఆవృత్తుఁడు. సం. వి. అ. పుం. (నాట్యపరిభా

యందు) భావ: రూ-అవుత్తుఁడు.

ఆవేగము. సం. వి. అ. పుం. 1. (ఇష్టానిష్టప్రాప్తి చేఁగలుగు)తొట్రుపాటు: చూ. స్ఖలనము. 2; 2. కోపము: చూ, రోషము; అం. 3 సంచారీభావములు ముప్పదిమూఁడింటిలో నొకటి: చూ, సంచారీభావములు (అరాతిసభ టుండు రాముసకెదురై కేలంగోలఁ గీలించి కేలఁబడఁగసంబేవిడచెను.)

ఆవేగి. సం వి. ఈ. స్త్రీ. బొద్ది *. చూ, వృద్ధదారకము.

ఆవేదకుఁడు. సం. విశే. (అ ఆ. అ.) : చూ, తెలిపెడువాఁడు.

ఆవేదనము. సం. వి. అ. న. తెలియఁజేయుట: చూ, సూచకము. 6.

ఆవేదించు. సం. స. క్రి: చూ, తెలియఁజేయు: చూ, సూచించు. 2.

ఆవేదితము. సం. విశే. (అ, ఆ అ.) తెలుపఁబడినది: చూ, సూచితము. 2.

ఆవేలము. సం. వి. అ. న. తాంబూలకల్కము, నమలిన తాంబూలము: చూ, తమ్మ.

ఆవేశనము. సం. వి. అ. న. 1. కమ్మరిసాల: చూ, గృహము. 1; 2. భూతావేశము. రూ-ఆవేశము: చూ, సోకుఁడు; 3. చొరవ: చూ, ప్రవేశము; 4. సంతోషాదులవలనఁ గలిగెడు పారవశ్యము. రూ-ఆవేశము: చూ, సుమాశము; 5 తొందర: చూ, సంభ్రమము. 1.

ఆవేశము. సం. వి. అ. పుం. చూ, ఆవేశనము. 2, 3, 4, 5.

ఆవేశించు. సం. అ క్రి. చొచ్చు. "గ్రహము ఆవేశించినది.": చూ, సోఁకు. 4.

ఆవేశికుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) విందునకు పిలువఁబడినవాఁడు, అతిథి: చూ, విందు. 4.

ఆవేష్టకము. సం. వి. అ. పుం. ముండ్లకంచె: చూ, ప్రాచీనము. 1.

ఆవేష్టితము. అం. హస్తకరణములు నాలుగింటిలో నొకటి: చూ, హస్తకరణములు.

ఆవేళ. దే. అవ్య. అకాలము.

ఆవైపు. దే. వి: చూ, అదిక్కు.

ఆవ్రశ్చన. సం. వి అ. న. 1 మంత్రభేదము: చూ, మంత్రము. 1; 2. మ్రానితొఱ్ఱ: చూ, రంధ్రము. 1.

ఆశ. సం వి. ఆ. స్త్రీ. 1.= ఆస ఇచ్ఛ: చూ, వాంఛ; 2.= ఆస. దిక్కు: చూ, హరిత్తు; 3 = ఆస. అత్యాశ. "చ. పిపీకతి దుర్గదుర్వ్యయ విభ్రమయుక్తిఁ గులాభిమానముల్, బసచెడ సేవఁజేసితివిపన్నుఁడవై పరసేవాసీమ వాయసమువలెన్ భుజి వితిఁ బ్రయత్నము నిష్ఫలమైనశించె సంతసపడ పుగ్రికర్మపిశు నత్వముఁజూపెద వాశయేటికిన్" భర్తృ. 3, ఆ. 3: చూ, వాంఛ; అ. పుం. 4 అంతట వ్యాపించుట: చూ, వ్యాప్తి. 1; 5. భుజము: చూ, హస్తము.

ఆశంపిత సం. వి. ఋ. పుం. ప్రియవస్తువును కోరువాఁడు, ఆశంసిత, ఆశంపితుడు, ఆశంసువు: చూ, కోరువాఁడు.

ఆశంసనము. సం. వి. అ. న. ఇచ్ఛ: చూ, వాంఛ.

ఆశంసిత. సం. విశే (ఋ. ఈ. ఋ.) 1: చూ, ఆశంపిత; 2 పరోక్షమునందుఁబొగడువాఁడు: ఆశంసితుఁడు, ఆశంసువు.

ఆశంసితము. సం. విశే (అ. ఆ. అ.) కోరఁబడినది: చూ, వాంఛితము.

ఆశంసితుఁడు. సం. వి. ఋ. పుం: చూ, ఆశంసిత.

ఆశంసువు. సం. విశే. ఉ.—పై.—

ఆశకుఅంతములేదు. లో. ఒకానొక లోకోక్తి.

ఆశపడు. మి. అ. క్రి. అక్కఱపడు: చూ, వాంఛించు.

ఆశపెట్టు. మి. స. క్రి: చూ, ఆసపెట్టు.

ఆశము. సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, నిప్పు; 2. అంతటను ప్రసరించుట: చూ, వ్యాప్తి. 1.

ఆశయ. సం. వి. ఆ. స్త్రీ. గుండాలయనుగడ్డి: చూ, తృణము. 1.

ఆశయము. సం. వి. అ. పుం 1. తలఁపు: చూ, విషయము. 4; 2. చోటు: చూ, స్థానము.1; 3. ఆశ్రయము: చూ, ప్రాపు.2; 4. మనసు: చూ, హృదయము; 5. పాఁతఱ: చూ, లిబ్బి.2; 6 మడుగు: చూ, సరస్సు. 1.

ఆశయిత సం. విశే. (ఋ. ఈ. ఋ.): చూ, తినిపించువాఁడు.

ఆశయోశయుఁడు. సం. వి. అ. పుం. మరుఁడు: చూ, మన్మథుఁడు.

ఆశరుఁడు సం. వి అ. పుం. 1. అగ్ని: చూ, నిప్పు; 2. కోనఱేఁడు, నైరృతి: చూ, మూలఱేఁడు; 3. రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు 1.

ఆశాపరవశుఁడు. సం వి అ. పుం ఆశకు అధీనమైనవాఁడు.

ఆశాపాలుఁడు. సం. వి అ. పుం. దిక్పాలకుఁడు: చూ దిక్పాలుఁడు.

ఆశాపాశము. సం. వి. అ న. ఆసయను త్రాడు (ఇట్లు ఆశాబంధము = ఆసయను ముడి); జా. ఆసయను త్రాడు. "క. ఆశను విడువని జీవికిఁ, గ్లేశము విడిపింపఁదరమె- క్లేశపునకునా, యాశాపాశము త్రెల్లను, గోసినఁ గ్లేశంబువిడును రూఢిగ వేమా." వేమన. 322. ప.

ఆశాపిశాచిక. సం. వి. ఆ. స్త్రీ. ఆశయను పిశాచము.

ఆశాబంధము. సం. వి. అ. పుం. 1.ఊఱట: చూ, ప్రతిశ్రయము; 2. సాలెపురుగు చేసిన చేఁత: చూ, సాలెగూఁడు; 3. ఆసయనుముడి: చూ, ఆశాపాశము, 4. కోఁతిగూఁడు: చూ, మర్కటగృహము. (చూ, గృహము 1.)

ఆశాబద్ధుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఆశకు కట్టుఁబడినవాఁడు.

ఆశాభంగము. సం. వి. అ. పుం. ఆస చెడఁగొట్టుట.

ఆశాగదాశాంతము. సం. అవ్య. బ్రహ్మవఱకు.

ఆశాసనము. సం వి. అ. న ఆశీర్వచనము: చూ, దీవన.

ఆశాసించు సం. స. క్రి. ఆశీర్వదించు: చూ, దీవించు.

ఆశాస్తి. సం. వి. ఇ. స్త్రీ. ఇచ్ఛ: చూ, వాంఛ.

ఆశాస్యము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఆశీర్వదింపఁదగినది; 2. ప్రార్థింపఁదగినది: చూ, ప్రార్థనీయము

ఆశాహీనము. సం. విశే. (అ. ఆ. అ.) నిరాశఁ జెందినది.

ఆశి. సం. వి. ఈ. స్త్రీ. పాముయొక్క కోఱ, ఆశీస్సు: చూ, దంష్ట్ర.

ఆశించు. సం. స. క్రి.=ఆసించు: చూ, వాంఛించు.

ఆశిత. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ: చూ, వాంఛ.

ఆశితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. తినఁబడినది: చూ, భుక్తము. 1; 2. అంతకుముందు ఆవులను మేపిన పొలము: చూ, గవీనము.

ఆశితసుతుఁడు. సం. వి. అ.పుం. సగరచక్రవర్తి.

ఆశిరుఁడు. సం. వి. అ. పుం. అగ్నిహోత్రుఁడు: చూ, నిప్పు.

ఆశీకరశేకము. సం. అవ్య. అంబుశిణములు చేల్లినది మొదలు.

ఆశీతశైలము. సం. అవ్య. హిమాలయమువఱకు.

ఆశీతిభవ. సం. వి. ఆ. స్త్రీ. తనివి: చూ, తృప్తి.

ఆశీరము. సం. వి. అ. పుం. 1. పాలవిఱుగుడు: చూ, పాలు. 1; 2. జొన్న: చూ, పాలు.1;

3. అగ్ని: చూ, నిప్పు; 4. తిండి: చూ, పాపాటు.

ఆశీరాద్యర్థకము. పా. వృత్తమంతమునందుఁ గలశబ్దములలో నొకటి. ఉదా.— ఎకున్-తత్ వర్ధకములు. మిమ్ము దైవము రక్షించెడున్, మిమ్ము దైవము రక్షించుఁగాఁతత్, ఇత్యాది.

ఆశీరుఁడు. సం. వి అ. పుం రవి: చూ, సూర్యుఁడు.

ఆశీర్వదించు. సం. స. క్రి: చూ, ఆశాసించు.

ఆశీర్వచనము. సం వి. అ న: చూ, దీవన. (వాడుకఁ గలిగి నిఘంటువులలో లేనిది.)

ఆశీర్వాదము. సం. వి అ పుం. —పై.— (శాస్త్రసమ్మతమైనది.)

ఆశీవిషము. సం. వి. అ. పుం: పాము: చూ, సర్పము.

ఆశీస్సు. సం. వి. స. స్త్రీ. 1 ఆశీర్వాదము: చూ, దీవన; 2. ఇచ్ఛ: చూ, వాంఛ; 3 మంచిపని: చూ, హితము; 4. పొగడిక: చూ, స్తోత్రము; 5. పాముయొక్క కోఱ, ఆశి: చూ, దంష్ట్ర.

ఆశుకవిత్వము. పా. తలంచినంతమాత్రమున ధారాళముగఁ గవిత్వము చెప్పుట.

ఆశుగము. సం. వి. అ. పుం. 1. అమ్ము: చూ, బాణము. 1; 2. గాలి: చూ, వాయువు.

ఆశుగుఁడు. సం. వి అ. పుం. వేగిరముగాపోవువాఁడు.

ఆశుతోత్రిష్టి. సం. వి. ఇ. పుం, స్త్రీ. ఒకరకము తోఁటకూర: చూ, తోఁటకూర.

ఆశువు. సం. వి. ఉ. పుం. 1. ఎఱ్ఱజిలుగు వడ్లు: చూ, ధాన్యము; న. 2. శాసి: చూ, ప్రసిద్ధి. 1; క్రి. విశ. 3. వేగ: చూ, వేగము. 3; విశ. 4. వేగముగలది: చూ, వేగము. 3.

ఆశువ్రీహి. సం. వి. ఇ. పుం. ఎఱ్ఱజిల్లము వడ్లు: చూ, ధాన్యము.

ఆశుశుక్షణి. సం. వి. ఇ. పుం. 1. అగ్ని: చూ, నిప్పు; 2 వేఁడియూపిరి: చూ, శ్వాసము; 3. ఉచ్ఛిష్టము: చూ, ఎంగిలి.

ఆశ్రితము. సం. వి. అ. న. 1. కొంచెము పక్వము యినది; 2. చక్కఁగా పక్వమయినది

ఆశౌచము. సం. వి. అ. న 1 అంటు: చూ, మైల 4, 2. చావుపుటుల: చూ, మృతాశౌచము; 3. జాతాశౌచము: చూ, పురుడు

ఆశౌచములు. పా. జాతాశౌచము, మృతాశౌచము. (2)

ఆశ్చర్యపడు. మి. అ. క్రి చూ, వెఱఁగొందు.

ఆశ్చర్యము. సం. వి అ. న. 1.=అక్కజము: చూ, వింత. 1; 2. నవరసములలో నొకటి: చూ, అద్భుతము 2. (చూ, రసములు.), విశ. 3. అచ్చెరువయినది: చూ, వింత. 1; అం 4. రసస్థాయీభావములు తొమ్మిదింటిలో నొకటి, విస్మయము: చూ, రసస్థాయీభావములు. (మున్నెన్నఁడుఁ జూడని వస్తువులఁ జూడ మనమునఁ బుట్టెడి సంతోషము. ఉదా. రావణుం డప్లపరిమితమగు వానర సేనావిస్తారంబును జూచి యయ్యారే! యింతటివానరసేనను మున్నెన్నఁడుఁ జూచి యుండలేను. అని యచ్చెరువొందెను.

ఆశ్రమము సం. వి అ. పుం, న 1. మునుల యిల్లు, ఆకుటిల్లు: చూ, గృహము. 1 2. బ్రహ్మచర్యాది — ఇవి నాలుగు :— బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము సన్యాసము; 3 సన్యాసులు లోనగువారు ఉండెడుచోటు, మఠము: చూ, గృహము. 1 4. అడవి: చూ, విపినము; 5. సన్యాసుల సాంప్రదాయభేదమును దెలిపెడి గుఱుతు చూ, లక్షణము. 1; 6. శిష్యులు మొదలగువారుండు ఇల్లు: చూ, గృహము. 1.

ఆశ్రమవాసపర్వము. అం. భారతపర్వములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, పర్వములు.

ఆశ్రయము. సం. వి. అ. పుం 1.=ఆసరా: చూ, ప్రాపు. 2; 2 బలవంతు నాశ్రయించుట, సంధ్యాది ఆఱుగుణములలో నొకటి: చూ, గుణములు; 3. చోటు: చూ, స్థానము. 1; 4. ఇల్లు: చూ, గృహము. 1; 5. ఒకానొక దేశము: చూ, దేశము.

ఆశ్రయాశి సం. వి శ్. పుం అగ్ని: చూ, నిప్పు.

ఆశ్రయాశుఁడు సం. వి. అ. పుం. 1 -పై.-; విణ. 2. ఆశ్రయించినవానినిఁ జెఱుచువాఁడు: చూ, ప్రాపుచెఱుచువాఁడు.

ఆశ్రయించు సం. స. క్రి. చూ, ప్రాపుగొను.

ఆశ్రయుఁడు. సం. విణ (అ ఆ అ.) పొందించువాఁడు: చూ, ప్రాపకుఁడు.

ఆశ్రవము. సం. వి. అ. పుం 1. అంగీకారము: చూ, సమ్మతి. 1; 2 రాగద్వేషాదిప్రయుక్త దుఃఖము. చూ, దుఃఖము, 3. శ్రవణేంద్రియముతోఁ గూడ గొనిన బుద్ధి: చూ, బుద్ధి, 4. పట్టుగల: చూ, ప్రతిజ్ఞ.

ఆశ్రవుఁడు. సం విణ. (అ. ఆ. అ.) 1 మాట దాఁటనివాఁడు. చూ, విధేయుఁడు; 2. బాగుగా వినువాఁడు; 3 మాటలలో భేదముఁ గల్పించువాఁడు

ఆశ్రావణము. సం. వి. అ. న. ఒకానొక నాటకాంగము, నాటకపరిచ్ఛేదము: చూ, నాటకము. 1.

ఆశ్రావకము సం. వి. అ న పారేవతము *. చూ, రైవతకము

ఆశ్రి. సం. వి ఇ. స్త్రీ. యా-అశ్రి. కత్తి లోనగువాని వాయి: చూ, వాదర.

ఆశ్రితము. సం. విణ. (అ ఆ. అ.) ఆశ్రయింపఁబడినది: చూ, ప్రాపు. 2

ఆశ్రితవత్సలుఁడు. పా ఆశ్రితులయందు వాత్సల్యము గలవాఁడు. (ఇట్లు ఆశ్రితరక్షకుఁడు మొ.)

ఆశ్రితుఁడు సం వి. అ పుం. ఒకనిపోషణలో నుండువాఁడు.

ఆశ్రుతము. సం విణ (అ. ఆ. అ) 1. అంగీకరింపఁబడినది: చూ, సమ్మతి. 1; 2 మంత్రభేదము: చూ, మంత్రము 1; 3 హోమవస్తువు; 4. మాయచేతఁ జేయఁబడిన యడవి: చూ, కపిసము.

ఆశ్లిష్టము సం విణ (అ. ఆ అ.) కవుఁగిలింపఁబడినది: చూ, ఉపగూఢము.

ఆశ్లేష. సం. వి. ఆ స్త్రీ.= ఆసిలేరు. ఇరువది యేడు నక్షత్రములలో నొకటి: చూ, నక్షత్రము. 1. (రూ-ఆశ్లేషము)

ఆశ్లేషము. సం. వి. అ. పుం. 1.—పై.—; 2 కవుఁగిలింత: చూ, కౌఁగిలి.

ఆశ్లేషాభవము. సం. వి అ పుం. కేతుగ్రహము: చూ, గ్రహము. 2.

ఆశ్లేషించు. సం. స. క్రి: చూ, కౌఁగిలించు.

ఆశ్వత్థము సం వి. అ న: చూ, రావిపండు.

ఆశ్వము. సం. వి. అ. న. గుఱ్ఱపుసమూహము: చూ, హయము.

ఆశ్వమూత్రి. సం వి. ఈ. స్త్రీ. అంగుగు, ముఱుము*: చూ, సల్లకి.

ఆశ్వయుజము. సం. వి. అ. పుం. 1. ఆశ్వయుజమాసము: చూ, మాసము 1; 2. శరదృతువులో మొదటినెల. (ఆశ్వయుజ కార్తీకమాసములు శరదృతువు.)

ఆశ్వయుజి. సం. వి. ఈ. స్త్రీ ఆశ్వయుజపౌర్ణమి, అశ్వినినక్షత్రయుక్తమగు పౌర్ణమి, కోజాగరము, కౌముది, కౌముదీచారము: చూ, పున్నమ

ఆశ్వలాయనస్మృతి. అం. మూలస్మృతులు పదునెనిమిదింటిలో నొకటి: చూ, స్మృతులు.

ఆశ్వసించు. సం. స. క్రి. రూ- ఆశ్వాసించు: చూ, ఓదారుచు.

ఆశ్వసితము. సం. విణ. (అ. ఆ. అ.) ఊఱడింపఁబడినది. రూ-ఆశ్వాసితము.

ఆశ్వాసనము. సం. వి. అ. న. ఓదారుపు: చూ, ప్రశ్రయము. (రూ-ఆశ్వాసము.)

ఆశ్వాసపూర్ణనియతశైలబంధచిత్రకందము పా. ఒకానొకచిత్రకవితా విశేషము. ఉదా.— "క. శ్రీగా గుడాంగన్యా, హాశవసఖ లలిత శీలి- యాధృతకేళీ, గాశగథికఃకరశన ద,యా శరధి క్రితాంబుజభవ- యంచితవిధినా." ఈ పద్యమునందు శ్రీగద్వాలకేశవ యనియున్నది. ముకుందవిలాసము. 1, 282.

ఆశ్వాసము సం వి అ. పుం. 1.—పై.—; 2. ఆఖ్యాయిక యను వచనకావ్యములోని వర్గువు: చూ, పరికథ; 3. గ్రంథభాగము: చూ, పరిచ్ఛేదము; 4. నాటకపరిచ్ఛేదము: నాటకము. 1; 5. ఎగఊపిరి: చూ, శ్వాసము; అం. 6. సప్తవ్యసనములలో నొకటి: చూ, వ్యసనములు.

ఆశ్వాసించు. సం. స క్రి: చూ, రూ- ఆశ్వసించు.

ఆశ్వాసితము. సం. విణ. (అ. ఆ. అ): చూ, రూ-ఆశ్వసితము.

ఆశ్వికము. సం. వి. అ., సంభోగబంధము లలో నొకటి: చూ, రతిబంధము.

ఆశ్వికుఁడు. సం. వి. అ. పు.: చూ, రూ-అశ్వికుఁడు.

ఆశ్వితి. సం. వి ఈ. స్త్రీ: చూ, అశ్విని.

ఆశ్వినము. సం. వి. అ. పుం. 1: చూ, ఆశ్వయుజము; విణ. 2. గుఱ్ఱము ఒకదినము పోఁదగిన (త్రోవ.): చూ, మార్గము. 1. (రూ-ఆశ్వీనము.)

ఆశ్వినేయులు. సం. వి. అ. పుం. అశ్వినీదేవతల కుమారులు అనఁగా దేవవైద్యులు: చూ అశ్వులు.

ఆశ్వీనము సం. విణ. (అ. ఆ. అ.): చూ, రూ-ఆశ్వినము. 2.

ఆశ్వీయము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱముల గుంపు, ఆశ్వము: చూ, హయము; విణ. 2. గుఱ్ఱముల కిష్టమయినది.

ఆషాఢపూర్వజము. సం. వి. అ. పుం: చూ జ్యేష్ఠమాసము.

ఆషాఢభవుఁడు. సం వి అ. పుం అంగారక గ్రహము: చూ, రాహువు. 2.

ఆషాఢము. సం. వి. అ. పుం. 1 ఒకానొకనెల: చూ, మాసము. 1; (రూ-అషాఢము.); 2. ఉత్తరాషాఢానక్షత్రము, ఏచికంకటి చుక్క: చూ, నక్షత్రము. 1, 3. పూర్వాషాఢానక్షత్రము: చూ, నక్షత్రము 1; 4. మలయపర్వతము, గిరిసారము: చూ, పర్వతము; 5. బ్రహ్మచారి పట్టుకొను మోదుగుకఱ్ఱ

ఆషాఢి. సం. వి. ఈ. స్త్రీ. ఆషాఢశుద్ధపౌర్ణమి: చూ, పున్నమ. (పూర్వాషాఢా నక్షత్రయుక్తముగాగాని (లేక) ఉత్తరాషాఢా నక్షత్రయుక్తముగాగాని గల పౌర్ణమి.)

ఆషూర్ఖానా. హిం. సత్రము.

ఆష్టగుణికుఁడు. పా. ఎనిమిదిరెట్లు వడ్డి కిచ్చెడు వాఁడు.

ఆస. 1. సం. అవ్య. ఆయెను, బహువార్థకము: పై. వి (1)= ఆశ. కోరిక: చూ, వాంఛ; (2)= ఆశ. అత్యాశ: చూ, వాంఛ; (3)= ఆశ దెస: చూ, హరిత్తు.

ఆసంగము. సం వి. అ. పుం. 1. ఆసరా: చూ, ప్రాపు. 2; 2. కోరిక: చూ, వాంఛ.

ఆసుగిని. సం. వి. ఈ. స్త్రీ. వాత్య, సుడిగాలి: చూ, వాయువు.

ఆసంది. సం. వి. ఇ. పుం. 1. కటువు, పాడె:

చూ, శయనయానము; 2. చేచ్చౌకమైన మంచ మువంటి పీఁట: చూ, పీఁట; 3. చౌకమగు మంచము: చూ, మంచేము. (రూ-ఆసంధి.)

ఆసంధి. సం. వి. ఇ. పుం. —వై.—

ఆసకస్పైరగాఁడు. ద్వ. వి. ఒకానొక పక్షి: చూ, పక్షి.

ఆసక్తము సం. విశే. (అ. అ. అ.) కూడియున్నది: చూ, సంయుక్తము.

ఆసక్తి సం. వి. ఇ. స్త్రీ.= ఆసత్తి: చూ, వాంఛ.

ఆసక్తుఁడు. సం. విశే. (అ. అ. అ) ఆసగలాఁడు: చూ, లుబ్ధుఁడు. 2.

ఆసలది. ద్వ. వి. కులట: చూ, ఱంకులాఁడి.

ఆసగలాఁడు. ద్వ. విశే: చూ, ఆసక్తుఁడు.

ఆసగొను. ద్వ. స క్రి. కోరు: చూ, వాంఛించు.

ఆసచేయు. ద్వ. స. క్రి.—వై.— "ఉ. ఇంద్రపదంబుకోరఁడు దిగీశుల రాజ్యము లాసచేయఁడు." వి పు, 2, ఆ. 65.

ఆసత్తి సం వి. ఇ. స్త్రీ. 1. లాబము, మూల ద్రవ్యముకంటె అదనముగ వచ్చిన సొమ్ము: చూ, లాభము. 1; 2 కూడిక: చూ, సంయోగము; వై వి. (1)= ఆసక్తి. కోరిక: చూ, వాంఛ.

ఆసత్యులు. సం. వి అ. పుం. అశ్వినీ దేవతలు: చూ, అశ్వులు.

ఆసన. సం. వి. అ. స్త్రీ. 1.= ఆసాను. కూర్చుండుట: చూ, స్థితి 2; 2. అంగడివీధి : చూ, వీధి. 3.

ఆసనము. సం. వి. అ. న. 1 పీఠము: చూ, పీఁట; 2. ఏనుఁగు మూఁపు: చూ, స్కంధము. 1; 3. ఏదియు అక్కఱలేకపోవుట; 4. దేశకాలాద్యపేక్షచేత నిలుచుట; బలాద్యపేక్షచే దండెత్తిపోక నిలుచుట: చూ, యానములు. (చూ, గుణము.); (ఇది పంచవిధము.— సంధాయాసనము, ప్రసంగాసనము, విగృహ్యాసనము, సంభూయాసనము, ఉపేక్ష్యాసనము (వీనియర్థము యానశబ్దము కడచూడుము.) 5. కూర్చుండుట: చూ, స్థితి 2; 6. చోటు: చూ, స్థానము. 1; త్రిం. 7. పగ్గము *: చూ, వేఁగిప; అం. 8, షోడశోపచారములలో నొకటి: చూ, ఉపచారములు; 9 యోగాంగములు తొమ్మిదింటిలో నొకటి : (చూ, అంగము. 9); చూ, యోగాంగములు. 10. సంధ్యాది షడ్గుణములలోనొకటి: చూ, గుణములు.

ఆసనములు. అం. స్వస్తికాది—స్వస్తికాసనము, గోముఖాసనము, బద్ధాసనము. పద్మాసనము, వీరాసనము, సింహాసనము, భద్రాసనము, ముక్తాసనము (దీనికి సిద్ధాసనమని, వజ్రాసనమని, గుప్తాసనమనియు నామాంతరములు గలవు.) మయూరాసనము, కుక్కుటాసనము, వరాహాసనము, ఏణాసనము, క్రౌంచాసనము, ముద్రికాసనము, సర్వతోభద్రాసనము, నాగాసనము, మత్స్యాసనము, వ్యాఘ్రాసనము, అర్థచంద్రాసనము, అశ్వాసనము, దండాసనము, శైలాసనము, ఖడ్గాసనము, ముద్గరాసనము, మకరాసనము, హస్తికాసనము, కర్ణికాసనము, సీరాసనము, స్థాణ్వాసనము, సిద్ధాసనము.(30.)

ఆసనావర్తి. గ. అం. శుభావర్తములలో నొకటి: చూ, అశుభావర్తములు.

ఆసన్నము. సం. వి. అ. న. 1. దాపు : చూ, సమీపము. 1; 2. చావైనది: చూ, సవిధము.

ఆసన్నవింశ. సం. వి. ఇ. స్త్రీ. ఇరువది వస్తువులు.

ఆసపడు. వై. అ. క్రి: చూ, వాంఛించు.

ఆసపాటు. వై. వి. కోరిక: చూ, వాంఛ.

ఆసపెట్టు. వై. స. క్రి: చూ, ఆపేక్షపెట్టు.

ఆసరా. వై. వి.= ఆశ్రయము. ఊఁత : చూ, ప్రాపు. 2.

ఆసవము. సం. వి. అ. పుం. 1. పక్వముకాని చెఱుకురసమున చేసిన కల్లు, చెఱుకురసమున

చేసిన కల్లు (అని కొందఱు.): చూ, సుర. 1; 2. కల్లుతేట: చూ, సురామండము, 3 పూఁదేనె: చూ, మకరందము.

ఆసవములు. అం. ద్రాక్షాసవము, మాతాసవము, సురాసవము, చెంగల్వాసవము, పద్మాసవము, రుద్రపత్రాసవము, సునాముఖిపత్రాసవము, మధ్వాసవము, శర్కరాసవము, తింత్రిణ్యాసవము. (9.)

ఆసాదనము. సం. వి. అ. న. పొందు, ప్రాప్తి: చూ, లాభము. 1.

ఆసాది. దే. వి. మతంగుఁడు: చూ, మాదిగ.

ఆసాదించు. సం. స. క్రి. పొందు,లభించు:చూ, ప్రాప్తించు.

ఆసాదితము. సం. విణ (అ. ఆ. అ.) పొందఁబడినది: చూ, ప్రాప్తము. 1.

ఆసాద్యము. సం. విణ. (అ. ఆ. అ) పొందఁదగినది: చూ, ప్రాప్యము.

ఆసాను. పా అధాగము.

ఆసామి పా. వ్యక్తి.

ఆసామీవారీ. పా పేర్లవరుసగా వ్రాయుట.

ఆసారము. సం. వి. అ. పుం. 1. జడివాన: చూ, ధారాసంపాతము; 2. మునుగ *: చూ, తగ్రువు. 1; 3. అగ్రపర్ణము * : చూ, జిల్లేడు; 4. మిత్రబలము - మిత్రసంధిబలము - మిత్రసైన్యము; 5. అంతట సేన వ్యాపించుట: చూ, ప్రసరణి; 6. దండువిడిసిన చోటు : చూ, శిబిరము; 7. తొలిచేదువులు: చూ, వేదము.

ఆసించు. వై. స. క్రి.=ఆశించు : చూ, వాంఛించు.

ఆసిక. సం. వి. ఆ. స్త్రీ. కూర్చుండుట : చూ, స్థితి. 2,

ఆసికుఁడు. సం. వి. అ. పుం. కత్తిగట్టువాఁడు: చూ, ఖడ్గి.

ఆసిక్తము. సం. విణ (అ. ఆ. అ.) అంతటతడుపఁబడినది.

ఆసితము సం. వి. అ. న. 1. కూర్చుండుట:చూ స్థితి. 2; విణ. 2. పూర్వమునందు అవులుండు తావు: చూ, భూమి 1; 3 కూర్చుండినది.

ఆసితసంతుఁడు. సం వి. అ. పుం. సగర చక్రవర్తి: చూ, రాజు. 1.

ఆసిద్ధము. సం విణ. (అ. ఆ. అ.) 1. అడ్డగింపఁబడినది: చూ, రుద్ధము. 1. 2. కట్టాయిత్తమైనది.

ఆసియా. అం. ఖండము లయిదింటిలో నొకటి: చూ, ఖండములు.

ఆసీనము సం విణ (అ. ఆ. అ) కూర్చున్నది.

ఆసీనుఁడు. సం. విణ (అ. ఆ. అ.) కూర్చున్నవాఁడు: చూ, ఉపవిష్టుఁడు.

ఆసు దే. వి. సాలెవాఁడు అసుపోయునపుడు నూలు చొప్పించెడు క్రోవి:చూ, ఆసుఁగ్రోవి.

ఆసుఁగ్రోవి. దే. వి. (ఆసు + క్రోవి.): చూ, తంత్వాకర్షణము.

ఆసుతీబలుఁడు. సం. విణ పేర్వరి : చూ, సమర్థుఁడు.

ఆసుపోయు, దే. స. క్రి. కొయ్యచట్టముగుండా దారమునుపోయు: చూ, పోఁగువాలు (రూ_ ఆసువోయు.)

ఆసుమ్రాను. దే. వి. నూలుపోఁగు వాటించుటకై వరుసకు మూఁడువంతువగాని అయిదువంతునగాని నాలుగైదు వరుసలుగా మెలలు గూర్చిన కొయ్యచట్టము.

ఆసురము. సం. వి. అ. పుం. 1. బొంతకాకి: చూ, వాయసము 1; న. 2. చేవుటియుప్పు: చూ, లవణము. 1; 3: చూ, విష్ఠాస్రుతము; పుం. 4. ధనమిచ్చి కన్యను దీసి చేసికొనెడి యొకానొక వివాహము: చూ, వివాహము.

ఆసురి. సం. వి. ఈ. స్త్రీ. 1. నల్లావాలు: చూ,

ఆసురి. సం వి. ఈ. స్త్రీ. 1. నల్లావాలు: చూ, సర్షపము; 2. మూలానక్షత్రము: చూ, నక్షత్రము. 1; 3. అర్షచ్ఛందోబద్ధమైన యొకానొక మంత్రపాఠము: చూ, మంత్రము. 1; 4. బెల్లముచేయక చేసిన సారాయి: చూ, సుర. 1; 5. పంది: చూ, సూకరము.

ఆసురీణము. సం. విణ. (అ. ఆ. అ.) నల్లావాలం పండునది (పొలము): చూ, భూమి. 1.

ఆసురుఁడు. సం. వి. అ. పుం. 1. నైరృతి: చూ, మూలవేలుఁడు; 2. రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

ఆసులోక్రోవివలె. లో. ఉదా.— "అమరపురిఁ జేఱవెలుచుదిశాధిపతుల, కెల్లఁ జేయంగనచ్చటి కిచ్చటికిని, వారదుండాసుగోవి చందమునఁ దిరుగు." కువలయాశ్వచరిత్ర. (ఆసులోకండి.)

ఆసువోయు. దే. స. క్రి. (ఆసు + పోయు.): చూ, రూ-ఆసుపోయు.

ఆసేకము. సం. వి. అ పుం. ఆసేచనము: చూ, చేల్లుట.

ఆసేచనకము. సం. విణ. (అ. ఆ. అ.) ఎంతమాచినను తనివితీరని వస్తువు.

ఆసేచనము. సం. వి. అ. పుం. 1: చూ, ఆసేకము; విణ. 2. కోరఁబడినది: చూ, సమీహితము.

ఆసేదివంతుఁడు. సం. వి. స. పుం. కూర్చున్నవాఁడు: చూ, ఆసీనుఁడు.

ఆసేధము. సం. వి. అ. పుం. అడ్డంకి: చూ, నిరోధము. 1.

ఆసేధించు. సం. స.క్రి. అడ్డగించు: చూ, నిరోధించు

ఆసేధ్యము. సం. విణ. (అ. ఆ. అ.) అడ్డగింపఁబడినది: చూ, రుద్ధము. 1.

ఆసేవితము. సం. విణ. సేవింపఁబడినది: అభ్యస్తము.

ఆసేవ్యము. సం. విణ. సేవింపఁదగినది.

ఆసౌత్రామణి. సం. అవ్య. 1. సౌత్రామణియాగముపఱకు; 2. యజుర్వేదపరాయితమునందు సౌత్రామణియను ప్రశ్నములు: చూ, వేదము.

ఆస్కందనము. సం. వి. అ. న. 1. జగడము: చూ, యుద్ధము; 2. ఇంకుట: చూ, శోషణము. 1; 3. తిరస్కారము: చూ, తిరస్కారము; 4. గతి: చూ, ప్రయాణము; విణ. 5. ఎండినది: చూ, శుష్కము. 2.

ఆస్కందితము. సం. వి. అ. న. 1. అతివేగమును అతిమందమును గాక నడితరముగాఁ బాఱెడి యొక (అశ్వధార.): చూ, ఖురి; అం. 2. అశ్వధారలయిదింటిలో నొకటి: చూ, అశ్వధారలు; 3. గుఱ్ఱపునడకలయిదింటిలో నొకటి: చూ, నడకలు; 4. భౌమమండలములు పదింటిలో నొకటి: చూ, భౌమమండలములు.

ఆస్తరణము. సం. వి. అ. న. 1. పీఠము: చూ, పీఁట; 2. ఎఱ్ఱకంబళి: చూ, రల్లకము; 3. ఏనుఁగుమీఁద బఱచెడి రత్నకంబళి: చూ, రల్లకము; 4. పడక: చూ, శయ్య. 1.

ఆస్తరము. సం. వి. అ. పుం. = ఆస్తర పు. —పై.—

ఆస్తి. దే. వి. ధనము: చూ, విత్తము. 1.

ఆస్తికత. సం. వి. ఆ. స్త్రీ. ఆస్తికుని భావము: చూ, ఆస్తికత్వము.

ఆస్తికత్వము. సం. వి. అ. న.—పై.—

ఆస్తికాఁడు. దే. వి. అచ్చుతుప్ప: చూ, ధనికుఁడు. 1.

ఆస్తికుఁడు. సం. వి. అ. పుం. 1. భగవంతుఁడున్నాఁడని నమ్మువాఁడు. (వ్య.—నాస్తికుఁడు.); విణ. 2. (అ. ఆ. అ.) ఓపికగలవాఁడు: చూ, శ్రద్ధధానుఁడు.

ఆస్తిక్యము. సం. వి. అ. న. 1: చూ, ఆస్తికత; అం. 2. నియమములు పదింటిలో నొకటి: చూ, నియమములు.

ఆస్తీర్ణము. సం. విణ. (అ. ఆ. అ.) పఱపఁబడినది: ఆచితము.

ఆస్థ. సం. వి. ఆ. స్త్రీ 1. కొలువు, గ్రామస్థులుచేరి వ్యవహారముచేయు చోటు: చూ, రచ్చ; 2. రాజసభ: చూ, సభ. 2; 3. ప్రయత్నము: చూ, యత్నము.

ఆస్థానము. సం. వి. అ. న. 1. కొలువు: చూ, రచ్చ; 2. రాజసభ: చూ, సభ. 2.

ఆస్థాని. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

ఆస్థికము. సం. విణ. (అ. ఆ. అ.) వజ్రాయుధము, కులిశము: చూ, బాణము. 1.

ఆస్పదము. సం. వి. అ. న. 1. చోటు: చూ, స్థానము. 1; 2. కృత్యము, చేఁత: చూ, పని. 2.

ఆస్పష్టము. సం. విణ. (అ. ఆ. అ.) స్పృశింపఁబడినది, ఉద్గాహితము— రూ-ఉద్గ్రాహితము: చూ, స్పృష్టము.

ఆస్ఫుజితుఁడు. సం. వి. త. పుం. నవగ్రహములలో నొకటి: (చూ, శుక్రుఁడు.) చూ, రాహువు. 2.

ఆస్ఫాలనము. సం. వి. అ. న. = అప్పళము: చూ, చేఱపు. 1.

ఆస్ఫాలము. సం. వి. అ. పుం. 1. —పై.—; 2. ఏనుఁగు చెవి కొట్టుకొనుట: చూ, ఝలఝుల.

ఆస్ఫాలించు. సం. స. క్రి. చేఱచు: చూ, పటితళించు.

ఆస్ఫాలితము. సం. విణ. (అ. ఆ. అ.) చేఱపఁబడినది: ఆస్ఫోటితము.

ఆస్ఫుజిత్తు. సం. వి. త. పుం. శుక్రగ్రహము: చూ, ఆస్ఫుజితుఁడు.

ఆస్ఫుటము. సం. వి. అ. పుం. అర్కపర్ణము*: చూ, జిల్లేడు.

ఆస్ఫోట. సం. వి. ఆ. స్త్రీ. 1. అడవిమల్లె*: చూ. మల్లె; 2. నల్లదింటెన*: చూ, దింటెన

ఆస్ఫోటక. సం. వి. ఆ. స్త్రీ. వేరుమల్లె, పటికి*: చూ, ముఖరి.

ఆస్ఫోటకము. సం. వి. అ. పుం. తెల్లజిల్లేడు* (కస్న-బిళిఎక్క-దగిడ): చూ, జిల్లేడు.

ఆస్ఫోటనము. సం. వి. అ. న. 1. ఆస్ఫాలనము: చూ, చేఱపు. 1; 2. జీవస్థానమునందు పొడిచిన పోటు: చూ, పోటు. 4; 3. తునుక; చూ, శకలము. 4.

ఆస్ఫోటని. సం. వి. ఈ. స్త్రీ. రత్నములకు బెజ్జము వేసెడు వజ్రపుపోగర: చూ, వైధనిక.

ఆస్ఫోటించు. సం. స. క్రి. 1. చేఱచు: చూ, పటితళించు; 2. పొడ్వనాటు: చూ, పొడుచు; 3. చీలు, అగలుచు: చూ, ఛేదిల్లు.

ఆస్ఫోటితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చేఱపఁబడినది: చూ, ఆస్ఫాలితము; 2. పొడువఁబడినది; 3. చీల్పఁబడినది: చూ, ఛేదితము.

ఆస్ఫోతము. సం. వి. అ. పుం. 1: చూ, ఆస్ఫుటము*; 2. కాంచనము* (చూ, కోవిదారము.): చూ, దేవకాంచనము; 3. నల్లదింటెన*: చూ, దింటెన; 4. నవమాలిక*: చూ, విరజాజి; 5. అడవిమల్లె*: చూ, మల్లె.

ఆస్య. సం. వి. ఆ. స్త్రీ. కూర్చుండుట: చూ, స్థితి. 2.

ఆస్యము. సం. వి. అ. న. 1. ముఖము: చూ, వదనము. 2; 2. నోరు: చూ, వదనము. 1; విణ. 3. వక్త్రభవము: చూ, మాట. 1; 4. ఉండఁదగినది: చూ, స్థాతవ్యము.

ఆస్యోటని. సం. వి. ఇ. స్త్రీ. అడవిమల్లె*: చూ, మల్లె.

ఆస్రము. సం. వి. అన. 1. కన్నీరు, రూ-అశ్రము: చూ, రోదనము. 2; 2. నెత్తురు: చూ, రక్తము. 1; 3. కోణము: చూ, కొండ్రిక. 1.

ఆస్రవము. సం. వి. అ. పుం. రాగద్వేషాది ప్రయుక్తమగు దుఃఖము: చూ, క్రమము. 1.

ఆస్వదనము. సం. వి. అ. న. 1. రూ-ఆస్వాదనము, కుడుపు: చూ, భుక్తి. 2; 2. చేవి: చూ, రుచి. 1. (రూ-ఆస్వాదనము.)

ఆస్వదించు. సం. స. క్రి. 1. కుడుచు : చూ, భుజించు. 2; 2. రూ- ఆస్వాదించు : చూ, చేవిగొను.

ఆస్వనితము. సం. వి. అ. న. ఉల్లము, మనస్సు: చూ, హృదయము. 2.

ఆస్వాదనము. సం. వి. అ. న: చూ, రూ- ఆస్వదనము.

ఆస్వాదించు. సం. స. క్రి : చూ, రూ- ఆస్వదించు.

ఆస్వాదితము. సం. విణ (అ. ఆ. అ.) 1. అనుభవింపఁబడినది: చూ, భుక్తము; 2. చేవి చూడఁబడినది.

ఆస్విన్నము. సం. వి. అ న. అంతటచెమర్చినది.

ఆహా. సం. 1. తిఙంత ప్రతిరూపకావ్యయము. కాలసామాన్యము: చూ, అస్తి. 1; 2.ఉవాచ, పలికెను.

ఆహాకము. సం. వి. అ. పుం. 1. కుదుళు: చూ, తాకట్టు. "ద్వి. ఆహాకంబులు పెట్టి." హరిశ్చ. 2, ఆ. (ఆహాకశబ్దము ఆయకమై యుండవో.పు)

ఆహతము. సం. వి. అ. పుం. 1. తమ్మటవను వాద్యము: చూ, ఢక్క; విణ. 2. అసత్యమైనది: చూ, వితథము; 3. క్రొత్తది (వస్త్రము) కోరా : చూ, వస్త్రము; 4. పాఁతది (వస్త్రము.): చూ, వస్త్రము; 5. కలుగనేరనిది. (గొడ్రాలికొడుకు చూచుచున్నాఁడు లోనగుమాటలు.): చూ, అసంభవము; 6. కొట్టఁబడినది: ఆయస్తము, ఆవిద్ధము; 7. రెట్టింపఁబడినది, గుణకారము : చూ, హెచ్చవేత; 8. వాయింపఁబడినది; 9. ముద్రవేయఁబడిన వెండి బంగారము: చూ, నాణకము; అం, 10. గుణకములు పదునైదింటిలో నొకటి: చూ, గుణకములు; 11. నాదములు రెండింటిలో నొకటి: చూ, నాదములు; 12. చక్రము లాటింటిలో నొకటి: చూ, చక్రములు.

ఆహతలక్షణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)యుంచి గుణములచేతఁ బ్రసిద్ధిఁ జెందినవాఁడు: చూ, కృతలక్షణుఁడు.

ఆహతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. కల్లమాటలాడువాఁడు: చూ, ముఖరుఁడు; 2: చూ, కొట్టఁబడినవాఁడు

ఆహరణము. సం. వి. అ. పుం. ఆనేతవ్యము; చూ, తెచ్చుట.

ఆహరించు. సం. స. క్రి. 1. అపహరించు. "నేదల్లడమంద భూమణ వితానము సర్వమునాహరించె." షో. 4, ఆ : చూ, దొంగిలించు; 2. ఆక్షేపించు. "విజ్ఞానమునఁ జేసి విషయాదివలన నెమ్మనమాహరించి." అను. 8, ఆ:చూ, తెమ్ము; 3 తిను. "ఎ, గీ. బ్రహ్మచర్యమునకుఁ బరమాయువుపవాస్యములకుఁ జిత్తశుద్ధి ఫలజలంబులాహరించి యునికి శాధి రాజ్యము షత్ర, భక్షితకు దివంబు ఫలములధిప." భార. అను. 1, ఆ: చూ, సాపడు.

ఆహర్త. సం. విణ. (బు. ఈ. బు.) దొంగ: చూ, ముచ్చు. 1.

ఆహవనము. సం. వి. అ. న. జేన్నము : చూ, యజ్ఞము.

ఆహవనీయము. సం. వి. అ. పుం. 1. త్రేతాగ్ని, వేదికకుఁ దూర్పువనుండు నాలుగుమూలల కుండములలోని యగ్ని. అగ్నులయిదింటిలో నొకటి: చూ, అగ్నులు విణ. 2. యజ్ఞమునందు బలియియ్యయోగ్యమైనది; అం. 3. అగ్నులు మూడింటిలో నొకటి: చూ, అగ్నులు-

ఆహవమల్లసోమేశ్వరుఁడు. పా. క్రి. శ. 104 లగాయితు 1068 వఱకు రాజ్యమును పరిపా

ఏలిన పశ్చిమ చాళుక్యరాజులలో నొకఁడు. (జగదేకమల్ల) జయసింహునిపుత్రుఁడగు నీరాజు రాజరాజనరేంద్రుని సమకాలీనుఁడు. రాజరాజనరేంద్ర పట్టాభిషేక సంచిక 21. పుట.

ఆహవము. సం. వి. అ. పుం. 1. రూ-ఆహావము, జగడము: చూ, యుద్ధము; 2. రూ- ఆహావము, నూతియొద్దఁగట్టిన నీళ్ళతొట్టి: చూ, నిపానము; 3. పిలుపు: చూ, సంబోధనము; 4. జన్నము: చూ, యజ్ఞము.

ఆహా. వై. అవ్య. ఆశ్చర్యార్థకము. "ఆహా పుట్టెడులాఁతి చూపులకు." భార. కల్యా. 2, ఆ: చూ, వింత. 1. (రూ-ఆహాహా.)

ఆహాయనము. సం. అవ్య. సంవత్సరము వఱకు.

ఆహారము. సం. వి. అ. పుం, 1. = ఆరగింపు భోజనము: చూ, సాపాటు; 2 = ఓగిరము, అన్నము: చూ, సాదము; 3. ఆహరణము: చూ, తెచ్చుట; 4, కందుకము: చూ, బంతి.3; 5. అపహరణము, దొంగతనము : చూ, ముచ్చిలి; అవ్య. 6. హారమువఱకు; 7. హరించే వఱకు.

ఆహారి. అం. స్త్రీ రాగము లిరువది నాలుగింటిలో నొకటి: చూ, స్త్రీరాగములు.

ఆహారించు. సం. స. క్రి. తిను. "పి. గ్రహణ వేళలయందు రాహువాహరించి తృప్తినై గట్టుఁగ ద్రెంచెనని." వై. 2, ఆ. 138: చూ, సాపడు.

ఆహార్యకము. పా. నాట్యమునకుఁదగిన వస్త్రాభరణముల ధరించుట.

ఆహార్యము. సం. వి. అ. పుం. 1. హారాదిభూషణాదులచేఁ గలుగు అభినయవిశేషము: చూ, అభినయము. (చూ, వ్యంజకము. 1.); 2. భూషణాది వేషసామగ్రి; విణ. 3. తెచ్చుకోఁదగినది: ఆనేతవ్యము, ఆనేయము; 4. శాల్య నియమములేక వచ్చునది: ఆగంతుకము; అం. 5. అభినయములు నాలుగింటిలో నొకటి: చూ, అభినయములు.

ఆహావము. సం. వి. అ. పుం. 1. పశువులు నీరు త్రాగుటకై నూతియొద్దఁగట్టిన తొట్టి, రూ- ఆహవము: చూ, నిపానము; 2. రూ- ఆహవము, జగడము: చూ, యుద్ధము.

ఆహాహా. వై. అవ్య: చూ, రూ-ఆహా.

ఆహికము. సం వి. అ. పుం. 1. వంతుప్రకారము విడిచి విడిచి వచ్చెడు ప్రాణి. (స్వరము) చూ, రాగము. 1; 2. సుషిరమను వాద్యము: చూ, స్వరము 2; 3. కేతుగ్రహము : చూ, రాహువు. 2; అం. 4. మల్లశాస్త్రమునందలి ప్రచారములు ముప్పదిరెండింటిలో నొకటి చూ, ప్రచారములు.

ఆహితము. సం. విణ (అ. ఆ. అ) 1. ఉంపఁబడినది చూ, ఉపహితము; 2. చేయఁబడినది: చూ, ఉద్ధృతము.

ఆహితలక్షణుఁడు. సం. విణ. (అ. ఆ. అ.): చూ, రూ- ఆహితలక్షణుఁడు:

ఆహితాగ్ని. సం. వి. ఇ. పుం. అగ్నిహోత్రము నుంచుకొని యుండువాఁడు.

ఆహితుండికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) పాములవాఁడు: చూ, సర్పగ్రాహకుఁడు (గారడివాఁడనియు వాడుదురు.)

ఆహిరిణి. సం. వి. ఈ. స్త్రీ.రూ-అహీరణి, విషముగల ఇరుదలల పాము: చూ, సర్పము.

ఆహనము. సం. వి. అ. పుం. అప్పనము: చూ, లంచము.

ఆహూతము. సం. విణ. (అ. ఆ. అ.) పిల్వఁబడినది: చూ, రూ-ఆహుతము.

ఆహుతి. సం. వి. ఇ. స్త్రీ. అగ్నియందు వేల్చుట.

ఆహుల్య. సం. వి. అ. స్త్రీ : చూ, కాంచన వృక్షము *

ఆహూతము. సం. విణ. (అ. ఆ. అ.) పిలువఁబడ్డది చూ, సంబోధనము.

ఆహూతి. సం. వి. ఇ. స్త్రీ. అంతట పిలుచుట.

ఆహృతము. సం. విణ. (అ. ఆ. అ.) తేఁబడినది.

ఆహృతి. సం. వి. ఇ. స్త్రీ. ఆనేతవ్యము: చూ, తెచ్చుట.

ఆహేయము. సం. విణ. (అ. ఆ. అ.) పాముయొక్క విషము, అస్థి, చర్మము మొ.

ఆహేరువు సం. వి. ఉ. స్త్రీ పిల్లపెసర. (కిన్న-గొడ్డఅసారి.) *: చూ, శతమూలి.

ఆహో. సం. అవ్య. 1 అదిగో ఇదిగో అను సంశయమును దెలుపును: చూ, సంశయము; 2. ఊహించుట: చూ, యోచన; 3. సవాలు: చూ, ప్రశ్నము; 4. వికల్పార్థము. రూ- అహో: చూ, యుద్య.

ఆహోపురుషిక సం. వి. అ. స్త్రీ దురహంకారగర్వముచే శత్రునిటువంటి యన్నఁ బొగడుకొనుట: చూ, రూ- అహోపురుషిక.

ఆహోపురుషిక. సం. వి. అ. స్త్రీ. 1.—పై—; 2. ప్రసిద్ధకులజుఁడనని యభిప్రాయము: చూ, స్మృతి. 1; 3. ప్రసిద్ధకుల జాతునిపని.

ఆహ్నికము. సం. వి. అ. న. 1. నిత్యకర్మము, పగలు చేయఁదగిన కర్మము చూ, కర్మములు; 2. తిండి: చూ, పాపాటు; 3 ప్రకరణసమూహము: చూ, నే ము; విణ. 4 పగలు చేయఁదగినది.

ఆహ్రికుఁడు. సం. వి. అ. పుం. ఆహ్రికమను మతమును గలుగఁజేసినవాఁడు.

ఆహ్లాదము. సం. వి. అ. పుం: చూ, సంతోషము.

ఆహ్వా. సం. వి. ఆ. స్త్రీ. 1 నామధేయము: చూ, పేరు. 1; 2. పిలుపు: చూ, సంబోధనము.

ఆహ్వాయము. సం. వి. అ. పుం. నామధేయము: చూ, పేరు. 1.

ఆహ్వానము సం. వి. అ. న. పిలుపు: చూ, సంబోధనము.

ఆహ్వాగకక్షము. సం. వి. అ. న. గాంధారదేశమునఁ బుట్టిన యాహ్వాగములకక్ష.

ఆళము. సం. వి. అ. పుం. 1. ఉచ్ఛింగ *: చూ, శుండ 5; 2. కుంతలము, తలవెండ్రుక: చూ, వెండ్రుక. 1; 3 కోవు: చూ, సగణము; 4 ఆదుగుతి చూ, భసి. 12; న. 5. తేలుకొండిముల్లు: చూ, అలము. 2, 6. ఆగదిళము: చూ, ఆగశము (రూ-ఆలము.)

ఆళతి. వై. వి.= ఆలాప్తి. రాగాలాపము: చూ, స్వరము. 2.

ఆళి సం. వి. ఇ. స్త్రీ. 1 —పై—, శ్రేణి: చూ, పంక్తి. 1; 2. చెలికత్తె: చూ, సఖి. 1; 3. అడ్డకట్టు: చూ, సేతువు 1; 5. పుం. 4. తేలు. చూ, వృశ్చికము 1; 5. ఎఱ్ఱతేలు: చూ, వృశ్చికము. 1; ఇ. పుం 6. కట్టము: చూ, కాగము, 7. అభిప్రాయము: చూ, పయము 4; విణ. 8 నిర్మలమయిన మనస్సుగలది.

ఆళిందకి. సం. వి. ఇ. స్త్రీ. ఉమెత. చూ, నిక్రోడము.

ఆళిందము సం. వి. అ. పుం. రూ- అళిందము: నగరితల వాకిలి కాపడి: చూ, ద్వారము.

ఆళు. సం. వి. ఊ. స్త్రీ. 1. గతిక *: చూ, తృణము 1; 2. భృంగారము, గిండి: చూ, పాత్రము. 6.

ఆళువ దే. వి. శల్యకము, ముత్తెపుఁజిప్పలవంటి ముండ్లతోఁ గప్పఁబడిన దొల్లయంగములుఁగల యొక విధమైన పంది. రూ- అళువ: చూ, సూకరము

ఆళువ దే. వి. —పై— "ద్వి. కుండేలునుడుమును గూర్మంబు నేదుఁ, బండియాళువయును భక్ష్యములు." రా. కిష్కి. కాం.

ఆళువరి. దే. వి. అలంగము: చూ, వప్రము.

ఆళువారు. దే. వి: చూ, రూ-ఆళ్వారు. "గీ. అనినమాఱువలుక నళికి యయ్యాళువారియ్యకొనియెఁబోవ." ఆము. 2, ఆ.

ఆళ్ళకోస. దే. వి. ఆతాపి, ఒకగకము కాకి:చూ, వాయసము. 1.

ఆళ్ళు దే. వి. బ. (ఆలుగ + లు.) 1. కోద్రవము: చూ, ధాన్యము; 2. సస్యవిశేషము:చూ, సస్యము.

ఆళ్వారు. దే. వి. హరిభక్తుఁడు. "శా. అంచత్ప్రేమ వశంవదుండగుచు నాయాళ్వారిఁజేరంగ గృష్ణుంచుంజెల్చి ము" రి " పర. 4, ఆ: చూ, రూ-ఆళువారు.

ఆళ్వారులు. పా. పొయిఘాళ్వారు, పూదత్తాళ్వారు, పేయాళ్వారు, పెరియాళ్వారు, నమ్మాళ్వారు, తిరుమంగయాళ్వారు, తిరుమిషియాళ్వారు, తొండరడిప్పొడియాళ్వారు, మధురకవియాళ్వారు, నాథమునియాళ్వారు, కులశేఖరాళ్వారు, తిరుప్పాణియాళ్వారు. (12.)

ఇ

ఇ. 1. సంస్కృత, ప్రాకృత, తెనుఁగు, ఆంధ్ర భాషల వర్ణంబులందలి యచ్చులలోని మూఁడవయక్కరము "సీ. ఆదులు పదియాఱునచ్చులు" అప్ప. 2, ఆ. 6; "క. మొదలనకారాద్యచ్చులు, పదియాఱు." అప్ప. 2, ఆ. 20: చూ, వర్ణము. 1; సం. అవ్య. 1. చిత్రము: చూ, వింత. 1; 2. కోపములో భేదము:చూ, గోపము; 3. వంత: చూ, దుఃఖము; 4. శబ్దము: చూ, మాట. 1; 5. తేడామాట: చూ, మాటతేడా; 6. ఆశ్చర్యార్థకము:చూ, వింత.1; ఇ. పుం. 7. మరుఁడు : చూ, మన్మథుఁడు; 8. పాము: చూ, సర్పము; 9. మణి, మానికము: చూ, రత్నము; 10. కాంతి: చూ, వెలుతురు. 1; 11. మంట: చూ, నిప్పు; 12. అగ్రము: చూ, కుద. 3; 13. ముందు : చూ, ముందఱ. 1; 14. ఆఁడుగుఱి:చూ, భగము.12; 15. మహర్షులు స్నానముచేసిన పుణ్యోదకము, తీర్థము: చూ, నీరు 1; 16. ముక్కంటి: చూ, శివుఁడు; 17. కరేణువు, ఆఁడేనుఁగు: చూ, హస్తి; 18. ఆఁడేనుఁగుయొక్క గర్భాంతర్భాగము: చూ, హస్తి; 19. చంద్రకిరణము: చూ, మయూఖము 1; 20. శుద్ధాంతము, రాణివాసము : చూ, గృహము. 1; దే. వి. (1) పరమందలి వర్ణమునకు ద్విత్వముపుట్టించి ఇదంతశబ్దార్థమగును. "ఇయ్యెడవి." మొ; (2) ఇదంతశబ్దములకుఁ బ్రథమైకవచన ప్రత్యయము రావు. ఉ. హరి - మతి; ప్రథమైకవచన ప్రత్యయములైన "డు -ము- వు" -లు ఇకారము కడపటుగల శబ్దములకురావు హరిఁడు- మతిము అనరాదు. హరి, మతి రీతియనవలయును.

ఇంక. దే. క్రి. 1. ముందు: చూ, ముందఱ. 1; 2 ఇంకను, ఇప్పటికిని, ఇదివఱకును : చూ, యత; 3. అనఁగా: చూ, మఱి. 2.

ఇంకనేమిచేతునని మొగ్గిక్కుట. అం. చిహ్నములు యెనిమిదింటిలో నొకటి: చూ, చిహ్నములు.

ఇంకించు. దే. అ క్రి. 1. చిగురొత్తు : చూ, పల్లవించు. అం పద. పారి; 2. అడఁగు,అఱు: చూ, నశించు.

ఇంకు. దే. అ. క్రి. వట్టు, శోషిల్లు : చూ, శోషించు

ఇంకుడు. దే. వి. 1. ఇంకుట:చూ, శోషణము.1 విణ. 2. ఇంకినది; 3. ఎండినది. "సీ ఇంకుడు చెన్నులు వంకచేతులు." హరిశ్చ. 4, ఆ:చూ, శుష్కము. 2. (రూ-ఇంకుట.)

ఇంకువ. దే వి 1. గుఱుతు: చూ, లక్షణము 1; 2. స్థలి, మెరకనేల: చూ, భూమి 1.

ఇంగము. సం. వి. అ. పుం. 1 తలఁపు : చూ, విషయము. 4; 2 ఆశ్చర్యము: చూ, వింత. 1; 3. బుద్ధి: చూ, బుద్ధి; 4. సంజ్ఞచేయుట; 5. అభిప్రాయసూచకమైన ముఖరాగాది వికారము, ఇంగితము: చూ, బొమముడిపాటు; విణ. 6. తిరుగునది, చరిష్ణువు: చూ, త్రసము.

ఇంగలము. సం వి. అ. పుం. 1. పిడకనిప్పు చూ, నిప్పు; వై. వి.= 1. అంగారః. అగ్ని. "క. వంగడపు వెనుకఁగోపపు, టింగలమున నేర్చి కవిన యీసిరి." పాంచా. 5, ఆ: చూ, నిప్పు; (2)= హింగుళ: చూ, ఇంగిలీకము.

ఇంగిలింపు. దే వి. మల్లయుద్ధములోని మెలఁకువలలో నొకటి: చూ, మల్లశాస్త్రము.

ఇంగాలము. ప్రా. వి. అ. పుం. బొగ్గు : చూ, నిప్పు.

ఇంగితము. సం. వి. అ. న. 1. తలఁపు: చూ, విషయము. 4; 2. ఆకారము: చూ, బొమముడిపాటు; 3. పయనము : చూ, ప్రయాణము; అం. 4. అశ్వహృదయపరిజ్ఞానములలో నొకటి: చూ, అశ్వహృదయ పరిజ్ఞానము.

ఇంగిలము. వై. వి. = అంగారః. అగ్ని : చూ, నిప్పు.

ఇంగిలాయ. దే. వి. కరదీపిక: చూ, దివిటి.

ఇంగిలాయి. దే. వి. ఒకరకపు చేఁప : చూ, మత్స్యము. 1.

ఇంగిలికము. వై. వి. = హింగుళః. రాగద్రవ్య విశేషము, కొండకావితాయి : చూ, హింగుళము.

ఇంగిలీక. అం. భస్మములు పంగొమ్మిదింటిలో నొకటి: చూ, భస్మములు.

ఇంగిలీకభస్మము పా. ఇంగిలీకము వేడినీటియందు రెండుగోజాలు నానవిచ్చి గుంటగన్నాకు నూరి ముద్దచేసి ఆముద్దలో యింగిలీకము పెట్టి రెండు ఝాముల వేళ నూర్యుని కెదురుగానుంచిన భస్మమవును. (గచ్చాకుతో వైవిధముగా నూగ్యపుటము వేసిన భస్మమగును.)

ఇంగిలీకమయినము. పా. ఆరతికర్పూరము దమ్మిడీయెత్తు, గవ్వసాంబ్రాణి దమ్మిడీయెత్తు, ఇంగిలీకము దమ్మిడీయెత్తు కలిపి నూరి పెసరగింజంతలేసి తేనెతో పెద్దలకు చనుఁబాలతో పిల్లలకు యివ్వవలెను.

ఇంగిలీకము. వై. వి.= ——వై.——"సీ. ఇంగిలీక ప్రవింతగంగుళీస." స్వా. 1, ఆ. 5. (గంధకము గల మిశ్రద్రవ్యము.)

ఇంగిలీకముశుద్ధి. పా. ఇంగిలీకము చనుఁబాలను గాని, నిమ్మపండ్ల రసముఁగాని నూరిన శుద్ధి యగును.

ఇంగుదము. సం వి అ. పుం. 1. రూ-ఐంగుదము: చూ, గారపండు; 2. గార *: చూ, హింగుది.

ఇంగుది. సం. వి. ఈ. స్త్రీ. గార *: చూ, రూ-హింగుది.

ఇంగువ. వై. వి. 1.= హింగు. ఉగ్రగంధము * (కన్న-హింగు.): చూ, హింగువు. 1; (ఋతుశూలలకు పుల్లదానిమ్మపండ్ల రసము, అపస్మారమునకు మొగలిచెక్కరసము ప్రశస్తము.) 2.= హింగు, సంబారవిశేషము: చూ, హింగువు. 2. (అత్యగ్రభూతనాశము అనియుఁ గలదు.)

ఇంగువశుద్ధి. పా. ఇంగువ తామరాకురసముతో భావనచేసిన శుద్ధియగును.

ఇంగ్లీషువారు. పా. ఆంగ్లేయులు.

ఇంచాకము. సం. వి. అ. న. రొయ్యచేఁప, జలవృశ్చికము: చూ, మత్స్యము. 1.

ఇంచించుక. దే. అవ్య (ఇంచుక + ఇంచుక.) కొంచెము కొంచెము: చూ, స్వల్పము.

ఇంచియించి. దే. వి. ఏ రుచిగల వస్తువు "గీ తన కునకు కూలయగు నొక్క దాసితోడ, మాలిమి యొ-ర్పికొని యించియంచి పెట్టి" శుక. 3, ఆ. 295: చూ, భక్ష్యము.

ఇంచియంచిపెట్టు. దే. స. క్రి. రుచిగల వస్తువు పెట్టు (ఏమి వాన్ని పెట్టుచున్ని ల వస్తువు పెట్టు వాడుక.)

ఇంచు. వై. వి. 1 = ఇక్షు. ఇక్షువు * : చూ, రసాలము. 3; దే అ. క్రి. 2. ఆదరించు. "క. నీకరములకు నించు నెట్లు కాఠిన్యవచన ముల్." భాగ. ఉగ్ర్య. 2, ఆ· చూ, సమ్య మగు; 3. మనోరమమగు. "ఎ గీ. మెఱసి తా మేటి వెన్నెల మిన్నుముంచె" (పరిశ్శ్యంగి) కథయందు.—ఎలమిన్ గ్రుంచె నిరు, నల కథయందు మేటివెన్నెల మిన్నుముంచెననియు భేదము.) హంస. 3, ఆ· చూ, మనోజ్ఞమగు; దే స. క్రి. 4 అపేక్షించు. "క. పల్వలల మ్బ్యజ్జ్వల్యము లను, బలిసమిన్నల నించేల భూమ వరుడ.టన్" (పరిశ్శ్యగిడ) కథయందు నిం చెననియు, నలకథయందు ఇంచెననియు భేద ము.) హంస. 3, ఆ: చూ, వాంఛించు.

ఇంచుబోడి. ద్వ. వి. (ఇరుము + బోడి) 1. చెఱకువలె మనోజ్ఞురాలగు ఆడుది : చూ, స్త్రీ; 2 ఆడుది: చూ, స్త్రీ.

ఇంచుక. వై. అవ్య. = ఈషత్. కించిదర్థకము. "సీ. ఇంచుకంతయొకింత యించుకయనుమంత యనసీషదర్థమా." ఆం, భా. తృ. అవ్య. 74: చూ, స్వల్పము.

ఇంచుకంత. దే.అవ్య. స్త్రీ—వై.—

ఇంచుకయొఱుపు. ద్వ. వి. అవ్యక్తరాగము:చూ, వర్ణము. 6.

ఇంచుక్కు. పా. వ్యాకరణమున.— క్రియా పరి చ్ఛేదములో ఇంచుక్ప్రకరణము.—సూ. 73. సంస్కృతంబున కంగలాదులకించుక్కగు; సూ., 74. ఇ ఈ ఋ—లకించుక్కు పరంబగునపు డయుగవు రుక్కులగు; సూ 75. నిర్జి, వా మంబుల కయుగాగమంబు గలుగదు; సూ 76. సంస్కృతంబునకు లఘూపధంబునకునించుక్కు పరంబగునపుడు గుణంబగు; సూ. 77. స్మృతి కిగుణంబు విభాషనగు; సూ. 78. లిఖ, భుజ. గుచక్రుతంబులకు గుణంబులేదు; సూ. 79. స్పృ శికి నిర్మతిని గుణంబులేదు; సూ. 80. స్వరం బునకు బ్రిగణంబున కించుక్కగు; సూ. 81. గంగాదుల యించుక్కు కారంబునకు పబిందుకం బున కె వృిగణంబున గ్వరుక్తలకారంబగు;సూ. 82. ల్లుగ్ పరంబగునపుడు తేల పిుజ్యలలకు లోపంబగు; సూ. 83. ఇంచుక్కు పరంబగున పుడు రజాగుల యించుక్కునకు లోపంబగు; సూ. 84 చుగాగమం బాచ్చికంబున కసం యుక్తలడ రాంతంబునకుం బ్రిగణంబున బ హుళంబు గానగు; సూ. 85 అట్లుపుగాగమం బును మన్వాదులకగు; సూ 86 ముక్పవర్గం బులు పరంబులగునపుడిత్వంబునకుత్వంబగు;సూ 87. అట్లు చుక్పుగాగమంబులడంగ్యాది మా గ్యాదులకగు. అగుచో వానికడవాలు లో పించు; సూ. 88. ఇంచుక్పుక్కు గాగమంబుల పరంబులగునపుడాగమా [illegible]బులు పె క్కు తెలుంగులగానంబడియెడి; సూ. 89. (చూ, అన్వాదులు.); సూ. 90. (చూ, అడ్డా దులు.); సూ. 91. ఆడోదుకూదులడ కారం బునకు ఇుక్కు పరంబగునపుడు రేఫంబగు; సూ. 92. చెదునకుంఇుక్పు గాగమంబులును డాకునలఘు రేఫంబునగు; సూ. 93. పదునకుం ఇుక్కును డాకు నలఘు రేఫంబునగు; సూ. 94. శబ్ద పల్లవంబగు పదున కించుక్కు విభా షనగు. అగుచో డాకులఘు రేఫంబగు,

సూ.95 ప్రేరణంబునందించుక్కమీఁదనించు క్కలేదు; సూ.96. ఇత్వంబుగాని యోత్వంబు గాని కూడుచోననాద్యంబయిన యుత్వంబున కిత్వంబగు; సూ. 97 ప్రేరణేంచుక్క పరం బగునపుడు పకారంబు చకారంబగు; సూ. 98. సృష్టీస్తులు ముత్తునాఁబడు; సూ. 99 ఆగమార్థక కారంబు లకద్విరుక్తంబులగుముత్తు పొంబగునపుడు పవలగు.

ఇంచుట. దే. వి: చూ, ఎచ్చుట. "ఇంచిన వేడ్క నాత్మసప్పదయేశ్వరిఁ గన్గొని " హం. హర.

ఇంచుపాలకడలి. ద్వ. వి. 1. పాలసముద్రము ఆలవసంద్రము: చూ, సముద్రము, అం. 2. సముద్రము లేడింటిలో నొకటి : చూ, సముద్రములు.

ఇంచుమించు. ద్వ. వి. అంచునవు."నలినీలసంచు నలినలిగావించు, గమయింపులాపు నించు మించు, లేమనాగవు చూపులు." విజ. 1, ఆ. 34: చూ, వేలుపాటు 1

ఇంచుమించుగా. ద్వ. అవ్య. కొంచెము హెచ్చు తగ్గుగా.

ఇంచుమాను ద్వ. వి. ఇక్షువు, చెఱకు*: చూ, గసాలము. 8.

ఇంచువిలుకాఁడు. ద్వ. వి. మరుఁడు: చూ, మన్మథుఁడు. (రూ-ఇంచువిలుకాఁడు.)

ఇంచువిలుతుఁడు ద్వ.వి.—పై.—(రూ-ఇంచు విలుతుఁడు.)

ఇంజంక్షను. ఆం. ఒకపని చేయుమనిగాని కూడదనిగాని కక్షిదారునికి కోర్టు ఉత్తరువు.

ఇంజెక్షను. ఆం. మందును శరీరములోని కెక్కించుట.

ఇంజేటి. దే. వి. రూ-ఈఁజేటి, ఒకరకము కంద*: చూ, సూరణము

ఇంటఁగుడిచి యింటివాసములు లెక్కపెట్టినట్లు. లో. ఉదా.—"ఓస్వామి ద్రోహీ ! యింటఁగుడిచి యింటివాసము లెన్నికయిడిన వడువున మాదేశమునఁగుప్రమ్మరుచు మాస్వామిపై యాక్షేపింపఁజొచ్చితివి." (నీతిచంద్రిక—విగ్రహము)

ఇంటగెలిచి రచ్చగెలువవలెను. లో. ఉదా.—దేవా ! ఇంట గెలిచి మఱి రచ్చ గెలువవలయును. మనలో మనమాట విచారింతము. (నీతిచంద్రిక—విగ్రహము.)

ఇంటురము. దే. వి. రూ- ఇంటుము. సంకటము. "ఒంటర మింటరములు పలుకు టుచితమే." భార. ఉద్యో 4, ఆ. 287: చూ, దుఃఖము.

ఇంటాతఁడు. ద్వ. వి మగఁడు: చూ, భర్త 1.

ఇంటికప్పము. ద్వ. వి ఇంటిపన్ను: చూ, బాడిగ.

ఇంటికప్పు ద్వ. వి. ఇంటికివేసెడు పైకప్పు: చూ, పటలము.

ఇంటికాఁపు. దే. వి. (ఇల్లు + కాఁపు.) గృహస్థుఁడు (భార్యను పరిగ్రహించి ధర్మార్థకామముల నడపుచు వేదపాఠము వైశ్వదేవాదిహోమము అతిథి పూజ పితృతర్పణము భూతబలి యను నైదు పంచయజ్ఞములను జేయుచు ప్రవర్తించువాఁడు.): చూ, యజమానుఁడు.

ఇంటికోన. ద్వ. వి. గృహాగ్రము: చూ, ప్రకోష్ఠము.

ఇంటిచోపా. ద్వ. వి. గృహైకదేశము : చూ, ముంగిలి. 2.

ఇంటితోఁట దే. వి. గృహారామము : చూ, వనము. 2.

ఇంటిపట్టు. దే. వి. (ఇల్లు + పట్టు.) గృహస్థుని ధర్మము. "సీ. పసుపునిగ్గులు దేఱు పాఁపజేన్ని దమొప్పఁ బ్రమథాధిపతి యింటి పట్టెటింగి." స్వా. 1, ఆ. 11: చూ, గృహస్థధర్మము.

ఇంటిపన్ను. ద్వ. వి: చూ, బాడిగ.

ఇంటిపాప. ద్వ వి. (ఇల్లు + పాప.) వెలకుఁగొన్న దాసి: చూ, పరిచారిక.

ఇంటిపెంట. ద్వ. వి. పొరకతోఁజిమ్మిచేర్చిన కసవుకుప్ప: చూ, పెంట. 1.

ఇంటిపెత్తనకత్తె. ఆం. దూతీచతుష్టయములో నొకటి: చూ, దూతీచతుష్టయము.

ఇంటిపేరు. ద్వ. వి. 1. గృహనామము; 2 మనిషి యొక్క ఇంటిపేరు; 3. వంశానుక్రమణికగ వచ్చు కుటుంబముయొక్క పేరు.

ఇంటిగూతఁడు. ద్వ. వి. మగఁడు: చూ, భర్త. 1.

ఇంటిల్లిపాది. పా. (ఇల్లు + ఇల్లు + పాది.) కుటుంబము వారందఱు.

ఇంటివాఁడు. ద్వ. వి. చూ, ఇంటికాఁపు

ఇంట్రిపడు. ద్వ. అ. క్రి. (ఇంట్రిము + పడు.) తపించు. "గీ. కడఁగి కల్పాదిఁ గ్రమ్మఱఁ గలుగఁజేయుఁదనకపని గానట్లు వొచ్చినజగముల, నోలిఁగంజోదరుండు నిజోదరమున, నింట్రిపడకుండఁగానిల్పె నెడములిచ్చి." హరి ఉ. 9, ఆ. 159: చూ, సంతాపించు.

ఇంట్రిము. దే. వి. రూ-ఇంటరము. సంకటము. "గీ. ఎదురుగా నేగుదెంచుచో నింట్రిచయ్యెఁ, బెండ్లి యిరువంకచుట్టంపుఁ బెద్దలకును" హై. 6, ఆ. 84: చూ, దుఃఖము.

ఇండాక్సి. ఆం. పత్రిముయొక్క హక్కుపొందినవాఁడు.

ఇండియా. ఆం. హిందూదేశము. (ఆసేతు హిమాచల పర్యంతము.)

ఇండు. దే. వి. ఈత *: చూ, మధుఖర్జూరిక.

ఇండుగు. దే. వి. 1. కతకము *. "ఉ. ఇండుగు గింజచే నుదకమెంతయు శీఘ్రముగఁ బ్రిసన్నతన్, జెందు విధంబునన్." శివ. ఉ. 2, ఆ: రూ-ఇండువు: చూ, చిల్ల; 2. కతకబీజము. "సీ. రాగహీనతి మనోగ్రంథిఁ ద్రెంపఁగ నీళ్ళకలఁక నిండుగుఁజాచి తెలుచుభంగి." వాసి. 3, ఆ: చూ, చిల్లగింజ. (రూ- ఇండువు.) (నేత్రిరోగములకు వీర్యస్తంభనకుప్రిశస్తము.)

ఇండె. దే. వి. 1. చీలిక: చూ, శకలము. 4; 2. ఎముకకీలు. (బాయింటు.): చూ, మాటు.

ఇండెంటు. ఆం. కావలసిన సరకులపట్టీ.

ఇండెక్సు. ఆం. అనుక్రమణిక; (విషయసూచిక.)

ఇండెవాయు. దే. అ. క్రి. చీలు: చూ, భేదిల్లు.

ఇండైగస్టు. ఆం. పరోక్షము.

ఇండ్లవరుస. ద్వ. వి. గృహక్రిమము: ఇలువరుస.

ఇంత. ద్వ. స. (ఈ + అంత.) 1. ఈకొలఁది; "ఎ, గీ. నీవొనగ విభవ, మింతయంతని పొగడనేనెంతదాన." కళా. 2, ఆ. 178: ఇంతవట్టు, ఇంతయు- రూ- ఇంతె - ఇంతే, 2. ఇదియంతయు, ఈసమస్తము "క. తోడె, వ్వారికిఁబోనింత నిక్కువఁ బెబ్బంగిన్." భార. ఉద్యో. 1, ఆ: ఇంతవట్టు. (శబ్దముకంటెఁ బరమైన అశబ్దముయొక్క అకారమునకువలె ఈ లోనగు శబ్దములకంటెఁ బరమైన అంతలోనగుశబ్దములయొక్క అకారమునకు లోపమునియుండును. ఈకారము మొదలగువానిదీర్ఘమునకు హ్రిస్వమగును. "వ. సర్వలోకాభిగమ్యుండగు నమ్మహానుభావునకు మన మభిగమ్యులమైతిమి. మనకింతకంటెను మెంపెయ్యది. ఇత్యాదిస్థలములయందు ఇంతశబ్దము ఈయను శబ్దముయొక్క అర్థము నిచ్చుచున్నది.); 3. ఇంతకాలము. "చ. కుంతి యింతకున్, బడుగయి పాలలోఁబడిన బల్లివిధంబున నుండకుండునే." ఇక్కడ ఇంతకున్ అనఁగా ఇంతకాలమునకు అని అర్థము: చూ, అంత.

ఇంతకమున్ను. ద్వ. వి. ఇక్కాలముకంటెఁ బూర్వకాలము: ఇఁక. (వా.)

ఇంతటనుండి. ద్వ. వి. ఇప్పటినుండి. (రూ-ఇంతటినుండి. వా.)

ఇంతంత. ద్వ. స: చూ, ఇంత అంత.

ఇంతంతనరానిది. ద్వ. వి. పరిమితిచేయుట శక్యముకానిది; (రూ-ఇంతంతయనరానిది.)

ఇంతఅంత. ద్వ. స: చూ, ఇంతింత.

ఇంతలు ద్వ. అవ్య. ఇంతపరిమాణము కలదనుట (వా): ఇంతలేసి

ఇంతలేసి. ద్వ. అవ్య.—పై.—

ఇంతలో. ద్వ. వి: చూ, అలోన.

ఇంతవట్టు ద్వ. స. (ఇంత + పట్టు.) 1. ఇదియంతయు. "మ. సంధాన మిట్లొనరం జేయక యున్నఁ గృష్ణునకునిన్నొప్పించు వారింత వట్టునిజంబు." భార. ఉద్యో. 3, ఆ: చూ, ఇంత. 2; 2. ఇంతమాత్రము. "చ. అతులిత విష్ణుశక్తిసము సాహితమూర్తివి కమ్మ లెమ్మ సంతతభుజ శక్తి నిట్టి యవధానమొనర్పఁగ నీవకాని యీ క్షితినొకరుండు లేఁడధికకీర్తిఁ బుణ్యముఁజేసినిన్ను నార్జితగుణ యింతవట్టు తగఁజేయుము కావుము లోకమంతయున్." భాగ. ఆర 4, ఆ: చూ, ఇంత. 1; అవ్య. 3. ఇంతపర్యంతము: ఇంతవడి, ఇందనుక-రూ-ఇందాఁక.

ఇంతవడి. ద్వ. అవ్య చూ, ఇంతవట్టు. 3.

ఇంతవింతలు. ద్వ. వి. బ. మిగులగొప్పవి.

ఇంతి. వై. వి.= స్త్రీ. ఆఁడుది: చూ, స్త్రీ.

ఇంతికాపుంజు. ద్వ. వి. ఇందుఁడు చూ, వేలుపుఱేఁడు.

ఇంతియ ద్వ. స. (ఈ + అంతియ.): చూ, రూ-ఇంత. 1. "మ. వైకుంఠ ప్రికింతియ కాలంబ యియుండఁ నీమనము శాంతింబొందఁగా నే ర్చునే." భార. ఉద్యో. 4, ఆ: (రూ-ఇంతే-ఇంతే.)

ఇంతేకాకుండ. దే. అవ్య. క్రి. వి: చూ, అదిగాక. (వా.)

ఇంద. దే. అవ్య. 1. ఇచ్చోటనే: చూ, ఇచ్చోటు. 2; 2. ఇదిగో తీసికొనుము: ఇందండి, ఇందము; ద్రి. 3. ఈస్థానము: చూ, ఇందు. 3.

ఇందండి. దే స. క్రి. నిత్య. బ: చూ, ఇంద. 2. (ఏ. ఇందము)

ఇందనుక. ద్వ. అవ్య (ఇంత + దనుక.): చూ, ఇంతవట్టు. 3. (రూ-ఇందాఁక.)

ఇందము దే. స. క్రి. ని. ఇదిగో తీసికొనుము. "జీడలో రత్నమిందమనుచు నిచ్చి." రామా. 6, ఆ. 198; (బ. ఇందండి.): చూ, ఇంద.2.

ఇందఱు. ద్వ స. (ఇంత + వారు) 1. ఇంత శబ్దమునకు మహన్మహత్యర్థక బహువచన రూపము వీరందఱు. (ఈపురుషులందఱు, ఈస్త్రీలందఱు, ఈస్త్రీ పురుషులందఱు.); 2. ఇంత సంఖ్యగలవారు; అవ్య 3. ఇయదర్థకము. (రూ-ఇందఱు.)

ఇందలి. ద్వ. అవ్య. ఇచ్చోట నున్నట్టి.

ఇందాఁక. ద్వ. ద్రి. (ఇంత + దనుక.): చూ, రూ-ఇందనుక.

ఇంది. సం. వి. ఈ. స్త్రీ లచ్చి: చూ, లక్ష్మి 1.

ఇందిందిరము. సం. వి. అ. పుం. తుమ్మెద: చూ. భ్రమరము.

ఇందిర. సం. వి. ఆ. స్త్రీ లచ్చి: చూ, లక్ష్మి.1,

ఇందిర. శా. తెలుఁగుదేశమును పరిపాలించిన వెనుకటి చోడగంగుని భార్యలలో నొకతె యగు యీ యిందిరవలన కలిగిన రాఘవుఁడు రాజ్యమును పరిపాలించెను. ఈ ని ప్రతాపము నరసింహదేవుని కెందుపట్న తామ్రశాసనములో వర్ణింపఁబడినది. 19. నరసింహదేవుని కెందుపట్న తామ్రశాసనము. కళింగ దేశ చరిత్ర. 96. పుట.

ఇందివరము. సం. వి. అ. న. 1 నల్లగలువ (కన్న-కరినైదరె.) *: చూ, పద్మము. 1; 2. తామర *: చూ, పద్మము. 1; 3. జొట్టుపు*: చూ, దుట్టుపు.

ఇందివరి. సం. వి. ఈ. స్త్రీ. పిల్లపీఁచర. (కన్న-చిక్కుడపాది.) *: చూ, శతమూలి.

ఇందీవరివరి. సం. వి. ఈ. స్త్రీ. నెద్దపీఁచర. (కన్న-దొడ్డబసాది.) *: చూ, శతమూలి.

ఇందీవరుఁడు. సం. వి. అ. పుం. లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1

ఇందు. దే. అ. క్రి. 1. అడఁగు "ఇందరి యాముచేఁ బొదలు నేనుఁగులు" య. 4, ఆ: చూ, సుక్కు. 4; 2. అనుకూలపడు: చూ, పొంగుపడు;ద్రి.వి.ఈస్థానము: ఇంద,ఇక్కడ. ఇచేట- రూ-ఇచేటు- ఇచోటు- ఇచ్చేట-ఇచ్చేటు- ఇచ్చోటు- ఇచ్చో- ఇచ్చోటు, ఇట, ఇయ్యెడ, ఈచోటు, ఈడ, ఈయెడ; (సం. ప.):—ఇహ.

ఇందుఁడు. సం. వి. ఉ. పుం. చేందుఁడు: చూ, చంద్రుఁడు.

ఇందుకమధ. సం. వి. అ. స్త్రీ. ఏరుమద్ది * : చూ, మద్ది.

ఇందుకాంతము. సం. వి. అ పుం. వెండి: చూ, లోహము. 1.

ఇందుక్షయము సం. వి అ. పుం. అమవస:చూ, మార్త్యేందుసంగమము.

ఇందుగు. దే. వి: చూ, రూ-ఇండుగు*. "ఎ, గీ. అందుగులు గేదఁగులుమత్తి యిందుగులును." అచ్చ. సుం. కాం: చూ, సల్లకి.

ఇందుజనకుఁడు. సం. వి. అ. పుం. కడలి: చూ, సముద్రము.

ఇందునామము. సం. వి. న్ న. 1. కప్పురము: చూ, సితము; 2. కంపిల్లము *: చూ, రోచని.

ఇందుప్పు. ద్వ. వి. (ఇందు + ఉప్పు.) సైంధవలవణము, చెందుప్పు: చూ, లవణము. 1,

ఇందుభము. సం. వి. అ. న. మృగశిర, జింకతల రిక్క: చూ, నక్షత్రము. 1.

ఇందుముఖాంశము. పా. పష్ట్యంశము లఱువదింటిలో నొకటి: చూ, షష్ట్యంశములు

ఇందురేఖాంశము. పా.—పై.—

ఇందులకు. దే. ద్రి. 1 ఇచ్చోటికి. "ఉ. ఇందులకిమ్మెయిన్ మనుజులెన్నఁడు వత్తురె." భార. ఆది. 6, ఆ: ఇచ్చోటికి; 2. దీనికి "వ ఇంగులకుఁ బొందుగడు ప్రత్యుత్తరంబుల." ఆము. 6, ఆ: దీనికి.

ఇందులగ్నము. పా. జాతకునియొక్క జన్మలగ్నమునకు నవమాధిపతియొక్క కళలను, చంద్రలగ్నమునకు నవమాధిపతియొక్క కళలును కలుపవలెను. కలుపగావచ్చిన మొత్తమును 12 చేత ను భాగింపవలెను. భాగింపఁగావచ్చిన శేషమును చంద్రస్థిత గృహమొగలు లెక్కింపఁగా నెన్నవరాశియగునో యారాశి యిందులగ్నము గును ఒకప్పుడు శేషము రానియెడల 12 వ రాశి చూడుకొనవలెను. కళలు,— రవి=30; చం=16; కు=12; గు=10; బు=8, శు=6; శని=1

ఇందులూరిఅన్నయదేవు. శా. "ఈతఁడును కొలనిరుద్రదేవుఁడును శ్రీశైలముమొదలు సింహాద్రి వఱకుఁగల భూమినికాకతీయ రుద్రమదేవి యాజ్ఞచే పాలించిరి. శివయోగసారమున వీరి ప్రశస్తి నిట్లు వర్ణింపఁబడియున్నారు..."సీ. మొగినోరుగంటి తూర్పుగవని మొదలుగా సింహాద్రి సీమగాశ్రీశిఖరించె, వారలు పశ్చిండు కేలంతియగౌతులు పంచలక్షల కాల్బలంబు నేలె............గీ. నేర్పుమై పంచపాండ్యుల రూపుమాపె, యోలచెర్లాదిగాభూమి లీలఁగొనియె, కొలనిరుద్రుఁడుదాను నిశ్చలతగాను, నిందులూరి యన్నయ దేవహీనబలుఁడు."

ఇందురేఖ. సం. వి. అ. స్త్రీ. 1. తిప్పతీఁగె *: చూ, సోమవల్లి; 2. అప్పుళ *: చూ, సోమలత; 3. చంద్రరేఖ: చూ, కళికళ.

ఇందువారము. సం. వి. అ. పుం. సోమవారము: చూ, వారము. 2.

ఇందువు. సం. వి. ఉ. పుం. 1. తింగుకము *: చూ, తుమికి; 2. ముక్కు ఎడమరంధ్రము; 3. పలమెత్తువెండి (పావుశేరువెండిఅని సర్వశబ్ద సంబోధిని; 4. చెందురుఁడు : చూ, చంద్రుఁడు; 5. కర్పూరము చూ, సిగము; 6. మృగశిర: చూ, నక్షత్రము. 1; 7 ఒకటి అను సంఖ్యకు సంకేతపదము; దే. వి. (1) చిల్ల *: చూ, సల్లకి; 2. కతకబీజము: చూ, చిల్లగింజ. (రూ- ఇందుగు-ఇందుగు.)

ఇందువ్రతము. సం. వి. అ. న. చాంద్రాయణమను పేరుగల వ్రతము : చూ, చాంద్రాయణము.

ఇందోలు: చూ, ఇందలు. 1, 2, 3.

ఇంద్ర. సం. వి. ఆ స్త్రీ. వాసనగల ఒకానొక చెట్టు: చూ, మరువము.

ఇంద్రకపు. సం. వి. ఆ. స్త్రీ. ఏపె *: చూ, మద్ది.

ఇంద్రకము. అం. ఉత్తానకగణబంధములు నలుబది యొకటింటిలో నొకటి: చూ, ఉత్తానకగణబంధములు.

ఇంద్రకీలము. సం. వి. అ పుం. మందర పర్వతము, కవ్వపుఁగొండ: చూ, పర్వతము.

ఇంద్రకోశము. సం వి అ. పుం. 1. అరప: చూ, మంచె; 2 తిట్టు: చూ, శాపము. 1.

ఇంద్రకోషము. సం. వి అ. పుం. అరప: చూ, మంచె. (రూ-ఇంద్రకోశము.)

ఇంద్రక్రియ. అం. క్రియాంగములు పండ్రెండింటిలో నొకటి: చూ, క్రియాంగములు. (చూ, అంగము. 9.)

ఇంద్రగణములు. పా. భ, ర, త, నగ, సల, నల ములు. (6.)

ఇంద్రగోపకము. సం. వి. అ. పుం: చూ, పట్టుపురుగు.

ఇంద్రగోపము.—పై.—

ఇంద్రచాపము. సం. వి. అ. న. 1. ఇంద్రధనుస్సు, కోలది: చూ, బాణము. 1; 2. సూర్యునకెదురుగానుండు మేఘము:చూ, మేఘము.1.

ఇంద్రజాల. అం. కళలఱువదినాలుగింటిలో నొకటి: చూ, కళలు.

ఇంద్రజాలసాధనమునకు ప్రయోజనములు. పా. రత్నము, శక్తి, కౌతుకము. (3.)

ఇంద్రజాలము. సం. వి అ. పుం 1. కనుకట్టువిద్య: చూ, మాయము. 1; 2. ఉపాయము లేడింటిలో నొకటి: చూ, ఉపాయములు.

ఇంద్రజాలికుఁడు. సం. వి. అ. పుం. కనికట్టువిద్య చేయువాఁడు: చూ, ప్రాతిహారికుఁడు

ఇంద్రజిత్తు. సం. వి. త్. పుం 1. గరుత్మంతుఁడు: చూ, హరివాహనుఁడు; 2. రావణుని పెద్దకొడుకు: ఇంద్రారి.

ఇంద్రతూలము. సం. వి. అ. న గ్రీష్మహాసము: చూ, సూదిప్రోవు.

ఇంద్రద్యుమ్నుఁడు. శా. దంతిపురియను పేరుగల జగన్నాథక్షేత్రమును రాజధానిగాఁ జేసికొని ఏకచ్ఛత్రముగ పరిపాలించిన రాజచంద్రుఁడు. ఇతఁడే జగన్నాథదేవుని వెలయింపఁజేసెనని కొందఱందురు.

ఇంద్రద్రుమము. సం. వి. అ. పుం.ఏఱుమద్ది*: చూ, మద్ది.

ఇంద్రద్రువు. సం. వి. ఉ. పుం.—పై.—

ఇంద్రధనువు. సం. వి. ఉ. స్. పుం. న. కోలదు: చూ, బాణము 1.(రూ-ఇంద్రధనస్సు.) వర్షాకాలములో ఆకాశమున యేడురంగుల వలయములు గలిగియుండును. ఇవి సూర్యకిరణమును పృథక్కరించినపుడు కానవచ్చిన రంగులే. క్రమముగా ఎఱుపు, నారింజరంగు, పసుపురంగు, ఆకుపచ్చరంగు, నీలపురంగు, నీలిరంగు, ఊదారంగుగానవచ్చును.(రెయిన్ బో.)

ఇంద్రధ్వజము. సం. వి. అ. పుం భాద్రపదశుద్ధ ద్వాదశినాఁడు వర్షవృద్ధికై ఇంద్రుని తృప్తికొఱకు ఎత్తు కేతనము.

ఇంద్రనగరి. సం. వి. ఈ. స్త్రీ. ఇంద్రుని పట్టణము: చూ, దేశము

ఇంద్రనామము. సం. వి న్. పుం. 1. గుగ్గిలము *: చూ, గుగ్గులువు; 2 గుడ్లగూబ: చూ, నకినంపుఁబులుఁగు; 3. ఉజ్జివాలు: చూ, కోడి.

ఇంద్రనీలము. సం. వి. అ. పుం. కనాలి మెడ చాయవంటి చాయగల నీలమణి: చూ, రత్నము. 1.

ఇంద్రపుత్రుఁడు. సం. వి. అ. పుం. కుబేరునికి వాహనమైన మనుజుఁడు, ఇంద్రుని కొడుకు: చూ, జయంతుఁడు.

ఇంద్రపుష్పి సం వి. ఈ. స్త్రీ. కలికాలియను తలిగొఱ్ఱి *: చూ, హాలిని.

ఇంద్రప్రియము. సం. వి. అ. న. మలయపర్వతమునందుఁ బుట్టిన పచ్చగంధపు చెట్టు.

ఇంద్రభట్టారకుఁడు. శా. క్రీ శ. 500 లగాయతు 525 వఱకు రాజ్యముచేసిన రాజోత్తముఁడు. ఈతఁడు ఉత్తమకులాభరణుఁడని బిరుదునొందె. విక్రమేంద్రవర్మ కుమారుఁడు. ఈతని తామ్రశాసనములు రెండు విశాఖపట్టణముజిల్లాలోని రామతీర్థమునందు దొరికినవి. ఈతని 37 వ రాజ్యకాలమున దానశాసన మీయఁబడెను. దీనిని బట్టి యీతఁడు చాలకాలము రాజ్యమేలెనని తెలియుచున్నది. కళింగదేశ చరిత్ర 467. పుట.

ఇంద్రభోగము. జా. ఎక్కు-భోగము. "పరిభవమున్నింద్రభోగ మె దొరకెన్." విజయ విలాసము

ఇంద్రమహాకాముకము. సం. వి అ. న. కుక్క: చూ, కుక్కము (వర్షాకాలసంధిమున కామవికారముగలది, చిత్తకార్తె కుక్క లలక్షణము.)

ఇంద్రమార్గము. సం. వి. అ. పుం. 1. ఇంద్రలోకమునకు పోవుమార్గము; 2. బదరీపాచవమను తీర్థమునకు దగ్గఱనున్న తీర్థము.

ఇంద్రము. సం వి. అ. పుం. 1. కాకిచెఱకు *: చూ, శరము; 2. చతుర్దశసంఖ్య: చూ, పదునాలుగు; 3: చూ, ఇంద్రనీలము; అం. 4. విష్కంభాదియోగము లిరువదేడింటిలో నొకటి: చూ, రూ-ఐంద్రము; 5 ఖండములు తొమ్మిదింటిలో నొకటి: చూ, ఖండములు.

ఇంద్రముర్ధము సం. వి. న్. పుం. పుట్ట: చూ, వల్మీకము.

ఇంద్రయవము. సం. వి. అ. న. కొడిసె *: చూ, వాస్పకము. (కొడిసెకాయ.)

ఇంద్రలుప్తకము. సం. వి. అ. న. పేను కొఱుకుట: చూ, బట్టతల

ఇంద్రలుప్తకుఁడు. సం. విణ. (అ. ఆ. అ) ఖల్వాటుఁడు: చూ, బట్టతలవాఁడు.

ఇంద్రలుప్తము. సం. వి అ. పుం.1.—పై.—; 2. పేను: చూ, యూకము.

ఇంద్రలోకము. సం. వి అ పుం. 1. దేవేంద్రుని పట్టణము: చూ, దేశము; 2. జేజేపట్టు: చూ, స్వర్గము.

ఇంద్రవంశము. సా. ఒకానొకవృత్తము. ఈవృత్తమునందొక్కొక్క పాదమునందు త, త, జ, రలు గలదై ఎనిమిదవయింట యతిగల ద్వాదశఛందస్సునందుఁ బుట్టిన వృత్తము.ఉదా "ఇందీవరాక్షుల్ తగ । నింద్రవంశమా, నందమునం బాడిరి । నందసూతిపై, డెందంబులన్మోహము । రేనమీఱఁగాఁ, బొందైగజక్రీంతులు । పూనఁదాజ్రిలన్."

ఇంద్రవజ్ర. పా. ఒకానొకవృత్తము, ఇందు ఒక్కొక్క పాదమున త, త, జ, గ, గ ములతోఁగూడి ఎనిమిదవయింట యతిగలిగి ఏకాదశ ఛందస్సు

సంగుఁబుట్టిన వృత్తము ఉదా.—"ఇంసుల్స గాహనుఁడు । రింద్రవజ్రిల్, స్వాంబుజ మోహము । సంధిలంగ, దంతావళశాంతి ని । తాజకాగ, ప్రాంతంబుజంద్వయ । మంద మందన్."

ఇంద్రవర్మ శా. కళింగరాజ్యాధిపుఁడగు నీరాజసింగుఁడు గాంగ శకవర్షములు 87 లో వసంత వర్తనియందు సిద్ధార్థకగ్రామమున గౌతమస గోత్రుఁడగు దుర్గశర్మకొసంగినట్లు యీతని అచ్యుతాపుర తామ్రశాసనములో కనఁబడుచున్నది. ఇంద్రవర్మ అచ్యుతాపురము శాసనము; కళింగదేశచరిత్ర. 35. పుట.

ఇంద్రవర్మఅచ్యుతాపురశాసనము. 4.(Ep. Ind Vol. 111, No. 20) ఈయనకు రాజసింహయని బిరుదుకూడనుండెను. ఈశాసనము తారీఖు. (పంక్తి 22):— ఉదయసే (పంక్తి 22) ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరాః సప్తాశీతిః 87 చైత్రఅమావాస్యాంఅపరా గం. శ. 86. సం॥ మకరసంక్రాంతినాడు= క్రీ. వె 435 డిశంబరు ది 15 న 10 గు. 48 వి.ఘ.లకు మకరసంక్రమణప్రవేశము; కళింగదేశచరిత్ర. 312. పుట.

ఇంద్రవర్మకళింగశాసనము. శా. ఇంద్రవర్మరాజు కళింగనగర వాసకమునుండియు,దంతపురవాసకమునుండియుఁగూడ శాసనములనిచ్చెను. ఈ శాసనలిపినిబట్టి అందువాడఁబడినకొన్ని తెలుఁగు పదములనుబట్టియుఆకాలమున ప్రజలు (కాళింగులు,ఆంధ్రులు తెలుఁగుభాష నే వాడుచుండిరనినమ్మవలెను); కళింగదేశచరిత్ర. 507. పుట.

ఇంద్రవర్మజిర్జింగిశాసనము శా ఇది గంజాం జిల్లాలోని టెక్కలిగ్రామ సమీపముననున్న జిర్జింగి గ్రామములో పొలముత్రవ్వుచుండగా దొరికినది. శాసనమునఁబేర్కొన్న జిజ్జికగ్రామమున్ను ఇప్పటి జిర్జింగిన్ని ఒక్కటేయని తెలియుచున్నది. శాసనలిపి ప్రాచీన తెలుఁగు కన్నడలిపి. భాష సంస్కృతము. త్రిలింగాధిపతియు మాతాపితృపాదానుధ్యాతయు నగు శ్రీమన్మహారాజ ఇంద్రవర్మ వోంఖాకభోగములోని జిజ్జికగ్రామమును, సర్వవిధములైన పన్నులనుండి తప్పించి రుద్రస్వామి కొడుకగు అగ్నిస్వామికిని ఆతని కొడుకగు రుద్రస్వామికిని రెండు సమభాగములుగా విభజించియిచ్చెను, కళింగదేశచరిత్ర. 499-పుట

ఇంద్రవర్మతెక్కలిశాసనము. శా. 5 (Ep. Rep. 1926. App A. No. 2) విజయరాజ్యసంవత్సర 87 జ్యేష్ఠ 10= క్రీ వె. 436 మేయి ది 11 సోమవారము ఈరాజునకు రాజసింహ బిరుదుండెను; కళింగదేశ చరిత్ర-312.

ఇంద్రవర్మదేవుఁడు. శా. శ్వేతకాధిష్ఠాన వాసియు, మహేంద్రాచల గోకర్ణేశ్వర పాదభక్తుఁడును, సకల కళింగాధిరాజున్ను, పరమ మాహేశ్వరుఁడున్ను, మాతాపితృపాదానుధ్యాతయు, అగుసట్టి మహారాజశ్రీ ఇంద్రవర్మదేవుఁడు జలమ్బూర విషయములోని ఉద్యోగస్థుల పిలిపించి వారియెదుట ఆవిషయము నందలి ఆమేరసింగ గ్రామమును జాతుకర్ణస గోత్రుఁడుండగు దండస్వామియను బ్రాహ్మణునకు పుణ్యాభివృద్ధికై దానముచేసెను. 18. ఇంద్రవర్మదేవుని తామ్రశాసనము; కళింగ దేశచరిత్ర. 85. పుట.

ఇంద్రవర్మపర్లాకిమిడి శాసనము.శా. 6 (Ind. Ant. Vol. xvi. No. 169)ఈయనకూడ రాజసింహ బిరుదుగలవాఁడే. (పంక్తి 18) ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరాః. ఏకాన పతి 90 + 1మాఘదిన త్రింశతి తమ 30. ఇది సూర్యమాన దినములని ప్లీటుదొరగారభిప్రాయ

పడిరి; గాని అమావాస్యయని యేసూచించు నని నాయభిప్రాయము.= క్రీ. శ. 441 జనవరు ది 28 లక్ష్మీవారం 11 ఘ. 24 విఘ. వరకు అమావాస్య యుండెను; కళింగదేశ చరిత్ర. 313. పుట.

ఇంద్రవర్మపుర్లిశాసనము, శా 8. (Ep Ind Vol xiv No. 27.) (పంక్తి 11) కార్తిక పౌర్ణమాస్యాం (పంక్తి 29) విజయరాజ్య సంవత్సరాః. 100 + 30 + 7 పుష్య ది 20 (Ep. Ind. Vol. xviii P. 308) లో డాక్టరు హుల్‌టుజ్ గారు మొదట చేదివిన తారీఖును సవరణచేసినారు. దానదినం :— గంగశక 136 సం॥ కార్తిక పౌర్ణమి=క్రీ. శ. 486 అక్టోబరు ది 29 బుధవారము శాసన తేదీ =క్రీ. శ. 487 జనవరు ది 1. గురువారము.

ఇంద్రవర్మమద్రాసుమ్యూజియమ్ శాసనము. శా. ఈశాసనమును బట్టి, యథాకాలాధ్యాసి మహాసామంత, శ్రీసామంత, రాజానక, రాజపుత్ర, కుమార, అమాత్య, ఉపరిక, దండనాయక, విషయపతి, గ్రామపతి, బ్రహ్మ, పుర, గ్రామణి, అక్షశాలి, భట, దండపాశిక, ఇత్యాది రాజకీయ ఉద్యోగియులుండి యున్నట్లు తెలియుచున్నది; కళింగదేశచరిత్ర 535. పుట.

ఇంద్రవర్మ శ్రీకాకుళశాసనము. శా. 7. (Ind. Ant Vol. xiii P. 121.) (పంక్తి 10.) మార్గశిర పౌర్ణమాస్యాం సోమోపరాగే. (పంక్తి 20.) ప్రవర్ధమానవిజయ రాజ్య సంవత్సరాః 100 + 20 + 8 చైత్ర ది 10 + 5. గంగశక 127 మార్గశిర పౌర్ణమిని సోమోపరాగము.=క్రీ. శ. 476. నవంబరు ది. 17 సోమవారము. శాసనతేదీ= క్రీ. శ. 477. మార్చి ది 15 మంగళవారము; కళింగదేశ చరిత్ర 313. పుట.

ఇంద్రవల్లి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఇల్లింద *: చూ, మాతులుంగము; 2: చూ, సవికేల *, 3. పారిజాతలత *; 4. గవాదని *: చూ, పెద్ద పాపర.

ఇంద్రవారుణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పెద్ద పాపర *.

ఇంద్రవారుణిక. సం. వి ఆ. స్త్రీ.—పై—

ఇంద్రవ్యాకరణము. అం. వ్యాకరణములు తొమ్మిదింటిలో నొకటి: చూ, వ్యాకరణములు.

ఇంద్రశిఖ. అం. శిఖలయిదింటిలో నొకటి: చూ, శిఖలు.

ఇంద్రసాహ్వ సం వి ఆ. స్త్రీ. చూ, ఇంద్రవారుణి.

ఇంద్రసురసము. సం వి. అ. పుం. నిర్గుండి *. చూ, వావిలి.

ఇంద్రాంశము. పా. షష్ట్యంశము లఱువదింటిలో నొకటి: చూ, షష్ట్యంశములు.

ఇంద్రాక్షము. సం వి. అ. న. 1. ఇంద్రాక్షుపూస: అక్షము; 2. శృంగి *· చూ, వృషభ.

ఇంద్రాక్షి. సం. వి. ఈ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి. 1. (చంటి బిడ్డల యాయురారోగ్యాభివృద్ధికిని, పీడాపరిహారమునకును విభూతితో ఇంద్రాక్షిని మంత్రించి యిచ్చెదరు.)

ఇంద్రాగ్నిధూమము. సం. వి అ పుం. మంచు. "హిమమింద్రాగ్నిధూమశ్చ ఖబాష్పోరజనీజలం" హారావళి: చూ, హిమము 1.

ఇంద్రాణి; సం. వి. ఈ. స్త్రీ. 1. ఇంద్రుని భార్య: చూ. శచి; 2. సప్తమాతృకలలో నొకటి: చూ, మాతృకలు; 3. నిర్గుండి (కన్నబీరెలకు—] *: చూ, వావిలి; 4 ఎఱ్ఱవస *: చూ, రక్తవస; 5. స్త్రీలవిలాస చేష్ట,

సంభోగ క్రియాభేదము: చూ, రతిబంధము; 6. యజమానురాలు: చూ, స్వామిని; అం. 7. శివప్రోక్తములగు చతుష్షష్టితంత్రములలో నిరువది నాలుగింటిలో నొకటి: చూ, తంత్రములు; అం. 8. మాత లేడుగురిలో నొకతె: చూ, మాతలు.

ఇంద్రాణిక. సం. వి. ఆ స్త్రీ. నిర్గుండి *: చూ, వావిలి.

ఇంద్రాణికము. అం ఉత్తానకరణ బంధములు పలుబది యొకటింటిలో నొకటి: చూ, ఉత్తానకరణ బంధములు (చూ, బంధములు.)

ఇంద్రాయుధము. సం. వి. అ. న 1. దేవేంద్రుని విల్లు: చూ, ఇంద్రధనువు; 2. మేఘములందు నానావర్ణమై ప్రతిఫలించుచు ధనురాకారముగాఁ గానఁబడియెడి సూర్యకిరణము: చూ, మయూఖము 1; పుం. 3. కాముకకేశముల గుఱ్ఱము: చూ, హయము.

ఇంద్రారి. సం. వి. ఇ. పుం: చూ, ఇంద్రశత్రు. 1. 2; 3. రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు.1.

ఇంద్రావరజుఁడు సం. వి. అ పుం. లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1.

ఇంద్రావరుఁడు. సం. వి. అ పుం.—పై.—

ఇంద్రాసనము. సం. వి. అ. న. చెట్టి పళ్లు: చూ, భూమి. 1.

ఇంద్రియజయాధ్యాయము. హా. కామందక ప్రకరణము లిరువదింటిలో నొకటి: చూ, కామందకము.

ఇంద్రియనిగ్రహము. అం. సాత్త్వికగుణములం దొనిమిదింటిలో నొకటి: చూ, సాత్త్వికగుణములు.

ఇంద్రియపుష్టి. పా. మందు —జాజికాయ తొలిచి అందు సెనగ గింజంతనల్లమందు పెట్టి మునగ చెట్టు తొలిచి అందులో యీజాజికాయ పెట్టి ఆ పయిన మునగ చెక్క మూఁత వేసి 40 రోజులు వుంచి పిదప తీసి పెసరగిఁజంతమాత్ర ప్రొద్దున నే వేసికొని ఆరాత్రి స్త్రీని గూడవలెను. దీని విరుగుడు నిమ్మకాయ పిండుకొని తినవలెను. (ఇదియొకవిధము.)

ఇంద్రియము సం. వి. అ. న. 1. వీర్యము: చూ, రేతస్సు. 1; 2. అయిదను లెక్క: చూ, పంచకము.

ఇంద్రియములు. అం. జ్ఞానద్వారములు, జ్ఞానేంద్రియములు.—త్వక్కు, చక్షువు, శ్రోత్రము, జిహ్వ, ఘ్రాణము. (5); కర్మేంద్రియములు.— వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థ (5); మనస్సుతోడంగూడ ఏకాదశేంద్రియములగును. (1)= (11)

ఇంద్రియార్థము. సం. వి. అ పుం. ఇంద్రియవిషయములగు శబ్దము మొదలైన పంచభూతముల గుణములు.—శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము. (5); (చూ, విషయములు. 3.): చూ, హృషీకము.

ఇంద్రియవిషయములు. అం. గంధము, రూపము, రసము, స్పర్శము, శబ్దము. (5)

ఇంద్రియసర్గము. అం. సృష్టిసర్గములు తొమ్మిదింటిలో నొకటి: చూ, సృష్టిసర్గములు.

ఇంద్రుఁడు. సం. వి. అ పుం. 1. దేవేంద్రుఁడు: చూ, వేలుపుఱేఁడు; 2. ద్వాదశాదిత్యులలో నొకఁడు: చూ, ఆదిత్యులు; 3. జీవుఁడు: చూ, హంసుఁడు; 4 చాయమగఁడు: చూ, సూర్యుఁడు; 5. స్వజాతి సమూహములో ముఖ్యుఁడు. (ఈయర్థము యీశబ్దముత్తరపదముగా నుండునప్పుడగును.); 6. నాగుఁబాము: చూ, సర్పము; 7. ఆఁబోతు: చూ, వృషభము. 1; విణ. 8. అధిపతి: చూ, ప్రభువు. 1; అం. 9. దిగధిపతులు పదుమందులో నొకఁడు: చూ, దిగధిపతులు.

ఇంద్రోత్సవఫలము. పా. "సీ. దేవతాధీశ పోదిత ముశై మేఘముల్ వసుమతీతలమున వాన గురియు, వానగల్గిన మహీవలయంబు సస్యసమృద్ధమై ధాన్యంబు మిగులఁగల్గు, ధాన్యంబుగలిగిన ధరణీప్రజలకెల్ల సంతతానందంబు సలుపుచుండు........ఎల్లప్రజలకు మనకు నస్ఫోకము లేక, యుండఁ దలుగును మహీమండలుల్లసిల్ల." వి, పు, 7, ఆ. 228.

ఇంధనము. సం. వి. అ న. 1. చిదుగు: చూ, సమిధ; 2. వంటకట్టెయ: చూ, వంటచెఱకు.

ఇంపారు. దే. అ. క్రి. ఆనందించు: చూ, సంతోషించు.

ఇంపిలము. దే. విణ. (ఇంపు + ఇతము.) ఇంపైనది. (ఇది పోరితమువంటిది.): చూ, గమ్యము.

ఇంపు. దే. వి. 1. ఆనందము. "ఆయింపే పరబ్రహ్మము." స్వా. 2, ఆ. 62: చూ, సంతోషము; 2. ఇచ్ఛ. "ఉ. నా, నెమ్మదియింపు గింపుసని నీరజలోచనపల్కి వెండియున్." పర. 3, ఆ. చూ, వాంఛ; విణ. 3 ఇచ్ఛ వచ్చినట్లు "క. అనిందిత చరితములై సుమ్మనీ మదికింపుల్." కా. 7, ఆ. 92: చూ, యథేచ్ఛము; 4. వస్త్రభూషణాదులవలన శోభ: చూ, సౌందర్యము. (రూ-ఇంబు)

ఇంపైనవాఁడు. దే. విణ. అందగాఁడు: చూ, సౌందర్యవంతుఁడు.

ఇంపొలయు. దే. అ. క్రి: చూ, సొగసుఁగాంచు.

ఇంబు. దే. వి 1: చూ, రూ-ఇంపు. (ఆనందము నకు—"ఉ. ఇంబడరంగ నియ్యకొనియెన్." ప్రభా. 1, ఆ.)

ఇఁక. దే. ద్రి. 1. ఇతఃపరము: చూ, ఇంతకమున్ను; 2. పునరర్థకము, మరల. "ఇమ్మునీశ్వరు సామర్థ్యము నింకఁజెప్పెద." రా. అర. 1, ఆ: చూ, వెండియు. (రూ-ఇఁగ.)

ఇఁకమీఁద. దే. అవ్య. పురార్థ పురోర్థము: ముందటు. 1.

ఇఁకమీఁదట. దే. అవ్య.—పై.—

ఇఁడి. దే. అప అభావార్థమునందు వచ్చు ప్రత్యయము. "ముక్కిఁడి, సిగ్గిఁడి" మొ.

ఇకారము. (1) మధ్యమపురుషక్రియల యికారమునకు సంధి నిత్యము. ఉదా.—వ్రాసితివి + అది=వ్రాసితివది; వచ్చితిం + ఇంటికి=వచ్చితింటికి; (2) ప్రథమోత్తమపురుషంబుల యికారమునకు సంధి వికల్పము. ఉదా.—చూచిరి + ఆర్యులు=చూచిరార్యులు, చూచిరియార్యులు, తింటిమి + అన్నము=తింటిమన్నము, తింటిమియన్నము; (3) ఏమి, మఱి, కి (షష్ఠి) అది, అవి, ఇది, ఇవి, ఏది, ఏవి, వీని యికారమునకు సంధి వైకల్పికము. ఉదా.—ఏమి + ఉన్నది=ఏమున్నది, ఏమియున్నది; మఱి + ఒకటి=మఱొకటి, మఱియొకటి; వానికిన్ + ఇచ్చెను=వానికిచ్చెను, వానికినిచ్చెను. N.B ఇచట (కి) అనుదానికిని పైఅచ్చునకును ద్రుతమడ్డున్నను సంధిని బాధించుటచే నకారము లోపించును గాని యాసంధి విధియే లోపించుచున్నది అది + ఇమ్ము=అదిమ్ము, అదియిమ్ము; అవి + ఎక్కడ=అవెక్కడ, అవియెక్కడ; ఇది + ఎవ్వరిది=ఇదెవ్వరిది ఇదియెవ్వరిది; ఇవి + ఉన్నవి=ఇవున్నవి, ఇవియున్నవి; ఏది + అయ్యా=ఏదయ్యా, ఏదియయ్యా; ఏవి + అమ్మ=ఏవమ్మ, ఏవియమ్మ; (4) "అవ" పరమగునపుడు ఇకారమునకు సంధి వైకల్పికము. ఉదా. ఎనిమిది + అవ=ఎనిమిదవ, ఎనిమిదియవ; (5) క్త్వార్థక ఇకారమునకును, ప్రథమావిభక్తి ఇకారమునకును, ప్రథమాతుల్య ఇకారమునకును, షష్ఠీసమాస ఇకారమునకును సంధిలేదు. ఉదా.—వచ్చి + ఇచ్చెను=వచ్చియిచ్చెను.—క్త్వార్థకము; హరి + అతఁడు=హరియతఁడు.—

ప్రథమ; ఎత్తరి + ఐనది=ఎత్తరియైనది—ప్రథమాతుల్యము; నది + ఒడ్డు= నదియొడ్డు.—షష్ఠీసమాసము. (చూ, ఇ.)

ఇకి. ప్రా. వ్యా.—ఇకికోర్వాదులకగు. కోరు + ఇకి=కోరికి; పూనికి, పోలికి, మనికి, వినికి- (చేయుచునకుచేయుడు.) చూడికి, కోర్కి, కోరికె. అపశబ్దంబులు.

ఇక్క. దే. వి. 1. తానము. "క. ఎయ్యది సుఖములకు నిక్క." భాగ. అర. 7, ఆ చూ, స్థానము. 1; 2. ఇల్లు: చూ, గృహము. 1.

ఇక్కట్టు. దే. వి. (ఇక్కు + కట్టు.) సంకటము, ఇక్కుపాటు. (ఇక్కు ఇఱుకు యొక్క మారురూపమని తెలియవలెను.): చూ, దుఃఖము.

ఇక్కడ. దే. వి. ఏ. ద్రి. (ఈ + కడ) 1. ఈ చోటు: చూ, ఇందు. 3; ద్రి. 2. ఇచ్చటనే చూ, ఇచ్చట. 2.

ఇక్కము. దే. వి. ఇఱుకటము, సంకటము. "ఉ. ఎక్కడినాఁడవన్న కడునిక్కపుఁ గాఱడవిం జరించెదు." ఉ. హరి. 2, ఆ: చూ, దుఃఖము.

ఇక్కుపాటు. దే. వి. (ఇఱుకు + పాటు.) —పై.—"ద్వి. అక్కటా పుణ్యాత్ముఁడైన నీకిట్టి, యిక్కుపాటును గల్గెనే లెండియనుచు." రా. కుం, కాం.

ఇక్కులు. ప్రా. ఇ-ఉ-ఋ-ౠ.

ఇక్కువ. దే. వి. 1. తానము. "క. నీవిహాయిక్కువల కుఁజేనుఁడు." రా. యు, కాం చూ, స్థానము. 1; 2. ఇల్లు, ఉనికి. "ఎచ్చటఁగంటి నో విజయునిక్కు వనిక్కువమానె." విజ. 2, ఆ. 165; "క. అక్కడనె పొలియుఁబోలియ క, యిక్కువనిట వచ్చె నేని యిక్కడఁ బోలియుఁన్." (ఇక్కువన్=జీవములో.) రామా. 6, ఆ: చూ, గృహము. 1; 3. జాడ, అందు బరహస్యము, ఆచోకి. "ద్వి. ఇటు చెల్లుమాటల యిక్కువలెఱిఁగి." రా. యు, కాం: చూ, సూచన. 1; 4. కర్మస్థానము. కళలుండు స్థలములు పందొమ్మిదియుగాక తద్విశేషములలో నొకటి. "ఇక్కువలంటి." నీలా. 3, ఆ: చూ, కళలుండు స్థలములు.

ఇక్షుకె. సం వి. ఆ. స్త్రీ. తిప్పతెల్లు. (కన్న-లాళ్.) *: చూ, బాణ.

ఇక్షుకుట్టకుఁడు. సం. వి. అ. పుం. 1. క్షత్రియ స్త్రీకి శూద్రునకుంబొడమి అయిదునిధముల సారాయిని అమ్మువాఁడు: చూ, సురాజీవి; 2. కల్లుదించువాఁడు, గవుండ్లవాఁడు: చూ, సురాజీవి.

ఇక్షుకుసుమ సం. వి. ఆ స్త్రీ. తిప్పతెల్లు. (కన్న-లాళ్.) *: చూ, బాణ.

ఇక్షుగంధ. సం. వి. ఆ. స్త్రీ. 1. గొలిమిడి *: చూ, మొగబీర; 2. తెల్లనేలగుమ్మడు * చూ, భూమి కర్పూరువు; 3. అశ్వలాయన దర్భ, కాకిచెఱకు *: చూ, శరము; 4. ఏనుఁగుపల్లేరు *: చూ, పల్లేరు.

ఇక్షుచ్ఛాయ. సం. వి. ఆ. స్త్రీ. చెఱకు చెట్టు నీడ: చూ, మధుతృణచ్ఛాయ.

ఇక్షుజము. సం. వి. అ. పుం. పేరింకణపు చెట్టు యొక్క నీడగల చెఱుకునుండి పుట్టిన ముత్తియము: చూ, ముత్తెము.

ఇక్షుధన్వుఁడు. సం. వి. న్. పుం. ఇంచు విలుతుఁడు: చూ, మన్మథుఁడు.

ఇక్షునాళిక. సం. వి. ఆ. స్త్రీ. నల్లచెఱుకు *: చూ, రసాలము. 3.

ఇక్షుపుంఖము. సం. వి. అ. పుం. శరపుంఖము*: చూ, వెంపలి.

ఇక్షుభక్షిక. సం. వి. ఆ. స్త్రీ. చెఱకుతినుట.

ఇక్షురంక. సం. వి. ఆ. స్త్రీ. శణము, తెల్లు*: చూ, శరము.

ఇక్షురము సం. వి. అ. పుం. గొలిమిడి *: చూ, మొగబీర.

ఇక్షువణము. సం. వి. అ. న. చెఱకుతోఁట: చూ, మధుతృణవనము.

ఇక్షువనము. సం. వి. అ. న.—పై.—

ఇక్షువల్లి. సం. వి. ఈ. స్త్రీ. పాలనేల గుమ్మ డి *: చూ, భూమికర్కారువు.

ఇక్షువు. సం. వి. ఉ. పుం.= ఇంచు. *(కన్న-కబ్బు.): చూ, రసాలము. 3.

ఇక్షుశరాసనుఁడు. సం. వి. న్. పుం : చూ, ఇక్షుధన్వుఁడు.

ఇక్షుశాకటము. సం. వి. అ. న. చెఱకు పండఁ దగిననేల: చూ, భూమి. 1.

ఇక్షుశాకినము. సం. వి. అ. న.—పై.—

ఇక్షుసముద్రము. సం. వి. అ. పుం: చూ, ఇంచు పాల కడలి. (చూ, సముద్రము.)

ఇక్షుసాయకుఁడు. సం. వి. అ. పుం: చూ, ఇక్షు శరాసనుఁడు.

ఇక్షూదము. సం. వి. అ. పుం: చూ, ఇక్షుసము ద్రము.

ఇక్ష్వాకువంశము. శా. 1. రూ- ఇఖాకు, యుఁ వాన్ చ్వాంగ్. కృష్ణవేణీనది నానుకొనియు న్న నీ చిన్నికొండపై రెండువందల యకరముల మేర విశాలమై చేదుపైన బయలుకలదు. అందే పురాతనమైన బౌద్ధస్తూపచైత్య, విహారముల చిహ్నములు గలవు. అచ్చట నిటీవల ప్రాకృ తభాషా శాసనములు ఇక్ష్వాకువంశపురాజులవి ముప్పదిరెండు వఱకు లభించినవి. వాటిలో శ్రీ పర్వతము, సిరిపర్వతము అని యుదాహరింపఁ బడియున్నది. ప్రాచీనాంధ్రదేశము. 57.పా రటు; 2. మార్కోపోలో. మోటుపల్లి ప్రసిద్ధ నౌకాశ్రయమై విదేశవాణిజ్యమునకు అవిచ్ఛి న్నముగ వరుసగా శాతవాహనాంధ్ర సామ్రా జ్యకాలము నందును తరువాత ఇక్ష్వాకు (ఇఖాకు) బృహత్పాలాయన, విష్ణుకుండి, చా ళుక్యాది రాజవంశముల కాలములందును నిల యుమై యులరారెను. ప్రాచీనాంధ్రదేశము. 117. పారటు.

ఇక్ష్వాకువు. సం. వి. ఉ. పుం. 1. సూర్యవం శపు రాజులలో నొకఁడు: చూ, రాజు. 1; స్త్రీ. 2. చేఁదుసొర (కన్న-కైసొర.) *: చూ, సొఱ; 3 అంగుగు, చిల్ల *: చూ, పలకి.

ఇక్ష్వారిక. సం. వి. ఆ స్త్రీ. కాశము, రెల్లు*: చూ, శరము.

ఇక్ష్వాలిక. సం. వి. ఆ స్త్రీ. బల్బజము, పెంద వడ్డి *: చూ, తృణము. 1.(రూ-ఇక్ష్వాలిక.)

ఇగము. వై. వి. 1. = హిమమ్. రూ- ఇవము: చూ, హిమము. 1; 2. జేలుబు: చూ, శైత్యము.

ఇగఁగొట్టు. దే. అ క్రి ఇగురుగట్టుచేయు

ఇగిరించు. దే. అ. క్రి. 1 చిగిరించు: చూ, పల్ల వించు; 2. ఎత్తుఁగు. "అనః మఁడలిగిన మొగ మిగిరింపన్." యు. 3, అ: చూ, పల్లటిల్లు.

ఇగిరిక. దే. వి. అగ్నిహోత్రమునందు వేల్చుటకు ఇవురఁబెట్టిన యన్నము: చూ, హవిస్సు. 1 (రూ-ఇగిరికె.)

ఇగిలించు. దే. స. క్రి. పండ్లిగిలించు-రూ-ఇగు ల్చు-ఇవులు ము-ఇవుల్చు.

ఇగిలింత దే. వి. ఇగిలించుట.

ఇగురు. దే. వి. 1. రూ-ఇవురు, మొలక: చూ, మొక్క. 1; 2. రూ-ఇవురు, చిగురు: చూ, విద్రుమము; 3. పండ్లచుట్టు నుండుకండ: రూ-ఇవురు; అ. క్రి. 4.ఇంకు, వట్టు, ఎండు: చూ, శోషించు. (రూ-ఇవురు.)

ఇగురుఁబోఁడి. దే. వి. ఇగురు + పోఁడి.) 1. ఆఁడుది: చూ, స్త్రీ;2. చిగురువలె మనోజ్ఞ రాలగు ఆఁడుది: చూ, స్త్రీ.

ఇగురుకూర. దే. వి. ఉడికించివార్చి పోగపులో వేసిన కూర.

ఇగుగుకొను. దే. అ. క్రి. ఇగిరించు: చూ, పల్లవించు

ఇగురుచు. దే. అ.క్రి.—వై.—(రూ-ఇగుర్చు.)

ఇగురువిలుకాఁడు. ద్వ. వి. మరుఁడు : చూ, మన్మథుఁడు. (రూ-ఇగురువిల్తుఁడు.)

ఇగుర్కొత్తు. దే. అ. క్రి. 1. చిగిరించు : చూ, పల్లవించు; 2. అనురక్తమగు. "పెడనవ్వునఁ బ్రియుచిత్తం బిగుర్కొత్తు." భార. అర. 7, ఆ: చూ, చిగుర్కొత్తు

ఇగులుచు. దే. స. క్రి: చూ, ఇగిలించు (రూ-ఇగుల్చు.)

ఇగో. దే. ద్రి. చూపుటను దెలుపును "వీఁడిగో గుజ్జుపదొంగవచ్చె." జై 3, ఆ. 114 ఇదిగో- రూ- ఇదిగో, ఇదియ-రూ-ఇదె.

ఇగ్గు. దే. అ. క్రి. రూ-ఈగు, వెనుకకొఱగు. "ఇగ్గమొగ్గనీడ్చెను." "ఇగ్గడు వెన్కకుంబ యికి నీడ్చినఁ దైలఁదొలంగఁజేయఁ గేలొగ్గడు." విజ. 2, ఆ. (ఇక్కడ ఒఱగుట మాత్రమర్థము.): చూ, వ్రాలు 3

ఇగ్గులాట. దే. వి. ఈగులాడుట.

ఇగ్గులాడు. దే. స. క్రి. వెనుకకీడ్చు. "చిరగతి నిగ్గులాడకువె సిగ్గ." రసి. 3, గు చ్ఛము.

ఇగ్రుచు. దే. అ క్రి: చూ, రూ- ఇగురుచు. "ఎ, గీ. ఇగ్రుచు కోర్కులఁ దనదెందమివత రింప." కవిక. 3, ఆ

ఇచింగు. శా. యుఁవాన్‌చ్వాంగ్. 41. పారట. చీనాదేశీయుఁడు; 47 పారట. చీనీయుఁడైన ఇచింగు భరతవర్షమును చూడవచ్చినపుడు 'సుహృల్లేఖ' యత్యాదరముతో జనులచే పఠింపఁబడుచుండెనట; 51. పారట. ఇచింగ్ కూడ నాగార్జుని బోధకుని సా-తో-పో-హా-నా, అనఁగా శాతవాహనుఁడని దెలుపుచున్నాఁడు. 69. పారట. దిఙ్నాగాచార్యుని గ్రంథములు కొందఱిచేతులు క్రి. శ. 560 సం॥ న చీనాభాషలోని కనువదింపఁబడెను. ఆతఁడు తర్కము నభ్యసించువారల కుపయుక్తములైన గ్రంథముల నెనిమిదింటిని, తర్కశాస్త్రగ్రంథములను రచించెను. వాటి పేర్లను ఇచింగ్ తన గ్రంథమున తెలిపియున్నాఁడు; 89. పారట. భావవివేకుఁడాంధ్రుఁడు అతనిశిష్యులు నాగార్జునునికని, దిఙ్నాగునికిని మధ్యకాలమున జీవించియుండినట్లు ఇచింగు చెప్పియున్నాఁడు. (ప్రాచీనాంధ్రదేశము.)

ఇచ్చిఁగానిని నురళించుట. పా. వివాదములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, వివాదములు.

ఇచ్చిపుచ్చుకోలు. ద్వ. వి. ఇచ్చిపుచ్చుకొనుట.

ఇచేట. దే. వి. ఏ. ద్రి. ఈస్థానము : చూ, ఇందు. 3.

ఇచేటు. దే. వి. ఏ.—వై.— (రూ-ఇచోటు.)

ఇచ్చె. వై. వి = ఇచ్ఛ. 1. చిత్తము. "అని తన మాట కియ్యకొనునన్నరు వల్కుల కిచ్చమెచ్చి." భార. మహా. 1, ఆ: చూ, హృదయము; 2. యదృచ్ఛ, ఇంపు. "క. తాఁనచ్చట నంతర్హితుఁడై, యిచ్చజనిరొ." భార. విరా. 5, ఆ: చూ, యథేచ్ఛము; వై. విశ.3.కోరిక. "క. మీ, కెన్నఁగ నేవరములిచ్చె బుచ్చెదవానిన్." ఉ. హరి. 4, ఆ: చూ, వాంఛ

ఇచ్చకమాడు. దే. స. క్రి. అచ్చిక బుచ్చికలాడు: చూ, బుజ్జగించు.

ఇచ్చకము. వై. వి. 1. = ఇచ్ఛ. ఇష్టోక్తి: చూ, బుజ్జగింత. 1, విశ. 2. కూరిమి. "ఎట్లిచ్చకమయ్యెనీకును." కాశీ. 2, ఆ : చూ, స్నేహము. 1.

ఇచ్చకాలమారి. వై. విశ. ఇచ్చకుఁడు : చూ, ప్రియవాది.

ఇచ్చకుఁడు. వై. విశ.—వై.—

ఇచ్చగలవాఁడు. దే. విశ. కాముకుఁడు: చూ, వలపుకాఁడు.

ఇచ్ఛగించు. వై. స. క్రి. 1. =ఇచ్ఛించు: చూ, వాంఛించు; 2. ఒప్పుకొను. "ఉ. నాతలపిచ్ఛగింపుమనినన్ బ్రిభుడింకయియ్యకోలునన్." హరి. 7, అ: చూ, సమ్మతించు.

ఇచ్ఛగింత. వై. వి.=ఇచ్ఛ. ఇయ్యకోలు' చూ, సమ్మతి. 1.

ఇచ్ఛగొండి. వై. విణ: చూ, ఇచ్ఛకాలమారి.

ఇచ్చట. దే. వి ఏ, ద్రి. 1 ఈస్థానము: చూ, ఇందు. 3; 2. ఇచ్చటనే: ఇంద, ఇక్కడ, ఇచ్చో

ఇచ్చోటు. దే వి. ఏ. ఈస్థానము:చూ, ఇందు.3.

ఇచ్ఛనుండువాఁడు. ద్వ. వి. అడ్డపాటులేనివాఁడు: చూ, స్వతంత్రుఁడు.

ఇచ్చు. దే స. క్రి. 1 ఒసఁగు: చూ, దయచేయు. 2; 2. వ్యా. ఇచ్చునకు స్వరంబున కీయగు. (సూ. 103.) ఇచ్చునకు ముత్తుపరంబగునపుడు అన్నిరూపంబుల 'ఈ' యగు.— ఇచ్చుఁడు=ఈఁడు-ఇమ్ము-ఈని-ఈక-ఈఁగల -ఈఁబడు-ఇచ్చునకు 'ఈయ' యుఁగలదు. ఈయని- ఈయఁగల ఇత్యాదులు - ఇవ్వక- ఇవ్వని ఇత్యాదులు గ్రామ్యరూపంబుల సాధువులు చ్చుద్విత్వముగావు: 'వ' రాదు.

ఇచ్చునపుడు కోమునిపండుగు, పుచ్చుకొను నప్పుడు దీపావళి పండుగు. లో. ఒకానొక లోకోక్తి.

ఇచ్చువాఁడు. దే. వి. ఇడువాఁడు:చూ, దాత.

ఇచ్చోటు. దే. వి. ఏ. (ఈ + చోటు.)ఈస్థానము: చూ, ఇందు. 3. (గా-ఇచ్చోటు.)

ఇచ్చో. దే. ద్రి. 1.—పై.—; 2 ఇచ్చటనే: చూ, ఇచ్చట 2.

ఇచ్ఛ. సం. వి. అ. స్త్రీ.= ఇచ్ఛ:చూ, వాంఛ.

ఇచ్ఛాదులు. అం ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి. (3.)

ఇచ్ఛామతి, పా. ఏబదిసంవత్సరములు వీడు జవ్వనముగల స్త్రీ: చూ, స్త్రీ.

ఇచ్ఛావతి. సం వి. ఈ. స్త్రీ. గంధపుష్పాలంకారముల కాసపడు స్త్రీ, సంభోగముతక్కతక్కినవిషయములందు ఇచ్ఛగల ఆఁడుది: చూ, స్త్రీ.

ఇచ్ఛావసుఁడు. సం, వి. ఉ, పుం కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

ఇచ్ఛావాక్యసంఘట్టనము పా. ఇందు తోఁట, తాట, పేఁట, ఆటఅను మాటలర్థవంతముగా గూర్చుట. (ఇత్యాదులు) అప్ప. 4, అ.381.

ఇచ్ఛాశక్తి. అం. 1. ఇచ్ఛాదులు మూఁడింటిలో నొకటి:చూ, ఇచ్ఛాదులు; అం 2.శక్తులుఅయిదింటిలో నొకటి' చూ, శక్తులు.

ఇజారా. వా. వి. ఫలప్రదమైన యొకసొత్తును ఆసొత్తుగలవానికి తత్పదార్థము తగిన ధనమిచ్చి తన యనుభవమున నుంచుకొనుట. "ఇజారాదారు, శాశ్వతపు యిజారా." : గుత్త -రూ-గుత్తగ-గుత్తవ.

ఇజారాగారు. వా. విణ. గుత్త యెత్తినవాఁడు: చూ, పాలెగాఁడు.

ఇజారాదారుఁడు. వా. వి.—పై.—

ఇజారాగ్రమము వా. గుత్తయెత్తినగ్రామము

ఇజారు. దే. వి. రూ-హిజారు కాళ్లకు తొడుగుకొను లాగు. చూ, వస్త్రము.

ఇడుము. దే వి. 1. ఇక్కట్టు, సంకటము' చూ, దుఃఖము; 2. అలసట: చూ, శ్రమము, 1.

ఇజ్జలము. సం, వి. అ. పుం. రూ- హిజ్జలము, ఎఱ్ఱగన్నేరు * : చూ, హయమారకము.

ఇజ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. కైసేఁత, పూజ: చూ, సపర్య; 2. ఈవి : చూ, వితరణము; 3. జన్నము : చూ, యజ్ఞము; 4. భూమి: చూ, భూమి. 1; 5. కలయిక : చూ, సం

రోగము; 6. తల్లి: చూ, మాత 1; 7. కుంటెనకత్తె: చూ, శంభలి.

ఇజ్యాశీలుఁడు. సం. వి. అ. పుం పలుమాఱు యాగము సేయువాఁడు: చూ, యాయజూకుఁడు.

ఇజ్యుఁడు. సం. వి. అ. పుం. 1. బృహస్పతి చూ, వేలుపుటొజ్జ; విణ 2. పూజ్య చూ, పంగులు. 1; 3. మంచి కులమునఁ బుట్టినవాఁడు, సత్కుల ప్రసూతుఁడు: చూ, సజ్జనుఁడు; 4. అంతఃపుర పాలకుఁడు: చూ, సౌవిదల్లుఁడు.

ఇటు. దే వి. ఏ. 1. ఈస్థానము. "వాఁడిటు వచ్చువాఁడో యేసందులఁ జేగునో." భాగ. ఆగ. 2, ఆ: చూ, ఇందు. 3; ద్రి. 2. ఈ ప్రక్క, ఈవల.

ఇటఁబట్టి. దే. అవ్య ఇది మొదలుకొని (ఈపైని యని భవిష్యత్కాలమునం దెలుపును.) "క. దివసముకాని యింక భువనంబులం దిటఁ, బట్టి రాత్రి లేనియట్టుగాఁగఁ, జేసెనొక్క విధి." భార. అర. 7, ఆ: ఇటుమీఁద.

ఇటక. వై. వి. = ఇష్టక ఇటికరాయి, బంకమట్టితోఁ జేసి కాలవేసినరాయి రూ-ఇటిక-ఇటికె- ఇటుక- ఇట్టిక- ఇట్టికె- ఇట్టుక: చూ. రాయి.

ఇటకగోడ. ద్వ. వి. తాపీపనివాఁడు అడుసుతో ఇటుకలు పేర్చి కట్టిన నిలువుగోడ "పండు ఇటకగోడ." "పచ్చిఇటకగోడ."

ఇటకనూయి. ద్వ. వి. భూమిలోపల నీటిమట్టము నుండి భూమిపైకి గుండ్రముగా సున్నముతోఁగాని అడుసుతోఁగాని కట్టిన నుయ్యి: చూ, నుయ్యి.

ఇటుమీఁద. దే. ద్రి: చూ, ఇటఁబట్టి.

ఇటిక. వై = వి. ఇష్టక: చూ, రూ- ఇటక.

ఇటికపగడము. వై. వి. తిక్కటిక: చూ, మట్టిపగడము.

ఇటికె. వై. వి. = ఇష్టక: చూ, రూ- ఇటక.

ఇటు. దే. అవ్య. రూ- ఇట్టు, ఏవమర్థకము. "ఉ. ఊహాపోహసత్వరత యతిశరోత్తముల వర్గ్యులందు నిట్టియ, వ్యాహతి సెల్లునంచునొయిటాడిరి." కళా. 1, ఆ. 58: చూ. ఏవమ్. 5.

ఇటుక వై. వి. = ఇష్టక: చూ, రూ- ఇటక.

ఇటుకనూయి. ద్వ. వి: చూ, ఇటకనూయి.

ఇటుల. దే. ద్రి. సుప్రకాశము: చూ, ఆవలీవల.

ఇటులు. దే. అవ్య. ఇటు: చూ. ఏవమ్. 5. (రూ-ఇట్టులు.)

ఇటువంటి. దే విణ. ఇట్టి. "కాఁగా నిటువంటి పల్కునక." కళా. 3, ఆ 88: ఇట్టి.

ఇటువలె. దే ద్రి ఇటు. "ఇటువలె వెదకియు" రామా. 6, ఆ: చూ, ఏవమ్. 5. (రూ-ఇట్టువలె.)

ఇట్వరము. సం. వి. అ. పుం. పండము, అచ్చుపెద్దు: చూ, వృషభము. 1.

ఇట్టలము. దే. విణ. 1. చేవ: చూ, స్థైర్యము .1; 2. తిరము: చూ, స్థిరము; 3. అధికము. "ఇట్టలపు రయంబునఁ బొదివిడాసె." భార. విరా. 3, ఆ; "క. ఇట్టలముగఁ దగిలినట్టి యొఱ్ఱలువోలెన్." స్వా. 4, ఆ. 48: చూ, హెచ్చు. 1.

ఇట్టులు. దే. వి. లంఘన విశేషము, పేరెములు. "ఖుమాయించిన సేల గ్రక్కదలనిట్టులుగా వడి ద్రొక్కుచుక్." య: చూ, లంఘు.

ఇట్టి. దే. వి: చూ, ఇటువంటి.

ఇట్టిక. వై. వి = ఇష్టక: చూ, రూ-ఇటక.

ఇట్టికె. వై. వి. = —వై —

ఇట్టు. దే అవ్య. రూ- ఇటు: చూ, ఏవమ్. 5.

ఇట్టుక. వై. వి. = ఇష్టక: చూ, ఇటక.

ఇట్టుపు. వై. వి. గుట్టుపు*(మేఁక కొమ్ములవంటి ఫలములు గలది.): చూ, విషాణి.

ఇట్టులు. దే. వి. రూ-ఇటులు: చూ, ఏవమ్.5.

ఇట్టువోలె. దే. ద్రి: చూ, రూ- ఇటువలె. —వై.—"చ. ననుఁగనియెుండు సత్త్వము మనంబున బెగ్గిలిడాయు నప్పుడి,మ్మని వరుఁ డిట్టువోలెఁ గృపమెుక్కలమై శరభంబుగాఁ గఁజేయునా." భార. శాం 3, ఆ 95.

ఇట్లు. దే అవ్య. —వై.— (రూ- ఇటులు- ఇట్టులు)

ఇడ. సం. వి. ఆ. స్త్రీ 1. ఇందునాడి, (ప్రాణాయామ విషయమున నాడులు మూఁడు. ఇడ, పింగళ, సుషుమ్న.) ముక్కుడమరంధ్రము; 2. నేల: చూ, భూమి. 1; 3. పురోడాశపాత్రము, యజ్ఞమునందలి భక్షణపాత్రము: చూ, పాత్రము. 6; 4.బుధగ్రహముయెుక్క పెండ్లాము: చూ, భార్య; 5. శబ్దము: చూ, మాట. 1; 6. ఆవు: చూ, ధేనువు; 7. వినుపారులు: చూ, స్వర్గము; 8 అంత్రము: చూ. శ్రీగ; 9. వాయుదేవుని పట్టపురాణి: చూ, భార్య; అం. 10 మహీసతానము లేడింటిలో నొకటి: చూ, మహీసతానములు; 11 నాడులుమూఁడింటిలో నొకటి: చూ, నాడులు.

ఇడి. దే. వి ఒకతూరి యావిరిని ఒకతూరి రోసటను వండిన పిండిని తామరనాలిపోఁగంత సన్నముగా యంత్రమునఁబిండెడు భక్ష్యవిశేషము. "వ. బుడుకులు నడుకులునిడియుఁ జిలిమిడియును." కాశీ. 7, ఆ: చూ, భక్ష్యము.

ఇడికుడుక. దే వి.—వై.—"వ ఏలకికాయలు వెన్నమెఱుంగులు నిడికుడకలు సడికుడకలు" హంస. 1, ఆ.

ఇడికుడ-ము. దే. వి.—వై—

ఇడిక్కము. సం. వి. అ. పుం. మేఁక : చూ, మేషము. 1.

ఇడియగొట్టు. దే. స క్రి. అవమానపెట్టు: చూ, భంగించు.

ఇడియు. దే. అ. క్రి చీలు "సీ. మారుతాహతిరాలు నారికేళ ఫలాళి నిడిసిజిల్లించు పుండ్రేక్షురసము." హం. 1, ఆ. 118; "సీ. ఇది చిల్కపోటుల నిడియుతాడిమ ఫలంబుల జారురసముచాల్ పారలువాఁక." చంద్రా. 4, ఆ. 192: చూ, ఛేదిల్లు. 2.

ఇడు. దే. స. క్రి. 1. ఇచ్చు చూ, దయచేయు. 2; 2. ఉనుచు: ఉంచు, ఉండఁజేయు, ఉనుచు; (సం ప):—ఉపన్యసించు.

ఇడుగడ. దే. వి 1. మంచిగుణములుగల దానియందు దోషము నారోపించుట. "చ. తక్షయక మ్రొక్కియున్న వినతాసుతు నప్పుడు నూచి యాత్మలో, నిడుగడ సేయుచున్ గడు సహింపక."భార.ఆది.2, ఆ.93: చూ,అసూయ; 2. హీనత్వము. "ఉ. వెడలఁగనీక గొందినిడి వేయువిధంబుల భంగపెట్టుచున్,...... నేల తెంకిమై, నిడుగడ సేయఁగావలదు నీలువు మాలిన అంకుటాండ్రికన్." విజ్ఞా ఆచా. కాం. 111. (ఇది పిచార్యము.)

ఇడుపు దే. వి. 1. వైపు. "పాండుపు గుబ్బలి నేల పుగాళించియిడుపున జెత్తించిన గంధపుఁ జిట్టులనఁగ." పా హ: చూ, పార్శ్వము. 2; 2. గోడ యిరుపార్శ్వములమీఁది చోటు. "గీ దారువన వీథి ...... తీర్చి యిడుపుల యందుఁ జిత్రించినారు." సై. 7, ఆ. 151: చూ, పాదికట్టు; 3. చీలిక. "ఇడిసిన యిడుపులయెుడల." ఆము. 6, ఆ: చూ, శకలము.4.

ఇడుమ. దే. వి. 1. ఆపద. "గీ. మగువగోల్పోయి కడు నిడు మలఁగలంగు." అప్ప. సుం. కాం: చూ, విపత్తు; 2. అలసట. "గీ. విప్రవరులు భోగములకు వేడ్కసేయు, రిడుమలి హృముననఁబడి శాంతు లెలమిఁ బరమునందు

సుఖము." మార్క. 4, ఆ. 249 : చూ, క్రమము. 1; 3 కష్టము, కడగండ్లు : చూ, దుఃఖము; 4. వగ, వంత: చూ, దుఃఖము.

ఇడుమపాటు. దే. వి: చూ, ఇడుముడిపాటు.

ఇడుముకొను. దే. అ. క్రి. ఆక్రమించు : చూ, మొఁగరించు.

ఇడుముడి. దే. వి. కష్టము, కడగండ్లు : చూ, దుఃఖము.

ఇడుముడిపాటు. దే. వి. చూ, ఇడుమపాటు.

ఇడువాఁడు దే. వి. ఇచ్చువాఁడు: చూ, దాత.

ఇడ్డెన. వై. వి = ఇడియాణ వాసెన కుడుము: చూ, భక్ష్యము.

ఇడ్వగము. సం వి. అ పుం. ఆఁబోతు : చూ, వృషభము. 1.

ఇతఁడు. దే. స. ఏ. 1. ఈపూజ్యుఁడు: ఇతగాఁడు, ఈతఁడు, ఈతగాఁడు: ఈయన; 2. ఈమనుష్యుఁడు, ఇతగాఁడు, ఈతఁడు, ఈతగాఁడు, ఈయన.

ఇతఃపరము. సం. క్రి. విణ అ. న: చూ, ఇంతకమున్న.

ఇతకరి. వై. వి. = హితకారి. హితము సేయువాఁడు: చూ, హితవరి.

ఇతగాఁడు. దే. స. ఏ: చూ, ఇతఁడు.

ఇతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. తలఁపఁబడినది: చూ, అభిప్రేతము; 2. నడవఁబడినది; 3. పొందఁబడినది : చూ, ప్రాప్తము. 1; 4. తెలివి: చూ, బుద్ధి; వై. విణ. (1)=హితమ్. చెలిమి. "ఎ. గీ. పలుపలుకులేల యింక నా చెలులు గిలులు, నేఁగు దెంచి విష్ణు మొనర్త్రి తమొఱఁగక." (ఇతము=ఇతమైన కార్యము) కళా. 6, ఆ. 61: చూ, స్నేహము. 1.(అప్పటి కప్రియముగానుండినను మీఁదటికి మేలుకలుగఁజేయునది.)

ఇతరము. సం. స. 1. అన్యము: చూ, పరాయి; వి. 2. తక్కువ: చూ, వెలితి. 2.

ఇతరుఁడు. సం స. 1. అన్యుఁడు: చూ, పరాయివాఁడు; 2. అధముఁడు: చూ, హీనుఁడు; 3 అజ్ఞాని: చూ, మూర్ఖుఁడు.

ఇతరేతరద్వంద్వము. పా. మూఁడు విధములగు ద్వంద్వములలో నొకటి: చూ, ద్వంద్వములు. (1. ఇతరేతరద్వంద్వము, 2. సమాహారద్వంద్వము, 3. ఏకశేషము.)

ఇతరేతరము. సం. స. ఒండొకటి : చూ, పరస్పరము.

ఇతరేద్యువు. సం. సాంతావ్యయము : చూ, మఱునాఁడు.

ఇతవరి. వై. విణ.= హితకారి. (ఇతవు + అరి.) హితముచెప్పువాఁడు: చూ, హితవరి.

ఇతవు. వై. వి.= హితమ్,రూ-హితవు. "క పిత్రుపూజనమని యెవ్వరి, కితవుగఁజేయుదురు దీని నెఱిఁగింపు శివా." భార. అను. 5, అ 206: చూ, స్నేహము. 1.

ఇతవుఁడు. వై విణ. 1.= హితః. చెలికాఁడు. "వ. ఇట్టివారితవులుతండ్రికిఁ సుతులకేమన నేర్తుము పెద్దరాజులకు." భార. ఉద్యో. 4, ఆ. 240: చూ, స్నేహితుఁడు. 1; 2: చూ, ఇతవరి.

ఇతివృత్తము. పా. వస్తువనఁగా కథ. దీనికే ఇతివృత్తమని పేరు.

ఇతివృత్తవిస్తరము. పా. కథను పెంచిచెప్పుట. సంధులేనింటికి నఱువది నాల్గంగములుగలవు. వీనికిఁ బ్రయోజనములాఱు. (1. వివక్షితార్థప్రతిపాదనము= చెప్పఁదలఁచినది చెప్పుట, 2. గోప్యార్థగోపనము = దాచఁదగిన దానిని దాచుట, 3. ప్రకాశ్యార్థప్రకాశనము= వెల్లడింపఁదగినదానిని వెల్లడించుట, 4. అభినయరాగసమృద్ధి=అభినయించి సభికుల రంజిం

చేయుట, 5. చమత్కారిత్వము=నేర్పుతో నుప న్యసించుట, 6. ఇతివృత్తవిస్తరము= కథను పెంచి చెప్పుట.)

ఇతిహాసకులు పా. సభాసప్తాంగము లేడింటిలో నొకటి: చూ, సభాసప్తాంగములు. (చూ, అంగము. 9.)

ఇతిహాసము. సం. వి. అ. పుం. 1.ప్రాచీనచరిత్ర బోధకవ్యాసాది ప్రణీతములైన భారతాదులు: తొల్లింటికత: చూ, సమాచారము. 2, 2. తెలివి: చూ, బుద్ధి; 3. ఏర్పాటు: చూ, నిజేము. 2; అం. 3. కళలఱువది నాలుగింటి లోనొకటి: చూ, కళలు.

ఇతోధికము. పా. ఇంతకంటె హెచ్చు

ఇత్కటము. సం. వి. అ. న. శోకాంగము: చూ, ఖరచ్ఛదము.

ఇత్తడి. వై. వి.= పిత్తళమ్. (కన్న-హిత్తాళే.): చూ, లోహము. 1. (రూ-ఇత్తళి.)

ఇత్తటి. దే. వి. (ఈ + తటి.) ఈసమయము: చూ, సాంప్రతము. 2.

ఇత్తిగ. ద్వ. వి. (ఇరు + తిగ.) 1. రూ-ఇద్దుగ పాచికలమీఁది మూఁడుబొట్ల జిత : చూ, దుందుభి. 1; స. 2. రూ-ఇరుతిగ ఇర్తిగ: చూ, పట్కాము.

ఇత్యా. సం. వి. ఆ. స్త్రీ. ఒకరకము పాలకి:చూ, పాలకి.

ఇత్యర్థకము పా అని, అటు.

ఇత్యాది సం. అవ్య. మొదలగునవి.

ఇత్రాలము. సం. వి. అ. న. కరబుజేము: చూ, పగిడి.

ఇత్వరము. సం. వి. అ. పుం. ఆఁబోతు : చూ, వృషభము. 1.

ఇత్వరి. సం. వి. ఈ. స్త్రీ. కులట: చూ, ఱంకు లాఁడి.

ఇత్వరుఁడు. సం. విణ (అ. ఆ. అ.) 1. అకించనుఁడు: చూ, బీదవాఁడు; 2 అధముఁడు: చూ, హీనుఁడు; 3. భయంకరమగు పని చేయువాఁడు: చూ, క్రూరకర్ముఁడు;4. దారి నడచువాఁడు: చూ, పాంథుఁడు.

ఇత్వసంధి. పా. వ్యా.—ఉ. తలఁచి + ఉండి= తలఁచుండియనుట తప్పు. తలఁచియుండియ నుట సాధువు. క్త్వార్థకేత్వమునకు సంధిలేదు. కావునఁ దలఁచియను క్త్వార్థమునకునచ్చు పరముకాఁగా యడాగమమువచ్చి తలఁచి యుండియయ్యెను. సంధి. సూ. 9

ఇదమ్. సం విణ. ఏతచ్ఛబ్దార్థకము : చూ, ఇయ్యది.

ఇదంతము. పా. ఇదంతంబునకు బహువచన ప్రత్యయంబులు పరంబులగునపు డుపధాశవర్ణంబు సవర్ణంబగు. ఉ. రాశి-రాసులు, పరదేశి-పరదేసులు, పేశి-పేసులు. మొ.

ఇదానీమ్. సం. అవ్య. 1. వాక్యభూషణము: చూ, ఊఁతపదము; 2. ఇప్పుడు: చూ, సాంప్రతము. 2; 3. అంతట వ్యాపించినది; 4 పాదపూరణము; 5. కాంతి: చూ, వెలుతురు. 1.

ఇది. దే. స. రూ-ఇద్ది: చూ, ఇయ్యది.

ఇదికదా. దే. అవ్య. ఇదియేకదా.

ఇదిగా. దే. క్రి. (ఇది + కొమ్ము.): చూ, రూ-ఇగో. (రూ-ఇదిగో.)

ఇదిగో. దే క్రి.—పై.—"క. పూఁబోఁడి యీ గనికొఁనిచేన, గాఁబయ్యెద యొడిసిపట్టెఁగనుఁ గొంటె చెలీ, తేఁబొన్నను బళిరాయిదిగోఁ బురుషాహ్వయము నిలుపుఁబోనసమయంబున్." కళా. 1, అ. 85.

ఇదియ. దే. అవ్య.—పై.—(రూ-ఇదె.)

ఇద్దరి. దే వి. (ఈ + దరి.) అపారము : చూ, ఈవల.

ఇద్దఱు. దే. స. రెండుశబ్దము కు మహన్మహత్య ర్థక బహువచనాదేశము: ఇరుగురు - రూ- ఇరువురు- ఇర్వురు.

ఇద్దఱుతల్లుల ముద్దుబిడ్డఁడు. ద్వ వి. గణపతి: చూ, వినాయకుఁడు. 1.

ఇద్ది. దే. స. ఈశబ్దమునకు అమహదర్థక ప్రథమైక వచనము' చూ, రూ-ఇది

ఇద్దుఁగ. ద్వ. స. (ఇరు + దుగ.): చూ, రూ- ఇత్తుగ. "క. అత్తివంచిత్తిగదుఁగ, సత్తాదచ్చోక వంచవోవంచిరి, దిత్తిగ యద్దుగ బద్రిలు చిత్తంబునఁదలఁచినట్లు చేతికిఁదెచ్చున్." ఉ. హరి. 8, ఆ. 121

ఇద్దుము. దే. వి. (ఇరు + తూము) రెండుతూములు: రూ-ఇరుదూము.

ఇద్దెస. దే. వి రూ-ఈదెస, ఈతట్టు, ఈకడ, ఈవంక, ఈవైపు.

ఇద్ధము. సం వి. అ పుం. 1. కాంతి: చూ, వెలుతురు. 1; విశే. 2. పరిశుద్ధము; 3. వెలిగింపఁబడినది: చూ, ప్రకాశితము; 4. తపింపఁజేయఁబడినది: చూ, తప్తము; అవ్య. 5. ఈలాగు: చూ, ఇటు.

ఇధ్మము. సం. వి. అ. న. 1. చిదుగు : చూ, సమిధ; 2. వంట కట్టెయ: చూ, వంటచెఱకు.

ఇన్ కంటేక్సు. ఆం. ఆదాయపుపన్ను

ఇన్ కంబరెన్సు. ఆం. ఒక ఆస్తికి అదివరలోనే యేర్పడిన తాకట్టుమొదలగు సన్యాక్రాంతము.

ఇన్ టరెస్టు. ఆం. 1. వడ్డి; 2. అభిరుచి.

ఇన్ ఫ్లూయెన్ జా. ఆం. దుష్టప్రతిశ్యాయ. (శీతము కారణముగ సంభవించుజంతుజన్యరోగము.)

ఇన్ సల్టు. ఆం. పరిభవము.

ఇన్ సాల్వెన్సీ. ఆం. దివాలా, ఋణతీర్మానాశక్తత.

ఇన్ సాల్వెంటు. ఆం. దివాలాతీసినవాఁడు.

ఇన్ స్టాల్మెంటు. ఆం. కిస్తి వాయిదాప్రకారము యిచ్చు చెల్లుబడిసొమ్ము.

ఇన్ స్ట్రక్షను. ఆం. 1. ప్రవృత్తి రేఖ; 2. ఒకసంగతి చెప్పుట; 3. వ్యాజ్యగాఁడు తన వకీలునకు దావాసంగతులు నివేదించుట.

ఇన్ స్పెక్టరు. ఆం.పరీక్షాధికారి (బడులు,రివెన్యూ ఆరోగ్యశాఖ, పోలీసు మున్నగువారి పయి అధికారి.)

ఇన్ స్క్రిప్షను. ఆం. శాసనము. (శిలాశాసనము, తామ్రశాసనము.)

ఇన్ స్యూరెన్సు. ఆం. భీమా.

ఇనపరొడ్లు. శా. ఇన్పరొడ్లు.=గేదెలు, ఎనుములు. సౌ, ఇం, ఇ. 4 సం. 1186 శాసనము.

ఇని. ద్వ స. ఏ: చూ, రూ-ఇన్ని.

ఇను. దే. స వృత్తియందు హల్లు పరమగుచో రెండింటికి నాదేశముగా వచ్చునది. "ఇనుమడి, ఇనుమారు." మొ.

ఇనాము. దే. వి. 1. బహుమానము : చూ, మర్యాద; 2 కొద్దిగ క్విటిరెంటు (పన్ను) కట్టియిచ్చిన శాశ్వతపు హక్కుగల భూమి, రూ-ఈనాము.(ఇనాము.=క్విటిరెంటుఇనాము దరిమిలా ఇనాము, మొ.)

ఇనుఁడు. సం. వి. అ. పుం. 1. పగటివేలుపు: చూ, సూర్యుఁడు; 2. అధిపతి : చూ, ప్రభువు. 2; 3. ఒకరాజు : చూ, రాజు. 1; 4. ఆస్తికాఁడు: చూ, సంపన్నుఁడు; 5. మగఁడు: చూ, భర్త. 1.

ఇనుకు. దే. వి. 1. బొంతుచేతఁగప్పఁబడిన యల్పధాన్యము. "ఎ, గీ. తుషయుక్తములగు నల్పధాన్యములు చింత యినుకనఁదగుమహేశ." ఆం, భా. ద్వి. వై: చూ, ధాన్యము; అ క్రి. 2. రూ-ఇంకు. ఎండు: చూ, శోషించు.

ఇనుపకచ్చడము. ద్వ. వి. ఇనుపగోఁచి. "ఇనుపకచ్చడాల్ గట్టుకొమమునిముచ్చులెల్ల."

స్వా. 2, ఆ. 73. "ఆ. ఇల్లునాలిపిడిచియినుప కచ్చేలఁగట్టి." వేమన. 416.

ఇనుపగుదియ. ద్వ. వి. గునపము : చూ, ముద్గరము.

ఇనుపగోఁచి. ద్వ. వి: చూ, ఇనుపకచ్చడము.

ఇనుపగోలెము. ద్వ. వి. ఇనుపకుంపటి : చూ, ప్రాయ్యి.

ఇనుపచెట్టు. పా. చెట్టులలో నవియేర్పడు విధమునుబట్టి కొన్ని భేదములుగలవు. నేల యందు లోహిం శాల్మజనిదము విస్తారముగా నుండి యది క్రిందికిదిగి యచటి మంటిరేణువులను బంధించి రాతివలెఁ జేయుటవలన నేర్పడిన చెట్టు.

ఇనుపచిట్టెము. ద్వ. వి. కలంకము: చూ, మండూరము.

ఇనుపకుందులు. ద్వ. వి. తలుపు బందులకాధారమైనవి.

ఇనుపతేలు. ద్వ. వి. ఎనుపతేలు : చూ, వృశ్చికము. 1.

ఇనుపదుడ్డు. ద్వ. వి: చూ, ఇనుపగుదియ.

ఇనుపనాఁగలి. పా. ఇనుపనాఁగలి కఱ్ఱనాఁగలి కంటె కొన్నివిషయములలో శ్రేష్ఠము. ఇనుపనాఁగలి యంగములు.—1. తల్లికోఱు, 2. కఱ్ఱు, 3. ఱెక్కకోఱు, 4. ఏడికోల, 5. పేడి, 6. కట్టు, 7. మడమ; పెద్దఇనుపనాఁగలి యంగములు.—1. తల్లికోఱు, 2 కఱ్ఱు, 3. ఱెక్కకోఱు, 4. దూలము, 5. మేళ్ళు, 6. పిడులు, 7. చక్రము, 8. చక్రధ్వజము, 9. అడ్డుకర్ర్రము, 10. నిలువుకర్ర్రము. (ఖరీదు22-8-0.); నాగపురిలోఁ జేయఁబడిన స్వీడిష్ నాఁగలిమాదిరి నాఁగలి 16-0-0; ప్రత్తిరేవడి నాఁగలి బళ్ళారిలోగలదు. 5-6 జతలఎద్దు కట్టుదురు. రు 70-0-0; టర్న్‌రెస్టు నాఁగలి. (దీనిలో ఱెక్కకోఱుకైపున వేయఁదలచిన వాకైపున వేయవచ్చును.) రు 40-0-0. మొ. కలవు (చూ, అవిరి నాఁగళ్ళు; లాంగలము.)

ఇనుపపమిడె. ద్వ. వి. అయఃప్రతిమ : చూ, సూర్మి.

ఇనుపబొమ్మ. ద్వ. వి.—పై —

ఇనుమడి. దే. వి. (ఇను + మడుగు.) రూ- ఇన్మడి: చూ, రెట్టి. 1

ఇనుమడించు దే. స. క్రి. రూ- ఇన్మడించు: చూ, రెట్టించు.

ఇనుమద్ది. దే. వి. (ఇనుము + మద్ది.) కార్ష్యము, నల్లమద్ది *: చూ, మద్ది.

ఇనుమనుమఁడు. దే. వి. మనుమని కొడుకు: చూ, ప్రపౌత్రుఁడు. 1.

ఇనుమనుమరాలు. దే వి. మనుమరాలుకొమార్తె: చూ, ప్రపౌత్రి. 1.

ఇనుమాఱు. దే వి రెండు తడవలు: రెండుసార్లు,

ఇనుమిక్కిలి దే. విశే. మిక్కిలి ఎక్కువ: చూ, హెచ్చు. 1.

ఇనుము. దే. వి. 1. రూ-ఇన్ము. అయస్సారము: చూ, లోహము. 1. "ఆ. ఇనుము విఱిగెనేని నినుమాఱు ముమ్మాఱు, కాచి యతుకవచ్చు." వేమన. 402; 2. లోహము లయిదింటిలో నొకటి: చూ, లోహములు.

ఇనుముఁజేరియగ్గియిమిడిన చందము. లో. "ఆ. కనకమువలఁదాటి కడగండ్లుపడనేల, మనసు నిలుపవలెను మర్మమెఱిఁగి, ఇనుముఁజేరి యగ్గియిమిడిన చందమా, విశ్వదాభిరామవినురవేమ." వేమన, 895. పద్యము.

ఇనుమునుగూడిన యగ్గికి సమ్మెటదెబ్బలు. లో. ఉ.—ఇనుమునుగూడి వేఁడివేల్పునకు సమ్మెటపెట్లబ్బునట్లు హీనునిగూడిన మాననీయునకు లాఘవంబు గలుగుట సహజము," (నీతిచంద్రిక.—విగ్రహము.)

ఇన్ని. ద్వ. స. ఏ. 1. ఇన్ని శబ్దమునకు అమహదర్థక బహువచనాదేశము; 2. ఈసమస్తము; 3. ఇంతసంఖ్య కలది. (రూ-ఇని.) "ఆ. ఇన్ని ఫలములందు నేఫలంబెక్కుడు, అన్న ఫలముకంటె నధిక మేది." వేమన. 400. ప.

ఇన్నుగ. దే. వి. ఇందుగు *: చూ, సల్లకి.

ఇన్నూరు. దే. వి.(ఇరు + నూరు.)రూ-ఇన్నూఱు: చూ, రెండువందలు.

ఇన్నూఱు. దే. వి. (ఇరు + నూఱు.)—పై—

ఇన్మడి. దే. వి. (ఇను + మడుగు.): చూ, రూ-ఇనుమడి.

ఇన్మడించు. దే. స. క్రి:చూ,రూ-ఇనుమడించు.

ఇన్ము. దే. వి: చూ, రూ-ఇనుము.

ఇన్వక. సం. వి. ఆ. స్త్రీ. బ. మృగశిరా నక్షత్రమునకు మీఁదినక్షత్రములు : చూ, నక్షత్రము. 1.

ఇపుడు. ద్వ. స. ఏ (ఈ + ప్రొద్దు) అద్యత్వము: చూ, సాంప్రతము. 2. (రూ-ఇప్డు.)

ఇప్ప. దే. వి. అలిమకము *: చూ, మధూకము. (హిం-మహుఆ; తో వా.)

ఇప్పటిది. దే. వి: చూ, ఆధునికము.

ఇప్పనూనె. దే. వి, మధూకబీజతైలము : చూ, తైలము.

ఇప్పపువ్వు. పా. మధూకపుష్పము. (భద్రాచలరాములవారి ప్రసాదముగా నిచ్చెదరు.)

ఇప్పశ్యామాజనములు, ద్వ. వి. శాలిధాన్యము: చూ, ధాన్యము.

ఇప్పాటు. దే. వి. ఈలాగు: చూ, ఏవమ్. 5.

ఇప్పిటోలు. దే. వి. ఇచ్చగింత: చూ, సమ్మతి. 1.

ఇప్పిలి. శా. ఈపురిని గంగమనాయకులను వారు పరిపాలించిరి.

ఇప్పుడు. ద్వ. స, ఏ. (ఈ + ప్రొద్దు.): చూ, రూ-ఇపుడు.

ఇప్పుడే. ద్వ. వి. ఈసమయముననే:-వ్యతిప్పుడే.

ఇబ్బంది. ద్వ. వి. (ఇను + బంది.) మిక్కిలి ఇర్బంధము "నన్ను ఇబ్బంది పెట్టవలదు. రాత్రికి ఇల్లు చేరవలెను.": చూ, బలవంతము.

ఇబ్బెడ. దే. వి.ఒకరకముచెట్టు*:చూ, వృక్షము.

ఇభనిమీలిక. సం. వి. ఆ. స్త్రీ. నేరుపు: చూ, సామర్థ్యము. 1.

ఇభము సం. వి. అ. పుం ఏనుఁగు: చూ,హస్తి.

ఇభసంజ్ఞ. సం. వి ఆ. స్త్రీ. నాగకింజల్కము, (కన్న-నాగకేసర.) * చూ, నాగకేసరాలు.

ఇభాఖ్యము. సం. వి. అ పుం.—పై.—

ఇభాశ్వప్రియ. సం. వి. ఆ. స్త్రీ.నల్లనేలగుమ్మడు *: చూ, భూమికర్కారువు.

ఇభి. సం. వి. ఈ స్త్రీ. ఆఁడేనుఁగు:చూ,హస్తి.

ఇభుఁడు. సం. వి. అ. పుం. 1. చేందురుఁడు: చూ, చంద్రుఁడు; 2. గణపతి: చూ, వినాయకుఁడు. 1.

ఇభేరుము. సం. వి. అ. పుం. పదునాలుగేండ్లయేనుఁగు: చూ, హస్తి.

ఇభ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. అందుగు *:చూ, సల్లకి; 2 ఆఁడేనుఁగు: చూ, హస్తి.

ఇభ్యుఁడు సం. వి. అ. పుం. ఆస్తికాఁడు:చూ, సంపన్నుఁడు.

ఇమిడిక. దే. వి. 1. అడకము : చూ, తీలు; 2. పొందిక: చూ, స్నేహము. 1.

ఇముకలము. దే. వి. కలము: చూ, లేఖిని.

ఇముకు. దే. అ. క్రి. ఇంకు: చూ, శోషించు.

ఇముడు. దే. అ. క్రి. 1. అడఁగు : చూ, సుక్కు. 4; 2 అనుకూలపడు: చూ, పొందుపడు.

ఇముడుకొను. దే. అం. ప్రే. ఇముడునటులఁ జేసికొను. "ఆ. గర్భమందు కమలగర్భాండశతముల, నిముడుకొని నటించు నీశ్వరేశ." భాగ. 1, స్కం. 184; "క. అభయార్తమ్ము, గాచికొ దానును నిముడుకొనుచుక

గావుము కావుమని వానికఁ ములు పట్టెన్." కళా. 3, ఆ 118: (రూ-ఇముడ్చుకొను.)

ఇముడుచు. దే. ప్రే. ఇముడఁజేయు. (రూ-ఇముడ్చు.)

ఇమ్మడి. దే. వి. రూ-ఇనుమడి: చూ, రెట్టి. 1.

ఇమ్మడించు. దే స. క్రి రూ- ఇనుమడించు: చూ, రెట్టించు.

ఇమ్మడివజ్రహస్తుఁడు. శా క్రీ. శ. 359, ల- 374 వఱకు రాజ్యముచేసి అనియంక భీముఁడని బిరుదునందెను. ఈతఁడే ముఖలింగము నందలి మధుకేశ్వరాలయమును పరిసమాప్తి నొందించినటుల తోఁచుచున్నది కళింగదేశ చరిత్ర. 217. పుట.

ఇమ్ము. దే. వి. 1. సుఖము, ఆనందము. "ఉ. ఇమ్ములమన్న వాఁడెహరి." భాగ. 10.స్కం, పూ. 1474. (ఈయర్థమందు ఇది తఱచుగా ద్వితీయా బహువచనాంతముగానే ప్రయోగములయందుఁ గానఁబడుచున్నది.): చూ, సంతోషము; 2. ఇల్లు: చూ, గృహము. 1; 3. చోటు. "ఎ, గీ. అతులధైర్యంబునను నీవ పాత్రుఁడిమ్ము." ఉ, రా. 5, ఆ. 140 చూ, స్థానము. 1; 4. విరివి "వ. వినువీటులున్న యోజనముల విప్పాగనుంగొన వచ్చినంబు రం,బు నకిచటిమ్ము చాలదనుబుద్ధి జనించె గణించి చూడుమా." హరి. ఉ 2, ఆ. 112: చూ, విస్తారము. 1; 5. మనోజ్ఞత, ఇంపు. "క. విదితంబై యుద్యోగము, మొదలుగఁ బదునొక్క పర్వముల నెంతయు నొప్పిదమై యేనపర్వం బిది నానుద్యోగ పర్వమిమ్మగు సభలన్." భార. ఆది. 1, ఆ. 40: చూ, సౌందర్యము; 6. పొందిక "క.తనకిమ్మగునంతను దుర్జనుఁడిష్టుఁడపోలెనుండి సర్వముపోలెన్, దనకిమ్ము గుడుసు గఱచును, ఘనదారుణ కర్మగరళ ఘనదంష్ట్రలచేన్." భార. ఆది. 6, ఆ. 118: చూ, సంయోగము; 7. అనువు. "క. నెమ్మిఁ గలవారినొల్లరు, తమ్మొల్లని వారివెనుకఁ దగులుదు రధిక,త్వమ్మెఱిఁగి యెఱిఁగి తొడరుదు, రిమ్మెఱుఁగని యట్టివారలిభపురనాథా." భార. ఉద్యో. 2, ఆ. 34: చూ, ఉపాయము; విణ. 8. పాత్రు. "ఆ. ఎత్తికొనిచేనంగ నిమ్మగునట్లుగా, మెదలుచున్న ప్రియ్యలది మిరెంటెఁ,గూడఁబెట్టె." భార. సభా. 1, ఆ. 148: చూ, సంయోగము; 9. అంత, యావత్తు "వ. విచారపూర్వారబ్ధ కార్యంబునకు దైవంబును ననుకూలంబగుంగావున నిమ్మగా విచారింపవలయు." భార. అర. 1, ఆ: చూ, సర్వము; 10. ఒప్పిదము. "వ. సూపకారుండు వధ్యస్థానంబునకుంజని మనుష్య మాంసంబుఁ దెచ్చి యిమ్ముగా వండిపెట్టిన." భార. ఆది. 7, ఆ.115: చూ, రమ్యము; 11.యుక్తము. "వ. ఇమ్మగునవసరంబునఁ దద్గృహద్వారంబునందు ఘోరానలంబు దరికొల్పి." భార. ఆది. 6, ఆ. 140: చూ, యోగ్యము. 4; 12 స్పష్టము. "గీ. వృక్షశాఖాగ్రమునమున్న పక్షిశిరము, తెల్లముగఁ జూచితే మహీవల్లభుండ, యనిన నిమ్ముగఁ జూచితి ననిన పెండ్లియును గురుఁడు ధర్మజు నకిట్టులని యొఁ బ్రీతి." భార ఆది. 5, ఆ. 249: చూ, తెల్లడి.

ఇమ్ముకొను. దే. అ. క్రి. కాఁపురించు "సీ. కాపునవీర్యకలితుఁడా శత్రులయమ్మనా కుల వృత్తి నిమ్ముకొనఁగఁ,జేసె." రాఘ. 2, ఆ. 28: చూ, వసించు.

ఇమ్ముదప్పు. దే. వి. (ఇమ్ము + తప్పు) సంకటము, ఇక్కట్టు. "ఆ. ఇమ్ముదప్పువేళ నెమ్మలన్నియుఁదప్పు." వేమన. 403 : చూ, దుఃఖము.

ఇమ్మెయి. దే. వి. (ఇమ్ము + మెయి.) 1. ఈ శరీరము; అవ్య. 2. ఈప్రకారము : చూ, ఇటు.

ఇయత్త. సం. వి. ఆ. స్త్రీ. కొలది : చూ, పరిమితి.

ఇయాంసము. సం. వి. స్. పుం. 1.—పై—; 2. స్వర్ణగృహము: చూ, గృహము. 1; 3. రాజ్యగృహముల ముంగిలి: చూ, ముంగిలి. 2; 4. కళుకు, కిరణము: చూ, మయూఖము. 1; అవ్య. 5. కించిదర్థకము, అత్యల్పము : చూ, స్వల్పము.

ఇయోసీను. పా. (నవోదయ) భూమి పైభాగమునన్న పొరల వయసున్నుబట్టి మూఁడు యుగములక్రింద విభజింపఁబడిన తృతీయ యుగము (నవజీవయుగము) లోని పడియవ భాగము (పరిణామవాదము. చిం.దీ.28 పుట.)

ఇరొహాయము. పా. కాండిలార్ త్రా అను జంతుజాతినుంచి గుఱ్ఱమునుబోలిన జంతువు ఉద్భవించి యుండును దానికి పాదమునకు అయిదువేళ్ళు చొప్పునగలవు. పాదమంతయు నేలపైనఆనినడచును. చెవులపిల్లికన్న చిన్నదై యుండును. ఉత్తర అమెరికా ఇయోసీను పొరలయందు దొరికినది. ఇది పదునొకండంగుళముల యెత్తును మించియుండదు (చిం-దీ పరిణామవాదము. 39. పుట)

ఇయ్య. వై. వి.= ఈహా. అపేక్ష. రూ-ఈయ (దీనికి ప్రత్యేకప్రయోగముఁ గనఁబడదు) "ఇయ్యకొను, ఇయ్యసేయు: చూ, వాంఛ.

ఇయ్యకొను. ద్వ. స. క్రి. ఒప్పుకొను. రూ- ఈయకొను: చూ, సమ్మతించు; భార. విరా. 2, ఆ. 245.

ఇయ్యకోలు ద్వ. వి. రూ-ఈయకోలు. "చ. వివారవిమూఢునకైన నీవు ప్రక్కనపలుకియ్యకోలగునె." భో. 4, ఆ. 242 : చూ, సమ్మతి. 1.

ఇయ్యకోలుకాఁడు. ద్వ. వి. అంగీకరింపఁబడినవాఁడు: చూ, రూ-ఈకోలుకాఁడు.

ఇయ్యది. దే. స. ఏతచ్ఛబ్దార్థకము:రూ-ఈయది-అదము, ఇది-రూ- ఇద్ది. ఇయ్యది- ఈయది, ఈ; బ — ఇవి-రూ-ఇవ్వి-ఇయ్యవి-ఈయవి; (సం. ప):—ఇదమ్.

ఇయ్యవి. దే. స. బ.—పై.—

ఇయ్యవు. దే. అవ్య. ఒసంగవు: రూ- ఈయవు-ఈవు.

ఇయ్యసేయు. వై. అ. క్రి (ఇయ్య + చేయు.) ఒప్పుదు, అంగీకరించు: చూ, సమ్మతించు; రాజ 3, ఆ.

ఇయ్యెడ దే. క్రి. ఇక్కడ: చూ, ఇందు. 8.

ఇయ్యేఁడు. దే. వి (ఈ + యేఁడు.) వర్తమాన వత్సరము: రూ-ఈయేఁడు.

ఇర. సం. వి, ఆ. స్త్రీ. 1. కల్లు: చూ, సుర. 1, 2. ఉదకము: చూ, నీరు. 1; 3. అజ్యధార: చూ, నేతిగోలు; 4. పుడమి:చూ, భూమి 1; 5. చమూముఖము: చూ, సేనాముఖము, 6 శబ్దము: చూ, మాట. 1; 7. ఎల్ల: చూ, సీమ. 1.

ఇరమ్మదము. సం. వి. అ పుం. మేఘమునందలి యగ్ని: చూ, నిప్పు.

ఇరవారు. దే. అ. క్రి. (ఇరవు + ఆరు.) తిరపడు: చూ, స్థిరపడు.

ఇరవు. దే. వి. 1. చోటు: చూ, స్థానము 1. "తే. ఇరవుఁగనుఁగొని పరమార్థమెన్నఁగోరి" వేమన. 406; 2. పొత్తు: చూ, సంయోగము; 3. ఇల్లు: చూ, గృహము. 1. (ఇది అకారమధ్యముగ వాడుకనుబట్టి వ్రాయఁబడియెను.); విశే. 4. కదలనిది. "క. ఇరవుగసిద్ధించున సఘ యిహపరసుఖముల్." భార. అర. 4, ఆ: చూ, స్థిరము. (రూ-ఇరువు.)

ఇరవుకొను. దే. అ. క్రి. 1. తిరపడు : చూ, స్థిరపడు; 2. నిలుకడయగు: చూ, మట్టుపడు.

ఇరవుపట్టు. ద్వి. వి. రూ-ఇరువుపట్టు, ఇల్లు: చూ, గృహము. 1.

ఇరవుపడు. దే. అ. క్రి: చూ, ఇరవుకొను.

ఇరవొందు. దే. అ. క్రి. ఈడేఱు: చూ, సిద్ధించు.

ఇరస. దే. వి, రూ-ఇరుస, రెండు కుంచెములు: చూ, తూము. 3

ఇరసాలు పా. (ప్రభుత్వమునకు) సొమ్మంపుట.

ఇరసాలునామా. పా. అధికారులకు పంపుచీటి రూకలపట్టి, సొమ్మంపుచీటి పట్టి.

ఇరాచరము. సం. వి. అ. పుం. కరక : చూ, వడగల్లు.

ఇరాఱు. దే. స (ఇరు + ఆఱు.) రూ-ఈరాఱు, ద్వాదశసంఖ్య. "ఉ. అనఘరాబు తోవ్రసుది నాధిపుఁడేగుచు దారిఁ గడ్డమై, భూనికనున్న కోటఁగని పోవఁగలేక యిరారుమేనులన్, దానటుదిద్దు మాతిచనెఁదవ్యముగాదని యంటివేనియా, భానునిద్వాదశాత్ముఁడని పల్కఁగఁ గారణమేమి నిచ్చేటన్." రుక్మి. 1, ఆ. 43: చూ, ముచ్చోకము

ఇరావణము. సం. వి. అ పుం. ఇంగుప్రనిఏనుఁగు: చూ, హస్తి.

ఇరావతము. సం. వి. అ. న. 1. మేఘములందు చోటు; పుం 2. సప్తియనునూర్యుని గుఱ్ఱము: చూ. హయము; 3. గుఱ్ఱము: చూ, హయము.

ఇరావతి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకరకము తీగె: చూ, లత. 1; 2. ఒకానొకయేఱు: చూ, నది; 3. యమునిపట్టణము: చూ, దేశము.

ఇరింగణము. సం. వి. అ. పుం. 1. వడిగాలి: చూ, వాయువు; 2. వాయువు లెనిమిదింటి లోనొకటి: చూ, వాయువులు.

ఇరిణము. సం. త్రి. (అ. ఆ. అ.) 1. చేవుటిది (నేల.): చూ, భూమి. 1; 2. పాడైనది (నేల.): చూ, భూమి. 1; 3. ఎడారి: చూ, బయలు. (రూ-ఈరిణము.)

ఇరిపకము. సం, వి. అ. పుం. కందుకము: చూ. బంతి. 3.

ఇరివిరి. దే. వి. 1. పోగరతోఁ జేయఁబడిన రంధ్రము: చూ, రంధ్రము. 1; 2. రత్నాదులకు బెజ్జమువేయు వజ్రపు పోగర: చూ, వైధనిక.

ఇరు. దే. స. రూ-ఈరు. (వృత్తియందు హల్లు పరమగుచో రెంటికాదేశముగా వచ్చునది): చూ, రెండు.

ఇరుఁగెలంకులు. దే. వి. బ. ఉభయపార్శ్వములు: చూ, పార్శ్వము. 2. (రూ- ఇరుఁగెలఁకులు- ఇరుఁకెలఁకులు.)

ఇరుఁదలతేజి. దే. వి. (ఇరు + తలతేజి.) మేఁక: చూ, మేషము. 1.

ఇరుఁదలపాము. దే వి. (ఇరు + తలపాము.) రాజిలము, బూడుఁబాము: చూ, సర్పము.

ఇరుఁదలపులుఁగు. దే. వి (ఇరు + తలపులుఁగు.) గండభేరుండము, రెండుతలలుగల పక్షి: చూ, పక్షి.

ఇరుఁదూము, దే. వి. (ఇరు + తూము.) రెండు తూములు; రూ-ఇద్దుము.

ఇరుఁబుట్టువు దే. వి. (ఇరు + పుట్టువు.) 1. పక్కి: చూ, పక్షి; 2. పాఱుఁడు. "సీ. పలుమఱుఁ జెలువతావులఁజేర పొరలుచు వంకర నడలచే వఱలియరిది, తేజునఁ బడగెత్తియు నిరుఁబుట్టువు దొరలఁగన్గొని మాలఁ దూఱుకొనుచు." ఆచ్చ బాల, కాం. 80: చూ, బ్రాహ్మణుఁడు.

ఇరుగడలు. దే. వి. బ: చూ, ఇరుఁగెలంకులు.

ఇరుగు. దే. వి. 1. రూ-ఇరువు, ప్రక్కయిల్లు: చూ, పొరుగు. "ఆ. ఇరుగు పొరుగులందు నిమిడికతోనుండి." వేమన. 408; 2. రూ-ఇరువు. పైపు. (వృత్తియందు అంత్యవర్ణలోపము.) "క. ఇరుచెవి రొమ్ముఁగఁకయుండకే." ఉ, హరి. 5, ఆ: చూ, పార్శ్వము. 2.

ఇరుగుడు. దే. వి. రూ-ఇరువుడు. నల్లదిరిసెనము*: చూ, శింశుప. (హిం-సీసమ్ కా పేడ్.) (చర్మవ్యాధులు, వృషణములవాపు తగ్గును.)

ఇరుగురు. దే. స రూ-ఇరువురు. (రెంటికి మహన్మహత్వార్థక బహువచనా దేశము.): చూ, ఇద్దఱు.

ఇరుచెక్క. ద్వ. వి. ఉభయపార్శ్వసమాహారము: ఇరుదెస, ఇరుపక్క, ఇరుప్రక్క, ఇరువంక.

ఇరుచెక్కయలు. దే. వి బ: చూ, ఇరుగెలంకులు.

ఇరుచాలుదుక్కి ద్వ వి. రెండుచాళ్ళు దున్నినదుక్కి

ఇరుతిగ. ద్వ. స. ఆఱు: చూ, షట్కము.(రూ-ఇర్తిగ.)

ఇరుదంతి ద్వ. వి. ఏనుఁగు' చూ, హస్తి.

ఇరుదెస. ద్వ. వి: చూ, ఇరుచెక్క.

ఇరుదెసలు. ద్వ. వి. బ: చూ, ఇరుగెలంకులు.

ఇరునాలుగు దే. స. ఎనిమిది: చూ, దచ్చి.

ఇరుపక్క. ద్వ. వి' చూ, ఇరుచెక్క.

ఇరుపక్కయలు. ద్వ. వి. బ: చూ, ఇరుగెలంకులు.

ఇరుపరువునేల. దే. వి క్రోశద్వయము: (రూ-ఇరుపర్వునేల.)

ఇరుపలము. దే. వి. రెండుపలములయెత్తు బంగారులోనగునది : రూ- ఇర్పలము, ఇల్లము; (సం. ప):—ద్విఫలి.

ఇరుపేద. దే. వి. మిక్కిలి పేదవాఁడు ' చూ, బీదవాఁడు.

ఇరుపోటుల నిల్లుచెడె వాతనొప్పులనొడలుచెడె. లో. ఒకానొకలోకోక్తి.

ఇరుప్రక్క. దే. వి: చూ, ఇరుచెక్క.

ఇరుప్రక్కలు. దే. వి బ: చూ, ఇరుగెలంకులు.

ఇరుబగులు. దే. వి. బ.—వై.—

ఇరుమయిలు. దే. వి. బ.—వై.—

ఇరుమూఁడు. దే. స. ఆఱు: చూ, షట్కము

ఇరుమెయి, దే. వి. రెండుశరీరములసమాహారము: ఇరుమేను.

ఇరుమెయిలు. దే. వి. బ. 1: చూ, ఇరుగెలంకులు; 2. రెండుమేఘములు.

ఇరుమేను. దే. వి: చూ, ఇరుమెయి.

ఇరుమేరలు. దే. వి. బ: చూ, ఇరుగెలంకులు.

ఇరుమైల. దే. వి. 1. రెండువైపులు, దప్రి. 2. రెండువైపులను.

ఇరులు. దే. వి. రూ-ఇర్లు. చీఁకటి: చూ, పేంకము. 1. (ఇరులునక్ అని ప్రయోగము.)

ఇరులుకొను. దే. అ. క్రి: చూ, చీఁకటిపడు.

ఇరులుగొంగ. దే. వి. వెలుఁగుఱేఁడు : చూ, సూర్యుఁడు.

ఇరువంక. దే. వి: చూ, ఇరుచెక్క.

ఇరువంకలు. దే వి. బ: చూ, ఇరుగెలంకులు.

ఇరువండ్రు. ద్వ. స. (ఇరు + వండ్రు.) ఇరువదికి మహన్మహత్వార్థక రూపము : ఇరువదిమంది.

ఇరువది ద్వ. స. (ఇరు + పది.) రెండుపదులు: చూ, వింశతి. (రూ-ఇర్వది.)

ఇరువదిమంది. ద్వ. స: చూ, ఇరువండ్రు.

ఇరువదియాఱు. ద్వ. స. (26) "క. ఇరువదియాఱవ తత్వం,బరయగ." వేమన. 411.

ఇరువయి. ద్వ. స: చూ, రూ-ఇరువది. (రూ-ఇరువై.)

ఇరువాఁగు. ద్వ. వి. రెండుసేనలు.

ఇరువాయికట్టు. ద్వ. వి. మలమూత్రబంధరోగము: చూ, మూత్రకృచ్ఛ్రము.

ఇరువాయిపక్కి. ద్వ. వి : చూ, ఇరుఁదలపులుఁగు.

ఇరువు. దే. వి. 1. ప్రక్కయిల్లు. రూ-ఇరుగు: చూ, పొరుగు; 2. రూ-ఇరుగు. వైశ్య. "క. అని నియతిచేయుటయు న,మ్మని పలుకులు

కన్యకాసమూహంబెల్లన్, వినియట్టిరువులఁ జేరక, చేసనందొక్క-ర్తె విధవశంబున వినమిన్." నిర్వ. 2, ఆ. 20; 3 రూ-ఇరవు. చోటు. "రగడ. మావులుదగు మరుమావులకిరువులు, దావులకును గడుఁదావుల విపుచులు." య 4, ఆ. 20. చూ, స్థానము. 1; 4. రూ-ఇరవు, ఇల్లు: చూ, గృహము. 1; విశే. 5 కదలనిది: చూ, స్థిరము.

ఇరువుంట్లు. దే. వి. ఇల్లు: చూ, గృహము. 1.

ఇరువుడు. దే. ః చూ, రూ-ఇరుగుడు *.

ఇరువురు. దే. స: చూ, రూ-ఇరుగురు

ఇరువై. ద్వ. స: చూ, రూ-ఇరువయి.

ఇరుస. దే వి. (ఇగ + కుఱుచేము.): చూ, రూ-ఇగస. "ఎ, గి ప్రిస్థగు శాఖ్య యిరుస నాఁబలుకఁ బడును." ఆం, భ. ద్వి. వై 270.

ఇరుసు. దే. వి. 1. బండియక్షము, బండిక్రింద దొలుపుకమ్మి నడుమ అడ్డముగాఁజేర్చు నలుపలకల యినుపకమ్మి; 2. ఏతపుమ్రానిక్రింది నడిమి యడ్డు కొయ్య; పా. 1. భూమియొక్క- ఉత్తర దక్షిణధ్రువములఁ జూపునది. [ఇరుసు=అక్షము.] (ఆక్సిస్.)

ఇరేనుఁడు సం. వి. అ. పుం. 1 బమ్మ: చూ, బ్రహ్మ. 1; 2. వేలుపుటొజ్జ: చూ, బృహస్పతి.

ఇరైషి. సం. వి. ఇ. పుం. భూమినికోరినవాఁడు.

ఇరోన్మత్తుఁడు. సం. వి అ. పుం. కల్లుత్రాగి పిచ్చియైనవాఁడు.

ఇరాధత్యము. సం. వి. అ న. విద్యచేఁగలిగిన గర్వము: చూ, హంకారము.

ఇర్తిగ. ద్వ. స: చూ, రూ-ఇరుతిగ.

ఇర్పలము. ద్వ. వి: చూ, రూ-ఇరుపలము.

ఇర్లు. దే. వి. బ. 1. రూ-ఇరులు చీఁకటి: చూ, మేచకము. 1; 2. కేఁటాడుజంతువిశేషము.

ఇర్వది. ద్వ. స. (ఇరు + పది.) చూ, రూ-ఇరువది.

ఇర్వారువు. సం. వి. ఉ. న. కర్కటి *: చూ, దోస. (రూ-ఈర్వారువు.)

ఇర్వారుశుక్తిక సం. వి. ఆ. స్త్రీ. పగిలిన దోసకాయ: చూ, దోస.

ఇర్వురు. దే. స: చూ, రూ-ఇరువురు.

ఇఱుకటము. దే వి. 1. ఇఱుకుచోటు; రూ-ఇఱుకాటము, ఇఱుకటము-ఇఱుకాటము-ఇఱుకు: చూ, స్థానము. 1; 2. సంకటము : చూ, దుఃఖము. (రూ-ఇఱుకాటము)

ఇఱుకాటము. దే. వి.—పై.—

ఇఱి. దే. వి ఇఱిసినది "ఇఱిగాఁగిలి, ఇఱిగౌను." ఇట్లును చెప్పవచ్చును. (అప్పుడిది నలిలోనగువాని వంటిది. అయినను వ్యస్తముగాఁ బ్రయోగము గానఁబడదు.)

ఇఱికి. దే. వి ఒకానొక బాలురయాట : చూ, బాలక్రీడ.

ఇఱికికొను. దే. అ. క్రి. 1 ఇఱుకైన తావులో కూర్చుండు, 2. అడఁగు: చూ, సుక్కు.4

ఇఱిఁగాఁగిలి. ద్వ.వి. సూక్ష్మమధ్యస్థమును కవుఁగిలించుకొనుట.

ఇఱిఁగౌను. ద్వ. వి సూక్ష్మమధ్యము.

ఇఱిమర్తిగండ. శా. చాళుక్యభీమునికి ముగ్గురు కుమారులు గలరు. వానిలో మూఁడవవాని పేరు తెలియరాదు గాని, యాతనికి ఇఱిమర్తిగండయని బిరుదుండినట్లును యాతడభిమన్యు కుమారునిఁబోలు పరాక్రమశాలియనియు నాతఁడు పదునాల్గేండ్ల బాలుఁడై యుండినప్పుడు రాష్ట్రకూటులతో నిరవద్యపుర, పెరంగూరగ్రామములనడుమ జరిగిన ఘోరసంగ్రామమునందు తనయసమానయుద్ధ క్రియాకౌశల్యమును బ్రకటించి శత్రుసైన్యాధ్యక్షుఁడగు గుండయ దండనాధుని వధించి యుఁకురులు

గోల్పోయెనని చాళుక్యభీముని శాసమునందు దెలుపఁబడి యున్నది; రాజరాజనరేంద్రుని పట్టాభిషేకసంచిక. 8. పుట.

ఇఱియు. దే. అ. క్రి 1. దగ్గఱించు: చూ, సమీపించు; 2. నలఁగు : చూ, నదమదమగు; 3. సన్నమగు చూ, సన్నగిల్లు.

ఇఱుకటము. దే వి: చూ, రూ- ఇఱుకటము. (సంకటమునకు.—"క తెఱుచేగు సెనుసందడిలో, నిఱుకటమునఁ బడ్డనృపతి." సై.4, 2.)

ఇఱుకాటము. దే. వి. (ఇఱుకు + ఆట.) -పై-

ఇఱుకు. దే. వి 1. ఇఱుకుచోటు : చూ, స్థానము. 1, 2 సంకటము: చూ, దుఃఖము "ఆ. ఇఱుకువచ్చువేళ నీశ్వరుఁదలఁచిః." వేమన. 407; 3. కోణము, గొంది "పాతాళ భవన కోటి,కల్ల మగ్రింబైన యిఱుకునను్న మీతండ్రి." హరి. ఉ 7, ఆ. 36· చూ, విదిక్కు; అ. క్రి. 4.కొంచెపుతావున నడఁగు. "గీ. పాఱికయమ్మెటి యిరుగుడు మ్రాఁకుఁ జిప్పరు, జొంపములలోన నిఱికి యజ్జోటిసాగె, సారెకును రామరామయటఁ పేరునుడువ,నొసగ నాలించి సీతయంచును జెలంగి." అచ్చ. సుం, కాం. 31: చూ, స్రుక్కు. 4; 5. రెంటిసందునఁ జిక్కియదుముడువడు. "క. బిగువెడలి చీలయూడిన, నగచరుబీజంబులిఱుక నానొప్పిఁగడుస్, వెఁడొంది మొఱలువెట్టుచుఁ, దెగిచూక్ మర్కటము దారిత్రిమ్మటవించే." పంచ. నా. 1, ఆ. 98: చూ, ఒత్తువడు, అం, ప్రే. 6. కొంచెముతావున నడఁచు "క. నిఖిలలోకభీకరుఁడగు నృద్దనుజేంద్రు నవాయాసం,బునఁజెంకిటనిఱికి యిందర్పుత్రుఁడచలుఁడై" నిర్వ. 7, ఆ. 83:చూ,పిసుకు.3; 7. నొక్కు, రెంటిసందునఁ జిక్కఁబట్టియదుము. "ఎ, గీ. ఉఱికి కొక్కొరకంఠంబు నిఱికిచెంపె" పంచ. నా. 1, ఆ. 242 : చూ, పిసుకు. 1.

ఇఱుకుకొను. దే. స. క్రి. 1. నిలుకడయగు: చూ, మట్టుపడు; 2. పట్టుకొను: చూ, పుచ్చుకొను.

ఇఱుకుపడు. దే. అ. క్రి. ఆరటపడు : చూ, సంతాపించు.

ఇఱుకుమెడ. ద్వ. వి. అంటుమెడ· చూ, మెడ.

ఇఱుకుమార్గము. దే. వి. వెలుఁగు లోపలికిఁబోవు ద్వారమునందు ఒక్కొక్క మనుష్యుఁడుగా సంకటపడిపోవునట్లుగా నాటిన పంగకలగుంజెలోనగునది: చూ, పంగలగుంజె.

ఇఱుకువీధి. ద్వ. వి. వెడల్పు తక్కువగాఁగల గల్లి: చూ, సందు. 5.

ఇఱుగుట. దే. వి అపజయము, ఓడు : చూ, పరాజయము

ఇఱుము. దే. వి. మఱుఁగు. "వ ఎడలిఱుములు సందులు రంధ్రంబులు లేకుండనిండి" భాగ. 8, స్కం: చూ. వ్యవధానము. 3.

ఇఱుముకొను. దే. అ. క్రి. తిరోహితమగు. "ఇఱుముకొనందొడంగె దెసలేచినచీఁకటెని." రా. యు, కాం: చూ, మఱుఁగుపడు.

ఇఱ్ఱి దే. వి. జింక. "క. మనసిజరాగంబునఁ జెనఁగిన యిఱ్ఱిని లేడిఁజూచి" భాగ. ఆది· 5, ఆ, 49· చూ, హరిణము. 1.

ఇఱ్ఱింకులు. దే. వి, బ. (ఇంకులు + ఇంకులు) మిక్కిలి యింకుటలు. "సీ. భామవారపు వీరభద్ర పళ్ళెరమిడు గృహదైవతంబు లిఱ్ఱింకులింక." ఆము. 4, ఆ. 48. (ఇఱ్ఱింకులింక= నిప్పస్తుపడగా.); "ఎవ్వాఁడు వింధ్యాద్రి నిఱ్ఱింకులింకించె." భీ. 2, ఆ. 77; "ఉ. పద్మనేత్రి యిఱ్ఱింకులుచేసె." సై. 7, ఆ. 193. (ఇత్యాదిస్థలములయందు ఇఱ్ఱింకులింకించె, ఇఱ్ఱింకులుచేసె అనఁగా అణఁచెననియర్థము.)

ఇఱ్ఱిగోరజము. ద్వ. వి. కస్తూరి. "గీ. ఒక్కయెఱుకు తేఁడు నక్కకొమ్ములు నిఱ్ఱి, గోరజంబు జున్నుఁ జేఁటపప్పుఁ, బీలిగఱులయంచపకోలలు నెలవిండ్లు, గానుకిచ్చి కరయుగంబు మొగిచి." స్వా. 4, ఆ. 14: చూ, మృగమదము.

ఇఱ్ఱిదాల్పుబావ. ద్వ. వి. లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1.

ఇఱ్ఱియలు. దే. వి. బ. ప్రక్క: చూ, పార్శ్వము. 2.

ఇల. పా. 1. ఒకానొకవృత్తము. ఇందొక్కొక్క పాదమున స, జ, న, న, సగణములు గలిగి యొనిమిదవయింట యతిగల పదునేనవ ఛందస్సునందుఁబుట్టిన వృత్తము. "ఉ. గజవిక్రమంబునఁగనలు నిలయనఁగా, సజనాసులుండిన- సకలకవిక్షతమై, భుజగాశనధ్వజు- భుజగపతిశయనున్, వ్రజసుందరీముఖ- వనజహితుఁ బొగడన్." అప్ప. 4, ఆ: చూ, వృత్తము. 1; సం. వి. ఆ. స్త్రీ. 2. రూ-ఇళ. పుడమి: చూ, భూమి. 1. "ఆ. ఇలను జ్ఞానమనెడి యీఁత నేర్చినవాఁడు," వేమన 412; 3. బుధునిభార్య. రూ- ఇళ: చూ, భార్య; 4. రూ-ఇళ. ఆవు : చూ, ధేనువు; 5. వాక్కు: చూ, మాట. 1; 6. వాయువుభార్య. రూ-ఇళ: చూ, భార్య. (చూ, వాయువు.)

ఇలకఱచు. దే. స. క్రి. (ప్రాణము) బిగఁబట్టు. "గీ. కడిఁదివిలుచేఁది గుటికిల కఱచినిలుపు, మరునికువలయశరము కంపములఁ బోలు." ఆము. 5, ఆ. 13; "ఆ. అతఁడు మనసిల, కఱచి ధైర్యమూఁతగాఁగ నిలిచి." (ఇక్కడ బిగఁబట్టుట మాత్రమర్థము.) రా. యు, కాం. రూ- ఇల్కఱచు- ఈలకఱచు: చూ, బిగించు.

ఇలకోడి. దే. వి. రూ-ఈలకోడి. చిమ్మట: చూ, ఱిల్లు.

ఇలవరము. దే. వి. రూ- ఇలారము- ఇలయరము- ఇలువారము- నిలువరము- నిలువారము- నిల్వరము, గుడిసె, గుడుసు: చూ, గృహము. 1. (ప్రస్తుతోపయోగకుటీరము.)

ఇలసము. సం. వి. అ. పుం. నీరుగన్నేరు * : చూ, హింజలము.

ఇలాపతి. సం. వి. ఇ. పుం. 1. బుధగ్రహము: చూ, రాహువు. 2, 2. భూపుఁడు : చూ, రాజు. 1.

ఇలాకా పా. సంబంధించిన (శాఖ) డిపార్టుమెంటు.

ఇలాయి దే వి. చుట్టును వత్తులువేసెడు దివ్వటీ, కాగడా "తగనూర్యప్రభలా యిలాయులను జంద్రజ్యోతులున్." హంస. 5, ఆ. 28: చూ, దివిటీ. (రూ-ఇలాయ)

ఇలారము దే. వి: చూ, రూ-ఇలవరము

ఇలావృతము. సం. వి. అ. న. భూమియొక్క నవవర్షములు. "భారతం నరభూఃకింపూరుషం హరివర్ష తతః, భద్రాశ్వముత్తర కురుర్హిరణ్మయ మిలావృతమ్. 8. కేతుమాలమమూని స్యుర్భువి "వర్షాణి వైనవ." త్రి, శే. ద్వి. భా; వర్షములు తొమ్మిదింటిలో నొకటి: చూ, వర్షములు.

ఇలి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఎలుక: చూ, మూషికము; దే. వి. (1) సిక్థము. "ఈఁగకు ఇలి పాముకు బలిదొరుకదు.": చూ, మెతుకు. 2.

ఇలింగము. సం. వి. అ. న. యముని శంఖము: చూ, సంకు. 1.

ఇలింద. వై. వి.= ఇంద్రవల్లి *. చూ, మాతులుంగము. (రూ-ఇల్లంద-ఇల్లింద.)

ఇలిందకము. సం. వి. అ. న. నల్లఁగలువ. *: చూ, పద్మము. 1.

ఇలికము. సం. వి. అ పుం. ఎలుక: చూ, మూషికము.

ఇలిపాషాణము. సం. వి. అ. పుం. ఉల్లిపాషాణము: చూ, సౌవీరము. 2.

ఇలు. దే. వి. రూ-ఇల్లు. "క. లక్క-యిలుగాలి నది మొదలు." భార. ఉద్యో. 3, ఆ 136 (హల్లుపరమగుచో ఉత్వలోపము వికల్పము గానగు. "లక్క-యిల్ గాలిచి" భార. ఉద్యో. 3, ఆ. 366. మఱియు ఇది వృత్తి యందు కులవాచకమగును. "ఇలువేలుపు." "క. మనయింటిచేటు చూచితె." నిర్వ. 9, ఆ. 52): చూ, గృహము. 1.

ఇలుకు. దే. వి. కీళ్ళసరము బెడఁకుట. "నాచెయి యిలుకు పట్టినది. "ఇలుకుమంత్రము:" మొ. (ఇఱుకువొప్పి అని గోదావరీమండలమున వాడెదరు.)

ఇలుకుపట్టు. దే. అ. క్రి కీళ్ళసరము బెడఁకు (ఇఱుకుపట్టుఅని వాడుక.)

ఇలుగు. దే. అ. క్రి. చేచ్చు. రూ- ఈలుగు. "క. బలివిక్రమఘనులగు వ్రారిలిగిన మనసేన మేదినీశ్వరవిమ కన్నులు చెడినట్లున్నది." భార. శల్య. 1, ఆ. 51: చూ, మరణించు.

ఇలుదొర. దే. వి గృహస్థుఁడు : చూ, యజమానుఁడు.

ఇలునింపడము. దే. వి. వధూవరుల నూతన గృహప్రవేశము. రూ-ఇలునింపతము: చూ, జంపతి.

ఇలునింపతము. దే. వి ——పై.——

ఇలునింపుట. దే. వి ——పై.——

ఇలుఱేఁడు. దే. వి: చూ, ఇలుదొర.

ఇలువడి. దే. వి. 1. మంచికులమునఁ బుట్టుట. "చ. సుప్రాజ్ఞన మిశ్రమహాబలం, బిలువడి గర్గె నేని యిలయెల్లను నేలఁగఁ." భాగ శాం. 3, ఆ. 103; రూ-ఇల్వడి: చూ, కులీనత; 2 మంచినడత. రూ-ఇల్వడి. "ఇలువడిసున్నఁజేపి" భాగ. 10, స్కం. పూ: చూ, వర్తనము. 1; 3. వడిగలతనము. రూ- ఇల్వడి: చూ, శౌర్యము. 1; 4. ఇంటిమర్యాద: రూ- ఇల్వడి. ఇల్వరుస

ఇలుపగము. దే వి. 1: చూ, రూ- ఇలపగము; 2 తృణముచే నేర్పఱుపఁబడినపుట్టివంటిగూడ. "గీ. భూమి సకుత్రిసస్కృత దృష్టపూర్వమైన బహుళసంపత్పరంపరపొందుకొనిన, \ రిపెయఁగోటయటుమింపి గణనకెక్కు,నందు పైనుంచు నిలువరమనదిఱంబు." చంద్రా. 1, ఆ. 5: (రూ-ఇలువారము.)

ఇలువరుస. ద్వ. వి. 1. ఇంటిమర్యాద: చూ, ఇలువడి 4; 2. గృహాశ్రమము: ఇండ్లవరుస.

ఇలువేలుపు. దే. వి. ఇంటివారుగొలుచుదేవుఁడు, ఇష్టదైవము. "ఇలువేలుపుఁగొలుతుమమ్మ.": చూ, గృహదేవత.

ఇలేశుఁడు. సం. వి. అ.పుం పుడమిఱేఁడు: చూ, రాజు. 1.

ఇలైశ్వర్యము. సం. వి. అ. న. భూమివలనకలిగిన సంపద.

ఇల్కఱచు. దే. స. క్రి: చూ, రూ-ఇలకఱచు. "వడివడియూనమిల్కఱచి పట్టుచు." రామాయ, కాం.

ఇల్ల. అర. లేదనుట (రూ-ఇల్లె.)

ఇల్లంట్రము. దే. వి. అల్లుఁడు మామగారియింట నేయుండుట. "ఇల్లంట్రమనఁగమ నిల్లటమన శ్వశురునిగృహావధి వాసంబుచనును." ఆం, భా. ద్వి. మ. 111: రూ-ఇల్లటము- ఇల్లాటము- ఇల్లరికము- రూ-ఇల్లఱికము.

ఇల్లటము. దే. వి. (ఇల్లు + అట.) ——పై.—— "సీ. దానిసరుండు శాలీనావ్యయుండిల్లటపు టల్లుఁడత్తయింటను వసించు." కళా. 4, ఆ 60

ఇల్లడ. దే. వి. (ఇల్లు + అడకము.) 1. న్యాసము, పదిలపఱచిపెట్టి అడిగినప్పుడు ఇమ్మని యేదేని యొకవస్తువును ఒకరివద్ద దాఁచుట, "వ. వన్నెదనమ్ముదేని యిల్లడయిడు భీము నర్జునునలంఘ్య బలాఢ్యులనావశింబునక."

భార.సభా. 1, ఆ:చూ, వాడిక; 2. రూ-ఇల్లడము, అప్పగింత: చూ, ఒప్పగింత; 3. రూ-ఇల్లడము - కాఁపురము : చూ, విడిమట్టు; 4 రూ-ఇల్లడము. ఏలుబడి: చూ, రక్షణము.

ఇల్లడము. దే. వి —వై.—

ఇల్లడయిడు. దే. అ. క్రి: చూ, దాఁచియుంచు

ఇల్లము. మి. వా. వి. (ఇరు + పలము.): చూ, రూ-ఇరుపలము.

ఇల్లరి. దే. వి. (ఇల్లు + అరి.) ఇంటిపన్ను: చూ, బాడిగ.

ఇల్లరికము దే. వి (ఇల్లు + అరికము.) : చూ, ఇల్లంట్రము.

ఇల్లఱికము. దే వి (ఇల్లు + అఱికము.)—వై.—

ఇల్లలికినఁ బండువగునా. లో. "తుర్రి తీర్చఁగ నేటికి నిలునిలు, మిల్లలికినఁబండువగునె యింతటిలోన్నే, వల్లభునకుఁగడునచ్చిన, యిల్లాలవెయేను లాఁతినేపోఁదోలఁగా." కళాపూర్ణోదయము.

ఇల్లశ. వై. వి. = ఇల్లిశము. ఇల్లెము : చూ, మత్స్యము. 1.

ఇల్లాటము. దే. వి. (ఇల్లు + ఆట.): చూ, రూ-ఇల్లంట్రము.

ఇల్లామల్లి. దే. విశె. కొండె కాఁడు: చూ, తంటలమారి. 1.

ఇల్లాలు. దే. వి. (ఇల్లు + ఆలు.) పెండ్లాము (అగ్నిహోత్రిసాక్షిగ వివాహమాడినది.): చూ, భార్య.

ఇల్లి. దే. వి. ఉపవాసము: చూ, పస్తు.

ఇల్లింద. వై. వి.=ఇంద్రవల్లి*: చూ, రూ-ఇలింద.

ఇల్లిగ్గులు. దే. వి. బ. (ఇగ్గులు + ఇగ్గులు.) మిక్కిలి వెనుక కొఱగుటలు. "క. లొల్లియగు వగలతొ్రిక్కన, విల్లిగ్గులుగానవచ్చు." ఉ. హరి. 5, ఆ 166.

ఇల్లిముక్కు. దే. వి. పగిలి నెత్తురుకారెడి ముక్కు లోపలిభాగము,

ఇల్లిశము. సం. వి. అ. పుం. = ఇల్లశ : చూ మత్స్యము. 1. (రూ-ఇల్లీశము.)

ఇల్లిసె. వై. వి.= ఇల్లిశము.—వై.—

ఇల్లు. దే వి రూ-ఇలు : చూ, గృహము 1. "ఆ. ఇల్లు కల్లఁజేసి యిహముపరముఁజేసి, దీన వృత్తికతఁ దిరుగుచుండి, భక్తికలిగియున్న ఫలమెట్లులేదయా, విశ్వ..." వేమన. 415; "ఇల్లుసుమీ సంసారమె,యిల్లుసుమీ యాయు ధంబు." వేమన. 418.

ఇల్లుఅలుకగానే పెండ్లిఅయినట్లా.లో.చేయవలసిన పనియంతయు ముందున్నదని భావము.

ఇల్లుకట్టిచూడు పెండ్లిచేసిచూడు. లో. కష్టసాధ్యమైన పనులని భావము.

ఇల్లుకాలిపోవుట. అం. నష్టములేడింటిలోనొకటి: చూ, నష్టములు.

ఇల్లువిప్పిపందిలివేసినట్లు. లో. గొప్పపనిని కొద్దిదానిగాఁ జేసినట్లు.

ఇల్లెడ. దే. వి అధీనము: చూ, వశము. 1.

ఇల్లెము. వై. వి. = ఇల్లిశము. "అరుగనిల్లెపుఁ జేఁప యాకుజెల్ల." హంస. 4, ఆ : చూ, మత్స్యము. 1.

ఇల్లోనారాయణమ్మ. పా. పిల్లికి బిచ్చమైనను పెట్టని బాల విధవ, ఎంగిలిచేతిని కాకికిఁగూడ విదల్పనిది. (ఇందులకొక కథకలదు.)

ఇల్వక. సం. వి. ఆ. స్త్రీ మృగశిరకు పైనక్షత్రము: చూ, నక్షత్రము. 1.

ఇల్వడి. దే. వి: చూ, రూ- ఇలువడి. (మంచి నడత.—"ఉ. రాకుతులకెక్కుడి యిల్వడి యంచుదుర్గస, స్తోమమునిందసేయ." పద్మ. 9, ఆ)

ఇల్వరుస. దే. వి: చూ, రూ-ఇలువరుస.

ఇల్వల. సం వి. ఆ. స్త్రీ: చూ, ఇల్వక.

ఇల్వలము. సం. వి, అ. పుం: చూ, ఇల్లిశము.

ఇల్వలుఁడు. సం. వి. అ. పుం. ఒక రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

ఇవ. సం. అవ్య. వలెను: చూ, సామ్యము.

ఇవక. వై. వి.= హిమమ్. శీతము. "గీ. జేలుబు సీతివతాళింపు ఁలువయి వక,యనఁగ శీతంబు." ఆం, భా. ప్రి. ది. 80: చూ, శైత్యము

ఇవతల. ద్వ. వి. 1. (ఇవలి + తల) ఈవలి ప్రదేశము: రూ- ఇవతలి- ఇవల - ఇవ్వల - ఈతల; 2. ఈపిన్మటు: రూ- ఇవతలి- ఇవల- ఇవ్వల - ఈతల; 3. ఇద్దర : చూ, ఈవల. (రూ-ఇవతలి.)

ఇవతలి ద్వ. వి.—పై.—

ఇవతళించు. ద్వ. అ. క్రి. చల్లనగు. "ఎ, గీ. ఇగురించు కోర్కు లఁదనడెంద మివతళింప" కవిక. 3, ఆ. 222: చూ, శైత్యించు. (రూ- ఇవతాళించు. (ఇవక + తాళించు) "సీ. కడు నివతాళించు కప్రింపుటగఁటుల యిరవులఁ బూవుఁ జెప్పగనువన్ని" కళా 6, ఆ.251.)

ఇవతాళింపు. ద్వ. వి. జేలుబు: చూ, శైత్యము.

ఇవము. వై. వి. 1.=హిమమ్. రూ-ఇగము: చూ, హిమము. 1; 2. రూ-ఇగము జేలుబు: చూ, శైత్యము.

ఇవముకొను. ద్వ. అ క్రి. తడియు. "గీ. ఎండ సొండితి మంచుననివముకొంటి." కాశీ. 3, ఆ: చూ, నాను.

ఇవముమేపరి. ద్వ. వి తెలుఁగు ఱేఁడు. "ఎ, గీ. వాలివము మేపరికొలపుజేక్కవల నూడు,మ లుపునేరిరి." అచ్చ యు, కాం. 311: చూ, సూర్యుఁడు.

ఇవమునూడు ద్వ. వి.—పై — "ఎ గీ. ఇవమునూడు కొలపు టెకిమోనిబంటుగ." అచ్చ. యు, కాం.

ఇవల. దే. వి: చూ, రూ-ఇవతల.

ఇవి వై. స. బ. ఏతచ్ఛబ్దార్థకము ఈశబ్దమునకు అమహద్వాచక ప్రథమా బహువచనము. రూ- ఇవ్వి: చూ, ఇయ్యది.

ఇవిరించు దే అ. క్రి: చూ, రూ-ఇగిరించు

ఇవురు: చూ, రూ-ఇగురు. (అ. క్రి. లోపిల్లు - హల్లు పరమగుచో వృత్తియందు కడపటిఉ కారమునకు లోపము వికల్పముగానగు. ఇవుర్వంటకము.)

ఇవురుచు. దే. అ క్రి: చూ, రూ- ఇగురుచు. (రూ-ఇవుర్చు.)

ఇవులుచు. దే. అ. క్రి. చూ, రూ- ఇగురుచు. 1, 2; 3 పండ్లిగిలించు: చూ, ఇగిలించు.

ఇవ్వల. దే. వి చూ, రూ- ఇవల, ద్రి. 2. ఈవైపున.

ఇవ్వి. వై. స. బ చూ, రూ-ఇవి.

ఇషణము సం. వి అ న. 1 ఇచ్ఛ: చూ, వాంఛ, 2: చూ, ఈషణత్రియము. (చూ, త్రియము.)

ఇషము సం. వి అ. పుం. ఆశ్వయుజమాసము: చూ, మాసము 1

ఇషార్. హిం. ఉషార్. సంజ్ఞ, జ్ఞాపకసూచన, కనుగీటుట. (సిగ్నల్-సైన్-వింక్.)

ఇషిక. సం. వి. అ. స్త్రీ. ముండ్లదుబ్బు: రూ- ఇషీక-ఈషిక.

ఇషీక. సం. వి. అ. స్త్రీ. 1.—పై—; 2.రూ- ఈషిక, చిత్తరువువ్రాసెడి కుంచె: చూ, లేఖిని; 3. ఏనుఁగు కనుగ్రుడ్డు: రూ- ఈషిక; 4. ఏనుఁగు కండ్లపైనుండెడు గుంటలు: రూ-ఈషిక; 5. రూ-ఈషిక. కొక్కెము వ్రాయు కలము: చూ, లేఖిని; 6. రూ- ఈషిక. తాటాకుమీఁద వ్రాయు గంటములోనగునది: చూ, లేఖిని.

ఇషుధి. సం. వి ఇ. పుం, స్త్రీ. అమ్ములపొది, తూణీరము: చూ, బాణము. 1.

ఇషువు సం. వి. ఉ. పుం, స్త్రీ 1. అమ్ము: చూ, బాణము. 1; 2. మహీనతానము లేడింటిలో నొకటి: చూ, మహీనతానములు.

ఇష్టక. సం. వి. ఆ. స్త్రీ.=ఇటిక: చూ, ఇటుక.

ఇష్టకపరివాళము సం. వి. అ. పుం: చూ, ఇటిక పఁడము.

ఇష్టకాపథము. సం. వి. అ. న. 1. నీరువట్టివేరు*: చూ, వట్టివేరు; 2. అభయము*చూ, వట్టివేరు.

ఇష్టగంధము. సం. వి. అ. న 1 ఏలావాలుకము, నూఁగుదోస *: చూ, దోస; విశే. 2 మంచివాసనగలది.

ఇష్టదేవత. సం. వి. ఆ. స్త్రీ: చూ, ఇలువేలుపు.

ఇష్టపడు. మి. అ క్రి అంగీకరించు: చూ, సమ్మతించు.

ఇష్టపడు. మి. అ. క్రి. ప్రియపడు: చూ, సంధించు. 2.

ఇష్టము. సం. వి. అ. పుం. 1. జేన్నము: చూ, యజ్ఞము; న. 2. యజ్ఞమధ్యమునందుఁ జేయు హోమదానాదిక్రియ; 3: చూ, సంస్కారము; న, క్రి. విశే. 4. తన మనసువచ్చినట్లు: చూ, యథేచ్ఛము; విశే. 5. కోరఁబడినది: చూ, వాంఛితము; 6 ఈఁబడ్డది: చూ, దత్తము; 7. హోమము చేయఁబడ్డది: చూ, హుతము; 8. ప్రియమైనది: చూ, వల్లభము.2; 9. పూజింపఁబడినది: చూ, పూజితము.

ఇష్టసిద్ధి. సం. వి. ఇ. స్త్రీ. కోరిన కోరికయీడేరుట "ఆ. ఇష్టసిద్ధికొఱకు నీరారుబీజముల్, కష్టమునను జేదివి గానలేఁడు" వేమన. 421, "ఆ. ఇష్టసిద్ధిగోరి కష్టమొందఁగలేరు." వేమన. 422.

ఇష్టాగోష్ఠి. సం. వి. ఈ స్త్రీ. 1. సరస సల్లాపములు: చూ, సల్లాపము; 2. ఆనందముతోఁ గూడిన లోకవ్యవహారసంబంధమగు సంభాషణాదులు: చూ, సల్లాపము.

ఇష్టాపూర్తము. సం విశే కోరికనింపఁబడినది.

ఇష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. జేన్నము: చూ, యజ్ఞము; 2 కత్తి: చూ, రిష్టి. 2; 3. ఇచ్ఛ: చూ, వాంఛ; 4 టూకీగాచేసిన పద్యము సంగ్రహశ్లోకము: చూ, శ్లోకము. 1; 5. కయిసేఁత: చూ, సపర్య; 6. దానము: చూ, వితరణము; 7. సంగ్రహము, కొంచెము: చూ, స్వల్పము.

ఇష్టిక. సం. వి. ఆ. స్త్రీ = ఇటిక: చూ, ఇటుక.

ఇష్టికాశిల. పా (లేటెరిట్) ఇది మృత్తికచే బంధింపఁబడినట్టియు రమారమి సగముభాగము వఱకు లోహికామ్లజనిదముఁ గలిగియుండినట్టియు నొకవిధమగు వాలుకాశిల. ఇటిక రంగుగనుండుటచే దీనికీపేరు గలిగెను. కంకరనేల లీజాతి పాషాణములనుండి యేర్పడినవి. అవి చెంగల్పట్టు నెల్లూరు నీలగిరి జిల్లాలలో విశేషముగాఁగలవు

ఇష్టుఁడు. సం విశే. (అ. ఆ. అ.) చెలికాఁడు: చూ, స్నేహితుఁడు. 1.

ఇష్టోక్తి. సం వి. ఇ. స్త్రీ. ఇచ్ఛేకము: చూ, బుజ్జగింత.

ఇష్వాసము. సం వి. అ. పుం. 1. విల్లు: చూ, బాణము. 1; 2. అమ్ములపొది: చూ, బాణము. 1.

ఇష్వాసుఁడు సం. వి. అ. పుం. ధన్వి: చూ, విలుకాఁడు.

ఇసక. దే. వి. ఏ. ఒకటితోనొకటియంటని మంటియణువుల సముదాయము. రూ- ఇసుక: చూ, సికత. 4.

ఇసడిలు. దే. అ క్రి. నిర్వేదించు. "క.ఇసడిలక మటియుఁజేనియవ్యగ్రధీశుఁడు దండకమున వర్తింపఁగ." రా. అర. 2 ఆ: చూ, విసుగు.2.

ఇసిరో. దే. అవ్య. (ఇసి + రో.) 1. రూ- ఇస్సిరో.నిందార్థకము."ఇసిరో యిదిపోరిపాడిరో"

భార. మౌ. 1, ఆ: చూ, హీహీ; 2 ఈశ్వర స్మరణమందుఁ గలిగిననిపాత: ఇసీ-రూ-ఇస్సీ-ఇస్సిరో.

ఇసితింతలు. దే. వి బ కదలిక. "క. మాపిన్నది యిసితింతల, మాపులనరుంట వెఱచుచున్ని నుఁజూచున్." వై. 8, ఆ. 61: చూ, చల నము. 1.

ఇసితింతలువాఱు. దే అ. క్రి. (ఇసితింత లు + పాఱు.) వణఁకు. "మంలినములఁ బెదవులు నిక్కి,తింతలు వాఱంగినని పు జెప్పలుఁగోరన్." విక్రి 8, ఆ: చూ, చలించు.

ఇసీ. దే. అవ్య. 1. నిందార్థకము రూ- ఇస్సి. "ఇసీ యిటునాపని నీవచేసితివి." భార. శాం. 3, ఆ: చూ, హీహీ; 2 ఈశ్వర స్మరణమం దుఁగలిగిన నిపాత: రూ-ఇస్సీ. చూ, ఇసిరో.2

ఇసుక. దే. వి. ఏ: చూ, రూ-ఇసక. "ఇసుక పాతఱ." (1/250 మి. 1/25. అం. వఱకు మధ్యకొలతిగల రేణువులు.)

ఇసుకగరుములు. పా. ఇసుకనేలలకును రపనేల లకును మధ్యస్థముగనుండు నేలలు.

ఇసుకదాసరి. ద్వా. వి. ఒకరకముపూర : చూ, సైకతశాకము.

ఇసుకదిన్నియ. ద్వ వి. (ఇసుక + తిన్నియ.) సైకతము: చూ, భూమి. 1. (రూ- ఇసుక దిన్నె.)

ఇసుకదిబ్బ. ద్వా. వి ——పై.——

ఇసుకదొందు. ద్వా. వి. ఒకరకముచేఁప : చూ, మత్స్యము. 1.

ఇసుకనేల. ద్వా. వి. సైకతము: చూ, భూమి. 1. (తేలికవర్ణపు నేల, వాలుకాశిలలు మృత్తిక సున్నము శైలము మొదలగు సంశ్లేషకర్తలవలన బంధింపఁబడుటచే శిలారూపమును దాల్చిన యిసుకరేణు సముదాయము ఉ. దీనివిశ్లేషము వలన పుట్టిన నేలలు ఇసుకనేలలు.) (సాండి సోయిల్సు.)

ఇసుకపాతఱ. జా. హద్దులేనిది. "తే. అనఘవేశ్యా విడంబవర్తనములెన్న, నిసుకపాతఱ యీజో లియేల తవ్వ." వైజయంతీవిలాసము.

ఇసుకపులకండము. దే. వి. మత్స్యంది, పంచదార: చూ, బెల్లము. 1.

ఇసుకబేలు. ద్వా. వి. ఒకానొకతీఁగ: చూ, లత.1.

ఇసుకమ్రాను. ద్వా. వి ఉలిమిరి. (కన్న-ఉలిమిరి బసరి) *: చూ, శ్వేతపుష్పము.

ఇసుబగోలువిత్తులు. మి. వి. బ. (ఆం-ఇస్పాగల్ స్పాజెల్) (రక్తగ్రహణికి అతిసారభేదులకు మంచిది.)

ఇసుమంత దే. అవ్య. ఈషదర్థకము : చూ, స్వల్పము.

ఇసుమంత కాఁక. ద్వా. వి. గోరువెచ్చ : చూ, మందోష్ణము.

ఇసుము. దే. వి ఏ: చూ, ఇసక.

ఇసులు. దే. వి. ఏ.——పై.——

ఇసుళ్ళు. దే. వి. బ. ఱెక్కచెదలు: ఉసిళ్ళు- రూ-ఉసుళ్ళు.

ఇస్తిఫా. హిం. విడుదలపెట్టుట.

ఇస్త్రి. } పా. బట్టలను నిప్పులపెట్టెతో నునుపు
ఇస్త్రీ. } చేయుట.

ఇస్తిహారు. పా. ప్రకటన. ఉ.——"కోర్టువేలపు యిస్తిహారు."

ఇస్తువు. దే. వి. సొంతము: చూ, స్వామ్యము.

ఇస్సిరో. దే. అవ్య నిందార్థకము. రూ-ఇసిరో. "శా. అంభోగర్భముఁజొచ్చి పాండుసుత బాహాగర్వదుర్వార సంరంభంబోర్వక డాఁగి యుండెనఁటరారాజిస్సిరో." భార. శల్య. 2, ఆ 58: చూ, హీహీ; 2. ఈశ్వర స్మరణ మందుఁగలిగిన నిపాత: చూ, రూ-ఇసిరో. 2.

ఇస్సీ. దే. అవ్య.——పై.——"ఇస్సీ యెంతలుపుట్టె శితికిరణుండిక్లేశము నే." "క. అందఱు రథి

కులు పఱవఁగ, నింటికి మున్నువచ్చి రిస్సి యని." భార. విరా 5, ఆ. 79.

ఇస్సు. దే వి. ప్రియాణ బడలికచేఁగలుగు ధ్వన్యనుకరణము: చూ, హుహూ.

ఇహ. సం. అవ్య ఇచ్చోట. చూ, ఇందు. 3.

ఇహము. సం. అవ్య. ఇహలోకము. "ఆ. ఇహమునందు గురునికీదేహమిచ్చిన." వేమన. 428. "గీ. కుడిచికట్టిన నున్కి గాకిడుమపడుచు, నింటనున్నను బుఁబహార్థ మేమికలదు, కడఁగియిహామైనఁ బరమైనఁగాకదాన, యూరకుండుట నరునకు బారుషంబె." భో 2, ఆ. 9: చూ, దేశము. (ఐహికము.)

ఇహలోకము. సం వి అ. పుం 1.—పై.—; అం. 2. లోకములు రెండింటిలోనొకటి: చూ, లోకములు. (ఐహికము.)

ఇహాముత్రార్థఫలభోగవిరాగము. అం. సాధనములు నాలుగింటిలో నొకటి: చూ, సాధనములు (చూ, సాధనచతుష్టయము.)

ఇహీహీ. దే వి. 1. నవ్వుటయందగు ధ్వన్యనుకరణము. రూ- ఈహీ. "ఇహిహీ యని నవ్వె మదంబు పెంపునన్." పరిక్షి. 3, ఆ 94: చూ, హుహూ; అవ్య. 2. నిందార్థకము. రూ- ఈహీ. "క. మగఁటిమిగల రాచెందమా యిది యిహీహీ" రామా. 5, ఆ. 148: చూ, హీహీ.

ఇళ. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-ఇల.

ఈ.

ఈ. అచ్చులలోని నాలుగవ యక్కరము. "సీ. అకులు పదియాఱునచ్చులు." అప్ప 2, ఆ. 6. "క. మొదల నకారాద్యచ్చులు, పదియాఱు" అప్ప.2, ఆ.20: చూ, వర్ణము. 1; సం. వి. ఈ. స్త్రీ. 1. ఏఱుఁగలద్ది నదీవతి; 2. లచ్చి: చూ, లక్ష్మి. 1; 3. నలువరాణి: చూ, సరస్వతి. 1; 4. గౌరి; చూ, పార్వతి. 1, 5. నాలుక: చూ, రసన; 6. అబ్జదళము: చూ, తామరరేకు; 7. తామరపూల (కింజల్కము) కేసరము: చూ, అకరు; 8 ఇంద్రధనుస్సు: చూ, బాణము. 1; 9. అంప; చూ, బాణము. 1; 10. సర్పము, పాము: చూ, సర్పము; 11. కొండయందు తొలువఁబడిన గొప్పబిలము: చూ, గంధ్రము. 1; 12. మొలనూలు: చూ, భూషణము. 2; అవ్య. 13. కోపార్థము: చూ, కోపము; 14. దుఃఖార్థకము: చూ, దుఃఖము; స.(1) ఎదుట నుండుదానిఁ దెలుపును. "ఆ ఈ కనులను మిమ్ము నెట్లు చూడఁగవచ్చు." వేమన. 438; "ఈతపము: చూ, ఏ; అవ్య. (2) ఏతచ్ఛబ్దార్థకము. "ఆ. ఈ ఘనమునందు." వేమన.445; "ఆ. ఈ కపటనాటకము మఱి, యీ కపటపు జేరువులన్ని." వేమన 439; "ఈతఁడు.": చూ, ఇయ్యది; (3) ప్రశ్నార్థకమందు శబ్దానుబంధమై వచ్చునిపాత. "ఏరీ నీసాటివారు." (4) ప్రార్థనార్థకధాతువునకుం బ్రశ్నార్థమందుఁ గలిగిన నిపాత. "నన్ను రక్షింపుమీ వేగ నలినినాభ."

ఈండ్ర. దే. వి రూ-ఈడిగ, తాటిచెట్టు లోనగువాని గీఁచి జీవించెడు జాతి: చూ, సెట్టిబలిజె. (ఈండ్రవాఁడు, ఈండ్రది.)

ఈండ్రము. దే. వి. రాపిడి. "కం. ఎన్నఁడు నినుఁ బెట్టుమనుచు నీండ్రము సేయన్." భాగ. 8, స్కం. 565: చూ, పీడనము.

ఈండ్రవాఁడు. దే. వి. చూ, సురాజీవి. (ఈండ్రజాతిది, ఈండ్రది.)

ఈండ్రించు. దే. స. క్రి. నలఁగుడువెట్టు. "శా. ఈరీతిం గుమతోత్తులం జనని తమ్మీండ్రింప నారాటముం, బోఁగాటంబు ఘనరిఖు

లైన." కాశీ. 4, ఆ. 50: చూ, పీడితమగు

ఈఁక. దే. వి. పక్షము: చూ, ఱెక్క. 1. (రూ-ఈఁకె.)

ఈఁకు. దే. అ. క్రి. రూ-ఇంకు: చూ, శోషించు.

ఈఁకె. దే. వి: చూ, రూ-ఈఁక. "ఆ. ఈఁకె లంటఁజేసెఁ దోఁకలంటను జేసెఁ, గోఁకలంటఁ జేసె లోకమునకు, మానరక్షణంబు మర్యాద యని తెల్ప, విశ్వ..." వేమన. 440; "ఆ. ఈఁకెలనుచుగొన్ని." వేమన. 441

ఈఁకెలదారము. దే. వి. ఒకరకము పందెపు కోడిపుంజు. చూ, కోడి.

ఈఁగ. దే. వి. రూ-ఈఁగె: చూ, మక్షిక. "ఆ. ఈఁగ తేనెరుచికి నింపుగాఁ జేర్చును." వేమన. 443.

ఈఁగకు నిలి పాముకు బలిపెట్టెఁడు. లో. దాత నివాఁడని భావము. ఉదా. "ఎ,గీ. మంచియీఁగకుఁ గాటుఁపామునకుబలియు, నొసఁగడనిపా భర్తకైయువిదమదిని." పాండు 4, ఆ. 149.

ఈఁగపులి. దే. వి. లూత: చూ, సాలెపురుగు.

ఈఁగయెంగిలికూర. దే. వి: చూ, పుదీన* (ఇది తీవ్రముగావచ్చు త్రేనుపులుతగ్గించును.)

ఈఁగు. దే. అ. క్రి. 1. ప్రవేశించు, చొచ్చు. "క. ఈ గంగాదికతీర్థము, లీఁగంగా నీవు దనుసమిద్ధాంబువులన్, దోఁగుడువారల గన గన, గ్రాఁగెడునంగారసింధు కల్లోలములన్." పాండు. 1, ఆ. 150: చూ, సోఁకు. 4; స. క్రి. 2. తొలఁగించు. "గీ. ఎల్లభంగుల మాభంగమీఁగుమభవ." భాగ. 6, స్కం. 341 (రూ-నీఁగు): చూ, విసర్జించు.

ఈఁగె. దే. వి. రూ-ఈవె: చూ, రూ-ఈఁగ.

ఈఁజేటి. దే. వి ఒకరకముకంద*. "తే. వెదురు బియ్యంబుగొట్టి, చెట్లు నీఁజేట్లుఁ దుంగముస్తియలు." కాశీ. 3, ఆ. 251: చూ, రూ-ఇంజేటి.

ఈఁటియ. దే వి. కుంతలమను నాయుధము: చూ, బాణము. 1. (రూ-ఈఁటె.)

ఈఁటె అం. ఆయుధములు ముప్పదిరెండింటిలో నొకటి: చూ, బాణము. 1. (రూ-ఈఁటియ.)

ఈఁటెకాఁడు. దే. వి. ఈఁటె ఆయుధముగాఁ గలవాఁడు: చూ, కాంతికుఁడు.

ఈఁడు. దే. అప. కల అను నర్థమునందు వచ్చెడి ఒక పుం ప్రత్యయము "అగడీఁడు, కమ్మతీఁడు." మొ.

ఈఁడులేనివాఁడు. దే. వి: చూ, అతులుఁడు.

ఈఁత దే. వి. 1. ఖర్జూరి*. రూ-ఈఁదు: "ఆ ఈఁతగింజీవంటి దెటఁగియు దానికే, యాసపడును." వేమన. 451: చూ, మధుఖర్జూరిక; 2. నీటియందు ఈఁదుట; "ఆ. ఈఁత కన్న లోఁతు నెంచంగఁ బనిలేదు." వేమన. 450; ఈఁదుట; 3. (పశ్వాదులు) ఈనుట, ఈనిక: చూ, ప్రసవము. 6.

ఈఁతకాఁడు దే. వి. ఈఁదెడువాఁడు. భాగ. అశ్వ 4, ఆ. 167.

ఈఁతకు లోఁతేమిటి. లో. ఉదా.—"ఈ కలహంసయానసమస్తక్కడికెక్కడినుండి తెచ్చెనా, హా కడుదూరమెక్కడని యక్కఁజేర్చక జెంపుమాటలన్, వ్యాకులనెట్టుటెల్ల విరహాంబుధి ముంపకపోదు నంజలం, బే కద నీకు మంచిదిఁక నీఁతకు మిక్కిలి లోఁతుగల్గునే." విజ. 1. ఆ. 101. ("ఈఁతకు మించినలోఁతు బుద్ధికిమించిన పనిలేదు." "ఈఁతకు మించిన లోఁతు గోఁచీకి మించిన దరిద్రములేదు.")

ఈఁతకొట్టు. దే. అ. క్రి. నీటియందు ఈఁదులాడు. "ఈఁతకొట్టవలదు": ఈఁదు, ఈఁదులాడు.

ఈఁద. దే. వి. 1. చలిగాలి, అల్లిగాలి: చూ, వాయువు; 2. ఖర్జూరి*: చూ, రూ-ఈఁత, (రూ-ఈఁదు.)

ఈఁదర. దే. వి. ఈఁద, చేలిగాలి: చూ, వాయువు.

ఈఁదాడన్నఁగోదాడనుట. జా. ఒకటియనిన మఱియొకటి యనుట. (ఈఁదాడి=గిఱకతాడి, కోదాడి=ఒకరకముతాడి) "ఈఁదాడన్నను మదనుఁడు, కోదాడనువాఁడు బిగువుకొన సాగునోకో." విజ. 2, ఆ. 190.

ఈఁదాడి. వై. వి =హింతాలః.(ఈఁగు + తాడి.) గిఱకతాడి*: చూ, హింతాలము. (రూ-ఈఁదాడు.)

ఈఁదు. దే. వి. 1. గాలి: "క. ఈఁదునకుం, గాదిలికొమరుఁడ." అచ్చ సుం కాం. 139: చూ, వాయువు; వై. వి 2.=హింతాలః*: చూ, ఈఁదాడి; 3. ఖర్జూరి*: చూ, ఈఁత. (రూ-ఈఁద.);(ఇది ద్వివిధము-పేరీఁదు, చిట్టీఁదు.) అ. క్రి.4 ఈఁదులాడు: చూ, ఈఁతకొట్టు; స. క్రి. 5. దాఁటు: చూ, తరించు.

ఈఁదుకాయ. దే. వి ఏఱుదాఁటుఁదగిన కొయ్య: చూ, దోనె. 1.

ఈఁదుకొయ్య. దే. వి.—పై.—

ఈఁదుట. దే వి. 1. నీటియందు ఈఁదుట: చూ, ఈఁత. 2. (ఈఁతలు.—నిలువు ఈఁత, బోరగిలు ఈఁత, వెల్లికిలు ఈఁత, మునిఁగిన ఈఁత లోనగునవి.); 2 ఒకానొక కార్యమునకై శ్రమముచేఁ బ్రాకులాడుట."వాఁడు రాజ్యముకొఱకు రేయింబవళ్ళు యీఁదుట చేసెఱుఁగుదును."

ఈఁదుగు. దే. వి. తుపానుగాలి: చూ,వాయువు.

ఈఁదురుగాలి. ద్వ. వి.—పై.—

ఈఁదులాడు. దే. అ. క్రి. (ఈఁదులు + ఆడు.) 1: చూ, ఈఁతకొట్టు; 2. ఊఁగు. "ఎ, గీ. ఈఁకెపై పోటులఁబడి పేర్వు లీఁదులాడ" ప్రా. 4, ఆ. 42: చూ, వ్రేలాడు.

ఈకడ దే. వి. ఈవైపు: చూ, ఇద్దెస.

ఈకరణి. దే. వి. ఈ విధము.

ఈకువ. దే. వి. తడి: చూ, పదను. 2.

ఈకె. ద్వ. స. ఏ. (ఈ + అక.) ఈ స్త్రీ: చూ, స్త్రీ. (ఆకె, ఈకె, ఏకె, ఎవతె ఇత్యాదులయందు ఎ కారము ఆదేశముగ వచ్చెనని ఎఱుఁగునది.)

ఈకొను. ద్వ స. క్రి. రూ-ఈయకొను అంగీకరించు: చూ, సమ్మతించు.

ఈకోలు. ద్వ. వి. రూ-ఈయకోలు అంగీకారము: చూ, సమ్మతి 1.

ఈకోలుకాఁడు. ద్వ. వి. అంగీకరింపఁబడినవాఁడు: రూ- ఇయ్యకోలుకాఁడు- ఈయకోలుకాఁడు, అభిపన్నుఁడు.

ఈక్ష. సం. వి ఆ. స్త్రీ చూపు: చూ, లక్షణము. 3.

ఈక్షణము సం వి. అ. న. 1.—పై.— 2.కన్ను: చూ, నేత్రము. 1.

ఈక్షణిక. సం వి. ఆ. స్త్రీ. ఎఱుకత: చూ సోదెకత్తె.

ఈక్షిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, ఈక్ష

ఈక్షితప్రియము సం. వి. అ. పుం: చూ, చెప్పతట్టు *

ఈక్షితము. సం విశే. (అ. ఆ. అ.) చూపఁబడినది: చూ, అదర్శితము.

ఈక్షితసహ.సం. వి. ఆ.స్త్రీ.-చామయూరశిఖి*

ఈగడ. దే. వి. అందుల రహస్యము, ఆచోకి. "చ. ఏమిమాయగొ, యిది యని వీరికైనొక యీగడ వెళ్ళునోయంచు నేగిరే.' కళా 3, ఆ. 168; "క. ఈ, గడ కొంత దివ్యవచ్చునె." పర. 5, ఆ: చూ, సూచన. 1

ఈగి. దే. వి. 1. రూ-ఈవి, త్యాగము: చూ, వితరణము; 2. చతురుపాయములలో నొకటి (1 మంచి=సామ; 2. ఈగి=దాన; 3. వేఱు=

భేద; 4. కొట్టుట—దండ): చూ, ఉపాయములు.

ఈగికాఁడు. దే. వి. రూ-ఈవికాఁడు: చూ, దాత.

ఈగిమ్రాను దే. వి. రూ-ఈవిమ్రాను: చూ, వేలుపుఁజెట్టు.

ఈగు. దే. అ. క్రి. వెనుకకొఱగు "ద్వి. ఈగి దిక్కరులు ఘీంకృతులాచరించెఁ, గ్రాఁగిన యసురుల గతి నబ్బురించె" రా. యు. కాం చూ, రూ-ఇగ్గు.

ఈగుట. దే. వి. 1. అపజయము: చూ, పరాజయము; 2. పోఁగొట్టుట; 3 ఓర్చుట; 4 ఒదుగుట; 5. డయ్యుట; 6. దూఱుట.

ఈచెవిగాడ్పు ఆచెవింబోవుట. జా ఎక్కువ వడగాడ్పువీచుట. "సీ. ఏచి యీచెవిగాడ్పు నాచెవిఁబోవంగ నుబ్బి లింగముఖోలె నుండు చెండ." పాండు 2, ఆ. 29

ఈచే. దే, వి 1. (కాలుసేతులు) వంకర "ద్వి కాలకౌశికుఁడనఁగాఁ బేరువడసి, కాలీచేఁ జేసు మీ" హరిశ్చ 2, భా: చూ, వంకర; 2. కటిశిశ్నాంతము: చూ, ఊచే; 3. బలహీనము: అశక్తము.

ఈచే చేతులవాఁడు. ద్వి వి. ఊచచేతులవాఁడు: చూ, కోణి.

ఈచేపడు. ద్వ. అ. క్రి. (కాలుసేతులు) వంకరయగు. "గీ. అధిపకాలీచేపడఁగ నుగ్రాటవులకు నరిగి." పంచ. నా. 1., ఆ: చూ, వంకరపోవు.

ఈచేఁబోవు. ద్వ. అ. క్రి.—పై.— "ఈచేఁబోయినచేతులు." ఉ, హరి. 2, ఆ; "ద్వి. కాలీచేఁబోయిన కట్టెఁడిమాల." హరిశ్చ. 2, భా.

ఈచు. దే. అ. క్రి. (పాఁడిపసుల పాలు) వట్టు: చూ, శోషించు.

ఈచుకపోవు. దే అ. క్రి. (పశ్వాదులు) పోవు దూడ వేయు.

ఈచుకొనునది. దే. వి. స్రవద్గర్భ: చూ, ధేనువు.

ఈచోటు. దే. అవ్య. ఈస్థానము: చూ, ఇందు. 3 (రూ-ఇచ్చోటు)

ఈటు. దే. విశే 1. పాలు: చూ, వ్యర్థము; 2. వట్టి: చూ, శూన్యము. 1.

ఈటువోవు. దే. అ. క్రి. (ఈటు + పోవు.) 1. అఱడిపడు: చూ, వ్యర్థమగు; 2. వట్టిదగు: చూ, శూన్యమగు.

ఈడ సం. వి ఆ స్త్రీ. 1. పొగడ్త: చూ, స్తోత్రము; దే వి. (ఈ + కడ) (1) పారేవతము, ఎఱ్ఱకిత్తిలి. (కన్న-కిత్తళి.)*, "గగడ. ఈడకుఁ జెలిరాకీడకుఁగోయఁగ." య. 4, ఆ: చూ, శర్కరాంకము; (2) నాగరంగము*: చూ, నారింజ; (3) ఈస్థానము: చూ, ఇందు. 3; ద్రి. (4) ఇచ్చట: చూ, ఇంద. 3,

ఈడఁబోక. దే. వి. యుద్ధమువలనఁ బాఱుట: చూ, పలాయనము

ఈడఁబోవు. దే. అ. క్రి. (ఈడన్ + పోవు.) యుద్ధమువలనఁ బాఱు. "శా. ఈడంబోవక వీఁకమైఁ బొడువఁగా." భార-ఆది. 1, ఆ: చూ, వెనుదీయు. 1.

ఈడాడు. దే. స. క్రి. (ఈడు + ఆడు.) ఎదిరించు "ద్వి ఓడక కోదండదీక్ష యూగరాక్షసుని, నీడాడినీ వెఱసేవిడిపింతు." రా. అర. కాం: చూ, ప్రతిఘటించు.

ఈడిక. దే. వి. 1. అలత, కంపతోడుగు: చూ, ప్రాచీనము. 1; 2. గడ్డి లోనగువానిఁ దెచ్చెడి బండి పరమువంటి యొక సాధనము: చూ, సరవడి.

ఈడిగ. దే. వి. 1. రూ-ఈండ్రి: చూ, సెట్టి

బలిజె; 2. ఈండ్రజాతివాఁడు: చూ, సురాజీవి. (రూ-ఈడిగవాఁడు.)

ఈడిగిలఁబడు. ద్వ. అ. క్రి. (ఈడిగిలన్ + పడు) భయాదులచే రానని మొండివేసికొని కూర్చుండు. "వ. ఒక్క వృక్షం బిరుగోలం బట్టుకొని యీడిగిలంబడియున్న బెట్టుదల్చి." రా. అర. 2, ఆ. 148: రూ-ఈడ్గిలఁబడు. ఈడిగిలు- రూ-ఈడిగిల్లు.

ఈడిగిలు. దే. అ. క్రి —పై— "వ ఆ, పెన పరివక్కరాలు మొఱపెట్టుచు నీడిగిలంగనం దలం, బున వడిఁగట్టి వైచుకొనిపొండని చెప్పి సుదేవుఁడంతటన్." జై. 2, ఆ. 111.

ఈడితము. సం విణ. (అ. ఆ. అ.) పొగడఁబడినది: చూ, స్తుతము

ఈడు. దే వి. 1. ప్రాయము, పడుచుతనము: చూ, వయస్సు 1; 2. అగావు: చూ, తాకట్టు; 3 ప్రతినిధి: చూ, మాఱు. 1; విణ 4. పోలిక: చూ, సమానము 2; 5. బ్రతికియున్నంతకాలము; అ. క్రి. 6. చ్యుతవగు. "గీ క్రొద్దగలిగి లోకసంగ్రహాసంగంబు, నీడ విడిచి యెవ్వఁడీ యుపాయములఁ భజించువాఁడు మోక్షలక్ష్మీపతి, యగు నొకింత సందియంబువలదు" భార అశ్వ. 1, ఆ. 228: చూ, వీడుకొను; 7. దీర్ఘసుగు: చూ, పొడవగు; స. క్రి. 8. పాలుపిదుకు "వ గోవుల కంగ్రొపుల విడువకయు విడిచి విడిచి యీడకయు, యీడియీడినపాలు కాఁచకయు" భాగ. 10, స్కం. పూ. 966: చూ, పిదుకు.

ఈడుచు. దే. ప్రే. ఆకర్షించు: చూ, రెమ్ము. 2 (రూ-ఈడ్చు.)

ఈడుపడు. ద్వ. అ. క్రి. అనుగలమగు: చూ, సరిపోవు. 1.

ఈడుపఱచు. ద్వ. స. క్రి. జతపఱచు: చూ సరిపఱచు.

ఈడుప్రాయము ద్వ. వి ప్రాయము: చూ, వయస్సు. 1.

ఈడుపు దే. వి 1. ఆకర్షణము: చూ, లాగు. 3; 2. జాగు: చూ, విలంబము. 1; 3 గుమ్మము ప్రక్క: చూ, పార్శ్వము. 2. (రూ-ఈడ్పు.)

ఈడుపులు దే. వి. బ. బుగడలగొలుసు అను చెవినగ: చూ, భూషణము 2.

ఈడుపెట్టు. దే. స. క్రి. జోడించు: చూ, సంధించు. 1.

ఈడుమాఱు. దే. అ. క్రి. తలయెత్తు: చూ, వర్ధిల్లు

ఈడుముంత. దే. వి. పాలచెంబునకు మారురూపము పాలుపిదుకుచెంబు: చూ, పాత్రము. 6.

ఈడె. దే వి. పారేవతము, ఎఱ్ఱకిత్తలి*. "ఎ,గీ. ఈడెఱుంగని విభుఁ జూపుఁడీ డెలార." భాగ. 10, స్కం పూ. 105: చూ, శర్కరాంకము.

ఈడేఱు. దే. అ క్రి. (ఈడు + ఏఱు.) 1, పెరుగు. "మ. నా, తనయుండెంతయుఁ బూఁటపూఁటకు సముద్యత్కాంతి నీడేఱఁగా." మై. 2, ఆ; చూ, వర్ధిల్లు; 2 రజస్వలయగు: చూ, సమర్తాడు; 3. నెఱవేఱు: చూ, సిద్ధించు.

ఈడేఱుచు. దే. స. క్రి. నెఱవేఱుచు: చూ, సిద్ధిపొందించు. (రూ-ఈడేర్చు)

ఈడేఱుట. దే. వి. నెఱవేఱుట: చూ, సిద్ధి. 1.

ఈడ్గిలఁబడు. ద్వ. అ. క్రి. (ఈడ్గిలన్ + పడు.): చూ, రూ-ఈడిగిలఁబడు.

ఈడ్చు. దే. ప్రే: చూ, రూ-ఈడుచు.

ఈడ్చువాఁడు. ద్వ. వి. ఆకర్షించువాఁడు: చూ, తిగుచువాఁడు.

ఈడ్పు. దే. వి: చూ, రూ-ఈడుపు.

ఈడ్యము. సం. విణ. (అ. ఆ. అ.) పొగడఁదగినది. చూ, స్తుత్యము.

ఈతఁడు. దే. స. ఏ: చూ, రూ-ఇతఁడు.

ఈతగాఁడు. దే. స. ఏ. —పై.— (స్వార్థమున కాఁడు)

ఈతల. దే. వి: చూ, రూ-ఇవతల.

ఈతి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, ఈతిబాధలు; 2. ఉపద్రవము: చూ, విపత్తు; 3. ఊరువిడిచిపోవుట: చూ, ప్రవాసము; పుం. 4 బాలుఁడు: చూ, శిశువు.

ఈతిక. సం. వి. ఆ. స్త్రీ. సహదేవ *: చూ, ముత్తవపులగము.

ఈతిబాధలు అం. అతివృష్టి, అనావృష్టి, మిడతలు, పందికొక్కులు, చిల్కలు, సన్నిహితరాజులు. (6.)

ఈతిశమనము. సం. వి. అ. పుం. ఇనుమద్ది *: చూ, మద్ది.

ఈత్వరి. సం. వి. ఈ. స్త్రీ. కులట: చూ, అంకులాఁడి.

ఈదినము. ప్ర.వి. ఈవేళ: ఈదివము, ఈనాఁడు, ఈపగలు- రూ- ఈపవలు, ఈరోజు, ఈవేళ.

ఈదివము. ప్ర. వి.—పై.—

ఈదృక్షము. సం. విణ. ఇటువంటిది: చూ, ఏతాదృశము

ఈదృశము. సం. విణ.—పై.—

ఈదెస. దే. వి: చూ, రూ-ఇద్దెస.

ఈధ్రము. సం. వి. అ. న. అన్నతప్తోదకము, చిట్టుడుకునీరు: చూ, వారుపుకు.

ఈన. దే. వి. చీపురుపుల్ల: చూ, పొరక.

ఈనంటి. దే. వి. కిరసనాయిలు (నూనె), మట్టినూనె: చూ, తైలము. (విశాఖపట్టణ మండలమున వాడుక.)

ఈనఁగాచి నక్కల పాలుసేయుట. లో. పండించిన పంటను పరులపాలుసేయుట. ఉ, "ఈనఁగాచి పాలును నక్కలకుఁ బెట్టినట్లు బాహుబలాధిక్యంబు పేరిమినిఁ గష్టపడి రణంబునం గలుమకొన్న రాజ్యంబును ఫలకాలంబున నొరులపాలుసేయనేల." (నీతిచంద్రిక-సంధి)

ఈనపుడక. ద్వ. వి: చూ, ఈన.

ఈనపుల్ల. ద్వ. వి.—పై.—

ఈనరాసి. ద్వ. వి. పూర్ణముగాపండని వడ్లరాసి: చూ, ధాన్యము

ఈనాఁడు. దే. వి: చూ, ఈదినము.

ఈనిక. దే. వి. (పశ్వాదులు) ప్రసవము: చూ, ఈఁత. 3.

ఈనియ. దే. వి. 1. రూ-ఈనె ఆకులనరము: చూ, పర్వణము; 2. చీపురుపుల్ల: చూ, ఈన. (రూ-ఈనె.)

ఈను. దే. స. క్రి 1 (పశ్వాదులు) ప్రసవించు: చూ, ప్రసవించు; 2. కలిగించు. "ఉ. ఆనకశంఖదుందుభి మహారవముల్ దశదిక్కులం బ్రతి, ధ్వానములీనఁగా." జై. 2, ఆ. 13: చూ, పుట్టించు.

ఈనె. దే. వి: చూ, రూ-ఈనియ.

ఈనెగాజులు. ద్వ. వి బ. బాలికాక్రీడా విశేషము: చూ, బాలికాక్రీడ.

ఈపగలు. దే. వి. 1: చూ, ఈదినము; 2. ఈవిరోధములు.

ఈపవలు. దే వి. —పై.—

ఈపి. దే. వి. లిక్షు, (తలయందుండెడు) అంటుపేను, ఈపు: చూ, యూకము.

ఈపిలేనిచోట గంటుపెట్టుట. లో. ఈపులేనిచోట గంటుపడునట్లు గోటితో నొక్కుట.

ఈపె. ద్వ. స. ఏ. (ఈ+అప.) రూ- ఈమె: చూ, ఈశ.

ఈప్రక్క. ద్వ. క్రి: ఇట, ఈవల.

ఈప్స. సం. వి. ఆ. స్త్రీ ఇచ్ఛ: చూ, వాంఛ.

ఈప్సితము. సం. విణ. (అ. ఆ. అ.) కోరఁబడినది: చూ, వాంఛితము

ఈబరి. దే. వి. కొంపచెఱుపు: చూ, నిష్ప్రయోజకుఁడు.

ఈబరిగొట్టు. దే. వి.—పై.—

ఈబిడ. దే. స. ఏ: చూ, ఈమె. (రూ-ఈబిడె.)

ఈమ. సం. వి. ఆ. స్త్రీ పుండా. "ఈమా త్వక్కాండు సీప్రాణః." 156. హారావళి. చూ, ప్రాణము.

ఈమిరి. గే వి. తడి: చూ, పదను. 2.

ఈము. వై. వి. 1 = హిమమ్. రూ-ఇవము. చూ, హిమము. 1; దే. వి. 2. ఉపసంగము-ఇయ్యము.

ఈమె. ద్వ. స. ఏ. (ఈ + అవ.) 1: చూ, ఈకె. (రూ-ఈవె.); బ. 2. మహతీదమర్థ బహువచనము.

ఈయ. వై. వి.= ఈహా. కోరిక: చూ, వాంఛ. (దీనికి ప్రత్యేకప్రయోగము కనఁబడదు.)

ఈయకొను. ద్వ. స. క్రి. రూ- ఇయ్యకొను: చూ, సమ్మతించు.

ఈయకోలు. ద్వ. వి. రూ-ఇయ్యకోలు : చూ, సమ్మతి 1.

ఈయకోలుకాఁడు. ద్వ. వి: చూ, రూ- ఈకోలుకాఁడు.

ఈయది. దే. స. (ఈ + అది.) 1. ఏతచ్ఛబ్దార్థకము: చూ, రూ-ఇయ్యది; 2 అహామదిదమర్థకప్రథమైకవచనము: (బ. ఈయవి.)

ఈయన. దే. స. ఏ. (ఈ + అన.) చూ, రూ- ఇతఁడు.

ఈయమ. దే. స. ఏ. రూ-ఈయమ్మ: చూ, ఈకె.

ఈయమ్మ. దే. స. ఏ.—పై.—

ఈయవి. వై. స. బ. 1: చూ, రూ-ఇవి; 2: చూ, రూ-ఈయది. 2.

ఈయెడ. దే వి. 1. ఈస్థానము: చూ, ఇందు. 3; ద్రి. 2. ఇచ్చోట: చూ, ఇందు. 3.

ఈయేఁడు. దే వి: చూ, రూ-ఇయ్యేఁడు.

ఈరణము సం. విణ. (అ. ఆ. అ.): చూ, ఇరిణము. (రూ-ఈరిణము.)

ఈరతార. దే వి. తాలుమాలు: చూ, స్వైత్యయము

ఈరము. దే. వి. 1 నికుంజము, పొదరిల్లు. "ద్వి బీరముల్ మెచ్చుచు ఖేదింపరాని, యీరముల్ చొచ్చుచు." రా. ఆర. కాం: చూ, గృహము. 1; 2. గుల్మము, తుప్పు: చూ, పొద. 2.

ఈరస. వై. వి. 1.= ఈర్ష్య రూ-ఈరసము. "వ. వెసఖండించు నదల్చుఁ దుంచుఁ జెఱుచున్ వ్రేయున్ వెసంజీఱునీ, రసతోఁ నొంచు." రా. యు. కాం: చూ, నూదు. 1; 2. కోపము: చూ, రోషము; 3. పగ: చూ విరోధము 1 (రూ-ఈరసము.)

ఈరసము. వై. వి.= ఈర్ష్య.—పై —(కోపమునకు.—"క. ధీరుఁడు లక్ష్మణుఁడు గృహ, ద్వారంబున నుండఁగనియెఁ దారాసుతుఁడా, తారాసుతునిన్ లక్ష్మణుఁ, డీరస మెసఁగంగఁ జూచి యిట్లనిపలికెన్." రా. కిష్కిం. కాం. 446; పగకు. —"పెక్కండ్రితోడ నీరస, మొక్కతతిన కొనకతటఁగియున్న పగతుతో, నుక్కాఁడి." భార. శాం. 3, అ.25.)

ఈరసించు. వై. అ. క్రి. 1. అసహనపడు: చూ, నూదుకొను. 2; 2. కోపించు: చూ, రోషించు; 3. పగఁగొను: చూ, విరోధించు.

ఈరాలు. దే. స. (ఈరు + ఆలు.): చూ, రూ-ఇరాలు "క. ఈరాలుకురమంత్రము." వేమన. 465; "క. ఈరాలుకురజపమున." వేమన. 464

ఈరాలు. దే. వి. బ. తుప్పు: చూ, పొద 2.

ఈరిక. దే వి. 1. తునుక: చూ, శకలము. 4; 2. మొలక: చూ, మొక్క. 1; 3. చిగురు: చూ, విద్రుమము.

ఈరికలెత్తు. దే. అ. క్రి. అంకురించు: చూ, మొలకెత్తు

ఈరిణము. సం. విణ. (అ. ఆ. ఇ.): చూ, రూ-ఇరిణము,

ఈరితము. సం. విణ. (అ. ఆ. ఇ.) 1 త్రోయఁబడినది: చూ, విద్ధము; 2 చెప్పఁబడినది: చూ, వ్యాఖ్యాతము 2

ఈరు. దే. వి 1: చూ, ఈపి; 2. రూ-ఈరువు. నంజుడు: చూ, మాంసము; స. 3. నీళ్లబ్దము నకు బహువచనరూపము వృత్తియందు అచ్చుపరమగుచో రంటికాదేశము. "ఈరాఱు-ఈరేడు." మొ; 4. రూ-ఇరు. చూ, రెండు; 5.విణ.అల్పము."ఈరెండ, ఈరెలుఁగు." (దీనికివ్యస్తముగా ప్రయోగములేదు) చూ, స్వల్పము. 6 తక్కువైనది: చూ, హీనము. 1.

ఈరుచు. దే. స. క్రి 1 ఈర్పెనతో ఈళ్లను ఈడ్చు: రూ-ఈర్చు; 2 ఆకర్షించు: చూ, రెమ్ము 2

ఈరుఁడు. సం. వి. అ. పుం. 1. చెందురుఁడు చూ, చంద్రుఁడు; 2. లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1; 3. గర్వమణఁగియుండుట.

ఈరుపెన. దే. వి. శిక్షానికర్షి, ఈళ్లనీడ్చునదువ్వెన. రూ-ఈర్పెన: చూ, పన్నె. 1.

ఈరువాఱు దే. వి. (ఈరు + పాఱు) వాహ్యాళి, వేడుకగాతిరుగుట: చూ, విహారము. 1.

ఈరువు. దే. వి. 1. రూ-ఈరు: చూ, మాంసము; వా. 2. తగవు. "వాఁడు ఈరువు పెంచినాఁడు." (గోదావరీమండలమున వాడుక.)

ఈరె. దే. వి. పంకెనుపట్టి తీసిననూలు: చూ, పోఁగు.1.

ఈరెండ, దే. వి. (ఈరు + ఎండ) రూ-నీరెండ. కొంచెపాటియెండ: చూ, వెలుఁగు. 3

ఈరెలుఁగు. దే. వి. (ఈరు + ఎలుఁగు.) హీనస్వరము: చూ, స్వరము. 2

ఈరేడు. దే స. (ఈరు + ఏడు.) : చూ, పదునాలుగు.

ఈరేను. దే స: చూ, పది.

ఈరైదు. దే. స.—పై.—

ఈఱోజు. ద్వ. వి: చూ, ఈదినము.

ఈర్చు దే. స. క్రి· చూ, రూ- ఈరుచు.

ఈర్పెన. దే. వి: చూ, రూ-ఈరుపెన.

ఈర్మము. సం వి. అ. న. వ్రుండు : చూ, వ్రణము.

ఈర్య. సం. వి ఆ. స్త్రీ. 1.శాస్త్రసమ్మతమగు నడవడి: చూ, చర్య; 2. ధ్యానమౌనాది వ్రతములయందుచాంచల్యములేక స్థిరుఁడైయుండుట: చూ, చర్య; 3. నడచుట నిలుచుట కూర్చుండుట పండుకొనుట మొదలైనవానియందు యతులు సమాధానముఁగలవారై యుండుట: చూ, చర్య.

ఈర్క్ష్య సం. వి. ఆ. స్త్రీ. = ఈరసము: చూ, సూడు. 1.

ఈర్ష్యారువు సం. వి. ఉ. స్త్రీ : రూ- ఇర్ష్యారువు *: చూ, దోస.

ఈర్ష్య సం. వి. ఆ. స్త్రీ.= ఈరసము: చూ, సూడు. 1; అం. 2. హేయగుణములు పదునాలింటిలో నొకటి: చూ, హేయగుణములు.

ఈర్ష్యాలువు. సం. విణ. ఉ. పుం అసహనుఁడు. చూ, సూడుకాఁడు.

ఈర్ష్యాళువు. సం. విణ. ఉ. పుం.—పై.—

ఈఱతాఱులు. దే. విణ బ. 1. వంకరైనది. "గీ. వంకరైన తలంపెల్ల వసుమతీశ, యరయుమృత్యుపదంబగు నార్జవాన్వితంబు బ్రహ్మపదంబింత తథ్యమేల, యీఱతాఱతలంపుల బీఱువాఱ." భార. అశ్వ. 1, ఆ: చూ, వేల్లితము.2; 2. పరుసఁదనము "ఎ, గీ. మరలెదుర్మర్షణుఁ

డుతోన తెరలెనేన, యపుడు సమ్మెటకోలల సంకులములఁ, జేఱుకోలల వ్రేటుల నీఱతాఱ, యదలుపుల వాకానంబులు చెదరిపఱచె." భార. ద్రో 3, ఆ. (చూ, అఱువుళ్ళు ఇత్యాదిబహు వచనాంతములు వృత్తియందు ఏకవచనాంతము లగును.): చూ, పరుషము.

ఈఱమి. దే. వి. 1. పొదరిల్లు: చూ, గృహము.1; 2. తుప్ప. "వ. పూఁబొదరిండ్ల యీఱమి ము ఱుంగున." కళా. 1, ఆ. 62: చూ, పొద.2; విణ. 3. రూ-ఈఱము. తఱచైనది. "ఈఱమి గాటుక చిమ్మఁగీఁకటుల్." చూ, మొ త్తము. 4.

ఈఱము. దే వి, విణ.—1-2-3. పై.— (తఱచై వదనుటకు.—"ఎ, గీ. ఈఱమగు వెన్నెల లలోనఁదూఱితూఱి" విక్ర. 6, ఆ."గీ. పొద లువేడ్క ల నీఱుపుఁ బొదలఁబొల్చి" షా. 3. ఆ.)

ఈల. దే. వి. 1. సముద్ర ప్రాంతములయందు నేలను అంటిమొలచెడు ఉప్పని పచ్చగల యొకవిధమగు కూర: ఈలకూర, ఉప్పుకూర; 2. తస్కర సంకేతధ్వని, ఊల- రూ- ఊళ: చూ, స్వరము. 2; 3. లజ్జ. "సీ. చెలి నేఁచిత నిదిసంతులుగొట్టె మేనక, విడువుమీలయ టంచు నొడివెహేమ." స్వా. 3, ఆ. 108: చూ, సిగ్గు; 4. అపదేశము: చూ, వ్యాజము 1; 5. చిమ్మట కూఁత : చూ, స్వరము. 2; 6, గోపకులలోనగువారి సంకేతధ్వని : చూ, స్వరము. 2. వి, పు. 7, ఆ. 147.

ఈలకఱచు. దే. అ. క్రి. (ప్రాణము) బిగఁ బట్టు. "క. పొడవునకు నెగసి యొప్పటి, పడ మటిదెస నిగిడి పెలుచెఁ బఱచినగూడం, గడు రయమునఁ జీనియుంచేక, గడువఁగలేకీల కఱచి శాకముపాఱున్." భార. కర్ణ. 2, ఆ: చూ, రూ-ఇలకఱచు.

ఈలకూఁతలు. దే. వి. బ. బాలక్రీడలలో నొకటి. "ఎ, గీ. ఏలపాటలు సరిచేసు లీలకూఁతలు." వి, పు, 7, ఆ. 202: చూ, బాలక్రీడ.

ఈలకూర. దే. వి ఉప్పుకూర: చూ, ఈల. 1, (వా.) "ఈలకూరలో ఉప్పు తక్కువ.".

ఈలకోడి. దే. వి: చూ, రూ-ఇలకోడి.

ఈలగ్రద్ద. ద్వ. వి. 1. ఒకరకము డేగ: చూ, శ్యేనము; విణ. 2. పిసిని. "ఆ ఏమునలువురం దు నెవ్వాఁడుగాఁబాలు, నిచ్చిపుచ్చుకొన్న యీలగ్రద్ద, మాకునింపుగావు మానుమీకుద్దు లు, కలహముల మొగంబ కలియుగంబు." వై. 7, ఆ: చూ, లోభి.

ఈలపురుగు. దే. వి. చిమ్మట: చూ, ఈల కోడి.

ఈలకొట్టు. దే. అ. క్రి. శంఖము లోనుగాఁగల వానినూఁదు: చూ, పట్టు. 27.

ఈలవిడుచు దే. అ. క్రి. —పై.—

ఈలవేయు దే. స. క్రి. —పై.—

ఈలాగు. దే. అవ్య. ఏవమర్థకము: చూ, ఏవమ్. 5.

ఈలుగు. దే. అ. క్రి. రూ- ఇలుగు- ఈల్గు- నీలుగు. "క. పవనసుతుచేత నా భూ, ధవుఁ డీలిగనేని." భార. కర్ణ. 2, ఆ: చూ, మర ణించు.

ఈలువు. దే. వి. పతివ్రతాత్వము. "ద్వి. కాల దేశాంతర క్రమమునఁ జెడని, ధూలు వొక్కఁడ మఱువింతియకొక, యొనసిన కో టలు నిండ్లును దొరల్చు వనితల కెందునా వరణ ముల్ గావు." రా. యు. కాం. "ఇలఁ బతివ్రతలలో నీలువు గలయట్టి తల్లివి." కళా. 4, ఆ: చూ, పాతివ్రత్యము.

ఈలువుటాలు. ద్వ. వి. పతివ్రత: చూ, స్త్రీ.

ఈల్గు. దే. అ. క్రి: చూ, రూ- ఈలుగు.

ఈల్గుట. దే. వి. చావు: చూ, మరణము.

ఈవ. దే. వి. రూ- ఈఁగ: చూ, మక్షిక.

ఈవంక. దే. వి: చూ, ఇద్దెస.

ఈవరి. దే. విశే. (ఈవి + అరి.) ఈగికాఁడు: చూ, దాత.

ఈవల. దే. వి. (ఈ + వలను.) 1. ఈవలిదరి: ఇద్దరి, ఇవల-రూ - ఇవ్వల- ఈవల, ఇవతల- రూ-ఇవతలి-ఈతల;(సం.ప.):—అపారము- రూ- అవారము; 2. ఇటుతరువాత: చూ, అపరము. 7; ద్రి. 3: చూ, ఈ ప్రక్క.

ఈవి. సం. వి. ఈ. స్త్రీ. 1. కరవాలిక, నిమిచాకత్తి: చూ, రిష్టి. 2; దే. వి (1) రూ- ఈగి: చూ, వితరణము.

ఈవికాఁడు. దే. వి. రూ- ఈగికాఁడు చూ, దాత.

ఈవిల. సం. వి. ఆ. స్త్రీ. కరవాలిక, ఈ ని. చూ, రిష్టి. 2.

ఈవు దే. స. 1. నీశబ్దమునకు ప్రథమైకవచనము: చూ, రూ- నీవు; అవ్య. 2. ఒసంగవు: చూ, రూ- ఇయ్యవు.

ఈవుత. దే. అవ్య. ఒసంగుఁగాత.

ఈవులమొదవు. దే. వి. (దేవలోకమునందలి) కామధేనువు: చూ, ధేనువు.

ఈవులమ్రాను. దే. వి. (దేవలోకమునందలి) కల్పవృక్షము. రూ- ఈగిమ్రాను: చూ, వేలుపుఁజెట్టు.

ఈవులరతనము. ద్వ. వి. (దేవలోకమునందలి) చింతామణి, కోరిన కోరికలనిచ్చెడు దేవమణి: చూ, రత్నము. 1.

ఈవె. దే వి. రూ- ఈఁగె: చూ, మక్షిక.

ఈవేళ. ద్వ. వి: చూ, ఈదినము.

ఈవైపు. ద్వ. వి: చూ, ఇద్దెస.

ఈశ. సం. వి. ఆ. స్త్రీ. నాఁగటిమేఁడికోల రూ-ఈష; చూ, లాంగలము.

ఈశత్వము. సం. వి. అ. న: చూ, రూ- ఈశిత్వము.

ఈశవాచకము. సం. వి. అ. పుం. దిరిసెనము*: చూ, శిరీషము.

ఈశాదంతము. సం వి అ. పుం. ఏనుఁగుదంతము, మహాదంతము: చూ, పల్లు. 1.

ఈశానము. సం. వి. అ న. 1. కాంతి: చూ, వెలుతురు 1; అం. 2. శివుని పంచముఖములలో నొకటి: చూ, శివుని పంచముఖములు

ఈశాని. సం. వి. ఈ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి. 1

ఈశానుఁడు. సం. వి. అ. పుం. 1.=ఈశ్వరుఁడు: చూ, శివుఁడు; 2. అష్టదిక్పాలకులలో నొకఁడు: చూ, దిగధిపతులు; 3. నలువ: చూ, బ్రహ్మ. 1. (రూ- ఈశాన్యుఁడు.)

ఈశాన్యము. అం. 1. శివాననము లయిదింటిలో నొకటి: చూ, శివాననములు; 2. దిక్కులెనిమిదింటిలో నొకటి: చూ, దిక్కులు; 3. దిశలు పదింటిలో నొకటి చూ, దిశలు.

ఈశావాస్యము. అం. ఉపనిషత్తులు పదింటిలో నొకటి: చూ, ఉపనిషత్తులు.

ఈశాన్యవర్ష వాయువు. పా. అక్టోబరు మొదలుజనవరివఱకును ఈశాన్యమునుండి ప్రవహించు వాయువు. (ఈశాన్యమాన్ సూన్.) చూ, వాయువు.

ఈశి. సం. వి. ఈ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి. 1.

ఈశితుఁడు. సం. విశే. (ఋ. ఈ. ఋ.) అధిపతి చూ, ప్రభువు. 2.

ఈశిత్వము సం. వి. అ. న. శివుని అష్టసిద్ధులలో నొకటి. చూ, సిద్ధులు. (విభూతులు. రూ- ఈశత్వము.)

ఈశుఁడు. సం. వి. అ. పుం. 1.=ఈశ్వరుఁడు: చూ, శివుఁడు; 2. అధిపతి: చూ, ప్రభువు. 2; 3. ఒకానొకరాజు: చూ, రాజు. 1.

ఈశ్వర. సం. వి. అ. పుం. 1. ప్రభవాది యాఱువది వత్సరములలో నొకటి: చూ, సంవత్సరములు; ఆ స్త్రీ. 2. గౌరి: చూ, పార్వతి. 1.

ఈశ్వరత్వము. సం. వి. అ. న. అనిమిషత్వము: చూ, దైవత్వము.

ఈశ్వరపోతరాజు. శా. పల్లవరాజుల శాసనములలో వారి బిరుదనామములనే వాడి యుండుటచేతను జన్మనామములను వాడి యుండకపోవుటచేతను అనేకు లనేకభ్రమల పాలగుచున్నారు. మొదటి పరమేశ్వరవర్మ జన్మనామము ఈశ్వరపోతరాజు. పరమేశ్వరవర్మ యనునది బిరుదునామముగాని జన్మనామము గాదు; రాజరాజనరేంద్రుని పట్టాభిషేక సంచిక. చాళుక్యుల ప్రశంస 88 పుట.

ఈశ్వరప్రియములు. పా. ఒకరకము వడ్లు: చూ, ధాన్యము.

ఈశ్వరవర్మ. శా. క్రీ. శ. 499-500 లో ఈతఁడు మౌఖరివంశమును, మౌఖరిశకమును స్థాపించెను. గుప్తరాజుల యధికారము తగ్గుటచేతనే వీరు క్రొత్తరాజ్యమును శకమును స్థాపింపఁ గలిగిరి. ఈతనికే ఈశానవర్మ యని కూడ నందురు. కళింగదేశ చరిత్ర 485 పుట.

ఈశ్వరవల్లరి. సం. వి. ఈ. స్త్రీ లింగాకారపు దొండ*: చూ, దొండ.

ఈశ్వరార్చనము. అం. నియమములు పదింటిలో నొకటి: చూ, నియమములు.

ఈశ్వరి. సం. వి. ఈ. స్త్రీ. 1. గౌరి: చూ, పార్వతి. 1; 2. ఈసరి*: చూ, నాగదమని. (తెల్ల ఈశ్వరి, నల్ల ఈశ్వరి అని ద్వివిధము. ఇది త్రాఁచుపామును అపును. దాని విషమును హరించును. దీని వేరుకషాయము సేవించిన ఋతురక్తము జారీ యగును.)

ఈశ్వరుఁడు. సం. వి. అ. పుం. 1 ఈసరుఁ: చూ, శివుఁడు; 2. మరుఁడు: చూ, మన్మథుడు; విణ. 3. అధిపతి: చూ, ప్రభువు. 4. ధనవంతుఁడు: చూ, సంపన్నుఁడు 5. జీవుఁడు: చూ, హంసుఁడు.

ఈశ్వరేశ్వరి. సం. వి. ఈ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి. 1.

ఈష. సం. వి. ఆ. స్త్రీ. నాఁగటి మేఁడికోల: చూ, ఈశ.

ఈషణత్రయము. అం. దారేషణము, ధనేషణము, పుత్రేషణము. (శ.) (చూ, త్రయము) (ధనేషణము= విత్తేషణము.) "ఆ. ఈషణత్రయంబు నెడపంగ నేరక, మోహపాశిలోన మునిఁగియుండు, జనులకెట్లు మోక్షసౌఖ్యం బుఁగలుగురా, విశ్వ....." వేమన 471.

ఈషత్. సం. అవ్య. కొంచెము: చూ, స్వల్పము.

ఈషత్కరము. సం. వి. అ. న. అల్పము: చూ, స్వల్పము.

ఈషత్పాండువు. సం. వి. ఉ. పుం. ధూసరము, బూడిదరంగు: చూ, వర్ణము 6.

ఈషిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-ఇషిక.

ఈషిరుఁడు. సం. వి. అ. పుం. అగ్ని: చూ, నిప్పు.

ఈసడము. దే. వి. దూఱు. "నీకింత ఈసడము తగదు.": చూ, నింద. 1.

ఈసడించు. దే. అ. క్రి. 1. అసహ్యపడు. "గీ. అంత నొకనాఁడు నిర్మల స్వాంతమౌని, మాళి భుజియింపఁ బాత్రిలో వ్రేలుదునిసి, పడినమది నీసడింపక కడకుఁదిగిచి, వైచి భుజియించె నప్పటి వ్రతిలతల్లి." పాం. 3, ఆ. 46: చూ, రోఁతపడు; 2. కోపించు. "ఉ. ఆ కుటిలింగ మంగొని తదంగన యప్పుడు హెచ్చినట్టి ప్పేరీసునసీసడించుచు." శకా. 3, ఆ. 214: చూ,

రోషించు; స. క్రి. 3. దూఱు. "సీ. ఎండా లుఁడని సారెసారెకునన్ను నీవీసడించుట పాటియే తలంప." పారిజ. 4, ఆ 221: చూ, నిందించు.

ఈసడింపు. దే. వి. 1. దూఱు: చూ, నింద. 1; 2. తిరస్కారము: చూ, వహేలనము; 3. చులకఁదనము: చూ, లాఘవము.

ఈసపెట్టు. దే. వి. ఒకరకము చేఁప: చూ, మత్స్యము. 1.

ఈసరి. వై. వి = ఈశ్వరి *: చూ, నాగదమని

ఈసరుఁడు. వై. వి 1 = ఈశ్వరః: చూ, శివుఁడు; 2 దేవుఁడు: చూ, వేల్పు.

ఈసలు వై. వి. వల్మీకమక్షిక: చూ, మక్షిక. (ఈసుళ్ళు అనివాడుక.)

ఈసు వై. వి. 1. = ఈర్ష్య. ఓర్వలేనితనము: చూ, సూడు. 1; 2. కోపము. "వ. అంతఁ బంక్తివదనుండు నిబిడజ్వాలా కరాళంబగు శూలంబు రాఘవునిమీఁద ప్రయోగించిన నతండును నడుమన దానిం దునియలు సేసిన నీసునం బెటిగి." భార. అర. 7, ఆ: చూ, రోషము; 3. పగ. "నానుపద్రవముఁ బెక్కువిధములఁ జేసె నీసునన్." భార. సభా. 1, ఆ: చూ, విరోధము. 1.

ఈసుకాఁడు. వై. విశే.= ఈర్ష్యాళువు: చూ, సూడుకాఁడు.

ఈహా. సం. వి. ఆ స్త్రీ. 1 = ఇచ్ఛ-ఈయ. కోరిక: చూ, వాంఛ. 1; 2. కడఁక: చూ, యత్నము; 3. కిరణము: చూ, మయూఖము. 1; 4. కాంతి: చూ, వెలుతురు. 1.

ఈహామృగము. సం. వి. అ. పుం. 1. తోడేలు: చూ, వృకము; 2. రూపక నాటక భేదము: చూ, నాటకము. 1.

ఈహితము. సం. విశే. (అ. ఆ. అ.) కోరఁబడినది: చూ, వాంఛితము.

ఈహీ. రూ-ఇహీహీ: చూ, హీహీ. (నిందించుటయందు.— "శా. తక్కన బలాధీశాఖ్యకుటుంబులిం, దెవ్వండెవ్వఁడో మేలెచేటెటుఁగరీహీ," కవిక. 2, ఆ.)

ఈళి. సం వి. ఈ. స్త్రీ. వంపుముగ కత్తి: చూ, రిష్టి. 2.

ఈళిక సం వి. ఆ. స్త్రీ. 1.—వై.—; 2. కత్తిపీఁట, కూరలు తరుగుటకుఁ బీఁటయందమర్చిన కత్తి: చూ, రిష్టి. 2.

ఈళితము. సం. విశే. (అ. ఆ అ.) ఈడితము, పొగడఁబడినది: చూ, స్తుతము.

ఉ.

ఉ. అచ్చులలోని అయిదవ యక్షరము. "సీ. ఆదులు పదియాఱునచ్చులు." అప్ప. 2, ఆ. 6. "క. మొదలనకారాద్యచ్చులు, పదియాఱు." అప్ప. 2, ఆ. 20: చూ, వర్ణము. 1; సం. వి. ఉ. పుం. 1. క్షత్రియుఁడు: చూ, రాజు. 1; 2. కన్ను: చూ, నేత్రము. 1; 3. హరి: చూ, విష్ణువు. 1; 4 ముక్కంటి: చూ, శివుఁడు; 5 శివుని కన్ను: చూ, ముక్కంటికల; 6. ఇంద్రుని ఏనుఁగు: చూ, హస్తి; అవ్య. 7. పిలుచుట: చూ, సంబోధనము; 8. కోపము: చూ, రోషము; 9. అంగీకారార్థకము. చూ, సమ్మతి. 1; 10. అడుగుట: చూ, ప్రశ్నము; 11 ఊఁకొట్టుట: అ, ఊంకృతము; (తె ప) :—ఊఁకొట్టుట; 12 ముక్కుమూసికొని నిదానముతోఁ జేయు జపము, తపము: చూ, స్వాధ్యాయము. 8; 13. తిరుగులాడుట: చూ, విహారము. 1; పా. 14 ఉకారాంత శబ్దములకు సర్వత్ర వు వర్ణకంబగు. ఉ— గురువు, శంభువు, సాధువు, జరత్కారువు, తరువు. మొ॥

ఉంకించు. దే. అ. క్రి. కడఁగు. "గీ. రక్తసంసిక్తమైన ధరాతలమున, నార్తిఁ బొరలుచు నూర్పులందంద సంద,డింప జీవంబువెడల నుంకింపఁజేష్ట, లొయ్యనొయ్యన యడఁగఁగనున్న యధిపు." భార. సౌ. 1, ఆ: చూ, యత్నించు.

ఉంకింపు. దే. వి. 1. ఆయిత్తము : చూ, యత్నము; 2. ఏపు: చూ, విజృంభణము; 3. కుప్పింత, దాఁటు: చూ, లంఘు.

ఉంకు. దే. వి. 1. అంగీకారము. "క. ఎక్కువ కులంబు నతనికి, నిక్కపుటాలైన దాని నీచకులుండుం, గొక్కకబలిమింగవిసినఁ, దక్కని చంపుట యరాజ ధర్మంబెందున్." విజ్ఞా. ప్రా. కాం. 107: చూ, సమ్మతి. 1; అ. క్రి. 2. ఎగురు "గీ నీరముంచిన సొరకాయ యొగసినట్లు, పేరుకొనిపైచు తెల్లటిచీరవోలె, నుంకుచెండువిధంబున నుత్తరించు, తములపాకు నిక్కుడు క్రియదాఁటెనిట్టి" ఉ, హరి. 4, ఆ: చూ, లంఘించు.

ఉంకుటుంగరము. దే. వి. వధూవరులు పెండ్లి చేసికొనుటకు పరస్పరము సమ్మతించి మార్చుకొనెడి యుంగరము: చూ, భూషణము. 2.

ఉంకుడు. దే. వి. కన్యాశుల్కము, అల్లుఁడు కన్యకార్థము మామకిచ్చెడు ద్రవ్యము: చూ, శుల్కము.

ఉంకువ. దే. వి —పై —(రూ ఉంకువు.)

ఉంగ దే. వి. ఉగ్గు, బిడ్డలకుఁ బోసెడు చేను బాలాముదము "క. అంగములు మిగులనలియఁగ,నుంగేయుంగేయటంచు నొక నిమిషమునో, రంగాయ చేయకేడ్చుదు, నంగీకృత బాల్యచేష్ట నతఁడట్లుండక." పర. 1, ఆ: చూ, కంగు.

ఉంగడి. దే. వి. ఒకరకము పశువ్యాధి. రూ- ఉంగిడి: చూ, కడుపూఁద. (నాముదు అముదపాకును మేయుటచేఁ గలుగు రోవులు.)

ఉంగరపువ్రేలు దే. వి. (ఉంగరము + వ్రేలు.) అనామిక: చూ, వేలు. 1.

ఉంగరము. దే. వి. రూ-ఉంగ్రము: చూ, భూషణము. 2.

ఉంగిడి దే వి: చూ, రూ-ఉంగడి,

ఉంగుటము వై. వి.= అంగుష్ఠః. బొటనవ్రేలు. "గీ. మ్రొక్కినిలిచి యతనిముందట మేదిని, నంగుటమున వ్రాయుచున్నఁ జూచి." నిర్వ. 3, ఆ: చూ, వేలు 2.

ఉంగ్రము. దే వి: చూ, రూ-ఉంగరము.

ఉంచికొను. దే. క్రి ధరించు: చూ, వహించు.

ఉంచు. దే. క్రి. 1. ఉండజేయు: చూ, ఇడు. 2. (రూ-ఉనుచు.); స. క్రి. 2. కీలించు: చూ, పెట్టు. 5.

ఉంచుకొను. దే. క్రి: చూ, ఉంచికొను

ఉంచుట. దే. వి. ధరించుట: చూ, పెట్టుకోలు.

ఉంఛము. సం. వి. అ. న. ధాన్యమేఱుకొని బ్రతుకుట, ఋతము: చూ, బ్రతుకు. 1.

ఉంఛశిలము సం. వి. అ. న. ఉంఛవృత్తి శిలావృత్తి. (శిలోంఛవృత్తి ద్వయజీవనము.)

ఉంట. దే. వి. 1. రూ-ఉండ. "సీ. కలశవారిధి బయల్ వెలసికొమ్మనఁగొట్టి నంటివచ్చినవాఁచుటుంటపుడమి." చంద్రా. 1, అ. 75: చూ, గోళము; 2. ఉండుట; విణ. 3. గుండ్రము: చూ, వర్తులము.

ఉంటగాలము. దే. వి సీసపుగుండు కట్టినదొక దినుసు గాలము, గోరుగాలము: చూ, మత్స్యబంధనము.

ఉండ. దే. వి. 1. మన్నులోనగువానిచేతఁ జేయబడిన గుళిక: చూ, ఉంట. 1; విణ. 2. గుండ్రము: చూ, వర్తులము,

ఉండఁజూచు. దే. అ. క్రి. 1. ఫలపరిమితి నూహించు: చూ, ఊహించు. 2; 2: చూ, పరీక్షించు.

ఉండఁజేయు. దే. స. క్రి. ఉంచు: చూ, ఇడు. 2.

ఉండకట్టు. దే. అ. క్రి. 1. బంతివలెనగు; స.క్రి. 2. బంతివలెచేయు.

ఉండకోల్రి. దే. వి. 1. సన్యాసులు చేతఁబట్టెడు దండము: చూ, వేత్రము 1; 2. బెత్తపుచెట్టు: చూ, వేత్రము. 2

ఉండవల్లిగుహలు. శా. బెజవాడకు 5-6 మైళ్ళ దూరమున ఉండవల్లిగుహలు కలవు. ఇవి నాలుగు అంతస్తులుగా కొండకు దక్షిణభాగమున దొల్వఁబడినవి. పైఅంతస్తునందు అనంతశయనుని విగ్రహమున్ను, స్తంభములమీఁద రామాయణ, భాగవతాది కథలను సూచించు విగ్రహములున్ను, ప్రక్క గుహలయందు లింగములున్ను గలవు. మఱియు విష్ణుకుండినుల చిక్కుళ్ళ, రామతీర్థం శాసనముల శిఖాలయందు కనుఁగొనఁబడినట్టి సింహవిగ్రహములు ఈగుహలస్తంభములమీఁద పెక్కులుగలవు. కళింగ. 471. పొగటు.

ఉండసురియ. ద్వ. వి. ఒకానొక ఆయుధము, కటిచిలుకు. "వ. కొండగొఱియల నుండసురియలఁ కెండు బెండాడుచుండ." రా, వి. 3, ఆ. 65: చూ, బాణము. 1.

ఉండి. దే. అ. ప. 1. ఒకప్రత్యయము; అవ్య. 2. మొదలుకొని అనునర్థమును దెలుపునది. "క. ఏనొకటి విన్నవించెద, దానవకుల మథన పెద్దనడవున నుండిం,బూని వినిపింపఁగల పని, యానో కాదో విచారమది తెలియఁదగుణ." (ఉండిణ - యుయర్ణలోపము.) ఉ, హరి. 5, ఆ: చూ, మొదలు 6.

ఉండు. దే. అ. క్రి. 1. కాఁపురించు: చూ, వసించు; 2. మెలఁగు: చూ, వర్తించు; 3. మిగులు: చూ, శేషించు

ఉండునె దే. వి. ఉన్నె-రూ-ఉన్నే.

ఉండువాఁడు. దే. వి. వర్తించువాఁడు: చూ, వర్తిష్ణువు.

ఉండె. దే. వి. ఊరుమూలదేశము.

ఉండ్రి. దే. వి. వరిచేండ్రి *: చూ, విట్టదిరము.

ఉండ్రః. దే. వి —పై.—(రూ-ఉండ్రెన.)

ఉండ్రము. దే. విణ. 1. గుండ్రము: చూ, వర్తులము; బ, 2 ఉండ్రాలు, మోదకములు: చూ, భక్ష్యము. (విఘ్నేశ్వరునకు ప్రీతి. భాద్రపదశుద్ధ చవితినాఁడు ప్రతియింటను ఉండ్రాళ్ళుచేసి విఘ్నేశ్వరునకుని వేదఁచేయుదురు.) ("ఉండ్రాళ్ళుతిన్నకుక్కకే మూఁడుముంతలచల్ల.")

ఉండ్రస. దే. వి: చూ, ఉండ్రి*.

ఉండ్రాలు. దే. వి. బ' చూ, ఉండ్రము. 2.

ఉండ్రాళ్ళతద్దె. దే. వి. ఉండ్రములతో పార్వతి కొరకై చేసెడి వ్రతము (బాలికలు భాద్రపద బహుళ తదియనాఁడు యావనుఁడగు భర్తరాకకై చేయునోము.): చూ, తద్దె. (బృహత్యమావ్రతము.)

ఉండ్రాళ్ళు. దే. వి. బ: చూ, రూ- ఉండ్రాలు.

ఉండ్రెన. దే. వి. రూ-ఉండ్రస *.

ఉందురము: సం. వి. అ. పుం. 1. ఎలుక: చూ, మూషికము; 2. పందికొక్కు: చూ, మూషికము.

ఉందురువు. సం. వి. ఉ. పుం.—పై.—

ఉంపడము. దే. వి. 1. గుత్తగా వేశ్యనుంచుకొనుట; 2. (ఉంచుకొనఁబడినది.) పరస్త్రీ: ఉంపుడుకత్తియ-రూ-ఉంపుడుకత్తె.

ఉంపుడుకత్తియ. ద్వ. వి. 1. (ఉంచుకొనఁబడినది) పరస్త్రీ: చూ, ఉంపడము. 2; 2. ఉంచుకొనఁబడిన వేశ్య. (రూ- ఉంపుడుకత్తె.);

3. పనిచేయుట కేర్పాటైన దాసి. (రూ-ఉంపుడుకత్తె.): చూ, దాసి. 1.

ఉంబ. వై. వి.=అమ్భా. గోజాతియఱపు: చూ, స్వరము. 2. (రూ-అంబా)

ఉంబళి దే. విణ పన్ను లేనిది. "ఉంబళిగా)వము." మొ॥

ఉంభనము. సం. వి. అ. న. నిండఁజేయుట.

ఉంభితము. సం. విణ. (అ. ఆ. అ.) నింపఁబడినది.

ఉక. సం. వి. ఆ. స్త్రీ. చర్మము: చూ, తోలు.1

ఉకము. సం. వి. అ. పుం 1. పక్కి: చూ, పక్షి; 2. అనుమోదము: చూ, సంతోషము; 3. వికలము: చూ, వైకల్యము.

ఉకారము. (1) ఉకారమునకచ్చు పరంబగునపుడు సంధినిత్యము. ఉదా — రాముఁడు + అతఁడు=రాముఁడతఁడు ; అతఁడు + ఎక్కడ=అతఁడెక్కడ; ఇతఁడు + ఒక్కఁడు= ఇతఁడొక్కఁడు; ఇంపు + అగు=ఇంపగు; (2) చతుర్థ్యాది విభక్తులయొక్కయు, నన్ను, మమ్ము, నిన్ను, మిమ్ములయొక్కయు, తత్ప్రథమ చువర్ణముయొక్కయు. ఉకారమునకు సంధి వికల్పము. ఉదా.—నీకొఱకున్ + ఇచ్చితిని=నీకొఱకిచ్చితిని, నీకొఱకు నిచ్చితిని. నాకున్ + అనుభవము= నాకనుభవము, నాకునను భవము; రామునియందున్ + ఆసక్తి= రామునియందాసక్తి, రామునియందునాసక్తి; నన్నున్ + అడిగెన్=నన్నడిగెన్, నన్నునడిగెన్; మమ్మున్ + ఎంచెన్=మమ్మెంచెన్, మమ్ము నెంచెన్; నిన్నున్ + అడిగెన్= నిన్నడిగెన్, నిన్ను నడిగెన్; మిమ్మున్ + ఊరక=మిమ్మూరక, మిమ్మునూరక; వచ్చుచున్ + ఉన్నాఁడు = వచ్చుచున్నాఁడు, వచ్చుచునున్నాఁడు; (3) ఉదంత తద్ధర్మార్థ విశేషణమున కచ్చు పరంబగునపుడు నుగాగమంబగు. ఉదా.—చేయు + అతఁడు=చేయునతఁడు; చేసెడు + అతఁడు= చేసెడునతఁడు; 4.షష్ఠీ సమాసమందు, ఉకార, ఋకారములకచ్చు పరంబగునపుడును గాగమంబగు. ఉదా.-రామునియొక్క + ఆజ్ఞ= రామునాజ్ఞ; విధాతయొక్క + ఆనతి= విధాతృనానతి; (5) సమాసంబుల నుదంతములకును, పుంప్వులకును బరుషసరళంబులు పరంబగునపుడు నుగాగమంబగు. ఉదా.—చిగురు + కైదువు=చిగురుంగయిదువు; చిగురుఁగయిదువు, చిగురున్గయిదువు; తలకుంగజ్జెలు=తలకున్గజ్జెలు; తలకుగజ్జెలు, సింగపు + కోదమ = సింగపుంగోదమ సింగపుఁగోదమ, సింగపున్గోదమ, ఉన్నతంపు + గొడుగు=ఉన్నతంపుగొడుగు, ఉన్నతంపున్గొడుగు, ఉన్నతంపుంగొడుగు; (6) కర్మధారయంబులందుకారమునకచ్చు పరంబగునపుడు టుగాగమంబగు ఉదా.—నిగ్గు + అద్దము=నిగుటద్దము, కఱకు + అమ్ము= కఱకుటమ్ము; సరసపు + అలుక=సరసపుటలుక; (Excep-t ;n) కొన్నియెడల ఉకారాంతవ్యతిరిక్తపలములయందును, కర్మధారయకాని సమాసములయందును కూడటుగాగమంబు గానంబడుచున్నది. ఉదా.—మిద్దె + ఇల్లు=మిద్దెటిల్లు; పల్లె + ఊరు=పల్లెటూరు; దుక్కి + ఎద్దు=దుక్కిటెద్దు; పడుక + ఇల్లు=పడుకటిల్లు; "పాప జీవరాలి బంగారు పడుకటిల్లు." (విజయవిలాసము.) తేనె + ఈఁగ=తేనెటీఁగ; పక్క + ఎముక= పక్కటెముక; వేల్పు + ఆవు=వేల్పుటావు; మదను + ఏనుఁగ =మదపుటేనుఁగు; (7) కర్మధారయంబునఁ జేర్వాదిశబ్దముల కచ్చు పరంబగునపుడు టుగాగమంబు విభాషనగు, (వికల్పము.) ఉదా — పేరు + ఉరము=పేరుటురము, పేరురము; చిగురు + ఆకు=చిగురు

టాకు, చిగురాకు; పొదరు + ఇల్లు=పొదరుటిల్లు, పొదరిల్లు; N. B.—పొదరు—పొద + రు=పొదరు. (8) సమాసంబున కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దముల ఱ, డలకు అచ్చు పరంబగునపుడు ద్విరుక్తటకారంబగు. ఉదా.— కుఱు + ఉసురు=కుట్టుసురు, చిఱు + ఎలుక=చిట్టెలుక; కడు + ఎదురు=కట్టెదురు; నడు + ఇల్లు=నట్టిల్లు; నిడు + ఊరుపు=నిట్టూరుపు 1, Exception- "కడు నెండ నెక్కినంతకు, నడుగక యుచ్చనుప నడచి యుగ్రాటవిలో." (భారతము-అరణ్యపర్వము.) "కడు నధిపుతోడ దొడరిన." (భారతము-సభాపర్వము) "కడు + ఎండ=కడునెండ" అనుచో సమాసముగాదు గావున ద్విరుక్తటకారము రాలేదు "కడునధికు" ఇదియు నటులే. N B—ఓరురూ(11) ఇటురమ్మ- ఇత్యాదులయందు ప్లుతము కావున; N.B—అ, ఇ, ఉ, యీమూఁడింటికిఁ దప్పఁ దక్కిన యచ్చులకుఁ దెమఁగులో సంధిలేదు. (చూ, ఉ)

ఉకుఁడు. సం. వి అ పుం. అధముఁడు: చూ, హీనుఁడు.

ఉకుణము. సం. వి అ న నల్లి: చూ, మత్కుణము.

ఉక్క. వై. వి. 1.=ఉల్కా. ఉష్మ: చూ, ఔష్ణ్యము; 2. ధైర్యశాలి: చూ, దిట్టఁడు.

ఉత్థానము. సం. వి అ. న. 1. కూర్చుండిలేచుట: చూ, పాలించుతము; 2 పురుషప్రమాణము; 3, ఆయత్తము: చూ, యత్నము; 4. అంకణము: చూ, ముంగిలి. 2; 5. జగడము: చూ, యుద్ధము; 6. మలమూత్రాదులు వెడలు తెగులు: చూ, రోగము; 7. అనుమోదము: చూ, సంతోషము; 8. ముగింపు: చూ, సమాప్తి; 9. సైన్యము: చూ, సేన. 1; 10. నాటకాంగభేదము: చూ, నాటకము. 1; 11 కట్టుట. చూ, బంధము 1; 12. చుల్లి: చూ, పొయ్యి; 13. పయనము: చూ, ప్రయాణము; 14. కోరిక: చూ, వాంఛ; 15. వ్యాకరణమునందు పదప్రశ్న; 16. పదార్థము: చూ, వస్తువు; 17. రాజ్యతంత్ర విచారణ: చూ, విచారణ; 18. పుస్తకము: చూ, పాత్రము.

ఉత్థాపకము. సం విణ. (అ ఆ. అ.) లేపునది: చూ, లేపుట.

ఉత్థాపనము. సం. వి. అ. న: చూ, లేపుట

ఉత్థాపితము. సం. విణ. (అ. ఆ. అ.) లేపఁబడినది.

ఉత్థితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. లేచినది: చూ, ప్రోద్యతము; 2. పుట్టినది: చూ, సంభూతము; 3. పెరిగినది: చూ, పృథులము; 4. యత్నించినది, ఉద్యతము, ఉద్యుక్తము: చూ, యత్నము.

ఉత్పంక్తి. సం. వి. ఈ. స్త్రీ. దొంతి : చూ, దొర

ఉత్పతనమగు. సం. స. క్రి. ఎగురు: చూ, లంఘించు

ఉత్పతనము. సం. వి. అ. న. 1 పైకి లేచుట, ఉద్వర్తనము: చూ, ఎగయుట; 2. జన్మము చూ, పుట్టుక.

ఉత్పతనశీలుఁడు. సం విణ. (అ ఆ. అ.) ఎగిరెడు స్వభావము కలవాఁడు: చూ, ఎగయువాఁడు.

ఉత్పతము. సం. వి అ. న. పక్కి: చూ, పక్షి.

ఉత్పతిత. సం. విణ. (ఋ. ఈ ఋ.) చూ, ఉత్పతనశీలుఁడు.

ఉత్పతితము. సం విణ. (అ. ఆ అ.) 1 ఎగసినది: ఉత్థితము; 2. పుట్టినది: చూ, సంభూతము.

ఉత్పతిష్ణువు. సం. విణ. ఉ: చూ, ఉత్పతనశీలుఁడు

ఉత్పత్తి సం వి. ఇ. స్త్రీ. జననము: చూ, పుట్టుక

ఉత్పథము. సం. వి. అ. పుం. ఆకాశమార్గము (లేక) నక్షత్రమార్గము: చూ, కానిత్రోవ.

ఉత్పన్న మందమతిబుద్ధులు. పా. నీటిబుడగలవలె నియమములేక పుట్టుచుండెడి బుద్ధులు

ఉత్పన్నము. సం. విణ. (అ. ఆ. అ.) పుట్టినది: చూ, సంభూతము.

ఉత్పల. సం. వి ఆ. స్త్రీ సుగంధిపాల: చూ, శారిబ.

ఉత్పలపత్రము. సం. వి. అ. న. 1. కలువపూరేకు: చూ, కల్వరేకు; బ. 2. పిఱుఁదుల మీఁది నఖక్షతములు. "చ. ఒనరఁగఁ జూడనింపెసఁగ నుత్పలపత్రము లొప్పుచున్నవీ, ఘనతరసైకతంబు పయిఁగంటిరె కిన్నరకాంతు

లారయం, వనుపమలీల నీడునొక యంబుజ పాణికటీ నఖాంకముల్, గనుఁగొని సర్మగర్భములుగా నొకయంగనపల్కె నవ్వుచున్." భాను. 2, ఆ. చూ, నఖక్షతము

ఉత్పలపర్ణకము సం. వి. అ. న. నఖక్షతభేదము. సంభోగక్రియలయందు గోరువంక అనఁగా గిల్లుట చూ, నఖక్షతము

ఉత్పలపూరిక సం. వి. ఆ స్త్రీ. అడవికాఁకర, వ కాకవెల్లకు (కన్న-ఎలెహో.ల.) *: చూ, కాఁకర.

ఉత్పలమాల సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక వృత్తము. ఇందొక్కొక్క పాదమున భ, ర, న, భ, భ, ర, వ గణములు గలిగి పదింట యతిగల ఇరువదవ ఛందస్సునందుఁ బుట్టిన పద్యము. ఉదా.—"పేరిన నేమఘనములు - పెద్దవు మీఁగడ యున్న రావ్రిగా, గాలు పోచ్చి తాగ్రి వేస-గంతులువైచి ముగారిసెంగఁగా, ధాయణిరూఢి కెరస-నవ-తాగ విగామకు చేలసద్భగన్, భాగలంబులు లఘు-గల్గి-నుత్పలమాలచెన్నగున్," చూ, వృత్తము. 1.

ఉత్పలము. సం. వి. అ. న, 1. కువలయము, కలువ *: చూ, పద్మము. 1; 2. నీలోత్పలము, నల్లకలువ *: చూ, పద్మము. 1, 3. చెంగల్వకోష్టు *: చూ, పారిభావ్యము; 4. కాల్చుటకై మాంసమునకు గ్రుచ్చిన ఇనుపకమ్మి; 5. గోమయపిష్టము: చూ, పిడక; 6. కాకికూఁత: చూ, స్వనము. 2; 7. పాతాళము: చూ, లోకము.1; విణ. 8. మాంసములేనిది.

ఉత్పలశారిబ. సం. వి. ఆ. స్త్రీ. సుగంధిపాల*: చూ, శారిబ.

ఉత్పలి. అం. భాషాంగములు పదునొకటింటిలో నొకటి: చూ, భాషాంగములు. (చూ, భాష. 1.)

ఉత్పశ్యుఁడు. సం విణ. (అ.ఆ.అ.): చూ, మీఁదు చూచువాఁడు.

ఉత్పాటనము. సం. వి. అ. న. చూ, పెఱుకుట.

ఉత్పాటించు. సం. స. క్రి. పీఁకు చూ, పెఱుకు

ఉత్పాటితము. సం. విణ. (అ ఆ. అ.) పెఱుకఁబడినది: చూ, ఉన్మూలితము.

ఉత్పాతకాంశము. పా. షష్ట్యంశములు అఱువదింటిలో నొకటి: చూ, షష్ట్యంశములు

ఉత్పాతము. సం. వి అ. పుం. 1. దుశ్శకునము, తెలియక వచ్చునది. (అనఁగా ఆబాలవిద్వజ్జన ప్రసిద్ధమైన వస్తురూపమునకంటె భిన్నమైన వస్తురూపము. ఇది త్రివిధము.—దివ్యము, అంతరిక్షము, భౌమము అని.- దివ్యము:— అపూర్వగ్రహనక్షత్రములు పుట్టుట; అంతరిక్షము: —పరివేషము ఇంద్రధనుస్సును కలుగుట, కొఱవియుఁ పిడుగును పడుట; భౌమము—అపూర్వములైన చరాచర వస్తువులు కలుగుట. ఇవి దుఃఖరోగప్రదములు): చూ, అపశకునములు; (చూ, తోఁక చుక్క.); 2 మారణము చూ, మారి; 3. మారితెవులు: చూ, మార.

ఉత్పాత్తు. సం వి. ద్. పుం ఎనిమిది కాళ్ల మెకము చూ, శరభము. 1.

ఉత్పాదకము సం వి అ. పుం. 1.—పై.—; విణ 2. కలిగించునది: చూ, ప్రతిపాదకము 2

ఉత్పాదనము. సం. వి. అ. న. ఉపపాదనము: చూ, పుట్టించుట.

ఉత్పాదశయనము. సం. వి. అ పుం టిట్టిభము: చూ, లకుముకి.

ఉత్పాదిక సం. వి ఆ. స్త్రీ. గళశుండిక, అంగిటిముల్లు: చూ, రోగము. 1.

ఉత్పాదితము. సం. విణ. (అ ఆ. అ.) కలిగింపఁబడినది: చూ, సృష్టము. 1.

ఉత్పాదిల్లు. సం. అ. క్రి. ఆవతరించు, కలుగు. (పే. ఉత్పాదించు): చూ, పుట్టు. 2.

ఉత్పాద్యము. పా. ప్రసంగవశమున వచ్చినది, ప్రాసంగికము. పతాకాప్రకరీ భేదముచేఁ బ్రాసంగికము ద్వివిధము. దూరవ్యాపికథ పతాక; స్వల్పకాలనివృత్తమగుకథ ప్రకరి. మొత్తముమీఁద వస్తువు ప్రఖ్యాత, ఉత్పాద్య, మిశ్రములను ముత్తెఱంగుల నొప్పుచున్నది పురాణప్రసిద్ధము ప్రఖ్యాతము; కవికల్పిత ముత్పాద్యము; ప్రసిద్ధకథకుఁ గొంత కల్పితము చేర్చుట మిశ్రము.

ఉత్ఫుల్లము. సం. విణ (అ. ఆ. అ.) 1 పవర్గ ప్రథమముఖ్యము; 2 వికసినది, (వికసించిన పుష్పాదులు.): చూ. వ్యాకోచము

ఉత్పూతము. సం. విణ. (అ ఆ. అ) చక్కఁగా శుద్ధిచేయఁబడినది చూ. శుద్ధము 3.

ఉత్ప్రాసము సం. వి. అ. పుం. మర్మముదూఱి పొడిచినాడెడు పరిహాసము, నవ్వులోఁగూడిన పొడుపుమాట: చూ. ఉల్లసము.

ఉత్ప్రేక్ష. సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక అర్థాలంకారము. అప్రస్తుత వస్తువుయొక్క గుణము, క్రియ మొదలగువాని సంబంధముచేఁ బ్రస్తుత వస్తువును నప్రస్తుతముగా నెంచుట యుత్ప్రేక్షాలంకారము. ఈ యలంకారము నకు ధర్మము, అప్రసిద్ధము. ఉపమానమందుఁ బ్రసిద్ధము. దీనింబట్టియే ఈ రెండలంకారములకును భేదము ఇది వాచ్యమని, గమ్యమని, రెండు తెఱఁగుల నుండును తలంచెద, ఎంచెద, సత్యము, అదియో, అనునట్లు, ఇత్యాదులుత్ప్రేక్షావాచకములు. ఇవి గలిగియున్న యెడల వాచ్యోత్ప్రేక్ష లేనియెడల గమ్యోత్ప్రేక్ష. ఉదా.—ఆనాటి వెన్నెల రామకళ్యాణమహోత్సవ దర్శనసంజాతంబగు జనులయానందక్షీరసాగరమో యనునట్లు విలసిల్లె ఇచట "ఆనంద క్షీరసాగరము" తెల్లనై లోకము వ్యాపించుట యప్రసిద్ధము. కావున నుత్ప్రేక్షాలంకారము, ఇచట "క్షీరసాగరమో" అనుచో, "ఓ" అనునది యుత్ప్రేక్షావాచకము. కావున వాచ్యోత్ప్రేక్ష ఉదా.—అయ్యవసరంబున యువజనచారిణంబుల వేటాడ శంబరాంతకుండు మంజుల పంజరంబునఁ బెట్టి తెచ్చు కాంచనమయ మాయాకురంగియో యన సుభద్రా భద్రేభగమన మణివికార శిబికారూఢయై వచ్చె. ఇచట మన్మథుఁడు కురంగమును దీసికొనివచ్చుట యప్రసిద్ధముఁ గావున నుత్ప్రేక్షాలంకారము "కురంగియో" యనుచు "ఓ" యనునది యుత్ప్రేక్షావాచకము. ఉదా.—రాముండు వనంబునకేగుచోఁ దదరథసముద్ధత ధూళిపటంపరలు, ఆతనితో నేగు పౌరజనమనంబులు. ఇచట "మనములు" రామునితో నేగుట యప్రసిద్ధములు గావున నుత్ప్రేక్ష. 'మనంబులేమో' అను నుత్ప్రేక్షావాచకము లేనంగున నిది గమ్యోత్ప్రేక్ష (కొంద) ఉదాహరణములు.—

1. భూదేవి ధరించిన సముద్రమనెడు యొడ్డాణంబుననుండు రత్నపు మొలకయున్నట్లు రత్నగోపురంబుల నొప్పు ద్వారక విలసిల్లె, 2. ప్రాగ్దిక్కనునింతి లలాటంబున నొప్పుచున్న సిందూరపుతిలకంబన సూర్యుండుదయించె; 3. అమ్మాయాకురంగము రామునికడకేగి ఓరామా! తొల్లి నీచే నిహతుఁడబడియు మరల గడ్డిఁదినవచ్చితినని చెప్పుచున్నదియో యనఁ దృణాంకురములమేయసాగెను; 4 అట్టి వర్షాకాలంబునఁదొలి దొలివానచేఁ బుడమినుండి యావిరి యొండవేఁడిమిఁబోవ నిట్టూర్పుపొవలన నెగసె; 5. ఆకాశమను నేనుఁగునుసూర్యుఁడనుమావటీఁడస్త్రాద్రిపై వలలవైచిన నెతఁగుడిచి క్రిక్కిఁనరక్తమో యనునట్లు సాంధ్యరాగమొలసె; 6. సముద్రుండు తన్ను మధింపఁగడఁగు మందరముపై

గోపముచే వీచీబాహువులనడంచఁదొడంగెను; 7 అపుడు ముకుళించుచున్న కలువపొదం జూచి నవ్వుచున్నదో యనఁ బద్మినివికసించె; 8. ఆరాముని కళ్యాణోత్సవముఁ జూచుటకు గగనలక్ష్మి కోటానకోటులు కన్నులందాల్చెనో యన రిక్కలు పిక్కటిల్లె; 9. ఆ రేయిఁ జీఁకటులెల్లవేళల భవిష్యద్రావణ కాంతాదుఃఖపుంజంబులు నాగ్రమ్ముకొనియె. 10. దశరథుఁడట్లు కైకమాటలకు లోనై చింతించుచుండ నిట్టి యధర్మము నవలోకింప సమర్థుఁడుగాక తద్వంశంబునకుం గూటస్థుండగు సహస్రకరుం డస్తాద్రిచాటునకుం జనె; 11. అప్పురిగోపురముల స్వర్గంబునంగల దేవగృహంబులుమనతోఁ దుల్యంబులగునా యని చూడ నిక్కులుసాచెనో యన మిన్నంటెడిశిఖరంబులతో నొప్పుచుండెను; 12. ఆరాజు కీర్తి యనెడు స్వర్వాహిని నాగలోకంబునకుంజని యందిఱుకటగుటచే నిలువనెలవలనడమి మగిడివచ్చుచోఁ బొడమిన నీటిబుడగలో యన నప్పురిసౌధంబులుల్లసిల్లె; 13 అవ్వేళ సహస్రభానుండు తన కిరణహస్తంబుల నప్పురిమేడలపైఁ గలుగురతనంబుల నపహరించు తలంపునో యన జాలాంతరాళంబుల, లోనికిం జొనిపె; 14. రిక్కలను దూటులనొప్పు నింగిజల్లెడనుండి జాఱుపిండి యనునట్లు వెన్నెల నలుదెసల నలముకొనియె. (స్వతస్సిద్ధమైన గుణమును హేత్వంతర సంబంధముచేతఁ దాదాత్మ్యము కల్పించుట. ఇందు 56 రకములని మొత్తముమీఁదఁ దొంబదియాఱని చెప్పుదురు. వస్తు, హేతు, ఫలముల భేదముచే నేర్పడుచున్నవి. ఉ॥ నీముఖసామ్యముగోరిసుమీ పద్మము నీటనిల్చి తపించుచున్నది.); 2. అనవధానత, ఏమఱుపాటు: చూ, ప్రమాదము; 3. హెచ్చరికలేమి. (ఉత్ప్రేక్షము)

ఉత్ప్రేక్షించు. సం. స. క్రి. ఉత్ప్రేక్ష కలుగఁజెప్పు.

ఉత్ఫుల్లకము. సం. వి. అ. న. 1. ఒకానొక రతిబంధము. చూ, రతిబంధము, అం. 2 ఉత్తానకరణబంధములు నలుబది యొకటింటిలో నొకటి: చూ, ఉత్తానకరణ బంధములు. (ఉత్ఫుల్లము)

ఉత్ఫుల్లము. సం. విశే. (అ. ఆ. అ.) 1: చూ, రూ-ఉత్ఫుల్లకము. 1; 2. బలిసినది: చూ, స్థూలము. 1; 3. సంగీత గమక భేదము: చూ, స్వరము. 2; 4. అతిశయమైనది: చూ, హేరాళము; అం. 5. ఉత్తానకరణబంధములునలుబది యొకటింటిలో నొకటి: చూ, ఉత్తానకరణ బంధములు. (రూ-ఉత్ఫుల్లకము.)

ఉత్వసంధి. పా సంధిదోషములు పదునాలుగింటిలో నొకటి ఉ. రాముఁడు + అనుబాలకుఁడు. దీనిని రాముఁడనుబాలకుఁడని వ్రాయవలయునే కాని రాముఁడు అనుబాలకుఁడని కాని, రాముఁడు యనుబాలకుఁడని కాని వ్రాయరాదు చూడు. సంధి సూ. 10. అట్లయ్యు నన్యదేశపదముల యదార్థస్వరూపముఁ దెలుపవలసినచోటుల సంధి కలుపక వ్రాయవచ్చును ఉదా — "గ్రీన్లాండ్." అనుదేశమనియు గ్రీన్లాండను దేశమనియు వ్రాయవచ్చును గాని గ్రీన్లాండుయను దేశమని వ్రాయరాదు. ఇట్లే "రాబర్ట్స్" అనునాతఁడు "క్రికెట్" అనునాటలోనైనవి. సంధి. సూ. 84. చెప్పిన గ్రీన్లాండ్డని వ్రాయరాదు. తెనుఁగున నను స్వరమునకు ద్విత్వము పరముగ నుండదు. అంమ్మ, అంన్న, తెండ్లి, కంన్నులోనయినవి యసాధువులు. అన్యదేశ్య శబ్దముల కడపటివాల్లునకు ననుకరణము పరమైనప్పుడు ద్విత్వమీకుందుచే కొన్నియెడల శ్రీవ్యము, కాసబియాంక-క్రిస్ యానిటి, అబ్బె

యిట్టి శబ్దముల కచ్చు పరమైనప్పుడు యడాగమము వచ్చుటే బాగు.

ఉత్సంగము. సం. వి అ. పుం. 1. ఒడి, తొడపైభాగము: చూ, క్రోడము; 2. ఊరువు, తొడ: చూ, సక్థి; 3 అభినయహస్త విశేషము. వ్రేళ్ళు సాచిపెట్టిన రెండుచేతులకు మణికట్లయందుఁగూర్చి యోమ్మగఁ బుట్టినది చూ, వ్యంజకము. 1; 4. సంయుతహస్తములు ముప్పది రెండింటిలో నొకటి: చూ, సంయుతహస్తములు.

ఉత్సన్నము. సం. విశే. (అ. ఆ అ) 1. పెల్లగింపఁబడినది: చూ, ఉన్మూలితము; 2. పైకెత్తఁబడినది: చూ, ఉత్సాదితము.

ఉత్సము. సం. వి. అ. పుం. 1 కొండయూట: చూ, సెలయూట; 2 = ఉచ్చే: చూ, మాత్రము.

ఉత్సర్గము. సం. వి. అ. ఉ. పుం 1. త్యాగము: చూ, వితరణము; 2. విడుపు: చూ, విమోచనము; 3. కీడు: చూ, విపత్తు; 4 న్యాయము, పాడి: చూ, సత్యము 1; 5 పోలిక: చూ, సమానము; 6. నిడుపు:చూ, పొడవు.2; అం. 7. దానపంచకములో నొకటి: చూ, దానపంచకము.

ఉత్సర్జనము. సం. వి. అ. న. 1. త్యాగము:చూ, వితరణము; 2. విడుపు. చూ, విమోచనము; 3. నిడుపు: చూ, పొడవు. 3.

ఉత్సర్జించు. సం. స. క్రి. త్యజించు: చూ, విసర్జించు.

ఉత్సర్జితము. సం. విశే. (అ. ఆ. అ.) విడువఁబడినది: చూ, హీనము. 3.

ఉత్సవము. సం వి. అ. పుం. 1 వివాహము, సంక్రాంతి, జాతరలోనగు పండుగలు: చూ, పండుగ. 2; 2. కోరికలు కొనసాగుట: చూ, సిద్ధి. 1; 3. గర్వము: చూ, హంకారము; 4. కోపము: చూ, కోపము; అం. 5. జన్యతాళములు తొంబదియాఱింటిలో నొకటి చూ, జన్యతాళములు.

ఉత్సహించు. సం. అ. క్రి ఆసక్తిఁజెందు: చూ, యత్నించు.

ఉత్సాదనము సం వి. అ. న. 1. నూనె పిండును పోఁగొట్టెడి వస్తువు. చూ, నలుఁగుఁబిండి; 2 పొసుపుమాట: చూ, మాట 1; 3 పెల్లగించుట అగలుచుట; 4 వ్రాయుట: చూ, వ్రాఁత; 5:చూ, పైకెత్తుట; 6. పెండ్లి:చూ, వివాహము; 7. తిగేటము *: చూ, లొద్దుగు.

ఉత్సాదించు. సం. స. క్రి. 1. పెల్లగించు:చూ, పెరిల్లు; 2. పైకెత్తు: చూ, మీఁదికెత్తు

ఉత్సాదితము. సం విశే. (అ. ఆ. అ) 1. నలుఁగుపెట్టఁబడినది; 2 పెల్లగింపఁబడినది చూ, ఉన్మూలితము, 3. పైకెత్తఁబడినది: ఉత్సన్నము, ఉత్సాదితము, ఉన్మిలితము.

ఉత్సారణము. సం వి అ. న. 1. కదలిక:చూ, చలనము. 1; 2. కదలించుట —పై.—

ఉత్సారించు సం. స. క్రి. ఆదరించు : చూ, కదలుచు

ఉత్సారితము. సం విశే. (అ. ఆ. అ.) కదలింపఁబడినది: చూ, ప్రేంఖితము

ఉత్సాహ. పా.ఒకానొకవృత్తము.ఇంగొక్క-కృ-పాదమునందేడు సూర్యగణములును నొకగురువును గలిగి యైదవగణాద్యక్షరము యతిగాఁగల వృత్తము. "శ్రీమనోహరుండు సకల-సేవ్యమానుఁడీశుఁడా.") : చూ, వృత్తము. 1 (ఉత్సాహము)

ఉత్సాహజ సం. వి ఆ. స్త్రీ మూఁడు శక్తులచేఁబుట్టిన మంచి పరాక్రమముతోఁగూడుకొనిన ఉత్సాహశక్తి. (శక్తులు=ప్రభుమంత్ర ఉత్సాహములు.)

ఉత్సాహము. సం. వి. అ. పుం. 1. గొప్పపని చేయుటకై యుద్యోగము: చూ, యత్నము; 2. అభీశువు, పగ్గము: చూ, సూత్రము. 1; 3. ప్రస్తి: చూ, మంగళసూత్రము; 4. అనుమోదము: చూ, సంతోషము, 5. వీరరసము యొక్క స్థాయీభావము; రసస్థాయీభావములు తొమ్మిదింటిలో నొకటి: చూ, రసస్థాయీభావములు; 6. శక్తులు మూఁడింటిలో నొకటి: చూ, శక్తులు; (ఉత్సాహశక్తి); 7 : చూ, ఉత్సాహ

ఉత్సాహవర్ధనము. సం. వి అ. పుం. వీరరసము: చూ, ఉత్సాహము 5.

ఉత్సాహశక్తి. అం 1 శక్తిత్రయములో నొకటి చూ, త్రయము; 2. విగ్రహము లిరువదింటిలో నొకటి: చూ, విగ్రహములు

ఉత్సాహసిద్ధి. అం. సిద్ధిత్రయములో నొకటి: చూ, త్రయము.

ఉత్సాహించు. సం. అ. క్రి. అంగవించు "శా. మరుత్తైత్రింబొల్చు హుతాశునిం గుశుఁడుత్సాహించె సోదర్యతోన్." జై. 6, ఆ. 146· చూ, యత్నించు.

ఉత్సిక్తము. సం. విణ (అ. ఆ అ.) 1 అతిశయించినది: చూ, హేరాళము; 2. గర్వించినది: చూ, బిఱ్ఱు 9; 3. పొంగినది; 4 ప్రోక్షింపఁబడినది: చూ, ప్రోక్షితము. 1.

ఉత్సిక్తుఁడు. సం. విణ (అ. ఆ. అ.) అహంకారి: చూ, పొగరుఁబోతు

ఉత్సుకత్వము. సం. వి. అ న. 1. ప్రియస్మరణాదులచేఁ గాలవిళంబము నోర్వలేమి, తన యిష్టవస్తు ప్రాప్తియందలి కాలవిళంబము నోర్వఁజాలక తహతహపడుట: (చూ, అ. (4) అర్థము.): చూ, ఔత్సుక్యము, 2 వ్యభిచారీభావ భేదముల ముప్పదిమూఁడింటిలో నొకటి, (చూ, రసములు.): చూ, సంచారీభావములు. "శరదుత్సవమందు వచ్చిపోయినది మొదలాయను రామలక్ష్మణులు లంక కెప్పుడరుదెంతురు? రావణుంబరిమార్చుట యెప్పుడు? నామనఃప్రియుని యాననంబెప్పుడు విలోకించెదనని గడియలు వెడలించుచుండె."

ఉత్సుకము. వా. ఒకానొక వృత్తము. ఇందొక్కొక్కపాదమునందు రెండు భగణములు నొక రగణము గలిగి తొమ్మిదవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా.—"వాసవముఖ్యసుస్తుతా, దాసమనోంబుజ మిత్రా, వాసిన భోగములొంగనీ, భాసిలునుత్సుక వృత్తముల్."

ఉత్సుకుఁడు. సం విణ. (అ ఆ అ) ఇష్టమైన కార్యమునందు ఉద్యోగించినవాఁడు.

ఉత్సృష్టము. సం. విణ. (అ.ఆ.అ.) 1. ఇవ్వఁబడినది: చూ, దత్తము; 2. విడువఁబడినది: చూ, హీనము. 3.

ఉత్సేకము సం. వి. అ పుం. 1. అతిశయము: చూ, హెచ్చు. 2, 2. గర్వము: చూ, అహంకారము; 3. అనుమోదము: చూ, సంతోషము; 4. నీళ్లు చిలుకరించుట: చూ, ప్రోక్షణము.

ఉత్సేకించు. సం. అ. క్రి 1 అతిశయించు: చూ, ముమ్మరించు; 2 గర్వించు: చూ, హంకరించు; 3 సంతోషించు: చూ, సంతోషించు; స. క్రి. 4 చల్లు: చూ, ప్రోక్షించు.

ఉత్సేధము సం. వి. అ. న. 1. అంగము: చూ, శరీరము; పుం,న. 2. దీర్ఘము: చూ, పొడవు.2.

ఉదంకము. సం. వి.అ. పుం. 1. కుతపము: చూ, సిద్దె; 2. నీరులేనిది.

ఉదంకుడు. సం వి. అ. పుం. ఉదంకుఁడను ముని: చూ, ముని. 1.

ఉదంచనము. సం. వి. అ. న. 1. శరావము,

మూఁకుఁడు: చూ, పాత్రము. 6; 2. పైకి వైచుట.

ఉదంచితము. సం. విశే. (అ. అ. అ.) విజృంభించినది: చూ, పానీతము. 1; 2. పైకి వైవఁబడినది: ఉత్క్షిప్తము;

ఉదంతము. సం. వి. అ. పుం. తొల్లింటికత, అట్టుపుట్టానవాలు: చూ, సమాచారము. 2.

ఉదంతిక. సం. వి. ఆ. స్త్రీ. తనివి: చూ, తృప్తి.

ఉదంతుఁడు. సం. వి. అ. పుం. 1. అభిజాతుఁడు, మంచివాఁడు: చూ, సజ్జనుఁడు; 2. ఆపణికుఁడు: చూ, వణిజుఁడు.

ఉదకి. దే. వి. రూ-ఉతకి. చూ, జోలుపూను

ఉదకము. సం. వి. అ. న. 1. జలము: చూ, నీరు. 1; 2. అష్టాపది *: చూ, మల్లె 1, 3. కలువ: చూ, పద్మము. 1; 4. పూర్వాషాఢ: చూ, భగము 12; అం 5. పంచామృతములలో నొకటి: చూ, పంచామృత ములు.

ఉదకసాత్. సం. అవ్య. అంతా జలమవుచున్నది: ఉదకి.

ఉదకి. సం. అవ్య. 1 — పై. —; ఈ. స్త్రీ. 2. బచ్చలి (కన్న-బసళె) *. చూ, బచ్చలి.

ఉదకీర్యము. సం. వి. అ. పుం. కానుగు, కరంజము*: చూ, కాదఘ్నము.

ఉదక్తము. సం. విశే. (అ. ఆ. అ.) చేదఁబడినది.

ఉదక్య. సం. వి. ఆ. స్త్రీ. ఋతుమతి: చూ, రజస్వల (చూ, ఋతుమతి.)

ఉదగ్రదంతుఁడు. సం. వి. న్. పుం. దంతురుఁడు: చూ, మిడిపండ్లవాఁడు.

ఉదగ్రము. సం. విశే. (అ. ఆ. అ.) 1. పొడవైనది: చూ, పొడవు. 2; 2. భయంకరమైనది: చూ, భయంకరము.

ఉదగ్భవుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఉత్తరదిక్కునఁ బుట్టినవాఁడు.

ఉదజని. పా. (హైడ్రొజను.) దాని సజ్జీకరణము: ఇది ప్రాణవాయువుతోఁ గూడి నీటియందు దొరకును. ఇది అసంయోగస్థితియందు అతి స్వల్పముగ దొరకును. సంయోగస్థితియందు జలమునందును, ఆమ్లములయందును, వృక్షములయందును, జంతువులందును గలదు. దీనిని నీటినుండి సులభముగ విడదీయవచ్చును. (1) జలమునందు విద్యుత్ప్రవాహమును పంపిన యెడల ప్రాణవాయువు, ఉదజనియు, వేరువేరుగా వచ్చును. (2) జలమునందు సోడియపు ముక్కను వైచినయెడల, నది జలముమీఁద నిలుచుటు పరుగెత్తుచు, జలమునందలి ప్రాణవాయువుతో గలసి, సోడియామ్లజనిదమై, తరువాత జలముతో సంయోగమును పొంది, సోడియక్షారమగును. అప్పుడు, జలమునుండి విడదీయఁబడిన ఉదజని పైకివచ్చును. సోడియము సదా కదలుచుండుటచేత అట్లు వచ్చు ఉదజనిని ప్రోగుజేయుట కష్టమయినను, సోడియమును ఒకచోట నుండునట్లుచేసి నీరు నింపిన పాత్రమ దానిమీఁద బోర్లించిన యెడల, ఆపాత్ర నిండుగా ఉదజనిని నింపవచ్చును. సోడియమును పాదరసముతో మిశ్రము చేసి, దానిని యీ కార్యమున కుపయోగింతురు. (3) ఆమ్లములనుండి యుదజనిని వేరుచేయు విధమే శ్రేష్ఠతరము.

ఉదజము. సం. వి. అ. పుం. 1. పసులఁదోలుట; విశే 2. నీటఁబుట్టినది.

ఉదధి. సం. వి. ఇ. పుం. 1. కడలి: చూ, సముద్రము; 2. మ్రోయమగఁడు: చూ, సూర్యుఁడు.

ఉదధిశమి. సం. వి. ఈ. స్త్రీ. తెల్లఅగిస *: చూ, శుకనాశము.

ఉదధీమలము. సం. వి. అ. పుం. సముద్రపు

నురుగు (కన్య- సముద్రిదనూర.) *: చూ, సాగరఫేనిలము.

ఉదధీరము సం. వి. అ న లోహవిశేషము, వంగము, తగరము: చూ, లోహము. 1.

ఉదన్య. సం. వి. ఆ స్త్రీ. దప్పిక: చూ, పిపాస.

ఉదన్వంతము. సం. వి. ల్ పుం. కడలి: చూ, సముద్రము.

ఉదపక్వము. సం. వి. అ. పుం. వానకుడుము: చూ, భక్ష్యము.

ఉదపానము. సం. వి. అ. పుం, -. నూపము. చూ, నుయ్యి.

ఉదబంధని. సం. వి. ఈ. స్త్రీ. పాతాళగరుడ*: చూ, వత్సాదని

ఉదయగిరి, శా. (మ. రా. శ్రీ. మల్లంపల్లి సోమశేఖర శర్మగారు.) రేచర్ల గుగ్రసకుం బ్రిథానియైన రాజనాయకుండిట్లు కీర్తింపంబడి యున్నాడు. "కులతిలకుండు వసుధామగ। జలధిసుధాకరుండ శేషజనమితః రితుం। డలఘుండు రిపుతరుదావా। నలుండనంగా బర 7 రాజనాయకుండుర్విన్." ఈతని విజయములు పైనుడివిన శాసనమున ఇట్లు వర్ణితములైనవి. "బొక్కరలోని వీరభటావలి వధంచిగోధుమతాతితలవెంచి ఉదగిరి సాధించిపడిరాయ, నిండోలి దక్షారామ భీమేశ్వర దేవరకక్షుయ, దీపంబులు నిల్పె........." బొక్కగఅనునది గంజాంజిల్లా అస్కాతాలూకాలోని బొక్కరయని శాసనపరిష్కర్తలు వ్రాసియున్నారు వారు ఉదయగిరి రూపాంతరముగనున్న ఉదగిరిని నెల్లూరు మండలములోని ఉదయగిరిగ గుర్తించియున్నారు. కాని యది పొరపాటుగు నేమో ? ఇదికూడ విశాఖపట్టణమండలములోనిది గాని, గంజాం మండలములోనిది గాని యగునని నాయూహ. ఉత్తరమున కళింగ జైత్రయాత్రకువెళ్ళి బొక్కరను, ఉదయగిరిని జయించి తిరిగి ద్రాక్షారామమువచ్చి. భీమేశ్వరునికి అక్షయదీపంబులు నిల్పి, రాజనాయకుండు పిదప ఓరుగంటికి మరలిపోయెననుటయే సమంజసముగ గన్పట్టుచున్నది కళింగ. 381. పొంగటు; (శ్రీయుత రాళ్ళ బండి సుబ్బారావు గారు ఎం. ఎ ఎల్. టి) నైసర్గికస్వరూపము. ఈతూర్పు కనుమలయందు 1000 మొ 5000 అడుగులు ఎత్తువఱకుగల మహేంద్రగిరి, మలయగిరి, ఖండగిరి, ఉదయగిరి మొదలుగాగల గిరిశిఖరములున్న......లోయలున్న గలవు. కళింగ. 10. పొంగటు,(మ. రా. శ్రీ. కుంపూరి ఈశ్వరదత్తుగారు. బి. యె.) "సీ ఉదయాద్రి వేగ నసూర్యగతి సాధించె – వినుకొండమాట మాత్రి సెహరించె......" కళింగ. 367 పొంగటు; క్రీ.శ 1514 సంవత్సరాంతమున శ్రీకృష్ణదేవరాయలు నెల్లూరుజిల్లాలోని ఉదయగిరికోటను పట్టుకొనెను. ఉదయగిరి కళింగ రాజ్యములోనిది...ఉదయగిరికోటను బట్టుకొని...కట్టించెను. ఉదయగిరి కోటను సాధించినతరువాత శ్రీకృష్ణరాయలు తిరుపతికిబోయి తనయిష్టదైవమైన శ్రీవేంకటేశ్వరుని దర్శించి యద్దేవునకు గనకాభిషేకముం గావించి 30,000 మాడలును, బంగారునగలు కంకణములును కానుకగా సమర్పించెను. కళింగ. 364. పొరటు; (శ్రీమాన్ కిళాంబి రాఘవాచార్యులుగారు. ఎం. ఎ, బి. ఎల్.) ఉదయగిరియందలి జైన రాజగు ఖరవేల మహామేఘవాహనుని ప్రాకృతశాసనమున నందరాజులు త్రవ్వించిన కాలువలను ఖరవేలుండు మరమ్మతు చేయించినటుల వ్రాయంబడియున్నది: కళింగ 244. పొరటు; (శ్రీయుత రాళ్ళబండి సుబ్బారావు

గారు ఎం. ఎ ఎల్. టి.) బుద్ధుఁడుపదేశిం చిన స్థలములందు 10 అశోకవనములుండెను. దేశముయొక్క నైఋతి దిక్కున నొకకొండ మీఁద పుష్పగిరి మఠమొకటుండెను..... ఈకొండఉదయగిరిఖండగిరి కొండ కావచ్చును. కళింగ. 508. పొరట; గజపతుల రాజ్యము ఉదయగిరివఱకు వ్యాపించి యుండెననియు, తెలుపఁబడినది. కళింగ. 652. పొరట.

ఉదయగిరిగుహలు. శా. (శ్రీయుత రాళ్ళ బండి సుబ్బారావుగారు. ఎం. ఎ., ఎల్. టి.) ఈ ఉదయగిరి ఖండగిరి గుహలు గుహాలయములు, గుహాశిల్పములు, శాసనములు జైనమతమున కళింగమున క్రీ పూ. నాల్గవ శతాబ్దమునుండి క్రీ శ. 14 శతాబ్దమువఱకు ప్రబలియుండె నని నిదర్శనమిచ్చుచున్నవి. కళింగ 456 పుట.

ఉదయత్రయము. అం. ఇదియె త్రివర్గము.— క్షయము, స్థానము, వృద్ధి. (3). (చూ, త్రయము.)

ఉదయనుఁడు. శా. 1. నాగార్జునుని గ్రంథముల లో 'సుహృల్లేఖ' యను పద్యకావ్యము కడు మనోహరమును సుప్రసిద్ధమునై యున్నది ఈ కావ్యమును తనపోషకుఁడును శాతవాహన వంశీయుఁడునగు ఉదయనునికొఱకు నాగార్జునుఁడు రచించెనని టిబెటు చరిత్రకారుఁడైన తారానాథుఁడు తెలుపుచున్నాఁడు భా వెం. కృ. ప్రాంచీనాంధ్రదేశము. 47 పుట; టిబెటుదేశ గ్రంథములందు నాగార్జునికి మిత్రుఁడైన శాతవాహనుఁడు అంతివాహనుఁ డనియు ఉదయనుఁడనియు ఉత్రాయనుఁడ నియు వివిధములుగఁ జేర్కొనఁబడియున్నాఁ డు......భా. వెం. కృ. ప్రాచీనాంధ్ర దేశము. 52 పుట; సం. వి అ పుం. 2. వత్సరాజు: చూ, రాజు 1; 3. అగస్త్యుఁడు: చూ, ముని. 1.

ఉదయమార్తాండరసము. పా. శుద్ధిచేసినవి — 1 తు-నాభి, 3 తు-నేపాళములు, 4 తు-ఇంగిలీకము, 2 తు-పొంగించిన వెలిగారము ఈ వస్తువులు కల్వమునవైచి మూఁడు దినములు నిమ్మపండ్ల రసమునను, మూఁడుదినములు అల్లపురసమునను లెస్సగా మర్దించినయెడల మైనపక్వమగును దీనిని గాజుసీసాలోఁ బెట్టి సెనగగింజంత మాత్రతీసికొని పొంగించిన అల్లపురసము అనుపానముతో కలిపి తెల్లవారు జామున పుచ్చుకొనిన విరేచనములు అగును. మజ్జిగ అన్నము తినిన విరేచనములు కట్టును.

ఉదయము. సం వి. అ. పుం. 1. ఉదయపర్వతము: చూ, పర్వతము; 2. జననము: చూ, పుట్టుక; 3 దీర్ఘము: చూ, పొడవు. 2; 4. ఔన్నత్యము, ఎత్తు: చూ, పొడవు. 2; 5. సుగభి: చూ, సుగంధము; 6. కషాయము: చూ, రసము. 5, 7. అతిశయము: చూ, హెచ్చు. 2, 8. తొలుసంజె: చూ, సూర్యోదయము; అం. 9. కాలములు మూఁడింటిలో నొకటి: చూ, కాలములు. (చూ, త్రయము)

ఉదయాదిత్యుఁడు. శా 16 దేవేంద్రవర్మ కంబకాయశాసనము. (మ. రా. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు) ఈశాసనమున మూఁడు రాగిరేకులు గలవు...కళింగనగరము రాజధానిగా పరిపాలించుచుండిన గంగామలకులతిలకుఁడగు శ్రీ దేవేంద్రవర్మ "దంతిపురము"న నుండఁగా ఆ రాజుయొక్క విజయరాజ్యము "సకాబ్దసహస్రైక సతత్రయాధిక" మని చెప్పఁబడ్డ కాలమున ఆ రాజుయొక్క మహామండలికుఁడును, కదంబకుల తిలకుఁడును అగు శ్రీధర్మఖేడి పుత్రుఁడు మహామండలికుఁడైన ఉదయాదిత్యుఁడు "కేవనిజి" గ్రామమును "అదాటుభట" ప్రవేశ్యమును, ఆచంద్రార్కస్థాయిగా ఉదకపూర్వకముగ దానముచేసి

అందొకభాగమును వృద్ధపురుష్ఁడైన రేవన నాయకుని కుమారుఁడు నారాయణనాయకుని కిని, ఇంకొక భాగమును "అయితయసోను యాదు" [?] "ఈజన" కునికి నొసంగెను. ఇదియే శాసనభావమునుబట్టి నే గ్రహించెకొగలిగిన విషయము. కళింగదేశ చరిత్రానుబంధము 79.పుట; (శ్రీయుత రాళ్లబండి సుబ్బారావు గారు. ఎం. ఎ.,ఎల్.టి.) ఉదయాదిత్యుఁడు శక. సం॥ 1103 లేక క్రీస్తు సం॥ 1181నాటి వాఁడు. కళింగ 533 పుట.

ఉదయాద్రి. సం. వి. ఇ. పుం. తూరుపుఁగొండ. "క ఉదయాద్రికిఁ బైనుండెకు, సదయుని మదినిల్పిచూడ శక్యముగాఁగాఁ, గుదురుపడు జపృనిలిపిన." వేమన. 515: చూ, పర్వతము.

ఉదయించు. సం. అ. క్రి 1 జనిపించు: చూ, స్ఫురించు. 2; 2. జన్మించు: చూ, పుట్టు. 2; 3. సూర్యోదయమగు

ఉదరంభరి. సం. విశే. ఇ. ఆత్మంభరి: చూ, పొట్టకూటివాఁడు.

ఉదరకోశులు. పా (మాన్సెపియులు.), ఏకద్వారులు (మానోట్రిమ్సు) అను జీవులనుండి పుట్టినవి. వీనినుండియే కోఁతులుపుట్టినవి కంగారుమృగము, ఒపోసము వీనిపోలిన జంతువులు. ఈ ఉదరకోశులయొక్క క్రిందిదవుడల శిలామయరూపములు త్రియాశికపారయందు దొరికినవి. (చిం.దీ. పరిణామవాదము. 4. పొరట.)

ఉదరత్రాణము. సం. వి. అ. న. కవచభేదము: చూ, బొందడము.

ఉదరథి. సం. వి. ఇ. పుం. 1 కడలి: చూ, సముద్రము; 2. సోయమగఁడు: చూ, సూర్యుఁడు.

ఉదరము. సం. వి. అ. న. 1. కడుపు, పొట్ట: చూ, భూర్ణము. 1; 2. గర్భము, పిండము తోఁగూడిన కడుపు: చూ, భ్రూణము. 1; 3. జేగడము: చూ, యుద్ధము.

ఉదరాగ్ని. అం. చతుర్విధాగ్నులలో నొకటి: (చూ, అగ్నులు): చూ, చతుష్టయము.

ఉదరామయము. సం. వి. అ పుం. ఆమరోగము: చూ, రోగము. 1.

ఉదరావర్తము. సం. వి. అ. పుం. అత్తమామలను జంపెడి లక్షణములుగల కన్యకయొక్క గుఱుతు, మామను చంపుదాని కుండునట్టి గుఱుతు: చూ, లక్షణము. 1.

ఉదరావర్తి. అం. అశుభావర్తములలో నొకటి: చూ, అశుభావర్తములు.

ఉదరిపడు. ద్వ. అ. క్రి. ఉలికిపడు. "గీ. ఉదరపడి మేలుకని కన్నులువిద విచ్చి." హరి. ఉ. 7, ఆ. 98: చూ, వణఁకు 2.

ఉదరిపాటు. ద్వ. వి. 1. ఉస్సట్టుండి."ద్వి. ఉదరిపాటునఁ దదంకోపరినుండి." విష్ణు. పూ. 1. ఆ: చూ, డబ్బాటు; 2: చూ, ఉలికిపాటు. "ఎ. గీ. అతని యాకారమునుజూచి యదరి బెదరి, చెదరిపదములు తడఁబడనుదరిపాటు, గదుర." ఉ, రా. 3, ఆ 347.

ఉదరు. దే. అ. క్రి. అదరు. "సీ. ఉదరికేళ్లంటి కేకు మగక్రిసరులతో బిలగతాహులు కింక వెలికిసెగయ." హరి. పూ. 7, ఆ. 177: చూ, సలించు.

ఉదర్కము. సం. వి. అ. పుం. 1. భవిష్యత్కాలము: చూ, రాఁగలతఱి; 2. భవిష్యత్ఫలము: చూ, రాఁగలపంట; 3. ఉమెత్తముల్లు: చూ, మదనకంటకము; 4. ఉమ్మెత్త (కన్న-ఉమ్మత్తె.) *: చూ, హాలాపువ్వము.

ఉదర్చి. సం. వి. స్. పుం. 1. అగ్ని: చూ, నిప్పు; 2. ఉదర్చి యను దేవత; విశే. 3. విశేషకాంతిగలది: చూ, విరాజమానము; 4. వైశేగయొయమంతులుగలది.

ఉదర్థి. సం. వి. ఇ. పుం. ఎద్దు: చూ, వృషభము. 1.

ఉదవసితము. సం. వి. అ. న. ఇల్లు: చూ, గృహము. 1.

ఉదశ్విత్తు. సం. వి. త్. న రూ-ఉదస్విత్తు. సగము నీళ్లు చేర్చిన మజ్జిగ: చూ, మజ్జిగ.

ఉదస్తము. సం. విణ. (అ. ఆ. అ.) ఎత్తఁబడ్డది: ఉత్క్షిప్తము, ఉద్యతము, ఉద్ఘూర్ణము.

ఉదస్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) తొలఁగింపఁబడినవాఁడు: చూ, విసర్జనీయుఁడు.

ఉదస్విత్తు. సం. వి. త్. న: చూ, రూ-ఉదశ్విత్తు.

ఉదాకరము. సం వి. అ. పుం. కడలి: చూ, సముద్రము.

ఉదాత్తము. సం. వి. అ. పుం. 1. ఊర్ధ్వస్వరము, తాల్వోష్ఠాది సంయోగమువలన నూర్ధ్వభాగమునందుచ్చరించు అచ్చు, వేదమునందలి స్వరవిశేషము: (చూ, అనుదాత్తము. 2): చూ, స్వరము. 2; 2. త్రిస్వరము (ఉదాత్త, అనుదాత్త, స్వరితము) లలో నొకటి, వేదస్వరములు మూఁడింటిలో నొకటి: (చూ, త్రియము): చూ, వేదస్వరములు; 3. ఉదాత్తాలంకారము. అన్యోపలక్షణశ్లాఘ్యచరిత్రవర్ణనము. ఉదా.—శివార్జునులు పోరాడిన శాసనమిదే సుమీ.": చూ, అలంకారము. 3; విణ. 4. మనోహరమైనది: చూ, హృద్యము; 5. అధికమైనది: చూ, హేరాళము; 6. ఇష్టము: చూ, హృద్యము.

ఉదాత్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. అధికుఁడు: చూ, హేమాహేములు; 2. పురుషార్థములయందధికేచ్ఛగలవాఁడు: చూ, ఉదీర్ణుఁడు; 3 దయగలవాఁడు చూ, దయాళువు; 4. ఇచ్చువాఁడు: చూ, దాత; 5. అలంకృతుఁడు: చూ, భూషితుఁడు.

ఉదానము. సం. వి. అ పుం. 1. పంచప్రాణములలో నొకటియగు కంఠమునందుండునట్టి వాయువు: (చూ, పంచకము): చూ, వాయువు, 2. ప్రాణము లయిదింటిలో నొకటి: చూ, ప్రాణములు; 3. పాము, ఆదిశేషుని వనమఁశు: చూ, సర్పము; 4. నాభి: చూ, బొడ్డు; 5. ఉదానమను ఏనుఁగు: చూ, హస్తి; 6. నమ్మిక: చూ, విశ్వాసము; 7. కడుపునందలి సుడి, ఉదరావర్తము: చూ, లక్షణము. 1.

ఉదారత్వము. సం. వి. అ. న. ఔదార్యము: చూ, మహాత్త్వము.

ఉదారము. సం. వి. అ. పుం. 1. ఊఁదగలను వడ్లు చూ, ధాన్యము; 2 తఱి: చూ, సమయము. 1; విణ 3 అధికమైనది: చూ, హేరాళము.

ఉదారుఁడు. సం. విణ. (అ. ఆ అ) 1. ఈవిచేతప్రసిద్ధుఁడు, వదాన్యుఁడు, ఇచ్చువాఁడు: చూ, దాత; 2. అధికుఁడు: చూ, హేమాహేములు; 3. మంచివాఁడు: చూ, సజ్జనుఁడు; 4. పురుషార్థములయందధికేచ్ఛగలవాఁడు: చూ, ఉదీర్ణుఁడు; 5. కుటిలము గాక చక్కనైన మనస్సుగలవాఁడు: చూ, సరళుఁడు; 6. బలిమికాఁడు: చూ, లావరి.

ఉదాసము. సం. వి. అ. పుం. ఆసక్తి: చూ, వాంఛ.

ఉదాసించు. సం స. క్రి. అనాదరించు: చూ, తిరస్కరించు.

ఉదాసీనుఁడు. సం. వి. అ. పుం. 1. దండెత్తిపోవువానికి మిత్రుఁడగు వాని దేశమునకు నావలి దేశపు రాజు ఉదాసీనుఁడు అనఁగా శత్రుమిత్రదేశములకు మీఁద నుపకారాపకారములు చేయక యూరకుండువాఁడు; విణ. 2. ఉదాసీనపు మాటలు ఆడువాఁడు, ఎదుటి వానిలోపములనుగ్గడించి సిగ్గును పొం

దుష్టులఁ జేయువాఁడు: చూ, తగులని వాఁడు; అం. 8 ద్వాదశరాజమండలములో నొకఁడు: చూ, ద్వాదశరాజమండలము.

ఉదాస్థితము. సం. వి. అ. పుం. నిక్కము: చూ, నిశ్చయము.

ఉదాస్థితుఁడు. సం. వి. అ. పుం. 1. ద్వారపాలకుఁడు: చూ, రక్షకుఁడు; 2. స్వకర్మమును వదలిన ముని: చూ, ముని 1; 3. చారుఁడు: చూ, వేగువాఁడు; 4. అధిపతి: చూ, ప్రభువు. 2; 5 కొట్టఁబడినవాఁడు: చూ, సమాహతుఁడు.

ఉదాహరణము. సం. వి. అ. న. రూ- ఉదాహారము. చెప్పెడియర్థమునకు సరితూఁకునట్లు ఎత్తి చూపెడి అర్థాంతరము, తెలిపెడి. చూ, నిదర్శనము. 1. (ఇగ్జాంపుల్)

ఉదాహారము. సం. వి. అ. పుం. —పై.— (రూ-ఉదాహోరము.)

ఉదాహరించు. సం. స. క్రి. ఉదాహరణపఱచు: చూ, దృష్టాంతీకరించు.

ఉదాహోరము. సం. వి. అ. పుం: చూ, రూ- ఉదాహారము.

ఉదాహృతము. సం. విణ. (అ. ఆ. అ.) ఉదహరింపఁబడినది.

ఉదితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చెప్పఁబడినది: చూ, వ్యాఖ్యాతము. 2; 2 పుట్టినది: చూ, సంభూతము.

ఉదితుఁడు. సం. విణ. (అ ఆ. అ.) అభ్యుదితుఁడు: చూ, పుట్టినవాఁడు

ఉదియ. వై. వి.=ఉద్యోగము. రూ-ఉద్దియ. "మహీధ్రవడనొత్తుక్ దివికెత్తుఁగిట్టి యుదియక్ బట్టుక్ బడంద్రోచు బల్విడిఁద్రోచుక్ రుధిరంబుఁజిల్కఁ బెలుచన్ వీక్షించుఁ గ్రోధంబునన్." రా. అర. 2, ఆ.184: చూ, యత్నము.

ఉదియగొను. ద్వ. అ. క్రి. (ఉదియ + కొను) ఆరంభించు "సీ. ఒండొరు నొప్పింపనుదుఁగక సెగఁగొంగవొదవు నదల్పులనుదియ గొనుచు" రా. అర. 2, ఆ. 138: చూ, యత్నించు.

ఉదిరి దే వి. 1. అపరంజి. "ఉదిరియంబరము వాఁడు." చంద్రా. 1, ఆ. 70; రామా. 7, ఆ, 180: చూ, లోహము. 1; విణ. 2. చేవగలది: చూ, స్థైర్యము; 3. తపింపఁజేయఁబడినది "సీ. ఇది కోలమెఱుఁగు గాదుదిరి బంగారంపుఁ బసిమి గ్రమ్మెడు పచ్చపట్టుగాని." పాండు. 4, ఆ. 31: చూ, తప్తము.

ఉదిరిగొను దే అ.క్రి.(ఉదిరి + కొను.)తపించు. "వ ఇట్లు హృదయంబునం గదిరిన మదనానలంబుచే నుదిరిగొని యాసుదతి చిత్రరేఖ కిట్లనియె." ఉ, హరి. 5, ఆ. 102. (రూ-ఉదిలగొను): చూ, సంతాపించు.

ఉదిల. దే. వి. 1 పరితాపము చూ, సంతాపము; 2. భయము: చూ, వెఱపు.

ఉదిలకొను దే అ. క్రి. పరితపించు. "వ. ఇట్లు మదనాగ్ని నుదిలకొని యగ్నిదేవుం డశ్రాంతతో నేకాంతంబున నిట్లనియె." భార. అను. 1, ఆ. 49: చూ, సంతాపించు. (రూ- ఉదిలగొను.)

ఉదిలగొను. దే అ. క్రి.—పై.—

ఉదిష్టము. అం. ప్రస్తారములు పదింటిలో నొకటి: చూ, ప్రస్తారములు

ఉదీచి. సం. వి. ఈ. స్త్రీ. ఉత్తరపుదిక్కు: చూ, దిక్కు. 1.

ఉదీచీనము. సం. వి. అ. న. ఉత్తరపుదిక్కునఁ బుట్టినది. (వ్యతి.—అవాచీనము)

ఉదీచీనుఁడు. సం. వి. అ. పుం. ఉత్తరపుదిక్కునఁ బుట్టినవాఁడు.

ఉదీచ్యము. సం వి. అ. న. 1. కురువేరు *: చూ, హ్రీబేరము; పుం. 2. శరావతీనది యొల్లగాఁగల (వాయవ్య) పశ్చిమోత్తరముల

మధ్యదేశము: చూ, దేశము; విశే. 3. ఉత్తర ప్రదిక్కు—ది.

ఉదీచ్యవృత్తి. పా. వైతాళీయజాతివృత్తములలో నొకటి. ఇది దక్షిణాంతిక ఛాయనే నడుచును: చూ, వృత్తము. 1. (చూ, వైతాళీయము.)

ఉదీచ్యుఁడు. సం. వి. అ. పుం. 1. ఉత్తరదేశస్థుఁడు; 2. పండితుఁడు: చూ, విద్వాంసుఁడు; 3. అగ్రగణ్యుఁడు: చూ, శ్రేష్ఠుఁడు.

ఉదీర్ణము. సం. విశే. (అ. ఆ. అ.) గొప్పది, హెచ్చు: చూ, హేరాళము.

ఉదీర్ణుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పురుషార్థములయం దధికేచ్ఛగలవాఁడు: ఉదాత్తుఁడు, ఉదారుఁడు, ఉదీర్ణుఁడు, ఉద్యతుఁడు.

ఉదుంబరపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. దంతి *. చూ, ముకూలకము.

ఉదుంబరము. సం. వి. అ. న. 1. రాగి: చూ, లోహము. 1; పుం. 2 అంజూరు *: చూ, మేడి; 3. పూలగురివెంద *: చూ, గురివెంద; 4. గడప: చూ, దేహళి; 5. ఒక విధమగు వానప్రస్థాశ్రమము: చూ, వానప్రస్థము; 6. కుష్ఠభేదము: చూ, మండలము. 3, అం. 7. తతవాద్యములు యిరువదింటిలో నొకటి: చూ, తతవాద్యములు.

ఉదుంబరావతి. సం. వి. ఈ. స్త్రీ. 1. కాలభేదము: చూ, సమయము. 1; 2. ఉదుంబరావతీనది: చూ, నది; 3. జన్నము: చూ, యజ్ఞము; 4. శాఁపురములేనియింటు మొలచిన తీఁగె: చూ, వృక్షము.

ఉదుంబరుఁడు. సం. వి. అ. పుం. అఁడంగి. చూ, షాబిదల్లుఁడు.

ఉదుకు, దే. స. క్రి: చూ, రూ-ఉడుకు.

ఉదుటు. దే. వి. అడుగుటు: చూ, ప్రశ్నము.

ఉద్ధుటు. దే. వి. 1. గర్వము. "చ. యూర్ధ్వ తొలంగినఁగన్నువిచ్చిచే, వుదుటునలేచె లక్ష్మణసహోదరుఁడు." ఉ, రా. 7, ఆ. 187: చూ, హంకారము; 2. చేవ: చూ, స్థైర్యము; 3. అందము: చూ, సౌందర్యము; 4. అతిశయము: చూ, హెచ్చు. 2; విశే. 5. గర్వించునది: చూ, బిట్టు. 4.

ఉదురు. సం. వి. ఉ. పుం. 1. ఎలుక: చూ, మూషికము; దే. వి. (1) భయము. "వ. చెదరక యుత్తులద్దనుజశేఖరు బిట్టెదిరించి... మహోదగుం, దుదురున నొక్క ఘోరగదయా నిశ్చితాంతుని లీలనుగ్రుఁడై." ఉ, రా. 3, ఆ. 14: చూ, వెఱపు. (ఉదురుమిడుకు ఇత్యాదిపదప్రయోగమువలన నిది ప్రయోగవిరళముగా నుండినను వ్రాయఁబడియెను)

ఉదురుమిడుకు. దే. విశే. 1. అహంకారి: చూ, పొగరుఁబోతు; 2 అవినీతుఁడు: చూ, సముద్ధతుఁడు.

ఉదూఖలము సం. వి. అ. న. 1. ఉలూఖలము: చూ, ఱోలు. 1; 2. గుగ్గిలము *: చూ, గుగ్గులువు.

ఉదూఢము. సం. విశే. (అ. ఆ. అ.) 1 పెండ్లియయినది: చూ, ఊఢ. 2; 2. బలిసినది: చూ, స్థూలము. 2; 3. వహింపఁబడినది: చూ, వాహితము.

ఉదూఢుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) పెండ్లి చేసికొనినవాఁడు: చూ, ఊఢుఁడు.

ఉద్గతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. భేదించుకొని వెలికుబికినది: చూ, కందళితము; అం. 2. విపరీతకరణబంధములు నాలుగింటిలో నొకటి: చూ, విపరీతకరణబంధములు. (చూ, బంధములు.)

ఉద్గతి. సం. వి. ఇ. స్త్రీ. 1. పక్షిగతి, ఎగురు: చూ, పల్లటీ. 1; 2. జననము. "జగదుద్గతికిని బీజము." ఆము. 3, అ: చూ, పుట్టుక.

ఉద్గమనీయము. సం. వి. అ. న. 1. ఉదికిన బట్ట లజోడు. (కొందఱిది త్రిలింగమనియు దీని కర్థము ఉదికినదోవతి అనియు సహేతుక ముగఁ జెప్పుచున్నారు.): చూ, వస్త్రయుగ్మ విశే. 2. ఎగయఁదగినది.

ఉద్గమము. సం వి.అ. పుం. 1. పక్షిగతి, ఎగుపు: చూ, పల్లటీ, 1; 2. ప్రయత్నము: చూ, యత్నము; 3. జననము: చూ, పుట్టుక.

ఉద్గమించు సం. అ. క్రి. 1. పైకిలేచు: చూ, రేఁగు; 2. పల్లటీల్వేచు: చూ, లంఘించు

ఉద్గరణము సం. వి. అ. న. 1 క్రక్కుడు: చూ, వాంతి; 2. ఉద్గారము: చూ, త్రేనుపు.

ఉద్గాఢము. సం. క్రి. విశే. అ. న. 1. అతిశ యము: చూ, హెచ్చు. 2; విశే. 2. అధిక ము: చూ, హేరాళము.

ఉద్గాత. సం. వి. ఋ. పుం 1. యజ్ఞమునందు సామవేదతంత్రము నడపువాఁడు: చూ, ఋత్విజుఁడు. 1; 2. సామవేదముఁ దెలిసిన ఋత్విజుఁడు: చూ, ఋత్విజుఁడు. 1; అం. 3. ఋత్విజులు పదునాఱుగురిలో నొకఁడు: చూ, ఋత్విజుఁడు. 1.

ఉద్గారము. సం. వి. అ పుం. 1. క్రక్కుడు: చూ, వాంతి; 2. త్రేఁపు: చూ, త్రేనుపు.

ఉద్గారించు. సం అ. క్రి. త్రేఁచు: చూ, త్రేనుచు.

ఉద్గాహితము. సం. విశే. (అ.ఆ.అ.) 1. చెప్పఁ బడినది చూ, వ్యాఖ్యాతము. 2; 2. కట్టఁ బడినది: చూ, సందానితము. 1; 3. స్వీకరిం పఁబడినది: చూ, గృహ్యము.

ఉద్గిరి. సం. వి. ఇ. స్త్రీ. నిగరణము: చూ మ్రింగుడు.

ఉద్గీతము. అం. అవరోహివర్ణగతాలంకారములు పండ్రెండింటిలో నొకటి: చూ, అలంకారము. 3.

ఉద్గీతి. పా. ఒకానొకపద్యము. ఇందు మొదటి రెండు పాదములు చపలకందము ఛాయను కడమ పాదములు పథ్యాకందము ఛాయను నడచును: చూ, కందము. 3. (చూ, వృత్త ము. 1.) అప్ప. 4, ఆ. 348.

ఉద్గీథము. సం. వి అ. పుం 1. సామవేదము: చూ, వేదము; 2 సామవేదముయొక్క భాగము: చూ, వేదము; 3. సామవేదము లోని ప్రణవము: చూ, వేదము. ఓ౩మ్, ఓమ్, ఓం. దీనికి ప్రణవమనియు, ఓంకారమ నియు, ఉద్గీథమనియు, ఏకాక్షరమనియు, తారకమనియు, శబ్దబ్రహ్మమనియు నామాం తరములు గలవు. "ఓమిత్యే తదక్షరముద్గీథ ముపాసీత। ఓమితిహ్యుద్గాయతి తస్యోప వ్యాఖ్యానమ్." ఛాం దో గ్యో ప ని ష త్. ౧ ౧. ౧. "నక్షరతి నసంచలతి నవినశ్యతి ఇత్యక్షరంబ్రహ్మ; యంసామగాః ఉచ్చైర్గా యంతిసః తంఉద్గీథమ్, ఉద్గీథశబ్దవాచ్యమ్." చలింపనిదియు వినాశముఁ జెందనిదియు నైనది. అక్షరాఖ్యమైన బ్రహ్మము. దీనిని సామగా నముచేయువారు ఉచ్చస్వరముతో గానము చేయుచున్నారో అదే ఉద్గీథము, లేక, ఉద్గీ థనామముగలది. "అథఖలుయ ఉద్గీథః సప్ర ణవోయః ప్రణవః సఉద్గీథ ఇత్యసౌవా ఆ దిత్య ఉద్గీథ ఏషప్రణవ ఓమితిహ్యేవస్వర న్నేతి." ఛాం. ౧. ౫. ౧. సుప్రసిద్ధమగు (సామవేదులయొక్క) ఉద్గీథమే(ఋగ్వేదుల యొక్క) ప్రణవము, లేక, ఓంకారము. ఈప్రణవమే ఉద్గీథము (అనఁగా ఇవి రెండును సమానార్థ కములు.) ఈఉద్గీథమే ఆదిత్యుఁడు, అనఁగా అవినాశియగు నఖండేశ్వరుఁడు. ఏలనన ఇవి (ఉద్గీథప్రణవములు) ఓంకార వాచ్యుఁడగు బ్రహ్మమును గానముచేయుచు వానితోనే

సంబంధముఁ గలిగియున్నది; 4. సామగానము: చూ, స్వరము. 2; 5. గుడాగము: చూ, గృహము. 1; 6 అంబుదము: చూ, మేఘము.1; 7. దండు విడియుచోటు: చూ, శిబిరము

ఉద్గీథుఁడు. సం. వి. అ. పుం. 1. చేందుకుఁడు: చూ, చంద్రుఁడు; 2. ఒకానొక ఋత్విజుఁడు. చూ, ఋత్విజుఁడు. 1.

ఉద్గిరణము. సం. వి. అ. న. ఉద్గిరి: చూ, మ్రింగుడు.

ఉద్గీర్ణము. సం. విశే (అ. ఆ. అ.) 1. క్రక్కఁబడినది: చూ, వాంతము. 2, 2 అగోపీవర్ణగతాలంకారములు పండ్రెండింటిలో నొకటి: చూ, అగోపీవర్ణ తాలంకారములు (చూ, అలంకారము. 3.)

ఉద్గూర్ణము. సం. విశే. (అ. ఆ. అ.) పైకెత్తఁబడినది, పొడవుగా నెత్తఁబడిన శస్త్రాదులు: చూ, ఉదస్తము.

ఉద్గ్రావము. సం. వి. అ. పుం పాటిపోవుట.

ఉద్గ్రాహము. సం. వి అ. పుం. 1.ఎగఁబట్టుట: చూ, శ్వాసము; 2 ఉగ్గిలి: చూ, ఉగ్గము; 3 ఎగరవేసిపట్టుట; 4. చెంబుమీఁదిఅంచును బట్టుట.

ఉద్గ్రాహితము. సం. విశే. (అ. ఆ. అ.) 1 ఉపన్యాసము చేయఁబడ్డది: చూ, వ్యాఖ్యాతము.2; 2. కట్టఁబడినది: చూ, సందానితము. 1; 3. గ్రహింపఁబడినది: చూ, పృజ్యము.

ఉద్గ్రీవము, అం. స్థితకరణబంధములు యెనిమిదింటిలో నొకటి: చూ, స్థితకరణబంధములు. (చూ. బంధములు.)

ఉద్గ్రీవుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1 పైకెత్తఁబడిన మెడగలవాఁడు: చూ, ఉన్ముఖుఁడు; 2. గర్వముగలవాఁడు: చూ, పొగరుఁబోతు.

ఉద్ఘటనము. సం. వి. అ. న. 1. ఏతము: చూ, తలము, 2; 2. నూతిరాట్నము: చూ, గిలక.

ఉద్ఘటితము. సం. వి. అ. న. సంభోగక్రియాభేదము: చూ, రతిబంధము

ఉద్ఘట్టము. సం వి. అ. పుం. 1. తాళప్రాణకళాభేదము: చూ, తాళము. 2; 2. తాళకళలయిరింటిలో నొకటి: చూ, తాళము. 2.

ఉద్ఘట్టితము. అం. 1. చరణక్రియలు ఆఱింటిలో నొకటి. చూ. చరణక్రియలు; 2. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

ఉద్ఘనము. సం. వి. అ. పుం. 1. చెక్కడుమ్రానికి ఊఁతగా క్రిందనుంచుకొనెడి బల్లలోనగునది: చూ, దాఁగలి. 1, 2. కాఁచి సాగఁగొట్టెడు ఇనుము బంగారులోనగు వానికి ఊఁతగా క్రిందనుంచెడు ఇనుపముద్దలోనగునది: చూ, దాఁగలి, 3.

ఉద్ఘము. సం. వి. అ. పుం. 1. ఇది వృత్తియందు ఉత్తరపదమై శ్రేష్ఠతను తెలుపును. "గవోద్ఘము" మొ; 2 అగ్ని: చూ, నిప్పు; 3.అఱచేయి: చూ, హస్తము; 4 దేహమునందలి గాలి: చూ, వాయువు.

ఉద్ఘాటనము. సం. వి. అ. న. 1. ఏతము: చూ, తలము 2; 2. నూతిరాట్నము: చూ, గిలక, 3. తెఱచుట; అవ్య. (అప.) 4. తెఱచుట.

ఉద్ఘాటించి. సం. స. క్రి. అగలు, వ్రచ్చు: చూ, భేదిల్లు. 2.

ఉద్ఘాటితజ్ఞ. సం. వి. అ. స్త్రీ. ప్రజ్ఞ: చూ, సామర్థ్యము. 1.

ఉద్ఘాటితము. సం. విశే. (అ. ఆ. అ.) ఉగ్గడింపఁబడినది: చూ, వ్యాఖ్యాతము. 2; 2. భేదింపఁబడినది: చూ, భేదితము.

ఉద్ఘాతము. సం వి. అ. పుం. 1. ఇనుపగుదియ: చూ, ముద్గరము; 2. కాలి తొట్రుపాటు: చూ, కాలు జాఱుట; 3. దెబ్బ: చూ, మొత్తు.1. 4 ప్రారంభము, కడఁక: చూ, యత్నము

5. కథావిభాగము: చూ, నాటకము. 1; 6. అభ్యాదానము: చూ, యత్నము; 7. వాయుభక్షణాభ్యాస యోగము, వాయువును నిలిపే యోగము, రేచక పూరక కుంభకములు, కుంభకాదిత్రియము. (చూ, త్రియము.); శస్త్రము, బరిగోల: చూ, బాణము 1; విణ. 9. ఉన్నతమైనది: చూ, పొడవు. 2.

ఉద్ఘుష్టము సం. విణ. (అ. ఆ అ.) ఉద్ఘోషింపఁబడినది.

ఉద్ఘోషము. సం. వి. అ. పుం. ఆర్తకంఠధ్వని, మొఱ: చూ, స్వరము. 2.

ఉద్ఘోషించు. సం. అ క్రి. చూ, మొఱ్ఱపెట్టు.

ఉద్ద. దే. ఉప మిక్కిలి (ఉద్దవడి, ఉద్దపిడి ఇత్యాదులు): చూ, మిగుల.

ఉద్దండము. సం విణ. (అ ఆ. అ.) 1. పొడవైనది: చూ, పొడవు. 2; 2. ఎక్కువైనది: చూ, హెరాళము.

ఉద్దండపాలము సం వి. అ. పుం. 1. ఒకరకము సర్పము: చూ, సర్పము; 2. ఒకానొక జేప: చూ, మత్స్యము. 1.

ఉద్దండించు. సం. అ. క్రి. 1 చూ, ఎక్కుడగు, 2. ఈడు: చూ, పొడవగు.

ఉద్దంతురము. సం వి అ. పుం. 1. ఉన్నతము: చూ, పొడవు 2; 2. మిట్టపండ్లది; 3. భయంకరము, నవరసములలో నొకటి: చూ, రసములు.

ఉద్దంతురుఁడు. సం. వి. అ. పుం. 1. ఉత్కటదంతుఁడు: చూ, మిట్టపండ్లవాఁడు; 2 పొడవైనవాఁడు: చూ, పొడగరి; 3: చూ, కరాళుఁడు.

ఉద్దంశము. సం వి. అ. పుం. నల్లి: చూ, మత్కుణము.

ఉద్దనవు. దే. వి. 1. కుదువ: చూ, తాకట్టు; 2. వడ్డిలేని యప్పు: ఉద్దర, ఉద్దరవు; (సం. ప.) :—ఉద్ధారము.

ఉద్దము. దే. వి. రూ-బ ఉద్దాలు. ఒకరకము పాదరక్షలు: చూ, పాదుక.

ఉద్దర. దే.వి. 1. కుదువ: చూ, తాకట్టు; 2. వడ్డిలేని యప్పు: చూ, ఉద్దనవు. 2.

ఉద్దరి ద్వి. వి. (ఉద్ద + దరి.) 1. వాటమై మిక్కిలి పొడవైన గట్టు, నదిలో దిగుటకు సనువుకాని దరి; 2 మనుష్యునికిఅందనిలోఁతు: చూ, లోఁతు. 2.

ఉద్దరువు. వై. వి 1 = ఉద్ధారః అధి: చూ, తాకట్టు, 2. నెలలోనగునవి యుంచి తీసికొనెడి వడ్డిలేని యప్పు: చూ, ఉద్దనవు. 2

ఉద్దవడి. దే. వి 1. శీఘ్రము. "ఉ. ఓమను జేంద్ర నీవెనుక నుద్దవడింబఱతెంచుదాన నీ, వామహనీయ వేగమున కంకిలిసేయక తూఁగనోపిన్, గామితసిద్ధినొందు." భో. 7, ఆ: చూ, వేగము; 2. క్రమము: చూ, విధము. 1.

ఉద్దపిడి. దే. వి. 1 శీఘ్రము "క. విడు విడు తురగముఁ బట్టక, విడువక మాఱ్ఱొక్కన్ననుద్ద విడిఁబ్రాణంబుల్, పిడిపించి కానిపోఁగ, విడువఁడకర్ణసుతుఁడనఁబ్రవీరుఁడునగుచున్." జై. 5, ఆ. 14: చూ, వేగము; 2. క్రమము: చూ, విధము. 1.

ఉద్దానము. సం. వి. అ. పుం. 1. నిబంధనము: చూ, సమ్మె; 2. అనుబంధము: చూ, బంధము 1; 3. స్మరణము తప్పుట: చూ, విస్మృతి.

ఉద్దామము. సం. వి. అ. న. 1. అధికము: చూ, హెచ్చు 1; విణ. 2. అడ్డములేనిది: చూ, నిరర్గళము.

ఉద్దాముఁడు. సం. వి. అ. పుం. 1. నీటిఱేఁడు: చూ, వరుణుఁడు. 1; విణ. 2: చూ, కట్టులేనివాఁడు; 3. అడ్డపాటులేనివాఁడు: చూ, స్వతంత్రుఁడు,

ఉద్దాలకము. సం. వి. అ. పుం. 1. జొన్నలలో భేదము, రక్తమూర్ణము: చూ, ధాన్యము; 2. వ్రీహి భేదము: చూ, ధాన్యము; 3. అక్షోటము*: చూ, కొండగోనుఁగు, కొండగోనుఁగు పువ్వు (అని కొందఱు.); 4. ఒకమణి: చూ, రత్నము. 1.

ఉద్దాలకుఁడు. సం. వి. అ. పుం. ఉద్దాలకుఁడను ముని: చూ, ముని. 1.

ఉద్దాలము. సం. వి. అ. పుం. 1 విరిగి *: చూ, శ్లేష్మాతకము; 2. గుగ్గిలము *: చూ, గుగ్గులువు.

ఉద్దాలు. దే. వి బ. రూ-ఏ-ఉద్దము. చెప్పులు. "ఎ, గీ పాదములఁగిఱ్ఱు కిఱ్ఱని పలుకుచుండు, కుచ్చుటుద్దాలుఁజేపట్టుఁ గోలయుమగ." హంస. 3, ఆ. 90: చూ, పాదుక.

ఉద్ది. దే వి. 1. ఉజ్జీ, జేత: చూ, సంగడి 5; 2. గూడలులోనగు వానితోఁజల్లు నీళ్ళుపాఱెడు కాలువ మొదట పచ్చిక పెళ్ళలు మొదలగు వానిచే నేర్పఱుపఁబడిన మిఱ్ఱు; 3 ఒకరకము సస్యము: చూ, సస్యము. 1; 4. ఒకరకము ధాన్యము: చూ, ఉద్దులు; వై. వి. 5.=వృద్ధి. పెంపు "ఉబ్బిపొరలెడు మున్నీటి యుద్దివోలె." అచ్చ: చూ, హెచ్చు. 2; విణ. ఏ. 6. పోలిక: చూ, సమానము. 2.

ఉద్దించు. దే. స. క్రి. 1. జేతపఱచు. "వ. మన మిద్దఱముముద్దించుకొని కటార్లకొక్కు-టికయ్యంబుగావించుచు శౌర్యంబుకొలఁది నెఱపుదము." కళా. 3, ఆ. 98: చూ, సమపఱచు; 2 పోలు. "సీ. ఉదయాద్రితటమును నుద్దించునురమునఁగౌస్తుభంబనుదివాకరుఁడుదోఁప." ఉ, హరి. 2, ఆ. 146: చూ, సరిపోలు.

ఉద్దికాఁడు. దే. వి. 1. రూ-ఉద్దీఁడు, జతగాఁడైన వాఁడు, భాస్వంతుని యుద్దికాఁడు." భల్లా. 5, ఆ: చూ, సమానుఁడు; 2. చెలికాఁడు. "ఎద్దుతత్తడి జోదునుద్దికాఁడు." అచ్చ. ఆర, కాం. 59: చూ, స్నేహితుఁడు. 1; 3. నేర్పరి. రూ-ఉద్దీఁడు: చూ, సమర్థుఁడు.

ఉద్దితము. సం. విణ. (అ. ఆ. అ) కట్టఁబడినది: చూ, సందానితము. 1.

ఉద్దినము సం. వి. అ. న. పట్టపగలు, కుతపము: చూ, పగలు.

ఉద్దియ. వై. వి 1.=ఉద్యోగః అయితము: చూ, యత్నము; 2. పోలిక: చూ. సమానము. 2

ఉద్దియసేయు. వై. అ. క్రి.(ఉద్దియ + చేయు.) తలపెట్టు. "ఉ, నిద్దురమేలుకొమ్మ రజనీవరవంశ వతంస కుంకుమంబద్దిన భంగిమింటునదె యామినిచెల్లెలు కాల్యసంధ్య రా,నుద్దియ సేయుచున్నయది యుష్ణమయూఖసుత ప్రసూతికిఁ, బ్రొద్దులు చొచ్చియున్న యవి పూర్వదిశా సరసీరుహాక్షికిన్." వై. 8, ఆ. 17: చూ, యత్నించు.

ఉద్దిష్టము. సం. విణ. (అ. ఆ. అ. 1. ఉద్దేశింపఁబడినది: చూ, సంకల్పితము; 2. వక్ట్రప్రత్యయము లలో నొకటి. ఈవృత్తమెన్నవ ఛందంబునందెన్నవ దనఁ జెప్పుట. వృత్తాక్షరములెన్నో యన్నవఛందంబు. వృత్తాక్షరములను గురు లఘువులు చేసికొని వానిక్రింద 1, 2, 4, 8 అని రెట్టించి వ్రాయుచు లఘువుల క్రింది యంకెలనుగూడి యందొకటి చేర్చిన నన్నవ సమవృత్తమగును: చూ, వక్ట్రప్రత్యయములు; అం. 3. ప్రస్తారప్రత్యయ ప్రాణములు పందొమ్మిదింటిలో నొకటి: చూ, ప్రస్తారప్రత్యయ ప్రాణములు.

ఉద్దీఁడు దే. వి: చూ, రూ-ఉద్దికాఁడు. (చెలికాడు అనుటకు.—"నీపిల్లదీపొడుచుఁ జెనోగునుద్దీలచే గుద్దులఁబడి కంది కుందినది." కేన. 3, ఆ.)

ఉద్ఘట్టనము. సం. వి. అ. పుం తాలప్రాణభూతమైన కళావిశేషము: చూ, తాళము.2.

ఉద్దీపకము. సం. వి అ. పుం. 1. కొండచీమ, వజ్రిహేతువు: చూ, పిపీలిక; 2. చెట్టునబెట్టఁబెట్టు నల్లచీమ, అస్థ్యపదేపిక: చూ, పిపీలిక; విశే. 3. వెలిగించునది.

ఉద్దీపనము. సం. వి. అ. న. 1. కాంతి: చూ, వెలుతురు. 1; 2 విభావభేదము (ఆలంబన గుణాదికము)

ఉద్దీపనవిభావము అం. విభావములు రెండింటిలో నొకటి: చూ, విభావములు (వయసు అలంకారము మొదలగునది యుద్దీపనవిభావము=రసము నుద్వేగింపఁజేయునది.) (ఉదా —ఆహా! ఆమేను, ఆవయసు, ఆ టెక్కు, ఆటక్కు, ఎవ్వని మనసుఁ గరంచదు! ఇది యుద్దీపనవిభావము. ఉద్దీపనమునందు మన్మథచంద్రమలయానిలాదులు తటస్థములని మఱియొక సంజ్ఞను బొందియుండును. (ఉదా.— ఓమరుఁడా యగ్నికిఁ గాలితోడైనట్లు నీకు నీచంద్రవసంత శుకపికాదు లెట్లు తోడయ్యెను): చూ, ఉద్దీపనము. 2. (చూ,ఆలంబనవిభావము.)

ఉద్దీపితము. సం. విశే. (అ. ఆ. అ.) వెలిఁగింపఁబడినది: చూ, ప్రకాశితము.

ఉద్దులు. దే. వి. బ. ఏ- ఉద్ది. ఒకరకము వడ్లు: చూ, ధాన్యము.

ఉద్ధూమణము. సం. వి. అ. న పెండ్లి మొదలయిన ఉత్సవము: చూ, పండుగ. 2.

ఉద్దేశపాదపము. సం. వి. అ. పుం. చైత్యము*: చూ, రచ్చ. 7.

ఉద్దేశము. సం. వి. అ. పుం. 1. తలఁపు: చూ, విషయము. 4; పా. 2. సంకల్పము. (ఇక్ష్వాకు.); 3. ప్రేరక హేతువు. (హేటీవు.)

ఉద్దేశించు. సం. స. క్రి. గుఱించు: చూ, విషయీకరించు.

ఉద్దేశ్యము. సం. విశే. (అ. ఆ. అ.) గుఱింపఁదగినది, విషయీకరింపఁదగినది.

ఉద్దేహిక. సం. వి అ. స్త్రీ.అంగిటిముల్లు, కొండనాలుక: చూ, రోగము 1.

ఉద్ద్యోతించు సం. అ క్రి. వెలుఁగు: చూ, ప్రకాశించు. 1.

ఉద్ద్రావము. సం. వి. అ. పుం. యుద్ధమువలనఁ బాఱుట: చూ, పలాయనము.

ఉద్ధ్రుతము. సం. విశే. (అ. ఆ. అ.) ఈడఁబోయినది, వెనుదీసినది, అపక్రమించినది.

ఉద్ధడ. అం. మల్లశాస్త్రమునందలి విసరులు పదునాలుగింటిలో నొకటి: చూ, విసరులు.

ఉద్ధతత్వము. సం విశే (అ. ఆ. అ) ఔద్ధత్యము: చూ, హెచ్చు. 2.

ఉద్ధతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. గర్వించినది: చూ, ఉద్వృత్తము; అం. 2. శిరస్సు మొదలుకొని పాదపర్యంతముస్సైన అంగోపాంగ ప్రత్యంగములయొక్క క్రియాభేదములలో శాస్త్రప్రకారము గూడిన నృత్యనాట్యభేదములు. సాధారణముగాఁ దాండవమును లాస్యమునని రెండు భేదములు గలిగి తరువాత మార్గము, కుండలి, ఉద్ధతము, విలాసము, దేశియ్యము, బహురూపమునని యాఱు భేదములై తరువాత శారదము, శుద్ధపద్ధతి, బహురూపము, దండలాసకము, ప్రేంకణపద్ధతి, పేరణపద్ధతి, కుండలీనృత్యము, భాండికము, రాసక్రీడ, హల్లీసకము, చిత్రపద్ధతి, దేశ్యపద్ధతి, చర్చరి, కందుకనృత్యము, చారీనృత్యము, కోలాటము నని పదియాఱు ప్రకారములుగ నెంచఁబడుచున్నది. ఆయాదేశస్థుల మనస్సుల రుచివాసనలు విచిత్రములగుటచే వారికిఁ బ్రీతిఁబుట్టించుటకై సాధారణ నాట్యమే

హస్తములయందు ఖడ్గము, కందుకము, వస్త్రము, దండము, చామరము, పుష్పమాలిక, వీణ మొదలగు శుభవస్తువులను ధరించుటచేతను చారీమండల స్థానకములను పాదముల యొక్క గంతుల భేదములచేత ననేక భేదములుఁ గలదియై వాడఁబడుచున్నది. ఈ పాదక్రియలే తెలుఁగువాడుకలో సాధారణముగ అడుగులు, అడపలు, గంతులనియును, విశేషముగానైన కుప్పిలు, పేరెములు, అల్లిలు, మొగ్గలు, మెలిములు మొదలుగ వాడఁబడుచున్నవి. ఇదియంతయు భావాధ్యాయ ప్రమేయము. చూ, వ్యంజకము 1; (చూ, నాటకము. పాదక్రియలు.) పా 3. ఒకానొకవృత్తము. ఇందు మొదటిపాదంబునందు స, జ, య లును, రెండవపాదమున న, స, , గురువులును, మూఁడవపాదమున భ, న, జ, గురువులును, నాల్గవపాదమున స, జ, స, స గణములును గలిగి ఒకటి, రెండు, మూఁడు, నాలుగు పాదములయందుఁ గ్రమముగా ఆఱు, ఏడు, ఎనిమిది, తొమ్మిది స్థానముల యతి గల వృత్తము. అప్ప 4, ఆ. 257. పుట: చూ, వృత్తము. 1

ఉద్ధతి. సం. వి ఇ. స్త్రీ. ఉద్వృత్తి, గర్వము: చూ, అహంకారము.

ఉద్ధతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. గర్వించినవాఁడు: చూ, పొగరుఁబోతు. 2. ఓర్వఁగూడని స్వభావముగలవాఁడు: చూ, పొగరుఁబోతు.

ఉద్ధరణము సం. వి. అ. న. 1 పెకలించుట; 2. పైకి లేవనెత్తుట. మీఁదికెత్తుట: ఉద్ధారము, ఉద్ధృతి; 3. వాంతియొత్తిన యన్నము: ఉద్ధృతము; 4. భుక్తోజ్ఝితము: చూ, ఎంగిలి; పా. 5. పునరుద్ధారణము. (రిక్లేమను.)

ఉద్ధరణి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఆచమనము, అర్ఘ్యప్రదానము, తర్పణము మొదలగువానియందు పుడిసిట జలముపోసికొని మంత్రపూర్వకముగఁ బుచ్చుకొనుట విడుచుట మొదలగువాని కుపయోగించు లోహసాధన వస్తువు; 2 పాత్రము: చూ, తలము; 3 గిలక, లోతుగల బావులనుండి నీరుతోఁడుట కిరుప్రక్కల గుంజలునాటి అడ్డవాసమువేసి దాని నడుమ త్రాటినిఁ దగుల్చుట కేర్పఱచిన కప్పివంటి సాధనము: చూ, ఏలము. (రూ-ఉద్ధరిణి.)

ఉద్ధరించు. సం. స. క్రి 1. వెళ్లగించు: చూ, వెడల్చు, 2 చూ, మీఁదికెత్తు. "ఆ ఉద్ధరింపఁగలుగు నర్హుఁడుండు." వేమన. 517.

ఉద్ధరణి. సం. వి. ఇ. స్త్రీ: చూ, రూ-ఉద్ధరణి.

ఉద్ధర్త. సం. విణ. (ఋ. ఈ. ఋ.) ఉద్ధరించువాఁడు: ఉద్ధారకుఁడు.

ఉద్ధర్షము సం. వి అ పుం. 1. పెండ్లి మొదలగు ఉత్సవము: చూ, పండుగ. 2, 2. మిగుల సంతోషము: చూ, సంతోషము.

ఉద్ధర్షణము. సం వి. అ. న గగుర్పాటు: చూ, రోమాంచము.

ఉద్ధవము. సం. వి. అ. పుం చూ, ఉద్ధర్షము. 1-2; 3. యజ్ఞవహ్ని: చూ, నిప్పు.

ఉద్ధవుఁడు. సం. వి. అ. పుం. ఒక యాదవుఁడు. కృష్ణునిమంత్రి, కృష్ణునిభక్తుఁడు.

ఉద్ధసము. సం. వి. అ. న. పొలసు: చూ, మాంసము

ఉద్ధానము. సం వి. అ. న. 1. అధిశ్రయణి: చూ, పొయ్యి; విణ. 2. భేదించుకొని వెలికుబికినది: చూ, సంభూతము.

ఉద్ధారకంటకము. సం వి. అ. న. ద్వారమునందుంచు లాటీకఱ్ఱ: చూ, పరిఘము. 9.

ఉద్ధారకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) చూ, ఉద్ధర్త.

ఉద్ధారణము. సం. వి. అ. న. ఉద్ధరించుట.

ఉద్గారము. సం. వి. అ. పుం. 1. = ఉద్గసవు. "తదవృద్ధిక ముద్గారః." వైజయంతి: చూ. తాకట్టు; 2 ఋణము: చూ, బాకీ. 2, 3. వడ్డిలేని అప్పు: చూ, ఉద్ధారు. 2; 4. పైకెత్తుట, లేవనెత్తుట: చూ, ఉద్ధరణము. 2; 5. బంధము మొదలయినవాటిని యే ర్పఱచుట; 6. యంత్రముచేయు రీతి.

ఉద్ధితకరణబంధములు. అం. జానుకూర్పరము, సింహావిక్రమము, కీర్తిబంధము, గ్రీవాలము, పార్శ్వవేష్టితము, ధృతాఖ్యము (6). (చూ, బంధములు.)

ఉద్ధితకరణము. అం. చిలుకలకొలికి నిలిచియున్న ప్పుడు స్తంభకుడ్యకుసూలాగు లానికగానుంచి పురుషుఁడు కూడుట (చూ, బంధములు.)

ఉద్ధితము. సం. విశే. (అ. ఆ. అ.) 1. కెరిగినది. చూ, సుర 3; 2. ఘట్టితిగి: చూ, సంఘటితము; 3. లేచినది: చూ, ప్రొత్థానము.

ఉద్ఘనము. సం. విశే. (అ. ఆ. అ.) 1. బరువైనది: చూ, భారము. 1; 2. దట్టమైనది: చూ, సాంద్రము 2, 3 నిలుకడైనది: చూ, స్థిరము.

ఉద్ఘూతము. సం. విశే. (అ. ఆ. అ.) మీఁదికి కదలింపఁబడినది.

ఉద్ధూళనము. సం వి. అ. న. భస్మము పూసుకొనుట.

ఉద్ధృత. అం. ముఖగజ్జెవులు పదునాలుగింటిలో నొకటి: చూ, ముఖగజ్జెవులు.

ఉద్ధృతము. సం. విశే. (అ. ఆ. అ.) 1. పయికెత్తఁబడినది: చూ, సముదక్తము; 2. చేయఁబడినది. ఆహితము: చూ, కృతము, 3. వాంతియొత్తిన అన్నము అనఁగాఅనుభవించి విడువఁబడినది: చూ, ఉద్ధరణము 3; 4. తూనిక అయినది; అం. 5. నృత్తహస్తములు యిరువది తొమ్మిదింటిలో నొకటి: చూ, నృత్తహస్తములు

ఉద్ధృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. గర్వము: చూ, అహంకారము; 2. ఒకానొక ఛందస్సు. (దీనికే ఉత్కృతి అని పేరు చెడిని.): చూ, ఛందస్సులు; 3. పైకెత్తుట: చూ, ఉద్ధరణము 2.

ఉద్ధృతుఁడు సం. వి. అ. పుం. 1. పాలివారి విధమును సామంతులవలన విని దానియనుభవమునకు తెలిసికొని యాపాలివారిమీఁద దండెత్తి పోవునట్లు చేసిన వాఁడు; విశే. 2. పైకెత్తఁబడినవాఁడు.

ఉద్ధ్మాతము. సం. వి. అ. న. చీకట్లుగా నూఁదఁ బడినది.

ఉద్బృంహితము. సం విశే. (అ. ఆ. అ.) పెల్లగింపఁబడ్డది: చూ, ఉన్మూలితము

ఉద్బుద్ధము. సం. విశే. (అ. ఆ. అ.) 1, తలఁపునకు వచ్చినది: చూ, స్మృతము; 2. మేలుకొన్నది నిద్రించు; 3 వికసించినది: చూ, వ్యాకోచము.

ఉద్బుద్ధితము సం. విశే. (అ. ఆ. అ.) సంభోగభేదము: చూ, గతిబంధము.

ఉద్బోధకుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. తలఁపునకుఁ దెచ్చువాఁడు: చూ, వికాసవంతుఁడు, 2: చూ, మేలుకొలుపువాఁడు.

ఉద్బోధనము. సం వి. అ. న. తలఁపునకుఁ దెచ్చుట.

ఉద్బోధము. సం. వి. అ. పుం. 1. తలఁపు: చూ, విషయము.4; 2. మేలుకొనియుండుట: చూ, మేలుకోలు; 3. తెలివి: చూ, వికాసము. (చూ, బుద్ధి)

ఉద్భగ్నకము. అం ఉత్తానకరణ బంధములు పదునేడింటిలో నొకటి చూ, ఉత్తానకరణబంధములు.

ఉద్భగ్నము సం. వి. అ. న. ఒకానొక రతి బంధము: చూ, గతిబంధము.

ఉద్భటము సం. వి. అ. పుం. 1. కమఠము: చూ, తాఁబేలు; విశే. 2. అధికము : చూ, మీరాళము.

ఉద్భటుఁడు. సం. వి. అ. పుం. 1. ఛాయమగఁడు: చూ, సూర్యుఁడు; విణ. 2 అధికుఁడు: చూ, న్యాయాధిపతి; 3. నేర్పరి: చూ, సమర్థుఁడు.

ఉద్భవము. సం. వి. అ. పుం. జననము: చూ, పుట్టుక.

ఉద్భవించు. సం. అ. క్రి. జనించు : చూ, పుట్టు. 2.

ఉద్భాసితము. సం. విణ. (అ. ఆ అ.) వెలిఁగింపఁబడినది: చూ, ప్రకాశితము.

ఉద్భిజ్జము. సం. విణ. (అ. ఆ. అ.) భూమిని భేదించుకొని పుట్టినది, తరుగుల్మాది *: చూ, మొక్క. 1. (చూ, సంభూతము.)

ఉద్భిజ్జములు. అం. సృష్టిభేదములు నాలుగింటిలో నొకటి: చూ, సృష్టిభేదములు.

ఉద్భిత్తు. సం. విణ. ద. 1: చూ, ఉద్భిజ్జము; అం 2. నిహీనతానములేడింటిలో నొకటి: చూ, నిహీనతానములు.

ఉద్భిదము. సం. విణ: చూ, ఉద్భిజ్జము.

ఉద్భిన్నము. సం విణ. (అ. ఆ అ.) విరిసినది: చూ, వ్యాకోచము.

ఉద్భూతము. సం. విణ. (అ. ఆ అ.) 1. పుట్టినది: చూ, సంభూతము; 2 పొడవైనది: చూ, పొడవు. 2.

ఉద్భాషితము. అం. సంచారివర్ణగతాలంకారములు యిరువదియైదింటిలో నొకటి : చూ. సంచారివర్ణగతాలంకారములు. (చూ, అలంకారము. 3.)

ఉద్భేదము. సం. వి. అ. పుం. 1. ఎగప్రిచ్చుట; 2. జననము: చూ, పుట్టుక.

ఉద్భ్రమము. సం. వి. అ. పుం. 1. ఉద్వేగము: చూ, ఉబ్బించుట; 2. ఊర్ధ్వభాగమున కదలించుట: ఉద్వేగము; 3. అవ్యవస్థితచిత్తత: ఉద్వేగము; 4. ఉద్వేగము: చూ, చమత్కారము; అం. 5. నవరసములలో నొకటియగు అద్భుతరసము: చూ, రసములు (చూ, అద్భుతము. 2.)

ఉద్భ్రముఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఆశ్చర్యరసముగలవాఁడు.

ఉద్భ్రాంతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. తిరుగుడు పడినది: ఆఘూర్ణితము, ఆవృత్తము; అం. 2. ప్రచారములు ముప్పది రెండింటిలో నొకటి: చూ, ప్రచారములు.

ఉద్యతము. సం. విణ. (అ. ఆ. అ) 1. ఉత్థితము, యత్నించినది: చూ, యత్నము; 2. పైకెత్తఁబడినది: చూ, ఉద్ఘూర్ణము.

ఉద్యతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పురుషార్థముల యందధికేచ్ఛగలవాఁడు: చూ, ఉదీర్ణుఁడు.

ఉద్యతి. సం. వి. ఇ స్త్రీ. కడఁక: చూ, యత్నము.

ఉద్యనము. సం. వి. అ. పుం. 1 —పై—; విణ. 2. ఎత్తఁబడ్డది: చూ, ఉద్ఘూర్ణము; పా. 3 (మోమెంటు.); 4. (ట్రియల్.)

ఉద్యమించు. సం. అ. క్రి కడఁగు : చూ, యత్నించు.

ఉద్యానము. సం. వి. అ. న. 1. అందఱు పోదగిన రాజుతోఁట: చూ, వనము. 2; 2. మనుష్యులు వేసి పెంచినతోఁట: చూ, వనము. 1; 3. పని: చూ, ప్రయోజనము. 1; 4. వెడలుట: చూ, నిస్సరణము.

ఉద్యాపనము. సం. వి. అ న. అపకర్షణము. "వ్రతోద్యాపనము.": చూ, వెడలఁబాటు.

ఉద్యుక్తము. సం విణ. (అ. ఆ. అ.) ఉద్యోగించినది: చూ, యత్నము

ఉద్యోగ. అం. భారతపర్వములు పదునెనిమిదింటిలో నొకటి. "క. విదితంబై యుద్యోగము మొదలుగఁ బఱుఁగొఁడు పర్వముల నెంతయు

నొప్పిదమై యేనవపర్వం, బిదివానుద్యోగపర్వమిమ్మగుసభలన్.": చూ, భారతపర్వములు.

ఉద్యోగమదము. అం. మదములు యెనిమిదింటిలో నొకటి: చూ, మదములు. (ఏనుఁగునకుఁబుట్టు మదములు యెనిమిదింటిలోనొకటి.)

ఉద్యోగము. సం వి. అ. పుం. 1. కడఁక: చూ, యత్నము; 2. పదవి: చూ, హోదా. (యంప్లోయిమెంటు.)

ఉద్యోగవర్గము. పా. సిబ్బంది.(ఎస్టాబ్లిష్‌మెంటు.) (సర్వీసెస్.)

ఉద్యోగవిధి. అం. కామందక ప్రకరణములు యిరువదింటిలో నొకటి: చూ, కామందకము. (అంగదేశాధిపతియగు పరిషుఁడను రాజు కాలములో కామందకుఁడను ఋషి వేయి శ్లోకములకు లోపులో కామందకమను దండనీతిశాస్త్రమును నూత్రించెను. ఈ గ్రంథమున నందు ప్రకరణములు యిరువదిలోనగు విశేషంబులుఁగలవు.)

ఉద్యోగశాల. పా. కచ్చేరి (ఆఫీసు]

ఉద్యోగస్థుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఉద్యోగము గలవాఁడు: ఉద్యోగి. (ఆఫీసరు)

ఉద్యోగి. సం. విశే. (న్. ఈ. న్)—పై —

ఉద్యోగించు. సం. అ. క్రి. కడఁగు : చూ, యత్నించు.

ఉద్యోగులు పా. నిర్వాహకులు. (ఫంక్షనరీస్.)

ఉద్యోగేతరులు. పా. అనుద్యోగులు (నన్ అఫీషియల్.)

ఉద్యోతకేశరి. శా. ఒరిస్సాదేశ ప్రాచీన కళింగదేశములోని భువనేశ్వరమునకునాలుగుమైళ్ళ పడమటి దిక్కుగా ఖండగిరి గలదు. అందు ఖారవేలుని హాస్తిగుంఫ శాసనముగల గుహ మిక్కిలి ప్రశస్తమైనది...... క్రి. శ. 11 వ శతాబ్దమున ఒరిస్సా దేశమును పాలించిన ఉద్యోతకేశరి చక్రవర్తి శాసనము ఇందు గలదు. (కళింగ. 458. పొరట.) ......ఇట్లే ఈఖండగిరియందలి నవముని గుహాయందును రెండు శాసనములుగలవు. ఒకదానిని బట్టి ఈగిరియందలి దేవళము ఉద్యోతకేశరియొక్క 18 వ, రాజ్యసంవత్సరమున కట్టఁబడినట్లు తెలియును. కళింగ. 456. పొరట.

ఉద్యోతించు. సం అ. క్రి. వెలుఁగు : చూ, ప్రకాశించు. 1.

ఉద్యోతితము. సం విశే. (అ. ఆ. అ.) వెలిఁగింపఁబడినది: చూ, ప్రకాశితము.

ఉద్రంగము. సం. వి. అ. పుం. 1. అంతరమున నిలుచు వస్తువు; 2 త్రింగ: చూ. ప్రతిమార్గకము; పా. 3. భూమి పన్ను. (ల్యాండు టేక్సు.)

ఉద్రధము. సం. వి. అ. పుం. 1. కుక్క: చూ, శునకము; 2 కుక్కుటము: చూ, కుంజా.

ఉద్రము. సం. వి అ. పుం. రూ- ఉధ్రము, జలబిడాలము, నీరుపిల్లి· చూ, మత్స్యము. 1.

ఉద్రిక్తము. సం. విశే. (అ. ఆ. అ.) ఉద్రేకించినది: చూ, హాసితము. 1.

ఉద్రేకకారణము పా. ప్రేరేపకము. (యగ్గిస్టింటు కాజ్.)

ఉద్రేకము. సం. వి. అ. పుం. 1. విజృంభించుట చూ, విజృంభణము; 2. అతిశయము: చూ, హెచ్చు 2.

ఉద్రేకించు. సం. అ. క్రి. 1. జృంభించు: చూ, విజృంభించు; 2. అతిశయించు: చూ, ముమ్మరించు.

ఉద్వర్తనము. సం వి. అ. న. 1. ఉత్పతనము: చూ, ఎగయుట; 2. నూనెజిడ్డును పోఁగొట్టెడి వస్తువు: చూ, నలుఁగుబిండి; 3. ఉపద్రవము: చూ, విపత్తు; విశే. 4. అతిక్రమించిన పదశఁగలది.

ఉద్వర్తితము. అం. ఊరూక్రియలు అయిదింటిలో నొకటి: చూ, ఊరూక్రియలు.

ఉద్వర్షనము సం. వి. అ. న. లోలోన నవ్వు: చూ, హాస్యము 1.

ఉద్వహ. సం. వి ఆ. స్త్రీ. కూఁతురు: చూ, పుత్రిక. 1.

ఉద్వాసము. సం. వి. అ న. ఎగఁబట్టుట, ఎగ ఊపిరి: చూ, శ్వాసము.

ఉద్వహించు. సం స. క్రి. 1. ఎగఁబట్టు: చూ, ఎత్తిపెట్టు; 2. మోయు: చూ, వహించు

ఉద్వహుఁడు. సం. వి. అ పుం. 1. కొడుకు చూ, పుత్రుఁడు. 1; విణ. 2. పైకెత్తువాఁడు.

ఉద్వాంతము. సం. వి. అ పుం. 1. మదములేని యేనుఁగు: చూ, హస్తి; విణ. 2. క్రక్కఁ బడినది: చూ, ఉద్గీర్ణము; 3. ఛేదించుకొని వెలికుఱికినది: చూ, సంభూతము.

ఉద్వాసనము. సం. వి అ. న. 1 విడుపు: చూ, విమోచనము; 2. చంపుట: చూ, వధము; అం. 3. ఉపచారములు పదునాఱింటిలో నొకటి: చూ, ఉపచారములు.

ఉద్వాహా. సం వి. ఆ. స్త్రీ. గజ్జెవు: చూ, మాత్రము. 1.

ఉద్వాహనము. సం. వి. అ. న 1. పెండ్లియాడుట; 2. పెండ్లి: చూ, వివాహము; 3 ఉత్కంఠ: చూ, తహతహ; 4. రెండు మారులు దున్నిన నేల: చూ, భూమి. 1

ఉద్వాహము. సం. వి అ పుం. 1. పెండ్లి: చూ, వివాహము; అం. 2. ముఖక్రియలాఱింటిలో నొకటి: చూ, ముఖక్రియలు.

ఉద్వాహితము. అం. 1. వక్షక్రియ లయిదింటిలో నొకటి: చూ, వక్షక్రియలు; 2. కటిక్రియ లయిదింటిలో నొకటి: చూ, కటిక్రియలు; 3. జంఘాక్రియ లయిదింటిలో నొకటి: చూ, జంఘాక్రియలు; 4. ఆరోహివర్ణగతాలంకారములు పండ్రెండింటిలో నొకటి: చూ, ఆరోహివర్ణగతాలంకారములు. (చూ, అలంకారము. 3); 5. అవరోహివర్ణగతాలంకారములు పండ్రెండింటిలో నొకటి: చూ, అవరోహివర్ణగతాలంకారములు. (చూ, అలంకారము 3.); 6. సంచారివర్ణగతాలంకారములు యిరువది యైదింటిలో నొకటి: చూ, సంచారివర్ణగతాలంకారములు. (చూ, అలంకారము 3.); 7. శిరోభేదములు తొమ్మిదింటిలో నొకటి: చూ, శిరోభేదములు.

ఉద్వాహిని సం. వి. ఈ స్త్రీ. త్రాడు: చూ, రజ్జువు.

ఉద్విగ్నము సం. విణ. (అ. ఆ అ.) 1. వ్యసనపడినది; 2 వెఱపునొందినది చూ, భీతము.

ఉద్విపిత. అం. దూతీచతుష్టయములోని రెండవదానిలోని యెనిమిదింటిలో నొకటి: చూ, దూతీచతుష్టయము.

ఉద్వీక్షణము. సం. వి. అ. న నిగుడ చూచుట.

ఉద్వీక్షించు. సం స. క్రి చూచు: చూ, వీక్షించు.

ఉద్వృత్త. అం. ఆకాశచారులు పదియాఱింటిలో నొకటి: చూ, ఆకాశచారులు

ఉద్వృత్తము. సం. విణ. (అ. ఆ. అ.) 1 గర్వించినది చూ, దిట్ట. 4; అం. 2. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

ఉద్వృత్తి. సం. వి. ఇ. స్త్రీ. గర్వము: చూ, అహంకారము.

ఉద్వృత్తుఁడు, సం. వి. అ. పుం. దుర్జనుఁడు చూ, వ్యాధుఁడు. 2.

ఉద్వేగజనకము. సం. వి. అ. పుం. నేరవెంద *: చూ, రాజవృక్షము.

ఉద్వేగము. సం వి. అ. న. 1. పయనము: చూ, ప్రయాణము; పుం. 2. ఉబ్బించుట: ఉద్భ

మము; 3. ఊర్ధ్వభాగమును కదలించుట: ఉద్భ్రమము; 4. అవ్యవస్థితచిత్తత: ఉద్భ్రమము 5 ఉద్భ్రమము: చూ, ఏమత్కారము; 6. భయము: చూ, వెఱపు, 7. వంత చూ, దుఃఖము; న 8. శోకసందు చూ, శోకము; పుం. 9 నెరవంజి * చూ, సగవెండ.

ఉద్వేగిల్లు. సం. అ. క్రి. భీతిల్లు: చూ, భయపడు.

ఉద్వేగుఁడు. సం. వి. అ పుం. 1. వేగముగా గాఁ బోవువాఁడు, 2. ఉన్నతభుజుఁడు.

ఉద్వేజకము. సం వి. అ పుం చూ, ఉద్వేజనకము. *

ఉద్వేజనము. సం విశే. (అ. ఆ. అ.) 1 భయము చూ, వెఱపు, 2 కలఁత చూ, క్షోభము.1.

ఉద్వేజితము. సం. విశే (అ. ఆ. అ.) 1 వెఱపింపఁబడినది, 2. కలఁతపెట్టఁబడినది చూ, మలినము. 3

ఉద్వేలము. సం. విశే. (అ. ఆ అ) అతిశయము చూ, హెచ్చు 2.

ఉద్వేష్టనము. సం. వి. అ. న. చుట్టుకొనుట: చూ, వ్యాపనము.

ఉద్వేష్టితము సం విశే. (అ. ఆ. అ) 1. చుట్టుకొనఁబడినది: చూ, వ్యావృత్తము. 1; అం. 2. హస్తక్రియాభేదములలోని బాహుపరిచారములు పదింటిలో నొకటి: చూ, బాహుపరిచారములు; 3 హస్తకరణములు నాలుగింటిలో నొకటి చూ, హస్తకరణములు; 4. హస్తప్రాణములు పండ్రెండింటిలో నొకటి: చూ, హస్తప్రాణములు.

ఉద్ధారణశక్తత. పా. (లిమిట్సు ఆఫ్ పెర్ఫెక్టు రికవరీ.)

ఉధ్మానము. సం. వి. అ. న, అధిశ్రయిణి: చూ, పొయ్యి.

ఉధ్రిచామకము. సం. వి. అ. పుం మాలవాని కంటె కడపటిజాతి.

ఉధ్రిము. సం వి అ.పుం: చూ,రూ-ఉద్రము.

ఉధ్మానము. సం వి అ. న. చూ, ఉధ్మానము.

ఉనికి దే వి. 1. ఉండుట. "క. వేల్పులకు తెలుఁగున నొప్పలకు, మంత్రాదకయునికి లెస్స" భా. విరా. 1, అ. 128: చూ, స్థితి 2; 2 నిలుకడ. "నిర్వికారవృత్తి నున్నయునికికి." భా ఆది. 3, అ 180. చూ, స్థితి. 3; 3 చోటు, స్థితి: చూ, స్థానము 1; 4 పద్మ ణములలో నొకటి (చూ, ఆసనము.)

ఉనికిపట్టు దే. వి. ఇల్లు: చూ, గృహము 1

ఉనుకువ. దే.వి. ఉనికి, చోటు:చూ, స్థానము.1.

ఉనుచు. దే. క్రి. 1. ఉండఁజేయు: చూ, ఇడు. 2, 2 అద్దించు: చూ, రంగువేయు.

ఉన్నట్టివాఁడు. దే. వి. ఉన్నటువంటివాఁడు: చూ, ధ్యృషితుఁడు.

ఉన్నట్టుండి. దే. క్రి విశే: చూ, డబ్బాటు.

ఉన్నత అం. వీధి (అశ్వసంచార మార్గములు) తొమ్మిదింటిలో నొకటి: చూ, అశ్వసంచార మార్గము.

ఉన్నతత్వము. సం. వి. అ. న చూ, ఔన్నత్యము: చూ, పొడవు. 2.

ఉన్నతన్యాయస్థానము. పా. హైకోర్టు.

ఉన్నతన్యాయాధిపతి. పా. హైకోర్టుజడ్జి న్యాయమూర్తి, ప్రాడ్వివాకుఁడు.

ఉన్నతబాహుమూలము సం. వి. అ. న. అదృష్టశాలి లక్షణము; చూ. లక్షణము. 1.

ఉన్నతము. సం. వి. అ. పుం. 1. కొండచిలువ: చూ, సర్పము; విశే. 2. పొడవైనది: చూ, పొడవు. 2.

ఉన్నతశాసనసభ. పా. శిష్టసభ, విద్యాధికుల సభ, విశ్వవిద్యాలయశాసనసభ. (సెనేట్)

ఉన్నతానతము సం. విణ. (అ. ఆ. అ) వంగినది: చూ, బంధూరము.

ఉన్నతి. సం. వి. ఇ. స్త్రీ. 1. పొడుగు: చూ, పొడవు. 2; 2. గరుడునిభార్య: చూ, భార్య; 3. పరిపూర్ణత్వము; 4 అతిశయము: చూ, హెచ్చు. 3.

ఉన్నతీశుఁడు సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు: చూ, హరివాహనుఁడు

ఉన్నమనము. సం వి. అ న. పైకెత్తుట: ఉన్నయము-రూ-ఉన్నాయము; (తె. ప)·— ఎత్తుట.

ఉన్నమితము సం విణ. (అ. ఆ అ,) పైకెత్తఁబడినది, ఉత్పన్నము: చూ, ఉత్పాదితము.

ఉన్నము. సం. విణ (అ. ఆ. అ.) తడిసినది: చూ, క్లేదము.

ఉన్నయము. సం వి. అ. పుం: చూ, ఉన్నమనము. (రూ-ఉన్నాయము.)

ఉన్నరూపు. ద్వ. వి. నిజము: చూ, సత్యము. 1.

ఉన్నవాఁడు దే.విణ. 1. అన్యుఁడు. "మ. అతివాసిద్ధమువాటి బాలకునకీ యాకార మీ వర్ణమీ, గతి...వీఁ,డతఁడే కాఁడగు నున్న వారలకు." భాగ. 10, స్కం. ఉ. 34: చూ, పరాయివాఁడు; 2: చూ, ఉన్నట్టివాఁడు. "ఆ. ఉన్నవారలెవరొ చన్నవారెవ్వరో." వేమన. 523.

ఉన్నాయము. సం. వి. అ పుం: చూ, రూ- ఉన్నయము.

ఉన్నాహము. సం. వి. అ. న. పులియఁబెట్టిన కడుగునీరు: చూ, శుక్తము. 1.

ఉన్ని. దే. వి. గొఱ్ఱె లోనగువాని బొచ్చు: చూ, కంబళి. 1.

ఉన్నిద్రము. సం. వి. అ. న. 1. గగుర్పాటు: చూ, రోమాంచము; విణ. 2. మేలుకొన్నది: ఉద్బుద్ధము; 3. వికసించినది: చూ, వ్యాకోచము.

ఉన్నీఁడు. సం. వి. అ. పుం. పైకెత్తికొనిపోవువాఁడు.

ఉన్నీపము. సం. విణ. (అ. ఆ. అ) మిక్కిలి కడపచెట్లు గలది

ఉన్నీరదము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి మేఘములు గలది

ఉన్నీలము. సం. విణ. (అ.ఆ. అ) అధికముగా నల్లనిది.

ఉన్నీవి. సం. వి. ఈ. స్త్రీ. ఉద్గతమైన నీవీబంధముగల యాఁడుది: చూ, స్త్రీ.

ఉన్నుఁడు. సం. విణ. (అ. ఆ అ.) దయగలవాఁడు: చూ, దయాళువు.

ఉన్నుతము. సం వి అ. న. మిక్కిలి స్తోత్రముచేయఁబడ్డది.

ఉన్నున్నము సం. విణ (అ. ఆ అ) మిక్కిలి త్రోయఁబడ్డది

ఉన్మూతము. సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి క్రొత్తయైనది: ఉన్మూత్నము.

ఉన్మూత్నము సం. విణ. (అ. ఆ. అ.) —పై.—.

ఉన్నె. పా. ఉండునె. (రూ-ఉన్నే.)

ఉన్నేత. సం. వి. ఋ. పుం. పదియాఱుగురు ఋత్విజులు యాజకులు వీరిలలో నొకఁడు: చూ, ఋత్విజుఁడు. 1.

ఉన్నేయప్రశ్నోత్తరము సం. వి. అ.న. ఉన్నేయప్రశ్నోత్తరాలంకారము: చూ, హేతువు. 2. (చూ, అలంకారము. 8.)

ఉన్మంథనము. సం. వి. అ. న. 1. కదలించుట: చూ, చలనము. 1; 2. చంపుట: చూ, వధము.

ఉన్మంథము. సం. వి. అ. న. 1. చంపుట: చూ, హననము; 2. చిలుకుట: చూ, మథనము.

ఉన్మంథితము. సం. విణ. (అ. ఆ. అ.) కదలింపఁబడినది: చూ, ప్రేంఖితము.

ఉన్మత్తము. సం. వి. అ. పుం. 1.=ఉమ్మెత్త* చూ, హాలాపుష్పము; 2 పుష్పవృక్ష విశేషము: చూ, వృక్షము; విణ 3 వెఱ్ఱిగలది: చూ, వెఱ్ఱి. 1.

ఉన్మత్తుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1: చూ, వెఱ్ఱివాఁడు; 2. నలువ: చూ, బ్రహ్మ. 1

ఉన్మగితుఁడు. సం. విణ. (అ ఆ అ.): చూ, వెఱ్ఱివాఁడు.

ఉన్మదిష్ణువు. సం. విణ ఉ.—పై.—

ఉన్మనుఁడు. సం విణ. స. 1. ప్రియాసక్తుఁడు యెప్పుడుదరకునో యను త్వరకలవాఁడు: చూ, ఉత్కుఁడు. 2; 2 మదించినవాఁడు: చూ, మత్తుఁడు.

ఉన్మాథము. సం వి అ. పుం. 1. తమిరము, స్పర్శముఁదెలియని స్థానము చూ, తిమ్మిరి, 2. గాలము: చూ, మత్స్యబంధనము; 3. చంపుట చూ, వధము; 4. కాఁటుయంత్రము చూ, బోను

ఉన్మాథుఁడు. సం. వి. అ. పుం. మరణింపఁజేయువాఁడు: చూ, మారకుఁడు.

ఉన్మాదకుఁడు. సం. విణ. (అ ఈ. అ.): చూ, వెఱ్ఱివాఁడు

ఉన్మాదనము. సం. వి. అ. పుం. మన్మథుని యొక్క బాణము: చూ, బాణము. 1.

ఉన్మాదము సం. వి. అ. పుం. 1 = ఉమాదము: చూ, వెఱ్ఱి. 1; (ప్రియవియోగ విభవభ్రంశాదులచే చేతనాచేతనములయందుసమానముగా బ్రవర్తించుట.); 2. అధిక చప్పుడు: చూ, స్వరము. 2; 3. వ్యభిచారభావభేదము. (సంచారీభావభేదము. (భ్రమము) సంచారీభావములు ముప్పది మూఁడింటిలో నొకటి. ఉదా.- "ఓరసాతలమా! నాపై దయగలిగనేని సీత యేతోవ నేఁగెంచెనో యానతిమ్మా." చూ, సంచారీభావములు; అం. 4. శృంగారచేష్టలు పదునెనిమిదింటిలో నొకటి: చూ, శృంగారచేష్టలు, 5. అవస్థలు పండ్రెండింటిలోనొకటి: చూ, ద్వాదశావస్థలు.

ఉన్మాదవంతుఁడు. సం. విణ: చూ, ఉన్మత్తుఁడు.

ఉన్మాదవతుఁడు సం. విణ. రూ.—పై.—

ఉన్మానము సం. వి. అ. న. తులామానము: చూ, తూనిక.

ఉన్మార్గము. సం. వి. అ. పుం. 1. చెడునడత: చూ, తప్పునడత; 2. తప్పుత్రోవ: చూ, పెడదారి.

ఉన్మితము. సం. విణ. (అ. ఆ. అ.) కొలువఁబడినది: చూ, వనిత. 5.

ఉన్మిషితము. సం. విణ. (అ. ఆ. అ.) విరిసినది: చూ, వ్యాకోచము.

ఉన్మీలనము సం. వి. అ. న. విరియుట, వికసించుట: చూ, వికాసము. (చూ, బుద్ధి.)

ఉన్మీలితము సం. విణ. (అ. ఆ. అ.) 1. విరిసినది. చూ, వ్యాకోచము; 2. ఉన్మీలితాలంకారము: చూ, హేతువు. 2; అం. 3. దృష్టిక్రియలు పదునెనిమిదింటిలో నొకటి: చూ, దృష్టిక్రియలు; 4. అర్థాలంకారములు నూటింటిలో నొకటి. ఉపమానోపమేయములకు భేదవిస్ఫురణంబుఁ జూపుట. ఉ. నీకీర్తికిరవైన హిమవన్నగమును దేవతలు మంచువలనఁ గనిపెట్టుచున్నారు: చూ, అలంకారము. 3.

ఉన్మీషితము. సం. విణ. (అ. ఆ అ.): చూ, రూ-ఉన్మిషితము.

ఉన్ముక్తకము. సం. వి. అ. పుం. శిరస్నాతము, పాదములదాఁకనుండెడు అంగి: చూ, వస్త్రము.

ఉన్ముఖత. పా. ప్రవృత్తి. (టెండెన్సీ.)

ఉన్ముఖము. సం. విణ. (అ. ఆ. అ.) మీఁదు చూచునది.

ఉన్ముఖుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) మీఁదు చూచువాఁడు: చూ, ఉద్గ్రీవుఁడు. 1.

ఉన్మదిష్ణువు. సం. విణ. (అ. ఆ. అ.): చూ, ఉన్మిషితము.

ఉన్మూలము. సం. విణ.(అ. ఆ. అ.) 1. వేరు తెగినది, 2. అడుగుతోఁ జెడినది.

ఉన్మూలించు. సం. స. క్రి. పెల్లగించు: చూ, భేదిల్లు. 1.

ఉన్మూలితమగు. మి. అ.క్రి. పెల్లగిల్లు.—పై.—

ఉన్మూలితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. వేరు త్రెంపఁబడినది, పెల్లగింపఁబడినది: ఉత్ఖాతము, ఉత్పాటితము, ఉద్బృంహితము, ఉత్పన్నము, ఉత్పాదితము, ఉన్మూలితము; 2 అడుగుతోఁ జెఱుపఁబడినది.

ఉన్మేషము. సం వి అ. పుం. 1. తెలివి: చూ, వికాసము. (చూ, బుద్ధి.); 2. కను ఱెప్పలు విచ్చుట; 3. పుష్పాది వికాసము: చూ, వికాసము; అం. 4. పుటక్రియలు తొమ్మిదింటిలో నొకటి: చూ, పుటక్రియలు.

ఉప. సం. ఉపసర్గము. 1. ఉపగూహము = ఇచట 'ఉప' అనునది ధాత్వర్థమును ఆలింగనముగా మార్చినది; 2 ఉపయమము=ఇచట ధాత్వర్థమును వివాహార్థము కలదానినిఁగా మార్చినది; 3. ఉపమ= ఇచట ధాత్వర్థమును బోలికగా మార్చినది; 4. ఉపమాత= ఇచట మాతృశబ్దముతో సమసించి దగ్గఱయనునర్థము కలదియైనది; 5. ఉపప్లవము= ఇచట ధాత్వర్థమును ఉపద్రవమను నర్థమునకు మార్చినది. సం. అవ్య 6. తక్కువ: చూ, వెలితి. 2; 7. దగ్గఱ: చూ, సమీపము; 8. ఆరంభము: చూ, యత్నము; 9 ఆచార్యుని క్రియ; 10. ఎక్కువ: చూ, హెచ్చు. 1; 11. రీతి: చూ, విధము; 12. చెప్పఁగూడనిది చేయుట; 13 గొల్లవేషము; 14. చెడుగును తలఁచుట: చూ, పశ్చాత్తాపము.

ఉపకంఠము. సం. వి. అ న. 1. దగ్గఱ: చూ, సమీపము; 2. గ్రామముచేరువనేల, ఉపశల్యము: చూ, భూమి. 1; విణ. 3. సమీపించినది: చూ, సమీపము

ఉపకరణము. సం వి. అ. న. కొఱముట్టు: చూ, పనిముట్టు.

ఉపకరించు సం. అ. క్రి. ఉపయుక్తమగు. చూ, సరిపడు.

ఉపకర్త. సం విణ. (ఋ. ఈ. ఋ.) ఉపకారి: చూ, శుభంకరుఁడు.

ఉపకారము. సం. వి. అ పుం. 1. ఉపకృతి: చూ, మేలు. 12; 2. గుంపు: చూ, సమూహము; 3. చెదరిన పువ్వులోనగునది: చూ, ప్రకరము

ఉపకారవేతనము పా. పింఛను (పెన్షన్.)

ఉపకారి. సం. విణ (న్. ఈ. న్.): చూ, ఉపకర్త "క. ఉపకారికి నుపకారము...... యపకారికి నుపకారము, కృపతోఁ జేయుట యె శస్త్రకృత్యమువేమా." వేమన. 525.

ఉపకారిక. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉపకారము చేసెడు స్త్రీ: చూ, స్త్రీ; 2.= ఉప్పరిగ. రాజసదనము, మేడ: చూ, గృహము. 1; 3 శిబిరము, గుడారము: చూ, గృహము. 1; 4. చక్కెరచేర్చి పొరటినపిండి, అక్ష్య: చూ, భక్ష్యము; 5. ఒకానొక బంక.

ఉపకార్య. సం. వి. ఆ. స్త్రీ. 1. రాజసదనము, మేడ: చూ, గృహము 1; 2. రాజుల విడిది యిల్లు, ఉపణర్య: చూ, గృహము. 1; విణ. 3. ఉపకరింపఁదగినది, ఉపకారమును పొందఁదగినది, శుభమైనది: చూ, మేలు. 15.

ఉపకార్యదర్శి. పా. అనుగత కార్యదర్శి, కార్యదర్శి క్రిందియధికారి. (అండర్ సెక్రిటరీ)

ఉపకుంచిక. సం. వి ఆ. స్త్రీ: చూ, ఉపకుంభిక. 1-2

ఉపకుంభము. సం. వి. అ. న. 1. కుంభలగ్నము యొక్క సమీపము; అవ్య. 2. కుంభసమీపమందు.

ఉపకుంభిక. సం. వి. ఆ. స్త్రీ. 1.సన్నయేలకి*: చూ, పత్రిల; 2. కారవి, సోపు, నల్లజీలకఱ్ఱ *: చూ, జీలకఱ్ఱ. (ఉపకుంచిక అని శబ్దగత్నాకరము, ఉపకుంభిక అని సర్వశబ్దసంబోధని.)

ఉపకుర్వాణుఁడు. సం. వి. అ పుం. ఒకానొక బ్రహ్మచారి: చూ, వటువు.

ఉపకుల్య సం. వి. ఆ. స్త్రీ పిప్పలితీఁగ *: చూ, పిప్పలి 1.

ఉపకృతము సం. వి. అ న. 1. ప్రయోజనము: చూ, పని. 2; విశే. 2 ఉపకరింపఁబడినది.

ఉపకృతి. సం. వి. ఇ. స్త్రీ. ఉపకారము: చూ, మేలు. 12

ఉపక్రమము. సం. వి. అ పుం. 1. ఉపాయము నెఱిఁగి ప్రారంభించుట చూ, యత్నము; 2. రోగమునకుఁజేయు ప్రతిక్రియ : చూ, ప్రతిక్రియ. 1; 3. గురుముఖమున ఆనుపూర్విగ వేదముఁ జదువుట; అధీతి, అధ్యయనము; 4. మంత్రులలోనగువారిఁ బరీక్షించుట: చూ, పరిక్రమము. 2; 5. విక్రమము, బలిమి: చూ, శక్తి. 1; 6 ప్రారంభము:చూ, యత్నము. (తెలివితోఁజేసిన తొలియారంభము, పనికి మొదలుఁబెట్టుట), 7. తంత్రము, ఎత్తుగడ: చూ, ఉపాయము; (ఉపక్రమము, పరిక్రమము క్రియకు మొదట దొరఁకొనుట పేళ్ళు. అధ్యయమునకు ప్రణవోచ్చారణము. వంటకు పొయి యలుకుట మొదలైనవి.)

ఉపక్రమించు. సం. అ. క్రి, స. క్రి. ప్రారంభించు. "పౌరాణికుఁడు కథనుపక్రమించెను." "అధ్వరకర్మముపక్రమించె." రా. 4, ఆ: చూ, యత్నించు.

ఉపక్రియలు. పా. "ఉండు, కలుగు, పడు, కొను" 1. వర్తమానార్థమందు 'ఉండు' వచ్చును. వర్తమానార్థమనఁగా జరుగుచున్న కాలము. ఉదా.—చేయుచున్నాఁడు. ఇచట ఉన్నాఁడు అనునది యుండుధాతువు; 2. భవిష్యదర్థమందు 'కలుగు' వచ్చును. (భవిష్యదర్థకమనఁగా రాఁబోవుకాలము) ఉదా.—చూడఁగలఁడు. ఇచటఁగలఁడు. అనునది కలుగు ధాతువు. (మరియొకవిధమున.) ఏకవచనమునఁ గొన్నిక్రియల భావవ్యతిరేకరూపములు రెండుమాత్రము తుమున్నర్థముల చివరఁ జేరును. ఉ. వలయు-వలదు, పోలు-పోలదు, కూడు- కూడదు, తగు- తగదు, సాగు-సాగదు. "చేయవలయు- చేయవలదు." మొ. ఇవి ఉపక్రియలు.

ఉపక్రోశము. సం. వి. అ పుం. దూఱు: చూ, నింద 1.

ఉపగణములు. పా. రెండక్షరములవి.—(4)గగ, గల, లగ, లల; నాలుగక్షరములవి. —(10) తగము, తలము, నగము, నలము, భగురు, భలము, రగము, రలము, మలము, సలము; ఐదక్షరములవి.—(7) నగలము, నగగము, నలలము,నలగము,సలలము, సలగము, నగలము

ఉపగతము. సం. విశే. (అ ఆ. అ.) అంగీకరింపఁబడినది: చూ, స్వీకృతము.

ఉపగతి. సం. వి. ఇ. స్త్రీ. అదనము : చూ, లాభము. 1.

ఉపగమము. సం. వి. అ. పుం. 1. అంగీకారము: చూ, సమ్మతి. 1; 2. సమీపించుట : చూ, సమీపము.

ఉపగీతి. పా. ఒకానొక పద్యము. ఇది చపలాకం

దముచాయను నడచును. (చూ, కందము,) చూ, వృత్తము. 1.

ఉపగుఁడు. సం. వి. ఉ. పుం. ఒకానొక పురుషుఁడు.

ఉపగూఢము. సం. విశే. (అ. ఆ. అ) 1. కౌఁగిలింపఁబడినది: ఆలింగితము, ఆశ్లిష్టము; 2 దాఁచఁబడినది: చూ, గూఢము.

ఉపగూహనము. సం. వి. అ.న. 1 ఆలింగనము: చూ, కౌఁగిలి; 2: చూ, దాఁచుట.

ఉపగ్రహము. సం. వి. అ పుం. 1. అనుకూలపడుట, పొత్తు: చూ, స్నేహము. 1; 2.మిక్కిలివృద్ధి: చూ, సమృద్ధి; 3. చెఱ: చూ, బంధనాలయము; 4 కారాగృహశిక్ష ననుభవించుట: చూ, బంది; 5 సూర్యాద్యగ్రహణము: చూ, గ్రహణము. 1; అం. 6. షోడశసంధులలో నొకటి: చూ, షోడశసంధులు.

ఉపగ్రహుఁడు. సం వి. అ. పుం చెఱఁబడ్డవాఁడు: చూ, బందెకాఁడు.

ఉపగ్రాహ్యము. సం. వి. అ. న. కానుక: చూ, లంచము.

ఉపఘాటకము. సం. వి. అ న. సంభోగక్రియాభేదము: చూ, రతిబంధము.

ఉపఘాతిని. సం. వి. ఈ. స్త్రీ. ఆఁబోతు త్రొక్కుటవలన నీచుకొనిన యావు: చూ, ధేనువు.

ఉపఘ్నము. సం. వి. అ. పుం. తీఁగయల్లుటకు సమీపమున నిడు కొయ్యలోనగునది: చూ, ప్రాఁకు.

ఉపచయము సం. వి. అ. పుం. 1. ఉన్నతి: చూ, పొడవు. 2; 2 అతిశయము: చూ, హెచ్చు. 2.

ఉపచయములు. పా. జన్మలగ్నమునకు 3-6-10-11 రాసులు ఉపచయములు.

ఉపచరము. సం. వి. అ. పుం. 1, గోమహిష్యాది పరిభవగగ్నము: చూ, పరిజనము. 1; 2. చూలగుఁట్టికాలము, చూలు: చూ, పరిజనము 2; 3. ఎద్దు వెదగొనడము.

ఉపచరించు సం. స. క్రి. 1. గౌరవించు: చూ, సన్మానించు; 2 కొలుచు: చూ, సేవించు.

ఉపచరితుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) సేవింపఁబడినవాఁడు చూ, సేవితుఁడు

ఉపచాయు. సా. (పెనుంబాఱ)

ఉపచాయ్యము. సం. వి. అ పుం. 1. పయనాగ్నియందు ఉపయోగింపఁదగిన సేవ పరిచాయ్యము, సమూహ్యము; 2. గార్హపము కాకలేను కోరికఁగల వానిచేతఁ జేయఁబడునట్టి యొకి యాగము: చూ, యజ్ఞము.

ఉపచారగృహీతము. సం. వి. అ. పుం. మంచి మాటలచేత వశపఱచుకొన్న బలము.

ఉపచారగృహీతుఁడు. సం. వి. అ. పుం మంచి మాటచేత దండును దెచ్చినవాఁడు, స్వపక్షమువారేడ్వురిలో నొకఁడు: (చూ, అభిభయము.) చూ, స్వపక్షములవారు.

ఉపచారము. సం. వి. అ. పుం. 1. మరియాద: చూ, మర్యాద; 2. కొలువు: చూ, శుశ్రూష. 2; 3. తనపని చేకూర్చుకొనుటకై యొకనికి రహస్యముగానిచ్చు ధనము, ఆమిషము: చూ, లంచము; 4. అలవాటు: చూ, స్వభావము; 5. వసంతఋతువు, వసంతము, చిగిరించుకాలము: చూ, మాసద్వయము.

ఉపచారములు. అం. 1. పదునాఱు.—ఆవాహనము, ఆసనము, పాద్యము, అర్ఘ్యము, ఆచమనీయము, స్నానము, వస్త్రము, యజ్ఞోపవీతము, గంధము, పుష్పము, ధూపము, దీపము, నైవేద్యము, తాంబూలము, నమస్కారము, ఉద్వాసనము; 2. అయిదు.—స్నానము, పూజ, నైవేద్యము, ప్రదక్షిణము, నమస్కారము.

ఉపచారుఁడు. సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు: చూ, హరివాహనుఁడు.

ఉపచితము. సం. విణ. (అ ఆ. అ.) 1 కాలినది; 2. అలకడము (సున్నముచేత పెరిగిన గోడ మొదలైనది): చూ, నిదిగ్ధము; 3 కూడఁబెట్టినది: చూ, నిదిగ్ధము. 4. వర్ధిల్లినది: చూ, పృథులము.

ఉపచిత్రి. సం. వి. ఆ. స్త్రీ. 1. ఎలుకజీడి *: చూ, ఖిల్లాలికి; పా. 2. ఒకానొకవృత్తము ఇందు ఒకటి మూఁడు పాదములయందు మూఁడు సగణములును, యొక భగణంబును, రెండు నాలుగు పాదంబులందు స, భ, భ, గగములు యుండి తొమ్మిదింట యతులు గల వృత్తము. అప్ప. 4, ఆ. 253 పుట చూ, వృత్తము. 1.

ఉపజలము. సం. వి అ. పుం. కమ్మనీరు: చూ, నీరు. 1.

ఉపజాతి. పా. ఒకానొకవృత్తము. ఇందు బేసి పాదంబులు ఇంద్రవజ్రచ్ఛాయను, సరిపాదములు ఉపేంద్రవజ్రచ్ఛాయను నడచును. దీనికే "విశి" యని కూడ నందురు. తద్విశేషములు:—వ్యత్యస్తోపజాతి.—ఇందు బేసిపాదములు ఉపేంద్రవజ్రచ్ఛాయను, సరిపాదములు ఇంద్రవజ్రచ్ఛాయను నడచును; సమోపజాతి.—మొదటి రెండుపాదములు ఇంద్రవజ్రచ్ఛాయను, 3-4 పాదములు ఉపేంద్రవజ్రచ్ఛాయను నడచును; వ్యత్యస్తసమోపజాతి.—ఇది యుపేంద్రవజ్రచ్ఛాయను మొదటి రెండుపాదములున్ను ఇంద్రవజ్రచ్ఛాయను గడమరెండుపాదములున్ను నడచును; వైపరీత్యోపజాతి.—ఇది ఇంద్రవజ్రచ్ఛాయను మొదటిచరణమున్ను కడమ మూఁడుపాదములు ఉపేంద్రవజ్రచ్ఛాయను నడచును: చూ, వృత్తము. 1.

ఉపజాతులు. పా. గీతములుతొమ్మిది, సీసములేదు. (కొందఱు చంపకోత్పల శార్దూలమత్తేభములు జాతులనియు, కందగీతసీసములుపజాతులనియు, తక్కినవి వృత్తములనియు వాడుచున్నారు.)

ఉపజాపకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) భేదమును పుట్టించువాఁడు.

ఉపజాపము. సం. వి. అ. పుం. 1. భేదము: చూ, వేఱుపాటు. 1; అం. 2 రాజుల యొక్క మూఁడవదగు ఉపాయము: చూ, ఉపాయములు.

ఉపజిహ్విక. సం. వి. ఆ స్త్రీ. 1 కొండనాలుక: చూ, గొంతు. 1; 2. చెట్టున కెక్కె పెట్టెడు నల్లచీమ: చూ, పిపీలిక.

ఉపజీవి. సం. విణ. (న. ఈ. న.) ఒకరి ననుసరించి జీవించువాఁడు: చూ, జీవకుఁడు. 2.

ఉపజీవించు. సం స. క్రి. ఒకరిని అనుసరించి జీవించు: చూ, జీవించు.

ఉపజీవిక. సం. వి. ఆ. స్త్రీ ఒకరిని ఆశ్రయించి జీవించుట: చూ, బ్రదుకు. 1.

ఉపజ్ఞ. సం వి. ఆ. స్త్రీ ఉపదేశములేక తనంతట మొట్టమొదట పుట్టెడు జ్ఞానము. (వాల్మీకియొక్క శ్లోకనిర్మాణ జ్ఞానమువంటిది.): చూ, బుద్ధి

ఉపణార్య. సం వి ఆ. స్త్రీ. 1. రాజుల విడిది యిల్లు: చూ గృహము 1; 2. డేరా: చూ, గృహము. 1.

ఉపతప్త. సం. వి. ఋ. పుం. తపింపఁజేయు రోగము: చూ, రోగము. 1.

ఉపతాపము. సం వి. అ. పుం. 1. కలఁత. క్షోభము: చూ, సంతాపము; 2. తపింపఁజేయు రోగము: చూ, రోగము. 1; 3. తొందఱ: చూ, సంభ్రమము 1.

ఉపతాయి. దే. వి. మల్లవిజ్ఞానము. "ఉపతాయిలోఁ దన కొదవెడు తోరహత్తము చూపి." భార, విరా.శ్వా, ఆ. 15: చూ, మల్లశాస్త్రము

ఉపత్యక. సం వి. ఆ. స్త్రీ కొండచేరువ నేల: చూ, భూమి. 1.

ఉపత్తు. సం.వి. ద. స్త్రీ. ఇడుమ: చూ, విపత్తు.

ఉపద. సం. వి ఆ. స్త్రీ. కానుక: చూ, లంచము.

ఉపదంశము. సం. వి. అ. పుం 1. ఊరుగాయ: చూ, గుచ్చిగాయ; 2 కల్లుద్రాగునపుడు నంజుకొనుగొట్టె మాంసాగులు; 3. మేఢ్రరోగము, కొఱుకురోగము. కొఱుకు, కొఱుకుపుండు: చూ, సవాయి. 1; 4. సమస్త్రెల, ఏఱువంగ *: చూ, వం.

ఉపదగ్ధకుడు. సం. వి. అ. పుం. తప్పునడవళ చూచుకొనువాడు.

ఉపదశకము. సం. విశే. (అ. ఆ. అ.) పదింటి సంఖ్యగలది: (చూ, అదూరదశకము.)

ఉపదానము. సం వి. అ న. 1. అరణము. వివాహకాలమందు అల్లునకును ఆడుబిడ్డకును మామగారిచే నీయబడు ధనాదికము: చూ, వరణము; 2. కానుక: చూ, లంచము.

ఉపదిష్టము. సం. విశే. (అ. ఆ. అ.) ఉపదేశింపబడినది: ఆదిష్టము.

ఉపదూషితము సం. విశే (అ. ఆ. అ.) 1 ఆసన్నమరణము, సన్నిహితమరణము; చూ, మరణము; 2. నిందింపబడనిది, నిందకానిది: చూ, అజస్యము. 2

ఉపదూషితుడు. సం. విశే. (అ. ఆ. అ.) దాపించిన చావుగలవాడు; 2. నిందింపబడ్డవాడు; చూ, వ్యాధుడు. 2.

ఉపదేశకుడు సం. విశే (అ. ఆ. అ) ఉపదేశించువాడు: చూ, బోధకుడు. 2.

ఉపదేశకులు. అం. వర్ణమాల (అక్షరముల) నభ్యాసముచేసినవారు, ఉపనయనకాలమందు గాయత్రిని ఉపదేశించినవారు, వేదాధ్యయనము జేయించినవారు, శాస్త్రాభ్యాసము జేయించినవారు, పురాణేతిహాసాదులను తెలియజేసినవారు, శైవవైష్ణవమత సాంప్రదాయములను బోధించినవారు, టక్కు-టమారగ గారుడగ్గగోకర్ణ-ఇంద్రజాలమహేంద్రజాలాది విద్యల నుపదేశించినవారు. (8)

ఉపదేశము. సం వి అ. పుం. 1 మంచిమాట: చూ, హితవచనము; 2. బోధించుట: చూ, బోధనము

ఉపదేశించు. సం. స. క్రి ఉపదేశముచేయు: చూ, పన్ను. 9.

ఉపదేష్ట. సం. విశే (ఋ. ఈ. ఋ.): చూ, ఉపదేశకుడు.

ఉపదేహిక సం వి ఆ. స్త్రీ. చెదపురుగు చూ, పిపీలిక.

ఉపద్రవము. సం. వి. అ పుం. విప్లవము, హావడి చూ, విపత్తు.

ఉపద్రవ్యములు. పా. అనుగతోత్పత్తులు. (బైప్రోడక్ట్సు.)

ఉపద్రష్ట. సం. వి. ఋ. పుం. కార్యముల విచారించుకొనువాడు.

ఉపధ. సం. వి. ఆ స్త్రీ. 1. ధర్మార్థకామముల చేత మంత్రి లోనగువారి చిత్తమును పరీక్షించుట: చూ, ప్రక్రమము 2; 2. తెలగడ: చూ, లోడు; అం. 3. అశ్వశాస్త్రమునందలి (పీధిలో)గతివిశేషములు తొమ్మిదింటిలో నొకటి చూ, గతివిశేషములు; పా. 4. (వ్యాకరణమున) కడపటి యక్షరమునకు ముందటి యక్షరము ఉపధయనబడును ఉ.— వీచి-సంచి వీనిలోని తుదివర్ణము ఇకారము దానివెనుక నున్నది చకారము. అది ఉపధ యనబడును. (మ॥ నూ॥ గారి ఆంధ్రభాషానుశాసనము.)

ఉపధర్మము. సం.వి. అ. పుం. పాషండధర్మము.

ఉపధాచేదిలు. పా. బహువచనప్రత్యయము పరమగునపుడు ఇకారాంతశబ్దముల ఉపధాచేదీ

లు దంత్యములగును. ఈసూత్రము ఆచ్ఛిక ములకు తత్సమములకుఁ గూడఁ జెల్లును, ఉ.—సంచి + లు=సంచులు. ఇకారాగము ఉకారమైనది, చకారము చేకారమైనది. ఇట్లే బోజి + లు=బోజులు, ఇట్టి వాచ్ఛికములు. వీచి + లు=వీచులు. రాజి + లు=రాజులు. ఇట్టివి తత్సమములు. (మ॥ సూ॥ గారి ఆంధ్ర భాషానుశాసనము.)

ఉపధాతువు. పా. నిర్ధాతువు. (నాన్ మెటల్.)

ఉపధానము. సం. వి. అ. న. 1 తలగడ: చూ, గోను; 2. చెలిమి: చూ, స్నేహము. 1; 3 విషము: చూ, విసము. 1.

ఉపధావించు. సం. అ క్రి పరుగిడు: చూ, పరుగెత్తు.

ఉపధి. సం. వి. ఇ. పుం. 1. రూ-ఉపాధి పర ద్రోహార్థమొకటి యుద్దేశించినట్లు తెలిపి యొక టిసేయుట: చూ, వ్యాజము. 1; 2. అక్షాగ్ర కీలము: చూ, బండికన్ను.

ఉపధూపితము. సం వి అ. పుం. 1. సమీపిం చిన యస్తమయము: చూ, అస్తమనము; విశే. 2 చావుసమీపించినది; 3. పొగ వేయఁబడినది.

ఉపధూపితుఁడు. సం. విశే. (అ. ఆ అ) 1. ఆసన్నమరణము గలవాఁడు; 2 పీడింపఁబడిన వాఁడు, ఉపహతుఁడు: చూ, వ్యసనార్తుఁడు.

ఉపధ్మానీయము. పా. పకారమునకు వెనుక అర్ధ విసర్గమువలెనుండు వర్ణము ఉపధ్మానీయమనఁ బడును. ఉ.—పయఃపానము. (మ. సూ. ఆంధ్రభాషానుశాసనము)

ఉపనక్తము. సం వి. అ. పుం. చెప్పుతట్టు *· చూ, చర్మారము.

ఉపనతము. సం. విశే (అ. ఆ. అ.) కదిసినది: చూ, ప్రాప్తము 1.

ఉపనయనకాలమందు గాయత్రిని ఉపదేశించిన వాడు అం. అష్టగురువులలో నొకరు: చూ, ఉపదేశకులు.

ఉపనయనదానము. అం. షోడశమహాదానముల లో నొకటి: చూ, షోడశమహాదానములు.

ఉపనయనపద్ధతి. పా. "సీ. గర్భాష్టమాదిగాఁగను షోడశాబ్దాంత ముపనయనము బ్రాహ్మణో త్తములకుఁ, బదునొకండాది యిర్వదిరెండు తుదగాఁగ నుపనయనము క్షత్రియులకు నెల్లఁ, బండ్రెండు మొదలు నిర్వది నాల్గు తుదగాఁగ వడుగుచేయఁగఁదగు వైశ్యుల కును, నంతలో వడుగుచేయక తక్కరే నియుఁ బతితుఁడౌనటమీఁద బ్రాహ్మ ణుండు॥ గీ. అష్టమైకాదశ ద్వాదశాబ్ద ములకు నుపనయనములు చేయుట యుక్త మంబు, చేయఁ జొప్పడకుండెనే నెప్పి నేండ్లు, మానుగాఁజేయుఁటది కొంత మగ్య మంబు॥ క మూరెడు పొడుగు విప్రుఁడు,భూ గమణుఁడు వటము ఖదిరమును వైశ్యుఁడు నెం,పారఁగ రావియు మేడియు, గొగవమున దండములుగఁ గైకొనవలయున్॥ క. చిక్కని చిక్కని నున్నని, సురిక్కని తోలూడ్వఁ బడనివల్లి సెగలచే, నొక్కఁబడని దండం బులు, తక్కకయు పనయనవేళఁ గాల్పఁగ వలయున్॥ క తల మదురు ముక్కుతుదయ గు, కొలఁదింగాళ్ళకును నిల్పి కొల్చినదండం బులు విప్రరాజ వైశ్యులు, తలకొని వర్ణాశ్ర మమున ధరియింపఁదగున్." విజ్ఞా. ఆచా. 18, 21-23

ఉపనయనము. సం. వి. అ. న. 1. ఒంటిజందెము వేసికొనుటకుఁ జేయు పండుగ, రూ-ఉపన యము-ఉపనాయము (ఉపనయనముహూర్త కాలము.—తిథులు.—2, 3, 5, 7, 10,13; వారములు —బు, గు, శు, సో; నక్షత్రము లు.—అశ్వి, అనూ, రే, మృ, స్వా, రో, ఉత్తరాత్రయం, పున, పుష్య, శ్రవణత్ర

నుం; లగ్నములు.— వృష, మి, కర్క, క, తు, కుం, మీ; విశేషములు.— శుక్లపక్షము, అష్టమశుద్ధి మీనచైత్రం శు.): చూ, వడుగు; (చూ, కాలామృతము. ద్వితీయబిందువు. 25 ల. 87.) అం 2 షడునాలుకర్మములలో నొకటి: చూ, కర్మములు.

ఉపనయము. సం. వి అ. న.—పై.—

ఉపనాయము. సం. వి. అ. న.—పై.—

ఉపనాయకులు. అం. నలుగురు — దక్షిణుఁడు, అనుకూలుఁడు, ధృష్టుఁడు, శఠుఁడు. (చూ, పతులు.)

ఉపనాహము. సం వి. అ. పుం. 1 వీణెలోన గువాని తంతిచుట్టెడు బిరడ: చూ, బిరడ. 1, 2. పుంటిమీఁదపూసెడు మందు: చూ, మందు. 1; 3. జలదారి: చూ, తూము 2; 4. పుండు: చూ, వ్రణము; 5. తామరతూడు: చూ, బిసము. 1; 6. గ్రాసము: చూ, ముద్ద. 2.

ఉపనిధి సం. వి. ఇ. పుం. చెప్పక చూపక యుంచిన ఇల్లడ: చూ, వంచిక.

ఉపనిబంధన పా: చూ, ఉపనిధి.

ఉపనియోజన. పా. (ప్రయోక్తృక) నైమిత్తికముగా జరుగుచున్నది, (అనుబంధనియోజన.)

ఉపనివేశము. పా. (డొమినియను) అధినివేశము, అధినివేశరాజ్యము.

ఉపనిషత్తు. సం. వి. ద్. స్త్రీ. 1. వేదాంతము, ధర్మము: చూ, వేదాంతము; 2 వేదోక్తవిధి చూ, ధర్మము; 3. ఏకాంతము: చూ, రహస్యము. 1.

ఉపనిషత్తులు. అం. ఈశావాస్యము, తలవకారము, కఠవల్లి, ప్రశ్న, ముండకము, మాండూక్యము, భృగువల్లి, ఐతరేయము, ఛాందోగ్యము, బృహదారణ్యకము. (10)

ఉపనిష్కరము. సం వి అ. న.= ఉత్క్రోశము. రూ-ఉపనిష్కరము. అభిముఖమైన రాజమార్గము: చూ, మార్గము. 1.

ఉపనిష్క్రమము. సం. వి. అ. న.= ఉత్క్రోశము —పై.—

ఉపనీతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. వడుగైనవాఁడు: చూ, వటుఁడు; 2. సమీపమునకు తేఁబడినవాఁడు.

ఉపన్యసించు. సం. స క్రి. 1. ఉండఁజేయు, ఉనుచు. "వ. పురుషోత్తమునందుఁ జిత్తంబుపన్యసించి" భాగ. 2, స్కం: చూ, ఇడు 2; 2. ఉపన్యాసముచేయు.

ఉపన్యాసము. సం. వి అ. పుం. 1. ఏదేనియొక విషయమునెత్తి విస్తరించిచెప్పుట, ఉపో: చూ, వాఙ్ముఖము; 2: చూ, ఉదాహరణము; 3. షోడశసంధులలో నొకటి: చూ, షోడశసంధులు.

ఉపపట్టణము. సం వి. అ. న. 1. శాఖానగరము, పేఁట చూ, దేశము; 2 పట్టణమునకు దగ్గఱయూరు: చూ, దేశము.

ఉపపతి సం. వి. ఇ. పుం. 1. జారుఁడు: చూ, అంకుమగఁడు, 2. నాయకులు ముగ్గురిలో నొకఁడు: చూ, నాయకులు. (శృంగారరసమందలి ముఖ్యుఁడైన యొకానొక నాయకుఁడు.)

ఉపపత్తి. సం. వి ఇ. స్త్రీ. 1. భాగ్యము: చూ, సంపత్తి. 1; 2 అలవాటు : చూ, స్వభావము; 3. మంచి, చూ, యోగ్యత; 4. కారణము: చూ, హేతువు; 5: చూ, ఉదాహరణము; 6. జన్మము: చూ, పుట్టుక; 7. కత: చూ, సమాచారము. 2; 8. రతి: చూ, సంయోగము; 9 కూడిక: చూ, సంయోగము.

ఉపపదము. పా. 1. ఆరూఢము రొనిమిది విధములు. అందు ఉపపదము రొనిమిదవది: చూ,

ఆరూఢము, 2 చిత్రబంధములు రెండింటిలో నొకటి. చూ, చిత్రబంధములు

ఉపపన్నము. సం. విణ. (అ. ఆ. ఆ.) 1. ఉపపత్తికలది; 2. పొందఁబడ్డది: చూ, ప్రాప్తము. 1; 3. పుట్టినది: చూ, సంభూతము; 4 పూర్ణమయినది: చూ, వర్థితము. 3.

ఉపపరిచ్ఛేదము. పా. (క్లాజు) వాక్యభాగము ఉపస్కంధము.

ఉపపరిశ్రిమ పా. (సైయిండస్ట్రీ) ఒకదానికితోడుగానుండు పరిశ్రిమ. (అనుగ పరిశ్రిమ)

ఉపపాదకము. సం విణ. (అ. ఆ. అ.) కలిగించునది: చూ, ప్రతిపాదకము.

ఉపపాదనము సం. వి. అ. న. కలిగించుట: చూ, పుట్టించుట.

ఉపపురాణములు. అం. సనత్కుమారీయము, నారసింహీయము, స్కాందము, శివధర్మము దౌర్వాసము, నారదీయము, కాపిలము, మానవము, ఔశనము, బ్రహ్మాండము, వారుణము, కాళీపురాణము, లైంగము, సాంబము, సౌరము, పారాశర్యము, మారీచము, భార్గవము (18)

ఉపపుష్పిక. సం. వి. ఆ స్త్రీ. ఆవలింత చూ, హాఫిక.

ఉపప్రదానము. సం. వి అ. న కానుక: చూ, లంచము.

ఉపప్లవము సం. వి అ. పుం. 1 అంజన్యము: చూ, తోఁకచుక్క; 2. ఉపద్రవము: చూ, విపత్తు; 3 కేతువు: చూ, రాహువు 2, 4. రాహుగ్రహము చూ, రాహువు. 2; 5. సూర్యచంద్ర గ్రహణములు: చూ, గ్రహణము. 1; విణ. 6. తెలియకవచ్చునది. (ఉత్పాతము); పా. 7. రాజకీయోపద్రవము. (ఇన్సర్షన్.)

ఉపప్లుతము. సం. విణ. (అ. ఆ. అ.) వ్యసనము గలది, వ్యసనవతి.

ఉపప్లుతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) వ్యసనవంతుఁడు: చూ, వ్యసనార్తుఁడు.

ఉపబర్హము. సం వి. అ. పుం తలగడ: చూ, లోడు.

ఉపబృంహణము. సం. వి. అ. న. చక్కఁగా పెరుగుట: చూ, సంవృద్ధి.

ఉపబృంహితము సం. విణ. (అ ఆ. అ.) చక్కఁగా పెరిగినది: చూ, సంవర్ధితము

ఉపభుక్తము. సం విణ. (అ. ఆ అ.) అనుభవింపఁబడినది: చూ, భుక్తము.

ఉపభృత్తు. సం వి. త్. స్త్రీ 1. హోమార్థమైన మిళ్ళవంటి యజ్ఞోపకరణ విశేషము: చూ, సుృవము; 2. కిరీటము: చూ, సీసకము. 1; 3. ఉపస్థమూలము: చూ, యోనిమూలము; 4. బ. చేనుమోడు: చూ, చేను. 1.

ఉపభోగము సం. వి. అ. పుం. 1. అనుభవము: చూ, భుక్తి, 2; పా. 2 (మిసప్రోప్రియేషన్ ఆఫ్ వాల్యుయేబుల్స్)

ఉపభోగ్యము. సం. విణ. (అ. ఆ. అ.) అనుభవింపఁదగినది: చూ, భోగ్యము. 3.

ఉపమ, సం వి. ఆ. స్త్రీ. 1. ఒక అర్థాలంకారము. (రూ-ఉపమానము): చూ, అలంకారము. 3; సమస్తాలంకారములకు నుపమ పూర్ణాదిగానున్నది. దానినుండియే సమస్తాలంకారములను బుట్టినవి. రెండు పదార్థములయందు వర్ణ్యావర్ణ్యములందు మనోహరమగు సామ్యమును స్పష్టముగాఁ జెప్పఁబడియుండె నేని యుపమయగును. 1. ఉపమానము, 2. ఉపమేయము, 3 ఉపమావాచకము, 4. సాధారణధర్మము; అని నాలుగవయవములు కలవు. ఉదా.— రాముని కీర్తివెన్నెల దెల్లనై లోకమున వ్యాపించియున్నది. ఒకదానితో నొకటి పోలికగల రెండు వస్తువులలో గొప్పదియగు నప్రస్తుత వస్తువు ఉపమానము. అది యిందు వెన్నెల.

అది తెలుపుచేత గొప్పదియుఁ బ్రస్తుతము వర్ణించఁబడనిదియునై యున్నది కావున నుపమానము. (ఉపమానము=పోలిక; ఉపమేయము=పోల్పఁబడునది, ఉపమావాచకము=వలె ప్రభృతులు; సాధారణధర్మ (గుణ) ములు కలది పూర్ణోపమ, ఇందులో నేవేని దక్కువైన లుప్తోపమ, మొత్తమున నెనిమిది విధములు. పూర్ణోపమ.-ఉ.-నీకీర్తిహంసాంగనవలె స్వర్గంగం దేలుచుండె; లుప్తోపమ.—ఉ.-నీమోము సోమునిం బోలు.); 2 పోలిక: చూ, సామ్యము; 3. పోల్పఁదగినచంద్రాదిః చూ, ఉపమానము; విణ. 4. ఉత్తరపదమైనచో సమాసము: నిభము, సంకాశము, నీకాశము, ప్రతీకాశము, ఉపమ (చంద్రనిభ, లక్ష్మీసంకాశ, పద్మినీకాశం, సూర్యప్రతీకాశః, విష్ణూపమః అని సమాసశబ్దములు ఉత్తరపదములు కానప్పుడు సదృశవాచకములు. నిభాదులైతే ఉత్తరపదములైనప్పుడే సదృశవాచకములని భేదము) చూ, ఉపమానము; వై. వి 5. అనువు. "గీ. నృపవధూటిని వధియింప నుపమయొకటి, యాత్మలోపల యోచించి యద్భుతముగ" "గీ. తత్క్షణంబ యొక్కతిస్కురుఁ గల్పించి, యార్యవినుతశీలయైనయట్టి, జనవరేణ్య దేవి సమయింపఁదగు నుపాయంబు గఱపి యరుగు మనినవాఁడు." హరిశ్చ. 5, ఆ. 110; వి. పు 7, ఆ. 8: చూ, ఉపాయము; వా 6. గోధుమనూకలోఁ జేసిన పిండివంటి భక్ష్యము: (రూ-ఉప్మా.) చూ, భక్ష్యము.

ఉపమరి. వై. విణ. ఉపాయశాలి. "క. ఉపమరివై సత్యంబును, నెపములులేకుండ నెంచు నెరజాణుఁడవై" వేమన. 527: చూ. సమర్థుఁడు.

ఉపమాత. సం వి ఋ. స్త్రీ 1. పాలిచ్చి పెంచు (దాది) తల్లి; చూ, దాది; విణ 2. ఉపమానము చెప్పువాఁడు.

ఉపమానచింతామణి. వి. గంగేశోపాధ్యాయుని విరచితము చూ, కావ్యనాటకములు.

ఉపమానపూర్వపదకర్మధారయ సమాసము. సా. ఉపమానము పూర్వపదముగనున్న నుపమానపూర్వపదము. ఏవస్తువును గురించి మనము మాటలాడుచున్నామో యది యుపమేయము ఒకఁడు తియ్యగ మాటలాడినప్పుడు ఆమాటలను గురించి చెప్పుటలోఁ దేనెమాటలు అనినచో 'మాటలు' ఉపమేయము తేనె యుపమానము. అనఁగా మాటలు తేనెవలెఁ దియ్యగా నున్నవని యర్థము. తేనవంటి మాటలు అని విగ్రహము ఇచ్చుట నుపమానమైన తేనె యను మాట ముందుగానుండుటచే 'తేనెమాటలు' ఉపమానపూర్వపద కర్మధారయము. ఇట్లు చిగురుఁగేలు-పూవుఁబోఁడి. ఇత్యాదులందు ఉత్తరపదంబు ప్రధానాది యని యెఱుంగునది. (కర్మధారయ సమాసనిరూపణంబు లేడింటిలో నొకటి. "కౌముదీవిశదాభ్రతియా వాణీ రతిసుందరీ, లతాతన్వీ సగా ద్రాక్షామధురాంగిరమ్." కౌముదీవవిశద—కౌముదీవిశదా, రతిరివసుందరీ —రతిసుందరీ, లతేవతన్వీ—లతాతన్వీ, ద్రాక్షేవమధురా—ద్రాక్షామధురా, ఘన ఇవశ్యామః—ఘనశ్యామః ఇత్యేవమాదయః) చూ, కర్మధారయము.

ఉపమానము. సం. వి అ.న. 1. ఒకానొక అర్థాలంకారము: చూ, ఉపమ. 1; 2. పోలిక: చూ, సామ్యము; 3. పోల్పఁదగిన చంద్రాదిః చూ, ఉపమ. 3; 4: చూ, ఉపమ. 4; అం. 5. ప్రత్యక్షాదిప్రమాణములలో నొకటి: చూ, ప్రత్యక్షాది ప్రమాణములు; 6 తార్కికప్రమాణములు నాలుగింటిలో నొకటి: చూ, తార్కికప్రమాణములు; (అర్థాలంకారమునకు :— ఉదా.—మిత్రమా! నేడు నీరాక యిష్టదేవతాదర్శనంబు లభించినట్లును, పర్వదినంబు

చేకూరినట్లును, చిరకాలకాంక్షితంబగు నర్థంబు సిద్ధించినట్లును, నష్టద్రవ్యము తిరుగ లభించిన యానందంబునను మనంబునకత్యానందంబు సంధిం చుచుండెడి.)

ఉపమానలుప్త. సం. వి. ఆ. స్త్రీ. లుప్తోపమాలంకారము (చూ, ఉపమ 1.): చూ, హేతువు 2; (చూ, అలంకారము. 8)

ఉపమానోత్తరపదకర్మధారయము. వా. ఉపమానము త్తరపదముగాఁ గలది యుపమానోత్తరపద కర్మధారయము. ఉ -ముఖపద్మము. ఇచ్చట నుపమానమైనపద్మము రెండవపదముగా నున్నది. ఇట్లు వోయుఁదమ్మి దీనినే యుపమితిసమాసమందురు సింహము-శార్దూలము-నాగము-వ్యాఘ్రము-పుంగవము-ఋక్షము-ఋషభము-కుంజరము-చంద్రుఁడు ఇత్యాదులు త్తరపదము లైనపుడు శ్రేష్ఠార్థమును దెలుపును. పురుష సింహము-మునికుంజరుఁడు ఇత్యాది. ఇందు సామాన్యధర్మము చెప్పరాదు. (కర్మధారయ సమాసనిరూపణంబు లేడింటిలో నొకటి. "రామోఽయం పురుషవ్యాఘ్రస్సంవృతః కపికుంజరైః, హనిష్యతి బలాద్యుద్ధే రావణం రాక్షసర్షభమ్." పురుషో వ్యాఘ్ర ఇవ-పురుషవ్యాఘ్రః, కపయః కుంజరా ఇవ-కపికుంజరాః, రాక్షసః ఋషభ ఇవ-రాక్షసర్షభః, కవిర్వ్యాఘ్ర ఇవ కవివరాహః ఇత్యేవమాదయః.): చూ, కర్మధారయము

ఉపమావాచకము వా. ఉపమను జెప్పు శబ్దము పమావాచకము. అది యిందు "వలె"నై యున్నది. అది కీర్తికిని వెన్నెలకును సామ్యమును జెప్పుచున్నది గావున నుపమావాచకము. ఇట్లు పోలె, వంటి, తుల ఉద్ది, ఈడు, సరి, జత, సమానము, తుల్యము, సదృశము, నిభము, సంకాశము, నీకాశము, మిత్రము, బంధువు, చుట్టము మొదలగునవియు నుపమావాచకములే. (సూ. 49. ఉపమానంబులనే కంబులగుచో నుపమావాచకంబు కడదాని కొక్కటియ కొన్నియెడలఁగననగు.ఉ. శారదనీరదము చంద్రబింబము కర్పూరమువలెనీయశస్సు ధవళము.)

ఉపమించు. సం. స. క్రి పోలఁజేయు: చూ, పోలుచు.

ఉపమితము. సం. విశే. (అ. ఆ. అ.) పోల్పఁబడినది

ఉపమితి. సం. వి. ఇ స్త్రీ. పోలిక: చూ, సాదృశ్యము.

ఉపమేయము సం. వి. అ న. 1 ప్రకృతము వర్ణించువస్తువు. పోలికగల రెండువస్తువులలోఁ గొంచెము తక్కువదై ప్రస్తుతము వర్ణింపఁబడుచున్నది యుపమేయము. అది యిందుఁగీర్తియైయున్నది అది తెలుపుచే వెన్నెలకంటెఁ దక్కువదైనదియుఁ బ్రస్తుతము వర్ణింపఁబడుచున్నదియును గావున నుపమేయము; (వ్యా. సూ. 45. ఉపమేయము ప్రథమాంతమగునపుడు "అట్లు" పరంబైనచో నుపమానంబులగు నామతదస్మద్యుష్మదాత్మార్థములకు షష్ఠియగు. తదర్థకము — వానియట్లు, దీనియట్లు వానియట్లు; అస్మదర్థకము —నాయట్లు, మాయట్లు; యుష్మదర్థకము.—నీయట్లు, మీయట్లు; ఆత్మార్థకము.—తనయట్లు, తమయట్లు ఇట్లు కరణిమాడ్కులును గ్రహించునది; సూ. 48. ఉపమేయము ద్వితీయాద్యంతమగునపుడు పోలె ప్రభృతులు పరంబులగుచో నుపమానంబులకు నుపమేయ విభక్తులయగు. ఉ. మమ్ము ఖీరులఁబోలె వెఱపించెదవులోనైనవి)

ఉపమేయోపమ. సం, వి. ఆ. స్త్రీ. ఒక యర్థాలంకారము (చూ, అలంకారము. 8.): చూ, హేతువు. 2. ఉపమానోపమేయములు రెం

డును ఒకదానికొకటి యుపమానములైన యెడల నుపమేయోపమ. ఉదా.—రామునికి సముద్రుఁడే సాటి, సముద్రునికి రాముఁడే సాటి; ధర్మమర్థమువలె, అర్థము ధర్మమువలె నీయందున్నవి.

ఉపయమము. సం. వి.అ. పుం. 1. పెండ్లి: చూ, వివాహము; 2. యముని సమీపము: ఉపయామము.

ఉపయాచితకము. సం. వి. అ. న. అభీష్టసిద్ధికై దేవతలకీఁబడు ద్రవ్యము: చూ, మ్రొక్కుబడి

ఉపయామము. సం. వి. అ. పుం: చూ, ఉపయమము.

ఉపయుక్తమగు. మి. అ.క్రి: చూ, పొందుపడు.

ఉపయుక్తము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఒదవుబడినది; 2. సమృద్ధమైనది, పెరిగినది: చూ, పృథులము.

ఉపయోగము. సం. వి. అ. పుం. 1. ఒదవుబడి: చూ, సమృద్ధి; 2. వ్యా. సూ 11. ఉపయోగంబున నాఖ్యాతకుఁ దృతీయావలసలగు. ఉ.—మామగవారు ద్రోణాచార్యుచే విద్య నభ్యసించిరి కుశలవులు వాల్మీకులతో రామాయణముఁ బఠించిరి. వానివలననే విద్య గ్రహించితి. ఆఖ్యాత=నియమముతో విద్య నేర్పు వాఁడు; ఉపయోగము=నియమముతో విద్య గ్రహించుట.

ఉపయోగించు. సం. అ. క్రి. 1. ఒదువు: చూ, సమృద్ధమగు; 2: చూ, పొందుపడు.

ఉపర. సం. వి. ఆ. స్త్రీ. నాలుక ౦డెనుంచెడు నాడా: చూ, నాడె

ఉపరంధ్రము. సం. వి. అ. న. మృగముల వెనుక కాలి మూలమునకును ప్రక్కకును నడిమి చోటు: చూ, తొలకు.

ఉపరక్తుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. రాహువుచే పట్టఁబడినవాఁడు. (చంద్రుఁడు లేక సూర్యుఁడు.); 2. జూదము మొదలైన వ్యసనములచేత తొందరఁబడ్డవాఁడ: చూ, వ్యసనార్తుఁడు.

ఉపరక్షణము. సం వి. అ. న. 1. బత్తెముల వారు సందడిలేక తొలఁగించుట చూ, సజ్జనము; 2. కబిగరక్షణార్థమై చుట్టును కట్టిన వెలుఁగు లోనగునది: చూ, సజ్జనము.

ఉపరతము సం, విశే (అ. ఆ. అ.) ఉడిగినది

ఉపరతి. సం వి. ఇ. స్త్రీ 1. ఊఱట చూ విశ్రాంతి; 2: చూ, పురుషాయితము; అం తే శమదమలాదింటిలో నొకటి: చూ, శమాదులు.

ఉపరథ్యా. సం. వి. ఆ. స్త్రీ. పసులులోనగువాని రాకపోకలచేత నేర్పడిన ఊరిముందటి దారి: చూ, మార్గము. 1

ఉపరమము. సం. వి. అ. పుం రూ-ఉపరామము. ఉడుకువ: చూ, విశ్రాంతి.

ఉపరాగము, సం. వి. అ పుం. 1. రాహువు సూర్యచంద్రులను పట్టుట: చూ, గ్రహణము. 1; 2: చూ, గ్రహకల్లోలము; విశే. 3 ధర్మము కానిది: అధర్మము, అన్యాయము, అపన్యాయము; (తె. ప):—అన్నెము, అపపాడి, అవనాయము; వి. 4. వ్యసనము: చూ, దుఃఖము.

ఉపరామ. సం. అవ్య. రాముని సమీపమున.

ఉపరామము సం. వి. అ. పుం: చూ, ఉపరమము.

ఉపరి. సం. అవ్య. మీఁదివైపు: చూ, మీఁదు. 2

ఉపరిక్షేత్రము పా. ధరాతలము (సూపర్ ఫిసియస్)

ఉపరిభాగము. పా. (సర్ ఫేస్.)

ఉపరివైశాల్యము. పా.(సూపర్ ఫిజికల్ ఏరియా, అప్పర్ యేరియా.)

ఉపరిష్టాత్తు. సం. అవ్య. మీఁదివైపు: చూ, మీఁదు. 2.

ఉపరుద్ధము. సం. విశే. (అ. ఆ. అ) అడ్డగింపఁబడినది: చూ, రుద్ధము. 1.

ఉపరోధము. సం. వి. అ. పుం. అడ్డగింత: చూ, నిరోధము 1.

ఉపరోధించు. సం. స. క్రి. అడ్డగించు, చూ, నిరోధించు

ఉపర్యభియోగము. పా. (అప్పీలు) వైయధికారికవిన్నపము.

ఉపల. సం వి. ఆ. స్త్రీ. 1. కల్వపుగుండు: చూ, పాత్రము. 1; 2. నూరెడుగుండ్రాయి: చూ, పాత్రము. 2; 3. గుండ్రాయి: చూ, మెట్టు.

ఉపలంభము. సం. వి. అ. పుం 1. కుడుపు: చూ, భుక్తి 2; 2. జ్ఞానము: చూ, బుద్ధి.

ఉపలక్షణము. సం. వి. అ. న. ఒకటె నుద్దేశించి చెప్పఁబడి సామాన్యధర్మము చే తదితరస్థలముల యందును ప్రవర్తించుట.

ఉపలనాడి. సం. వి. ఈ. స్త్రీ. గరిండము చూ, పిడక.

ఉపలభ. సం. వి. ఆ. స్త్రీ. మతి: చూ, బుద్ధి

ఉపలబ్ధము. సం. విశే. (అ. ఆ. అ.) 1. పొందఁబడినది చూ, ప్రాప్తము 1; 2. తెలియఁబడినది: చూ, వ్యక్తము. 2.

ఉపలబ్ధార్థ. సం. వి. ఆ. స్త్రీ. ఏయుపాయము చేతనైనను ఎఱుఁగఁబడిన అర్థముఁగలది: చూ, పరికథ.

ఉపలబ్ధి. సం వి. ఇ. స్త్రీ. 1. జ్ఞానము: చూ, బుద్ధి; 2. పొందు: ఒగా, స్నేహము. 1

ఉపలము. సం. వి. అ. పుం. 1. శిల: చూ, రాయి; 2. మణి: చూ, రత్నము. 1; 3. కల్వపుగుండు: చూ, పాత్రము. 1; 4. నూరెడుగుండ్రాయి: చూ, పాత్రము. 2; 5. గుండ్రాయి: చూ, మెట్టు.

ఉపలసంప్రకీర్ణ. అం. అశ్వసంచారమార్గములలో నొకటి: చూ, అశ్వసంచారమార్గములు.

ఉపలాలనము సం వి. అ. న: చూ, బుజ్జగింత. 1

ఉపలాలించు సం. స క్రి: చూ, బుజ్జగించు.

ఉపలాలితము. సం. విశే. (అ. ఆ. అ.) బుజ్జగింపఁబడినది.

ఉపలాల్యము అం. నాటికలు పదునెనిమిదింటిలో నొకటి, ఒకటంకము. కథ ప్రసిద్ధము, శృంగార హాస్య కరుణ శ్లోకములు ముఖ్యములు, కీర్తన లుండును: చూ, నాటికలు.

ఉపలింగము. సం. వి. అ. న. దేశోపద్రవము: చూ, విపత్తు.

ఉపలిప్తము. సం. విశే (అ. ఆ. అ.) అలుకఁబడినది.

ఉపలేపకధాతువు. పా (ఎపితెలియమ్)

ఉపలేపనము. సం. వి. అ. న. అలుకుట: చూ, గోముఖము.

ఉపలోలకము. అం. అలంకారము లేడింటిలో నొకటి: చూ, అలంకారము. 3.

ఉపవడము. దే. వి. రూ-ఉప్పవడము: చూ, మేలుకోలు.

ఉపవనము. సం. వి. అ. న 1. మనుష్యులు వేసి పెంచినతోఁట: చూ, వనము. 2; 2. ఇంటి తోఁట: చూ, వనము. 2.

ఉపవర్గము. సం వి. అ. పుం. 1. మారితెవులు: చూ, మారి; 2 ఉపద్రవము: చూ, విపత్తు.

ఉపవర్ణము. సం. వి. అ. పుం నాలుగు వర్ణముల యొక్క యనులోమజాతి.

ఉపవర్తనము. సం. వి. అ. న 1. విలాతి; అనేక పట్టణములుగల గొప్ప భూభాగము: చూ, దేశము; 2. ఇరువదిగ్రామములు చేరిన భూభాగము; చూ, దేశము.

ఉపవర్షుఁడు. సం. వి. అ. పుం. కృతకోటి, హలభృతుఁడు: చూ, ముని. 1.

ఉపవసథము. సం. వి. అ. పుం. గ్రామము: చూ, దేశము.

ఉపవసించు. సం. అ. క్రి. 1. వ్రతాదులయందు పస్తుండు. "ఆ ఉపవసించుచుండి యొగి నీళ్లమునిఁగియుఁ, గూడువండి వేల్చుఁగుడువుమనుచు, గాని నోరుగొట్టి తానె తిందురుగదా, విశ్వ." వేమన 538; 2. జ్వరాదులచే లంకణముచేయు: చూ, పస్తుండు.

ఉపవస్తము. సం. వి. అ. పుం, న. 1 వ్రతాదులకొఱకుఁజేయునుపవాసము: చూ, లంకణము; 2. జ్వరాదులచేతనుండెడి యుపవాసము: చూ, లంకణము.

ఉపవాక్యము. పా. 1. వాక్యములయిదింటిలో నొకటి: చూ, వాక్యములు; 2. కర్తగాఁగాని, కర్మగాఁగాని వాడఁబడువాక్యముపవాక్యము. ఉ.—నీ వేమిచేసితివో నాకుఁ దెలియదు—అడిగితివని వింటిని.

ఉపవాటిక సం వి ఆ. స్త్రీ. 1. మంత్రుల గృహముతోఁ జేరిన తోఁట: చూ, వనము. 2; 2. వేశ్యాగృహారామము: చూ, వనము. 2; (ఉగ్రవాటిక. శబ్దార్థకల్పతరువు.)

ఉపవాయువులు అం. నాగము, కూర్మము, కృకరము, దేవదత్తము, ధనంజయము. (5): చూ, వాయువు.

ఉపవాసము. సం. వి. అ. పుం, న: చూ, ఉపవస్తము. "క. భూసురులకు నృపులకు నుపవాసము దగుఁగాని యన్యవర్ణులకుఁ దవీ, శూసక్తి గలిమి పెద్దయు, దోషంబని విందుధర్మధుర్యస్వాంతా." భార. అను. 4, ఆ. 143.

ఉపవాహ్యము. సం. వి. అ. పుం. ఔపవాహ్యము, రాజెక్కెడి యేనుఁగు: చూ, హస్తి.

ఉపవింశము. సం. విశ. (అ. ఆ. అ.) ఇరువదింటి సంఖ్యగలది.

ఉపవిద్యలు. అం. 1. శిక్ష.— పుస్తకవాచకము (గ్రంథము చదువుట.). శుకశారికాప్రలాపము (చిలుకలకు గోరువంకలకు మాటలు నేర్పుట.); 2. వ్యాకరణము.—దేశభాషా విజ్ఞానము. (స్వదేశభాషను దెలియుట.) అవాంతరములు —అక్షరలక్షణము, లేఖనము; 3. నిరుక్తము —నైఘంటికజ్ఞానము. (అమరము, అమర శేషము, విశ్వము, విశ్వప్రకాశము, శబ్దార్ణవము, శబ్దలింగార్థచంద్రిక, గూఢదళము, వేగని, హలాయుధము, వైజయంతి, ద్విరూపకోశము, సరస్వతీవిలాసము, విశేషామృతము మొదలగునవి తెలియుట.); 4. జ్యోతిషము, (1) గణితశాస్త్రము. (క్షేత్రము, బీజము, అంకము, భిన్నములని యనేకభేదములుఁ గలవు.) ఇందుకుఁ బ్రధానగ్రంథములు లీలావతి, విమలవతి; (2.) వాస్తుశాస్త్రము — గృహములు, సౌధములు, దేవాలయములు నిర్మించుటకు యుక్తాయుక్తములఁ దెలియఁజేయునది. అవాంతరము శల్యవాస్తు (ఇంటిలో నేదిక్కున నేశల్యములుఁ గలిగినది తెలియఁజేయునది.) ఈవాస్తు కాలామృతము, ముహూర్తమార్తాండము మొదలగు గ్రంథములు వివరింపఁబడి యుండియుఁ బ్రత్యేక గ్రంథములను గల్గియుండె; (3) శకునశాస్త్రము.— (ముందనుభవమగు శుభాశుభ లక్షణములఁ దెలుపునది.) తిర్యగ్జంతువుల నడకలవలనను, శుభాశుభవస్తువు లెదురు కొనుటవలనను సుఖదుఃఖము లెఱింగించునది; (4) స్వరశాస్త్రము.— కుడియెడమ ముక్కురంధ్రముల వెడలు వాయువు సూర్యచంద్రుల స్వరములను పేరుఁ జెంది సకల శుభాశుభములను లోకవ్యవహారములను జీవితకాలమును దెలియఁజేయునది.

ఈశాస్త్రము ప్రత్యక్షప్రమాణము; (5)ప్రశ్నశాస్త్రము.—పోయిన వస్తువులను గూర్చియును, ముందుగలుగు లాభనష్టములను గురించియును, కాలఫలములఁగూర్చియు నడుగఁ జెప్పఁదగినది అవాంతరములు, ముష్టిప్రశ్నము, నష్టప్రశ్నము; 5 కల్పము.—కల్పించునది వేదములోఁ జెప్పఁబడియున్న దర్శపూర్ణమాసాది యాగములలోఁ జేరియున్న క్రియలకు దేనితర్వాత నేదియొ ఆచరింపను బోధించెడిదియనుట. ఈకల్పము సూత్రములు నాలుగు వేదములకును వానిలోఁ గల ప్రతిశాఖకును ఒక్కొక్క గ్రంథముచొప్పున పుట్టియున్నట్లు కన్పట్టుచున్నవి; 6. ఛందస్సు.—కవిత్వరచన (ఆశు, గర్భ, బంధ, చిత్రకవిత్వములు.); 7. ఋగ్వేదము.—దీనిచేత దేవతలు స్తుతిచేయఁబడుదురు, 8. ఋగ్వేదోపవేదము (ఆయుర్వేదము.)— ఈశాస్త్రము మొదట క్షీరసముద్రమును దేవాసురులు మథించినప్పుడు వారికి నమృతము నిచ్చుటకై విష్ణువు క్షీరసముద్రపు ధన్వ, అనఁగా తెరయందు, తర, తేలియుండుట ధన్వంతరి యనిపించుకొని దేవవైద్యునిచేత రచియింపఁబడినది;— (1)ధాతురసవాదము.—(కొండలు నులఁ బుట్టిన యభ్రకము, తాళకము, శిలాజిత్తు, హరితాళము, మణిశిల, మైలతుత్తము మొదలయిన వాని యొక్కయు, పాదరసము, గంధకము మొదలగు రసములయొక్కయు గుణములను దెలుపునది.); (2.) అంజనవిద్య. (ఒకవిధమగు కాటుక నఱచేతికివ్రాసి యందువలనఁ బోయిన ధనమును, దొంగలను, నిక్షేపములను దెలియఁదగినది); (3) వశ్యౌషధప్రయోగము.—స్త్రీపురుషులొకరి కొకరు వశులగుటకుఁ దగు నౌషధ ప్రయోగము దెలియఁజేయునది.); (4) పాకశాస్త్రము — ఇందు సలక్షణపాకములు ప్రసిద్ధములు సమస్తరోగంబులకు నౌషధంబులేకయే భక్ష్యపదార్థముల యందుప్పు పసుపు కారము మొదలగు వస్తువులు సూక్ష్మాధిక్యప్రయోగము వలన నౌషధసమానములై యారోగ్యకరములగుచుండును. రోగనిదానము చేయఁజాలి వివిధవస్తుగుణము దెలిసికొని వంటచేసి భుజించుటవలన నది బహురుచ్యమై పథ్యమై యౌషధప్రాయమై యారోగ్యప్రదమగును. సూదశాస్త్రము.— "శ్లో॥ అర్ధాఢకం రుచిరపర్యుషితస్య దధ్నః ఖండాన్ని షోడశ పలాని శశిప్రభస్య । సర్పిః పలం మధు పలం మరిచం ద్వికర్షం శుంఠ్యాః పలార్ధమపి చార్ధపలం చతుర్ణాం॥ శ్లక్ష్ణే పటే లలనయా మృదుపాణిఘృష్టా కర్పూరధూళి సురభీకృత కుంభసంస్థా । దివ్యా వృకోదరకృతా సరసా రసాలా సాస్వాదితా భగవతా మధుసూదనేన." సే 2 గట్టిపెరుగు, తు 4 నెయ్యి, తు4 తేనె, తు 2 మిరియాలు, తు 2 శొంఠి, యీవస్తువులు నూరి వస్త్రఘాళితముచేసి పెరుగు బాగా మర్దించి ఏలకులు పచ్చకర్పూరము ఖండశర్కర సే ౧ కలిపి పుచ్చుకొనేది. (5) దోహదశాస్త్రము —(వృక్షలతాగుల్మకాలములయందు పుష్పించి ఫలించుటకుఁ జేయు క్రియలు.) దాడిమాదివృక్షదోహదము.—దాడిమి, వెలఁగ, నారికేళము, పనస, మాతులంగము, బీజపూరము, నారింజ, అరఁటి, ద్రాక్ష, మామిడి, లేఁతమామిడి, సంపెంగ, పున్నాగ, గిరిమల్లిక, వకుళ, దాసన, రేఁగు, తిందుకము, చింత, జాజి, మల్లె, కరవీరము, గోరింట, మాధవీలత. చిక్కుడుతీఁగె, పొట్లతీఁగె, బీరతీఁగె, కాకరతీఁగె, కూశ్మాండము; (ఈ పదములకడ వాని వివరములు చూచుకొనవలయును.); 9. యజుర్వేదము.— (దీనిచేత దేవతలు పూజింపఁబడుదురు.) (1) కామశా

శాస్త్రము.—మనస్సు మొదలగు నింద్రియముల చేత కోరఁబడిన విషయానుభవసుఖమును గోరుట ఇది మన్మథదైవత్యమై ధర్మార్థముల కంటె నిహపరలోక సుఖసాధకమై మోక్షకరంబై యుండును. "శ్లో. బలంబలవతాంచాహం కామరాగ వివర్జితమ్। ధర్మావిరుద్ధో భూతేషు కామోస్మి భరతర్షభ." అని భగవద్గీతయందు సప్తమాధ్యాయమున ౧౧ వ శ్లోకము; 10. యజుర్వేదోపవేదము. (అర్థవేదము.—(1) స్వర్ణరత్నాది పరీక్ష బంగారము వన్నె తెలిసి వెల నిర్ణయించుట. వజ్రము, పద్మరాగము, మరకతము, గోమేధికము, వైడూర్యము, పుష్యరాగము, మౌక్తికము, ప్రవాళము, నీలము ఈనవరత్నములకుఁ గలుగు జన్మస్థానములు, జాతులు, గ్రహములు, దోషము తెలిసింగించుచుఁ దత్తద్రత్నధారణమునఁ గలుగు ఫలాఫలములఁ దెలుపునది; (2) ద్యూతము, ప్రాణిద్యూతము, అప్రాణిద్యూతము అని ద్వివిధము. ప్రాణి ద్యూతము = పొట్టేళ్లు, కోళ్లు, డేలు, పికిలిపిట్టలు, పావురములు, కౌఁజులు, గుఱ్ఱములు మొదలగు తిర్యగ్జంతువుల పందెమిడి పోరాడించుట. అప్రాణిద్యూతము=సోగటాలు, చతురంగము, గంజీఫా, ఇస్పేటు, పచ్చీసు మొదలగు పందియమిడి యాడునాటలు. ఇందు కోళ్ళు మొదలగువాని పందియములకు వన్నెలు, తిథివార నక్షత్రాదు తెలిసింగించు కుక్కుటశాస్త్రాది గ్రంథములు గలవు; (3) కృషి.—భూమిని దున్ని పైరుపెట్టుటకు నిర్ణయసింధువు, సస్యానందము. కట్టుమత సిద్ధాంతము మొదలగు గ్రంథములు గలవు. వానియందు వర్షలక్షణాదులుఁ దెలుపఁబడియున్నవి; (4) వాణిజ్యము.—వ్యవహారముఁ జేయునప్పుడు ధాన్యాదులఁ గొనుకాలము, విక్రయకాలము, లాభవిధి, విక్రయనిషేధ వస్తువివరణములఁ దెలుపునది; (5) గోశాస్త్రము —సహదేవకల్పిత గ్రంథమొకటి కలదు. అందు గోవుల వర్ణములు, సుళ్ళు, శుభలక్షణములు వానివలనఁ గలుగు ఫలములును, పశువ్యాధులును, తదుపశమనౌషధాదు తెలిసింగించునది; (6) భూపరీక్ష —ఏభూమి నేపైరు బాగుగ ఫలించు విధమును, తియ్యనీరు లిగిన చోట్లెఱుఁగు రీతియును, యెద్దిప్రజలకు సుఖకరమగునది యును, రేవడ, ఇసుక, చౌడు, పాటిభూమి, ఎఱ్ఱభూమి, గులకరాతిభూముల లక్షణము తెలిసింగించునది; (7) సూచీవానకర్మ. (సూదులచేతఁ గుట్టుపని విశేషములు.); 11. అథర్వణవేదము.— (ఋగ్యజుస్సామ వేదములను జెందక ప్రత్యేకముగా శ్యేనయాగము మొదలైన అభిచారికకర్మలనఁగా శత్రుసంహారము ప్రయోజనముగాఁగల జపహోమాదులను వాటిని విధింపుమంత్రను అందుల అథర్వణభద్రకాళి మొదలైన యుగ్రదేవతల ప్రార్థనలు బహుఋక్కులయందుఁ గలిగియుండును ఆమంత్రములకు ఆకర్షణము, స్తంభనము, మారణము, మోహనము, వశీకరణము, ఉచ్చాటనము అనెడు షట్ప్రయోగములు మొనలైనవాటిని బోధించుటకై దూర్వాస కల్పసూత్రము మొదలైనవి కలవు. అది యావత్తు మంత్రశాస్త్రము.=ఆగమశాస్త్ర మనిపించుకొనును)—(1) ఆగమములు. 28.—కామికాగమము. యోగము, చింత్యము, కారణము, అజితము, దీప్తము, సూక్ష్మము, సహస్రము, అంశుమత్తు, సుప్రభేదము, విజయము, నిశ్వాసము, స్వాయంభువము, అనలము, వీరము, రౌరవము, విమలము, చంద్రజ్ఞానము, బింబము, తంత్రము, ప్రోద్గీతము, లలితము, స్నిగ్ధము, సంతానము, సర్వోక్తము, పారమేశ్వ

నము, కిరణము, వాతూలము. ఈ గ్రంథముల యందనేక మంత్రయంత్రతంత్ర ప్రయోగాగములఁ దెలియఁజేయుచున్నవి; (2) ఐంద్రజాలికము.—(లేనిది యున్నట్లును, ఉన్నది లేనట్లును, చూచువారికన్నులకు భ్రమ గల్పించునది) ఇవాంతరములు మహేంద్రజాలము; [illegible]కర్ణము, గోకర్ణము, గారడి, కనుకట్టు, హస్తలాఘవాదులు; (3) ప్రయోగము.—ఆకర్షణము, స్తంభనము, మారణము, మోహనము, వశీకరణము, ఉచ్చాటనములను నానావిధములగు మంత్రప్రయోగములఁ దెలుపునది; మంత్రశక్తిచే జలము, అగ్ని, వాయువు, వాక్కు, దృష్టి, శుక్లము, ధనము, ఖడ్గము మొదలగు వానిని స్తంభింపఁజేయు విధమెఱిఁగించునది, 12 ధనుర్వేదము.—(అథర్వవేదోపవేదము.)-ధనుః (అంబులపొదలుగలవారిచేతఁ గొనఁబడెడి సాధనము) (విల్లు మొదలగువానియొక్క) వేదము అనఁగ ధారణము, గ్రహణము, ఆకర్షణము, బాణసంధానము, బాణవిసర్జనము మొదలగు క్రియలను బోధించునది.) (1) మల్లశాస్త్రము — ఈ శాస్త్ర విషయ గ్రంథములంతరించినను గొన్ని విషయములు లోకానుచారంబుగా నున్న వానినీ నిఘంటురాజమందుఁ జూపఁబడియె. (12 దండలు, 12 గతులు, 12 పరువళ్ళు, 12 మొనలు, 12 కాయమానములు, 14 విసరులు, 16 ఉపవీతములు, 32 విన్నాణములు, 32 ప్రచారములు, 8 నటుకులు మొదలగునవి); (2) గజశాస్త్రము.—గజములను గూర్చి మృగచర్మీయము, రాజపుత్రీయమను గ్రంథములయందు వివరింపఁబడి యున్నది. గజములు —భద్రము, మంద్రము, మృగము అని త్రివిధము. గభీరవేది యని భద్రమున వోకలక్షణముఁ గానంబడియెడి. అల్లసాని పెద్దనగారి భద్రేభశతకమున గానవచ్చెడి; (3) వ్యూహశాస్త్రము —కామందకముఁ జెప్పినరీతి నిందువివరింపఁబడియె.—ప్రకృతివ్యూహములు 4, దండవ్యూహములు 17, భోగవ్యూహములు 5, మండల వ్యూహములు 2, అసంహతవ్యూహములు 6, ప్రధానవ్యూహములు 6, గురుమతమున వ్యూహాంగములు 7, శుక్రమతమున వ్యూహాంగములు 5; (4) అశ్వహృదయ పరిజ్ఞానము, సారథిథికులయొక్క యుత్సాహము; (చూ, అశ్వహృదయ పరిజ్ఞానము.); 13. సామవేదము.—(ఋక్కులలో మొదటి వానినందుకొని వైదికములైన సప్తస్వరములతో పాడినది ఉద్గానము=అదే సామమనిపించుకొనును. ఋగ్వేదకాలమున శాళ్వలాయన కల్పసూత్రము ప్రసిద్ధము. సామవేదమునకు ఛాందోగ్యకల్పసూత్రము ప్రసిద్ధము; (పాపమును నశింపఁజేయునది.); 14 గాంధర్వవేదము.—(సామవేదోపవేదము) గం=గానమును, ధర్వ=ధరించిన వారు (విశ్వావసుఁడు మొదలగు దేవయోనిజాతివిశేషము) గంధర్వుల సంబంధియైనది గాంధర్వము. (నృత్త, గీత, వాద్యములనఁబడు తౌర్యత్రిక నైపుణీరూపమగు విద్య.) దానిని దెలుపు శాస్త్రము గాంధర్వవేదము. ఇదే సంగీతశాస్త్రము, నాట్యశాస్త్రము, భరతశాస్త్రమని వాడఁబడును. ఈవిద్యయు సర్వవిద్యేశ్వరుఁడగు శివునివలనఁ బ్రకాశించినది భావ, రాగ, తాళములని సంక్షేపముగ మూఁడైయున్నవి. అమూఁటిలో భావము అభినయమని వ్యంజకమని యనిపించుకొనును. భావము. (గేయప్రబంధరూపమైన వాక్యములయొక్క తాత్పర్యము.) అదె అభి-ఎదుటను, నయము-పొందించుట. అనఁగఁ జూచు శ్రోతలకు వినిపింపఁబడు ప్రబంధార్థమును నేత్రహస్తాదులచేత

సూచించుట. ఇదే అభినీయమానుఁడగు రామాది కథానాయకుని తాత్పర్యమును వ్యంజించెడిది (సభాసదులకుఁ దోపఁజేసెడిది) కాన వ్యంజకమనిపించుకొనినది. ఈఅభినయము ఆంగికము, వాచికము, ఆహార్యము, సాత్త్వికమని నాల్గువిధములు. ఈయభినయము పదార్థము నభినయించిన నాట్యమనియును, వాక్యార్థము నభినయించిన నృత్యమనియును అర్థము ననుసరింపక మనోహరమైన తాళప్రజతులతోఁగూడిన స్వరప్రజతుల ననుసరించి యడుగులు వేసెడి గాత్రవిక్షేపమాత్రము నృత్తమనియును వ్యవహరింపఁబడును. ఈనృత్తము పురుషుఁడు కఠినపరిశ్రమగను గలుగునట్టుగ నాడెడిదైన తాండవమనియును, స్త్రీ సుకుమారముగఁ బరిశ్రోగములుగ నాడినదైన లాస్యమనియుఁ జెప్పఁబడును. ఈయాటలకన్నిటికిఁ గర్తలగునటిగాని, నటుఁడుగాని యాడుటను గుఱించి కదలింపవలసిన శిరఃప్రభృతి పాదపర్యంతావయవములక్రియలు ప్రత్యవయవమునకు వేర్వేరై యున్నవి వానిలో నాట్యోపయోగములైన యంగములు 19, శిరఃక్రియలు 17, దృష్టిక్రియలు 18, రసదృష్టులు 8, రసస్థాయీభావమునఁబుట్టిన దృష్టులు 8, సంచారీభావమునఁ బుట్టిన దృష్టులు 20, తారాక్రియలు 9, పుటక్రియలు 9, భ్రూక్రియలు 7, నాసికాక్రియలు 6, గండక్రియలు 6, అధరము 6, చిబుకము 8, ముఖక్రియలు 6, కంఠక్రియలు 4; హస్తక్రియాభేదములు:—బాహుప్రచారములు 10, హస్తక్రియలు 20, హస్తప్రచారములు 15, హస్తకరణములు 4, హస్తక్షేత్రములు 3, ఉత్తమక్షేత్రములు 3, మధ్యమక్షేత్రములు 5, అధమక్షేత్రములు6; మతాంతరము:—హస్తక్షేత్రములు 13, అసంయుతహస్తములు45, సంయుతహస్తములు 32, నృత్తహస్తములు 29, హస్తప్రాణములు 12, వక్షఃక్రియలు 5, జఠరక్రియలు 3, పార్శ్వక్రియలు 5, కటిక్రియలు 5, ఊరూక్రియలు 5, జంఘాక్రియలు 5, చరణక్రియలు 6, స్థానకములు 30, పుంస్థానకములు 6, స్త్రీస్థానకములు 3, ఏకవింశతిస్థానకములు 21, భూచారులు16 ఆకాశచారులు16, భౌమమండలములు 10, ఆకాశమండలములు 10, కరణములు 108 మున్నగునవి వాడఁబడుచున్నవి; ఇది నందికేశ్వరవిరచితమగు భరతార్ణవాది గ్రంథములలో లక్షణ వినియోగములతో వివరింపఁబడి యున్నది. దీనిఁ దెలిసి నటించెడువాఁడు నటుఁడు. వానికి అభినయింపఁదగినవి పంచభావములతోఁ గూడిన రసములు.—వీటి భేదములను లక్షణములను, శృంగారతిలకము, రసకలిక, రసమాలిక, రసపదఘుటిక మొదలగు గ్రంథములలో వివరింపఁబడి యున్నది. ఈ గ్రంథములు రూపకములు, కావ్యములు అని రెండువిధములు. రూపకములు—యథాయోగ్యముగా ముఖప్రతిముఖాది పంచసంధులు కలవి. వీటిలో స్త్రీలుగాని క్షుద్రజాతిపురుషులుగాని మాటలాడినప్పుడెల్ల మధ్యమధ్య ప్రాకృతభాషవాగలును ఈ రూపకములు పదియును రూపకముకడఁజూచునది. మఱియు కావ్యములు 2, సాహిత్యకావ్యములు 2, రీతులు 4, వృత్తులు 4, గుణములు 23, పాకములు 4, శబ్దాలంకారములు 39, అర్థాలంకారములు 100, రసవదలంకారములు 18, రసస్థాయీభావములు 9, సంచారీభావములు 33, శృంగారచేష్టలు 18, ద్వాదశావస్థలు 12, విప్రలంభము 4, అర్థాంతరసంక్రమితవాచ్యములు 2, అత్యంతతిరస్కృతవాచ్యములు2, అభిధామూలధ్వనులు 3, సంలక్ష్యక్రమవ్యంగ్యము 3; శబ్దశక్తిమూలానురణనరూపవ్యంగ్యము 4, అర్థశక్తి

మూలానురణనరూపవ్యంగ్యము 3, ఉభయశక్తి మూలానురణనరూపవ్యంగ్యము 1, ధ్వనిభేదములు 1326 ను సంకరములతోఁ గూడిన 5304 వీటితోఁగూడిన కావ్యముఁగూడ ధ్వని యనిపించుకొనును. ఇదే యుత్తమకావ్యము, ధ్వని ముఖ్యముగాలేని కావ్యము మధ్యమమును గుణీభూతవ్యంగ్యము ననిపించుకొనును. ధ్వని స్ఫుటముగాఁ దోఁచఁబడనిది యధమకావ్యమును చిత్రము ననిపించుకొనును. కావ్యమంతయు ధ్వనిమయము. గోవర్ధనాచార్యుఁడు చేసిన "ఆర్యాసప్తశతి, అమ్రుకకావ్యము" మొదలైనవి అరుదుగాని తక్కినవి తఱచుగా నారీతినుండవు. మఱియు కావ్యనాటకములు పెక్కులు గలవు. ఇక రాగాధ్యాయమును తెలిసికొనవలెను. రాగజ్ఞానమును గుఱించి యపేక్షితములయిన అష్టాదశపదార్థములలో నాదము 2, శ్రుతులు 22, స్వరము 7, స్థాయి 3, గ్రామము 3, షడ్జగ్రామగత మూర్ఛనలు 7, మధ్యమగ్రామగత మూర్ఛనలు 7, గాంధారగ్రామగతమూర్ఛనలు 7, అందు తానముల వివరము షడ్జమధ్యమగ్రామములలోఁ జెప్పఁబడిన మూర్ఛనాసప్తకద్వయములో ప్రత్యేకమతాంతరభేదములు నాలుగు గలవు. వాటిచేత నొక్కొక్కసప్తక మిరువదెనిమిది భేదములుగానైనది అవాంతర భేదములు 4, తానములు 8, శుద్ధతానములు 28, సహీనతానములు 7, రిహీనతానములు 7, పహీనతానములు 7, నిహీనతానములు 7; కూటతానములు 28:—రహీనతానములు 7, రిహీనతానములు 7, గహీనతానములు 7, మహీనతానములు 7; సర్వతానములు 28:—స-మ-హీనతానములు 7, ప-రి-హీనతానములు 7, రి-ధ-హీనతానములు 7, ని-గ-హీనతానములు 7; వర్ణచతుష్కము, అలంకారములు 63:—స్థాయివర్ణగతాలంకారములు 7, ఆరోహివర్ణగతాలంకారములు 12, అవరోహివర్ణగతాలంకారములు 12, సంచారివర్ణగతాలంకారములు 25, అలంకారములు 7; గమకములు 15; అంశములు :— శుద్ధజాతులు 7, జాతులు 11, సప్తస్వరయుక్తరాగములు, షట్స్వరయుక్తరాగములు, పంచస్వరయుక్త రాగములు, చతుస్స్వరయుక్తరాగములు, త్రిస్వరయుక్తరాగములు, ద్విస్వరయుక్త రాగములు, ఏకస్వరయుక్తరాగములు; మఱియు రాగాంగములు 13; భాషలు :— సౌవీరజభాషలు 4, కకుభజభాషలు 7, టక్కజభాషలు 21, పంచమజభాషలు 10, భిన్నపంచమజభాషలు 4, ఉత్కలకైశికజభాషలు 2, హిందోళజభాషలు 9, భోటజభాష 1, మాళవకైశికజభాషలు 13, గాంధారపంచమజభాష 1, భిన్నషడ్జకజభాషలు 17, వేసరషాడవజభాషలు 2, మాళవపంచమజభాషలు 8, తానజభాష 1, పంచమషాడవజభాషలు 8; సౌవీరాది 15 జనకరాగములయందుఁ బుట్టిన భాషారాగములు:— భాషాంగములు 11; విభాషలు 20:—కకుభజవిభాషలు 3, టక్కజవిభాషలు 4, పంచమజవిభాషలు 2, భిన్నపంచమజవిభాష 1, ఉత్కలకైశికజవిభాష 1, మాళవకైశికజవిభాషలు 2, భిన్నషడ్జజవిభాషలు 4, వేసరషాడవజవిభాషలు 2, పంచమషాడవజవిభాష 1; అంతరభాషలు 4:—కకుభజభాషాంతరభాష 1, పంచమషాడవజాంతరభాషలు 3; ఉపాంగములు 4; వరాట్యుపాంగములు 6; తుండ్యుపాంగములు 2; ఘూర్జర్యుపాంగములు 4; వేళావళ్యుపాంగములు 4; క్రియాంగములు 12; మఱియు సామకృతి, గాదకృతి, దేశకృతి, నాదము మొదలు క్రియాంగము పర్యంతమునైన యష్టాదశపదార్థ

ములను సంగీతరత్నాకరము మొదలగు గ్రంథములలోఁ జెప్పఁబడియున్న ప్రకారముగ నుద్దేశలక్షణ వినియోగములను సద్గురుముఖమువలన సంప్రదాయపూర్వకముగఁ జదువుకొని వాటిని నిండా అభ్యసించి సాధించి జితశ్రముఁడై సందష్టోష్ఠ మొదలుకొని సానునాసికత్వ పర్యంతములైన నిరువదిమూఁడు గాయకత్వ దోషములలో నేదోషమును జెందక రూక్షత్వము మొదలుగాఁగల కంఠధ్వనిదోషములు లేక సుగుణములు యిరువదెనిమిది మొదలగునవి కలిగియున్న గాయకోత్తముఁడు తాళవర్జితములు మొదలగు దోషములు లేక ప్రభుసభయందు సభాసదుల కాహ్లాదనార్థముగఁ బాడవలసినరీతిని యాఱు విధములుగ వినికిఁ జేసిన శాస్త్రపండితుఁ డనఁబడును. ఇక తాళాధ్యాయము చూతము. — తాళము అనఁగ తాళక్రియ (అనఁగా నృత్తగీతముల యొక్క అనుద్రుతాది ప్రమాణసహితమైన పద కవితా దత్తావృత్తకాలమును ఆవాప, నిష్క్రామాది క్రియలచేతఁ గొలిచి సరిపెట్టి నిలుపుట. తాళశబ్దమునకు మంత్రశాస్త్రీయవ్యుత్పత్తులు రెండు. ఎట్లనిన, తా=తాండవము, ల=లాస్యము. తాండవలాస్యములు గలసి తాళమనిపించుకొనినది. రెండవవ్యుత్పత్తి:— తా అనఁగాఁ దాండవాభిమాని దేవతయును తారకుఁడును నైన శివుఁడు. ల—అనఁగా లాస్యాభిమానిదేవతయగు లకులాశక్తి, శివశక్తుల సామరస్యాత్మకరూపమే తాళమనుట. మఱియొక పక్షము — తాళమనఁగా నఱచేయి. తాళములయొక్క క్రియ గనుక తాళమనఁగా నెడమ యఱచెయ్యియందుఁగాని దానితోఁ బట్టుకొనఁబడిన కాంస్యతాళమునందుఁ గాని కుడి యఱచెయ్యిగాని దానిలోఁ బుచ్చుకొనఁబడిన కాంస్యతాళముగానీ ప్రసరించి పుట్టిన ఘాతజధ్వని యనుట. తేలిన ఫలితమేమనఁగా ఘాతజ ధ్వనులతోను, తన్మధ్యస్థములయిన విరామకాలములతోనయిన నృత్యగీత వాద్య కాలపరిచ్ఛేదనమే తాళశబ్దార్థము. ఇట్టి తాళమునకు ప్రాణములు 10:— కాలప్రాణములు 12, మార్గప్రాణము 6, నిశ్శబ్దక్రియలు 4, సశబ్దక్రియలు 4, దేశీయక్రియలు 8, అం॥ ప్రాణము 6 గ్రహప్రాణము 4, జాతిక్రియ 5, ముఖ్యకళాప్రాణము 5:- ఈయైదింటియందే 96 తాళములుపుట్టి 101 తాళమయ్యెను. జన్యతాళములు 96, లయప్రాణములు 3, యతిప్రాణము 6, ప్రస్తారప్రత్యయప్రాణము 19, సూడకము (సూళాదిసప్తతాళములు) 7, వాద్యములు 4, తతవాద్యములు 20, ఆనద్ధవాద్యములు 18, సుషిరవాద్యములు 10, ఘనవాద్యము 6. పం: మహావాద్యములు 5. ఈతాళప్రాణదశకము మొదలయిన పదార్థముల భేదములును, వానిలక్షణ వినియోగములును తాళాధ్యాయమునందును, దద్వ్యాఖ్యానగ్రంథములయందును జూచి దెలిసికొనఁదగినది. ఇక నాటక పరీక్ష చేయుదము.— త్రేతాయుగమున జరిగిన శ్రీరామచరిత్రము నారదోపదేశముచేత జాగరూకుఁడైన వాల్మీకి మహాముని బ్రహ్మాజ్ఞచేత గాయత్రీవర్ణసంపుటితముగా నిరువదినాలుగువేలతోఁ గూడి సప్తకాండఘటితమైన రామాయణకావ్యమును రచించి కవితా సంప్రదాయప్రవర్తకుఁడగుటయేకాక శ్రీరాములసభలో నాయాదికావ్యమును తన శిష్యులును, శ్రీరాములకుమారులును నగు కుశలవులును కుశలవులచేత రాగతాళాన్వితముగ నభినయింపఁజేసెను. వాల్మీకులవారు కావ్యసంప్రదాయముఁ బ్రవర్తింపఁజేసినదేకాక నాటకసంప్రదాయమును గుఱించి సంస్కృతభాషా విశారములైన షట్ప్రాకృత

భాషలకు ననుశాసనముఁ జేసియున్నారు. నీయాఱుభాషలకు నొక్కటియగు వ్యాకరణమైన వాల్మీకిసూత్రములకుఁ ద్రివిక్రమాచార్యవార్త్తికమును, హేమచంద్ర ఫక్కియను భాష్యమును, అఖోత్కుజఫక్కికయను వ్యాఖ్యానము ఇవిగాక ఎలకూచిబాల సరస్వతి షడ్భాషావివరము, చెఱుకూరి వెంకటశాస్త్రులుచేసిన 'షడ్భాషాచంద్రిక' వరరుచిరచించిన 'ప్రాకృతప్రకాశము' యనెడి సూత్రగ్రంథమునకు భామహుఁడురచించిన 'మనోరమ' యను వృత్తిమున్నగునవి గలవు. ఈప్రాకృతవ్యాకరణములచేత సంస్కరింపఁబడు షట్ప్రాకృతభాషలలో నడుమనడుమను మిశ్రితమువుటచేతను నాటకములు వ్యామిశ్రములనఁబడినవి. ఇట్టి కావ్యములు, నాటకములు, సేతుమధ్యమునందుండెడి భారతవర్షములో యుధిష్ఠిరశకము మొదలు వర్తమానశాలివాహనశకము వఱకు నసంఖ్యముగాఁ బుట్టియుండెను. 15. మీమాంస — మీమాంస అనఁగా విచారణ. దానిఁజెప్పెడు శాస్త్రముకూడ మీమాంసయనఁబడును ఆశాస్త్రము సకలవేదములయొక్క తాత్పర్యార్థములను విచారణాపూర్వకముగ నిశ్చయించుటయందు తాత్పర్యముగలది. (1) యోగశాస్త్రము, (2) సాంఖ్యము, (3) వేదాంతశాస్త్రము, (4) అలంకారశాస్త్రము, (5) అణిమాదిసిద్ధులు, (6) అదృశ్యము, (7) పరకాయప్రవేశము, (8) ఆకాశగమనము మున్నగునవి. 16. న్యాయశాస్త్రము.— న్యాయముఅనఁగా దృష్టాంతము. దానివలనఁ దెలియఁబడని గవయాదిపదార్థములను తెలియఁబడిన గోవు మొదలగు పదార్థములను జూపి వీటివంటివే గవయాది పదార్థములని చెప్పి తెలుపవచ్చును గనుక ప్రమాణము మొదలైన షోడశపదార్థములయందొకటి యగు దృష్టాంతపదార్థమునకు నామమైన న్యాయశబ్దములో శాస్త్రమునకుఁ బేరేర్పఱుపఁబడినది. ఈన్యాయముయొక్క బలముచేతనే పంచావయవవాక్యములుగల యనుమానప్రమాణము ప్రకాశించును. దానిచేత మనకదృశ్యములైన ఆకాశాది ప్రపంచాంతపదార్థములను సాధించుట, ఈశాస్త్రమే తర్కశాస్త్రమనియును, ప్రమాణశాస్త్రమనియును, వైశేషికశాస్త్రమనియును చెప్పఁబడును. ఈశాస్త్రము ప్రమాణాది షోడశపదార్థములకు గుఱుతులఁ దెలుపును 17. పురాణము.— దేవతలు, మునులు, రాజర్షులు మొదలగు మహాత్ముల పుణ్యచరిత్రల స్వర్గాదిఫలములను వినిపించుచు వాటిమూలమున వినువారికి పుణ్యమునందభిరుచి పుట్టించుచు, రాక్షసులు మొదలగు దుర్మార్గులపాపచరిత్రల వినువారికి నరకాదిఫలములను వినిపించుచు వాటిమూలమున పాపకర్మములయందు పరిత్యాగబుద్ధిని పుట్టించుటయు ననెడి విశేషము, అందుకై అష్టాదశమహాపురాణాదులు పుట్టినవి నారాయణునియందు నిష్ఠ కలది శ్రీభాగవతము. భగవతియనఁగ పరాశక్తియందు నిష్ఠకలది దేవీభాగవతము. ఈరెండుగ్రంథములకును స్కంధములు 12 శ్లోకములు 18,000 అను ఆనవాలు సరిగనున్నది. ఇత్యాది విశేషములాగూఢపదములకడఁ జూచునది. 18. ధర్మశాస్త్రము — ధర్మముఅనఁగా యజమానుని మనస్సహితాత్మయందు సంస్కారరూపముగ ధరింపఁబడు గుణమనుట. దానికి సాధనముగ శ్రుతిస్మృతులచేత విధింపఁబడిన క్రియకూడ ధర్మమనఁబడును అట్టి ధర్మము సంధ్యావందనము మొదలుకొని అశ్వమేధపర్యంతమును నిత్యనైమిత్తిక కామ్యములనెడు త్రివిధకర్మములుగ వేదముచేతనే విధింపఁబడియుండఁగ వేఱేధర్మశాస్త్రములనిపించుకొనఁ

బడెడి యష్టాదశస్మృతి సంహితలు, ఉపస్మృతులు మొదలైనవిఁ బుట్టినవి:— ప్రతిస్మృతి యందును ఆచార, వ్యవహార, ప్రాయశ్చిత్త కాండములుండును. (1) సాముద్రికము.— ఇందు లక్షణాలంగములు 58:—ఆయాపదముల కడఁజూడవలెను; మహావిద్యలు 18; ఉపవిద్యలు 46 ను గూడి చతుష్షష్టివిద్యలయ్యె.

ఉపవిధి. పా. (బై-లా) ఒక ప్రభుత్వశాఖగాని పట్టపరికారము అధికారములు పొందిన సంఘముగాని కంపెనీవారుగాని తమవ్యవహార నిర్వహణముకొఱకు చేసికొను నిబంధనలు. (ఉపనిబంధన.)

ఉపవిభక్తులు. పా.1 విభక్తిచేరువవచ్చు ప్రత్యయములుఉపవిభక్తులు. ఉ —టి-ంటి-తి-ఇ-ప-ఁప. మొ॥ వి; 2 ఔపవిభక్తికములు అనౌపవిభక్తికములు అని అచ్చతెనుఁగు శబ్దములు రెండువిధములు. ఉపవిభక్తులు వచ్చునవి ఔపవిభక్తికములు. తక్కినవి అనౌపవిభక్తికములు; 3. నామముల చివరనున్న రు-డు-లు-ల్లు-ను-న్ను-యి- మొదలగువానికి ఉపవిభక్తులు వచ్చును. ఉ.— ఏఱు- ఏటిన్; నోరు-నోటిన్; కాడు-కాటిచేన్; ఆలు-ఆలికిన్; విల్లు-వింటితోన్; చేను-చేని; కన్ను-కంటిన్; తాయి-తాతియందున్; అనుము-అనుప; వేము-వేఁప మొ॥వి.

ఉపవిష. సం. వి. ఆ స్త్రీ. ఎట్టిఅతివస * చూ, విష.

ఉపవిష్టుఁడు. సం. విశ. (అ. ఆ. అ.)కూర్చున్నవాఁడు: ఆసీనుఁడు, ఆసేదివంతుఁడు; (తె ప.):—కూరుచున్నవాఁడు- కూ-కూర్చున్నవాఁడు. తద్వి-ద్గతి కూర్చున్నవాఁడు:— (సం ప.):—ఉపోపవిష్టుఁడు.

ఉపవీతము సం. వి అ న. 1. ఎడమ భుజము మీఁదుగా కుడిపార్శ్వమున వ్రేలెడు జందెము: చూ, యజ్ఞోపవీతము; 2 ఉత్తరీయము: చూ, వస్త్రము.

ఉపవీతములు. అం మల్లశాస్త్రము లోనివి.— దండనిలుకడ, కదలునిలుకడ, కదలు మెలకువ, విదళింపునిలుకడ, దిశావదిశలు, హస్తపుపారువు, దేహపుపారువు,నయపుపారువు,పాదపుపారువు, వీవ, రాకడ, ఏకసర, పైసర, ఝంపు, ఫేర్కు, కరలాఘవము (16.)

ఉపవృంతము. పా. పుష్పవృంతము. (పెడికల్.)

ఉపవేదచతుష్టయము అం. ఆయుర్వేదము, అర్థవేదము, ధనుర్వేదము, గాంధర్వవేదము.(4.) మహావిద్యలు పదునెనిమిదింటిలోనివి. (4) చూ, మహావిద్యలు. (చూ, ఉపవిద్యలు.)

ఉపవేశకాలము అం. శిక్షాకాలములు పండ్రెండింటిలో నొకటి: చూ, శిక్షాకాలములు.

ఉపవేశము సం. వి అ. పుం. కూర్చుండుట: చూ, స్థితి. 2.

ఉపశమము. సం వి. అ. పుం. 1. అడఁగుట చూ, ఉపశాంతి; 2. ఓర్పు: చూ, శాంతము.1.

ఉపశమించు. సం. అ. క్రి. 1. అడఁగారు: చూ, సురిక్కు. 4; 2. ఓర్చు: చూ, సురిక్కు. 9.

ఉపశమిల్లు. సం అ. క్రి.—వై.—

ఉపశయము. సం, వి. అ. పుం. వలయొడ్డి గూచెంత తాను దాఁగియుండుటకై త్రవ్విన పల్లము: చూ, మాటు. 3.

ఉపశల్యము. సం వి. అ. న. గ్రామము చేరునేల, ఉపకంఠము: చూ, భూమి. 1.

ఉపశాంతి. సం. వి. ఇ. స్త్రీ. 1. అడఁగుట చూ, ఉపశమము. 1; 2 ఓర్పు: చూ, శాంతము. 1.

ఉపశాఖ సం. వి. ఆ. స్త్రీ. పిల్లకొమ్మ, ఉకాండము, చీఁగునట్టి లేఁతకొమ్మ, రెమ్మ: చూ, శాఖ. 1. (సెకండరీ బ్రైన్

(ఇట్లు ఉపధనుస్సు = సెకండరీబౌ; ఉపశీర్షస్థానము=సెకండరీ న్యూక్లెస్; ఉపవృంతము సెకండరీ పెడంకిల్ లోనగువిపారిభాషికములు.)

ఉపశాయము సం. వి. అ పుం. 1. కావలివారు వరుసక్రమమున నుండుట: చూ, విశయము; 2. బంధుత్వక్రమము: చూ, వరుస.

ఉపశోభితము. సం. విణ (అ. ఆ అ.) ప్రకాశించినది: చూ, ప్రకాశితము.

ఉపశ్రితము. సం. విణ. (అ ఆ. అ.) సమ్మతింపఁబడినది: చూ, స్వీకృతము

ఉపశ్రుతి. సం వి. ఇ. స్త్రీ. 1. తను భాషణమప్పుడు డబ్బాటునఁ గలిగెడి శుభాశుభ సూచకమగు అన్యసంభాషణ శ్రవణము: చూ, వినికిడి; 2. ఒడఁబాటు: చూ, సమ్మతి. 1.

ఉపశ్వాసము. పా. అంతఃప్రచాలనము (ఇంగ్రెన్స్ పిరేషన్.)

ఉపష్టువు. సం. విణ. (అ. ఆ. అ.) ఎడమది: చూ, సవ్యము. 1

ఉపసంపన్నము. సం విణ (అ.ఆ.అ) 1. యజ్ఞార్థము చంపఁబడినది (పశ్వాది): చూ, ప్రోక్షితము; 2 నీళ్లుపోసి వండిన యన్నాదులు.

ఉపసంవ్యానము. సం వి. అ. న. అధోవస్త్రము, కట్టుకొనెడు బట్ట: చూ, వస్త్రము.

ఉపసంహరించు. సం. స. క్రి. 1. క్రమ్మఱుచు: చూ, మరలించు; 2. చంపు: చూ, సంహరించు.

ఉపసంహారము సం. వి. అ. పుం. 1. అప్రవృత్తి: చూ, మరలఁబాటు; 2 చంపుట: చూ, వధము.

ఉపసంహారవాక్యము. పా. ముఖ్యాంశములతోఁ గూడి ఫలితార్థమును చివరఁజెప్పునది.

ఉపసంహృతి. పా నాట్యముయొక్క యయిదవసంధి(విమర్శమునకుసావమర్శమనియు,నిర్వహణమునకుఁ బ్రోహాములేక ఉపసంహృతియన్నియు నామాంతరములున్నవి.)

ఉపసభాపతి. పా. (వైస్ ప్రెసిడెంటు) ఉపాధ్యక్షుఁడు.

ఉపసగము. సం. వి. అ. పుం: చూ, ఉపచగము.

ఉపసర్గము. సం. వి. అ. పుం. 1 (క్రియాయోగమున) ప్రాది. తెలుఁగుశబ్దముల కుపసర్గములు లేవు. ఉపసర్గములు సంస్కృతశబ్దములకుఁ దఱచుగా ననుసంధింపఁబడుటచేత వానియుపయోగము క్లుప్తముగా వివరింపఁబడును.—సంస్కృతమునందు ధాతువులకును,మఱికొన్ని శబ్దములకును బూర్వమందుఁ బ్రయోగింపఁబడుచు ఆధాతుశబ్దముల అర్థములకుఁ గొన్నిచోట్ల నుత్కర్షము, కొన్నిచోట్ల నపకర్షము, కొన్నిచోట్లవానియర్థములకు వేఱర్థమును గలిగించుచు, కొన్నిచోట్ల తామే నిరర్థకమగుచు పాదపూరణమాత్ర ప్రయోజనముగలవియై నిపాతలనియు,ధాతువుతోఁగలసినప్పుడు ఉపసర్గము, గతిఅని పేరులుగల ప్రాదులుగలవు. ప్రాదులు 22.—ప్ర, పరా, అప, అవ, సం, అను, నిర్, నిస్, ఆ, దుర్, దుస్, అధి, అపి, వి, ని, అతి, సు, అభి, ఉప, పరి, ప్రతి, ఉత్.

ప్రవర్షణము
అతివర్షణము
సువర్షణము
సంవర్షణము } ఉత్కర్ష.
అధివర్షణము
పరివర్షణము
ఉద్వర్షణము

అవవర్షణము
అపవర్షణము
వివర్షణము } అపకర్ష.
నిర్వర్షణము
నివర్షణము

పరావర్షణము=ఎదురువాన.

అనువర్షణము=అనుసరించి వర్షించుట.

అవర్షణము=అంతట వర్షించుట లేక కొంచెము వర్షించుట

దుర్వర్షణము=దుష్టముగా (వర్షించుట.)

అవిసర్షణము=నిర్గకము.

ఉపవర్షణము=సమీపమందు వర్షించుట మొ.

N. B.—ఇవి యీ యర్థములయందు సామాన్యముగాఁ బ్రవర్తించుచుండును; 2 ఎఱుపు: చూ, వర్ణము. 6; 3. తెలియకవచ్చు కీడు లోనగునది: చూ, తోఁకచుక్క; 4. అడ్డగింపు: చూ, నిరోధము. 1; 5. ఇగురు, చిగురు: చూ, విసర్గము, 6. మారితెవులు: చూ, మారి.

ఉపసర్జనము సం విణ. (అ ఆ అ.) 1 ప్రధానముకానిది: చూ, అప్రధానము; 2. తరువాతది, ముఖ్యముగానిది (వస్తువు.): చూ, అప్రాగ్ర్యము.

ఉపసర్పణము సం. వి. అ. న ఆశ్రయము: చూ, ప్రాప్తి 2.

ఉపసర్పించు. సం. స. క్రి. ఆశ్రయించు: చూ, ప్రాపుగొను.

ఉపసర్య. సం. వి. ఆ. స్త్రీ. కట్టుటకు నీడు వచ్చిన (తొలిచూలి) యావు: చూ, ధేనువు.

ఉపసూర్యకము సం.వి అ. న. సూర్యునిచుట్టును గుడికట్టుట: చూ, పరివేషము.

ఉపసృష్టకము. సం. వి అ. న. స్త్రీపురుషుల కలయిక: చూ, సంయోగము.

ఉపసేదివంతుఁడు. సం. వి. స్. పుం. విద్యకొఱకు దగ్గఱఁజేరి సేవచేయుచు శిక్షఁ బడువాఁడు: చూ, శిష్యుఁడు.

ఉపస్కంధము. పా: చూ, ఉపపరిచ్ఛేదము.

ఉపస్కరము. సం. వి. అ. పుం: చూ, సంభారము.

ఉపస్కృతము. సం. విణ. (అ. ఆ. అ.): చూ, అలంకృతము.

ఉపసృతము అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

ఉపస్థ. సం. వి. ఆ. స్త్రీ. 1. నేత్రాదికర్మేంద్రియములలో నొకటి: చూ, హృషీకము; 2. జననేంద్రియము, ఆఁడుగుఱి: చూ, భగము. 12; విణ. 3, పరస్పరము సమీపమున నుండునది, 4. మగగుఱి: చూ, శిశ్నము; 5. తొడపైభాగము: చూ, ఒడి 2; 6. ఊరువు: చూ, తొడ; 7. అరసంజె: చూ, సాయంకాలము, 8. గుదము: చూ, ముడ్డి; అం. 9. కర్మేంద్రియములయిదింటిలో నొకటి: చూ, ఇంద్రియములు; 10. ద్వారములు నాలుగింటిలో నొకటి చూ, ద్వారములు.

ఉపసమూలము. పా. నౌనిమూలము.

ఉపస్థానము సం వి. అ. న. 1. కూడిక: చూ, సంయోగము; 2. కొలువు: చూ, శుశ్రూష.

ఉపస్థానవరాటి. అం. వరాట్యుపాంగము లాఱింటిలో నొకటి: చూ, వరాట్యుపాంగములు. (చూ, అంగము. 9.)

ఉపస్థితము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చేరినది: చూ, ఆసక్తము. 1; పా. 2 ఒకానొక వృత్తము. ఇందొక్కొక్క పాదమున త, జ, జ, గ, గ ములు గలిగి ఎనిమిదవయింట యతిగల పదునొకండవ ఛందస్సునం దుద్భవించిన వృత్తము. ఉదా— "భక్తుల్ హరిమీఁదను, పస్థితంబౌ, సక్తిన్విరతుల్ గరి, సంఖ్యసాగన్, సూక్తుల్గాని చెప్పెదు, చోఁదజాగా, యుక్తంబగుచుం జెలు, వొందుచుండున్."; 3. ఒకానొక వృత్తము. శిఖండి విరుతము (స్త్రీ.) ఇందొక్కొక్క పాదమున జ, స, త, స, గ, గ ములు గలిగి ఏడవయింట యతిగల పదునొకండవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా.—ఉపస్థితమునం, దొప్పారుచుండున్, దపస్వివిరతు, ల్దాకంజశారం, బుప్పై శతగణం·

బుల్గద్వయంబుక్, గపిధ్వజసఖా, కామ ఫలీశా."

ఉపస్థితి. సం. వి. ఇ. స్త్రీ. 1. చేరిక: చూ, సంయోగము; 2 చూ, తోడుట

ఉపస్థితుఁడు సం. వి అ. పు. తలవాకిటనుండు పారావాఁడు: చూ, ప్రతిహారుఁడు.

ఉపస్థోయగ్నమజ్ఞాతంతువు. పా. (సర్వ్ గేనిరో-నుప్రిల్.)

ఉపస్పర్శనము. సం. వి. అ. న. 1. ఆచమనము: చూ, శుద్ధాచమనము; 2. సోఁకు: చూ, స్పర్శము. 1; 3. స్నానము: చూ, స్నానము. 1.

ఉపస్పర్శము. సం. వి అ. పుం.—పై—

ఉపస్పృష్టము. సం. విణ. (అ. ఆ. అ.) స్పృశింపఁబడినది: చూ, స్పృష్టము

ఉపహతము. సం. విణ. (అ. ఆ. అ) 1. ఉపద్రవమునొందినది; 2. నాశమునొందినది: చూ, పరిమృతము.

ఉపహతి. సం వి ఇ స్త్రీ. 1. ఉపద్రవము: చూ, విపత్తు; 2. చేటు: చూ, రుజ్.

ఉపహసితము. సం. వి. అ. న చిఱునవ్వు: చూ, హాస్యము 1

ఉపహారగృహము. పా. ఫలహారశాల

ఉపహారము. సం. వి. అ. పుం. 1. కానుక: చూ, లంచేము; అం. 2. షోడశసంధులలోనొకటి: చూ, షోడశసంధులు; 3. పూజాద్రవ్యము లెనిమిదింటిలోనొకటి: చూ, అర్చన.

ఉపహారాదులు. పా. "క. ఉపహారసమర్పకుఁడగు, సుపురుషుగృహదైవతములు శుభములఁ గూర్చున్, నృపవరతత్కర్మరహితుఁ, గృప లేక నితాంతవిఫల కృత్యుంజేయున్. ఆ రక్తమాంస సహిత భక్తపిండములను, ల్లసిత లోహితాక్షలాజములను, సురను బలియొసర్ప నురగయక్షాసుర, ప్రముఖభూతములు శుభంబులొసఁగు. క. సౌమ్యాసౌమ్యబలులువిను, సౌమ్యాసౌమ్య ప్రకార జనకృత్యంబుల్, సౌమ్యస్పృహోత్తమయర్యో, కామ్యముఁ దత్ర ప్రపూజ్య కరణింజేయున్." భాగ. అను. 4, ఆ. 5, 6, 7. (వర్ణన)

ఉపహితము. సం. విణ. (అ. ఆ. అ) ఉంచఁబడినది: చూ, వ్యూఢము. 2.

ఉపహ్వరము సం. వి అ. న. 1. ఏకాంతము: చూ, రహస్యము; 2 దగ్గఱ: చూ, సమీపము.

ఉపాంశుమ్. అవ్య. అగోచరముఖము: చూ, వేగిరము.

ఉపాంగచతుష్టయము. పా: చూ, ఉపాంగము. 5.

ఉపాంగము. సం వి. అ. పుం. 1 సుతిపోసెడు తిత్తి, సంగీతాంగము: చూ, సుతి; విణ. 2 చేర్పఁబడినది: అనుబంధము; అం. 3 ఉత్తానకరణబంధములు నలుబదియొకటింటిలో నొకటి: చూ, ఉత్తానకరణబంధములు; 4. రాగజ్ఞానాపేక్షితములైన యష్టాదశపదార్థములలో నొకటి: చూ, అష్టాదశపదార్థములు; 5. విద్యలు పదునెనిమిది.— అందు ఉపాంగములు 4 —మీమాంస, న్యాయశాస్త్రము, పురాణము, ధర్మశాస్త్రము (స్మృతి.) వీనికి వేదోపాంగములని, ఉపాంగచతుష్టయమనిఁ గూడ పేళ్లు గలవు: చూ, విద్యలు; 6. (రాగోపాంగములు.) ద్రావిడి, ఘూర్జరి, వరాటి, మలహారి: చూ, భాష. 1; (చూ, అంగము 9.)

ఉపాంతఘాతిక. సం. వి. ఇ. పుం. ఏకాంతమును బయలుపఱచువాఁడు: చూ, కీనాశుఁడు.

ఉపాంతము. సం. వి. అ. పుం. 1 దగ్గఱ: చూ, సమీపము; 2. కోణము: చూ, విదిక్కు; విణ. 3. సమీపించినది: చూ, సమీపము.

ఉపాంత్యకణము. పా. (సబ్ యే పికల్ సెల్.)

ఉపాంశు. సం. అవ్య. ఏకాంతము. "గంజాలవా

లుపాంశున భుజించునధముల" ఆము. 4, ఆ. చూ, రహస్యము.

ఉపాంశువు. సం. వి. ఉ. పుం. 1 జపభేదము: చూ, మంత్రము. 1; 2. ఒకరకము నీరు: చూ, నీరు 1.

ఉపాకరణము. సం వి. అ. న. సంస్కారపూర్వకముగా వేదమును గ్రహించుట, వడుగయిన పిదప వేదాధ్యయనముచేయు శ్రావణశుద్ధ పౌర్ణమినాటి కర్మము: ఉపాకర్మము

ఉపాకర్మము. సం. వి న్. న.—పై —

ఉపాకృతము. సం. వి. అ. పుం. 1. యజ్ఞమునందు అభిమంత్రించి చంపఁబడిన పశువు: చూ, ధేనువు; 2 యజ్ఞమునందు బలియిచ్చుటకు మంత్రించఁబడిన పశువు: చూ, ధేనువు; 3. ఉపద్రవము: చూ, విపత్తు.

ఉపాక్షము. సం. విణ (అ. ఆ. అ.) చక్షురింద్రియ గోచరమైనది చూ, తెల్లడి.

ఉపాక్షారము. సం. వి. అ. న. చౌటియుప్పు: చూ, లవణము. 1.

ఉపాఖ్యానము. సం. వి. అ. న. 1. ఇతిహాసము, తొల్లింటికత: చూ, సమాచారము 2; 2. కథలోని కథ. "నలోపాఖ్యానము."

ఉపాగతము. సం. విణ. (అ. ఆ. అ) 1. పొందఁబడినది: చూ, వ్యాప్తము 3; 2. వచ్చినది: చూ, ఏతము.

ఉపాగురువు. సం. వి. అ. పుం. హిమాలయపర్వతము: చూ, పర్వతము.

ఉపాత్తము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పొందఁబడినది: చూ, ప్రాప్తము. 1; 2. అపహరింపఁబడినది: చూ, హృతము.

ఉపాత్యయము. సం. వి. అ. పుం. మీఱుట: చూ, పర్యయము.

ఉపాదానము. సం. వి. అ. న. 1. ప్రకృతి, ఇంద్రియములను లోఁబఱచుకొనుట: చూ, మాయ; 2. కారణము: చూ, హేతువు. 1; 3. పుచ్చుకొనుట: చూ, అందుకోలు. 1; వా. 4. ఆయవారము: చూ, యాచన.

ఉపాదేయము. సం. విణ. (అ. ఆ. అ.) పొందఁదగినది, ఆదేయము: చూ, ప్రాప్యము.

ఉపాధానము. సం వి. అ.న. 1. ఉంచుట: చూ, పెట్టుకోలు; 2. తాలుపు: చూ, ధరణము. 1; 3. కప్పుట: చూ, స్థాపనము; 4. ముఖ్యకారణము. చూ, హేతువు, 1

ఉపాధి. సం. వి. ఇ పుం. 1. కుటుంబమునందు మిక్కిలి యాసగలవాఁడు: చూ, లుబ్ధుఁడు 2; 2. ఱు.-ఉపధి. అపదేశము: చూ, వ్యాజము 1; 3 ధర్మమును చింతించుట : చూ, ధర్మచింత; 4 గుణవాచకశబ్దము: చూ, విశేషణము

ఉపాధ్యక్షుఁడు. పా. 1. (వైసుచైర్మన్.) పురపాలక సంఘముయొక్క అధ్యక్షుని క్రింది యుద్యోగి; 2 (వైసుప్రెసిడెంటు.) ఉపసభాపతి.

ఉపాధ్యాయ సం. వి. ఆ. స్త్రీ. 1. ఉపాధ్యాయత్వముచేసెడు ఆఁడుది; (చూ, స్త్రీ:) చూ, పంతులమ్మ; 2. పాకశాస్త్రము సంగీతశాస్త్రము మొదలయినవానిని నేర్పువాని యొక్క భార్య: చూ, భార్య; 3. బడిపంతులుభార్య: చూ, భార్య.

ఉపాధ్యాయత్వము. సం. వి. అ. న. ఆచార్యకము. చూ, ఒజ్జెనము.

ఉపాధ్యాయాని. సం. వి. ఈ స్త్రీ: చూ, ఉపాధ్యాయ.

ఉపాధ్యాయి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-ఉపాధ్యాయ.

ఉపాధ్యాయిని. సం. వి. ఈ. స్త్రీ: చూ, ఉపాధ్యాయ.

ఉపాధ్యాయుఁడు. సం. వి. అ. పుం 1 వేద ముఁజదివించువాఁడు: చూ, గణి; 2. గురువు, చదువుచెప్పువాఁడు: చూ, పంతులు. 1.

ఉపానహము. సం. వి. హ్. స్త్రీ. 1. చెప్పులు: చూ, పాదుక; పుం. 2. అంసపాది *: చూ, హంసపాది.

ఉపామ్లజనిదములు. పా. (నాన్ మెటల్ కా క్సైడ్స్.)

ఉపాయనము. సం వి. అ. న కానుక: చూ, లంచేము.

ఉపాయము. సం. వి. అ. పుం. 1. ఎత్తుగడ: చూ, వెరవు; 2 పొందు: చూ, స్నేహము 1.

ఉపాయములు. అం. 1 సామము, దానము, భేదము, దండము. (4); 2. అంగపంచకము లోనొకటి: చూ, అంగపంచకము; 3 సామము, భేదము, దానము, నతి, ఉపేక్ష, రసాంతరము. (6); 4. సామము, దానము, భేదము, దండము, మాయ, ఉపేక్ష, ఇంద్రజాలము (7)

ఉపాయశాలి. సం. వి. ఇ. పుం. ఉపమరి: చూ, సమర్థుఁడు.

ఉపారము. వై. వి.=ఉపహారః. 1. కానుక: చూ, లంచేము: 2. వ్రతాదులయందును దేవతలపండుగులయందును సంతుష్టికై పెట్టినది. (నైవేద్యపదార్థము.) "ఉపారముమీఁది కుడుము"

ఉపార్జనము. సం. వి. అ. న. గడన: చూ, సంపాదనము.

ఉపార్జించు. సం. స. క్రి. గడించు: చూ, సంపాదించు.

ఉపార్జితము. సం. విశే. (అ. ఆ. అ.) గడింపఁబడినది: చూ, సంపాదితము.

ఉపాలంభము. సం. వి. అ. పుం. 1. మర్మము దూఱిపాఱనాడుట: చూ, ఉల్లుంఠనము; పా. 2. నిరాకరణము, తిరస్కారము. (రిఫ్యూజల్.)

ఉపాలంభించు సం స. క్రి. మర్మము దూఱిపాఱనాడు: చూ, ఉల్లసమాడు.

ఉపాలబ్ధము. సం. విశే. (అ. ఆ. అ.) మర్మము దూఱిపాఱనాడఁబడినది.

ఉపావృతము. సం. విశే. (అ ఆ. అ) అనాదరణము: చూ, ఉపేక్షితము.

ఉపావృత్తము. సం. విశే. (అ. ఆ. అ.) (పలుమాఱు నేల పొర్లాడినది.) అశ్వము: చూ, హయము

ఉపాశ్రయము. సం. వి. అ. పుం. 1. దగ్గఱ: చూ, సమీపము; 2. ఆసరా: చూ, ప్రాపు. 2; న. 3. మదపుటేనుఁగు: చూ, హస్తి; 4 కటకరాలు: చూ, మత్తాలంబము.

ఉపాశ్రితము. సం. విశే. (అ. ఆ. అ.) ఆశ్రయింపఁబడినది: చూ, సంశ్రితము.

ఉపాసంగము. సం. వి. అ. పుం తూణీరము: చూ, బాణము. 1.

ఉపాసకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) కొలువుకాఁడు: చూ, సేవకుఁడు. 1.

ఉపాసన. సం. వి. ఆ. స్త్రీ, అ. న. కొలువు: చూ, శుశ్రూష.

ఉపాసనము. సం. వి. అ. న. 1. కొలువు: చూ, శుశ్రూష; 2 విలువిద్య నేర్చుట: చూ, శరాభ్యాసము; 3. ఆసనము: చూ, పీఁట; 4. బాధ: చూ, విపత్తు.

ఉపాసనసమయము. పా. గ్రహసమయములు యిరువదియేడింటిలో నొకటి. ఫలము=దుఃఖము: చూ, గ్రహసమయములు.

ఉపాసము. వై. వి =ఉపవాసము. "క. దిన మొక్కొక్కటి యొక్కఁగ, వనజాక్షుండు పవసించి వత్సర మెల్లం, జనఁగా నొక్కొక యది యొక్క నుపాసంబుండియకవకర్మము నడపుట." హ. హరి. 2, ఆ. 166 : చూ, ఉపవస్తము.

ఉపాసించు. సం స. క్రి కొలుచు: చూ, సేవించు

ఉపాసిత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) ఉపాసించువాఁడు.

ఉపాసితుఁడు. సం. విణ. (అ. ఆ అ.) ఉపచరితుఁడు: చూ, సేవితుఁడు.

ఉపాసీనుఁడు. సం విణ. (అ. ఆ. అ.) సమీపమందుఁ గూర్చున్నవాఁడు.

ఉపాస్తి. సం. వి ఇ. స్త్రీ కొలువు : చూ, శుశ్రూష.

ఉపాస్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఉపాసింపఁదగినవాఁడు: చూ, సేవ్యుఁడు.

ఉపాహితము. సం.వి.అ. పుం. 1. నిప్పురగిలించిన పిడకల వరుస: చూ, తోఁకచిచ్చు; 2. అంజన్యము: చూ, తోఁకచుక్క; విణ 3. మఱియొక పదార్థముతోఁ గూర్పఁబడినది: చూ, సంయోజితము; 4. ఆరోపింపఁబడినది చూ. విహయి. 4.

ఉపాహృతము. సం. విణ. (అ. ఆ. అ) 1. పొందఁబడినది: చూ, వ్యాప్తము. 8; 2 పట్టుఁబడినది.

ఉపేంద్రవజ్ర. పా. ఒకానొక వృత్తము. ఇందొక్కొక్క పాదమునందు జ, త, జ, గ, గ, ములు గలిగి, ఎనిమిదవయింట యతిగల పదునొకండవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము. ఉదా.—కృపాచరారు ల్గత - జల్గంబుల్, బిల్వార్ణమై దంతివి-రామ మొప్పన్, ద్విపాధిపత్రాశ్రిత ను-తింపఁ జేరై, యుపేంద్రవజ్రత్వల-యు స్థిరిల్లెన్.": చూ. వృత్తము. 1.

ఉపేంద్రుఁడు. సం. వి. అ. పుం, లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1.

ఉపేక్ష. సం. వి. ఆ. స్త్రీ 1. అశ్రద్ధ: చూ, మందమేలము. 2; అం. 2. సప్తోపాయములలో నొకటి: చూ, ఉపాయములు; 3 ఉపాయములాతింటిలో నొకటి: చూ, ఉపాయములు; (నాయకుఁడు నాయికయొక్క కోపమును పోగొట్టునప్పు డుపయోగించునది.)

ఉపేక్షకుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఉపేక్షించువాఁడు: చూ, కన్నడీఁడు

ఉపేక్షము. అం. యానపంచకములో నొకటి: చూ, యానపంచకము

ఉపేక్షించు. సం స. క్రి. అశ్రద్ధచేయు: చూ, కన్నడించు.

ఉపేక్షితము. సం. విణ. (అ. ఆ. అ.) అనాదరణ చేయఁబడ్డది: అనాదరణము, ఉపావృతము.

ఉపేక్షితుఁడు. సం విణ. (అ. ఆ. అ.): చూ, ఒప్పరికింపఁబడనివాఁడు.

ఉపేక్ష్యము సం. విణ. (అ. ఆ అ.) ఆదరింపఁగూడనిది.

ఉపేక్ష్యయానము అం. యానములయిదింటిలో నొకటి: చూ, యానములు.

ఉపేక్ష్యాసనము. అం నేనే శత్రువులను సంహరింపఁగలనను తలంపుతో దేశకాలాదులను పరిశీలింపక కదలిపోవుట. ఆసనము లయిదింటిలో నొకటి: చూ, ఆసనము. 4.

ఉపేత. సం విణ. (ఋ. ఈ. ఋ.) 1. ఉపాయశాలి: చూ, సమర్థుఁడు; 2. సమీపించువాఁడు.

ఉపేతము సం విణ. (అ. ఆ. అ) కూడుకొన్నది: చూ, సంయుక్తము.

ఉపేత్య. సం. అవ్య. 1. వచ్చి; 2. చెంది.

ఉపోఢము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చెంతనున్నది చూ, నికటస్థము; 2. ఉన్నరూపు: చూ, సత్యము 1; 3. వివాహమైనది; 4. మొలిచినది, కందళితము: చూ, సంభూతము; 5. గట్టియైనది: చూ, వృత్తము. 6.

ఉపోఢుఁడు. సం. విశే. (అ. ఆ అ.) అంస లుఁడు: చూ, లావరి.

ఉపోదక సం. వి. అ. స్త్రీ. అపోదకి *: చూ, బచ్చలి.

ఉపోదకి. సం. వి. ఈ. స్త్రీ.—వై.—

ఉపోదిక. సం. వి. అ స్త్రీ.—వై.—

ఉపోద్ఘాతము. సం. వి. అ. పుం 1. చెప్పెడి యర్థమునకు సరి తాఁకునట్లు యొత్తిచూపెడి అర్థాంతరము' చూ, నిదర్శనము. 1; 2 వాక్యారంభము: చూ, వాఙ్ముఖము; 3. అనుక్రమణిక: చూ, విషయసూచిక.

ఉపోపవిష్టుఁడు. సం. వి. అ. పుం. దగ్గఱ కూర్చున్నవాఁడు: చూ, ఉపవిష్టుఁడు.

ఉపోషణము. సం. వి. అ. న: చూ, ఉపవస్తము 1-2.

ఉపోషితుఁడు సం. విశే (అ. ఆ, అ.): చూ, పస్తున్నవాఁడు.

ఉపోష్య. సం. అవ్య ఉపవాసముండి

ఉపోష్యము. సం. విశే (అ. ఆ. అ.) పస్తుండఁదగినది.

ఉప్తకృష్టము. సం. విశే. (అ. ఆ అ.) దున్ని విత్తులువేసిన పొలము: చూ, భూమి. 1.

ఉప్తము. సం. వి. అ. న. 1. కుంకుమము, ముకుట ధరించు రాగిద్రవ్యవిశేషము: చూ, సిందూరము. 1; విశే. 2. విత్తఁబడినది(నేల.): చూ, భూమి 1. (చూ, వాపితము. 2.)

ఉప్తి. సం. వి. ఇ. స్త్రీ. బీజావాపము: చూ, వెద 2.

ఉప్పకుఁజప్పకుఁగాఁజూచుట. జా. మంచిచెడ్డలరుఁజూచుట. "క. ఒక తెవలె నాడియాడిం, చుకొనుటనే యిరుగుపొరుగు జూచెనొకో యయ. ప్పకుఁజప్పకుఁగానను జూ, చుక నడుమఁగవలెఁ గులీన కుకసల్లాపల్." నిరంకుశో పాఖ్యానము.

ఉప్పట్టి దే వి. రూ-ఉప్పట్టు: చూ, బాలక్రీడ.

ఉప్పట్టు. దే. వి.—వై — (రూ-ఉప్పుబట్టు.)

ఉప్పత. దే వి. ఓర్వలేనితనముచేత డీలపోని కొనుట: చూ, రవ్వ. 1.

ఉప్పతి వై. వి.=ఉత్పత్తి: చూ, పుట్టుక.

ఉప్పతించు. వై. అ. క్రి. ఓర్వలేనితనముచేత అడిపోసికొను. "ఉప్పతించినాఁడుసురసురనె నేమో " క్షేత్రయ: చూ, విలపించు.

ఉప్పతిల్లు. వై అ. క్రి 1. జనించు: చూ, పుట్టు. 2; 2. అతిశయించు: చూ, ముమ్మరించు.

ఉప్పఁదనము. దే. విశే లవణధర్మము: చూ, కటువు.

ఉప్పన దే. వి. 1. ఉప్పు, నీళ్ళవరుగు: చూ, లవణము. 1; 2. లవణధర్మము: చూ, కటువు; 3. చవుటినేల: చూ, భూమి. 1.

ఉప్పనఁబట్టెలు. దే. వి. బ. ఉప్పుఁబట్టు. "సీ. పడఁతినీచూపులుప్పనఁ బట్టెలాడించి చెలులు వక్త్రములఁబూజింతుఁ గాక." ఉ, హరి. 5, ఆ 141: చూ, బాలక్రీడ.

ఉప్పగ దే. వి. 1. మట్టిత్రవ్వి బ్రదికెడుజాతి. "ఉప్పగవాఁడు." "ఉప్పగది."; 2. మట్టి త్రవ్వి బ్రదికెడువాఁడు: చూ, ఖనకుఁడు; 3. ఉప్పగవాని పెండ్లాము: ఉప్పగది.

ఉప్పగది. దే. వి: చూ, ఉప్పర. 3.

ఉప్పగపల్లిశాసనము. శా శకవర్షము ౧౧౦౮ కి తగువాత ద్రాక్షారామమునఁ గానవచ్చు మొదటికాకతీయ శాసనము శకము ౧౧౩౪ నాటిది ఇది "కాకతిరాజ్యసమర్థుఁ" డని బిరుదందిన రేచర్ల రుద్రిరెడ్డి సామంతుఁడు రాజనాయకునిది. ఇందువలన రాజనాయకుని సైన్యాధిపత్యమున కాకతీయ వాహిని కళింగ ప్రాంతములను జయించినట్లు తేలుచున్నది. గణపతిదేవుని ఉప్పరపల్లి శాసనము(Hyde-

rabad Archaeological Series No 3, P 16) కూడ నీవిషయమును ధ్రువపఱచుచున్నది. అందు రేచర్ల రుద్రునకు బ్రధానియై రాజనాయకుఁడిట్లు కీర్తింపఁబడియున్నాఁడు. "క. కులతిలకుఁడు వసుధావర। జలధిసుధాకరుఁడ శేషజననుత చరితుం। డలఘుఁడు రిపుతరుదావా। నలుఁడనఁగాఁ బరఁగె రాజనాయకుఁ డుర్విన్" ఈతని విజయములు పైనుడివిన శాసనమున ఇట్లు వర్ణితములైనవి. "బొక్కరలోని వీరభటావలి వధించి గోధుమ, ఙాతి తలదెంచి ఉదగిరిసాధించి పడితాయ, నిండోలి దక్షారామ భీమేశ్వర దేవరకక్షయ దీపంబులునిల్పె..." శాస. 381. పుట.

ఉప్పరము. వై. వి. 1 = అభ్రమ్: చూ, విన్ను; 2. ఊర్ధ్వభాగము. "దోమతెర లుప్పరమెత్తిరి." ఆము. 5, ఆ. 104; "నక్తంచరిమింటి కుప్పరముగా నెసఁగాఁటి." జై. 5, ఆ. 139; వృత్తి యందంత్యవర్ణలోపము. "ఉ. రథం, బుప్పరవీధిఁ దోలుకొని యుగ్రగతిం బఱతెంచి తాఁకినన్." భాగ. విరా. 3, ఆ. 177; చూ, మీఁదు. 2.

ఉప్పరవాఁడు. దే. వి: చూ, ఉప్పర. 2

ఉప్పరవీధి. ద్వ. వి. మిన్ను: చూ, విన్ను.

ఉప్పరించు. దే. స క్రి. మల్లయుద్ధ క్రియావిశేషము. "వ. మడమల మెడమలిఁచియు నలంచియుఁ, బిక్కల ముక్కలంబునఁ జెప్పరించియు నుప్పరించియు." ఉ, హరి. 6, ఆ 108. రూ-ఉప్పళించు.

ఉప్పరింత. దే. వి. అగ్నిభాస *: చూ, మానేరు. (రూ-ఉప్పిరింత)

ఉప్పరిగ. వై. వి.=ఉపకారిక. మిద్దెమీఁది కట్టడము: చూ, గృహము. 1. (రూ-ఉప్పరిగె.)

ఉప్పలవాయి. దే. వి. బొట్టన వేళ్ళ నడుము "గీ. అంగుళాగ్రముల్ చిటికెనలందు మొదలు, లనఘ దేవర్షి తీర్థము లనఁగఁబరఁగు, వరుసవలకేలి యుప్పలవాయి పైతృ, కంపు తీర్థంబు తర్పణకార్యమునకు." భార. అను. 4, ఆ, 113.

ఉప్పలి దే. వి. ఆపద చూ, విపత్తు.

ఉప్పవడము. దే. వి. రూ- ఉపవడము. "సీ. భూనాయకుండును భోజనోత్తరమునఁ బవళించియుంత నుప్పవడమగుచు." పర. 3, ఆ. 56 చూ, వేలుకోలు.

ఉప్పళము. దే. వి. (ఉప్పు + అలము.) 1.ఉప్పు పంట పెట్టెడు నేల: చూ, భూమి. 1; 2.ఉప్పు రాసులుండుచోటు: చూ, భూమి. 1.

ఉప్పళించు. దే. స. క్రి: చూ, రూ-ఉప్పరించు. "ఎ, గీ. కాలిదెసఁ జొరవచ్చుట గానిపించు, మడుగుసీసాఁబట్టియు నుప్పళించి, పోవనిచ్చు." భార. విరా. 2. ఆ. 16.

ఉప్పి. దే. వి. కుండలి * (కన్న-కరిఉప్పెగడ.): చూ, లవణి. (నల్లఉప్పిఅని కొందఱు.)

ఉప్పిఁడి. దే. విశ. (ఉప్పు + ఇండి) ఉప్పులేనిది చూ, చేప్పిడి; కాశీ. 2, ఆ. 83.

ఉప్పిరింత దే. వి: చూ, రూ-ఉప్పరింత. *.

ఉప్పిళ్ళు. దే. వి. పక్వచ్ఛదవ్రీహితండులములు, ఉప్పుడు: చూ, బియ్యము.

ఉప్పు. దే. వి. 1. నీళ్ళవరుగు: చూ, లవణము. (సోడియంక్లోరైడ్) "ఆ. ఉప్పు చింతపండు లూరిలోనుండఁగాఁ, గఱపదేలవచ్చెఁ గాఁపులార." వేమన. 5266; స. క్రి 2. ఆవిరిపోక యుడికించు: చూ, ఆలించు.

ఉప్పుకండ. దే. వి. ఉప్పుచేమిరి యొండఁబెట్టిన మాంసము: చూ, మాంసము. (రూ- ఉప్పుఁగండ.)

ఉప్పుఁగడలి. దే. వి. (ఉప్పు + కడలి.) లవణసముద్రము: చూ, సముద్రము.

ఉప్పుఁగాయ. దే. వి.(ఉప్పు + కాయ.) ఊరుఁగాయ "మ కోప్పుగపుందోయము మీఁగడల్ పెరుగులుప్పుంగాయలుఁ మున్నుగాఁ, బరిథాగ్రంబుగ నారగించిరి." అని. 1, ఆ 105: చూ, రుచిఁగాయ.

ఉప్పుఁగుండము. దే. వి. (ఉప్పు + కుండము.) బాలక్రీడలలో నొకటి: చూ, బాలక్రీడ.

ఉప్పుఁజేఁప. దే.వి. (ఉప్పు + చేఁప.) ఉప్పు వేమిరి యొండఁబెట్టిన చేఁప: చూ, మత్స్యము.1.

ఉప్పుఁబట్టు. దే. వి: చూ, రూ-ఉప్పట్టు.

ఉప్పుఁబట్టి. దే. వి. (ఉప్పు + పట్టి.) తేఁంతిట ఉప్పుపండెడు నేల: చూ, భూమి. 1.

ఉప్పుఁబిండి ద్వ. వి : చూ, ఉప్పుడుపిండి (వాడుక.)

ఉప్పుకూర దే. వి: చూ, ఈల, ఈలకూర *.

ఉప్పుకం. దే. వి. ఉప్పుకుబియ్యము : చూ, బియ్యము.

ఉప్పుడుపిండి. ద్వ. వి. 1. వరిగోధుమలోనగు పిండితోఁజేసిన భక్ష్యము' చూ, భక్ష్యము; (వైధవ్యమునొందిన స్త్రీలు రాత్రు లందు ఫలహారముగానుపయోగింతురు.)

ఉప్పుతోఁదొమ్మిది. జా. సమస్తము."ఉప్పుతోఁ దొమ్మిదియును బెట్టి కృపణరక్షణము గావిం చు నే గుణసముద్రు." రామాభ్యుదయము.

ఉప్పునీరు. ద్వ. వి. క్షారోదకము: చూ, నీరు.1

ఉప్పుపత్రిలేదు. వా. 1. నూటు మంతిలేదు; 2. చదువు సంధ్యలేదు. (గోదావరిమండల ప్రాంతమున వాడుక.)

ఉప్పుమన్ను. దే.వి. క్షారమృత్తిక: చూ, భూమి.1.

ఉప్పులేక ముప్పందుముత్రాగుట జా. తనకా ధారము లేకపోయినను గొప్పపనులకుఁ బ్రయ త్నించుట, బడాయి గొట్టుకు, దంబములు గొట్టుట. "ఉప్పులేక ముప్పందుముత్రాగుచ గద్దెహాంకములు చాలదిద్దగలరే." ధర్మరాజ యనూయము.

ఉప్పులేనికూగ. జా. చేప్పిడికూర. "ఉప్పులేని కూర యొప్పదురుచులకుఁ, బప్పులేని తిండి ఫలములేదు। అప్పులేనివాఁడె యధికసంప న్నుఁడు." వేమ. 589.

ఉప్పువాము. దే. వి. ఉప్పుపంట పైరుపెట్టెడు చోటు: చూ, భూమి. 1.

ఉప్పెన. వై. వి. 1. సముద్రోల్బణము: చూ, పొంగు. 3; 2 వరావళి. "ఉ. వారుప్పెన మోహార్ణవల సముద్గతిఁగట్టుచుధర్మమాత్రల" శివ. ఉ. 2, ఆ: చూ, విజృంభణము.

ఉప్పొంగు. దే అ. క్రి. (ఉబ్బి + పొంగు.) 1. మిక్కిలి యుబుకు, అతిశయించు : చూ, ము మ్మరించు; 2. మిక్కిలి సంతోషించు: చూ, సంతోషించు, 3 చెంగలించు: చూ, విజృం భించు.

ఉబలాటము. దే. వి. 1. ఉత్కంఠ: చూ. తహ తహ; 2. ప్రీతి: చూ, దయ; 3. మిక్కిలి కోరిక: చూ, వాంఛ.

ఉబుకు. దే వి. 1 ఉప్పెన: చూ, పొంగు. 3; అ. క్రి. 2. అతిశయించు, పొంగు: చూ, ముమ్మరించు.

ఉబుకుట. పా. (డిలకేవరణ.)

ఉబుసు. దే. వి. 1. పనిలేనికాలము. "వ. ఇవ్వి ధంబునం గలభాషిణిగాన విద్యాకౌశలంబున నలని యుబుసుఁబుచ్చె." కళా. 3, ఆ. 4: చూ, రూ-ఊసు; 2. తొల్లింటికథ. వృత్తాంత ము. "ఉ. ఇంచినపొద్దు పోకడకు నెవ్వరి తో నుబుసేమి చెప్పెదుర." విక్ర 6, ఆ. 38: చూ, సమాచారము. 2.

ఉబుసుపోక. వా. పనిలేకపోవుట: ఊర్పోక, ఊసుపోక.

ఉబ్బు. వై. వి.= ఉమ్మ: చూ, ఔద్ధత్యము

ఉబ్బకము. వై. వి. 1. అతిశయము: చూ, హెచ్చు 2; 2. ఉత్సాహము. "చ. వలఁబడి చిక్కఁబొంద వలవ్రమ్మకపోవుటయొండెఁగాక పక్షులు వలగొంచు భారమునకుం దమకింపక యుబ్బకింబునన్, వలగొని పాఱెనెట్లు." పంచత. 2, ఆ. 11: చూ, యత్నము; 3. ఆనందము: చూ, సంతోషము

ఉబ్బతిల్లు. వై. అ. క్రి. రూ-ఉప్పతిల్లు: చూ, ముమ్మరించు

ఉబ్బనీరు. వై. వి. రూ-ఉమ్మనీరు. ప్రసవజలము: చూ, నీరు 1.

ఉబ్బరపోవు. ద్వం. అ. క్రి. (ఉబ్బరము + పోవు.) చేష్టలుడిగి యేమియుఁదోఁచక అట్టె నిలుచు. "చ. ధరణిపుఁడడ్డమై ననుడుఁదగ్భుజదండము దాఁకిమిట్టిబి, ట్టురవడిఁ జెండు కర్పమ్మతిని నుబ్బరపోయిరి భామినీజనుల్." వై. 3, ఆ 95: చూ, వెఱఁగుపడు.

ఉబ్బరము. వై. వి. 1 అజీర్తి చూ, రోగము. 1; 2. నీరుకట్టుతెవులు: చూ, మూత్రకృచ్ఛ్రము. (మూత్రద్వారమందు బాయి పెరగడము); 3. కడుపు పొంగరించుట: చూ, పొంగరింపు; 4.=ఉల్బణమ్. అతిశయము. "ప్రత్తి సంపత్తియు బొబ్బర యుబ్బరఁబును." భీ. 3, ఆ. 57: చూ, హెచ్చు. 2.

ఉబ్బరించు. వై.అ. క్రి. 1. అజీర్తిచేయు,ఉబ్బు: చూ,పొంగు,9; 2.అతిశయించు. "ద్వి ఉబ్బునూర్పులతోడ నొక కొంతసేపు, ఉబ్బరింపక పట్టి యూరకుండుచును." రా. యు, కాం 339. (ఇక్కడ ఉబ్బరింపక అనఁగా మీఱక అని యర్థము.): చూ, ముమ్మరించు.

ఉబ్బలి దే. వి. 1 రూ-ఉమ్మలి "పన్నీటివాఁక యుబ్బలిక." రసి. 6, ఆ. 45: చూ, బురద; 2. కశ్మీరము *: చూ, మధుఖర్జూరిక.

ఉబ్బసము వై వి. 1.=ఉచ్ఛ్వాసః, పొడిదగ్గు: చూ, దగ్గు; 2 ఊర్ధ్వశ్వాసరోగము: చూ, ఊర్ధ్వశ్వాస.

ఉబ్బాహిక. పా. జూరీసభ, ప్రమాణపురుష గణము,

ఉబ్బించుట. దే. వి. ఉద్వేగము చూ, ఉద్ర్యమము. 1.

ఉబ్బు. వై వి. 1. అనుమోగము: చూ, సంతోషము, 2. కడుపుబ్బుట, అజీర్తి: చూ, రోగము. 1; 3. కడుపు పొంగరింపు: చూ, పొంగరింపు; వై. అ. క్రి. 4. ఆధిక్యమగు: చూ, ముమ్మరించు; 5. అజీర్తిచేయు: చూ, పొంగు. 9; 6. పొటమరించు "ద్వి. ఇదియేమి మునినాథ యీ తటాకమున, నుదకంబులో ఘోషముబ్బుచున్నదియు" రా. ఆర, కాం 150: చూ, లేచు; 7. ఆనందించు: చూ, సంతోషించు; 8. కండపట్టు: చూ, బలియు; పా 9. బల్బ (ధర్మామీటరుయొక్క బల్బు.)

ఉభయకర్తృక ప్రార్థనము. పా. 1. దీనియందు బహువచనము మాత్రమే గలదు దానికిఁ గ్రియచివర (దము) వచ్చును. ఉదా — వండుదము, వరింపుదము, వరింతము మొ॥; 2 ఉభయులు కలసి (నేను నీవు లేక మేము మీరు) ప్రార్థించుట

ఉభయద్యువు సం. అవ్య. రెండు దినములు: ఉభయేద్యువు.

ఉభయనాయకుఁడు. అం. నాయకత్రయములో నొకఁడు: చూ, నాయకత్రయము.

ఉభయపదార్థ ప్రధానము. పా. అనేక సుబంతములు సముచ్చయార్థంబుఁగలవై సమసించిన ద్వంద్వసమాసమగు: చూ, ద్వంద్వసమాసము (సూ. 7.)

ఉభయపార్శ్వములు. అం. హస్తక్షేత్రములు పదుమూఁడింటిలో నొకటి: చూ, హస్తక్షేత్రములు.

ఉభయప్రాచీతటి. శా. [2] శ్రీఖారవేల మహారాజు హాథిగుంఫా శాసనము. ఈ శాసనము ఒరిస్సాలోని పూరీజిల్లాలో, భువనేశ్వరమునకు మూడుమైళ్లు దూరములోనున్న ఉదయగిరి కొండలలోని భాగమైన ఖండగిరి కొండలలో, కృత్రిమగుహలో చెక్కబడి యున్నది. ఇది 1825 లో మొదట స్టిర్లింగ్ అనువారిచే గని పెట్టబడినది. భగవాన్‌లాల్ ఇంద్రాజీగారి చే విద్వాంసుల కుపయోగకరమగురీతిని 1885 సంవత్సరమున ప్రచురింపబడినది. దీనిని దర్మలాను కాశీప్రసాద జయస్వాలుగారును ఆర్, డి. బెనర్జీగారును జాగ్రతగా పరిశీలించి బీహార్ రిసర్చి సొసయిటీవారి పత్రికయందు పాఠాంతరములతోను సవ్యాఖ్యానముగాను ప్రకటించినారు. ఈక్రిందిమూలమును తెలుగుచేతయు జయస్వాలుగారిని అనుసరించి నవి అయియున్నవి. మొత్తము 17 కలవు, అందు 10 వది.—"ఉభయప్రాచీతటే రాజసంనివాసమ్ మహావిజయ ప్రాసాదమ్ కారయతి ... ప్రచమనోరథాని ఉపలభతా." తెనుగు :—"ఉభయప్రాచీ నదీతటమున మహావిజయ ప్రాసాదమును ముప్పైయెనిమిది లక్షల సువర్ణములతో నిర్మించెను. పదోరాజ్య వత్సరమున దండ, సంధి సామోపాయములతో సేనలను భరతవర్షమునకు బంపెను. మనోరథ సిద్ధిని బొందెను." కళింగ అనుబంధము. 23-25 పొరటలు.

ఉభయప్రార్థనము పా: చూ, ఉభయకర్తృక ప్రార్థనము.

ఉభయము. సం. స. ద్వి. 1. రెండవయవములు గలది; 2 గుడి పొరుపత్తికాడును లోకులును జేరి చేయు నుత్సవము; పా. 3 కొన్ని యర్థములయందు అచ్చతెనుగును కొన్ని యర్థములయందు సంస్కృతమునైన పదము. (చూ, శబ్దరత్నాకరము సంజ్ఞావివరణపట్టిక.)

ఉభయములు. పా. ఒక ప్రాణినిగాని, ఒక వస్తువునుగాని చెప్పునదేకవచనము. అనేక ప్రాణులను గాని, అనేక వస్తువులను గాని చెప్పునది బహువచనము. ఇవిగాక తక్కినవి యుభయములు. మిగిలినను-చేతను మొదలగు విభక్తులు ఏకవచనములు బహువచనములు గూడనగును. ఉదా.—సీతను-సీతలను, రాముని చేతన్-రాముల చేతన్, నీకొఱకున్-మీకొఱకున్, నావలనన్-మావలనన్, వానికిన్ - వారికిన్, ఇంటియందు-ఇండ్లయందు మొ॥ (మ॥ సూ॥ ఆంధ్రభాషావాగను శాసనము.)

ఉభయయతులు. పా. భీమన పది, అనంతుడిరువది, మల్లికార్జునభట్టు నవిరి, తుదకప్పకవి యతులు నాల్గువిధములు. స్వరయతులు, వ్యంజనయతులు, ఉభయయతులు, ప్రాసయతులు నని. స్వరయతులు 7, వ్యంజనయతులు 21, ఉభయయతులు 12, ప్రాసయతి 1= మొత్తము 41. వీనికి వేర్వేరుపేరులున్నవి: చూ, యతులు

ఉభయేద్యువు సం అవ్య: చూ, ఉభయద్యువు.

ఉభయశక్తిమూలము అం. వ్యంజనములు మూడింటిలో నొకటి: చూ, వ్యంజనములు.

ఉభయాలంకారము సం వి. అ పుం. అలంకారములు మూడింటిలో నొకటి (1. శబ్దాలంకారము, 2. అర్థాలంకారము, 3. ఉభయాలంకారము.): చూ, అలంకారము. 3.

ఉమ. సం. వి. అ. స్త్రీ. 1. గౌరి: చూ, పార్వతి. 1; 2 నూనె యగిసెవిత్తులు: చూ, లాలని; 3. నూనెయగిసె *: చూ, కుసునాసము 1; 4. కాంతి: చూ, వెలుతురు. 1; 5 అనుజ్ఞ: చూ, సెలవు; 6. పసుపు: చూ, వర్ణము. 6; 7. అసము: చూ, యశస్సు.

ఉమక. దే.వి. రూ-ఉముక-ఊక: చూ, తుషము.

ఉమాకటము. సం. వి. అ పుం. 1. అవిసెవిత్తుల నూగు; 2. గడ్డికలిగిన పొల్లుధాన్యము: చూ, బూగర. 1; 3 ఇంటివాసములకుఁబట్టు బూసి: చూ, బూగర. 2

ఉమాదము. వై.వి.=ఉన్మాదః రూ-ఉమ్మాదము: చూ, వెఱ్ఱి. 1.

ఉమాపతి. సం. వి. ఇ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు.

ఉమాపిత. సం. వి. ఋ. పుం. హిమాలయము చూ, పర్వతము

ఉమాప్రియము. సం. వి. అ. పుం. మొగులు కడిమి *: చూ, నీపము.

ఉమాప్రియుఁడు. సం. వి. అ. పుం. చూ, ఉమాపతి.

ఉమామృతము. సం. వి. అ పుం: చూ, కొండ గోనుగు *.

ఉమావర్మ. శా. బృహత్ప్రోష్ఠశాసనము. (Ep. Ind. Vol. XIII. No. 2) ఇందు విజయరాజ్య సంవత్సరములుఁ జెప్పలేదు. గాని కళింగరాజని జెప్పియున్నది. దీని తారీఖు (పంక్తి 15) సంవత్ 30 మార్గశిర-బది 20 అనియున్నది. అనఁగా మార్గశిర బ 5 యని. ఇది క్రీ. శ. 379 అక్టోబరు ది 31 సోమవారము, కళింగ. 312 పొగట.

ఉమాసుతుఁడు. సం. వి. అ. పుం. 1. గణపతి, ఇద్దరు తల్లుల ముద్దుబిడ్డఁడు: చూ, వినాయకుఁడు. 1; 2. కుమారస్వామి, సుబ్రహ్మణ్యేశ్వరుఁడు: చూ, స్కందుఁడు.

ఉమి. వై. వి. = ఊర్మి. రూ-ఉమ్మి: చూ, గల్యము.

ఉమియు. వై. ౕ. క్రి. ఉమ్మివేయు: చూ, కూపాడుచు.

ఉముకనిప్పు. ద్వ. వి. కుపానలము: చూ, నిప్పు.

ఉమేఙావారీ. వా. పనిచేయక చేయుకట్టు పెత్తనము. "ఉమేఙావారీపద్దు." (గోదావరీమండలమున కట్టు పెత్తనమనియు, విశాఖమండలమున దుడ్డు పెత్తనమనియు వాడుక.)

ఉమేజీవారు. వా. ఉద్యోగమునకై కనిపెట్టుకొనియుండువారు.

ఉమేడితుఁడు. సం. వి. అ పుం. పార్వతిచేత స్తోత్రము చేయఁబడ్డవాఁడు.

ఉమేశుఁడు. సం. వి. అ. పుం. ఉమాపతి: చూ, శివుఁడు.

ఉమోద్భవుఁడు. సం. వి. అ. పుం. చూ, ఉమాసుతుఁడు. (ఇట్లు ఉమోదితము, ఉమోదంతము ఉమోదయము, ఉమోద్భిన్నుఁడు, ఉమోజ్జీవితుఁడు, ఉమోత్తారకుఁడు, ఉమోద్వాసితుఁడు, ఉమౌజ్జ్వల్యము, ఉమౌదార్యము, ఉమౌపవ్యము, ఉమౌచిత్యము, ఉమౌన్నత్యము. ఇత్యాదు లూహ్యంబులు.)

ఉమ్మ. వై. వి. 1=ఉష్మః చూ, రూ-ఉబ్బ; 2. ఏడుపు: చూ, దుఃఖము

ఉమ్మగిలు. వై. అ. క్రి. 1. ఆవిరిచే నుడుకు: చూ, వంటయగు. (రూ-ఉమ్మగిల్లు); 2. ఆవిరిచే మడికిః పదార్థముయొక్క వేఁడిమి కొంతవఱకు చల్లారు: అనవటిల్లు, రూ-ఉమ్మగిల్లు.

ఉమ్మగిల్లు. వై. అ. క్రి —రూ-వై.—

ఉమ్మడి. దే. వి. 1. అవిభక్తత. "ఉ. ఉమ్మడి సొమ్ముగానఁ దనయోపినయంతయు నన్నివంకలన్, సెమ్మదిఁ బాలుఁజేల్లుచును." భా. 6, ఆ. 187: చూ, పొత్తు. 8; 2. నిత్యముఁగట్టడ. "సీ. శ్రీరంగవిభుఁ బ్రతిష్టించి యర్చాదివేల మాడలద్దేవు నుమ్మడికిఁ గొసఁగ." వై. 1, ఆ. 32 కీతక దర. 3. ఏకకాలమున. "గీ. గాటముగఁబర్వ యుమ్మడిఁ గాడుటయును." రవి. 6, ఆ. 75. (ఇక్కడ పూర్వకవి ప్రయోగములయందొక్క శబ్దపూర్వ

కముగానే కానఁబడుచున్నది. "పెక్కు బలంబులొక్కుమ్మడిఁదోఁచి" భాగ. ద్రో. 2, ఆ. 55 చూ, యుగపత్.

ఉమ్మడికొనుగోలు. పా. సమష్టి క్రయము. (జాయింటు పర్చేస్.)

ఉమ్మడిపూచీ. పా సమష్టిబాధ్యత. (జాయింటు రెస్పాన్సిబిలిటీ)

ఉమ్మడిపెట్టుబడిసంఘము. పా. జాయంటు స్టాకు కంపెనీ.

ఉమ్మడివేరము. అం. వివాదములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, వివాదములు

ఉమ్మడి హక్కుదారుఁడు. పా. సహాధికారి (జాయింటు ప్రొప్రయిటరు.)

ఉమ్మరము. వై. వి. = ఊష్మః: చూ, రూ- ఉమ్మ. 1.

ఉమ్మరించు. దే. అ. క్రి రూ-ఉమ్మలించు: చూ, దుఃఖించు.

ఉమ్మనీరు వై. వి: చూ, రూ-ఉబ్బనీరు.

ఉమ్మలిక. వై. వి.= ఊష్మః: చూ. ఔష్ణ్యము.

ఉమ్మలము. దే. వి. ఏడుపు: చూ, దుఃఖము.

ఉమ్మలి దే. వి: చూ, రూ-ఉబ్బలి "వ. కమ్మ కస్తురి యుమ్మలింబడి." కళా. 6, ఆ. 224

ఉమ్మలించు. దే. అ. క్రి. 1. వగచు. రూ- ఉమ్మలికించు. "గీ దివంబునకుఁబోవ, నుత్సహించె నమ్మునిమదినుమ్మలింప." భార. కల్యా. 2, ఆ. 213: చూ, దుఃఖించు; 2. ఏడుచు, రూ-ఉమ్మలికించు. "దీనతనొర్వలేక యుమ్మలించెదక." భార. స్త్రీ. 1, ఆ. 217: చూ, రోదించు; స. క్రి. 3. చుట్టు: చూ, వేష్టించు.

ఉమ్మలింపు. దే. వి. 1. ఊష్మము: చూ, ఉమ్మరము; 2. వగ: చూ, దుఃఖము

ఉమ్మలిక. దే వి. 1. రూ-ఉమ్మలికము, వగ. "క. ఇమ్మహిఁరొల్లనునీయది, యుమ్మలికకుఁజాలనొచ్చె." భార. ఉద్యో. 1, ఆ. 107: చూ, దుఃఖము; 2. ఊష్మము: చూ, ఉమ్మరము.

ఉమ్మలికము. దే. వి.—వై.—(దుఃఖ(శోక)మునకు.—"ఉ. ఎప్డు వేగునం,చుమ్మలికంబుతో సరసులొక్కటఁ గన్నులనీరు నించె." పో. 8, ఆ; భార విరా. 1, ఆ. 91.)

ఉమ్మలికించు. దే. అ. క్రి. 1. వగచు, రూ- ఉమ్మలించు: చూ, దుఃఖించు; 2. ఏడుచు. రూ- ఉమ్మలించు. "వ. మేనిలో నునిచిన వాఁడఁ బ్రాణములనుమ్మలికింపకుఁ డించుకేని యుక." భాగ. భీష్మ. 3, ఆ. 415 చూ, రోదించు

ఉమ్మాదము. వై. వి.=ఉన్మాదః. రూ- ఉమాదము: చూ, వెఱ్ఱి. 1.

ఉమ్మాయమూత్తియము. ద్వ. వి. క్షుద్రవాత్తికము, ఆణిపూస: చూ, రత్నము. 1.

ఉమ్మారావులు. వా. రాజకీయోద్యోగులు:రూ- ఉమ్రావులు.

ఉమ్మి. వై వి = ఊర్మి. రూ- ఉమి : చూ, గల్యము.

ఉమ్మినీటిగ్రంథులు. పా. లాలాగ్రంథులు. (సెలివరిగ్లాండ్సు)

ఉమ్మినీరు. ద్వ. వి. నాలుకనుండిఁబుట్టుచొంగ: చూ, లాల. (ఇది నోటియందుఁబెట్టుకొనిన అన్నాదులను తడుపును. ఇది జీర్ణరసములలో మొదటిది.) (సెలైవా.)

ఉమ్మెత. వై. వి.=ఉన్మత్తః. రూ-ఉమ్మెత్త*: చూ, హాలాపుష్పము. (దీనియాకుల పొగను పీల్చిన ఉబ్బసపుదగ్గు తగ్గును. తెల్ల ఉమ్మెత్త కంటిపాపను వృద్ధిచేయును. ఎట్రొపిన్ అనే యింగ్లీషు మందుకు బదులుగా తెలుఁగువైద్యులచే నిది కంటివ్యాధులలో నుపయోగింపఁబడును. ఇది విషముగాన జాగ్రత్తగా వాడవలెను.) (దీని

పుష్పములోని భాగములు.— రక్షకపత్రములు, ఆకర్షణపత్రములు, పురుష కేసరములు, పుష్పాడితిత్తులు, స్త్రీకేసరము, అండకోశము కలిగి యుండును. (ప్రతిపుష్పమునకును యిట్లుండును.)

ఉమ్మెత్త. వై. వి = ఉన్మత్తః—పై —

ఉమ్మెత్తముల్లు. ద్వ వి: చూ, మదనకంటకము.

ఉమ్మెత్తవిత్తులశుద్ధి. పా నిమ్మపండ్లపులుసుతో నొకజాము భావనచేసిన శుద్ధి

ఉమ్యము. సం. విశే. (అ. ఆ. అ.) ఏగిసవడ్లు, అగిసెచెట్లు పండునేల: చూ, భూమి. 1.

ఉమ్రావులు. వా: చూ, రూ-ఉమ్మరావులు.

ఉయాల. ద్వ. వి. రూ- ఊయేల, డోలిక, లాలి: చూ, పాలకి.

ఉయేల. ద్వ. వి —పై.—

ఉయ్యల. ద్వ. వి.—పై.—“క. ఉయ్యలనూఁపుచుఁ బెనుపఁదొడఁగె నా నరశిశువున్." కళా. 6, ఆ. 193.

ఉయ్యాల. ద్వ. వి. —పై.— హరి, ఉ 6, ఆ. 38.

ఉయ్యాలతొట్టి. ద్వ. వి.—పై.— వి, పు. 7, ఆ. 125.

ఉయ్యాలచేఁదుఁబులుఁగు. ద్వ. వి. బెగ్గురు: చూ, సారసము. 2.

ఉయ్యాలపులుఁగు. ద్వ. వి.—పై.—

ఉయ్యాలమంచము. ద్వ. వి. డోలిక. “మించు దంతపుటుయ్యాల మంచమునను.” కళా. 2, ఆ. 15. (రూ-ఉయ్యెలమంచము—ఉయ్యెల మంచము.)

ఉయ్యూరు. శా. కృష్ణామండలములోని ఉయ్యూరు పరగణాలోని ముదునూరుగ్రామములో రామేశ్వరస్వామివారి యాలయములోనిరొుకశిలాస్తంభముపై బుద్ధవర్మవంశీయుఁడైన రాజరాజుశాసనము. (ఎల్లియాటుగారి శాసనముల సంపుటము.) రాజ. న. ప. సంచిక. 100 పారట.

ఉయ్యెల. ద్వ వి. డోలిక. రూ- ఉయ్యేల. “వ. గతాగతకారియైన యుయ్యెలయును బోలె నూఱడకయెంతయుఁ బ్రొద్దువినిశ్చితాత్ముఁడై.” భాగ. ఆర. 3. ఆ, 79. చూ, రూ- ఉయాల

ఉయ్యేల. ద్వ. వి —పై—

ఉరఃకుహరము. పా. ఉరఃపంజరము, వక్షస్థలము, హృదయకుహరము. (తొరేక్సు.)

ఉరఃఫలకము పా. ఱొమ్మెముక. (స్టెర్నమ్)

ఉరంగము. సం వి. అ. పుం. పాము: చూ, సర్పము.

ఉరఃకంఠికస్నాయువు. పా. (సుసెల్ స్టెర్నో హైాడ్.)

ఉరఃకర్ణమూలికస్నాయువు. పా. (మసెల్ స్టెర్నో మస్టోయిడ్.)

ఉరఃకిరణము. సం వి. అ. పుం. ఒంటె. చూ, లొట్టిపిట్ట.

ఉరఃపార్శ్వమండలము. అం. నృత్తహస్తములు యిరువదియెనిమిదింటిలో నొకటి: చూ, నృత్తహస్తములు.

ఉరక. దే. అవ్య. తూష్ణీమర్థకము, ఏదేనియొక టిలేక యను నర్థమును దెలిపెడి “గీ. పెక్కునోళ్ళనుగక పెక్కుచెఱుఁగుల.” అచ్చ యు, కాం. 499; రూ-ఊరక: చూ, మిన్నక.

ఉరగము. సం. వి. అ. పుం. 1. పాము చూ, సర్పము; 2 పాడుగుచేఁప చూ, మత్స్యము. 1; 3. అంబాసపిడుజు: చూ, బుడ్డపిడుఁదు.

ఉరచ్ఛదము సం. వి. అ. పుం. రూ- ఉరశ్ఛదము, కవచము: చూ, బొందడము.

ఉరడించు దే. అ. క్రి 1. రూ- ఉరణించు, చెంగలించు: చూ, విజృంభించు; 2. రూ- ఉరణించు, వెలుఁగు: చూ, ప్రకాశించు. 1;

3 రూ-ఉరణించు వేగిరపడు "క. జ్వరవర యేమందఁగ, కొరఁదొడరఁగఁదగునె రమ్మ యురడింపుము నీపరువెల్లఁజూపు." హరి.ఉ 8, ఆ. 117 చూ, సంభ్రమించు.

ఉరణము. సం. వి. అ. పుం. పొట్టేలు : చూ, మేషము. 1.

ఉరణాక్షము. సం. వి. అ. పుం. తగిరిస *:చూ, ప్రపున్నాటము.

ఉరణాఖ్యము. సం. వి అ పుం.—పై.—

ఉరణించు. దే అ. క్రి: చూ, రూ- ఉరడించు

ఉరప. దే. వి. ఱొమ్ము: చూ, వక్షము.

ఉరపత్రి సం. వి. ఈ స్త్రీ. ఇంగువచెట్టుఆకు: ఉరుపత్రి.

ఉరభ్రము. సం. వి. అ. పుం. పొట్టేలు. చూ, మేషము. 1.

ఉరమరిక. దే. వి. రమారమి, ఇంచుమించు: చూ, వేఱుపాటు 1

ఉరము. సం. వి. స్. న. 1. ఱొమ్ము: చూ, వక్షము; అం 2. శరీరాంగములలో నొకటి: చూ, శరీరాంగములు (చూ, అంగము. 9); విశే. 3. మిన్న, ముఖ్యమైనది: చూ, శ్రేష్ఠము.

ఉరరి. సం. వి. ఈ. స్త్రీ. 1. విస్తారము: చూ, వెడలుపు; అవ్య 3. అంగీకారార్థకము: చూ, సమ్మతము.

ఉరరీకృతము. సం. విశే. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడినది: చూ, స్వీకృతము.

ఉరరీకృతి. సం. వి. ఇ. స్త్రీ. అంగీకారము: చూ, సమ్మతి. 1.

ఉరలగడ్డ. దే. వి ఆలువు *. (హిం-అటా; అర-ఉరుశైక్కి-జ్షంగు; ఆం-షాకెటో) : చూ, గెనుసు. (బంగాళాదుంప.)

ఉరలఁబడు. ద్వ అ. క్రి. (ఉరలన్ + పడు.) రూ-ఉర్లఁబడు: చూ, పొరలఁబడు.

ఉరలఁబాఱు. దే. అ. క్రి. (ఉరలన్ + పాఱు.) కదలు. "మ. నీబలంబు, బారలంబాఱఁగ భీష్ము పైఁగవిసి రౌద్రోద్రేకముంజూచి ఖే,చర లోకంబును సంచలింప హరిచంచద్బాహు ఘోరాకృతిన్." భాగ భీష్మ. 3, అ 263: చూ, చలించు.

ఉరలు. దే. అ. క్రి. 1. రూ-ఉర్లు. "ఉరలం ద్రోయుచునుబోవు." హరి పూ. 5, ఆ. 206: చూ, ఉరలఁబడు; 2. కాఱు. "స్రీకన్నుఁగవ నశ్రుకణములురల." భాగ. విరా. 2, ఆ. 138 చూ, స్రవించు; 3. ఊడు. "హస్తికుల మస్తకంబులనులిలించియుఁ బొగలించియు" ఉ, హరి. 6, ఆ 66: చూ, రాలు; 4. వీడు. "క. జటాజూటమురలినం" పాండు. 1, ఆ 138: చూ, వీడుకొను.

ఉరలుకొను. దే. అ. క్రి చ్యుతమగు, వీడు. "ఉష్ణ తేజంబు లురలుకొనఁగ." భాగ 2, స్కం. 266· చూ, వీడుకొను.

ఉరవ. పా (కెపాసిటీ.)

ఉరవడి ద్వ. వి (ఉరవు + వడి.) రూ-ఉఱవడి. అతివేగము, గతిబలము. "గీ రాఘవుని దండుపై వాఁడు-రవడి నంప, వానగురిసిన. " అచ్చ. యు, కాం 140; అచ్చ. యు, కాం. 210: చూ, వేగము.3 (మొమెంటమ్.)

ఉరవడించు ద్వ.అ. క్రి· చూ, రూ-ఉరడించు. (వేగిరపడుటకు —" ద్వి. ఉరవడింపకుఁడు హో హో మానుమానుఁ, డరపి కార్యము చూతమని విభీషణుఁడు." రా. యు, కాం. 288)

ఉరవణించు. ద్వ. అ. క్రి.—రూ-పై —(వేగిరపడుటకు.—"గీ. సారవంతమై కర్ణుని సైన్యమురవ, ణించుఁగాకేమి దీనికి నృపవరేణ్య " భాగ కర్ణ. 2, ఆ. 148.)

ఉరవలి దే. వి. చేప్పుడు: చూ, స్వరము. 2.

ఉరవు, వై. వి. 1. రూ-ఉఱవు. అగ్రహత. "వ. ఉరవునసూఁకియు వెరవునఁదాకియు." ఉ, హరి. 6, అ. 204: చూ, రౌూగ్యత; వై. విశ. 2 రూ-ఉఱవు అధికము: చూ, పోరాళము; 3. రూ- ఉఱవు లెగిసది. "క. దురమునకుఁ మధురయుఁ బు, ష్కర ముఁ బ్రియాగంబుఁ దగిన కలఁకులు మీకే, దుగవగునది గోనుమపె హరి, యిగవగు గోవర్ధనంబు సేవయొసఁ గెదకా" ఉ. హరి 4, అ. 208: చూ, సమీచీనము.

ఉగశ్చాలి. అం. (అశ్వశాస్త్రమునందలి) వీధిలో గతివిశేషములు తొమ్మిదింటిలో నొకటి చూ, గతివిశేషములు.

ఉరశ్ఛదము సం వి. అ. పుం: చూ, రూ-ఉగ చ్ఛదము.

ఉగసిలుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) 1. విశాలమైన ఱొమ్ముగలవాఁడు: ఉరసుఁడు, ఉగస్వంతుఁడు; 2 శతు్రవులకు ఱొమ్మిచ్చి తన బలమున గక్షించుకొనువాఁడు: ఉరసుఁడు, ఉగస్వంతుఁడు.

ఉరసుఁడు. సం. విశ (అ ఆ. అ)—పై.—

ఉరస్కటము. సం. వి అ. పుం. పంచావటము, బాలురు కట్టుకొనుబట్ట చూ, వస్త్రము.

ఉరస్కటుఁడు. సం. వి. అ పుం. బాలయజ్ఞోపవీతుఁడు: చూ, మహావ్రతి.

ఉరస్థి. పా. ఉరఃఫలకము. (స్టెర్నమ్.)

ఉరస్ఫుటనము. సం. వి. అ. న. 1. ఒకానొక రతిబంధము: చూ, రతిబంధము; 2. ఉత్తాన కరణబంధములు నలుబదియొకటింటిలో నొకటి: చూ, ఉత్తానకరణబంధములు.

ఉరస్త్రాణము. సం. వి. అ. న. కవచభేదము: చూ, బొందడము.

ఉగస్యము. సం. వి. అ. న చనుఁబాలు: చూ, స్తన్యము.

ఉరస్యుఁడు. సం వి. అ. పుం, ధర్మపత్నియందుఁ దనకుఁబుట్టినకొడుకు: చూ, పుత్రుఁడు.1.

ఉరస్వంతుఁడు. సం. విశ. (త్. ఈ. త్.): చూ. ఉరసిలుఁడు.

ఉగసూత్రిక సం. వి. ఆ. స్త్రీ. ముత్యాల పేరు, కంఠభూషః: చూ, భూషణము. 2.

ఉరళించు దే. అ. క్రి. వెలుఁగు చూ, ప్రకాశించు. 1.

ఉరామల్ల గ్రామము. శా. "హస్తివర్మ ఉగ్రామ శాసనము. (శ్రీయుత రాళ్ళబండి సుబ్బారావుగారు. ఎం. ఎ, ఎల్. టి.) ఈ శాసనము మూఁడు రాగిరేకులమీఁద వ్రాయఁబడినది. మొదటిరేకు మొదటిప్రక్కను మాత్రము నేమియు వ్రాయఁబడలేదు ఇందలి లిపి మిక్కిలి ప్రాచీనము. పురాతనపు ఆంధ్రలిపిలో వ్రాయఁబడినది. భాష సంస్కృతము గంగావంశమును దెల్పు మొదటిశాసనమిదియె. ఇందలి లిపినిబట్టి, ఈ శాసనమందలి ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరము 80, క్రీస్తుశకము ఆగవశతాబ్ద మధ్యభాగమునకు సరిపోవునని నా యభిప్రాయము. ఈ శాసనము త్రికళింగమను నాంధ్రరాజ్యము మహోన్నదశయందున్న ప్రాచీన కాలమున ఆదేశపు చక్రవర్తులలో నొకఁడగు హస్తివర్మ మహారాజుచే వ్రాయింపఁబడినదని తెలియుచున్నది. ఈతఁడు గంగావంశజుఁడు. మహారాజైన హస్తివర్మ ప్రవర్ధమాన విజయ రాజ్య వత్సరములు 80 అగు కార్తిక కృష్ణాష్టమినాఁడీ దానముచేసినట్లు మాత్రమే మనకీ శాసనము తెలుపుచున్నది. ఈతని రాజధాని కళింగ నగరమనియు, కులదేవత గోకర్ణస్వామి యనియు, ఈతఁడు గాంగకులమును కళిం

గమున ప్రతిష్ఠించెననియు, ఉరొమల్లనివా సియగు జయశర్మకు అగ్రహమే దానమిచ్చె ననియు, శాసనమువల్ల మనకు తెలియుచు న్నది." కళింగ. అనుబంధము. 31.

ఉరి. సం. వి ఈ. స్త్రీ. 1. విస్తారము: చూ, వెడలుపు; అవ్య. 2. అంగీకారార్థము: చూ, సమ్మతి. 1; దే వి (1) ప్రాణహాని సేసిన వానికి వేయు శిక్షాసాధనము: చూ, కంఠపాశము; (2) గుచ్చిక, ఉచ్చు "గీ. స్వామి వలయు నురియుఁ దెగిపోవ నులుకంగ, లేని నుత్ల ఫెవములోనఁ బడఁగు." భా. శాం 5, ఆ. 578: చూ, వాగుర.

ఉరిగోల. దే. వి. (ఉరి + కోల.) ఉడుము లోనగువానిఁ బట్టుటకై చివర నురిఁబెట్టి కట్టిన కోల, వాగురవిశేషము: చూ, వాగుర.

ఉరిడే. దే. వి. కుమ్మరపురుగు. "గీ ఉండెపురుల్లనేళల బుగదలోనఁ, బొరలుచుండియుఁ బంకంబుఁ బొందనట్లు, జ్ఞానియగువాఁడు సంసారసంగుఁడగుచు, నెందునేనియుఁ బంకంబుఁ బొందఁడధిప" రుక్మి. 4, ఆ. 86: చూ, యమకీటకము.

ఉరితాడు. దే. వి. 1. మరణసాధనరజ్జువు: చూ, (1) ఉరి; అం. 2 మల్లయుద్ధకాయమానములు పండ్రెండింటిలో నొకటి; చూ, కాయమానములు.

ఉరిపీయు. దే. స. క్రి ఉరితాడు తగిలించి చంపు: ఉరివోయు.

ఉరియ. దే. వి, 1. పదునెనిమిదియేండ్లకు పైఁబడిన వయస్సు గలిగి సంపూర్ణయౌవనముగల స్త్రీ. ప్రౌఢ: చూ, స్త్రీ; 2. ధైర్యశాలి. "వారపరపుపై నిదురఁబెరయును నురియ" అచ్చ. రా: చూ, దిట్టఁడు.

ఉరియాట. దే. వి. 1. జోలపాటు: చూ, స్ఖలనము, 2; 2. అందోళనము: చూ, ఊఁగులాటు; 3. సందేహము: "ఇట్లుమీరు సెప్పఁగనురియాట మేలె." భార. శాం 1, ఆ.275: చూ, సంశయము.

ఉరియాడు. దే అ. క్రి. (ఉరిసి + ఆడు.) 1 ఊఁగు: చూ, వ్రేలాడు; 2. కదలు. "గీ. ఇట్టు లురియాడు చిత్తంబు." భా. అను. 1, ఆ 73: చూ, చలించు

ఉరియు దే అ. క్రి. 1. చలించు. "ఎ, గీ. కొను లురియంగ విలుఁదులుకదలి మేఘ. లావనులఁ గదలింప నేత్రాంతములలరఁ, బెగ్గువుఁద్రచ్చుచు." పారి. పూ. 8, ఆ. 168: చూ, చలించు; 2. పరితపించు. "గీ. ఉదరవహ్నిచేత నురియుచుండియు." భో. 3, ఆ. 58. చూ, సంతాపించు; 3. సన్నవగు. "అరేఁగుఁబండ్లురియ వయ్యె." భాగ. శల్య. 2, ఆ 197: చూ, ఫలించు; 4. ముదిమిచే పెండ్రికలు తెలుపగు. "గా. ఉరిసిన పల్లపెండ్రికలు గూడిన దంతములుక్" హంస. 2, ఆ. 34: చూ, నరయు

ఉరివిడి దే వి: చూ, ఉసుముడు *.

ఉరివోయు. దే స క్రి: చూ, ఉరిపీయు.

ఉరిశిక్ష వా. (కేపిటల్ పనిష్మెంటు) అతితీవ్రదండన.

ఉరీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) 1. అంగీకరింపఁబడినది: చూ, స్వీకృతము.

ఉరీచ్యాదిచూర్ణము. అం. ఆయుర్వేదములోని చూర్ణములలో నొకటి: చూ, చూర్ణములు.

ఉరు సం. అవ్య. 1. అధికము: చూ, హెచ్చు. 1; 2. మేరుపర్వతము: చూ, పర్వతము; 3. ముఖ్యమైనదనుట: చూ, శ్రేష్ఠము; 4. చోరత్వము: చూ, ముచ్చిలి; ఈ. స్త్రీ. 5 పెద్దదైనదనుట: చూ, విపులము; వై. అ. క్రి. (1)=ఉరః. రూ-ఉఱు: చూ, శ్రేష్ఠమగు; (2). తగుయుక్తమగు. "నమ్మిమియు

యుంటే." చూ, సరిపడు. (ఉగత్ర అను కృదంతపద ప్రయోగ మునుబట్టి ఈ ధాతువు ప్రత్యేకముగ వ్రాయఁబడెను.)

ఉరుంగులు. దే. వి బ ముగ్గు, ఇల్లు అలికిన పిమ్మట ముత్యములు లోనగువానితో లతా ద్యాకారములుగాఁ జేయు నలంకారము. "సీ. పొడరొండగాయని పొన్నగున్నలనీడఁ గొప్పుమ్రుత్తియపుటురుంగులు చెలంగ." హంస: చూ, రంగవల్లిక.

ఉరుఁదాడు దే. వి. పాలుపితుకునప్పుడు ఆవు వెనుకకాళ్లు గట్టెడి రెండుమూరల పొడవు గలత్రాడు: ఉఱుఁద్రాడు-రూ-ఉట్టుఁగ్రాడు. (బ. త్రాడు=త్రాళ్లు.)

ఉరుకరుఁడు. సం వి. అ. పుం. పెద్ద చేయి కలవాఁడు

ఉరుకాలిక. సం. వి. ఆ. స్త్రీ. మహాకాల * చూ, విషముష్టి.

ఉరుక్షయుఁడు. శా. "గర్గాచ్ఛినిః తతో గార్గ్యాః శైన్యాః క్షత్రో పేతాద్విజాతయో బభూవుః। మహావీర్యో దురుక్షయో నామపుత్రోభూత్ ...కాణ్వాయనాద్విజాః." అనిగర్గుని వలనశిని, అతనివలన గార్గ్యులును శైన్యులును నను క్షత్రియవంశ్యులయిన బ్రాహ్మణులును గలిగిరి. మహావీరుని కొడుకు ఉరుక్షయుఁడు, అతనికి త్రయ్యారుణుఁడు, పుష్కరిణుఁడు, కపిలుఁడు అని ముగ్గురు పుత్రులు. తరువాత వారు ముగ్గురును బ్రాహ్మణత్వమును బొందిరి. రాజ. న. ప. సంచిక. 86. పొరట.

ఉరుఃశుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) గొప్ప కంఠముగలవాఁడు.

ఉరుజే. దే.వి. ఒకరకముచేఁప: చూ, మత్స్యము. 1.

ఉరుటము. దే వి. తీక్ష్ణము: చూ, తీండ్రము

ఉరుదోడ. అం. విసరులు పదునాలుగింటిలో నొకటి: చూ, విసరులు.

ఉరుపత్రి. సం. వి. ఈ. స్త్రీ. ఇంగువచెట్టు అకు: ఉరపత్రి.

ఉరుబుకము. సం. వి. అ. పుం. చిట్టాముదము * చూ, వ్యడంబకము.

ఉరుబూకము. సం. వి. అ పుం —రూ-పై-

ఉరుమ. దే. వి. మడ్డువ యను నొక వాద్యము చూ, వీణ.

ఉరుముంజి. దే. వి. రూ-హురుముంజి. ఒకానొక దేశము. "ఉ. అగోచరం, బాయురుముంజి ముత్తియపుటున్నవసోరణ గండ్లయందము." సా 2, ఆ. 62 చూ, దేశము.

ఉరుముడు. దే. వి ఒకరకపుచెట్టు: చూ, ఉరివిడి.

ఉరువక్షుఁడు. సం. వి. అ. పుం. గొప్ప ఱొమ్ము గలవాఁడు.

ఉరువడి. దే. వి. శీఘ్రము చూ, వేగము. 8

ఉరువడు. ద్వ. అ. క్రి (ఉరువు + పడు.) నెఱ వేరు. "క. నీ పట్టువడ నొక్కటెఁ, జూపి యొకతె గర్వమడఁచుచుఁ వలయుగతిఁ, బ్రాపింపఁదచ్చు భోగము, నీ పుణ్యం బినుమడించి నేడుఫలించెఁ" కళా. 8, ఆ 211: చూ, సిద్ధించు

ఉరువిడి. ద్వ. వి. (ఉరువు + విడి.) వస్తుసమూహము. "వ వరమునఁగాంచె మద్గురుఁడవాగణమైఁ బ్రిబలాభిధానుఁడీ, యురువిడిచేరి సయ్యెడి ప్రయోజనమెల్లను జిత్తగింపుఁడా." విక్రి. 2, ఆ. 6.

ఉరువు. సం. విశ ఉ. 1. విరివియైనది: చూ వ్యూఢము 4; వై. వి. (1) రూ- ఉఱువు "ద్వి. అరిగినఁబిమ్మట నయ్యబ్ధికన్య,యురు వేదితేజంబు నుబ్బునుదక్క." విష్ణు. పూ. 2, ఆ: చూ, రూపు. 8; స క్రి. (2) త్యజించు. "సీ. నారూపుఁజూచిన శౌరియునపిఁతల్ప మురివిపల్లవకయ్యఁ బొరలునని." లక్ష్మి. 2, ఆ, 58; "వ. లతాంగులార యేమురువుదు

నీక్షణంబ." హరి ఉ. 3, అ. 44. చూ, విసర్జించు.

ఉరశిరుఁడు. సం. వి. అ. పుం: చూ, పెద్దతలవాఁడు.

ఉరూదరుఁడు. సం. వి. అ. పుం: చూ, పెద్ద కడుపువాఁడు.

ఉరూరువు సం. వి ఉ పుం. గొప్ప తొడలు గలవాఁడు.

ఉరూవృత్త అం. భూచారులు పదునాఱింటిలో నొకటి: చూ, భూచారులు.

ఉరోగామిప్రాణులు పా సరీసృపములు. (రేప్టిల్సు.)

ఉరోజపక్షము. పా ముంగుపక్క రెక్క. (ఫిర్, పెక్టోరల్.)

ఉరోజము. సం. వి అ. పుం. చన్ను: చూ, స్తనము.

ఉరోమండలము అం. 1. నృత్తహస్తములు యిరువదియొమ్మిదింటిలో నొకటి: చూ, నృత్తహస్తములు; 2. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

ఉరోమచ్ఛము. సం. వి అ. పుం. కొడుకుల చావునకు లక్షణము.

ఉరోబాధ. సం. వి. ఆ. స్త్రీ: చూ, రొమ్ము నొప్పి.

ఉర్లాంశాసనము. శా: చూ, ఉరామల్లగ్రామము

ఉర్లాంహస్తివర్మ శా. "విజయ వేంగీ పురానైక సమరావాప్త విజయినోహస్తివర్మ మహారాజస్యప్రపౌత్రః." యనిశాలంకాయన నందివర్మ వేగిశాసనమున నుండుటచేతను (69 Vide Pedavegi G P grant of nandi varma II published by me in J A H R S vol 1, Part 2 P p. 92—100.) ఉర్లాము హస్తివర్మయు, వేగి హస్తివర్మయు వేరువేరు వంశములకు చెందిన రాజులనియు, వేర్వేరు కాలములందుండిరనియు, వేర్వేరుదేశములను పరిపాలించిరనియు, తెలియఁగలదు. కళింగ. 482. పారట.

ఉర్లఁబడు ద్వ అ క్రి. దొర్లు. "తగులుగ్గంబడి పెల్లగిల్లిపడు." చంద్రా. 1, అ. 11: చూ, పొరలఁబడు. (స్వార్థముఁపడు.)

ఉర్లు. దే అ. క్రి.—పై— రూ- ఉగలు "బ్రహ్మాండకోడ కటాహముర్లిపడె" జై. 4, ఆ 28.

ఉర్వటము. సం. వి. అ. పుం ఏఁడాది: చూ, సంవత్సరము.

ఉర్వర. సం. వి. ఆ. స్త్రీ. 1. ఎల్లపైరులచే నిండిననేల: చూ, భూమి 1; 2. నేల: చూ, భూమి. 1.

ఉర్వశి. సం. వి. ఈ స్త్రీ. ఒకానొకదేవవేశ్య: చూ, నేలుపులు. 2. (రూ-ఊర్వశి.)

ఉర్వారుకము. సం. వి. అ. పుం. ఇర్వాగువు, కర్కటి *: చూ, దోస; 2. పాండుపత్రము* (కస్క-హాలేమెక్క.): చూ, పుచ్చ; అ. న 3. వాలుకము *: చూ, బుడమ (రూ- ఊర్వారుకము.)

ఉర్వారువు. సం. వి. ఉ పుం, స్త్రీ.—పై—

ఉర్వి. సం. వి. ఈ. స్త్రీ పుడమి: చూ, భూమి. 1.

ఉర్ష. సం. విశే. (అ. ఆ. అ.) అశుభకరమైనది. (మాట): చూ, రుశతి.

ఉఱక. దే. అవ్య. ఏకకాలమున: చూ, యుగపత్.

ఉఱనిరోసము. దే. వి. అధికకోపము, రవరవ: చూ, రోషము.

ఉఱవడి దే. వి. శీఘ్రము: చూ, వేగము. 3.

ఉఱవు వై. వి. అర్హత రూ-ఉరవు 1. "ద్విజతిచకోరములకు వెలవెలపంటు, యుఱవేది విరహులమడికిందు మంట." రా. యు, కాం. 313: చూ, యోగ్యత; 2. రూ-ఉరవు.

ఆకృతి: చూ, రూపు. 3; విశే. 3. రూ- ఊరవు. అధికమైనది. "క. ఊఱవగు వారుగ పంటలు, గొఱియలపాడియును" భార. అర. 4, ఆ. 380: చూ, పేరాళము; 4 రూ- ఊరవు. తగినది "ఇత్తెఱఁగు చూడమీరు నుఱవకాదె." భార. ఉద్యో 3, ఆ: చూ, యోగ్యము. 2.

ఊఱిది. దే. వి. 1. బలిమి. "క. వలమురిజిగినగు మెడకలు, వలమురిపముఁ జూపుచూపు వనజాతమునా, వలమురియించు మొగముశైవల ముఱిదిహసించు వేణి వనితకుఁదనరున్" ఐంద్రా. 4, ఆ. 144: చూ, శక్తి 1; 2 చేవ: చూ, స్థైర్యము; విశే. 3. బలిసినది: చూ, స్థూలము 2; 4. నిలుకడైనది: చూ, స్థిరము

ఊఱిడు. దే. విశే. దిట్టతనముగలవాఁడు "గీ. ఒఱలఁదగునయ్య నీవంటి యుఱిడుదొంగకు." అచ్చ. అర, కాం. 103: చూ, దిట్టఁడు

ఊఱియు. దే. అ. క్రి. ఇల్లులోనగువాని పైకప్పు చెడి యాద్వారమున నీరుపడు.

ఊఱు. వై. అ. క్రి. 1.= ఊరు. రూ- ఊరు: చూ, శ్రవమగు; 2. రూ- ఊరు, తగు "సీ.,యుఱుకడకేగి తోడుపడు మొల్లకునెవ్వరికేని." భార, ఉద్యో 4, ఆ. 179: చూ, సరిపడు; దే. స. క్రి. 3. లత్యపెట్టు. "చ. ఊఱఁడుసురేంద్రుడైన." భార. ఆది. 6, ఆ. 191. (దీనికివ్యతిరేకమునందేఁ బ్రయోగము కలదు.): చూ, లెక్కసేయు.

ఊఱుఁద్రాడు. దే. వి. (ఊఱు + త్రాడు.) రూ- ఉఱుఁద్రాడు. బ — ఊఱుద్రాఁళ్ళు. "గీ. క్షీరకలశంబు నుఱుఁద్రాళ్ళఁ జేతఁబట్టి, యమరుగోపాలకృష్ణు నల్లంతఁ గాంచె." వి, పు. 7, ఆ. 336: చూ, రూ- ఉరుఁద్రాడు.

ఊఱుకఱరాపడెదవు. లో. తొందరపడవద్దు అని భావము.

ఊఱుకు. దే. అ. క్రి 1. దూఁకు. "మ. చి,మ్ము,ఱుకంబేర నుదాత్తభంగి మహానీయోత్సాహ సందీప్తుఁడై" భార. శా. 1, ఆ. 116: చూ, లంఘించు; 2. దాఁటు. "క. విఱిగినచో నిలువక వెఱ,నుఱికెన్ దనరథమునీఁదికి." భార. ద్రోణ. 1, ఆ. 174: చూ, లంఘించు; 3. ధావనమొనర్చు: చూ, పరుగెత్తు.

ఊఱుకుమఁగప్ప దే. వి. (ఊఱుకుము + కప్ప) ఒకరకముకప్ప: చూ, మండూకము. 1.

ఊఱుకుడుబొడ్డు. దే. వి. రోగముచేఁ బెరిగిన బొడ్డు, ఊదబొడ్డు: చూ, తుండి.

ఊఱుగొట్టు. దే అ. క్రి. (ఉఱ్ఱు + కొట్టు.) కోఁతి ఉఱ్ఱుమను: చూ, వి. హుూహూ

ఊఱుత. దే. వి. రూ- ఉనుత: చూ, చికోడము.

ఊఱుపు. దే. వి. ఊఱియుట.

ఊఱుము. దే. వి. 1. మేఘధ్వని, "ఆ. ఊఱుము మెఱుమురీతి." వేమన. 546; "క ఊఱుము లుఱిమినయప్పుడు." వేమన. 547: చూ, స్తనితము; 2. హుమ్మను గొప్పధ్వని, వీరహుంకారము, "క. ఊఱుములు నార్పులును బొబ్బలు రవడిసెగడన్." కాళ. 2, ఆ: చూ, స్వరము. 2; 3. ఉడుము "వ. తొఱుద్రొక్కసంగుక్కలచేఁ బఱిపఱియైన యుఱుములును." ఉ, హరి. 4, ఆ. 29: చూ, తేలుమేపరి; అ. క్రి. 4. మేఘములోనగునవి ధ్వనించు: చూ, గర్జించు; పా. 5. "ఆ. బండిబారువిధము- దండిపందులు రొప్పు, కరణిఘంటురథము-ఖరములధ్వని, గానుమతిమె వేని-వానకూస్యంబని, పలికెగురువరుఁడు- పవనభతు." శిట్టుమత శాస్త్రము. 5, ఆ. 42.

ఊఱువు దే. వి. ఊఱుగొట్టుట. "సీ. ఒంగ్డారుఁగడచుచు మెఱువులు సూపుచుఁ బాతరలాడుచుఁ బరువుగొనుచు." అచ్చ. యు, కాం. 90.

ఉఱ్ఱు. దే. వి. ఉత్కంఠ: చూ, తహతహ.

ఉజ్జుటలూఁగు. దే. అ. క్రి. (ఊఁగు + ఊఁగు.) 1. మిక్కిలి యూఁగు, "సీ. బలిమిఁగొనసప గంపరల నుజ్జుటలూఁచి తీవపందిళ్ళలోఁ దిరిగి తిరిగి." పంచ. వేం. 4, ఆ. 231: రూ- ఉజ్జుట్లూఁగు, ఉజ్జూఁతలూఁగు, ప్రే. ఉజ్జుటలూఁచు. 2. కదలు: చూ, చలించు.

ఉజ్జుటలూఁచు. దే ప్రే: చూ, ఉజ్జుటలూఁగు.1.

ఉజ్జుట్లూఁగు. దే అ క్రి: చూ. ఉజ్జుటలూఁగు 1-2. (చలించుటకు.—"క. ఎక్కటిఁబోరిరి, యుక్కున బ్రహ్మాండభాండ ముజ్జుట్లూఁగన్." కళా. 5. ఆ. 36.)

ఉజ్జు. దే. వి. 1. కోతియొక్క వికృత ధ్వని: చూ, స్వరము. 2; 2. ఒకరకము ధ్వన్యనుకరణము: చూ. హుహూహూ.

ఉజ్జుఁదాఁకు. దే వి: చూ, రూ- ఉజ్జుఁద్రాఁకు.

ఉజ్జుకట్టు. దే. స. క్రి. పాలుపిండునప్పుడు ఆవువెనుక కాళ్ళను కట్టు: చూ. దాయఁగట్టు. (ఉజ్జుఁదాఁడుపోయు)

ఉజ్జూఁత దే. వి. ఉత్కంఠ చూ, తహతహ.

ఉజ్జూఁతలూఁగు. దే.అ.క్రి. (ఊఁగు + ఊఁగు.) మిక్కిలియూఁగు. "సీ. ఉజ్జూఁతలూఁగెడు నుదయాస్తగిరులచే నాకాశలక్ష్మి కోలాట మాడ." ఉ, హరి. 4, ఆ. 216 చూ, ఉజ్జుటలూఁగు. 1; 2. కదలాడు. "సీ. యుగవిరామమున నుజ్జూఁతలూఁపఁగ." కాశీ. 2, ఆ. 105: చూ, చలించు.

ఉలంకు. దే. వి. తలవాకిట ముందఱనుండు ప్రకోష్ఠము: చూ, లంక. 3

ఉలంగకము. సం. వి. అ. పుం. పెద్ద నల్లచీమ, కండ్రి: చూ, పిపీలిక.

ఉలక. గ్రా. విణ.1 చులుకన: చూ, లాఘవము; 2. ఎల్లిదము: చూ, తచ్ఛీలనము.

ఉలకన. దే. వి.—వై.—

ఉలగరము. దే. వి. తడివలన నేలయుబుకుట: ఉలవరము, ఉలవరింపు.

ఉలచేచేఁప. ద్వి. వి. మీనడింభము, మిక్కిలి చాపల్యముగల చేఁప: చూ, మత్స్యము. 1 (ఇట్లు ఉలచేమీను)

ఉలపము సం. వి. అ. పుం, న. 1 ఒకటితో నొకటి పెనఁగొన్న దాని తీఁగ లోనగునది: చూ, పొద. 2; పుం. 2. దర్భవిశేషము, ఉల్లానము: చూ, తృణము. 1.

ఉలవరము. దే వి: చూ, ఉలగరము.

ఉలవరింపు. దే. వి.—వై.—

ఉలవరించు. దే. అ. క్రి. తడివలన నేలయుబుకు.

ఉలవలు. దే. వి. బ 1 పైరుధాన్య విశేషము' సంస్కృతము, అగ-రుల్ ధీ-అం, హార్స్ గ్రామ్.) చూ, సరటి (ఇవి త్రివిధము — తెల్ల ఉలవలు, నల్లఉలవలు, ఎఱ్ఱఉలవలు; నల్లఉలవ పిండి అరికాళ్ళకు చేతులకు మర్దించి శరీరమునకు వేడికలుగును ఉలవయొక్క కషాయము తెల్లకుసుమమీఁద మంచి పనిచేయును.); అం 2 నవధాన్యములలో నొకటి: చూ, ధాన్యములు.

ఉలస. దే. వి. 1. మీనడింభమను మత్స్యము: చూ, మత్స్యము 1; 2. ఒకరకము గడ్డి: చూ, తృణము. 1.

ఉలి. దే. వి. 1. అశ్మకుట్టకము: చూ, వృక్షాదనము. 1; 2 తాళ్లుతొలిచెడి యులి, తాళ్లు మలిచెడి యులి: చూ, ఉలిమి. 2; 3. శబ్దము' అలికిడి: చూ, స్వరము. 2; విణ. 4. అల్పము. "క. గురుఁడను జలనిధిఁగడచితి నొరుల దలంపంగ నాకు నులికాలువలు." భార. ద్రోణ. 4, ఆ. 63: చూ, స్వల్పము.

ఉలింద. దే.వి. ఒకానొకచెట్టు: చూ, వృక్షము.

ఉలికిపడు. ద్వ. అ. క్రి. ఆకస్మికముగాఁ గలిగిన భయాదులచేఁ గంపించు: చూ, వణఁకు 2.

ఉలికిపాటు. ద్వ వి. ఉలికిపడుట. "గీ ఎడనెడ మిట్టించి పసమీలబెళుకుల కులికిపాటొద వంగ నోపరిలుచు." శశా. 6, ఆ. 228: ఉత్రేపము, ఉదరిపాటు.

ఉలిపడు. ద్వ. అ. క్రి. అపహరింపఁబడు, దోఁచఁబోవు: చూ, దొంగిలించు.

ఉలిపి. దే. విశ. దుర్మార్గుఁడు, తులువ: చూ. వ్యాధుఁడు. 2.

ఉలిపికట్టె. వా. దుష్టుఁడు, దోసకారి, చెప్పిన మాట విననివాఁడు. "ఊరివారందఱిదియొకదారి ఉలిపికట్టెది యొకదారి": చూ, వ్యాధుఁడు. 2.

ఉలిపికట్టెతనము. దే. విశ. చెడుజాతిగుణము.

ఉలిపిగొట్టు. దే విశ: చూ, ఉలిపి.

ఉలిమి. దే. వి. 1. అశ్మకుట్టకము: చూ వృష్టాదనము 1; 2. తాళ్లుతొలిచెడి యులి, తాళ్లు ములిచెడి యులి: చూ, ఉలి. 2

ఉలిమిడి. దే. వి. ఉలిమిరి *. (కన్న-ఉలిమిరి బసలె.): చూ, శ్వేతపుష్పము (అర-మరలింగమ్, మారలింగి; ఆం-కెప్పారిస్ ట్రైఫోలియేటా.) (దీనిచెక్క నీటితోనూరి పట్టువేసిన ఆవాలపట్టుకంటె మంచిపనిచేయును. చర్మము రొబ్బఁబడి పొక్కును.)

ఉలిమిరి. దే. వి.—పై.—

ఉలిమ్రాను. దే. వి. వండ్రి *: చూ, వృట్టదిరము.

ఉలియు. దే. అ. క్రి. 1. రూ-ఉరియు, కదలు. "వెలఁదికాఁడిఁగ యంతయునులియ" రా. యు, కాం. 1871: చూ, సలించు; 2. మ్రోయు. "బోరున నులిమె భేరులు." భార. ఆది. 6, ఆ. 8: చూ, శబ్దించు.

ఉలివాడు. దే. అ. క్రి. చలించు. "సీ. కాము రొంగు నవవిలాసముల కన్బొమలులివాడు

ఉలివు. దే వి 1. మ్రోఁత, శబ్దము: చూ, స్వరము. 2, 2; కదలుట: చూ, చలనము. 1.

ఉలివుడు. దే. వి శబ్దము, మ్రోఁత: చూ, స్వరము. 2

ఉలివులాగి. దే. వి. చెవి: చూ, శ్రోత్రము.

ఉలుకు. దే. వి. 1. భయము: చూ, వెఱపు; 2. భయపడు: చూ, వెఱచు; వా. 3 తన యొక్క తప్పిదమును తెలిసికొను. "ఉన్న మాటఅనిన ఉలుకెక్కువ."

ఉలుకుడు. దే. వి. శబ్దము, మ్రోఁత: చూ, స్వరము. 2.

ఉలుక్కు. దే. వి. లుక, గుఱ్ఱపునడలలోని నీచగతి. "చనునులుక్కన నీచగతిపేరు" ఆం, భా. ద్వి. తు. 198: చూ, ఖురి.

ఉలుచీ. వై వి: చూ, రూ-ఉలప. 1.

ఉలుచేపిగాను. ద్వ. వి.—పై.—

ఉలుచు దే. స క్రి. ఊడఁదీయు. "సత్కవుల తుష్టిప్పునుల్చువసంతవేళ" (ఇక్కడ శ్లేష.) కై. 1, ఆ. 45 పీఠిక: ఒదరుచు—రూ-ఒదర్చు, అ. క్రి ఉలుపు, ఊడఁదీయు.

ఉలుప. వై వి. 1.=ఉపదా. ఉపాయనము, కానుక రూ-ఉలుపా. "వలరాచ ముత్తైమాపుల పండ్లు గనని మావుల పండ్లనేకములు లుపవెట్టి" చంద్రా. 4, ఆ. 191: చూ, లంచము; 2 పలుచేగానూటిన పుల్లఉలుఁబిండి: చూ, భక్ష్యము.

ఉలుపడ. దే. వి. రూ-ఉల్పడ: చూ, శోఫ.

ఉలుపఁడు. దే. విశ. (ఉలుపు + అడు.) శోఫరోగముగలవాఁడు. ఆం, భా. ద్వి. మ. 123; చూ, శోఫరోగి.

ఉలుపా. వై. వి.=ఉపదా, కానుకము: చూ, లంచము.

ఉలుపి. దే. విశే. (ఉలుపు + ఇ.): చూ, ఉలుపడు.

ఉలుపు. దే. వి. 1: చూ, ఉలుపడ; 2. కుష్ఠము: చూ, మండలము 3.

ఉలుము. దే. వి. కుష్ఠము: చూ, మండలము, 3.

ఉలూకగతి. అం. సాముద్రిక శాస్త్రమునందలి గతుల (నడకల) లో నొకటి ఇది శోకకరము: చూ, గతి (నడక)

ఉలూకము. సం. వి. అ. పుం. గుడ్లగూబ; చూ, పకినంపుబులుగు.

ఉలూకారి. సం. వి.ఇ. పుం, కాకి: చూ, వాయసము 1.

ఉలూకిని. సం వి.ఈ. స్త్రీ. గుడ్లగూబలగుంపు.

ఉలూకుడు. సం. వి. అ. పుం. 1 ఇంద్రుడు: చూ, వేలుపుఱేడు; 2 భరతవంశమునందలి యొకానొక యోధుడు. (యోధుడు: యుద్ధముచేయువాడు)

ఉలూఖళము. సం. వి. అ. పుం. ఎముకలసంధిభేదము.

ఉలూఖలకము. సం. వి. అ. న. గుగ్గిలము *: చూ, గుగ్గులువు.

ఉలూఖలము. సం. వి. అ. న. రోలు: చూ, రోలు. 1

ఉలూఖలముద్గలన్యాయము. పా. రోలువెళ్ళి నన్ను అందఱుఁ గొట్టెదరని మద్దెలతోఁ జెప్పఁగా మద్దెల నిన్నొకవైపునే గొట్టెదరుగాని నన్ను రెండువైపులను గొట్టెదరని చెప్పెను అనురీతి

ఉలూఖలశేషన్యాయము. పా. మొగమోటు మిగుల యల్లుఁడు అత్తగారు పెట్టిన చలిమిడి తినక రోటిలో మిగిలినది నాకినరీతి.

ఉలూతి. సం. వి. ఈ. స్త్రీ. పెనుబాము చూ, సర్పము.

ఉలూపి. సం. వి. ఇ. పుం. 1. మీనడింభము. శిశువువలె మిక్కిలి చాపల్యముగల చేప: చూ, మత్స్యము. 1; ఈ. స్త్రీ. 2 అర్జునుని భార్య, ఒకనాగకన్యక: చూ, నాగకన్నియ.

ఉల్క. సం. వి. ఆ. స్త్రీ. 1. మంటలేని కట్టెనిప్పు: చూ, కొఱకచ్చు; 2. అగ్ని: చూ, నిప్పు; 3 కాలిక: చూ, బొగ్గు; 4 బూడి: చూ, భస్మము; 5. మెఱుపువంటి చుక్క, ధూమకేతువు: చూ, తోఁకచుక్క. (మెటోర్స్)

ఉల్కాగ్ని. సం వి. ఇ. పుం. దుమగతికేతువు: చూ, తోఁకచుక్క.

ఉల్కాముఖీశృగాలి. సం వి. ఈ. స్త్రీ. కొఱవివంటి ముఖముగలదో అది చెప్పఁబడుచున్నది: చూ, దీప్తజిహ్వ.

ఉల్పడ. దే. వి: చూ, రూ- ఉలుపడ

ఉల్పడు. దే. విశే: చూ, రూ- ఉలుపడు.

ఉల్బణము. సం. వి. అ న 1. ఉన్నన: చూ, పొంగు. 3; 2. అతిశయము: చూ, హెచ్చు.2; విశే. 3. అతిశయించినది: చూ, హెచ్చు 2; 4. స్పష్టమైనది: చూ, స్ఫుటము. 1. (చూ, అక్తము. 3;) 5. అజ్ఞానమును బోగొట్టునది; 6. లెస్సఁగా నెఱుఁగఁబడినది: చూ, వ్యక్తము. 2; 7. ఉత్కృష్టముగాఁ జెప్పఁబడినది: చూ, వ్యాఖ్యాతము. 3; 8. ప్రకాశించునది: చూ, శుభ్రము 5.

ఉల్బము. సం. వి. అ. న. 1. గర్భపుపిండము, కలలము: చూ, పిండము. 5; 2. గర్భమునకుఁ జుట్టుకొనియుండెడి సంచి: చూ, మావి; 3. బిడ్డనుకను నెల: చూ, మాసము 1.

ఉల్ముకము. సం. వి. అ. న. అలాతము: చూ, కొఱకచ్చు

ఉల్ముకిని. సం. వి ఈ. స్త్రీ. కొఱకచ్చుల సమూహము.

ఉల్లంకి. దే వి. ఒకరకము పిట్ట: చూ, పక్షి. (రూ-ఉల్లఁగి.)

ఉల్లంఘనము. పా. భంగము. (బ్రేక్)

ఉల్లంగి దే వి. ఒకానొక చెట్టు: చూ, వృక్షము.

ఉల్లంఘనము. సం. వి. అ న. అతిక్రాంతి: చూ, పర్యాయము.

ఉల్లంఘించు. సం. స. క్రి. అతిక్రమించు: చూ, దాటు. 6.

ఉల్లంఘితము. సం విణ. (అ. ఆ. అ.) అతిక్రమింపఁబడినది చూ, వృత్తము. 7.

ఉల్లంఘ్యము. సం. విణ. (అ. ఆ. అ.) అతిక్రమింపఁదగినది.

ఉల్లకట్టు. దే. వి (ఉల్లము + కట్టు.): చూ, ఉచ్ఛ్వాసము.

ఉల్లడ వై. వి.=ఉల్లాభః. పందిరిలోనగు వాని లోపలమీఁదఁగట్టెడు మేలుకట్టు: చూ, వితానము.

ఉల్లబము. వై. వి.=ఉల్లాధిః.—పై —

ఉల్లము. దే. వి. అంతరంగము: చూ, హృదయము. 2.

ఉల్లఱపుబిడ్డ ద్వ. వి. ఘనబిరుదాఢ్యుఁడు చూ-ఉల్లఱపు బిఱుదు.

ఉల్లఱపుబిఱుఁగు. ద్వ వి. —పై— "నాలవ వాఁడు నిరరుఁడుల్లఱపు బిఱుదు " ఉ, హరి. 4, ఆ. 200.

ఉల్లఱము. ద్వ. వి. మనస్సునకు సహింపఁగూడనిది: చూ, రోత. 2.

ఉల్లల. దే. వి. 1. ఎద: చూ, హృదయము. 2; 2. ఉదుకుటయందగు ధ్వన్యను కరణము. "క. భయము దనచిత్తము నంపదనుకఁ గనుల్లల నుడుకును, వినుశిఖిహోరాది ముఖ్యవివరయాప దనన్." భార. శాం. 4, ఆ. 84: చూ, హుళాహుళా.

ఉల్లలము. సం వి. అ. పుం. కదలిక: చూ, చలనము. 1.

ఉల్లలితము. సం విణ. (అ. ఆ. అ.) కదలినది: చూ, వలితము. 3.

ఉల్లసమాడు. దే. అ. క్రి. (ఉల్లసము + ఆడు.) 1. మర్మము దూఱిపాఱఁబరిహసించు. "క. పసులనియార్చుచు మమును,ల్లసమాడిన ధర్మహీనులను." భార. కల్య 2, ఆ. 280; 2. మర్మముదూఱి పాఱనాడు. "వ. అనియుల్లసంబాడి సంగటకటంబడి." కాశీ. 4, ఆ. 51: చూ, ఉల్లసమాడు

ఉల్లసము. సం. వి. అ. పుం. 1. అనుమోదము: చూ, సంతోషము; 2. జోతి, కాంతి: చూ, వెలుతురు 1; దే. వి. (1) మర్మము దూఱి పాఱనాడెడు పరిహాసము. "ఉ. గాడిదరూపు దాల్చి యఱముకండినుచుండఁగఁ జూచి యుల్ల సంబాడెదు." భార. శాం. 4, ఆ. 396; "క. ఏమైనసయ్యోనిఁక స్నేలామీఱిన పనికినిట్టి యంతిపురములో, నోముద్దరాలయేగతి, నీమ హిమ గడించుకొంటివిది వెఱఁగుగదుకా." "సీ. అని యుల్లసము దోఁపనాడుమాటలకు," ప్రిభా. 5, ఆ. 73: ఉచ్ఛ్వాసము, ఉల్లకట్టు, ఉల్లసము; (2) మర్మము దూఱిపాఱనాడుట: చూ, ఉల్లంఠనము.

ఉల్లసితము సం. విణ. (అ. ఆ. అ.) వెలిగింపఁ బడినది: చూ, ప్రకాశితము.

ఉల్లసిల్లు. సం. అ. క్రి. 1. ఆనందించు: చూ, సంతోషించు; 2. వెలుఁగు: చూ, ప్రకాశించు. 1; 3 వికాసముపొందు: చూ, వికసించు.

ఉల్లాకు. దే. వి. (ఉలి + ఆకు) కిల్లాకు చీటి; చూ, పురోణి.

ఉల్లాకుఁజేఁప. దే వి. (ఉల్లాకు + చేఁప.) ఒకరకము చేఁప: చూ, మత్స్యము 1.

ఉల్లాఘము. సం. విణ. (అ. ఆ. అ.) 1. కుదిరైనది: చూ, సమీచీనము. 2; 2. ఆనందిత

ము, సంతోషించినది: చూ, ముదితము. 2; 3. సమర్థమైనది: చూ, సమర్థము. 1; 4. రోగ ములేనిది: చూ, వార్తము. 8.

ఉల్లాఘుఁడు. సం. విణ. 1 రోగము వీడిన వాఁడు' చూ, వార్తుఁడు; 2. ఆనందుఁడు: చూ, హృష్టుఁడు; 3. నేర్పరి : చూ, సమర్థుఁడు.

ఉల్లాపము. సం వి అ. పుం. శోకభీత్యాదుల చేతఁ గలిగినధ్వని వికారముతోఁ జెప్పఁబడిన మాట' చూ, వ్యాఖ్యాతము. 2.

ఉల్లాభము. సం. వి. అ పుం. = ఉల్లబము, ఉల్లడ: చూ, వితానము.

ఉల్లాము. దే. వి. ఒకరకముపిట్ట' చూ, పక్షి.

ఉల్లాయ దే. వి. గుజ్జుపుపల్లమునీఁది పఱపు "వ ఇంద్రగోపంబు టుల్లాయలచౌజరాజిల్లఁ దేజీలపాలికి భాసిల్లు వాసంతికా కుడుంగం బులును " కళా. 6, అ. 224.

ఉల్లాసము. సం వి. అ పుం. 1. రూ- ఉల్లసము, ఆనందము: చూ, సంతోషము; 2.రూ- ఉల్లసము, కాంతి: చూ, వెలుతురు. 1; అం. 3. ఉల్లాసాలంకారము. అర్థాలంకారములు నూతింటిలో నొకటి గుణముచే దోషము, దోషముచే గుణము కల్పింపఁబడుట. ఉదా - గంగనాలో సాధ్వి స్నానముచేసి నన్నుఁ బవిత్రురాలింజేయుతమని కోరుచున్నది: చూ, అలంకారము. 3.

ఉల్లాసితము. అం. 1. అలంకారము లేడింటిలో నొకటి: చూ, అలంకారము. 3; 2. గమకములు పదునైదింటిలో నొకటి: చూ, గమకములు.

ఉల్లి. దే. వి. 1. నీరుల్లి *: చూ, పలాండువు; 2 తెల్లఉల్లి *. "గీ. మునగకాయ యుల్లి ముల్లంగి గుమ్మడి,కాయ నేతిబీఱకాయ పుచ్చ, కాయ నక్కదోసకాయ పట్రిరసాఱకాయ గాదు శ్రాద్ధకర్మమునకు." వి, పు, 4, అ. 274: చూ, వెల్లుల్లి.

ఉల్లిక. దే. వి. గలికండ్లపాము. చూ, సర్పము.

ఉల్లికచ్చేదము. దే. వి. ఎగిరెడి చేఁపలలో నొకటి: చూ, మత్స్యము 1.

ఉల్లిఖితము. సం. విణ (అ. ఆ. అ.) 1. గీఁకఁబడినది: చూ, ఉత్కీర్ణము; 2. నూతక్కముగాఁ జేయఁబడినది

ఉల్లిగడ్డ. దే. వి. నీరుల్లి *: చూ, పలాండువు (అక-వెంగాయం; అం-ఆనియన్)

ఉల్లిపాషాణము. మి వి.1 ఒకరకము లాతిసంబంధముగు మందువస్తువు: చూ, సౌవీరము. 2; పా. 2. శుద్ధి —(1) పొడిచేసి గుడ్డనుకట్టి సున్నపునీళ్ళతో డోలాయంత్రమున నొక రోజువండిన శుద్ధి, (2) తేనెతో నొకజాము వండినను శుద్ధియగును.

ఉల్లిపల్లి. పా. ఉల్లికింరెంటినీచమో నుల్లిపువ్వు వాసన అంతశ్రేష్ఠము (అనిష్యతిరేక భావము.)

ఉల్లీలాక్రియము. సం. వి. అ. న. అధిక లీలకు ఆశ్రయమైనది.

ఉల్లుంఠనము. సం. వి అ. న: చూ, ఉపాలంభము.

ఉల్లుపు సం. వి. ఉ పుం. అర్శోఘ్ని *: చూ, కంద.

ఉల్లూసము. సం. వి. అ. పుం. ఉలపము దర్భ*: చూ, తృణము. 1.

ఉల్లెడ. వై. వి.= ఉల్లాభః. మేలుకట్టు: చూ, వితానము.

ఉల్లేఖము. సం. వి. అ. పుం. 1. ఉచ్చరించుట: చూ, ఉచ్చరణము; పా. 2. ఉల్లేఖాలంకారము. ఒకఁడొకనిని యనేకగుణములు గలవానినిగాఁగాని, పెక్కురొక్కనిని యనేకవిధములుగాఁగాని వర్ణించుట. ఉదా.—రాముని యాచకులు కల్పవృక్షముగాను, శత్రురాజులు

యమునిఁగాను, పౌరులు తండ్రిగాను దలఁచె దరు: చూ, అలంకారము. 3.

ఉల్లోకితము. సం. వి. అ. న. 1. స్వభావమగు చూపులలోని భేదము; అం. 2 దృష్టిక్రియలు పదునెనిమిదింటిలో నొకటి: చూ, దృష్టిక్రియలు; 3. దృష్టిభేదములు రొనిమిదింటిటిలో నొకటి: చూ, దృష్టిభేదములు

ఉల్లోచనము. సం వి అ పుం. ఉల్లడ: చూ, వితానము.

ఉల్లోలము. సం. వి అ. పుం. పెద్దయల: చూ, వీచి. 1.

ఉల్లాల్యము సం. వి. అ. న అధికాశతోఁగూడి యుండుట.

ఉల్లాహిత్యము సం. వి. అ. న. మిక్కిలి యొఱపుగానుండుట.

ఉవర్ణము. సం. వి. అ. న. 1: చూ, ఉకారము; పా. 2. ఉవర్ణకంబకు క్వాములకగు. ఉదా.- అడుకు-అంటు-ఒప్పు-ఒంబు కు-ఒసఁగు మొ.

ఉవాణి సం. వి. ఈ. స్త్రీ హంహారుల మాట.

ఉవిద. వై వి =యువతి. అఁడుది: చూ, స్త్రీ.

ఉవిదితము. సం. వి. అ. న. హారిహారులచే నెఱుఁగఁబడినది.

ఉవీష. సం. వి. ఆ. స్త్రీ హారిమాపు.

ఉవృత్తము. సం. వి. అ. న. హారిహారుల వృత్తము.

ఉవ్వ దే. వి. 1. ఒకరకము చెట్టు: చూ, వృక్షము; 2 గోలత్తిక, ఉవ్వపిట్టు: చూ, పిచ్చుక.

ఉవ్వపిట్టు. ద్వ వి: చూ, ఉవ్వ. 2.

ఉవ్వలపోటి. దే. వి బాలక్రీడలలో నొకటి. "సీ.చిడుగుడువ్వలపోటిచెండుఁగట్టిన బోదియల్లి యుప్పనఁబట్టె లప్పళాలు." కాశీ. 3, ఆ.88: చూ, బాలక్రీడ.

ఉవ్వాయి. దే. వి. లలి. "క. ఇవ్విధమున రుక్మిణి మదిఁ, బువ్వుంబరిమళమాఁబోలెఁ బొలుపుగ నెతం. బువాయిగలిగె కాకి. ముఖము

ముఖగందోడంగె మట్టుంబయ్యోక." ఉ, హరి. 3, ఆ. 125: చూ, వికాసము.

ఉవ్విళులూరు. దే. అ. క్రి. (ఉవ్విళులు + ఊరు.) రూ- ఉవ్విళ్ళూరు. తొరపడు. "ఉ మనములువ్విళులూరఁగ యజ్ఞవర్తనం, బులు గనుఁగొంటకై." భార. అశ్వ. 4, ఆ. 185; "సీ. మీమొగంబులు వాల్గ నీమాడ్కి నువ్విళులూరిన నేకాస్య నొకతె నేను, బాలుదునే" ఈక్రిందట. "తన మొగంబులు వాలుగు నొక్కమాటె యత్యంతముఁ దత్తతిల్లఁగ న." కళా.5, ఆ. 15: చూ, సంభ్రమించు.

ఉవ్విళ్ళుగొను దే అ. క్రి —వై —"కలహోళన మానిమ ద్భు లువ్విళ్ళుగొనంగఁజొచ్చె." కవిక. 2, ఆ 150; ప్రభా. 3, ఆ 66 (ప్రే. ఉవ్విళ్ళుగొలుపు.)

ఉవ్విళ్ళూరు. దే. అ. క్రి. (ఉవ్విళ్ళు + ఊరు.) రూ-ఉవ్విళులూరు.—వై.— "క. గోవిందుని నీ, వెవ్వనిఁగాఁ దలఁచి వతఁ, కువ్విళ్ళూరెదు భవన్మదోద్ధతి యడఁపక" హరి. ఉ 6, ఆ. 126. (ప్రే. ఉవ్విళులూర్చు. "చ. వాఁడుకనుంగపసోలశయ్యపై, పడఁతులు లేచుసంభ్రమము భర్తలకు వ్విళులూర్చ గ్రిమ్మరక. కవిక. 4, ఆ 189 (ఇది జాతీయము. ఉవ్విళ్ళూరుట.=మిక్కిలి ఉత్సాహపడుట.)

ఉవ్వు. దే.వి. భూనిక. "ఉ. అంతలో, మవ్వునఁ జేవగైకొని సహోదరి పాడిదొఱంగి." వి, పు. 7, ఆ. ౯; "ఉ. ఉవ్వున నుప్పతిల్లె." రా. యు, కాం. 2154: చూ, యత్నము.

ఉవ్వెత్తు. వై. అవ్య. 1. ఏకకాలమున: చూ, యుగపత్; 2. నిశ్శేషముగా, అడుగుతో. "గీ. కవలవారుఁగొడుకుగుమియు పాంచాల వర్గంబు వృష్టివరులుఁ గడఁగిరేని, నొక్కమాత్ర లోన మనెంతునొ...

ద్దవిడిని." భార. ఉద్యో. 1, అ. 29: చూ, సర్వము.

ఉశతి. సం.విణ (త్. ఈ. ఙ్.): చూ, ఉష్ఠి.

ఉశన. అం. స్మృతులు పదునెనిమిదింటిలో నొకటి. చూ, స్మృతులు.

ఉశనుఁడు సం వి. స్. పుం. అస్పృజితుఁడు: చూ, శుక్రుఁడు. 1

ఉశయనము. సం. వి. అ. స. హారిహారుల పడక. (మఱియు ఉశాసనము, ఉశిబిగము ఇత్యాదులూహ్యంబులు.)

ఉశీరము. సం. వి. అ. పుం న నలదము *: చూ, వట్టివేరు.

ఉష. సం. వి. అ. స్త్రీ. 1. ఉషాదేవి, అర్జుని, బాణుని కూఁతురు: చూ, బాణాత్మజ; 2 కటుతుంబి, చేఁదుగల సొర. *: చూ, సొఱ; 3. రాత్రి: చూ, రాత్రి

ఉషఃకాలము. సం. వి అ. పుం. 1. అహర్ముఖము: చూ, వేగుఁజాము; 2 అరసంజె: చూ, సాయంకాలము; పా. 3. ఖగోళమునందలి యసంఖ్య చమత్కారములకు కిరణపరావర్తన వక్రీభవనములే కారణములు. ఆకాశము నీలముగాఁగానవచ్చుట, ఉదయాస్తమయసమయములందు కిరణములకు రక్తివచ్చుట, సాంధ్యరాగము ప్రొద్దున సాయంకాలముఁగానవచ్చు సంధ్యలు మొదలయిన ఖగోళచమత్కారములన్నియు సూర్యకిరణములు గాలిలో చెందుచున్న మార్పుల వలననే కలుగుచున్నవి. (ట్వైలైట్సు.)

ఉమతి. సం. విణ. (త్. ఈ. ఙ్.): చూ, రూ-ఉశతి.

ఉషణ. సం. వి. అ. స్త్రీ. రూ-ఊషణ *: చూ, పిప్పలి. 1.

ఉషణము. సం. వి. అ. న. 1. రూ-ఊషణము, అరోనామము: చూ, మిరియము; 2. మిరియాలచెట్టు: రూ-ఊషణము; 3. రూ-ఊషణము, పక్వముచేసి యెండఁబెట్టిన అల్లము *: చూ, శుంఠి.

ఉషర్బుధుఁడు. సం. వి. అ. పుం. వైశ్వానరుఁడు: చూ, నిప్పు.

ఉషస్సు. సం వి. స్. న. ఔషసి, తెల్లవారుటకు ముందు నాలుగుగడియల కాలము, అయిదుగడియల కాలము అని కొందఱు: చూ, చూ, వేగుజాము.

ఉషాకన్య. అం. 1. శాస్త్రప్రవర్తకులలో నొకతె: చూ, శాస్త్రప్రవర్తకులు; 2: చూ, ఉష. 1.

ఉషాపతి. సం. వి అ. పుం. మన్మథుని కొడుకు: చూ, విశ్వకేతువు.

ఉషావనము. సం. వి. అ. పుం. కోటీవర్షము, బాణపురము, దేవీకోట: చూ, దేశము.

ఉషి. సం వి. ఇ. స్త్రీ. ఋణధనవృద్ధి: చూ, వడ్డి.

ఉషితము. సం. వి అ. న. 1. చద్ది: చూ, ప్రాతర్భోజనము; విణ. 2. వాసముచేయఁబడ్డది; 3 కాల్పఁబడినది: చూ, ప్లుష్టము.

ఉషితుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) అంటుగాఁడు: చూ, విటుఁడు.

ఉషుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)—పై—

ఉష్ట్ర. అం. శ్వాన ఉష్ట్ర మహిష సూకర గతులైన భాగ్యహీనుఁడగును. సాముద్రికశాస్త్రమునందలి గతు (నడక) లలో నొకలక్షణము: చూ, గతి. (చూ, లక్షణాంగములు.)

ఉష్ట్రకంటక భక్షణన్యాయము. పా. లొట్టిపిట్ట ముళ్ళకొమ్మలను నోటికి గ్రుచ్చుకొనకుండ నములురీతి.

ఉష్ట్రకర్ణి. సం. వి. ఈ. స్త్రీ. కరభకాండిక *: చూ, కలభకర్ణిక.

ఉష్ట్రజంఘులు అం. ఉష్ట్రజంఘులైన భాగ్యహీనుఁడగును. సాముద్రికశాస్త్రమునందలి జం

ఘుల (పిక్కల) లో నొకలక్షణము: చూ, జంఘులు. (చూ, లక్షణాంగములు.)
ఉష్ట్రజిహ్వా. సం. వి. ఆ. స్త్రీ. గాడ్రాలి లక్షణము: చూ, లక్షణము. 1.
ఉష్ట్రధూమము. సం. వి అ. పుం. తేలుకొండి*: చూ, వృశ్చికము. 2.
ఉష్ట్రము. సం. వి. అ. పుం. ఒంటె: చూ, లొట్టిపిట్ట.
ఉష్ట్రకూలన్యాయము. పా. రోఁకళ్లతోఁ గ్రుమ్ముట.
ఉష్ట్రాశము. సం. వి. అ పుం. గొరుగు*: చూ, గొలుగు.
ఉష్ట్రి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుఒంటె: చూ, లొట్టిపిట్ట
ఉష్ట్రిక. సం. వి. ఆ స్త్రీ.—పై—; 2. ఒక రకము వంటకుండ: చూ, భాండము. 3; 3. గుల్మము, ఈరము: చూ, పొద. 2.
ఉష్ణకము. సం. వి. అ. పుం. గ్రీష్మఋతువు: చూ, మాసద్వయము.
ఉష్ణకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. చొరవకలవాఁడు: చూ, పావసికుఁడు; 2 తెవులుగొంటు: చూ, వ్యాధితుఁడు.
ఉష్ణకొలత. పా. (థెర్మొమెట్రి)
ఉష్ణగ్రాహణశక్తి. పా. (కెపేసిటి ఆఫ్ హీట్.)
ఉష్ణతాధ్వనియంత్రము. పా. (రేడియోఫోన్.)
ఉష్ణతామాపకము. పా. జ్వరతీవ్రతను గొలుచు గాజుపుల్ల. (థెర్మొమీటరు.) (1) దీనియందు శుభ్రమైన పాదరస ముండును. (2) పాదరసము 40° క్రి. మొదలు 350° క్రి. వఱకును ద్రవ స్థితియందే యుండును. (3) శీఘ్రకాలములో నది ఉష్ణమును తీసికొనఁగలదు. కాన స్వల్ప కాలములోనే వస్తువుయొక్క యుష్ణతకు సమానమైన యుష్ణతను బొందును. (4) ఉష్ణతను బొందుటకు దీనికి కొంచెము ఉష్ణము చాలును. కనుక ఉష్ణతను గొల్చు వస్తువుయొక్క ఉష్ణతకు చాల భేదము గలుగదు. (5) పాదరసము గాజును తడిఁజేయఁజాలదు. ఆకారణముచేత గొట్టములో త్వరగా పైకెక్కును. అట్లే క్రిందికిని దిగును. (6) పాదరసము గొట్టములో ఎంతయెత్తున నున్నదో సులభముగా తెలియును. కొన్ని యంత్రములలో ముఖ్యముగా అల్పతమోష్ణతను దెలుపు ఉష్ణతామాపకములలో మద్యసారము నుపయోగింతురు. మఱికొన్నిటియందు గాలి నుపయోగింతురు. వాయువులకు వ్యాకోచము మెండగుటచేత స్వల్పోష్ణతాభేదములను "వాయు" ఉష్ణతామాపకములచే తెలియనగును.
ఉష్ణనిర్ణయము. పా. (కెలోరిమీటరు.)
ఉష్ణనిశ్వాసము సం. వి. అ. పుం వేఁడియూపిరి: చూ, శ్వాసము.
ఉష్ణమండలములు. పా. అయనవృత్తములు. (భుగోళ.) (ట్రాపిక్సు.)
ఉష్ణమాపక. పా. (థెర్మొమీటరు.)
ఉష్ణము. సం. వి. అ. పుం. 1. ఎండ: చూ, వెలుఁగు. 3; 2. వేసఁగికాలము: చూ, మాసద్వయము; 3. అగ్ని: చూ, నిప్పు; 4. ఆవిరి: చూ, ఔష్ణ్యము; 5. వెచ్చన: చూ, వేఁడిమి. విశే. 6 వేఁడియైనది, ఊష్మలము: చూ, మిడి. 4; 7. నేర్పుకలది: చూ, యోగ్యము. 4; పా. 8. ఉష్ణము బలముయొక్క రూపభేదము. ఉష్ణసంయోగముచేత పదార్థములోని అణువులకు అతిసూక్ష్మమును అతిత్వరితమును అగు చలనము గలుగుచున్నదనియు, ఆకారణముచేత భారరహితమును, సర్వవ్యాపకమును అగోచరమును అగు నాకాశమందు తరంగములు గలుగుచున్నవనియు, శాస్త్రజ్ఞులు సిద్ధాంతీకరించియున్నారు. అట్టి తరంగములు మన శరీరమును తాఁకినప్పుడు ఒకవిధమైన ఇంద్రియ

వికారము (సెన్సేషన్) కలుగుచున్నది. ఇట్టి వికారమునకు కారణము ఉష్ణము. ఉష్ణము యీవిధముగా ప్రయాణముచేయుటకు ఉష్ణ ప్రచారము (రేడియేషన్ ఆఫ్ హీట్.) అని పేరు. (ఇట్లు 1. ఉష్ణమువలనఁగలుగు మార్పులు.— (i) పరిమాణమందలి మార్పు. (ii) ఉష్ణతయందు మార్పు. (iii) రూపమునందు అనఁగా స్థితియందుమార్పు; 2. ఉష్ణమువలన గలుగు వ్యాకోచము; 3. ఘనముల వ్యాకోచత; 4 ద్రవ్యముల వ్యాకోచత; 5. వాయువుల వ్యాకోచము; 6. ఉష్ణతాభేదము, దాని కొలత; 7. ఉష్ణతామాపక యంత్రములు. (థెర్మోమీటర్స్); 8. అంతర్గతోష్ణము (లేటెంటుహీట్.); 9. నీరు ఆవిరియగుట; 10. ఉష్ణము ఒకచోటినుండి మఱియొకచోటికి పోవు విధములు.— (i) వాహకత్వము (కండక్షన్.); (ii) వాహనత్వము (కన్వెక్షన్.); (iii) ప్రచారము (రేడియేషన్.) మొదలగు వివరములుగలవు.)

ఉష్ణరశ్మి. సం. వి. ఇ. పుం వేఁడివెలుఁగు: చూ, సూర్యుఁడు.

ఉష్ణరాశిమానము. పా. (యూనిట్ ఆఫ్ హీట్.)

ఉష్ణవారణము. సం. వి. అ. న. గొడుగు: చూ, ఛత్రము.

ఉష్ణసంవాహకము. పా. (ట్రాన్స్మిషన్ ఆఫ్ హీట్.)

ఉష్ణవాహపరిమితి. పా. (హీట్ కెపాసిటీ)

ఉష్ణవిసర్జకయంత్రము. పా. లోపల వేఁడియొక్క దానిచుట్టుప్రక్కలకు ప్రసరింపఁజేయు లోహసాధనము (రేడియేటర్.)

ఉష్ణవాహిక. పా. (కండక్టరు.)

ఉష్ణవాహికాగుణము. పా. (కండక్టివిటి ఆఫ్ హీట్.)

ఉష్ణహరణశక్తి. పా. (థెర్మల్ కెపాసిటీ)

ఉష్ణాధిక్యత. పా. తాపకాఠిన్యము.

ఉష్ణాభిఘాతజన్యజ్వరము. పా. (ఫీవర్ హీట్.)

ఉష్ణి. సం. వి. ఈ. స్త్రీ. వీణయొక్క తంతువుల వలనఁ బుట్టు స్వరమున కాకలియభూతమైన యొకానొకక్రియ: చూ, స్వరము. 2.

ఉష్ణిక. సం. వి. అ. స్త్రీ. యవాగువు, కాఁపుడు గంజి: చూ, వారుపుడు.

ఉష్ణిక్కు. అం. ఛందస్సులు ఇరువదియాఱింటిలో నేడవఛందస్సు: చూ, ఛందస్సులు.

ఉష్ణీషము. సం. వి. అ. న. 1. తలపాగ: చూ, పాగ. 2; 2. కిరీటము. భార. విరా. 4, ఆ. 194: చూ, సీసకము 1.

ఉష్ణుఁడు. సం. వి అ. పుం. 1. శరీరము దాఁచేని బంటు, సూత్రానుఁడు: చూ, భటుఁడు. 1; 2. నేరుపరి: చూ, సమర్థుఁడు.

ఉష్ణోగ్రత. పా. శీతోష్ణపరిమాణము. (టెంపరేచర్.)

ఉష్ణోగ్రతప్రదర్శిని. పా. (థెర్మోగ్రాఫ్.)

ఉష్ణోదకస్రోతస్సు. పా. తప్తఝరి. వేఁడినీటి బుగ్గ (గేసెర్.)

ఉష్ణోపగమము. సం. వి. అ. పుం. వేసంగికాలము: చూ, మాసద్వయము.

ఉష్మరశ్మి. సం. వి. ఇ. పుం: చూ, ఉష్ణరశ్మి.

ఉసతిక. సం. వి. అ. స్త్రీ. చెట్లనకేసె వెట్టెడు నల్లచీమ, ఉపజిహ్విక: చూ, పిపీలిక.

ఉసి. దే. వి. 1. (కుక్క) కవియుట. "కుక్కను ఉసికొలిపిరి, వానికాలు కఱచినది."; 2. మార్గము, రూ- నుసి. "ద్వి. ఒఱగిన గొడుగును నుసిరాలుకోల." హరిశ్చ. 2, ఆ: చూ, సురుము; 3. అవకాశము, ఎడము: చూ, సందు. 6.

ఉసికొను దే. అ. క్రి. (కుక్క) కవియు. (ప్రే, ఉసికొలుపు.) య. 2, ఆ. 8.

ఉసితము. సం. వి. అ. న. వారివారులచేతఁ గట్టఁబడినది.

ఉసిమెన. అం. మల్లశాస్త్రమునందలి మెనలు పండ్రెండింటిలో నొకటి: చూ, మెనలు (దీనినే ప్రచారములందురు)

ఉసిరికకాయ. ద్వ. వి. ఆమలకము: చూ, రూ- ఉసిరికాయ. (కాంతి-లేని; త్రిదోషములను, రక్తపైత్యములను ప్రమేహములను నివారించును.) (అర-సెల్లికాక్-యిడ్.)

ఉసిరికాయ. ద్వ. వి: చూ, రూ-ఉసిరికకాయ (చూ, శ్రీఫలి *.)

ఉసిళ్ళు. దే. వి. బ. రెక్కచెదలు : చూ, ఇసుళ్ళు.

ఉసీరము. అం దర్భలు పదింటిలో నొకటి: చూ, దర్భలు.

ఉసుక. దే. వి. ఇసుక. "ద్వి. ఉసుక వంటకము గా నుడికింపవచ్చు." హరిశ్చ 2, ఆ. 1317: చూ, సికత. 4.

ఉసుతుఁడు. సం. వి. అ పుం వారివారుల కొడుకు.

ఉసుము. దే. స. క్రి. 1. ఉతుకు: చూ, పులుము. 4; 2 తడిపోవనొత్తు, తుడుచు. "క. బిసరుహారజమునఁ బైకంౘుదుసిమిన దగదగ వెలుంగు నదురాజుక్రియన్." పాండు. 3, ఆ. 196: చూ, ప్రాము. 4.

ఉసురసురు. దే. వి. తాపమునందగు ధ్వన్యనుకరణము. రూ- ఉస్సురస్సురు. రుక్మి. 2, ఆ. 120: చూ, హాహాహా.

ఉసురు. దే. వి.—పై.— రూ-ఉస్సురు. "స్రీ సంపెంగ పాదరింటి, చేక్కగోరంటఁ గాంచియుసురంచుమగుడ నోరూరునవియు." పా 3, ఆ. 51. (రూ-ఉసూరు.)

ఉసుఱు. పై. వి. 1. అసువు. "ఉసుఱులేని తిత్తియుసుమంత యూఁదనే, పంచలోహములను భస్మచేసి। పెద్దలుసుఱుమన్నఁ బెనుమంటలెగయవా, విశ్వ......వేమ." వేమన. 548: చూ, ప్రాణము. 6; 2. ఆయుస్సు, జీవితకాలము: చూ, వయస్సు.

ఉసులు. దే. వి. 1. ఆనందము: చూ, సంతోషము; విణ. 2 సౌఖ్యకరము: చూ, వసతి.2.

ఉసుళ్ళు. దే. వి. బ. చూ, ఉసిళ్ళు.

ఉసూదితము. సం వి. అ. న వారివారులచేతఁ జక్కగాఁ జెప్పఁబడ్డది.

ఉసూరు. దే. వి: చూ, రూ- ఉసురు. "చ. సుదతియు విస్మయైకడు నసూరని మోవది వాఁచియుండఁగా." రస. 2, గుచ్ఛము. 89.

ఉసేవకుఁడు. సం. వి అ. పుం. వారివారుల సేవించువాఁడు. (మఱియు ఉసోదరుఁడు, ఉసోదరి, ఉసౌందర్యము ఇత్యాదులూహ్యంబులు)

ఉసైంధవము సం. వి. అ. పుం. రాజుగుఱ్ఱము చూ, హయము.

ఉస్పృష్టము. సం. వి. అ న. వారివారులచేత సృజింపఁబడ్డది.

ఉస్రి. సం. వి. అ స్త్రీ. 1 ఆవు: చూ, ధేనువు, 2. ఎలుకజీడి * చూ, భల్లాతకి.

ఉస్రము. సం. వి. అ. పుం. 1. ఎద్దు: చూ, వృషభము. 1; 2. కిరణము: చూ, మయూఖము. 1

ఉస్రిక. సం. వి. అ. స్త్రీ. నీటియావు: చూ, ధేనువు. (రూ-ఉస్త్రిక)

ఉస్త్రిక. సం. వి అ. స్త్రీ.—పై.—

ఉస్సు. దే. వి: చూ, రూ- ఉసురు.

ఉస్సురస్సురు దే. వి. (ఉస్సురు + అస్సురు.) —పై.— పర. 3, ఆ. 149. (రూ- ఉసురసురు.)

ఉస్సురు. దే. వి: చూ, గిట్టు + నను —పై.— అని. 1, ఆ. 88.

ఉస్సురస్సురను. దే. వి. తాపమునందగు ధ్వన్య నుకరణ క్రియ: చూ, ఆపసోపాలుపడు.

ఉస్తె. దే. వి. వికీరణము, ఉచ్చింత * చూ, ఖండ. 5

ఉస్తెకాయ. దే. వి: చూ, ఉచ్చింతకాయ (అరతూదునల్లై; కాంతి:— తేనె; ఉస్తెపండు చంటిపిల్లలదగ్గులను హరించును.)

ఉస్తెవరుగు. దే. వి: చూ, ఉచ్చింతవరుగు.

ఉహుహూ. దే. వి. (ఉహూ + ఉహూ.) శీత బాధయందగు ధ్వన్యనుకరణము "క. అహములు సన్నములయ్యెను...... బహుశీతోత్పేతంబై, యుహుహూయని వడఁకెలోక మున్వీనాథా." భాగ. 10, స్క. పూ, 800: చూ, హూహూ.

ఉహ్హూ. దే. వి. 1. నిప్పునూఁదుటయందగు ధ్వన్యనుకరణము. "సీ. ఉహ్హూనిహోమాగ్ని నూఁద." పాండు. 3, ఆ. 12: చూ, హూహూ, 2 ఊర్పువుచ్చుట యందగు ధ్వన్యనుకరణము. "సీ. అడుగులఁబుప్పొడులంటి చుఱ్ఱనెడిచో నుహ్హూనికడు వెచ్చనూర్పు యూర్చి." కవిక. 3. ఆ. 92: చూ, హూహూ

ఉళక్కి. దే విశే. ఏమియులేనిది చూ, శూన్యము. 1. (రూ-హుళక్కి.)

ఉళ్లక్కి. దే. విశే. రూ—వై.— (రూ-హుళ్లక్కి.) "నీకును నాకునుగూడ నుళ్ళక్కి. (పిల్లలు పప్పుబెల్లములు లోనగునవి తినిపించక తఱుచువాడుదురు.)

ఉళ్యాకు. దే. వి. (ఉలి + ఆకు): చూ, రూ-ఉల్లాకు. "ఉల్లాకుచీటి." (ధాన్యము పోయు పాఁతఱలయందును, గాదెలయందును ధాన్యము యొక్క పరిమాణాదులను వ్రాసి అందుంచుదురు.)

ఊ.

ఊ. సంస్కృత, ప్రాకృత, తెనుఁగు, ఆంధ్రభాషల వర్ణంబులందలి యచ్చులలోని ఆఱవ యక్కరము. సం వి. ఊ. పుం. 1. చేంద మామ: చూ, చంద్రుఁడు; 2. మనుజుఁడు: చూ, మనుష్యుఁడు; 3 రాచబిడ్డ: చూ, రాచకొమరుఁడు; 4. కంఠము: చూ, మెడ; 5. దేవుఁడు: చూ, వేలుపు; 6. ఇంటి ముంగిలి, ప్రాంగణము: చూ, ముంగిలి. 2; 7 సాటి: చూ, సమానము; 8. నిండుకుండ: చూ, భాండము. 3; 9. ఆపణికుఁడు: చూ, వణిజుఁడు; 10. ఏలుబడి: చూ, రక్షణము; 11. కావలివాఁడు: చూ, రక్షకుఁడు; 12 నలువ: చూ, బ్రహ్మ. 1; 13. గుఱుతు: చూ, లక్షణము. 1; 14 ముక్కంటి: చూ, శివుఁడు; ఊ. స్త్రీ. 15 పోలిక: చూ, సమానము, అవ్య. 16 వాక్యము మొదలుపెట్టుట చూ, వాక్యముఖము; 17 రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1; 18. ఏలుబడి చూ, రక్షణము; 19. కనికరము, కృపార్థకము: చూ, దయ; దే. వి. (1) ఊవర్ణము: ఊకారము; పా. (2) ఓష్ఠ్యము లేడింటిలో నొకటి: చూ, ఓష్ఠ్యములు. (ఓష్ఠ్యములు— ఉ, ఊ, ప, ఫ, బ, భ, మ.)

ఊఁ. వై. అవ్య. 1.=హుమ్. ప్రశ్నార్థకము, కథలు మొదలగునవి వినునప్పుడు ఊఁ ఊఁ అని విందురు. (చూ, ఉ 8): చూ, ప్రశ్నము; 2. అంగీకారమును దెలుపును: చూ, సమ్మతి 1; 3. సంశయమును దెలుపును: చూ, సంశయము; 4. నిశ్చయమును దెలుపును: చూ, సత్యము. 1; 5. ఉద్దేశింపఁబడినదానిని దెలుపును: చూ,

సూచన; 6. స్వగణమందు వర్తించును: చూ, ప్లుతి 1.

ఊమ్. సం. అవ్య. 1. కోపపూర్వకప్రశ్న: చూ, పరుషము; 2. వేఁడికోనుట: చూ, యాచన; 3. దూఱుట: చూ, నింద. 1; 4 పోటీ, పంతము: చూ, స్పర్ధ; 5. ప్రశ్నార్థకము: చూ, ప్రశ్నము.

ఊఁక దే. వి. 1. ఊఁగులాట. "వ. మకరపత్రికుడొకకును మామిడిపూఁకకుఁ జందురుకాఁకకుకా, చిలుకల వీఁకకున్ సిరులఁ జేర్చిన యామనియూఁచు నూఁకకుకా, జకితమృగాక్షీ యౌర్వనిఁకఁ జాలఁగ్రపాపమతి నాదరింపుమా." రుక్మాం. 3, ఆ. 154: చూ, ఆందోళనము.1; 2. రూ-ఊముక: చూ, తుషము; (వడ్లయూఁకలో గొంతసత్రిజనియు, స్ఫురత్పంచామ్లజనిదమును గలవు. కావున నిదియు నెరువుగా నుపయోగించును చీకుట యాలస్యమగుటచేఁ త్వరలోఁ బనిచేయదు. పెండలము మొదలగు దుంపసస్యములను పైరుచేయుచోట్ల దీనినివేసి దున్నినయెడల గుల్లబారి దుంపలు పెద్దవగును. ఊఁక కుళ్ళునపుడు కొన్ని యమ్లములు జనించుటచేఁ కొటిసేలలకు వేసినయెడలఁ గొంత వలుకు చూడుతగ్గును.)

ఊఁకదంపు ద్వ. వి. 1. ఉపయోగములేనిసంభాషణము. "ఊఁకదంపుపనులేల" (గోదావరీమండలమున వాడుక.): ఊఁకపొల్లు; 2. సారములేని ఊఁకనుదంపుట: ఊఁకపొల్లు.

ఊఁకపొల్లు. ద్వ వి.—వై.— "ఊఁక పొల్లు మాటలేల." (వా.)

ఊఁకర. వై. వి.= హుంకారః ఊఁకొట్టుట. "సీ. ఊఁకరలిచ్చునా యుయ్యాలఁజేరిన నడుమెత్తిపైచు ముందలయుసెత్తు." ద్వా. 8, ఆ; చూ, హుంకారము.

ఊఁకించు. దే. అ. క్రి. రూ- ఉంకించు: చూ, యత్నించు.

ఊఁకు దే. వి. 1. పూనిక. "ఉ. తాఁకి భుజావిజృంభణము దర్పము సేర్పను సేర్పడంగ నో, కుప్పఁకును వేయుచేతుల మహోగ్రశరావళి పింజెపంజితోఁ, దాఁకఁగ నేసెఁ జా." భాగ. 10, స్కం. ఉ. 486: చూ, యత్నము; అ. క్రి 2. పూను. "వ. ఉగ్రవడి నుప్పరంబెగయ నూఁకు మదీయ పదాగ్రఘట్టన, స్ఫురణము సైఁపలేక వడిభూమి దిగంబడు." రా. సుం. కాం. 8: చూ, యత్నించు.

ఊఁకువ. దే. వి. పూనిక. "వ. రథంబుఁగూడ నరిదంగాకయనుచు నొప్పఁకువఁగదల" రామా. 5, ఆ. 7: చూ, యత్నము.

ఊఁకువగు. దే. అ క్రి. (ఊఁకువ + అగు.) పూను. "చ. ఒకక్రైనిమేషమాత్రమున,బుద్ధిగ హిరణ్యనాభ తగనూఁకువగమ్మ." రా. సుం, కాం. 26: చూ, యత్నించు.

ఊఁకొట్టు. ద్వ. స. క్రి. ఊఁ ఊఁ అని వృత్తాంతము విను,ఆకర్ణించు: చూ, విను. 2

ఊఁకొట్టుట ద్వ. వి. ఊ, ఊఁ, అ, ఊఁకర: చూ, హుంకారము.

ఊఁకొను. ద్వ. స. క్రి: చూ, ఊఁకొట్టు. "క. అంగోన్న మృత్యువోయనఁ, బ్రేఁకిన లయకాలరుద్రఫాలానలమో, యూఁకొనఁ దడవయ్యెడునది, సోఁకినచో గెల్ల గాలఁజోర నిచ్చెదమే." ఉ. హరి. 3, ఆ. 138; కాశీ.7, ఆ. 178; భార. ఉద్యో. 3, ఆ. 94.

ఊఁగాడు. దే. అ. క్రి. (ఊఁగి + ఆడు) అందోళించు. రూ- ఊఁగులాడు, ఊవాడు. "వన్నెలాఁడి పచ్చసరులు నా యిఁముప్పనూఁగాడఁగా." క్షేత్రయ: చూ, వ్రేలాడు. (దోఁగియాడు దోఁగాడు, పాఁతియాడు పాడాడు, వ్రేలియాడు వ్రేలాడు అని మహా

కవి ప్రయోగములు గానఁబడు చున్నవి. ఇట్టి క్రియలందు స్వార్థమున అఁకు.) "ఊఁగా డమ్మా ఊఁగాడు, ఊఁగెడుతల్లీ ఊఁగాడు." (వాడుక.)

ఊఁగు. దే. అ. క్రి 1.—పై.—. భాగ. అర. 4, అ. 188; 2. చలించు: చూ, చలించు. (రూ-ఊఁపు.)

ఊఁగుదల పా. (అస్కి-రేమక్.)

ఊఁగులాట. దే.వి. ఊఁగులాడుట: ఉరియాట, ఊఁక, ఊఁగులాట; (సం. ప): —ఆందోళనము.

ఊఁగులాడు. దే. అ. క్రి. (ఊఁగులు + ఆడు.) చూ, రూ-ఊఁగాడు.

ఊఁచె. దే వి. 1. జొన్న లోనగువాని కంకి కాడ, ఈచె: చూ, కణిశవృంతము; 2. అరఁటిబొండె నడుమనుండు తెల్లని పదార్థము: చూ, దూట; 3. కంటకాదిభారము, కంప. "గీ. విసరి రొకక యూఁచెగొని వేయ వెంట వెంట, నదియ యొక్క మహాస్త్రమైకదియా." రామా. 5, అ. 68. చూ, ముండ్లమబ్బు. (చూ, ప్రాచీనము. 1.)

ఊఁచచేతులవాఁడు. ద్వ వి ఈచచేతులవాఁడు: చూ, కోణి.

ఊఁచపడు. ద్వ. అ. క్రి. 1. కృశించు. "చ. పొరలఁ బెనంగి యూఁచపడిపోవుట లింతియకాక ధాత్రిపై, నరఁటులుపిల్ల పిల్ల తరమైనను సామ్యముఁ బొందఁజేర్చునే." భాను. 2, అ: చూ, సొటసొట వోవు; 2. ఊఁచపట్టు, ఊఁచవలె అగు. "చ. పొరలఁ బెనంగి యూఁచపడిపోవుట." భాను 2, అ: ఊఁచపోవు.

ఊఁచపోవు. దే. అ క్రి -పై - "ఊఁచపోయిన పిలుఁదు దుటుబొట్టు." భల్లా. 4, అ. (పిలుఁదుదు ఉమెటు అనిభేదము.)

ఊఁచబియ్యము. దే వి. చెక్కుఁగా ముదురని జొన్నలు లోనగువాని ధాన్యము: చూ, ధాన్యము.

ఊఁచముట్టు దే క్రి. విణ. నిశ్శేషము, అన్నియు. "గీ. శత్రు, వరుల గెలిచెదనంటి వొక్కరుఁడు దక్క, కుండ నీతమ్ముగుఱ్ఱల నూఁచముట్టు, గొనియె నేవిధి యోగతిఁ జనుదుఁ జెపుమ." భాగ. కల్య. 1, అ. 28: "గీ ఉద్ద విడిన పసుల నూఁచముట్టుగఁదెత్తు." భాగ. విరా 3, అ. 121: చూ, సర్వము.

ఊఁచముట్టుగాఁగొట్టు. ద్వ స. క్రి నిశ్శేషముగాఁగొట్టు: చూ, కనుపుఁగొట్టు.

ఊఁచు దే. ప్రే. ఊఁగఁజేయు; భాగ. అర. 4, 188: ఊఁపు.

ఊఁటు. దే. స క్రి. నొవ్వనాటు "సీ. చేరి సమ్మెటలను జేటుకోలలచేసి యంకుశంబుల నూఁటియతిరయ ... ." భాగ. భీష్మ. 3, అ. 234. "సీ పులిపులిగాఁగ బెబ్బులిపిండు నొక నాఁడు చెదరఁగానూఁటె నాచేతి యూఁటె." రామా. 2, అ. 24. (ఇట్టిచాదిగాఁ బ్రయోగములందుఁ గానఁబడుచున్నదిగాని యిట్టిద యని నిర్ధారణచేయుటకుఁ దగిన ప్రయోగము దొరకినదికాదు.)

ఊఁత. దే. వి. 1. పైక్రిందులు బయలుగావిడిచి యడుగునుంచి మీఁదికి వాటముగా గంపవలె చువ్వలతో నల్లిన మత్స్యగ్రహణసాధన విశేషము. "ఊఁతనీరు చెలఁది నేఁత." అము. 6, అ. 62: చూ, వల. 1; 2. అవలంబము. "ఉ. రేఁతలలోన నెల్లఁ గడురేఁత కృతాంతుని సమ్ముఖంబుదా, రోఁతలకెల్లఁ బుట్టినిలు రోషముఖందువ మృత్యుమూర్తి పై, నూఁత సమస్త దోషములు నుండెడు నిక్కకడంగి యొప్పుడుం, జేఁతికిఁ జేఁదు దుష్టమిది చిత్రజు మాయ తలంచిమాడఁగక్." శివ. ఉ. 2, అ: చూ, ప్రాపు 2.

ఊఁతకొను. దే. స. క్రి. అవలంబించు, ఊఁదు. "ఉ. కానని వానినూఁతగొని కానని వాఁడు విశిష్ట వస్తువుల్, గానని భంగి." భాగ. 7, స్క. ం. 182: చూ. ప్రాపుగొను

ఊఁతకోల. ద్వ. వి. ఊఁతగాఁ బట్టుకొను కఱ్ఱ, అనుకఱ్ఱ: చూ, పట్టుఁగొమ్మ

ఊఁతపదము. మి. వి. వాక్యభూషణము; ఇదానీమ్.

ఊఁతము దే. వి. ఆశ్రియము, పట్టు. "సీ. తన చేతినిడుద యూఁతపుఁగోల యందిచ్చి, మెల్ల మెల్లనె కొంత మెలఁగఁజేయు. సా. 3, ఆ. 259: చూ, ప్రాపు. 2.

ఊఁతాపాటీలేదు వా. ఊతయును పాటియును లేదు, (ఎట్టిమాటను సరకుచేయరని భావము) "నామాట అనిన ఊఁతాపాటీలేదు"

ఊఁతు. దే. వి. 1. చేఁపలఁ బట్టువల, ఊఁత: చూ, వల. 1.

ఊఁతును. వా. ఉమియుదును

ఊఁద. దే వి. 1. ఈర్ష్య: చూ, నూడు. 1; 2. ఉలుపడ: చూ, శోఫ.

ఊఁదబొడ్డు. దే. వి. ఉబుకుడు బొడ్డు. "సీ. బొక్కి—బొమ్మ్మను నూఁదబొడ్డును మిడి పండ్లు తెల్లనోరును బాఁచిదేలు మొగము." భల్లా. 4, ఆ: చూ, తుండి.

ఊఁదర. దే. వి (కాయలు పండుటకును, ఎలుకలు లోనగునవి చచ్చుటకును వేసెడు)పొగ: చూ, పొగ.

ఊఁదరఁగొట్టు. ద్వ. స. క్రి. ఊపిరియాడకుండునట్లు పరిహరించు. "వాఁడు నన్ను ఊఁదరఁగొట్టుచున్నాఁడు" (వా.)

ఊఁదరపెట్టు. శే. స. క్రి. (పొగవేసి జంతువులను) తపింపఁజేయు

ఊఁదు. దే. వి. 1. ఉలుపడ: చూ, శోఫ; 2. చేఁపలఁబట్టు యూఁత "క. కౌరవసనూఁదుల నెత్తెలఁ, గరముల మత్స్యములఁ బట్టి." భార. శాం. 3, ఆ. 193: చూ, వల. 1; అ. క్రి. 3: చూ, వాఁచు; స. క్రి. 4 శంఖము లోనగువాని నూఁదు: చూ, పట్టు 27; 5 నిప్పు మొదలగువాని నూఁదు "ఆమె ఉఫ్ ఉఫ్ అని ఊఁదుచున్నది."; 6. ఆశ్రయించు,పట్టు. "క. ఉరగ పతి తలలవలనను, తరజవమున నసురులూఁది తత్పుచ్ఛము ని, ర్జరులూఁది మహోమ, త్సరమున నవడిఁ ద్రిచ్చి త్రిచ్చి జవమఱియున్నన్." భాగ. ఆది 2, ఆ. 13; ఆము. 5, ఆ. 117; 7. ఉంచు. "పీనులఁ గప్పగమూఁది." కళా. 6, ఆ. 252, చూ, పెట్టు. 15; 8. అదుము. "గీ శంకగుండు చిటిననపుడు, గాంతిమోము చెన్ను వింతగాఁ గావింపంగ, నుంగుటమున నల్ల నూఁదుటయును." నిర్వ. 4, ఆ. 92; కాశీ. 3, ఆ.12; 9. నొక్కు. "అని యూఁది చెప్పి." భాగ. అను. 1, ఆ 69: చూ, పినుకు. 1, 10. (చేఁపలను) ఊఁతతోఁబట్టు; భార. శాం. 3, ఆ. 193.

ఊఁదుఁగొవ్వి. దే. వి (ఊఁదు + కొవ్వి.) అగసాలెవాఁడు కుంపటి యూఁదెడుగొట్టము. "మ ప్రతిసూర్యుండను కమ్మటంబు మఘవద్బాణాసనుల్ కాలుకల్, హితమల్ పేరిటి యూఁదుఁగొవ్వి చపలోపేతాంత రాంభోదసం, తతియల్ మచ్చులసంచి కావిరనునిద్దాటీకముల్ గన్పడన్, జలసావర్ణి కెలుంగునన్ దనరె వర్షావేళ మిన్నంగడిన్." చంద్రా. 4, ఆ. 17: చూ, గొట్టము.

ఊఁదుమెకము. ద్వ. వి. పంది: చూ, సూకరము.

ఊఁదువత్తి. ద్వ వి, వత్తిధూపము: చూ, సాంబ్రాణివత్తి.

ఊఁదువెండి. శే. వి. శుద్ధమైన వెండి: చూ, లోహము. 1.

ఊఁపు దే. వి. 1. ఊఁచుట; 2 ఊఁగఁజేయు. "శా. భూమీచక్రముపూని యెట్లు తలఁపూఁపుకా బన్నగస్వామి." నై. 5, ఆ. 137 చూ, ఊఁచు.

ఊఁపురము. దే. వి. మూఁపురము. (ఇట్లు అజాదిగా కొన్ని పుస్తకములందు వ్రాయఁబడియున్నది. దీనికిఁ బ్రయోగము చిక్కినది కాదు.) చూ, స్కంధము. 1.

ఊకనబొడ్డు. దే. వి. ఒకానొక మందుఆకుచెట్టు: చూ, వృక్షము.

ఊకబంతి. దే. వి. ఒకరకము బంతి *: చూ, బంతి 4.

ఊకారము. సం. వి. అ. పుం: చూ, ఊ (1).

ఊకృతము. సం. వి. అ. న. ఊఁకొట్టుట: చూ, హుంకారము.

ఊకేశము. సం. వి. అ. పుం ఆకాశము: చూ, మిన్ను.

ఊకేళి సం. వి. ఈ. స్త్రీ. శివుని విలాసము. (ఇట్లు ఊకోపము, ఊకోశలము ఇత్యాదులూహ్యంబులు)

ఊచు. దే అ. క్రి. (వ్యాధిచేత తలవెండ్రుకలు) ఊడు: చూ, రాలు.

ఊట. దే. వి. 1. ఊరెడినీరు చూ, సెలయూట; 2. బలిమి: చూ, శక్తి. 1; 3. ఎముకలలోని క్రొవ్వు. "ఎముకయూట చవిగనియానుచు." భార స్త్రీ. 2, ఆ.9: చూ, మూలుగ; 4. ఊరుఁగాయరసము. "మామిడికాయల ఊరుఁగాయ ఊట."; పా. 5. గ్రంథిజనిత స్రావము, గ్రంథులలో ఊరు రసము, అంతరోత్సర్జన. (సెక్రీషన్.)

ఊటకల్లు. దే. వి. ఒకరకము వడ్లు. (అప్ర.) చూ, ధాన్యము.

ఊటబుడ్డిచెక్క. ద్వి. వి. కట్టడమునకుఁ దగిన యొకరకము మ్రాను: చూ, వృక్షము.

ఊటమెకము. ద్వి. వి. పంది: చూ, సూకరము.

ఊటాడు. దే. అ. క్రి (ఊట + ఆడు.) 1. చలించు. "మ. కలఁగెందోయధి సప్తకంబుగిరివర్గంబెల్ల నూటాడె సం, చలతంబొందె వసుంధరావలయ మాశాచక్రముల్లాడె." నిర్వ. 5, ఆ. 56; భార. విరా. 4, ఆ: చూ, సలించు; 2. తత్తఱపడు "వ. కేఁటపైఁగల తివుట నూటాడుచు." పాండు. 3, ఆ. 89: చూ, సంభ్రమించు; 3. ఊఁగులాడు. హై. 8, ఆ. 78: చూ, వ్రేలాడు.

ఊటి. దే. వి. అడవిలోని యొకరకము చెట్టు: చూ, వృక్షము.

ఊటించు. దే. స క్రి. మోసపుచ్చు: చూ, వంచించు.

ఊటు. దే. వి (వానచినుకులచేతఁగలిగిన) చెమ్మ: చూ, పదను. 2.

ఊడ దే. వి. మఱ్ఱిలోనగువాని కొమ్మలనుండి క్రిందికిదిగెడు వేరు: చూ, శిఫ. 1. (ఇవి వేళ్లవలెనే చెట్టునకాహారమందించును.)

ఊడనిఁబాడు. దే. అ. క్రి. 1. అపసరిల్లు, తొలఁగు. "క. అక్కాంతామణి సెచ్చెలు, లొక్కకపని పేరుచెప్పి యూడనిఁబాడన్." కవిక. 3, ఆ: చూ, విరియు 5; 2. పాఱు. "క. ఒకనాడు రాత్రి పడుపడు, కకుఁజెప్ప కయిల్లువెడలి గాఢ తరతమో, నికరమ తనత గులోడుగ, నాకదుఁడుఁ జేరడవిలోఁ బ్రవనూడనిఁబాడెన్." పాండు. 3, ఆ. 49: చూ, పఱగెత్తు.

ఊడి. దే. వి. ఒకరకము కూరాకు.

ఊడిగపుకత్తె. ద్వి. వి వెలకుఁగొన్న దాసి, ఇంటిపాప: చూ, పరిచారిక.

ఊడిగము. దే. వి. రూ- ఉడిగము, పరిచర్య, సేవ. "ఆ. ఊడిగంబుఁజేసి యోదార్చి గురు

వును." వేమన. 556; య. 1, ఆ. 98: చూ, శుశ్రూష.

ఊడిగీఁడు. దే. వి. (ఊడిగము + ఈఁడు.) పరిచారకుఁడు. "గీ. దొరలు పెగ్గడలు మన్నీలు బిరుదులాజ్ఞ, లూడిగీలును భోగపుఁజేడియలును." అచ్చ అ, కాం. 5: చూ, సేవకుఁడు 1.

ఊడిత. దే. వి. (సాలెవాఁడు పడుగు చేయునపుడు పడుగు వ్రాలకుండఁ గ్రింద నూఁతగా నిలువుగ నిలిపెడు) కొయ్య "సీ. పరిపరియచ్చులు పటికుండయూడిత చీడుదబ్బలుదండె నాడెకోవి." హంస. 2, ఆ. 11: చూ, కొయ్య. 3.

ఊడియము. దే. వి: చూ, రూ-ఊడిగము.

ఊడు, దే.అ. క్రి. 1. గళితమగు. "ఉ. పం, ద్లూడఁగ వ్రేసి ద్రొబ్బుఁడని యుగ్రతఁబల్క-సఁగాంతలందఱుక్." వీర. 2, ఆ. 287; హంస. 2, ఆ. 34: చూ, రాలు; 2. వదలు, వీడు. "క. పెరిగిన త్రివిక్రమేశ్వరు,చరణతులా కోటియతఁడు సంహృత దేహ,స్ఫురణుఁడగు నప్పుడూడిన, కరణింబురికోట యొప్పుఁగ నకమయంబై." పాండు. 1, ఆ. 105: చూ, వీడుకొను; 3. జారు. "గీ. తెల్లమచ్చతో నొకపోతుపిల్ల యూడిపడ." భో. 4, ఆ. 181: చూ, సర్వు. 2; 4. కాఱు. "చక్కెరల పానకమూడెడు కావిమోవి." రసి. 4, ఆ. 14: చూ, స్రవించు; 5. ఖండితమగు, తెగు. "అప్పిసాళిపై నుతికిచలంబుమీఱఁ దలయూడఁగ మొత్తెను." అచ్చ. సుం, కాం. 115· చూ, ఛేదిల్లు. 2; 6. పాఱు. "ఎ, గీ. చాల సుడిపడి దనుజుఁడాభీల రౌద్ర,భంగిఁ బదివిండ్లునెత్తి యప్పతివిభుని, నూడుకొనఁజేసి తిరిగి వేఱొక్కదిక్కు, తెరువుగా నూడఁజూచిన సురుఁగనీక." రా. అర 2, ఆ. 126: చూ, పరుగెత్తు; 7. (మర్యాద) పోవు. "నీగొప్ప ఊడినది."; 8. (ఉద్యోగము) పోవు "నీఉద్యోగము ఊడినది."; 9. (పండు) రాలు. "చెట్టుపండు ఊడినది."; 10. వస్తువాహనాదులు) నశించు. "నీవస్త్రభూషణాదులు ఊడినవి." "ఊడఁగొట్టిన మంచెముకోడువలె నైతిని" 11. (వెనుకకు పెట్టుకొనిన గోచీకొంగు)వీడు. "గోచీకొంగు ఊడినది."; 12. (ద్రవ్యము) నష్టమగు. "ఉన్న డబ్బుఅంతయు జూజములో ఊడినది."; 13. (బిడ్డ) పుట్టు. "వాఁడు తల్లిగర్భమునుండి ఊడిపడినదిమొదలు సుఖము నెఱుఁగకుండెను. (ఇత్యాదులు వ్యాంబులు.)

ఊడుకొను దే అ. క్రి. గ్రుచ్చుకొను, నాటు. "ఊడుకొనఁగ నైపుఁడుర్వ్యధ్రముల" లక్ష్మి. 4, ఆ. 178; హరి. ఉ. 9, ఆ. 231. రా. అర. 2, ఆ 126: చూ, మొలవేయు.

ఊడుగు. దే వి. అంకోలము * (కన్న-అంకోలె; అర-అళింజి, అంకోలం, అలికోచం; ఆం- సేజ్ లీవ్డ అలన్జియమ్, అలన్జియమ్ డికాపిటేలమ్.) (దీనివేరు చెక్కచూర్ణము 50 గ్రెయినులు మోతాదు యిచ్చిన మంచి వమనౌషధము. కుష్ఠు సవాయి మొదలగు వ్యాధులమీఁద పనిచేయును. కాంతి — కరక్కాయ.): చూ, మహాయమళపత్రిక. (చూ,అంకోల బీజన్యాయము)

ఊడుచు. దే. స. క్రి. 1. రూ- ఊడ్చు: చూ, సమ్మార్జించు; 2. నాటులోనగు వానిగ్రుచ్చు: చూ, నాటునాటు. (రూ-ఊడ్చు.)

ఊదుపు దే. వి. 1. ఊపిరి: చూ, శ్వాసము; 2. అడుచెప్పు· చూ, పాదుక; 3. రూ- ఊడ్పు. ఉడుపు: చూ, సమ్మార్జనము; 4.నాటులోనగువాని గ్రుచ్చుట. రూ- ఊడ్పు: చూ, నాటునాటుట,

ఊదుపుమడి. ద్వ. వి. కేదారము: చూ, భూమి. 1.

ఊదెము. దే. వి. రూ-ఊదియము: చూ, శుశ్రూష.

ఊద్చు. దే. స. క్రి: చూ, రూ-ఊదుచు.

ఊద్పు. దే. వి. చూ, రూ-ఊదుపు.

ఊఢ. సం. వి. అ. స్త్రీ. 1. పెండ్లాము: చూ, భార్య; విణ. 2. పెండ్లాడినది: చూ, ఉదూఢము

ఊఢము. సం. విణ. (అ. ఆ. అ.) పొందఁబడ్డది: చూ, ప్రాప్తము. 1

ఊఢుఁడు. సం. వి. అ. పుం. 1 మూఢుఁడు: చూ, మూర్ఖుఁడు; 2 పెండ్లియైనవాఁడు, ఉదూఢుఁడు: చూ, వివాహితుఁడు.

ఊతకట్టె. ద్వ. వి. ఆనుగుకట్టె. "ఆ. ఊతకట్టెఁ బట్టి యురిదిగాఁ బోవచ్చు" వేమన. 557.

ఊతము. సం. విణ. (అ. ఆ. అ.) కుట్టఁబడినది (వస్త్రాది): చూ, రూ-ఉతము.

ఊతి. సం. వి. ఇ. స్త్రీ. 1. కుట్టు: చూ, స్యూతి. 1; 2. కావలి: చూ, రక్షణము, 3. ఒకానొక దేవత: చూ, మహాలక్ష్మి. 3; 4. ఒకానొక ధ్వని: చూ, స్వరము. 2.

ఊతిభము. సం. వి. అ. పుం. చకోరము: చూ, వెన్నెలపులుఁగు.

ఊదర. వై. వి.=ఉదారః. ఒకరకము గడ్డి: చూ, తృణము. 1.

ఊదరలు. వై. వి. బ. ఒకరకము వడ్లు: చూ, ధాన్యము.

ఊదా. గ్రే. వి. (వైలెట్.) వైల్య భేదము: చూ, వర్ణము. 6.

ఊదాకిరణము. మి.పా. అతినీలలోహితకిరణము. (అల్ట్రా వైలెట్ రే)

ఊదారంగు. ద్వ. వి: చూ, ఊదా.

ఊదాసిరా. ద్వ. వి. (వైలెట్ యింక్.) నల్లగ నుండు నొకరకము సిరా: చూ, సిరా.

ఊధము. సం. వి. స్. న. (పాలచేత తడుపునది.) (ఆవు మొదలగువాని పాల) పొదుఁగు, ఆపీనము: చూ, పొదుఁగు.

ఊధస్యము. సం. వి. అ. న. క్షీరము: చూ, పాలు. 1.

ఊనత్రయ నిర్ణయము. పా. మృతదినమునకు పండ్రెండవ దివసంబున ఊనమాసిక మవశ్యముగఁ జేయవలయుననియు, ఆదినమునఁ జేయుటకనుపపత్తి సంభవించిన ఇరువది దినములకుపైని పదిదినములలో శుద్ధిగల యొక్క వేసిదినంబునఁ జేయవచ్చుననియు, ఆఱవ మాసమున ఇరువదిదినము మొదలు ఇరువదియైదు దినములలోపల శుద్ధిగల యొక దినంబున ఊనషాణ్మాసికంబును, పండ్రెండవ మాసంబున ఇరువది దినములకుపైన నొకశుద్ధి యుక్తదినంబున ఊనాబ్దిక మాసికంబును జేయవలయును. కాలా. సప్త. 310.

ఊనత్రియ నిషిద్ధకాలము. పా. నందతిథులును, అమావాస్యయును, ఉభయపక్ష చతుర్దశీ తిథులును, శుక్ర శనివారంబులును, కృ-పూష-పూషా-పూభా-మూ-ద్విపాత్త్రిపాన్నక్షత్రంబులును, చెప్పఁబోయ్యెడి త్రిపుష్కరదినంబులు నివి ఊనమాసికంబులకు నిషిద్ధంబులనియు, అనుపపత్తిచేత నిలిచియున్న మాసికము నా పైమాసికములోఁ జేర్చి చేయవచ్చుననియు ఊనత్రైపక్షికమాసికములట్లుఁ జేయఁగూడదనియును చెప్పఁబడెను. కాలా. సప్త. 311.

ఊనము సం. వి. అ. న. 1. ఒక లెక్కలో నొక లెక్క తీసివేయడము: చూ, రహితము; 2. (యుద్ధ) ప్రియత్నము: చూ, యత్నము; 3. అర: చూ, సగము; విణ. 4. కొంచెమైనది, తక్కువైనది: చూ, హీనము. 1; 5. కొంతయు.

ఊనషోడశము. పా. పదునాఱింటికిఁ దక్కువ.

ఊనిక. దే. వి. 1. ఆశ్రయము: చూ, ప్రాపు. 2; 2. దిటవు, బలిమి: చూ, శక్తి. 1.

ఊను. దే. స. క్రి. 1. తాలుచు; భార. ఉద్యో. 3, ఆ. 281: చూ, వహించు; 2. అవలంబించు. "తే. వాదిమాలిన పశుమార్గవర్తనంబు, నూనుటరిదియె యిదియేల యుగ్గడింప." హరి. ఉ. 3, ఆ. 109: చూ, ప్రాపుగొను; 3. పొందు. "క. హీనప్రజ్ఞుఁడకార్యము లైనవిచేసి తుదివగచు నతులప్రజ్ఞా, సానుమదారూఢుఁడు వగ, నూనఁడుదురితిమనువఱితి కోడకయునికిఁ." భార. శాం. 3, ఆ. 352: చూ, ప్రాపించు; 4 మోయు. "సీ. నవరత్నకలితభూవలయ మొప్పించు వైఖరి మణిఛత్రంబు భరతుఁడూన." హ న. 1, ఆ 25: చూ, వహించు; 5. (తోలును) మత్తపఱచు: చూ, మత్తపఱచు.

ఊప. దే వి అడవిలోని చెట్లగుంపు (అప్ర.): చూ, వృక్షము.

ఊపిరి. దే. వి. 1. రూ-ఊర్పు. "తే. ఊపిరున్నంతవఱకును గాఁపురంబు." వేమన. 561, "తే. ఊపిరున్నయపుడె యుపదేశమందుము" వేమన 562' చూ, శ్వాసము. (చూ, వాయువు.); 2. ఉచ్ఛ్వాసనిశ్వాసములు "ఊపిరి లోనికిలాగుచు." వేమన 560(చూ, వాయువు.)

ఊపిరికట్టు. ద్వ. వి. ఊపిరిపుచ్చనీక నొప్పించెడి రోగము: చూ, ఉబ్బసము.

ఊపిరితిత్తులు. పా. శ్వాసమండలము:— ఊపిరితిత్తులు రెండు, వాయునాళములు, ఊపిరితిత్తులతో సంబంధించిన రక్తనాళములు. మలినరక్తమును దెచ్చి శుద్ధరక్తమును దీసికొనిపోవునవి; ఇంకను ఉచ్ఛ్వాసనిశ్వాసములు జరుగుటకు వలయు కండరాదుల సంపత్తి; ఇవి అన్నియు శ్వాసమండలమునందలి విభాగములు. ముక్కుగుండ పీల్చినగాలి సప్తపథలోనికిఁబోయి, అచటనుండి స్వరపేటికను జొచ్చి, దానినుండి గాలిగొట్టమున ప్రవేశించును. ఈగాలిగొట్టము రెండుగాచీలి రెండు ఊపిరితిత్తులలో ప్రవేశించును, ఈగొట్టములు తిరిగి అసంఖ్యాకములగు కేశనాళములుగా చీలును. ఈ కేశనాళముల కొనలు చిన్నచిన్న సంచులవలె నుండును. శ్వాసకోశమును చెట్టురెమ్మ కంటియుండు పూగుత్తి గాఁగాని లేక ద్రాక్షపండ్ల గుత్తివంటి పండ్లగుత్తిగాఁగాని భావించుకొనిన దానిస్వరూపము బోధపడఁగలదు వాయునాళములయందలి లోపలి తడిచర్మమునీఁద రోమములవంటి దారములుగల కణములుండును. ఈరోమములు యెప్పుడును బయటికి అనఁగా గొంతువైపునకు ఆడుచుండుటవలన అందులో యేర్పడిన శ్లేష్మము గొంతులోనికివచ్చి కూడుచుండును. అక్కడనుండి మనము దగ్గి ఉమ్మివేయుచుందుము. శ్వాసక్రియ రెండుభాగములు:— ఉచ్ఛ్వాసనిశ్వాసములు; గాలిని విడుచుట, పీల్చుట. ప్రాణవాయువును పీల్చి, బొగ్గుపులుసు వాయువును విడుతుము అందులకు ఊపిరితిత్తులు యెప్పుడును కత్తిరితిత్తివలె సంకోచవ్యాకోచములఁ జెందుచుండును. నిమిషమునకు 18 సారులు మనము సాధారణముగా శ్వాసించుచుందుము. అనఁగా ఒక్కసారి శ్వాసించుటకు నాలుగు హృదయావర్తముల కాలము పట్టునని తెలియునది. మనము నెమ్మదిగా శ్వాసించునపుడు సుమారు 30 ఘనఅంగుళముల గాలిని పీల్చుదుము; అంతే పరిమాణముగల గాలిని విడుతుము. ఇఁకను ఊపిరితిత్తులలో 100 ఘన అంగుళ గాలి నిలువయుండును. దీనిని గూడ ప్రయాసవలన ప్రాణాయామ సమయమందు రేచింపఁ గల్గుదుము.

మనము యెంతరేచించినను యింకను 100 ఘన అంగుళ గాలి ఊపిరితిత్తులలో దాఁగియుండును. దీనిని యేవిధముననను మనము బహిష్కరింపలేము. గాలిని మనము ఎంతచక్కఁగా రేచింపఁగల్గుదుమో, అంత శ్వాసశక్తి మనకు గలదని చెప్పవచ్చును. (లంగ్సు.)

ఊపిరితీయుట పా. ఇందుకు చాల కండరశక్తి అవసరము. మధ్యతెర ముడుచుకొని వదును జెందును. అప్పుడు గర్భకుహరము నందలి యంగములన్నియు క్రిందికి ఒత్తఁబడును. అట్లు ఒత్తఁబడినప్పుడు పొట్టయొక్క ముందు భాగము ఉబ్బును. ప్రక్కయెముకలు, భుజము, ఉరపుటెముక అన్నియు పైకిలేచి ఊపిరితిత్తులు వ్యాకోచముఁ జెందును. (చెట్లు జంతువుల వలె ఊపిరిపీల్చును. ఆకులే వాని ఊపిరితిత్తులు.): (చూ, ఆకు. 2.)

ఊపిరిధ్వనులు. పా ఉచ్ఛ్వాస నిశ్శ్వాసములు జరుగునప్పుడు ధ్వనులు గల్గును. వానిని మనము రొమ్ముమీఁద చెవిపెట్టి వినవచ్చును. ఈధ్వనుల స్వరూపమునుబట్టి శ్వాసమండలారోగ్యమును వైద్యులు (స్టెతొస్కోప్.) హృదయశోధినిగుండ నిర్ణయించఁ గలుగుదురు. శ్వాసక్రియను నడుపు నాడీగ్రంథి (శ్వాసనాడీగ్రంథి) వెన్నెపాములో నుండును. రక్తము మాలిన్యముఁ జెందినప్పుడు ఆగ్రంథి చేఁతుకుఁ జెందును. హృదయగ్రంథిఁ గూడ నప్పుడే చేఁతుకుఁ జెంది, రక్తనిర్మలినీ కరణమునకుఁ బూనుకొనును. రక్తము శుద్ధిగానుండి బహిష్కారపదార్థములు తక్కువగా నున్నప్పుడు ఈగ్రంథులు స్వస్థతఁ జెందును. దేహపరిశ్రమ కాలమందు యివి చేఁతుకుగా నుండుట యవసరము. నిద్రాకాలమందు ప్రాణవాయువు కొద్దిగా స్వీకరింపఁబడుటచే శ్వాస ఉద్రేకముగా నాడనవసరముండదు

ఊపిరివిడుచుట పా. ఇందుకు కండరశక్తి అంతగా అవసరములేదు. వ్యాకోచముఁ జెందిన భాగములన్నియు తమంతట తామే యథాస్థితిఁ జెందుటచేత, ఊపిరితిత్తులుగూడ తను మొదటి స్థితికివచ్చి నిశ్వాసము జరుగును. కాని తుమ్మునప్పుడును దగ్గునప్పుడును గర్భకండరములు చేఁదుకొని, మధ్యతెరను పైకినెత్తి ప్రక్కయెముకలను క్రిందికి లాగుటచేత బలముగా నిశ్వాసము జరుగును నిట్టూర్పుఁ గూడ నిట్టిదే. శ్వాసక్రియ జరుగుటకు గర్భకుహర కండరములు పనిచేయవలసి యుండును గాన వాని నాటంకపఱచునట్టి బిగుతు పటకాలు మొండైన నడికట్లు అన్నియు అనారోగ్యకరములు గాన, వాని నుపయోగింపకూడదు.

ఊపు పా (స్వింగ్.)

ఊబ, దే వి. 1. నపుంసకుఁడు: చూ, సౌవిదల్లుఁడు; 2. నపుంసకత్వము: చూ, షండత్వము

ఊబవాఁడు. దే. వి. 1 నపుంసకుఁడు: చూ సౌవిదల్లుఁడు; 2. ఊబశేరి.

ఊబి. దే. వి. అడుసు: చూ, బురద.

ఊషరము. సం. వి. అ. న. 1. ఒకానొక దేశము: చూ, దేశము; పుం 2. ఆకాశము: చూ, మిన్ను; 3. త్రోపు: చూ, నిషేధము.

ఊయల. ద్వ. వి డోలిక. రూ-ఊయాల: చూ, పాలకి

ఊయాల. ద్వ. వి.—పై —(రూ-ఊయల)

ఊయెల. ద్వ. వి.—పై.—(రూ-ఊయేల.)

ఊయేల. ద్వ. వి —పై —(రూ-ఊయెల.)

ఊరఁగంద. ద్వ. వి. (ఊర + కంద.) పాటిదొడ్లలో పైరుచేసెడు కంద *: చూ, కంద. (కాంతి.—పులుసు, బెల్లము; కూరల కుపయోగింతురు)

ఊరఁబంది. దే. వి. (ఊరన్ + పంది.) 1. గ్రామసూకరము: చూ, సూకరము; 2. బలిసినవానిని పోషణముచేయునపుడు వాడెడు శబ్దము. "నీవు ఊరఁబందివలె నున్నావు" (గోదావరి లోనగు మండలములలో వాడుక.)

ఊరఁబిచ్చిక. దే. వి. (ఊరన్ + పిచ్చిక.) ఇండ్లపట్టునఁ దిరిగెడు ఒకరకము పిట్ట, చటకము: చూ, పిచ్చుక. (వీర్యవృద్ధికరమగు లేహ్యములలో దీనిమాంసము కలియును.)

ఊరఁబోవు. దే. అ. క్రి. (ఊరన్ + పోవు.) తుడియించు, తగ్గు. "సీ. తలపోఁత లలకు వెగ్గలమయ్యె భావంబునాఁకటఁ బొరిఁబొరి నూరఁబోవ." హరి. ఉ 7, ఆ 193: చూ, సుక్కు. 9.

ఊరక. దే. అవ్య. 1 ఏదేని యుక్తిలేక యను నర్థమును దెలిపెడి "రిత్తబవరంబున నాఁడి చావు పావనిట్లూరక యుంటమేలె." భాగ. ఉద్యో. 3, ఆ 268. (ఇక్కడ ఊరక యనఁగాఁ బ్రయత్నములేక యని యర్థము.) "ద్వి. రాముఁడు నన్నునూరక యేలచంపు." రా కిష్కిం, కాం. 211. (ఇక్కడ ఊరకయనఁగాఁ గారణములేకయని యర్థము. ఇట్లు తక్కినచోట్లను సందర్భానుసారముగా అర్థమునూహింపవలయును.) . (రూ-ఉరక.) : చూ, మిన్నక; పా. 2. ఊరక, మిన్నక తూష్ణీమర్థకములు.

ఊరగోఁగు. దే. వి. (ఊరన్ + గోఁగు.): మా, తీష్ణ *: చూ, కొండగోనుగు.

ఊరజోగి. ద్వ. వి. (ఊరన్ + జోగి.) బిచ్చపుజోగి: చూ, యాచకుఁడు.

ఊరటు. దే. వి అవరతి. రూ- ఊఱటు: చూ, విశ్రాంతి 2.

ఊరణాక్షము సం. వి. అ. పుం. తగిరిస*:చూ, ప్రపున్నాటము.

ఊరపేరఁబిలుచుట. జా. ఊరిలో పేరుపెట్టి పిలిచినను దొరకఁడు. "ఊరిలోనేలేనపుడు వానికిని బొత్తిగా నాకరములేదు".

ఊరబీర. ద్వే. వి. (ఊరన్ + బీర.) ఘోషకము, ఆవడ *: చూ, బీర. 2

ఊరరి సం. వి. ఈ. స్త్రీ. 1. వెడల్పు: చూ, వెడలుపు; అవ్య. 2. అంగీకారార్థకము: చూ, సమ్మతము (చూ, ఊరి)

ఊరవ్యుఁడు సం. వి. అ. పుం. కోమటి, బ్రహ్మదేవుని తొడలవలన బుట్టినవాఁడు: చూ, వైశ్యుఁడు.

ఊరాఱుచు. ద్వ. స. క్రి (ఊరుపు + ఆఱుచు.) రూ-ఊరార్చు, ఊఱడించు చూ, ఓదారుచు.

ఊరార్చు. ద్వ. స క్రి.—పై.—"క. ఊరార్చి యింక నుచితాచారంబుల నడపుటయ యుచితకృత్యము." భాగ. మా. 1, ఆ. 203; భాగ. విరా. 2, ఆ 123.

ఊరి: చూ, రూ-ఊరరి.

ఊరిపైనూరుబడ్డను గరణముపైఁగాసుపడదు. లో "ఉదా.—ఊరిపైనూరు బడినను గరణముపైఁగాసైనఁ బడదను వడువునఁజేలు పై డైనమీకేమి" ధర్మజరాజసూయము.

ఊరీకృతము. సం. విణ. (అ. ఆ. అ.) రూ-ఉరీకృతము అంగీకరింపఁబడినది: చూ, స్వీకృతము; 2. విరివిరైనది: చూ, వ్యాప్తము 4.

ఊరు. దే. వి. 1. గ్రామము, గామము: చూ, దేశము; 2. అణియము. "రాజొక్కఁడూరలేఁడు." సా. 2, ఆ; 8 తనదేశముకాని పైదేశము. "ఊరికిఁబంచివచ్చితివో యొజ్జను." కాశీ 8, ఆ. 7; హరి. ఉ, 10, ఆ 382: చూ, దేశాంతరము; 4 ఏఁడికోలలేని నాఁగలి: చూ, నాఁగలి (చూ, ఇనుపనాఁగలి, అరక, లాంగలము, అవిరి నాఁగళ్ళు.); అ. క్రి. 5. లోపలనుండి జలాదికము వెలిఁదాఁచు

"నీళ్లూరెను.": చూ, స్రవించు; 6 ఊరిన ఊటచే నాను,దరివ ద్రవ్యముసోఁకున బహుకాలముండు. "నిమ్మకాయ ఊరెను.": చూ, నాను; 7. తడిగలదియగు. "నోరూరుచున్నది": చూ, ఆర్ద్రింబగు; 8. జన్మించు "అసలూరఁగా" క్షేత్రియ: చూ, పుట్టు 2. (ప్రే) ఊరించు)

ఊరుఁగాయ. దే వి. (ఊరు + కాయ) ఉపదంశము, అన్నములో నంచుకొను ఉప్పుఁగాయ: చూ, రుచిఁగాయ.

ఊరుఁబిండి. ద్వ. వి. (ఊరు + పిండి.) 1. పులిచేగానూరిన పుల్లఊరుఁబిండి, పచ్చడి: చూ, భక్ష్యము; 2. తెలికఁబిండి మజ్జిగలో నూరఁబెట్టి చేయునది (ఊరుఁబిండి వడియములు.) చూ, భక్ష్యము.

ఊరుకొను. దే స. క్రి. ఆఘ్రాణించు, రూ-మూరుకొను "క. ఈగీతిఁబొదల మెదలుచు, నాకీతిలకంబు మేనిఁజిక్కయిచ్చెక్, గోక నవసహకారక, కోరకమూరుకొని వడినిగుడ నకించెక్." వసు. 3, ఆ. 119: చూ. మూర్కొను.

ఊరుఘట్టనము. సం. వి. అ న. ఒకానొక రతిబంధము: చూ, రతిబంధము

ఊరుచు. వై. స. క్రి. 1.=ఊర్చు ఊపిరివిడుచు. (రూ-ఊర్చు.); 2 గంధపుచెక్క లోనగువానితో అరుగఁదీయఁగా వచ్చిన గంధములోనగుదానిని చేతితో ఎత్తు: రూ-ఊర్చు, ఎత్తు.

ఊరుజుఁడు. సం. వి. అ. పుం: చూ, ఊరవ్యుఁడు.

ఊరుపర్వము సం వి. ద్వి. న. జానువు, తొడలయొక్క కనుపు: చూ, మోఁకాలు.

ఊరుపీడితము. సం. వి. అ. న: చూ, ఊరుఘట్టనము.

ఊరుపు. వై. వి. 1. రూ-ఊర్పు, ఊపిరి. చూ, శ్వాసము; 2. రూ-ఊర్పు. ఉష్ణము: చూ, వేఁడిమి; 3 రూ-ఊర్పు,బజ్జి:చూ, భక్ష్యము.

ఊరురి చూ, ఊరరి

ఊరులు. అం. 1. స్త్రీసాముద్రిక శాస్త్రము నందలి లక్షణాంగము లేఁబదియెనిమిదింటిలో పదిరెండవది. ఊరులు (తొడలు.) అరఁటిచెట్లవలెను పెడచెయ్యివలెనుఏనుఁగుతొండమువలెను నుండి రోమములులేకున్న పూజ్యురాలగు. సన్నములై రోమసహితములయిన విధవయగు: చూ, స్త్రీలక్షణాంగములు; 2.పురుషసాముద్రిక శాస్త్రమునందలి లక్షణాంగములు యేఁబదియెనిమిదింటిలో పదిరెండవది. ఊరులు (తొడలు) పొడవులై మాంసయుక్తములై లావులై రోమహీనములై శల్యములు కానరాకున్న దేశాధిపతియగు: చూ, లక్షణాంగములు.

ఊరువు. సం. వి. ఉ. పుం. 1. ఉత్సంగము, తొడ. చూ, సక్థి. (ఉపమితి బహువ్రీహి సమాసమందు ఈశబ్దము దీర్ఘాంతముగా నుండును.); ఊ స్త్రీ. 2. ఒకానొక నక్షత్రస్థానము: చూ, నక్షత్రము.

ఊరువేష్టితము. సం.వి.అ.న: చూ,ఊరుఘట్టనము.

ఊరుస్తంభ సం. వి. ఆ. స్త్రీ. అరఁటి*: చూ, రంభ 2.

ఊరుస్తంభము. సం. వి. అ. పుం. ఒకానొక రోగము: చూ, రోగము 1.

ఊరూఢము. సం. విశే. (అ. ఆ. అ.) తొడలచేత వహింపఁబడినది.

ఊరూత్థుఁడు. సం. వి. అ. పుం: చూ, ఊరవ్యుఁడు.

ఊరూపగూహనము. సం. వి. అ. న. ఒకవిధమగు కౌఁగిలింత: చూ, కౌఁగిలి.

ఊరూపవిష్టుఁడు. సం. వి. అ. పుం. తొడలలోఁ గూర్చున్నవాఁడు.

ఊరేగింపు. దే. వి. ఏగుపెండ్లి: చూ, మెఱవణి.

ఊరేగు. దే. అ. క్రి. (ఊరు + ఏగు) మెఱవడి వోవు. "పాలకిమీఁద దంపతు లూరేగిరి.": చూ, మెఱవణిపోవు.

ఊర్జ. సం. వి. జ. స్త్రీ. బలిమి: చూ, శక్తి. 1.

ఊర్చు. వై. స. క్రి: చూ, రూ-ఊరుచు.

ఊర్జకము. సం వి. అ. పుం అటికము, శ్రీవల్లి*: చూ, బకపుష్పము.

ఊర్జము. సం. వి. అ పుం. 1. కార్తికమాసము: (చూ, బహులము): చూ, మాసము. 1; 2. ఉత్సాహము, పూనిక: చూ, యత్నము; 3. బలము: చూ, శక్తి. 1; 4. ఊపిరి వెలికిఁ బుచ్చుట: చూ, శ్వాసము.

ఊర్జస్వలుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి యుత్సాహముగలవాఁడు, ఆనందుఁడు: చూ, హృష్టుఁడు; 2. మిక్కిలి బలముగలవాఁడు: చూ, లావరి.

ఊర్జస్వి. సం. విణ. (న్. ఈ. న్.)—పై —; 3. ఒకానొక యలంకారము: చూ, హేతువు 2.

ఊర్జితము. సం. విణ (అ. ఆ. అ.) దృఢము, గట్టి చేవ: చూ, స్థైర్యము. 1.

ఊర్ణ. సం. వి. ఆ. స్త్రీ 1 గొఱ్ఱె కుందేలు మొదలిక మొదలైనవాని రోమము: చూ, వెండ్రుక. 1; 2. సన్ననీ నూలుపోఁగు: చూ, పోఁగు. 1; 3 కనుబొమ్మల నడుమసుడి (ఇది మహాపురుషలక్షణము.): చూ, లక్షణము. 1; (చూ, సుడి. 1.)

ఊర్ణనాభము. సం. వి. అ. పుం. 1. లూత: చూ, సాలెపురుగు; 2. అయిదు వ్రేళ్ళను గొంచెమువంచి కొనలుఁ గూడకపట్టిన యొకానొక అభినయహస్తము: చూ, వ్యంజకము. 1.

ఊర్ణవాభి. సం. వి. ఇ. పుం. లూత: చూ సాలెపురుగు.

ఊర్ణము సం. వి. అ. పుం. గొఱ్ఱె: చూ మేషము. 1.

ఊర్ణాయువు. సం. వి. ఉ. పుం. 1.—పై.— 2. గొఱ్ఱె తుప్పటికంబళి: చూ, రల్లకము 3. లూత: చూ, సాలెపురుగు.

ఊర్ణిపహి. సం వి. ఇ. పుం. లూత: చూ, సాలెపురుగు.

ఊర్దగుఁడు. సం. వి. అ. పుం 1. రక్కసుఁడు చూ, రాక్షసుఁడు. 1; 2. బంటు: చూ హంవీరుఁడు. 2.

ఊర్ధ్వంధముఁడు. సం వి. అ పుం. ఊర్ధ్వస్థుఁడు: చూ, నిలుచున్నవాఁడు.

ఊర్ధ్వఅంసస్పృష్టీయ వాయువు. వా. (మసిల్ సూప్రాస్పినేటస్.)

ఊర్ధ్వకంటుక. సం. వి. అ స్త్రీ. పిన్నకీఁచర *: చూ, శతమూలి.

ఊర్ధ్వకము. సం. వి. అ. పుం. యవమధ్యమువంటి నడుముగల మర్దలము: చూ, మృదగము. 1. (చూ, వీణె.)

ఊర్ధ్వకంఠి. సం. వి. ఈ. స్త్రీ పెద్దపిల్లిపీఁచర *: చూ, శతమూలి.

ఊర్ధ్వకేశము సం. వి. అ. పుం. విధవా లక్షణము: చూ, లక్షణము. 1.

ఊర్ధ్వగతరక్తపిత్తము. వా. దగ్గులో రక్తమపడుట (హీమోప్టిసిస్.)

ఊర్ధ్వగము. సం. వి. అ. న. ఒకానొక సంగమము: చూ, సంయోగము.

ఊర్ధ్వజానువు. సం. విణ. ఉ. 1. పొడుగుపోఁకాళ్లవాఁడు: ఊర్ధ్వజ్ఞుఁడు; (తె. ప): కొంగ కాళ్ళవాఁడు, గేద కాళ్ళవాఁడు 2: చూ, లేచినవాఁడు.

ఊర్ధ్వజ్ఞుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) -పై-

ఊర్ధ్వతంతువులు. పా. (ఎయిర్ ఎల్ హైఫియా)

ఊర్ధ్వతిర్యక్స్నాయువు. పా. (సుపెర్ సుపీరియర్ ఆబ్లిక్.)

ఊర్ధ్వదేవుఁడు. సం. వి. అ. పుం. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

ఊర్ధ్వనఖము. సం. వి. అ. పుం. దాసీలక్షణము: చూ, లక్షణము. 1.

ఊర్ధ్వనాసిక. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

ఊర్ధ్వపాతనము. పా. (సబ్లిమేషన్.)

ఊర్ధ్వపాదము. సం. వి. అ. పుం. మీఁగండ్ల మెకము: చూ, శరభము. 1.

ఊర్ధ్వపుండ్రధారణము. పా. "క. విను మూర్ధ్వపుండ్రధారణ, మొనరించినయట్టి భూసు-రోత్తముఁడు జగం, బున నెల్లఁ బూజ్యుఁడై తుది, ననుపమ సురయానమెక్కి - హరిపురి కరుగున్." "క. తిరుమణి వెట్టిన సద్విజ, వరుఁ జూచిన నణఁగుఁ బాప - వర్గంబెల్లం, గర మర్థిఁ జేరి మ్రొక్కినఁ, బరికింపఁగ సకల దాన - ఫలములఁ జెందున్." పద్మపురాణము. 5, ఆ; "క. ఏజాతివార లైనను, భూజనములు నుదుట భూతిఁ - బూసిన మాత్రం, దేజమున సర్వమానవ, పూజితులై శివపదంబుఁ బొందుదురనఘా." బ్రహ్మోత్తర ఖండము. 5, ఆ.

ఊర్ధ్వపుండ్రము. సం. వి. అ. పుం. ఒకానొక బొట్టు: చూ, బొట్టు. 1.

ఊర్ధ్వబిందువు. పా. (జెనిత్.)

ఊర్ధ్వబృహత్సిర. పా. (సుపీరియర్ వీనాకావా.)

ఊర్ధ్వము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పొడవైనది: చూ, పొడవు. 2; 2. మీఁదికెత్తఁబడినది: చూ, సముదక్తము; 3. మీఁదిది: చూ, మీఁదు. 2; అ. న. 4. ఆకాశము: చూ, మిన్ను.

ఊర్ధ్వమూలము. సం. వి. అ. పుం. ఒకరకము గడ్డి: చూ, తృణము. 1.

ఊర్ధ్వరేతసుఁడు. సం. వి. స. పుం. 1. ఋషి: చూ, ముని. 1; 2. ముక్కంటి: చూ, శివుఁడు.

ఊర్ధ్వలింగుఁడు. సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు.

ఊర్ధ్వలోకము. సం. వి. అ. పుం. వేల్పుటింటి. "ఆ. ఊర్ధ్వలోకమందు నుచితక్రమంబున, గూపమేమిలేక రూఢినుండఁ, బరమయోగి చూచుఁ బరమాత్ముఁడితఁడని, విశ్వ...వేమ." వేమన. 565: చూ, స్వర్గము.

ఊర్ధ్వలోకములు. అం. భూలోకము, భువర్లోకము, సువర్లోకము, మహర్లోకము, జనలోకము, తపోలోకము, సత్యలోకము. (7)

ఊర్ధ్వలోచనము. సం. వి. అ. పుం. మీఁగండ్ల మెకము: చూ, శరభము. 1.

ఊర్ధ్వవృత్తము. పా. శ్వాసకోశములు రెండును దాదాపుగా హృదయకుహరమునంత ఆక్రమించుకొని యుండును. హృదయము శ్వాసాశయములచే నించుమించుగా చుట్టఁబడియున్నది. ఈరెంటిలో కుడిపుపుసము మూఁడు వృత్తములను గలదిగానున్నది. అవి వరుసగా ఊర్ధ్వవృత్తము, మధ్యవృత్తము, అధోవృత్తము అనఁబడును.

ఊర్ధ్వశీలము. సం. వి. అ. పుం. అగ్ని: చూ, నిప్పు.

ఊర్ధ్వశ్వాస. సం. వి. ఆ. స్త్రీ. ఎగఊపిరి: చూ, శ్వాసము.

ఊర్ధ్వశ్వాసము. సం. వి. అ. పుం.—పై.—

ఊర్ధ్వస్థితి. సం. వి. ఇ. స్త్రీ. మెడకు పైనుండు సుడి, పురుషికము: చూ, సుడి. 1.

ఊర్ధ్వస్థుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) ఊర్ధ్వంధముఁడు: చూ, నిలుచున్నవాఁడు.

ఊర్ధ్వాసిత. సం. వి. అ. స్త్రీ. పటోలిక *: చూ, పొట్ల.

ఊర్పు: చూ, రూ-ఊరుపు.

ఊర్పుచ్చు. ద్వ. స. క్రి. ఊపిరివిడలఁజేయు

ఊర్పోక. ద్వ. వి. (ఊర్పు + పోక.) ఊసుపోక. "సీ. ఘనునొద్దనుండియుఁ దన కాసపడియె నేఁబోలఁ దుకకదియుసూర్పోక కూర్మి." కవిక. 4, అ. 121: చూ, ఊబుసుపోక.

ఊర్పోవు. ద్వ. అ క్రి. (ఊర్పు + పోవు) ఊపిరి విడలు. "శా. ఆదైతేయ వీరుల్ దిశా, సర్వద్దీప్త జటానటాలపటు శస్త్రవ్రాతముల్ పొంద్రిమై, యూర్పోకుండఁగ నించినన్ మురహరుండుద్దామ కోపాగ్నియై." నిర్వ. 3, అ. 17. (ప్రే). ఊర్పుచ్చు. "శా. కంపం బొందె......నిశాచరప్రభుఁడు వార్ధిస్వామి యూర్పుచ్చె." శేష. 5, అ.)

ఊర్మి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. అల: చూ, వీచి. 1; 2. పెద్దఅల: చూ, వీచి 1; 3.తహతిహ: చూ, సంభ్రమము 1; 4.నొప్పి,బాధ: చూ, దుఃఖము; 5. క్రమపద్ధతి, ఓఘము: చూ, పరంపర; 6. (వస్త్రము) ముడుత: చూ, వళి. 2; 7. (కడుపు మొదలయిన వానియం దుండు) మూఁడుముడుతలు: చూ, వళి. 2; 8. జోతి: చూ, వెలుతురు. 1; 9. అంపాచారము: చూ, ప్రవాహము. 1; 10. వక్రము: చూ, వంకర; స్త్రీ. 11.=ఉమ్మి: చూ, గల్యము.

ఊర్మిక. సం. వి. అ. స్త్రీ. 1. అల: చూ, వీచి.1; 2. ఉంగరము: చూ, భూషణము. 2; 3. (వస్త్రము) ముడుత: చూ, వళి. 2; 4. (కోశకుడ్వీళ్ళ.) ముడుత: చూ, వళి. 2; 5. చిటికెనవేళ్లు. (వేళ్ళమీఁద కరుడుకలై నుండునది.); (వ్యా, పిల్లవేళ్లు.): చూ, వేలు.2; 6 తుమ్మెదల ఝుంకారము, హుం: చూ, స్వరము. 2.

ఊర్మిమత్తు సం. విశే త్. వంకరైనది: చూ, వంకర.

ఊర్మిమాలి. సం. వి. న్. పుం. కడలి: చూ, సముద్రము.

ఊర్మిళ. సం. వి. అ. స్త్రీ. 1. జనకమహారాజు కూఁతురు: చూ, పుత్రిక. 1; 2. మగనివిడఁ బాసిన పతివ్రత: చూ, స్త్రీ; 3. లక్ష్మణుని భార్య: చూ, భార్య.

ఊర్ములు. అం. క్షుత్తు, తృష్ణ, శోకము, మోహము, జర, మరణము. (6)

ఊర్వర. సం వి. అ. స్త్రీ. అన్ని పయిరులచేత నిండిననేల: చూ, భూమి. 1.

ఊర్వశి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక అప్సర స్త్రీ: "సీ. పదునాల్గుజాతుల త్రిదశాంగనల యందుఁ బేరువెంపునుగల నీరజాక్షి, నీరజ నాభుని యూరుకాండంబున నుద్భవంబందిన యుజ్జ్వలాంగి, యంభోనిధానంబు నాపోశనముఁగొన్న కలశసంభవుఁగన్న కంబుకంఠి,వసుధ యందుఁ బురూరవశ్చక్రవర్తికిఁ బ్రాణవల్లభ యైనఁ బద్మనయన. గీ. కట్టిలోడిపూసి కైసేసి కాతుకమునఁ, గొనదిగఁగ నీలిపుట్టంబుముసుఁగు వెట్టి, గాజులెగదోసి చేప్పుడుగాకయుండ, వచ్చెనూర్వశి యమునావాసమునకు." హర. 7, అ. 119; "సీ. రంభకు...... త్రిభువన ముల, నూర్వశి కాంతకును సాటి యువిదగల దె." పట్టాక్రి-రి చరిత్ర. 6, అ. 180; "సీ. చరణ మంజీరపుంజరవప్రమాణంబు భద్రే భగతి విలంబనము దెలుప...... మోహన మంత్ర దేవతయనంగఁ, జనియెనూర్వశి సుర రాజ సన్నిధికిని." పు. 4, అ: చూ, వేలుపులు. 2. (రూ-ఊర్వసి.)

ఊర్వశీపురూరవులు. పా. "సీ. ఉచ్ఛిష్టమున కోర్చి యుండుమన్నను నూఱుపదాఁటెనఁజేసెంటు దానఁగాను, పంచబాణుని కేళిఁ బగలుగాంక్షించుచుఁ దమకింపసరువెంచు దానఁగాను, బహుమాన మెనయంగఁ బల్కి పిల్పింపక కాని యేసరువెంచు దానఁగాను, నగ్నుండవగుచు ముందఱవచ్చినిల్చిన దర్శించియుండెడి దానఁ గాను గీ. కన్నబిడ్డలవలెఁ బెంచుకొన్నయట్టి, తగరు లెడఁబాయ నోర్చెడు దానఁగాను, గానసీమేర నిలుపంగఁ గలిగితేని, నీకులోనయ్యెదను ధారుణీతలేశ." షట్చక్రవర్తి చరిత్ర. పూరూ. 6, ఆ. 124. (వర్ణన.)

ఊర్వశీవల్లభుఁడు. సం. వి. అ. పుం. పురూరవుఁడు, ఐలుఁడు, బౌధుఁడు: చూ, రాజు 1.

ఊర్వారుకము. సం. వి. అ. న. వాలుకము *: చూ, బుడమ. (రూ-ఉర్వారుకము.)

ఊఱట. దే. వి. 1. విరామము, తెఱపి. "సీ. కోలుమసంగెడి కోర్కుల వెనువెంటఁ బాఱుచు నునికికి నూఱటయును." భార. విరా. 2, ఆ. 315: చూ, విశ్రాంతి. 2; 2. ఆశ్వాసము. ఊఱడించుట. "ఉ. అంతలు నేసి పోనడిచి యక్కట సంజయుచేతఁ జెప్పి పుత్తెంతురె యిట్టియూఱట మదిం బ్రియమందె యుధిష్ఠిరుండు." భార. ఉద్యో. 3, ఆ. 101; భార. విరా. 3, ఆ. 68: చూ, పరిక్రియము; విణ. 3. సహాయము. "ఎ. గీ. మందడీలకెల్ల నూఱటయగుచు వర్తిల్లనేర్తు" భార. విరా. 1, ఆ. 95: చూ, వెంబడి.

ఊఱడించు. దే. స. క్రి. ఆశ్వాసించు: చూ, ఓదార్చు.

ఊఱడింపఁబడినవాఁడు. దే. వి. ఆశ్వాసింపఁబడినవాఁడు: చూ, అనునీతుఁడు.

ఊఱడిల్లు. దే. అ. క్రి. అడఁగారు: చూ, క్రిక్కు. 4.

ఊఱడు. దే. అ. క్రి.—పై.—"క. కొఱడవిఁ బఱచుమృగములు, నూఱడక వగచి." భార. ఆది. 4, ఆ. 19.

ఊఱుబీఱ. దే. వి. ఒకరకము బీఱ *: చూ, బీఱ 2.

ఊఱు. దే. స. క్రి. ఉద్దించు. "ఉ. వేళ్ళో కవంకఁగొండగుహ వేశ్మముగాఁగ నలూకభర్త తన్నూతేన యంతలేసి బలియుర్గల వాఁడుపమర్దనాముఁడా, యీఱమునందు రేలు తమ యిచ్చలమేసి దివంబులాగుహాక్, దూఱి వసించుచుండి." పంచ. నా. 3, ఆ. 9: చూ, సరిసోలు.

ఊల. దే. వి. 1. రూ-ఊళ. నక్కకూఁత: చూ, స్వరము. 2; 2. రూ-ఊళ. ఈల, తిర్యగ సంకేతధ్వని: చూ, స్వరము. 2.

ఊలమాలగుడుచు. దే. అ. క్రి. (ఊలమాల + కుడుచు.) తహతహపడు. "ద్వి. చిడిముడిఁ బొందుచు సిగమిట్టి మిట్టిపడఁగఁ బల్కులు తొట్రుపడ నూలమాల, గుడుచుచు." నవ. 3, భా: చూ, సంభ్రమించు.

ఊలిక. సం. వి. ఆ. స్త్రీ. ప్రిఖోలిక, చాతా: చూ, పాలకి.

ఊలుకము. సం. వి. అ. పుం. చిట్టికూర *: చూ, ఖండీరము. 2.

ఊలుకొను. దే. స. క్రి. అంగీకరించు: చూ, సమ్మతించు. (రూ-ఊల్కొను.)

ఊవాడు. దే. అ. క్రి. (ఊవి + ఆడు.): రూ-ఊగాడు. "క. అలరుంబోఁడులలోపల, నలరుంబోఁడుములు నీకు నగ్గలమగుచుక్, దలపూవాడక యుండుము, తలపూవుధరించి వికచతామరసాక్షి." పా. 1, ఆ. 64: చూ, వ్రేలాడు.

ఊవు. దే అ. క్రి. 1.—పై.—; 2. చలించు: చూ, చలించు. (రూ-ఊఁగు.)

ఊషమంజరము. సం. వి. అ. న. పట్టుఉప్పు: చూ, లవణము. 1.

ఊషక్షారము. సం. వి. అ. న. చౌటియుప్పు: చూ, లవణము 1.

ఊషణ. సం. వి. ఆ. స్త్రీ. పిప్పలితీఁగె, అమృత *: చూ, పిప్పలి. 1.

ఊషణము. సం. వి. అ. న: చూ, రూ- ఉషణము.

ఊషము. సం. వి. అ. పుం. 1. అహార్మ్ఖము: చూ, వేగుజాము; 2. చవుటినేల (విత్తనము నుచెఱచునది.): చూ, భూమి. 1.

ఊషరబీజన్యాయము. పా. చేవుటినేలలో విత్తనము పెట్టిన రీతి. (నిరుపయోగము.)

ఊషరము. సం. విణ. (అ. ఆ. అ.) 1. చేవుటినేల: చూ, భూమి. 1; 2. చౌటియుప్పు: చూ, లవణము. 1; 3. చేవుటిది. (నేల.)

ఊషవంతము. సం. విణ. త్. చేవుటినేల: చూ, భూమి. 1.

ఊషరవృష్టిన్యాయము. పా. చౌటినేల వర్షముఁ గురిసినరీతి. (బూడిదెలోఁబోసిన పన్నీరు.)

ఊష్మకము. సం. వి. అ. పుం. గ్రీష్మఋతువు, వేసఁగి. (దుఃఖపెట్టునది.): చూ, మాసద్వయము; 2. ఊష్మము, ఆవిరి: చూ, ఔష్ణ్యము.

ఊష్మము. సం. వి. న్. పుం. 1. ఊష్మకము, ఆవిరి: చూ, ఔష్ణ్యము; 2. గ్రీష్మఋతువు, వేసఁగి: చూ, మాసద్వయము; 3. గర్వము: చూ, హంకారము; 4. కన్నీరు: చూ, రోదనము; 5. ఎండ: చూ, వెలుఁగు. 3.

ఊష్మములు. పా. శ-ష-స-హ లు. (స్పర్శములు 25, అంతస్థములు 4, ఊష్మములు 4, ళ 1. ఈ 34-లో పరుషములు 5, సరళములు 5. ఈ 10 యక్షరములు పోను మిగిలిన 24 యక్షరములకు "స్థిరము" లనిపేరు. 'న' కారము స్థిరములలోఁ జేరినను దానికి ద్రుతమని మఱియొక పేరును గలదు.) (చూ, అంతస్థములు.)

ఊష్మలము. సం. విణ. (అ. ఆ. అ.) ఉష్మగలది. భార. శాం. 1, ఆ. 47-81: చూ, మిడి. 4.

ఊష్మలుఁడు. సం. ని. అ. పుం. 1. సూత్థానుఁడు, నేర్పరి: చూ, సమర్థుఁడు; 2. శరీరము దాఁచని బంటు, ఉష్ణుఁడు: చూ, భటుఁడు. 1.

ఊష్మాగమము. సం. వి. అ. పుం. గ్రీష్మఋతువు. (దీనియందు ఊష్మముయొక్క రాక గలదు.): చూ, మాసద్వయము.

ఊష్మోపగమము సం. వి. అ పుం.—పై.—

ఊసర. వై. వి.=ఊషరః. (చేవుటిది.) నేల: చూ, భూమి. 1. (రూ-ఊసరము)

ఊసరము వై. వి. 1=ఊషరః—పై.—; దే. విణ. 2. కృశించినది: చూ, సొరపు.

ఊసరవెల్లి. దే. వి. బింబకము, మూఁడువన్నెలు గల తొండ. "ఎ, గీ. వేగ నేతెంచి యూసరవెల్లితొండ, పాదములనుండి తలదాఁకఁ బ్రాఁకనేని, నతఁడు షణ్మాసములఁ జూచు యముని మొగము." కాశీ. 5, ఆ. 261: చూ, సరటము.

ఊసరిల్లి. దే. వి —పై.— "ఆ. ఊసరిల్లి పిచ్చియూపమున రసమును, జేర్చి నూరి సతులు చెలువముగను, వశ్యమనుచు మగని వరియించి పెట్టంగ, రోగమమరినీల్గు రూఢి వేమ." వేమన 575.

ఊసరిల్లు. దే. అ. క్రి. కృశించు: చూ, సొటసొటవోవు.

ఊపివాసము వై. వి =ఉచ్ఛ్వాసః. ఊర్ధ్వశ్వా: చూ, నూడు. 1.

ఊసు. దే. వి 1 పనిలేనికాలము: చూ, రూ- ఊబుసు. 1; 2. వృత్తాంతము, రూ-ఊబుసు,

"కె. జనపతికినింక నేనే, మని చెప్పిన నేమి యగును నది గడచనెపై, నను నూనుపోక కొండియు, ననియెద నొకమాట రఘువరానుజ నీతోఁ" నిర్వ. 9, ఆ. 26: చూ, సమాచారము. 2.

ఊనుపోక. ద్వ. వి: చూ, రూ-ఊబుసుపోక.

ఊహ. సం. వి. అ స్త్రీ. అపోహమును పోఁగొట్టెడి బుద్ధి, వితర్కము, అనుమానము: చూ, యోచన. (హైపాథసిస్.)

ఊహని. సం. వి. ఈ. స్త్రీ చీఁపురు: చూ, సమ్మార్జని.

ఊహాపోహాలు సం. వి. అ. పుం. ఆవశ్యకమైన దానిని తెచ్చుకొని అనావశ్యకమును వదలుట. "నీ యూహాపోహాలకు నేను సంతసించితిని."

ఊహము. సం. వి. అ పుం. 1 అపూర్వార్థము నుత్ప్రేక్షించుట: చూ, తర్కము. 2; 2 లేని మాటలు కొన్నింటిని దెచ్చుకొనుట: చూ, హంసపాదము; 3 ఊహ: చూ, యోచన.

ఊహాసముద్రము పా యోచన యను సాగరము. (దరిలేనిది)

ఊహించు. సం. స. క్రి. 1 ఆలోచించు: చూ, యోచించు; 2. ఫలపరిమితి నూహించు, అర్థించు: చూ, తోఁచు. 4.

ఊళ. దే. వి. నక్కకూఁత: చూ, రూ-ఊల.

ఊళమెకము. ద్వ. వి. జంబుకము: చూ, నక్క.

ఋ.

ఋ. ఆంధ్రభాషకుఁగల వర్ణంబు లేఁబదియాఱు. అందు అచ్చులు పందొమ్మిది ఆ అచ్చుల లోనిది యేడవ యక్కరము; సంస్కృతంబునకు వర్ణంబులేఁబది. అందు అచ్చులు పదునాఱు. ఆ అచ్చులలోనిది యేడవ యక్కరము; (వర్ణంబులు=అక్షరములు; ఏఁబది=ఏదుపదులు.); సం. వి. ఋ. పుం. 1. ఏనుఁగు: చూ, హస్తి; 2. కొండ: చూ, పర్వతము; 3 మతి: చూ, బుద్ధి; 4. దేవుఁడు: చూ, వేలుపు; 5. పగవాఁడు: చూ, శత్రువు. 1; 6. ఊహ: చూ, యోచన; 7. బొతియ: చూ, రంధ్రము. 1; 8 ఆకసము: చూ, విన్ను; 9 దేవతల తల్లి: చూ, దేవమాత 10. ఏఱు: చూ, నది; 11. కల్లు: చూ సుధ. 1; 12. మఱఁది అనఁగా మగని తమ్ముఁడు, దేవరుఁడు: చూ, మఱఁది; 13 అలవాటు: చూ, స్వభావము; అవ్య 14. వాక్యమును తెలుపును, కర్తకర్మక్రియాసంబంధము గలమాటను తెలుపును: చూ, వ్యాఖ్యాతము. 2; 15. పరస్పర సంభాషణమును తెలుపును, గుసగుస, ముచ్చటలాడుటను తెలుపును: చూ, సల్లాపము; 16. గర్హణము, ఏవగింపును తెలుపును. చూ, నింద. 1; అం. 17. మూర్ధన్యములు తొమ్మిదింటిలో నొకటి: చూ, మూర్ధన్యములు. (ఋ, ౠ, ట, ఠ, డ, ఢ, ణ, ర, ష.); పా. 18. ఋ (ృ) ఱ (ఁ) గల శబ్దములు.—"ఋ" వర్ణమును "రు" వర్ణముగానుఁ "వట్రువసుడి"ని "కొమ్ము త్రావడి" గాను వ్రాయుట తప్పు. ఉదా.—ఋక్కు. ఋక్థము, ఋక్షగంధ...ఋష్యప్రోక్త ఇత్యాదులు. (సంస్కృతశబ్దములలో శబ్దాదినియందు హల్లులపై నీక్రింద నుదహరించిన శబ్దములం దప్ప, ఋకారము (ృ) లేని, రేఫఉకారము (కొమ్ము త్రాగ) లుండవు. తెనుఁగు నందు ఋకారమును, ఋకార చిహ్నమగు (ృ) వట్రువసుడి లేవు. ఉదా.—క్రుష్ణ, క్రుష్టము (మొఱ్ఱపెట్టఁబడినది), క్రుధ, క్రుద్ధుఁడు, క్రూరుఁడు, గ్రుక్క, త్రుటి ఇత్యాదులు; శబ్దాదిని హల్లులపై ఋకారములు వచ్చు (ృ) కొన్ని శబ్దములు.—కృష్ణుఁడు, కృష, తృణము,

హృషీకేశుఁడు ఇత్యాదులు; శబ్దమధ్యాంతములయందు వచ్చు ఋకారరేఫ ఉకారముల వివరణము.—శిగ్రు, విశ్రుత, శిశ్రావ, శత్రువు, వట్రువ ఇత్యాదులు; ఈ క్రింది వాక్కి పలుకరాదు.—అద్రుచెక్, విద్రుచెక్, చిద్రుపలు ఇత్యాదులు; రేఫ అకారము లంతమందుగలఁ శబ్దములు మహదర్థకమందు కారమును పొందును. అట్టిచోట్ల రేఫఉకారములు వ్రాయవలయుననుట గుఱుతుగా నుంచుకొనవలెను ఉదా.—ఇంద్రుఁడు, చంద్రుని, విప్రునిచేతన్, మిత్రుని కొఱకున్, నమ్రునివలనన్; శమ్రునియందున్, దీప్రునకున్. N. B.—ఋకారము, రేఫ ఉకారములు సంకరమయిన యెడల శబ్దస్వరూపమునకు లోపమే కాక యతిప్రాసములయందు విరోధము గూడఁగలుగును. కావున వీనిం దెలియుట యావశ్యకము; 19: చూ, ౠ. 22; 20. పదాద్యంబులు, ఋ ౡ వర్ణంబులు, రలతుల్యంబులు.—మాటకు మొదటనుండు ఋ వర్ణము రకారముతోను, ౡ వర్ణము లకారముతోను సమానములు. అనఁగా ఋ ౡ అచ్చులైనను అచ్చులకుఁ బరములైనప్పు డచ్చులవలె సంధి లోనగు కార్యములు జరుపరాదనియు హల్లులైన ర ల-లు పరమైనప్పుడట్టి కార్యము జరుపఁబడునో యట్టులే జరుపఁబడుననియు నర్థము. (ప్రకీర్ణ. ౧. సూ.); ఉదా—అతఁడు ఋషి. సంధి. సూ. ౧౦ ప్రకారమిట సంధి గలియదు; ఆ ఋషిసంధి. సూ. ౧౬ ప్రకారము యడాగమము లేదు వచ్చె ఋషి. సంధి. సూ. ౨౬ ప్రకారము ద్రుతమునకు లోపము; వచ్చెన్ ఋషి. సంధి. సూ. 3౪ ప్రకారము సంశ్లేషము వచ్చెనృషి; వచ్చెను ఋషి. సంధి. సూ. 3౪ ప్రకారము స్వత్వము; 21. ఉష్ణాలలోనిదియొకటి (ఉష్ణాలు.—ఉ-ఋ-ౠ-ఏ-ఓ.); 22 అక్కులలోనిదియొకటి (అక్కులు.—అ-ఇ-ఉ-ఋ ౠ.); 23. ఇక్కులలో నొకటి. (ఇక్కులు.—ఇ-ఉ-ఋ-ౠ)

ఋకారాంతము వా. (సూ. 37.) ఋకారాంతంబు లదంతంబులు స్త్రీసమంబులు నగు. ఉదా.—పిత, మాత, స్వస, నప్త, నేత, పోత, ఉద్గాత, భ్రాత, జామాత, కర్త, ధర్త, హర్త, గంత, హంత, నియంత మొదలైనవి. ఇవియన్నియు ఋకారాంతములు పితృ-మాతృ అని యిట్లు రూపములు గలవి. ఇవి అదంతములు స్త్రీసమములునగు.

ఋక్కు. సం. వి. జ్. స్త్రీ. 1. ఋగ్వేదము. చతుర్వేదములలో నొకటి: "ఆ. ఋగ్యజుస్సులెఱిఁగి యోగ్యతలేకున్న, విప్రుఁడైన నెట్లు విహితుఁడగును." వేమన. 576: చూ, వేదము; 2 వేదభాగము: చూ, వేదము; 3. వేదాదివిద్యలు పదునెనిమిదింటిలో నొకటి. చూ, విద్యలు.

ఋక్కులు, వా. ఋ-ౠ. (ఋక్కులకు హ్రస్వఋక్కులు పరమైనపుడు పూర్వపరస్థానంబుల హ్రస్వఋక్కులు వైకల్పికముగ నగు.)

ఋక్థము. సం. వి. అ. న. 1. ధనము: చూ, విత్తము.1; 2. బంగారము: చూ, లోహము.1.

ఋక్షగంధ. సం. వి అ. స్త్రీ. బోద్ది *: చూ, వృద్ధదారకము. (ఎలుఁగువలె క్రిములను ఛేదించునది.)

ఋక్షగంధిక. క్షీరవిదారి * (ఎలుఁగుగొద్దువలె క్రూరములైన శైత్యాదిరోగములఁ దెలుచునది. పాలుగల నేలగుమ్మడు.): చూ, భూమికర్కారువు.

ఋక్షపర్వతము. సం. వి. అ. పుం. ఋక్షమను పేరుగల కొండ: చూ, పర్వతము.

ఋక్షభుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు: చూ, వేలుపుఱేఁడు.

ఋక్షము. సం. వి. అ. న. 1. రిక్క. (చీఁకటిని బోఁగొట్టునది, సంచరించునది): చూ, నక్షత్రము. 1; 2. జ్యోతిస్సుల యొక్క శాస్త్రము (ఈ జ్యోతిషము నాలుగులక్షల గ్రంథమని వాడుక కలదు.): చూ, జోస్యము; పుం. 3. భల్లూకము: చూ, ఎలుఁగుబంటి; 4: చూ, ఋక్షపర్వతము; 5. దుండిగము *: చూ, శోణకము; విణ. 6. గ్రువ్వఁబడినది చూ, స్థాపితము. 1.

ఋక్షరజుఁడు. సం. వి. అ. పుం. వాలిసుగ్రీవుల తండ్రి.

ఋక్షరము. సం. వి. అ న. జలధార: చూ, నీటిచాలు.

ఋక్షరాజు. సం. వి. అ. పుం. జాంబవంతుఁడు: చూ, జాంబవుఁడు.

ఋక్షరుఁడు. సం. వి. అ. పుం. ఋత్విజుఁడు, యజ్ఞము చేయించువాఁడు: చూ, యజ్ఞకర్త.

ఋక్షాద్యంతము. పా. జననకాలమున కేనక్షత్ర మగునో యదియు జన్మఋక్షమనఁబడును ఏనక్షత్రమైనను ప్రవేశించినది మొదలు తరువాత నక్షత్రప్రవేశము వఱకు నైనకాలమునకు ఋక్షాద్యంతమని పేరు. ఋక్షాద్యంతమెప్పుడును గ 66-40 కన్న హెచ్చియుండదు. గ 55-50 కన్న తగ్గియుండదు. ఉదాహరణము. ఒక జాతకునికి జన్మనక్షత్రము ఉత్తర- జన్మనక్షత్రమునకుఁ బూర్వనక్షత్రము పుబ్బ- జన్మనక్షత్రమునకుఁ బూర్వనక్షత్రమైన పుబ్బ అరోజున గ. 39 వి. 32 లుండెను. ఉత్తరానక్షత్రము మఱునాఁడు కూడ గ. 37 వి. 2 లుండెను. జన్మనక్షత్రమునకుఁ బూర్వనక్షత్రగడియలను 60 లోనుంచి

	గ. వి.
తీసివేయవలెను గనుక	60- 0
పూర్వనక్షత్ర ఘడియలు	39- 32
	20-28 దీనితో
జన్మనక్షత్ర గడియలును	గ. వి.
గలుపవలెను గనుక	20-28
జన్మనక్షత్రగడియలు	37- 2
ఇది యుత్తరానక్షత్ర	57-30

ఋక్షాద్యంతము.

ఒక నక్షత్రమునకు పాదములు నాలుగు, ఋక్షాద్యంతమును నాలుగుచే భాగించిన యెడల పాదప్రమాణము తెలియును. (చూ, అహఃప్రమాణము.)

ఋగధ్యయనము. పా. ఋగ్వేదాధ్యయనము చేయుట.

ఋగామ్నాయము. సం. వి. అ. పుం. ఋగ్వేదము: చూ, వేదము.

ఋగి. సం. వి. ఈ స్త్రీ. కటుమగలు (చెక్కిళ్ల క్రిందిభాగము ఋగి, మీఁదిభాగము వెనుకటిభాగము హనువు అనఁబడును, నేత్రముల క్రిందిభాగము.): చూ, పార్శ్వము 2

ఋగీడితుఁడు. సం. వి. అ. పుం. ఋగ్వేదము చేత స్తోత్రము చేయఁబడ్డవాఁడు.

ఋగుక్తము. సం. విణ. (అ. ఆ అ.) ఋగ్వేదమునందు చెప్పఁబడినది.

ఋగ్వేదము. సం. వి. అ. పుం. 1. చతుర్వేదములలో నొకటి: చూ, వేదము; శా. 2. (శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు. ఎం.ఏ. (కాంటబ్.) "అసలు వేదమైన ఋగ్వేదమును, దానిననుసరించి కల్పింపఁబడిన తక్కిన మూఁటిని జనులకు కనఁబఱచుట పాతకము కదా! పాతకము కాకున్నను లాభకరము కానే

రదు. ఋగ్వేదమును వివక్షతతోఁ జదివిన వారు వర్ణధర్మముల నంగీకరింతురనుట నిశ్చితార్థము కాదు. కావున పంచమవేదమే ప్రయోజనకారియైన కృతి. దానిని మొట్టమొదట తెనిఁగించిరి." (మొదలగునది. ముందు వెనుకలుఁ బరిశీలింపుడు.) రాజ. న. ప. సం. 201. (చూ, ఋక్కు.)

ఋఙ్మంత్రము. సం. వి. అ. పుం. ఋగ్వేదమంత్రము: చూ, మంత్రము 1.

ఋఙ్మాహాత్మ్యము. సం వి. అ. న. ఋగ్వేదము యొక్క మహాత్మ్యము.

ఋచ. సం. వి. ఆ. స్త్రీ ఋగ్వేదము (దేవతలు దీనిచేత స్తోత్రము చేయఁబడుదురు) చూ, వేదము.

ఋచీషము. సం. వి. అ. న. బూరెలమూఁకుడు. రూ-ఋజీషము. (అపూపములు మున్నగునవి కలిగించునది.): చూ, పాత్రము. 6.

ఋచ్ఛర. సం వి ఆ. స్త్రీ. భోగముదాన: చూ, వేశ్య.

ఋజ. సం. వి. ఆ. స్త్రీ: చూ, ఋచ.

ఋజీ. సం. వి. ఈ. స్త్రీ.—వై.—

ఋజీషము. సం. వి. అ న. 1: చూ, రూ-ఋచీషము; 2. ఒకానొకనరకము: చూ, నరకములు.

ఋజుకాయుఁడు. సం. వి. అ. పుం. కశ్యపఋషి: చూ, ముని. 1.

ఋజుపంక్తి. పా. (స్ట్రెయిట్ లైన్.): చూ, ఋజురేఖ.

ఋజురేఖ. పా. ఒకరేఖ వంకరలేకుండా మొదటనుండి చివరవఱకు తిన్నఁగా నున్నయెడల దానిని ఋజురేఖ అందురు. (స్ట్రెయిట్ లైన్.) ఇది రేఖలు రెండింటిలో నొకటి. మఱియొకటి వక్రరేఖ.

ఋజురేఖలు. పా. ఇవి సమానాంతరసరళరేఖలు. (పేరలెల్ స్ట్రెయిట్ లైన్సు.) ఇవి రెండుగాని హెచ్చుగా గానియుండవచ్చును. రెండు ఋజురేఖలు ఒకేదిక్కును చూపుచున్నట్టయిన అవి సమానాంతర సరళరేఖలు. వీనిని యెంత దూరము యెటువైపునకుపొడిగించినను కలుసుకొనవు.

ఋజురోహితము. సం. వి. అ. న. ఇంద్రుని వజ్రాయుధము: చూ, బాణము. 1.

ఋజువు సం. విణ ఉ. చక్కనైనది: చూ, ప్రగుణము

ఋజుస్ఫురికామ్లము. పా. (ఆర్థోఫాస్ఫరిక్ ఆసిడ్.) ఒకయణువు స్ఫురత్వంచామ్ల జనిదము (ఫాస్ఫరస్ పెన్టాక్సైడ్.) మూఁడ వుమ్నల నీటితోఁ గలసినప్పుడు ఋజుస్ఫురికామ్లము ఏర్పడును.

ఋజుస్ఫురితములు. పా. ఋజుస్ఫురికామ్లము నుండి కలిగిన లవణములకు ఋజుస్ఫురితములు (ఆర్థోఫాస్ఫేట్సు) అని పేరు.

ఋజ్రిగాయనము. సం. వి. అ. న. 1. గంధర్వగానము: చూ, స్వరము, 2.

ఋజ్రుఁడు. సం. వి. అ. పుం. ఇంటికాఁపు: చూ, యజమానుఁడు. (చూ, ఇంటికాఁపు.)

ఋజ్జాసనము. సం, వి. అ పుం. మేఁక: చూ, మేషము. 1.

ఋణగ్రస్తుఁడు. సం విణ. (అ. ఆ. అ.) ఋణి, అప్పు తెచ్చుకొన్నవాఁడు: చూ, ధనగ్రాహకుఁడు.

ఋణత్రయంధికు. పా. దేవఋణము, పితృఋణము, మనుష్యఋణము. (చూ, త్రయము.)

ఋణదాత. సం. విణ. (ఋ. ఈ. ఋ.) అప్పుయిచ్చినవాఁడు: చూ, ఉత్తమర్ణుఁడు; (తె. ప):—అప్పిచ్చినవాఁడు, అప్పులవాఁడు.

ఋణధ్రువీకరణములు. పా. (కతోడేకన్.)

ఋణధ్రువము. పా. (నెగటీవుపోల్, కతోడె.)

ఋణపడు. మి. అ. క్రి. అప్పుపడు: చూ, బాకీపడు.

ఋణపత్రము. పా. అప్పు తెచ్చుకొనువాఁడు అప్పు యిచ్చువానికి వ్రాసియిచ్చుదస్తావేజు. "సీ. సంవత్సరంబుమాసము పక్షమును తిథి వారంబు దేశంబువ్రాసి మఱియు, జనకపూర్వంబుగా ధనికునామము వ్రాసి పిమ్మట ఋణికుని పేరు వ్రాసి, యాతనిచే నితండిం తర్థమీ వడ్డిఁ ప్పుగాఁగొనెనని యగపివ్రాసి, యీయర్థమెఱుఁగుదు మిట్టివారలమని సభలో సాక్షుల వ్రాయఁజెప్పి, గీ. కోరియిబ్బంగి నొడఁబడఁగొంటిఁ నియుఁ బ్రీతిఁగొన్నా తనిని వ్రాలుఁ బెట్టఁబనిచి, వ్రాసినాతండు తుదిఁ దనవ్రాలుపెట్టి, నన్నుఁగలపత్రమిది యందుఁ వ్రాగకులు." విజ్ఞా. వ్యవ. 109.

ఋణమత్కుణుఁడు. సం. వి. అ. పుం. పూటకాఁపు: చూ, లగ్నకుఁడు.

ఋణమార్గణుఁడు. సం. వి. అ పుం.—పై—

ఋణమిచ్చు. మి. అ. క్రి చూ, బదులిచ్చు.

ఋణము. సం. వి. అ. న. 1. అప్పు, పర్యుదంచనము. (కాలాంతరమునఁ బొందఁబడునది.): చూ, బాకీ. 2; (వర్ణన) "గీ అప్పుఁగొనువేళ నధికసౌఖ్యముగుఁ దీర్చునట్టి తఱిఁ బ్రాణసంకటమైతనర్చు, ఋణముగలవారు జననమరణములందు, నేనిఁబూనరు సుఖమించుకైననధిప॥ క. అప్పుగొని పప్పుగూడును, గొప్పగ భుజియించుకన్నఁ గూరదినుటమేలొప్పగు నుపవాసమయిన, నొప్పగుదినపంచకమున కొకపర్దిన్నక॥ గీ. ఋణము కష్టదమగునది యెక్కడక్కడనఁగవలదెట కేఁగిన నచటికరుగు,దెంచి బాధించుఁగావున దీనిసొత్రుడు, విడిచియుండుము శుభములు వడయుదీవు॥ క. అప్పిచ్చినవానికిన,య్యప్పుగొనిన వానికిని సుఖాయాసంబుల్, బొప్పదు నెచ్చటికేఁగిన, దప్పవుగాన ఋణముఁగొనఁ దగవార్యులకున్॥ ఉ. కొన్న ఋణంబుదీర్ప కరుగుం ధరపై ఋణదాతకేన రుం,డన్నరుఁ డాత్మజాతుఁడయి యాలయి యెద్దయి దానికుఱ్ఱఁడై, యెన్నఁటికప్పుదీర్చుకొను నేఁగును సద్గతిఁ కాత్మణంబు నం,దన్నిభవంబులన్ లఘుతరాయువు నొందును బుట్టికిట్టుచున్." శేవధ. అ, కు. 4, అ. 80. పొరటు; 2. ఒకలెక్కలో మఱియొకలెక్క తీసివేయడము: చూ, రహితము; 3. ధాన్యామలఅప్పు: చూ, ఎరువు. 2; అం 4. పాశములు తొమ్మిదింటిలో నొకటి: చూ, పాశములు.

ఋణములు. పా: చూ, ఋణత్రయము

ఋణమోక్షము. సం. వి అ. న. అప్పువిడుదల: చూ, విగణనము.

ఋణవిద్యుత్తు. పా. (నెగటీవు యెలెక్ట్రిసిటీ.) గాజును పట్టులో తోమినప్పుడు పుట్టువిద్యుత్తువంటి విద్యుత్తునకు ధనవిద్యుత్తు (పాజిటీవు ఎలెక్ట్రిసిటీ.) అనియు, లక్కను ఫ్లానలుగుడ్డతో తోమినప్పుడు పుట్టు విద్యుత్తువంటి విద్యుత్తునకు ఋణవిద్యుత్తుఅనియు పేళ్ళు. (చూ, ఎలెక్ట్రిసిటీ-విద్యుత్తు.)

ఋణవిముక్తి. సం. వి. ఇ. స్త్రీ.—పై.—

ఋణార్థము. సం. వి. అ. న. అప్పుతీర్చుటకై తీసిన అప్పు.

ఋణి. సం. విణ. (న్. ఈ. న్.) అప్పులకాఁపు: చూ, ధనగ్రాహకుఁడు.

ఋణికుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)—పై.—

ఋతధాముఁడు. సం. వి. అ. పుం. వెన్నుఁడు: చూ, విష్ణువు 1.

ఋతము. సం. వి. అ. న. 1. ఉంఛము: చూ, బ్రతుకు. 1; 2. జలము: చూ, నీరు.1; విణ. 3. సత్యమైనది (మాట.): చూ, సత్యము. 5.

"ఆ. ఋతమనృతమెఱుంగ నెవ్వరితరమగు." వేమన. 579; 4. పూజింపఁబడినది: చూ, సమ్మానితము; 5 ప్రకాశమొందినది: చూ, ప్రకాశితము.

ఋతి సం. వి. ఇ. స్త్రీ. 1. త్రోవ: చూ, మార్గము. 1; 2. జుగుప్స చూ, రోఁత 2; 3. పగ: చూ, విరోధము. 1; 4. జగడము: చూ, యుద్ధము; 5. మేలు: చూ, శుభము.1; 6. నడక: చూ, ప్రయాణము.

ఋతీయ. సం వి. ఆ. స్త్రీ. జుగుప్స: చూ, రోఁత 2.

ఋతుదినములనిర్ణయముగర్భాధానకాల నిర్ణయము. పా. స్త్రీలకు రజోదర్శనదినము మొదలు పదునాఱు రాత్రులు ఋతుకాలము. పుత్రసంతానమును గోరినవారికి పదునాఱు రాత్రులలో సమదివసంబుల ఋతుస్నానాదులచేఁ బరిశుద్ధురాలును, ఋతునియమాదులచేతఁ గృశించిన దేహముగలదియును, తనకత్యంత ప్రియురాలునగు నిల్లాలిం గలయవలయు. మఱియు బురుషరాసులగు మేషమిథున సింహ తులాధనుః కుంభషడ్వర్గులయందైనను, పురుషగ్రహరాసులైన మేషసింహ వృశ్చిక ధనుర్మీనముల షడ్వర్గులయందైన నీరాసులఁ బురుషగ్రహములఁ గూడియుండినను, చూడఁబడినను బృహస్పతిలగ్నపంచమనవమస్థానములయందుండఁగాను గర్భాధానముచేసినఁ బుత్రుండుఁ గలుగుననియు, స్త్రీరాసులైన వృషభకర్కాటక కన్యావృశ్చిక మకరమీన రాసులయందైనను, స్త్రీగ్రహరాసులైన వృషభ కర్కాటక తులారాసుల షడ్వర్గయందైనను, లగ్నము స్త్రీగ్రహములచేఁ జూడఁబడినదైనను, స్త్రీగ్రహములతోఁగూడినదైనను ఉండఁగాను, లగ్న పంచమ నవమస్థానంబులయందు బృహస్పతి లేకయుండఁగాను గర్భాధానము చేయగాఁ పుత్రికఁ గలుగుననియు తాత్పర్యము ఇది యునుంగాక యీపదునాఱుదినములలో నాదిని నాలుగురాత్రులును పదునొకండవ పదుమూఁడవరాత్రులును,నీయాఱురాత్రులునింద్యములనియును నితరములగు పదిరాత్రులుత్తమంబులనియుఁ గొందఱి యభిప్రాయము. కాలా. ప్రథమబిందువు, 13. శ్లో.

ఋతుమతి. సం వి. ఈ. స్త్రీ ముట్టుది.(ఋతువు దీనికిఁ గలదు.): చూ, రజస్వల "చ. ఋతుమతియైన కాంత మది నెమ్మియుఁ గోపము లేక శాంతయై, కుతుకముతోడ నేమియును గోరక నాథుని మీఁదికూర్మిచే, సతతము భోజనాదులను సంతసమందుచు నిర్మలాత్మయై, యతిముదమొప్పఁగాఁదగు గృహస్యనివాసమునందు నెయ్యెడన్॥ క. బాలిక ఋతువగు తిథికిని, నాలవదివసమున మజ్జనముగాఁగఁదగుజ్, దాలిమిమీఱఁగ సత్త్రతి, వాలుగ సభ్యాంజనాది వైభవలీలన్॥ ఉ. ఆలతాంగియత్తఱి సముచిత సవ్రతరాంబ రావళుల్, తాలిమితోడఁగట్టుకొని దన్యత మేలి విభూషణావళుల్, చాలధరించి నాథుని దెసందగ నిల్చి మనోనురాగియై, మేలి .....ప్రసంగముల మేలములాడఁగ నొప్పునెయ్యెడన్." విజ్ఞాన ప్రదీపిక. 3, ఆ. "సీ. మునుదాను కడకుఁబోయిన దినంబాదిగా, దెచ్చుకదినమును దినము లెన్న। మధురముల్ ప్రియమైన మానిభోజన వేళ, సారెకు, నావపచ్చుళ్ళు మెసవు। దురమున నొకపువ్వు దురుము నెచ్చెలిదూర్చు, తెరవపువ్వులవి వైతి వనభ్రమయు......"గీ. చెలి సికాపుష్పవగచు నవ్వునరుహాక్షి, యంతనెలవైన ఋతువైన యాత్మజయును, తానమూన్నాళ్ళు మూఁడేండ్లుగాను గఁడచివాలవ దినంబునందు స్నానములుచేసి." దశావతారచరిత్ర. 5, ఆ. (వర్ణన.)

ఋతుమతియగు. మి. అ. క్రి. రజస్వలయగు: చూ, సమర్తాడు.

ఋతువు. సం. వి. ఉ. పుం. 1. రెండునెలలు: చూ, మాసద్వయము; 2. ఆర్తవము: చూ, ముట్టు. 1; 3. ప్రకాశము: చూ, వెలుతురు. 1; 4 ఇరులుగొంగ: చూ, సూర్యుఁడు; 5 చిలుక: చూ, శుకము; స. 6. ఆఱు: చూ, షట్కము.

ఋతువులు. పా. వసంతము, గ్రీష్మము, వర్షము, శరత్తు, హేమంతము, శిశిరము. (6.) (1. వసంతఋతువు=రెండునెలలకాలము మన్మథవసంతులు నివసింతురు. పుష్పములకు కాలము దీనియందు జనులు సుఖముగ నుందురు; 2. గ్రీష్మఋతువు=తపింపఁజేయునది. దీనియందు జనము దహింపఁ బడును. జలమును గ్రహించునది; 3 వర్షఋతువు = మేఘములు వర్షించును; 4. శరదృతువు=మనోహరమైన వెన్నెలగలది. అడుసును బోఁగొట్టును; 5. హేమంతఋతువు=చలి జనులను పీడింపించునది; 6. శిశిరఋతువు=శీతము దేహము నల్పముగఁ జేయునది.)

ఋతువృత్తి. సం. వి. ఇ. స్త్రీ. ఏఁడాది: చూ, సంవత్సరము.

ఋతూత్సవము. పా. ఆర్తవ మహోత్సవము పేరటాండ్రతో జేయు భోజనాదిబంతుల సంబరము.

ఋత్విజుఁడు. సం. వి. జ్. పుం. 1. యజ్ఞకర్తచేత ధనముఁబుచ్చుకొని యజ్ఞముచేయించువాఁడు. (పదియార్వురు ఋత్విజులు యాజకులు :— అచ్ఛావాకుఁడు, అధ్వర్యుఁడు, అగ్నీధ్రుఁడు, ఉద్గాత, ఉన్నేత, గ్రావస్తుఁడు, నేష్టుఁడు, పోతుఁడు, ప్రతిప్రస్థాతుఁడు, ప్రతిహర్తుఁడు, ప్రస్తోతుఁడు, బ్రహ్మ, బ్రాహ్మణాచ్ఛంసుఁడు, మైత్రావరుఁడు, సుబ్రహ్మణ్యుఁడు, హోత—రూ—హోతృ.); 2 ఆదేష్ట, అధ్వర (యజ్ఞము) తంత్రము నుపదేశించువాఁడు: చూ, యజ్ఞకర్త.

ఋత్విజులు. పా: చూ, ఋత్విజుఁడు. 1.

ఋద్ధము. సం. విణ. (అ. ఆ అ) 1. పండిచినది (ధాన్యము.): చూ, ధాన్యము; 2. సాధింపఁబడినది: చూ, సంపన్నము. 3; 3. పెరిగినది: చూ, సుర. 3

ఋద్ధి. సం వి. ఇ స్త్రీ. 1. గంధద్రవ్యము * (ఇదియొక మూలిక. ఇది దొరుకదు. దీనిని వృద్ధి అందురు. కాని రెంటికి కొంచెము భేదముగలదు. ప్రతి.—1. ముత్తవ ఫలగము, 2. నేలతాడి.): చూ, వృద్ధి. 8; 2. గౌరి: చూ, పార్వతి. 1; 3. నిండియుండుట: చూ, సమృద్ధి.

ఋనామ. సం వి. ఆ. స్త్రీ. దేవతల తల్లి: చూ, దేవమాత.

ఋభుక్షుఁడు. సం. వి. న్. పుం. ఇంద్రుఁడు. (దేవతలఁ బనులయందుఁ బ్రేరేపించువాఁడు.): చూ, వేలుపు ఱేఁడు.

ఋభువు. సం. వి. ఉ. పుం. 1. దేవుఁడు. (సత్యములోఁ బుట్టినవారు. అదితిదేవివలన జనించినవారు): చూ, వేలుపు; 2. ఒకానొక బ్రహ్మవేత్తయైనఋషి: చూ, ముని. 1.

ఋశము. సం. వి. అ. పుం. 1. గడ్డి: చూ, తృణము. 1; 2. అవధి, ఎల్ల: చూ, సీమ. 1.

ఋశ్య. సం. వి. ఆ. స్త్రీ. అజహ *: చూ, దూలగొండి.

ఋశ్యకేతువు. సం. వి. ఉ. పుం. 1. అనిరుద్ధుఁడు, శ్రీకృష్ణునిమనుమఁడు, మన్మథునికొడుకు, చూ, విశ్వకేతువు; 2. మరుఁడు: చూ, మన్మథుఁడు.

ఋశ్యప్రోక్త. సం. వి. ఆ. స్త్రీ. 1. అజహ *. (మృగములచేతఁ జూపఁబడునది.) రూ—ఋష్యప్రోక్త: చూ, దూలగొండి; 2. రూ— ఋష్య

ప్రోక్త, పిల్లపీచర *. (వ్యాఘ్రశతుప్రు పులగుటువలన మృగములచేత నాశ్రయింపఁబడునది): చూ, శతమూలి; 3. రూ- ఋష్యప్రోక్త, చిట్టాముదము *: చూ, వ్యాడంబకము.

ఋశ్యము. సం. వి. అ. పుం. రూ- ఋష్యము. మనుఁబోతు. (వనమును బొందునది, గుఱ్ఱము వంటి రూపమును మూఁడు కొమ్ములును గల మృగము.): చూ, ముక్కొమ్ము మెకము.

ఋశ్యశృంగుఁడు. సం వి. అ. పుం. విభాండ ముని కొడుకు, రూ- ఋష్యశృంగుఁడు: చూ, ముని. 1.

ఋషభకము. సం. వి అ. పుం. కకుభము *: చూ, వృషనామకము. (ఇది దొరకదు) (వెల్లుల్లిగడ్డల పోలియుండునట.)

ఋషభము. సం. వి. అ. పుం. 1. ఎద్దు, (ఆవును గూర్చి పోవునది.): చూ, వృషభము. 1; 2. ఒకానొకమూలిక *: చూ, వృక్షము; 3. తిరుమల వేంకటాచలము, విష్ణుక్షేత్రము, వేంకటాచలము, వృషభము, తిరుపతి, తిరుమల. (చిత్తూరు మండలములోనితిరుపతియనఁబడు గొప్పపుణ్యక్షేత్రము. దీనిచెంతనే అలివేల మంగాపురమను గొప్ప పుణ్యక్షేత్రము కలదు.): చూ, పర్వతము; 4. కర్ణరంధ్రము: చూ, చెవిగూబ; 5. సప్తస్వరములలో నొకటి (వృషభస్వరమువంటి స్వరముఁ బలుకునది): చూ, స్వరము.2; 6. వృషభుఁడను కోఁతి: చూ, వానరము; 7. మదపుటేనుఁగు: చూ, హస్తి; 8. వరాహపుచ్ఛము: చూ, పందితోఁక. (అడవి పందితోఁకఅని శబ్దార్థకల్పతరువు.); 9. శ్రేష్ఠవాచకము; 10. వృషభరాశి: చూ, వృషభము. (చూ, రాశి.)

ఋషభశ్రేణి. సం. వి. ఇ. స్త్రీ. తంగేడు *: చూ, హేమపుష్పకము.

ఋషభి. సం. వి. ఈ. స్త్రీ. 1. నరుని ఆకారముగల ఆఁడుది: చూ, స్త్రీ; 2 అజహా *: చూ, దూలగొండి; 3. పోటు, మగఱొమ్ములు మీసములుగల ఆఁడుది, మాచకమ్మ, మాసకమ్మ: చూ, స్త్రీ; 4. రూ-వృషభి. విధవ, ముండ: చూ, స్త్రీ; 5. పిన్నదూల గోవెల*: చూ, దూలగోవెల; 6. కులట: చూ, అంకులాఁడి.

ఋషభుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకానొక ముని: చూ, ముని. 1; 2. ఉత్తరపదమైనచో శ్రేష్ఠుఁడు: చూ, శ్రేష్ఠుఁడు. 2.

ఋషి. సం. వి. ఇ పుం. 1. సన్యాసి: చూ, ముని. 1; 2. వ్యాసులు మొదలైనవారు: చూ, ముని 1; (చూ, ఋషిశ్రేష్ఠులు.) 3. ఋషిమతప్రవర్తకుఁడు (జ్ఞానముయొక్క పారమును బొందినవాఁడు.): చూ, ముని. 1; 4. దేవుఁడు. చూ, వేలుపు; 5. జ్ఞానాధికుఁడు: చూ, విద్వాంసుఁడు; 6. అంగములవాఁడు: చూ, దిగంబరుఁడు; 7. ప్రాఁజదువులు: చూ, వేదము; 8 కిరణము: చూ, మయూఖము.1; అం.9. గతిభేదములు తొమ్మిదింటిలో నొకటి: చూ, గతిభేదములు.

ఋషిఋణము. అం. ఋణములు మూఁడింటిలో నొకటి: చూ, ఋణత్రయము.

ఋషికుల్య. సం. వి. ఆ. స్త్రీ. 1. ఋషికుల్య యను నది: చూ, నది; 2. ఏఱు: చూ, నది.

ఋషిచాంద్రాయణము. సం. వి. అ. న. ఒకానొక చాంద్రాయణము: చూ, చాంద్రాయణము

ఋషిశస్త్రము. సం. వి. అ. న. దర్భగడ్డి, కుశ*: చూ, తృణము 1.

ఋషికుమార. పా "సీ. స్నానంబుగావించి చనుదెంచునంతలో, జపవేదిఁదగురీతిఁ జక్కఁజేయు । జపనిష్ఠయొనరించిచాలించునంతలోఁ,

జక్కఁగా దేవపూజకు నమర్చు। దేవపూజ రొనర్చు తిలకించునంతలో, షడ్రసాపూర్ణ భోజనము వెట్టు। భోజనంబై కరంబులు కడ్గు నంతలోఁ, బర్హాజినములచేఁ బాన్పొనర్చుఁ। తే. బాన్పుపైఁ జేరునంతలో బడలికని మ్రుం బునఁ దలంచి తాలవృంతములవిసరి, తొడలపై నంఘ్రిలుంచి యొత్తుమి ననేక, సేవలాచరిం చుఁదపని కచ్చిగురుఁబోఁడి." ఉత్తరరామా యణము. 1. ఆ, 89.

ఋషిశ్రవ సం. వి ఆ. స్త్రీ. ఎలుకచెవి *: చూ, భల్లాతికి.

ఋషిశ్రేష్ఠులు పా. "సీ. వ్యాసభరద్వాజ వాల్మీకిగౌతమకాశ్యపజాబాలి కణ్వ పులహ, యాజ్ఞవల్క్యాత్రి రైభ్యాంగిరో భృగుపరా శరధూమ్రగాలవశంఖలిఖిత, హరితసంవర్తక హాయశిరశ్శ్యావ భద్రకక్షీవద్విభాండకోగ్ర, బకదాల్భ్యకౌశికాపస్తంబ మాండవ్యమంకణ రోమశమందపాల గీ. కథకలాపరోహిత కామకాయనాది, మునులు చిరతపోనిగ్మల మూర్తులాఢ్యుఁ, లరుగుదెంచి రంచిరి పర మాత్మసభవు, నాదిదేవునచ్యుతుఁ గృష్ణునధిక భక్తి." హరి ఉ. 5, ఆ; "సీ. మౌద్గల్య మాతంగ శాండాయన మరీచి మైత్రేయ మాం డవ్య మందపాల, కపిలకశ్యపకౌత్స కామంద కగార్గ్యాత్రి కౌశిక కౌండిన్య కలహాభోజ, వాత్స్యాయన వ్యాసవాల్మీకి వరతంతు వాల ఖిల్య వశిష్ఠ వామదేవ, శరభంగ శుకశక్తి శార్ఙ్గ శారద్వత శౌనక శాండిల్య శాలిహోత్ర గీ. జడభరత జహ్నుజాబాలి జామదగ్న్య, పులహపిప్పలపర్వత పుండరీక గార్గ్యగౌతమ గాలవగణక ముఖ్యు, లైన యాసంయమీం ద్రులు లర్థిఁగొలువ." విశ్రు. 2, ఆ, 25; "క్రీ. శాండిల్య మౌద్గల్య మాండవ్యకశ్యప, వ్యాఘ్రపాత్రి కౌండిన్య వాలఖిల్య। హారితపిప్ప లరైభ్యవరతంతు గాలవ, బకదాల్భ్య గౌతమ శుకవసిష్ఠ। కౌశిక చ్యవన మార్కండేయ నా రద, జమదగ్ని భృగుపరాశర శమీక। కణ్వ జాబాలి సాంఖ్యాయన వాల్మీకి, కపిలభర ద్వాజ కలశజన్మ। గీ. శృంగి తృణబిందు భరత మతంగ శక్తి, గర్గ శ్రీవత్సమునివరుల్ ఘనత మెఱయ। నగసభాసీనులై వినవారలకును, వినులవాగ్భంగిఁ గర్ణామృతములు గాఁగ." రుక్మాం. 1 ఆ, 51, సప్తఋషులు.—"గీ. కశ్య పాత్రి విశ్వామిత్ర గౌతములును, వీను భర ద్వాజ జమదగ్నులును వశిష్ఠుఁడును జగంబుల నెల్లఁ బేర్కొనిన ఋషులు, వారి సప్తర్షి గణ మండ్రు కారవేంద్ర." భాగ. ఆది. 2, ఆ. 208: "ఆ. ఋషులు గానుపింత్రుహీనుల యట్టుల, వారిబోధ పెద్ద మేరువంత,లోనమున్న యట్టి జ్ఞానంబుమహీసురా." వేమనా. 583. (చూ, మహర్షులు.) చూ, ముని 1. (చూ, ఋషి.)

ఋషీతకము, సం. వి. అ. పుం ధూంతృమును తెల్లకాకి: చూ, వాయసము. 1.

ఋష్టి. సం. వి ఇ. పుం. కత్తి చూ, రిష్టి. 2.

ఋష్యప్రోక్త. సం. వి. ఆ స్త్రీ: చూ, రూ- ఋశ్యప్రోక్త *.

ఋష్యము. సం. వి అ. పుం: చూ, రూ- ఋశ్యము.

ఋష్యమూకము. సం. వి. అ. పుం. ఋష్య మూకపర్వతము. "ఉ. రామమరుల్ గనుం గొనిరి రత్నగుహాగమమాణ దివ్యవా। రీకముఁ ఋష్యరేణుక పరిమళ్యాత కుంజలసన్మృగే శ్వరా। నీకము శృంగసంగళిత నిర్ఝరలోకము ధర్మగండక। స్తోకముసానుజాల పరిశోభన దీకము ఋష్యమూకముకొ." పద్మ. 8, ఆ.184: చూ, పర్వతము.

ఋష్యశృంగుఁడు. సం. వి. అ. పుం. విభాండ ముని కొడుకు (రూ-ఋశ్యశృంగుఁడు.): చూ, ముని. 1.

ౠ.

ౠ. ఆంధ్రభాషకు గల వర్ణంబులేఁబదియాఱు. అందు అచ్చులు పందొమ్మిది. ఆయచ్చులలో నిది యెనిమిదవ యక్కరము; సంస్కృతమునకు వర్ణంబులేఁబది. అందు అచ్చులు పదునాఱు. ఆయచ్చులలోనిది యెనిమిదవ యక్కరము; సం. వి. ౠ పుం. (ౠః, రౌ, రః, ఇత్యాదిరూపకమ్. కృశబ్దవత్.) 1. విరుగము, తలవెండ్రుక: చూ, వెండ్రుక. 1; 2. సర్పదృష్టి, పాముయొక్క కన్ను (పాముయొక్క కంటిచూపు అని కొందఱు); 3: చూ, బీదతనము; 4: చూ, బీదవాఁడు; 5. బంగారము: చూ, లోహము. 1;6. మంచు: చూ, హిమము. 1; 7. తామర*: చూ, పద్మము 1; 8. జేజేలపాలెము: చూ, స్వర్గము; 9 ధనము: చూ, విత్తము. 1; 10 తొడవు: చూ, భూషణము. 2; 11 జంబువు *. చూ, నేరడు; 12. మూఁపు: చూ, స్కంధము. 1; 13. ముక్కంటి: చూ, శివుఁడు; 14. రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు.1; స్త్రీ.15. దేవతలతల్లి: చూ, దేవమాత; అవ్య.16 వాక్యమును దెలుపును; కర్తకర్మక్రియా సంబంధముగల మాటను తెలుపును: చూ, వ్యాఖ్యాతము. 2; 17. రక్షణమును తెలుపును: చూ, రక్షణము; 18. నిందను తెలుపును: చూ. నింద. 1; 19 భయమును దెలుపును: చూ, వెఱపు; అం. 20. మూర్ధన్యములు తొమ్మిదింటిలో నొకటి: చూ, మూర్ధన్యములు; పా. 21. ఋ ౠ ఌ ౡ విసర్గ వర్గయుక్త జ ఞ శ ష లు తత్సమాన్యదేశ్యాను కరణంబులఁగూడి యాంధ్రభాషం జొచ్చె. - వర్గయుక్కులనఁగా ఖఘ ఛఝ ఠఢ థధ ఫభ లు. ఈ యక్షరములు ఋ ౠ ఌ ౡ జ ఞ శ ష లను జేరి 19 అక్షరములును తత్సమపదంబులును, అన్యదేశ్యపదంబులును, ధ్వన్యనుకరణపదంబులును గలసి యాంధ్రభాషా పదంబులుగ వాడఁబడెనని యర్థము. ధ్వన్యనుకరణమనఁగా నేధ్వని యెట్లు వినవచ్చునో యట్లే వ్రాయుట ధ్వని పెద్దదియు పరుషమునైనపుడు ఒత్తక్షరములును సౌమ్యమ్మగునైనపుడు ఒత్తులులేని యక్షరములు వ్రాయఁబడును. ఉదా.—ఋషి-పితౄణము. కౢప్తము-ౡకారము, విఃభేదము. ఖట్వాంగము, ఘంటుభాగము. ఝంకారము శఠుఁడు-ఢ్రుఢము- వ్యథ- బాధ- శఫము - భేదము - శార్ఙ్గము. (బాలవ్యాకరణంబున జకారము తత్సమముసఁ గలసి యాంధ్రంబున జొచ్చినందునకు పక్షియుదాహరణముగ నీయఁబడినది. సంస్కృతి సంయుక్తాక్షరంబులనను నాసికంబులున్నచో నాయను నాసికములకు మాఱు పూర్ణానుస్వారమే వ్రాయుట మహాకవి సంప్రదాయము పూర్ణబిందు ప్రాసముగనన్నయ్య "నిండుమనంబు" అనుపద్యములో 'నిండు' 'అఖండల' యను శబ్దములు ప్రాసస్థానములఁగూర్చెను. సింగంబాఁకటితో ననుపద్యములలోఁ దిక్కునకు మాత్రం 'గ' యని ప్రాసముఁగూర్చెను. ఈనియమమే యందఱుకవులయందు నియతంబుఁగా నన్నయ్యెడి. ఏతద్భిన్నంబాక్షరైనలక్ష్యఁబుగానరాదు మహాకవి సంప్రదాయమిట్లుండ నొక పంక్తినిమాత్రము అంకితముచలె పంక్తి యని వ్రాయరాదనుకోఁగారణము విచార్యము) ప్రజ్ఞ. శశి - వంటుఁడు. ఇవి తత్సమ పదములు. రవర-శావు అన్యదేశములు. ఫిరంగి

'ధా' మ్మనియెను. నగారా 'భా' మ్మనియెను. ఇవి ధ్వన్యనుకరణపదములు (చూ, ఋ.)

ఌ.

ఌ ఆంధ్రభాషకు వర్ణంబులేఁబదియాఱు. అందు అచ్చులు పందొమ్మిది. ఆ అచ్చులలోనిది తొమ్మిదవ యక్కరము; సంస్కృతమునకు వర్ణంబులేఁబది అందు అచ్చులు పదునాఱు ఆ అచ్చులలోనిది తొమ్మిదవ యక్కరము సం. వి. ఌ. పుం. (అ అలౌ అలః ఇత్యాది రూపకమ్ గమ్లృశబ్దవత్.) 1 ముక్కంటి: చూ, శివుఁడు; 2. ఏనుఁగుపల్లు: చూ, నాగదంతము; 3. ఎండ్రకాయ: చూ, పీత; 4. కోఁతి: చూ, వానరము; 5. కపిదంతము: చూ, కోఁతికోర; 6 జేజేలపట్టు: చూ, స్వర్గము; స్త్రీ. 7. దేవతల తల్లి: చూ, దేవమాత, పుం 8. ఎనిపోయిన మనుమఁడు గలవాఁడు; 9. ఱొమ్ము: చూ, వక్షము; 10. గంధాదులచేతఁ బూయఁబడిన మేనుకలవాఁడు: చూ, లిప్తగాత్రుఁడు; 11. గంధాదులచేతఁ బూయఁబడిన శరీరము: చూ, శరీరము; 12 శాపాకుట: చూ, రక్షణము; పా. 13: చూ, ఋ 20; పా 14: చూ, ఋా. 22; 15. ఋక్కులలోనిది రెండవది: చూ, ఋక్కులు; 16. ఇక్కులలోనిదినాలుగవది. (ఇక్కులు.-ఇ-ఈ-ఋ-ఌ.); 17. అక్కులలోనిది యయిదవది. (అక్కులు.-అ-ఇ-ఉ-ఋ-ఌ.); 18. ఉజ్జులలోనిది మూఁడవది. (ఉజ్జులు.- ఉ-ఋ-ఌ-ఏ-ఓ.)

ౡ.

ౡ. ఆంధ్రభాషకు వర్ణంబు లేఁబదియాఱు. అందు అచ్చులు పందొమ్మిది. ఆ అచ్చులలోనిది పదవ యక్కరము; సంస్కృతమునకు వర్ణంబులేఁబది. అందు అచ్చులు పదునాఱు ఆ అచ్చులలోనిది పదవయక్కరము; సం. వి. ౡ. పుం. (ౡః కాలః.) 1. ఊసరవెల్లి, బింబకము: చూ, సరటము; 2. కొండ: చూ, పర్వతము; 3. మేను: చూ, శరీరము; 4. అతిప్రతాతి. చూ, శుభంకరుఁడు, 5 దేవుఁడు: చూ, వేల్పు; 6 వాహ్యాళి: చూ, విహారము. 1; 7. కిన్నెర: చూ, నేత్రము. 1; 8. ఎముక: చూ, శల్యము. 1; స్త్రీ 9. కద్రువతల్లి: చూ, నాగమాత. 2; 10. ఆఁడుది: చూ, స్త్రీ; 11. తల్లి: చూ, మాత 1; పా. 12: చూ, ఋ. 22.

ఎ.

ఎ. ఆంధ్రభాషకు వర్ణంబులేఁబదియాఱు. అందు అచ్చులు పందొమ్మిది ఆ అచ్చులలోనిది పదునొకండవ యక్కరము; తెనుఁగునకు వర్ణములు ముప్పదియేను. అందు అచ్చులు పదునాలుగు. ఆ అచ్చులలోనిది యేడవయక్కరము; దే. అవ్య. 1. రూ- ఏ. ప్రశ్నమును దెలుపును. "మాతామహుండైన మనకూరుఁడున్నాఁడె." భాగ. 1, స్కం. 347: చూ, ప్రశ్నము; 2. రూ- ఏ వ్యతిరేకమును దెలుపును "ఉ. నీమగఁడంత రొక్కొ- దె మనీషులు ధర్మసురులింతతక్కువే." భార. అర. 5, ఆ. 16: చూ, వేలుపాటు; 3. ఆఁడుదగుటను దెలుపును. "రావె సుందరియేమె బోటివినవే." భాగ. 10, స్కం. పూ. 772. "సీ. కుసిగుంపులిడకేగు కొన్నయంగడిలోన మాఱు వేరములేలె మంజువాణి." చంద్రాం. 6, ఆ. 185: చూ, రూ-ఏ; 4. రూ-ఏ. మెచ్చుకొనుటను తెలుపును. "సతీజనమిట్టిదె యేజగంబులన్." భార. విరా. 1, ఆ. 295:

చూ, సెబాసు; 3. అవ్య 5. అ, రూ- ఏ మతియొకదాని లేమిని తెలుపును. "నన్నెదను జుంజేసి తేముగుద." కళా. 3, ఆ. 251: చూ, కాకేమి; 6. మఱియొకదాని కలిమిని దెలుపును. "క. దుర్యోధన నీ,ద్భోగలమె పాండవేయుల దౌర్బల్యము వాయు." (ఇక్కడనీద్భోగలమె- నీద్భోగలమొకటి మాత్రమా అని యర్థము. ఇట్టి తరస్థలములయందు నెలుంగునది.) భాగ. ఉద్యో. 3, ఆ. 328: చూ, కాకేమి; 7. మేపుకును వెలిపెడి. "వాడుడవెచిలుక్క" భాగ. అర. 5, ఆ. 280; "అల్లపెయర్జునధ్వజ విహారముగానంగ నయ్యెదుకా" భార కర్ణ. 2, ఆ. 120; "క. ఇదియొక పిన్నవాండడరియెక్కుడు మూంకలంగ్రిందం దోలెదుకా." భాగ. ద్రో. 2, ఆ. 11; "ఇదవియద్వాహిని యిదెమణికర్ణిక." కాశీ. 5, ఆ. 177; "అవె యివె పెన్ బొగల్ సెగ సె" రా. సుం, కాం. 477; వాండెభృంగీశుండు." కాశీ. 5, ఆ. 177; "వీండెకృష్ణుండు" హరి. ఉ. 2, ఆ. 136; "క. వీరెవసువులు." భార, ఉద్యో. 4, ఆ. 352: చూ, రూ- ఏ; 8. అ, తనంతట అను నర్థమును తెలుపును. "నేనడుగలేదు వాండెవచ్చి యిచ్చిపోయెను." (వా): చూ, ఏ; 9. ఎక్కువ తక్కువలను డెలుపును "ఉ. వంశమెల్లం బ్రాతమ్మగు నీదుచర్యనని ధాతపదంతియె యూనతిచ్చె స్వప్నమ్మునవచ్చి." కళా. 4, ఆ. 126; "వాండెచేయలేక పోయె నేనేమ చేయుదువా." (వా): చూ, రూ- ఏ; 10. ప్రార్థించుటను తెలుపును. రూ-ఏ: చూ, స్తోత్రము. పా. 11. వర్ణములలోనిది యొకటి. (ఎ-ఏ ఒ-ఓ లకు వక్రములని పేరు.) చూ. వక్రములు; 12. ఆంధ్రవర్ణములకుం జెప్పునప్పుడు ఎ ఒ, చే- జే చేర్పవలయును; అవ్య. 1. 3. ఏవార్థకములలోనొకటి. (ఏవార్థకములు —అ-ఆ-ఎ-ఏ.); 14. ప్రార్థనార్థకముమీంద వచ్చు వానిలోనొకటి. (ప్రార్థనార్థకముమీంద వచ్చునవి.— ఇ- ఈ- ఎ- ఏ- ఒ- ఓ అనునవి. ఉదా.— చూడుమి, వండుమీ, వండవె, వండవే, చూడవొ, చూడవో అనునవియు.) 15. ఇ- ఈ- ఎ- ఏ లంగూడిన చే జే లు తాలవ్యంబులు వానిలో నిదియొకటి: చూ, తాలవ్యములు.

ఎంక్రోచిమెంటు. ఆం. స్థలమును ఆక్రమించుకొనుట, అతిక్రమణము.

ఎంక్వైరీ. ఆం. దర్యాప్తు, వ్యవహారదర్శనము.

ఎంగిలి. దే. వి. ఉచ్ఛిష్టము; భార అను. 1, ఆ. 285; దశ. 9, ఆ. 8; "ఆ. ఎంగిలెంగిలనుచు నీనాటికిత్రోడనే । వేదములను జదువు వెఱ్ఱులార । యెంచిచూడనదియె యెంగిలిగాదకో" వేమన. 596; "ఆ ఎంగి లెంగిలందురిల వేదశాస్త్రముల్, చేదువుట్టి విప్రజనములెల్ల, నెంగిలవుట యెఱుంగి యెంగిలేకుడుతురో వేమన. 595; "ఆ. ఎంగిలంతవట్టి హితవుగానెంచక" వేమన. 594; "ఆ. ఎట్టిమంత్రమైన నెంగిలిగాకుండ" వేమన. 608: చూ, భుక్తోఝ్ఝితము.

ఎంగిలికాడు. ద్వ. వి. పనికిమాలినవాండు: చూ, నిష్ప్రయోజకుండు.

ఎంగిలిచేయి కాకికి విదల్పనివాండు. లో. ఉదా. "సీ. కసరియెంగిలిచేతం గాకికేయనివాండు, సతతాన్న దానప్రశస్తుండయ్యె, బ్రహ్మకల్పము దాక బ్రతుకాసగదకట్టు కాండస్థిరముగ విశ్వమొదలంచె" పాండు. 4, ఆ. 210.

ఎంగిలియగు. ద్వ. అ. క్రి: చూ, అంటగు. 2.

ఎంగిలివాండు. ద్వ. వి. 1: చూ, ఉచ్ఛిష్టుండు, 2. కక్కుఱితికాండు: చూ, లోభి; 3. ముండలమారి: విటుండు.

ఎంగుస. ద్వ. వి. (ఏను + కుంచెము.) అయిదు కుంచములు: రూ- ఏగుస.

ఎంగెస. దే. వి. ఒకరకము అడవిమొక్క *: చూ, వృక్షము.*

ఎంచు. దే.స.క్రి. 1. గణించు: చూ, లెక్కించు; 2. ఎన్ను, తలఁచు; "ఆ. ఎంచి యెంచి పూజ లెన్ని సేయఁగ నేమి, భక్తిలేని పూజ ఫలములేదు, కన్నపూజ సేయు కారణ మెఱుఁగుడీ, విశ్వ... వేమ." వేమన. 604: చూ, యోచించు; 3. దూఱు: చూ, నిందించు; 4. ఆక్షేపించు. "ఉ. వింతలు భూమి నేయయినవింటివె పోరులు నన్నుఁ గూర్చి నిం, దింతురొ యెంతురో." ఉ, రా 6, ఆ 193' చూ, వెక్కిరించు; 5 స్తోత్రముచేయు ప్రశంసించు, పొగడు. "మ ఫలభుక్షుల్ హతశేషులెల్లఁజని చెప్పన్ జచ్చెనే లంకకున్, గల సేనాధిపుఁ డింద్ర వహ్ని ముఖదిక్పాల ప్రభాహారకో, త్తులచే నెంచుఁ బ్రహస్తునెంచి" రామా. 8, ఆ. 60: చూ, స్తుతించు.

ఎంజినీరింగు. ఆం. యంత్రసాధకశాస్త్రము.

ఎంజోయిమెంటు. ఆం. అనుభవము

ఎంటర్ప్రినార్. ఆం. అనుసంధాయకుఁడు.

ఎంటర్ప్రయిజ్. ఆం. కార్యసాహసము.

ఎంటిటి. ఆం. సత్వము.

ఎంటొమాలజీ. ఆం. కీటకశాస్త్రము.

ఎంట్రికాయ. ద్వా. వి. కర్కాటకము: చూ, పీత.

ఎంట్రిన్సు. ఆం ప్రవేశము.

ఎంట్రిన్సుఫీ. ఆం. ప్రవేశకట్నము.

ఎంట్రిస్టు. ఆం. ఒకని పరముచేయు.

ఎంట్రి. ఆం. నమోదుచేయుట.

ఎంటుక. శే. వి. 1: చూ, ఎంట్రికాయ. (రూ-ఎండ్రిక.): చూ, పీత; వా. 2. రోమము: చూ, వెండ్రుక (వకారమును సరిగ పలుకలేని హీనజాతుల వాడుక. వెంకి-ఎంకి, వెంటు-ఎంటు, వెంటి-ఎంటి, వెండి-ఎండి, వెండ్రుక-ఎండ్రుక, వెంబడి-ఎంబడి, వెచ్చ-ఎచ్చ, వెట్టి-ఎట్టి, వెడలుపు-ఎడలుపు, వెద-ఎద, వెనుక-ఎనక, వెన్నముద్ద-ఎన్నముద్ద, వెఱ్ఱి-ఎఱ్ఱి, వెల-ఎల, వెల్ల-ఎల్ల, వెళ్లు-ఎళ్లు ఇత్యాదులు భద్రాచలము, రంప, చోడవరములలో హెచ్చుగ వినఁబడును)

ఎండ. దే. వి. 1 ఆతపము "ఆ. ఎండ నీడ చేంద మెఱుఁగనేర్చిన గొఱ్ఱె, యెండు నెల్లకాల మూర్వి మీఁదఁ, దిండిపోతువలెనె తెలియంగ జ్ఞానంబు." వేమన. 619: చూ, వెలుఁగు. 3. (ఎకారము పలికిన నీచమనితలఁచి హీనజాతులవారు పట్టుపట్టి ఇట్టి పదములను వకారముగపూర్చుట మేలనితలఁచి—ఎండ-వెండ, ఎగతాళి-వెగతాళి, ఎచేటు-వచేటు, ఎత్తు-వెత్తు, ఎద్దు-వెద్దు, ఎఱక-వెఱక, ఎలక-వెలక అని భద్రాచలము, రంప, చోడవరము ప్రాంతములలో హెచ్చుగ పలుకుదురు) 2. ఉష్ణము చూ, వేఁడిమి.

ఎండఁగట్టు దే స. క్రి (ఎండన్ + కట్టు.) ఆఱగట్టు. "ముంగిట గుడ్డను ఎండఁగట్టుము." చూ, ఎండవేయు.

ఎండఁగొట్టు. దే స. క్రి. (ఎండన్ + కొట్టు.): చూ, ఎండఁజేయు. "నీళ్లుచల్లక ఆపైరును ఎండఁగొట్టినాఁడు."

ఎండఁజేయు. దే. స. క్రి. (ఎండన్ + చేయు.) —పై.—

ఎండఁబెట్టు. దే. స. క్రి (ఎండన్ + పెట్టు.): చూ, ఎండవేయు. "వరుగు లెండఁబెట్టుము."

ఎండకన్ను. గ్రా. కష్టములు. "ఎండకన్నును నీడకన్నెఱుఁగకున్న పుట్టుభోగికి." సారంగధర చరిత్ర.

ఎండకారు. ద్వ. వి. గ్రీష్మఋతువు: చూ, మాసద్వయము.

ఎండచాటుపుట్టువు. ద్వ. వి. గొడుగు: చూ, ఛత్రము.

ఎండదొర. ద్వ. వి సూర్యుడు. "గీ. విపుల ఖర కర ధీతి నవ్విపినసీమ, యండగాని యెండదొరఁ బోరికరయఁబిలుచు, వీఁక ఘూక మహార్భ టుల్ వెలయఁ జిమ, కైనఁ దూఱంగరాని యశ్వాసనధిప." శేష. 2, ఆ. (ఇట్లు ఎండ కేఁడు లోనగునవి.): చూ, సూర్యుఁడు.

ఎండమఱువు. ద్వ.వి: చూ, ఎండచాటుపుట్టువు.

ఎండమావులు దే. వి. బ. మిట్టమధ్యాహ్న వేళ బయళ్లయందు నీటివలెఁ దోఁచెడి సూర్యకిరణ ములు. మరీచిక. "తే. ఎండమావులుచాడ్పగు నీజగంబు, లందు బరమాత్మయందును దండి గాను." వేమన. 621: చూ, మృగతృష్ణ. (మైరేజి.)

ఎండవేయు. దే. స. క్రి. 1: చూ, ఎండఁబెట్టు: 2. (బట్ట) ఆఱవేయు: ఆఱఁగట్టు, ఆఱవేయు, ఎండఁగట్టు.

ఎండాకు. దే. వి. (ఎండు + ఆకు) ఎండిపోయిన ఆకు: చూ, సొరుగాకు.

ఎండార్సరు. ఆం. అన్యపరము చేయువాఁడు.

ఎండార్సీ. ఆం. పత్రము వెనుకపీఠీన వ్రాయఁ బడిన చిరునామాదారు; పత్రము పుచ్చుకొను వాఁడు.

ఎండార్సుమెంటు. ఆం. పత్రము వెనుకపీఠీన వ్రాయు వ్రాఁత లేక పత్రముపైన వ్రాయు లిఖితసూచన; బరాతములు పోమిసోట్లు మున్న గునవి ఇతరులపరముగా వసూలిమ్మని వ్రాయు "వినిమయసూచన." బరాతపువ్రాత; బదలా యింపు సూచన.

ఎండు. దే. అ. క్రి. 1. తడియాఱు. "తడిగుడ్డ యెండెను" "పచ్చని యాకు యెండెను" "నీళ్ళచెఱువు యెండెను." చూ, ఙిడుకు. 2. తపించు. "ఎండలో యెండుచున్నాఁడు.": చూ, సంతాపించు; 3. అడుగంటు. "అది అన్నములేక ఎండుచున్నది.": చూ, శోషించు.

ఎండుకాయలు. పా. చిక్కుడు, ఉలవ, పిల్లిపీఁచర, బెండ, బీర, ప్రత్తి, ఆముదము మొ॥ కాయలు యెండినప్పుడనేక విధములుగాఁజీలు చున్నవి. ఉలవ మొ॥ కాయధాన్యములలో గది యొక్కటేయుండుటను బట్టి నిలువుగా చీలి రెండు బ్రద్దలగుచున్నవి. వీటికి ద్వివిదా రణపుటక ఫలమని పేరు. లెగుమ్ (జిక్లైదు) మొదలైనవి ఒక్కగదిని కలిగియుండి యొక వైపున పగులును. అట్టివానికి ఏకవిదారణ పుటకఫలములని పేరు. ఫాలికల్ (బెండకాయ) వంటి వనేకగదులను గలిగి యనేకవిధములు గా పగులును. వాటికి బహువిదారణ పుటక ఫలములని పేరు (చూ, ఏకవిదారణ పుటక ఫలము, ద్వివిదారణ పుటకఫలము, బహువిదా రణ పుటకఫలము.)

ఎండుగడ్డి. దే. వి. పచ్చిలేకుండఁగ ఆరినగడ్డి: చూ, వట్టిగడ్డి (వ్యతి-పచ్చిగడ్డి.)

ఎండుగులు. దే. వి. ఎండఁబోసిన ధాన్యము. రూ- ఎండువులు. "చ. కలమపు టెండు గుల్ దఱిపడకన్యలు ముంగిటఁగాచుకుండి." ఆము. 1, ఆ. 75: చూ, ధాన్యము.

ఎండుతెవులు. దే. వి. బ. దేహములోని మాంసా దులు తగ్గి కృశించెడి రోగము : చూ, రోగము. 1.

ఎండుపుఁదట్టు. దే. వి. (ఎండు + తట్టు.) ప్రసే కము, ఏదేని యెండఁబెట్టుటకు వెదురుబద్ద లులోనగు వానిచేత నల్లినతట్టు, డాఁగర:చూ, ప్యోనము.

ఎండువులు. దే. వి. బః చూ, రూ-ఎండుగులు.

ఎండోకార్డియమ్. ఆం. గుండెకాయ లోపలి పొర.
ఎండోకార్పు. ఆం. టెంక.
ఎండోడెరమ్. ఆం. అంతశ్చర్మము.
ఎండోడెర్మిస్. ఆం. —పై—
ఎండోమెంటు. ఆం. దేవాదాయము, ధర్మాదాయము, ధర్మార్పణము.
ఎండోమెంటు పాలసీ. ఆం. కొన్నాళ్ళవఱకు మాత్రమె పీ మియముల కిస్తీలను చెల్లించేవల సిన పద్ధతిగఁ భీమాపట్టా. నిర్ణీత కాలమైన తరువాత పటాదాఖలా మొత్తము తీసికొనవచ్చును. లేక వడ్డీకి నిలవ యుంచేవచ్చును.
ఎండోమెంటుబోర్డు. ఆం. దేవాదాయపు ఆఫీసు.
ఎండోస్కోప్. ఆం. మూత్రకయాది పరీక్షా సాధనము.
ఎండోస్పెరమ్. ఆం. అంకురచ్ఛదము.
ఎండ్రకాయ. దే. వి. కర్కటకము. "గీ. ఎండ్రయన నెండ్రికయనంగ నెండ్రకాయ, యనఁగఁ గర్కటాభిధ యలరుచుండు." ఆం,భా.ప్ర. వారి 160: చూ, పీత.
ఎండ్రి. పై. వి.—పై.—
ఎండ్రిక. పై. వి.—పై.—
ఎండ్రిమెక్కు—మెకము. ద్వ. వి. జంబుకము: చూ, నక్క.
ఎండ్రిమేఁతరి. ద్వ వి.—పై.—
ఎంత. ద్వ. స. (ఏ + అంత.) 1. ఏకొలఁది. "ఎంతకాలము."; 2. ఏయుద్దేశ్య కొలఁది. "గీ. ఇతనిఁజూచి మీకు నెంతమోహముగల, దంతకంటె మాకునధికమైన, మోహరసము మీరి పొంచియున్నది" వి, పు. 7, ఆ. 100 (చూ, ఇంత.) (యును, ఏని, ఓఅనునవి వెనుకఁజేరునపుడు దీనికి అంత్యముఅను నర్థము కలుగుచున్నది. యువర్ణమునకు వికల్పముగ లోపమగు. "క్షీ. ఎంతయుసంయమవంతుడు సహదేవుఁడధ్యాత్మ విద్యనారాధ్యుడెంత, వనఘుండుధౌమ్యుండు." భార. సభా. 2, ఆ. 282. మొ. "నీకంతే నితఁడాప్తుఁడో" కళా. 3, ఆ. 88 "ఎంతోసంతోసంబున."); అవ్య. 3. ఏపదార్థము, ఎంతపర్యంతము: ఎంతదనుక- రూ- ఎందాఁక.
ఎంతయూఁదినను సోలనిండదు. లో. కష్టమంత యు వ్యర్థము.
ఎంథిమెమ్. ఆం (తర్కశాస్త్రములో) పూర్వ సిద్ధాంతములు రెండింటిలో నొకటి చెప్పకుండుట.
ఎందనుక. ద్వ. ద్రి. (ఎంత + దనుక.) రూ-ఎందాఁక
ఎందఱు. ద్వ. స. (ఎంత + వాఁడు.) (ఎంత శబ్దమునకు మహన్మహత్యర్థక బహువచనరూపము.) ఎంతసంఖ్యగలవారు (దీనికి ఏనుశబ్దము వెనుకఁజేరునపుడు అనేకులనెడి యర్థముకలుగుచున్నది. "క. కడకంటఁగరుడ నొడమఁగఁ, బడతులు తన్నందఱోని బరివేష్టింపన్." పీర. 2, ఆ. 190. ఇకారము లోపింపఁగా ఎందఱోన్. "హాగ్గడి కత్తె లెందఱోఁగోరి భజింప." కళా. 2, ఆ. 69; "క.ఎందఱు కాంతలఁగాంచిన, నెందఱుముద్దియల యొదుటనెసఁగంగనిన." వేమన. 689.
ఎందాఁక. ద్వ. ద్రి. (ఎంత + దనుక.): చూ, రూ- ఎందనుక. "క ఎందాఁక మనసునిల్పిన, నందాఁకనుఁ బూర్ణసుఖమె." వేమన. 641.
ఎందు. దే. ద్రి. ఎక్కడ: చూ, యత్ర. 1.
ఎందులకు. దే. ద్రి. 1. ఏహేతుకి. "క. ఎందుండిరేఁమిపనికై యొందులకేగెదవు." భార.శాం. 3, ఆ. 79: చూ, యత్ర. 1; 2. దేనికి. "వ. ఇదియేమి యొందులకంబోయెదవు." భార. అర. 2, ఆ. 57: చూ, దేనికి.

ఎందువలన. దే. ద్రి. కారణము, యతః: చూ, హేతువు. (రూ-ఎందువల్ల)

ఎంపీరియన్. ఆం. తేజోమండలము.

ఎంపిరికల్ ఫార్ములా. ఆం. పామరసూత్రము.

ఎంబన్న. దే. విణ. (ఎంబె+అన్న.) అంబేద: చూ, నిష్ప్రయోజకుడు.

ఎంబార్గో. ఆం. దిగుమతినిషేధము.

ఎంబాసిడర్. ఆం. రాయబారి, దూత.

ఎంబెరుమతము. పా. ఒకానొక వైష్ణవమతము. "ఆ. ఎంబెరుమతమందు నెసఁగి మాంసముఁ దిని." వేమన. 673.

ఎంబెతికము. దే. వి. తత్త్వజ్ఞాన దుఃఖేర్ష్యాదుల చేతఁ గలిగెడు హేయత్వబుద్ధి. రూ- ఎబ్బెరికము: చూ, రోఁత. 2.

ఎంబెతికి. దే వి.—పై.—

ఎంబ్రియో. ఆం. (గర్భమందలి) పిండము, అంకురము.

ఎంబ్రియాలజీ. ఆం. పిండోత్పత్తి. వృద్ధులశాస్త్రము.

ఎఁడు. దే. అప. పరిమాణార్థకము. "క. నీనుడువులకే నడుగెండైనను దాఁటునని సత్యమాడెను." రుక్మాం. 5, ఆ. 91.

ఎఁబెట్టు. దే. వి. ఎడఁబెట్టు. బారిముద్రి: చూ, లోహము. 1.

ఎకతాళి. దే. వి. రూ-ఎగతాళి: చూ, పరిహాసము.

ఎకదాటు. దే. అ. క్రి. అతిశయించు. "నిట్టూర్పగదాటుగా." ఆము. 5, ఆ చూ, ముమ్మరించు.

ఎకనమిక్ క్రైసిస్సు. ఆం. ఆర్థికోత్పాతము.

ఎకనమిక్ గూడ్సు. ఆం. ఆస్తి, సొత్తు.

ఎకనమిక్ లా. ఆం. ఆర్థికన్యాయము.

ఎకనమిక్ నేషనల్ లైఫ్. ఆం. జాతీయార్థిక జీవనము.

ఎకనమిక్సు. ఆం. అర్థశాస్త్రము, ఆర్థికశాస్త్రము

ఎకరము. దే. వి. భూమికొలుచుటకు చైను ఉపయోగింపఁబడును. ఒకచైను నూఱు సమభాగములుగ భాగింపఁబడును. అట్టి ఒక్కొక్క భాగమునకు లింకుఅని పేరు. (1) 22=1చైను; 100 లింకులు= 1 చైను; 220 గ. లేక 10 చైనులు= 1 ఫర్లాంగు; 1760 గ. లేక 80 చైనులు= 1 మైలు; (2) 144 చ. అం= 1 చ. అడుగు; 9 చ. అ= 1 చ. గ; 30 1/4 చ గ= 1 చ. పోలు; 40 చ. పో = 1 రూడ్డు; 4 రూడ్లు లేక 4,840 చ గ= 1 ఎకరము. (3) 22 × 22= 484 చ. గ=1చ. చైను; 10 చ. చై= 1 ఎకరము; 640 ఎ= 1 చ. మైలు; 1 చ. చైను= 100 × 100= చ. లింకులు; 10 చ. చైన్లు= (10 × 100 × 100) చ. లింకులు= 100,000 చ లింకులు (పదిచదరపుచైనులు= 1 ఎకరము; 1/8 పుట్టి= ఎకరము.). ఎకరా

ఎకరా. దే. వి 1. —పై.—(వా); 2. నగరతల వాకిలి చావడి: చూ, వాకారము; 3.ఏనుఁగును గట్టు పెంగసాల. "మహాప్రసిద్ధర, ఎకరాలకు మందువాసాహిణముల గల భద్రభసందోహవాహ; శ్రీకరంబుంగొంచుఁ దత్త్రిభువులు వనుపన్" స్వా. 1, ఆ. 40: చూ, సజ్జోరము.

ఎకరారు. దే. వి. ఒప్పుకొనుట, ఒప్పుదల."వాని బాకీని యిచ్చెదనని నాయెదుట యొకరారు అయినాఁడు.": చూ, సమ్మతి. 1.

ఎకసకియము. దే. వి. 1. రూ- ఎకసక్కెము, హాసము: చూ, వంచన; 2. రూ- ఎకసకెము, వికటపుమాట, వేళాకోళము. కాశీ. 2, ఆ 146: చూ, పరిహాసము; 3. రూ-ఎకసకెము అవమానము:చూ, బన్నము. 2; విణ. 4. రూ-ఎకసకెము. వికటము, మిక్కిలి వంకరదైనది

(మాట): చూ, వంకర; 5. రూ- ఎకసకెము. ఎగతాళియైనది: చూ, పరిహాసము.

ఎకసకెము. దే. వి. —వై.— (రూ-ఎకసక్కె-ము.) (వికటమునకు.— "సీ. జడలల్లి చొల్లి యంబిడి యకసకెముగా బాలేందుకళలంబు పదిలపఱచు" కాశీ. 2, ఆ. 146.)

ఎక్కసక్కియము. దే. వి.—వై.—(రూ-ఎకసక్కెము.)

ఎకసక్కెము. దే. వి: చూ, రూ- ఎకసక్కియము—వై.— (వంచన —"ద్వి. అకట తొలిఁ జిక్కనటుల మాటాడి, రెుకసక్కెము రెుునర్చి యిచటనిల్వకయె, యిప్పుడొగిఁ జనియె నయ్యిందీవరాక్షి." విష్ణు. ఉ. 4, ఆ, వికటపుమాట.—"గీ. జముని నాలికతో నెకసక్కె-మాడఁ, దమకపడకు క్రొత్తపైఁడి మోళము కటారి." వై. 6, ఆ. 94. అవమానము —"చ. మునిపతివచ్చి ఘ్రాణోసఁగి మోదముతోడ భవత్ప్రియాంగనన్, వినుతి రెుునర్పఁగా విని నవీనుల మాచేవిగాని మాటలన్, వినవలెనన్ గదా యిపుడు నీవిటవచ్చుట పారిజాతప్రసనఁ బ్రకటించినాకు నెకసక్కెము చేయనకాదె చెప్పుమా. క. మానంబె తొడవుసతులకు ... మానరహితమయిన బ్రిదుకుమానిని కేలా." పా. 1, ఆ. 128; విశ. వికటము.— "ఉ. చేక్కరవింటి రాజరెుుక సక్కెమదేమని కూర్చుకొంటి వ్యన్మక్క." విజ. 6, ఆ. 45. (దీనికిని రూపాంతరములకును పరిహాస మర్థమని కొందఱు చెప్పుచున్నందున నటులఁజూపఁబడియెను. కాని కవుల ప్రయోగసరణిని బట్టి అదినిర్ధారణ చేశఁగూడలేదు.)

ఎకసెకియము. దే. వి. —వై— (రూ- ఎకసెకెము.)

ఎకసెకెము. దే. వి. —వై.—(రూ- ఎకసెక్కెము.)

ఎకసెక్కియము. దే. వి.—వై.— (రూ- ఎకసెక్కెము)

ఎకసెక్కెము దే వి. రూ- ఎకసెక్కియము. —వై.—(వికటపుమాట.— "చ. బొమలెగపైచి కన్గొనుచుఁ బొందుగఁ గన్గొనిపేరుగుప్పిచ్చి కొం, చెముగ హసించి రెుుక్కరెుుకసెక్కెమటాడి యయారనీకు గంధముకడు నందమాని ముదంబునఁక్కిలి గిఁటియిట్లు నె. య్యమెసఁగఁ బల్కరించెనలినాక్షుల నందఱ నన్నిభంగులన్." వసు. 1, ఆ. 62)

ఎకాడమీ ఆం. పరిషత్తు.

ఎకానమీ. ఆం. మితవ్యయము, పొదుపు

ఎకాయకీ హిం. క్రి. విశ. ఎక్కడను నిలువకనే (అతివేగముగా.) "ఎకాయకీని వచ్చినాను." తెనుఁగున గోదావరిమండలమున వాడెదరు.)

ఎకిమీఁడు. దే వి. అధిపతి: చూ, ప్రభువు 2.

ఎకిరింత. దే. వి. 1. రూ-ఎక్కిరింత, ఎక్కుఁదగిన యేనుఁగులోనగునది. "సీ. రేవెలుంగును దాల్చుదేవేరియగు దుర్గ కెకిరింతయై మించు మెకముదక్క." రామా. 2, ఆ. 58: చూ, వాహనము; 2 రూ- ఎక్కిరింత, ఎగతాళి: చూ, పరిహాసము.

ఎక్కటి. వై వి. 1. శూరుఁడు, ఉత్కృష్టుని యా: చూ, హంవీరుఁడు 2; విశ. 3.=ఏకాకి. అసహాయుఁడు. "ఉ. భీముఁడా, నెక్కటిడాఁకెదిక్కరిసహింపక సింహముదాఁకునట్టులు." భార. అర. 4, ఆ. 12: చూ, ఒంటరీఁడు 3; స. ఏ. 3 = ఏకః ఒకటి. "సీ. రేవెలుంగును దాల్చు దేవేరియగు దుర్గ కెకిరింతయై మించు మెకముదక్క. లక్ష్మి. 2, ఆ. 8: చూ, వంచి; వి 4. అసహాయము. ఎక్కటికయ్యము." మొ; భాగ. ఉద్యో. 2, ఆ. 52: చూ, దిక్కుమాలినతనము.

ఎక్కటికయ్యము. ద్వ. వి. ద్వంద్వయుద్ధము, దండపోరు: చూ, యుద్ధము.

ఎక్కటిబవరము. ద్వ. వి. అసహాయయుద్ధము, ఒంటిపోట్లాట: చూ, యుద్ధము.

ఎక్కటీఁడు. వై. వి. అసహాయుడైన బంటు. "సీ. ఇగురుకైజీతపుటెక్కటీలకు గుజ్జుప అత్రు మామిడి కట్టుఁబడిగఁజేసి." చంద్రా. 4. ఆ. 84: చూ, ఒంటరీఁడు. 2. (స్వార్థమున ఈఁడు.)

ఎక్కడ. దే వి. ఏ. (ఏ + కడ.) 1 ఏచోటు: చూ, యత్ర. 1. (అక్కడ, ఇక్కడ, ఎక్కడ శబ్దముల కడపటువృత్తియందు ఇకారము వచ్చుటచేత అవి వేఱువేఱుశబ్దములుగా గ్రహింపఁబడిరెను. ఎక్కడివార్త ఇక్కడివార్త, అక్కడివార్త. మొ.)

ఎక్కము దే. వి. 1. మడికిఁజొట్టు నేర్పఱచిన చిన్నకట్ట, గనిమ: చూ, సేతువు. 1; వై. స. ఏ. 2. ఒకటి: చూ, వంది.

ఎక్కములు. వై స. బ రూ- ఎక్కాలు. (పెంచుకు లెక్కసంబంధమయినదియు, భాగహారసంబంధమైనదియు ఎక్కమనిపించుకొనును. ఎక్కములో సంబంధములేని మానము సృష్టియందులేదు.): చూ, గుణకహారపథకము.

ఎక్కలి. దే. వి. ప్రవాహవేగముచే కొట్టుకొని వచ్చి కమ్ముకొనిన యిసుక: చూ, మేట

ఎక్కసకియము. దే వి: చూ, రూ-ఎక్కసక్కె ము. (రూ-ఎకసకియము.)

ఎక్కసకము. దే. వి -వై -(రూ-ఎకసక్కెము)

ఎక్కసక్కియము. దే. వి —వై —(రూ-ఎకసక్కెము.)

ఎక్కసక్కెము. దే. వి.—వై.—(రూ-ఎకసకము.) (వికటపుమాట —"సీ. నిక్కువీనుల తోడ, నెక్కసక్కెములాడు: కరణినున్నవి [illegible] ఘనఘనములు." ప్రా. [illegible], ఆ. [illegible].

ఎక్కసెకియము. దే వి —వై.—(రూ-ఎక్కసెకము.)

ఎక్కసెకము. దే. వి. —వై— (రూ-ఎక్కసెక్కెము.)

ఎక్కసెక్కియము. దే. వి. -వై.- (రూ. ఎక్కసెక్కెము.)

ఎక్కసెక్కెము. దే. వి.—వై —(రూ-ఎక్కసెక్కియము.)

ఎక్కాడు. దే. స. క్రి. (ఎక్కు + ఆడు.) పురికొలుపు. "ఎ, గీ. పులి పేదవడినఁ బసుల, వాండ్రె యెక్కాడిరనుకత వచ్చెనాడు." ఉ, హరి. 4, ఆ. 108: చూ, ప్రేరేపించు.

ఎక్కిడు. దే. స. క్రి నారిగలదానిగాఁజేయు. "చ. కడువడి సత్యసేన తురగంబులఁగూల్చి శరాసనంబుఁ జక్కడిచిన నొండు తేరికి రయంబు మెయిం జని యన్యచాపమె, క్కిడుటయు నక్కుమారుని కితేషు యుగంబున నొంచినొంచె" భార. శల్య. 1, ఆ. 140: చూ, మోపెట్టు.

ఎక్కిరింత. దే. వి: చూ, రూ-ఎకిరింత

ఎక్కిరింతమెకము. ద్వ. వి. కోఁతి: చూ, వానరము.

ఎక్కిలి. వై. వి.=హిక్కా. దప్పి మొదలగువానిచేఁ గలుగు తెవులు: చూ, హిక్క. 1.

ఎక్కు. దే. వి. వింటినారి. "చ. దైవమే, మనఁగల దట్లకోకయని యాత్మ నలందురి మంద చేష్టుఁడై. వ. ఎక్కుడించినఁ బాండవాగ్రజుండు." భార. విరా. 1, ఆ. 169: చూ, మౌర్వి. 1; అ. క్రి. 2. అతిశయించు. "ఉ. ఎక్కలుసించి కంఠమున సేతులు వాపి శిరంబువ్రచ్చి చే, దుక్కువఁ గ్రించ చందమగు కొద్దుగలంగఁగఁజేసి భీష్ముఁడే, దిక్కునఁదానరైు దిశలు దీటుకొనఁగ శరకోటి [illegible]

సేయఁగఁ గ్రీడి కృష్ణుతోఁడ." భార. భీష్మ. 2, ఆ. 80: చూ, ముమ్మరించు; 3. ఇష్టమగు. "చ. అధ్వరకర్మములెల్లనీదు సెమ్మనమునకెక్కఁ జేయుదుము." భార. అశ్వ. 3, ఆ. 218: చూ, సంధించు. 2; 4. జేతపడు, "క. దిన మొక్కొక్కటి యెక్కఁగ, వనజాక్షుం డుపవసించి వత్సరమెల్లం, జనఁగా నొక్కొకయది యె, క్కనుపాసంబుండి యశేషకర్మము నడపున్." ఉ, హరి. 2, ఆ. 166: చూ, సిద్ధించు; 5. తీఁగెపాఁకు: చూ, పాకు. 31, స. క్రి. 6 అధిరోహించు, బ్రొమ్మతో జరగు: చూ, పాఁకు 4.

ఎక్కుడగు. దే. అ. క్రి: చూ, ఉద్దండించు. 1.

ఎక్కుడించు. దే. స. క్రి. హెచ్చునట్లుఁ జేయు. "గీ. వర్ణములు నాశ్రమంబులు వసుమతిళ, కలియుగంబునఁ గత్తరఁగలసిపోవుఁ గాన ధర్మంబు రూపయి కానరాదొ, కింత కలిగిన నది ఫలంబెక్కుడించు." హరి. ఉ. 9, ఆ. 87: చూ, హెచ్చించు.

ఎక్కుడు. దే వి. 1. ఎక్కిరింత (ఎక్కఁదగిన యేనుఁగు లోనగునది.) "ఎక్కుడివారొకో గరుడుఁడెక్కుడుగాఁ గలవాఁడు," ఉ, హరి. 6, ఆ. 31: చూ, వాహనము; 2. ఆరోహణము. "ద్వి. మెలఁతకు నెక్కుడల్లన నేర్పుచు." రా. అర, కాం. 180: చూ, పాఁకుడు. 1; 3. వింటినారి. "అతఁడొండొక బాణాసన మెక్కుడుపెట్టి." విక్రి 6, ఆ. 27: చూ, మౌర్వి. 1; 4. అతిశయము: చూ, హెచ్చు. 1; విణ 4. ఉత్కృష్టము. "వీరపోటెక్కుడు వారు లోకులకు." ఉ, హరి. 6. ఆ. 37: చూ, శ్రేష్ఠ్యము; 5. అధికము. "రూపెక్కుడు." "ఎక్కుడువేగము,": చూ, హేరాళము.

ఎక్కుడుఁదీఁగె ద్వ. వి. జ్యోతిష్మతి, అగ్నిభాస *: చూ, మానేరు.

ఎక్కుడుపెట్టు దే. స. క్రి. నారిగలదానిగాఁ జేయు. "అతఁడొండొక బాణాసన మెక్కుడు పెట్టి." విక్రి. 6, ఆ. 27: చూ, మోపెట్టు.

ఎక్కుడుమెకము. ద్వ.వి. ఏనుఁగు చూ, హస్తి.

ఎక్కుపెట్టు. దే. స. క్రి. రూ-ఎక్కువెట్టు. "తే. ఒక్క విల్లెక్కువెట్టంగ నుఱక వెసకి, ఖండి పటుమార్గణంబులఁ గడఁగి యేయ నతఁడు మిసిమింతుఁడును గామి కల్లనవ్వి, పఱపెఁదన యమ్ములతనిపై ఫల్గునుండు." భార భీష్మ. 3, ఆ. 398; వ. ఇవ్విధంబున సన్నద్ధుండై... గాండీవంబుఁ బుచ్చికొని యెక్కువెట్టి ముష్టి నలవరించి గుణధ్వనిసేసిన." భాగ. విరా: 4. ఆ. 168: చూ, మోపెట్టు.

ఎక్కులు. దే. వి. డీకు: చూ, ప్రేరేపణ

ఎక్కులుపెట్టు. దే స. క్రి. ఎక్కాడు. "ఉ. ఎగ్గులుచూపి చంపుమని యెక్కులు పెట్టినవారి పల్కులే, లగ్గుగ నాత్మలోపలఁ దలంచి వివేకములేకయుట్టి నీ, కగ్గలమైన దండమనయంబునఁ జేసితి." దశ. 8, ఆ. 46: చూ, ప్రేరేపించు.

ఎక్కువ. దే. వి. 1. ఆధిక్యము, అతిశయము. "క. అనుపమతత్పురనారీ, జనులకు నచ్చేరల కంగ సౌందర్యమునం, గనఁబడ దెక్కువ తక్కువ, కనుఱెప్పల యందకాని గణుతింపంగన్." కవిక. 1, అ: చూ, హెచ్చు: 1; విణ. 2. అధికము. "ఉ. నీమగఁడంతయెక్కువె మనీషలఁ భూసురులింత తక్కువే." "ఎక్కుడు" అనిపాఠాంతరము;"వ. ఇది మనముహోమాంబు నంగానమినొండె వారు లోభంబున వచ్చుట కొండెనగుంగావున నెక్కువ దక్షిణలు నిరూపించి భీష్ములం దీని నిశ్చయింపవలయు." భార.

విరా. 4, ఆ. 185: చూ, హేరాళము; 3. ఉత్కృష్టము: చూ, శ్రేష్ఠము.

ఎక్కువెట్టు. దే. స. క్రి: చూ, రూ-ఎక్కుపెట్టు.

ఎక్కుడువాఁడు. దే. వి. ఆరోహకుఁడు: చూ, ప్రాఁకుడువాఁడు.

ఎక్ఛేంజి. ఆం. మారకము; వినిమయము; పరివర్తనము; వివిధదేశముల ద్రవ్యముల మారకము; మారకపుబజారు

ఎక్ఛేంజిఏబిలిటీ. ఆం వినిమయసాధ్యత.

ఎక్ఛేంజిగుడ్సు. ఆం. అపమిత్యకములు. ఒక వస్తువుమయిచ్చి దానికిమారుగా పుచ్చుకొన్న మఱియొక వస్తువు.

ఎక్ఛేంజిరేటు. ఆం. మారకపుధర.

ఎక్ఛేంజిస్టాండర్డు. ఆం. మారకపుప్రమాణము.

ఎక్సరుసైజు. ఆం. శరీరవ్యాయామము.

ఎక్స్ఛెకరు. ఆం. ప్రభుత్వకోశము, బొక్కసము.

ఎక్సైజు. ఆం. అబ్కారీ, తీరువ. సుంకము, పన్ను.

ఎక్స్క్లూషన్. ఆం. బహిష్కారము.

ఎక్స్ కమ్యూనికేషన్. ఆం. ఆంక్ష.

ఎక్స్పార్టి. ఆం. పరోక్షముగా.

ఎక్స్పెన్సెస్. ఆం. ఖర్చులు

ఎక్స్పెరిమెంటు. ఆం. తార్కాణము చూపుట; నూతనప్రయత్నము.

ఎక్స్ప్రెస్. ఆం. మెయిలుతో సమముగఁబోవు పొగబండి.

ఎక్స్ప్లనేషన్. ఆం సమాధానము.

ఎక్స్కటాలజీ. ఆం. పరలోకశాస్త్రము; ప్రళయశాస్త్రము.

ఎక్స్పల్షన్. ఆం. నిషేధము, అపకారము.

ఎగ. దే. దే. అవ్య. ఎగువశబ్దమునకు వృత్తియందు ఆదేశముగా వచ్చిన రూపము. (చూ, దిగ.) వృత్తియందిది అర్థభేదము నిచ్చుచున్నది. ఎగఁగొట్టు, ఎగఁగ్రోలు, ఎగఁజిల్లు, ఎగఁజిమ్ము, ఎగఁజేపు, ఎగఁదన్ను, ఎగఁబట్టు. ఎగఁబాఱు, ఎగఁబోత, ఎగఁబోయు, ఎగఁబ్రాఁకు, ఎగదువ్వు, ఎగనూఁదు. ఎగనెత్తు, ఎగరోఁజు, ఎగవిడుచు, ఎగవేయు, ఎగవైచు ఇత్యాదులు)

ఎగఊపిరి. ద్వ. వి. ఉచ్ఛ్వాసము: చూ, శ్వాసము (చూ, వాయువు.) (చూ, ఊపిరి.)

ఎగఁగొట్టు. దే. స. క్రి. ఎగురఁజేయు. "సీ. వీచి తన్నెగఁగొట్టు వెక్కసంబగు సుడిగాలి రక్కసుమీఁదలాగియూఁగి." చమ. 1, ఆ. 32: ఎగురఁజేయు.

ఎగఁగ్రోలు. దే. స క్రి. పీల్చు. "క. బలిమి నొక్కటి నోరఁ, సలిలంబెగఁగ్రోలుచుండఁ జనిరాచెలువల్, నలువురుఁదద్వదనములో, పలి కాసలిలంబు వెంటఁ బార్థివతిలకా." కాశ 6, ఆ. 109: చూ, పీలుచు.

ఎగఁజిల్లు. దే స క్రి. మీఁదికిఁజిల్లు. "చ. నెలఁతలు బంతిగట్టుకొని నీరెగఁజల్లఁ దదీయ మంజులాంబు, జలకలితోదకంబెగయు జాడ నతింపఁగనయ్యె." వసు. 3, ఆ 151: పైకిఁజల్లు

ఎగఁజిమ్ముట. దే. వి. చూ, ఉత్క్షేపము. 2 –

ఎగఁజేపు. దే. అ. క్రి పొదుగునందలి పాలు పైకితెచ్చు, క్రిందకు పడకుండునట్లుఁ జేయు. "ఆవు ఎగఁజేపినది."

ఎగఁదన్ను. దే. అ. క్రి. ఎగువకుఁదన్ను. "పాఁడి యావు ఎగఁదన్నినది."

ఎగఁబట్టు దే. స. క్రి. ఎత్తిపట్టు. "చ. కలముల నెత్తరాక యధికంబుగ వ్రేఁగయియున్న దేవుఁగ్రి, మ్మఱఁ బెనుఁగొఁగిటం బెనఁచి మాటికిమాటికిఁ బట్టిరెత్తిరన్, బరువయితోఁచె నంతనెగఁబట్టు సమర్థుఁడుఁగాక" శివ. 5, ఆ: చూ, ఎత్తిపెట్టు.

ఎగఁబాఱు. దే. అ. క్రి. ఎగువకుఁబాఱు.

ఎగఁబోఁత. దే. వి. 1. ఎగువకు వ్యాపించుట. "వానికి చెమట ఎగఁబోఁత దిగఁబోఁతలుగా నున్నది."; 2. దుర్బోధనచేయుట

ఎగఁబోయు. దే. అ. క్రి. 1. దుర్బోధనచేయు. "చ. దయనృపపర్వ పుత్త్రియెడఁ దద్దయు నంచి యయాతిభార్గవ, ప్రియసుత నాదరింపక చరింపయదుండది చూచి తల్లి కిం, తయు నెఁబోసి గోదమెదఁ దార్కొనఁజేసిన." ఉ, రా. 6, ఆ. 397; స. క్రి. 2 పొడగా తెలియఁజేయు. "సీ. మధురదంబెగఁబోసె మాకందమాలికా క్రీడానుషంగి భృంగీరవంబు." స్వా. 6, ఆ. 29: చూ, సూచించు

ఎగఁబ్రాఁకు దే. అ. క్రి. పైకిఁబ్రాఁకు. "ద్వి. ఆచేలంబు పైకి గుండసకి చెట్టనక, కిచకిచధ్వనులతోఁ గిచకొట్టుకొనుచు, నెగఁబ్రాఁకి యెక్కుచో." రా. కిష్కిం, కాం. 199: చూ, మీఁదికిఁబ్రాఁకు.

ఎగఊపిరి. దే. వి. ఊర్ధ్వశ్వాసము: చూ, శ్వాసము.

ఎగచు. దే. ప్రే. ఎగయఁజేయు. "ఆ. వీరసేన సుతుఁడు వీరుండు హంసల, నడబెడంగుఁ జూచి నగుచువాని, నెగచియెగచి యందు నెగయకుండఁ జొక్క, హంసఁబట్టుకొనియె నతిరయమున." భార. అర. 2, ఆ. 12: చూ, ఎగయు. (ఇది పోగచువంటిది) రూ- ఎగుచు - ఎవుచు; 2. తఱుము. "విహంగమనం డెగచన్." నిర్వ. 8, ఆ. 88. (కొన్నియెడల ధాతువునకు ప్రేరణమునందర్థభేదము కలుగుచున్నది: చూ, కావించు.) "సీ. బలముఁ గడిమి నెగచె." భార. భీష్మ. 3, ఆ. 86: చూ, తొంబడించు.

ఎగతాళి. దే. వి. రూ- ఎకతాళి. "ఎగతాళి మాటలాడకుము.": చూ, పరిహాసము.

ఎగదిగ. దే. క్రి. రూ-ఎగాదిగ. ఎగువదిగువలుగా. "ఎ, గీ ఏగి తనకూఁతు సింగారమెల్లఁ బెక్కు, మాఱు లెగదిగఁ గ్రొంగంటఁ బాఱఁ జూచి." కళా. 7, ఆ. 67: చూ, పైకిక్రిందికి.

ఎగఁదీసిన బ్రహ్మహత్య దిగఁదీసిన గోహత్య. లో. పైకిలాగిన బ్రాహ్మణునిఁ జంపినపాపము క్రిందకులాగిన గోవును జంపినపాపము (ముందుకుఁబోయిన నుయ్యి, వెనుకకుఁబోయిన గొయ్యివంటిది గరళకంఠునిపగిది అని భావము.)

ఎగదువ్వు దే. స. క్రి. మీఁదికిదువ్వు. "సీ. డీగ జాలు ముంగురు లెగదువ్వు కైతవంబున నెమ్మొగంబుపై మోముఁజేర్చి." కవి. 3, ఆ: చూ, పైకిదువ్వు.

ఎగనూఁదు దే. స. క్రి. 1 మీఁదికి ఊదు: చూ, పైకినూఁదు; 2. అనాదరించు. "సీ. గాంధర్వగమకరేఖఁ బరాహతముచేసె వాంశికవంశికా వైభవంబు, వాంశికవంశికా వైభవంబెగనూఁదెఁ దాళికాధర కరతాళగరిమ." వసు. 5, ఆ. 79: చూ, తిరస్కరించు.

ఎగనెత్తు. దే. స. క్రి. పైకెత్తు. "మగుడఁ దన్వేడుచు నెగనెత్తిపట్టఁగా." కళా. 7, ఆ. 165: చూ, మీఁదికెత్తు

ఎగపు. దే. వి. 1. గర్వము: చూ, హంకారము; 2. మండిపడుట. "ద్వి. బాగుమీఱిన నాగబందపుమొగపు, తీఁగదానికిఁ గల్గఁదీఱదే యొగపు." భాగ. 10, స్కం: చూ, రూ-నెగపు; 3. పక్షిగతి. రూ-ఎగుపు: చూ, పల్లటీ. 1.

ఎగయు. దే. అ. క్రి. 1. ఉత్పతనమగు, ఎగురు: చూ, లంఘించు; 2. పైకిలేచు. "క. మసమసకయ్యె దిక్కులు, పస్రికెపుఁదలంచి తిరుగఁబడె గూళ్ళకుఁ, తసమాజము కలకలము లెగసె వెడవెడకన్ను మొగిచెఁ గమలవనంబుల్." జై. 2, ఆ. 101: చూ, లేచు.

ఎగయుట. దే.వి. ఉద్వర్తనము: చూ, ఎగురుట.

ఎగయువాఁడు. దే.వి: చూ, రూ-ఎగియువాఁడు.

ఎగరఁబోఁత. ద్వ వి. వరికుప్ప నూర్చిన పిదప ప్రోగుచేసిన మండెలోని ధాన్యము చేటలతో నెత్తి గాలివీచునపుడు క్రిందికి వంపుగా దిగవిడుచుట: చూ, తూర్పెత్తు. (గాలిలేనపుడైనను ఎగరఁబోయఁగలుగుయంత్రములు కొన్ని గలవు. ఈయంత్రము రమారమి రు120-0-0లు వెలకు దొరకును. దీనితో నలుగురు మనుష్యులు దినమునకు అనఁగా 8 గంటలలో 1200 మొదలు 1500 కుంచముల ధాన్యము వఱకు నెగరఁబోయఁగలరు. ధాన్యపుకుప్పలు నూర్చినపుడు పయరగాలి అంతగా నుండదు కావున వాని నెగరఁబోయుటకిది యవసరము వాన కురియుచున్నను దీనిని శాలలోనుంచి యచ్చట ధాన్యము నెగరఁబోయవచ్చును. ఇందుండు జల్లెడలు ధాన్యమునుండి రాళ్లు యిసుక మొదలగువానిని విడఁదీసి శుభ్రము చేయును.)

ఎగరొప్పు. ద్వ. వి. రూ-ఎగరోఁజు: చూ, నిట్టూర్పు. (చూ, వాయుపు.)

ఎగరోఁజు. ద్వ. వి. -వై.- "వాఁడు ఎగరోఁజు దిగరోఁజులుగా పరుగెత్తుచున్నాఁడు."

ఎగలాగడికత్తె. పా. (కేపిలరీ ఎట్రాక్షన్.)

ఎగవిడుచు. దే. స. క్రి. ఊరకవిడుచు. "తెక తేరగ నీకగవిడిచిపోయెదను." కళా. 3, ఆ. 191.

ఎగవు. దే. వి: చూ, రూ-ఎగపు. 3.

ఎగవేయు. దే. స. క్రి. 1. అపహరించు: చూ, దొంగిలించు; 2. చేసినది లేదని సాధించు. "ద్వి. ఎంతైనఁజేసి తా నెగవేయఁగలుగు." పా. 7, ఆ.

ఎగవైచు. దే. స. క్రి. ఎగురవైచు. "శైలము లెత్తి కందుకము పెందముగా నెగవైచి." రామా 5, ఆ 291.

ఎగసన. దే ద్రి ఎగువగా. "సీ తుదివ్రేలనెగసనఁ ద్రోచిన పుదియుబొట్టును ఫాలపట్టిక నుల్లసిల్ల." రా ఆర. 2, ఆ. 82

ఎగసిపడు. ద్వ అ. క్రి. 1. ఎగిరిపడు, ఉంకు: చూ, లంఘించు; 2. గర్వించు: చూ, హుంకరించు; 3. జ్వలించు: చూ, మండు. 1.

ఎగసిపాటు ద్వ. వి. 1. ఉంకింపు. "క. భసలమనీకింత యెగసిపాటేమిటికిక." రసి. 4, ఆ. 171: చూ, విజృంభణము; 2. గరువము. "క. భసలమనీకింత యెగసిపాటేమిటికిన్." రసి 4, ఆ.171: చూ, హుంకారము; 3.జ్వలించుట: చూ, మండిపాటు.

ఎగసిల్లు. దే. అ. క్రి. ఉత్పతనమగు: చూ, లంఘించు. (అ ప్ర)

ఎగాదిగ. దే ద్రి. ఎగువదిగువలుగా. "ఈ కాంచి సుమాలి వెండియు నెగాదిగఁజూచి" ఉ, రా. 2, ఆ. 116: చూ, రూ-ఎగదిగ.

ఎగియువాఁడు. దే.వి. పైకిలేచువాఁడు: రూ-ఎగయువాఁడు: (సం. వ.):—ఉత్పతనశీలుఁడు, ఉత్పతిత, ఉత్పతిష్ణువు.

ఎగు. దే. విశ. వృత్తియందు ఎగువ శబ్దమునకును ఎగురుశబ్దమునకును అంత్యవర్ణము లోపింపఁగా మిగిలినరూపము. "ఎగుబుజేములు, ఎగుబోద." వెం

ఎగుచు. దే. క్రి. 1. ఎగయఁజేయు: చూ, ఎగచు. 1; 2. తఱుము. "క. అమ్మొయిని నోడితాను, దమ్ముఁడు హతశేషమైన దానవబలముగ, గ్రమ్మతి తనవచ్చిన మా, ర్గమ్మునఁ బోకొను విహంగమనుండెగువక." నిర్వ. 3, ఆ 88: చూ, వెంబడించు.

ఎగుడు. దే.విశ. ఎత్తుగానున్నది: చూ, పొడవు.2

ఎగుడుదిగుడు. దే. విశే. 1. సమముకానిది. "ఎగుడుదిగుడు నేల.": చూ, విషమము; 2. యుక్తియుక్తములేనిది (సంభాషణము.) "ఎగుడుదిగుడుమాటలు.": చూ, దూఁకుడు.

ఎగుదల. ద్వ. వి. 1. ఊర్ధ్వభాగము: చూ, మీఁదు. 2; 2. అధి' చూ, తాకట్టు; 3. అధికము' చూ, హెచ్చు. 1.

ఎగుపు. దే. వి. పక్షిగతి: చూ, రూ-ఎగువు. 3

ఎగుపులు. దే. వి బ. మరణకాలమందు వచ్చెడి ఊర్ధ్వశ్వాసలు.

ఎగుబుజేము. ద్వ వి ఎత్తైన బుజేము. "ఎ, గీ. పాలుపుమీఱుచు నెగుబుజేంబులును దారు, జేమలి మూఁపురములతోడ నమరు వల్ల, రంపుటాఁబోతులునుబోలెఁబెంపుమీఱి జెట్లుచనుదెంచి రాన్నపుసేవకాఱకు" పర 3, ఆ. 48 (వ్యతి-దిగుబుజేము.)

ఎగుబోద. ద్వ. వి. రెక్కలుమొలచి యెగిరెడు వయసువచ్చిన పక్షిపిల్ల: చూ, పక్షి.

ఎగుమతి. దే. వి. ఓడకు సరకులెక్కించుట. (ఎక్సుపోర్టు)

ఎగుమతిదారుఁడు. దే. వి 1. ఓడకు సరకు లెక్కించువాఁడు. (ఎక్సుపోర్టరు.); వా. 2. పొట్టనిండుగ మెక్కువాఁడు.

ఎగురు. దే. అ. క్రి. ఉంకు: చూ, లంఘించు.

ఎగురుట. దే. వి. పైకిబుకుటు, భూమినివదలి పైకెగయుట: ఎగయుట: (సం. ప):—ఉత్పతనము, ఉద్వర్తనము. (చూ, లంఘు.)

ఎగురులాడు. దే. అ. క్రి. ఉంకు: చూ, లంఘించు.

ఎగువ, దే. వి. 1. ఊర్ధ్వభాగము. "ఆ. ఎగువదిగువఁజూడ కేపొద్దుమదిలోన." వేమన. 597: చూ, మీఁదు. 2; 2. అధిక్యము. "క. తగవా మగవారికినిటు, మగువలయందెగువఁ జూపు." రామా. 5, ఆ. 148: చూ, హెచ్చు. 1; విశే. 3 ఉన్నతము: చూ, పొడవు. 2.(వృత్తియందు అంత్యవర్ణలోపము)

ఎగ్గడ. దే. ద్రి. రూ-ఎక్కడ: మా, యత్రి. 1.

ఎగ్గడము. దే. వి. దట్టము: చూ, సాంద్రము. 2.

ఎగ్గడి. వై. వి. = హేడః. కొజ్జె చూ, షావిదల్లుఁడు.

ఎగ్గడికత్తె. వై. వి. అంతఃపురకావలి కత్తె. (స్వార్థమునకత్తె.): చూ, రూ- హెగ్గడికత్తె

ఎగ్గడీఁడు. వై. వి. 1.=హేడః. అంగజాలు: చూ, ఎగ్గడి.

ఎగ్గతము. వై. వి. 1 = ఏకాంతమ్. ఇద్దఱికంటె నెక్కుకమందిలేనిది. "ఎ, గీ. ఎగ్గతంబునఁ దానుగారగ్గిఁ గాలె, నటె." (ఇక్కడ ఒక్కఁడె లేక ఒక్కతెఅని భావము) భార. ఆశ్రి. 2, ఆ. 168. "ఎ, గీ. అయ్యవ్వయతఁడెగ్గతంపుఁజోటు, నరయదిక్కువ్వరును లేని యట్టితెగుట, జాందఁగలవాఁడుగాఁ బల్కు." భాగ. షా. 1, ఆ. 157: చూ, రహస్యము.1; 2 =ఏకాంతమ్. నిరాధారత్వము: చూ, దిక్కుమాలినతనము.

ఎగ్గాడు. దే. స. క్రి. (ఎగ్గు + ఆడు.) దూషించు. "శా. తోడంబుట్టిన వానిభంగమునకుఁ దుఃఖించి మాకృష్ణు నెగ్గాడంజాడకుమమ్మ." భాగ. 10, స్కం. పూ. 1778: చూ, నిందించు.

ఎగ్గించు. దే. స. క్రి అనాదరించు. భాగ. 10, స్కం. పూ. 1778. చూ, తిరస్కరించు.

ఎగ్గు. దే. వి. 1. కీడు. "ఉ. అగ్గి సొరందలంచు నటులర్జును నెక్కటిదాఁకఁ గోర నీ, కగ్గిది మానుమీపలుకు లెవ్వరుఁజెప్పఁగ వేరుమాప ఉ,గ్రవగ్గఁగఁగాల మయ్యెనోకో." భార. కర్ణ. 2, ఆ. 86: చూ, హాని. 2; 2. అపకారము. "వ. ఇట్లు దుర్యోధనుండు భీమునకుఁ దనచేసిన యెగ్గులెల్లను గృతఘ్నునకుంజేసిన లగ్గులం

నుంచోలె నిష్ఫలంబులైన సిగ్గువడి" భార ఆది. 5, ఆ. 180; "బ్రాహ్మణ పీమలకెగ్గు సేయు." భో 3, ఆ. 187: చూ, హాని 2; 3. కీడుమాట. "ఎగ్గు నారుకతి పేరెసఁగుచుండు" ఆం, భా ప్ర. వాక్య. 117: చూ, రుకతి; 4. అపరాధము, తప్పు. "శా. ఏలా యింత వృథాభిమానము క్రియాహీనుండవై సావిధం, బాలోకింపక యెగ్గుచేసితివి." భో. 3, ఆ. 114: చూ, నేరము; 5. దోషము. "ననునెగ్గులు పట్టకుండినఁ బొందొనరుఁన్." భార. కర్ణ. 1, ఆ. "ఆ. ఎగ్గుసిగ్గులేని దేకమై తోఁపఁగా." వేమన. 599: చూ, పాపము; 6. అనాదరము. "శా. ఏలా షట్పదయెగ్గు మావలననీకెగ్గింపఁగా నేటికిన్." భాగ. 10, స్కం. పూ. 1460: చూ, వహేలనము.

ఎగ్గుర్తు. దే. వి (ఎగుర + గుఱుతు.) రూ-ఎగ్గుఱుతు. విషయసంగ్రహము, గ్రంథము మొదటవ్రాసెడు దాని పుట్టు పూర్వోత్తరము: చూ, పీఠిక.

ఎగ్గుఱుతు. దే. వి. —పై.— "ఎగ్గుఱుతు లెక్క."

ఎగ్గులాడు. దే. స. క్రి. (ఎగ్గులు + ఆడు.) దూషించు: చూ, నిందించు.

ఎగ్గులు దే. వి. బ. దూషణము. "చ. ఇతనికి నన్ను నిట్లుఱక యెగ్గులుపల్కఁగఁ బోలుఁగాక యుద్ధతమతి నన్యులీతని విధంబునఁబల్కి మదీయచాప నిర్గత చటులోగ్ర మార్గణనికాయ పయోధిమునుంగక." భార. సభా. 2, ఆ. 61: చూ, నింద. 1.

ఎగ్గశ. దే. ద్రి. రూ- ఎగ్గడ: చూ, యత్రి. 1

ఎగ్జాస్‌షన్‌పంప్, ఆం. నిష్పీడనయంత్రము.

ఎగ్జిక్యూషన్. ఆం తీర్పునములుజరుపుట, జరుపుట; ఊఱిదీయుట.

ఎగ్జిక్యూటివు. ఆం. కార్యనిర్వాహక వర్గము.

ఎగ్జిక్యూటివుకౌన్సిలు. ఆం. పరిపాలకసంఘము.

ఎగ్జిక్యూటివు యింజినీయరు. ఆం. కార్యనిర్వాహణాధికారి.

ఎగ్జిక్యూటరు. ఆం. మరణశాసనములోని షరతులను నిర్వహించుటకు నియమింపఁబడిన ధర్మకర్త.

ఎగ్జెమ్షన్ ఆం. విముక్తత.

ఎగ్జిబిషన్. ఆం. ప్రదర్శనము.

ఎగ్జిబిట్ మార్కు. ఆం. నిదర్శన పత్రిచిహ్నము.

ఎచ్చిరిలు. దే. అ. క్రి. రూ-ఎచ్చిర్లు. వెఱగు. "గీ. ఏయుపాయంబుచేనైన నెచ్చిరిలఁగ, నీకరాత్మసకులము రమేశ్వరుండు, తునుమునమశంకరయొక్కటి మనమునందు, నున్నయది దీనికెద్ది రౌా యుక్తియింక." కళా. 6, ఆ. 32: చూ, వర్ధిల్లు.

ఎచ్చిర్లు. దే. అ. క్రి.—పై.—"గీ. నృపులకపులసమగ నిష్ఠగత్వంబుల, నొచ్చి చరమదశకు వచ్చిదనుజు, లెపుడు ప్రొద్దుగ్రుంకు నెపుడు మాకెచ్చిర్లఁ, గలుగుననుచుఁ బోరు సలుపుచుండ." రామా. 3, ఆ 6.

ఎచ్చు. దే. అ. క్రి. 1.—పై.—"చ. మఱునటినాటి వేకువ నమాత్యుఁడు మేల్కని వంక మంతయుఁన్, దెలిచిరి కూఁతుగుంగొమకుఁజేకొని ముందఱఁ జంద్రహాసుఁడెచ్చితినఁ బ్రమాదమౌనసుచు." జై. 3, ఆ. 93; 2. బాగుపడు. "చ. బుద్ధిహీనునకు నెంతయు బుద్ధులు చెప్పెనేని యెచ్చుఁడొక వాసరంబునకుఁ జెప్పిన కూచిముఖంబు చాడ్పునన్." పంచ. నా. 1, ఆ 502: చూ, సరిపడు. 2.

ఎచీట. దే. ద్రి. 1. రూ-ఎచేటు:చూ,యత్రి 1; వి 2 ఏస్థానము, ఏస్థలము. "ఆ. ఎచటఁ జూడ్కి నిలిచి యెంతగఁ జూచిన." వేమన. 602; "ఆ. ఎచటునుంచివచ్చు నెచటికిఁదాఁ బోవు." వేమన. 603: రూ- ఎచటు- ఎచో

టు- ఎచోటు- ఎచ్చటు- ఎచ్చొట-ఎచ్చొటు- ఎచ్చో- ఎచ్చోట- ఎచ్చోటు; ఎట- రూ-ఎటు- ఎటులు.

ఎచేటు.—పై—

ఎచేరించు. దే. స. క్రి. రూ- ఎచ్చేరించు. "ద్వి. సచరించిమాయలు పన్నిభూపాలు, నెచేరించి కోయింప నెట్లాడెమనకు" నవ. 3, భా (ఇది ఇంకను విచార్యము): చూ, రూ- హెచ్చేరించు.

ఎచోట: చూ, రూ- ఎచేట 1, 2.

ఎచోటు.—పై.—

ఎచోటు.—పై.—

ఎచ్చేట.—పై.—

ఎచ్చేటు.—పై.—

ఎచ్చేరము దే. వి. అవధానము. "వ మఱియు నయ్యాప్సర లెచ్చేరంబులఁగచ్చు వదలి." కవిక. 6, ఆ. 94: చూ, హెచ్చేరిక.

ఎచ్చేరించు. దే స. క్రి: చూ, రూ- హెచ్చేరించు. (రూ-ఎచేరించు.)

ఎచ్చేరింత దే. వి. ఎచ్చేరిక. "ఉ. వింతకవుంగిలింతల నవీన గళధ్వని యెచ్చేరింతలన్." పాం. చా. 3, ఆ. 59: చూ, హెచ్చేరిక.

ఎచ్చేరిక. దే. వి. 1.—పై.— "చ. మరలఁగఁ బట్టఁగట్టఁగ సమస్తసురద్గవి నన్నుఁగూర్చి యెచ్చేరిక ధరింపఁబోలు నన శాతముఖాంకుశపాతముల్ వికస్వరరుచిగాల్చి." పాండు. 2, ఆ. 97; 2. ఆచేతి: చూ, సూచన. 1 (రూ-హెచ్చేరిక.)

ఎచ్చేరికపడు. దే. అ. క్రి. అవధరించు: చూ, హెచ్చేరికపడు.

ఎచ్చేరికించు దే స క్రి. ఎచ్చేరికచేయు. "ఉ క, న్నిచ్చేలువచ్చు చేడియల నెచ్చేరికించుమధూర్తకోటితో, మచ్చేరికించుచున్." విక్రి. 8, ఆ. 8: చూ, హెచ్చరించు.

ఎచ్చు. దే. వి. 1. ఆధిక్యము, అతిశయము: చూ, రూ-హెచ్చు 1; విశ. 2. అధికము, అధికమైనది రూ-హెచ్చు. "ఆ. ఎచ్చుకులము నొంది యెన్నాళ్ళుబ్రదికిన" వేమన. 605: చూ, హేరాళము; అ. క్రి. 3. అధికమగు: చూ, రూ- హెచ్చు 3.

ఎచ్చుట. దే. వి: చూ, ఇంచుక.

ఎచ్చుతగ్గు. ద్వ విశ. ఎగుడుదిగుడు: చూ, విషమము.

ఎచ్చొట: చూ, రూ-ఎచేట. 1, 2.

ఎచ్చొటు.—పై.—(ఏ + చోటు.)

ఎచ్చో. —పై.—

ఎచ్చోట. —పై.—

ఎచ్చోటు. —పై.—(ఏ + చోటు.)

ఎజ్జ. దే. వి. రూ-అజ్జ, అడను. "సీ. అదనుతదితవన హదను సావి తఱి యెజ్జఁ గాలసంజ్ఞ." ఆం పదా సుర. 47: చూ, సమయము. 1.

ఎట: చూ, ఎచట. 1. 2; (వి. ఏ. ఏస్థానము.— "వ. అనిన నిచ్చనుప యెటఁబోయెదునని యడిగినఁ జేదిపతియైన సుబాహు పురంబునకుం బోయెదునని చెప్పెన." భార.అర 2, ఆ. 108)

ఎటవారె. దే. వి. అందుగు *: చూ, సల్లకి.

ఎటామటీ. వా. వ్యతిరేకము. "ఎటామటీమాటలు."

ఎటు. దే. వి. 1 ఏస్థానము: చూ, ఎచేట 3; అవ్య. 2 రూ- ఎట్లు. "ఎటాడుకొన్ననుం జెల్లుఁగదమ్మనీకు." కళా. 1, ఆ. 59: చూ, ఏదీ.

ఎటులు చూ, ఎచేట. 1. 2;(అవ్యయముగ -"ఉ. ద్రిమ్మరుచున్న వారి ము,న్నే నెటులట్లు నీవరపి యిచ్చె మెయింబవి గొమ్ము నెమ్మితోన్." భార. విరా. 1, ఆ: 272: చూ, ఏదీ.)

ఎటువంటి దే విశ చూ, ఏలాటి. "నారెటు వంటి పెద్దవారు." కళా. 3, ఆ. 82.

ఎటువంటివాఁడు. ద్వ విశే. స్వభావాదులలో నెట్టి మనుష్యుఁడు, కీదృశుఁడు: చూ, కీదృశుఁడు.

ఎటువలె. దే. క్రి. ఏప్రకారముగా. "ఎటువలె భీతి నీకొదవె." సుక. 9, ఆ: చూ, ఏదీ.

ఎట్టకుసేని. దే. అవ్య. దీర్ఘకాలమున, అతిప్రయాసమున. రూ-ఎట్టకేని. "కాంత నేత్రవేల్పక్షిన భంగినుండి ధృతినెట్టకు సేనియుఁబూని." రా. అ, కాం. 147: చూ. చిరాత్.

ఎట్టకేని. దే. అవ్య. —పై.— "గీ ఇట్టులురియాడు చిత్తంబునెట్టకేని, సాధుచెప్పెఁధర్మంబునకుఁ జొరంగ, నాలుకొల్పి." భా. అను. 1, ఆ. 73

ఎట్టకేలకు. దే. క్రి.—పై.—"ఎట్టకేలకు ననుఁ జేయునప్పుడు బలంబులతో గురురాజునూడ" భా. విరా. 5, ఆ. 886; "క. ఇంటికెట్టకేలకుఁజనియెఁ." జై 8, ఆ. 78

ఎట్టటు. దే. అవ్య. (ఎట్టు + అటు + అ.) ఏలాగున నయిన. "క. ముదమొదవఁగ కుతుఁ డెట్టటు, బ్రదికినఁజాలునని చనియె." పర. 2, ఆ. 192; "క. పడఁతీ యెట్టటు ప్రాణము, కడికిటఁబెట్టుకొని నేఁడు ప్రియుతో నీవె, ప్పుడుబలెఁ బలుకక యుంచుక, తడవుండుము మాకుఁగాను దాలిమితోడన్." కళా. 7, ఆ: ఎట్టయిన-రూ-ఎట్లైన

ఎట్టపోగు. ద్వ. వి. దండు. "చ విరహప్రకరంబు నొంప దు, వృగతి నెట్టపోగునఁగఁగైకొని వచ్చినరీతివచ్చెఁ గ్రొ, వ్విరి రవదువ్వచాల్గొని దివిన్ మలయానిలవాత పోతముల్." చంద్రా. 4, ఆ. 90: చూ, సేన. 1.

ఎట్టయిన. దే. అవ్య. రూ-ఎట్లైన: చూ, ఎట్టటు.

ఎట్టయెదురు. దే. వి. ఏ. (ఎదురు + ఎదురు.) 1: చూ, చేక్కునిఎదురు; పా. 2. నూ 65. ఆమ్రేడితంబు పరంబగునపుడు కడాదులఁ దొలియచ్చుమీఁది వర్ణంబులకెల్ల నదంతమగు ద్విరుక్తటకారంబగు. "ఎదురు + ఎదురు= ఎట్టయెదురు, చివర + చివర = చిట్టచివర, కొన + కొన=కొట్టకొన, తుట్టతుద, తెట్టతెన్ను, తెట్టతెరువు, నట్టనడుము, పట్టపగలు, పిట్టపిడుగు, బట్టబయలు, మొట్టమొదలు, మిట్టమిత్తు ఇత్యాదులు కడాదులు. (తొలుత + తొలుత=తొలుదొ, త యగునే కాని తొట్టతొలుత కాదు. ఇ రే తొలితొలి, మిఱుమిఱు మిడిమిడి లోనైనవి. తుట్టంతుద (భా॥. ప్రాథప్రయోగము. నిట్టనిలువు— ఇందు 'ని ' శబ్దంబు. మట్టమధ్యాహ్నమను చోఁ దాలిశబ్దము మట్టము మధ్యాహ్నము + మధ్యాహ్నము= మట్టమధ్యాహ్నమని కాలేదు. "ఎర్వరువినిన దీనికి, నవ్వుదురని యెఱుఁగఁ డకట వాయెదురెదురన్' అని తిక్కన." ద్విత్వటకారము లేకుండఁ బ్రయోగించెను. రాపు-త్రోపులఁగడ వర్ణంబు లోపించు— రాపు + రాపు = రారాపు; త్రోపు + త్రోపు=త్రోద్రోపు. ఇత్యాది.

ఎట్టి. దే. విశే. ఎటువంటి. "అ ఎట్టిజీవికైన నిలఁగొంత భ్రాంతియె." వేమన. 607: చూ, ఏలాటి.

ఎట్టిఁడు. దే. విశే. (ఎట్టి + వాఁడు.) ఎటువంటివాఁడు. "ఎట్టిఁడు వానిజేకుఁడు." రా. సుం, కాం. 285: చూ, బ ఎట్టిరు.

ఎట్టిరు దే. విశే. బ.—పై.—

ఎట్టు. దే. విశే. 1. ఎట్టి: చూ, ఏలాటి; అవ్య. 2. ఏప్రకారము. రూ-ఎట్లు: చూ, ఏదీ.

ఎట్టులు దే. అవ్య. రూ-ఎటులు: చూ, ఏదీ.

ఎట్టువోలె. దే. క్రి —పై.—

ఎట్టూ. దే. క్రి. ప్రశ్నమును దెలుపును. "ఎట్టూ, యిట్టగునయ్యా పల్కుదయశేక." అమ. 6

ఆ. 50. (ఆమ్రేడితమందు ఎట్టెటూ-రూ-ఎట్టెట్టూ): చూ, ప్రశ్నము.

ఎట్టెటూ. దే. అవ్య -ప్రై.- (రూ-ఎట్టెటూ.) "అనుటయు నెట్టెటూ తెలుపుమయ్యా పూ త్రా" కళా. 7, ఆ, 82.

ఎట్టెట్టూ దే అవ్య. —ప్రై.—"శా. ఎట్టెట్టూ విన్నమైతిమింక నొకమాటేర్పాటుగాఁ జెప్పు మా," కాశీ. 7, ఆ. 107.

ఎట్టైన. దే. అవ్య: చూ, రూ-ఎట్టయిన.

ఎట్లు. దే. అవ్య ఏప్రకారము. "క. అమరవరు లందుఁ బురుషో, త్తముఁడెట్లు విశేషుఁడట్ల ధరణింగల తీ, ర్థములందును బుష్కర తీ, ర్థము కరము విశేషమభిమతార్థప్రదమై" భార అర. 2, ఆ. 248. చూ, ఏదీ. (రూ-ఎటులు)

ఎడ ప్రై. వి. 1.= హృత్. గుండె, రూ-ఎద. "యెడఁబొలివోని వేడుకల యేడ్తెఱసాం పున." నిర్వ 8, ఆ. 73: చూ, హృదయము 2. దే. వి. 2. తానము, చోటు "ఆ ఏలవృద్ధ రాజు లెడసేసిగోష్ఠు,లరుగునెడకు మనము నరిగి" భార. ఆది. 6, ఆ 148: చూ, స్థానము. 1; 3 అవకాశము. "ఉ. నిచ్చలు నిచ్చలోఁబొదలు నీపితృభక్తికి జ్ఞానశక్తికిన్, మెచ్చితినచ్చితిన్ గరమునియ్యెడ నియ్యెడ యేలవేఁడు కో,మ్మిచ్చెదఁ జెచ్చెరన్ వలయు నీప్సితముల్." పాండు. 2, ఆ. 53 చూ, సందు. 6; 4. దూరము. "క. కడునెడ గావు ననదియు, కృ_డ వినఁబడదే మొ." కళా. 4, ఆ. 16: చూ, విప్రకృష్టము; 5. గడువు. "ఇప్పుడెడయిచ్చుట యుక్తము నాకు." భార. ఉద్యో. 1, ఆ. 165: చూ, మితి; 6. భేదము, "క. ఎడరెుతిఁగియుఁ దమలోపల, నెడయెుఱఁగక ధర్మపథసమేత స్థితికిన్, నడిమింటి వారలైరా, నడిమింటిరవిన్ హసించునవ్యప్రి థలన్." రామా. 8, ఆ. 155: చూ, వేఱు పాటు 1; 7. అడ్డము. "క నా కొంతయుఁ బ్రియశిష్యుం,డీ కపివరుఁ డితనిపనికి నెడ కా కుండన్, బోకయుచితమను కరణి వి,భాకరుఁ డపుడపర శిఖరిపైకరుగుటయున్." రా. సుం, కాం 74: చూ, నిరోధము; 8. పాడి, వ్యవ హారము. "క. ఎనిమిదియేఁడులు శిశువగు, నెనిమిదియేఁడులట బాలుఁడెడయెుఱుఁగఁడు గా,వున బాలుఁడెన్ని భంగుల, జనకునిబుణము రువఁ జనదు పనుపటమీఁదన్." "గర్భస్థైస్స దృశోజ్ఞేయ అష్టమాద్వత్సరాచ్ఛిశుః, బాల ఆషోడశాద్వర్షాత్పౌగండశ్చేతి శబ్ద్యతే, పర తో వ్యవహారజ్ఞః స్వతంత్రః పితురావృతః." విజ్ఞా. వ్య. కాం 83: చూ, సత్యము. 1; 9. శత్రువులతోఁడి పొందు, సంధి. "ద్వి. ఎడమాటలాడి యీయిన వంకఁ జేరఁ, గడు హనుమంతుంపు గలిగినేనీకు." రా. కిష్కింధ, కాం 216 పొగటు: చూ, సాప్తపదీనము; 10. దేవతానైవేద్యవస్తువు చూ, నైవేద్యము; విశే. 11. ఎలప్రాయముగలది "ఎడదూడ, ఎడపడ్డ." మొ; దప్రి. 12 నడుమ. "ఎ, గీ. అంత నాభీష్ముఁ డెడఁదునుమాడె నధిప." భార. భీష్మ 3, ఆ. 284. (ఆమ్రేడితమందు ఎడనెడ.): చూ, మధ్యము. 2

ఎడఁజెందు. దే అ, క్రి. మూర్ఛిల్లు: చూ, సొమ్మసిల్లు.

ఎడఁద. ప్రై వి. 1.=హృత్. గుండె. రూ-ఎద్ద. "భీష్ముఁ డర్థరథుఁ జేవి యెడందఁగలంచె." భార. శాంతి. 1, ఆ, 85; "ఆ. అశ్వమేధము నకు సర్చితంబైన యీ, యశ్వరాజు నిట్టులప హరించి, మ్రుచ్చుగొలక యీ సముద్రదేశం బున, నోటు మెుడఁదలేక యున్నవాఁడు." భార. అర. 3, ఆ.63: చూ, హృదయము.2; 2. రూ-ఎద్ద, ఆోమ్ము: చూ, వక్షము.

ఎడఁబాటు. దే. వి. ఎడయిక. "సీ. సాదరంబుగ రఘుస్వామివెంటనె లక్ష్మణుం డెడఁబాటు లేకుండ సేవ్య, సేవక భావంబుచెన్నొంద." అధ్యా. బాల, కాం. 119: చూ, విరహము.

ఎడఁబాపు. దే. ప్రే అపనయించు: చూ, విసర్జించు.

ఎడఁబాయు. దే. అ. క్రి. (ఎడ + పాయు) 1. భేదమగు: చూ, వేఱుపడు; స. క్రి. 2. త్యజించు: చూ, విసర్జించు.

ఎడఁబాయుట. దే.వి.1 ఊరువిడిచిపోవుట, ఈతి: చూ, ప్రవాసము; 2. (పక్కనుండి) తొలఁగుట; 3. (పడకనుండి) ఒత్తగిల్లుట; 4. (తల్లిదండ్రులనుండి) తొలఁగుట; 5 (దంపతులు) ఒకరినొకరు అంటుకుండఁగ తొలఁగుట; 6. (ఇద్దఱి మనస్సులు) కలియకుండుట. ఇత్యాదులూహ్యంబులు.

ఎడఁబెట్టు. దే. వి. బంగారునాణెము, దీనారభేదము. "సీ ఎడఁబెట్టునంగను నెరుసనాణారిముద్ర యన దీనారభేదములు చెలఁగు" ఆం, భా. ద్వి. పై. 274: చూ, లోహము. 1.

ఎడకట్టు. దే. అ. క్రి. 1. అతివపుండు మరల చీముపట్టు: చీముపట్టు; స. క్రి 2. జత చేయు "సీ. ఇంద్రనీలములతో నెడకట్టి గ్రుచ్చిన రమణీయ తారహారము ధరించి." కాశీ.7, ఆ. 5: చూ, సంధించు. 3.

ఎడకడ. దే. వి. అన్యము: చూ, పరాయి.

ఎడకడవాఁడు. ద్వ. వి. అన్యుఁడు: చూ, పరాయివాఁడు.

ఎడకత్తియ. ద్వ. వి. రూ-ఎడకత్తె. అభ్యండి: చూ, కంభళి.

ఎడకత్తె. ద్వ. వి.—పై.—

ఎడకాఁడు. దే. వి. తార్పువాఁడు: చూ, దూతుఁడు.

ఎడకారు. ద్వ. వి. మాఘమాసము మొదలు జ్యేష్ఠమాసము లోపల పండించెడు పంట. దాళువా, పిశాణరు, శిశిరఋతువు మొదలుకొని నీరాసరానుపండెడు పల్లపుపంట. (శిశిరఋతువు మొదలుకొని నీరాసరానుపండెడు పల్లపుపంట అని కొన్నిప్రాంతముల వాడుక): చూ, రెండవపంట.

ఎడగడ్డ. ద్వ. వి ఒడ్డు: చూ, తీరము.

ఎడగిలు. దే అ. క్రి. రూ-ఎడగిల్లు. అపసరిల్లు: చూ, విరియు. 5.

ఎడగిల్లు. దే అ. క్రి. —పై.—

ఎడతాఁకు దే. అ. క్రి. చేరు. "వ. అంతట వారలు దివ్యంబునకుం బ్రతిజనంబు నెడతాఁకంగడఁగినం దనమనంబున." పగ 5, ఆ, "సీ. తనభూమి వదలక ధనవంతులగువారి యిండ్లకు నెడతాఁకు చెల్లపొద్దుఁ, జేరి మిధ్యానపస్కారముల్ సేయుచుఁ బ్రియములు నయములు వెక్కుచూపి" హరిశ్చ. 4, ఆ. 121: చూ, సమీపించు.

ఎడతీయు. దే. అ. క్రి. ఎడతెగు: చూ, ఎడపడు.

ఎడతెగక. దే వి. అదేపనిగ, కాలీలేకుండఁగ, విరామములేకుండఁగ, అతిముతి: చూ, సతతము 2.

ఎడతెగు. దే. అ. క్రి. 1: చూ, ఎడతీయు; 2. తెగనుండి వేఱుపడు. "క. ఒక్కొకరి నాథుఁడెడతెగి, చిక్కక" భాగ.8, స్కం. 37: చూ, విడువడు.

ఎడతెఱపి. దే. వి. రూ-ఎడతెర్పి. "తిరుణాళ్లకు జనులు ఎడతెఱపిలే. పాపుమన్న" చూ, సందు. 6.

ఎడతెర్పి. దే. వి. —పై.—"చ. ఇద్దెసవచ్చె నేని యు, త్తెఱఁగయిపోయెయంచు నెడతెర్పిగఁ గొందఱు పాయవాఱఁగన్." భార. విరా. 5, ఆ. 61.

ఎడత్రెచ్చు. దే. అ. క్రి. ఎడతెగు. "క. సెనఁ కుప యొనర్చి కవ్వక పదు, నెనిమిది దివసములు నెల్లె." భార. శల్య. 1, ఆ. 348: చూ, ఎడపను.

ఎడత్రోవకాఁపరి ద్వ. వి. దొంగ. చూ, ముచ్చు. 1.

ఎడదవ్వు. దే. వి. అతిదూరము. "ఎ, గీ. విశ్వకర్త యానతిచ్చినయట్టుల యధివసించెఁ, గాశికాపురి కడదవ్వు గలుగునదవి." కాశీ. 7, ఆ. 197: చూ, విప్రకృష్టము.

ఎడనీరు. ద్వ. వి. 1 ఎడనీటికాయ. "సీ. ఎడనీగటంపసగుఁ దచ్ఛలాటువు." ఆం, భా. ద్వి. వ. 79: రూ-ఎలనీరు-ఎళనీరు (పండనికాయ, నీరు సమృద్ధిగాఁ గల పచ్చికాయ.): చూ, ముక్కంటిపండు; 2. లేఁత టెంకాయలోని తియ్యనీరు. "సీ. ఎడనీటి బొండ్లాల వసువున మెదడెల్ల జుట్టిపైచిన గొల్లు పుట్టిగములు." ఆము. 6, ఆ 17. రూ ఎలనీరు-ఎళనీరు.

ఎడపక. దే. అవ్య. ఎడతెగని క్రియ; "క. ఎడపక క్రతువులుఁ దపములు" వేమన 614: చూ, సతతము. 2.

ఎడపను. ద్వ.అ.క్రి. 1.ఎడతెగు."క. ఎడఁబడక యహోరాత్రులు, వడిఁగొని చదివింప నిట్లు వలయునె శిష్యుల్, గడునిద్రలేమి నెంతయు, జడమతులై చదువుదప్పఁ జదువుచునుండన్." భార. ఆర. 3, ఆ. 268: ఎడతీయు, ఎడతెగు, ఎడత్రెచ్చు; 2 ఉపవసించు. "క. కుడిచినతఁడరుపకుండిన, నెడపడిన యతండ యచ్చు పెట్టేఁగి నృపతియా, కుడిచి నతనిఁ గనినప్పుడు, ఎడపడి నాతనికి పెట్టి యిప్పింపఁదగున్." సం. "ప్రతిభూర్దాపితో యత్ర ప్రకాశం ధనిసాంధనమ్, ద్విగుణం ప్రతిగాతవ్య మృణికైస్తస్యతద్భవేత్" విజ్ఞా. వ్య, కాం. 88: చూ, పస్తుండు

ఎడపదడప దే అవ్య. (వా) దభాదభాలను. "గీ ఎడపడడప తనూభవుఁ డేపటనుండుఁ, గానరాఁడని గృహభర్త కాంత నడుగ." కాశీ. 4, ఆ 85: అనుపదము, అప్పుడప్పుడు.

ఎడపు దే ప్రే ఎడయఁజేయు. "క. జనవినుత యగ్నిహోత్రం, బును సంతానమును వేదములు నెడపంగాఁ జేసిదుత్తమవంశజులకు, ననిరి మహాధర్మనిపుణులైన మునీంద్రుల్." భార. ఆది. 4, ఆ 182: చూ, విసర్జించు.

ఎడపెట్టు. దే. స. క్రి. 1. తొలఁగించు. "గీ. ఎఱుఁగుమతఁడు నిన్ను నెడపెట్టి పలికిన వాఁడు." భార. ద్రోణ. 1, ఆ. 116: చూ, విసర్జించు; 2. మాఱువడ్డించుకొనుటకై యన్నమును దగ్గఱ యెత్తియుంచు: చూ, మాఱుంచు.

ఎడపోవు. దే. అ. క్రి దౌత్యముచేయు, సంధికై పోవు.

ఎడమ. దే వి డాపల. "ఎడమకాలు-ఎడమచేయి" మొ. "తే. ఎడమకుడినాడుల నడుమ నీడ్చుగాలి." వేమన. 615 (వృత్తియందు అంత్యవర్ణలోపము. "ఎడకన్ను-ఎడవంక మొ.) చూ, సవ్యము. 1.

ఎడమగు. దే. అ. క్రి. భేదమగు: చూ, వేఱుపడు.

ఎడమడుగు దే. వి. 1. రూ-ఎడమడువు, తాఱుమాఱు: చూ, వ్యత్యయము; 2. రూ-ఎడమడువు. అరమర. "క. ఉడుగుడుగు మోహశాస్త్రము, వినుమనుమను నెలుఁగుతోడ వేగంబున న, య్యెడకేగుదెంచి నారసుఁ, డెడమడుగి చుకయులేక యిట్లను నాతోన్." భార. ఉద్యో. 4, ఆ. 349: చూ, వేఱుపాటు; విణ. 3. తాఱుమాఱైనది. "ఎ, గీ. పడుగు

63

చందంబు తన కెడమడుగుగాక, కొమరుగా నేగ నెలకట్టిగుజ్జువేల్పు" పారి, ఉ. 10, అ. 243: చూ, వ్యత్యయము.

ఎడమడుగుపయివడి అం. 1. విసరులు పదునాలుగింటిలో నొకటి: చూ, విసరులు; 2 పగువర్లు పండ్రెండింటిలో నొకటి: చూ, పగువర్లు.

ఎడమమువు. దే వి: చూ, రూ-ఎడమడుగు 1-2-3.

ఎడము. దే. వి, 1. చోటు. "అతిథులకు నెడమిచ్చి." భార అశ్వ 2, అ 170. చూ, స్థానము. 1; 2. అవకాశము "నాకు నాహార నిద్రల కెడములేదు." భార. ఆర. 5, అ: చూ, సందు. 6.

ఎడయిక. దే. వి. ఎడఁబాటు: చూ, విరహము.

ఎడయు. దే. అ. క్రి. 1. ఉజ్జగిల్లు. "క. ఏవురు పతులందు ధర్మ మెడయక యుండుకా." భార. ఆది. 7, అ 264: చూ, విరియు. 5; స క్రి. 2 త్యజించు: చూ, విసర్జించు

ఎడరు. దే. వి. 1. అడ్డపాటు. చూ, వ్యవధానము. 3; 2, ఆపద "గీ. వలదు శంకింప నిందు్రనివలనఁ బుట్టు, నెడరువొందక యుండంగఁ గాడుకునోపి, నంత గావుము కావంగనైన చావు, నపుడు నన్నుఁ దలంపు మేసది మగల్తు." భార. శాంతి. 1, అ. 260: చూ, విపత్తు; 3. మధ్యకాలము: "గీ. అప్పాఱుఁడ సతి, నెత్తుకొనిపోవ నిందందు నెడరువేచె." పాండు.3, అ.72: చూ, సందు; 4. చెఱుపు. "చ. ఎ్రదికిరిగాక యరయ్యోడరు రాచకొమారుల కొద్పునట్టిడే." భార. ఉద్యో. 1, అ. 348: చూ, హాని. 2; 5. ఎడారి, చెట్లుచేమలు లేని విశాలప్రసిగ్నభూమి. "వ.ఎడరునం జలిపం బిడిడియొదమనియు." ఆము. 4, అ. 58.(కొన్ని ప్రతులయందు ఎడవున అని పాఠమున్నది.): చూ, భూమి. 1; 6. బగ: చూ, దుఃఖము; 7 జేడుపు. "వలదు శంకింపవలదు నిఁద్రునివలనఁ బుట్టు నెడరువొందక." భార. శాం. 1, అ. 260: చూ, వెఱపు; అ. క్రి 8. భగ్నమగు. "చ. తడయక ఘోరదర్శన సుదర్శన పావకుచే దహింపఁగాఁ, బడి పరమేశ్వరోగ్రశర పావకదగ్ధపురత్రయాభమై, యెడరి ధరిత్రిమీఁదఁబడియెకా జెడిసాంభకమంత సాల్వుఁడుకా, బడియెమదీయచక్రి పటుపాతకయంబున రెండువ్రయ్యలై." భార. అర. 1, అ. 198: చూ, ముక్కచెక్కపోవు. 1.

ఎడలు దే. అ. క్రి. 1. పగులు, చీలు. "క. కురువంశ మెడల వచ్చిన." భార. స్త్రీ.2, అ.111: చూ, భేదిల్లు; 2 గచ్చువిచ్చగు. "చ. అః విని...సుపన్యసింపవే. 448. వ. అనిదివ్యం...డిట్లనియె. గీ. వినుమహింస...మనసు క్రొవ్వఁ ఖండింపఁగా మోద, మెసఁగు సుజనసంధ యెడలదందు." భార. అగ. 7, అ. 448: చూ, వైకల్యమగు; స. క్రి. 3. విడుచు. "క. వందురవగిలకా దేహము, పొందెడలఁగఁ జూచునన్నుఁబొడఁగని దివిఁదా, నెందులకేగుచునోగిరి, నందనదిగివచ్చికరుణ నాకిట్లనియెన్." "మ. అతిసౌందర్యనికాంత మీతనుపలభ్యంబిట్లు...దగునె." స్వా. 6, అ. 55: చూ, విసర్జించు.

ఎడవల. దే వి. ఒకరకము వల: చూ, వల. 1.

ఏడవాఁడు. దే. ప. అమ్యుఁడు: చూ, పరాయివాఁడు.

ఎడవు దే. విణ దూరము. "తే. పాలిగాలి వీచెఁ దెరువు, నెడవముచు జాలిగొని పంకయించువేళ." ఆము. 6, అ. 18: చూ, విప్రకృష్టము

ఎడసాల. ద్వ. వి. ప్రత్యేకమైనగది: చూ, గృహము, 1.

ఎడాటము. దే. వి. 1. తలఁపు. "సీ. నెపకేమి

యునులేక నీ యెడాటమ్మునఁ బాడెఁదప్పఁడు గదా భైరవుండు." భీ. 2, అ. 88: చూ, విషయము. 4; 2. ఆట: నృత్యము. (పైఉదాహరణమే.)

ఎడారి. దే. వి. 1. అడవి: చూ, విపినము; 2. రూ-ఎడారు: చూ, భూమి. 1

ఎడారిమొక్కలు. పా. (డిజర్టుప్లాంట్సు. వెం) నీరులేని ఎడారులలో పెరుగు మొక్కలు. నాగజెముడు:—ఇది ద్వివిధము. ఒకటి వెడల్పు మట్టలుగల బ్రహ్మజెముడు. రెండవది సన్నముగా పొడవుగా పెరుగును. ఇది తెల్లని పూవుల రాత్రియందు పూచును; బ్రహ్మజెముడు పచ్చనిపూవులు పూచి, ఎఱ్ఱనిపండ్లు పండును ఈపండ్లు కాకులకు యిష్టము ఈ పండ్లరంగు ఎఱ్ఱసిరా చేయుదురు. రంగులుగా నుపయోగింతురు. జిగటవిరేచనముల కీపండ్లు మంచి మందు. ముండ్లుతీసిన మట్టలుడికించి కట్టిన కీళ్ళనొప్పులు తప్పక కుదురును. పశువులకుఁ గూడ నాహారము; నాగజెముడు పాలవలన కురుపులు సెగగడ్డలు చితుకును. నల్లేరు కూడ నిట్టిదే. త్రిధార-ద్విధార గూడఁగలదు; మఱియు కలబంద, కిత్తనార నిట్టివే, తాటిచెట్టు కూడ ఇసుకయెడారులలో పెరుగు వృక్షమే. ఎన్ని గాలివానలకైనను లక్ష్యముచేయదు. చెట్లలో తాళవృక్షము కిరీటాధిపతి.

ఎడారు. దే వి: చూ, రూ-ఎడారి.

ఎడారె. ద్వ. వి. (ఎడ + ఆరె) చెప్పులు కుట్టు చిన్న సూది: చూ, చర్మభేదిక.

ఎడిటరు. ఆం. సంపాదకుఁడు, పత్త్రికాధిపతి, గ్రంథపరిశోధకుఁడు.

ఎడిషన్. ఆం. కూడిక. ప్లస్.(+) సంకలనము.

ఎడు. దే. అప కొలఁదిని దలిపెడి: చూ, ఏసి.

ఎడ్డ. పై. వి. 1.=హృత్. రూ-ఎడఁద-ఎడ్ద. "క. చెడిపోకుఁడు సంసారము కడతేర్పఁడు శౌరి చరణ కమలములెడ్దం, దిడికొనుఁడూరక కాలము, కడపకుఁడు వివేకవీథిఁ గడఁగుడు నడవణ." లక్ష్మి. 4, అ. 74 చూ, హృదయము 2; 2 అొమ్ము, రూ-ఎడఁద-ఎడ్ద: చూ, వక్షము.

ఎడ్డమి దే. వి. ఆపద. "ఉ. ఎడ్డమిరైన యప్పటికి నెవ్వరుఁజేరరు." వి, పు. 5, అ. 102: చూ, విపత్తు.

ఎడ్డము దే. వి. అడ్డంకి. "ఉ ఏడుందినంబులన్నమున కెడ్డముపుట్టిన యంతమాత్రిలో, నేడుచుచున్నవాఁడవు మునీశ్వర." భీ. 2, అ 116: చూ, నిరోధము. 1.

ఎడ్డిగజ్జెడి ద్వ. వి. కల్లుతాగు బొల్లిపాయ. చూ, బొల్లిపాయ.

ఎడ్డియ. పై. విశ.= పేడు. రూ- ఎడ్డె- ఎడ్డెఁడు: చూ, మూర్ఖుఁడు.

ఎడ్డె. పై. విశ.= పేడు.—పై.—"ఆ. ఎడ్డెఁ దెల్పవచ్చు నేఁడాదికైనను, మూనిఁ దెల్పవచ్చు మాసమునను, వెఱ్ఱిఁదెల్పరాదు ముప్పదేండ్లకునైన." వేమన. 616.

ఎడ్డెఁడు. పై. విశ. —పై.—"పిసాసియుకంటె గరాసుఁగూడు నీ,రెడ్డెఁడు. " శుక. 1, అ. 442.

ఎడ్డెతనము. పై. వి. తెలివిలేమి: చూ, మఱపు 2.

ఎడ్డెన. దే. వి. భోజనపాత్రము నుంచుకొనెడి ఉన్నతపీఠము. "సీ. వెండియెడ్డెనలపై వెలచి తెచ్చిన పైఁడిపళ్ళెంబులాయిత పఱచువారు," పై. 6, అ. 108; "గీ. పసిఁడిరెడ్డెనలను మించు పద్మరాగ, భాజనంబులకడ్డించు బహుపదార్థ, వితతులమరెను మేరు సంగతసహస్రి, కరసిఁబాదిన చిత్రిమేఘములకరణి." పై. 6 అ. 202: చూ, పీఁట.

ఎడ్డెమనిన తెడ్డెమనువాఁడు. లో. చెప్పినమాట వినకపోవుటయేగాక యెదురుచెప్పువాఁడు.

ఎడ్ద. వై. వి.= హృత్: చూ, రూ-ఎడఁద.

ఎడ్యుకేషన్. ఆం. ఉద్ధారము.

ఎడ్యుకేషనిస్టు. ఆం. విద్యాప్రబోధకుఁడు.

ఎడ్లగుంపు. ద్వి. వి కదుపు, ఉక్షముల సమూహము: చూ, వృషభము. 1.

ఎడ్లు. దే. వి. బ. ఏ- ఎద్దు= బ- ఎడ్లు. "చ. అనుటయు నాతఁడిట్లనియెనాఅడి విప్రులకేల యశ్వముల్, ఘనతర సత్త్వమూర్తులనఁగాదగు నెడ్లను రెంటినిచ్చెదన్." భార. అర. 4 ఆ 349: చూ, వృషభము. 1.

ఎడ్వర్డుఆల్బర్టు. శా. శైలోద్భవ వంశచరిత్ర(శ్రీలక్ష్మీనారాయణదేవుగారు.) కొన్ని సం॥ లకు పూర్వము సోమేశ్వరమందిరముయొక్క శిఖరము విరిగిపోవుటచే దాని నొకానొక శిల్పకారుఁడు బాగుచేయుసమయమున నతనికి మూఁడు తామ్రఫలకములు దొరికెను. అందులో రెంటినాతఁడు పాడుచేసెను మిగిలినదాతనివద్దనున్నట్లు తెలిసికొని క్రీ॥ శ॥ 1917 వ సంవత్సరమున నేమాఫలకమును సంపాదించితిమి. దానినిఁ జూడఁగా మొట్టిది మూఁడవది నశించునట్లు స్పష్టము. ఆఫలకమును నేము విహారము— ఒరిశా గవర్నరుగారగు సర్. ఎడ్వర్డు అల్బర్టుగెయిట్, కే. సి. యస్. ఐ సి. ఐ., ఐ. సి. యస్ గారికి సమర్పించితిమి. వారందుల వద్యమును మహోపాధ్యాయులగు పండిత హరప్రసాదశాస్త్రి ఎమ్ ఎ., సి. ఐ గారిద్వారా పరిశీలనచేయించి విహారము—ఒరిశా రిసర్చిసొసయిటీవారి జర్నలుయొక్క నాల్గవభాగము రెండవసంఖ్యలో పాటుపల్లోప రాజకుమారుఁడగు మధ్యమరాజుగారి పెక్కలిశాసనమును పేరునదానిని బ్రచురింపఁజేసిరి. కళింగ 280 పొరటు.(అందుల పరంపరేతిహాసము మిందుఁగానఁగును)

ఎడ్వరుటయిజుమెంటు. పా. ప్రకటన, వెల్లడి, పబ్లికేషను.

ఎడ్వర్డుదికన్ఫెసరు. శా. రాజరాజు (శ్రీయుత గౌరవనీయులగు న్యాయమూర్తి చెపా రామేశంగారు బి యె. బి, యల్.) తెలుఁగుదేశమున జనసామాన్యముచే రాజరాజనరేంద్రుఁడని పిలువఁబడుచున్న రాజరాజు ప్రాచ్య చాళుక్యాన్వయ సంజాతుఁడు......మనరాజరాజు చారిత్రమును దెలిసికొనుటకు నాతని కాలపు శాసనములును, నన్నయవిరచితమైన యాంధ్రమహాభారతమును ఆధారములగుచున్నవి. ఆమహారాజు కాలమునాటివి ద్రాక్షారామ దేవాలయమున రెండు మూఁడు శిలాశాసనములు గలవు......రాజరాజు నలుబదియొక్క సంవత్సరములు నిష్కంటకముగ ఒరిపాలనమొనర్చియుండునప్పటికి నాతనిగురించి విశేషచరిత్రాంశము లెవ్వియుఁ దెలియరాకుండు టెంతయు సంతాపకరము. మఱియు నింగ్లాండుదేశముఁ బరిపాలించుచు నీతనికి సమకాలీనుఁడైన ఎడ్వర్డు దికన్ఫెసరు రాజును గూర్చి తెలియుచున్న చారిత్రక విశేషములతో నీతనికాలపు చరిత్రాంశములను పోల్చి చూచినయెడల. మన రాజరాజునుగూర్చి యొక్కవసంగతులు తెలియరావు మఱింత సంతోషహేతువగుచుండును...... రాజరాజునకు నన్నయభట్టారకునిచే బిరుదువాచకముగ వాడఁబడిన రాజరాజ నరేంద్రపదము మాంధాత పురాధీశ్వరునకు గూడ నుండుట చేతను, రాజమహేంద్రవరమున బహుశః సారంగధరుని కథవంటిది జరిగియుండుటచేతను జనులు (కులోత్తుంగుని) రాజేంద్ర చోళుని మాట మఱచి సారంగధరుని కథ రాజరాజు

నకు ముడిపెట్టి, దక్షిణదేశపు నాటకరంగమందలి సారంగధరుని దివ్యచారిత్రమును ప్రత్యక్షదర్శనములందు గాంచి యశ్రుకణములను రాల్చుచున్నారే కాని, యందలి యథార్థమును విమర్శింపకున్నారు. ఏది యెట్లుజరిగియుండినను సారంగధరుని కథ రాజమహేంద్రవరమునకు ముడి పెట్టఁబడినంతవఱకు చరిత్రాధారముగాని, ప్రమాణముగాని లేక యున్నదను మాట నిక్కము. కళింగ. 182 మొ॥ 184 పుటలు.

ఎడ్వర్డు పట్టాభిషేకము. పా. "సీ. ఎవనివిభుత్వమందెల్ల దేశంబుల నగయసౌఖ్యంబుగా నరుగవచ్చు, నెవ్వానియధికృతి నెఁటివార్తలనైన సులభంబుగా వేగఁ దెలియవచ్చు, నెవ్వానియేల్బడి నెందుఁజూచినఁ గాని కడునబ్రంగు పనుల్ గనఁ వచ్చు, నేనిపాలనమునం బట్టి యూవదమేని బలుబీదలకునైనఁ బడయవచ్చు. గీ. నట్టినీడైన గౌరతనం బవనిలోన, ననుపమాన ప్రసిద్ధిచే నలువఁగానఁ, బూర్వరాజన్యులును నినుఁబోలఁగలరె, సద్గుణస్ఫూర్తి యెడ్వర్డు చక్రవర్తి॥ సీ. సౌజన్యనిధియైన శాక్సుకోబర్గు సత్ప్రభుమణి యెవనిపితామహుండు, మానిత ప్రాభవుఁడైన కెంటుప్రభుగ్రామణి యెవని మాతామహుండు, ప్రాంచద్యశుండైన యాల్బర్టునామక ప్రభువులమౌళి యెవ్వానితండ్రి, విమలగుణశ్రేణి విక్టోరియారాణి దీనకల్పకవల్లి యేనితల్లి. గీ. యట్టి నీకిట్టిభువన విఖ్యాతమైన, ప్రాజ్యతరపూజ్య సామ్రాజ్య వైభవంబుఁ గలుగు టెంతయు నుచితంబుఁగాదె తలఁప, సద్గుణస్ఫూర్తి యెడ్వర్డు చక్రవర్తి॥ సీ. అర్థాంగలక్ష్మియై యనుగతి మెలఁగునీ పట్టంపుదేవి పార్శ్వమున నిలువ, నాత్మస్వరూపుఁడై యలరునీకొమరుండు తనరాణితోడఁ జెంతనువసింపఁ, గొడుకుమంత్రులతోడఁ గుడిభుజంబగుముఖ్య మంత్రికట్టెదుటను ముదితహింప, నాజ్ఞాకరుల్ బహిఃప్రాణంబులగు సైన్యనాయకుల్ వలగొని పాయకుండ॥ గీ. మూర్తులూని మీగుణంబులనఁ బెక్కు, దీవులందలి నృపులు సేవావసరము, గోర నోలగమున్న మీ సొంపుఁజూడ, సంతసమొసంగు నెడ్వర్డు చక్రవర్తి." (వర్ణన.)

ఎడ్వెన్టిషస్ బడ్సు. పా. అంటుమొగ్గలు

ఎతఁడు. దే స. ఏ. 1. గూ-ఏతఁడు, ఏబ్రాజ్యుఁడు: చూ, వేఁడు; 2. రూ-ఏతఁడు, ఏపురుషుఁడు: చూ, వేఁడు; 3. రూ-ఏతఁడు, ఎవ్వఁడును: చూ, వేఁడు.

ఎతిఅనిన ప్రతియనువాఁడు. లో. చెప్పినమాట వినకపోవుటయేగాక యెదురు చెప్పువాఁడు. (ఇట్లీకొమ్మఅనిన పత్తిరాట్నమనువాఁడు.)

ఎతిక్సు. ఆం నీతిశాస్త్రము.

ఎతిమోలజీ. ఆం. 1. మానవజాతి శాస్త్రము; 2. శబ్దవ్యుత్పత్తిశాస్త్రము.

ఎతుబరికాఁడు ద్వ. వి. చోరుఁడు. రూ- ఎత్తుబరికాఁడు: చూ, ముచ్చు. 1.

ఎతుబారీ. వా. ధారాళము (గోదావరీమండలమున వాడుక.)

ఎతుబారీమాట వా. ధారాళమైన మాట.

ఎతుబారీవాఁడు వా. ఆదాయవ్యయముల యోచింపక ధారాళముగా ధర్మముచేయువాఁడు

ఎత్తడితత్తడి. వా. అననుకూలము.

ఎత్తనగోల. దే వి 1 గోనెలెత్తి ఎద్దుమీఁద వేయుటకు సాధనమైనకఱ్ఱ. "సీ. తనరుగోణ్యుద్ధారదండాఖ్య యెత్తనగోల నాఁ బట్టెనగోల యనఁగ." ఆం, భా ద్వి వై. 267: చూ, బట్టెనగోల; 2. ఊఁతగా అనించినకోల, ఆనుకఱ్ఱ: చూ, పట్టుఁగొమ్మ.

ఎత్తనగోలు. దే. వి. 1. ఆరంభము: చూ, మొదలు; 2. ప్రారంభము: చూ, యత్నము.

ఎత్తరము. దే. విశే. రూ-ఎత్తరవు, ఉన్నతము. "సీ. ఇలఁజొట్టువడా తుండములమించి పూర్వాంగ మెత్తరంబై పిఱుంద తగ్గియుండ." స్వా. 5, ఆ. 98: చూ, పొడవు 2

ఎత్తరవు. దే. విశే. —పై.—

ఎత్తలి. దే. వి. కొంకుముట్టు: చూ, పనిముట్టు.

ఎత్తికొను. దే. అ. క్రి. 1. పూను. "గీ. ఎట్టి కష్టుఁడైన నిట్టి పాపము సేయ నెత్తికొనునె ధరణి నీవుదక్క." భాగ. ఆర. 6, ఆ. 252 చూ, యత్నించు; స క్రి. 2 అపహరించు, మోసపుచ్చి తీసికొనిపోవు. "భగాసుర కాంతి నెత్తికొనిపోవుట దోసముయామినీశ" వి, పు. 6, ఆ. 89: చూ, దొంగిలించు, 3. మోయు: చూ, వహించు; 4. ఉద్ధరించు, పైకెత్తు. "క. ఇపుడా నన్నెత్తికొనఁ, గృపపుట్టుట నీకు" రామా. 7, ఆ. 31 (మూఁడవ యర్థమునకు నిదియె.): చూ, మీఁదికెత్తు.

ఎత్తికోలు. దే. వి. 1. ప్రయత్నము "క. తగ తరమ ప్రజలఁ దునిమెదు, నరునప్పటి యెత్తికోలునకు సుర విద్యా, ధర ఖేచరులును భీతిఁ, బొరసిరి." భార. విరా. 5 ఆ. 64: చూ, యత్నము; 2. మనోవ్యాపారము, ఎన్నిక. "క. పదివేలఁ జంపఁగానో, పుదునే సను నెత్తికోలుపుట్టినయది" భార. ఉద్యో. 4, ఆ. 409: చూ, సంకల్పము; 3 పట్టుదల. "వ. ఎప్పుడేని మీరలడ్డమాడుదు రప్పుడ శపింతునిట్టిది నాయెత్తికోలు." భార. అను. 2, ఆ. 381: చూ, ప్రతిజ్ఞ. 1.

ఎత్తికోళ్లుమొత్తికోళ్లు. వా. చెలువు "వ్యాపారములన్ని విధములను ఎత్తికోళ్లుమొత్తికోళ్లుగా గానున్నది."

ఎత్తిపట్టు. దే. స. క్రి: చూ, ఎగఁబట్టు.

ఎత్తిపాడుచు. దే. స. క్రి. దోషములెత్తిచెప్పి మర్మము దూఱినాడు: చూ, దెప్పిపొడుచు.

ఎత్తిపాడుపు. దే. వి. 1. దోషములెత్తిచెప్పి మర్మము దూఱినాడుట: చూ, సోల్లుఁఠనము; 2 పరిహాసముతోఁగూడిన మాట, అచ్ఛురితకము: చూ, హాస్యము. 1.

ఎత్తిపోఁత వా. శవమును కాల్చిన భస్మాదులను సంచయనానంతరమున ఎత్తి నీటఁబోయు కర్మ: చూ, సంచయనము. 1.

ఎత్తిలి. దే. అవ్య. బిగ్గరగా. "ఎత్తిలి కావుకావు గనియేడ్చె." హరి పూ. 5, ఆ 1. 51; శివరా. 2. ఆ. 54. చూ, బిగ్గర. (రూ-ఒత్తిలి.)

ఎత్తివేఁత దే. వి. కొట్టివేఁత, తీసివేఁత: చ, వ్యవకలనము. (మైనస్.—.)

ఎత్తివేయు. దే. స. క్రి. 1. తగ్గించివేయు. "వానిపేరెత్తివేయుము": చూ, తీసివేయు; 2, అలక్ష్యముచేయు. "నన్నెత్తివేసి మాటాడెను" చూ, తిరస్కరించు.

ఎత్తు. దే వి. 1. సయ్యము. "తే. గీ. తగుఁబిశాచాఖ్య బూచిబూతము కొలువి, దాలఁపులు సోఁకులెత్తులు దయ్యము నె, గడలు గాలి పిశాచముల్ గాములనఁగ." ఆం, పదా. సుర. 39: చూ భూతము; వై. వి 2.=యుక్తి. జిత్తు: చూ, యుక్తి; 3.=యుక్తి, ఉపాయము, ఎత్తుగడ. "గీ. ఇంతవట్టును నాపాల నిచఁటఁగూడె, నేమిసేయుదుఁ బనికిఁ బైయెత్తుఁ దోఁచ, దనుచుఁ జింతాపరంపరాత్యంత దంతు, రాంతరంగంబులో నుండె నవ్విభుండు." రామా. 7, ఆ. 48: చూ, పెరవు; 4 =యత్నము. పూనిక. "చ. విలసిత మోహదాహకరివేదన పొమ్మని యెత్తుపెట్టఁగా." హంస. 1, ఆ. 114: చూ, యత్నము; 5. పూలదండ; చూ, భూషణము. 2; 6. చదరంగపుఎత్తు. "ఎత్తుపై యెత్తువేసి భోసిరాజు ఆటకట్టుజేశాఁడు."

చూ, కాఁపు; 7. ఉన్నతి. "ఉ. తమ్ములకెల్లఁ బెద్దయగు తామర సోదర నాభికా సరో, జమ్మది విశ్వముం విధివశమ్మునఁగాని సృజింపఁ జాలదీ, తమ్ముల యెత్తు చిత్రితమ్మ" వసు 5, ఆ 102: చూ, పొడవు. 2; 8. ¼ మణుగు=పాతిక మణుగు-రెండువీసెలు. "చింతపండు ఎత్తు తూఁగాయిమ్మ". చూ, తక్కె; 9 ఉపాన్నము. "సీ తోలునాఁడు శోధ్యునిఁ దులఁదూచి యూతని యెత్తైనయొద్దిక తెల్లఁదాఁచి." విష్ణు. వ్య, కాం. 117 చూ, తూనిక; బ. 10. వలపుకత్తై వలచినవానికిచ్చు ధనము. "సీ. పద్మాక్షస్యపురి ననుభవమునకీవయె త్తులువెట్టు దనఁగ రావల సె నిటకుఁ, దెలుపుమా." ఆము. 2, ఆ 21: చూ, ఎదురు (బ. ఎత్తులు); విణ. 11 ఉన్నతము. "సీ. ఔదల కుపధానమగు సాంపువహింపఁ గుడికరంబెత్తుగానిడి చెలఁగి." శేష. 4, ఆ: చూ, పొడవు. 2; అ. క్రి. 12. జనించు. "క. కౌరవులు సేయునపుడతి, కారణముగఁ గోపమెత్తు" భార. శాంతి. 1, ఆ. 18: చూ, పుట్టు. 2; 13. నిర్గమించు, బయలుదేఱు "వ ఎత్తైతుచోట్లనువిడిదలలయందునులోనుగా నిస్సాణాదులైన యుద్భట చిహ్నంబులు ప్రకటింపక." భార. విరా. 3, ఆ 132: చూ, వెళ్లు 3; స.క్రి. 14 అపహరించు. "ఆసొమ్మ వాఁడే ఎత్తినాఁడు.": చూ, దొంగిలించు; 15. యుద్ధమునకు ప్రయత్నించు. "గీ. అనిక వ్వరిఁగాని యతండు, కౌరవులమీఁద నెత్తిరాగడఁగువాఁడు." భార. ఉద్యో. 2, ఆ. 168: చూ, దండెత్తు; 16. ఉద్ధరించు. "చెలిప్రాణమెత్తుటసదె." హరి. ఉ. 7, ఆ: చూ, మీఁదికెత్తు; 17. గ్రహించు, కైకొను. "నీవా పుస్తకము నెత్తితివా.": చూ, పుచ్చుకొను; 18. వెలకుఁదీయు. "ఈబండిని ఏలములో నేను ఎత్తితిని": చూ, విలుచు; 19. (నల్లునునీరు) పాటించు. "సీ. నీరెత్తువేళల నీరెత్తుఁబాదు పాదునకుఁ గాలువలు పొందుగనమర్చి." కళా. 4, ఆ. 76: చూ, పాటించు; 20 భాషించు. "అక్కడ యీమాట యెత్తకుము," : చూ, వచించు; 21. మోయు. "వాఁడు మందిసేరెత్తెను": చూ, వహించు; 22. ఎత్తి నకలు వ్రాయు. "ఇది మఱియొక గ్రంథమునుండి యెత్తి వ్రాసితిని." : చూ, సంగ్రహించు; 23. (సానమీఁద గందము)ఊర్చు: చూ, ఊరుచు. 2; (24. మాట్లాడ యత్నించు: చూ, నోరెత్తు; 25. పరు ‹ త్తుటకుయత్నించు చూ, పరు ‹ త్తు, 26. బిచ్చమెత్తుటకు యత్నించు: చూ, బిచ్చమెత్తు; 27. నేలపైగింజలొక్కొక్కటి పైకియేఱు చూ, ఏఱు; 28. అల్లరి పుట్టు: చూ, గోలెత్తు; 29. నొప్పిపుట్టు: చూ, నొప్పియెత్తు మున్నగునవి సందర్భానుసారముగ నూహింపఁదగును.)

ఎత్తుఁడ. దే. వి. 1. ఉపాయము: చూ, పోవు; 2. కడఁక: చూ, యత్నము.

ఎత్తుగడ్డలు. ద్వా. వి బ. ఎత్తుడు పొయ్యిగడ్డలు, పొయ్యి పొక్కిళ్ళు (వా): చూ, పొయ్యి.

ఎత్తుగీతి. మి. పా. గీతి: చూ, తేఁటగీతి. చూ, వృత్తము. 1.

ఎత్తుగున్న. ద్వా. వి శేత యేనుఁగుపిల్ల. "ఎ, గీ. అంటి మదపుటేనుంగుల కమరకరటి, యెత్తు గున్న" చంద్రా. 1, ఆ. 48: చూ, హస్తి.

ఎత్తుట. దే. వి. పైకెత్తుట. (సం. ప):—ఉన్నమనము-రూ- ఉన్నయము-ఉన్నాయము.

ఎత్తుదెంచు. దే. అ. క్రి. (ఎత్తు + తెంచు.) దండెత్తివచ్చు. "అ. కాలయవనుఁడనఁగఁ గాలకల్పుఁడు శత్రుఁ, డేచిమధురమీఁద నెత్తుదేర." హరి. ఉ. 2, ఆ. 107. (ఏఁగుదేర అని పాఠాంతరము.): చూ, ఎత్తు. 15.

ఎత్తుపడు. ద్వ. అ. క్రి. ఓపికలేనిదగు. "గీ. బెం దగిలెడు వాఁగనెత్తుపడియె ననుటలగు." ఆం, భా. త్ర, కాం. 96; "ఆవు ఎత్తుపడి యీనలే కున్నది.": చూ, వలియు. (రూ-ఎత్తువడు.)

ఎత్తుపెట్టు. గే. స. క్రి. పురికొలుపు. "చ. విల సిత మోహదావపరివేదన పొమ్మని యెత్తు పెట్టఁగా." హంస. 1, ఆ. 114: చూ, ప్రే రేపించు.

ఎత్తుపైయెత్తు. పా. యుక్తిపైయుక్తి.

ఎత్తుబరికాఁడు. దే. వి: చూ, రూ-ఎతుబరికాఁడు.

ఎత్తుబిడ్డ. ద్వ. వి. తల్లిలేని లోటులేక పెంచిన బిడ్డ: చూ, శిశువు.

ఎత్తుభారము. మి. విశ. పాడు: చూ, శూన్యము

ఎత్తుబాయి. దే. వి. రెండుకీసెల తూనికతెలుపు కట్టె.

ఎత్తులకెక్కువాఁడు. ద్వ. వి. భూతేశుఁడు: చూ, శివుఁడు. (ఇట్లు ఎత్తులవేలుపు. మొ.)

ఎత్తులమారి. ద్వ. వి. తంత్రిగొట్టు, తంత్రములు పన్నువాఁడు

ఎత్తులు. పా. బ. తంత్రములు. "ఎత్తులు పెట్టు దుము."

ఎత్తువచ్చు. దే. అ. క్రి. సమానమగు. "వ. అఖి విద్యా నైపుణ్యముగల భూపకుమారులతోఁ బనులకాఁపరులెత్తువత్తురేయని కొరి వ్య స నవ్వుచుంబలికిన." భాగ. 10, స్కం. ఉ. 800: చూ, సరిపోవు. 1.

ఎత్తువడు. ద్వ. అ. క్రి. 1: చూ, రూ- ఎత్తుప డు. "సీ. ఎత్తువడ్డ మహాకుభృత్తుల నతులిత ధృతిఁజెరిచిఁగొనని ధీరభటులు." వసు. 2, ఆ. 152; 2. చెడు. "వానిపేరు యెత్తువడె.": చూ, నశించు.

ఎత్తువేయు. దే. స. క్రి. 1. తూనికవేయు: చూ, తూఁచు; 2. (చదరంగమున) ఎత్తువేయు. "ఎత్తువేసి ఆటకట్టినాడు."

ఎత్తువోవు. దే. అ. క్రి. (ఎత్తు + పోవు.) 1. చెడు: "గీ. శిలచిగురుఁబోఁడియై యుల్లసిలనోఁర్చి, యెత్తువోయిన గౌతము నిల్లునిలిపె." రామా. 4, అ. 57: చూ, నశించు; 2 క్షీణించు, తగ్గు. "క. అవియును నొకటికొకటి కె, త్తు వోక పెనఁగిననుఁగని మధుత్రిపురహాంతల్, సన గణతో నగుడంగాఁ, దివిచిరి ఖేచరగణంబు దివిరి నుతింపన్." ఉ, హరి. 6, ఆ. 160 చూ, సుగ్రీవ్య. 9.

ఎత్తెల. దే. వి. చేఁపలఁబట్టు అడ్డువల. "క. వే వుర నూఁడులనెత్తెలఁ, గరముల మత్స్యములఁ బట్టి కెడుసంతసమున, బోఁగయు మేఁ గాళ్లం గుత్వఁగఁ గరమూహిఁచి నుదిఁ బాత్ర స్థకా లజ్జుఁడనన్. భార. శాంతి 3, ఆ. 193. చూ, వల. 1.

ఎత్తెసరు. దే. వి: చూ, రూ-అత్తెసరు.(వాడుక) "స్వయంపాకస్థులు యెత్తెసళ్లు వేయుచు న్నారు."

ఎద. దే. వి. 1 పశుబుతువు. "వ ఎదపదనునం బోదలు పెట్టులకుం జుట్టంబులై." స్కా 4, ఆ. 87 చూ, రేతస్సు. 1; వై. వి. 2.=హృత్, గుండె; అచ్చ. సుం, కాం. 12: చూ, హృదయము. 2; 3. భయము. "సీ. ఎద డింది మదమొంది గదనొంది రొదఁజెంది పొద సంది పెదపంది మెదుకునొక్కఁడు."చంద్రా 2, ఆ: చూ, వెఱపు; 4. రొమ్ము: చూ, వక్షము.

ఎదఁగందు. ద్వ. వి: కందుగల దుండగీఁడు, చంద మామ. "సీ. చలువలదొరచెందు జాబిల్లి యెదఁగందు కలువలవిందు పాల్కడలికందు, వెనకయ్య పగవాఁడు వెన్నెలతోఁడు..." ఆం, పదా. సుర 28: చూ, చంద్రుఁడు.

ఎదచోలి. ద్వ. వి. గాలి "చ. చిలుకలమేఁత మబ్బుపగ బెంత హాయాదణిగాలి...సోఁకెద

చాలిగాఁ బ్రకర్వలి వినుకందుగాఁడుప వాయు వెసంగును." ఆం, పదా. సుర. 85: చూ, దవాయువు

ఎపదిలము. ద్వ.వి అవధానము. "తే,గీ. హెచ్చరిక హెచ్చరింపనయద పలుము, హెచ్చరిక పోణిమి యెచ్చరికసేగ ననవ, ధానముగు." ఆం, పదా. గుణ. 12: చూ, హెచ్చరిక.

ఎదపుట్టులు ద్వ. వి. బ. చన్ను. "క. పేనుగుబ్బ చన్నుపాలిం, డ్లనఁ బెక చాఁచి యెదపుట్టులఁ గుచములకొక" ఆం, పదా 2, స 77: చూ, స్తనము.

ఎదపుచ్చేలసామి. ద్వ వి శ్రీమన్నారాయణుఁడు శ్రీవత్సమను పుట్టుమచ్చల దేవుఁడు, వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

ఎదవదు. వై. అ. క్రి (ఎద + పడు.) అవలు, భయపడు. "క. ఆవ్వేళ దివ్యబాణము, నెన్నియుఁ బనిసేయకున్న నెదపడి యదిలోఁ, గవ్వడి కవ్వడి దూలఁగ, నవ్వదుఁ జితాంగుఁడగు యుండెఁ గ్లనియెక" జై. 7, ఆ 42: చూ, వెఱచు.

ఎదావు దే. వి. (ఎద + ఆవు.) సంజ్ఞ. (గర్భము దీనియందు ధరింపఁబడును. ఎదయై యాఁబోతుచేత వెంటాడఁబడిన యావు.) రూ- వెదావు: చూ, ఏనువు.

ఎది. దే. స. ఏశబ్దమునకు అమహద్గక ప్రథమైక వచనము. "ఏయూఁడుది, ఏపశ్వాది, ఏజడ వస్తువు.": రూ-ఎద్ది-ఎయ్యది-ఏది-ఏదీ-ఏయది, ఏమి

ఎదిరి. దే. వి. 1. ఘాతుఁడు: చూ, శత్రువు. 1; 2. అభియానము, జయమునకయి ఎదురుకొని పోవుట: చూ, తలపాటు. 2.

ఎదిరించు. దే. స. క్రి. ఎదురుకొను: చూ, ప్రతిఘటించు.

ఎదిరింపుటు. దే. వి. అభియానము, జయమునకయి ఎదురుకొనిపోవుట: చూ, తలపాటు.2

ఎదిరికొనుట. దే. వి. —పై.—

ఎదిరికోలు. దే. వి. —పై.— "సీ. ఎదురు, కొనుట యెదురేఁగుట యెదిరికోలనంగ, నభిగమన మొప్పు." ఆం, భా. ద్వి, కాం. 178.

ఎదిరిపరగణాస్తుదార్లు. పా. కొంటురు పిటీషనర్లు.

ఎదిరిపక్షమువారు. పా. —పై.—

ఎది-పిటీషనర్లు. పా. —పై.—

ఎదిర్కొనుట. దే. వి: చూ, రూ-ఎదిరికొనుట.

ఎదుగు. వై. వి. 1, అధికము. "సీ ఎచ్చు పెల్లుఁ దనము హెచ్చు మిగిలి, మిక్కిలి యెక్కువ మెండగ్గలము పెచ్చునుగునాఁగ నధికంబుదోఁచు చుండు" ఆం, భా. తృ, కాం 24: చూ, హెచ్చు. 1; వై అ. క్రి. 2. పెరుగు. "ఎదుగుబోదుగు యెన్నటికిని కాన్పింపదు.": చూ, వర్ధిల్లు

ఎదుగుడు. వై. వి. అధికము: చూ, హెచ్చు.1.

ఎదుట దే. దక్రి. పురోగ్రకము: చూ, మోల్ల.

ఎదుటివాఁడు. ద్వ. వి. అభిముఖుఁడు: చూ, సమ్ముఖుఁడు.

ఎదురగు. దే. అ. క్రి. అభిముఖమగు: చూ మోహరించు. 1.

ఎదురాడు. దే. అ. క్రి. (ఎదురు + ఆడు) వ్యతిరేకముగా సంభాషించు, మాటాడు, మాఱుపలుకు: చూ, వచించు.

ఎదురీదు. జా. ఎదురుగానీదు. "నీటికెదురీదు."

ఎదురు. దే. వి 1 ముందు. "క. ఒకమరికిరీటి కట్టెది, రికినటిముట్టెఁ బోయి లేని రెండవమాటి, యెదుర్కొనుట కోర్వఁగ వేరయి, రోకట్టుఁగురు రాజుసేన యోధులలోనక." భార. విరా. 5, ఆ. 55: చూ, ముందఱ. 1; 2. రూ-ఎదిరి. ఘాతుఁడు. "క. దుర్ముఖ, వికర్ణ, కర్ణాది యోధవీరుల కెదురే." భార. విరా. 4, ఆ.

చూ, శత్రువు. 1; 3. వలపుకత్తె వలచినవాని కిచ్చు ధనము. "ఇంటిలోనున్న వస్తువు లెదురు వెట్టె." హంస. 2, ఆ. 112: చూ, ఎత్తు. 11; 4 ఎదుటివాఁడు. "ఎదురొగ్గవలయు." భార. కర్ణ. 1, ఆ. 313: చూ, సమ్ముఖుఁడు; విశే. 5. అన్యుఁడు. "క. పదపడి దుస్తరమగు నీ, పదమూఁడవయేఁడు గడపఁబడుట యరిది త, మ్మెదురెఱుఁగమికై యాపద, లొదవిన సైరిం చిరిట్టి యునికియుఁగలదే." భార. ఉద్యో. 1, ఆ 9: చూ, పరాయివాఁడు; స. క్రి. 6. ఎదిరించు: చూ, ప్రతిఘటించు; పా. 7. ప్రత్య భియోగము. (కవుంటరు.), దావా; 8. శకునము. "నంబి నీ కెదురుగా రాకుండుటయే ఉపకారమన్నాఁడట.".

ఎదురుకట్టుల. దే. ద్రి. రూ-ఎదురుకట్ల. ఎదుటి ప్రదేశమున. "క. అల్లంత నెదురుకట్టుల, నల్ల మలరఁగాంచి." భో. 5, ఆ. 216: చూ, మోల.

ఎదురుకట్ల. దే. ద్రి. —పై.— "గీ. గొల్లపశు చులు చని గుంపుగూడి చూడ, జోలు దామెన త్రాడును లీలతోడ, నీడ్చికొనివచ్చి తమయింటి యెదురుకట్లఁ, దసరు ధవళార్జునం బులఁ దగులఁబెట్టి." వి, పు. 7, ఆ 137.

ఎదురుకుత్తుక. దే. వి. అంకిళ్ళుపట్టుకొనెడి యొక తెవులు: చూ, రోగము. 1.

ఎదురుకొనిలేచుట. దే. వి. ఇంటికి వచ్చిన పెద్దలకుఁ జేయుమర్యాద: (సం. ప):—అభ్యాగమము, అభ్యుత్థానము.

ఎదురుకొను. దే. అ. క్రి. 1. రూ-ఎదుర్కొను. అభిముఖమగు: చూ, మోహరించు. 1; స. క్రి. 2. రూ-ఎదుర్కొను, ఎదిరించు "వాఁడు నన్నెదురుకొని నిలువనేరఁడు.": చూ, ప్రతిఘటించు.

ఎదురుకొనుట. దే. వి. రూ-ఎదుర్కొనుట. అభిగమము: చూ, తలపాటు. 2.

ఎదురుకోలు. దే. వి. 1 —పై.—, 2. వివాహమునఁ బడుచు యింటివారు వరుని కెదురుగాఁ బోవుట. —పై.—; 3. పూజ్యులు వచ్చునపుడు ఎదురుగాఁ బోవుట. —పై.— (రూ-ఎదుర్కోలు.)

ఎదురుగడ. దే వి. (ఎదురు + కడ.) సమానాకృతిక భాగము, ప్రతిరూపము, మాఱువ్రాసిన యొడంబడికలోఁగునది. "ఎదురుగడ యొడంబడిక, ఎదురుగడ లెక్క." మెం. (కవుంటరుపార్టు)

ఎదురుగాలి. ద్వ వి. గోగంధనము: చూ, వాయువు.

ఎదురుచు దే అ. క్రి 1. రూ- ఎదుర్చు-ఎదుర్చు. అనుకూలము కానిదగు: చూ, ప్రతికూలమగు; 2 రూ-ఎదుర్చు- ఎదుర్చు. ఎదిరించు: చూ, ప్రతిఘటించు.

ఎదురుచుక్క. ద్వ. విశే. 1. అశుభప్రదము, అనిష్టము, కానిది, కూడనిది. (చుక్కయనఁగా శుక్రుఁడు శుక్రుఁడెదురగుట యనిష్టప్రదము గనుక లక్షణచే నీయర్థమువచ్చినది.) జా. 2. చుక్క యెదురు, విరోధము. "ఒరయికగా నెదురుచుక్కయును గాకున్నఁ." రామా.

ఎదురుచూచు. దే. స. క్రి. వేచు: చూ, ప్రతీక్షించు.

ఎదురుతంటసము. పా. పితూరీదారునకు వేయు జరిమానా.

ఎదురుపడు. ద్వ. అ. క్రి. 1. రూ- ఎదుర్పడు. ఎదురుగావచ్చు. "దారిలో వాఁడెదురుపడెను.": చూ, మోహరించు. 1; 2. రూ- ఎదుర్పడు. ఎదురుతిరుగు. "వాఁడు వ్యాజ్యములో యెదురుపడి పనిచేసినాఁడు.": చూ, ప్రతిఘటించు.

ఎదురుపాటు. ద్వ. వి. రూ-ఎదుర్పాటు. ఎదురు పడుట: చూ, తలపాటు. 2.

ఎదురుప్రతి. పా. ఎదురుబడి ప్రతి, సమావాక్య తీక భాగము, ప్రతిరూపము (కౌంటరుపార్టు.)

ఎదురుబడి. ద్వ. వి. 1: చూ, ఎదురుపాటు; 2. ఎదురుగనుంచబడిన పాఠశాల. (రైవల్ స్కూల్.)

ఎదురుబడిప్రతి. పా: చూ, ఎదురుప్రతి.

ఎదురుబడి. పా ఎదురుగ (కక్షగ) మాట్లాడుట. "వాఁడు ఎదురుబడిగ మాటలాడెను." (గోదావరీమండలమున వాడుక.)

ఎదురుబడివాఁడు. పా చెప్పినమాటకు అడ్డుచెప్పువాఁడు

ఎదురుబడివాదము. పా. 1 చెప్పినది సబబుఅయినను యెదుటివాఁడు అడ్డుచెప్పుటయే ప్రధానముగాఁగల వాదము; 2. ఒకవకీలు చెప్పినదానిని ఖండించుచు ఎదుటివకీలుచెప్పెడి సమాధానము. (ఆర్గ్యుమెంటు.)

ఎదురుమ్రోల. ద్వ వి: చూ, ఎదురుబడి

ఎదురుమ్రోయు. ద్వ. అ క్రి. ప్రతిధ్వనించు: చూ, మాఱుమ్రోయు.

ఎదురురొమ్ము. ద్వ. వి.ఱొమ్మునడిమిభాగము: చూ, వక్షము.

ఎదురెక్కు. ద్వ. స. క్రి. 1. (నీటికి) ఎదురుగాబోవు "తియ్యనీటికి చేప ఎదురెక్కు."; 2. తిరుగఁబడు "వ్యవహారము ఎదురెక్కినది: చూ, పల్లటిల్లు

ఎదురెత్తు. జా. అడ్డు, పైఎత్తువేయుట "అల దైవంబిత్తరిమపై కెదురెత్తువేయుచున్నది."ధర్మజ.

ఎదురేగు. దే. అ. క్రి. (ఎదురు + ఏగు.) ఎదురగు, ఎదురుగాఁబోవు:చూ, మోహరించు.1.

ఎదురేగుట. దే. వి. 1. అభిగమము: చూ, తలపాటు. 2; 2. ఎదురుసన్నాహము, పెండ్లి నాలుగవనాటిరేయి దొంగవేలిమి (శేషహోమము) ముందు తెల్లవారుజామున జరుపు ఊరేగింపుటుత్సవము.

ఎదురొత్తు. దే. అ. క్రి. (ఎదురు + ఒత్తు.) రతియందలి చేష్ట: చూ, మాఱొత్తు. (చూ, రతిబంధము.)

ఎదురొత్తులు. దే. వి. బ. (ఎదురు + ఒత్తులు.) రతియందు పురుషుఁడొత్తినపుడు స్త్రీ మరల నొత్తుట: చూ, మాఱొత్తులు. (చూ, రతిబంధము.)

ఎదురొక్కను. దే. అ. క్రి, స. క్రి: చూ, రూ-ఎదురుకొను

ఎదురొక్కనుట. దే. వి:చూ, రూ-ఎదురుకొనుట.

ఎదురోళ్ళలు. దే వి చూ, రూ- ఎదురుకోలు. "సీ. తనచక్రమునకు నాతని దివ్యతేజంబు గురుభావమున నెదురోళ్ళలుసేయ." కళా. 2, ఆ 32.

ఎదుర్చు. దే. అ. క్రి. 1: చూ, రూ-ఎదురుచు. 1; స. క్రి. 2: చూ, రూ- ఎదురుచు. 2. "ఉ. తమ్ములు వీఁగినంబతి యుదగ్రతభీమునెదిర్చి యార్చుచున్," భార. భీష్మ. 2, ఆ. 232.

ఎదుర్పడు. దే. అ. క్రి: చూ, రూ-ఎదురుపడు. (ఎదురుతిరుగు.—"చ. యవన జరాసుతాదులకు నాజినెదుర్పడలేక " భాగ.3, స్కం.92.)

ఎదుర్పాటు. ద్వ వి: చూ, రూ-ఎదురుపాటు.

ఎదుఱొమ్ము. అం. కళాస్థానములు పదునాతింటిలో నొకటి: చూ, కళాస్థానములు.

ఎదుఱొమ్ముకుంపటి. జా. గుండెలబరువు. అనివార్యమయిన కష్టమును గలిగించు వస్తువు. "పతికెదుఱొమ్ము కుంపటిగఁ బాల్పడకుండనిలక్ష్మి." శ్రీనివాసవిలాసము.

ఎద్దడి. దే. వి. 1. దారిద్ర్యము: చూ, బీదతనము; విణ. 2. దరిద్రము: చూ, బీదతనము; 3.పట్టి

ఎనమనూఱు. దే. స. (ఎనిమిది + నూఱు.) ఎనిమిది నూఱులు: రూ- ఎ న మ న్నూ ఱు (సం. ప)·— అష్టాశతము.

ఎనమన్నూఱు. దే. స. —పై.—

ఎనఁబడి. వా. స· చూ, ఎనఁబడి.(రూ-ఎనభై.)

ఎనయిక దే. వి 1. కూడిక. "క. వినుఁడీ తగు సంబంధవు, నెనయికగని మోచి తెచ్చి యిచ్చె నసరి చు,ల్కానిఁ దలు." ఆము 6, ఆ. 119: చూ, సంయోగము; 2. పోలిక: చూ, సమానము

ఎనయు. దే. అ క్రి. 1 అనుకూలమగు. "ఉత్సవ ల్లలో నుండా కృష్ణునిమూర్తితో నెనయునీస న్మూర్తి." హరి. ఉ. 5, ఆ. 176: చూ, సరిపోవు 1, స. క్రి. 2. పొందు "ఉ. గినగిన నెల్లపాత్రిద్దుఁగొని కాలెడు వేఁడిమిఁ బేర్చునగ్గి వే, నెనయనుడగ్గి బాన్ సయిఁపక " హరి. పూ 1, ఆ 170: చూ, ప్రాప్తించు; 3. అంగీకరించు. "క. ఎనయుఁడనీవు పౌరుష విహీనుఁడ వగ్ని జేంద్ర నందనున్." భార. కర్ణ. 2, ఆ. 28. చూ, సమ్మతించు.

ఎనర్జి. ఆం శక్తి.

ఎనలాజికల్ స్కూల్. ఆం. సారూప్యపంథ.

ఎనామలు. ఆం పింగాణి, వలాము.

ఎనాలాజి. ఆం. పోలిక.

ఎనాలిసిస్. ఆం. విభజనము, అన్వయము, పృథక్కరణము.

ఎనాటమీ. ఆం. శారీరనిర్మాణ శాస్త్రము, శరీర వ్యవచ్ఛేద శాస్త్రము.

ఎనార్కి. ఆం. అరాజకము, అనాయకత్వము.

ఎని. ద్వ. స. ఏ. 1 (ఎంతశబ్దమునకు అమహదర్థక బహువచనాదేశము. హల్లు పరమగుచో నిత్యలోపము వికల్పముగనగు.) ఎంతసంఖ్య కలవి: చూ, రూ- ఎన్ని; 2. అన్నియు, ఎన్నిగలవో అన్నియును: చూ. రూ- ఎన్ని.

ఎనిక. దే. వి. 1. నాలుగుపోఁగుల నూలుదారము: రూ- ఎనికె; 2 రూ- ఎనికె, ఎన్నిక, గణనము. "క. తనకు౦ తెంధియుఁ బొసతి, నెనిక మిగులఁ దిట్టసేని నేఁబదిపణముల్, తనకు౦ తె హీనుఁదిట్టినఁ దనకుఁ బండ్రెండునగయు దండువులుగుర్" సిద్ధా. సార్, కాం. 45: చూ, సంకల్పము.

ఎనికె. దే. వి. రూ—పై.—

ఎనిమిదడుగులమెకము. ద్వ. వి. దచ్చియాడుగుల మెకము: చూ, శరభము. 1.

ఎనిమిదవది. దే వి 1. జ్యోతి.— ఆయుస్థానము: (సం. ప)·— అష్టమము; 2. ఎనిమిదవ యంకెకు గుఱుతు: చూ, అష్టమము. 2.

ఎనిమిది. దే. స. 1. రూ- ఎన్మిది "ఆ. ఎనిమిదతునముల నేర్పడనెఱిఁగియు, వినియుఁగనక రాక వెలయువానిఁ, దనువుమఱచి తెలియఁదత్వాత్ముఁడగునురా." వేమన 658: చూ, దచ్చి.

ఎనిమిదికాళ్ళచుక్క. ద్వ. వి. అజైకపాత్తు, పూర్వ భద్రపదానక్షత్రము : చూ, నక్షత్రము 1.

ఎనిమిదికాళ్లంకెనెల ద్వ. వి. భాద్రపదమాసము: చూ, మాసము 1.

ఎనిమిది యక్కరములు.పా 1.(సూర్యుని)అష్టాక్షరి; 2. యరలవమదనస.

ఎనియు. దే. అ క్రి. కలిసికొను "పప్పు బాగుగాఎనిసినది ": చూ, సంకరమగు

ఎనీమా. ఆం. వస్తి, వస్తికర్మ, పిచికారి (క్లిస్టర్.)

ఎనీస్తెటిక్సు. ఆం. క్లోరోఫారము.

ఎనుచు. దే. ప్రే. ఎనియఁజేయు, ఎనుపు: చూ, కలియఁబెట్టు.

ఎనుపతేలు ద్వ వి (ఎనుము + తేలు.) నల్లతేలు. చూ, వృశ్చికము. 1.

ఎనుపదూడ. దే. వి. గేదెదూడ: చూ, కయూహము.

ఎనుపకొంగశాలు. ద్వ. వి. ఒకానొకచెట్టు: చూ, వృక్షము.

ఎనుపసరము. ద్వ. వి. (ఎనుము + పసరము.) బర్రె: చూ, మహిషి.

ఎనుపు. దే. క్రి. ఎనియఁజేయు "పప్పులో ఉప్పువేసి ఎనుపుము.": చూ, రూ- ఎనుచు.

ఎనుపుడు. దే. వి. ఎనుచుట. "పప్పులో ఉప్పువేసి ఎనుపుడు."

ఎనుపెంటి. ద్వ. వి. (ఎనుము + పెంటి.) గేదె: చూ, మహిషి.

ఎనుపోతు. ద్వ. వి. (ఎనుము + పోతు.) దున్న: చూ, మహిషము.

ఎనుబండ్రు. ద్వ. స. ఎనుబదిమంది. (ఎనుబదికి మహన్మహత్త్యార్థకరూపము)

ఎనుబదవది. ద్వ. విణ: చూ, అశీతితమము.

ఎనుబది. ద్వ. స. (ఎనిమిది + పది) ఎనిమిది పదులు: చూ, అశీతి. (80.)

ఎనుబదినాలుగు లక్షలు. పా. స. 84,00,000. "క. ఎనుబదినాలుగు లక్షల, తునఁబరఁగిన జీవరాసులందును మునుఁదా, జనియించు విధముఁదెలిపిన, మనుజుఁడెపోదారిగాంచు మహిలోవేమా." వేమన. 671. (వందలస్థానము, వేలస్థానము, లక్షలస్థానము కుడినుండి ఎడమవైపునకు లెక్కించి తెలిసికొనవలెను.)

ఎనుము. త్రై. వి. రూ-ఎనుమ. బర్రె: చూ, మహిషి. (వృత్తియందు అంత్యవర్ణలోపము. "ఎనుపెంటి, ఎనుపోతు" మొ.)

ఎనెమ్మ. దే. వి. పురిటిపురుగు: రూ- ఎన్నెమ- ఎన్నెమ్మ.

ఎన్నఁడు. దే. వి. ఏ. (ఏ + నాఁడు.) 1. ఏ కాలము "అతఁడెన్నఁడు వచ్చునని,":ఎపుడు- రూ - ఎప్పుడు - ఎప్డు; 2. ఎప్పుడు. "ఎ, గీ. భూతములుగ్రాలు నెన్నఁడేఁ బుట్టి నిండ్లనపుడు వారణాసీక్షేత్ర మైదుకోసు, లంతమేర యుపద్రవంబందకుండు." కాశీ. 2, ఆ. 51. (ఎన్నఁడేని యనుచో ఏని శబ్దము వాక్యాలంకారార్థము.): ఎపుడు-రూ-ఎప్పుడు-ఎప్డు; 3. ఎల్లప్పుడు. (ఇది యీ యర్థమందు ద్విత్వాంతము): ఎపుడు-రూ-ఎప్పుడు-ఎప్డు; (సం. ప్ర)—కర్త్రా.

ఎన్నాళ్లు. దే. వి. బ. (ఎన్ని + నాళ్లు.) ఎన్ని దినములు "క. ఎన్నాళ్లుబ్రదికి భువిలోఁ, గన్నుల వలపునఁజిక్కి కామాతురుఁడై, యున్నను జచ్చిననొకచే, తన్నెఱుఁగని యీఁగ సచ్చు తఱబడి వేమా." వేమన. 657.

ఎన్ని. ద్వ. స. ఏ. 1 (ఎంతశబ్దమునకు అమహద్దర్థక బహువచనాదేశము) ఎంతసంఖ్యకలవి. "ఆ. ఎన్ని మతములైన నేమంత్రమైనను, సత్యమింతలేక జాడవిడదు, సత్యముగలదేని జగతిలోద్విజుఁడగు "వేమన 667: చూ, రూ-ఎని; 2 అన్నియు, ఎన్నిగలవో అన్నియు. "ఆ. ఎన్నితనువులైన మృతికి సద్దముగావు." "ఆ. ఎన్నితపములేడ్చి యెన్నినోములనోచి, యెంతకష్టపడిన నేమిలేదు, గురునిబోధలేక దొరకదెందును ముక్తి." "తే. ఎన్నిదినములు బ్రదికిన నేమిఫలము." వేమన. 660. 661-662; "ఉ. ఏకపుఁబోరికయైన కుత్రితెన్నియు నేర్పననేర్పరించి." (ఇది యువర్ణాంతమైనప్పుడే యీ యర్థముకలదిగాఁ గానఁబడియెడిని,) భో.1, ఆ. 7: చూ, రూ-ఎని. (చూ, ఎవ్వఁడు. దీనికి ఏని శబ్దము వెనుకఁ జేరునపుడు అనేకము అనెడి యర్థము కలుగుచున్నది. "ఏను గయ్యపు కతనంబు లెన్నియేనిగంటిని." భాగ. ఉద్యో. 3, ఆ. 41: చూ, ఇన్ని.)

ఎన్నిక. దే. వి. 1: చూ, రూ-ఎనిక. పా. 2. ప్రతినిధుల నెన్నుకొనుట. (ఎలెక్షన్, ఎలెక్షను.)

ఎన్నికచేయు. ద్వ. స. క్రి. లెక్కపెట్టు: చూ, లెక్కించు.

ఎన్నికదారులు. పా. నియోజకులు (ఎలెక్టర్సు.)

ఎన్నికపెట్టు. ద్వ. స. క్రి: చూ, లెక్కించు.

ఎన్నికఫిర్కా. పా. నియోజకమండలము. (కాన్‌స్టిట్యూట్ యేజన్సీ)

ఎన్నికయిడు. ద్వ. స. క్రి: చూ, ఎన్నికచేయు

ఎన్నికల అధికారి. పా. (ఎలెక్షన్ ఆఫీసరు) ఎన్నికల వ్యవహర్త.

ఎన్నికవర్గము. పా. నియోజకవర్గము. (ఎలెక్టోరేట్.)

ఎన్నిగుండెలు గలవు. జా. ఎంతధైర్యముండెను. "ఎవఁడు సేతలంక సేరికెన్ని గుండెలు గలవు వానుపిర్రయనుకేర." కళాపూర్ణోదయము.

ఎన్ను. దే. వి. 1. వరియెన్ను మొ: చూ, వెన్ను; స. క్రి. 2. ఆక్షేపించు, ఎంచు. "సీ. చంద్రచంద్రాతప చందనశారదా శారదాంభోదకేసరుల నెన్ని." గని. 1, ఆ. 54: చూ, నిందించు; 3. గణించు, లెక్కపెట్టు: చూ, లెక్కించు.

ఎన్నుకోను. పా (ఎలెక్షన్) ఎన్నిక.

ఎన్నువ దే. వి ఆఁడువారేమ్నునపుడు అనుభవము నెంచియెంచి పాటగాఁ బాడెడు వచ్చిన వారి చారిత్రము.

ఎన్నెము. దే. వి. పురిటిపురుగు: చూ, రూ-ఎనెము.

ఎన్నెమ్మ. దే. వి —పై.— (ఇందుకొక కథ కలదు.)

ఎన్బది. ద్వ. స: చూ, రూ-ఎనుబది.

ఎన్మందుము. ద్వ వి: చూ, రూ-ఎనమందుము.

ఎన్మిది. దే. స: చూ, రూ-ఎనిమిది.

ఎన్ము. దే. వి: చూ, రూ-ఎనుము.

ఎన్యూయిటీ. ఆం. వార్షికము, వర్షాశనము.

ఎపుడు. ద్వ. వి. ఏ: చూ, ఎప్పుఁడు. (రూ-ఎప్డు.)

ఎపోకార్పస్ ఓవరీ. ఆం. విభక్తాండాశయము.

ఎపోకార్పస్ పిస్టిల్. ఆం. విభక్తపిండాశయము

ఎప్పటి. దే. అవ్య. పునరర్థకము. అప్పటి. "క. ఇవ్విధమునఁ బురమంతయు, నివ్వల నవ్వలను రేఁగి యెప్పటికాలన్, అవ్వంగ బెగడి రయమున, నవ్వనచరమేగె దట్టమగు కాఁపలకున్." భో. 5, ఆ 255: చూ, వెండియు.

ఎప్పుఁడు. ద్వ. వి. ఏ: చూ, ఎప్పుఁడు. (ఏ కాలము —ఏమఱకుండు నె నిజకృత్యము నెప్పుడును." భార. సభా. 1 ఆ; ఎల్లప్పుడు.— "రేయుఁబగలు నిద్రియు నెప్పుడెఱుఁగక" భాగ. అర. 3, ఆ; "ఎప్పుడుఁదప్పుడు నెడకాడు" సుమతిశతకము; "ఉ. ఎప్పులు జూచిన," వేమన. 672.

ఎప్పెండిక్సు ఆం. ఉనుకపుచ్ఛము- క్రిముకము. (వెర్మిఫారమ్=క్రిముక-క్రిముకము.)

ఎప్రాక్సిమేషన్. ఆం: చూ, అదూరదర్శకము, ఉజ్జాయింపు, రమారమి, మదింపులెక్క.

ఎబెట్టు. దే. వి. జుగుప్స. రూ-ఎబ్బెట్టు: చూ, రోఁత. 2.

ఎబ్డొమెన్. ఆం. పొత్తికడుపు.

ఎబ్డొమినల్ కేవిటీ. ఆం. గర్భకుహరము, ఉదరగుహ.

ఎబ్బెట్టు. దే. వి. 1: చూ, రూ-ఎబెట్టు "వాని బాధమాడ ఎబ్బెట్టయ్యె;" 2. మిక్కిలి రోఁత, ఏక్కు: చూ, రోఁత 2; విశే. 3. అంది ఎక్కువైనది, ఉదాత్తమైనది. (వాడుక.)

ఎబ్బెర. దే. వి. ఒకానొకపిట్ట: చూ, పక్కి.

ఎబ్బెరాపి. ద్వ. వి. రోఁతకలవాఁడు (తెక)రోఁత కలది.

ఎబ్బెరికము. దే. వి. అసహ్యము: చూ, గో(త.2. (రూ-ఎబ్బెటికము)

ఎబ్బెటికము. దే. వి. —ప్రై.— "సీ. తోడ మీఁదనిడుకొని దోషాచరాగ్రణి యొత్తుకచని లంక సేఁదుగాల, ముంచిన యిల్లాలినించుక కొంచకమరలఁ దాఁగొనివచ్చి మరులుహెచ్చి, యెబ్బెటికములేక యేలుచునున్నాఁడు." ఉ రా. 6, ఆ. 200

ఎబ్బే. వా రోఁతగల పలుకు, అనిష్టపు సమాధానము, పెదవివిరుపు. (అబ్బే అని కూడ వాడుదురు.)

ఎబ్సల్యూట్ టెంపరేచరు. ఆం తారతమ్యరహితోష్ణత.

ఎబ్సల్యూట్ జీరో. ఆం. నిమ్నస్థితి.

ఎబ్సల్యూట్ టరమ్సు. ఆం. అసంబంధపదములు

ఎబ్సల్యూట్ యక్సుపేన్ష౯. ఆం. నిజవ్యాకోచము

ఎబ్సల్యూట్ స్కేల్. ఆం. తారతమ్యరహితమానము, నిస్తర, నిస్తరాధారమానము.

ఎబ్సెన్. ఆం. కుళుపు.

ఎబ్స్కిస్స. ఆం. ప్రథమభుజ; కోటిభుజ; కోభుజ; మట్టపుభుజము.

ఎబోర్ష౯. ఆం. గర్భస్రావము.

ఎబ్రేష౯. ఆం. (చర్మము) గీసుకొనిపోవుట.

ఎమర్జంటు. ఆం. అత్యవసరము.

ఎమాల్గమేష౯. ఆం. రెండుమూఁడు వ్యాపార సంఘముల కలయిక, సమ్మేళనము.

ఎమికె దే. వి. రూ-ఎముక: చూ, శల్యము. 1.

ఎమిడిక. దే. వి. కడుపులోఁ గలుగు పాము వంటి క్రిమి, ఏలికపాము: చూ, సర్పము.

ఎముక. దే. వి. రూ-ఎమ్మక: చూ, శల్యము.1.

ఎముకకీలు. ద్వ. వి. అస్థిసంధి. (జాయింటు.): చూ, మాటు.

ఎముకలగూఁడు ద్వ. వి. కంకాళము, అస్థిపంజరము. (స్కెలిట౯): చూ, శల్యము. 1. అస్థిపంజరము మూఁడుధాతువులచే నిర్మితమైనది. అస్థులు శరీరమును నిలుపు రాటలులేక చేట్రము. ఈఅస్థులే కండరములను పనిచేయించు దండములు (లీవర్సు) ఉపాస్థి ఎముకల కొనలయందలి మెత్తలుగానుండి చలనమునకు సహకారియగును. ఎముకలు వంగవలసిన చోటులయందు మెత్తఁదనమును వహింపవలసియుండుటచే ఉపాస్థి అట్టిచోటులను అవసరము (ప్రక్కయెముకల కొనలయందు ఉపాస్థి అవసరము. బంధకములు కండరములను ఎముకలకు అతుకుచోట్లను, ఎముకలనెముకలకు కలుపుచోటులను త్రాళ్ళ(టెండన్సు)వలె సమరియుండును. ఇందలి భాగములు.-1.కపాలము లేక పుర్రె ఇందు 28 బిళ్ళ ఎముకలు గలవు. అందులో కొన్ని మిక్కిలి వంకరలు గలవి; 2. మెడకంటె ఇందు ముందు రెండు పొడవైన కంటిఎముకలును, వెనుక రెండు భుజపు బిళ్ళలును గలవు; 3. భుజపుటెముక లేక భుజాస్థి; 4. ప్రక్కయెముకలు. ఇవి మొత్తము 12 జతలు. అందులో 10 జతలు మాత్రమే ముందుఱొమ్ము ఎముకతో కలిసి, తక్కిన 2 జతలును వెన్నెముకను చేరి, ముందుఱొమ్ముతో కలియక పొట్టిగా వ్రేలాడుచుండును; 5. తుంటిఎముక. తుంటికంటెలో నొకటి. మిగిలినవి రెండును త్రికాస్థి, త్రోటిక; 6. తొడయెముక, ఊర్ధ్వాస్థి; 7. కాలిఎముకలు రెండు. బయటిది జానుక. లోనిది జంఘిక; 8. పాదములోని ఎముకలు 26. (ఇందులో చీలమండలో 7; పాదాంగుళ్యాధారాస్థులు 5; పాదాంగుళ్యస్థులు 14); 9. హస్తములోని ఎముకలు 27. (మణికట్టులో 8; కరాంగుళ్యాధారాస్థులు 5; కరాం

గుల్ఫాస్థులు 14); 10. తుంటికీలు; 11 చేతి ఎముకలు. 2. బయటిది మణిబంధాధారాస్థి, లోనిది కూర్పరాస్థి; 12. వెన్నెముక 33 పూసలు; 13. జొత్తుఎముక; 14 భుజపుకీలు; 15. 32 పండ్లు. (ఇవి ఎముకలు కావు.); 16. మోకాటిచిప్ప. (ఈ ఎముకలగూడు లోపలిభాగములకు బలమునిచ్చి, రక్షక కుడ్యములవలె లోపలి సున్నితాంగముల సంరక్షించును) (ఎముకలయొక్క శాస్త్రపరిభాషా పదములు.— అస్థి-ఎముక; చూడావయాస్థి; దంతచూడాస్థి; అస్థిపిండము; జతుకా శరీరము; పాణికూర్చాస్థి; అనుత్రికాస్థి; ఘనకారఅస్థి-ఘనాస్థి; త్రికోణిప్రాయకూర్చాస్థి-కోణాస్థి; బాహ్యకోణకాస్థి; అంతఃకోణకాస్థి; మధ్యకోణకాస్థి; అగ్రికపాలాస్థి; ప్రగండాస్థి (ప్రకోష్ఠాస్థికాదు); కంఠికాస్థి; కుకుందరాస్థి; అశ్రుపీఠాస్థి; పశ్చిమకపాలాస్థి=(శిరఃపృష్ఠాస్థి) శ్రోణిఫలకాస్థి; మధ్యపుటాస్థి; పార్శ్వకపాటాస్థి; శల్యాస్థి (నూదిఎముక.); వర్తులాకార (వర్తులక) అస్థి; భగాస్థి; భగపీఠము-లింగపీఠము; ఉత్తరశృంగము; ఆధారశృంగము; జతూకాస్థి; శంఖవక్రము; శంఖాస్థి; కపాలచక్రికాస్థి. ఇత్యాది.)

ఎముకలవట్టు. దే. విశే. 1. రోగముచే చిక్కిన వాఁడు: చూ, బక్కవాఁడు; 2 బక్కటిల్లినది: చూ, బక్క.

ఎముకలసోన. వా మూలుగ (మేరోవ్.)

ఎమెండుమెంటు. ఆం. సవరణ, ప్రతిసూచన.

ఎమెరాల్డు. ఆం. మరకతము, పచ్చ.

ఎమ్ముక. దే. వి. పాత్రు చూ, స్నేహము. 1.

ఎమ్మ. దే. వి. అస్థి: చూ, శల్యము. 1.

ఎమ్ముక. దే. వి. —పై.— (రూ- ఎముక.)

ఎమ్మూట. ద్వి. వి. (ఎమ్మ + ఊట.) ఎముకలలోని క్రొవ్వు. "ఎఱ్ఱనైన యెమ్మూట పెయ్యగాఁగ" కవిక. 2, ఆ. 196. (ఎయ్యూట పాఠభేదము)' చూ, మూలుగ.

ఎమ్మె. దే వి 1. మనోహరత్వము. "జాబిల్లి యెమ్మెవిడంబించు నెమ్మొగంబు," చంద్రా 8, ఆ 6: చూ, సౌందర్యము; 2. యౌవనాదుల వలన గలుగు గర్వచేష్ట. "ఒకనాఁడు వేలుపు టోడయఁడెమ్మెనుఁగోరి." అచ్చ. బాల, కాం. 120; సాం. 8, ఆ, 55: చూ, విలాసము.

ఎమ్మెకాఁడు. దే. విశే. అందగాఁడు: చూ, సౌందర్యవంతుఁడు.

ఎమ్మెలాఁడి. దే. వి. (ఎమ్మెలు + ఆఁడి.) విలాసిని: చూ, స్త్రీ.

ఎమ్యుల్షన్. ఆం. ఔషధరసాయనము; క్షీరరూపౌషధము.

ఎయిదు. దే. స. క్రి. 1. రూ- ఎద్దు. అనుగమించు. "ఆ. ఇట్లు నడచుటయును నంతయునగయమున, నక్కొగంబు వెనుక సరిగియరిగి, యెయిదలేక ధారుణీశుండు సారథిఁ,బదలి తేరు వేగపఱుపుమనియె." భార. అర. 4, ఆ. 387: చూ, వెంబడించు; 2. రూ-ఎద్దు. పొందు. "ఎఱిఁగి పిలుపనిన వెఱఁబ్రైకులుకుడు సాకువను గాక నొడిసినభంగిన్, వెఱచఱవంబోదు వుదుఁ బట్టి,పట్టిసేయుదు నీదుపూన్కి పారం బెయిదన్." భార. విరా. 2, ఆ 282: చూ, ప్రాపించు.

ఎయోర్టా. ఆం. బృహద్ధమని. (అరోర్టా.) పెద్దదగు శుద్ధరక్తనాళము. (ఇది గుండెనుండి బయలుదేరును.)

ఎద్దు. దే స. క్రి: చూ, రూ- ఎయిదు. (వెంబడించు.— "చ. సచివులఁ జూచి యిప్పుడ వెసఁ జన మెద్దుకతక్కినం బటుప్రచయము దప్పిపోవు." (వేఁగకపాఠాంతరము.) భార.

విరా. 3, ఆ. 141; పొందు.— "సీ. కోర్కు లుగెడఁగూడుకొని పాఁపమిద్దంగఁ జిత్తంబు లూఱటఁ జిగురులొత్తఁ." భార. విరా. 5, ఆ. 402)

ఎయిర్. ఆం. గాలి: చూ, వాయువు. (గాలికి సంబంధించిన శాస్త్రపరిభాషా పదములు.— సంపూరక వాయువు- ఊపిరితిత్తులలోని గాలి- బయటనుండి లోపలికి పీల్చుకొను గాలి; అవశిష్ట వాయువు- ఊపిరి బయటికి విడిచినతరు వాత లోపల మిగిలినగాలి; పరిశిష్టవాయువు- బయటికి విడువబడఁగలగాలి; వాయుశ్వాసము లగు ప్రాణులు; వాయుగోళములు; వాయు న్యాకర్షణయంత్రము-వాతరేచకము- దేనిలో నుండిగాని గాలిని పీల్చివేసి ఉత్తదిగా చేయుటకుఁగాని హెచ్చుగాలిని నింపుటకు గాని ఉపయోగించు యంత్రము; మఱియు - వాయుస్నానము; వాయుశయ్య; వాయుకోశము; వాతాప్తి; వాయుశోషము; వాయుసంపీడన (సంకోచన) యంత్రము; గాలిదిండు; వాయుచలనయంత్రము; వాయుస్వచ్ఛకరణ యంత్రము; వాయుకొలిమి - బట్టీ; వాయు విహీనత- వాయురహిత; వాయుమార్గము- శ్వాసనాళిక; వాతాకర్షక యంత్రము- వాతరేచకము; వాయుకోశము; వాతనిరోధక- వాతాగమ్య; వాయువ్యవకాశములు; వాయునాళము. ఇత్యాది.)

ఎయిర్‌వేస్. ఆం. వాయుపథములు; వాయు మార్గములు.

ఎయ్యది. దే. స. (ఏ + అది.) ఏ శబ్దమునకు అను పదర్థక ప్రథమైకవచనము. "చ. ఏమిటికిం గడంగి యెయ్యదిదోరఁకొంటిమేలనుచు నబ్బాఁడిద్దఱఁజంచలాత్ములన్, సద్వృత్తులరెస్సఁగూర్చి జీవనంబునసంచు." కళా. 8, ఆ. 193: చూ, రూ- ఏది.

ఎయ్యెడ దే. క్రి. ఎక్కడ: చూ, యత్ర 1.

ఎర. దే. వి. 1. రూ- ఎఱ. తిండి. "చ. ఫలము దళంబునుం దొడిమఁబాయులు రాలినవా నిఁ గొంచు నాఁకలికొరజేసి." భార. అను. 5, ఆ. 55: చూ, పాపాటు; 2. పాలి "క. అ ప్పాంచాలోత్తరు నొక నారసమునకును, నెఱసేసె" భార శల్య 1, ఆ. 214: చూ, బలి; 3 వగ. "చ. ఎరనొకదుండుభంబను సహింగని." భార. ఆది. 1, ఆ. 153: చూ, దుఃఖము.

ఎరఁగు. దే అ. క్రి. 1. డిగ్గు. "గీ. అవనికొరఁగి పోయి యతని వేఁడె." భార. విరా 3, ఆ. 218: చూ, దిగు. 4; 2. రూ- ఎఱఁగు. నమస్కరించు. "గీ. ఎట్టిరాజులును మహీసు రోత్తము లెన్నరఁగుదెంచు నప్పుడధికభక్తి, నెరఁగి ప్రియమువలికి తెరువిత్తురు." భార. ఆది. 7, ఆ. 112: చూ, మ్రొక్కు.

ఎరఁగుడు. దే. వి. రూ- ఎఱఁగుడు. దండము: చూ, నమస్కారము.

ఎరఁగుడుకాఁడు. ద్వ వి. అభిపన్నుఁడు: చూ, శరణీయుఁడు.

ఎరగలి. దే. వి. రూ- ఎరవలి. దావము, మ్రాను ఒకటితోనొకటి ఒరసికొనఁగా పుట్టి అడవిని దహించెడి అగ్ని: చూ, నిప్పు.

ఎరగొను. దే. స. క్రి. (ఎర + కొను.) 1. కబళించు. "క. ఉరగము నెరగొను గరుడుని, వెరవున నప్రడతఁడు గగనవీధికి దాఁటెన్." ఉ, హరి. 5, ఆ. 261: చూ, మ్రింగు; అ. క్రి. 2. నివ్వెఱపడు. "వ. మృణాళంబు లాహారంబులుగ మెసంగి యెరగొని సుఖించు రాజహంసంబులుంగల పులినస్థలంబులవలనను." హై. 2, ఆ: చూ, విస్మృతిపొందు.

ఎరచిల్లపురుగు. ద్వి. వి. క్షుద్రజలచరము: చూ, మత్స్యము. 1.

ఎరవలి. దే. వి: చూ, రూ-ఎరగలి.

ఎరవు. దే వి. 1. రూ-ఎరువు. చేబదులు, ఒకటి రెండు దినములు వాడుకొనుటకై యడిగి తెచ్చుకొనెడిసొమ్ము: చూ, బాకీ. 2; 2 రూ- ఎరువు. ధాన్యాదుల ఋణము: చూ, బాకీ. 2; 3. భేదము. "క. గురుభీష్ముల మనములు విరసము నకుం జొరకయుండ దుర్యోధనుఁడాతురుఁడై యొడఁబఱపఁగ నిప్పరుసున నెరవైనటిచ్చెదడు బలమెల్లన్." భార. ఉద్యో 1, ఆ. 58 చూ, వేఱుపాటు. 1; విశే. 4. అన్యము "వ. ఎరవుగఁజూడసాగె వారిణేక్షణ పిన్నటనాటనుండియున్." వసు. 3, ఆ. 102. చూ, పరాయి.

ఎరిత్మెటికల్ టరం ఆం. పదము; ధనము.

ఎరిత్మెటికల్ ప్రాగ్రెషన్. ఆం. అంకశ్రేణి.

ఎరిత్మెటికల్ ఫస్టుటరం ఆం. అంకగణిత సంబంధమైన ఆదిపదము.

ఎరిత్మెటికల్ మిడిల్ టరం. ఆం. అంకగణిత సంబంధమైన మధ్యపదము

ఎరిత్మెటికల్ లాస్టుటరం. ఆం. అంకగణిత సంబంధమైన అంత్యపదము.

ఎరిత్మెటిక్కు. ఆం అంకగణితము.(అరిత్మెటిక్సు.)

ఎరియు. దే. అ. క్రి. 1. జ్వలించు. "క. గురుకర్ణుల యస్త్రాగ్నుల, నెరిసినయద్ది," భార. శల్య. 2, ఆ. 337: చూ, మండు; 2 ఉత్తలపడు. "క. సుకుమారుఁడతఁడు గోపాలకవృత్తి వహించి యడవులం గ్రుమ్మరుచు, న్నిక్కి నాకకాము పగవారికైనను నకట మనమెరియదే వగలన్." భాగ. విరా 2, ఆ 210; "క. పరులధనమునకు విద్యాపరిణతికిం దేజమునకు బలమునకు మనంబెరియఁగ నసహ్యపడు సన్నరుఁడు దెవ్వులులేని వేదనంబడునధిపా," భార. ఉద్యో. 2, ఆ. 58

ఎరివి. దే వి. రూ-ఎరువు. పాంసువు, పైరు బలమునకై పెఱ్కున ద్ర్య ప్రోగుచేసిపెట్టిన అవు పేఁడలోనగు పశువుల పేడలోనగునది: చూ, పిడక. (మెన్యూర్)

ఎరువంటి. దే. వి. గంటుబారంగి, వంజె *: చూ, బారంగి

ఎరువాటు. దే వి. (ఎరువు+వాటు.) ఎరువువైచుట "సీ. పిరము కప్రిపుదుమ్ము మరువంపుఁ బాదుల కెరువాటువైచిన యింపుసొంపు," రా, వి. 8, ఆ. 81.

ఎరువు. దే. వి. 1. చేబదులు: చూ, రూ- ఎరవు 1; 2. ధాన్యాదుల ఋణము: చూ, రూ- ఎరవు. 2; 3. పాంసువు: చూ, ఎరివి. (మెన్యూర్.)

ఎరువులవర్గీకరణము. పా. ఇవి స్వాభావికములు, కల్పితములు అనిగాని; సాధారణములు, ప్రత్యేకములు అనిగాని; సేంద్రియములు, నిరింద్రియములు అనిగాని మూఁడువిధములుగా విభాగింపవచ్చును. పశువులపెంట, కంపలి రొట్ట, ఎముకలు స్వాభావికములు; సుకేశారము, శల్యాదిస్ఫురితము, అమ్మోనియా గంధకితము కల్పితములు; ఉద్భిజ్జములు తీసికొను నాహారద్రవ్యములలో కొంచె మించు మించు అన్నిటిని నేలకుఁ జేర్చు ఎరువులు సామాన్యములు; అందొకటి రెంటిమాత్రమే జేర్చునవి ప్రత్యేకములు; వృక్షజంతు సంబంధమైనవి సేంద్రియములు; ఖనిజసంబంధమైనవి నిరింద్రియములు.

ఎరువులు. పా. జంతుజములు, వృక్షజములు, ఖనిజములు అని త్రివిధము. (ఇందు పెక్కు విశేషాంశములు కలవు.)

ఎరుసు. వై. వి. 1.= ఈర్ష్య. ఓరువలేనితనము. "గీ. వారిలోన నగ్రపద్మాక్షి చల్లాంబ, మఱియుఁ జెన్నపాలఁతి మల్లికాంబ, సవతులెరుసు లేక సతతంబు మెలఁగుచు, సవతులేకయుంట్రు సమ్మదమున." రాజ. 1, ఆ. 64. చూ, కూడు. 1; దే వి. 2. దీవాగము, బారిముద్ర, ఎఁబెట్టు, ఎడఁబెట్టు: చూ, లోహము. 1.

ఎరక్టింగుఐపీసు. ఆం. అక్షికటుకము. (ఐపీస్.)

ఎరేటెడ్డువాటర్సు ఆం. వాయుమిశ్రిత పానీయములు; సోడాపానీయములు.

ఎర్కు. దే వి. రూ- ఎఱుకు. కిరాతుఁడు. "కారెర్కు చందంబునన్." హరి, పూ. 9, ఆ 191: చూ, వ్యాధుఁడు. 1.

ఎర్గు. దే. స. క్రి: చూ, ఎఱుఁగు.

ఎర్బియమ్. ఆం. అర్వము.

ఎఱ. వై వి 1. రూ- ఎఱ్ఱ. గండూపదము, కించులికము, వానపాము: చూ, సర్పము; 2. రూ- ఎర. తిండి: చూ, సాపాటు; విశే 3. రూ- ఎఱ్ఱ. ఎఱ్ఱనైనది "ఉ. నెత్తుటఁదోఁగి నేల యెఱ్ఱింగి తెఱంగునమండె." భార. ద్రోణ 2, ఆ. 127: చూ, వర్ణము. 6.

ఎఱఁగు. దే. వి. 1. రూ- ఎగఁగు. నమస్కరించు. "సీ. తండ్రికి లేత మ్రొక్కి యాచార్యవిప్రులకు వరుస, మఱి మ్రొక్కి నదిమీరికెఱఁగుట తక్క దేవార్చనంబునకు మున్న న్యాకడకుఁ, జనఁగాఁడు." భార. అను. 4, ఆ. 105: చూ, మ్రొక్కు; అ. క్రి. 2. దిగు. అవతరించు. "క. ఎఱఁగిన యొప్పెను వ్రేగున, వీఱుగుటయును." భార. అను. 1, ఆ. 287: చూ, పుట్టు. 2.

ఎఱఁగుడు. దే. వి: చూ, రూ-ఎరఁగుడు.

ఎఱక. దే. వి. 1. ఈఁక, పక్షము. "క. ఎఱ కలుగల కులశైలము, తెఱఁగు మెఱయ." భార. ఆర. 6, ఆ. 145: చూ, ఱెక్క. 1; 2. ఎముక. "సీ. బొమికె, నెఱకెమ్మికయున నెగడు నస్థ్యభిధానమగు." ఆం భా. ద్వి. మ. 133: చూ, శల్యము 1; 3. భుజము. "ద్వి చంద్రహాసంబెత్తి జానకి వ్రేయ, నింద్రారి గమకింప నెఱకలువట్టి." రా. సుం, కాం: చూ, స్కంధము. 1.

ఎఱగఁదు. ద్వ. వి. (ఎఱ + కందు) లేఁతబిడ్డ. హరి. పూ. 5, ఆ. 107: చూ. శిశువు.

ఎఱగన్ను. ద్వ. వి (ఎఱ + కన్ను.) శివునియొక్క అగ్ని నేత్రమనఁబడు మూఁడవకన్ను. ద్వా. 7, ఆ: చూ, నేత్రము 1.

ఎఱగొను. ద్వ అ. క్రి. (ఎఱ + కొను) కోపగించు. "ద్వి ఎఱఁగియు వినమిట్టులేల క్రోలెదవు, ఎఱగొన్న పెనుఁబాము నేలత్రొక్కెదవు." రా. అర, కాం; "ఏపటియుండు లే రొఱగొంటఁగాఁగ." రా. యు, కాం: చూ, రోషించు.

ఎఱచి. దే. వి. పొలసు. క. ఉఱవగు నారికె పంటలు, గొఱియలపాఁడియును దఱచగుం బురుషులకుం, దెఱవలు సుట్టములయ్యెద, రెఱచియుఁ భుజియింతుర్ద్వి నెల్లజనంబుల్." భార. ఆర. 4, ఆ. 295: చూ, మాంసము.

ఎఱచిదిండు. దే. వి. (ఎఱచి + తిండి.) 1. పొలసుదిండి, రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు; 2. క్రవ్యాదుఁడు: చూ, మాంసభక్షకుఁడు.

ఎఱచిపిడుక. దే. వి చోరపుష్పి, కట్లు: చూ, శంకిని.

ఎఱడాలు. దే. వి. బ ఒకరకము వడ్లు: చూ, ధాన్యము.

ఎఱపటికము దే. వి. అనంగీకారము: చూ, అసమ్మతి.

ఎఱబత్తెము. దే. వి. అసహ్యము. "చ. అఱమరయేల నేనిలుచు నాశ్రమదేశము నీదెకాని నీ, కెఱబత్తెకంబులేక యుఁక నిచ్చటునున్న తపస్వి

కాంతలం, దఱు నుచితోపచారము లొనర్పఁ గలారు వివేకశాలినుల్, మఱియు రె త్తెల్వి దైవ గతి మాన్పఁగ నెవ్వరికైన శక్యమే." ఉ, రా. 6, ఆ. 112: చూ, రోఁత. 2.

ఎఱమంటు. ద్వి. వి. ప్రకాశించుచున్న ఎఱ్ఱని మంటు.

ఎఱయుట. దే. వి. అంతట సేన వ్యాపించుట. "సీ. ఎఱయుట యనఁగను బరఁగుఁ బ్రసరణాఖ్య." అం. భా. ద్వి. శు. 220: చూ, ప్రసరణి.

ఎఱసంజె. వై. వి. 1. తొలుసంజె. "సీ. ఎఱసంజె కెంజాయ కెదురుమొగ్గగము లై కనుపట్టు వల్కలాగ్రములు దూల" రామ. 5, ఆ. 114; "సీ. చిగురాకు లెఱసంజె జిగికిఁ బాండుర కోరకములు భాసుర తారకములుగాఁగ." కవి. 2, ఆ: చూ, సూర్యోదయము; 2. అపర సంజె: చూ, సాయంకాలము.

ఎఱికత. దే. వి. ఈక్షణిక: చూ, సోదెకత్తె. (రూ-ఎఱుకత.)

ఎఱిఁగించు. దే. స. క్రి: తెలియఁ జేయు: చూ, బోధించు.

ఎఱుంగమి. దే. వి. తెలివిలేనితనము: చూ, మఱపు. 2.

ఎఱుఁగు. దే. స. క్రి రూ-ఎర్గు. చూ, తెలియు.

ఎఱుఁగుట. దే. వి. తెలియుట, కలన: చూ, విదితము. 1.

ఎఱుక. దే. వి. 1. జ్ఞానము, తెలివి "క. ఎఱుక గలవారి చరితలఁ గఱచుచు సజ్జనుల గోష్ఠిఁ గదలక ధర్మం, బెఱుఁగుచు నెఱిఁగినదానిని, మఱవక నుష్ఠించునది సమంజసబుద్ధిన్" భార. ఆది. 8, ఆ. 203; "క. చదివిన యెఱుకులకు సరియౌ చదువనియెఱుకుల్." లక్ష్మ. 4, ఆ. 105: చూ, బుద్ధి; 2 గుఱుతు. "సీ. ఇటు నేల కేతేలకెఱుకైన చెంగావిమడుగసంజ దగు కొండఁజూచివాఁడ" కా. 5, ఆ: చూ, లక్షణము. 1; 3. పరిచయము, ఎఱిఁగియుండుట. "ఎఱుక పెఱికెను ధనము." కు. 1, ఆ; "ఎఱుకపిడికెను ధనము." (అని కొందఱు): చూ, సంస్తవము; 4. రాఁగల మేలుకీడులను గూర్చి చేయుప్రశ్నము, శకునము. "గీ. భూతి డాఁచి పసుపుఁబూసి త్రిశూలహస్తంబు డాఁచి చేత సజ్జకుచ్చు, వెలఁది మేనఁగల్గు నీసందు వెలఁదియై, యెఱుకయెఱుకయనుచు నేగుదెంచె" వీర. 2, ఆ: చూ, సోదె; 5. జ్యోతిషము. "గీ. రాజునకుఁ గీడుపుట్టెడు రాజ్యమడఁగు, ననుచు నెఱుక చెప్పెడు జ్యోతిషాధములను, గుడుపుకొఱకు విప్రాకృతిఁ గొన్న శూద్రుఁ, బణసహస్రదండము గొనఁ బాడిగలదు" విష్ణు. పార్తి, కాం. 137: చూ, జోస్యము; 6. అభిప్రాయకము, తెలియఁజేయుట "ఆ. ఎఱుకలేని దొరల నెవ్వాని కొలిచిన, బ్రదుకలేదు వట్టిభ్రాంతిగాని, గొడ్డుటావుపాలు గోకిన చేపునా." వేమన. 691: చూ, సూచకము. 6; 7. వర్ణన.- "సీ. రాజేంద్ర విను మనఃప్రాణంబు లాత్మగా, దిన్నిటినెఱిఁగెడి యెఱుకయాత్మ, పుత్రమిత్రకళత్ర ధనాద్యములాత్మగా దిన్నిటినెఱిఁగెడి యెఱుకయాత్మ, తాపత్రయంబులు తలఁపులు నాత్మగా దిన్నిటి నెఱిఁగెడి యెఱుకయాత్మ, యష్టాంగయోగాదినిష్ఠలు నాత్మగా దిన్నిటి నెఱిఁగెడి యెఱుకయాత్మ॥ ఆ. యట్టియాత్మ నీవు యఖిలంబులును నీవు, నీవు సేవటన్న భావ మావు. గాన నేయలేము కైవల్యపదమార్గ, మేనటుంచుఁ దలఁచు నెఱుకనీవు." శ్రీరామ స్తవరాజము. 8, ఆ.

ఎఱుకచెప్పుట. పా. వర్ణన.— "సీ. సరసవతీదేవి సదుపులదొరరేణుకాపరంజ్యోతి యాకాసవాణి, వేఁడివెల్గులసామి వెన్నెలరాజ ముక్కన్నుల

దేవర కాశీనాథ, పెరికొండమల్లిక శ్రీకూర్మ నాయక, మాపాలిరంగ హనుమంతరాయ, శ్రీరామదేవతా శ్రీవెంకటేశ్వర మల్లోక మాత ముమ్మాలసత్తి॥ గీ. సీతమాదేవి మాపాలి పెరులతల్లియమ్మ కొల్లాపురిదేవి యాదిలచ్మి, మీగలందఱుఁదోడయి మించిమంచి, నాకు దయసేయుఁడిపుడు భావమునుండి॥ గీ॥ సకల భాగ్యశాలివనీవు సన్నుతాంగి, గరిమనీపాటి సకలలోకములయందు, నూడఁగాలేదు నినుఁ గొల్వఁ బాడిపంట, సొమ్ముసోబనములు గల్గు సుమ్ము తల్లి" వేంకటేశ్వరవిలాసము.

ఎఱుకచేయు. ద్వ. స. క్రి. ఆవేదించు, తెలియఁ జేయు. "లోనికెఱుకచేసి." భార. శాంతి. 6, ఆ: చూ, సూచించు. 2.

ఎఱుకత. దే. వి. (ఎఱుక + త.) చూ, రూ-ఎఱికెత "క. కడకంటఁగరుణవొడమఁగఁ, బడఁతులు తన్నొందఁజేని పరివేష్టింపన్, మృడుసతి యా యెఱుకతతో, నడిగిన కృత్యంబుఁ జెప్పనగు మతిగలవే." వీర. 2, ఆ.

ఎఱుకపడు. ద్వ. అ. క్రి. తెలియు. "క. కడు నలుకయుఁ గూర్మియు నే, గ్గడ నెఱిఁగించు నది వాని ఫలకాలమునన్, బిసుగును గాడ్పును జనులకుఁ, బడుటయు వీచుటయు నెఱుక పడియెడు భంగిన్" భార. ఆది 6, ఆ 114; భార. ఆది. 2, ఆ 185: చూ, విదితమగు

ఎఱుకపడికెడుధనము. జా పరిచయము; దాఁచుకొనిన సొమ్ము. ఉదా.—"భాగ్యసఖుఁడైన యాదవపుంగవుండు, మిమ్ముఁ బొడఁగన్న పిదపెల్ల మిన్నకొసఁగు, నెఱుకపడికెడు ధనమన్న గుఱుతుమాట, తథ్యమోఁగాదె యెందైన దానవేందిరి" (కుచేలోపాఖ్యానము.)

ఎఱుకవాఁడు. ద్వ. వి. 1. బోయవాఁడు, కిరాతుఁడు: చూ, వ్యాధుఁడు. 1; 2. చదువులయ్యు: చూ, విద్యాంసుఁడు. (రూ-ఎఱ్క-.)

ఎఱుకసాని. ద్వ. వి దైవజ్ఞ, ఎఱుకత. "చ. అవఫుఁడు నెందకేని కమలాక్షులు వేగమపాతి వీధికిన్, జని గిరిజాత యా యెఱుకసాని వినుం బిలువంగఁబంచె" వీర, 2, ఆ: చూ, సోదికత్తె; వర్ణన—"సీ. సవగనిపనిదన్ని జవిక పిక్కటిలంగఁ గులుకు పాలుబ్బుగుబ్బలు చెలంగ, ముంజేతులను ముఖాంబుజమున నొక వింతపాలుపుదెల్పెడు పచ్చబొట్టు లెసఁగ, గురుమాఁపు పయ్యెంట చెఱఁగులోనిదుకొన్న ముద్దుఁబల్క-ల చిన్నిబుడతఁడమరఁ, దగతరంబులనుండి తనయింట వెలయు పుత్తడపైఁడి బుట్టి మస్తమున వెలుఁగ॥ గీ. బొమలసందున నామంబు భూతిపూఁత, నెన్నొసటఁ బుక్కిటు విడెంబు గన్నుఁగొనలఁ గాటుకరిహింపవచ్చి యా షణ్మతిలేంద్రు, చగణములకోరగా ప్రొక్కి చక్కనిల్చె." శుక. 1, ఆ.

ఎఱుకు. దే. వి. చూ, రూ-ఎఱ్క-. "క. ఎఱుకనియెఱుఁగక నీకున్, మఱకువ నెదిరితిని దీనిమఱవుఁము" (కిరాతార్జునీయ సంవాదఘట్టము) భాగ. అర. 1, ఆ 326; "చ. ఎఱుకుకులంబునందు జనియించితి ధర్మవులెల్ల నిమ్మగా, నెఱుఁగదు." (ధర్మవ్యాధ కౌశిక సంవాదఘట్టము.) భాగ. అర. 5, ఆ 184.

ఎఱుకువ. దే. వి. జ్ఞానము, తెలివి: చూ, బుద్ధి.

ఎఱుపు. తై వి. ఎఱ్ఱన: చూ, వర్ణము. 6

ఎఱుపుడవులు. వా. మిక్కిలి ఎఱుపు. (కొద్ది యెఱుపు అని కొందఱు.)

ఎఱుపులు. తై. వి. బ. 1. అగ్ని. "సీ, అంగారములు మల్లెలింగల తెఱువులునై దారకలు నిప్పులనఁగనొప్పు." ఆం, పదా. సుర. 31: చూ, నిప్పు; అం. 2. రంగులు నాలుగింటిలోనొకటి: చూ, రంగులు; పా. 3. చీట్లాటలో డైమాను అరఖు ముక్కలు(వాడుకయందలి గుఱుతు);

4. కండ్లకలకయందలి దోషములచే కలిగిన రంగు లోనగునది; 5. అక్షుల్లు, అటుకిండాలు సన్నఅక్కుల్లు, తూర్పుఅక్కుల్లు, ఎఱ్ఱబుడములు మున్నగువాని గుఱుతు.

ఎఱ్ఱ వై. వి. 1.=అరుణః. రూ-ఎఱ. ఎఱుపు "ద్వి కోసకిములను నెఱ్ఱఘోరమై పర్వ" రా. సుం, కాం; భార. అశ్వ 4, ఆ 8; "ఎఱ్ఱ కన్నులకుదెచ్చి." (ఇక్కడ ఎఱ్ఱ కర్మము) రం. యు, కాం చూ, వర్ణము. 6; 2. రూ-ఎఱ, గంపుంపదము: చూ, సర్పము; 3. నెత్తురు: చూ, రక్తము. 1; గుణ. 4. ఎఱ్ఱనైనది. "కసునెఱ్ఱలయ్యెదిశలు" భాగ. ఆగ. 8, ఆ; "ఆ. ఎఱ్ఱదాని ముఖమునే ప్రొద్దుమాచిన, బమ్మకైనఁబుట్టు రిమ్మతెగులు, ఇట్టి నవ్వే నేనిఁ బట్టదా భూతిమై" వేమన. 695: చూ, వర్ణము. 6. (ఎఱ్ఱ అను విశేషణము ముందుగల సంజ్ఞావాచకములు ప్రత్యేకముగా వ్రాయఁబడియె.)

ఎఱ్ఱఅగిసె. ద్వ వి. సదర్పక్షిక (కన్న- కెంపగసె.) *: చూ, శుకనాసము.

ఎఱ్ఱఅతివస. ద్వ. వి శ్వేతరక్తవిష * (కన్న- కెంపు అతిబీజె.): చూ, విష.

ఎఱ్ఱఉత్తరేణి. ద్వ. వి. రక్తభిది *: చూ, శైఖరికము

ఎఱ్ఱకంబళి. ద్వ. వి. ఆస్తగణము: చూ, రల్లకము.

ఎఱ్ఱకణములు. పా. (రెడ్ కార్పసెల్సు) రక్తమును సూక్ష్మదర్శినితో తిలకించిన ఒక ద్రవపదార్థమునందు ఎఱ్ఱకణములును, తెల్లకణములును తేలియాడుచున్నట్లు కనఁబడును. మూడియున నంటుకొను రక్తబిందువునందు పదిలక్షల యెఱ్ఱకణములుండునని చెప్పిన నవి యెంత సూక్ష్మములో యూహించుకొనవలసినదే. అరఁటిదూటు బిళ్లల దొంతరులవలె యీముకల లోని మూలుగునందు జన్మించి రక్తములోనికి చొచ్చి ప్రాణవాయువును గొలుచు వయసుఁ విహరించి మిక్కిలి యెఱ్ఱనగుచు ముసలివైనపిమ్మట గోగవర్ణముఁ జెంది కాలేయములో నాశనమందును. కాలేయము వారి శ్మశానవాటిక.

ఎఱ్ఱకపింద. ద్వ. వి. అంకపేలి *: చూ, మ్రాని పసుపు.

ఎఱ్ఱకాంచీనము. ద్వ. వి. కాంచనము *: చూ, దేవకాంచనము

ఎఱ్ఱకానుగు ద్వ. వి అంగారగమంజరి *: చూ, కానుగు

ఎఱ్ఱకాళ్ళకాకి. పా. (కోగ్)

ఎఱ్ఱకిత్తలి. ద్వ. వి. పారేవతము * (కన్న-కిత్తళి): చూ, శర్కరాంకము.

ఎఱ్ఱగందము ద్వ. వి. కుచందనము: చూ, సుగంధము.

ఎఱ్ఱగడ్డ. ద్వ. వి. 1. నీరుల్లి * : చూ, పలాండువు; 2. పొరలుపొరలుగా వచ్చెడు ఒకరకము కురుపు, నెత్తురుగడ్డ: చూ, వ్రణము 1.

ఎఱ్ఱగన్నేరు. ద్వ. వి. చండకము *: చూ, హయమారకము.

ఎఱ్ఱగరువు. ద్వ. వి. ఎఱ్ఱమన్నుగల నేల : చూ, భూమి 1.

ఎఱ్ఱగలిజేరు. ద్వ. వి. వర్షాభువు *. (కన్న-కెంపు కొమ్మె.): చూ, వర్షకేతువు.

ఎఱ్ఱగలువ. ద్వ. వి. చెంగలువ, హల్లకము *: చూ, పద్మము. 1. (ఋతురక్తస్రావమును, రక్తకుసుమ కట్టును. మేహశాంతిచేయును.)

ఎఱ్ఱగిసె ద్వ. వి. లాలసి. రూ- ఎఱ్ఱఅగిసె *: చూ, శుకనాసము.

ఎఱ్ఱగురిజ. ద్వ. వి. కృష్ణల, గురిజ*: చూ, తులాబీజము.

ఎఱ్ఱగొల్ల. ద్వ. వి. ఒకరకము గొల్లవాఁడు: చూ, మహాశూద్రుఁడు.

ఎఱ్ఱగోరంటు. ద్వ. వి. ఎఱ్ఱపూవుల పెద్దగోరంటు, కొమ్మి, కురవకము *: చూ, గోరంటు.

ఎఱ్ఱగోఁగు. ద్వ. వి: చూ, రక్తపీలువు *.

ఎఱ్ఱచిత్రమూలము. మి వి. రక్తచిత్రమూలము *: చూ, వహ్నిసంజ్ఞికము.

ఎఱ్ఱచీమ. ద్వ. వి. తైలపిపీలిక: చూ, పిపీలిక.

ఎఱ్ఱచెన్నంగి. ద్వ. వి. అగ్నికము *: చూ, నారికేళము.

ఎఱ్ఱచేమంతి. ద్వ. వి. రక్తసేమంతిక *: చూ, సేమంతిక.

ఎఱ్ఱచందనము. ద్వ వి రక్తచందనము *: చూ, రాజార్హము.

ఎఱ్ఱజిల్లేడు. ద్వ. వి. రక్తార్కము * : చూ, జిల్లేడు.

ఎఱ్ఱజెట్టి. ద్వ. వి. అధారువు: చూ, జెట్టి.

ఎఱ్ఱతామర. ద్వ వి. రక్తాంబుజము, కెందామర*: చూ, పద్మము, 1.

ఎఱ్ఱతుమ్మెద. ద్వ. వి. గండోలి. చూ, భ్రమరము.

ఎఱ్ఱతెగడ. ద్వ వి. కాకనాసిక, కాకిదొండ *: చూ, దొండ.

ఎఱ్ఱతేలు. ద్వ. వి. ఒకరకము తేలు : చూ, వృశ్చికము. 1.

ఎఱ్ఱతొళసి. ద్వ. వి. రక్తతులసి *: చూ, తులసి.

ఎఱ్ఱతోలు. ద్వ. వి. ఎఱ్ఱనిచర్మము. "ఎఱ్ఱతోలు దానిని పెండ్లియాడెదను." (వా) (ఎఱ్ఱతోలు=ఎఱ్ఱని శరీరచ్ఛాయ అని భావము.): చూ, ఎఱ్ఱ. 4.

ఎఱ్ఱన. వై.వి. 1.=అరుణ.ఎరుపు: చూ, వర్ణము.6; విణ. 2. ఎఱ్ఱనిది. "క. పుష్పానీకమ్ములరయ నెఱ్ఱన." రా. యు, కాం. 1606; "ఆ. ఎఱ్ఱవాఁడు దానిఁ జేపారఁజూచిన, పేకిపుట్టిచాల వెఱ్ఱిపట్టుఁ, బల్లుఁదెరచినగినఁ బట్టుఁ బెనూభతంబు." వేమన. 696: చూ, వర్ణము. 6.

ఎఱ్ఱనగునాలుక. పా. పుత్రభోగభాగ్య సుఖము లనుభవించు స్త్రీ లక్షణము: చూ, ఉత్తమ స్త్రీ సామాన్యలక్షణములు.

ఎఱ్ఱనిజిగి. ద్వ. వి. అరుణాభము : చూ, రక్తి కాంతి.

ఎఱ్ఱనివేలుపు. ద్వ. వి. 1. జ్వలనుఁడు, అగ్ని: చూ, నిప్పు; 2 వినుకెంపు: చూ, సూర్యుఁడు.

ఎఱ్ఱనేలలు పా (రెడ్ సాయిల్సు.)

ఎఱ్ఱపగడ ద్వ. వి ఆఖువిషఘ్ని * చూ, దేవతాళము.

ఎఱ్ఱపుటము. ద్వ. వి. ఒకరకము కుష్ఠరోగము: చూ, మండలము. 3.

ఎఱ్ఱపూల పెద్దగోరంటు. ద్వ. వి. రక్తమహాసహా*: చూ, గోరంటు.

ఎఱ్ఱపోతమ్మ. ద్వ. వి. ఒకానొక గ్రామదేవత: చూ, మహాలక్ష్మి. 3.

ఎఱ్ఱప్రత్తి. ద్వ వి. రక్తకార్పాసము*: చూ, ప్రత్తి.

ఎఱ్ఱబుడమలు. ద్వ. వి. రక్తధాన్యము: చూ, ధాన్యము.

ఎఱ్ఱమద్ది. ద్వ.వి. ఏలుమద్ది* (కన్న-కెంపుముత్తై.): చూ, మద్ది.

ఎఱ్ఱమన్ను. ద్వ. వి. శోణమృత్తిక, ఎఱ్ఱగరువు: చూ, భూమి. 1.

ఎఱ్ఱమల్లె. ద్వ. వి. ముచుండ*: చూ, మల్లె. 1.

ఎఱ్ఱమారికమ్మ ద్వ. వి. ఒకానొక గ్రామదేవత: చూ, మహాలక్ష్మి 3.

ఎఱ్ఱమిరప. ద్వ. వి. ఒకరకము పొడుగుమిరప * (లంకలపట్టున పెరుగును.): చూ, మిరప. (కారముతక్కువ.)

ఎఱ్ఱమిర్చి. ద్వ. వి. —వై.—

ఎఱ్ఱమీను. ద్వ. వి రోహితము: చూ, మత్స్యము. 1.

ఎఱ్ఱము. దే. వి. కంపతొడుగు, అలవ: చూ, ప్రాచీనము. 1.

ఎఱ్ఱమునుగ. ద్వ. వి. మధుశిగ్రువు, ఎఱ్ఱపువ్వుల మునుగ *: చూ, శిగ్రువు. 1.

ఎఱ్ఱయుల్లి. ద్వ. వి నీరుల్లి* చూ, పలాండువు.

ఎఱ్ఱరాజనాలు ద్వ. వి. శాలిధాన్యము. (కిన్న-కెంపురాజన.): చూ, ధాన్యము.

ఎఱ్ఱలిట్మసు. పా. (రెడ్ లిట్మస్)

ఎఱ్ఱలొద్దుగు. ద్వ వి. పట్టికాఖ్యము*: చూ, లొద్దుగు.

ఎఱ్ఱవస. ద్వ. వి. రక్తవ *: చూ, వస.

ఎఱ్ఱవాఱు. ద్వ అ. క్రి (ఎఱ్ఱ + వాఱు) 1. ఎఱ్ఱనగు. "గీ. మోముఁ గన్నులు నెఱ్ఱ, వాఱె మిగుల శోకవైక్లబ్యములను." అను. 5, ఆ. 127: చూ, పల్లటిల్లు; 2. కోపించు, కసరు "గీ. కుటిలమగు నీకటాక్షంబు కువలయాక్షి యించుకించుక నామీఁద నెఱ్ఱవాఱె, నిగిడి సరళితభావంబు నిజముదెలిసె శ్రవణ కూప నిపాతైకశంకఁ జూవె." సై. 3, ఆ. 45. చూ, రోషించు.

ఎఱ్ఱవాలుడు ద్వ. వి. జ్యోతిష్మతి *:

ఎఱ్ఱాకులతోఁటకూర. ద్వ. వి. రాగిణి, తైలపాయిక *: చూ, మారిషము.

ఎఱ్ఱాప్రెగ్గడ. పా 1. ఇతఁడు ప్రబంధ పరమేశ్వరుఁడను బిరుదువహించిన దొడ్డకవి. ఈతఁడు భారతారణ్య పర్వశేషమును దెనిఁగించి, భారతశేషమగు హరివంశమును దెనిఁగించెను పిమ్మట లక్ష్మీనృసింహావతారమను నొకకావ్యము వ్రాసెను దీనికి అహోబలమాహాత్మ్య మని నామాంతరము. ప్రబంధ పరమేశ్వరుఁడను బిరుదనామముతో నీతఁడారణ్యపర్వశేషమును వ్రాసినట్లక్కడక్కడఁ జెప్పఁబడియున్నది. అదియిప్పుడట్లు కనఁబడుటలేదు. భారతమున నన్నయభట్టారకుని కవిత్వమున నాంధ్రపదంబులు గొన్ని సంస్కృత పదంబులు మెండు. తిక్కనసోమయాజి కవిత్వమున సంస్కృతపదంబులు గొన్ని యాంధ్రపదంబులు మెండు. ఎఱ్ఱాప్రెగ్గడకవిత్వమున సంస్కృతాంధ్రపదములు రెండును మణిసరంబు గ్రుచ్చినట్లు సమముగా నుండును. ఈమూఁటికిని వాక్భేదంబును గలదు వీరికవిత్వములు సర్వవిధంబులచేతను శ్లాఘనీయములనుట విశేషము కాదు "క. భారతముఁ దెలుఁగుఁ జేసిన, ధీరాత్ముల నన్నయార్యుఁ దిక్కనమఖిఁ బ్రోర్హాభవనిభు నెఱ్ఱ సుధీరత్నము నాత్మలో నుతింతు భక్తిన్." రామేశ్వరమాహాత్మ్యము. 1, ఆ 12: చూ, త్రయము. (ఎఱ్ఱ, ఎఱ్ఱన, ఎఱ్ఱన్న అనియు వాడెదరు.); 2. కవులు ముగ్గురిలో నొకఁడు: చూ, కవులు. (శ్రీరాజరాజనరేంద్ర వర్ధంతిమహోత్సవ సందర్భమున అధ్యక్షులగు శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారివలన రాజరాజనరేంద్ర పట్టాభిషేక సంచిక 196 పుటమొదలు 216 పుటలవఱకు గల భాగమునందు నన్నయభట్టారకుఁడు, తిక్కన సోమయాజి, ఎఱ్ఱాప్రెగ్గడ వీరి ముగ్వురియొక్క పాండిత్యములు చక్కఁగ విమర్శింపఁబడినవి.)

ఎఱ్ఱాముదము. ద్వ. వి. హస్తిపర్ణి *: చూ, వ్యడంబకము.

ఎల. దే విశే. 1. యౌవనముగలది "క. ఎల ప్రాయమిచ్చితిని నీ, కలఘురతియిచ్చెదను మదాత్మజనుల్లం, బలరఁగఁ బెండిలికమ్మని, పలికి మఱియు నాతపస్విపతి యిట్లనియెన్." దీనితరువాత —"క. సజ్జనమతనీ, వనమానము దక్కుము యా, వనమును నైకొనుము కన్య వరియింపుతగన్" భార. ఆశ్వ. 3, ఆ. 76: చూ, పడుచుది; 2. కొద్ది. "ఎలనగవు.": చూ, స్వల్పము; 3. ఏదేని యొక కార్యమును కనిగాని వినిగాని తెలిసినవాఁడు, సాక్షి. "గీ. ఎమ్మెకాఁడయ్యె దొలఁగాఁగఁ బెండిలి,

రైన చెలినిడించి యాకట యొంటి, శేగ దగు నె." అచ్చ. అ, కాం. 70 మా, సాక్షి; క్రి. విశ. 4. స్వల్పముగా. "ఎలనగుచుక." "ఎల నాచుక.": చూ, స్వల్పము.

ఎలక. దే. వి. రూ-ఎలుక: చూ. మూషికము (ప్రయోగముంగానము. వాడుక.)

ఎలకజీడికూర. ద్వ. వి. ఒకరకము శాకము * (బలమునిచ్చును)

ఎలకూచిబాలసరస్వతి. పా. 1 16 శతాబ్ది. భర్తృహరి సుభాషితము కర్త; 2. ఆంధ్రశబ్దచింతామణికర్త. (అప్పకవికి పూర్వము ఏ మాఱు ఏఁబదివత్సరములవాఁడు.) రాజ.ప. సం. 158 పొరట.

ఎలగోలచేూపు. ద్వ. వి: చూ, మొదటిచేూపు.

ఎలగోలు. దే. వి 1. మొదట పటుపటుమని వచ్చు వాన. "సీ. పుష్కలావర్తగాంభోధర వారితంబులెలగోలు వర్షించు నెన్న దేని." కాశీ 2, ఆ. 51: చూ, వాన. 1; 2. గుంపున పుట్టిన పెద్దమ్రోఁత, కలకలము: "చ.అం, చేలయెలగోలు." వసు. 2, ఆ. 114: చూ, స్వరము. 2; 3. ముందునడచుట. "చ. కులగిరి రాజనందనుఁడు గూరిమి నా భువనాభినంది తక, దలఁపఁ దలంపులోపల నెదర్పకకే తన వల్లనంబులం, చేలయెలగోలు వంబుజవిశాల శిలీముఖ తాండవంబులు, త్వల దళిమండలాగ్రములు మైకొను నెట్టివో తత్ర్పభావముల్." వసు. 2, ఆ. 114; 4 మొదటిగాలి వీచుట. "గీ. దవులజల్లని తూఱనంతకమునుపటి, జల్లనీ రూనివచ్చు నజ్జల్లు మొదలి, గాలి యెలగోలుచేఁ గొమ్మకదలిజల్లు, తలపడకమున్నె వంగుల్లఁ దడిపెదరులు." ఆము. 4, ఆ. 130. (ఇక్కడ మొదలుశబ్దమునకు పూర్వమర్థము.); విశ. 5. మొదటిది. వ. ఒండొరువుల మఱు పెట్టిచూచు నెలగోలుమాపుల నితరేతర ధైర్యంబులు గంటివడ." పా. 2, ఆ. 58: చూ, మొదలు 4; 6. ముందునడచునది." "అమ్మరు నెలగోలుపోఁతులు." పా. 3, ఆ. 51.

ఎలగోలుజల్లు. ద్వ. వి. మొదట పటుపటుమని వచ్చువాన: చూ, వాన 1

ఎలదోఁట. దే. వి ఆరామము. "వ. అంత నమ్మహామునీంద్రుని యాజ్ఞానుసారంబునఁ దద్విమానంబు కలభాషిణి విహారించుచున్న యెలదోఁటలోనికిడిగెను " కళా. 1, ఆ. 62: చూ, వనము. 2.

ఎలనవ్వు. ద్వ. వి. స్మితము, చిఱునవ్వు : చూ, హాస్యము. 1.

ఎలనాఁగ. దే వి. 1. ఆఁడుది : చూ, స్త్రీ; 2. యౌవనముఁగల యాఁడుది. "ఉ. ఆయెల నాఁగ ధర్త గడునాఁకటఁ దూలుచువచ్చి వచ్చినం,దోయ జనేత్రి సంభ్రమముతోఁదగు పీఠము వెట్టి పాద్యముం,బాయక మజ్జనక్రియ యుభక్తి నొనర్చి ప్రియోక్తులొప్పఁగా, నాయనఁ బ్రీతుఁజేసె రుచిరాన్నరసంబుల నింతి మెచ్చరక." భార. ఆర. 5, ఆ. 10: చూ, స్త్రీ.

ఎలనీరు. ద్వ. వి: చూ, రూ- ఎడనీరు. (లేత టెంకాయలోని తియ్యనీరు.— "ద్వి. ఎలనీటితోఁ బ్రవహించెనందొకటి." రా. అ, కాం.)

ఎలమంచిలి. గ్రా. (కళింగము: ఎలమంచిలి -మహారాజశ్రీ గొబ్బూరు వెంకటానంద రాఘువరావుగారు. బి. యె., బి. యల్.) ఎలమంచిలిని గుఱించి వీరుచేసిన విమర్శనము అమూల్యమైనది. ఇందు కళింగమను పేరువచ్చుటకు కారణము; బోధాయనుఁడు : కళింగము; పరశురాముఁడు: కళింగము; మహాభారతము: కళింగప్రశంస; మెగాస్థనీసు : కళింగ

ము; ఏరియన్; అశోకవర్ధనుఁడు - బౌద్ధమతము- కళింగము; కళింగనౌకాచరిత్ర; రక్తబాహు; చాళుక్యులు - కళింగము; కుబ్జవిష్ణువర్ధనుఁడు; దిమిల; సర్వసిద్ధి; దండిమహాకవి; ఆంధ్రనగరి, రెండవవిష్ణువర్ధనుఁడు; మంగియువరాజు, కొక్కిలి విక్రమాదిత్యభట్టారకుఁడు; కోకిలవర్మ; మొదటిచాళుక్య భీమవిష్ణువర్ధనుఁడు; భవభూతి మహాకవికాలము; వెలనాటిచోడులు, ఎలమంచిలి. కోమన్న మంత్రి; పంచధారలు; కృష్ణదేవరాయలు "రాయవరము; పూసపాటివారు: ఎలమంచిలి మొదలగు వివరములు గలవు కళింగ. 283 లు 293 పారటలు.

ఎలమంచికళింగము. శా. (శ్రీయుత రాళ్ళబండి సుబ్బారావుగారు. ఎం. ఎ, ఎల్. టి.) కళింగదేశచరిత్ర. 464 - 514 - 518 - 589 - 643 పాకటలయందు విశేషాంశములు కలవు.

ఎలమంచి. కళింగచాళుక్య వంశీయులు. శా. (శ్రీయుత రాళ్ళబండి సుబ్బారావుగారు. ఎం. ఎ. ఎల్. టి.) కళింగదేశచరిత్రలోని ఉత్కళదేశచరిత్ర 642- 643- 645 పారటలయందు చేక్కని చరిత్రాంశములు కలదు. 600 పారటయందు (1) సర్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధన మహారాజులైన ఎలమంచి చోడగంగ (తూర్పుచాళుక్యశాఖ) రాజులనుగుతించి కలదు.

ఎలమావి. ద్వ. సం. సహకారము, తేనెమామిడి *: చూ, మామిడి.

ఎలమి. దే. వి. 1. ఆనందము: చూ, సంతోషము; 2. ప్రేమము, ఎలసము: చూ, స్నేహము. 1; 3. ఉద్బోధము, లలి. "సీ. ముదమున నెలమి సొంపాదవి నెమ్మోము పైఁదోఁపంగవచ్చినఁ బ్రోచితోఁచి." భార. విరా. 3, ఆ. 58; "మ. పేరెలమిఁ బొల్పొందెడి నంభోజముల్." భార. ఉద్యో. 2, ఆ. 110: చూ, విశ్వాసము.

ఎలిమికాఁడు. దే. విశే. ఉద్బోధకుఁడు : చూ విశ్వాసవంతుఁడు.

ఎలయు. దే. స. క్రి. 1. పొందు. "క. కడు మే, లెలసి పరమసుఖముపొందు మిచ్ఛాప్రవృత్తిన్." భార. శాంతి. 4, ఆ. 451: చూ, ప్రాప్తించు; అ. క్రి. 2. చేరు. "సీ. ఏనుఁగుపదమున నెలయు తేఁటుల మొత్తముల నీలిగొడుగులు చెలువమిగుల." భార. భీష్మ. 1, ఆ. 101: చూ, సమీపించు; 3. చొచ్చు. "సీ. వినుతోల్లి ధర్మవర్తనముల సహ్యంబులైన దానవులు మహాగ్రహమున, నరులయందెలసిన." భార. శాంతి. 5, ఆ. 496: చూ, సోఁకు. 4; 4. జనించు. "చ. అద్భుతం బెలయఁగఁ బుష్పవృష్టి గురియించిరి." భార. అర. 7, ఆ. 374: చూ, పుట్టు. 2; 5. అక్కఱపడు. "సీ. ఇంద్రియార్థంబుల నెలసిన పురుషుండు గాఢరాగంబునఁ గరఁగుచుండు." భార. అర. 5, ఆ. 81: చూ, వాంఛించు.

ఎలరారు. దే. అ. క్రి. (ఎలరు + ఆరు.) 1. అతిశయించు, అంపిల్లు : చూ, ముమ్మరించు; 2. ఒప్పు. "ఎల్లఋతువులందు నెలరారి." భాగ. 8, స్కం: చూ, సమ్మతించు.

ఎలరు. దే. వి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. ఉద్బోధము: చూ, విశ్వాసము.

ఎలరుచు. దే. అ. క్రి. 1. రూ- ఎలర్చు. అతిశయించు. "గీ. బలునకొప్పటికంటెను బలమెలర్చె." హరి. ఉ. 8, ఆ. 115: చూ, ముమ్మరించు; 2. రూ- ఎలర్చు. విరియు. "వేగుజామిప్ప నెలర్చుగాడ్పులకు." అము. 5, ఆ. 104: చూ, వికసించు; 3. రూ- ఎలర్చు. ఆనందించు. "క. గురుఁడును గృష్ణుఁడును లోనగు,గురు లను మోదింప బాహ్లీకుండు మొందలుగాఁ, గురుజాతి యెలర్పఁగనన్నరపతి

భీష్మాభిషేచనం బొనరించెన్." భార.ఉద్యో. 4, ఆ. 158: చూ, సంతోషించు.

ఎలరుపు. దే. వి. రూ- ఎలర్పు. ఆనందము: చూ, సంతోషము.

ఎలర్చు. దే. అ. క్రి: చూ, రూ- ఎలరుచు.

ఎలర్పు. దే. వి: చూ, రూ ఎలరుపు. "ఉ. వచ్చి నసంభ్రమంబు గరువంపు టెలర్పునునుల్లసిల్ల." భార. శాంతి. 6, ఆ. 574.

ఎలసము. దే. వి. 1. ఉత్సాహము, పూనిక: చూ, యత్నము; 2. ప్రేమము, చెలిమి: చూ, స్నేహము. 1.

ఎలిక. దే. వి: చూ, రూ- ఎలుక. "ఎలికెవల."

ఎలికబోను. ద్వ. వి. ఎలుకలఁబట్టుబోను: ఎలికెవల, ఎలుకబోను.

ఎలికెవల. ద్వ. వి.—పై.—

ఎలిమెంటరీవిద్య. పా. ప్రాథమిక విద్య. ప్రారంభ విద్య, (ఎలిమెంటరీ యెడ్యుకేషన్.)

ఎలివేటరు. ఆం. పైకెత్తు యంత్రము.

ఎలిసె. దే. వి. వాచోరు: చూ, రూ- వెలిసె.

ఎలుఁగించు. దే. అ. క్రి. కూయు. "సీ. ఇనుఁ డున్న దెసనుండి యెలుఁగింపఁదొడఁగెఁ బక్షు లుమృగంబులు నతిఘోరగతుల, మగిడెమును ప్పుడు మనకు నాపలిదెస నతిభీషణాకృతి నఱ చె వఱదు." భార. అర 6, ఆ. 194. (లక్షణ ప్రకారము ఎలిఁగించుఅని యుండవలయును.). చూ, కద్దించు.

ఎలుఁగు. దే. వి. 1. రూ-ఎల్గు. అఱపు: చూ, స్వరము; 2. రూ- ఎల్గు, భల్లూకము: చూ, వెలుఁగుబంటి.

ఎలుఁగుగొడ్డు. ద్వ. వి. భల్లూకము. చూ, వెలుఁగు బంటి.

ఎలుఁగుబంటి. ద్వ. వి.—పై.—

ఎలుక. దే. వి. 1. రూ- ఎలక - ఎలిక: చూ, మూషికము; 2. ఈతిబాధ లాటిఁటిలో నొక టి: చూ, పందికొక్కులు. (చూ, ఈతిబాధలు.

ఎలుకకుఁ బిల్లిసాక్షి. లో. ఎలుకను బట్టునది పిల్లి గావున నిరుపయోగమనిభావము.

ఎలుకచెవి. ద్వ. వి. మూషకపర్ణి (కన్న-ఇలీకేలి.) *: చూ, ధిల్లాతికి.

ఎలుకచెవిపల్లిక. ద్వ. వి.—పై—

ఎలుకజీడి. ద్వ. వి.—పై.—

ఎలుకజీడిపల్లిక. ద్వ. వి.—పై.—

ఎలుకజీడియాకు. ద్వ. వి. ఎలుకచెవియాకు. (పాండువు, రసదోషము, ఎలుకవిషము హరిం చును.)

ఎలుకబోను. ద్వ. వి: చూ, ఎలికబోను

ఎలుకముక్కు. ద్వ. వి: చూ, ఎలుకచెవి *.

ఎలువు. దే. వి: చూ, రూ- ఎలుఁగు.(రూ-ఎల్గు.)

ఎల్గు. దే. వి.—రూ—పై.—

ఎలెక్ట్రిక్. ఆం. విద్యుత్సంబంధ (ఇందుకు సంబం ధించినవి.— శాస్త్రపరిభాషా పదములు:— (విద్యుద్ఘటమాల, విద్యుదగ్ని; విద్యుత్ గడి యారము; విద్యుత్ప్రవాహము; విద్యుత్ దర్శ కము; విద్యుత్ ప్రతిమ; విద్యుద్దీపము; విద్యుత్ యంత్రము; విద్యుచ్చాలక; విద్యు ల్లేఖిని; విద్యుత్ రైలు; విద్యుత్తిక్కగము; విద్యుత్ తారాం ప్రేషణయంత్రము; విద్యుచ్చ లన శక్తిమాత్రి; విద్యుద్వేత్త. : చూ, విద్యుత్తు.

ఎలెక్ట్రిసిటీ. ఆం. విద్యుచ్ఛక్తి; విద్యుత్తు. (ఇందు కుసంబంధించినవి — శాస్త్రపరిభాషా పదము లు.—వాతావరణ జన్యవిద్యుత్తు- ఆకాశస్థ వి ద్యుత్తు; చలవిద్యుత్ - గతవిశిష్ట విద్యుత్; ఘర్షణ జన్యవిద్యుత్తు- ఘర్షణవిద్యుత్తు; చుంబ కీయవిద్యుత్తు- చుంబకజన్యవిద్యుత్తు; ఋణవి ద్యుత్తు; ధనవిద్యుత్తు; లాక్షవిద్యుత్తు; స్థిరవి ద్యుత్తు; వాస్తేయుకవిద్యుత్తు; శాచవిద్యుత్తు.): చూ, విద్యుత్తు.

ఎలెక్ట్రోలై- ఆం జీ. ఆం. విద్యుచ్ఛక్తి శాస్త్రము.(ఇంగ్లీషు కు సంబంధించి శాస్త్రపరిభాషాపదములు.- విద్యుత్స్ఫురణము- విద్యుద్ఘటము; విద్యుద్గతిశాస్త్రము; విద్యుత్ చుంబకము; విద్యుత్ప్రకాశకత- విద్యుత్ప్రకాశకత; విద్యుత్ సూక్ష్మకాలదర్శకము; విద్యున్మార్గము; విద్యుత్ప్రవాహమాపన యంత్రము; విద్యుత్ మలాము- విద్యుద్ధాత్వారోహణము; విద్యుద్గతిస్థితిశాస్త్రము; విద్యుద్విచ్ఛేదనము; విద్యుత్ వికారము; విద్యుచ్చుంబకీయ, విద్యుత్ప్రాత్యావర్తనవిద్య; విద్యుత్స్థాపకము; విద్యుత్స్మృతి; విద్యుచ్చాలనము; విద్యుచ్చాలకి; విద్యుచ్చాలకశక్తి; విద్యుత్ పరిమాణువు - (ఋణ) విద్యుత్కణము- అణీయము; ఋణాత్మకవిద్యుత్తు; విద్యుత్స్వరయంత్రము; విద్యుత్స్ఫోటకి; విద్యుదింద్రియవిజ్ఞానశాస్త్రము; విద్యుత్ ధనస్థితి; ధనాత్మక విద్యుత్తు; విద్యుద్దర్శకము- విద్యుద్దర్శిని, విద్యుత్ స్థితిశాస్త్రము; విద్యుత్ వైద్యము — చికిత్స; విద్యుత్ తోరంగు వేయుపద్ధతి; విద్యుత్ ముద్రణము.): చూ, విద్యుత్తు.

ఎల్ల. దే. వి. 1. పొలిమేర- చూ, సీమ. 1; దర్శి. 2. ఎల్లవెంట, సమస్తము. (ఇది ఈయర్థము నందు దుష్టాంతమై అవ్యయముగానుండియు ఎప్పుడును శబ్దమువలె ఎల్లయందును అని విభక్త్యంతముగాను ఎల్లభోగిబాలుడు ఇత్యాదివిధమున సమస్తపదముగాను బ్రయోగింపఁబడుచున్నది. మఱియు ఎల్లప్పుడు, ఎల్లకష్టులను ఇత్యాది ప్రయోగంబులును గానంబడియెడి.) "తే. ఎల్లకడలఁ యంగిలి." వేమ. 699; "ఆ. ఎల్లలోకమందు నేలస్తువున్నదో." వేమ. 700 చూ, సర్వము

ఎల్లపుడు. దే. వి. రూ- ఎల్లప్పుడు: చూ, సతతము. 2.

ఎల్లపుడు దిన్నమనుతేటదార. ద్వ. వి మనుడు: చూ, సన్మఘుడు.

ఎల్లప్పుడు దే. వి. చూ, రూ- ఎల్లపుడు.

ఎల్లమ్మ. ద్వ. వి. (ఎల్ల + అమ్మ.) ఎల్లయందుండు ఒకానొక గ్రామదేవత పొలిమేరమ్మ: చూ, మహాలక్ష్మి. 3.

ఎల్లరు. దే. స బ. (ఎల్ల + వారు.) (దీనికి ఏ-వ. ఎల్లవాఁడు.) చూ, అందఱు. 1- 2. (రూ-ఎల్లవారు.)

ఎల్లవాఁడు. దే. స. ఎవ్వడును. "సీ. వెరవిట్టి తెఱఁగని వెంగలితనమని యెల్లవాఁడును దన యొతఁగిట్టి. తెఱఁగున నిజకార్యదృష్టిఁగనుంగొనును" సా. 1, ఆ. 45: చూ, వేఁడు (చూ, ఎతఁడు.)

ఎల్లవారు. దే. స. బ. 1. సమస్తపురుషులు, సమస్తస్త్రీలు: చూ, అందఱు- రూ- అందొఱు, ఎల్లరు; 2. అంత సంఖ్యగలవారు: అందఱు- రూ- అందొఱు, ఎల్లరు.

ఎల్లవెంట. దే. దర్శి. ఎల్లవెంటను: చూ, సర్వము.

ఎల్లవెంటను. దే. ద్ర — పై — "సీ. ఎల్లవెంట, కనినయంతటికి కనినసేకార్యములుగాఁ, బొలిచి యుండును." ఆం, భా. 3, కాం. 74.

ఎల్లాఁపి. దే. వి. (ఎల్ల + అఁపి.) 1. దొంగ: చూ ముచ్చు. 1; 2. అడవియందుఁ జోటుచేసికొని ఎల్లయందుండి కొట్టి దోఁచెడుదొంగ: చూ, ముచ్చు. 1.

ఎల్లాఁపికత్తియ ద్వ. వి. దొంగతనముగల స్త్రీ: చూ, స్త్రీ (రూ- ఎల్లాఁపికత్తె.) (చూ, ముచ్చు. 1.)

ఎల్లాదులు. పా ద్రుతప్రకృతికములలోనివి యొకటి. ఎల్ల- ఇఁక- ఇఁగ- ఎట్టకేలకు - చాల- కూడ- మీఁద- ఎడ- ఎడల- పయి- పై- వలకు- కనుక- తిప్ప - తక్క - కావున - కానమిగుల - కడు - దనుక - దాఁక - పోలె-

మాడ్కి- బలె- వలె- కైవడి - అయ్యు - విన- ఒండె- ఒగి- మొగి- అయిన- కొలె - కొలె- అవల- ఆవల - అవుల - తరువాత - అంతట- అంత (తరువాత నమనర్థము) మొదలైనవి యన్నియు నకారమంతమందుగలవి. (ఈద్రుతప్రయోజనము సంధిపరిచ్ఛేదంబునం దెలియఁగలదు. ద్రుతప్రకృతిక జ్ఞానములేనివానివ్రాత సలక్షణమనఁబడదు. ఆటులన్ - ఇటులన్- లేకన్ ఇత్యాదులు ద్రుతప్రకృతి కములు కావున నసాధువులు. వ్యాసపరిచ్ఛేదంబు నందోపప్రకరణముఁ జూడుఁడు.)

ఎల్లి. దే. వి. ఏ. 1. పశ్చాద్దినము. "తే. ఇట్టియేఁడేను గడపంగ నెంచుమతిక్కి, నెక్కుగాండీవమేత్తిటి నెక్కువెట్టి, రెండుగొనలును బూని కిరీటయనిక్కి, వచ్చునేఁడెల్లి యెంగుఁ బోవచ్చుమీరు." భార. ఉద్యో. 2, ఆ. 130; "ఆ. ఎల్లినేఁడు నిన్న నేలాగుననుగాని, మనసు నిలుపువాఁడు మంచివాఁడు, శివుఁడు భర్త కర్త చింతింపనేలరా." వేమన. 701: చూ. రేపు; 2. గొడుగు. "ఉ. అల్లదెకంటె పాండుతనయాగ్రణి తేరుసితాశ్వయుక్తమై, తెల్లని యెల్లినొప్పెఁడి." భార. శల్య. 1, ఆ. 188: చూ, ఛత్రము.

ఎల్లితము. దే. వి. 1. రూ-ఎల్లిదము. తిరస్కారము: చూ, వహేళనము; విశ. 2.—పై.—.

ఎల్లిదము. దే. వి, విశ. —పై.— (విశయందు.- "ఇంత యెల్లిదమె యాతనికిన్ మనయాజ్ఞ." భార. అశ్వ. 1, ఆ. 81; భార. విరా. 5, ఆ. 317; భార ఉద్యో.2, ఆ. 88

ఎల్లిమఁడు. దే. విశ. సుష్ఠుఁడు, చులుకనైన బుద్ధిగలవాఁడు. "చ.ఎల్లిములగువారికేటికిసలీల విహారము చేసెనేయఁగన్." నిర్వ. 8, ఆ.7: చూ, వ్యాధుఁడు. 2.

ఎల్లుండి. దే. వి. రేపటికి అవలిదినము.

ఎల్లువెలినోటిమెకము. ద్వ. వి. బెబ్బులికిని చిఱుతపులికిని పుట్టిన పులి, భల్లూకము. సాంబ. 4. వర్గ. 2: చూ, వెలుఁగుబంటి.

ఎల్లెడ. దే. వి. పందిరి లోనగువానిలోపలమీఁదఁ గట్టెడు మేలుకట్టు, ఉల్లడ: చూ, వితానము.

ఎల్లెలుక. ద్వ. వి. రాజమూషకము. రూ-ఎల్లెల్క: చూ, మూషికము.

ఎల్లెల్క. ద్వ. వి. —పై.—

ఎవఁడు. దే. వి: చూ, ఎతఁడు.

ఎవత. దే. స. ఏ. ఏయాఁడుది. రూ-ఎవతి: చూ, స్త్రీ.

ఎవతి. దే. స. ఏ. —పై.— (రూ-ఎవతె.)

ఎవతుక. దే. స. ఏ. (ఎవత + క.) —పై.— (ఇక్కడ స్వార్థమున కప్రత్యయము. కప్రత్యయము పరమగునపుడు ఉకారము వచ్చెను. ఇట్లు ఇతరస్థలములయందును తెలియునది.) (రూ-ఎవ్వతుక.)

ఎవతె. దే. స. ఏ. —పై.— (రూ-ఎవ్వతె.)

ఎవయు. దే. అ. క్రి.రూ-ఎగయు. ..క. అవమానదుఃఖితుండయి, పావయుచుగోపానలంబుపొఁడిమివెలుఁగం,బవనసఖుఁ డుగ్రకణములు. నెవయఁగఁ దనపాడవుచూపు నిమధునిప్రోలన్." భార. సభా. 1, ఆ. 255: చూ, లంఘించు.

ఎవరిత. దే. స. ఏ. (ఎవరి + త.) రూ-ఎవర్త: చూ, స్త్రీ.

ఎవరితి. దే. స. ఏ. (ఎవరి + తి.)—పై.—(రూ-ఎవర్తి.)

ఎవర్త. దే. స. ఏ. —పై.— (రూ-ఎవరిత.)

ఎవర్తి. దే. స. ఏ. —పై.— (రూ-ఎవరితి.)

ఎవర్తుక. దే. స. ఏ. (ఎవర్త + క.) —పై.— (రూ-ఎవతుక.)

ఎవర్తె. దే. స. ఏ. —పై.— (రూ-ఎవరితె.)

ఎవార్డు. ఆం. పంచాయతితీర్పు; మధ్యవర్తితీర్పు,

ఎవుచు. దే. స. క్రి. 1. ఎగయఁజేయు: చూ

రూ-ఎగచు. 1; 2. తఱుము. రూ-ఎగచు. ..మ. వైరిమనుజేంద్రశ్రేణికిన్ గొంగనా, సవనింబేర్కొ-నియున్నయట్టి విజయస్ఫూర్తిశ్రీ రున్ గాసిగా, సెవిపెన్ లోకన మస్మత్సిద్ధి యని ప్రాణియొటల్ బ్రిగాఢోద్ధతిన్." నిర్వ. 1, ఆ. 39; కకు. 5, ఆ. 37: చూ, పెంబడించు.

ఎవ్వ. దే. వి. కష్టము, ఇడుమ: చూ, దుఃఖము.

ఎవ్వఁడు. దే. వి. చూ, రూ-ఎవఁడు/ఎల్లవాడు.- ..క. ఇమ్మహి ధనవంతుఁడతఁడ యెవ్వరి కంటెన్." భార. అర. 2, ఆ. 341.)

ఎవ్వత. దే. స. ఏ. ఏయాఁడుది. రూ-ఎవ్వరిత: చూ, స్త్రీ.

ఎవ్వతి. దే. స. ఏ. —పై.— (రూ-ఎవ్వరితి.)

ఎవ్వతుక. దే. స. ఏ. (ఎవ్వతి + క.) —పై.— (రూ-ఎవతుక.)

ఎవ్వతె. దే. స. ఏ. —పై.— (రూ-ఎవ్వరితె.)

ఎవ్వరిత. దే. స. ఏ. (ఎవ్వరి + త.) —పై.— (రూ-ఎవ్వర్త.)

ఎవ్వరితి. దే. స. ఏ. (ఎవ్వరి + తి.) —పై.— (రూ-ఎవ్వర్తి.)

ఎవ్వరితె. దే. స. ఏ. (ఎవ్వరి + తె.) —పై.— (రూ-ఎవ్వర్తె.)

ఎవ్వర్త. దే. స. ఏ. —పై.— (రూ-ఎవ్వరిత.)

ఎవ్వర్తి. దే. స. ఏ. —పై.— (రూ-ఎవ్వరితి.)

ఎవ్వర్తుక. దే. స. ఏ. —పై.—(రూ-ఎవ్వతుక.)

ఎవ్వర్తె. దే. స. ఏ. —పై.— (రూ-ఎవ్వరితె.)

ఎవ్వల. దే. వి. ఏపరిక్క, ఏవైపు. "క. ఇవ్విధ మునసే వర్షము, సెవ్వలఁ బోడలేక పోవ." హరి. ఉ. 9. ఆ. 57: చూ, రూ-ఏవల.

ఎవ్వాఁడు. దే. స. (ఎ + వాఁడు.): చూ, రూ-ఎవ్వఁడు.

ఎస. దే. వి. 1. ఆధిక్యము, అతిశయము. "వ. వసరుహాపత్రనేత్ర యిటువాని వదల్చిన కోర్కెలన్ మనో, జాన కెసయిచ్చి డిల్లపడఁ జూచినఁ జూచినవారు మెత్తురే." (ఎరపాల భేదము.) కవిక. 3. ఆ. 99: చూ, హెచ్చు 2, క్రి.విశ. 2.కడు."వ.అసమానస్థిరదానవైభవ కళా హంకార సింహాసనా, గ్రిసమాసీనుఁడు వీఁడొకండు కలుగంగాఁ గ్రి యాచ్నారస, వ్యసనాభావ బహుభవత్కల భిరవ్యాజంబు నన్ నమ్రిమై, రెస సంక్రందనశాఖిడెంద ముఃఖం డెక్కి-ంచు నుంచాత్మముల్." సై. 5, ఆ. 156: చూ, మిక్కిలి.

ఎసఁగు. దే. అ. క్రి. 1. అతిశయించు, తనరు. "పసను క్రొవ్వు ఖండింపఁగా హెచ్చు మెసఁగు." భార. అర. 7, ఆ. 448; "ఆ. ఎసఁగు వేత్తయగును సెలుఁగరే యూనరు, శ్రేయము మార్గములను వేలుపఁబుఁడు, అవనిస్పష్టికర్త యంతియు గురుఁడేన్న." వేమన. 711: చూ, మున్మిడిం మీ; 2. ఉప్పొంగు."క.అప్పలుకులు, కలుకలనుది, నుప్పరమెగయంగ నెసఁగె నుల్లా సముమై, నొప్పారఁగ బరిగోలలు, నొప్పించిన భదిగ్రజము మూలొక్కొ-న్నగతిన్." ఉ. హరి. 5, ఆ. 220: చూ, విజృంభించు; 3. ఒప్పు. ఆం. భా. త్రి కాం. 88: చూ, సమ్మతించు.

ఎసకము. దే. వి. 1. అతిశయము. "క. ఆ పల్లె లోన నెప్పుడు, గోపతరుణులెల్లఁ దనను కోర్కె-సలుపు లీ, లాపాత్రములుగఁ జేయుట, కేపారఁగ నుత్సహించి యెసకపువేడ్కన్." హరి. పూ. 8, ఆ. 6: చూ, హెచ్చు. 2; 2. ఎగసిపాటు. ..గీ. అంతఁ దెలిసిరాముఁ డతి కుపితాత్ముఁడై, యేఱు పొఱు తెంచు నెసక మెసఁగ, నప్రమేయశరము లడరింప నతి సత్వ, రమున నేను బ్రితిహతములుచేసి." భార. ఉద్యో. 4. ఆ. 324: చూ, విజృంభణము; 3. రీతి, అమరిక. ..పెండికొండపైఁ గంధర ఖండమున్న యెసకంబున." కాశీ. 6, ఆ. 185: చూ, విధము. 1.

ఎసకొను. దే. అ. క్రి. పురికొను: చూ, వ్యాపించు.

ఎసకొలుపు. దే. ప్రే. పురికొలుపు. "తే. వారణేంద్రము, కృకయముల పీరునీఁద నెసకొల్పె." భార. అర. 6, ఆ; "చ. కులవిశిష్టుని సువ్రతువృద్ధునార్యు భీష్ముని నెసకొల్పి సేనలకు ముఖ్యుఁడవీవని యుబ్బఁజేసి యీసునఁదలపెట్టి చంపికొనఁజూచె సుయోధనుఁడింత నేమగున్." భార. ఉద్యో. 4, ఆ. 207: చూ, ప్రేరేపించు.

ఎసగొట్టు. ద్వ. వి. అంబేద, పనికిమాలినవాఁడు: చూ, నిర్వ్యాపారుఁడు.

ఎసటిపోఁతలు. దే. వి. బ. ఆహారితంతులములు, ఎసటు వేయఁదగిన బియ్యము. "ఇనుమారు దంచిన యెసటిపోఁతలటంచు నొసఁట్లయుడికాగానియంచు." కళా. 6, ఆ. 120: చూ, సడింపులు.

ఎసరు. దే. వి. 1. అత్తెసరు, కోష్ణజలము, ఎత్తెసరు: చూ, నఖంపచము; అ. క్రి. 2. రూ- ఏసరు. అతిశయించు. "క. ఇసుమంత కాని లేఁడీ, పసిబాలుఁడు కుడువఁగూటి ప్రాయమువాఁడీ, ట్లెసరిబహు భక్ష్యరాసులు, మోసపెడు విసువఁడు ప్రితుష్టిఁ బొందఁడు దే." పాండు. 4, ఆ. 180. చూ, ముమ్మరించు

ఎసరువచ్చుస్థలము.పా. (బోయిలింగుపాయంట్) ఎసరుపేడి.

ఎసరేఁగు దే అ క్రి. ఉప్పొంగు. "గీ. ఎడపకెసరేఁగి నుతియించె దిచటనతని." హరిశ్చ. 1, ఆ: చూ, విజృంభించు.

ఎసల దే. వి. ఒకరకము మట్టిపిడత, అటికె: చూ, పాత్రము. 6

ఎసలారు. దే. అ క్రి. (ఎసలు + ఆరు.) అతిశయించు, మీఱు. "సీ. కాళింగపాండ్యమాగధులనిర్జించుచో నిదియొకైనువునీకు విదితమ్యుఁడ, యనిక్రమంబున వారలందఱువిండులు పెంపెసలార వేర్వేఱఁబొగడి." భార. వి. 1, ఆ. 172: చూ, ముమ్మరించు.

ఎసలిక. దే. వి. అవకాశము తీఱిక: చూ, సందు

ఎసలు. దే. వి. సంకులరణము, దొమ్మి: చూ, యుద్ధము.

ఎసవు దే. అ క్రి. రూ- ఎసఁగు. అతిశయించు. "వ. అర్పులఁ దల్పులఁ బొగడుట లందొడు లనెసవు నులివుతూర్య రవంబులం గెలువ భార. కర్ణ. 2 ఆ. చూ, ముమ్మరించు.

ఎసపెట్టు. దే స. క్రి. (ఎస + పెట్టు.) పురికొలుపు "లయగ్రాహి. కయ్యాలకెసవెట్టుచు హాళిఁ జలపట్టుమ సుమాళములఁ గిట్టుచు, బాలికలు వేడ్కన్" కళా. 6, ఆ. 28 చూ, ప్రేరేపించు.

ఎసళ్లు. దే. వి. బ: చూ, రూ- ఏ - ఎసరు. 1 పచన భాండభేదము. ("పిల్లబాప్రహ్మణు పెండ్లికి ఇల్లంతయు నెసళ్ళే. ఇల్లంతయ పొయ్యిలే." అనిభావము) (వా.)

ఎస్సైయిన్‌మెంటు. ఆం. సమర్పణము; ఉపల్పన; ఒప్పగింత, (ట్రాన్స్ఫరు.)

ఎసెంబ్లీ. ఆం. (అసెంబ్లీ); (శాసన) సభ; ప్రజాప్రతినిధిసభ; సమితి; మహాసభ; సమాశము, సభ

ఎస్సెస్‌మెంటు ఆం. (అస్సెస్సుమెంటు) పన్నుకట్టుట.

ఎస్ట్రానమి. ఆం. ఖగోళశాస్త్రము, జ్యోతిశాస్త్రము.

ఎసోసియేటీవులా. ఆం. సంయోగన్యాయము

ఎళనీరు. ద్వ. వి: చూ, రూ-ఎడనీరు.

ఎళ్లము. మి. వా. వి. (ఏడు + పలము.) ఏడుపలములు. "గీ. ఉల్లసిల్లు సప్తపలినామమై మనఁగ." ఆం. భా. ద్వి. ౩. 269: చూ, మెల్లము.

ఎళ్లు. దే. వి. బ. 1. రూ- ఎడ్లు. "సీ. బండ్లు పెట్టింపువై బరువులెక్కింపు మీఁదెళ్లను బూన్పకొవళ్లనునుపు." హరి. ఉ, 6, ఆ.22. చూ, వృషభము. 1; వా. 2. వెడలు. వెళ్లు. (వకారము పలుకలేని క్రిందిజాతుల యుచ్చారణలోపము)

ఏ.

ఏ ఒక యక్షరము. ఆంధ్రభాషకు వర్ణంబులేఁబదియాఱు అందు అచ్చులు పందొమ్మిది. ఆ అచ్చులలోనిది పండ్రెండవ యక్షరము; తెనుఁగునకు వర్ణములు ముప్పదియేడు. అందు అచ్చులు పదునాలుగు. ఆ అచ్చులలోనిది ఎనిమిదవ యక్షరము; సంస్కృతమునకు వర్ణంబులేఁబది. అందు అచ్చులు పదునాఱు. ఆ అచ్చులలోనిది పదునొకండవ యక్షరము; సం. అవ్య. 1. దుఃఖమును భావించుట. చూ. దుఃఖము; 2 కోపమును దెలుపును: చూ, కోపము; 3 ప్రత్యక్షమును దెలుపును: చూ. ఈ. (1); 4. సన్నిధిని తెలుపును: చూ. సమీపము; 5. తలఁచుటను తెలుపును: చూ, స్మృతి. 1; 6 పిలుపును తెలుపును: చూ, సంబోధనము; వి. అ. పుం. 7. వెన్నుఁడు: చూ, విష్ణువు 1; 8. తేజస్సు: చూ, వెలుతురు. 1, 9. ఉదకము: చూ, నీరు. 1; 10. రేయి: చూ, రాత్రి; 11. పార్శ్వోదరము, మేడయొక్క నడిమిభాగము: చూ, గృహము. 1; 12. ఆకాశము: చూ, మిన్ను; 13. ఏకాదశసంఖ్య: చూ, పదునొకటి; 14. అరుణోదయము: చూ, సూర్యోదయము; 15. మణికుట్టిమము, రత్నఖచితమగు తిన్నె: చూ, వేదిక. (రత్నమయమైన శిరోగృహమని సర్వశబ్దసంబోధిని.); దే. స. (1) రూ-ఎ. అడుగుట: "ఏతలఁపు." చూ, ప్రశ్నము; (2) ఉద్దేశము. "ఏకథలయందు." భాగ. 8, స్కం: చూ, యోచన; దే. అవ్య (3) రూ-ఎ. అడుగుటను దెలిపెడి. "మంగళమే మనమాతులునకు." భాగ. 1, స్కం 347: చూ, ప్రశ్నము; (4) రూ-ఎ కాకుస్వరమున వ్యతిరేకమును దెలిపెడి. "ఎ, గీ శాశ్వతుఁడయ్యెనే నృపాల యమ్మహేశ్వరుండు." భార ద్రోణ. 2, ఆ. 205: చూ, వేఱుపాటు; (5) రూ-ఎ. ఆఁడుదగుటను దెలిపెడి "అవునే, ఏమే.": చూ, ఎ. 3; (6) రూ-ఎ. మెచ్చుకొనుటను దెలిపెడి. "వ. నాయాడినమాటలకు నయ్యుధిష్ఠిరుండు పలికిన వచనంబు లింతయొప్పునే యని యగ్గించిన." భార ఉద్యో. 2, ఆ. 117: చూ, సెబాసు; (7)రూ-ఎ.ఎక్కువతక్కువలను దెలిపెడి "వ, త్రిదశపతిఁ జయించి జగతీతలమంతయు నేలు బాణుఁడే, మదిమదినుండి దానవసమాజము చేటువడ త్రిలోచనుకిఁగదనము వేఁడె " ఉ, హరి. 5, ఆ. (బాణుఁడే అనునప్పుడు ఇక్కడి ఏకారము అధిక్యమును తెలుపుచున్నది.) "రాజే అట్లు చేసిన ప్రజలేమి చేయుదురు. తగరే కొండంగని యొాటుమి వెట్టినట్లు." భార ఉద్యో.2, ఆ: రూ-ఎ; (8.) దుఃఖమును దెలిపెడి. "ఎ, గీ. కందమూలంబు లాహారములుగఁ, బొదలఁ బుట్టలఁబడియుండి పులుఁగుమెకము, లఱవ మేల్కనుచుండిరే యక్కటకట." భార. ఉద్యో. 3, ఆ. 183: చూ, దుఃఖము; (9) విచారమును దెలిపెడి. "శా. ఈ దుర్యోధనుఁడింత గర్వియగునే." భార. ఉద్యో. 3, ఆ. 378: చూ, దుఃఖము; (10) రూ-ఎ. ప్రార్థించుటను దెలిపెడి. "క, ఉంగే యుంగే యటంచు నొకనిమిషము నో, రంగాయు తేయకేద్చుచు." పర. 1, ఆ: చూ, స్తోత్రము; వై. అవ్య. (11) అ, రూ-ఎ. మతియొకదాని

శమిని తెలిపెడి. "నిన్నే యేఁబొందితిఁదుదన్." కళా. 4, ఆ: చూ, కాకేమి; (12) ఏవ రూ-ఎ. చూపుటను దెలిపెడి. "ఈ క్షితిపాలుఁడే దశరథేంద్ర కుమారుఁడు" రామా. 4, ఆ. 81: అదిగో-రూ-అదిగో, అదె-రూ-అదే, రూ-ఎ; (సం. ప):—అనన్యము, ఏవ; (13) తనంతటు అనునర్థమును దెలిపెడి. "మ. దానిని నీవే సృజించితోయదియ తానే తోడఁ గ్రీడింపఁగాఁ, దన మేనొక్కటి చాలదంచుఁ గడఁకన్ ద్వైరూప్యముండాల్చెనో." కళా. 3, ఆ. 200: అ, రూ-ఎ; (14) ఎక్కువను తెలిపెడి; పా. (15) వక్రములలో నొకటి.(ఎ ఏ ఒ ఓ లకు వక్రములని పేరు): చూ, వక్రములు; (16) అవ్య. ఏవార్థకములలో నొకటి. (ఏవార్థకములు.— అ - ఆ - ఎ - ఏ;): చూ, ఏవార్థకములు; (17) ప్రార్థనార్థకము మీఁద వచ్చువానిలో నొకటి (ప్రార్థనార్థకము మీఁదవచ్చునవి —ఇ-ఈ-ఎ-ఏ-ఒ-ఓ అనునవి.) "వండవే"; (18) ఇ-ఈ-ఎ-ఏ లం గూడిన చే జే లు తాలవ్యంబులు. వానిలో నిదియొకటి: చూ, తాలవ్యములు; (19) కంఠతాలువులఁ బుట్టినవి.— ఏ-ఐ; (20) సంస్కృతశబ్దసంధి ప్రకరణము.- గుణములు.-ఏ-ఓ-అర్-అల్; (21) ఏచ్చుల లోనిదియొకటి.(ఏచ్చులు.—ఏ-ఓ-ఐ-ఔ.): చూ, ఏచ్చులు; (22) ఉజ్జులలోనిదియొకటి. (ఉజ్జులు.—ఉ- ఋ- ౠ- ఏ- ఓ.): చూ, ఉజ్జులు.

ఏంగిలు. అం. కోణము, మూల, కర్ణము. (ఇన్ని డిగ్రీలుఅని తెలుపును.) (ఇందుకు సంబంధించిన శాస్త్రపరిభాషా పదములు.— లఘుకోణము, పక్క-కోణము- అనన్నకోణము, ఏకాంతర కోణము, మొక్క-కోణము, పూర్తిగా చుట్టు కొనినకోణము-సంపూర్ణపరికోణము, ప్రాతికోణము- సంగతకోణము-అనురూపకోణము, కోణజ్యా, అలఘుకోణము- అధికకోణము, నిమ్నకోణము, ఊర్ధ్వకోణము, బహిర్గతికోణము, రాపిడికోణము, తేజఃపతన కోణము, ంబకోణము, సమత్రికోణము- సమకోణము, తిరిగియున్నకోణము-వెనుకకువంగిన కోణము, లంబకోణము, జ్యా, ఘనకోణము, సమరేఖకోణము-భిన్ననికోణము, పూరకకోణము- అను పూర్ణకోణము- సమకోణద్వయపూర్తి, అగ్రికోణము-శీర్షకోణము, అగ్రాభిముఖకోణము-మూలనుండు నెదుటి కోణములు, దర్పనకోణము, కోణమాని-కోణమాపకము, కోణసంబంధ-కోణీయ,కోణీయాంతరము, సకోణగతి- కోణాత్మకగతి, కోణబిందు-కోణాగ్రము ఇత్యాదులూహ్యంబులు.)

ఏండ్లునుబూండ్లును. జా.ఏడులుబూడులు, అనేక వత్సరములు. "మొట్ట మొదటునుండి తుట్టతుదవఱకు వర్ణించుటకేండ్లుంబూండ్లును బట్టును." ధర్మజే.

ఏంత్రొపాలజీ. అం. మనుష్యవర్ణన శాస్త్రము.

ఏంది. వా. ఎమిటి (ఏంటి అనియు కొందఱు.) (అప్ర.)

ఏఁకటు. దే. వి. 1. అపేక్ష. "ఉ. చొక్కపుకాంతియుఁగా మిగుల సోయగముంగల ప్రాణనాయకుం, డెక్కడు వక్యతన్ రతుల నేఁకటుఁదీర్చు." స్వా. 3, ఆ. 7: చూ, వాంఛ; 2. మిక్కిలికోరిక: చూ, వాంఛ.

ఏఁకరి. దే. వి. ఒకానొక కిరాతుఁడు. "ఎ, గీ. కోయచెంచు, పరికి రేసాది యేఁకరి పట్రయొఱుకు, వేఁకరియనంగఁ జెల్లు తద్భేదములగుఁ, బొల్చును" అం, భా. ద్వి. కా. 289: చూ, వ్యాధుఁడు. 1.

ఏఁకరు. దే. అ. క్రి. వాఁడిపోవు. "క. అఁకటఁజిక్కి జలములు, కేఁకరిపోవుదప్పిఁ బొదవు

రెండఁగనేఁడి, ట్టీ కలములోన నూరక, యాఁకటితో నేలనవయనని మనమురియఁడే." రుక్మాం. 4, ఆ. 184: చూ, వాఁచు. (రూ-ఏఁకారు.)

ఏఁకరుపెట్టు. ద్వి. స. క్రి. ఉన్నదియున్నట్లు మొదటినుండియు చెప్పు ఏఁకరువుపెట్టు

ఏఁకరువుపెట్టు. ద్వి. స. క్రి. —పై— (వాడుక.)

ఏఁకారు దే. అ. క్రి: చూ, రూ-ఏఁకరు. "సీ. పాలసుకేఁకారి ప్రేఁగులు మాఁడియున్న ప్రేతవ్రాతముల బీదతనము వాసె" ఉ, రా. 8, ఆ. 178.

ఏఁచు. దే. స. క్రి. కాఱించు,బాధపెట్టు. "ఉ. యుధిష్ఠిరుండు దాసంతన యూళులేవుగకు నైదుసుయోధనుఁ డిచ్చునొక్కొయీ, కంత కృపావిహీనమతి నాతఁడునొంచునె యన్నదమ్ములన్." భార. ఉద్యో. 3, ఆ. 101: చూ, బాధించు.

ఏఁజెల్ల. దే. అవ్య. (ఏను + చెల్లె.) సంతాపము నుదెలిపెడి. "ద్వి. ఏఁజెల్ల రోయమ్మ యీ చేక్కన్న, రాజతేజముగల రత్నాలపెట్టె." హరిశ్చ. 2, భా. 926: చూ, సంతాపము.

ఏఁడాది. దే. వి. (ఏఁడు + అది.) ఏఁడు "ఏఁడాదిచటన్ నిలువుము." ఉ, రా. 7. ఆ. (ఏఁడాదిఅనుచో ఆదిశబ్దము నిరర్థకము, ఇట్లు శబ్దములు మహాకవిప్రయోగములందు యింకనుకొన్ని కలవు. పంచాది, పాతాది మొ.) చూ, సంవత్సరము.

ఏఁడి. దే. వి. ఎక్కడనున్నాఁడు. "వాఁడేఁడి." రూ- ఏఁడీ, బ. ఏరి-రూ-ఏరీ.

ఏఁడీ. దే. వి.—పై.— "శా. ఏఁడీ నాబలు మానికంబుల కోటారేఁడీ జిగావన్నెకాఁ, డేఁడీరక్కని నీరుతాలంపుల గాడ్పేఁడీ జగంజేలు త్రోఁ, డేఁడీ పేదలపాలికల్పకంపుల చెట్టేఁడీ నిరాభార్లమ్మే, తేఁడీ పేఁడి పెలుంగు పంగడపురే యేల్కొంచు బిట్టేడ్చుచున్." అచ్చ. అ, కాం. 88.

ఏఁడికోల. దే. వి. ఈఁక-రూ-ఈషా, నాఁగటి మేఁడికోల: చూ, లాంగలము.

ఏఁడు. దే. వి. 1. ఏఁడాది: చూ, సంవత్సరము; స. 2: చూ, రూ- ఎతఁడు. 1, 2, 3. (ఎల్లవాఁడు.— "తే. తలరియమ్మనిఁ దెగఁజూచి ధర్మరహితుఁ,డగుట యెవ్వరునెఱుఁగని యట్లుగాఁగ, నేఁడుగాలంబు గడపిన నెఱిఁగి భూతగణము లాకోకి మొనరింపఁగా నతండు." భార. ఉద్యో. 1, ఆ. 119.)

ఏఁడుడి. దే. వి. (ఏఁడు + ఉడి.) 1. చనిపోయిన తరువాత సంవత్సరాంతమున జరిగించు శ్రాద్ధము: చూ, సాంవత్సరికము; 2. ఆబ్దికము, తద్దినము, మృతినొందినవారికి ప్రతివత్సరమునఁ జేసెడి కర్మము: చూ, సాంవత్సరికము.

ఏఁదర. దే. వి. 1. కుటుంబముతోఁ జేరని స్వతంత్రపుసొత్తు. "వాఁడు కొంత యేఁదరకట్టుకొన్నాఁడు."; విశే. 2. కుటుంబముతోఁ జేరక స్వతంత్రమైనది. "నాకాయూరిలో యేఁదర కమతముకలదు." (మదరాసు ప్రాంతముల వాడుక.)

ఏఁదుము. దే. వి. (ఏను + తూము.) 1. ఇరువది కుంచెములు. (గోదావరిమండలములోని యుత్తరభాగమున ఇరువదికుంచెములును, దక్షిణభాగంబున ఏఁబదికుంచెములును, విశాఖమండల ప్రాంతమున అయిదుకుంచెములను వాడుక) అయిదుతూములు, 2. రెండు యకరముల నేల, పుట్టిలో నాలవవంతు, 9,680 చతురపుగజములు లేక 8 రూడ్లు, 2,00,000 చదరపు లింకులు, 20 చతురపు సెంటులు. (చూ, ఎకరము.)

ఏఁదుముబియ్యము ఏకాదశి - పందుముబియ్యము

పరగడుపు. లో. కడుపునిండుగ మెక్కినను ఒక్కమెతుకైనను తిననట్టున్నాఁడని భావము.

ఏఁపు. దే. వి. బాధ, కాఁతియు. "కుసుమాయుధునేఁపులకింత యోర్వఁగాలేక." మార్క. 4, ఆ: చూ, దుఃఖము.

ఏఁబందుప్రి. ద్వి. స. ఏఁబదిమందికి మహాన్మహార్థకరూపము: ఏఁబదిమంది.

ఏఁబది. ద్వి. స. (ఏను + పది.) $5 \times 10 = 50$: చూ, అయిదుపదులు.

ఏఁబలము. మి. వి. (ఏను + పలము.) ముప్పది తులములు. 1/4 వీసె, పదలములో సగము; (అయిదుతులములు = 1/6 వంతు ఏఁబలము; పదితులములు=1/3వంతు ఏబులము; పదునైదు తులములు = 1/2 వంతు ఏఁబులము లేక పంపు); ("సీ. పంచపలీసంజ్ఞ పరఁగునేఁ బలమన." ఆం, భా. ద్వి. పై. 269. పంచపలి= అయిదుపలములు = 15 తులములు లేక పంపు అగుచున్నది. కవిమండలముననిది వాడుకయై యుండును. ఇప్పటివాడుకలో 10 పలములు= 30తులములు= ఏఁబలము.) రూ- ఏఁబులము.

ఏఁబులము. మి. వి.—పై.—(వాడుక)

ఏక. పా. ఏకాంక, ఏకైక. (యూనిట్.)

ఏకకంఠత్వము. సం. వి. అ. న. ఐకకంఠ్యము, ఒద్దిక, పొత్తు: చూ, స్నేహము. 1.

ఏకకణజీవులు. పా. మానవపశుపక్ష్యాది జంతువృక్షములలో మొట్టమొదటివి.

ఏకకణజీవములు. పా. (యూనిసెల్యులర్ ఆర్గానిజమ్.)

ఏకకణపిండములు. పా. (యూనిసెల్యులర్ ఎంబ్రియో.)

ఏకకాష్ఠములు. పా. (యూనికాట్లెట్.) ఆకు తొడిమయు పత్రిమధ్య యీనెయుఁగలిసి భేదములేని యాకులు. ఉదా — మామిడి, జావ్వి, రావి మొ,

ఏకకాలసంభవవ్యావహారము. పా (సైమల్టేనియస్ యేక్షన్.)

ఏకకాలసంభవము. పా. (సైమల్టేనియస్.) ఏకకాలికమైన.

ఏకకుండలుఁడు. సం. వి. అ. పుం. 1. ఒంటిపోగు, గోఁకలితాల్పు: చూ, బలరాముఁడు; 2. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు; 3. శేషసర్పము, పాపఱేఁడు: చూ, సర్పము.

ఏకకుంభ. పా. (ప్లానొకన్వెక్సు.)

ఏకకుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) 1. అసహాయుఁడు: చూ, ఒంటరీఁడు. 2; 2. ఒక్కఁడు: చూ, ఒకఁడు. 3.

ఏకకేంద్రవృత్తములు. పా. (కన్సెన్ట్రిక్సర్కిల్సు.)

ఏకక్రీడితకము. అం. భోమమండలములు పదింటిలోనొకటి: చూ, భోమమండలములు.

ఏకఖటిస్ఫురితము. పా. ఎముకలలోనుండు ముఖ్యపదార్థము ఖటికస్ఫురితము. ప్రతిస్ఫురకామ్లపు అణువునందును, మూఁడు ఉదజని పరమాణువు లుండును. ఇందొక్కొక్కదానికి బదులు గాని, రెంటిరెంటికి బదులుగాని, అన్నిఁటికి బదులుగాని ఖటికము మొదలగు ధాతువులఁ బరమాణువులను బ్రవేశపెట్టవచ్చును. కానస్ఫురికామ్లమునుండి మూఁడువిధముల గు లవణములు పుట్టును. ఒక్కొక్క ఉదజనిపరమాణువునకు బదులుగామాత్రమే ఖటికపు పరమాణువులు వచ్చునెడల ఏకఖటికస్ఫురితమును, రెంటి రెంటికిబదులుగా వచ్చునెడల ద్విఖటిక స్ఫురితమును, అన్నిఁటికిబదులుగావచ్చునెడల త్రిఖటికస్ఫురితమును యేర్పడును. ఎముకలందుండునది త్రిఖటికస్ఫురితము. (అనవసరమైనను విషయము తెలియుటకొఱకిది యంతయు వివరింపఁబడెను.): చూ, స్ఫురము.

ఏకగురువు. సం. వి. ఉ. పుం. కూడ చదువు వాఁడు, సతీర్థ్యుఁడు: చూ, సహపాఠి.

ఏకచక్రము. సం. వి. అ. న. 1. శుంభపురి: చూ, దేశము.

ఏకచరము. సం. వి. అ. పుం 1. ఏకలీఁడు, కస నూకరము: చూ, నూకరము; విశ. 2. ఏకాంతమైనది: చూ, రహస్యము. 1

ఏకచారిణుఁడు. సం. వి. న్. బ. బుద్ధునిశిష్యులలో నొకఁడు: చూ, బుద్ధుఁడు. 1.

ఏకఛత్రాధిపత్యము. పా. సర్వాధికారము.

ఏకజన్ముఁడు. సం. వి న్. పుం. అధీశ్వర సార్వభౌములకంటె యితరుఁడైన రాజు, భయాపహుఁడు, మండలేశుఁడు, మండలేశ్వరుఁడు: చూ, రాజు. 1.

ఏకజానుకృతము. అం ఏకవింశతి స్థానకములలో నొకటి: చూ, ఏకవింశతి స్థానకములు.

ఏకడ. దే దర్. ఎచట, ఎందు చూ, యత్ర. 1.

ఏకతమాడు. ద్వ అ. క్రి తలఁచు, రహస్యముగా నాలోచించు. "కూరిమిమంత్రితోడ సలకూబరుఁ డేకతమాడి." స్వా. 5, ఆ. 96: చూ, గోచించు.

ఏకతము. వై. వి. 1.= ఏకాంతమ్ ఆలోచనకుఁ దగిన చోటు; "క. ఏకతనమునఁ జెప్పుదుమో, కాకందఱువినెడునట్లుగాఁ జెప్పుదుమో." విజ. 3, ఆ: చూ, రహస్యము. 1; 2. ఆలోచన: చూ, గోచన.

ఏకతరము. సం. విశ. (అ. ఆ అ.) అన్యము: చూ, పరాయి.

ఏకతరుఁడు. సం. విశ. (అ. ఆ. అ) ఖిన్నుఁడు, అవమానముచేసినందువలన నిశ్చేష్టుఁడుగా నుండెడువాఁడు, తిరస్కరింపఁ బడినవాఁడు: చూ, పరిభూతుఁడు.

ఏకతానము. సం. వి. అ. పుం. పాట వాద్యము తాళము అభినయము వీనిసమమైనక్రియ. (ఇది సరిగానుండుట): ఏకతాళము.

ఏకతానుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) ఒకవిషయమునందే మనస్సు నిలిపినవాఁడు : చూ, ఏకాగ్రుఁడు.

ఏకతాళము. సం. వి. అ. పుం. 1: చూ, ఏకతానము; 2. తాళప్రాణభూతమైన కళావిశేషము, నాలుగక్షరముల కాలము: చూ, తాళము. 2; అం. 3. జన్యతాళములు తొంబదియాఱింటిలో నొకటి: చూ, జన్యతాళములు; 4. సూడకములు. (సూళాది సప్త తాళములు.) ఏడింటిలో నొకటి: చూ, సూడకములు.

ఏకత్రింశత్తు సం. వి. త్. నిత్యైకవచనము. ముప్పదియొకటి లేక ముప్పదియొక్క- ద్రవ్యములు.

ఏకత్రింశము. సం. వి. అ. న. 1. విఘ్నేశ్వరుని తొండము; విశ. 2. ముప్పదియొకటవది.

ఏకత్రింశుఁడు. సం. వి. అ. పుం. చేందమామ: చూ, చంద్రుఁడు.

ఏకత్వము. సం. విశ. అభేదము:చూ,బుజ్జగింత.1.

ఏకదంతుఁడు. సం. వి. అ. పుం. ఒంటికొమ్ము వేలుపు: చూ, వినాయకుఁడు. 1.

ఏకదళారతి. ద్వ. వి. ఆరాత్రికావిశేషము: చూ, అలఘారతి

ఏకదిశావ్యాకోచము పా (లీనియర్ యక్స్పేన్షన్.)

ఏకదృక్కు. సం. వి. క్. పుం. ఒంటికంటిగాము, శుక్రుఁడు: చూ, రాహువు. 2.

ఏకదృష్టి. సం. వి. ఇ. పుం. 1. కాకి: చూ, వాయసము; విశ. 2. ఒంటిచూపుకలది : ఏకాక్షము.

ఏకదేశము. సం. వి. అ. పుం. పంపకము: చూ, భాగము. 1.

ఏకదేశవర్తిసమాసములు. పా. అరగన్ను- క్రేఁగన్ను- కొనచెవి- మేనిసగము- పెడతల- మీఁగాలు- లోఁకేయి మొ.

ఏకదేశవికృతన్యాయము. పా. ఒకభాగమందు వికారము గలిగినను అది మఱియొకటి కాదను రీతి: చూ. న్యాయములు.

ఏకదేశాన్వయము. పా. వ్యస్తపదము సంస్కృతసమాసములోని యొకపదముతో నన్వయించుట. ఉదా.— "మానవులకు నిత్యాత్ములయిన గ్రంథపఠనము నెరవేర్చుచుంటిని." అత్ములెవి? గ్రంథములా, పఠనములా? పఠనములుగావు శాస్త్రగ్రంథములే. వ్రాసియుండు విధముఁబట్టి పఠనమని యర్థమగుచున్నది. అది వ్రాసినవాని యభిప్రాయము గాదు. గ్రంథపఠనముసమాసము. ఆసమాసములోని యొకపదమైన గ్రంథముతో "అత్ములయిన" యనువిశేషణ మన్వయించుచున్నది. అట్లన్వయింపరాదు. 'అయిన' యనువిశేషణము సమాసాంతపదముతో నన్వయింపవలెను. వ్యస్తపదము= సమాసముగాని విడిమాట. ఆ - ఈ - ఏ - తన - నా - నీ - యనునవి తెనుఁగుమాటలైనను సంస్కృతసమాసమున నేకదేశముతో నన్వయించును. ఉదా.— తనయశోవిశదముక్తాపాధపాళి. నీకంఠార్పితకాల పాశము లోనగునవి.

ఏకదేవుఁడు. సం. వి. అ. పుం. బుధుఁడు: చూ. రాహువు. 2.

ఏక, ద్విబీజదళవృక్షములు. పా. (మోనో అండ్ డయాకోటి లిడన్సు.) ఏక ద్విబీజదళవృక్షములకు వేరులు ప్రకాండము ఆకులు పువ్వులు వీనిఅన్నిటియందును భేదముగలదు. ఇట్టి పరిశీలనము ఆనందదాయకము.(1)ఏకబీజదళ వృక్షములు. వరి, జొన్న, అరఁటి, కొబ్బరి, తాటి, ఈఁత మొదలగునవి ఏకబీజదళములు. వీనిగింజలలో రెండుపప్పుబద్దలుండక యొక్కటేయుండును. ఈజాతిలక్షణము.— వేరు.— తల్లివేరుండదు. శాఖవేరులుండును; మ్రాను.— లోపల బూల, పైబెరడు గట్టిగానుండును ఆకులు.— అల్లికలేక సమాంతరముగ నుండును. అరఁటిలోనగునవి అడ్డముగాను, కొబ్బరి వరిలోనగునవి నిలువుగాను చీలును. కొబ్బరి తాటిలోనగుచుట్టలు రాలుటచే వయస్సు చెప్పవచ్చును. పువ్వు.— కేసరములును, మఱి యితరభాగములు మూఁడుగాగాని, మూఁడుచేభాగింపఁబడు సంఖ్యగాగాని యుండును. మొ॥ విశేషములు కనఁబడును. (2) ద్విబీజదళవృక్షములు.— చిక్కుడుకుటుంబము, తుమ్మకుటుంబము మున్నగునవి ద్విబీజదళములు. వీనిగింజలు రెండుపప్పుబద్దలుగా నుండును. ఈజాతిలక్షణము.— వేరు.— తల్లివేరు,ప్రక్కవేళ్లు,పిల్లవేళ్లు చాలదూరముగా వ్యాపించును; మ్రాను.— లోపలగట్టి పయిన బెండు మెత్తన గలిగియుండును; ఆకులు.— అల్లికతో నిండియుండును; పువ్వు.— మూఁడుమాత్రముండక అయిదుగాని అంతకంటె యెక్కువగాని ప్రతిభాగము గలిగియుండును. ఇత్యాది.

ఏకధురము. సం. వి. అ. పుం. నాఁగటినైనను బండినైనను మఱిదేనినైనను ఒక్కటిని లాగెడి యెద్దులోనగునది. ఒకవిధమువరువుమోసెడి జంతువు: ఏకధురావహము, ఏకధురీణము.

ఏకధురావహము. సం. వి. అ. పుం.—పై.—

ఏకధురీణము. సం. వి. అ. పుం.—పై.—

ఏకన. దే. వి. అఱ్ఱి, అంచు. "ఆకులో ఊరుఁగాయ ఏకన వడ్డింపుము.": చూ. చెంగు. (వా)

ఏకనటుఁడు. సం. వి. అ. పుం. కథకుఁడు: చూ. పౌరాణికుఁడు.

ఏకనామిక. పా. ఏకపద. (మోనామియల్.)

ఏకనామోక్తి. పా. —పై —

ఏకశాఖఫలబాహుళ్యన్యాయము. పా. ఒక శాఖను చాలపండ్లు వ్రేలుచున్నరీతి: చూ, న్యాయములు.

ఏకపక్షప్రతిజ్ఞ. పా. ఒకఁడే చేయవలసిన కార్యముగల కాంట్రాక్టు (ఏర్పాటు.)

ఏకపక్షుఁడు. సం. వి. అ. పుం. తోడు వచ్చినవాఁడు: చూ, సహాయుఁడు. 1

ఏకపత్ని. సం. వి. ఈ. స్త్రీ. పతివ్రత, క్రొత్తడి చూ, స్త్రీ.

ఏకపత్రము. పా. (మోనోస్టాప్రిమ)

ఏకపద. పా. ఏకనామిక.

ఏకపదము. సం. వి. అ. పుం. 1. ఒకానొక రతిబంధము: చూ, రతిబంధము; వి. అ. న. 2. చూ, సద్యస్కాలము.

ఏకపది. సం. వి. ఈ. స్త్రీ. త్రోవ: చూ, మార్గము. 1.

ఏకపాటల. సం. వి. ఆ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి. 1.

ఏకపాదము. అం. ఏకవింశతి స్థానకములలో నొకటి: చూ, ఏకవింశతి స్థానకములు.

ఏకపాది. పా. చిత్రకవిత్వములో నొకటి. ఉదా.— "మతివినాయ యభరితస- మ్మదుఁడనంగ." ఇదే మూఁడు పాదంబులందుండు- ఏకపాదమనఁబడు: చూ, వృత్తము. 1.

ఏకపార్శ్వగతము. అం —పై—

ఏకపింగళుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

ఏకపింగుఁడు. సం వి. అ. పుం. —పై—

ఏకపుట. పా. (ప్లాన్ కేవ్.)

ఏకపాత్తు. సం. వి. త్. ముక్కంటి: చూ, శివుఁడు.

ఏకబంధ. పా. (మోనోడెల్ఫస్.)

ఏకబీజదళము. పా. (మోనోకోటిలిడన్స్.): వరి, మొక్కజొన్న, ఈఁత, కొబ్బరి, తాటి మొదలగువాని గింజలను బరీక్షించిన మొదల నందలి పిండములందు బీజదళ మొక్కటియే గాననగును. (చూ, ద్విదళబీజములు=డయాకోటిలిడన్స్.) (ఏకదళబీజములు ఈ రెంటికిని గల తారతమ్యములను ఏక, ద్విబీజదళ వృక్షములు అను పదములకడ చూడవలెను మఱియు.— 1. గ్రామినములు అనఁగా గడ్డిజాతులు.— కాండము మొక్కజొన్న మొదలగు కొన్ని జాతులలో దక్క సాధారణముగా గుల్లగా నుండును. మొక్క మొదటినుండి సామాన్యముగా పిలకలు(సైడ్ రూట్సు)బయలుదేరును. ఉదా—వరి చెఱకు దుబ్బులఆకులు నిడివి, వాని మొదటిభాగము కాండమును జుట్టియుండు కోశముగా నేర్పడును. పుష్పములు చిన్నవి. వీనిగుత్తులకు వెన్నులు అనిపేరు. పుష్పములు గాలివలననే గర్భవతులగును. ఇందలి జాతులు.—వరి (కొనామణి, ఆట్రిగడా, రసంగి మొ. ఉపజాతులు.); పొట్టిగోధుమ, పొడుగు గోధుమ; మొక్కజొన్న; (పచ్చజొన్న, తెల్లజొన్న మొ. ఉపజాతులు) జొన్న (పచ్చజొన్న, తెల్లజొన్న మొ.ఉపజాతులు.); చోడి, గంటె, అరిక, కొఱ్ఱ, బరిగలు లేక వరిగలు; చామలు; చెఱకు; వెదురు; 2. పామములు —కాండము సామాన్యముగ శాఖలు లేనిదిగను గట్టిదిగను ఉండును. ఆకులు కొన్నింటిలో కొబ్బరియాకులవలెను కొన్నింటిలో తాటియాకులవలెను ఉండును. పుష్పములు చిన్నవి. కింజల్కములను పుష్పగర్భములను వేరువేరుగా పుష్పములందుండును. పుష్పములు గాలివలననే గర్భవతులగును. ఇందలి జాతులు.—కొబ్బెర (గంగాఫలము, చెన్నంగి మొ. ఉపజాతులు); తాటి, ఈఁత, ఖర్జూర; 3. సిటామినములు.—కాండము సామాన్యముగా నేలలోనుండు దుంపరూపై యుండును.

అరఁటి స్తంభముల డిప్పల (ఆకుల తొడిమెల) కూడికయేగాని నిజమైన కొండము కాదు. పూవుల గుత్తులకు "గొల" లని పేరు. విత్తునకు సామాన్యముగా మొలచు శక్తియుండదు. జాతీయవృద్ధికి దుంపలనుండి పుట్టుపిలకలే సాధనము. ఇందలి జాతులు.— అరఁటి (బొంత, అమృతపాణి, చక్కెరకేళి మొ. ఉపజాతులు.); పసుపు; మామిడల్లము; ఆరోరూటు; అల్లము; 4. లిలియములు.— కొండము నేలలోనుండుగడ్డ (బల్బు) యొక్క క్రిందిభాగము. జాతీయవృద్ధికి గడ్డలను విత్తులను గూడ సాధనములు. ఇందలిజాతులు.— నీరుల్లి; వెల్లుల్లి మొ.

ఏకబిలబీజాశయము. పా. (యూనిలాక్యులర్ ఓవరీ.)

ఏకభూతపత్త్రాశము. పా ఏకైకరాజ్యాంగము.

ఏకము. సం.స, విణ. 1. అన్యము: చూ, పరాయి; 2. అసహాయము: చూ, దిక్కుమాలినతనము; 3. గామిడి, ముఖ్యుఁడు: చూ, శ్రైష్ఠ్యము; ఏ. 4. ఒక్కటి: చూ, వంచి, అం 5. తాళములేడింటిలో నొకటి. (చూ, తాళము. 2.): చూ, తాళములు, 6 సంఖ్యాభేదములు ముప్పదియాఱింటిలో నొకటి: చూ, సంఖ్యాభేదములు; రూ. 7. (యూనిటి) ఏకత్వము

ఏకయష్టిక. సం.వి. ఆ. స్త్రీ. ఒంటిపేటహారము, ఏకావళి: చూ, భూషణము. 2.

ఏకరాత్రము. సం. వి. అ. పుం. ఒకదినములోఁ జేయునట్టి యజ్ఞము: చూ, యజ్ఞము.

ఏకరాత్రుఁడు. సం. వి. అ. పుం. అల్లుఁడు: చూ, జామాత.

ఏకరూప పా. ఒకానొకవృత్తము. ఇందొక్కొక్క పాదమున మ-భ-జ-గ గములు గలిగి ఎనిమిదవయింట యతిగల ఏకాదశఛందస్సునందుఁ బుట్టినవృత్తము. ఉదా.— "ఏపారయంగావ్యముల, నేకరూపల్, శ్లాఘ్యప్రతిష్ఠ మభజ। గాగణంబుల్, భ్రాజింపుచుంగుంజరవి। రామమొప్పన్, బాపంబుల్ వాయుటకుఁ। బ్రస్తుతింపన్." చూ, వృత్తము. 1.

ఏకరేఖిక. పా. సమరేఖస్థితమైన. (కాలినీరు.)

ఏకలము. సం వి అ. పుం 1. ఏకలీఁడు, వనసూకరము. (ఇది దేశ్యపదముగా వాడుక కాని పూర్వకవిప్రయోగములుఁడున్నట్లు లేదు. "ఉ. కాని...నేకలసద్గుణంబు మహీయోన్నదనేకల సద్గుణాప్తిచేఁ, గైకొని...మఱి చెప్పనేటికిన్." రాఘ. 1, ఆ. 39 పీఠిక: చూ, సూకరము. విణ 2 అసహాయము: చూ, దిక్కుమాలినతనము.

ఏకలీఁడు. వై. వి. = ఏకలః. అడవి పంది. "మ. అంచన్మత్తసారంగ రాట్, సహాకారంబు లనేకలీల సమయించన్ సాగె" (నలకథయందు అనేకలీలన్ అని, హరిశ్చంద్ర కథయందు ఏకలీలన్ అనియు భేదము.) హరి. 2, ఆ 24: చూ, సూకరము.

ఏకవచనము. పా. తెనుఁగుబాసకు బ్రతివిభక్తియందును ఏకవచనము, బహువచనము అని రెండు వచనములు గలవు, ఒకవస్తువును చెప్పునది యేకవచనము. ఉదా.— రాముఁడు, సీతను, గిరిచేన్, అలఁతకై, వానివలనన్. మొ. డు-ము-వు-ఓయి-ఓరి-ఓసి-రో-ని-న ఏకవచనంబులు. ఉదా.— అల్లుఁడు, బెల్లము, వస్తువు, ఓయిమామ, ఓరిబెంక, ఓసిలచ్చి అమ్మరో, బాలునిన్, పల్కునన్. మొ. (సంస్కృతాంధ్ర విభక్తులకు మూఁడువచనము లుండును.— ఏకవచనము. (ఒకటి), ద్వివచనము (రెండు), బహువచనము (పెక్కులు.)

ఏకవచన బహువచనరూపములు. పా. రాముఁడు-రాములు; గురుఁడు, గురువు-గురులు, గురువులు; మగఁడు-మగలు; కోఁడు-కోఁడులు,

కొండ్లు; త్రాడు-త్రాడులు, త్రాళులు, త్రాళ్లు; వారి-వారులు; పందిరి-పందిరులు, పందిళ్లు; మ్రాను-మ్రాఁకులు; కొలఁకు, కొలను-కొలఁకులు; కలను-కలఁకులు; రేను, రేఁగు-రేఁగులు; చేను-చేలు; ఆవు-ఆవులు, ఆలు; చుట్టము-చుట్టలు, చుట్టములు, చుట్టాలు; బాలుఁడు-బాలురు; మనువు మనువులు; తరువు-తరువులు, తరులు; విలుకాఁడు-విలుకాండ్రు, విలుకాలు; చీటి-చీటులు, చీట్లు; వజ్రము-వజ్రములు, వజ్రాలు; పేరు-పేరులు, పేళులు, పేళ్లు; కొడవలి-కొడవఁడులు, కొడవండ్లు; మొగిలు - మొగిళులు, మొగిలులు, మొగిళ్లు; ఊరు-ఊరులు, ఊళులు, ఊళ్లు; ఆలు-ఆండ్రు; కూఁతురు-కూఁతులు; మఱఁదలు- మఱఁదండ్రు, దయాళుఁడు - దయాళురు; దయాళువు-దయాళువులు; విధాతృఁడు-విధాతలు; విధాత-విధాతలు, కుంతుఁడు-కుంతులు; కుంత-కుంతులు; బిడ్డఁడు, బిడ్డ-బిడ్డలు; మిత్రుఁడు-మిత్రులు; భగవంతుఁడు-భగవంతులు; భగవానుఁడు-భగవానులు; అంగిరుఁడు-అంగిరులు; అంగిరసుఁడు-అంగిరసులు; ఆత్ముఁడు-ఆత్ములు; పల్లకి-పల్లకులు మున్నగునవి. వస్తుస్వభావమునుబట్టి కొన్ని శబ్దముల కేకవచనము లేదు. ఉదా.— ఇరులు, కురులు, వడ్లు, పెసలు మొ; ఈలాగుననే మఱికొన్ని శబ్దములకు బహువచనము లేదు. ఉదా.— పైఁడి, వెండి, కేలు, మొన్న, నిన్న, రేపు, మాపు మొ. (చూ. ఏకవచనము - బహువచనము.)

ఏకవర్ణోత్పన్నఫలము. పా. (ఫంక్షన్, లీనియర్.)

ఏకవర్ణసమీకరణము. పా. (ఈక్వేషన్, సింపిల్.)

ఏకవాచకానుప్రవేశసంకరము. సం వి. అ.పుం. ఒకానొక అలంకారము; చూ, హేతువు. 2. (చూ, అలంకారము.)

ఏకవార్షికములు. పా. (యాన్యుయల్స్.) (ఏకవార్షికములు, ద్వివార్షికములు, బహువార్షికములు అని చెట్ల జీవితకాలము త్రివిధము.) ఇందు గోధుమలు వరి మొ, ఒక సంవత్సరము జీవించి కాయలుకాచి చచ్చును. వీనికి ఏకవార్షికములని పేరు.

ఏకవాలి. సం. వి. ఇ. స్త్రీ. కటారి, నిమిచాకత్తి, కరవాలిక: చూ, రిష్టి. 2.

ఏకవింశతి మహాదోషములు. అం. పంచాంగశుద్ధిహీనము, సంక్రాంత్యహస్సు, పాపషడ్వర్గము, కునవాంశము, అష్టమకుజుఁడు, భృగుషట్కము, కర్తరి, లగ్నాష్టమదోషము, అష్టమచంద్రుఁడు, షడష్టరిష్ఫచంద్రదోషము, చంద్రసహదోషము, వారజనితదుర్ముహూర్తము, ఖార్జూరిక్ష నవమాంఘ్రిభము, గ్రహణభము, ఉత్పాతభము, క్రూరయుగ్ధిష్ణ్యము, అశుభవిద్ధము, విషయుతలగ్నము, లగ్నాస్తదోషము, గండాంతము, వ్యతీపాతవైధృతి మహాయోగము. (21)

ఏకవింశతస్థానకములు. అం, సంహతము, సమపాదము, స్వస్తికము, వర్ధమానము, నంద్యావర్తము, చతురశ్రము, పార్ష్ణివిద్ధము, పార్ష్ణిపార్శ్వగతము, ఏకపార్శ్వగతము, ఏకజానుకృతము పరావృత్తము, పృష్ఠోత్తానతలము, ఏకపాదము, బ్రాహ్మము, వైష్ణవము, శైవము, గారుడము, కూర్మాసనము, సమసూచికము, విషమసూచికము, చండసూచికము.(21.)

ఏకవింశన్మహామణి. సం. వి. ఇ. పుం. కంటెయక, వెన్నముక: చూ, కల్యము. 1.

ఏకవిదారణస్ఫుటకఫలము. పా. ఒక్కగదిని కలిగియుండి రెండువైపుల పగులు కాయ. (చిక్కుడు కాయ మొ. లెగుమ్.)

ఏకవిధ. పా. ఏకరూప (యూనిఫారమ్.)

ఏకవీరము. సం. వి. అ. పుం. ఆఖుపాషాణము, ఉల్లిపాషాణము: చూ, సౌవీరము. 2

ఏకవీరుఁడు. సం.వి. అ. పుం. 1. అంగాధిపుఁడు, కర్ణుఁడు: చూ, రాధేయుఁడు; 2. శ్రీరాముఁడు, కాకలేయుఁడు: చూ, రాముఁడు; 3. అర్జునుఁడు: చూ, విజయుఁడు. 1; 4. ఒక వీరుఁడు: చూ, భటుఁడు. 1; 5 జింక: చూ, హరిణము. 1.

ఏకవ్యక్తివాచకము. పా. (ఇండివిడ్యుయల్ టరమ్సు.)

ఏకశఫము. సం. వి. అ. న. గుఱ్ఱము: చూ, హయము.

ఏకశుఁడు. సం. విణ. (అ. ఆ.అ.) బాఁపనయ్య: చూ, బ్రాహ్మణుఁడు.

ఏకశృంగుఁడు. సం. వి. అ. పుం. విష్ణుఁడు: చూ, విష్ణువు. 1.

ఏకసర. అం. మల్లశాస్త్రమునందలి ఉపవీతములు పదునాలింటిలో నొకటి: చూ, ఉపవీతములు.

ఏకసరము. సం, వి. అ. పుం: చూ, ఏకయష్టిక.

ఏకసర్గుఁడు. సం. విణ. (అ. ఆ అ.) ఏకతానుఁడు: చూ, ఏకాగ్రుఁడు.

ఏకసూత్రము. సం. వి. అ. పుం. వైడూర్యము, విదూరదేశమునందుఁ బుట్టిన రత్నము, పిల్లికన్ని తనము: చూ, రత్నము. 1.

ఏకస్తంభి. పా. (మోనొస్టైలిక్.)

ఏకస్తని. సం. వి. ఈ. స్త్రీ. ప్రపుండరీకము *: చూ, శ్రీపుష్పము.

ఏకస్త్రీ. సం. వి. ఈ. స్త్రీ. ఒక యాఁడుది: చూ, స్త్రీ.

ఏకస్వరయుక్తరాగములు. అం. ఆర్చికములు.

ఏకహాయని. సం. వి. ఈ. స్త్రీ. ఒకవత్సరము ఈడుగల ఆవుదూడ లేక పెయ్య, ఆఁబడ్డ: చూ, వత్సము. 2. (చూ, ధేనువు.)

ఏకాంగము. సం. వి. అ. పుం, న. మంచిగంధము: చూ, సుగంధము.

ఏకాంగవీరరసము. పా. ఒకానొక రసౌషధము.

ఏకాంగి. సం. వి. స. పుం. 1. పుత్రమిత్రకళత్రాదులం బరిత్యజించి భగవత్కైంకర్యమే పరమప్రయోజనమని కావివస్త్రములఁ గట్టుకొని భగవత్కైంకర్యార్థము శరీరమును బ్రాణమును అర్థమును తృణముగాఁ జూచు విరక్తుఁడైన విష్ణుభక్తుఁడు. "క. లావుగలయట్టి గుఱ్ఱపుఁ, జావడములమీఁద మాత్రసంచులు మాలన్, గ్రొవ్వలనేకాంగులురా, వేవిధముల సరిసె లవని విభునకుఁగొనుచున్." ఆము 2, అ. 96; (చూ, ఒంటరీఁడు. 2.); 2 బుధుఁడు. చూ, రాహువు. 2; విణ. 3. ఏకాకి, అసహాయుఁడు: చూ, ఒంటరీఁడు 2; పా. 4. ఒకచెట్టుపైన స్త్రీపురుషాంగములలో నేదైన నొకటియుండుట. (డ యి సి ఎ స్.)

ఏకాంగుఁడు. సం. వి. అ. పుం. బుధుఁడు: చూ, రాహువు. 2.

ఏకాంగులము. సం. వి. అ. న. ఉచ్చి: చూ మాత్రము.

ఏకాండము. వై. విణ= అఖండమ్. అంతయు. "గీ. మలిచియేకాండముగ నొక్కమానికమున, వేడ్కసేద్దాని నిర్మించె విశ్వకర్మ." వై. 6, అ. 98; "ఏకాండపుఁ బెరచీరలు." కవిక.3, అ. 195: చూ, సర్వము.

ఏకాంతము. సం. క్రి. విణ. న. 1. అత్యంతము, కడు: చూ, మటిమట్రి; 2. అధికము, మిక్కిలి: చూ, హెచ్చు. 2; 3.=ఏకతము. ఇద్దఱకంటె నెక్కువమందిలేనిది, అనురహస్యము: చూ, రహస్యము 1; 4. తెలియఁబడనిది. (చోటు) "క. ఏకాంతమిరవుఁ గన్గొను, శ్రీకాంతుని బ్రహ్మనయుని జిన్మయుఁబునిని, వ్యాకారరూపుసాక్షిని, జాకారమెపరమ పద వియారయవేమా." వేమన. 738: చూ, రహస్యము. 1. (ప్రైవేట్= (1) ఏకాంత, రహ

స్య, గుప్త, (2) వ్యక్తిసంబంధము; (3) ఆత్మీయ, స్వంతము; (4) స్వతంత్రము; (5) లౌకిక.)

ఏకాంతరకోణము. పా. (ఏంగిల్ ఆల్టర్ నేట్.)

ఏకాంతుఁడు. సం. విణ. (అ. ఆ. అ) అతిశయవంతుఁడు: చూ, హెచ్చుగలవాఁడు.

ఏకాకి. సం. విణ. (న. ఈ. న.) 1. ఏకాంగి, ఒంటరి: చూ, అసహాయుఁడు; అం. 2 భూచారులు పదునాలుగురిలో నొకఁడు: చూ, భూచారులు.

ఏకాక్షిక. పా. (కాక్సియల్)

ఏకాక్షము. సం. వి. అ. పుం. 1. కాకి, మెల్లకంటి: చూ, వాయసము; విణ. 2 ఒక కన్ను గలది: చూ, ఏకదృష్టి. 2.

ఏకాక్షరము. అం. శబ్దాలంకారములలో నొకటి: చూ, శబ్దాలంకారములు. (చూ, అలంకారము. 3.)

ఏకాక్షరి. పా. శబ్దాలంకారములలోనొకటి; ఇది అన్నియు నొకేయక్షరముగాఁగలది: చూ, హేతువు. 2.

ఏకాక్షరకందము. పా. "నానాననునిన నూనన, నేను నినుననున్న నెన్న నీనీననిను,న్నా నౌన నోన్ని న-నా, నే నేనను నన్ను నాన నేననున న్నూన." వరహాపురాణము. సం. మ. 10. ఆ. 90 పద్యము; "నానాన నేనని న్నే, నేనన్నిన నెనెన్నమన్న నేనానైనా, నానోనానన నేనను, నానననీ నానననిన నానున్నే నీ." వాసవదత్తా పరిణయము. 4, ఆ. 78 పద్యము.

ఏకాక్షరనామకందము. పా. "లోలాలీలాలీలీలా, లీలాలీలాలలేల లీలలలలులే, లోలోలైలాలలలు లీలైలల జాలలోల లేలోలేలా." ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము. 228 పద్యము.

ఏకాక్షవృత్తములు. పా. (కాక్సియల్ సర్కిల్సు.)

ఏకాక్షుఁడు. సం. వి. అ. పుం. ఒంటికంటిగాము, శుక్రుఁడు: చూ, రాహువు. 2.

ఏకాగ్రుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. ఒక విషయమునందే మనస్సు నిలిపినవాఁడు: చూ, ఐకాగ్రుఁడు; 2. ధైర్యశాలి: చూ, దిట్టఁడు.

ఏకాగ్ర్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.): చూ, ఐకాగ్రుఁడు.

ఏకాచ్కము. అం. శబ్దాలంకారములలో నొకటి: చూ, శబ్దాలంకారములు. (చూ, అలంకారము. 3; హేతువు. 2.)

ఏకాదశకము. సం. స. న. 1. ఏకాదశము: చూ, పదునొకండు; విణ. 2. పదునొకండవది.

ఏకాదశము. సం స. న. 1. ఏకాదశకము: చూ, పదునొకండు; పా. 2. లగ్నకారకత్వములు పండ్రెండింటిలో నొకటి: చూ, లగ్నకారకత్వములు; 3 స్థాననిఘంటువులు పండ్రెండింటిలోనొకటి: చూ, స్థాననిఘంటువులు; 4. మేషాది పదునొకండవరాశి, కుంభము. (భుజమందు త్రకడవను ధరించిన పురుషుఁడు.)

ఏకాదశవర్గమునకు గణితసిద్ధము. పా. గృహమునకు ఏర్పఱచిన ప్రదేశమునందా ఇంటికి నిడివి కొలవగా ఆపరిమాణము పాతిక అధికముగా సమసంఖ్య గలదైయున్న ధ్వజాయమెయగును. పాతికతక్కువగా సమసంఖ్య గలదైయున్న గజాయమగును. పాతిక తక్కువఁజేసిన సమసంఖ్యగలదైయున్న సింహాయమగును. పాతిక హెచ్చుగాఁజేసి సంఖ్యగలదైయున్న వృషభాయమగును. హెచ్చుతక్కువలేక సమసంఖ్యగలదైయున్న కాకాయమగును. అర్ధమధిముగా విషమసంఖ్యగలదైయున్న ఖరాయమగును కేవల విషమసంఖ్యగలదైతే శునకాయము. అర్ధమతిశయముగా సమసంఖ్యలగదైతే ధూమాయమగును. ఈతీరున క్రిందిపదకపట్టిఁజూచి సులభముగా నూహించవలయును. (చూ, నవవర్గగణితక్రమము. శాలా 268.)

ధ్వజాయము.			వృషభాయము.			గజాయము.		
ఆయా.	విశాల.	పదకం.	ఆయా.	విశాల.	పదకం	ఆ.యా	విశా.	పదకం.
౪	౪ ।	౧౭	౪	౩ ।	౧౩	౪	౩ ౻	౧౫
౪	౬ ।	౨౫	౪	౫ ।	౨౧	౪	౫ ౻	౨౩
౪	౮ ।	౩౩	౪	౭ ।	౨౯	౪	౭ ౻	౩౧
౪	౧౦ ।	౪౧	౪	౯ ।	౩౭	౪	౯ ౻	౩౯
౪	౧౨ ।	౪౯	౮	౩ ౹ ౽	౨౯	౪	౧౧ ౻	౪౭
౪	౧౪ ।	౫౭	౮	౫ ౹ ౽	౪౫	౮	౩ ౻ ౽	౩౧
౪	౧౬ ।	౬౫	౮	౭ ౹ ౽	౬౧	౮	౫ ౻ ౽	౪౭
౮	౨ ౽	౧౭	౮	౯ ౹ ౽	౭౭	౮	౭ ౻ ౽	౬౩
౮	౩ ౽	౨౫	౧౬	౩ । -	౫౩	౮	౯ ౻ =	౭౯
౮	౪ ౽	౩౩	౧౬	౫ । -	౮౫	౮	౧౧ ౻ =	౯౫
౮	౫ ౽	౪౧	౧౬	౭ । -	౧౧౭	౧౬	౯ ౻ ౾	౧౫౯
౮	౬ ౽	౪౯	౧౬	౯ । -	౧౪౯	౧౬	౧౧ ౻ ౾	౧౯౧
౮	౭ ౽	౫౭	౧౬	౧౧ । -	౧౮౧	౧౬	౧౩ ౻ ౾	౨౨౩
౮	౮ ౽	౬౫	౧౬	౧౩ । -	౨౧౩	౧౬	౧౫ ౻ ౾	౨౫౫
౧౬	౨ -	౩౩	౧౬	౧౫ । -	౨౪౫	౧౬	౧౭ ౻ ౾	౨౮౭
౧౬	౩ -	౪౯	౧౬	౧౭ । -	౨౭౭	౧౬	౧౯ ౻ ౾	౩౧౯
౧౬	౪ -	౬౫	౧౬	౧౯ । -	౩౦౯	౧౬	౨౧ ౻ ౾	౩౫౧

ధ్వ జా య ము లు.

పాదవిభాగము లేకనె ధ్వజాధ్యాయములకు పదకపట్టి.

ఆయా.	విశాల.	పదకము.
౩	౩	౯
౫	౫	౨౫
౭	౭	౪౯
౯	౯	౮౧
౧౧	౧౧	౧౨౧
౧౩	౧౩	౧౬౯
౧౫	౧౫	౨౨౫
౧౭	౧౭	౨౮౯

వృ షా య ము లు.

౩	౭	౨౧
౫	౯	౪౫
౭	౧౧	౭౭
౯	౧౩	౧౧౭
౧౧	౧౫	౧౬౫
౧౩	౧౭	౨౨౧
౧౫	౧౯	౨౮౫
౧౭	౨౧	౩౫౭

గ జా య ము లు.

౩	౫	౧౫
౭	౯	౬౩
౧౧	౧౩	౧౪౩
౧౫	౧౭	౨౫౫
౧౯	౨౧	౩౯౯
౨౩	౨౫	౫౭౫
౨౭	౨౯	౭౮౩
౩౧	౩౩	౧౦౨౩

☞ ఈరీతిన ఎంతకైనను జూడవచ్చును.

ఏకాదశవర్గ గణితము. పా. వాస్తుశాస్త్రము.—

పదము	ధనము	ఋణము	వారము	తిథి	నక్షత్రము	అంశము	ఆయుష్షు	అంశ	దిక్పతి	యోగము	కరణము
1	8	8	2	6	8	1	9	6	1	4	5
2	4	6	4	12	16	2	18	8	2	8	8
3	12	1	6	18	24	3	27	9	3	12	1
4	8	4	1	24	5	4	36	6	4	16	6
5	4	7	3	30	13	5	45	3	5	20	4
6	12	2	5	6	21	6	54	9	6	24	2
7	8	5	7	12	2	7	63	6	7	1	7
8	4	8	2	18	10	8	72	3	8	5	5
9	12	3	4	24	18	1	81	9	1	9	3
10	8	6	6	30	26	2	90	6	2	13	1
11	4	1	1	6	7	3	99	3	3	17	6
12	12	4	3	12	15	4	108	9	4	21	4
13	8	7	5	18	23	5	117	6	5	25	2
14	4	2	7	24	4	6	6	3	6	2	7
15	12	5	2	30	12	7	15	9	7	6	5
16	8	8	4	6	20	8	24	6	8	10	3
17	4	3	6	12	1	1	33	3	1	14	1
18	12	6	1	18	9	2	42	9	2	18	6
19	8	1	3	24	17	3	51	6	3	22	4
20	4	4	5	30	25	4	60	3	4	26	2
21	12	7	7	6	6	5	69	9	5	3	7
22	8	2	2	12	14	6	78	6	6	7	5
23	4	5	4	18	22	7	87	3	7	11	3
24	12	8	6	24	3	8	96	9	8	15	1
25	8	3	1	30	11	1	105	6	1	19	6
26	4	6	3	6	19	2	114	3	2	23	4
27	12	1	5	12	27	3	3	9	3	27	2
28	8	4	7	18	8	4	12	6	4	4	7
29	4	7	2	24	16	5	21	3	5	8	5
౩౦	12	2	4	30	24	6	30	9	6	12	3

ఏకాదశవర్గు గణితము. పా. వాస్తుశాస్త్రము.—

పదము	ధనము	ఋణము	వారము	తిథి	నక్షత్రము	అయము	ఆయువు	అంశ	దిక్పతి	యోగము	కరణము
31	8	5	6	6	5	7	39	6	7	16	1
32	4	8	1	12	13	8	48	3	8	20	6
33	12	3	3	18	21	1	57	9	1	24	4
34	8	6	5	24	2	2	66	6	2	1	2
35	4	1	7	30	10	3	75	3	3	5	7
36	12	4	2	6	18	4	84	9	4	9	5
37	8	7	4	12	26	5	93	6	5	13	3
38	4	2	6	18	7	6	102	3	6	17	1
39	12	5	1	24	15	7	111	9	7	21	6
40	8	8	3	30	23	8	120	6	8	25	4
41	4	3	5	6	4	1	9	3	1	2	2
42	12	6	7	12	12	2	18	9	2	6	7
43	8	1	2	18	20	3	27	6	3	10	5
44	4	4	4	24	1	4	36	3	4	14	3
45	12	7	6	30	9	5	45	9	5	18	1
46	8	2	1	6	17	6	54	6	6	22	6
47	4	5	3	12	25	7	63	3	7	26	4
48	12	8	5	18	6	8	72	9	8	3	2
49	8	3	7	24	14	1	81	6	1	7	7
50	4	6	2	30	22	2	90	3	2	11	5
51	12	1	4	6	3	3	99	9	3	15	3
52	8	4	6	12	11	4	108	6	4	19	1
53	4	7	1	18	19	5	117	3	5	23	6
54	12	2	3	24	27	6	6	9	6	27	4
55	8	5	5	30	8	7	15	6	7	4	2
56	4	8	7	6	16	8	24	3	8	8	7
57	12	3	2	12	24	1	33	9	1	12	5
58	8	6	4	18	5	2	42	6	2	16	3
59	4	1	6	24	13	3	51	3	3	20	1
60	12	4	1	30	21	4	60	9	4	24	6

ఏకాదశవర్గ గణితము పా. వాస్తుశాస్త్రము.—

పదము	ధనము	ఋణము	వారము	తిథి	నక్షత్రము	ఆయము	ఆయుష్షు	అంశ	దిక్పతి	రోగము	కరణము
61	8	7	3	6	2	5	69	6	5	1	4
62	4	2	5	12	10	6	78	3	6	5	2
63	12	5	7	18	18	7	87	9	7	9	7
64	8	8	2	24	26	8	96	6	8	13	5
65	4	3	4	30	7	1	105	3	1	17	3
66	12	6	6	6	15	2	114	9	2	21	1
67	8	1	1	12	23	3	3	6	3	25	6
68	4	4	3	18	4	4	12	3	4	2	4
69	12	7	5	24	12	5	21	9	5	6	2
70	8	2	7	30	20	6	30	6	6	10	7
71	4	5	2	6	1	7	39	3	7	14	5
72	12	8	4	12	9	8	48	9	8	18	3
73	8	3	6	18	17	1	57	6	1	22	1
74	4	6	1	24	25	2	66	3	2	26	6
75	12	1	3	30	6	3	75	9	3	3	4
76	4	4	5	6	14	4	84	6	4	7	2
77	8	7	7	12	22	5	93	3	5	11	7
78	12	2	2	18	3	6	102	9	6	15	5
79	8	5	4	24	11	7	111	6	7	19	3
80	4	8	6	30	19	8	120	3	8	23	1
81	12	3	1	6	27	1	9	9	1	27	6
82	8	6	3	12	8	2	18	6	2	4	4
83	4	1	5	18	16	3	27	3	3	8	2
84	12	4	7	24	24	4	36	9	4	12	7
85	8	7	2	30	5	5	45	6	5	16	5
86	4	2	4	6	13	6	54	3	6	20	3
87	12	5	6	12	21	7	63	9	7	24	1
88	8	8	1	18	2	8	72	6	8	1	6
89	4	3	3	24	10	1	81	3	1	5	4
90	12	6	5	30	18	2	90	9	2	9	2

ఏకాదశవర్గు గణితము పా. వాస్తుశాస్త్రము.—

పదము	ధనము	ఋణము	వారము	తిథి	నక్షత్రము	అంశం	ఆయుష్షు	అంశ	దిక్పతి	యోగము	కరణము
91	8	1	7	6	26	3	99	6	3	18	7
92	4	4	2	12	7	4	108	3	4	17	5
93	12	7	4	18	15	5	117	9	5	21	3
94	8	2	6	24	23	6	6	6	6	25	1
95	4	5	1	30	4	7	15	3	7	2	6
96	12	8	3	6	12	8	24	9	8	6	4
97	8	3	5	12	20	1	33	6	1	10	2
98	4	6	7	18	1	2	42	3	2	14	7
99	12	1	2	24	9	3	51	9	3	18	5
100	8	4	4	30	17	4	60	6	4	22	3
101	4	7	6	6	25	5	69	3	5	26	1
102	12	2	1	12	6	6	78	9	6	3	6
103	8	5	3	18	14	7	87	6	7	7	4
104	4	8	5	24	22	8	96	3	8	11	2
105	12	3	7	30	3	1	105	9	1	15	7
106	8	6	2	6	11	2	114	6	2	19	5
107	4	1	4	12	19	3	3	3	3	23	3
108	12	4	6	18	27	4	12	9	4	27	1
109	8	7	1	24	8	5	21	6	5	4	6
110	4	2	3	30	16	6	30	3	6	8	4
111	12	5	5	6	24	7	39	9	7	12	2
112	8	8	7	12	5	8	48	6	8	16	7
113	4	3	2	18	13	1	57	3	1	20	5
114	12	6	4	24	21	2	66	9	2	24	3
115	8	1	6	30	2	3	75	6	3	1	1
116	4	4	1	6	10	4	84	3	4	5	6
117	12	7	3	12	18	5	93	9	5	9	4
118	8	2	5	18	26	6	102	6	6	13	2
119	4	5	7	24	7	7	111	3	7	17	7
120	12	8	2	30	15	8	120	9	8	21	5

ఏకాదశవర్గ గణితము. పా. వాస్తుశాస్త్రము.

పదము	ధనము	ఋణము	వారము	తిథి	నక్షత్రము	ఆయము	ఆయుష్షు	అంశ	దిక్పతి	యోగము	కరణము
121	8	3	4	6	23	1	9	6	1	25	3
122	4	6	6	12	4	2	18	3	2	2	1
123	12	1	1	18	12	3	27	9	3	6	6
124	8	4	3	24	20	4	36	6	4	10	4
125	4	7	5	30	1	5	45	3	5	14	2
126	12	2	7	6	9	6	54	9	6	18	7
127	8	5	2	12	17	7	63	6	7	22	5
128	4	8	4	18	25	8	72	3	8	26	3
129	12	3	6	24	6	1	81	9	1	3	1
130	8	6	1	30	14	2	90	6	2	7	6
131	4	1	3	6	22	3	99	3	3	11	4
132	12	4	5	12	3	4	108	9	4	15	2
133	8	7	7	18	11	5	117	6	5	19	7
134	4	2	2	24	19	6	6	3	6	23	5
135	12	5	4	30	27	7	15	9	7	27	3
136	8	8	6	6	8	8	24	6	8	4	1
137	4	3	1	12	16	1	33	3	1	8	6
138	12	6	3	18	24	2	42	9	2	12	4
139	8	1	5	24	5	3	51	6	3	16	2
140	4	4	7	30	13	4	60	3	4	20	7
141	12	7	2	6	21	5	69	9	5	24	5
142	8	2	4	12	2	6	78	6	6	1	3
143	4	5	6	18	10	7	87	3	7	5	1
144	12	8	1	24	18	8	96	9	8	9	6
145	8	3	3	30	26	1	105	6	1	13	4
146	4	6	5	6	7	2	114	3	2	17	2
147	12	1	7	12	15	3	3	9	3	21	7
148	8	4	2	18	23	4	12	6	4	25	5
149	4	7	4	24	4	5	21	3	5	2	3
150	12	2	6	30	12	6	30	9	6	6	1

ఏకాదశవర్గ గణితము పా. వాస్తుశాస్త్రము.—

పదము	ధనము	ఋణము	వారము	తిథి	నక్షత్రము	ఆయము	ఆయుష్షు	అంశ	దిక్కు	యోగము	కరణము
151	8	5	1	6	20	7	39	6	7	10	6
152	4	8	3	12	1	8	48	3	8	14	4
153	12	3	5	18	9	1	57	9	1	18	2
154	8	6	7	24	17	2	66	6	2	22	7
155	4	1	2	30	25	3	75	3	3	26	5
156	12	4	4	6	6	4	84	9	4	3	3
157	8	7	6	12	14	5	93	6	5	7	1
158	4	2	1	18	22	6	102	3	6	11	6
159	12	5	3	24	3	7	111	9	7	15	4
160	8	8	5	30	11	8	120	6	8	19	2
161	4	3	7	6	19	1	9	3	1	23	7
162	12	6	2	12	27	2	18	9	2	27	5
163	8	1	4	18	8	3	27	6	3	4	3
164	4	4	6	24	16	4	36	3	4	8	1
165	12	7	1	30	24	5	45	9	5	12	6
166	8	2	3	6	5	6	54	6	6	16	4
167	4	5	5	12	13	7	63	3	7	20	2
168	12	8	7	18	21	8	72	9	8	24	7
169	8	3	2	24	4	1	81	6	1	1	5
170	4	6	4	30	10	2	90	3	2	5	3
171	12	1	6	6	18	3	99	9	3	9	1
172	8	4	1	12	26	4	108	6	4	13	6
173	4	7	3	18	7	5	117	3	5	17	4
174	12	2	5	24	15	6	6	9	6	21	2
175	8	5	7	30	23	7	15	6	7	25	7
176	4	8	2	6	4	8	24	3	8	2	5
177	12	3	4	12	12	1	33	9	1	6	3
178	8	6	6	18	20	2	42	6	2	10	1
179	4	1	1	24	1	3	51	3	3	14	6
180	12	4	3	30	9	4	60	9	4	18	4

ఏకాదశవర్గు గణితము పా. వాస్తుశాస్త్రము.—

[illegible]	ధనము	ఋణము	వారము	తిథి	నక్షత్రము	ఆయము	ఆయుర్దాయ	అంశ	దిక్కు	యోగము	కరణము
181	8	7	5	6	17	5	69	6	5	22	2
182	4	2	7	12	25	6	78	3	6	26	7
183	12	5	2	18	6	7	87	9	7	3	5
184	8	8	4	24	14	8	96	6	8	7	3
185	4	3	6	30	22	1	105	3	1	11	1
186	12	6	1	6	3	2	114	9	2	15	6
187	8	1	3	12	11	3	3	6	3	19	4
188	4	4	5	18	19	4	12	3	4	23	2
189	12	7	7	24	27	5	21	9	5	27	7
190	8	2	2	30	8	6	30	6	6	4	5
191	4	5	4	6	16	7	39	3	7	8	3
192	12	8	6	12	24	8	48	9	8	12	1
193	8	3	1	18	5	1	57	6	1	16	6
194	4	6	3	24	13	2	66	3	2	20	4
195	12	1	5	30	21	3	75	9	3	24	2
196	8	4	7	6	2	4	84	6	4	1	7
197	4	7	2	12	10	5	93	3	5	5	5
198	12	2	4	18	18	6	102	9	6	9	3
199	8	5	6	24	26	7	111	6	7	13	1
200	4	8	1	30	7	8	120	3	8	17	6
201	12	3	3	6	15	1	9	9	1	21	4
202	8	6	5	12	23	2	18	6	2	25	2
203	4	1	7	18	4	3	27	3	3	2	7
204	12	4	2	24	12	4	36	9	4	6	5
205	8	7	4	30	20	5	45	6	5	10	3
206	4	2	6	6	1	6	54	3	6	14	1
207	12	5	1	12	9	7	63	9	7	18	6
208	8	8	3	18	17	8	72	6	8	22	4
209	4	3	5	24	25	1	81	3	1	26	2
210	12	6	7	30	6	2	90	9	2	3	7
211	8	1	2	6	14	3	99	6	3	7	5
212	4	4	4	12	22	4	108	3	4	11	3
213	12	7	6	18	3	5	117	9	5	15	1

ఏకాదశవర్గ గణితము. పా. వాస్తుశాస్త్రము.—

పదము	ధనము	ఋణము	వారము	తిథి	నక్షత్రము	ఆయము	ఆయుష్షు	అంశ	దిక్కు	యోగము	కరణము
214	8	2	1	24	11	6	6	6	6	19	3
215	4	5	3	30	19	7	15	3	7	23	6
216	12	8	5	6	27	8	24	9	8	27	4
217	8	3	7	12	8	1	33	6	1	4	2
218	4	6	2	18	16	2	42	3	2	8	7
219	12	1	4	24	24	3	51	9	3	12	5
220	8	4	6	30	5	4	60	6	4	16	3
221	4	7	1	6	13	5	69	3	5	20	1
222	12	2	3	12	21	6	78	9	6	24	6
223	8	5	5	18	2	7	87	6	7	1	4
224	4	8	7	24	10	8	96	3	8	5	2
225	12	3	2	30	18	1	105	9	1	9	7
226	8	6	4	6	26	2	114	6	2	13	5
227	4	1	6	12	7	3	3	3	3	17	3
228	12	4	1	18	15	4	12	9	4	21	1
229	8	7	3	24	23	5	21	6	5	25	6
230	4	2	5	30	4	6	30	3	6	2	4
231	12	5	7	6	12	7	39	9	7	6	2
232	8	8	2	12	20	8	48	6	8	10	7
233	4	3	4	18	1	1	57	3	1	14	5
234	12	6	6	24	9	2	66	9	2	18	3
235	8	1	1	30	17	3	75	6	3	22	1
236	4	4	3	6	25	4	84	3	4	26	6
237	12	7	5	12	6	5	93	9	5	3	4
238	8	2	7	18	14	6	102	6	6	7	2
239	4	5	2	24	22	7	111	3	7	11	7
240	12	8	5	30	3	8	120	9	8	15	5
241	8	3	7	6	11	1	9	6	1	19	3
242	4	6	2	12	19	2	18	3	2	23	1
243	12	1	4	18	27	3	27	9	3	27	6
244	8	4	6	24	8	4	36	6	4	4	4

ఏకాదశి. సం. వి. ఈ. స్త్రీ. 1. పదునొకండవ తిథి, హరిప్రియ: చూ, తిథి. 1; 2 పదునొకండు తంత్రులుగల పరివాదిని యను వీణె: చూ, వీణె; అం. 3. తిథులు పదునేనింటిలో నొకటి: చూ, తిథులు; 4. తతవాద్యములు ఇరువదింటిలో నొకటి: చూ, తతవాద్యములు.

ఏకాదశీవ్రతము. పా. వర్ణన.—"సీ. పరులనిందింపక పాషండజనగోష్ఠిసలుపక యనృతభాషణములాడక, కొగ్రహింపక కూడ్రింత కింటనె యుండి లలనతోఁ గలయక న్యులకు నెగ్గు, సేయక మర్ధనశ్రేణి సంగతిఁబోక క్రయవిక్రయాదుల కసనిపడక, నొక్కలు మదిఁబుట్టకుండ నిద్రింపక యనుచితకర్మము లాచరింపక గీ. కమలమానసుఁడై యచ్యుతావతార, కథలు సద్భక్తివినుచు భాగవతజనుల, సంగడంబునఁ గాలంబు జరుపవలయు, హరిదినంబున నుపవాసిదైనయతఁడు." శ్రీరంగమహాత్మ్యము. 5, ఆ 130; మత్స్యపురాణము 4, ఆ. 156 పె, 169; 5, ఆ. 28 పె, 26; "సీ. తల్లి వంశను పదితరములఁ దను తండ్రివంకను పదితరములాలి దెసఁబదితరము లర్థిం దనతోడ గానొలి నేకాదశినుపవసించు, పుణ్యశీలుఁడు దేవపూజితుఁడై విష్ణుధామంబునకు నేఁగి తరలకుండు, బాలవయోవృద్ధభావంబులను చెప్పదైన నేకాదశియందు నొక్క॥ గీ హరి యుపవాసమొనరించుజనుఁడు పాప, మాచరించియు నిశ్చల హరిపదంబుఁ, జేరు నేకాకేంద్రియార్జిత మహాఘు, తతుఁ దొలఁగు నేకాదశీవ్రతము కతన." కాశ్మీరమాహాత్మ్యము. 3, ఆ. 94; రుక్మాంగదచరిత్రము. 1, ఆ. 5; "ఆ. ఎసఁగ జేరినైన నేకాదశీతిథి, మిగిలి తల్లిదండ్రి మృతదినంబు, వచ్చెనేని నాఁడువలవదాద్వాదశిఁ, జేయుటగ్వా సుంకురి శిష్టజనులు." "ఆ. దశమి కళయుకుండఁ దనరు నేకాదశి, నుపవసింపవలయు నుదయవేళ, దశమికలిగెనేని ద్వాదశియందైన, నుపవసించుటయును నుత్తమంబ" పద్మపురాణము. ఉ. 6, ఆ. 148 పె, 1[illegible] ఇత్యాది.

ఏకానంశ. సం.వి.ఆ.స్త్రీ. గౌరి: చూ, పార్వతి

ఏకాబ్ద. సం. వి. ఆ స్త్రీ: చూ, ఏకహాయని

ఏకాయనగతుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) ఏకప్రవృత్తి: చూ, ఏకాగ్రుఁడు.

ఏకాయనుఁడు. సం. విశే. (అ. ఆ. అ.) —పై

ఏకారము. వా. ఏకారంబునకు డు జ్ పరమైనపుడు వకారంబు పూర్వాగమంబు వైకల్పికమ ఉదా.— ఏ + ఁడు = వ + ఏఁడు = వేఁ(డు) (పూర్వాగమము.) ఏ + ఁడు = ఏఁడు (పూర్వాగమములేదు.)

ఏకార్థము. అం అర్థదోషములు (అర్థగతముల పదునెనిమిదింటిలో నొకటి: చూ, అర్థదోషములు.

ఏకార్థాభినివేశము. అం. విగ్రహము లిరువదింటిలో నొకటి: చూ, విగ్రహములు.

ఏకావళి. సం వి. ఈ. స్త్రీ 1. ఒకానొక అర్థాలంకారము. గృహీతముక్తరీతిని వర్ణించుట ఉదా.—కన్నులు శ్రవణాంతదీర్ఘములు, శ్రవణములు భుజాంతరలంబనములు భుజములు జానుదఘ్నములు: చూ, అలంకారము. 8; 2 ఒంటిపేఁటహారము: చూ, భూషణము. 2; కా. 3. ఏకావళి గ్రంథకర్త విద్యాధరుఁడు. క్రీ 1ం 617 పొరటు.

ఏకాష్ఠీల. సం. వి. ఆ. స్త్రీ. చిఱుబొద్ది: చూ విద్ధకర్ణి.

ఏకాష్ఠీలము. సం. వి అ. పుం. శిఖకుల్లి, శ్రీవల్లి: చూ, బకపుష్పము.

ఏకాహభవము. సం. వి. అ. న, ఒకదినమునఁబుట్టినది: చూ, ఐకాహికము.

ఏకాహము సం. వి. అ పుం. 1: చూ ఒక రోజు, 2 మృతిఁబొందినవారికి పదునొకండవ వాఁడు చేయుశ్రాద్ధము: చూ, కర్మములు; పా 3. ఒకరోజుచేయు శ్రీరామానుజులగు వారి ఉత్సవము.

ఏకియేకివదలు వా. కోపము తీరువఱకు సాధించి పాడుముచేసి వదలు. (వాడుక.) "కానీనిన్ను ఏకియేకివదలెద."

ఏకీభవించు సం. అ. క్రి సక్తమగు, ఒక్కటియగు, కదియు: చూ, ప్రాపించు. (కోయిన్ సైడ్.)

ఏకీభావము. సం వి. అ. పుం. ఐక్యము, ఒక్కటియగుట: చూ, స్నేహము. 1.

ఏకీయుఁడు. సం. వి. అ. పుం. తోడువచ్చిన వాఁడు: చూ, సహాయుఁడు. 1.

ఏకు. దే. వి. 1. ఏకిన దూదిచుట్ట, తూలవాలిక. "గీ. ఏకువాఁడిచేసి యిప్పుడేల పల్కెదు." చంద్రా. 4. అ: చూ, దూదిచుట్ట; స. క్రి. 2. దూదిని చెక్కఁజేయు; 3. దూయు. "కానీ నిన్ను నలుగురిలో ఏకి యొగనటికి కాకులకు వేసెదను": చూ, నిందించు. (వా)

ఏకుడు. దే. వి. దూదియేకుట. "సీ. తూలమృదూక్తితోఁచు నేకుడనంగ." ఆం, భా. ద్వి. కూ. 294.

ఏక. ద్వ స. ఏ (ఏ + అక.) ఏవూ జ్యారాలు: ఏపె-రూ-ఏమె, ఏబిడ. (అక ఈక ఏక ఎవతె ఒకతె ఇత్యాదులయందు ఎకారము ఆదేశముగా వచ్చెనని యెఱుంగునది.); (చూ, అక.)

ఏకైకపరిభుత్వము. పా. ఏకీభూతసత్తాకము.

ఏకైకరాజ్యాంగము. పా. కేంద్రపరిభుత్వమునకే సర్వాధికారములుగల పద్ధతి.

ఏకోద్దిష్టము. సం. విశే. (అ. ఆ. అ.) ఒకఁడు ఉద్దేశింపఁబడినవాఁడుగాఁగలది (శ్రాద్ధము.); గతించిన పదునొకండవనాఁడు చేయునది (శ్రాద్ధము): చూ, కర్మములు.

ఏకోద్దేశము. సం. వి. అ. పుం. ఒకరిని గుఱించిన యుద్దేశము (ఒక అపరాధముఁజేసిన నేరగాండ్రిందఱకును గూడ ఒకదురుద్దేశ ముండుట.) (కామన్ ఆబ్జక్టు.)

ఏకోనవింశతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, పందొమ్మిది.

ఏకోనవింశతికృత్వము. సం అవ్య. పందొమ్మిది మార్లు.

ఏకోనవింశతిధా సం. అవ్య. పందొమ్మిది విధములుగా.

ఏకోనవింశతిశము. సం. అవ్య. పందొమ్మిదేసి.

ఏకోనవింశ. సం. వి. ఆ. స్త్రీ: చూ, పందొమ్మిదవది.

ఏకోనవింశుఁడు. సం. వి. అ. పుం: చూ, పందొమ్మిదవవాఁడు.

ఏకోను. దే వి. సమష్టి, అంతయు. "ఏకోనుకు మొత్తమెంత." మొ: చూ. సర్వము.

ఏక్కు. వా వి. మిక్కిలికోఁత, ఎక్కెట్టు: చూ, కోఁత. 3.

ఏక్షన్. ఆం. కర్మ, క్రియ, పని.

ఏక్సిలెరేషన్. ఆం. వేగాధిక్యత.

ఏక్సిలెరేటెడ్ మోషన్. ఆం. వర్ధమానగతి.

ఏక్సిలెరేటెడ్ వెలాసిటీ. ఆం. వర్ధమానవేగము.

ఏక్సెటన్. ఆం. సర్వదోషము

ఏక్సిడెన్స్. ఆం. ఘటనాలక్షణము.

ఏక్సిడెంట్. ఆం. వికారము.

ఏక్యూట్ యాంగిల్. ఆం. లఘుకోణము, క్షుప్తకోణము.

ఏగడము. దే. వి. పయనము: చూ, ప్రయాణము.

ఏగాని. దే. వి: చూ, అరకాని.

ఏగు. దే. అ. క్రి. 1. గమించు, పోవు: చూ, వెళ్లు. 3; 2. చేను. "సీ. చేసెంతగాఁ

ఏకాదశి. సం. వి. ఈ. స్త్రీ. 1. పదునొకండవ తిథి, హరిప్రియ: చూ, తిథి. 1; 2 పదునొకండు తంత్రులుగల పరివాదిని యను వీణ: చూ, వీణ; అం. 3. తిథులు పదునేనింటిలో నొకటి: చూ, తిథులు; 4. తతవాద్యములు ఇరువదింటిలో నొకటి: చూ, తతవాద్యములు.

ఏకాదశీవ్రతము. పా. వర్ణన.—"సీ. పరులనిందింపక పాషండజనగోష్ఠిసలుపక యనృతభాషణములాడ, కాగ్రహింపక శూద్రునంటు కింటనె యుండి లలనతోఁ గలయక న్యులకు నెగ్గు, సేయక మర్దనశ్రేణి సంగతిఁబోక క్రయవిక్రయాదుల కసనిపడక, కోప్యాలు మదిఁబుట్టకుండ నిద్రింపక యనుచితకర్మము లాచరింప॥ గీ. కమలమానసుఁడై యచ్యుతావతారకథలు సద్భక్తివినుచు భాగవతజనుల, సంగడంబునఁ గాలంబు జరుపవలయు, హరిదినంబున నుపవాసిహైనయతఁడు." శ్రీరంగమహాత్మ్యము. 5, ఆ. 130; మత్స్యపురాణము. 4, ఆ. 156 పొ, 169; 5, ఆ. 28 పొ, 26; "సీ. తల్లివంశను పదితరములఁ దను తండ్రివంకను పదితరములాలి దెసఁబడితరము లర్థిం దనతోడ రానొలి నేకాదశినుపవసించు, పుణ్యశీలుఁడు దేవపూజితుఁడై విష్ణుధామంబునకు నేఁగి తరలకుండు, బాలయౌవనవృద్ధభావంబులను నెప్పుడైన నేకాదశియందు నొక్క॥ గీ. హరి యుపవాస మొనరించు జనుఁడు పాప మాచరించియు నిర్మల హరిపదంబుఁ, జేరు నేకాదశీంద్రియార్జితమహోఘ, తతులఁ దొలఁగు నేకాదశీవ్రతము కతన." కాష్ణీమాహాత్మ్యము 8, ఆ. 94; రుక్మాంగదచరిత్రము. 1, ఆ. 5; "ఆ. ఎనయ నెరితైన నేకాదశీతిథి, మిగిలి తల్లిదండ్రి మృతదినంబు,వచ్చెనేనివాఁడు వలవ ద్వాదశిఁ, జేయుట్వా సండ్రు శిష్టజనులు." "ఆ. దశమి కలయకుండఁ దనరు నేకాదశి, నుపవసింపవలయు నుదయవేళ, దశమి కలిగెనేని ద్వాదశి యందైన, నుపవసించుటయును నుత్తమంబు." పద్మపురాణము. ఉ. 6, ఆ. 148 పొ. 147. ఇత్యాది.

ఏకానంశ. సం.వి.ఆ.స్త్రీ. గౌరి: చూ,పార్వతి.1.

ఏకాబ్ద. సం. వి. ఆ. స్త్రీ: చూ, ఏకహాయని.

ఏకాయనగతుఁడు. సం. విణ. (అ. ఆ. అ.)అనన్యవృత్తి: చూ, ఐకాగ్ర్యుఁడు.

ఏకాయనుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) —పై—

ఏకారము. పా. ఏకారంబునకు డు ఙ్ పరమైనపుడు వకారంబు పూర్వాగమంబు వైకల్పికము. ఉదా.— ఏ + ఁడు = వ + ఏఁడు = వేఁడు. (పూర్వాగమము.). ఎ + ఁడు=ఏఁడు (వకారాగమములేదు.)

ఏకార్థము అం అర్థదోషములు (అర్థగతములు) పదునెనిమిదింటిలో నొకటి: చూ, అర్థదోషములు.

ఏకార్థాభినివేశము. అం. విగ్రహము లిరువదింటిలో నొకటి. చూ, విగ్రహములు.

ఏకావళి. సం వి. ఈ. స్త్రీ 1. ఒకానొక అర్థాలంకారము గృహీతముక్తరీతిని వర్ణించుట. ఉదా.—కన్నులు శ్రవణాంతదీర్ఘములు, శ్రవణములు భుజాంతరలంబనములు. భుజములు జానుదఘ్నములు: చూ, అలంకారము. 3; 2 ఒంటిపేటహారము: చూ, భూషణము. 2; శా. 3. ఏకావళి గ్రంథకర్త విద్యాధరుఁడు. శ్రీరంగ. 617 పొరటు.

ఏకాష్ఠీల. సం. వి. ఆ. స్త్రీ. చిఱుబొద్ది*: చూ, విద్ధకర్ణి.

ఏకాష్ఠీలము. సం. వి అ. పుం. శివమల్లి, శ్రీవల్లి*: చూ, బకపుష్పము.

ఏకాహభవము. సం. వి. అ. న, ఒకదినమునఁబుట్టినది: చూ, ఐకాహికము.

ఏకాహము సం. వి. అ. పుం. 1: చూ ఒక రోజు; 2 మృతిఁబొందినవారికి పదునొకండవ నాఁడు చేయుశ్రాద్ధము: చూ, కర్మములు: పా. 3. ఒకరోజుచేయు శ్రీరామానులగు వారి ఉత్సవము.

ఏకియేకిపదలు వా. కోపము తీరువఱకు సాధించి పాడుముచేసి వదలు. (వాడుక.) "కానీనిన్ను ఏకియేకిపదలెద."

ఏకీభవించు సం. అ. క్రి సక్తమగు, ఒక్కటి యగు, కదియు: చూ, ప్రాపించు. (కోయిన్ సైడ్.)

ఏకీభావము. సం వి. అ. పుం. ఐక్యము, ఒక్కటి యగుట: చూ, స్నేహము. 1.

ఏకీయుఁడు. సం. వి. అ. పుం. తోడువచ్చిన వాఁడు: చూ, సహాయుఁడు. 1.

ఏకు. దే. వి. 1. ఏకిన దూదిచుట్ట, తూలవాలిక. "గీ. ఏకువాఁడిచేసి యిప్పుడేల పల్కెదు." చంద్రా. 4. అ: చూ, దూదిచుట్ట; స. క్రి. 2. దూదిని చేకూఁజేయు; 3. దూఱు. "కానీ నిన్ను నలుగురిలో ఏకి యొగసటికి కాకులకు వేసెదను": చూ, నిందించు. (వా)

ఏకుడు. దే. వి దూదియేకుట. "సీ. తూలమృదూకృతితోఁచు నేకుడనంగ." ఆం, భా. ద్వి. కా. 294.

ఏక. ద్వ స. ఏ (ఏ + అక.) ఏపూజ్యారాలు: ఏపె-రూ-ఏమె, ఏబిడ. (అక ఈక ఏక ఎవతె ఒకతె ఇత్యాదులయందు ఎకారము ఆదేశముగా వచ్చెనని యెఱుంగునది.); (చూ, అక.)

ఏకైకప్రభుత్వము. పా. ఏకీభూతసత్తాకము.

ఏకైకరాజ్యాంగము. పా. కేంద్రప్రభుత్వమునకే సర్వాధికారములుగల పద్ధతి.

ఏకోద్దిష్టము. సం. విశే. (అ. ఆ. అ.) ఒకఁడు ఉద్దేశింపఁబడినవాఁడుగాఁగలది (శ్రాద్ధము.); గతించిన పదునొకండవనాఁడు చేయునది (శ్రాద్ధము.): చూ, కర్మములు.

ఏకోద్దేశము. సం. వి. అ. పుం. ఒకరిని గుఱించిన యుద్దేశము (ఒక అపరాధముఁజేసిన నేర గాండ్రిందఱకును గూడ ఒకదురుద్దేశ ముండుట.) (కామన్ ఆబ్జక్టు.)

ఏకోనవింశతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, పందొమ్మిది.

ఏకోనవింశతికృత్వము సం అవ్య. పందొమ్మిది మార్లు.

ఏకోనవింశతిధా సం అవ్య. పందొమ్మిది విధములుగా.

ఏకోనవింశతిశము. సం. అవ్య. పందొమ్మిదేసి.

ఏకోనవింశిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, పందొమ్మిదవది.

ఏకోనవింశుఁడు. సం. వి. అ. పుం: చూ, పందొమ్మిదవవాఁడు.

ఏకోను. దే వి. సమష్టి, అంతయు. ఏకోనకు మొత్తమెంత." మొ: చూ సర్వము.

ఏక్కు. వా వి. మిక్కిలిగోఁత, ఎబ్బెట్టు: చూ, కోఁత. 2.

ఏక్షన్. ఆం. కర్మ, క్రియ, పని

ఏక్సిలెరేషన్. ఆం. వేగాధిక్యత.

ఏక్సిలెరేటెడ్ మోషన్. ఆం. వర్ధమానగతి.

ఏక్సిలెరేటెడ్ వెలాసిటీ. ఆం. వర్ధమానవేగము.

ఏక్సెప్టన్. ఆం. సర్వదోషము

ఏక్సిడెన్సు. ఆం. ఘటనాలక్షణము.

ఏక్సిడెంట్. ఆం. వికారము.

ఏక్యూట్ యాంగిల్. ఆం. లఘుకోణము, క్లుప్త కోణము.

ఏగడము. దే. వి. పయనము: చూ, ప్రయాణము.

ఏగాని. దే. వి: చూ, అరకాని.

ఏగు. దే. అ. క్రి. 1. గమించు, పోవు: చూ, వెళ్లు. 8; 2. చేయు. "సీ. చేసెగంతుగా...

గూలె .....(జెచ్చెనను మాటకాఖ్యలయ్యె." ఆం, భా. తృ, కాం. 87: చూ, మరణించు.

ఏగుడు. దే. వి. పయనము: చూ, ప్రయాణము.

ఏగుదెంచు. దే. అ. క్రి. (ఏగు + తెంచు.) 1. రూ-ఏతెంచు, పోవు, మించు. "చ. ఈయ హితుల నెల్లడించిన వనాశ్రమముతోఁ బురికేగు దెంచి." జై 2, ఆ. 73: చూ, వెళ్లు. 3, 2. రూ- ఏతెంచు, వచ్చు, ఆగతమగు. "ఉ. పరాశరనందనుఁడేగుదెంచెఁ దత్పుణ్యాశ్రయస్వరూపమును బోలెఁ గరంబు మనోముదంబు గన్." భార. ఆది. 6, ఆ. 228: చూ, వచ్చు. 2.

ఏగుపెండ్లి. దే వి. ఊరేగింపు, పెండ్లియయిన తర్వాత వధూవరులను ఊరేఁగించునట్టి వేడుక. "చ. జలనిధి సార్వభౌమ తనుజాదను జారుల యేగు పెండ్లినాఁడు." వసు. 3, ఆ. 10: చూ, మెఱవణి

ఏగురు. దే. స. (ఏను + గురు.) (ఏనునకు మహన్మహత్త్వార్థకరూపము.): రూ- ఏవురు. అయిదుగురు- రూ- ఐదుగురు. అయిదుమంది- రూ-ఐదుమంది.

ఏగుస ద్వ. వి (ఏను + కుంచెము.)' చూ,రూ- ఎంగుస. ఆం, భా. ద్వి. పై. 271.

ఏచి. దే. విశ. 1. రూ- ఏస. పామరులమాట. "గీ. ఏచిమాటలు జెడిగొన్న వీఁచుఁగుమలఁ" య. 1, ఆ 102; "వ నరకట్లకెన్నెరల మెఱుఁగు మెరయించు నేచేపాటలతాన మానంబులును." కాశీ. 3, ఆ. 86: చూ, గ్రామ్యము. 4; 2. రూ-ఏస. వక్రము. "ఏచికంకటి చుక్క.": చూ, వంకర.

ఏచికంకటిచుక్క. ద్వ. వి. ఉత్తరాషాఢానక్షత్రము: చూ, నక్షత్రము. 1.

ఏచు. దే. అ. క్రి. 1. అతిశయించు. "క. అది, రేఁచిన కృపణాకు నావతిమ్ముకు మహాత్మా." విక్రి. 2 ఆ. 100: చూ, ముమ్మరించు; 2 పెరుఁగు "ఏచితఁర్చి తలిర్చిన కోర్కుల" భార. ఆది. 3, ఆ' చూ, వర్ధిల్లు; 3. ఎసరేఁగు. "మహేంద్రునితో నేచిపోరు బలుండువోలె." భార. స్త్రీ. 2, ఆ: చూ, విజృంభించు.

ఏచోటు. దే. వి. ఎక్కడ చూ, యత్ర. 1.

ఏచ్చులు. పా. ఏ-ఓ-ఐ-ఔ

ఏఁన్ధి పా. అచ్చుపరమైనచో ఏచ్చులకయవాయావులగు. (అయ్ + అవ్ + ఆయ్ + ఆవ్ = అయవాయావులు.) అనఁగా ఏ- ఓ- ఐ- ఔలకు అచ్చు పరమైనయెడల వరుసగ అయ్- అవ్- ఆయ్- ఆవ్ పూర్వపరస్థానంబుల నే కాదేశంబగు. నై + అకుఁడు= నాయకుఁడు. న + ఐ + అకుఁడు=న్ + ఆయ్ + అకుఁడు= నాయకుఁడు. పౌ + అకుఁడు= పావకుఁడు. (ఔ + అ=ఆవ్.) యూతిశబ్దము పరమైనపుడు గోశబ్దమునందలి ఓకారమునకు అవ అగు. గో + యూతి=గవ్యూతి. అనఁగా రెండుకోసులని యర్థము

ఏజెంటు. ఆం. కార్యసాధని, కర్త, కారకుఁడు, ముక్త్యారు, ప్రతిహస్తుఁడు, ప్రతినిధి.

ఏజన్సి. పా. కారకత్వము, కర్తృత్వము, హేతువు.

ఏట. దే. వి. రూ- ఏటము పక్షము; చూ, ప్రక్క. 2.

ఏటము. దే. వి —పై.— "క. ధర్మం,బేటము గాఁబాడి నిర్ణయింపఁగవలయున్." విజ్ఞా.వ్య, కాం. 27.

ఏటవాలు. దే. వి. ఒఱగుట, వంపు. "రగడ.ఏటవాలైనయదియాయుఁటివాలెంత." స్వా. 3, ఆ. 84; "నడికొప్పునుండి నీరు ఏటవాలుగా పడుచున్నది." "ఏటిరొమ్ము ఏటవాలుహెచ్చు." "మేడమెట్లు ఏటవాలు."

(స్లోప్.) (ఏటవాలైనది=ఒఱిగినది.): చూ, వంపు 4. (స్కార్ప్.)

ఏటికపాము. దే. వి. గర్భస్థక్రిమి, ఎమిడిక: చూ, సర్పము.

ఏటికోళ్లు. దే. వి 1.గోత్రనామాదులు(ప్రవర)చెప్పి పాదములు సోఁక మ్రొక్కుట, అభివాదనము చూ, పాదాభివందనము; 2. దండము. "వ కైలాసనిలయా మీకుఁగోపులు, పళ్యల్లలాటా మీకు నేటికోళ్లు. గౌరీమనోహరా మీకు నమస్కారము." 212; "గీ నలువ సేవించి యిందిరానాథుఁగాంచి, యితర పరివార దేవతావితతికెల్ల, నేటికోళ్లిచ్చి యొక్కరమ్యకోటిమునులు, మృడునివాటిక కైలంబు మీఁదినిలువు " భీ. 3, ఆ. 185; భార. ద్రో 2. ఆ. 347: చూ, నమస్కారము

ఏటిబోటిమగలయేకిమీఁదు ద్వ వి. నదీకాంతలకు భర్తలైన సముద్రములకు రాజు, నీటిఱేఁడు: చూ, వరుణుఁడు. 1.

ఏటిరింత. దే. వి రూ- ఏట్రింత భరద్వాజము: చూ, వ్యాఘ్రాటము.

ఏటిఱేఁడు. దే వి. (ఏఱు + ఱేఁడు.)సరిత్పతి. "ఉ ఏటిఱేఁ,డమ్మయి తోవయీమి మది నల్గుచుఁ దావిలుకేలఁబూనుఁడుగా." యా. 3, ఆ. 28: చూ, సముద్రము.

ఏటు. దే. వి. 1. బాణప్రయోగము: 2. బాణహతి.

ఏటులాడు. దే. అ క్రి. (ఏటులు + ఆడు.) ఆయుధపాణులై పోట్లాడు. "వ. అబ్బిన కైదువులచే నేటులాడిరి " శశాం. 5, ఆ. 21; "వ. ఇట్లు దుర్జయుండగు నర్జునుండు సైన్యంబు దైన్యంబు నొందించుచు నాచార్యునకు భరంబుగ నేట్లాడుచున్నం జూచి యతండు విస్మితుండై." భార. విరా. 5, ఆ. 138: చూ, పోటులాడు.

ఏట్రింత. దే. వి: చూ, రూ- ఏటిరింత.

ఏడ. దే. వి. ఏ. ఎక్కడ. "తయవోజ. ఏపేడ నిందాయిదులేడ వారలకు, నెప్పుడు మొక్కుదు నేను." భార. అర. 2, ఆ. 47; కాశీ. 4, ఆ. 108: చూ, యత్ర. 1.

ఏడక సం. వి. ఆ. స్త్రీ=ఏడిక. గొఱ్ఱె, మేషి: చూ, మేషము. 1.

ఏడకము. సం. వి. అ. పుం. పొట్టేలు: చూ, మేషము. 1.

ఏడగజము. సం. వి. అ పుం. తగిరిస *: చూ, ప్రపున్నాటము.

ఏడమూకుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) 1. అనేడమూకుఁడు: చూ, చెవిటిమూఁగ; 2. మోసగాఁడు: చూ, వంచకుఁడు; 3. కుత్సితుఁడు మొక్కలీఁడు: చూ, వ్యాధుఁడు 2.

ఏడాకుపొన్న. ద్వ. వి. (ఏడు + ఆకుపొన్న.) అయుగ్మపర్ణము *: చూ, పొన్న.

ఏడాకులనఁటి. దే. వి. (ఏడు + ఆకుల + అనఁటి.) సప్తపర్ణము. * (దీనిడిప్పలో డిటెయిన్ అను పదార్థముకలదు. ఇది జ్వరములమీఁద క్వయినాకంటె మంచిపనిచేయును. గ్రహణి అతిసారాదులలో నిది వాడెదరు.): చూ, రంభ. 2 (రూ-ఏడాకులరఁటి.)

ఏడాకులవారు. పా. ఒకానొక తెగవారు.

ఏడాకోడము. దే. విశ, రూ- ఏడాగోడము: చూ, విరుద్ధము.

ఏడాగోడము. దే. విశ. రూ—పై.—

ఏడాటలాడించు. దే. స.క్రి.(ఏడు + ఆటలు + ఆడించు.) మిక్కిలిశ్రమపఱచు. "వాఁడు నన్ను ఏడాటలాడించినాఁడు." (ఏడాటలాడించు = సప్తవ్యసనములను గలుగఁజేయు. అనఁగా సప్తవ్యసనములుఁ గలిగినప్పుడు ఎంత శ్రమకలుగునో అంతశ్రమను గలిగించు.): చూ, శ్రమపెట్టు.

ఏడాళి. సం. వి. ఇ. స్త్రీ. చెవిటివాండ్రవరుస.

ఏడిక. వై. వి.= ఏడకు. పొట్టేలు : చూ, మేషము. 1.

ఏడికవజీరు. ద్వ. వి. అగ్ని. "తే. గీ. అంటరాని వేలు, పేడికవజీరు... నీటితండ్రినవహ్ని." ఆం, ప. సుర. 80: చూ, నిప్పు.

ఏడిమత్తు. సం. వి. అ న. చెవిటివాండ్రకులము.

ఏడీరితము. సం. విశ. (అ. ఆ. అ.) చెవిటివాండ్రగల కులముచేత చెప్పఁబడినది.

ఏడు. దే. స. 1. ఆఱునొకటి. "ఆ. ఏడునైదు నాఱు నెనిమిది తొమ్మిది, యేమికట్టునుండి యెట్లుతిరుగు." వేమన. 783; ఆ. ఏడునైదునాఱు నెనిమిది నొక్కటి, కొండలోన నుండి యొరసిల్లు" వేమన 784. చూ, సప్తకము; అ. క్రి. 2. ఏడుచు. "నీవు చదువుకొనక ఏడు." (ఏడ్చుచుండుమని యర్థము. వాడుకయందిట్లున్నది.): చూ, రోదించు

ఏడుఁడు. సం. విశ. (అ. ఆ. అ.) చెవిటి చూ, బధిరుఁడు.

ఏడుకము. సం. వి. అ. న. ఎడుమను యెముకలుంచి పెట్టినగోడ, రూ- ఏడూకము: చూ, బొమికలగోడ.

ఏడుగడ. దే. అవ్య. 1. సమస్తపదార్థము. "గీ సర్వపదార్థమై యేడుగడయునాగ." ఆం, భా. తృ. అవ్య. 79: రూ- ఏడ్గడ; విశ. 2. (ఏడు + కడ.) (గురువు తల్లితండ్రి పురుషుఁడు విద్య దైవము దాతఅని సప్తప్రకారములుగల) రక్షకము రూ- ఏడ్గడ. "గురుఁడును దల్లియుఁ దండ్రియుఁ, బురుషుఁడు విద్యయును దైవమును దాతయువాఁ, బొరనేడుగడయుఁదానై, హరినను రక్షించుఁగాత ననవరతంబున్." వాసి. 1, ఆ: చూ, రక్షకము.

ఏడిటరీకెనాల్. ఆం. కర్ణనాళము, కర్ణరంధ్రము.

ఏడిటురీనర్వ్. ఆం. కర్ణనాడి

ఏడుఅహోరాత్రములకాలము. పా. వారము (వీక్.) (వారము=ఏడుదినములు)

ఏడుగురు దే. స. ఆఱునొక్కమంది. (ఏడునకు మహన్మహత్యర్థకరూపము): ఏడుమంది.

ఏడుగుఱ్ఱములతేరెక్కుజోదు. ద్వ. వి. సతహాలు మాదణి: చూ, సూర్యుఁడు.

ఏడుచు. దే. అ. క్రి. రూ- ఏడ్చు: చూ, రోదించు.

ఏడుతూములు దే. వి. బ. ఇరువది ఎనిమిది కుంచెములు: ఏడ్తుము.

ఏడుపు. దే వి 1. రూ- ఏడ్పు: చూ, దుఃఖము; 2. రూ- ఏడ్పు, అఱపు: చూ, స్వగము 2

ఏడుమంది దే స: చూ, ఏడుగురు.

ఏడులుఁబూడులు జా ఏండ్లును బూండ్లు. "ఎఱకలుఁ గట్టుకొన్న మతి యేడులుఁ బూడులఁ బట్టు." మను చరిత్ర.

ఏడువాడలపాలెపుశాసనము. శా. (బ్రహ్మశ్రీ సెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి గారు.) ఈశాసనము 1914వ సంవత్సరము ప్రాంతమున పాటిదిబ్బలు త్రవ్వుచుండఁగా "నేడువాడలపాలె"మను (చేదిరాకు) గ్రామమున లభించెనని వైశ్యసత్రములోకరు మ. రా. శ్రీ. మద్దిరాల వేంకట సూర్యప్రకాశరావు పంతులు బి. యె. గారికిచ్చిరి ...వారు ఆశాసనమును నాద్వారా బందరు యాంధ్రజాతీయ కళాశాలకిచ్చిరి. అటనుండి గౌర్నమెంటు శాసన శోధకులు మదరాసు గొంపోయి ప్రతిబింబము తీయించి నాకొరకై సున్నదున్నట్టుల వ్రాయించిపంపిరి. దాని ప్రతి యిందు వ్రాయఁబడియున్నది. 'ఏడువాడలపాలె'మను గ్రామము "ఎర్నగూడెము" తాలూకాలో గోదావరి యొడ్డునఁ గలదట,.. ... ...

ఏదువాడలపాలెపు శాసనము: మూలము.

మొదటిరేకు: రెండవప్రక్క.

౧. స్వస్తిస (కా) ల బుధ (జ) న సంస్తూయమాన సూర్య్య వంశోద్భ. ౨ (వ) రామభట్టా రకా వరప్రసాదలబ్ధరాజా (ధిషే) కాసంపతి (శా) జ ధ్వ. ౩ జ పీతాంబరపతిగరు (డ) దప్యనధ్వజమా (దు) పురపగ వేశ్వ. ౪ (గవే) ంగీపురబ్రిహ్మ (ఘో) షణా క్రియా శ్రీమాత్మా శాయాధిపతి, ౫ యాయ్నవలు (కా) మా రాజుశ్రీమన్మ తెలుమారాజుశ్రీను, ౬ త్ యిన్మడి బెడంగ్గరాజు శ్రీమ్మాన్మత్ (శో) దప రాబుశ్రీ, ౭ మాత్ కొలియుగి కణ్నర (జా) శ్రీమత్ మావ్వలగాయడ, ౘణ్ణు స్వస్తిసకా బ్దంబు ల్డోంభనూగసల్వాదియగు నేత్రి (జే) షమా

రెండవరేకు: మొదటిప్రక్క.

౯ సమ్మంన క్రృష్ణపక్షుం నవమీ ఆదిత్యవారం స్వస్తిశ్రీమ, ౧౦ తుమళాయాధిపతి యయ్న చోడయరాజులుపడవాలు, ౧౧ నడప నేమరు (నకు) అగ్రిహారంబుల (తో) డిపాడియిచ్చి, ౧౨ అగ్రిహా (రం) బకానుగవ చెఱువులు దయసేపి యి, ౧౩ చ్చిన సాస (ప) నము పూర్వతఃపోంగాట్టసి, ౧౪ మసీమం నైరత్యతః క (వు) లు తసీమమసీమం, ౧౫ దక్షిణతః గతివిడి సీమమసీమం ఆ (జ) యతః, ౧౬ రేంగులచెఱువు సీమను సీమం పశ్చిమత, పాతిపూణ్ణి

రెండవరేకు: రెండవప్రక్క.

౧౭సీమమసీమం యీసాన్యతః వొంకాలపూణ్ణి సీమమసీమం, ౧౮ పూర్వతః సిస్తైల మొడ తనీ (మ) మసీమం దక్షిణతః పా, ౧౯ దవ సీమమసీమం దీని కెడపక నడపి కేని అలూదివే ౨౦ వేణ్ణపర్వర్గ మ్మ్మన నుణ్ణంగాన్తురు దీని నెలఫిరేని వేయి, ౨౧ నెఱవులు వేయిగా (వి) లల వేయిగుర్లనయ్యు, ౨౨ త్రరయా సస (క్రిస్తి) నలిసినవారు అలుబదివేలేండ్లు, ౨౩ నరకరయాని నుణ్ణుదు దీనిగాపెడవారు (తా)ంమ్మి, ౨౪ ణ్ణవరు.

మూండవరేకు: మొదటిప్రక్క.

౨౫ దక్షా (ణ) కేతనపోతన కన్నమయిన్న ల్వాగు గవ, ౨౬ చెఱువులకు అధిపతులు.

ఇందులోని భూభాగములు బెజవాడ తాలూకా కొండపల్లికి సమీపమునందున్న "కాలూరు" నకు సరిహద్దులోనివిగ కాన్పించుచున్నవి. ఈ శాసనకాలము శా॥ శ॥ 94^0 దవ సంవత్సరము, అనఁగా క్రీ. శ. 1018-వ సంవత్సరమై రాజరాజనరేంద్రుని తండ్రి విమలాదిత్యుఁడు రాజ్యముచేయుచుండిన కాలమైయున్నది. దానమునిచ్చినవారు అలుగురు కాన్పించుచున్నారు. ... ఈ శాసనములోని భాష "కాసటు బీసటు" గానే కలదని తలంచుచున్నాము. రాజ ప సంచిక. 187-188-189. పుటలు.

ఏడూకము. సం వి.అ నః చూ, రూ-ఏడుకము.

ఏడేక్షుము. సం. వి. అ. పుం. తగిరస *: చూ, ప్రిపున్నాటము.

ఏదేషితము సం. వి. అ. న. చెవిటివాని కోరిక. (ఇట్లు ఏడైశ్వర్యము, ఏడోద్వాహము, ఏడార్థ్యదైహికము ఇత్యాగలూహ్యంబులు.)

ఏడ్గడ. దే. అవ్య, విణ: చూ, రూ-ఏడుగడ.

ఏడ్చు. దే. అ. క్రి: చూ, రూ-ఏడుచు.

ఏడ్చును. అం. చిహ్నములు యెనిమిదింటిలో నొకటి: చూ, చిహ్నములు.

ఏడ్డు. అం. కూడు, సంకలనముచేయు. (ఏడ్)

ఏడ్పు. దే. వి: చూ, రూ-ఏడుపు.

ఏడ్తెఱ. దే. వి 1. అతిశయము. "దీవియలరయేడ్తెఱ సోయగమందె." భార. విరా. 2. ఆ: చూ, హెచ్చు. 2; 2 ఎసకము. "చ.ఏడ్తెఱ

గలయట్టి కతుప్రసవధీరతఁ జేయుటయొప్పు" భార. కల్యా. 2, ఆ. 387: చూ, విజృంభణము; 3. పరాక్రమము, బీరము. "ఏడ్తెఱఁదనర్పూని క్రమై." భార. ఉద్యో. 2, ఆ: "క. అతఁ, డెక్కుడు మదమొలయఁ జేతి యేడ్తెఱనూనెన్." భార. ద్రోణ. 3, ఆ. 41: చూ, శౌర్యము; 4. జగడము. "సీ. పోరుపోట్లాటని యేడ్తెఱ కంగారు కంగిస బదురము చివ్వకలను దురముగోడవాడము పెనఁకువ జగడము...యుద్ధమెనయు." ఆం, ప. సర. 118: చూ, యుద్ధము.

ఏడ్తెఱు. దే. వి. అధికోత్సాహము: చూ, సంతోషము.

ఏద్దుము. ద్వ. వి. (ఏడు + తూములు.) 1: చూ, ఏడుతూములు; వా. 2. "ఏడ్చెదము.ఏదోయొకవిధముగాచూచుకొందము. నీవు వెళ్ళినపని చెప్పుము.చెప్పిన రీతులనో యేద్దుము. నష్టమైన ననుభవింతుము." (ఏద్దుము=ఏడ్చెదము. ప్రియోగానర్హము.) రూ-ఏడుద్దుము)

ఏణతిలకుఁడు. సం. వి. అ. పుం. చేందమామ చూ, చంద్రుఁడు.

ఏణము. సం. వి. అ. పుం. పెద్దకన్నులుగలయిఱ్ఱి: చూ, హరిణము. 1.

ఏణాకృతి. సం. వి. ఈ. స్త్రీ. ఏణాకారము.

ఏణి. సం. వి. ఈ. స్త్రీ. 1. పెద్దకన్నులుగల వల్లెడి: చూ, హరిణము. 1; వి ఇ. న. 2. ఏణముల కులము.

ఏణేచ్ఛ. సం. వి. అ. స్త్రీ. ఇఱ్ఱియందలి యాశ. (ఇట్లు— ఏణైకవత్యము, ఏణోత్ప్లవనము ఏణౌత్సుక్యము ఇత్యాదులు.)

ఏతఁడు. శ స. ఏ. (ఏ + డు.): చూ, రూ- ఎతఁడు.

ఏతటము. పా. ఏతటము, ఒతటముఅని తటములు రెండు; తృతీయాది విభక్తులకుఁ బూర్వరూపము తటుదుఁబడును; ఏకవచనమున ఏతటమును, బహువచనమున ఒతటమువచ్చును; ఉదా.— ఏత - రాముని, రాము; ఒత - రాముల.

ఏతము సం. వి. అ. పుం. 1. చిత్రవర్ణము: చూ, వర్ణము. 6; విణ. 2. చిత్రవర్ణముగలది. చూ, వర్ణము. 6; 3. ఇచ్చినది: ఆగతము, ఉపాగతము; వై. వి. (1)=యంత్రమ్. రూ-ఏతాము (ఇందొకనిలువు గుంజమీఁదనొకపిడి బద్ధయూడుచుండును. దీనికొక చివరనొక వెదురుగట్టి దానిచివరనొక గూన కట్టఁబడును. రెండవచివర త్రాడుగట్టి యొకమనిషి లాగుచుండఁగా నూతిమీఁద నడ్డుగా వేసిన కఱ్ఱలపై నిలువఁబడి మఱియొకఁడు వెదురుకఱ్ఱను పైకిలాగుటవలన గూనను పైకిచేసి నీటిని వెలుపును. గూనను పైకి లేవనెత్తుటకు సహాయపడుటకుగాను పిడిబద్ద వెనుకవైపున బరువుగనుండు కఱ్ఱముక్కగాని రాయిగాని కట్టుదురు.): చూ, తలము. 2.(ఏఁతము- ఏఁతాము అని పురుషోత్తమకవీయము.) (త్రొక్కుడు ఏఁతమునకుగూన పెద్దదిగానుండును. ఇంకను నిమ్నోన్నతయంత్రము, ఘటయంత్రము, జలధారకయంత్రము మున్నగునవికలవు.)

ఏతరి. దే. విణ. కుచ్చితుఁడు, దుర్నయపరుఁడు, తుంటరి. "క. మీతరమువార లేతటి, నేతరితనముఁదపస్విగృహకన్యకలన్, వీతభయవృత్తి వేఁడిరొ, కోతముఁదర్కింప కారకొవ్వులటంచున్." స్వా. 6, ఆ 46: చూ, వ్యాధుఁడు 2.

ఏతలము. వై. వి.= ఏకల, వనసూకరము: చూ, సూకరము.

ఏతర్హి. సం. అవ్య. అవ్య, ఇప్పుడు: చూ, సాంప్రతము. 2.

ఏతాదృక్షము. సం. విశే. ఇటువంటిది: చూ, ఏతాదృశము.

ఏతాదృశము. సం. విశే.—పై.— ఈదృక్షము, ఈదృశము.

ఏతావత్. సం. అవ్య. ఇంతమాత్రము.

ఏతాము. వై. వి.= యంత్రమ్: చూ, రూ- ఏతము (ఏఁతము, ఏఁతాము అని పురుషోత్తమ కవీయము)

ఏతు. దే. వి గర్వము. "గీ. తవకనిష్టంబులగు కలిద్వాపరముల, కేతుచూపి." వై. 8, ఆ 37: చూ, హంకారము.

ఏతుల. దే. వి. చాఁపలల్లెడు యొకానొకజాతి: చూ, మేదరి.

ఏతెంచు. దే అ. క్రి. 1. రూ- ఏగుదెంచు "మ. అరదంబెక్కి పరిమోద మేర్పడఁగ నయ్యూరూరుఁడేతెంచుచున్. (వెనుక మతియొకచో) అరిగియరిగి." వి పు 7, ఆ 330: చూ, వెళ్లు. 8, 2. రూ-ఏగుదెంచు, వచ్చు: చూ, వచ్చు. 2

ఏత్వములకందము పా కేవదేదేతేఁడే, నెవేర యొమ్మెహెచ్చె నెడేమేతే, తేవేవేవేనేనే, నెవేనేనేదేదెనె జేజేజేజే." షట్చక్రవర్తి ౯రిత్రము. 8, ఆ. 105-114.

ఏద. దే వి. 1. నిపతము, అవధానము, ఎచ్చెరిక: చూ, హెచ్చెరిక; 2. ఒకచెట్టు: చూ, వృక్షము

ఏదడి. దే. వి. ఒకరకము ఎలుఁగుగొడ్డు: చూ వెలుఁగుబంటి.

ఏది. దే. స 1: చూ, రూ- ఎది; అవ్య. 2.ప్రశ్నార్థకము. "ఏదినేఁడీ యిదివాలఁ గొత్రబలి." కళా. 1, ఆ. 92: చూ, రూ-ఏదీ; వి. 8 ఎక్కడనున్నది: ఏదీ.

ఏదీ. దే. స. 1: చూ, రూ- ఏది. 1; అవ్య 2. ప్రశ్నార్థకము: రూ-ఏది, ఎటు-రూ-ఎటులు- ఎట్టు- ఎట్టులు- ఎట్లు- ఎటువలె, ఎట్టువోలె; వి. 8. ఎక్కడనున్నది. "నీకుఁ దాయదు మేదీ." భార. ఉద్యో. 4, ఆ: చూ, ఏది. 8.

ఏదు. దే. వి. 1. ముండ్లపంది: చూ, సూకరము; వై. స. క్రి. 2 = ఏధనమ్. పోషించు, పెంచు "రఘుకుమారు నేదిరిదాచుగ్." రామా. 8, ఆ 185: చూ, రక్షించు; 8 త్యజించు. "గీ. ఏదెనుజ్జగించి ననఁగవిడిచె ననెడిమాట కతిశయిల్లు." ఆం, భా. త్రి. సకర్మక. 180: చూ, విసర్జించు. అ. క్రి, 4. మచ్చెమాయు, చెడు. "శా. పెం, పేదంగూ్రరత కోర్వరాదు సిరినాశేలందు నేగాసివా, సోదైన్యంబులు వచ్చునాయురమునీ చుట్టాలకుంగావునన్." భార. ఉద్యో. 3, ఆ. 12 చూ, నశించు.

ఏదుడు దే. వి. విదుశ్ర: చూ, విశోచనము.

ఏదుపంది. దే వి. ముండ్లపంది చూ, సూకరము

ఏదువేఁట. దే. వి. ఒకరకమువేఁట. "ఎ, గీ. హెచ్చరిక మించి తెరవేఁట యేదువేఁట, గంటవేఁటయు మొదలుగాఁ గలుగువేఁట, లెన్ని గలవన్నియు ఘటించి యన్న లెంతయుఁ, దుగ్రిన్య గ భంజన క్రియోద్యక్తుఁడయ్యె." రామా. 2, ఆ. 29: చూ, వేఁట. 8.

ఏధ. సం. వి. ఆ స్త్రీ ధనాదిసమృద్ధి, నింపు: చూ, సమృద్ధి.

ఏధతుఁడు సం. వి అ పుం. 1. మనుజుఁడు: చూ, మనుష్యుఁడు; 2. వహ్ని, అగ్ని: చూ, నిప్పు. (విశ్వకోశము)

ఏధము. సం. వి. న్. 1. రూ- ఏధస్సు. వంటకట్టెయు: చూ, వంటచెఱకు; 2. రూ-ఏధస్సు. చిమురు: చూ, సమిధ.

ఏధస్సు. సం వి న్. న. —పై.—

ఏధితము సం విశే. (అ. ఆ. అ.) వృద్ధిపొందినది చూ, వృద్ధము. 2.

ఏధితుఁడు. సం. వి. అ. పుం. వృద్ధిచేయఁ బడ్డ వాఁడు.

ఏనము. సం. వి. స. న. 1. తప్పు: చూ, నేరము: 2. దోషము: చూ, పాపము; 3 దూఱు: చూ, నింద. 1. (రూ-ఏనస్సు)

ఏనస్సు. సం. వి. స. న —వై.—

ఏనాంసి. సం. వి. ఇ. న. బ. దోషములు: చూ, పాపము.

ఏనాదము. దే. వి. సముద్రతీరము: చూ, తీరము.

ఏనాది. దే. వి. 1.ఒకరకము కిరాతుఁడు,కోయ: చూ, వ్యాధుఁడు. 1; 2. దారిదొంగ: చూ, ముచ్చు. 1.

ఏనాళ్లు. దే. వి. బ. (ఏను + నాళ్లు.) 1. అయిదునాళ్ళు; 2. వివాహానంతరము విద్యుంతు లోకరికొకరు పంపెడుసారె. "ఏనాళ్ళు పంచిపెట్టుచున్నారు."

ఏని. సం. వి. ఈ. స్త్రీ. 1. అనేకవర్ణములుఁగల వస్తువు; దే. అవ్య. (1) పక్షాంతరమును దెలిపెడి. "అట్లయేని, ఇట్లయేని" (ఆపక్షముగా ఈపక్షమునని యర్థము.) "వ. వినవే వలతే వినుమేను నిక్కముగ,ల్గిన సవటంగలండె రణకేళి మార్గాన కొక్కఁడేనియుఁగా." భార. ఉద్యో 3, ఆ 30 (వినఁగావలతేని నీవు విన వలచు పక్షమునని యర్థము.) ఒండె,ఒండేని. (2) వికల్పమును దెలిపెడి, మాఱుదల. "హరి నేనబ్జజు నేని.": చూ, వికల్పము. 2; (3) బొత్తిగా అనుసర్థమును దెలిపెడి. "ఉ. ఒటరొకింత యేనియును బోధను చిత్తమునందు లేదునీ, మాటలఁబోవునే దురభిమానము రొక్కడుభూనుఁగాక" భార. ఉద్యో. 3, ఆ. 104; (ఏనియు అనినమాత్రమున దుత్తపత్రికృతకము కాదు ఏనిన్ - ఏన్ అనురూపములు ఉవర్ణమును నివర్ణమును లోపింపఁగా వైఃవి. "ఎండేని- ఎన్నఁడేని ఇత్యాదులయందలి యేని శబ్దము వాక్యాలంకారనిబద్ధము.ఎండేని=ఎందయినను, ఎన్నఁడేని= ఎన్నఁడయినను; కొన్ని చోట్ల వాక్యాలంకారముగ నుండును): చూ, అ. (3)

ఏనిక. వై. వి.= అనేకపః. ఏనుఁగు. "ఏనికగములోయసంగ." రుక్మి. 3, ఆ. 45; "తే. వినుము.....యాభగదత్తుండు సమరభుండు, గజముసెక్కి తానేనిక కయ్యమైన, నేర్పు వైరావణముమీఁది యింద్రుఁబోలి" భార. ఉద్యో. 4, ఆ. 232: చూ, హస్తి.

ఏనికతిండి. ద్వ.వి. ఏనుఁగుగొంగ."ఎ,గీ.కలలునేనికతిండి వార్యమును దొలంత,గాఁగఁదాసెక్కి." కళా. 3, ఆ. 62: చూ, సింహము. 1.

ఏనికదోమ. ద్వ. వి ఘోణి, తొండపుదోమ: చూ, మశకము 1.

ఏను. దే. స. 1. అరపది. (ఇందలి ఉకారము వికల్పముగ లోపించును. ఉదా.— ఏన్పర్వంబులు.): చూ, పంచకము; 2. నాశబ్దమునకు ప్రథమైకవచనము) "క. ఏఁగోరిచెలుఁవుడెననుఁదాఁ గావలెనంచువచ్చి" విజ. 3, ఆ చూ, రూ-నేను.

ఏనుఁగడుగు దే. వి. బ. (ఏనుఁగు + అడుగు.) చిత్రవర్ణ వస్త్రములలోనొకటి: చూ ,వస్త్రము.

ఏనుఁగు. వై వి. 1 = అనేకపః. ఏనిక: చూ, హస్తి; విశే. 2. పెద్దది. "ఏనుఁగుకలబంద, ఏనుఁగుకాలు, ఏనుఁగుతుమ్మ, ఏనుఁగుపల్లేరు, ఏనుఁగు జీలగ, ఏనుఁగు బీఱ, ఏనుఁగుగజ్జి." మొ: చూ, విపులము. పా. 3. (ఏనుఁగును గుఱించిన వర్ణన.) నిర్వ. 1. ఆ. 58; భాస్క. రా. బాల. 28; ఆము 2 ఆ. 24 కాశీ. 1, ఆ. 25. కృష్ణరాయవిజయము. 1, ఆ; వసు. 1, ఆ. 101; మట్చక్రవర్తి చరిత్రము. 1, ఆ 20; విజ. 1, ఆ. 74; చంద్రా. 1, ఆ. 28; కళా. 2, ఆ. 28; అని. 1, ఆ. 69;

పు. 1, ఆ; ఉ, రా. 1, ఆ. 67; ధర్మాం. 1, ఆ; "గీ. తద్దయును వేలుపుల కేలి దాడి కోడి, గుంపులనుగూడి పఱతెంచి కోర్కులలరఁ, గడలిడాఁగ వచ్చిన కొండగమియనంగఁ, గదిసితిరుగు నేనుంగు లగణ్యయంగు." రసి. 1, ఆ 34.

ఏనుఁగుకలబంద. ద్వ. వి. నారకుపయోగించెడి పెద్దకలబంద *: చూ, కలుబంద.

ఏనుఁగుకాలు. ద్వ. వి: చూ, బూరగాలు.

ఏనుఁగుకొమ్ముమెందలు. ద్వ. వి. గజదంతమూలము: చూ, కరీరిక.

ఏనుఁగుకొమ్ములు. ద్వ. వి. బ శాలిధాన్యము. హంస. 4. ఆ, 29: చూ, ధాన్యము.

ఏనుఁగుగొంగ. ద్వ. వి. సింగము: చూ, సింహము. 1.

ఏనుఁగుచెవిచేమ. ద్వ. వి. గజకర్ణి *: చూ, హస్తికర్ణి. (ప్రసవించిన స్త్రీలకు పొత్తికడుపున దీనిఆకులు ఆముదములో వెచ్చచేసికట్టిన మైలరక్తము జారీయగును.)

ఏనుఁగుచెవియూఁపు. ద్వ. వి. ఆస్ఫాలము: చూ, ఝులఝుల.

ఏనుఁగుజీలగ. ద్వ. వి. దీర్ఘకోశక: చూ, బొడ్డపిడుఁగు.

ఏనుఁగుతుమ్మి. ద్వ వి. ద్రోణపుష్పి *: చూ, తుమికి

ఏనుఁగునడక. అం. ఉత్తమస్త్రీ సామాన్యలక్షణములలో నొకటి: చూ, ఉత్తమస్త్రీ సామాన్యలక్షణములు.

ఏనుఁగుపల్లు. ద్వ. వి. గజదంతము: చూ, నాగదంతము.

ఏనుఁగుపాడి. జా. సమృద్ధి. ఏనుఁగు పాడి ఎక్కువ "ఇచ్చెనా యేనుఁగుపాడి యీడుగలరే రఘునాథనృపాల మౌళికిఁక." (విజయవిలాసము,)

ఏనుఁగుపిప్పలి మి. వి. గజపిప్పలి *: చూ, పిప్పలి. 1.

ఏనుఁగుఁబల్లేరు. ద్వ. వి. పెద్దపల్లేరు *: చూ, పల్లేరు.

ఏనుఁగుబీఱ. ద్వ. వి. మహాకోశాతకి *: చూ, బీఱ. 2.

ఏనుఁగుమోముసామి వై. వి. = అనేకప ముఖస్వామి, గజాననుఁడు: చూ, వినాయకుఁడు 1.

ఏనుఁగురాకాసిగొంగ. ద్వ. వి. గజాసురవైరి: చూ, శివుఁడు.

ఏనుఁగులక్ష్మణకవి పా. 18. శతాబ్ది. జాహ్నవీమహాత్మ్యము, భర్తృహరిసుభాషితము, రామేశ్వరమాహాత్మ్యము, రామవిలాసము మొ. వ్రాసెను.

ఏనుఁగులగొంగనూఁడు ద్వ. వి. సెరబము: చూ, శరభము 1.

ఏనుఁగులతిండి. ద్వ. వి. గండభేరుండము, ఇరుఁదలపులుఁగు, ఇరువాయిపక్కి: చూ, పక్షి.

ఏనుఁగులు. అం. చతురంగములలో నొకటి: చూ, చతురంగములు.

ఏనుఁగులు ఏనుఁగులు పోటుఁగలియుచుండఁగా నక్కపాటి కేవుఁడిగినట్లు. లో. గొప్పవారికే దిక్కు లేదు, నీవుఅనఁగా లెక్కయేమి అని భావము.

ఏనుఁగుసోరము. వై. వి.= అనేకపస్వర. నిషాదము. సప్తస్వరములలో నొకటి, అనేకపస్వరము. వీణయందును కంఠమునందును బుట్టుస్వరవిశేషము: చూ, స్వరము. 2.

ఏనుము. దే. వి: చూ, రూ-ఏఁనుము.

ఏనూఱు. దే. స. (ఏను + నూఱు.): (500.) అయిదునూఱులు, అయిదువందలు.

ఏనోనికురుంబము సం. వి. అ. న. పాపసమూహము: ఏనాఘము.

ఏనాఘము. సం. వి. అ. పుం. —వై.—

ఏను. వై. వి.=అపేక్షః: చూ, రూ-ఏనుఁగు.

ఏప్పింటుడాక్యుమెంటు. ఆం. ప్రాఁత దస్తావేజు. (30 సం॥ పైఁబడిన దస్తావేజునకు ఋజువు అక్కరలేదు.)

ఏప్యులయమెక్లిప్సు. ఆం. కంకణగ్రహణము

ఏపరి. దే. వి. బల్లికంటె రూపములయొక్క జంతువు, ఉడుము: చూ, తేలుమేపరి

ఏపరించు. దే. స. క్రి. అడదిడిపెట్టు. "ద్వి. ఏపరింపుమెఱ సన్నిట్లుమాయయ్య" హరిశ్చ. 2. భా 298. హరట, 1885 పాదము: చూ, మొఖపెట్టు.

ఏపరేటర్సు. ఆం. ఉపకరణములు.

ఏపాఱు. దే. అ. క్రి. (ఏపు+ఆఱు.) 1. అతిశయించు, ఉంపిల్లు: చూ, ముమ్మరించు; 2 ఏచు "క. తలవ్రియలైన నిష్ఠుర, కులిశములంబగిలి కూలుకులపర్వతముం, దలపించుచుఁ గురువృద్ధుం, డిలఁగూలెం బ్రతిబలంబు లేపాఱంగాన్." భార. ద్రోణ. 5 ఆ. 141: చూ, విజృంభించు.

ఏపి. దే. వి. 1. కుక్క. రూ- వేపి: చూ, శునకము; 2. పాలము *: చూ, పాలసారము.

ఏపు. దే. వి. 1. అతిశయము. "క. ఎల్లగణంబులుం గొలువ నేపునఁ బర్వతరాజపుత్రితో" వీర. 1, ఆ: చూ, హెచ్చు. 2; 2. ఎగసిపాటు: చూ, విజృంభణము; 3. వృద్ధి. కుసువ: చూ, తాకట్టు; 4. గర్వము. "సీ. గరువము...పాటసంబేపు నాగర్వమొప్పుచుండు." ఆం. భా. ప్ర. నాట్య. 158: చూ, హంకారము.

ఏపె. దే. స. ఏ. (ఏ+అప.) 1. రూ- ఏపెః చూ, ఏకె; 2. పాలము, సల్లనుద్ది *: చూ, పాలసారము. (దీనిజిగురును స్వరసమందురు. ఇది వీర్యస్తంభనచేయును.)

ఏప్రొద్దు. ద్వ. ద్రి. అనయము: చూ, మతిమతి.

ఏబరాసి. వై. వి.= ఏభ్యరాశి, అంబేవ: చూ, ఎంబన్న.

ఏబిడ. దే. స. ఏ. (ఏ+బిడ్డ.) రూ- ఏపె: చూ, ఏకె.

ఏభ్యరాశి. సం. వి. ఇ. పుం.=:చూ, ఏబరాసి.

ఏమఱిక. దే. వి పరాకు: చూ, ప్రమాదము.

ఏమఱించు. దే. అ. క్రి. 1. గూఢవర్తనముచేయు చూ, మఱుఁగు; ప్రే. 2. ఏమఱఁజేయు. "చ. లవణాసురు మాతులుఁడేమఱించి." కై. 6, ఆ. 168: ఏమఱు, ఏమఱుచు.

ఏమఱిల్లు. దే. అ. క్రి ఏమఱు. "సీ. పదబంధశిథిలతపాటిల్లఁగానీక రసోదంచముల యందు నేమఱిలక." కళా. 1, ఆ. 8: చూ, ప్రమాదించు.

ఏమఱు. దే. అ. క్రి 1. —వై.—; స. క్రి. 2. ప్రమాదపడు. "మంత్రిగోపనము నేమఱుటయు." కళా. 7, ఆ. 262; భార. భీ. 1, ఆ. 80: చూ ఏమఱించు. 2.

ఏమఱుచు. దే ప్రే. ఏమఱఁజేయు: చూ, ఏమఱించు. 2.

ఏమఱుపాటు. ద్వ. వి. 1. ఏమఱిక: చూ, ప్రమాదము; 2 అకస్మాత్తుగా. "గీ. అంతనొకనాఁడు ......విష్ణుచిత్తుఁ డేమఱుపాటు వెనుకఁగదిసి." పర. 4, ఆ: చూ, దబ్బాటు; 3. వంచనగా. "ఇట్లిగురుఁబోఁడుల నేమఱుపాటు చంపిరం, బేరుము బెంపునంగలదె." భో. 5. ఆ. 106

ఏమి. దే. స. ఏ. 1: చూ, రూ- ఎది. "క. ఏమికులంబున వాఁడో కో, నామం బెద్దియగునో కొ...... నేమెఱుఁగుదు." భార. విరా. 1, ఆ. 216; దే. అవ్య. 2: చూ, రూ-ఏమీ. ప్రశ్నమును దెలిపెడి. (హల్లు పరమగునపుడు కడపటను మివర్ణకమునకు వికల్పముగా లోపము) "శా. ఏలాయిందును సందుఁ జొచ్చెద

త్రనీశఖాత్రి యేతెన్నలున్, బాలుశాబా లక." హరి. పూ. 5, అ. 287; "శవము క్రియనుండెడిదే." భాగ. 9, స్కం. 408: చూ, ప్రశ్నము.

ఏమిచేసినసమకాలమువారు మెచ్చరు. లో. "వ. క్షితిపయివట్టిమాత్రికులు చిగిర్చి వసంతుడు దారసోప గుంభితపదవాస నన్నెరప మెచ్చక చంద్రుడు మిన్నునం బ్రసన్నతయును సౌకుమార్యముగనంబడ రాల్గరగంగ జేసె నేగతి రచియించిరేని సమకాలము వారలు మెచ్చరే గదా." (విజయవిలాసము.)

ఏమీ. దే. అవ్య. రూ- ఏమి: చూ, ప్రశ్నము.

ఏమె ద్వ స. ఏ. (ఏ + అమ.) రూ- ఏవె. ఏపూజ్యారాలు: చూ, ఏక.

ఏమ్యాదులు. పా. ఏమ్యాదులఇకారమునకు సంధి వైకల్పికము. ఉదా.—ఏమక్కడ - ఏమి- యక్కడ; ఏమి- మతి కిమష్టి -అది - అవి- ఇది- ఇవి- ఎది- ఎవి- ఏది- ఏమి- ప్రథమో త్తమపురుషలును ఏమ్యాదులు.

ఏయది. దే. స (ఏ + అది.) రూ- ఎయ్యది: చూ, రూ- ఎది.

ఏయు దే. స. క్రి. (బాణము) ప్రయోగించు చేయు. "గీ. వలుదనారసంబు వక్షంబుదూ ఱంగ, నేయుటయును." భార. కర్ణ. 2, అ. 881: చూ, ప్రయోగించు.

ఏరంగము. సం. వి. అ. పుం. ఒకానొక చేప: చూ, మత్స్యము. 1.

ఏరండతైలము. సం. వి అ. న.= ఆముదము: చూ, తైలము.

ఏరండపత్రిక. సం. వి. అ. స్త్రీ. ఏరండఫల *: చూ, నాగదంతి.

ఏరండపల్లి. గ్రా. కళింగమునకును. ఆంధ్రదేశము నకును మధ్యనున్న సముద్రప్రాంతము చిట్టడవులపాలనుండి కొత్తూరు, ఏరండపల్లి అను రాష్ట్రములక్రిందమారినవి. కళింగ. 268.పుటు; కలకత్తా విశ్వవిద్యాలయమునకు చెందిన ఆర్. డి. బండార్కరు పండితుడు సముద్ర గుప్తుని అలహాబాదు శాసనమున చెప్పబడిన కొత్తూరును, ఏరండపల్లెయును దక్షిణగంజాము లో సముద్రతీరమున నున్నవని చెప్పుచున్నాడు. కళింగ. 265 పుటు; ఏరండపల్లి నేలిన వాడు దమనుడు." కళింగ. 463. పొరటు.

ఏరండఫల సం. వి. అ. స్త్రీ: చూ, ఏరండ పత్రిక*.

ఏరండబీజములు. సం. వి. అ. న. బ: చూ, ఆము దము. 2.

ఏరండము. సం. వి. అ. పుం. = ఆముదము *: చూ. వ్యడంబకము.

ఏరక. సం వి. అ. స్త్రీ. 1. గొడ్డి: చూ, మేవము. 1; 2. గుండ్రమూలాతృణము: చూ, తృణము. 1.

ఏరకము. సం. వి. అ. పుం. పొట్టేలు: చూ, మేషము. 1

ఏరవకడ. దే వి. డావరడంగి *: చూ, దేవ తాళము.

ఏరలు. దే. వి. రూ- ఏరాలు. "ఆ. ఎసగుతో డికోడ లేరాలు సవతియే, రలుగా సపత్ని కలరు." ఆం, ప. వర. 58: చూ, సవతి.

ఏరాది. దే. వి. ఉత్తమాశ్వసంతతియైన గుఱ్ఱము. "ఎ. గీ అచటనున్న యుత్తమాశ్వములకు నే రాదిశేఖర్ధ భుని తురంగము." చంద్రా. 1, అ. 48: చూ, హయము.

ఏరాలు. దే. వి. (ఎరవు + ఆలు.) సపత్ని, రూ- ఏరలు. "సీ. ఏరాలిపట్టి బిట్టెత్తిచెక్కిలినొక్కఁ గఱచి వాఁడేడ్చినఁ గోఁకిలించు." పాండు. 3, అ. 63: చూ, సవతి.

ఏరాళము. వై. వి. = హేరాళము. అధికము: చూ, హేరాళము; 2. అసంఖ్యము, బహు

శము, చాల. "క. ఓరాజవదనయచటన, నీరాజనమబ్జనాభునికి నీనుచాన్న, శేరాశము హరివల్లభ, లారామలఁగొల్వవలయు నయకాముకుఁడా." పాండు. 2, ఆ. 125: చూ, విస్తారము. 1.

ఏరి. దే. వి. బః చూ, ఏఁడి.

ఏరీ దే. వి. బ. రూ —పై.—

ఏరికల్. ఆం. కర్ణిక. అలిందము (ఆరికల్.)

ఏరితకోల. ద్వ. వి. నాఁగటిమేడి కోల: చూ, లాంగలము.

ఏరియల్ రూట్సు. ఆం. గాలివేళ్లు. ఊడలు (గాలిలోనుండి నీటియావిరిని పీల్చికొనును.)

ఏరియల్ వార్ ఫేర్. ఆం. మావినయుద్ధము, ఆకాశయుద్ధము.

ఏరియా. ఆం. వైశాల్యము, క్షేత్రఫలము, విస్తీర్ణము.

ఏరియేషన్. ఆం. వాయుప్రచారము.

ఏరు. దే. వి. 1. తలనొప్పి. "వనోరను గొందఁదలయేరు వొడమ." చంద్ర: చూ, శిరోభారము; 2. గోకిలము, ఎద్దులనుగట్టి దున్నుటకు సిద్ధపఱచిన నాఁగలి. "నేఁడేరువోపిన నీకుఁ జోళ సమరేంద్రనాసువిూ." పర. 5, ఆ: చూ, లాంగలము.

ఏరుగడము. దే. వి. విప్ప, ఏరుగు: చూ, మలము. 1.

ఏరుగలప. దే. వి. హలోపకరణము: చూ, ఐరగట్టు.

ఏరుగు. దే. వి. 1: చూ, ఏరుగడము; అ. క్రి. 2: చూ, విష్ఠించు

ఏరునేల. దే. వి. భూపరిమాణవిశేషము. "సీ. ఏరునేలకొలఁది నెడనెడవిడియుచు." భార. అశ్వ. 3. ఆ. 158; బస. 2. ఆ. 47 పుట.

ఏరుపడు. ద్వ. అ. క్రి. 1. రూ- ఏర్పడు. తేటపడు: చూ, విశదమగు; 2. రూ- ఏర్పడు, నిర్ణయింపఁబడు: చూ, పొలుపోవు; 3. రూ- ఏర్పడు, బయలుపడు: చూ, వెలువడు; 4. రూ- ఏర్పడు. అడరు: చూ, వర్ధిల్లు; 5. రూ- ఏర్పడు. ఖేదపడు. "ఎ, గీ. ఏరుపడి నాల్గుపోఁ జూలై రొప్పుడెప్పు,డురుదురంబనుచున్న వానరులఁ జూచి." రామా. 3. ఆ. 96: చూ, వేఁగుపడు; 6. రూ-ఏర్పడు. ఒనగూడు: చూ, సిద్ధించు.

ఏరుపరుపు. ద్వ. వి. వంటచేయఁబోవు పదార్థములయందలి రాళ్ళు మొ. నేఱిబాగుచేసిబియ్యము మున్నగునవి: చూ, రూ- ఏర్పరుపు.

ఏరుపాటు. ద్వ. వి. 1. రూ- ఏర్పాటు, నిబద్ధి: చూ, సత్యము. 1; 2 రూ-ఏర్పాటు, కట్టడి: చూ, నియమము; 3. రూ- ఏర్పాటు, వయినము: చూ. వివరము.

ఏరుపిడక. దే. వి. రూ- ఏఱుపిడక, కరీషము నేలఁబడి ఎండి యేఱఁబడెడు పేఁడకడి: చూ, పిడక.

ఏరులమగఁడు. ద్వ. వి. ఏటిఱేఁడు, కడలి: చూ, సముద్రము.

ఏరువాక. ద్వ. వి. కృషియొక్క ప్రారంభము. కృషి భూమిని ప్రవేశించుటకు తిథి వారనక్షత్రములు.— అనూ, హ, చి, స్వా, రో, ధ, మ, అశ్వి, ఉఫ, ఉభా, ఉషా, రే, మూ - ఈ 18 నక్షత్రములును సోమ బుధ గురు శుక్రవారంబులును కృషిప్రారంభమునకు శుభకరములనియు - సోమవారము మధ్యమమనియు - రిక్తతిథులును - దగ్ధతిథులును - ప్రతిపత్తును - అమావాస్యయు - క్రూరోక్తమైన అవమయు వైధృతివ్యాఘాత వ్యతీపాతనామ యోగములును భద్రకరణమును వీనింబరిత్యజించి తక్కినదినములు కృషికియోగ్యములనఁబడును.

ఏరోన్యాటిక్సు. ఆం. వైమానికశాస్త్రము. ఆకాశయానశాస్త్రము.

ఏరోప్లేను. ఆం. (ఆకాశ) విమానము.

ఏరోపాయింటు. ఆం. బాణాగ్రము.

ఏర్చు. దే. అ. క్రి. 1. తలకొచ్చు. "గీ. తపము గావించు వారిఁ, గనినఁదలయేర్చుఁ గాదె యాఖండలునకు." పాండు. 5, ఆ: చూ, తల కొచ్చు; స క్రి. 2. ఏర్పఱచు, అచ్చుకట్టు "సీ. ఆఁకలిగొనునప్పు డబ్బునాళములలో నూటికొక్కటియేర్చి నోటికొసఁగు." శుక. 1, ఆ. 307: చూ, సృజించు; 3. చేకూఁ బఱచు "క. కయ్యమున కొయితమై, పెం పేర్చి వేగనిపటికిఁ, జీమదెమ్మని భార్గవుండు సంరంభమునన్." భార. ఉద్యో 4, ఆ. 310: చూ, సవరించు; 4. కాల్చు. "గీ. బిల ముసొచ్చితిమేని సందెలుక చేంపు, నింద యుండితిమేని దానేర్చునగ్ని, యెలుకచేఁ జిచ్చుకంటె నీజ్వాలశిఖలఁ. గ్రాఁగి పుణ్యలోకంబులఁ గాంతుమేము." భాగ. ఆది. 8, ఆ. 308: చూ, దహించు.

ఏర్పడు. ద్వా. అ. క్రి: చూ, రూ- ఏరుపడు. (విశదమగు — "ఆగా నేర్పడనాడుఁ జెప్ప వలయు." భార ద్రో. 5, ఆ. నిర్ణయింపఁబడు.— "క్షత్రియుఁడు రాజుగా నేర్పడును."; బయలుపడు.— "వ. ఇల్వలుండును మునివరుశక్తికి భయంపడి...... వంచన యేర్పడకుండఁ గృతప్రణాముండై." భార. ఆర 2, ఆ 346; వర్ధిల్లు.— "దానికి అంగములేర్పడ్డవి."; భేదపడు.— "గీ. బాలుని మ్మాఁడు నొకచోట మేళవించి, యుండు నొకి కాక యేర్పడి యుండునొక్కొ." పాండు. 1, ఆ. 193.)

ఏర్పరుపు. ద్వా. వి: చూ, రూ- ఏరుపరుపు.

ఏర్పఱచు. ద్వా. అ. క్రి. అచ్చుకట్టు: చూ, సృజించు.

ఏర్పాటు. ద్వా. వి: చూ, రూ- ఏరుపాటు. (నియమము.— "సంధిబృందముల కేర్పాటొప్పఁగా." పాంచా. 1, ఆ. 25; వివరము.— "శా. ఎట్టెట్టూ వినమైతిమింకనొక మారేర్పాటుగాఁ జెప్పుమా." కాశీ. 7, ఆ. 107.)

ఏర్పిడ . దే. వి: చూ, రూ- ఏరుపిడక.

ఏర్పు. దే. వి. మంట: చూ, నిప్పు.

ఏర్వారువు. సం. వి. ఉ. పుం. 1. ఇర్వారువు*: చూ, దోస; 2. ఒకరకము ఎండ్రకాయ: చూ, పీత.

ఏఱు. దే. వి. 1. వాఁక: చూ, నది; స. క్రి. 2. క్రిందనుండు వస్తువుల నొకటొకటిగా యెత్తు. "ఎ. గీ. తృణధాన్యమల్ప, మేతి కొని వత్తురాఁకలి తీఱకుండ." భార. అశ్వ. 4, ఆ. 220: చూ, ఎత్తు.

ఏఱుజాజి. ద్వా. వి. ఆరె*: చూ, ధాత.

ఏఱునుగ్గులు. ద్వా. వి. ఏరుపిడక: చూ, పిడక.

ఏఱుపిడక. ద్వా. వి: చూ, రూ- ఏరుపిడక.

ఏఱుపుచ్చ. దే. వి. అమృతపత్రము, నెమిలడుగు*: చూ, పూతికరజము.

ఏఱుమద్ది. దే. వి. నదీసర్జము*: చూ, మద్ది.

ఏఱుమల్లియ. ద్వా. వి. వాసంతి: చూ, యూథిక. 1. (రూ-ఏఱుమల్లె.)

ఏఱువ. దే. వి. విలాతి: చూ, దేశము.

ఏఱువంగ. ద్వా. వి. గండీరము, అమ్లగంధకృత్తు: చూ, వంగ.

ఏఱువావిలి. ద్వా. వి: చూ, సప్తల*.

ఏఱ్పిడక. దే. వి: చూ, రూ- ఏఱుపిడక.

ఏల. 1. సం. వి. ఆ. స్త్రీ.=ఏలకి. పేరేలకి*: చూ, పత్రిల; దే. అవ్య. (1) రూ- ఏలా, ఎందులకు: చూ, యత్రి. 1; వై. వి. (2)= హేలా. ఒకానొక రాగము. దీనినే ఏలేఱుం

దురు. (కోలంక, వీరవరము, పీఠికాపురప్రాంతముల కిది ప్రాణాధారము. (ఏలామహాముని తపస్సుచేసిన స్థానమున పుట్టినదియగుటచేత దీనికి ఏలేఱు అనియు, అచ్చటి గ్రామము నకు ఏలేశ్వరమనియు పేళ్లు కలిగెనని చెప్పుదురు.): చూ, నది.

ఏలకి. వై. వి =ఏలా. పేరేలకి *: (దీనిభేదము:- చిట్టేలకి.)

ఏలకికాయ. ద్వ. వి. 1. ఒకరకము భక్ష్యము. "వ. ఇడ్డెనలు తేనెతోలలు బుడుకులు నేలకి కాయలు." హంస. 1, అ. 105: చూ, భక్ష్యము; 2. ఏలకిపండు (అర-ఏలక్కాయ్, అం-కార్డమమ్స్.): ఏలకిపండు; (సం. ప.):-ఏలాఫలము.

ఏలకిపండు. ద్వ. వి: చూ, ఏలకికాయ. 2.

ఏలపాట. ద్వ. వి. 1. శృంగారపుఁబాట, బ- ఏలలు: చూ, స్వరము. 2; 2. ఒకరకము బాలక్రీడ. "ఎ, గీ. ఏలపాటలు సరిబేసు లీల కూఁతలు." వి, పు. 7, అ. 202: చూ, బాలక్రీడ.

ఏలబిలుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు; చూ, శ్రీదుఁడు.

ఏలము. వై. వి. 1. కల్లుగీచువాఁడు ఆతోఁపునందు వేసికొనెడు గుడిసె, రూ-ఏలాము: చూ, గృహము, 1; హిం. వి 2. సర్కారువారుగాని, వర్తకులుగాని చరస్థిరాస్తులను పాటఁబెట్టి పాటపైపాటరాఁబట్టి అమ్ముట లోనగు రీతికవిధము, రూ-ఏలాము: చూ, వేలము. (సేల్.) (మఱియు నేర్ప్రాక్లమే వన్= ఏలపుయిస్తిహారు-ఏలపు ప్రచురణము మున్నగునవి కలవు.)

ఏలముపట్టు. ద్వ. వి. ఊఁత. "చ. చిలుకలు కమ్మఁదెమ్మెరలు పీతమయూఖుఁడు దేఁటు బాధిగా, గలనవిల్తు సాధనని కాయము వేలముపట్టు." పాండు. 5, అ. 179: చూ, ప్రాపు. 2.

ఏలలు. దే. వి. బ: చూ, ఏలపాట. 1. "ఏలలు పాడుచు" అచ్చ. యు, కాం. 90.

ఏలవాలుకము. సం. వి. అ. న. నూఁగుదోస, రూ-ఏలావాలుకము *: చూ, దోస.

ఏలా. దే అవ్య: చూ, రూ-ఏల (1)

ఏలాటి. దే విశ: ఎటువంటి, ఎట్టి, ఎట్టు.

ఏలాది. అం చూర్ణములు పదుమూఁడింటిలో నొకటి: చూ, చూర్ణములు.

ఏలాపత్త్రము. సం. వి. అ. న. అగ్నిమంథని *: చూ, వైజయంతి. 4.

ఏలాపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. 1. కౌరేలకి *: చూ, సన్నరాష్ట్రము; 2. కాంగ్రెస్స్టీ: చూ, పిరంగిచెక్క.

ఏలాపుత్త్రము. సం. వి. అ. పుం ఏలాపుత్త్రుఁడను నాగము: చూ, సర్పము

ఏలాఫలము. సం. వి అ. న: చూ, ఏలకికాయ.

ఏలాము. వై. వి. 1: చూ, రూ-ఏలము. 1; హిం. వి.2. చూ, రూ-ఏలము 2.

ఏలావాలుకము. సం. వి. అ. న. ఐలేయము *: చూ, రూ-ఏలవాలుకము

ఏలి. సం వి ఈ. స్త్రీ 1. చీలమండ బుడిపెలక్రింద మడిమలమీఁదు; దే విశ. (1) మనుష్యకృతము "సీ. నీకువారి చిత్తము భంగి వాఁడెయుంగుఁ, బాలుపంపని యీక యేలిమాటలన మమ్మలుకదీర్చెదరు" భార. ఉద్యో. 3, అ. 9; "ఏలిసింగము." చంద్రాం 2, అ: చూ, కృత్రిమము.

ఏలిక. దే. వి. 1. క్షత్రియుఁడు: చూ, రాజు. 1; 2. అధిపతి: చూ, ప్రభువు. 2; 3. గొల్లు: చూ, మేషము. 1.

ఏలికసాని. ద్వ. వి. పట్టపుదేవి: చూ, రాజ్ఞి.

ఏలికిరాజనములు. ద్వి. వి. బ. ఒకరకమువడ్లు; చూ, ధాన్యము.

ఏలిదము. వై. వి. 1.=హేలిత. రూ-ఎల్లిదము, తిరస్కారము: "క. వాలఁడని తలఁచిరిపునొ, నేలిదమునఁగలసి యునికియెంతయు వలదు, తీక్ష్ణాలసలక్షణమింపక, చాలదె కాల్పంగ నుగ్రశైలాటువులన్." భార. ఆది 6, ఆ.117: చూ, వహేలనము; విశే. 2=హేలిత, రూ-ఎల్లిదము, చులుకనిది: చూ, వహేలనము.

ఏలినవాఁడు దే.వి. ఒడయఁడు: చూ. ప్రభువు.2.

ఏలిక. సం. వి. ఆ. స్త్రీ చిన్నఏలకులు, సూక్ష్మైల: చూ, పత్రిల.

ఏలు. దే.స క్రి. 1. పాలించు: చూ, రక్షించు; 2 పరిగ్రహించు, ప్రియముతో పుచ్చుకొను, పొందు. "క. అనిమిషోత్కర్షంబున, మనమలరఁగఁబల్కె మత్స్యమనుజాధీశుం, డనిలసుతు నేలెవాతఁడుఁ, దనమనమున నాఱడిల్లెఁ దదవసరమునన్." భార విరా 1, ఆ 226: చూ, ప్రాపించు.

ఏలుకొను. దే స. క్రి. —పై.—.

ఏలుకోటి వి. వి. ఏలుఁబడికిలోఁబడు జనుల సంఖ్య

ఏలుపు. దే. వి: చూ, రూ-ఏడుపు

ఏలుబడి. దే. వి రూ-ఎల్బడి: చూ, రక్షణము. (రూ-ఏల్బడి)

ఏలూరు. పా. వర్ణన."సీ. బహురత్నవిరచిత ప్రాసాదములచేత రమణీయమగు గోపురములచేత, యిందిరాకర దివ్యమందిరంబులచేత సుకరకప్రోతపాలికలచేత, తపనీయమయ దేవతాధామములచేత పటువజ్రసోపానపటలిచేత, ధర్మశైలోన్నతప్రాకారములచేత దివిజేంద్ర నీలవేదికలచేత. గీ. విమలపద్మాకరోద్యాన సమితిచేత, గంధగజవాజిధేను సంఘములచేత, ధరణి సురముఖ్య సజ్జనోత్తములచేత, ధన్యగతిఁబొల్చు నేలూరిపట్టణంబు." శివలీలావిలాసము. 1, ఆ 68. ప.

ఏల్బడి దే వి: చూ, రూ-ఏలుబడి.

ఏవ. దే. అవ్య. 1. ఇదేననుట, చూపుటను తెలిపెడి: చూ, ఏ. 12; 2. అవమానము; 3. చెంపుట, 4. పాటి: వై. వి. (1)=హేయ, ఏవగింపు: చూ, నింద. 1; (2) అవధానము: చూ, హెచ్చరిక; (3)=హేయ, అసహ్యము. "ఉ. మున్నుగొంటినే, పన్నసదండ యొక్కమగవాఁడిడ నేను దెలుంగురాయఁడన్." ఆము. పీఠిక. 1, ఆ. 14: చూ, రోఁత. 2; విశే. (4)=హేయ, రోఁతయైనది, రూ-ఏవము: చూ, రోఁత. 2.

ఏవమ్. దే.అవ్య. 1. పోలిక; చూ, సమానము. 2; 2. ఈప్రకారమనుట, ఏవకారార్థకము: చూ, అపి. 8; 3. అంగీకారార్థకము చూ, సమ్మతిము. 1; 4. తెఱఁగు: చూ, విధము. 1; 5. నిబద్ధి; చూ, సత్యము. 1; 6. ప్రకృతమును పరామర్శించుట; 7. ఉపదేశము; చూ, హితవచనము.

ఏవకాఁడు. దే. విశే. 1. అసహ్యుఁడు: చూ, రోఁతకాఁడు; 2. ఓర్వలేనితనముకలవాఁడు, ఈర్ష్యాళువు: చూ, నూడుకోఁడు.

ఏవగించు. దే. అ క్రి. 1. అసహ్యించు. "గీ. మది నేవగించి." భార. అను. 1, ఆ. 55: చూ, రోఁతపడు; స. క్రి. 2. దూఱు. "గీ. పొగ మెచ్చితినో బాఁపనయ్య నిన్నుఁ, ... హీనకులుఁడని యితఁడు నన్నేవగించి, పలికె." హరిశ్చ. 4, ఆ. 229: చూ, నిందించు: 3. త్యజించు. "మ. అరిగాఁబంచను మేవగించినవలాలవ్యేళ హిందోళవై, ఖరినూపుర్." వసు. 1, ఆ. 130: చూ, విసర్జించు.

ఏవగింపు దే. వి. దూఱు: చూ, నింద. 1.

ఏవపడు. ద్వి. అ. క్రి. అసహ్యించు. "గీ. కల్పి వంబు గోళకృమ్యాత్రిముల కేవపకుటు." భార. అను. 3, ఆ. 32: చూ, రోఁతపడు.

ఏవము. దే. వి. 1. రూ-ఏవ. అసహ్యము: చూ, రోఁత. 2; 2. దూషా. అం, భా. ప్రి. వాక్య 115: చూ, నింద. 1.

ఏవరేజి. ఆం. సరాసరి; అసమరాశులకు సమ ప్రతినిధి; ఓసరి; సగటు; దామాషా.

ఏవరేజి వెలాసిటీ. ఆం. సగటువేగము; దామాషా వడి.

ఏవల. దే. వి. (ఏ + వలను.), చూ, రూ-ఎవ్వల.

ఏవాఁడు. దే. స. చూ, రూ-ఎవ్వఁడు.

ఏవార్థకములు. పా. ఎ, ఏ, అ, పో, ఏవే, అయ్యోవే.

ఏవురు. దే. స. రూ-ఏగురు. (ఏనునకు మహన్మహత్వార్థకరూపము) చూ, రూ-ఐదుగురు.

ఏషణము. సం. వి. అ. పుం. 1. (లోహమయమైన) బాణము: చూ, బాణము. 1; 2. కోరిక: చూ, వాంఛ.

ఏషణి. సం. వి. ఈ. స్త్రీ. 1. నారాచాకృతియైన యగసాలెవాని త్రాసు: చూ, అరాచి; 2. పుంటికంటఁ జొప్పించెడుశలాక (లేక) బంగారుపనివాని చీరణము: చూ, శలాక.

ఏష్యము. సం. విశే. (అ. ఆ. అ.) 1. రాఁగలది; 2. (పంచాంగములో) మఱునాఁడు మిగిలిన తిథి లోనగునది.

ఏస. దే. వి. 1. ఏపు: చూ, విజృంభణము; విశే. 2. రూ-ఏచే. పామరులమాట. "ఏస మాటు": చూ, గ్రామ్యము. 4: 3. రూ-ఏచే. వక్రము. "వ. ఓసిరియేనగాఁదీసి తడ బిండ్లనేసి కొ)వ్వఁగూసిడాసి." వసు. 2, ఆ. 11; చూ, వంకర.

ఏసరు. దే. అ. క్రి. అతిశయించు. "అలపోతే సరేఁగె." పాండురం. 4 ఆ. 39: చూ, ముష్కరించు.

ఏసరేఁగు. దే. అ. క్రి: చూ, రూ-ఎసరేఁగు. "గీ. ఇవ్వుడమితాగ్రహంబున నేసరేఁగి." పర. 2, ఆ.

ఏసి. దే. అవ్య. 1. పరిమాణార్థకము, కొలఁదిని దెలిపెడి. "ఇంతలేసివారలు." అంత, ఎసు; 2 చొప్పున. "రెండేసి-మూఁడేసి.": చూ, వంతున

ఏసుక్రీస్తుస్తుతి. పా. వర్ణన. "సీ. వందారు బృందజీవనరాశిపూర్ణాబ్జ శంకాకళింగ భుజంగసకుల, భూరిసంసారకాంతారశాతకుఠార కామమోహవికార ఘనసమీర, దారిద్ర్యదుఃఖాంధకార బాలపతంగ నరపాపతూలగణస్ఫులింగ, సురుచిరకళ్యాణ సుగుణరత్నకదంబ మరియాజఠర శుక్తిమౌక్తికంబ. తే. యగణిత జ్ఞాన కరుణానయప్రభావ, ధన్యసువమాల తావాల పరమపురుష, (యనుచు నిష్ఠాగరిష్ఠత నభినుతించి, తల్లిమరియాంబ నీక్షించి యుల్లసిలుమ.), ఉ. ఈతఁడు దివ్యగాత్రుఁడు సమిద్ధబలుండు సులక్షణాఢ్యుఁడా, నీతికళాదయాన యుండ నింద్యచరిత్రుఁడు భక్తపూజ్యుఁడు, ర్వీతలమున్ త్యపాపముభరింపఁ ద్వదీయ పిచండశుక్తి ము, క్తాతిలకంబు నాఁబొడమెఁగా సుతుఁడై జగదేకమాతృకా."

ఏసె. దే. వి. 1. నార, పొత్తి; చూ, వల్కలము; 2. గడ్డి లోనగువాని పరక, పొరక: చూ, పోఁచే.

ఏహ్యము. సం. విశే. (అ. ఆ. అ.) అసహ్యము: చూ, రోఁత. 2. (వాడుక.)

ఐ.

ఐ ఒక యక్షరము. ఆంధ్రభాషకు వర్ణంబులు లేఁబదియాఱు. అందు అచ్చులు పందొమ్మిది. ఆ అచ్చులలోనిది పదునాఁడవ యక్షరము; తెనుఁగునకు వర్ణములు ముప్పదియేడు. అందు అచ్చులు పదునాలుగు. ఆ అచ్చులలోనిది తొమ్మిదవ యక్షరము; సంస్కృతమునకు వర్ణంబులేఁబది. అందు అచ్చులు పదునాఱు. ఆ అచ్చులలోనిది పండ్రెండవ యక్షరము; సం. అవ్య. 1. స్మృత్యర్థకము, ఆకళింపును దెలుపును· చూ, ఆకళింపు; 2. పిలుచుటను దెలుపును: చూ, సంబోధనము; ౩. ఐ పుం. (ఐకారాంతః పుంసి:- ఐః- ఆయౌ- ఆయః.) 3. దిక్కు: చూ, వాంఛ; 4. హస్తము: చూ, హస్తము; 5 ముక్కంటి; చూ, శివుఁడు; 6. కొండకోన: చూ, శిఖరము. 1, 7. వర్మము: చూ, తోలు 1; పా 9. "ఐ ఔ" లకు వక్రతమములని పేరు, 10. వృద్ధులు·- ఐ-ఔ-ఆర్; 11. ఏచ్చులు:- ఏ-ఓ-ఐ-ఔ; 12. అచ్చులు - అ-ఇ-ఉ-ఋ-ౡ-ఏ-ఓ-ఐ-ఔ; 13 కంఠతాలువుల·బుట్టినవి:—ఏ- ఐ.

ఐంగుదము. సం వి. అ న. రూ-ఇంగుదము: చూ, గారపండు.

ఐందవము. సం. విణ (అ. ఆ. అ.) ఇందు సంబంధమైనది (ఇందుఁడు=చంద్రుఁడు)

ఐందవి. సం వి. ఈ. స్త్రీ పలుకుఁజెలి: చూ, సరస్వతి 1

ఐంద్రజాలికము. పా. (లేనిది ఉన్నట్టును, ఉన్నదిలేనట్టును, చూచువారికన్నులకు భ్రమ కల్పించునది.) అవాంతరములు మహేంద్రజాలము, గజకర్ణము, గోకర్ణము, గారడి, కనుకట్టు, హస్తలాఘువాదులు: చూ, ఉపవిద్యలు.

ఐంద్రజాలికుఁడు. సం. వి. అ. పుం: చూ, ఇంద్రజాలికుఁడు.

ఐంద్రము. సం. వి అ. పుం. 1. ఒకానొక పంచాంగయోగము, విష్కంభాదియోగములిరువదేడింటిలో నొకటి: చూ, యోగములు. 3; 2. ద్రోణకాకము, మాలకాకి చూ, వాయసము. 1; విణ. 3 ఇంద్రునిసంబంధమైనది; 4. ఇంద్రదేవతాకమైన మంత్రము: చూ, మంత్రము 1.

ఐంద్రలుప్తకుఁడు. సం. వి. అ. పుం: చూ, ఇంద్రలుప్తకుఁడు.

ఐంద్రాగ్నేయి. సం వి. ఈ. స్త్రీ. 1. విశాఖ: చూ, నక్షత్రము. 1; 2 ఇంద్రాగ్ని సంబంధమైన పురోడాశము: చూ, పురోడాశము.

ఐంద్రాణికము. సం. వి. అ న. ఒకానొక రతిబంధము చూ, రతిబంధము

ఐంద్రాస్త్రము అం. అస్త్రములు డేఁబదియాఁరింటిలో నొకటి: చూ. అస్త్రములు (ఐంద్రాస్త్రము=వజ్రాస్త్రము.)

ఐంద్రి సం. వి. ఈ. స్త్రీ 1. ఇంద్రాణి: చూ, శచి; 2 జ్యేష్ఠానక్షత్రము: చూ, నక్షత్రము 1; 3. మలయమ్మ గౌరి: చూ, పార్వతి. 1; 4: చూ, అదృష్టము. 1; 5. ఇంద్రవారుణి*: చూ, పెద్దపాపర; 6. ఏలకి *: చూ, ఏలకి; 7. తూరుపు· చూ, ప్రాచి. 1, విణ. 8. ఇంద్రుఁడు దేవతగాఁగలది.

ఐంద్రియకము. సం విణ. (అ. ఆ. అ.) చక్షురాదీంద్రియ గోచరమైనది· చూ, వెల్లడి.

ఐంద్రుఁడు. సం. వి. అ. పుం. 1. ఇంద్రపుత్రుఁడు: చూ, జయంతుఁడు; 2. కిరీటి, పాండురాజుకొడుకు: చూ, విజయుఁడు. 1; 3. కాకాసురుఁడను రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

ఐకకంఠ్యము సం. వి. అ. నః చూ, ఏకకంఠత్వము.

ఐకకంఠ్యముగా. పా. (యూనానిమస్) సర్వసమ్మతముగా, ఏకకంఠత్వముగా.

ఐకద్యము. సం అవ్య ఒకప్పుడు: చూ, కదాచిత్.

ఐకధ్యము సం. అవ్య. ఒక విధముగాను.

ఐకమత్యము సం. వి. అ. న చూ, ఐకకంఠ్యము.

ఐకాగారికుఁడు. సం వి. అ. పుం తస్కరుఁడు, దొంగ: చూ. ముచ్చు. 1.

ఐకాగ్ర్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) ఒకవిషయమునందే మనస్సునిలిపినవాఁడు: చూ, స్థిరచిత్తుఁడు

ఐకాహికము. సం. వి. అ. న. ఒకదినమునఁ బుట్టినది: చూ, ఏకాహభవము.

ఐక్యము. సం వి. అ. న. 1. మైత్రి, ఒరిమ భీ. 5. ఆ. 48: చూ; స్నేహము 1; 2. లెక్క కలియఁగూడడము.(టోటల్): చూ, వెరసి.1; 3. కొండకొన: చూ, శిఖరము. 1. 4. చర్మము: చూ, తోలు. 1; 5. హస్తము: చూ, హస్తము.

ఐక్షవధనువు. పా. చెఱకువిల్లు, మన్మథధనస్సులో మొదటివిల్లు: చూ, మన్మథబాణములు.

ఐక్షవము సం. వి. అ. న ఇక్షుసంబంధము.

ఐక్షురము. సం. వి. అ న. చెఱకురసమువలనఁ జేసిన తేనె: చూ, మధువు 5

ఐక్ష్వాకుఁడు. సం. వి. అ. పుం.ఇక్ష్వాకుకులమునఁ బుట్టినవాఁడు, శ్రీరాముఁడు: చూ, రాముఁడు.

ఐటుము. ఆం. పద్దు, అంశము.

ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్టు. ఆం. నిరూపణ పత్రము, ఆనవాలుచీటి.

ఐడెంటిఫికేషన్ పెరేడ్. ఆం నిరూపణార్థ ప్రదర్శనము.

ఐడెంటిఫైసర్టిఫికెట్టు. ఆం. గుఱుతుపత్రము.

ఐడెంటిటి. ఆం. అభిన్నత, ఐక్యత, తాదాత్మ్యము, సరూపత.

ఐణము. సం. విశే. (అ. ఆ. అ) 1. ఏణము (ఇఱ్ఱి)యొక్క తోలు మాంసము మొదలైనది; ఆం. 2 వ్యాకరణబంధములు 21:—అదూషితములు 10, భావదూషితములు 11. (ఐణము భావదూషితములు పదునొకటింటిలోనొకటి.): చూ, వ్యాకరణబంధములు.

ఐణాసనము ఆం. ఆసనములు ముప్పదింటిలోనొకటి: చూ, ఆసనములు.

ఐణేయము. సం. విశే. (అ. ఆ అ.) ఏణియొక్క తోలు మాంసము మొదలైనది (ఏణి=లేడి); 2. ఒకానొక రతిబంధము: చూ, రతిబంధము.

ఐతరేయబ్రాహ్మణము. శా. (మ. రా. శ్రీ. గిడుగు వేంకటశీతాపతి పంతులుగారు బి. యె , ఎల్. టి) ఐతరేయబ్రాహ్మణములో "ఏతే ఆంధ్రాః పుండ్రాః శబరాః పులిందాః మూతిబాః ఇత్యుదంత్యాబహవో భవంతి వైశ్వామిత్రాదస్యూనామ్ భూయిష్ఠాః" అని యున్నది. ఆంధ్రులు, పులిందులు మొదలైన వారితో సమముగా శబరులను పేర్కొన్నారు. కళింగ 893 పారటు, 41 పారటులు.

ఐతరేయము. ఆం, ఉపనిషత్తులు పదింటిలోనొకటి: చూ, ఉపనిషత్తులు

ఐతి. దే. విశే. రూ—అయితి: చూ, శక్యము

ఐతిహాసికమండలి. శా. ప్రాచీనాంధ్ర గ్రంథముల వ్రాఁతప్రతులు ఆధారముగాఁ జేసికొని పక్షపాతములేకుండ తత్త్వజిజ్ఞాసతో సవిమర్శగా సంప్రతించి పాఠములు పరిష్కరించునది.

ఐతిహాసికుఁడు. సం. వి. అ. పుం. 1. ఇతిహాసము తెలిసినవాఁడు; విశే. 2. ఇతిహాససంబంధము కలవాఁడు.

ఐతిహ్యము. సం. వి. అ న. 1. పారంపర్యోపదేశము, పెద్దకాలముగానుండు జనవాదము; పారంపర్యముచేత వచ్చిన యుపదేశము (ఇది అవ్యయమని శబ్దరత్నాకరము.); అం. 2. రసవదలంకారములు పదునెనిమిదింటిలో నొకటి; చూ, రసవదలంకారములు

ఐతిహ్యము. అం. ప్రత్యక్షాదిప్రమాణము లాఱునుగాక పౌరాణికప్రమాణములగు సంభవము, ఐతిహ్యము అను ప్రమాణములలో నొకటి: చూ, ప్రత్యక్షాదిప్రమాణములు.

ఐతే. దే. అవ్య. తు అను అవ్యయార్థకము: చూ, రూ- అయితే.

ఐద. దే. అవ్య. పృష్ఠార్థకము, వెంట: చూ, వెంబడి.

ఐదవది. దే: చూ, రూ-అయిదవది.

ఐదార. దే. వి. అగ్ని: చూ, నిప్పు.

ఐదు దే. సః చూ, రూ-అయిదు. "ఆ ఐదుచక్రములను నాదినిఁబడవైచి, యైదుచక్రములకు నవల వెలసి." వేమన. 768.

ఐదుగురు. దే. స. బః చూ, రూ-అయిదుగురు.

ఐదునొకటి. దే స. ఆఱు; చూ, షట్కము.

ఐదుపదిసేయు. దే. అ, క్రి. 1. రూ-అయిదుపదిచేయు. నమస్కరించు. "చ. ఉరవడిఁ బోరికై కవచము లొల్లరు మంత్రములంమఁదక్కను, స్థిరనిజశక్తి నైదుపదిసేయరు." అము. 2, ఆ. 84: చూ, మ్రొక్కు; 2. రూ-అయిదుపదిచేయు. ఓడిపోవు "వ. చెదరుటలేక యైదుపదిసేయక పోరికి పేర వాఱుచున్." కళా. 8, ఆ. 99. (పైఉదాహరణము దీనికిని జెప్పవచ్చును.), చూ, వెనుదీయు. 1.

ఐదుమంది. దే. స. బః చూ, రూ-అయిదుమంది.

ఐదుమోముల వేల్పు. ద్వ. వి. పంచముఖుఁడు, రూ-అయిదుమోములవేల్పు. అఱపదిమోముల వేల్పు: చూ, శివుఁడు.

ఐదువ. ద్వ. వి. (ఐదు + వన్నెలుకలది) జీవద్భర్తృక, సౌభాగ్యవతి, (వన్నె యనఁగా ఇక్కడ సుమంగలియొక్క అలంకారము. ఐదు.—మంగళసూత్రము, పసుపు, కుంకుమము, గాజులు, చెవ్వాకు.): చూ, స్త్రీ. (చూ, రూ-అయిదువ.)

ఐదువరాలు. ద్వ. వి. (ఐదువ + అలు.) -పై- ఇక్కడ ఐదువశబ్దము విశేషము: చూ, అలు.): (చూ, రూ-అయిదువరాలు.)

ఐద్దాయులు. దే వి. బ (ఐదు + దాయులు.) వడ్ల-కమ్మర-కంచర-అగసాలె-కాసె కులస్థుల పనులు.

ఐన. దే. ద్రి. ముందు చెప్పఁబడినదానికి విరుద్ధమైన యర్థమును దెలుపును. "ఆ. నీవు చతురమతివి నీవునిక్కన్నియు, నప్పగింపనేల నైన నాదు, హృదయమతులు దీనియొడఁ గడుసార్ద్రమై, యుండుఁగాన చెప్పకుండరాదు." భార. విరా, 1, ఆ. 249. (ఇది ప్రత్యేకముగా వచ్చినప్పుడీ యర్థము. మఱియొక పదముతో చేరివచ్చినపుడు అనేకార్థముల నిచ్చుచున్నది. "అలుకనైనఁ జెలిమినైన." ఇత్యాది స్థలములయందు వికల్పమును దెలుపుచున్నది. "అక్కట యిట్లు వేఁడికొనినైనను బోయెదనో." ఇత్యాదిస్థలములయందు మిక్కిలి తక్కువను దెలుపుచున్నది. "ఇంకనైన నన్ను నేలయాలింపవు." ఇత్యాది స్థలములయందు సముచ్చయగుటను దెలుపుచున్నది. ఇట్లుఇంకను ఊహ్యంబులు.): చూ, రూ-అయిన.

ఐనిల్లు. దే. వి. 1. అంతర్గృహము. రూ-అయినిల్లు: చూ, గృహము. 1.

ఐనింటివారిబిడ్డ. జా. సద్వంశమునఁ బుట్టినది.

ఐసీఅక్బరీ. కా. ఐసీఅక్బరిలోఁ గళింగ వెంకగణ సీయసీమగ వ్రాయఁబడియున్నదట. కళింగ. 12 పొరటు; అబుల్ ఫాజల్ యొక్క ఐసీ

అక్బరునిఁబట్టి రాజామాన్‌సింగ్ 1590 లో బెంగాల్, బీహారు, గవర్నరుగా నియమింపఁబడి ఒరిస్సాపై దండెత్తెను ..ఇత్యాదివిషయములు కలవు. కళింగ. 662 పారట.

ఐపు. దే. వి రూ- అయిపు. తప్పు: చూ, నేరము.

ఐపోవు. దే. అ. క్రి. 1. రూ-అయిపోవు ముగియు. "వాని ఉద్యోగము ఐపోయినది." చూ, సరిపోవు. 3; 2. రూ-అయిపోవు. వెచ్చమైతీఱు. "సంబారములన్ని ఐపోయినవి.": చూ, చెల్లు.

ఐభము. అం. వ్యాకరణబంధములు ఇరువదియొకటి.అందుఅదూషితములు ౧౦; భాగదూషితములు ౧౧; ఇది అదూషితములు పదింటిలో నొకటి: చూ, వ్యాకరణబంధములు

ఐమచ్చ. దే. వి. గుఱుతు· చూ, లక్షణము. 1.

ఐమూల. దే. విణ. మూలవాటు, రూ-అయిమూల. "ఆయిల్లు ఐమూలగానున్నది.": చూ, దిక్కు. 1.

ఐమూలపండ్లచట్టము. పా (డయాగ్నల్ హారోవ్.) (ఇది మూఁడు నిడివికమ్ములును రెండు అడ్డుకమ్ములును గల యాకృతి. నిడివికమ్ములందు 6 అంగుళములకొక యినుపమేకు దిగగొట్టఁబడియున్నది. గడ్డలెండిన వెనుక నొక వర్షము కురిసినవెంటనే యీపండ్లచట్టము తోలుటకు మిగుల ననుకూలమైన సమయము. (ఇట్టి వంకరపండ్ల చట్టము. = జిగ్-జాగ్ హారోవ్ అనిపేరు: ఇదిఅంతయు ఇనుముతో చేయఁబడినది. రు 70-0-0 కిమ్మతు.)

ఐరావడిను. అం. అదను.

ఐర. దే. వి. రూ- అయిర. కంటిరెప్పలు. "అక్షిరోగవిశేషమైర యనఁగ." ఆం, భా. ద్వి. మ. 197: చూ, బిడాలము. 2.

ఐరకొను. దే. అ క్రి. యుక్తమగు. రూ- అయిరకొను. "క. భీమణవనమున నాయుక్తపవిశేషమునఁ గ్రిక్కి చివుకక యచ్చో,నీ వమ్రిజలేక మహాఘోష వృషమునకు నైరకొని కాలవచ్చెన్." పంచ. వేం. 1, ఆ. 99: చూ, సరిపడు. 2.

ఐరగట్టు. ద్వ. వి. హాలోపకరణము: చూ,రూ-అయిరగట్టు.

ఐరన్. ఆం. ఇనుము (ఇందుకు సంబంధించిన శాస్త్రపరిభాషా పదములు— పోతయినుము, వంటయినుము, తారమాక్షికము, లోహగంధకిదము, లోహభ్రఘుటములు, అస్త్రభేది ఇత్యాదులు.)

ఐరావణము. సం. వి. అ. పుం. 1. ఐరావతము, ఇంద్రుని యేనుఁగు: చూ, హస్తి; 2. నాగరంగము *: చూ, నారింజే; 3. అమృతము, అభినవనీతము· చూ, సుధ.

ఐరావతము. సం. వి. అ. న. 1. వంకరలేని నిడుపైన ఇంద్రధనుస్సు:చూ, బాణము. 1; పుం. 2 ఇంద్రుని యేనుఁగు: చూ, హస్తి; 3. నాగరంగము *: చూ, నారింజే; 4. అమృతము, అభినవనీతము: చూ, సుధ; 5. మబ్బుమీఁదవచ్చెడి మబ్బు, రాజమేఘము: చూ, మేఘము. 1; 6. ఐరావతమనునొక పాము: చూ, సర్పము; 7. ఐరావతమను పేరుగల ఖండము: చూ, దేశము; 8. తూర్పుదిక్కునందలి యేనుఁగు: చూ, హస్తి; 9. నింబ*: చూ, నిమ్మ; 10. కమ్మరేఁగు *: చూ, రేఁగు; 11. శాకనేరేడు *: చూ, నేరేడు; 12. ఎఱ్ఱకిత్తలి *: చూ, కర్కారాంకము; అం. 13. ఇంద్రుని వాహనము, దిక్పాలవాహనములలో నొకటి: చూ, దిక్పాలవాహనములు; పా. 14. వర్ణన— "క. దంతచతుష్టాహతిక్రై, లాంతంబులు వితెగిపడఁగ నవదాతకు భృత్యాంతంబగు నైరావణ, దం

తావళ ముద్భవించె ధరణీనాథా! క. తడశి
నినదశ్రు వడిగల, యొడలును జెనువిడుదకర
మునురకుంభములఁగా, బెడఁగై యుదతులను
రిపుల, నడకలకుఁ మూలగురు వనజగజము
వ్వగా." భాగ. 8, స్కం. 8; "సీ. లలితకుం
భస్థలంబుల బాగుజవరాండ్ర పాలిండ్లజిగి
కోజేపంక్తి గాఁగఁ, బ్రికటకుండాదండ పటి
మంబులలనాజ నోరుకాండంబుల కోఁకుఁ
గాఁగ, మేనిపాండురరుచుల్ మానినీదరహాసు
తతులకు తూలకందములు గాఁగ, గంభీరయా
నంబు కొంతాళినడుపుల కోయ్యారములు
నేర్పు నొజ్జగాఁగ. గీ. నాల్గుకొమ్ములదన
రు నందంపురూపు, కలితశృంగ చతుష్కంబుఁ
గలుగునట్టి, మేటికైలాసనగముతో సాటి
గాఁగ, వెలయునైరావత గజంబుజలధి వొడ
మె." లక్ష్మీనారాయణపరిణయము. 4, ఆ;
"సీ. ఇంద్రనీలప్రభ లీనుభూషణరుచుల్
చూడ్కికిమిఱుమిట్లు సేనుపునదియు, పద్మ
రాగంబుల భాసిల్లుపదకంబు తప్పకనుదుటిపై
నొప్పునదియు, హాటకమణిమయంబగు నూపు
రధ్వనుల్ చెవులకానందంబు సేయునదియు
హిమగిరిశిఖరదిందు హీనతాః ద్యుతుల్ నిరసించు
కాంతుల నెగడునదియు, గీ. నాల్గుకొమ్ముల
విలసిల్లు నాగమపుడు, దేవవిభునాజ్ఞ దివిజాలు
తెచ్చినిలుప, నింద్రుఁడభిముఖ్య నెక్కించి
హితులు సుతులు, వెంటనడువంగ ముదముతో
వెడలిరపుడు." శశిరేఖాపరిణయము. 5, ఆ.

ఐరావతాంశ. పా. తొమ్మిదివర్గంబులు స్వవర్గంబులు వచ్చెనేని నైరావతాంశయగును.

ఐరావతి. సం. వి. ఈ. స్త్రీ. 1. మెఱపు: చూ, విద్యుత్తు. 1. (చూ, ఎలెక్ట్రిసిటీ.); 2. కోలమెఱపు: చూ, —పై.—; 3. యముని భార్య: చూ, యమపత్ని. (చూ, స్త్రీ.)

ఐరిణము. సం. వి. అ. న. పాంశవలవణము: చూ, లవణము. 1.

ఐరువు. దే. వి. రూ- అయిరువు. అగ్ని: చూ, నిప్పు.

ఐరేని. దే. వి. రూ- అయిరేని, పంచరంగులతో చిత్రములు వేసిన పెండ్లికడవలు. "సీ. ఐరేని గొనివచ్చి రైదువల్ పాటలు పాడుచు శుభవేళ వేడుకలర." విజ. 3, ఆ. 95: చూ, భాండము. 3.

ఐరేనికడవలు. ద్వ. వి. —పై.—

ఐరేయము. సం. వి. అ. న. కల్లు: చూ, సుర. 1,

ఐరోపా. అం. ఖండములయిదింటిలో నొకటి: చూ, ఖండములు. (ఉత్తరార్ధగోళములో పడమటిదెస నున్నది. అయిదుఖండములలో నిది చిన్నది. ఇది యింగ్లీషువారి జన్మస్థానము.)

యూరోపాఖండమునకు సంబంధించిన దేశములు లోనగు విశేషములు.—

దేశము.	విస్తీర్ణము. చ. మై.	జనసంఖ్య.	ముఖ్యపట్టణము.
ఆస్ట్రియా.	32175	6678527	వియన్నా
బెల్జియం.	11752	8129824	బ్రిసెల్సు
బల్గేరియా.	39824	5944000	సోఫియా
జెకోస్లావకియ.	54877	14726158	ప్రేగ్
డెన్మార్కు.	15042	3500000	కోపెన్‌హాగెన్
ఫ్రాన్సు.	207076	40745874	ప్యారిసు
జర్మనీ.	182200	62592575	బెర్లిను
గ్రీసు.	50271	6204684	ఏతెన్సు
హంగేరి.	36000	8500000	బుడాపెస్టు
హాలెండు.	12761	7938114	హేగ్
ఇటలీ.	120000	41000000	రోము
నార్వే.	124964	2809564	ఓస్లో
పోలెండు.	150000	30987448	వార్సా
పోర్చుగల్లు.	35490	6032991	లిస్బన్
రుమేనియా.	122282	17400000	బుకారెస్టు
రష్యా.	8241673	147000000	మాస్కో
స్పెయిను.	196700	21763000	మాడ్రిడు
స్వీడను.	173157	6141571	స్టాక్‌హోమ్
స్విజర్లాండు.	15976	4066400	బెర్న్
యుగోస్లావియ.	94230	13930918	బెల్గ్రేడ్

బ్రిటీషుదీవులు.—

ఇంగ్లాండు.	50327	37354917	లండన్
స్కాట్లాండు.	30405	4842554	ఎడింబరో
వేల్సు.	8016	2593014	
ఉత్తర ఐర్లాండు	5237	1250000	బెల్ఫాస్టు

ఐలబిలుఁడు. సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు: చూ, శ్రీమఁతు; 2. దిలీపమహారాజు: చూ, రాజు. 1.

ఐలారము దే. వి: చూ, రూ- అయిలారము *.

ఐలుఁడు. సం. వి. అ. పుం. 1. పురూరవ చక్రవర్తి: చూ, రాజు. 1; శా. 2. (శ్రీయుత నీలకంఠపండితులు. ఎం ఎ ఎమ్. ఎల్.ఎ.) అశోక చక్రవర్తి కళింగరాజ్యము సంపూర్ణముగ నాక్రమించుకొని నప్పుడప్పటి కళింగరాజులు కోసలదేశమునకు కుటుంబసహితముగా) జేరి యాదేశమును సామంతిరాజులుగ పరిపాలించిరి. మూఁడు వేర్వేరు వంశముల రాజులు ఐలులనియు, ఐరులనియు పేరుగలవారు కళింగమును పాలించినట్లు తెలియుచున్నది కళింగ. 261. పారట. రూ ఐలుఁడు:

ఐలేయక. అం. ఘృతములలో నొకటి: చూ, ఘృతములు.

ఐలేయము. సం. వి. అ. న. హరివాలుకము, నాఁగుదోస *: చూ, దోస.

ఐలేయుఁడు. సం. వి. అ. పుం. పురూరవ చక్రవర్తి: చూ, ఐలుఁడు.

ఐవచ్చు. దే. అ. క్రి: చూ, రూ- అయివచ్చు.

ఐశుఁడు. సం. వి. అ. పుం. ఈశ్వరుని కొమారుఁడు: చూ, వినాయకుఁడు. 1.

ఐశాని. సం. వి. ఈ. స్త్రీ. 1. ఈశానదిక్కు, ఈశాన్యము, ఐశి: చూ, దిక్కులు; 2. ఈశానుని పట్టణము: చూ, దేశము.

ఐశి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

ఐశ్వర్యము. సం. వి. అ. న. 1. అణిమాద్యష్టసిద్ధులలో నొకటి: చూ, సిద్ధులు (విభూతులు.); 2. భాగ్యము: చూ, సంపత్తి. 1; 3: చూ, అదృష్టము. 1; 4. గుణము లాతింటిలో నొకటి: చూ, గుణములు.

ఐశ్వర్యములు. అం. 1. మాహాత్మ్యము, ధైర్యము, కీర్తి, సంపద, జ్ఞానము, వైరాగ్యము. (6); 2. దాసీజనము, భృత్యులు, పుత్రులు, మిత్రులు. బంధువులు, వాహనములు, ధనము ధాన్యము. (8).

ఐశ్వర్యలక్ష్మి. అం తంత్రము లఱువదినాలుగింటిలో నొకటి: చూ, తంత్రములు.

ఐషమస్. సం. అవ్య నడుచు వత్సరము.

ఐషమస్త్యము. సం. వి. అ. పుం. ఈయేటిది.

ఐష్టికుఁడు. సం. వి. అ. పుం. దుడ్డుకఱ్ఱ పట్టేవాఁడు' చూ, యష్టిధరుఁడు.

ఐషీకము. అం. అస్త్రము తేఁబదిమూఁడింటిలో నొకటి: చూ, అస్త్రములు.

ఐహికము. సం. విశ. (అ. ఆ. అ.) 1. ఇహలోక సంబంధమైనది; 2. లోకములు రెండింటిలో నొకటి: చూ, లోకములు. (చూ, ఇహలోకము.)

ఐహోలుశాసనము. శా. (డాక్టరు ఎస్. కృష్ణస్వామి అయ్యంగారు, ఎం. ఎ. పి. హెచ్. డి.) 1. ఈశాసనము కోసలమును, కళింగమును పులకేసినునకు లోఁబడియున్నట్టు చెప్పును. కళింగ. 255. పుట; 2. అయ్యవళి లేక ఐహోలు శాసనము క్రి. శ. 634 ను బట్టి (Vide Ind Ant Vol 8 P 245.) కదంబ, అళుప, మౌర్య, లాట, మాళవ, ఘూర్జర, కళింగ, కోసల, పల్లవ, చోళ, పాండ్యదేశములను జయించినట్లును పరమేశ్వర బిరుదము నొందినట్లును తెలియుచున్నది. ఈశాసనమును బట్టియే పిష్టపుర దుర్గము జయింపఁబడినట్లును, విష్ణుకుండినులును, పల్లవులు నోడింపఁబడినట్లును తెలియుచున్నది. కళింగ. 518. పారట.

ఐళుఁడు, సం. వి. అ. పుం: చూ, రూ-ఐలుఁడు.

ఒం.

ఒ. ఒక యక్కరము. ఆంధ్రభాషకు వర్ణంబు లేఁబదియాఱు. అందు అచ్చులు పందొమ్మిది· ఆ అచ్చులలోనిది పదునాలుగవది; తెనుఁగునకు వర్ణములు ముప్పదియేడు. అందు అచ్చులు పదునాలుగు. అందునిది పదియవది; దే.అవ్య. 1. సంశయమును దెలిపెడి, అకో. "క. విహరింప మానవాకృతి, సహితంబుగ మహీశస్థిఁ జనుదెంచిన పద్మహితుఁడో హిమకరుఁడో శచీ, గృహమేధియొ కాకయితఁడు కేవల నరుఁడే." భార. విరా. 1, ఆ. 215: చూ, సంశయము; అవ్య. 2. ప్రార్థనార్థకము మీఁద వచ్చు వానిలో నొకటి. ప్రార్థనార్థకము మీఁదవచ్చునవి — ఇ - ఈ - ఏ - ఏ - ఒ - ఓ అనునవి; పా. 3. వక్రములలో నొకటి. వక్రములు.— "ఎ - ఏ, ఒ-ఓ." లు.

ఒంకియ. వై. వి.= వంక్యమ్. పొగమొదలైనవి తగిలించెడు చిలుకకొయ్య: చూ, వంక్యము. (రూ- ఒంకె.)

ఒంకె. వై. వి.= వంక్యమ్.—పై.—

ఒంచువాఁడు. దే. వి. ఘాతకుఁడు, చంపువాఁడు: చూ, మారకుఁడు.

ఒంటిలి. దే. వి. 1. రూ- ఒండిలి. కీడు: చూ, హాని. 2; 2. రూ- ఒందిలి. ఏడుపు: చూ, దుఃఖము; విశే. 3. రూ- ఒందిలి. దుఃఖము కలవాఁడు: చూ, విమనుఁడు; 4. రూ- ఒందిలి. దుఃఖముకలది: చూ, దుఃఖితము.

ఒంటడుగు. దే. వి. మల్లయుద్ధగతిభేదము: చూ, పరువట్లు. (చూ, మల్లశాస్త్రము.)

ఒంటనివాఁడు. ద్వ. వి. పగతుఁడు: చూ, శత్రువు. 1.

ఒంటమి. దే. వి. పగ: చూ, విరోధము. 1.

ఒంటరవిము. దే. —పై.— "క. ఒంటమిని లేని యొంటర, మింటరములు వల్కుటుచితమే యర్థరథుం డంటీను నేమితక్కువ, గంటిచెవుమ దీనికీవు గన్నదిగలదే." భార. ఉద్యో. 4, ఆ. 237.

ఒంటరమింటరము. దే. వి. ఎక్కువతక్కువలు. "క. ఒంటమిని లేని యొంటర, మింటరములు వల్కుటుచితమే." భార. ఉద్యో. 4, ఆ. 237. (ఎక్కువతక్కువలు=కష్టనిష్ఠురములు.)

ఒంటరి. ద్వ. వి. (ఒంటి + అరి.) 1. పంది: చూ, సూకరము; అసహాయుఁడైన బంటు. "ను. భూవుఁడీఁ, గెగుడెం దావలరాచ యొంటరి కడుంగెరించు దుం జిమ్మఁ గా." య. 5, ఆ 74: చూ, ఒంటరీఁడు. 1; 3 ఎక్కటి: చూ, ఒంటరీఁడు. 2.

ఒంటరికాఁడు. ద్వ. వి. 1. పంది "సీ. క్రిమ్మ యొంటరికాని దొమ్మినొంచు యశంబుబయటి పల్లెలుగూల్చు బల్మికల్మి." చంద్రా 1, ఆ. 20: చూ, సూకరము; 2. అసహాయుఁడైన బంటు. "ఒంటరికాండ్రనేక సూకరముల గుప్పుదెప్పు మనఁగాఁ బడఁగ్రుమ్మిరి." ఉ, రా. 7, ఆ. 414: చూ, ఒంటరీఁడు. 1; విశే. 3. ఎక్కటి: చూ, ఒంటరీఁడు. 2. (స్వార్థమునకాఁడు.)

ఒంటరిచేరిక. పా. (అల్టర్ నేటీవు.) ౯ వి, ఋద్వి లోనగువాని ఆకులు. కణుపున కొక్కొక్కటిచొప్పున సూర్యరశ్మి తగులుట కనువుగ ఇటునటు రెమ్మనుపుట్టు ఆకులచేరిక. చూ, ఆకులఅమరికలు.

ఒంటరిపాటు. ద్వ. వి. 1. అనురహాసము: చూ, రహస్యము. 1; 2. అసహాయత: చూ, దిక్కుమాలినతనము.

ఒంటరివాఁడు. ద్వ. వి. 1. అసహాయుఁడైన బంటు: చూ, ఒంటరీఁడు. 2; 2. ఎక్కటి: చూ, ఒంటరీఁడు. 3.

ఒంటరీఁడు. ద్వ. వి. (ఒంటరి + ఈఁడు.) 1. అసహాయుఁడైనబంటు "సీ ఒంటరి యొక్క-టీఁడొంటరిఁ డొంటిరింపు నానేకభటునికి నా [illegible]లకు." ఆం, భా. ద్వి స్క. 185. (ప్వార్థ [illegible]ఁడు) ఒంటరి, ఒంటరికాఁడు, ఒంట[illegible]ఁడు, ఒంటరీఁడు, ఒంటికాఁడు, ఒంటిరింపు; (సం. ప):— అసహాయశూరుఁడు; 2. అసహాయుఁడు, ఎక్కటి: చూ, విడి. 12.

ఒంటుసులు. ద్వ. వి. బ 1. కాలిబంటు: చూ, భటుఁడు. 1; 2. నాలుగవ జాతివారిలో నుత్తములుగ పరిగణింపఁబడు నొకానొక జాతివారు.

ఒంటి. దే. వి. 1. ఒంటిపాటు: చూ, రహస్యము. 1; 2. అసహాయత: చూ, దిక్కు-మాలినతనము.

ఒంటిరింపు. దే. వి. 1. మైత్రి, పొత్తు: చూ, స్నేహము. 1; 2. తోడు, సహాయము: చూ, వెంబడి; 3. వీఁడు వీఁడీయీపనిని చేయవలయునని యేర్పఱచు నేర్పాటు. (ఇప్పంతము ప్రాచీనకవి సమ్మతము కాదు. ఆరగింపువంటిది.)

ఒంటికంటిగాము. ద్వ. వి. అనేహస్సు, శుక్రుఁడు: చూ, రాహువు. 2.

ఒంటికంటి రామలింగము. లో. ఎదుటివారికలిమి చూచి యోర్వలేనివాఁడు. (అసహనుఁడు.)

ఒంటికాఁడు. ద్వ. వి. 1. పంది: చూ, సూకరము; విశ. 2. సన్యాసి, విరాగి, ప్రియురాలి నెడబాసినవాఁడు. "సీ. అనురక్తిరేఁచునూతన సారసాటోప మొంటికాండ్రకుఁ బెంపులోనఁగు నెచట." (హరిశ్చంద్రకథయందు పందులకనియు, నలకథయందు విరోగులకనియు అర్థము.) హ, న. 2, ఆ. 80: చూ, ముని. 1; 2. ఏకాకి, ఎక్కటి: చూ, విడి. 12.

ఒంటికొమ్ము వేలుపు. ద్వ. వి. ఏకదంతుఁడు: చూ, వినాయకుఁడు. 1.

ఒంటిగాము. ద్వ. వి: చూ, ఒంటికంటిగాము.

ఒంటిగూనమోటు. పా. ఒంటిగూనమోటు అనియు రెండుగూనల మోటఅనియు మోటలు రెండు విధములు.— అందు ఒంటిగూనమోటయే పూర్వమునుండియు వాడుక. అది మిగుల లఘువయిన యంత్రము. (ఇందలి భాగములు.— నూయి, నీరుపడు కుండి, ఎద్దులు మోటకొనుమందుకును నడచుపేట వాలుస్థలము, మోటగూన, మోటమోకు, తొండపుత్రాడు, గిలక.)

ఒంటిజెందెపువాఁడు. ద్వ. వి. ఉపనీతుఁడు, బ్రహ్మచారి: చూ, వటువు.

ఒంటిపాటు. వై. వి. ఏకాంతము: చూ, రహస్యము. 1.

ఒంటిపేటదండ. ద్వ. వి. ఏకావళి, ఒంటిపేటహారము: చూ, భూషణము 2.

ఒంటిపోఁగు. ద్వ. వి. బలదేవుఁడు, రోఁకలితాల్పు. "ఉ. సీరికినొంటిపోఁగుకు విశేషముతేశిపుఁడాది భిక్షువం, చేరులు నెల్లుగల్గినసమృద్ధిఁ గాదజాలుందు రప్పరికా." కళా. 2, ఆ. 20: చూ, బలరాముఁడు.

ఒంటిపోట్లాట. ద్వ. వి. అసహాయయుద్ధము: చూ, యుద్ధము.

ఒంటిరస్సు. ద్వ. వి. శరీరమలము: చూ, మలము. 1. (వాడుక.)

ఒంటిమ్రాఁకుల పెనుముప్పు. ద్వ. వి. గాలి: చూ, వాయువు.

ఒంటియ. వై. వి.= ఉప్పరి. రూ- ఒంటె: చూ, లొట్టిపిట్ట.

ఒంటియమగుగత్తెర. ద్వ. వి. మల్లయుద్ధగతిభేదము; పయపట్టు పండ్రెండింటిలో నొకటి: చూ, పయపట్టు. (చూ, మల్లశాస్త్రము.)

ఒంటివేలు. పా. అల్పావమానము విడుచుటకు బడిపిల్లలు, పంతులుగారిని అడుగుటకు చూపెడిగుఱుతు. (చిటికెనవ్రేలు చాపుట.)

ఒంటు. దే. వి. 1. మైత్రి, పొత్తు: చూ, స్నేహము 1; 2. గ్రామసమూహము; అ. క్రి. 3. అనుకూలించు: చూ, పొందుపడు; స. క్రి 4. సక్తమగు, పొందు. "రగడ. కమలములంటుచుఁ గలువల నొంటుచు, స్థిమితతఁ గొలుచుచుఁ దేనెలుఁ జిలుకుచు." శశాం 2, ఆ. 118: చూ, ప్రాపించు.

ఒంటుకొను. దే. స. క్రి. సక్తమగు, పొందు. "గీ. ఒంటిపాటున నవ్వాలుఁ గంటినంటె, యొంటుకొనఁ జూచి రోహిణీ యయుక్తమనుచు, దలఁచుఁ దలఁచియుమరునికిఁ దల్లడిల్లు, నుల్లమునను యామినీవల్లభుండు." శశాం 2, ఆ. 89: చూ, ప్రాపించు.

ఒంటె. వై. వి.=ఉష్ట్రః: చూ, రూ-ఒంటియ

ఒంటెపిల్ల. ద్వ. వి. కరభము. —వై.—

ఒంటెపులి. ద్వ.వి. ఒకరకము మృగము. (అప్ర.)

ఒంటెలగుంపు. ద్వ. వి. ఉష్ట్రసమూహము: చూ, ఔష్ట్రకము.

ఒంట్రింపు. ద్వ. వి అసహాయశూరుఁడు: చూ, ఒంటరీఁడు. 1.

ఒంట్లు. దే. వి. బ. (ఒంటు + లు.) 1 పురుషుల కర్ణభూషణము: చూ, భూషణము. 2; వై. వి. 2. అంకెలు: చూ, సంఖ్య. 1.

ఒండిలి. దే. వి. రూ-ఒంజిలి, అశుభము: చూ, హాని. 2.

ఒండు. వై. స. ఏ. 1.=ఏకః. ఒకటి: చూ, ఒంటి; వై. స. 2.=ఏకః. అన్యము: చూ, పరాయి; 3. అడుసు: చూ, బురద.

ఒండువలను. ద్వ. వి. అన్యము: చూ, పరాయి.

ఒండె. దే. ద్వి. 1. అటుకానిపక్షమున. "చ. వనమున కేఁగి...తపోమహిమన్ మిమునిర్దహింతు రొం, డెనతులితాస్త్రశక్తిని వధింపనుమాడుచు రాణినందఱన్." భార. ఆర. 5, ఆ. 368 (మీఁద ఏని శబ్దము కదిసియుఁ బ్రయోగింపఁబడును; "సీ. అష్టమీవాసరంబున యందు నొండె, నొండెనేని." భీ. 6, ఆ. 78: చూ, ఏని. (1); 2. కాని, వికల్పార్థకము. "సీ. సమకట్టి సైన్యంబు సైన్యంబుతో నొండెఁ దొడఁ రిమ్మువ్వురతోడ నొండె, నిద్దఱతో నొండె నెక్కటియొక్కనితో నొండె, బొడిచెద రోర్పులమున, నేయాయుధంబున నెమ్మెయిఁ బోరంగ నిష్టమయ్యెది." భార. సభా. 1, ఆ. 198 చూ, వికల్పము. 2.

ఒండేని. దే. అవ్య (ఒండెన్ + ఏని) 1. అటుకానిపక్షమున: చూ, ఏని (1); 2 కాని, వికల్పార్థకము "మ. అనుమంగంబున నొండె నొండెను విహారాపేక్ష నొండేని ఘూర్ణనిరాసంబున నొండెఁ దీవ్రభయసంత్రాసార్థ మొండేని యు, న్యవిరోగంబున నెవ్వఁడే మునుఁగు గంగాంభః ప్రవాహంబునన్, జనుఁడాతండును బుండరీకనయనా కానించు పాపౌఘముల్." కాశీ. 5, ఆ. 45: చూ, వికల్పము.2.

ఒండొండ. దే. అవ్య. (ఒండు + ఒండు + అ.) క్రమక్రమముగా. "తే. తడవులేదింక నిఖిలభూతములుఁ బ్రళయ, మొందనున్నవి యిప్పు డొండొండపోంగి." భార. ఆది. 4, ఆ. 224; భార. శాంతి. 1, ఆ. 22.

ఒండొండు. దే. అవ్య. మిథఃపదార్థము, పరస్పరము. "గీ. ఒండొండునాఁగ మిథఃపదార్థ మొప్పు." ఆం. భా. తృ. అవ్య. 68: చూ, మిథము.

ఒండొకటి. దే. స. అన్యోన్యము, పరస్పరము: చూ, మిథము.

ఒండొకఁడు. ద్వ. అవ్య. ఇతరుఁడు: చూ, పరాయివాఁడు.

ఒండొరు. దే. క్రి. పరస్పరము: చూ, మిథము

ఒండొరుమిత్ర. ద్వ. వి. మైత్రి: చూ, స్నేహము. 1.

ఒండొరుల. దే. క్రి. ఒండొరు: చూ, మిథము.

ఒండొరులమైత్రిచెఱుచుట అం. భేదోపాయములు మూఁడింటిలో నొకటి: చూ, భేదోపాయములు.

ఒండొరులకు రాయిడిపుట్టించుట. అం.—పై.—

ఒందిక దే. వి. మైత్రి. రూ- ఒద్దిక. "సీ. కలశపాథోరాశి కన్యకారత్నంబు నొందికతోఁ గూడియున్నవాని" వి. పు. 5, ఆ. 79: చూ, స్నేహము. 1.

ఒందిలి. దే. వి, విణ: చూ, రూ- ఒంజిలి. (దుఃఖముకలది — "వాఁడు ధనహీనుఁడగుచు సంతాపమొందవినుతుఁడు బంధులవ్యధమున నొందిలియై చేయుఁదిలేక." భాగ. 10, స్కం, ఉ.)

ఒందు. దే. స. క్రి. 1 సక్తమగు, పొందు: చూ, ప్రాపించు; అ. క్రి. 2 జనించు, కలుగు. "చ. జననము నొందినారరు." భార. అర 4, ఆ. 181; పౌరచిత్తముల కత్యానంద మొందంగ." భార. ఆది 8, ఆ: చూ, పుట్టు 2.

ఒక. వై. స. 1.=ఏక.వృత్తియందు ప్రత్యయము లోపించిన రూపము. "ఒకపరి, ఒకతేప, ఒకముష్టి.": రూ- ఒక్క; 2.= ఏక. ఉద్దేశింపఁబడని. "ఒకించుక, ఒకింత ఇత్యాదులయందు ఇది అల్పార్థకమని యెఱుంగునది: ఒకానొక, రూ-ఒక్క.

ఒకంటు. వై. క్రి.= ఏకత్ర. ఏకత్రార్థకము: రూ- ఒకటు- ఒక్కటు- ఒకొటు- ఒక్కొటు.

ఒకఁడు. వై. స. 1.= ఏకః. ఒకటి: చూ, వంచి, 2.= ఏకః. రూ- ఒక్కఁడు. అన్యుఁడు: చూ, పరాయివాఁడు; 3.= ఏకః. ఏకకుఁడు (లేక) ఏకము. అన్యము: రూ- ఒకరుఁడు - ఒకరువుఁడు - ఒకొఁడు - ఒకొరుఁడు - ఒకొరువుఁడు - ఒక్కఁడు - ఒక్కరుఁడు - ఒక్కరువుఁడు — ఒక్కొఁడు - ఒక్కొరుఁడు - ఒక్కొరువుఁడు, ఒడ్డు, ఒరుఁడు - ఒరువుఁడు; (సం. వ):— ఏకకుఁడు.

ఒకటు. వై. క్రి. 1.= ఏకత్ర. ఏకత్రార్థకము: చూ, రూ- ఒకంటు; 2. కూడ, సహితమను నర్థమును దెలిపెడి: చూ, సైతము; 3. ఏకకాలమున: చూ, యుగపత్.

ఒకటి. వై. స. ఏ. 1 = ఏకః. ఏకసంఖ్య,రూ- ఒక్కటి: చూ, వంచి; 2.= ఏకః. రూ- ఒక్కటి అన్యము: చూ, పరాయి.

ఒకటెకి. పా. ఒంటివేలునకు: చూ, ఒంటివేలు.

ఒకత. వై. స. ఏ. 1.= ఏకస్త్రీ. రూ- ఒకతి: చూ, స్త్రీ; 2. పరస్త్రీ. రూ- ఒకతి: చూ, స్త్రీ.

ఒకతడవ. దే. అవ్య. సకృదర్థకము: చూ, సకృత్. 1.

ఒకతి. వై స. ఏ: చూ, రూ- ఒకత.

ఒకతుక. వై. స. ఏ. (ఒకత + క.) రూ- ఒకర్తుక.—పై.—

ఒకతూరి. దే. అవ్య. ఒకతడవ: చూ, సకృత్.1.

ఒకతె. వై. స. ఏ. రూ- ఒకరితె: చూ, రూ- ఒకత.

ఒకతేప. దే. అవ్య. ఒకతడవ: చూ, సకృత్. 1.

ఒకపరి. దే. అవ్య.—పై.— "ఒకపరియొకతేప యొక్కసారి యొక్కమాటున సకృదర్థమొనరు." ఆం, భా. తృ, అవ్య. 63.

ఒకపారి. దే. అవ్య.—పై.—

ఒకపెట్టు. దే. క్రి. ఏకకాలమున: చూ, యుగపత్.

ఒకపెట్టున. దే. క్రి.—పై.—

ఒకప్పుడు. దే. క్రి. ఐకద్యము. "సీ. కదాచిదర్థ మొక్కెడ నొకప్పుడనఁగను." అం, భా. త్రి, అవ్య. 70: చూ, కదాచిత్.

ఒకమఱి, దే. అవ్య. ఒకతడవ: చూ, సకృత్. 1.

ఒకమాటు దే. అవ్య.—పై —

ఒకమాఱు. దే. అవ్య.—పై.—

ఒకమొగి. దే. క్రి. ఏకకాలమున: చూ, యుగపత్.

ఒకయోక. దే. క్రి.—పై.—

ఒకరిత. వై. స. ఏ. (ఒకరి + త.) రూ-ఒకర్త: చూ, రూ-ఒకత.

ఒకరితి. వై. స. ఏ. (ఒకరి + తి.) —పై.— (రూ-ఒకర్తి.)

ఒకరితె. వై. స. ఏ. (ఒకరి + తె.) —పై.— (రూ-ఒకర్తె.)

ఒకరిసొమ్మును దానమ్మిట. అం వివాదములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, వివాదములు.

ఒకరుఁడు. వై. స. 1.=ఏకః. అన్యుఁడు: చూ, పరాయివాఁడు; 2.=ఏకః. ఏకరూఁడు (లేక) అన్యము, ఏకము: చూ, ఒకఁడు. 3.

ఒకరువుఁడు. వై. స.= —పై —

ఒకరోజు. ద్వి. వి: ఒకానొకదినము: ఒక్కనాఁడు; (సం ప):—ఏకాహము.

ఒకర్త. వై. స. ఏ. 1. రూ-ఒకరిత. ఏకస్త్రీ: చూ, స్త్రీ; 2. రూ-ఒకరిత. పరస్త్రీ: చూ. స్త్రీ.

ఒకర్తి. వై. స. ఏ. —పై.— (రూ-ఒకరితి.)

ఒకర్తు. వై. స. ఏ. (ఒకర్త + ఉ.) —పై.— (రూ-ఒకర్తుక.)

ఒకర్తుక. వై. స. ఏ. (ఒకర్త + క) —పై.— (రూ-ఒకతుక.)

ఒకర్తె. వై. స. ఏ. రూ-ఒకతె —పై.—

ఒకవిడుత. ద్వి.అవ్య ఒకతడవ: చూ, సకృత్ 1.

ఒకసారి. ద్వి. అవ్య. —పై —

ఒకానొక. వై. విశే. వృత్తియందు ప్రత్యయము లోపించినరూపము. ఉద్దేశింపఁబడని. "ఒకానొక పురుషుఁడు, ఒకానొకస్త్రీ, ఒకానొక నొక మృగము" మొ. (దీనిని ప్రత్యయముతో చేర్చి చెప్పునపుడు మహదర్థమున ఒకానొకఁడనియు, మహత్యర్థమున ఒకానొకతయనియు అమహదర్థమున ఒకానొకటియనియు రూపములు.): చూ. ఒక. 2.

ఒకానొకప్పుడు. ద్వి. క్రి. కదాచిదర్థకము: చూ, కదాచిత్.

ఒకింత. దే. వి. 1. అల్పము, రూ-ఒక్కింత: చూ, స్వల్పము; అవ్య. 2. రూ-ఒక్కింత. ఈషదర్థకము. "సీ. ఇంచుకంతయొకింత యించుక యిసుమంత యన నీషదర్థకమౌ." అం, భా. త్రి. అవ్య. 74 చూ, స్వల్పము.

ఒకింతవేఁడిమి. ద్వి. వి. ఇసుమంత కాఁక చూ, మందోష్ణము.

ఒకొ. దే. అవ్య. రూ-ఒకో సంశయార్థకము. "క. భీముఁడొకొ తమ్ముకుఱ్ఱలొ, కో మఱి యెవ్వరొకొ తలఁపు కొలఁదికి మీ రెఱుఁగ?" భార. ద్రోణ. 2, ఆ. 229; "క. సుఖముండెఁబడయుదు, మొకొ యిప్పొటెందుఁగలదె యొరులెవ్వరికిన్." భార. విరా 1, ఆ. 49; నిర్వ. 8, ఆ. 131: చూ, సంశయము.

ఒకొఁడు. వై. స. 1=ఏకః, అన్యుఁడు: చూ, పరాయివాఁడు; 2. = ఏకః. ఏకరూఁడు (లేక) అన్యము, ఏకము: చూ, ఒకఁడు. 3.

ఒకొటు. వై. క్రి. 1. ఏకత్రార్థకము. రూ-ఒక్కొటు: చూ, ఒకంటు; 2. కూడ. రూ-ఒకటు: చూ, సైతము

ఒకొటి. వై. స. ఏ. రూ-ఒకటి. ఏకసంఖ్య: చూ, ఒంటి.

ఒకొత. వై. స. ఏ. 1. రూ-ఒకొరిత. ఏకస్త్రీ: చూ, స్త్రీ; 2. రూ-ఒకొరిత. పరస్త్రీ: చూ, స్త్రీ.

ఒకోతి. వై. స. ఏ. —పై— (రూ-ఒకోరితి.)

ఒకోతుక. వై. స. ఏ. (ఒకోత + క.)—పై.—

ఒకోతె వై. స. ఏ. —పై.— (రూ-ఒకోరితె.)

ఒకోరిత. వై. స. ఏ. (ఒకోరి + త.) —పై.— (రూ-ఒకోర్త.)

ఒకోరితి. వై. స. ఏ. (ఒకోరి + తి.) —పై— (రూ-ఒకోర్తి.)

ఒకోరితె. వై. స. ఏ. (ఒకోరి + తె) —పై.— (రూ-ఒకోర్తె)

ఒకోరుఁడు. వై. స.=ఏకః చూ, రూ-ఒకోఁడు

ఒకోరువుఁడు. వై. స.=ఏకః. —పై.—

ఒకోర్త. వై. స. ఏ. 1. రూ-ఒకోరిత. ఏకస్త్రీ: చూ, స్త్రీ, 2. రూ-ఒకోరిత. పరస్త్రీ: చూ, స్త్రీ.

ఒకోర్తు వై. స. ఏ (ఒకోర్త + ఉ.) —పై.—

ఒకోర్తుక వై. స. ఏ. (ఒకోర్తు + క.)—పై.— (రూ-ఒకోతుక)

ఒకోర్తె. వై. స. ఏ —పై.— (రూ-ఒకోరితె)

ఒకో. దే. అవ్య. చూ, రూ-ఒకో.

ఒక్క. వై. స: చూ, రూ-ఒక.

ఒక్కంతగా. దే. క్రి. ఒక్కపెట్టు: చూ, యుగపత్.

ఒక్కటు. వై. క్రి. 1. ఏకత్రార్థకము. రూ-ఒకటు: చూ, ఒకంటు; 2. కూడ, సహితము. "సీ. అతనితోడ, నొక్కటుఁబుట్టిన యక్కన్యకను." భార. ఆది. 7, ఆ. 160; "క. ఎలుం డుదమయంతి నాశ్వాసించుచు నొక్కటుఁజని" భార. అర. 2, ఆ. 76: చూ, సైతము.

ఒక్కటి. వై. స. ఏ.=ఏకః: చూ, రూ ఒకటి.

ఒక్కటీఁడు. ద్వ. వి ఏకాకి. ఒంటరికాఁడు: చూ, విడి. 12.

ఒక్కఁడు. వై. స. 1.=ఏకః రూ-ఒకఁడు. అన్యుఁడు: చూ, పరాయివాఁడు; 2.=ఏకః. ఏకకుఁడు (లేక) ఏకము, అన్యము: చూ, రూ-ఒకఁడు. 8.

ఒక్కణ. వై. వి.=వ్యాఖ్యానమ్. రూ-ఒక్కణః: చూ, వివరము.

ఒక్కత. వై. స. ఏ. రూ-ఒక్కరిత: చూ, రూ-ఒకత.

ఒక్కతి. వై. స. ఏ. రూ-ఒక్కరితి. —పై.—

ఒక్కతుక. వై. స ఏ. రూ-ఒకతుక. —పై.—

ఒక్కతూరు. దే అవ్య. ఒకతడవ; చూ, సకృత్. 1.

ఒక్కతె. వై. స. ఏ. రూ-ఒక్కరితె: చూ, రూ-ఒకతె.

ఒక్కనాఁడు ద్వ. వి. ఏకాహము, అన్యదినము. "తే. అన్యదినసంజ్ఞ యొక్కనాఁడనఁగ వెలయు." ఆం, భా. ప్ర. దిగ్వ. 97: చూ, ఒక రోజు.

ఒక్కపెట్టు. దే. క్రి. ఒక్కంతగా: చూ, యుగపత్.

ఒక్కపొద్దు. వై. వి. వ్రతాదులచే నియమముతోఁ జేయునట్టి యొక్కపూఁట భోజనము: చూ, సాపాటు.

ఒక్కమాటు. దే. అవ్య. ఒకపరి: చూ, సకృత్. 1.

ఒక్కము. దే. స. ఏకసంఖ్య, ఒకటి: చూ, ఒంది.

ఒక్కమొగి. దే. క్రి. ఒక్కపెట్టు: చూ, యుగపత్.

ఒక్కయూక. దే. క్రి.—పై.— "క. ఒక్కొలన నొకపెట్టున, నొక్కుమ్మడియనఁగ నొక్కయూక యనంగా, నొక్కంతగా ననంబెం, పెక్కన యుగపత్పదార్థమిందువదంనా." ఆం, భా. తృ, అవ్య. 80.

ఒక్కరిత. వై. స. ఏ. రూ- ఒక్కర్త: చూ, రూ-ఒకత.

ఒక్కరితి. వై. స. ఏ. రూ- ఒక్కర్తి. -పై.-

ఒక్కరితె. వై. స. ఏ. రూ- ఒక్కర్తె. -పై.-

ఒక్కరుఁడు. వై. స.= ఏకః: చూ, రూ- ఒకరుఁడు.

ఒక్కరువుఁడు. వై. స.= ఏక॰.—వై.—

ఒక్కర్త. వై. స. ఏ. రూ- ఒక్కరిత: చూ, రూ-ఒకత.

ఒక్కర్తి. వై. స. ఏ. రూ-ఒక్కరితి. —వై.—

ఒక్కర్తు. వై. స. ఏ. రూ-ఒకర్తు. —వై.—

ఒక్కర్తుక. వై. స. ఏ. రూ-ఒకర్తుక.—వై.—

ఒక్కర్తె. వై. స. ఏ. రూ-ఒకర్తె.—వై.—

ఒక్కసారి. దే. అవ్య. సకృదర్థకము. "ఒకపరి యొకతేప యొక్కసారి యొక్కమాటన సకృదర్థమునరు." ఆం. భా. కృ, అవ్య 68: చూ, సకృత్. 1.

ఒలయు. దే. అ. క్రి. 1. క్రమ్ము "శుభానిలము లొలసె" జై. 6, ఆ: చూ, వ్యాపించు; 2. చొచ్చు. "సలిలకేలికి నొలసియు నొలయక." నిర్వ 8, ఆ. 57: చూ, సోఁకు. 4; 3 జనించు, కలుగు "గీ. పౌర్ణమాసిఁ బూర్వపక్షాష్టమిని జతు, ర్దశినిను భయపక్షవళితవచ్చు, షష్ఠిఁ బంచమిని సునిష్ఠమై నుపవాస, మున్న వివిధ శుభము లొలయునంత్రు." భార. అను. 4, ఆ. 147: చూ, పుట్టు 2; 4. చేరు. "గీ. ఒలసి నీపుత్రులెల్ల నొండొరులతోడ, నెట్లొడంబడియుండుదురట్లుచేయు, వలయుఁ దమలోన జూదంబువామనగుటఁ, గలహమూలంబ యొట్టికాంతులకునైన." భార. సభా. 2, ఆ 131: చూ, సమీపించు; స.క్రి. 5. చుట్టుకొను. "ఆ విమలగుణసమృద్ధి వెలుఁగుచు సురసిద్ధ, సాధ్యకన్యలట్టిసఖులు నూర్వ, రొలసి తన్నుఁ గొలుచుమండఁగ." భార. అర. 2, ఆ. 8: చూ, వేష్టించు; 6. కదియు, పొందు, సక్తమగు. "చ. చలమున పింగిణీతటకసంబులుగట్టుక మానరంపు వెన్నెలగతి మాగతిన్వెనుకఁ జిక్కకమానదు తప్పిదాప్రి వ, నొల్లలసినఁ దాయు వెన్నెలుఁగ కుండుటకొచ్చెను." ఆము. 2, ఆ. 27: చూ, పొప్రిపించు.

ఒలి. దే. వి. ఒలుపు, దోఁపుడు, అపహరణము. "క. భూ, తలమునఁగల ప్రజలందఱు, నొలిచిన నొలివాడెదయ సుయోధనబాధక." జై. 1, ఆ. 68: చూ, ముచ్చిలి.

ఒలికి. దే. వి. సాదపేర్చుచోటు. "ఎ.గీ. ఊర నుండనొల్లఁ డొలుకులలోగాని" వీర 2, ఆ: చూ, శ్మశానము.

ఒలికికాడు. ద్వ. వి. —పై.—

ఒలిదామర. ద్వ. వి. (ఒలి + తామర.) ఒకానొకచెట్టు: చూ, వృక్షము.

ఒలిమె. దే. వి. చెలిమి, మైత్రి: చూ, స్నేహము. 1.

ఒలియు. దే. అ. క్రి. చర్మము ఊడఁదీయు. "క. పవనజుఁ, డదయుండయి వీఁపులొలియ నందఱనీడ్చుక." భార. ఆది 5, ఆ. 165: చూ, తోలూడ్చు.

ఒలివడు. ద్వ.అ. క్రి. (ఒలి + పడు) అపహరింపఁబడు. "సీ. ఒలివడ్డ సెవమునఁగలలేని సిరిచెప్పి చుట్టలపై దాడిపెట్టువారు." ఆము. 8, ఆ. 85: చూ, దొంగిలించు.

ఒలుకు. దే. అ. క్రి. 1. గళితమగు. "చ. కలశతనూజ యచ్చెరువు కాశికయందొక శంభులింగముక్...పూజచేసి పో, నొలికినవాని మేయుటకునోలిఁ బ్రదక్షిణ మాచరించి" కాశీ. 6, ఆ.257: చూ, రాలు; 2. కాఱు: చూ, స్రవించు: స.క్రి. 3. చల్లు. "తే. మందిరాభ్యంతరమున కానందలీలఁ, బాండుపుత్రులుఁ దక్కటి బంధుజనులుఁ, దాసుఁ జని విప్రులును వనితాజనంబు, సేసలొలుక సింహాసనాసీనుఁడయ్యె." భార. విరా. 5, ఆ. 282: చూ, ప్రోక్షించు; 4. కులుకు. "సీ. సెయ్యరఁబన్నిటనింప లాఁతులు కొక్క సెలఁతలవల

కెల్ల నీరమొలుకు." కవిక. 6, ఆ. 95; చూ, పోయు; అం. క్రి. 8. కార్పు. "చ. కన్ను నీ, రొలుకఁగ." ఉ. హరి. 5, ఆ: చూ, వడుచు.

ఒలుకులమిట్టు. దే. వి. (ఒలుకులు + మిట్టు) ఒలికి కాడు: చూ, శ్మశానము.

ఒలుచు. దే. క్రి. 1. ఒలియు: చూ, తోలూడ్చు; 2. అపహరించు: చూ, దొంగిలించు.

ఒలుపు. దే. వి. అపహరణము: చూ, ముచ్చిలి.

ఒలుపుఁబప్పు. ద్వి. వి. ఒలిచినపప్పు. మెం.

ఒలె. దే. వి. 1. రూ-ఒల్లె. వలువ: చూ, వస్త్రము; 2. రూ-ఒల్లె. కండువా. "సీ. పైఁడి కాసముచెట్లఁ బడవైచి దుప్పిడ్డుపెట్లకుఁ బాఱుచు నెరయులెల్ల వైచువారు." ఆము. 6, ఆ: చూ, వస్త్రము; 3. రూ-ఒల్లె. పుత్రోత్పత్తి చీర: చూ, వస్త్రము.

ఒలెవాటు. దే. వి. శృంగారోత్తరీయము, అంగవస్త్రమునకు కుచ్చువెట్టి మెడచుట్టిరా భుజములమీఁద వైచికొనుట. రూ- ఒల్లెవాటు- వలెవాటు- వల్లెవాటు: చూ, వస్త్రము.

ఒల్ల. వై. క్రి. విణ.= అలసమ్. ఆలస్యము. రూ- అల్ల: చూ, విలంబము. 1.

ఒల్లఁబాటు. ద్వి. వి. (ఒల్లమి + పాటు) 1. అపేక్షలేమి, ఒల్లమి: చూ, వలవమి; విణ. 2. అపేక్షింపఁబడనిది. "గీ. ప్రాణములు సర్థములు నొల్లఁబాటుసేసి." భార. భీష్మ. 1, ఆ. 182.

ఒల్లఁబోక. దే. వి. (ఒల్లమి + పోక.) 1. అనాదరము. "ద్వి. మెల్లనఁ దావచ్చి మెచ్చి నాకేశ, యొల్లఁబోకలుసేసె నొల్లఁబోనిన్ను." రా, ఆర, కాం: చూ, వహేలనము; 2. మనసుయొక్కకాని, రూపముయొక్కకాని మాఱుపాటు: చూ, విస్మృతి; 3. తాపము, ఆరాటము: చూ, సంతాపము.

ఒల్లఁబోవు. దే. అ. క్రి. (ఒల్లమి + పోవు.) 1. ఆదరింపఁబడనిదగు: ఒల్లగిల్లు; 2. ఖిన్నుఁడగు "గీ. ఒల్లఁబోయెనా గనుక దనర్పుఁ, జిన్నపోయెనటంచనఁ జెల్వయూపు." అం, భా. తృ. 95; "గీ. పెండుమీఱిన పగటిబెండదాఁకి, యొల్లఁబోయిన లేఁబూండుమల్లెపాదల, కుదలఁజెప్పటలైకడు దొడ్డలగుచు." ఆము 2, ఆ. 56: చూ, విన్నవోవు; 3. మూర్ఛిల్లు "గీ. అడ్డపడిగురుండు దొడ్డనారసము వక్షంబుదూఱనేయ సవ్యసాచి యొల్లఁబోయి తెలిసి వెల్లెసెనక్కుంభ, జన్మమీఁద నిశితసాయకములు." భార. ద్రోణ. 3, ఆ. 68: చూ, సొమ్మసిల్లు.

ఒల్లకాడు. వా. వి: చూ, రూ-వల్లకాడు.

ఒల్లగిల్లు. దే. అ. క్రి. ఆదరింపఁబడనిదగు. "ధృతివాయంబుయిులోటు యొల్లగిల." హరి. ఉ. 8, ఆ. 80: చూ, ఒల్లఁబోవు. 1

ఒల్లన. వై. వి. రూ- అల్లన. తిన్నఁదనము. "క. వల్లవకాంతలు తనకథ, లెల్లను బాడంగ నీరజేక్షణుఁడంతట్, వల్లవబలసంయుతుఁడై, యొల్లనగోష్ఠంబుచేర నుర్వీనాథా." భాగ. 10, స్కం. పూ. 927: చూ, మెల్లన.

ఒల్లమి దే. వి. 1. అపేక్షలేమి: చూ, వలవమి. (వలచుధాతువుయొక్క వ్యతిరేక భావార్థక రూపము.), 2. వైరము, పగ: చూ, విరోధము. 1.

ఒల్లము. దే. వి మూర్ఛ, సొమ్మ: చూ, రోగము.1.

ఒల్లియ. దే.వి. 1. రూ-ఒలె- ఒల్లె. బట్ట. "వెల్లతలయొల్లియమూలి దృఢంబుగా నమర్చెన్." భార. కర్ణ. 3, ఆ: చూ, వస్త్రము; 2. రూ-ఒలె-ఒల్లె. కండువా. "సీ. కంపాలతికతోడ జలదంబుకైవడి మెఱుఁగుటొల్లియతోడ మేని వాని." భాగ. 10, స్కం. పూ. 548: చూ,

వస్త్రము; 3. రూ-ఒలె-ఒల్లె. ఒల్లెచీర, పుత్రోత్పత్తిచీర: చూ, వస్త్రము.

ఒల్లె. దే. వి. —పై— (బట్ట.—"ఒక్క పరి శుద్ధపు పైకపుటొల్లెగట్టి భా, సురతఁగడు స్వేలార్చి." పరిభా. 4, ఆ. 141.)

ఒల్లెంక. దే. వి. ఒకరకముచేఁప: చూ, మత్స్యము. 1.

ఒల్లెచీర. దే. వి. గర్భిణీస్త్రీ ధరించు ఎఱుపు తెలుపునూల్లు కలిపి నేసిన చీర, పుత్రోత్పత్తి చీర: చూ, వస్త్రము.

ఒల్లెవాటు. దే. వి. రూ-ఒలెవాటు: చూ, వస్త్రము.

ఒవుమ్. ఆం. గుడ్డు; అండము; స్థూలబీజము.

ఒవేట్. ఆం. అండాకృతులు. ఉదా.—మఱ్ఱి, బుడ్డబూసర మొదలయిన చెట్లయాకులు గుడ్డువలె నుండుటనుబట్టి అండాకృతు లనఁబడును.

ఒవ్వనివాఁడు. ద్వ. వి. ప్రకాశింపనివాఁడు.

ఒవ్వమి. దే. వి. అనంగీకారము. చూ, అసమ్మతి.

ఒవ్వు. దే. అ. క్రి. రూ-ఓవు. అనుకూలమగు, గిట్టు. "క. ఒవ్వనివారల యొనురను, నివ్విధముగ భంగపడితి నేను" భార. అర. 6, ఆ: చూ, పొందుపడు

ఒసఁగు. దే. వి. 1. త్యాగము, ఈవి. "మే యొసఁగుఁ దప్పింపక." ఆము. 6, ఆ: చూ, వితరణము; 2. బహుమానము, మన్నన. "ఎ, గీ. చూచి సామాజికులు తమ సొమ్ము లెల్ల, నొసఁగులుగనైవ" ప్రభా. 4. ఆ.101: చూ, సమ్మానము; స. క్రి. 3. రూ-ఒసవు. ఇచ్చు, దానమిచ్చు' చూ, దయచేయు. 2.

ఒసపరి. దే. వి. 1. సుందరుఁడు, సొగసుకాఁడు. "ఒసపరిగన్న.": చూ, సౌందర్యవంతుఁడు; 2. ఉత్కృష్టము, తలకట్టు. "చ. ఒసపరి బాగులాఁడి యపుడొక్కతె వచ్చి నృపాలు తోకుతక." పా. 1, ఆ. 88: చూ, శ్రేష్ఠము.

ఒసవు. దే. స. క్రి. రూ-ఒసఁగు. "పిన్నబిడ్డలకా, వెన్నఁడు మెచ్చి యొన్నఁడొ పసొక్కబరములా్." వి, పు. 2, ఆ, 50: చూ, దయచేయు. 2.

ఒసి. దే. అవ్య. చేటికాది సంబోధనార్థకము రూ-ఓసి. "సీ. ఒసి యోసి యనఁగఁ జేటి కాది సంబోధనార్థమై యలరుచుండు." ఆం, భా. కృ. అవ్య. 72: చూ, ఓసీ.

ఒహో. వై. అవ్య=అహో. రూ-ఓహో. సంబోధనమునందు వచ్చును "మ. సముఁడై యెవ్వఁడు ముక్తకర్మచయుఁడై సన్యాసియై యొంటివో, వమహోభీతి నోహోకుమార యనుచున్ వ్యాసుండుచీరంగ."భాగ.1, స్క. 55: చూ, సంబోధనము.

ఒళగు. దే. వి. రూ-ఒళవు. ప్రివాణము, కరివా: చూ, వీణాదండము.

ఒళవరి. దే. విశే. (ఒళవు + అరి) మర్మముఁదెలిసినవాఁడు, ఆణికాఁడు: చూ, మర్మజ్ఞుఁడు.

ఒళవు. దే. వి, 1: చూ, రూ- ఒళగు. "ఎ. గీ. చారుమూర్ఛలేవి చాపదండమునోజ, లలితతంత్రిలేని యొళవుఁబోలె." రా. అర, కాం. 2, ఆ. 256; 2. ఆణి, కీలకము. "వ. చలించుచునయ్యొళవు సకియలకుంజెప్పక మని రాచిల్కకుఁ బ్రియంబు సెప్పుచు."విజ 2, ఆ.197: చూ, కీలకము; 3. అధీనము,లోకువ: చూ, వశము. 1.

ఒళ్లము. దే. వి. ఎళ్లము, ఏడుపలములు: చూ, మెల్లము.

ఒళ్లు. దే. వి. రూ-ఒడలు. దేహము. "ఉ. ఒ, ళ్లారకమున్నవచ్చి యొక యంగనచూచె నరేంద్రచంద్రునిన్." కవిక. 3, ఆ. 156. (ఇది వెళ్లు నళ్లులవంటిది.): చూ, శరీరము.

ఒళ్లుపెట్టు. దే. అ. క్రి. రక్తముపెట్టు, కండపట్టు, బలియు: చూ, స్థూలించు,

ఓ.

ఓ. ఒకయక్షరము. ఆంధ్రభాషకు వర్ణంబులేఁబదియాఱు. అందు అచ్చులు పందొమ్మిది. ఈ అచ్చులలోనిది పదునేనవది; తెనుఁగునకు వర్ణములు ముప్పదియేడు. అందు అచ్చులు పదునాలుగు. ఆ అచ్చులలోనిది పదునొకండవది; సంస్కృతమునకు వర్ణంబులేఁబది. అందు అచ్చులు పదునాఱు. ఆ అచ్చులలోనిది పదమూఁడవది; సం.వి.ఓ. పుం. 1. బ్రహ్మ, నలువ: చూ, బ్రహ్మ 1; 2. కుబేరుఁడు, వైఁడిఱేఁడు: చూ, శ్రీదుఁడు; 3. చందమామ: చూ, చంద్రుఁడు; 4. కమలము, తామర*: చూ, పద్మము. 1; 5. కుడ్యము, గోడ: చూ, మఱుఁగుగోడ; 6. ఉదకము: చూ, నీరు.1; 7. మొగులు: చూ, మేఘము. 1; 8. ఆఁడుగుఱి: చూ, భగము. 12, 9. ఇంద్రుఁడు: చూ, వేలుపుఱేఁడు; 10. బృహస్పతి: చూ, వేలుపుటొజ్జ; 11. మొల, బండినిలాగు చక్రము: చూ, చక్రము. 10; అవ్య. 12 ఒహో: చూ, సంబోధనము; 13. అభిమంత్రణము, పిలుచుటను దెలిపెడి: చూ, సంబోధనము; 14. తలంపును దెలిపెడి: చూ, స్మృతి.1; 15. కృపార్థకము, దయను దెలిపెడి: చూ, దయ; దే. అవ్య. (1) ప్రశ్నమును దెలిపెడి. "క. వారు దెసలొత్తికొనియుండ, రారాజ్యం బిచ్చి పోయిరో పోరో (పోయిరా పోరా) తా, రారణ్యకీడఁబడియును." భార. ఉద్యో. 2, అ. 204: చూ, ప్రశ్నము; (2) సంబోధనమును దెలిపెడి. "సంబోధనార్థమై చేసునో యనంగ." ఆం, భా. కృ. కాం. అవ్య. 72: చూ, సంబోధనము; (3) సందేహమును దెలిపెడి. "ఈశ్వరుండను కూలింపఁదలంచునో తలఁపఁడో." భాగ. 10, స్క. 1725: చూ, సంశయము. (4) పిలుచునపుడు ఎచ్చరించుకొనుటను తెలుపును. "శా. ఓనానాభవబంధముల్ చెఱుపవే యోదేవకీనందనా." ఉ, హరి. 2, అ. 129: చూ, సంబోధనము; (5) ఊహను తెలిపెడి. "మేలుగారకొను విధమెట్లో." భార. శాంతి. 3, అ: చూ, యోచన; (6) ప్రార్థనాదులను దెలిపెడి. "ఉ. రం, డోవనవాసులార వినరో మునులార యథార్థవాక్యముల్." వీర. 2, అ; "కుటుంబసహితంబై చేరుఁడో నాకముకా." (ఇక్కడ విధిని తెలిపెడి) కాశీ. 5, అ. 278: చూ, ప్రార్థన; (7) ఆర్త్యర్థకము, ఆర్తినిఁదెలిపెడి. "తే. ఒక్కఁడనుబాధముండు మొఱ్ఱో యనంగ, నన్నుఁజెఱఁగొని పోయెడునన్నలార, యెవ్వరిటువిడిపింతురే యింతవట్టు, పుణ్యమునఁబోవఁగయ్య కారుణ్యబుద్ధి" భాగ. అర. 5, అ. 177: చూ, దుఃఖము; (8) విక్రియార్థకము. అమ్ముటను దెలిపెడి. "పల్లోపల్ల, పెరుఁగో పెరుఁగు, కూరో యనమ్మ తోఁటకూర.": చూ, విక్రయము; (9) ప్రార్థనార్థకమువిూఁద వచ్చువానిలోనొకటి ప్రార్థనార్థకమువిూఁద వచ్చునవి. "ఇ - ఈ - ఎ - ఏ - ఒ - ఓ" అనునవి; ప్రా. (10) వక్రములలో నొకటి. వక్రములు.— "ఎ - ఏ - ఒ - ఓ." లు; (11) దంత్యములలో నొకటి. దంత్యములు.— "అ- ఆ- ఉ- ఊ-ఒ-ఓ-ఔ-"; (12) ఉష్ణులలోనొకటి. ఉష్ణులు.— "ఉ - ఋ - ౡ - ఏ - ఓ" (13) గుణములలో నొకటి. గుణములు.— "ఏ - ఓ - అర్ - అల్."; (14) దీర్ఘాక్షరములలో నొకటి. దీర్ఘములు — "ఆ, ఈ, ఊ, ౠ, ౡ, ఏ, ఐ, ఓ, ఔ."

ఓమ్. సం. అవ్య. 1. అంగీకారార్థకము: చూ, సమ్మతి. 1; 2. పరబ్రహ్మార్థకము: చూ, పరమాత్మ; 3. ప్రారంభార్థకము: చూ, యత్నము;

పా. 4. అకార, ఉకార, మకారములను త్ర్యక్షరసంయోగముచే ఓంకారము సిద్ధమగుచున్నది. ఓంకారము వేదములయొక్క సారభూతము. ఉపనిషత్తులు దీని మహిమను గానముచేయుచున్నవి. యోగాదిశాస్త్రములు దీని నుపాసించుచున్నవి. బ్రాహ్మణగ్రంథములును, స్మృతులును, భగవద్గీతలును దీనిని ప్రశంసించుచున్నవి. దీని కనేకార్థములు గలవు. ఇదె ప్రణవము. ప్రణవము మంత్రరాజములలోని కెల్ల శిరోమణి. (చూ, ఉద్గీథము.) పరమేశ్వరునియొక్క అన్యనామములవలెగాక ఇది పరమేశ్వరునివలెనే అవ్యయము, నాశరహితము, ఏకాక్షరము, లింగ - విభక్తి - వచనరహితము, సర్వగర్భము, అతిగంభీరము. సమస్త బ్రహ్మాండమును దీనియందిమిడియున్నది. ఈ ఓంకారమునందలి మూఁడక్షరములు జగత్తునందలి సర్వత్రిపుటల(చూ, త్రయము.) యొక్క సూచకములైయున్నవి. ఓంకారమువలె దానియందలి యక్షరసంఖ్య మూఁడు అంకెగూడ ఒక విచిత్రసంఖ్య (Mystic Number) అయియున్నది. అనఁగా మూఁడుచే ఏసంఖ్యను గుణించినను సరే ఆగుణింపగావచ్చిన అంకె, లేక, అంకెలమొత్తము మూఁడుగాని మూఁడుచే సరిగా భాగింపఁబడు సంఖ్యగాని అయియుండును ఉదా.— $3 \times 7 = 21$; $2 + 1 = 3$ $3 \times 44 = 132$; $1 + 3 + 2 = 6 = 3 \times 2$. $3 \times 171 = 513$; $5 + 1 + 3 = 9 = 3 \times 3$. $3 \times 976 = 2928$; $2 + 9 + 2 + 8 = 21$; $2 + 1 = 3$. తొమ్మిదికూడనిట్టిదే. ఇత్యాది. ఈప్రకారమునసమస్తసంఖ్యలును, సంఖ్యాశాస్త్రముగూడ ఓంకారాంతర్గతమైయున్నవి. అనఁగా పరబ్రహ్మస్వరూపమై యున్నవి. ఓంకారమునందు సమస్తజగత్తు నిమిడియున్నది. ఎటులనన "ఓ" అని మొట్టమొదట నోటిని కొంచెము తెఱచుచున్నాము. అనఁగా సృష్టికర్త ప్రారంభము. "ఓ" అని మతికొంచెము దీర్ఘముగ నుచ్చరించుచు నోటినట్లే కొంచెము సేపుంచుచున్నాము. అనఁగా స్థితికర్మ జరుగుచున్నది. "మ్" నుచ్చరించి నోటిని మూసివేయుచున్నాము. అనఁగా లయకర్మ యగుచున్నది. సృష్టిస్థితిలయములిట్లు పిండమునందు క్షణకాలమున జరుగుచున్నవి. కాన జగత్తంతయు ఓంకారమునం దిమిడియున్నది. త్ర్యక్షరయుతమైన ప్రణవము త్రిగుణాత్మకమైన సమస్తజగత్తును దానికర్తనుగూడ సూచించుచున్నది. ఓంకారముయొక్క సంక్షిప్తార్థము "అ" కారము విరాడగ్ని విశ్వాదులను, "ఉ" కారమునకు హిరణ్యగర్భవాయుతైజసాదికములను, "మ" కారమునకు ఈశ్వరాదిత్య ప్రాజ్ఞాదికములను సూచకములు: (చూ. ఉద్గీథము.3.); కేశవాదినామంబు లిరువదినాలుగును "ఓం"అను ప్రణవముతో ప్రారంభింపఁబడును.—ఆనామములీక్రింద వివరింపఁబడును.—(ఆచమనము.) ౧. ఓమ్ కేశవాయ స్వాహా=ప్రవర్తియందు బ్రహ్మ విష్ణు రుద్రస్వరూపులుగాను లయమందొక పరమాత్మగానుండుటయే స్వభావముగాఁగల వస్తువే కేశవుఁడు. అట్టివస్తువు నాపాపములను లెస్సఁగా భస్మీకరించుఁగాత! ౨. ఓమ్ నారాయణాయస్వాహా = ముక్తిస్థానమైనదియు శుద్ధచైతన్యస్వరూపమయిన వస్తువే నారాయణుఁడు అట్టివస్తువు నాపాపములను లెస్సఁగా భస్మముఁజేయుఁగాత! 3. ఓమ్ మాధవాయ స్వాహా=మాయ అవిద్యలను వణఁకించువాఁడు; మౌన, ధ్యాన, యోగములచే పొందఁదగినవస్తువే మాధవుఁడు. అట్టివస్తువు నాపాపములను లెస్సఁగా భస్మముఁజేయుఁగాత!

౪. ఓమ్ గోవిన్దాయనమః=మనస్సు మొదలగు సమస్తేంద్రియములను నడుపు అంతర్యామి యగు వానికి నమస్కారము; ౫. ఓమ్ విష్ణవేనమః = సమస్తములోను ప్రవేశించి వ్యాపించియుండు వస్తువుకొఱకు నమస్కారము; ౬. ఓమ్ మధుసూదనాయనమః=అసురస్వభావమును నశింపఁజేయు వస్తువుకొఱకు నమస్కారము; ౭. ఓమ్ త్రివిక్రమాయనమః=సకలజగత్తును వ్యాపించియుండు వస్తువుకొఱకు నమస్కారము; ౮. ఓమ్వామనాయనమః = మంగళకరములగు వేదములచేఁ బొగడఁబడు వస్తువుకొఱకు నమస్కారము; ౯. ఓమ్ శ్రీధరాయనమః=కీర్తివహించిన వస్తువుకొఱకు నమస్కారము; ౧౦. ఓమ్ హృషీకేశాయ నమః=ఇంద్రియములను నియమించు వస్తువుకొఱకు నమస్కారము; ౧౧. ఓమ్ పద్మనాభాయనమః= హృదయకమలమునందు ప్రకాశించు వస్తువుకొఱకు నమస్కారము; ౧౨. ఓమ్ దామోదరాయనమః=శమదమాది షట్కసంపత్తివలన సంస్కరింపఁబడిన శుద్ధమనస్సుచే బొందఁదగిన వస్తువుకొఱకు నమస్కారము; ౧౩. ఓమ్ సఙ్కర్షణాయనమః= లెస్సఁగా పాపనిర్మూలము జేయు వస్తువుకొఱకు నమస్కారము; ౧౪. ఓమ్ వాసుదేవాయ నమః= అంతటను ఆత్మస్వరూపముగా నివసించు వస్తువుకొఱకు నమస్కారము; ౧౫. ఓమ్ ప్రద్యుమ్నాయనమః = స్వయం జ్యోతిస్వరూపము కొఱకు నమస్కారము; ౧౬. ఓమ్ అనిరుద్ధాయనమః = బంధరహితమైన వస్తువుకొఱకు నమస్కారము; ౧౭. ఓమ్ పురుషోత్తమాయనమః = సమస్త జీవులయందును వ్యాపించియుండు శ్రేష్ఠమైన వస్తువుకొఱకు నమస్కారము; ౧౮. ఓమ్ అధోక్షజాయనమః = సమస్తేంద్రియములచే తెలిసికొనఁబడని వస్తువుకొఱకు నమస్కారము; ౧౯. ఓమ్ నారసింహాయనమః=ఎట్టి విధమైన నాశనముకులేని వస్తువుకొఱకు నమస్కారము; ౨౦. ఓమ్ అచ్యుతాయనమః = అన్నియును నశించినను తానునశింపని వస్తువుకొఱకు నమస్కారము; ౨౧. ఓమ్ జనార్దనాయనమః = జననమరణములను పోఁగొట్టు వస్తువుకొఱకు నమస్కారము; ౨౨. ఓమ్ ఉపేంద్రాయనమః = పరమైశ్వర్య వస్తువుకొఱకు నమస్కారము; ౨౩. ఓమ్ హరయే నమః=భక్తులయొక్క పాపములను హరించు వస్తువుకొఱకు నమస్కారము; ౨౪. ఓమ్ శ్రీకృష్ణాయనమః=భక్తులయొక్క మనస్సును ఆనందమయముగాఁజేయు వస్తువుకొఱకు నమస్కారము. (ఆచమనము = కర్మానుష్ఠానమునకు పూర్వము మూఁడుసారులు జలపానముఁ జేసి క్రమముగా (ఓమ్కారముతోఁగూడిన) అష్టాంగస్పర్శ రూపక్రియలను జేసినవాఁడు సాక్షాత్ శ్రీమన్నారాయణ ప్రసాదపాత్రుఁడై శుద్ధుఁడై వేదచోదితకర్మల కర్హుఁడగుచున్నాఁడు. దీనికే 'Self Mesmerism'' అనిపేరు. ఇవి ఓమ్కారముతో కలిపి ఉచ్చరించు నామములుగాన ఇచ్చట వివరించుట అవసరమనియెంచి వ్రాయఁబడియెను.) "శ్లో. ఓంకారవాచ్యస్త్వం రామ వాచామవిషయః పుమాన్. వాచ్యవాచకభేదేన భవానేవ జగన్మయః" ఇత్యాదిః చూ, ప్రణవము, ఉద్గీథము.

ఓంకార. సం. వి. ఆ. స్త్రీ. బుద్ధునిభార్య,అనంత: చూ, స్వాహా. ౨.

ఓంకారము. సం. వి. అ. పుం. ప్రణవము, కలాపము. (సర్వభూతములను రక్షించునది.) చూ, ఓమ్.

ఓంకారేశ్వర మాహాత్మ్యము. వా. వర్ణన.—"సీ. ఆనందవిపినంబు నందాదియబ్రహ్మ దపమాచరించె నత్యంతనిష్ఠఁ, బర్యాయమునఁ బేరఁ బది నూఱులు యుగంబులంతఁ బాతాళలోకాంతరమున, నుండి యుత్థితమయ్యె నొకదివ్యలింగంబు బహుకోటిరవి విభాభాసితంబు, విధియ నోపిక భావించునది తేజమాతేజంబు లింగమూర్తి, త్వమెయుండె. గీ. భూరిభవనాగ్ర భాగవిస్ఫుటనవేళ, సంభవించిన ఛటఛటచ్ఛబ్ద ధారఁ, గ్రమముతోడ సమాధియోగంబు విడిచి,కన్ను దెఱిమిదియును విచ్చెఁగమల భవుఁడు. సీ. ఆదిమతేజంబు నంధకారముదోఁచెఁ గైటభారాతి యకారరేఖ, నటఁజూడఁ జూడఁ బ్రత్యక్షమయ్యెను కారమంబుజాసను నిరూపంబుఁదాల్చి, తదనంతరంబ చంద్రశిఖావతంసు వందంబుఁ గైకొని మకారంబు మెఱసె, సంతతబ్రహ్మమైన నాదంబున భువన హేతువును బిందువును దోఁచె ॥ గీ. నఖిలమును గూడి యోంకారమయ్యెఁ బిదపఁ, గ్రమముతోఁ గుంభభవ ! యకారమును కార.మును మకారంబునగు వర్ణములును నాద,బిందువులు ధాతయ్యగ్రంబునందునిలిచి." కాశీ. 6, ఆ 248—249.

ఓంకారేశ్వరుఁడు. సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు.

ఓండ్ర. దే. వి. గాడిదయొక్క కూఁత: చూ, స్వరము. 2.

ఓండ్రపెట్టు. దే. అ. క్రి. గాడిదకూయు: ఓండ్రించు.

ఓండ్రించు. దే. అ. క్రి.—పై.—

ఓంబాయి. వా. 1. ఇద్దఱుపిల్లలు తమచేతుల మీఁద ఇంకొకపిల్లను మోచుచు నాడెడు ఆటలోనగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; 2. పాలకై మున్నగువానిని కోరుచుబాలుర ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

ఓక్. అం. పింఛూరవృక్షము.

ఓఁక. సం. వి. ఆ. స్త్రీ. కరమర్దము, పుల్లకలివె *: చూ, పాములపువ్వఫల.

ఓక. సం. వి. ఆ. స్త్రీ. అరపాలిక, కంచుకోట: చూ, ప్రాచీనము. 1.

ఓకణము. సం. వి. అ. పుం. పేను: చూ, యూకము

ఓకణి. సం. వి. ఈ. స్త్రీ —పై.—

ఓకము. సం. వి. అ. న. 1. ఇల్లు: చూ, గృహము. 1; 2. చోటు: చూ, స్థానము. 1; 3. శీఘ్రము: చూ, వేగము. 3.

ఓకర. వై. వి 1.= ఉద్గారః. ప్రచ్ఛర్ది (పిత్తవ్యాధి లోనగువానిచే ధ్వని పూర్వకముగా కడుపునుండి నోటిలోనికివచ్చిన డోఁకు.): చూ, వాంతి; 2. దూఱు: చూ, నింద. 1; 3. అసహ్యము: చూ, రోఁత. 2.

ఓకరించు. వై. అ. క్రి. 1 ఓకరవచ్చి ఉమియు: చూ, వెళ్ళగొట్టు; 2. అసహ్యించు: చూ, రోఁతపడు.

ఓకరింత. వై. వి.=వికార-ఉద్గారః: చూ, ఓకర. (రూ-ఓకలింత.)

ఓకలివె. దే. వి. కృష్ణపాకఫలము, కలివె *: చూ, పాములపువ్వఫల.

ఓకస్సు. సం. వి. స్. న: చూ, ఓకము.

ఓకిలి. వై. వి.=ఉద్గారః : చూ, ఓకర.

ఓకిలించు. వై. అ. క్రి. 1. డోఁకు: చూ, వెళ్లగొట్టు; 2. అసహ్యించు. "చ. మనమున రోఁకలించి." ఉ, హరి. 3, ఆ. 14; కాశీ. 5. ఆ. 88: చూ, రోఁతపడు.

ఓకిలింత. వై. వి. = వికార, ఉద్గారః: చూ, ఓకర. (రూ-ఓకరింత.)

ఓకు. వా. వి. 1. దూరవస్తుదర్శన యంత్రము: చూ, దుర్బిణి; 2 ఒడుపు.

ఓక్యము. సం. వి. అ. న. మంచితావు, ఇంటి కనుకూలమైన స్థానము: చూ, స్థానము. 1. (నెల్లూరుజిల్లా ప్రాంతముల వాడుక.)

ఓక్రి. అం. బెండ; (బహువిదారణ స్ఫుటక ఫలము=బెండకాయవంటి యనేక గదులను గలిగి యనేక విధములుగా పగులును.)

ఓగాత్యము. వై. విశ. = అవజ్ఞాత - అవాచ్య. అమంగళము, అశుభమైనది: చూ, ఓగు. 2.

ఓగితము. వై. వి.=యుక్తమ్-యోగ్యమ్. ఇమ్మ. "సీ. ఆటలు పసిబిడ్డయాటలై పెంపఁజెయొరుల యాటలఁబడి నోగితముగ." లక్ష్మి. 2, ఆ. 90; "ఉ. అల్పునిగలిం గొలమాలిన ద్రిక్కు మీఁదనీ, రాజనసాధు పాటువడ నోగితమైతె మదీయవల్లభా." భో. 5, ఆ 288 చూ, యోగ్యము. 2.

ఓగిరము. వై. వి.=ఆహారః. రూ-ఓయిగము-ఓరెము, అన్నము; కాశీ. 4, ఆ. 133: చూ, సాదము (1).

ఓగిరాల జగన్నాధకవి. పా. 19 శతాబ్దము. ఇతఁడు రచించినవి సుమనోమనోభిరంజనము, ఆంధ్రపద పారిజాతము.

ఓగు. దే. వి. 1. అశుభము, కీడు. "ఓగుదాన వచ్చు." "ఓగుబాగెఱుఁగని." వేమన. 818; చూ, హాని. 2; విశ. 2. అశుభము, కీడైనది. "అది ఓగోబాగో.": ఓగాత్యము; (సం. ప):— అమంగళము, అప్రశస్తము, అవజ్ఞాతము, అశుభము; 3. అజ్ఞాని. "ఆ ఓగునోగు మెచ్చు" వేమన. 817: చూ, మూర్ఖుడు.

ఓగులాడుచు. దే. అ. క్రి. దేవురించు: చూ, దైన్యపడు.

ఓఘము. సం. వి. అ. పుం. 1. మూఁక: చూ, సమూహము; 2. అంపాచారము: చూ, ప్రవాహము. 1; 3. క్రమపద్ధతి: చూ, పరంపర; 4. కరచరణాదిగతి విశేషములయొక్క సమవాయము, నృత్తగీతాదులకాలము: చూ, తాళము. 2; 5. ఉపదేశము, మంచిమాట: చూ, హితవచనము.

ఓఘవతీపరిణయము. పా. ఈగ్రంథకర్త అక్కినేపల్లి నృసింహకవి. (18 శతాబ్ది.)

ఓచెల. దే అవ్య. రూ-ఓచెల్ల. సంతాపార్థకము. "మ. కలుచంగోకబిలంబు వెల్వడి... యాతని రిపుష్కపాలసంఘాత పో, చెల హస్తాంబురుహాంగులీ మయమహాసిద్ధావృద్ధ పల్లవాంచలముల్ మేపి భజించు జాంగలిక తేఁ సంగ్రామరంగంబులన్." నై. 5, ఆ. 157 (కొన్ని ప్రతులయందు ఒచ్చెల అనియు కలదు.): చూ, సంతాపము.

ఓచెల్ల. దే. అవ్య. —వై.— "క. ఓచెల్ల విగహీణీవధ, పే చతురతనీకు." స్కా. 3, ఆ.36

ఓజపదాంతము. పా. (క్వాడేరిటీవక.)

ఓజము. సం, వి. అ. పుం. 1. (జ్యోతిశ్శాస్త్రమునందు) బేసి: చూ, విషమము, అం 2. కావ్యగుణములు పదింటిలో నొకటి: చూ, కావ్యగుణములు.

ఓజస్సు సం. వి. స. న. 1. తేజము, జ్యోతి: చూ, వెలుతురు. 1; 2. బలము: చూ, శక్తి. 1; 3. ఉత్సాహము, పూనిక: చూ, యత్నము; 4. కిరణము: చూ, మయూఖము. 1; 5. ఆతపము, ఎండ: చూ, వెలుఁగు. 3; అం. 6. గుణములు ఇరువదియూఁడింటిలో నొకటి: చూ, గుణములు.

ఓజస్విత. సం. వి. ఆ. స్త్రీ. ఓజస్సు కలవాఁడుగానుండుట.

ఓజస్విత్వము. సం. వి. అ. న. —వై.—

ఓజస్వుఁడు. సం. వి అ. పుం. బలము మున్నగునవి గలవాఁడు: చూ, లావరి.

ఓజోభివృద్ధి. సం. వి. ఈ. స్త్రీ. బలము పెరుగుట.

ఓజోశనము. సం. వి. అ. పుం. ఒకానొక జ్వరము: చూ, రోగము. 1.

ఓజోహ్రాస్యము. సం. వి. అ. స. బలముతగ్గుట.

ఓజే. వై. వి. 1.= ఓజః. భయము. "చ. ఇర్వది భుజశాఖలుకొ బదిశిరంబులు నోజెయొనర్పఁ జూడ్కికిన్." రా ఆర, కాం. 2, అ. 105: చూ, వెఱపు; 2.=ఓజః. రూ-ఒజ్జే. ఉపాధ్యాయుఁడు. "సీ. మురసంహారయితఁడుమాయాజాలములకు నాడోజెసకల, మాయలు నీచేఁగమడిసె." భార. స్త్రీ 2, అ. 136: చూ, పంతులు. 1; 3.= ఊర్జ. ఉత్సాహము, పూనిక. "మ. హాలికుండెంతయు నోజెతోడునఁగ సీరాగ్రింబునంజోఁకి ప్రాఁ,ణు లనేకంబులు సచ్చ." భార. అర. 5, అ. 57: చూ, యత్నము

ఒజెపడు. ద్వ. అ క్రి. యుక్తమగు, క్రమపడు: చూ, సరిపడు.

ఓజెబంతి వై. వి. ఒజ్జెబంతి. "ఎ, గీ అనుపమ క్షాత్రి ధర్మ, పరతన్త్రప పంక్తికిఁడోజె బంతియనఁగ." శా. 1, అ: చూ, వేలుబంతి.

ఓజా. దే. వి. కమసాలి: చూ, స్వర్ణకారుఁడు.

ఓటు. దే. వి 1. భయము, దిగులు. "ఉ. ఎవ్వతెవీవు భీతహరిణేక్షణ యొంటిఁజరించె దోటలేకివ్వన భూమి." స్వా. 2, అ. 39: చూ, వెఱపు; 2. జంకు. "ఉ. ఓటయొకింత యేనియు సుయోధనుచిత్తమునందు లేమనీ, మాటలఁబోవునే దురభిమానము యొక్కుడు పూనుఁగాక." భార ఉద్యో. 3, అ. 104: చూ, సంకోచము. 3.

ఓటమి. దే. వి. 1. భయము, దిగులు. "క. ఓటమితో నెల్లప్పుడు, పాటవమునఁ బనులు చేసి." భాగ. 1, స్కం. 104: చూ. వెఱపు; 2 భంగము, చెఱుపు. "క. కావుననీ యోటమినీ, కేవిధమునఁ బాయు." కళా. 7, అ. 207: చూ, హాని. 2; 3. అపజయము: చూ, పరాజయము.

ఓటము. దే. వి. అపజయము. "ఉ. దుర్యోధనప రాయణుండైన యశ్వత్థామ రాయణుండు గెలుపునోటంబును సరిగానద్దమద్వయంబుతో వినోదించుచు." ఉ, హరి. 3, అ. 156; "నాయి కలంగందర్పుఁ డోటుంబోఁగఁ దలఁచి." అము. 5, అ: చూ, పరాజయము.

ఓటరు. ఆం. (రూ- వోటరు.) వోటు నిచ్చువాఁడు.

ఓటర్లపట్టిక. పా. (ఎలెక్టోరల్ రోల్.)

ఓటర్లు. పా. బ. అభ్యర్థులకు ఓట్లువేయువారు. (రూ-వోటర్లు.): చూ, ఓటరు

ఓటఱు. దే. అ. క్రి. రూ- ఓటాఱు. అశక్తుయగు. "గీ. వల్లియలువైచి రోదముల్ పెల్లుదరివ్వి, తార్చివేసతి యురలాగ్గి తనిసిడయ్యఁ, దోలిపోటులిపోనీక దొడ్డినాఁగి, పాడుఁవనడుఁవను నలుదెసఁబొంచియోడి." హరి. పూ 6, అ. 131: చూ, నిస్సత్వమగు.

ఓటాఱు. దే. అ. క్రి.—వై.— "క. వేలోక విలుగొని యమ్ములు, గీటిమెఱుఁగు నారసములు గిటికొలిపిఁనో,టాటిమెయింగ్రొన్నెత్తురు, పాఱనతఁడు తేరిమీఁదఁబడి మూర్ఛిల్లెన్." భార. ద్రోణ. 5, అ. 138. (పేరి. ఓటాఱుమ.)

ఓటి. దే. వి విముఖత్వము.

ఓటికుండ. దే. వి. పగిలినకుండ: చూ, భాండము. 3.

ఓటిపలుకు. దే. వి. 1.బెజ్జముగాని పగులుగానిఁ గల కుండలోనగువానిపలుకు; 2. పరపతి లేనిమాట, ఉత్తమాట: చూ, మాట, 1.

ఓటిమాట. దే. వి. ఉత్తమాట, ఓటిపలుకు: చూ, మాట. 1.

ఓటిల్లు. దే. అ. క్రి. ఓడు. "ద్వి. తన్నియంత టంబోక తనవీటిలోన నున్నం జెంపుమని యోటిలకాడె." రా. యు, కాం: చూ, సంకోచించు.

ఓటిల్లుచిందటు. దే. వి. ఒకానొక బాలక్రీడ. "ఎ, గీ. చిక్కావాబిల్లలోటిల్లు చిందటాదిరై న శైశవక్రీడా విహారసరణి." కాశీ. 3, ఆ. 33: చూ, బాలక్రీడ.

ఓటీశదేశరాజు. శా. (శ్రీయుత నీలకంఠదాస పండితులు. ఎమ్. ఏ. ఎమ్. ఎల్ ఏ.) తిబేటులో దొరికిన చరిత్రలో నాగార్జునుడు ఓటీశదేశరాజును బౌద్ధునిగాం జేసినట్లు కనంబడుచున్నది కళింగ. 272. పుట.

ఓటు. దే. వి. 1. అపజయము: చూ, పరాజయము; 2. భంగము, చెఱుపు: చూ, హాని. 2; అవ్య. 3. ప్రశ్నార్థకము. "తే. నీటంబుట్టినవాండు కాండోటువచ్చి, గాల్చుచున్నాండు జగమెల్లం గరుణలేక." స్వా. 3, ఆ. 41; పా. 4. అభ్యర్థికి వేయు జయసూచకపు గుఱుతు (+) "వాకు ఓటు నిచ్చినాండు. గెలిచితిని" (రూ-వోటు.)

ఓటుపడు. దే. వి. 1. ఓడు. "వ. ఏనోటుపడితి నేని నఖిలమహీరాజ్యంబు నీయదియు. నీవోటుపడితేని దమయంతినాయది." భార. అర. 2, ఆ. 224: చూ, ఓనుదీయు 1; 2. ప్రమాదపడు. "వ. మతియును బ్రియాలాపంబులు పలుకనోమాయు మృదుమధుర భాషణంబులకు నోటుపడి గార్దభం బిట్లనియె." పంచ. వా. 4, ఆ. 98: చూ, మోసపోవు; స. క్రి 3. అవమానపెట్టు. "గీ. మున్ను దనోటువడి మతివన్ను నోట్పుపడియునో నన్ను మున్నోటువడి విభుండు, గ్రిష్టందనోటువడియెనో యన్న నాకు, నెఱుంగం జెప్పుము దీనినేవాఱుంగుదేని." భార. సభా. 2, ఆ. 209; "తరువోజ. ధర్మతనూజుండు దానోటువడియె" భార. సభా. 2, ఆ. 207: చూ, భంగించు.

ఓటుపాటు. ద్వా. వి. అపజయము. "గీ. మొనసి నిసితాస్త్రములువాని ముఖమునిండ, దీటుకొలిపిన వాండోటుపాటులేక" అధ్యా. యు, కాం 1, ఆ 325: చూ, పరాజయము.

ఓటువుచ్చు. దే. ప్రే. ఓటువోవు.

ఓటువోవు. దే. స. క్రి. (ఓటు + పోవు) అవమానపెట్టు. "సీ. ధర్మతనయునిచేనిష్ట దన చెడ్డు ఫలియించె ననియను జూదంబునందు బ్రాణ॥ ఆ. మోటువోయె." భార. స్త్రీ. 2, ఆ. 136: చూ, భంగించు

ఓటుసేయు. ద్వా. అ. క్రి. (ఓటు + చేయు.) —వై.— "క. పొన్నపువ్వునోడం బోల్చు లోకులమాట, నోటుచేసి..... వేస్పకాండ్రమాట చేటుచేసి." రసి 6, ఆ. 100.

ఓడ. వై. వి.= హోడః. నావ, తరణి. "ఆ. ఓడసత్యమెల్ల నోగిసముద్రములోన." వేమన. 322: చూ, హోడము.

ఓడంగి. వై. వి. 1. ఓడవాండు, నావికుండు: చూ, సరంగు; 2. చిన్నదోనెనడపువాండు, పడవవాండు: చూ, సరంగు; 3. దోనెకులో తట్టువేసెడు మాలము.

ఓడకంబము. ద్వా. వి. ఓడనడుమ వేయు నిడుపాటి స్తంభము. ఓడకొడికంబము: చూ, కూపము. 3.

ఓడకేవు. ద్వా. వి. అరగము: చూ, తరపణ్యము.

ఓడకొడికంబము. ద్వా. వి: చూ, ఓడకంబము.

ఓడకొయ్య. ద్వా. వి. గుణవృక్షకము: చూ, స్తంభము. 1.

ఓడపల్లి. శా. రూ-వాడపల్లి. (శ్రీయుత భావరాజు వేంకటకృష్ణారావుగారు, బి, యె, బి, యెల్.) ముఖలింగము — (వంశధార) నదికిపుడు పడమటియొడ్డున వాడవలస యనియు, ఓడవలస, వాడపల్లి, (ఓడపల్లి) యనియు రెండుగ్రామములు ఒకదానికొకటి అరమైలు దూరమున నుండినట్లు గ్రామవాస్తవ్యులు దెలుపుదురు. కళింగ. 196 పుట.

ఓడప్రయాణికుఁడు. పా. కలమరి.

ఓడమాలి. ద్వ వి: చూ, సరంగు

ఓడము. సం వి. అ. పుం. రాగాలాపము, ఆలత్తి: చూ, స్వరము. 2.

ఓడరేవు. పా. (పోర్టు) రేవుపట్టణము. "బందరు ఓడరేవులలో గొప్పది."

ఓడించు. దే. స. క్రి. గెలుచుకొను: చూ, జయించు. (రెఫ్యూలస్.)

ఓడిక. సం. వి. అ. స్త్రీ. 1. ఒకరకము వడ్లు: చూ, ధాన్యము; దే వి. (1) జలదారి: చూ, తూము. 2; (2) తనయిచ్ఛ బారెడునీరు, అంపాచారము. "క. ఏడాకు పొన్నకొమ్మలు... దై, నోడికలయి పువ్వుఁదేనెలు గలుగ నొప్పెన్." హరి. పూ. 7, అ. 117; "చ. అనవిని మేఘవర్ణుఁడని లాత్మజుతో నను...సురసింధులోయములఁ గూడిన యోడిక వాఁగుకైవడిన్." కై. 1, అ. 99: చూ, ప్రవాహము. 1; 3 మనుష్యులచేతఁ ద్రవ్వఁబడిన చిన్న నీటికాలువ, కుల్య: చూ, నది.

ఓడిగిల్లు. దే. అ. క్రి. 1. ప్రవహించు. "గీ. ఉదకమున్నత భూమిపైనుండలేక, పల్లమున కోడిగిల్లినపగిది." కాశీ. 3, అ. 101: చూ, వెల్లిగొను; 2. పరుగిడు. "క. వెన్నెల పడమటిదిక్కునకున్, బలపలనై యోడిగిలఁగ బలపలవేగన్." కై. 1, అ. 186: చూ, పరుగెత్తు; 3. కొలఁకు. "సీ. బ్రహ్మరంధ్రముపోవఁ బాతియయ్యిందిరియుదర్శ మోడిగిల్లె నేత్రములలోన." కాశీ. 4, అ. 174: చూ, స్రవించు.

ఓడినక్క. ద్వ. వి పొట్టినక్క: చూ, నక్క. (అప్ర)

ఓడు. దే. వి. 1. అపజయము, ఓటము: చూ, పరాజయము; 2. ధార, కుండలోనగువాని తూఁటు. "ఓటికుండ.": చూ, రంధ్రము.1; అ. క్రి. 3. అపజయపడు. "క. వినుకర్ణునకే నోడితి, ననసేటికినీవు నోడితనిలజమాదీ్రి, తనయులు మున్నే యోడిరి, మనతోఁగూడం గఁగంసమర్థియునోడెన్." భార. కర్ణ. 3, అ. 58: చూ, వెనుదీయు. 1; 4. పరుగిడు. "చ. వెఱచినిమీలితాక్షులయి వెన్క కొదింగెడి పుప్పొఁబోఁడులన్, వెఱవకుఁ డోడకుండనుచు." హరి. పూ. 8, అ. 46: చూ, పరుగెత్తు. 5. బెదరు. "వ. అనిన నమ్మునివరుండు గరంబు సంతోషించి నాకు నిష్టంబుసేసిన దాన నీకన్యాత్వంబు దూషితంబుగా దోడకుమని దానికి వరంబిచ్చి నీవు వసువనురాజర్షి వీర్యంబునం బుట్టినదానవు గాని మాతకుల ప్రమాతవుకావని చెప్పి" భార. ఆది. 3, అ.41: చూ, వెఱచు; 6. కొంకు. "మ. అని ప్రార్థించినఁ జంప నోడి కృపతో నావేళకుం బోయె." మై. 2, అ: చూ, సంకోచించు.

ఓడుబిళ్ల. దే. వి. ఇంటిపైఁ గప్పెడు పెంకు. "కంప్రటోడు బి, ళ్లలగరిడీలు శిలల శిలాతలముల్." వసు. 4, అ. 72: చూ, పెంకు.

ఓడోమెటర్. ఆం. శకటవేగదర్శక యంత్రము.

ఓఢ్యాణము. సం. వి. అ. న. 1. ఒడ్డాణము: కాంచీభూష. "విచిత్రోఢ్యాణబంధేన కటికోభాం విధాయ న." హాలాస్యమాహాత్మ్యము. 26, అధ్యాయము: చూ, భూషణము. 2; 2. కూర్చుండు పీఁట: చూ, పీఁట.

ఓఢ్రదేశము. సం. వి. అ. పుం. 1. ఒరిస్సా అను ఓఢ్రదేశము, ఉత్కలము: చూ, దేశము; శా. 2. (శ్రీయుత నీలకంఠదాస పండితులు. ఎమ్. ఎ., ఎమ్. ఎల్. ఎ.) బుద్ధదంతము పూజ హిందువులవలంబించిన వెంటనే ఓఢ్రదేశముయొక్క ఆర్యత్వమేర్పడి గౌఢ్రదేశము పవిత్రక్షేత్రమైనది కళింగ. 278. పుట; (శ్రీయుత భావరాజు వేంకటకృష్ణారావుగారు, బి. యె, బి. యల్.) ముఖ్యలింగము.—భువనేశ్వరదేవాలయము ఓఢ్రదేశమునందు వ్యాపించిన ఔత్తరాహ ఆర్యవాస్తు సంప్రదాయము ననుసరించి కట్టఁబడినదని నిర్ణయింతురు కళింగ. 202 పుట; (శ్రీయుత రాళ్లబండి సుబ్బారావుగారు, ఎం. ఎ, ఎల్. టి.) ఓఢ్రదేశము బౌద్ధయాత్రికులకు పుణ్యస్థలమని తెలియుచున్నది. ప్రసిద్ధిచెందిన నాగార్జునుఁడు కళింగ, ఓఢ్రదేశములను మహాయాన బౌద్ధమతశాఖలోనికిఁ బ్రవేశపెట్టెను. కళింగ. 508. పుట; ఇత్యాది.

ఓఢ్రపుష్పము. సం. వి. అ. పుం. జప దాస సము *: చూ, హయజీవనమారకము.

ఓఢ్రము. సం. వి. అ. పుం. 1. —పై—; 2. ఉత్కలమను ఓఢ్రదేశము. (చూ, ఓఢ్రదేశము.): చూ, దేశము; అఁ. 3. ఆర్యావర్తాదిదేశములలో నొకటి: చూ, దేశములు; 4. ఒకానొక భాష: చూ, భాష. 1. శా. 5 (శ్రీయుత అవసరాల జగన్నాథరావుగారు, బి. ఎ, బి. ఎల్.) "చౌక్కపాడు." (గుమ్మూరు-ఉదయగిరితాలూకా) ఈ ప్రాంతములలో కొందువారు ఓఢ్రము మాట్లాడగలరు. కళింగ. 37. పుట.

ఓఢ్రుఁడు. సం. వి. అ. పుం.=ఒడ్డె, ఒడ్డెవాఁడు: చూ, ఒడ్డియ.

ఓఢ్రులు. శా. (శ్రీయుత రా॥ సుబ్బారావుగారు. ఎమ్. ఎ., ఎల్. టి.) ఇచ్ఛాపురము. పర్లాకిమిడి ప్రదేశములకు ఉత్తరభాగమునను పశ్చిమభాగమునను యెక్కువగా ఓఢ్రులు నివసించుచున్నారు. కళింగ. 10. పుట; తైత్తిరీయ ఆరణ్యకమందును మహాభారతము నందును ఓఢ్రులను జాతివారుగ పేర్కొనఁబడిరి; (శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవవర్మగారు.) కళింగరాజయిన చిత్రాంగదుని కూఁతును దుర్యోధనుఁడు పెండ్లాడినట్లు మహాభారత శాంతి పర్వమున నున్నను మీఁదనుదాహృతమైన "అంగవంగ కళింగేషు" అను శ్లోకమునుబట్టి కళింగదేశ మపవిత్రమయినదనియు, నందలి యాదిమవాసులు పతితులును, మ్లేచ్ఛులుగ నెన్నంబడు చుండిరనియుఁ దోపకమానదు. అట్టి యాదిమవాసులలో నోఢ్రులను తెగవారిప్పటికిని గలరు...మనుస్మృతి దశమాధ్యాయమందలి "శనకైస్తు" "పౌండ్రకాశ్చౌఢ్రద్రవిడాః" అను శ్లోకద్వయమును బట్టి యోఢ్రులు పతితక్షత్రియులయి యనార్యులలోఁ జేరినట్లు కనంబడును. "తథాంధ్రాన్ద్రావిడాన్పాండ్రాశ్చోలాంశ్చైవ సకేరళాన్." అని రామాయణమందును, "పాండ్యాంశ్చద్రవిడాంశ్చైవ సహితాంశ్చోఢ్రకేరళైః" అని మహాభారతమందును వారుగ్గడింపఁబడియున్నారు. వారుత్కళకళింగములోని "ఖోర్ధా" ప్రదేశమున వసించుటవలనఁ దత్ప్రదేశము "ఓఢ్రదేశ" మయి; సామాన్యజన వ్యవహారమున "ఒడిశా" యయి ఆంగ్లోచ్చారణ ప్రభావమున నిపుడు "ఒరిస్సా" యయినది. ఇత్యాది. కళింగ. 545 పుట; (శ్రీయుత రా॥ సుబ్బారావుగారు. ఎం. ఎ, ఎల్. టి.) కొంగోద, ఓఢ్ర, ఉత్కళదేశములు కలసి ప్రస్తుతము "ఒరిస్సా" దేశమైనవి;...కళింగులప్రభ తగ్గిన తర్వాత ఉత్తర కళింగదేశములోనికి పశ్చిమ

ప్రాంతములనుండి ఓఘ్రులు వలసపోయిరి. ఈ సముద్రప్రాంతపు ఓఢ్రదేశము 10 000 చతురశ్రమైళ్లు విస్తీర్ణముగలది. పర్వతప్రాంత దేశము మూడింతలుండును. ఇత్యాది కళింగ. 557. పొగటు.

ఓణి. దే. వి. 1. ఉత్తరీయము, కంచుకా: చూ, వస్త్రము; 2. పరికిణీ (లంగా) పైన యుక్త వయస్సు వచ్చిన ఆడువారు భుజముపైకి వేసి కొను పైట: చూ, వస్త్రము. (రూ-ఓణీ)

ఓణీ. దే. వి. —పై.—

ఓతప్రోతము. సం. విణ. (అ. ఆ. అ.) నిలువుగాను, అడ్డముగాను అంతట వ్యాపించియున్నది; విరివియైనది చూ, వ్యాప్తము. 4.

ఓతము. సం. వి. అ. న. నిడుపుపోగులు.

ఓతువు. సం. వి. ఉ పుం. పిల్లి: చూ, మార్జాలము.

ఓతూపద్రవము. సం. వి. అ పుం. పిల్లివాయిడి.

ఓతూపాగమము. సం. వి అ. పుం పిల్లిదగ్గఱకు వచ్చుట.

ఓదనభక్షిక. సం. వి. అ స్త్రీ. అన్నముతినుట.

ఓదనము. సం. వి అ. పుం. న అన్నము: చూ, సాదము. (1.)

ఓదనాహ్వయా. సం. వి. ఆ. స్త్రీ. ముత్తవపులగము *: చూ, సహదేవ.

ఓదము. వై. వి. శ్వభ్రము, ఒగ్గము, ఏనుగునుబట్టెడి పల్లము. "క. వల యురివోగుముగాలము, కలిగిక దామ్యగముఁ బట్టిగజము ఘుమముద, త్తులు పట్టుమరట్లయి లేద్, జ్ఞులు విజ్ఞానంబు కలిమిజాతుడు పురుషక." భార. శాంతి. 4, ఆ. 181; "గీ. వల్లియలు పైచి యోదముల్ పెల్లద్రవ్వి" (ఇక్కడ వృషభములను పట్టుకట్టె ఘట్టము.) హరి. పూ. 6, ఆ; "ఇవ్వలవ్వలనుండి యొడత్రవ్వ ఖండద్రవ్విన యోదంబులంబడి క్రొవ్వఱుగక మన్యంబునివ్వటిల్లం బట్టువడిన దివ్యంగులును." హ, హరి. 4, ఆ. 29; "ద్వి అసురేశుఁడను లులాయముఁ బట్టితేర, నాఅపురాఁ ద్రవ్విన యోదంబులనఁగ, నెఱపిన పరిఖల నెలకొన్నదాని" రా. యు. కాం: చూ, వారి. 6

ఓదారుచు. దే. స. క్రి: ఆశ్వాసించు: రూ-ఓదార్చు: చూ, సమాశ్వాసించు.

ఓదార్చు దే. స. క్రి. —పై.—

ఓదారుపు దే. వి. ప్రశ్రయము. రూ-ఓదార్పు: చూ, సమాశ్వాసించు.

ఓదార్పు. దే. వి. —పై.—

ఓదియ. దే. వి. కోతకోసి చేనియందక్కడక్కడ నుంచెడు పెన్నుపోఁచలప్రోగు. రూ-ఓదె: చూ, పన.

ఓదె. దే. వి. —పై —

ఓదెకొంగ. ద్వ. వి. ఓదెకొఱకు పంటకాలములోవచ్చు ఒకగతిము కొంగ: చూ, బకము.

ఓదెకొఱకు. ద్వ వి. —పై.—

ఓద్యోలి. సం వి. ఈ. స్త్రీ. అవపాలిక. కంచెకోట: చూ, ప్రాచీనము 1.

ఓన్ ప్రెజంటెన్సు బిల్ ఆం. చూపించగానే చెల్లించవలసిన హుండీ.

ఓనరు ఆం. స్వంతదారు.

ఓనరుషిప్పు. ఆం. స్వత్వము; స్వామిత్వము; హక్కు, యజమానత్వము.

ఓనస్. ఆం. బరువుభారము, బాధ్యత.

ఓనికట్టు. దే. వి. కొండలనడుమ గొందిదారి: చూ, కనుమ.

ఓపమి. దే. వి. బద్ధకము, జడ్డుదనము, స్త్యానము: చూ, విలంబము. 1.

ఓపిక. దే. వి. 1. ఓర్పు, బలము. "ఓపికవాని నీకుఁగల యోపిక వానికిలేదు.": చూ, శక్తి. 1; 2. క్షమ, ఓరిమి. "ఉ. ఓపికలేక

చచ్చిన మహోరగముం గొనివచ్చి కోపితో, తాపసుమూఁపుపై నిడిన దారుణచిత్తుఁడ." భాగ. 1. స్కం: చూ, వినయము. 1.

ఓపికకలవాఁడు. ద్వ వి. శ్రద్ధగలవాఁడు: చూ, శ్రద్ధాళుఁడు.

ఓపు. దే. వి. 1. బలిమి. "ఉ. అన్నవైఁ దప్పు ఘటించి నీవునాకతాలిమిగల్గిన వాఁడవైతె పంపొప్పినఁ జెల్లెనీదువిలుపోపును జాతము గాకయివ్వటుల్." భార. విరా. 5, ఆ. 93: చూ, శక్తి. 1; 2. క్షమ, ఓరిమి. "వ. నీవు నాకు శాపంబిచ్చినానే నలిగి నీకుఁ బ్రతిశాపం బీనోపనవాఁడనుగాను వినుము." భార. ఆది. 1, ఆ. 188: చూ, శాంతము. 1; అ. క్రి. 3. చాలినంతయగు: చూ, పర్యాప్తమగు; 4. చాలు "వాఁడీపని చేయనోపును": చూ, నేరుచు.

ఓపువాఁడు. ద్వ. వి. నేర్పరి: చూ, సమర్థుఁడు.

ఓపె. దే. అవ్య. స్త్రీనిపిలుచుటను దెలిపెడి: చూ, ఓమె.

ఓపెన్ క్రెడిట్. ఆం. ఎట్టిహామియు లేకుండఁగనే ఖాతాదారులకు బ్యాంకివారిచ్చు పరపతి.

ఓమటి. దే. వి. అన్నము, ఓగిరము. "సీ. అన్నం బువెలయుచుండు, బువ్వకూమటికూడు భో నమువంటకం బోరెమోగిరమన." ఆం, భా. ద్వి. వై. 257: చూ, సాదము. (1)

ఓమనగాయలు. ద్వ. వి. బ. (ఓమన + కాయలు) ఓమనగుంటలాడు గింజలు.

ఓమనగుంటలు. ద్వ. వి. బ. ఒకానొక బాలికాక్రీడ. "మ. బొమ్మపెండ్లిండ్లు గుజ్జనగూళ్ళు చ్చనగండ్లు పింపిళులుకుచ్చెల్ గీరనంగింజలోమనగుంటల్" కళా. 6, అ: చూ, బాలిక్రీడ.

ఓమనపీఁట. ద్వ. వి. ఓమనగుంటలాడుపీఁట.

(ప్రక్క-కు ఏడేసిగళ్ళుచొప్పున రెండుప్రక్కలకు పదునాల్గు గళ్ళుండును.)

ఓమము. దే. వి. దీప్యము. (సం- అజమోదా; హిం- అజవాయన్; అర- ఓమం.) *: చూ, యవాని.

ఓము. దే. స. క్రి. కాచు. "గీ. ధర్మసాధనంబు తనువుధర్మముపరి, జ్ఞానదాయియట్లు కానఁదనువు, నోమవలయు." భాగ. అశ్వ.1, ఆ.164: చూ, రక్షించు.

ఓమె. దే. అవ్య: చూ, రూ- ఓపె. "సీ. ఓమె యోపెయనంగనొప్పు స్త్రీసంబోధనార్థమై." ఆం, భా. తృ. అవ్య. 72.

ఓయన. దే. వి: చూ, రూ- ఒయ్యన.

ఓయారము. దే. వి. చూ, రూ- ఒయ్యారము.

ఓయారి. దే. వి: చూ, రూ- ఒయారి

ఓయి. వై. అవ్య.= హై, హో, పురుషసంబోధనార్థకము. రూ- ఓయీ: చూ, సంబోధనము.

ఓయియమ్మ. ద్వ. అవ్య. చేటికాది సంబోధనార్థకము: చూ, ఓసీ.

ఓయిరము. వై. వి.= ఆహారః. అన్నము, రూ- ఓగిరము. "గీ. అగ్నిమసలోన నొక్కరుండో నొకాఁడో, చేయఁదేమారుతము మనచెప్పినట్లు, వరుణుఁడెవ్వరివాఁడు ముప్పూరుమలేక యాయితంబగు నెబ్భంగినోయిరంబు." కాశీ. 5, ఆ. 297: చూ, సాదము (1)

ఓయీ. వై. అవ్య.= హై, హో: చూ, రూ- ఓయి.

ఓర. దే. వి. 1. ఒడ్డు: చూ, తీరము; 2. అంచు: చూ, చెంగు; 3. ప్రక్క, వైపు: చూ, పార్శ్వము. 2; అవ్య. 4. సాచ్యర్థకము. "సీ. ఓరనాసాచ్యర్థమొప్పును" ఆం, భా. తృ. అవ్య. 72; వై. వి. 5.= హోరా.

అహోరాత్రము, ముప్పది ముహూర్తముల కాలము, రేఁబవలు: చూ, హోర. 1; విశే. 6. ఒరగినది. "ఓరచూపు, ఓరగచ్చ" మొ: చూ, భుగ్నము 1; 7. వంగినది, వంకరైనది. "ఉ. విశ్వధరాతలేశ్వరుం,డోర యొనర్చె." వై. 3, ఆ. 89: చూ, వంకర.

ఓరంతప్రొద్దు. వై. వి.= హోరా. (ఓర + అంతప్రొద్దు) 1. దినమంతయు. "సీ. అతనుబ్బకయున్న నైననుశివరాత్రి యోరంతప్రొద్దునుపవసించె." కాశీ. 4, ఆ. 133; 2 =హోరా.సర్వకాలము ఎల్ల కాలము. "ఎ,గీ. నెలకొకొకటి యొకయందు వేళ్లఁజూప, నెంతవాఁడక్కుమారు నోరంత ప్రొద్దుఁగలసి." ఉ, హరి 5, ఆ. 282; "మ. ఆయుర్వేదమోరంతప్రొద్దులుఁ జెప్పక." స్వా. 5 ఆ. 7: చూ, సతతము. 2. (పురుషోత్తమకవీయము.)

ఓరగచ్చె. దే. వి. (ఓర + కచ్చె.) ప్రక్కకొదిఁగించిన కాసీసము. "సీ. చేనిచేని యోరగచ్చ గఁజేసి నిలుచుండికాల్మడి విడుచుఁదక్కక వెలంగి." భల్లా. 3, ఆ. 35: చూ, బొట్టము.

ఓరగిల్లు. దే. అ. క్రి. 1. అపసరిల్లు: చూ, విరియు. 5; 2. అవనతమగు. "సీ. మందాకినీతనయుఁడేచి, ...దిరుగుడు వడ నోరగిలఁగఁ బెల్లఁ,గిలఁగఁ దల్లడ వడరణక్రీడసల్పె." భార. భీష్మ. 1, ఆ. 268: చూ, వ్రాలు.6.

ఓరచూపు. ద్వ. వి. వక్రదృష్టి, వంకరచూపు: చూ, వాలుచూపు.

ఓరచ్చులు. ద్వ. వి. బ. (ఓర + అచ్చులు.) గుదికాలుంచెడు చోట ఎత్తుగా అట్టులువేసి కుట్టిన ఓరట్టుచెప్పులు. "క. పొలుసీలి కాసెయును బద్ధములనోరచ్చులు ధరించి." హరి శ్చ. 5, ఆ. 111: చూ, పాదుక.

ఓరట్టుచెప్పులు. ద్వ. వి. బ. (ఓర + అట్టుచెప్పులు. —పై.—

ఓరణము. దే. వి. ఒకరకము డేగ. "సీ. కాఁకాఁ బౌఁజులఁబోవఁగా నీకి వాని నోరణములఁ బఱపి శిక్షింపఁబనుచుటుమి" రసి. 1, ఆ. 115: చూ, శ్యేనము.

ఓరపాక. దే. వి. పంచెను దూలములులేక నేలి ప్రక్క వంచికట్టినశాల, పాదలి, మోరపాక: చూ, గృహము. 1.

ఓరపాటు. ద్వ. వి. ఒరగుట "ఉ. అందునవ్వొచ్చి పక్షిముఖుఁడల్గి గదాహతి మాణిభద్రుమూఁ,పింజలకించి కొట్టిఁజలించి యతండల మూఁటి యోరపాటొందె." ఉ, రా. 3, ఆ. 40. చూ, ఒరగుడు.

ఓరపారము. దే. విశే. ఎగుడు దిగుడు: చూ, విషమము.

ఓరవలి దే. వి పలురంగులచీర: చూ,వస్త్రము.

ఓరవోవు. దే. అ. క్రి. (ఓర + పోవు.) అవనతమగు,వంగు. "తే. అతనిఁగాంచితినతఁడకు లడరఁ దలు,చూడ్కి నామోముచక్కఁగాఁ జూడకోర, వోవఁజూచుచు." భార. శల్య. 2, ఆ. 9. "పాలఁతికన్నొమ లోరవోనివిండ్లు." చంద్రా. 6, ఆ. 128: చూ, వ్రాలు. 6.

ఓరసింపు. వై. వి.= హోరా. ఓరసిల్లుట. "సీ. విడిచియు విడఁజాల కడతాఁకుపిడ్గు మోరోరసింపుల యింపుతారసింప." అని. 3, ఆ.95: చూ, ఓసరింత. (పురుషోత్తమకవీయము.)

ఓరసిలు. వై. అ. క్రి.=అపసర. అపసరిల్లు.రూ-ఓరసిల్లు. "చేయిసాఁచిన నోరసిలు పరాజానన." కవి. 3, ఆ: చూ, విరియు. 5.

ఓరసిల్లు. వై. అ. క్రి = అపసర.—పై.—

ఓరి. దే. అవ్య. నీచసంబోధనార్థకము: చూ, రూ-ఓరీ.

ఓరిమి. దే. వి. క్షమ. ఓరు: చూ శాంతము.1.

ఓరీ. దే. అవ్య. రూ-ఓరి: చూ, సంబోధనము.

ఓరు. దే. వి. 1. ఇంటి తిన్నెగోడల యడుగునను మూలలను తీర్చెడు ఎఱ్ఱమట్టిపట్టె: చూ, పట్టెయ. 6; వై. ఉప.=ఉరు. పృథువు, పెద్ద. "ఓరుగాలి వీచుచున్నది.": చూ, విపులము.

ఓరుగల్లు. శా. (మ. రా. శ్రీ. మల్లంపల్లి సోమశేఖరశర్మగారు) కాకతీయులు: కళింగము.— ఓరుగల్లు రాజధానిగా ఆంధ్రదేశమును బరిపాలించినవారు కాకతీయులు. కళింగ 377; రుద్రమదేవుఁడు ఓరుగల్లు మొదలు సింహాద్రి వఱకు గల భూమిని పాలించెను. కళింగ.386· పుట.

ఓరుగాలి. ద్వ. వి. ప్రకంపనము, మిక్కిలి బలముగల వాయువు. "ఓరుగాలిలో బొమ్మలాట." "వ. తద్ఘనఘనాఘన కల్పితమైన పెక్కియుం, బొఱలుచు నోరుగాలి మొదలూడఁగఁ గూలెడు మ్రానులకైవడిన్." పా 5, ఆ. 31: చూ, వాయువు.

ఓరుచు. దే. అ. క్రి. 1. రూ- :చూ, ఓర్చు క్షమించు. 2. రూ-ఓర్చు సైచు. "క. భారతవంశాచార్యుఁడు, భారద్వాజుండు నా కపాయము సేసెన్, ఘోరాజినతని నోర్చున్, పాగ పరాక్రము సుపుత్త్రుఁ బడయఁగవలయున్." భార. ఆది. 7, ఆ. 15: చూ, సహించు; 3. రూ-ఓర్చు. ఉపశమిల్లు: చూ, కుశిక్షు. 4, 4. రూ- ఓర్చు. క్షయించు, తగ్గు: చూ, కృశిక్కు. 9

ఓరుతీయు. దే. అ. క్రి. ఇంటి తిన్నెగోడల యడుగునను మూలలను ఎఱ్ఱమట్టితోఁ బట్టెలు తీర్చు, చూ, పూయు.

ఓరుపరి దే. వి. (ఓరుపు + అరి.) రూ-ఓర్పరి. తాలిమికాఁడు: చూ, సహనుఁడు.

ఓరుపు దే. వి. 1. రూ-ఓర్పు. క్షమ: చూ, శాంతము. 1; 2. రూ-ఓర్పు. గెలుపు: చూ, జయము. 2; 3. రూ-ఓర్పు. సైరణ: చూ, సహనము.

ఓరెము. వై. వి.=ఆహారః : చూ, రూ-ఓయిరము. "సీ. నీతల్లి లచ్చిమనే సంతసిల నోరెములుపెట్టుఁ బుడమి వేల్పులకునెల్ల." అచ్చ. బాల, కాం. సీతక. 15.

ఓర్చు. దే అ. క్రి: చూ, రూ-ఓరుచు.

ఓర్పరి. దే. వి చూ, రూ-ఓరుపరి.

ఓర్పు. దే. వి· చూ, ఓరుపు. (క్షమాజయములకు.—"గీ ఓర్పుగలవారలా మీఁదదర్పితారి, గొరూర్పుగలవారు" పాంచా. 4, ఆ 52.)

ఓర్త. వై. స. ఏ. రూ-ఒకర్త: చూ, ఒకతె.

ఓర్తి. వై. స. ఏ. రూ-ఒకర్తి —పై.—

ఓర్తు వై. స. ఏ. రూ-ఒకర్తు: —పై —. కాశీ 6, ఆ. 262.

ఓర్తుక వై. స ఏ. రూ-ఒకర్తుక. —పై.—.

ఓర్తె. వై స ఏ. రూ-ఒకర్తె. —పై.—

ఓర్వనివాఁడు. ద్వ. వి. అసహనుఁడు: చూ, నూడుకోఁడు.

ఓర్వమి. దే. వి. 1. ఓర్వలేనితనము: చూ, నూడు. 1; 2. తాలిమిలేమి: చూ, కాంతాశము.

ఓఱు. దే వి. 1. ధ్వని, అలికిడి: చూ, స్వరము. 2; 2. వర్షవాతాదిధ్వని: చూ, స్వరము. 2.

ఓల. దే, వి. 1. నెపము: చూ, వ్యాజము. 1; 2. అపజయము, ఓటు: చూ, పరాజయము; 3. జలక్రీడా సమయమునందు ప్రేరేపించుటకై యుపయోగించునట్టి శబ్దము. "లయగ్రాహి. ఓలయనుచున్ వలను గోలియనుచున్." శశా. 6, ఆ. 231; "గీ. ఓలలిడి పట్టసరిగిన నొయ్యనీటు, కునిఁగి దవ్వులలే

తురు ముదితలు." య. 3. ఆ 66: చూ, స్వరము. 2.

ఓలగందము. ద్వ. వి. పూసినపసుపు. "సీ. అను దినంబును బాలికారంభ వేళల నోలగందంబు తో నుదకమాడి." కాశీ. 3, ఆ. 212: చూ, పూఁతపసుపు.

ఓలగము. దే. వి. 1. కొలువు. "ఉత్సాహ. కొసలో మృగంబు లోలగంబు సేయుచుండు న, మన్మని మండలేశ్వరుండు మనలఁ గూడు జాడలేరు" రామా. 2, ఆ 78: చూ, సభ 2; 2. కొలువుకూటము. "క. భ్రాజిత మణి భూషాంబర. రాజీవలస సమవిభా విరాజితులగుటన్, భోజుని నోలగమునఁగవి. రాజులరాజులను దెలియరా దెవ్వరికిన్." భో. 2, ఆ 55: చూ, సభ. 2

ఓలగించు. దే స. క్రి. కొలుచు. "సీ. యోగీం ద్రవంద్యుఁడయ్యును సుగ్రీవుని నోలగించిన నాటి యొచ్చెమొకటి." జై. 1. ఆ. 44: చూ, సేవించు

ఓలచెంగినాలు. దే. వి. బ. అపజయము, ఓటమి. "సీ. అపజయ సంజ్ఞయైయులరు బన్నము విఱు గోటమియోడుట యోలచెంగి, నాలు విఱుగుడునోటునా." ఆం, భా. ద్వి. కు. 224: చూ, పరాజయము.

ఓలమాసగొను, ద్వ. అ. క్రి. (ఓలము + ఆస + కొను) తిరోహితమగు. "క. అతిథినినుఁ గోర నేనియు. మతిఁగింకిరిపడక యోలమాసగొనక నీ, వతనికిఁ బ్రియంబుసల్పుము" భార. అను. 1, ఆ. 68; "గీ. పృథ్వీశతనయ, యగ నికాంతరమున నోలమాసగొనియె." వై. 4, ఆ. 97: చూ, మఱుఁగుపడు.

ఓలము. సం. వి.అ. పుం. 1.=అల్లము* చూ, శృంగబేరము. (రూ-ఓల్లము); 2. రూ-ఓల్లము. కంద *. చూ, సూరణము; దే. వి. (1)అడ్డ పాటు: చూ, వ్యవధానము; (2) దేహము, ఒడలు. "ఓలము తోడినన్ బ్రియో,ద్వృత్త విశాలవృక్షమున పేరెడునట్లుగ వ్రాసి చూపి." కవిక. 3, ఆ; "ఉ. ఓలమువంచి యొయ్యన రఘూద్వహుఁ డమ్మరిఁబోసి కట్ల విన్యాసములముదాఁక విల్ దివిచి." మొల్ల.కిష్కిం, కాం: చూ, శరీరము; (3) వృక్షము లోనగు వానిచే మఱుఁగుచోటు. "క. పెనుమిత్తిరి పల్లంబిది, యనకుండఁగ నోలమును బయలు నొక్కటిగాఁ, గనువిచ్చుటయును మోడ్చుట యును సరిగాఁదమముపర్వె నుర్వీందోత్తంస." భార. విరా. 2, ఆ. 321: చూ, మఱుఁగు చోటు; (4) మూలధనము, అసలు: చూ, పంచిమొదలు.

ఓలలాడు. దే. అ. క్రి. (ఓలలు + ఆడు) 1. రూ-ఓలాడు. స్నానముచేయు: చూ, నీళ్లాడు; 2. నీళ్లలోమునుఁగక మీఁద సంచరించు. రూ-ఓలాడు. తెప్పలదేలు: చూ, తేలు. 4. (ప్రే. ఓలలార్చు.)

ఓలాకు. దే. వి. అలసట: చూ, శ్రమము. 1.

ఓలాకుపడు. ద్వ. అ. క్రి. అలయు, శ్రమపడు. "వ. ప్రజల నోలాకుపడనీక ...దాడిమెయిం జని." భార. విరా. 3, ఆ. 182: చూ, వేసరు. 2

ఓలాడు. దే. అ. క్రి. (ఓల + ఆడు) చూ, రూ-ఓలలాడు. (నీళ్లాడు.—"వ. కాంతేయం బున నోలలాడుదము." భీ. 6, ఆ. 107; తేలు.—"గీ. అతులితానందజలధి నోలాడుఁగాత." లక్ష్మ. 1, ఆ. 25 టీక.)

ఓలి. దే. వి. 1. ఉంకువ: చూ, శుల్కము; వై.వి. 2.= ఆళి: (ఆళి.) వరుస, బారు. "ఉ, నాలుగుదిక్కులందును...ధాన్యుఁడవాత వైరికం, దోలిన చెప్పుచున్నతతి నొప్పుగరోమకుఁడేఁగు

దెంచె." భార. ఆర. 2, ఆ. 202; చూ, పంక్తి. 1; 3. క్రమము: చూ, విధము. 1.

ఓలిమి. దే వి. అడ్డపాటు. ఆం, భా. ప్ర. ది. 76: చూ, వ్యవధానము. 3.

ఓల్లము. సం. వి. అ. పుం: చూ, రూ-ఓలము *.

ఓవర్ కాపిటలైజేషన్. ఆం. ఒకవ్యాపారము నకు సంపాదించు చందాధనముకన్న వడ్డీ చెల్లిం చవలసిన పెట్టుబడి అధికమైపోయినచో అట్టి స్థితికీ పదముపయోగింతురు.

ఓవర్‌పాప్యులేషన్. ఆం. జనభారము.

ఓవర్‌సీజ్ డొమినియన్సు. ఆం. సముద్రాంతర దేశాంతరరాజ్యములు.

ఓవర్‌సీస్ ట్రేడ్. ఆం. సముద్రాంతర దేశ దేశాంతరవ్యాపారము.

ఓవర్ సెంట్రలైజేషన్. ఆం. అత్యధిక కేంద్రీక రణము.

ఓవర. వై. వి.=అపవరకః. రూ-ఓవరి లోపలి గది: చూ, గృహము. 1.

ఓవరి. వై. వి. 1.=అపవరకః. —వై.— "ఉ. ఓవరిలోనఁ గొందిదెసనున్నవి యొన్ని యొయొన్నఁ బెద్దభాండావలి." హరి. పూ.8, ఆ. 219; 2.=అపవరకః. చంద్రశాల, పై మేడ. ,,ఉ. అపురిమించు టోవరులనాడు మెలంతలగాన మాధురిన్ ...సుధారసధారఁ దోఁగుటన్." హ్వన. 1, ఆ. 6: చూ, గృ హము. 1.

ఓవరి. ఆం. అండకోశము, స్థూలబీజాశయము.

ఓవరుడ్రాఫ్టు ఆం. పరపతికి మీరి వాడుకొనిన సొమ్ము.

ఓవరులార్డు. ఆం. అధిరాజు.

ఓవర్డ్యూ. ఆం. వాయిదామీరిన బాకీ.

ఓవర్డ్యూ యిన్‌స్టాల్మెంటు. ఆం. బకాయికిస్తు.

ఓవల్. ఆం. అండాకారము.

ఓవు. దే. అ. క్రి. రూ-ఒవ్వు. అనుకూలమగు. ,,ఉ. ఓవఁ వైశ్యవంశ కలశోదధిబారు హిమాం శురేఖనీ, వోవనివారి ముందఱ నయోమగనిం గడ కొలఁదోచి." శుక. 1, ఆ. 71: చూ, పొందుపడు.

ఓవ్యూల్. ఆం. పుష్పములోని స్థూలబీజా శయము, అండము

ఓషకరగ్రంథి. పా. (లింఫటిక్సు-గ్లాండ్) లసి కావాహకగ్రంథి, శోషరసగ్రంథి.

ఓషధి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఋషభము, మందుచెట్టు, ఔలిసాక, ఫలపాకాంతమైన వీహ్యాదివృక్షము: చూ, వృక్షము; 2. ఫలించి నతోడనే నశించెడి యరఁటిలోనగునది.

ఓషధీశము. సం. వి. అ. పుం 1. ద్రోణపర్వత ము: చూ, పర్వతము; 2. కర్పూరము: చూ, సిరము.

ఓషధీశుఁడు. సం. వి. అ. పుం చందమామ: చూ, చంద్రుఁడు.

ఓషధులు పా. (డ్రగ్సు.)

ఓషము. సం వి. అ. పుం 1. కాలుట: చూ, దాహము. 1; 2. కాల్చుట: చూ, దహన ము. 1; 3. దప్పి: చూ, పిపాస.

ఓష్ఠపుచ్ఛము. సం. వి. అ. పుం. జప, దాసన ము *: చూ, హాయజీవనమారకము.

ఓష్ఠమచ్ఛము. సం. వి. అ. పుం. చెడుగుణము: చూ, లక్షణము. 1.

ఓష్ఠము. సం వి. అ. పుం. అదరము: చూ, పెదవి.

ఓష్ఠరోమాణి సం వి. ఇ. న. పెనిమిటిని చంపు దానికుండునట్టి గుణము, విధవయయ్యెడు లక్షణముగలది: చూ, లక్షణము. 1.

ఓష్ఠసముత్కర్షకస్నాయువు. పా. (Muscle Levotor labii Superioris.)

ఓష్ఠి. సం. వి. ఈ. స్త్రీ. బింబఫలము, దొండ పండు: చూ, బింబము. 2.

ఓష్ఠికవిసర్పిణి. పా. (హెర్ ప్స్ లాబ్లియాలిస్.)

ఓష్ఠోపమఫల. సం. వి. ఆ. స్త్రీ. దొండ *: చూ, రక్తఫల

ఓష్ఠ్యము. సం. విశే. (అ. ఆ. అ.) పెదవులకుఁ దగిలి పలుకునది: చూ, ఔష్ఠ్యము.

ఓష్ఠ్యములు. పా. "ఉ, ఊ, ప, ఫ, బ, భ, మ."

ఓష్ణము. సం. విశే. (అ. ఆ. అ.) నులివెచ్చనిది: చూ, మిడి. 4.

ఓష్ణ్యము. సం. విశే. (అ ఆ. అ.) —పై.—

ఓష్యానియా. పా. ఖండములయిదింటిలో నొకటి: చూ, ఖండములు

ఓసరించు. దే. స. క్రి. త్యజించు: చూ, విసర్జించు.

ఓసరింత. వై. వి.= అపసరః. ఓరసిల్లుట "ఓసరింతలే, కలరెడు కౌఁగిలింతలు." ఉ. రా. 6, ఆ. 165: చూ, ఓరసింపు.

ఓసరిలు. వై. అ. క్రి. 1.= అపసరః. రూ-ఓసరిల్లు. తక్కువగు: చూ, తగ్గించు; 2 = అపసరః. రూ- ఓసరిల్లు. తొలఁగు: చూ, విరయు. 5.

ఓసరిల్లు వై. అ. క్రి. = అపసరః. —పై.— (తొలఁగు — "క. ఓసరిలి పఱచుమ్మృగములనేసియు." భార. ఆది. 4. ఆ.) (ప్రే. ఓసరించు.)

ఓసరు. వై. అ. క్రి.= అపసరః. —పై.— (తొలఁగు.— "వ. కుక్షింభరిత్వంబునఁ దుత్తాముతై తిరిగితిరిగి వేసరియోసరిలిన దాసరగుంపు." ఆము. 4, ఆ. 35.)

ఓసి. దే. అవ్య: చూ, రూ- ఓసీ.

ఓసీ. దే. అవ్య. చేటికాది సంబోధనార్థకము. ఒసి - రూ- ఓసి - ఓ యి యమ్మ: (సం, ప) :— అయి- రూ-, అయె.

ఓహటము. దే. వి. వెనుదీయుట: చూ, వెనుఁబాటు.

ఓహటించు. దే. అ. క్రి. అపక్రమించు: చూ, వెనుదీయు. 1.

ఓహటిల్లు. దే. అ. క్రి. —పై.— "గీ. మదితయొక్కఁడు హరుని నెన్నుదుటికంటి, కోకఁదుకంపారి కుడికంట నోహటిలిరి." హై. 8, ఆ. 179

ఓహరి. దే. క్రి. విశే. ద్రి. అహంపూర్వికః: చూ, తండోపతండము.

ఓహరిసాహరి. దే. క్రి. విశే. ద్రి. —పై.— "ఉ. ఓహరిసాహరిం బ్రథమమొక్కఁడు ధారలగాడ్పు లేటవాల్గా హతిసేడ్చి వీఁగుప్రజలంగల." ఆము. 4, ఆ. 93.

ఓహో. వై. అవ్య. 1.=అహో. రూ-ఒహో. సంబోధనమునందు వచ్చును. "క. అతని నత్యుగ్రానల, పాతోన్ముఖుఁడైనవానిఁ బడకుండఁగ నోహో తఱక క్రిస్తుఱుమని, యాతతభయుఁ గ్రమ్మఱించె నాస్తీకుఁడెడఁ." భార. ఆది. 2, ఆ. 285: చూ, సంబోధనము; వై. వి. 2.=అహో. రూ-ఓహోహో. ప్రశంసనార్థకము, బళీ. "సుధీవర్గంబులోహో యనన్." కళా. 1. ఆ. 18: చూ, సెబాసు; 3. రూ-ఓహోహో. ప్రశ్నార్థకము, ఏమి. "సీ. పిలువకుండఁగనైనఁ బలుకు నోహోయని బయలూఁతగొనఁ జాచు బారసాఁచి." కాశీ. 4, ఆ. 166: చూ, ప్రశ్నము; 4. రూ- ఓహోహో. అబ్బా, ఆశ్చర్యార్థకము, అహో: చూ, వింత. 1.

ఓహోరె. వై. అవ్య. (ఓహో + రె) రూ- ఓహోరే. బళీ, ప్రశంసనార్థకము. "మత్తకోకిల. ధారతప్పక చెప్పనేర్తువుదారవాక్యతురత్వమో, హోరె నాఁగఁ బ్రబంధమొక్క

టియొక్కనాటనె." సమీ. 1, ఆ. 15: చూ, సేబాసు.

ఓహరోరే తై. అవ్య. (ఓహరో + రే) —పై.—

ఓహోహో. దే. అవ్య. చూ, రూ-ఓహో. (ఆమ్రేడితమందిట్లు వచ్చెడిని.)

ఓళిగ. వా. రూ-హోళిగ. కపోళి, ఒకరకము భక్ష్యము: చూ, భక్ష్యము.

ఔ.

ఔ. ఒకయక్షరము. ఆంధ్రభాషకు వర్ణంబు లేబదియారు. అందు అచ్చులు పందొమ్మిది. ఆఅచ్చులలోనిది పదునెనిమిదవది; తెనుఁగునకు వర్ణములు ముప్పదియేను. అందు అచ్చులు పదునాలుగు. ఆఅచ్చులలోనిది పండ్రెండవది; సంస్కృతమునకు వర్ణంబు లేఁబది. అందు అచ్చులు పదునారు. ఆఅచ్చులలోనిది పదునాలుగవది; సం. వి. ఔ. పుం. (ఔః అఔ ఔవః.) గ్లౌశబ్దవత్. 1. కుమారస్వామి: చూ, స్కందుఁడు: 2. అనంతుఁడు, శేషుఁడు, సహస్రఫణములు గల సర్పరాజు: చూ, సర్పము; 3. పరిశుద్ధ శరీరము గలవాఁడు: చూ, విశుద్ధాంగుఁడు; 4. అంతరిక్షమందు దేవతలు ఎక్కి సంచరించెడు రథము, విమానము: చూ, శకటము. 1; 5. చంద్రునిలో పదునారవ భాగము, చంద్రకళ: చూ, కళ. 2; అవ్య. 6. సంబోధనార్థకము: చూ, సంబోధనము; 7. ఆమంత్రణార్థకము, పిలుపు: చూ, సంబోధనము; 8. విరోధార్థకము, పగ: చూ, విరోధము. 1; 9 నిశ్చయార్థకము: చూ, సత్యము. 1; దే. ద్రి. (1) అంగీకారమును దెలిపెడి: చూ, సమ్మతి 1; (2) ప్రశంసను దెలిపెడి. "ఉ. ఔ, య్యారె బలంబు ధాటి బళియౌలివయంచు వజీరులెంచఁగన్." చంద్రి. 2, ఆ: చూ, సేబాసు (ఆమ్రేడితమందు ఔనౌ) (3) దంత్యములలో నొకటి. దంత్యములు—"అ-ఆ, ఉ-ఊ, ఒ ఓ ఔ."; (4) దీర్ఘాక్షరములలో నొకటి. దీర్ఘాక్షరములు.—"ఆ, ఈ, ఊ, ౠ, ౡ, ఏ, ఐ, ఓ, ఔ."

ఔఁగద. దే. అవ్య. (ఔను + కద) ఆశ్చర్యార్థకము. రూ-ఔఁగదే- అవుఁగద: చూ, వింత. 1.

ఔఁగదే. దే. అవ్య. (ఔను + కదే) —పై.— "సీ. ఔఁగదే లావణ్య మౌఁగదే మాధుర్యమౌఁగదే సతి నవయౌవనంబు." భా. 8, స్కం. (ఆమ్రేడితమందు ఔనౌఁగదే—"మ. అమరేంద్రాదులు మౌళికంపములతో నౌనౌఁగదే బాపురే, కమలాక్షీ శరణంచు భూదిశల వాకాశంబునన్ మ్రోయఁగన్." భాగ. 8, స్కం.) (రూ-అవుఁగదే)

ఔఁగాక. దే. అవ్య. (ఔను + కాక) అంగీకారార్థకము. రూ- అవుఁగాక. అట్లేకాని. "క. అని వేడికొని యతీంద్రులఁ, దన కృపమున నారగింప దామోదరుఁ డిం, పున వారించిన నేమియు, ననుమానములేక వారు నౌఁగాకనినన్." ఉ, హరి. 4, ఆ. 114: చూ, సమ్మతి. 1.

ఔఁగు. దే. వి. ఒకానొక భక్ష్యము. రూ-అవుఁగు. "మ. ఇడిరమ్మౌని కుపాయనమ్ములు మనోభీష్టంబుగాఁ బూరియల్ ... బెల్లమండెఁ గలునౌఁగుల్ ... సుకియలున్ హేరాళమై కన్పడన్." రామా. 2, ఆ 115: చూ, భక్ష్యము.

ఔకాఁపు. దే. వి: చూ, రూ-అవుకాఁపు.

ఔకారము. సం. వి. అ. పుం. ఔ అను వర్ణము.

ఔక్షకము. సం. వి. అ. న. ఉక్షముల సమూహము, కదుపు, ఎడ్లగుంపు: చూ, వృషభము. 1.

ఔఖ్యము. సం. విణ. (అ. ఆ. అ.) కుండలో కండినది.

ఔగాములు. దే. వి. బ. (ఔట + కామి) రూ- అవుగాములు. 1. కలిమిలేములు. "క. అన నయ్యంగన నాకే, మన నోయన్నయది మీగలని నంతయుఁ జె ల్లున మీకౌగాములు దెల్ప నుపాయం బొకటి కానఁబడుఁ గదా కన్." కళా. 3, ఆ. 180; య 3, ఆ. 83; పర. 5, ఆ. 341: చూ. కష్టసుఖములు; 2. తగినది, తగనిది. "గీ. దీని యౌగాము లన్నియుఁ దెలిసి శిక్ష, సేయ దేశమేలెడు మహీనాయకునకుఁ, గాని యితరుల కుచితంబు కాదు." హర 3. ఆ; "వ. తక్కిన యౌగాములు లెక్క సేయక" ప్రబో. 4, ఆ. 2; కళా. 3, ఆ.180; చూ, యుక్తాయుక్తములు; 3. మంచిచెడ్డలు "క. చనునే వగవఁగ నొకరిని, ననయము నగునలువకైన నౌగాములోగిన్." య. 3, ఆ. 88: చూ, మేలుగీడ్పు (ఇది ఏకవచనాంతముగాను గానఁబడియె.)

ఔఘలించు. వా. అ. క్రి. చీలించు చూ, సలించు.

ఔఘ్యము. సం. విణ. (అ. ఆ. అ.) ప్రవాహ సంబంధమైనది.

ఔచథ్యుఁడు. సం. వి. అ. పుం. ఉచథ్యమహర్షి గోత్రమున బుట్టినవాఁడు.

ఔచితి. సం. వి. ఈ. స్త్రీ. మంచి, తెన్ను. "తే. ఔచితియె యున్నవాఁడెవ్వఁ డగ్రమునను, గౌరవమ్మును బడయనిఁగనుచునుండు." వేమన 827: చూ, యోగ్యము. 2.

ఔచిత్యము. సం. వి. అ. న. 1. —పై.—; 2. నిక్కము: చూ, సత్యము 1; పా 3. పార్వజనిక ఔచిత (ప్రొప్రైటీ, పబ్లిక్ డీసెన్సీ.)

ఔజసము సం. వి అ. న. బంగారు: చూ, లోహము. 1.

ఔజసికుఁడు. సం. వి అ. పుం. బలిమికాఁడు: చూ, లావరి.

ఔజస్యము. సం. విణ. (అ ఆ. అ.) ఓజస్సు చేత కలిగినది.

ఔజ్జ్వల్యము. సం వి. అ. న: చూ, ఉజ్జ్వలత్వము; అం. 2. నాయకగుణములలో నొకటి: చూ, నాయకగుణములు.

ఔట. దే. వి. 1. కుల్య, కాలువ. రూ-అవుట: చూ, నది; 2. కర్మకారుఁడు. రూ- అవుట: చూ, పనివాఁడు.

ఔట్ అండు ఔట్ సేల్ అం. పరిపూర్ణమైన విక్రయము.

ఔట్ డోర్ రిలీఫ్. అం. గృహముల వెలుపలనొసంగు సహాయము.

ఔట్ ఫుట్. అం. ఫలోత్పత్తి, ఒకపనివల్ల జరిగిన మొత్తముపని.

ఔట్ పోస్టు. అం. కావలిస్థలము

ఔట్ లైన్. అం. ఆకారరేఖ; చుట్టుగీత; రూపురేఖ; గిరిగీత.

ఔట్ స్టాండింగ్. అం నిలిచియున్న. నిలువ యున్న.

ఔటుగుండు. ద్వ వి. చేట్టిపిరంగిగుండు: చూ, పిరంగిగుండు.

ఔట్రేజ్. అం. బలత్కారము; రాక్షసకృత్యము; దౌర్జన్యముచేయు; ఉపద్రవముచేయు.

ఔడవము. సం. వి అ. పుం. ఐదుస్వరములతోఁ గూడినరాగము: చూ, స్వరము. 2.

ఔడు. దే. వి: చూ, రూ- అవుడు. 1, 2. (ఇది వైకృతమని పురుషోత్తమ కవీయము. ఔడు= ఓష్ఠ. పెదవిక్రిందితావు.)

ఔదుంబరము. సం. వి. అ. న. 1. పులుము: చూ, మండలము. 8; 2. రూ- ఔదుంబర

ము. తామ్రము, రాగి: : చూ, లోహము.1.

ఔడుకఱచు. దే. స. క్రి: చూ, రూ- అవుడు కఱచు.

ఔణాదికము. సం. వి. అ. న. ఉణాది ప్రత్యయసంబంధము.

ఔత్కంఠ్యము. సం. వి. అ. న. తహతహ. ఇష్టవస్తు సంప్రాప్తియందు వేగిరపాటు: చూ, వ్యసనము.

ఔత్కృష్ట్యము. సం. వి. అ. న. మేలుతరము: చూ, శ్రైష్ఠ్యము.

ఔత్తరాహుఁడు. సం. వి. అ. పుం. ఉత్తరదేశపువాఁడు: ఔత్తర్యుఁడు.

ఔత్తరేయుఁడు. సం. వి. అ. పుం. పరీక్షిన్మహారాజు, పరీక్షిత్తు: చూ, రాజు. 1.

ఔత్తర్యుఁడు. సం. వి. అ. పుం: చూ, ఔత్తరాహుఁడు.

ఔత్తానపాది. సం. వి. ఇ. పుం. ధృవుఁడు, ఉత్తానపాదుఁడు, ధ్రువనక్షత్రముఅనఁగా స్థిరముగా ఉత్తరదిక్కునందుండి ఉత్తరదిక్కును సూచించుచుండు నక్షత్రము: చూ, నక్షత్రము. 1.

ఔత్థానికము. సం. విణ. (అ. ఆ. అ.) పురుషతంత్ర సంబంధమైనది

ఔత్పత్తికము సం. విణ. (అ. ఆ. అ) 1. పుట్టినప్పుడే కలిగినది; 2. స్వభావసిద్ధమైనది.

ఔత్సర్గికము. సం వి. అ. న. సామాన్యమైన విధి.

ఔత్సుక్యము. సం. వి. అ. న. 1. ప్రియస్మరణాదులచే కాలవిలంబము నోర్వలేమి, తన యిష్టవస్తుప్రాప్తియందలి కాలవిళంబము నోర్వఁజాలక తహతహపడుట: ఉత్సుకత్వము. (తె. ప) :— అ; 2. వ్యభిచారిభావభేదములు ముప్పదిమూఁడింటిలో నొకటి; (చూ, రసములు): చూ, సంచారిభావములు. (చూ, ఉత్సుకత్వము.)

ఔదకము. సం. వి. అ. న. ఇంద్రనీలమణి, నల్లరాయి. (ఉదకసంబంధమైనది) : చూ, రాయి.

ఔదనికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) సూపకారుఁడు; కాశీ. 3, ఆ. 201: చూ, వంటవాఁడు.

ఔదరి. దే. వి. చిన్ననీటికాలువ: చూ, నది.

ఔదరికుఁడు. సం. విణ. (అ. ఈ. అ.) 1. ఏమియుం పనిలేకుండఁగనున్నవాఁడు, కర్మరహితుఁడు: చూ, పనిలేనివాఁడు; 2. తిండిపోతు: చూ, భక్షకుఁడు

ఔదల. దే వి. (ఔ + తల) 1. రూ-అవుదల. తల; "అడుగుపుఁగతుని యవుదల నిడితి." సం. "మూర్ధ్ని తేపాంకృతః పాదః." భార. కల్యా. 2, ఆ: చూ, శిరము. 1; 2. రూ-అవుదల. శిరోగ్రము, తలచివర: చూ, ముందల; 3. రూ- అవుదల. నడితల, బ్రహ్మరంధ్రము. "సీ. ఔదలఁ జదలేటితేఁదరఁగలు తాలుఁడగు చేందమామ నుయ్యాలలూఁప." హరి. ఉ. 6, ఆ. 38: చూ, మాడపట్టు.

ఔదలావణికము. సం. వి. అ. పుం. నీళ్లుఉప్పును కలిపిరాచినది.

ఔదవము. సం. వి. అ పుం: చూ, రూ- ఔడవము.

ఔదశ్వితము. సం. విణ. (అ. ఆ. అ.) చల్లతో తడిపినది, ఉదశ్విత్సంస్కృతము: చూ, మజ్జిగ.

ఔదశ్విత్కము. సం. విణ. (అ. ఆ. అ.) -పై-

ఔదార్యము. సం. వి అ. పుం. 1. గొప్పసంగతి, ఉదారత్వము: చూ, మహాత్వము; అం. 2. కావ్యగుణములు పదింటిలోనొకటి: చూ, కావ్యగుణములు; 3. గుణములు ఇరువదిమూఁడింటిలో నొకటి: చూ, గుణములు; 4.(దాతృత్వము.) నాయకగుణములలో నొకటి: చూ, నాయకగుణములు,

ఔదాసీన్యము. సం. వి. అ. న. ఉపేక్షగానుండుట, మిత్రశత్రుభావములు లేకయుండుట: ఔదాస్యము.

ఔదాస్యము. సం. వి. అ. న —పై—

ఔదు. దే. వి: చూ, రూ- అవును. (తుల్య.— "వ. వలిమించు క్రొమ్మించుటౌదుఱిఁది యాఁదిగురడి సడలిసుడివడుచు." స్వా. 3, ఆ. 28.)

ఔదుంబరము. సం. వి. అ. న. 1. రూ- ఔడుంబరము. తామ్రము, రాగి: చూ, లోహము. 1; పుం. 2. ఒకరకము వీణె: చూ, వీణె; 3 ఒకరకము తెవులు: చూ, రోగము 1; 4. అత్తి *: చూ, మేడి; విశే. 5. మేడిచెట్టు సంబంధమైనది.

ఔదుంబరుఁడు. సం. వి. అ. పుం.తద్దినపుదేవత, శ్రాద్ధదేవుఁడు, జముఁడు: చూ, యముఁడు.

ఔద్దాలము. సం. వి. అ. న. అశాలాకము, ఉద్దాలపురుగు చేర్చిన బంగారుచాయగల పచ్చనితేనె, పుట్టలో పెట్టిన పచ్చనితేనె, కోలజున్ను: చూ, మధువు. 5. (అపథ్యమనియునందురు)

ఔద్దాలకము. సం. వి అ. న.—పై—

ఔద్దాలకుఁడు. సం. వి. అ. పుం. ఉద్దాలకమహర్షి కొడుకు.

ఔద్దాలికము. సం. వి. అ. న: చూ, ఔద్దానలము.

ఔద్దేశికము. సం. విశే. (అ. ఆ. అ) ఉద్దేశమును గనఁబఱచునది.

ఔధస్యము. సం. వి. అ. న. క్షీరము: చూ, పాలు. 1.

ఔద్ధత్యము. సం. వి. అ. న. ఉద్ధతత్వము,పొగరు. "క. సత్యపరాక్రముఁడగు నీ.సాత్యకి బాహాబలంబు సమరవిహారా, ద్ధత్యముఁ జూచెను గాదే, యత్యాశ్చర్యంబులితని యస్త్రవిధంబుల్." భార. భీష్మ. 2, ఆ. 12: చూ, హెచ్చు. 2.

ఔద్ధర్షిణి. పా. ఒకానొకవృత్తము దీనినే వసంతతిలక, సింహోన్నత, శోభావతి, మధుమాధవియని కూడనందురు (చూ, వసంతతిలక.): చూ. వృత్తము. 1.

ఔద్భిదము. సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉద్భిదము, విత్తువలన పుట్టినది: చూ, మొక్క. 1; వి. అ పుం. 2. అట్టుప్పు: చూ, లవణము. 1.

ఔద్భిజ్యము సం. వి. అ. న. పాంశవలవణము: చూ, లవణము. 1.

ఔద్వాహికము. సం. విశే. (అ, ఆ. అ.) 1.వివాహకాలమునందీయబడిన వస్తువు; 2. వివాహసంబంధమైనది: చూ, వైవాహికము.

ఔననఁగ. జా బాగుగానున్నదనఁగా. ,,అందఱౌనన బ్రతికి." (నీతిచంద్రిక—విగ్రహము.)

ఔను. దే అవ్య. 1. రూ-అవును. అంగీకారార్థకము: చూ, సమ్మతము; 2. యథార్థకము ,,అ. ఔను, హైసరే సరేయటంచనంగ యథార్థము." ఆం, భా. తృ. అవ్య. 75: చూ, సత్యము. 1.

ఔనేమో. దే. అవ్య. అవునుకాఁబోలు: చూ, కాఁబోలు.

ఔన్నత్యము. సం. వి. అ. న. ఉన్నతత్వము: చూ, పొడవు. 2. (ఆల్టిట్యూట్.)

ఔన్సు. ఆం. 8 డ్రాములు = వైద్యులతూనిక; 16 డ్రాములు=వ్యాపారము తూనిక; 20 పెన్నీ ఎత్తులు=(ట్రాయి తూనిక.)

ఔపకార్యము. సం. వి. అ. న. దూష్యము, గుడారము, వస్త్రముచేత నేర్పఱచిన యిల్లు: చూ, గృహము. 1.

ఔపగవకము. సం. వి. అ. న. ఔపగవముల సమూహము. (ఔపగవములు=ఉపగువు నపత్యములు): ఔపదవము.

ఔపగవి. సం. వి. ఈ. స్త్రీ. ఉపగు అనువాని కూఁతురు.

ఔపగ్రస్తికుఁడు. సం. వి. అ. పుం. 1. రాహుగ్రస్తుఁడైన సూర్యుఁడు; 2. చందమామ: చూ. చంద్రుఁడు.

ఔపచారము. సం. విశే. (అ. ఈ. అ.) ఉపచారమువలనఁ గలిగినది. ఇక్కడ ఉపచారమనఁగా ఒకదానియందుండు ధర్మమును మఱియొకదానియం దారోపించుట.

ఔపచారికము. సం. విశే. (అ. ఆ. అ.) అముఖ్యమైనది, ఉత్ప్రేక్షింపఁబడినది.

ఔపచ్ఛాందసము. పా. వైతాలీయజాతివృత్తములలో నొకటి. ఇందు మొదటిపాదమునందు న, న, ర, యగణములును, రెండవపాదమున స, భ, ర, యగణములును, మూఁడవపాదంబునందు స, స, స, యగణములున్ను, నాలవపాదమునందు స, మ, జ, గగమును గలిగి మొదటి మూఁడుపాదంబులందేడింటను, నాలవపాదంబునం దాఱింటను యతిగల వృత్తము: (చూ. వైతాలీయము) చూ. వృత్తము. 1.

ఔపదవము. సం. వి. అ. న: చూ. ఔపగవకము. (ఉపగవుని సంతానము.)

ఔపధర్మ్యము సం. వి. అ. పుం. పాషండధర్మము.

ఔపనిధికము. సం. వి. అ. న. ప్రీతిచే భోగమునకై అర్పించిన ద్రవ్యము.

ఔపనిషదికము. అం. సప్తాధికరణములలో నొకటి: చూ. సప్తాధికరణములు. (బాభ్రవ్యునిచేత సంగ్రహించి చెప్పఁబడినదానినుండి ఔపనిషదికమును కూచిమారముని రచించెను): చూ. కామశాస్త్రము

ఔపనిషదుఁడు. సం. విశే. (అ. ఈ. అ.) ఉపనిషత్తు తెలిసినవాఁడు.

ఔపపత్తికము. సం. విశే. (అ. ఆ. అ.) సిద్ధముగ నందుఁబాటులో నున్నది, తగినది: చూ. యోగ్యము. 2

ఔపపత్తికశాస్త్రము. పా. తార్కికశాస్త్రము. (సైన్సుప్యూర్.)

ఔపమ్యము. సం. విశే. (అ. ఆ. అ.) సమానమైనది: చూ. సమానము.

ఔపయికము సం విశే. (అ. ఆ అ.) న్యాయముతోఁగూడినది: చూ. యోగ్యము 2.

ఔపరము. సం. వి. అ. న. క్షారద్రావణము, చాటుప్పు: చూ. లవణము. 1.

ఔపరాజికము సం విశే. (అ. ఆ. అ.) ఉపరాజసంబంధమైనది.

ఔపరిష్టము. అం. కళలు అఱువదినాలుగింటిలో నొకటి: చూ. కళలు.

ఔపలము సం. విశే. (అ. ఆ. అ.) 1 ఱాతితోఁ జేయఁబడినది; 2. ఱాతిసంబంధమైనది; 3. ఱాళ్లమీఁదిపన్ను: చూ. ఱాళ్ళపన్ను.

ఔపవస్త్రము సం. వి. అ. న. ఉపవాసము: చూ. పస్తు

ఔపవాస్యము. సం. వి. అ. న. —పై.—

ఔపవాహ్యము. సం. వి. అ. పుం: చూ. ఉపవాహ్యము.

ఔపవిభక్తికము. పా: చూ. ఉపవిభక్తులు.

ఔపవిభక్తికాంతములు. పా (1) త్రాడు; త్రాడులు-త్రాళ్లు-త్రాళులు. త-త్రాటి-త్రాడుల మొ॥ ఇట్లు కాదు మొ॥వి; (2) కోడు; కోడులు-కోళ్లు; (3) ఏఁడు ఏఁడులు-ఏండ్లు, (4) చేను: చేలు-త-చేని-చేల; (5) పేను; పేనులు-త-పేని-పేనులు; (6) కొలను-కొలఁకు-కొలఁకులు- త-కొలని-కొలఁకు-కొలఁకుల ఇట్లు వలను గను-కొఱను-కలను-కెలను-పలను-నెఱను-మ్రాను మొ॥వి; (7) కన్ను-కను; కన్నులు-కనులు- త-కంటి; కన్నుల-కనుల. ఇట్లు మిన్ను- మన్ను- చన్ను

మొ॥వి; (8) చేయి-చేతులు-త-చేతి. ఇట్లు-గోయి-నేయి-నూయి మొ॥ (9) వేయి-వేలు-త-వేయింటి: (10) తాయి-తాలు-త-తాతి; (11) ఊరు; ఊరులు-ఊళ్లులు ఊళ్లు-ఊరులు-త-ఊరి; (12) నోరు; నోరులు-నోళులు-నోళ్లు-త-నోరి-నోటి: (13) పేరు; పేరులు-పేళ్లు-త-పేరు-పేరిటి; (14) ఏఱు-ఏఱులు; ఏళ్లు-త-ఏటి; (15) అట్టు- అట్లులు- త-అతిలి-మిట్టు-గొట్టు మొ॥వి; (16) పగలు-త-పగటి-పగలిటి-పగలు ఆలు; ఆండ్రు-ఆండ్రుల-త-ఆలి ఇట్లు చెలియలు- చెల్లెలు-కోడలు మొ॥వి; (17) విల్లు; విల్లులు- విండులు-విండ్లు-త- వింటి ఇట్లు ముల్లు-పల్లు మొ॥వి; (18) కల్లు; కల్లులు- కండ్లు- త-కంటి. ఇట్లు సన్నికల్లు- తిరుగల్లు-ఇల్లు; (19) కాలు. కాలులు- కాళ్లు-త-కాలి.

ఔపసర్గికము. సం. వి. అ. పుం. 1. ఉపసర్గముచేత వచ్చిన యర్థభేదము; 2. ఉపసృష్టి వలనకలిగినది; 3.వాతపిత్తశ్లేష్మాగాలవలన కలిగిన తెవులు: చూ, రోగము 1.

ఔపస్థానికుఁడు సం. విణ (అ. ఆ అ.) కాచియుండిగాని పూజచేసిగాని జీవించువాఁడు.

ఔపస్థికుఁడు. సం. విణ.(అ. ఆ. అ.) స్త్రీసంగమముచేసి డబ్బుసంపాదించి జీవించువాఁడు.

ఔపస్థ్యము. సం. విణ. (అ. ఆ అ.) ఉపస్థేంద్రియ సంబంధము.

ఔపహారికము. సం. వి. అ. న. నివేదింపఁదగిన వస్తువు, బలి: చూ, నైవేద్యము.

ఔపాధికము. సం. విణ. (అ. ఆ. అ.) స్థిరము కానిది, ఉపాధివలన కలిగినది.

ఔపానహ్యము. సం. వి. అ. న. ఉపానహము, పావుకోళ్లు: చూ, పాదుక.

ఔపాసనము. సం. వి. అ. న. 1. గృహస్థుఁడగు బ్రాహ్మణుఁడు ప్రాతఃకాలమునందు చేయు అగ్నిఉపాసన: చూ, హోమము; 2. రజస్వలానంతరమున స్త్రీని భర్తతోకలుపుట: చూ, గర్భాధానము; విణ. 3. ఉపాసనా విషయమైనది.

ఔపోదక్యము. సం. వి. అ. న. దుంపబచ్చలిచేఁ జేయఁబడినది.

ఔమీనము సం. విణ (అ. ఆ. అ.) (ఉమలు పండునది) నేల: చూ, భూమి 1.

ఔర. దే అవ్య. (ఔను+ర) రూ-అవుర-ఔరా- ఆశ్చర్యార్థకము. (ఆమ్రేడితమందు ఔరౌర.): చూ, వింత. 1.

ఔరంగజేబు. శా. గంగవంశానుచరితము. (మహారాజశ్రీ ఆంధ్రభారత తీర్థప్రథాని బుఱ్ఱా శేషగిరిరావుగారు. ఎం. ఎ.) ఢిల్లీ పాదుషావల్ల నైజాముతో సమానమగుశీలుమొహారులు పొంది వాటితో పారసీభాషను దానపట్టాలు జారీచేసిన శ్రీవిజయరామగజపతిమహారాజుల కాలమువఱకును, అనఁగా ఇప్పటి కళింగమందలి విజయనగరం పట్టణము క్రీ. శ. 1718సం॥రములో కట్టడము జరిగేవఱకు, పూసపాటివారికి కుంభిళాపురమే రాజధానిగానుండెను. ......ఈరాజ్యములోని కాళింగులను సాంధ్రులు విశేషముగా సిరిసంపదలతోఁ దులతూగుచుండియు, దానభోగములకు లోభించి తమసంపద నడివెన్నెలవలె నిష్ప్రయోజనము చేసిరని కవి వర్ణించియున్నాఁడు. ఔరంగజేబు పాదుషావల్ల జుల్ఫకీరు మొదలగుబిరుదులు పొందిన పూసపాటి మహారాజులవాటికి వర్ణనము సరిపోదు. కళింగ. 889. పుట; (మ.రా. శ్రీ. రాళ్లబండి సుబ్బారావుగారు. ఎం. ఎ, ఎల్. టి.) 1687 లో గోల్కొండరాజ్యము ఔరంగజేబుచే జయింపఁబడెను.) కళింగ.668 పుట; ఇంగ్లీషువారు...1685 లో బెంగాల్ నవాబగు షైస్తఖానునితో పోరాడుటచేత

1687 లో బలసోరగిడ్డంగి పడఁగొట్టఁబడెను. 1691 లో ఔరంగజేబువల్ల తిరిగి యనుజ్ఞ నొంది కలకత్తా బలసోరు మొదలగు గిడ్డంగులను కట్టుకొని వర్తకము విరివిగా సాగించుకొనిరి. కళింగ. 675. పుట.

ఔరగము. సం. వి. అ. న. ఆశ్లేష, అసిలేరు: చూ, నక్షత్రము. 1.

ఔరడి. దే. వి తిరస్కారము: చూ పరిహేలనము.

ఔరణము. సం. వి. అ. న ఉరభ్రముల సమూహము. (ఉరభ్రము=గొఱ్ఱె) గొఱ్ఱెలమంద చూ, మేషము. 1.

ఔరభ్రకము. సం. వి. అ న. —పై.—

ఔరభ్రము. సం. వి. అ. న. —పై.—

ఔరభ్రికుఁడు. సం. వి. అ. పుం. గొల్లవాఁడు: చూ, మహాశూద్రుఁడు.

ఔరసాదిపుత్రభేదాదులు. పా. వర్ణన.-"గీ. పరమ సంస్కృతయగునాత్మ భార్యయందు, ధర్మ విధిఁగలిగించిన తనయుఁడనఁగఁ, దానయౌరసుఁడను నభిధానమొప్పఁ, బరఁగు నుత్తముఁడాతఁడు ప్రథముఁడధిప." ఇత్యాది. భారతము అను. 2, ఆ. 242 మొ. 256; మఱియు. భారతము. అను. 2, ఆ. 230 మొ. 233; మఱియు విజ్ఞానేశ్వరము. ఆచా. 120 మొ. 141; మఱియు భారతము. అను. 4, ఆ.132 మొ. 138 వఱకు గల పద్యములు.

ఔరసుఁడు. సం వి. అ. పుం. 1. వైవాహిత పత్నీపుత్రుఁడు, అగ్నిహోత్రసాక్షిగా పెండ్లియాడిన తన ధర్మపత్నియందుఁ దనవలనఁ బుట్టినకొడుకు. "ఆ. ఔరసుండె నీకు వారసుఁడౌఁగాక, వేశ్యయందుఁ బుట్టి విధవకొడుకు, నీవుపోయినపుడు నీరైనవదలునే" వేమన. 833: చూ, పుత్రుఁడు. 1; అం. 2 పుత్రులు పండ్రెండుగురిలో నొకఁడు: చూ, పుత్రులు

ఔరస్యుఁడు. సం. వి. అ. పుం. —పై.—

ఔరా. దే. అవ్య. (ఔను + రా): చూ, రూ-ఔర-అవురా

ఔరు. దే వి. రూ-అవురు, వీరణము. *: చూ, తృణము, 1.

ఔర్జిత్యము. సం. వి. అ. న. 1. గొప్పతనము: చూ, గౌరవ్యత; అం. 2 గుణములు ఇరువది మూఁడింటిలో నొకటి: చూ, గుణములు.

ఔర్ణము. సం. విశే. (అ ఆ. అ.) ఉన్నితోఁ జేయఁబడినది.

ఔర్ధ్వదేహము. సం వి. అ. పుం. చచ్చినవానికిఁ జేయఁబడు కర్మము.

ఔర్ధ్వదేహికము. సం వి౯. (అ. ఆ. అ.) చచ్చినవారికిఁ జేయఁబడు కర్మకు సంబంధించినది.

ఔర్ధ్వదైహికము. సం. విశే. (అ. ఆ. అ.) మృతదిన కృతదానము, మృతదినమందు మృతులకొఱకుఁ జేయఁబడు పిండజలాదిదానము, ఉత్తరక్రియ, అంత్యకర్మము: చూ, కర్మములు.

ఔర్ధ్వ్యుఁడు. సం వి. అ. పుం. ఔర్ధ్వమత ప్రవర్తకుఁడు.

ఔర్వము. సం. వి. అ. పుం. 1. బడబాగ్ని. వార్వపుటగ్గి: చూ, నిప్పు; 2. పాంశవలవణము: చూ, లవణము. 1.

ఔర్వరము. సం. విశే. (అ. ఆ. అ.) సర్వసస్యసంపన్నమైన భూసంబంధము.

ఔర్వవ్రతి. సం. వి. న్. పుం. జలహారనియమము గలవాఁడు.

ఔర్వశేయుఁడు. సం. వి. అ. పుం. 1. అగస్త్యముని: చూ, ముని 1; 2. వశిష్ఠుఁడు: చూ, ముని 1.

ఔర్వ్యుఁడు. సం. వి. అ. పుం. 1. ఔర్వ్యుఁడను భృగువంశమునఁ బుట్టిన ఋషి: చూ,

ముని. 1: అం. 2 వ్రతముగలవాఁడు వ్రతి. వ్రతిభేదము గలవారు తొమ్మండ్రుగురిలో నొకఁడు: చూ, వ్రతి. 2; (ఇవే గతిభేదములు.)

ఔల. దే. వి: చూ, రూ- అవల - అవుల. "ద్వి. సారథిరథ మౌలఁజనఁద్రోలనదియు." రా. యు, కాం.

ఔలపము సం. వి. అ. న. ఉలపమనెడు తృణములగుంపు.

ఔలానము. సం వి. అ. పుం. ఆధారము, నీరుబెంకి, తిరుకోలను: చూ, సరస్సు. 1.

ఔలు. దే అ. క్రి గలితమగు, రూ-అవులు: చూ, రాలు.

ఔలూకము. సం. వి. అ. న గుడ్లగూబలగుంపు.

ఔలూకుఁడు. సం. వి అ. పుం. 1. దుడ్డుకఱ్ఱ పట్టువాఁడు; 2. పదునాఱు పదార్థములు గల తర్కశాస్త్రము చదివినవాఁడు.

ఔలూక్యుఁడు సం. వి. అ. పుం. వైశేషిక శాస్త్రము చదివినవాఁడు.

ఔలెమ్మ. దే. అవ్య. (ఔను + ఎమ్మ.)రూ- అవులెమ్మ. అంగీకారార్థకము. "మ. 'ఇది భోజాత్మజకిచ్చెఁగి నుకతో నేమంచు నూహించునో, మది సాత్రాజితి? దానికేనిపుడు ప్రేమంబంపినఁ దీనినెల్లిదముంజేసిఁ జూడదోఁచునో ? యౌలెమ్మందునే నుక్కుఁజె, ల్లదువో యేరికిఁబంపఁగా,' ననుచులీలన్ యక్కిణీకాంతకున్." పా. 1, అ. 54: చూ, సమ్మతము.

ఔలే. దే. అవ్య.—పై.— (రూ-అవులే-అవులెమ్మ.)

ఔశనము. సం. వి అ. న. 1. ప్రియునిసన్నిధి; 2. ఓడకంబముయొక్క చివరనుండు గ్రామదేవతకుఁ జేయునట్టి యుత్సవముఅనఁగా సురమానుసంభ్రమము; 3. అమ్మవారి జాతర: చూ, పండుగ. 3; అం. 4. ఉపపురాణములు పదునెనిమిదింటిలో నొకటి: చూ, ఉపపురాణములు.

ఔశనసము. సం. వి. అ. న. శుక్రాచార్యునిచేతఁ జెప్పఁబడిన నీతిశాస్త్రము.

ఔశీనరుఁడు. సం వి. అ. పుం. శిబిచక్రవర్తి: చూ, రాజు. 1. (రూ- ఔసీనరుఁడు.)

ఔశీరము సం. వి. అ. న. 1. చామరము: చూ, సురటి; 2. లాతము, చేతికఱ్ఱ: చూ, వేత్రము 1; 3. పడక: చూ, శయ్య. 1; 4. ఆసనము, గద్దియ. చూ, పీఁట; 5. ఉశీరము*: చూ, వట్టివేరు; విణ. 6. వట్టివేరువలనఁ బుట్టినది.

ఔషణము. సం. వి. అ. న. మిరియములరసము.

ఔషధగ్రంథము. పా. భేషజకల్ప సూత్రసంహిత. (ఫార్మకోపియా.)

ఔషధప్రియ. సం. వి. అ. పుం. జ్యోతిష్మతి*: చూ, వ్రాతదుర్మల.

ఔషధము. సం. వి. అ. పుం. 1. అనేకద్రవ్యములచేఁ జేయఁబడినమందు, భేషజము: చూ, మందు, 1; అం 2. క్రియలు మూఁడింటిలోనొకటి: చూ, క్రియలు; 3. ప్రకాశింపఁజేయఁగూడనికర్మలు పదునొకటింటిలోనొకటి: చూ, ప్రకాశింపఁజేయఁగూడనివి.

ఔషధమేళనము పా. (కంపౌండింగ్.)

ఔషధయోగము. పా. చికిత్సాపత్రము. (ప్రిస్క్రిప్షన్.)

ఔషధస్కంధము. పా. ఆయుర్వేదమునకు హేతుస్కంధము, లింగస్కంధము, ఔషధస్కంధముఅని మూఁడుస్కంధములు. అనఁగ కాండములు. మొదటిది.— వాతపిత్తశ్లేష్మముల చెడి శరీరస్థదోషత్రయముయొక్క ప్రకోపన హేతువులనఁగ రోగహేతువులైన భక్ష్యవస్తువులను దెలిపెడిది; రెండవది.— లింగము

లవఁగ రోగచిహ్నములను దెలిపెడిది; మూఁడవది.— రోగనివృత్తికరములగు నౌషధులను వాటితోఁ జేసిన యౌషధములను దెలిపెడిది. నైమూఁడు స్కంధములలోనిది యొకటి: చూ, స్కంధములు.

ఔషధీశుఁడు. సం. వి. అ. పుం. బుధుఁడు, బుమఁడు, నెలపట్టి, ఇలాపతి: చూ, రాహువు. 2.

ఔషరము. సం. వి. అ. న. 1. పాంశవలవణము, జాతిఉప్పు, తనంతఁదానకలిగెడు సముద్రపు ఉప్పు: చూ, లవణము. 1; 2. అయస్కాంతము, సూదంటుఱాయి: చూ, ఱాయి; 3. చౌటినేల: చూ, భూమి. 1.

ఔషసి. సం. వి. ఇ. పుం: చూ, రూ-ఉషస్సు.

ఔష్ట్రికము. సం. వి. అ. న. లొట్టిపిట్టలగుంపు.

ఔష్ట్రిము. అం. భావదూషితములు పదునొకటింటిలో నొకటి. (చూ, భావదూషితములు): చూ, వ్యాకరణబంధములు.

ఔష్ఠ్యము. సం. విణ. (అ. ఆ. అ.) 1. పెదవులతోఁదగిలి పలుకునది: చూ, ఓష్ఠ్యము; 2. పెదవికి సంబంధించినది.

ఔష్ఠ్యములు. పా. "ఉ, ఊ, ప, ఫ, బ, భ, మ": చూ, ఓష్ఠ్యములు.

ఔష్ణము. సం. వి. అ. న. ఉక్క: చూ, ఔష్ణ్యము.

ఔష్ణ్యము. సం. వి. అ. న.—పై.—

ఔష్ణ్యము. సం. వి. అ న.—పై.—: ఉష్ణము, ఊష్మకము, ఊష్మము, ఔషము, ఔష్ణ్యము; (తె. ప):—ఆవి, ఆవిరి, ఉక్క, ఉబ్బ, ఉమ్మ, ఉమ్మదము, ఉమ్మలక- రూ-ఉమ్మలిక - ఉమ్మలికము, ఉమ్మలింపు.

ఔసీనరుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-ఔశీనరుఁడు.

ఔను. దే. వి: చూ, రూ-అవును.

ఔనుకాఁడు. ద్వ. విణ: చూ, రూ- అవును కాఁడు.

ఔస్రము. సం వి. అ. పుం. 1. ఉస్రము, కిరణము: చూ, మయూఖము. 1; 2. కిరణసంబంధము, 3. కిరణములగుంపు.

ఔహము. సం.విణ. 1 ఊహకు సంబంధించినది; 2 ఊహలపోగు, ఊహాసమూహము. (ఊహాసముద్రము=అంతులేనిది.)

శ్రీ

ఆంధ్ర వాచస్పత్యము.

యొక్క

ప్రథమసంపుటమునకు

(అ మొదలు ఔ వఱకు)

అనుబంధము.

అ. పా. 1. సంస్కృతమునకు వర్ణంబులు ఏఁబది. అందు అచ్చులు పదునాఱు ఆ అచ్చులలోనిది మొదటియక్కరము, 2. తెనుఁగునకు వర్ణములు ముప్పదియేఁడు అందు అచ్చులు పదునాలుగు. ఆ అచ్చులలోనిది మొదటియక్కరము; 3. ఆంధ్రభాషకువర్ణంబు లేబదియాఱు. అందు అచ్చులు పందొమ్మిది. ఆ అచ్చులలోనిది మొదటియక్కరము; 4. కంఠ్యములలో నొకటి: చూ, కంఠ్యములు; 5. అర్ణులలో నొకటి: చూ, అర్ణులు; 6 అక్కులలో నొకటి: చూ, అక్కులు.

అంకణము. పా. (క్వాడ్రేంగిల్.) చతుష్కోణము.

అంకపాశవ్యవహారము. పా. (పెర్ముటేషన్.)

అంకము. పా. రాశి; సంఖ్య (నంబర్.) ఇందుకుసంబంధించిన శాస్త్రపరిభాషాపదములు.— వియుక్తసంఖ్య - శుద్ధసంఖ్య - సాధారణసంఖ్య - నిరుపాధికసంఖ్య - యౌగికాత్మకసంఖ్య - ముఖ్యసంఖ్య - ప్రత్యయరహితసంఖ్య - మూలాంకము - సంఖ్యార్థము - మితసంఖ్య- మిశ్రసంఖ్య - గుణజ - చేరియున్నయుక్తసంఖ్య-మిశ్రసంఖ్య- సమహితసంఖ్య- సంయుక్తసంఖ్య - వ్యావహారికసంఖ్య - ఉపలక్షితసంఖ్య - సమసంఖ్య - సమసమసంఖ్య- సమవిషమసంఖ్య - సంకలితసంఖ్య - భిన్నసంఖ్య - కరణిసంఖ్య - సంకీర్ణసంఖ్య - మిశ్రసంఖ్య-ప్రాకృతికస్వతస్సిద్ధసంఖ్య-ఏకాదిక్రమసంఖ్య - ఋణసంఖ్య - విషమసంఖ్య - గచ్ఛము - పూర్ణసంఖ్య - సంఖ్యానిధి - ఉత్తమసంఖ్య - దృఢాంకము - బహుభుజాకారసంఖ్య - ధనసంఖ్య - ప్రధానసంఖ్య - సజాతీయసంఖ్య - శుద్ధసంఖ్య - మూలకసంఖ్య - ప్రత్యక్షసంఖ్య - వాస్తవ్యసంఖ్య - సంబంధిసంఖ్య - త్రిభుజాకారసంఖ్య -పూర్ణసంఖ్య- అభిన్నసంఖ్య - సంఖ్యామానము - సంఖ్యావాచకము - సంఖ్యను చదువుట - శబ్దములతో వ్రాయుట ఇత్యాది.

అంకసంకేతము. పా. సంజ్ఞామానము, సంఖ్యాలేఖనము, సంకేతచిహ్నగణితము.

అంతుడు. దే. వి. కృష్ణకుటజము *: చూ, హై

మారకము. (చర్మవ్యాధులమీఁద పనిచేయును.)

అంకురచ్ఛదము పా. 1. బీజాంకురమును చుట్టియుండుపదార్థము.(పొర.); 2. పిండపుకండ, బీజపోషక వస్తువు.

అంకురదళము. పా. బీజదళము.

అంకురబహిచ్ఛదనము. పా. గర్భపుకండ.

అంకురము. పా. (ప్లమ్యూల్.) మొలక, ప్రథమశాఖ.

అంకురార్పణకాలము. పా. అంకురారోపణమును గుహ్యసూత్రములో చెప్పినప్రకారము అన్నప్రాశన, చౌల, ఉపనయన, వివాహ, సీమంత,పుంసవనకర్మములకుఁ బూర్వమందనఁగా వీనిముహూర్తదినమునకుఁ బూర్వరాత్రియందైనను - సద్యస్కాలమందైనను - పరరాత్రియందైనను ఇట్లు చేయనిపక్షమందున ముహూర్తదినమునకు 9—5—7 ఈరాత్రులయందైనను - చవితి - నవమి - చతుర్దశి ఈరిక్తతిథులును - పూర్ణిమ - అమావాస్య- కృష్ణాష్టమి - కృష్ణచతుర్దశి - సంక్రమణము లీపర్వములును - చవితి - సప్తమి - త్రయోదశి - ప్రదోషదినములును - త్యాజ్యఘడియలును - నిషేధించి సోమ- బుధ- బృహస్పతి- శుక్రవారములయందును- వృషభ - మిథున- కర్కాటక - కన్య - ధనుర్మీనమాసములైన శుభగ్రహములయొక్క లగ్నములయందును- అశ్విని - పుష్యమి - హస్త - స్వాతి- చిత్త- రేవతి - మృగశీర్ష - అనూరాధ - రోహిణి- ఉత్తర - ఉత్తరాషాఢ - ఉత్తరాభాద్ర - మూల - మఖ - శ్రవణ - ధనిష్ఠ - శతభిష నక్షత్రములయందును అంకురారోపణము చేయవలయునని తాత్పర్యము.

అంకురార్పణము. వా. ప్రారంభము, అంకురార్పణమను వైదికకర్మ, అన్నిశుభకర్మలకు ప్రారంభమునఁజేయు కర్మ. “రంభకుఁజ నవతిపోరుగణించుమట, కంకురార్పణమది ఇటుకొంత నేసితి.” (కళాపూర్ణోదయము.)

అంకురోద్భవనము. పా. 1. (గ్రాన్యులేషన్.) మాంసాంకురములు పుట్టుట; 2. సిధ్మభవనము.

అంకుశనాళి. పా. వక్రనాళిక; పైనుండి నీటిని క్రిందికిదెచ్చుయంత్రము (సైఫన్.)

అంకెవన్నెఎముక. పా. (స్టాపిస్.)

అంగన్యాసము. పా మంత్రబీజములనుచ్చరించుచు అవయవములను తాఁకుట.

అంగపాతము. పా. గుదభ్రంశము.

అఁగలి. పా అంగుడు.

అంగవిచ్ఛేదనము. పా. (ఏంప్యుటేషన్.)

అంగశృంగారము. పా. ఈగ్రంథకర్త ముడుంబ నరసింహాచార్యస్వామి. (19 శతాబ్ది.)

అంగారక్షారవాయువు. పా. బొగ్గుపులుసుగాలి.

అంగారము. పా. (చార్కోల్)

అంగారిణి. సం. వి. ఇ. స్త్రీ కుంపటి: చూ, ప్రాయ్య.

అంగీకారాజ్ఞ. పా. (శాంక్షన్.) ఉత్తరువు.

అంగీకృతకాలము. పా. ప్రమాణభూతకాలము.

అంగీకృతమానము. పా. ఆదర్శప్రమాణము. (స్టాండర్డుయూనిట్.)

అంగుడు. పా. తాలుమండలము.

అంగుష్ఠదీర్ఘమజ్జాతంతువు. పా. (నర్వ్-ఫ్లెక్సర్-లాంగ్.)

అంగుష్ఠాపకర్షకస్నాయువు. పా. (మసెల్ అబ్డక్టర్ పాలిసిస్.)

అంగుళీపర్వము. పా. వ్రేలికణుపు.

అంజన. అం. అష్టదిగ్గజముల భార్యలలోనొకతె: చూ. దిగ్గజభార్యలు.

అంజనగంధకిదము, పా. సుర్మా, సౌవీరము.

అంజనామిక. పా. కంటికురుపు.

అంజనము. పా. (ఆంటిమొని); అష్టదిగ్గజములలో నొకటి. చూ, దిగ్గజములు.

అంటరానితనము. పా. తాకరామి.(అంటుజబిలిటి)

అంటుమొగ్గలు. పా (అడ్వెంటిషస్ బడ్సు.)

అంటువేళ్లలత. (క్లైంబర్ రూట్ లెట్)

అండకోశము. పా. స్థూలబీజాశయము

అండత్వక్కు. పా. ఆవరణపొర.

అండదము పా. గ్రుడ్లనిడు జంతువు.

అండము. పా. పుష్పములోని స్థూలబీజాశయము.

అండర్ శక్రెటరీ. ఆం. ఉపగతకార్యదర్శి, అనుగతకార్యదర్శి

అండలంబనస్థానము. పా. బీజబంధము.

అండవ్యాధిగల జాతకుఁడు. పా. 1. లగ్నమందు రాహువు శనికుజులతోఁ గూడుకొని యుండునపుడును; 2. లగ్నాధిపతి యష్టమమందు రాహువుతో గాని, మఱియొక పాపగ్రహముతోఁగాని కూడి యుండునపుడును; 3. లగ్నమందు రాహువును, గుళికుఁడు పంచమ నవమములయందును, కుజమాందీగ్రహములు కేంద్రమందు నుండునప్పుడును; 4. లగ్నాధిపతియుండు నవాంశరాశ్యధిపతి రాశిచక్రమందుండు రాహుకుజమాంద్యాదులతోఁ గూడునపుడును; 5. అష్టమాధిపస్థిత నవాంశరాశ్యధిపతి రాశిచక్రమందు రాహుయుక్తుండగునప్పుడును; 6. లగ్నాధిపతియగు కుజుఁడు లగ్నమందుండి పాపగ్రహసంబంధముకలిగి యుండునప్పుడును; 7. షష్ఠమునందు కుజశనిరాహువులు చేరియుండునప్పుడును; 8. లగ్నమందు గురురాహువులుండునప్పుడును; 9. కారకాంశరాశి గుళికాకాల లగ్నమైౖ బుధుఁడు మాత్రము చూచి, తక్కిన గ్రహములచేఁ జూడఁబడనపుడును అండవ్యాధి కలిగియుండును.

అంతఃకేంద్రము. పా. అంతర్వృత్తకేంద్రము.

అంతఃకోటి ప్రవర్ధకము. పా. (ప్రోసెస్ ఇంటర్నల్ ఏంగ్యులర్.)

అంతఃకోణాస్థి పా. (బోడ్ కూనీఫారం ఇన్ టర్నల్.)

అంతఃపటులదాహము. పా. (రేటినిటిస్.)

అంతఃపటలము. పా. అక్షికము.

అంతఃపలలము. పా. (ఎండోసార్క్.) అంతర్జీవకము.

అంతఃపార్శ్వకస్నాయువు. పా. (మసెల్ ఇంటర్ కాస్టల్ ఇంటర్నల్.)

అంతఃప్రకోష్ఠాస్థి. పా. కూర్పరాస్థి. (యుల్నా.)

అంతఃప్రకోష్ఠీయచర్మజ్ఞాతంతువు. పా (నర్వ్ యూల్ నర్.)

అంతఃకణఖండనము. పా. (సెగ్ మెన్ టేషన్ ఆఫ్ ఏపికల్ సెల్)

అంతజ్వరము. పా. తంద్రికసన్నిపాత జ్వరము, ప్రలాపక సన్నిపాతజ్వరము.

అంతపరిచాలనము. పా. ఉపక్వాసము.

అంతమ (గణి) పా. (టెర్మినల్.)

అంతరగోళకము. పా. పేశీగోళకము.

అంతరనిక్షేపము పా. ప్రక్షిప్తము.

అంతరపాంగస్నాయువు. పా. అంతర్దర్శిని స్నాయువు.

అంతరలంబము. పా. లంబపరిమాణము.

అంతరాయము. పా. (ఇంటర్ వల్.)

అంతరావర్తికస్నాయువు. పా. ఉత్తానక స్నాయువు.

అంతరిక్షమార్గ విద్యుత్ ప్రాపణతంతువులు. పా. ఎత్తుశిఖరములపై వేయఁబడు సమానాంతర తంతువులు.

అంతరిక్షశాస్త్రము పా. పవనస్థితి శాస్త్రము, వాతావరణశాస్త్రము. (మెటియొరోలజీ.)

అంతరిమజ్వరము. పా. సవిరామజ్వరము.

అంతరోత్సర్గకావయవములు. పా. స్రావకావయవములు.

అంతరోత్సర్జన పా. (సెక్రిషన్.) గ్రంథిజనిత స్రావము.

అంతర్గతస్థితి. పా. పొదిగెడుకాలము; 'రోగోద్భూతకాలము.

అంతర్గతోష్ణము. పా. గూఢోష్ణము.

అంతర్జంఘ స్నాయువు. పా. జంఘాపురోగ స్నాయువు.

అంతర్జంఘాస్థి. పా. పిక్కలోవైపు పెద్దఎముక. (టిబియా.)

అంతర్జాతి. పా. ఉపజాతి. తెగ.

అంతర్జాతీయ సంబంధములు. పా. (ఇంటర్ నేషనల్ రిలేషన్స్)

అంతర్జానుకమజ్జాతంతువు. పా. (నర్వుపాప్లిటియల్ ఇన్ టెర్నల్.)

అంతర్జీవకము. పా. అంతఃపలలము.

అంతర్జీవస్థానము. పా. జీవస్థానగర్భము,

అంతర్జ్ఞానము. పా. సహజజ్ఞానము; ప్రమాణనిరపేక్షాజ్ఞానము.

అంతర్దర్శినిస్నాయువు పా. అంతరపాంగ స్నాయువు.

అంతఃప్రతిబింబకరణము. పా. (ఇంటర్నల్ రిఫ్లెక్షన్.)

అంతర్బంధని. పా. అంత్రిక.

అంతర్ముఖి. పా. అంతర్వాహిని.

అంతర్వక్రకాక్షికస్నాయువు. పా. (మసెల్ ఆబ్లిక్వ్ ఇంటర్నస్)

అంతర్వాహిని. పా. అంతర్ముఖి,

అంతర్వృత్తకేంద్రము. పా. అంతఃకేంద్రము.

అంతర్వృత్తము. పా (సర్కిల్-ఇన్‌స్క్రైబ్డు.)

అంతస్స్పర్శము. పా. (ఇన్స్క్రైబ్.)

అంతస్త్రిజ్య. పా. (రేడియస్ ఇన్.)

అంతస్త్వక్కు. పా. (టెగ్మెంట్.) ఆవరణ, వేష్టనము.

అంత్యకణము. పా. (టెర్మినల్ సెల్.)

అంత్యమధ్యసంబంధము, పా. నిష్పత్తి.

అంత్రగతజ్వరము. పా. దూషితసంతతజ్వరము.

అంత్రపరిదాహరోగము. పా. క్రిముకశోఫ.

అంత్రవేష్టనదాహము. పా. (పెరిటోనిటిస్.)

అంత్రసన్నిపాతజ్వరము. పా ప్రలాపక సన్నిపాతజ్వరము, క్షతాంత్రవిషజ్వరము (ఫీవర్ టైఫాయిడ్)

అంత్రిక. పా. (మెసెంటరీ)

అందనిమ్రానిపండ్లకు ఱ్ఱులుచాచుట. లో. ఫలింపని పదార్థమునకై ప్రయత్నించుట. ఉదా.- "ఉ. ఎందఱేఁజూడ మిద్ధరణి నింపునిభాస్యల వారికల్ల నీ, యందము చందముంగలదె యక్కట మిక్కుటమైనకోర్కెచే, నందఁగరాని మ్రానిఫలమాసయొ సర్చినఁదమాయె నే, మందు మనోజుఁ డేగతిని నాగడిబెట్టఁదలంచినాడొకో" (తారాశశాంకవిజయము.)

అందాజుకొలత. పా. ఉజ్జాయింపు.

అందాజువిలువ. పా. ఉజ్జాయింపు

అందినశిఖ, అందకున్న కాళ్లు. లో. ఎత్తులమారి గుణము; కార్యవాదిలక్షణము. ఉదా.— "ఉ శివుఁడిటురమ్మటంచు దయచేసినఁజోఁదలకెక్కె మగ్రవై, భవమునఁ జూడుచో నడుగుఁబట్టితివేమనవచ్చు నీగుణం, బవునవు నందినన్శిఖయు నందకయున్నను గాళ్లుఁబట్టుకొం, దువు హరిణాంకవేళ కొలదుల్లద నీనడకల్ దలంపఁగన్." విజ. 8, ఆ 51.

అందుకోలు. దే. వి. అందుకొనుట: చూ, ఉపాదానము. 3.

అంపైరు. ఆం. మధ్యస్థుఁడు, పైతీర్పరి.

అంబేలిఫరములు. పా ఇందలి ముఖ్యజాతులు:- ధనియము, జీలకఱ్ఱ, గాజరగడ్డ, సెలరి, వీని

పుష్పములు అందమగు గుత్తులుగా నుండును. గుత్తియందు పూవులు అన్నియు ఒకచోట నుండియే పుట్టి ఒకేచట్టముగా గాని, గొడుగు వలె గాని అమర్పఁబడియుండును అండాశయములు రెండును కలిసి ఏకముగనుండును.

అంబ్లము. పా. (ఆసిడ్.)

అంశచక్రములో గ్రహముల నేర్పఱచురీతి. పా. ఉదా.—జాతకుఁడు జన్మించిన రోజున పంచాంగము ప్రకారం మేషనక్షత్రముయొక్క యేపాదమందే గ్రహముండునో ముందు కని పెట్టవలెను. 1. అశ్విని మొదలు గ్రహస్థిత నక్షత్రమునకుఁ బూర్వనక్షత్ర మాఖరువఱకు లెక్కించవలెను; 2 ఆ లెక్కించిన సంఖ్యను నాలుగుచే గుణింపవలెను; 3. ఆ గుణించగా వచ్చిన సంఖ్యలో గ్రహస్థిత నక్షత్రమందే పాదమందు గ్రహముండెనో ఆపాదసంఖ్యను గలుపవలెను; 4. అట్లు కలుపగావచ్చిన మొత్తమును 12 చేతను భాగించవలెను. అట్లు భాగించఁగా శేషము గాకుండిన మేషాది 12వ రాశియందు గ్రహము వేయవలెను. శేషము వచ్చిన యెడల ఆ శేషసంఖ్య మేషాది యెన్నవ రాశికి సరిపోవునో అట్టి సరిపోవు రాశియందు గ్రహమును వేయవలెను.

అంశచక్రములో లగ్నము నేర్పఱచు విధము పా. ఉదా.—ముందు జన్మలగ్నభుక్తి కనుఁగొనవలెను. 1. జన్మలగ్నప్రమాణమును 9 చే భాగించవలెను. అట్లు భాగించగావచ్చిన విభక్తముచేతను జన్మలగ్నభుక్తి ప్రమాణమును భాగించవలెను. అట్లు భాగించఁగా వచ్చిన విభక్తము నొకచోట నుంచుకొనుము ఈ భాగించుటలో శేషమెంతమిగిలిన నది యొకటిగా భావించుకొని పయివిభక్తములో కలుపుకొనుము. శేషము మిగులనియెడల విభక్తమునే చూచుకొనవలెను; 2. మేష-సింహ-ధనుస్సులలో నేదియైన జన్మలగ్నమైనయెడల మేషమునుండియు; వృషభ-కన్యా-మకరములలో నేదియైన జన్మలగ్నమైనయెడల మకరమునుండియు, మిథున-తులా-కుంభములలో నేదియైన జన్మలగ్నమైన యెడల తులనుండియు; కర్కట-వృశ్చిక-మీనములలో నేదియైన జన్మలగ్నమైన యెడల కర్కటకమునుండియు అంశచక్రములో లగ్నము నేర్పఱుపవలెను.

అంశభాగము పా. (డిగ్రీ.)

అంశఘాతము. పా. అవయవఘాతము.

అంశబోధికభిన్నము. పా. చిహ్నభిన్నము.

అంశసవర్ణము. పా భాగజాతి.

అంశానుబద్ధము. పా. భాగానులబ్ధము.

అంశీకరణము. పా విభాగసంజ్ఞ.

అంసకూటము. పా. (ప్రోసెస్ అక్రోమియన్.)

అంసకపాలికాపృష్ఠతలఖాతము. పా. ఉత్తరంస పృష్ఠఖాతము.

అంసప్రచ్ఛద స్నాయువు. పా. అధిస్కంధ స్నాయువు.

అంసఫలకము. పా. రెక్కఎముక.

అంసశిరఃకోటరఖాతము. పా. (నోచ్ సుప్రా-కేప్యులర్.)

అంససంధి. పా. (జాయింటు షోల్డర్.)

అంసాక్షక సంయోజక స్నాయువు. పా (మసెల్ అక్రోమియో క్లావిక్యులర్ లిజమెంట్.)

అంసాపకర్షక స్నాయువు. పా. (మసెల్ రాంబాయిడస్.)

అకరణీగత. పా. (రేషనల్.)

అకరణీగతకరణము. పా. (రేషనాలిస్.)

అకామిడేషన్. అం. సర్దుపాటు

అకామే నాప్యంగీకారణీయము. పా. స్వీకృతపక్షము.

అకుంచక స్నాయువులు. పా. (ఫ్లక్సర్స్.)

అక్కవుంటెంటు. ఆం. లెక్కగాఁడు, కరణము, గణకుఁడు.

అక్కినప్రగడహరిదాసు. పా. ఇతఁడు రచించినది.— కుబ్జాకృష్ణవిలాసము. (18 శతాబ్ది.)

అక్కినేపల్లినృసింహకవి. పా. ఇతఁడురచించినది ఓఘవతీ పరిణయము. (18 శతాబ్ది.)

అక్కులు. పా. "అ- ఇ- ఉ- ఋ- ఌ"

అక్నాలెడ్జిమెంటు. ఆం. ఒప్పుదల, రశీదు.

అక్రమకృత్యము. పా. దుష్టకార్యము

అక్రమసంతానము. పా. జారోత్పన్నులు.

అక్షాంసఫలకసంధి. పా. (జాయంటు, అక్రోమిక్లవిక్యులర్.)

అక్షాధరస్నాయువు. పా. అధోజత్రుస్నాయువు.

అక్షోరఃసంధి. పా.(జాయింటుస్టర్నోక్లావిక్యులర్.)

అక్షయమంగళులను బ్రాహ్మణులు. పా. ఘూర్జరబ్రాహ్మణులలో నొక తెగవారు. వీరు కృష్ణయజుర్వేదులు కౌండిన్యసూత్రజ్ఞులు. పాలన్పూరు, పవి, మార్వాడిదేశములలోని భిన్మాలు వీటియందు ముఖ్యముగవసించెదరు: చూ, బ్రాహ్మణులు.

అక్షరకూర్పు. పా. (టైప్ మెనో.)

అక్షరగుణకము. పా. బీజగుణకము.

అక్షరవిలేఖన. పా. కుంచికోఫలకము.

అక్షరవిలేఖనము. పా. (టైప్ రైటింగ్.)

అక్షరవిలేఖనయంత్రము. పా. (టైప్ రైటర్.)

అక్షరవిలోపము. పా. 1. చిత్రకవిత్వములో నొకటి: చూ, హేతువు. 2; 2. శబ్దాలంకారములలో నొకటి: చూ, శబ్దాలంకారములు.

అక్షరసమీకరణము. పా. (ఈక్వేషన్ - లిటెరల్.)

అక్షరాభ్యాసకాలము. పా. శుభవాసరములయందున పగటియందున - అక్షరస్వీకారలగ్నములకు నెనిమిదవయింట నేగ్రహములేక యుండఁగాను - జననాది ౫ వ- సంవత్సరమందును శుక్ల-కృష్ణపాడ్యములును - రిక్తతిథులును శుక్లకృష్ణాష్టములును - అమావాస్యను. ఈతిథులనువిడచి సూర్యుఁడు చరరాశులయందనఁగా మేషకర్కటక తులామకర రాసులయందుండఁగాను - స్థిరరాసులనఁగా వృషభసింహవృశ్చిక కుంభరాసులయందుండఁగాను - చరలగ్నములయందును, గురుశుక్రులస్తమయములను పొందక యుండఁగాను - అనూరాధ- రేవతి - అశ్విని - హస్త - చిత్త - స్వాతి - పునర్వసు - పుష్యమి - శ్రవణము ఈ తొమ్మిది నక్షత్రములయందును - ఉత్తరాయణమందును బాలునకు అక్షరాభ్యాసము చేయవలయును.

అక్షివి. సం. వి. ఈ. స్త్రీ: చూ, లొద్దుగు *.

అక్షికము. పా. అంతఃపటలము.

అక్షిగోళము పా. కనుగుంట.

అక్షిబాహ్యపటలము పా కనుగ్రుడ్డుపైనుండు తెల్లనిపొర.

అఖండత. పా. అవిరామము.

అగమ్యలగుస్త్రీలతోసంగమము. పా. ఇందుకు ప్రాయశ్చిత్తము:— చాంద్రాయణము చేయవలయును. పిదప బ్రాహ్మణభోజనము పెట్టి గోద్వయమును వస్త్రద్వయమును దానమొనర్పవలయును. (చూ, చాంద్రాయణము.) (1) చండాలస్త్రీ, శ్వపాకి = బ్రాహ్మణుఁడు సంగమించిన బ్రాహ్మణులయాజ్ఞానుసారము మూఁడుదినములుపవసించి శిఖాసహితముగ క్షౌరముచేసికొని ప్రాజాపత్య వ్రతద్వయము నాచరించి గోద్వయమును దక్షిణగానిచ్చిన పరిశుద్ధుఁడగును. క్షత్రియుఁడుగాని, వైశ్యుఁడుగాని సంగమించిన ప్రాజాపత్యవ్రతద్వయము నాచరించి గోమిథునద్వయమును దక్షి

ణగా నిచ్చిన పరిశుద్ధుఁడగును. శూద్రుఁడు సంగమించిన ప్రాజాపత్యవ్రతము నాచరించి గోమిథున చతుష్టయము నొసంగిన శుద్ధుఁడగును (2) కన్నతల్లి, తోఁబుట్టువు, సవర్ణయగు తనభార్యయందుపుట్టిన కూఁతురు=వీరిని ఇట్టివారినిగా నెఱింగక సంగమించిన ప్రాజాపత్యకృచ్ఛ్రత్రయము, మూఁడు చాంద్రాయణవ్రతములుచేసి పిదప శిశ్నచ్ఛేదము చేసికొనిన పరిశుద్ధుఁడగును. (3) తల్లితోఁబుట్టువు ఈమె ఇట్టివారని నెఱింగక సంగమించిన చాంద్రాయణద్వయము ౧౦ ఆవులను దక్షిణగా నొసంగిన పరిశుద్ధుఁడగును (4) కన్నతల్లిగాక ఇతరలగు అసవర్ణలగు సవతితల్లులు, తల్లి చెలికత్తె, తోఁబుట్టినవాని పుత్త్రిక, గురుపత్ని, కోడలు, సోదరునిభార్య, మేనమామ భార్య, సగోత్రి = పొందినవాఁడు ప్రాజాపత్యత్రయము నాచరించి గోద్వయము దక్షిణగా నొసంగిన పవిత్రుఁడగును. (5) పశువు, వేశ్య, గేదె, ఒంటె, కోఁతి, గాడిద, పంది= పొందినవాఁడు ప్రాజాపత్యవ్రతము నాచరింపవలెను. (6) గోగామియగు బ్రాహ్మణుఁడు మూఁడుదినములుపవసించి ఒక ఆవును దానము చేసిన పరిశుద్ధుఁడగును. (7) గేదె, ఒంటె, గాడిద= వీనితో ఒక్కసారి కూడినవాఁడు ఒకరాత్రియు పగలు ఉపవసించిన పవిత్రుఁడగును. మఱియు ప్రాజాపత్యవ్రతము నాచరింపవలయును.

అగమ్యలు. పా. వివాహితయగు భార్యకంటె ఇతర స్త్రీలందఱు సంభోగమునకు తగరు. కావున అగమ్యలు అనఁబడుదురు.

అగస్త్యబ్రాహ్మణులు. పా. మూర్ధరబ్రాహ్మణులలో నొకతెగవారు. వీరికీపేరు అగస్త్యఋషి వలన కలిగినది. వీరు యజుర్వేదులు. శాఖ తనే జైమినీయ సూత్రములకుఁ జేరినవారు.

వీరు కత్తియవాడలోఁ జేరిన నిమడిపదవానదేశములందును అహమ్మదాబాదునను కానంబడియెదరు: చూ, బ్రాహ్మణులు.

అగ్నాశయము. పా. అనామకపిండము.

అగ్నిపర్వతద్రవము. పా. శిలాద్రవము.

అగ్నిలో మిడతపడ్డట్లు. లో. ముందువెనుక లాలోచింపకఁ జేసినపని.

అగ్నివైశ్యము. అం. కల్పసూత్రములలో నొకటి: చూ, కల్పసూత్రములు. (చూ, ఆపస్తంబము.)

అగ్నిసంహారక యంత్రము. పా. (ఫైర్ ఇంజన్.)

అగ్రికపాలాస్థి పా. (బోన్ ఫ్రంటల్.)

అగ్రకోణము. పా. శీర్షకోణము.

అగ్రదానీ బ్రాహ్మణులు. పా. పంచగౌడులలో నొకతెగయగు గౌడులలో నొకతెగవారు, వీరు బంగాళాదేశమున విశేషముగానున్నారు. యజుర్వేదులు, వారణ్యకేశ ఆపస్తంబాది సూత్రములకుఁ జెందినవారు. పైత్రశ్రాద్ధములందు దానములను పరిగ్రహించెదరు. అందుచే వీరి నితరబ్రాహ్మణులు తక్కువవారినిగా భావించెదరు. బంగాళా వంగదేశములందు గల మానవులకు మరణించినవారియాత్మలకు సద్గతినొందించుటకు చేయు శ్రాద్ధములయందు వేలకొలఁది వ్యయముచేయువాడుక మఱియేదేశమందును లేదు. ఆశ్రాద్ధ దానములచేతనే విశేష ధనికులగుచున్నారు: చూ, బ్రాహ్మణులు.

అగ్రభక్షబ్రాహ్మణులు. పా. పంచగౌడులలో నొకతెగయగు ఉత్కళ బ్రాహ్మణులలో నొకతెగవారు. శుక్లయజుశ్శాఖ [illegible] బ్రాహ్మణులలో నొకతెగవారు. వీరు పైత్రశ్రాద్ధములయందు దానముల పరిగ్రహించెదరు: చూ, బ్రాహ్మణులు [illegible]

అగ్రాభిముఖకోణము. పా. [illegible]

అగ్రిమెంటు. ఆం. కరారునామా.

అచలతారలు. పా. (ఫిక్సడ్ స్టార్సు.)

అచలాత్మజాపరిణయము. పా. ఈ గ్రంథకర్త బుక్కపట్టణ వేంకటాచార్యులు. (18.శతాబ్ది.)

అచార్య బ్రాహ్మణులు. పా. పంచగౌడులలో నొకతెగయగు గౌడులలో నొకతెగవారు వీరు రాజపుత్రస్థానమున విశేషముగ నున్నారు. ఋగ్వేదులును శుక్ల యజుర్వేదులును గూడ నున్నారు. ఆశ్వలాయన కాత్యాయనాది సూత్రప్రవర్తకులు. ఉత్తర క్రియల యందు భుజించువారు. (భరతుఁడు దశరథుని ఉత్తరక్రియ లొనర్చుతఱి ఏకాదశాహమ్మున దశరథుని వస్తువాహనాది సకలమును వీరె పరిగ్రహించిరనియు శ్రీరాముఁడయోధ్యాపుర ప్రవేశమైన తరువాత ఈవార్త విని ఏకాదశాహంబున ఆచార్య బ్రాహ్మణులను పూజింపక ఆచరించు ఉత్తరక్రియలు నిష్ఫలమగుగాక యని వరమిచ్చెనని (కిం) వదంతి.) చూ, బ్రాహ్మణులు.

అచ్సంధి. సవర్ణదీర్ఘసంధి. పా. సూ॥ 4. అక్కులకు సవర్ణములైన అక్కులు పరంబులగునపుడు పూర్వపరస్థానంబుల దీర్ఘంబేకాదేశంబగు అక్కులనఁగా అ, ఇ, ఉ, ఋ, ౠ అను 5 అక్షరములని యీావలనే చెప్పఁబడెను. ఈ అచ్చులకు సవర్ణములైన యీ అచ్చులే పరములైనపుడు ఆరెండచ్చులకు మాఱుగ దాని దీర్ఘమైన యచ్చు వచ్చును.

అ + అ=ఆ; అ + ఆ=ఆ; ఆ + అ=ఆ; ఆ + ఆ=ఆ. ఇట్టులే తక్కిన యక్షరములకు గ్రహించునది. ఉ. కుసుమ + అంజలి=కుసుమాంజలి. ఇందు మొదటిశబ్దమైన 'కుసుమ' తుదఅకారమున్నది. దానికి 'అంజలి' లో మొదటనుండు 'అ' పరమైనది. కాఁగా హ్రస్వములగు నీరెండు అకారములకు మాఱుగ దీర్ఘమైన యొక ఆకారమువచ్చి "కుసుమాంజలి" యని యయ్యె. కుసుమ + అం + జలి=కుసుమ్ + అ + అం + జలి=కుసుమ్ + ఆం + జలి=కుసుమాంజలి.

ఇట్లు శత + అబ్దము = శతాబ్దము.
సత + ఆర్యుఁడు = సతార్యుఁడు.
ధరా + అధిపుఁడు = ధరాధిపుఁడు.
శంకా + ఆతంకము = శంకాతంకము.
ముని + ఇంద్రుఁడు = మునీంద్రుఁడు.
ఋషి + ఈశ్వరుఁడు = ఋషీశ్వరుఁడు.
సతీ + ఇష్టము = సతీష్టము.
విష్ణు + ఉదయము = విష్ణూదయము.
పితృ + ఋణము = పితౄణము.

ఇత్యాదులు.

అచ్చతెనుఁగు రామాయణము. పా ఈ గ్రంథకర్త కూచిమంచి తిమ్మకవి. (17 శతాబ్ది.)

అచ్ఛము. వై. విశే.=అచ్ఛమ్. తెల్లనిది· చూ, వర్ణము. 6

అచ్చు. పా. (మోల్డు.)

అచ్చుచిత్తులు. పా (ప్రూఫ్సు.)

అచ్చులు. పా. "అ, ఇ, ఉ, ఋ, ౠ, ఏ, ఓ, ఐ ఔ."

అజితశీతితనయుత అయస్కాంతాయితము ఎ·. (టెటనసఫాము)

అజీర్ణరోగము. పా. (ఇన్డైజెషన్)

అజెండా. ఆం (ఎజెండా) సమావేశ కార్యానుక్రమణిక, సమావేశ విషయానుక్రమణిక.

అజ్జరపు పేరయకవి. పా. ఇతఁడు రచించినది ఒడయనంబి విలాసము. (18. శతాబ్దము.)

అజ్ఞానమరణజాతకుఁడు జ్యో. జన్మలగ్న కారక లగ్నములకు తృతీయమునఁ బాపసంబంధము కలిగి శుభసంబంధమేమియు లేనపు డజ్ఞానమరణము కలుగును.

అటాచ్మెంటు. ఆం. జప్తు.

అట్టకట్టుట. పా. (బైండింగ్.)

అట్టెండెన్సు. ఆం. హాజరుపట్టిక.

అట్టెస్టేషన్. ఆం. సాక్షి చేవ్రాలుచేయు.

అట్లాసు. ఆం దేశపటముల పాత్రము.

అడవికాచిన వెన్నెల. లో. బూడిదలోఁబోసిన పన్నీరుపగిది- (వృథాయని భావము)

అడవిగాడిదె పా. చోరలగాడిద.

అడితి. దే. వి. వంటకట్టెలమ్ముచోటు (రూ- అడితు.)

అడిదము సూరనకవి. పా. ఇతనిగ్రంథము కవి జనరంజనము. (18. శతాబ్ది.)

అడిషనల్ సెషన్సుజడ్జి. ఆం. క్రిమినలు విచారణ కొఱకు జిల్లాజడ్జికి అదనముగా నియోగింపఁ బడు న్యాయాధిపతి.

అడుగుపట్టము పా (బేస్ లెవెల్.)

అడుసుఁద్రొక్కనేల ? కాలుఁగడుగ నేల? లో. ఉదా — "ధర్మార్థము ధనము గోరుటకంటె నిస్పృహత్వముసుంచిది ? అడుసుఁ ద్రొక్కనేల ? కాలుఁగడుగ నేల ? (నీతిచంద్రిక-మిత్రలాభము.)

అడ్డ. పా. (క్రాస్.)

అడ్డగుణకారము. పా. అభిగుణకారము

అడ్మినిస్ట్రేషన్. ఆం. ప్రభుత్వవ్యవహారము; పరిపాలనము; ప్రభుత్వనిర్వహణము.

అడ్మిరాలిటీ. ఆం. ఆంగ్లనౌకా కార్యాలయము.

అడ్మిషన్ రిజిష్టరు. ఆం. ప్రవేశపుస్తకము, దరఖాస్తులపాత్రము.

అడ్మిషనులు. పా. ఒప్పుదలలు, అంగీకారములు.

అడ్రెసు. ఆం 1. విలాసము, చిరునామా; 2.అభినందనపత్రము; సన్మానపత్రము.

అడ్వరుటైజుమెంటు. ఆం ప్రకటన.

అడ్వాన్సుకంట్రాక్టు. ఆం. జట్టీ.

అడ్వొలోరమ్. ఆం. కిమ్మతువారీ.

అడ్వైసు. ఆం. 1. సలహా; 2. సమాచారము.

అడ్వొకసీ. ఆం. అనుకూలవాదము; పరార్థవాదము; పక్షవాదము.

అడ్వొకేట్ ఆం. పరార్థవాది, వకీలు (ప్లీడరు.)

అడ్వొకేట్ జనరల్. ఆం. ప్రధానప్రభుత్వన్యాయవాది.

అణుజన్య. పా. అనుసంబంధము

అణునిర్మాణము. పా. అణురచన.

అణుమయ. పా. అణుజన్య.

అణురచన. పా పరమాణునిర్మాణము.

అణుసంబంధము. పా అణుమయ.

అణ్ణులు పా "అ - ఇ - ఉ."

అతత్వాభినివేశనము పా. (పెరాలిసిస్ గంబల్.)

అతిదళ పా. (హైపాకోటిల్.)

అతిదైర్ఘ్యఫలము. పా (ఫంక్షన్ హైపర్ ఎలిప్టిక్.)

అతినీలలోహితకిరణచికిత్స. పా. ఊదాకిరణప్రసారకచికిత్స.

అతినీలలోహితకిరణము. పా. ఊదాకిరణము.

అతిమాత్రజాతకుఁడు. పా. 1. చంద్రుఁడు కుజునితోఁగలిసినను; 2. శుక్రకుజాలు షష్టమమున నున్నను; 3. షష్టమాధిపతి అష్టమమునన్నను; 4. అష్టమాధిపతి షష్టమమునన్నను; 5. వ్యయాధిపతి అష్టమమునను. అష్టమాధిపతి వ్యయమునందున్నపుడును; 6. లగ్నాధిపతిషష్టమమున కేతుయుక్తుఁడగునపుడు వైగ్రహములు శుక్రబుధులచేఁ జూడఁబడిగాని, కూడఁబడిగాని యుండునపుడును అతిమాత్రము గలిగియుందురు.

అతిరక్తసంచయము. పా. వికృతరక్తాధిక్యము.

అతిసర్వత్రవర్జయేత్ లో అన్నిటియందు విస్తారముచేయుటను విడువవలయును.

అతిసారము పా అతివిరేచనములు.

అతిసారమువలన మృతినొందుజాతకుఁడు. పా. 1. షష్టమమున శుక్రుఁడుండి, రాహుకేతువు

లచే దృష్టుఁడై, పాపగ్రహసహాంశస్థితుఁడై వీని మహాదశవచ్చినపుడును. 2. లగ్నాధిపతి షష్ఠమమునందుండి అష్టమాధిపతి కేతువుతోఁ గూడి వీనిదశవచ్చినపుడును గలుగును.

అతిస్థూలత. పా. మేదోవృద్ధి.

అతిస్వరము. పా. (ఓవర్ టోన్.)

అతుల్యలంబకము. పా. విషమచతుర్భుజము.(ట్రాపీజియమ్.)

అత్తనూరిపాపయకవి. పా. ఇతఁడు రచించినది.—చెన్నబసవపురాణము. (18 శతాబ్ది)

అత్యధికబుతుస్రావము. పా. అత్యావర్తము.

అత్యావర్తము. పా. అత్యధికఋతుస్రావము.

అత్యుచ్ఛ్రయః పతనహేతుః లో. మిక్కిలి యెదుగుట పడుటకుఁ గారణము. ఉదా.— "అత్యుచ్ఛ్రయః పతనహేతుః" వనియార్యులనచింతురు గావునఁ బెటిఁ గెడివాఁడే విఱిగెడివాఁడు. (నీతిచంద్రిక-విగ్రహము.)

అత్యుష్ణమండలము. పా. (టారిడ్ జోన్.)

అత్వసంధి. అం. సంధిదోషములలో నొకటి: చూ, సంధిదోషములు.

అదనపున్యాయమూర్తి. పా. (ప్యూనీజడ్జి.)

అదనపుసొమ్ము. పా. (ప్రిమియం) భీమాకిస్తీ.

అదృశ్యకిరణములు. పా. (ఇన్విజిబుల్ రేస్.)

అద్దంకి గంగాధరకవి. పా. ఇతఁడు రచించినది.—తపతీసంవరణోపాఖ్యానము. (16 శతాబ్ది.)

అద్వితీయము. పా. సాటిలేనిది.

అద్వితీయేశ్వరమతము. పా. (హెనోథిజమ్.)

అద్వైతవాదము. పా. (యూనిటీ; డాక్ట్రిన్ ఆవ్.) అభేదము.

అధఃపార్శ్వకస్నాయువు. పా. (మసెల్ సబ్ కాస్టలస్.)

అధరాంసపృష్టికస్నాయువు. పా. (మసెల్ ఇన్ ఫ్రా-స్పైనేటస్.)

అధరావనమకస్నాయువు. పా. అధరోష్ఠనిక్షకస్నాయువు.

అధరోష్ఠనిక్షకస్నాయువు. పా. అధరావనమకస్నాయువు.

అధర్వణాచార్యులు. పా. ఇతనిగ్రంథము భారతము. (18 శతాబ్ది.)

అధస్తంతువులు. పా. (సబ్ మాక్సిలరీ హైఫై.)

అధస్తిర్యక్ స్నాయువు. పా. (మసెల్-ఇన్ ఫీరియర్ ఆబ్లిక్యు.) (మసెల్ ఆఫ్ ది ఐ.)

అధికకోణము పా. అలఘుకోణము, విశాలకోణము.

అధికటీగస్నాయువు. పా. శ్రోణిపక్షీయ స్నాయువు.

అధికమూల్యము. పా. అదనపుసొమ్ము.

అధికతమ పా. (మేగ్జిమమ్)

అధికస్యఅధికంఫలమ్. లో. గొప్పవానికి గొప్పఫలము గలుగును.

అధికారదుర్వినియోగము. పా. అధికారమును దుర్వినియోగపఱచుట.

అధికారబద్ధప్రదేశము. పా. అధికారమండలము.

అధికారమండలము పా. (జూరిస్ డిక్షన్.) అధికారబద్ధప్రదేశము.

అధికారవర్గము. పా. ఉద్యోగవర్గము.)

అధికారపత్రము. పా. రహదారీ చీటి.

అధికారిబ్రాహ్మణులు. పా. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొకరు: చూ, బ్రాహ్మణులు.

అధిక్షేపించు. సం. స. క్రి: చూ, నిందించు.

అధిగంధకామితములు. పా.(హైపోసల్ఫేట్స్.)

అధిజిహ్విక. పా. గోజిహ్వక.

అధినితంబపిండకస్నాయువు. పా. (మసెల్ గ్లూటియస్-మాగ్జిమస్.)

అధినివేశరాజ్యము. పా. (డొమినియన్ స్టేటస్.) స్వరాజ్యముయొక్క స్వరూపస్వభావములను చర్చించు రాజ్యాంగశాస్త్రగ్రంథము,

అధిపత్ని. పా. రాణి.

అధిమాంసము. పా. (గ్లాండ్.) మాంసగ్రంథి.

అధిష్ఠితాధికారములు. పా. అనుషంగికాధికారములు, స్వాభావికాధికారములు.

అధిస్కంధస్నాయువు. పా. అంసప్రపృష్ఠదస్నాయువు.

అధిస్ఫురామ్లము. పా (హైపోఫాస్ఫరస్ ఆసిడ్)

అధిస్ఫురాయితము. పా (హైపోఫాస్ఫేట్సు.)

అధీనవ్యతిక్రమము. పా. (సబ్ కంట్రారిటీ.)

అధోక్షికోశీయ మజ్జాతంతువు. పా. (నర్వ్-ఇన్ ఫ్రా-ఆర్బిటల్)

అధోజత్రు స్నాయువు. పా. అక్షకాధరస్నాయువు.

అధోదంతాస్థికమజ్జాతంతువు. పా. (నర్వ్యు మన్‌టెరిక్.)

అధోపీడనము. పా. (డౌన్‌వర్డుప్రెషర్.) అవపీడనము.

అధోబిందువు. పా. (నాడిర్.)

అధోబృహత్సిర. పా. (వేనాకేవా ఇన్‌ఫీరియర్.)

అధోబృహన్నాళము. పా అధోబృహత్సిర.

అధోభూమి. పా. లోపలినేల.

అధోభృకుటిస్నాయువు. పా నేత్రనిమీలిని పేశి.

అధోవృత్తము. పా. ఊర్ధ్వవృత్తము.

అధ్యాత్మరామాయణము. పా. ఈ గ్రంథములు రచించినవారు కాణాద పెద్దనసోమయాజి (17. శతాబ్ది.); కోటమరాజు నాగయ (18. శతాబ్ది.) (ఇంకను గలరు.)

అధ్యర్ధాధారశస్త్రము. పా. శస్త్రియుద్ధము, వస్తర.

అధ్యాహారపద్ధతి. పా. (ఇంటర్ పొలేషన్ మెథడ్.)

అధ్వర్యుఁడు. అం. ఋత్విజులు పదునాఱుగురిలో నొకఁడు: చూ, ఋత్విజుఁడు. 1.

అధ్వర్యువిభాగము. అం. షట్ప్రత్యయములలో నొకటి: చూ షట్ప్రత్యయములు.

అనంతనార్యుఁడు. పా. ఇతఁడు రచించినది గాథయోపాఖ్యానము. (18. శతాబ్ది)

అనంతరాశి. పా. అనంతము.

అనంతశ్రేణి. పా. (సిరీస్ ఇన్‌ఫినిట్)

అనంతామాత్యుఁడు. పా. ఇతఁడు రచించిన గ్రంథములు భోజరాజీయము. అనంతుని ఛందస్సు మొదలైనవి.

అనధీనవాక్యము. పా. అనన్యవాక్యము.

అనధ్యయన విషయము. పా. మేష, కర్కాటక, తులా, మకరసంక్రాంతులయందును నీరాసులయనములయందు ఒకటిన్నర దివసమనియు, పాడ్యమి- అష్టమి- చతుర్దశి- పూర్ణిమ- అమావాస్య- ఈ తిథులును-క్షయకాలమందుదయమున పాడ్యమి-అష్టమీలు ౫ ఘడియలు డినను వృద్ధియందు 3 ఘడియలును- వృద్ధిక్షయములు లేకయుండఁగా ౪ ఘడియలును సాయంకాలమందు సప్తమీత్రయోదశులలో క్షయవృద్ధి సామ్యములయందుఁ గ్రమముగా ౬-3-౪ ఘడియలు అష్టమీ చతుర్దశులు కలిసియున్న తిథులును. ఈచెప్పఁబడినవన్నియు నిత్యానధ్యయనములు.

అనన్యవాక్యము. పా. అనధీనవాక్యము.

అనర్ఘ్యరాఘవనాటకము. పా. ఈ గ్రంథకర్త మురారి: చూ, కావ్యనాటకములు.

అనాకార్డియములు. పా. ఇందలి ముఖ్యజాతులు:— మామిడి, జీడిమామిడి. ఇందలి జాతులు సామాన్యముగా పెద్దచెట్లుగా నుండును. రక్షకపత్రములు, ఆకర్షణపత్రములు, కింజల్కములు 4, ౫ ఉండును. పుష్పములు కీటకములచే గర్భవతులు చేయఁబడును.

అనాయాసమరణజాతకుఁడు. పా. 1 లగ్నాధిపతి గురునితోఁగాని శుక్రునితోఁగాని కలిసి వారిదశలలో మారకము సంభవించినపుడును (వీరికి పాపగ్రహసంబంధము లేకుండవలెను.); 2. వ్యయాధిపతి చంద్రునితో కలిసినను దశమాధిపతితో కలిసినను పాపగ్రహసంబంధము లేక వీరిదశలలో మారకము కలిగినపుడును; 3. లగ్నాధిపతి యుచ్చగ్రహములతో కలిసి శుభులతో సంబంధించినను; 4. వ్యయాధిపతికి శుభగ్రహసంబంధమున్నను (పాపగ్రహసంబంధము లేకుండవలెను.); 5. వ్యయస్థానమును, వ్యయాధిపతియును, శుభగ్రహమధ్యస్థమై యుండునపుడును; 6. అష్టమాధిపతి శుభగ్రహసంబంధుఁడైనను, శుభుఁడైనను, లేక అష్టమమున శుభులుండి పాపగ్రహసంబంధము లేకుండునపుడును అనాయాసమరణము కలుగును

అనామకపిండము. పా. అగ్నాశయము, స్వాదుపిండము, వృక్కకములు.

అనావలులను బ్రాహ్మణులు. పా. ఘూర్జరబ్రాహ్మణులలో నొకతెగవారు. వీరు శుక్లయజుర్వేదులు. వీరిని భాతేలాలనియు మహాస్థానులనియుం జెప్పెదరు వ్యవసాయము వీరికి ముఖ్యవృత్తి. భరోచికి దక్షిణమునందు దేశమందు వాసముచేయుచున్నారు: చూ, బ్రాహ్మణులు.

అనిచ్ఛాకండరములు. పా. (ఇన్‌వాలంటరి మసెల్సు.)

అనిత్యానికరిరాణి. లో. దేహములు నిత్యములు కావు. ఉదా.— "స్మృతులనిత్యానికరిరాణి." యను మాటలాదరించు మేనుల దృఢములుగ గణుతించి." (కుచేలోపాఖ్యానము.)

అనియంత్రిత. పా. (ఆర్బిట్రరీ.)

అనియతజ్వరము. పా. (ఫీవర్ ఆట్ ఫిక్.)

అనియాది గణపతిదేవుఁడు. పా. ఇతని గ్రంథము శివయోగసారము. (17. శతాబ్ది.)

అనిరుద్ధచరిత్రము. పా. ఈగ్రంథకర్త కనుపర్తి అబ్బయామాత్యుఁడు. (18 శతాబ్ది.)

అనుకంపితమజ్జాతంతువులు. పా. (సింపతెటిక్ నర్వ్స్.)

అనుకల్పనము. పా. బదిలీనర్య.

అనుకోననిస్పష్టములు. పా. ద్వైవికనష్టములు.

అనుక్రమిక. పా. పరంపరాగత,

అనుజ్ఞాపత్రము. పా. (లైసెన్సు.) సెలవుచీటి.

అనుత్రికము. పా. గుదాస్థి, త్రోటిక

అనుత్రికాస్థి. పా. (బోన్ కాకిక్సు.)

అనుదాత్తము. అం: చూ, త్రయము: చూ, వేదస్వరములు.

అనుపరిణవ్య. పా. వ్యుత్క్రమచలస్పర్ధి

అనుపాతచతుర్థము పా. (ప్రపోర్షనల్ ఫోర్తు.)

అనుపాతిమధ్యము (పోర్షనల్ మీన్.)

అనుపాతము. పా యుగ్మనివృత్తి

అనుపార్జితాదాయము. పా. గడింపకనేవచ్చిన ఆదాయము.

అనుపూర్ణకోణము. పా. సమకోణద్వయపూర్తి.

అనుభవజన్య. పా (ప్రాక్టికల్) ప్రయోగవేద్య, ప్రయోగాత్మక.

అనుభవదారుఁడు. పా. భుక్తదారు

అనుభవము. పా. (నోషన్.)

అనుమతిపత్రము. పా. అనుజ్ఞాపత్రము.

అనుమస్తిష్కము పా. గోధ్రము, చిన్నమెదడు.

అనుమానపద్ధతి. పా. (జామెట్రికల్ రీజెన్సు.) భూమితితర్కము.

అనుమానము. పా. (తర్కం) (రీజనింగ్.)

అనుమితక్షేత్రగణితము. పా. (జామెట్రి, డెడక్టివ్.)

అనుమోదకభోగము పా. భుక్తము.

అనురాగము పా. (ఎఫినిటి.)

అనురూపకోణము. పా సంగతకోణము; పోటీ కోణము.

అనులోమనివృత్తి. పా సమసంబంధము.

అనులోమసంబంధ సామ్యము. పా సమసంబంధ సామ్యము

అనులోమానుపాతము. పా. (ప్రపోర్షన్ డైరక్టు.) అనులోమసంబంధ సామ్యము.

అనులోమానుబంధము పా. (డైరక్టు రేషో.)

అనువాదిత్వము. పా. (రెసోనన్సు)

అనుశాసనాధికారము. పా. విధాయకాధికారము:

అనుష్ణవాహకము. పా. (నాన్ కండక్టర్ ఆఫ్ హీట్.)

అనుసంధాన వ్యవహారము పా. మధ్యవర్తి మాటలు

అనేకపరిణామాత్మక హేత్వాభాసము. పా. (పాలసీ మెనీక్వశ్చన్సు.)

అనేకవర్గసమీకరణము. పా. (ఈక్వేషన్ - సైమల్ టేనియస్.)

అనైచ్ఛిక పేశ్యములు పా. పరతంత్ర కండరములు.

అన్నకోశము పా. ఆమాశయము. (స్టమక్.)

అన్నదానము. అం. షోడశమహాదానములలో నొకటి: చూ, షోడశమహాదానములు.

అన్ననాళిక. పా. అన్నపథము.

అన్నన్యక్షుధితపాత్రమ్. లో. ఆఁకలిఁగొన్నవాఁడే అన్నము పెట్టుటకుఁ బాత్రుఁడు.

అన్నపథము. పా. అన్ననాళిక. (ఇసాఫిగస్.)

అన్నప్రాశనకాలము. పా. ఉదా.— పురుష శిశువువిషయమై ౬-౮-౧౦ ఈ నెలల యందును, స్త్రీశిశువువిషయమై పంచమాదివిషమమాసములనఁగా ౫-౭-౯ ఈ నెలల యందును, సోమ-బుధ-గురు-శుక్రవారముల యందును అన్నప్రాశనలగ్నమునకు- ౧౦ వ గ్రహము లేకయుండఁగాను, వృషభ-కర్కాటక-మిథున-కన్యా-ధను-ర్మీనములనెడి శుభ లగ్నములయందును, పాడ్యమి-చవితి-షష్ఠి-అష్టమి- నవమి- ఏకాదశి- ద్వాదశి- అమావాస్య- పున్నమ- ఈ దినముల నిషేధించి ఇతర దినములయందును, అశ్విని- రోహిణి- మృగశీర్ష-పునర్వసు-పుష్యమి-ఉత్తర-హస్త-చిత్త-స్వాతి- అనూరాధ- ఉత్తరాషాఢ-శ్రవణము - ధనిష్ఠ- శతభిషక్ - ఉత్తరాభాద్ర - రేవతి- యీ నక్షత్రములయందు నన్నప్రాశనముఁ జేయవలయును.

అన్నవాహిక. పా. ఆహారాదులు లోపలకు పోవుమార్గము (ఇసాఫిగస్.)

అన్యథాచింతితం కార్యం దైవమన్యత్ర చింతయేత్. లో. మతియొకలాగుఁ దలంచినకార్యము దైవము మఱియొకలాగుఁ దలఁచును.

అన్యసామ్యమూలము. పా. (రూట్ ఎక్స్ట్రానియస్)

అన్యాయపురాణీ. పా. విషమసంధి.

అన్యేద్యుష్కము. పా. దైనందినము. (క్వాటిడియన్.)

అన్యోన్య కారణములు. పా. పరస్పరకారణములు.

అన్యోన్యాశ్రయము. పా. (మ్యూచుయల్ డిపెండెన్సు.)

అన్వయనిరూపణము. పా. విభాజకనిరూపణము.

అన్వయవిధి. పా. విభజనమార్గము.

అన్వయ వ్యతిరేకపద్ధతి. పా. (మెథడ్ ఆఫ్ ఎక్లూషన్సు.)

అన్వేషణజ్యోతి. పా. (సెర్చిలైట్.)

అపకర్తవ్యసూచన. పా. (మిస్ డైరక్షన్.)

అపకారము. పా. (మిస్ ఛీఫ్) చెఱుపు.

అపకృతుఁడు. పా. అన్యాయముపొందినవాఁడు.
అపకృత్యము. పా. అక్రమకృత్యము.
అపక్రమభిన్నము. పా. విషమభిన్నము. ($\frac{2}{1}$)
అపగతచేతనము. పా. స్మృతివిహీనత.
అపచయక్రియ. పా. ప్రతిలోమపృథక్కరణము ప్రతిలోమరూపభేదము.
అపచిగండమాల పా. గండమాజనక రక్తవికారము.
అపచుఁడు. పా. ఏబ్రాహ్మణుఁడు గృహస్థాశ్రమియయి ఇతరులకన్నమును పెట్టక తినపొట్టకు మాత్రమే తినునోవాఁడు.
అపతంత్రికము. పా. గర్భాశయోన్మాదము.
అపనయనము. పా. సంఘటిలయనము, బుంధవిమోచనము. (లిక్వేడేషన్.)
అపనిరూపణము. పా. పొరబాటు వర్ణనము; తప్పుడువర్ణనము.
అపభావనదృశ్యములు. పా (డిఫరెన్స్ పేట్రన్స్.)
అపమార్గదర్శనము. పా. అపక్రత్వనూచన.
అపమృత్యుకారణ విచారణ పా. (ఇన్‌క్వెస్టు.) పంచాయతి.
అపరధాన్యము. పా కాయధాన్యము.
అపరాధప్రోత్సాహము. పా. మద్దతు, కుమ్మక్కు చేయుట, నేరములుచేయ నింకొకనినిఁబ్రోత్సహించుట.
అపరిమితము. పా (అన్‌లిమిటెడ్.) పరిమితిలేని.
అపరిమితాయుర్దాయజాతకుఁడు. పా. 1. వృషభము జన్మలగ్నమై అందు శుక్రచంద్రులును, కుంభమందు గురుఁడును, తృతీయషష్ఠలాభములయందు, పాపులును నుండునపుడును; 2.జన్మలగ్నమునకుఁ గేంద్రత్రికోణములలో నెచ్చటనైన నొకరాశియందేదు గ్రహములుండునపుడును; 3. లగ్నము కర్కటకమై మకరమందు గురుఁడును, తులయందు శనియును, వృషభమందు చంద్రుఁడును నుండినుదయలగ్నము మేషమయి యుండునపుడును; 4.జన్మలగ్నము మకరమై,తులయందుశనియు, కర్కటకమందు గురుఁడును, వృషభమందుఁ జంద్రుఁడును, రవిమేషమందును నుండునపుడును; 5. లగ్నము మిథునమై కన్యయందు బుధుఁడును, తులయందు శనియు, ధనస్సునందు చంద్రుఁడును, తులయందు శుక్రుఁడును నుండునపుడును; 6. ఆయా గ్రహములు నీచనుబొందునపుడును. 7. విదుగ్రహములుచ్చనుండుండి లగ్నాష్టమాధిపతులు బలవంతులై యుండునపుడును; 8. చతుర్థకేంద్రమందు నాలుగు గ్రహములును, దశమమందు నాలుగు గ్రహములును నుండునపుడును అపరిమితాయుర్దాయము గలవాఁడగుదురు.
అపవర్త్యభాగములు. పా.(షట్లిఫిన్ ప్రపోర్షన్స్.)
అపవాదము పా. (ఎక్సెప్షన్.)
అపశోషిత విచ్ఛిన్నకిరణము పా. (స్పెక్ట్రల్ అద సార్ప్షన్.)
అపసృత శ్రేణి. పా. (సీరీస్ డైవర్జెంట్.
అపస్మారమువలన మృతినొందుజాతకుఁడు పా. క్షీణచంద్రుఁడు కుజ రాహువులలో నొకనితోఁగూడుకొని, షష్ఠాష్టమవ్యయస్థానములలో నుండి, వీరిదశలు వచ్చినపుడు సంభవించును.
అపహారము. పా వస్తువును అక్రమముగా సొంతమునకు వినియోగించుట.
అపాంగప్రవర్తనకము. పా. నేత్రకోటకభూమిశృంగము.
అపాయనష్టపరిహారపుభీమా. పా. (ఏక్సిడెంటు ఇన్‌స్యూరెన్సు.)
అపారదర్శక. పా. అద్దమువలె అవతలవస్తువు కనఁబడనిగుణము.
అపూర్వకల్పన. పా. (ఇన్‌వెన్షన్.)
అపేయము. పా. త్రాగుచుండఁగా నోటినుండి జారి భోజనపాత్రమునఁ బడిననీరు కావున

దానిని త్రాగఁగూడదు. త్రాగినయెడల చాంద్రాయణము ఆచరింపవలయును.

అపోజిషన్. ఆం. వ్యతిరేకపక్షము.

అప్పకవీయము. పా. ఈగ్రంథకర్త కాకనూరి అప్పకవి. (17 శతాబ్ది.)

అప్పప్పకవి. పా. ఇతనిగ్రంథములు — శశిరేఖాపరిణయము, సౌగంధికప్రసూనసంగ్రహము. (19 శతాబ్ది.)

అప్పీలుదారు. పా. అప్పీలువాది

అప్పీలువాది పా. (అప్పీలెంటు) వివాది.

అప్పీలెంటు. ఆం అప్పీలువాది.

అప్రసంగిక ఉపసంహారము. పా. అప్రస్తుతఉపసంహారము.

అప్రస్తుత ఉపసంహారము పా. అప్రసంగికఉపసంహారము.

అప్రూవరు ఆం. సాపరాధసాక్షి

అప్రూవలు. ఆం. అంగీకారము.

అప్రెంటిస్. ఆం. పారిశ్రామిక విద్యార్థి.

అప్రోక్సిమేటు ఆం. ఉజ్జాయింపు.

అప్లికెంటు ఆం దరఖాస్తుదారు, అర్జీదారు.

అప్లికేషన్. ఆం దరఖాస్తు.

అఫిడవిట్. ఆం ప్రమాణపత్రిక.

అఫిలియేషన్. పా. సంఘమును ఒకసమితిలో చేర్చుకొనుట.

అబక. వా మిశ్రాన్న, పెలి; తెడ్డు.(వాడుక.)

అబ్జజుఁడు సం. వి. అ పుం. నలువ: చూ, బ్రహ్మ 1.

అబ్జదళము. సం. వి. అ. న తామరరేకు: చూ. పద్మము. 1

అబ్జభవుఁడు. సం. వి. అ. పుం నలువ: చూ. బ్రహ్మ. 1.

అబ్జబాంధవుఁడు. సం. వి అ. పుం. తమ్మిచుట్టము: చూ, సూర్యుఁడు.

అబ్డొమెన్. ఆం. పొత్తికడుపు.

అబ్డామినల్ కేవిటీ. ఆం. ఉదరగుహ; గర్భకుహరము.

అబ్బురపువేళ్ళు. పా. అంటువేళ్ళు, ఊడలు.

అబ్సల్యూట్ యక్స్‌పేన్షన్. ఆం. నిజవ్యాకోచము.

అభాగ్యోపాఖ్యానము. పా. ఈ గ్రంథకర్త కందుకూరి వీరేశలింగకవి. (20 శతాబ్ది.)

అభిగామజ్ఞాపత్రము. పా. (సర్వ్హైబ్రో పెరెంటు.)

అభిగుణకారము. పా. వజ్రాభ్యాసము, అర్ధగుణకారము.

అభిజిద్ధనిష్ఠాపంచకమందు గమననిషేధనిర్ణయము. పా. అభిజిల్లగ్నమందును, అభిజన్నక్షత్రమందును, అభిజిన్ముహూర్తమందును పయనముపోవువారలకు శుభకరంబనియును, ధనిష్ఠానక్షత్రోత్తరదళము మొదలు రేవతివఱకు ధనిష్ఠాపంచకముగాన దక్షిణదిక్కునకు పయనముపోవువారలకు రోగకరంబనియు నితరదిక్కులకుఁ బోవువారలకు శుభకరంబనియు మఱియును మీనరాశియందే చంద్రుఁడుండఁగా నేదిక్కునకుఁ బయనముపోయినను ప్రయాణకర్తకు నిష్టసిద్ధికలుగదనియుఁ దెలిసికొనవలయును.

అభిధామూలధ్వనులు. ఆం. వివక్షితాన్యపరవాచ్యము, అసంలక్ష్యక్రమవ్యంగ్యము, రసాధిరూపము. (8)

అభిధేయములు. పా. (ప్రెడికబుల్స్.)

అభినందనపత్రము. పా. సన్మానపత్రము.

అభినవకిరణవిసర్జనము. పా. నవప్రసరణము.

అభినవవైద్యశాస్త్రము. పా. కూనేగారి వైద్యశాస్త్రములలో నొకశాస్త్రము.

అభిన్నత. పా. ఏకత్వత, తాదాత్మ్యము, సరూపత.

అభిన్నసంఖ్య. పా. పూర్ణసంఖ్య.

అభిన్నసమీకరణము. పా. (ఈక్వేషన్-ఐడెంటికల్.)

అభిప్రాయభేదము. పా. (డిస్సెంటు)

అభిభర్త్సన. పా. బెదరింపు.

అభియోగము. పా. (సూటు) దావా.

అభిరుచి. పా. (ఇంటరెస్టు.)

అభివ్యాప్తి. పా. సమవ్యాప్తి.

అభిష్యందజ్వరము. పా. (ఫీవర్ కటర్హాల్.)

అభిష్యందము. పా. శైత్యము.

అభిసరణమూలకభిన్నీకరణము పా. హంస క్రియ.

అభిసర్పణము. పా. 1. (కేపిలారిటీ.) ద్రవపదార్థములను ఎగఁబీల్చుకొనుశక్తి; వా. 2. బ్రతిమాలుట.

అభేద్యత. పా (ఇంపెనెట్రబిలిటీ.)

అభేద్యశిలలు. పా. (ఇంపర్మేయబుల్ రాక్సు.)

అభోజ్యులగువారి జలాదికము త్రాగుట. పా. ఇందుకు ప్రాయశ్చిత్తము. బ్రహ్మక్షత్రియ వైశ్యులకొకదినము ఉపవాసము. శూద్రులు దానమునిచ్చుటచేత పవిత్రులగుదురు.

అభ్యంగనవిధి. పా. వివాహాది శుభకాలముల యొక్క ఆద్యంతదినములును ఆశ్వయుజబహుళంబున స్వాతీనక్షత్రముతోఁ గూడిన దినమనఁగా దీపావళియు. మకరసంక్రమణమునకుఁ దొలిదినమనఁగా భోగిపండుగయు, జాతాశౌచపూర్ణదినంబును, సంవత్సరాదియు, మంగళకరంబగు. అభ్యంగనమావశ్యకముగఁ జేయవలయుననియు, ధనకాముఁడగు నరుఁడు శుక్రవారమందు మధ్యాహ్నానంతరంబున నభ్యంగనముఁ జేయవలయును. కాలా. 7, బం. 316.

అభ్యంజనము. పా. అనువిలేపనము.

అభ్యుచ్చయము. అం. అవరోహి వర్ణగతాలంకారములు పండ్రెండింటిలో నొకటి; చూ, అవరోహివర్ణగతాలంకారములు. (చూ, అలంకారము. 8.)

అభ్యుపగమపద్ధతి. పా. కేవలాన్వయపద్ధతి.

అభ్యుపపత్తి పా సహాయవాగ్దానము.

అభ్రకము. పా. (మైకా)

అభ్రకనవనీతము పా. కృష్ణాభ్రకము కలిలో మూఁడుదినములు నానఁబెట్టి ఆవెనక ఎండించి రాతిరోటిలో వేసి చూర్ణముగా దంపించి ఆ చూర్ణమును తిరిగి కలిలో నానఁబెట్టి యొక పెద్ద గూనకు క్రొత్తముదుగుకోకను వాసెనఁగట్టి అందుపైని నానఁబెట్టిన అభ్రకమునకు సగముగా ధాన్యము కలియఁబోసి బలము కలవానిచేత కలిపల్లుచు రాయించిన అభ్రకము అడుగునకు దిగును. అదిగినదానిని నవనీతాభ్రకమందురు.

అభ్రకభస్మక్రమము. పా. నవనీతాభ్రకమును, ఆవునేయి, ఉలవకట్టు, జిల్లేడుపాలు, మఱ్ఱిపాలు, వీటితో వేఱువేఱుగా నూఱి మూఁడేసిపుటములు పెట్టేగి పిమ్మట అడవితులసి, దుష్టపు, గానుగు, జిల్లేడు, ములుగోరింట, ఉత్తరేణి, మఱ్ఱిపాలు, చిన్నసర్పాక్షి, పెద్దసర్పాక్షి, ములుమోదుగచెక్క, పొన్నగంటి, సుగంధి, గలిజేరు, పిల్లిపెసర, నేలతాడిదుంపలు, బోడసరము, వావిలిఆకు, అడ్డసరపుఆకు, పెన్నేరుగడ్డ, కలుబంద, కసివిందాకు, తిప్పతీఁగ, నేలగుమ్మడి, తెల్లఉప్పి, వాఁకుడు, మోదుగచెక్క, నల్లకలువదుంప, మారేడు విత్తులతైలము, మునగచెక్క, కలువదుంప, వీటిరసములతో వేఱువేఱుగానూఱి ఒక్కొక్కగజపుటము పెట్టుకునేది. పిదప మఱ్ఱిపాలు, అల్లపురసము, ఉత్తరేణిఆకు రసము, నిమ్మపండ్లరసము, ఉచ్చింతాకురసము, పసుపు రసము వీటితో ప్రత్యేకప్రత్యేకముగా నూరి 60 పుటములు పెట్టిన నిశ్చంద్రికమై అభ్రకము

సింధూరించవలెను. మూకుడుతో గాని ప్రమిదలతో గాని పుటములు పెట్టవలెను.

అభ్రకభస్మము. పా. శుద్ధిచేసిన అభ్రకము జిల్లేడు ఆకురసాన మర్దించి వజ్రమూసలోఁబోసి మూఁడుమార్లు కొలిమిలోఁ బెట్టి ఊదిన భస్మమగును. ఈభస్మమును రసయోగములలో పెట్టుకొనేది.

అభ్రకశుద్ధి పా. కృష్ణాభ్రకమును ఎఱ్ఱగా కాల్చి ఏడుమాఱులు గోమూత్రములో చల్లార్చిన శుద్ధియగును.

అభ్రకసాధనము పా. అభ్రకము పార్వతీశివ్యమువల్లపుట్టె; మండూకాభ్రకము, పినాకాభ్రకము, నాగాభ్రకము, వజ్రాభ్రకము అనినాలుగు విధములుచెప్పఁబడును అవిక్రమముగా అగ్నిమీఁద వేసిన మొదటిది ఎగిసిపడును, రెండవది ఎఱ్ఱనై కాలును, మూఁడవది పామువలె మ్రోగును, నాల్గవది పొగ వెంగసిపోవును. వీనిగుణములు:-రక్తాభ్రకము వాతకారి, శ్వేతాభ్రకము శ్లేష్మకారి, పిత్తాభ్రకము ఉష్ణకారి, కృష్ణాభ్రకము సర్వరోగహరము

అమలవాసీబ్రాహ్మణులు. పా. వీరు మళయాళము: దేవాలయార్చకులు: వా బ్రాహ్మణులు

అమెరికాసంయుక్తరాష్ట్రములు పా. విస్తీర్ణము 30,27,000; జన—11 93,00,000, ముఖ్యపట్టణము-వాషింగ్టన్.

అమ్మోనియాకర్బనితము పా. (స్మెల్లింగ్ సాల్ట్స్.) ఆఘ్రాణించుటకు ఘాటువాసనగల లవణములు.

ఆమ్లజనీకరణము. పా. (ఆక్సిడేషన్.)

ఆమ్లత్వము పా. (ఆసిడిటి.)

ఆమ్లము. పా. (ఆసిడ్.) కాడి, పులుసు. ఆమ్లములు — ఇందుకు సంబంధించిన శాస్త్రపరిభాషాపదములు:—టంకామ్లము, కర్త్రిద్రావకము, హైడ్రోక్లోరిక్ ఆసిడ్ - ఉదజహరికామ్లము, హైడ్రియాడిక్ ఆసిడ్, నిమ్మ, నత్రికామ్లము- పెట్లుప్పుద్రావకము, ఆక్జాలిక్ ఆసిడ్, నిర్దుష్టామ్లము, గంధికామ్లము - గంధకధృతి, గంధకామ్లము - గంధకద్రావకము, తింత్రిణికామ్లము - చింతపండు ద్రావకములు, లవకణద్రావకము- ఉదజహరికామ్లము, ఉదజహరితము, ఉదజనిపర్యామ్లజనిదము, ఉదజగంధకితము, నత్రజని- పారజనకము- దహ్యక్షారధాతువు - లవణవాయువు, నైట్రికామ్లము- నత్రికామ్లజనిదము, నత్రజవికామ్లజనిదము, నత్రిజద్వ్యామ్లజనిదము, నత్రిజపంచామ్లజనిదము, నత్రజత్ర్యామ్లజనిదము, చతురమ్లజనిదము, నత్రిజత్రయ- ఉదజనిదము, గంధకము, గంధకితము, ఖటికమగ్నగంధకితములు, మైలుతుత్థము- తామ్రగంధకితము, తుత్తినాగము, గంధకిదము, తామ్రగంధకిదము, గంధకాయితము, గంధకద్వ్యామ్లజనిదము, గంధకత్ర్యామ్లజనిదము, కార్బాలిక్ద్రావకము, కర్బనితములు- కర్బనమిశ్రములు ఖటికమగ్నకర్బనితములు, మానుష్యా, కర్బనద్వ్యామ్లజనిదము, కర్బనద్విగంధకిదము, స్ఫటకామ్లజనిదము, స్ఫటకగంధకితము, అమ్మోనియానవాసారము, అమ్మోనియాకర్బనితము- స్మెల్లింగ్ సాల్టు, అమ్మోనియా హరిదము, అమ్మోనియా ఉదయామ్లజనిదము, అమ్మోనియానత్రితము, అమ్మోనియా గంధకితము, అమ్మోనియాతింత్రిణితము, అంజనగంధకిదము శంఖద్రావకము, ఖటికము, సున్నపుభస్మము, రసభస్మము, ఖటికకర్బనిదము, ఖటికకర్బనితము, ఖటికహరిదము, ఖటికాస్ఫురితము, తామ్రక హరిదము, తామ్రకమిశ్రద్రవ్యము, తామ్రికామ్లజనిదము, తామ్రిహరిదము, తామ్రిమిశ్రద్రవ్యము, తామ్రామ్లజనిదము. ఇత్యాది.

అయథార్థము. పా. (ఫాల్సిటీ.)

అయనవృత్తములు. పా. (ఖగోళ) (ట్రాపిక్సు.) ఉష్ణమండలములు.

అయస్కాంతము. పా. (మాగ్నెట్.) సూదంటు రాయి, చుంబకము; స్కాంతము లోహచుంబకము; లోహాకర్షకము.—ఇందుకు సంబంధించిన పారిభాషిక పదములు — కృత్రిమలోహచుంబకము, చుంబకత్వములోని దక్షిణోత్తరాభిముఖత, చుంబనాకర్షణ, చుంబకమాల, చుంబకవక్రము, అయస్కాంతక్షీణత, చుంబకీయ సూచీపతనము, చుంబకీయమూలతత్వములు. చుంబనవిషువవృత్తము, చుంబకబలక్షేత్రము, కాంతప్రదేశము, చుంబనద్రవము, చుంబకప్రవర్తన, చుంబనభూమధ్య వృత్తము, చుంబకపునాది చుంబకధ్రువములు, చుంబకీయసంపృక్తత, చుంబకవియోగము, స్కాంతీకరణము, స్కాంతాయితము, లోహచుంబకత్వము, విద్యుత్ జనక చుంబకత్వము, (బింబ) విస్తరణశక్తి. ఇత్యాది.

అయస్కాంతాయితము. పా. (మేగ్నిటైట్.)

అయోకరణము. పా. (లోనిజేషన్.)

అయోర్టా. ఆం. మహాధమని, బృహద్ధమని. (ఎయోర్టా)

అయ్యగారివీరభద్రకవి. పా. ఇతనిగ్రంథము రాఘవపాండవ యాదవీయము. (19 శతాబ్ది.)

అయ్యలరాజు అయ్యలభాస్కరులు. పా. వీరిగ్రంథము రెట్టమతశాస్త్రము (18 శతాబ్ది)

అయ్యలరాజు నారాయణామాత్యుఁడు. పా. ఇతనిగ్రంథము హంసవింశతి. (18 శతాబ్ది.)

అయ్యలరాజు రామభద్రకవి. పా. ఇతనిగ్రంథములు సకల కథాసారసంగ్రహము. రామాభ్యుదయము. (16 శతాబ్ది.)

అరభ్రాస. పా. గుగ్గిలము, సజ్జీకారము.

అరవతెనుఁగు. పా. ఉదా.— మ దండిమా. అయిదారుమాసంబయ్యెనుండా గమ్మనదుం దండ. అప్పుడు మహీపతి యిట్లావాఁడని మీకే చెప్పఁబోతారు. (వరకుల్కవాటకము.)

అరవతొక్కులు అనుబ్రాహ్మణులు. పా. శైవబ్రాహ్మణులలోని కర్ణాటకులలో నొక తెగవారు: చూ, బ్రాహ్మణులు.

అరాంతము. పా. త్ర్యైత్రిజ్యము. (సెక్టరీ.)

అరాచకుఁడు. పా. (అనార్చిస్టు.)

అరాశిక సాపేక్ష్యమూలము. పా. (రూట్ ఇర్రేషనల్.)

అరెస్టు. ఆం. శాస్త్రీయావరోధము. ఆసేధము.

అర్ఘ్యప్రదానము పా. వర్ణన.—"సీ. మోఁకాళ్లు భూమిపై మోపి హస్తాంబుజద్వయమునఁ దామ్రపాత్రము ధరించి, యర్ఘ్యోదకంబులయందు మర్వాంకురాక్షతములు నవరక్తచందనంబు, కఁవీరముఖ్యారక్త ప్రసూనంబులువైచి యొక్కొక పేరు వరుసతోన, మొంతంబుగాఁ జతుర్థ్యంతంబుగా బ్రణవాదిగాఁ బలియించు నర్ఘ్యపాత్ర గీ. మౌళిపర్యంత మెత్తుచు మాటిమాటి, కర్ఘ్యమిచ్చినఁ బ్రీతుఁడై యర్కుఁ డొసగు, సేవకున కాయురారోగ్య ధీవివేక, భాగ్యసౌభాగ్య వైభవప్రాభవములు." కాశీ 3, ఆ. 185.

అర్జలబ్రాహ్మణులు పా. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొకరు: చూ, బ్రాహ్మణులు.

అర్థగ్రామ్యము. ఆం. శబ్దదోషములు నాలుగింటిలో నొకటి. చూ, శబ్దదోషములు.

అర్ధచంద్రపిధానము. పా. అర్ధేందుకపాటము.

అర్థప్రయోగము. పా. వడ్డీవ్యాపారము

అర్థవేదము. ఆం. ఉపవేదచతుష్టయములో నొకటి: చూ, ఉపవేదచతుష్టయము.

అర్థశాస్త్రము. పా. (ఎకనమిక్సు.) గృహకృత్యశాస్త్రము.

అర్ధితవాతము. పా. ముఖవాతము.

అర్ధేందుకపాటము. పా. (సెమిలూనర్ వాల్వు.)

అర్ధపారదర్శక. పా. అవలివస్తువు కొంతవఱకు కనఁబడఁ జేయు గుణము.

అర్ధపారదర్శకము. పా (ట్రాన్స్లూసెంట్.)

అర్ధభాగము. పా. సగము.

అర్ధవలయనాళములు. పా. (సెమి - సర్క్యులర్ కెనాల్స్.)

అర్ధవృత్తము పా. (సర్క్యులర్ సెమి.)

అర్ధసీరి. పా అర్ధికుఁడు అనఁగా బ్రాహ్మణునకు వివాహితయగు వైశ్యస్త్రీయందు జన్మించి సంస్కృతుఁడైనవాఁడు.

అర్ధస్యపురుషో దాసః. లో. ధనమునకుఁ బురుషుఁడు దాసుఁడు

అర్ధాంగవాతము. పా. పక్షవాతము.

అర్ధాపత్తి. పా. ఉపసిద్ధాంతము

అర్ధావభేదకము. పా. ఒంటికణతనొప్పి.

అర్శోగ్నం. పా. మూలశంక.

అలఘుకోణ (విశాలకోణ) త్రికోణము. పా (ట్రి యాంగిల్ ఆవ్ ఒబ్ట్యూస్ ఏంగిల్స్)

అలఘుకోణము. పా. అధికకోణము.

అలవెన్సులు. పా. అదనపు జీతములు.

అలాట్మెంటు. ఆం. వాటాలు పంపిణీచేసి యిచ్చుట.

అలారమ్. ఆం. ఆసన్నభయసూచకము.

అలిగేషన్. ఆం మిశ్రగుణితము. సువర్ణగణితము.

అల్టిమేటుం. ఆం. అంత్యసందేశము

అల్పగ్రంథి. పా. (గ్లాండల్.)

అల్పగ్రహావళి. పా. నక్షత్రాకారముఁగల చిన్న గ్రహములు.

అల్పతమ. పా. (మినిమమ్) కనిష్ఠ, కనీస.

అల్పతరస్థిరస్థానము. పా. (లోయర్ ఫిక్స్డ్ పాయింట్.)

అల్పవిద్యో మహాగర్వః. లో. కొలఁది విద్యగలవాఁడు మిక్కిలి గర్వముగలవాఁడగును.

అల్పసంఖ్యాకపక్షము. పా. కొద్దిసంఖ్యవారు.

అల్పాయుర్దాయజాతకుఁడు పా 1. కేంద్రములయందు పాపగ్రహములుండి లగ్నాధిపతి బలహీనుఁడైనపుడును; 2. లగ్నమునకుగాని లగ్నాధిపతికిగాని ద్విర్ద్వాదశములయందు పాపులుండి శుభగ్రహసంబంధము లేనియపుడును; 3 సూర్యుఁడును లగ్నాధిపతియును బలహీనులైనపుడును; 4 అష్టమాధిపతి పాపులతోఁగూడి ద్వాదశమందుండునపుడును; 5 షష్ఠస్థానమందష్టమాధిపతి యుండి లగ్నాధిపతితోఁ గూడినపుడును; 6. సూర్యచంద్రులు లగ్నమందుండి పాపగ్రహములు ద్వాదశాష్టమముల యందున్నపుడును; 7. లగ్నాష్టమాధిపతు లొకరియింటనొకరుండి శుభగ్రహసంబంధ వర్జితులగునపుడును; 8 లగ్నాష్టమాధిపతులు షష్ఠద్వాదశములలోనుండి గురుసంబంధము లేనపుడును; 9. పాపులు కేంద్రములయందుండి లగ్నాధిపతి నీచయందుండి శుభసంబంధము లేనపుడును; 10. బృహస్పతి రవితోఁగూడి మకరరాశియందుండి, అష్టమాధిపతి కేంద్రమందు లేనపుడును; 11 ఆపోక్లీబములయందు శుభగ్రహములుండి శని శత్రుక్షేత్రమందుండునపుడును; 12. లగ్నాధిపతి పాపుడై యష్టమమందుండి అష్టమాధిపతి పాపులచేఁ జూడఁబడినపుడును; 13. రవి, చంద్రశనులతో సంబంధముఁ గలవాఁడైయుండి సప్తమందుండునపుడును; 14. చంద్రుఁడు లగ్నాష్టమాధిపతుల మధ్యనుండి గురుఁడు ద్వాదశమందుండునపుడును; 15. లగ్నాధిపతి బలహీనుఁడై యష్టమాధిపతి కేంద్రమందు లేనపుడును; 16. జన్మలగ్నము పాపగ్రహసంబంధమైనను, క్షీణచంద్రుఁడు పాపయుక్తుఁడైనపుడును; 17. రవి అష్టమమందుండి చంద్రుఁడు శని

తోఁగూడి యుండునప్పుడును; 18 గురుబుధ శుక్రులు 6-8-12 స్థానములయం దుండునప్పుడును, పాపులు 3-6-11 స్థానములయందు లేనపుడును; 19. లగ్నము, లగ్నాధిపతి, లగ్నాధిపతియున్న యింటి యధిపతి శుభగ్రహసంబంధములేక పాపగ్రహసంబంధమున్నపుడును; 20. లగ్నము, చంద్రలగ్నము, చంద్రుఁడున్న లగ్నాధిపతి, చంద్రలగ్నాదష్టమాధిపతి, వీరు జన్మలగ్నాదష్టమాధిపతి, శని, కుజుఁడు వీరిచేతగాని వీరిలోఁ గొందఱిచేతనుగానిఁ జూడఁబడి శుభగ్రహముచేఁ జూడఁబడనపుడును; 21. లగ్నాధిపసూర్యులు నైసర్గిక శత్రువులయినపుడును; 22. లగ్నాష్టమాధిపతులు దుర్బలులైనను నీచస్థానగతులయినను; 23. అష్టమాధిపతిగాని శనిగాని పాపగ్రహాంశలయందున్నను బాపులతో సంబంధించినను; 24 అష్టమాధిపతి నీచయందుండి శనిబలము లేనివాఁడై లగ్నమునఁ బాపగ్రహములున్నపుడును; 25. లగ్నాష్టమాధిపతులిద్దఱును స్థిరరాసులయందున్నను లేక యొకఁడు చరరాశియందును, మఱియొకఁడు ద్విస్వభావ రాశియందును నుండునపుడును; 26. లగ్నము ద్విస్వభావమై చంద్రుఁడు ద్విస్వభావరాశి యందుండునపుడును అల్పాయుర్దాయము గలవారగుదురు.

అల్లమరాజు రంగధామకవి. పా. ఇతఁడు రచించినది నారాయణాచల మహాత్మ్యము. (18 శతాబ్ది.)

అల్లమరాజు రామకృష్ణకవి. పా. ఇతని గ్రంథములు కవిజనచకోరచంద్రోదయము; శంతనువిలాసము. (19 శతాబ్ది.)

అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి. పా. ఇతఁడు రచించినవి శేషధర్మములు, కృష్ణకళ్యాణము, భద్రాపరిణయము. (19 శతాబ్ది)

అల్లసాని పెద్దన. పా. ఇతఁడు వ్రాసినది మనుచరిత్రము. (స్వారోచిష మనుసంభవము.) (15 శతాబ్దము.)

అవ. సం ఉప. (1. అవచ్ఛిన్నము=ఇచట 'అవ' అనునది నిరర్థకమైనది; 2 అవజ్ఞ = ఇచట ధాత్వర్థమును అవమానమను నర్థమునకు మార్చినది; 3. అవతంసము=ఇచట ధాత్వర్థమును కర్ణభూషణమను నర్థమునకు మార్చినది; 4. అవతమసము=ఇచట తమశ్శబ్దముతో సమసించి గాఢమను నర్థముకలదియైనది; 5. అవతరణము=ఇచట ధాతువును దిగుట అను నర్థమునకు మార్చినది.)

అవకాశము. పా మండలము.

అవక్షేపము. పా. (ప్రిసిప్టేట్.)

అవతరణిక. పా: చూ, అవతారిక

అవధారణపూర్వపదకర్మధారయసమాసము. పా: చూ, కర్మధారయము.

అవధారణము. పా. ప్రత్యయనము.

అవధిమూల్యము. పా (వేల్యూ క్రిటికల్.)

అవపీడనము. పా. అధోపీడనము.

అవభాసిని. పా. బాహ్యత్వక్కు.

అవమత్రిద్యుస్పృక్తిథినవమీస్వరూపనిర్ణయము. ఒక వారమున మూఁడుతిథులువ్యాపించియున్నదది అవమ యనియు, మూఁడు వారములయం దొక తిథి వ్యాపించియున్న నది త్రిద్యుస్పృక్కనియు ననంబడుంగాన నీరెండు తిథులును శుభ కార్యముల కత్యంతాయోగ్యంబులనియు- ప్రత్యక్షనవమియు - ప్రయాణనవమియు - ప్రవేశనవమియు - నీమూఁడును సకలకార్యములకు నతినింద్యంబులనియు తెలిసికొనలవయును.

అవయవములు. పా. (ఆర్గన్సు.)

అవయవానురూపత్వఅక్షరేఖ. పా. సమవిభక్తాక్షము, సౌష్టవాక్షము.

అవయవానురూపత్వము. పా. సౌష్ఠవము.

అవరోహణశ్రేణి. పా. (సీరీస్ డిసెండింగ్)

అవరోహివర్ణగతాలంకారములు అం. వేణువు, త్రివర్ణము, ఉద్వాహితము, ఉద్ఘీతము. సంధిప్రచ్ఛాదితము, ఆక్షిప్తము, ప్రేంఖితము, హసితము, అభ్యుచ్చయము, బిందువు, నిష్కర్షము, విస్తీర్ణము. (12): చూ, అలంకారము.3.

అవరోహివర్ణము. అం. వర్ణచతుష్కములోనొకటి: చూ, వర్ణచతుష్కము.

అవలోకనము. పా. నిరీక్షణము, వేధ. (అబ్జర్వేషన్.)

అవలోకనశాల. పా. వేధశాల, నక్షత్రావలోకనశాల.

అవశిష్టపత్రము. పా. శేషపత్రము.

అవశిష్టవాయువు. పా. ఊపిరి బయటికి విడిచిన తరువాత లోపల మిగిలినగాలి: చూ, వాయువు.

అవశ్యమనుభోక్తవ్యం కృతంకర్మ శుభాశుభమ్. లో. తానుజేసిన మేలయినట్టియుఁ గీడైనట్టియు కర్మ ముఖ్యముగా ననుభవింపఁదగినది. ఉదా — "కావున "నవశ్యమనుభోక్తవ్యం కృతంకర్మ శుభాశుభ" మ్మను కతంబునఁ బూర్వజన్మంబునం జేసిన పుణ్యపాపఫలంబులు పొంబడిని జీవులనంటియుండి సుఖదుఃఖంబులనుభవింపఁజేయు." (కుచేలోపాఖ్యానము.)

అవస్థలు. అం: చూ, ద్వాదశావస్థలు.

అవహిత్థ. అం. సంచారీభావభేదము. ఉదా.-"ఆరాజగుణంబులనుడివి యారామామణి మేనం బులకలలుముకొన "సఖ్యా! యీ మత్తియపుపరువెంత చల్లగానున్నవి." అని వానిమఱుఁగుపెట్టును: చూ, సంచారీభావభేదములు.

అవహిత్థము. అం. సంయుతహస్తములు ఇరువదినాలుగింటిలో నొకటి: చూ, సంయుతహస్తములు

అవాంతఅవలంబ. పా. ఉపసంపర్కలంబ. (సబ్ నార్మల్.)

అవాంతరపాతాళవాహినులు. పా. (సబ్ ఆర్టిజియన్ స్ప్రింగ్సు)

అవాంతరపుటుత్తరువు. పా. దావామధ్య చేయఁబడు నుత్తరువు

అవాంతరభేదములు. అం. శుద్ధమూర్ఛన, కాకలీమూర్ఛన, అంతరమూర్ఛన, కాకల్యంతరమూర్ఛన. (4.)

అవార్డు. ఆం. పంచాయతీతీర్పు, మధ్యవర్తితీర్పు.

అవిచ్ఛిన్నత్వము. పా. అవిరామము.

అవిచ్ఛిన్నసంబంధసామ్యము. పా. (ప్రోపోర్షన్ కంటిన్యూడ్.)

అవిదారణపుటకఫలములు పా.(ఇన్ డిహిసెంట్ ఫ్రూట్సు.) కొబ్బరిపండు లోనగునవి.

అవిద్యాకల్పిత నిరాకరణము. పా. విపర్యయపర్యవసానము.

అవిద్యుత్ వాహకము. పా.(నాన్ కండక్టర్ అఫ్ ఎలెక్ట్రిసిటీ.)

అవిభక్తకుటుంబాస్తి. పా. సంసృష్టధనము.

అవిభజనీయపు జమీను. పా. (ఇంపార్టిబిల్ ఎస్టేటు.)

అవిభజనీయ లాభము. పా. విభజింప వీలులేని లాభము.

అవిభాజ్యపు జమీందారీ. పా. అవిభజనీయపు జమీను.

అవిరామభిన్నము. పా. వితతభిన్నము.

అవిరామము. పా. అఖండత.

అవిరామలబ్ధము. పా. నిలుపులేని లబ్ధము, ఎడతెగనిలబ్ధము, వితతలబ్ధము.

అవివేకసాహసము. పా. (కేవ్ డ్రైవింగు) నిదానముగాని దూరదృష్టిగాని లేకుండ నడపుట (తోలుట.)

అవిహిత. పా. అనియంత్రిత.

అవుఁదల: దే. వి. రూ-బొఁదల. 1. తల: చూ, శిరము. 1: 2. శిరోగ్రము: చూ, ముందల; 3. నడితల: చూ, మాడపట్టు. (చూ, శిరము.)

అవ్యక్తరాశి. పా. 1. (అన్‌నోన్ క్వాన్టిటీ.); 2. (వేరియేబుల్ క్వాంటిటీ.)

అవ్యక్తసమీకరణము. పా. వర్గసమీకరణము.

అవ్యయములు. పా. 1. ఇంచుక = కించిత్; 2. బళి=ప్రశంస; 3. ఓహో = ఆశ్చర్యా; 4. అయ్యో=సంతాపా; 5. ఎప్పుడు, అప్పుడు, ఇప్పుడు=యదాతదా; 6. అటు = ప్రకార; 7. ఏమి, ఏల=కిమర్థక; 8. అ, ఆ, ఎ, ఏ = ఏవార్థక, 9. ఊరక, మిన్నక=తూష్ణీమర్థక; 10. అఁట, అంట, కదా = కిలార్థక; 11. చుమీ=నిశ్చయార్థక; 12. ఆ, ఓ, ఏ = సందేహార్థక; 13. ఒండె = వికల్పార్థక; 14. మఱి=సముచ్చయార్థక; 15. ప్రార్థనార్థకమువీఁద—"ఇ, ఈ, ఎ, ఏ, ఒ, ఓ"; 16. ఇపుడు=కాలార్థక; 17. క్రియలనుండి పుట్టినవి.-అంత, ఇంత, ఇదిగో, ఇగో, అదిగో, అనయము, ఛీ, తరమిడి, ఉద్దవిడి, పదఁపడి, మునుకొని, తలా, అద్దిర, ఇసీ, ఉవ్విళ్లు, ఎట్టు, ఎట్టూ, ఎత్తిలి, ఒత్తిలి, ఎప్పటి, ఒకో, ఓచెల్ల, ఒండె, ఓటు, చేసి, ఓయి, ఓరి, ఓసి, కరము, సవి, హా, హుటాహుటి, హోరాహోరి, కాని, కాఁబట్టి, చెఱి, చెల్లవో, మిక్కిలి, వెండియుం, ప్రతిపదోక్తావ్యయములు. ఇత్యాది. (ఇవియన్నియు గళలు.)

అవ్యాప్తహేతువు. పా. (అన్‌డిస్ట్రిబ్యూటెడ్ మిడిల్.)

అశాస్త్రీయకర్తృవ్యాకరణము. పా. (ఇల్లీగల్ ఒమిషన్.)

అశుద్ధవర్గ సమీకరణము. పా. (క్వాడ్రాటిక్ ఈక్వేషన్ అఫెక్టెడ్.)

అశుద్ధీకరణము. పా. హీనద్రవ్య మిశ్రణము, కల్తీ.

అశుభవిద్ధము. అం. ఏకవింశతి మహాదోషములలో నొకటి: చూ, ఏకవింశతి మహాదోషములు.

అశృంగ్రంథిదరఘాతము. పా. (ఫన్నెల్‌క్రిమల్.)

అశ్రుపీఠాస్థి. పా. (లాక్‌రిమల్ బోన్.)

అశ్రువాహినీ కూటకము. పా. (లాక్రిమల్ సాక్.)

అశ్రువు. అం. సాత్త్వికభావములు ఎనిమిదింటిలో నొకటి= కన్నులనీరు వెడలుట. తొలుకారువానచే ముత్తెపుఁజిప్పల ముత్తెంబులు గలుగునట్లు తొలిచూపున నయ్యింతికన్నుఁగవ నశ్రుపూరంబుతోరంబయ్యె: చూ, సాత్త్వికభావములు.

అశ్రువిసర్జనీపేశి. పా. పక్ష్మస్నాయువు

అశ్వదానము అం. షోడశ మహాదానములలో నొకటి: చూ, మహాదానములు.

అశ్వమువలన మృతినొందుజాతకుఁడు. పా. శని సప్తమాధిపతియై చంద్రునితోగాని, రాహుతోగాని కూడి శుభసంబంధములేక వారిమహాదశలు వచ్చినప్పుడు సంభవించును.

అశ్వశక్తి. పా. ఒకమినిటునకు 33,000 పౌనుల బరువును ఒకఅడుగుపైకెత్తగల శక్తి.

అష్టకవర్గు పా. గవ్యాది సప్తగ్రహములకును, లగ్నమునకును బిందునిర్ణయము.

అష్టకవర్గువులు. పా. కాకోలి, క్షీరకాకోలి, వృద్ధి, మహావృద్ధి, మేధ, మహామేధ, జీవకము, ఋషభకము. (8)

అష్టగురువులు. అం: చూ, ఉపదేశకులు.

అష్టదళపద్మబంధము. అం. శబ్దాలంకారములలో నొకటి: చూ, శబ్దాలంకారములు. (చూ, అలంకారము. 3.)

అష్టదిక్కులు. అం: చూ, దిక్కులు.

అష్టదిక్పాలకులు. అం: చూ, దిగధిపతులు.

అష్టభుజము. పా. అష్టాస్రిము.

అష్టమ కుమారుడు అం. ఏకవింశతి మహాదోషములలో నొకటి: చూ, ఏకవింశతి మహాదోషములు.

అష్టమచంద్రుడు. పా. ఏకవింశతి మహాదోషములలో నొకటి: చూ, ఏకవింశతి మహాదోషములు.

అష్టమము. అం. స్థాననిఘంటువులు పండ్రెండింటిలో నొకటి: చూ, స్థాననిఘంటువులు.

అష్టమహిషీకళ్యాణము. పా. ఈగ్రంథకర్త తాళ్లపాక తిరువేంగళనాథుడు. (16 శతాబ్ది.)

అష్టమూలము. పా. అడ్డసరము, గగ్గెర, తిప్పతీగె, తులసి, పర్పాటకము, చెదుపాట్ల, విష్ణుక్రాంత, చిట్టాముట్టి (8)

అష్టవసువులు. అం: చూ, వసువులు.

అష్టసిద్ధులు. అం చూ, సిద్ధులు.

అష్టాంగనమస్కారములు. అం: చూ, నమస్కారములు.

అష్టాంగయోగములు. అం: చూ, యోగాంగములు.

అష్టాక్షరి పా "ఓం న, మో, నా, రా, య, ణా, య." ఉదా.— "శ్రీమహితాష్టాక్షరి యను, నామంత్రము నభ్యసింపనగువిప్రసక, ల్లోమంత్రిమష్టవర్ణని, యామకమై ప్రణవపూర్వమై విలసిల్లున్." సీ. ప్రణవమైనసర్గిక పరమార్థమీమంత్రమని చెప్పుదురు. బుధులస్యమంత్రములకుఁ దత్ఫలపూర్తిఁబొందిచెప్పఁగ శుభదంబును సుస్వభావంబులేమ, ప్రణవంబు సర్వమంత్రములకు నాయకంబగు నాదియగు బ్రహ్మమదియచూవె, యొకటి రెండును నేను నొసరింపవర్ణము లష్టాక్షరాఖ్యమై యతిశయిల్లు. గీ. నదియు నారాయణాహ్వాయమాద్యప్రణవమిడి నమస్కృతితోఁ గూడనె సకలెసఁగు, సర్వశుభదంబు సర్వార్థసాదనంబు. సర్వదుఃఖాపహరణంబు సౌఖ్యకారము." పద్మ.5, అ. 105: చూ, మంత్రము.1.

అష్టాదశపురాణములు. అం: చూ, పురాణములు.

అష్టాదశమూలము. పా. అష్టమూలమున్ను దశమూలమున్ను చేరిన అష్టాదశమూల మనిపించుకొనును.

అష్టాదశవర్ణనములు. అం: చూ, వర్ణనములు.

అష్టాదశవిద్యలు. అం. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అధర్వణవేదము; శిక్షా, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము; మీమాంస, న్యాయశాస్త్రము, పురాణములు, ధర్మశాస్త్రము; ఆయుర్వేదము, ధనుర్వేదము, నీతిశాస్త్రము, అర్థశాస్త్రము. (18): చూ. విద్యలు.

అష్టాస్రిము. పా. అష్టభుజము.

అష్ఠీలా. పా. (ప్రోస్టాటైటిస్ ఎన్లార్జ్‌మెంటు.)

అసంకోచ్యత. (ఇన్‌కమ్‌ప్రెస్ బిలిటీ.)

అసందిగ్ధము. పా. నిస్సంశయముగా.

అసంయోగస్థితి. 1. (అన్‌కంబైన్డ్ స్టేట్.); 2. (ఫ్రీస్టేట్.)

అసంపూర్ణదళవంతములు. పా. (ఇన్‌కంప్లీట్.) చిన్నదిగను, కుఱుచదిగనునుండు పుష్పదళములును, రక్షకపత్రములును గలపువ్వులు.

అసత్యకథనము. పా. అసత్యవర్ణనము.

అసత్యవర్ణనము. పా. మిథ్యపలుకుట.

అసమ (విషమ) భుజత్రికోణము. పా. (ట్రయాంగిల్ స్కేలెన్.)

అసమభుజత్రిభుజము. పా. (స్కేలెట్ ట్రయాంగిల్.)

అసమవిభక్తాంగత్వము. పా. అసమావయవత్వము.

అసమవేగము. పా. (వారియేబుల్ వెలాసిటీ.)

అసమావయవత్వము. పా. కుదుబోడుశక్తి,

అపస్మృతి. సం. విణ. (తె. ప.) :—ఒవ్వమి
అపలీపాయిదా. పా. అసలు + వడ్డీ
అసలు. పా. (ప్రిన్సిపల్.)
అసలువిలువ. పా. స్వీయమానము. (వేల్యూఇన్ ట్రిన్‌సిక్.)
అసాంతరితస్నాయువు. పా. (మసెల్ నబ్యూక్ ఫ్యులరిస్.)
అసూయ. అం. సంచారీభావభేదము. ఉదా.—
అక్కటకటా! గోపాలుఁడు అత్తపసియిచ్చిన కొవ్విరి రుక్మిణికి నొసంగెనఁట. సన్నింత యసాదరించునే—": చూ, సంచారీభావభేదములు.
అసెంబ్లీ (శాసనసభ). పా. ప్రజాప్రతినిధి సభ.
అస్కంధీయత. పా. (ఒస్కూలేమస్.)
అస్థిగతజ్వరము. పా. ప్రలేపకజ్వరము, క్షయ జ్వరము.
అస్తిత్వనియమము. పా. (తీరంప్జిగ్జిస్సెన్సు)
అస్తిత్వప్రతిపాదకవాక్యము. పా. (ఎగ్జిస్టెన్ టిల్ జడ్జిమెంటు.)
అస్త్రసన్యాసము. పా. అయుధవిసర్జనము.
అస్థానికుఁడు. పా. పరస్థానికుఁడు.
అస్థావ్యక్షస్థితి. పా. యదేచ్ఛాస్థితి.
అస్థికవచము. పా. ప్రతిఎముకను నావరించుకొనియుండు తెల్లనిపొర, నేయంకళ.
అస్థిశోధము. పా. పేశీసంఘాతము. (టినూస్) చేచ్చుబడుట.
అస్థిభంగము. పా. ఎముకవిఱుగుట.
అస్థియుతము. పా. ఎముకలుగలవి.
అస్థిరరాశి. పా. చరరాశి.
అస్థిశాస్త్రము. పా. (ఓస్టియాలజీ.)
అస్థిహీనములు. పా. ఎముకలులేనివి.
అస్పృశ్యత. పా. అంటరానితనము.
అస్వామివిక్రయము. పా. శాస్త్రవిరుద్ధ విక్రయము.
అస్సెట్సు. అం. ధనసర్వస్వము.
అస్సెసర్. అం. న్యాయసభాసభ్యుఁడు.
అస్సైజు. అం. ఇంగ్లాండులోని జిల్లాన్యాయసభ.
అస్సైన్‌మెంటు. అం. సమర్పణము.
అహంవాది. పా. గర్వి.
అహల్యాసంక్రందనీయము. పా. ఈ గ్రంథకర్త సముఖం వేంకట కృష్ణప్పనాయఁడు. (18. శతాబ్ది.)
అహింసాపరమోధర్మః. లో. హింసచేయకుండుట గొప్పధర్మము. ఉదా.—"పరస్పర విరుద్ధములైన ధర్మశాస్త్రములు సహితము "అహింసాపరమోధర్మ." యనుబోసైకవాక్యము గలిగియున్నవి." (నీతిచంద్రిక.)

ఆ.

ఆ. సం. ఉప. (1. అక్రమము=ఇచట 'ఆ' అనునది ధాత్వర్థమును ఆవరించు అను సర్థమునకు మార్చినది; 2. ఆక్రోశము = ఇచ్చట ధాత్వర్థమును తిట్టు అను సర్థమునకు మార్చినది; 3. ఆగతము=ఇచట ధాత్వర్థమును దల క్రిందులుచేసి వచ్చు అను సర్థమునకు మార్చినది; 4. ఆహూతము=ఇచట నిరర్థకమయినది; 5. ఆఘోషణము=ఇచట నిరర్థకమయినది.)
ఆంక్షాపత్రిక. పా. బహిష్కారపత్రిక. (ఇంటర్‌డిక్టు.)
ఆంగ్లజమీందారీ. పా. జాగీర్దారీ; మిరాసీ.
ఆంగ్లన్యాయవాది. పా. (బారిష్టరు.)
ఆంగ్లమిరాశి. పా జాగీరు (భూమి) మొఖాసా జమీను.
ఆంత్రదాహము. పా. పేగులవాఁపు.
ఆంత్రనిరోధపటకా. పా. (ట్రిప్.)
ఆంత్రపుచ్ఛము. పా. (వెర్మిఫారం ఎపెండిక్సు

ఉష్ణోక పుచ్ఛము, పురీషోష్ణక అనుబంధము, క్రిమిక.

ఆంత్రముఖము. పా: (పైలోరస్.)

ఆంత్రరసము. పా. (ఇంటెస్టైనల్ జ్యూస్.)

ఆంత్రవృద్ధి. పా. బుడ్డ.

ఆంధ్రకవిస్తుతి. పా. వర్ణన.—"ఉ. నన్నయ భట్టు నాంధ్రకవినాథునిఁ దిక్కనసోమయాజినిం, బన్నుగ సోమసత్కవిని భాస్కరబమ్మెరపోతరాజులన్, మున్ను ప్రసిద్ధిఁ గాంచు కవిముఖ్యులనందఱ నెమ్మనంబులో, నెన్ని నమస్కరించెద నభీష్టఫలాప్తిఁ దనర్చునట్లుగాన్." సీతారామాంజనేయసంవాదము. పీఠిక. 12

ఆంధ్రులు. పా. తెలుఁగుభాషా ప్రచారముఁగల దేశ మాంధ్రదేశము. దీనినే త్రిలింగదేశమని కూడ అందురు. ఈ యాంధ్రులు పంచ ద్రావిడులలో నొకతెగవారు. 1. వెలినాటి బ్రాహ్మణులు, 2. మురకనాటి బ్రాహ్మణులు, 3. కాసలనాటి బ్రాహ్మణులు, 4. తెలగాణ్యబ్రాహ్మణులు, 5. వెంగినాడు బ్రాహ్మణులు, 6. పగణపాల బ్రాహ్మణులు, 7. త్రైలింగ సామవేదబ్రాహ్మణులు, 8. కరణకమ్మబ్రాహ్మణులు, 9 నియోగబ్రాహ్మణులు, 10. వాజసనేయ బ్రాహ్మణులు, 11. ఆరాధ్యబ్రాహ్మణులు, 12. వైష్ణవబ్రాహ్మణులు. (వివరములు ఆయాపదములకడ చూచుకొనవలెను.): చూ, బ్రాహ్మణులు.

ఆకరణీమగత. పా. మూలసంజ్ఞరహిత.

ఆకర్షణ పత్రములు. పా. రక్షకపత్రములచే కాపాడఁబడి కీటకాదుల నాకర్షించునవి.

ఆకర్షణపత్రావళి. పా. దళవలయము.

ఆకర్షణము పా. (అట్రాక్షన్.)

ఆకస్మిక అపాయము. పా. తలవనితలంపుగా సంభవించునది.

ఆకస్మికనష్టములు. పా. అనుకోనని నష్టములు.

ఆకస్మిక ప్రవాహము. పా. మంచుగడ్డపగిలి వరదలగుట.

ఆకృతిపటము. పా. పరిరేఖ;

ఆకాంక్షా సిద్ధాంతము. పా. (ప్రొపోజిషన్.) ఉపపాత్యము.

ఆకారము. పా. ప్రమాణము.

ఆకారరేఖ. పా. చుట్టుగీత. (ఔట్‌లైన్.)

ఆకారలేఖనము. పా. రేఖాచిత్రము, రూపురేఖ.

ఆకాశగంగ. పా. నక్షత్రవీధి.

ఆకాశతరంగములు. పా. (ఈదర్ వేవ్స్)

ఆకాశమండలము. పా. ఖగోళమండలము.

ఆకాశమధ్యము. పా. ఉచ్ఛ్రాయదశ (జెనిత్.)

ఆకాశము. పా. (స్పేస్.)

ఆకాశయానశాస్త్రము. పా. వైమానికశాస్త్రము.

ఆకాశయుద్ధము. పా. మావినయుద్ధము.

ఆకాశవిమానము. పా. (ఏరోప్లేన్.)

ఆకాశస్థవిద్యుత్తు. పా వాతావరణజన్యవిద్యుత్తు.

ఆకుఅడ్డచీరిక. పా. ఆకుయొక్క పైతట్టున నుండునది బహిశ్చర్మము. హరితకములు ఆకుయొక్క గుంజులోని ప్రతి కణమునందును నెక్కువుండును. ఇందు పొడుగుగనుండు మృదుకణము లొండొంటినడుమ సందులేకుండునట్లు అమరియుండును. ఇందలి కణముల మధ్య శూన్యస్థలము లనేకములుగలవు. ఆకుయొక్క క్రిందితట్టున నుండునది బహిశ్చర్మము: (చూ, ఆకు.)

ఆకుంచనము. పా. సంకోచము.

ఆకుపెంట. పా. క్రుగ్గినఆకులు.

ఆకుమూల. పా. కణుపుసందు, చేంక.

ఆగంతుకములు. అం. ౧ రోచమానము, ౫ శ్రీవత్సకము, ౧ దేవమణి, ౨ మేఖల, ౨ వృషభములు, ౨ అంగదములు, ౨ యమళములు, 3 త్రేతాగ్నులు, ౪ చాతురంతికములు,

౩ ని(శ్రేణికము, ౨ కేశాంతజములు, ౧ వస్త్రజము, ౨ స్వేదజములు, ౪ కంఠాభరణములు, ౧ కతిపది, ౨ లింగమణులు.

ఆగమములు. అం: చూ, ఉపవిద్యలు.

ఆగస్త్యము. అం. కల్పసూత్రములలో నొకటి చూ, కల్పసూత్రములు (చూ, ఆపస్తంబము.)

ఆగ్నేయస్నానము. పా. విభూతిదేహమునందంత యును పూసికొనుట. (ఈ స్నానము గంగాస్నాన సమానఫలము.)

ఆచరణపద్ధతి. పా. (ప్రాక్టీస్ మెథడ్సు.) వ్యవహార గణితము.

ఆచార్య బ్రాహ్మణులు. పా. పంచగౌడులలో నొక తెగయగు ఉత్కళబ్రాహ్మణులలో నొక తెగవారు. శుక్లయజుర్వేదులు. మాధ్యందిన శాఖవారు: చూ, బ్రాహ్మణులు.

ఆచార్యే అను బ్రాహ్మణులు. పా. పంచగౌడుల లో నొక తెగయగు సారస్వతులలోని రెండవ తెగవారు. వీరు శుక్లయజుర్వేదులు. వీరు చేపలమతప్ప యితర మాంసముల భుజింప కొల్లరు. ఈ శాఖలవారు శాంగడాయందును తత్సమీప వస్యములయందును నివసించెదరు. వీరిలో నొకరికొకరికి సంబంధబాంధవ్యములు కలవు. (రెండవ తెగవారు—ఆచార్యే అను బ్రాహ్మణులు-కురుడుబ్రాహ్మణులు; ఖజూరీయ బ్రాహ్మణులు - దీక్షితబ్రాహ్మణులు, నాగ బ్రాహ్మణులు, శిష్టకరణబ్రాహ్మణులు; రాయి ణీబ్రాహ్మణులు- వేదికబ్రాహ్మణులు.): చూ, బ్రాహ్మణులు.

ఆచ్ఛాదనము. పా. ఉపరిస్థాపనము.

ఆజ్ఞాపత్రము. పా. ఉత్తరువు.

ఆడంబరాణిపూజ్యాని. లో. డంబములు పూజింపఁబడుచున్నవి. ఉదా.— "తే. అరయ నాడంబరాణి పూజ్యానియనుచుఁ, జాటుచుం డిడి నీతిశాస్త్రమునిజంబు, బడుగుతెచ్చోటఁ కేగిన బ్రదుకుకలదె, బూటకులఁగానిమెచ్చరు భూమిపతులు." (కుచేలోపాఖ్యానము.)

ఆడఁబోయిన తీర్థమెదురైనట్లు. లో. ఉదా.— "నీవు భీమునితోఁబోరు కోరుకొనుటంజేసి మాకాడఁబోయిన తీర్థమెదురయ్యె." (ధర్మజ రాజసూయము.)

ఆడిట్. అం. లెక్కలతనిఖీ

ఆడిటరు. అం. లెక్కలవిమర్శకుఁడు.

ఆడ్వర్సపొజిషన్. అం వ్యతిరేకభుక్తము.

ఆఢకములు. సం. వి. అ. న. బ. తువరి, కందులు: చూ, ధాన్యము.

ఆత్మనివేదకుఁడు. పా. వాఙ్మనఃకాయములందు నీవాఁడననిపలికి అటుల చరించువాఁడు

ఆత్మపరాగ సంపర్కము. పా. (ఫోలినేషన్ సెల్ఫ్.)

ఆత్మబుద్ధిసుఖము. లో. ఉదా.—"ఆత్మబుద్ధియె కడుసుఖం బన్నిటికినిఁ, జెలఁగి గురుబుద్ధి కొంత విశేషమరయఁ, బగులబుద్ధి వినాశంబు బరగఁజేయు, స్త్రీలబుద్ధులు ప్రళయముల్ చిత్తగింప." (కుచేలోపాఖ్యానము.)

ఆత్మవత్సర్వభూతాని. లో. సమస్తభూతముల ను దనవలెఁజూడవలెను. ఉదా.— "ఆత్మ వత్సర్వభూతాని."యనెడు పలుకు, సత్యముగ నామహామునిచక్రవర్తి, సకలజనము నిజప్రాణసమముగాఁగఁ, దలఁచుశాంతియు దమము ను దయయుఁగలిగి." (కుచేలోపాఖ్యానము.)

ఆత్మసమారోజ్య పా. (సెల్ఫ్ఎడ్జస్టిబుల్.)

ఆత్మహత్య. పా. (సూసైడ్.)

ఆత్మాశ్రియము. పా. (సెల్ఫ్ డిఫెన్స్.)

ఆత్రేయసగోత్రము. పా. ప్రవర.—ఆత్రేయ, అర్చనాన, శ్యావాస్య (శ్వ) (వ్య): చూ, గోత్రము; ప్రవర.

ఆదర్శప్రమాణము. పా. అంగీకృతమానము.

ఆదర్శము. పా. మూలమూర్తి.

ఆదర్శస్వరూపము. పా. ఉండవలసినరూపు.

ఆదానప్రతిదానములు. పా. ఇచ్చి పుచ్చుకోలు, కొతావ్యాపారము. (డీలింగ్సు.)

ఆదాయవ్యయశేషపత్రము పా. అవశిష్టపత్రము.

ఆదిగౌడబ్రాహ్మణులు పా. పంచగౌడులలో నొకతెగయగు గౌడులలో నొకతెగవారు. శుక్లయజుర్వేదులు. కాణ్వ, మాధ్యందినశాఖలకుఁ జేరినవారు. కొందఱు కృష్ణయజుర్వేదులును, ఆపస్తంబీయులును కలరు. వీరిలో కొందఱు ఆమిషాహారమును వర్జించిరి. కొందఱు ఆమిషసురాదుల గ్రహించి శక్త్యుపాసకులై యున్నారు: చూ, బ్రాహ్మణులు.

ఆదిపర్వము. పా. వర్ణన.— "క. వదిఁజొప్పుపర్వమాదిగఁ, బదునెనిమిది పర్వములను బర్వి మనః ప్రీతిదమగుచు నాదిపర్వం బది వినఁగా నొప్పు భారతాద్యంబగుచున్" భార. ఆది. 1, ఆ 49.

ఆదివారవ్రతము. పా. వర్ణన.—"క. నరుఁడురవివాసరంబున నియమాఱు భుజంచెనేనివ్రతపుణ్యుండై, నిరయస్థితుఁడగుచు వ్యథా. పరిగతుఁడగు బ్రహ్మకల్పపర్యంతంబున్." క. దినకరుఁడుదయింపకమును, జనుఁడినవాసరమునందు స్నానముఁ గావించిన నడఁగుఁదొంటి యొనిమిది, దినములఁ జేసిన యఘంబు ధీగతరేణ్యా." "గీ. భానువారవ్రతి పాతపర్వసంక్రమణములందేకభుక్తసమాచరణము, వెలయు గంగానదీస్నాన ఫలదమగుచు, నిరయమిరు మాఱుఁ గుడిచిన నరుఁడువొందు." ఇత్యాది. ఆ. సుబ్రహ్మణ్యకవి శివధర్మములు 6, ఆ. 141. పొరటు.

ఆదేశక్రియ. పా. ప్రతిక్షేపము.

ఆద్యజీవకణస్థానము. పా. 1. జీవపరమాణువు. ప్రొటోప్లాసం (వెన్నవంటిది.)లో నిలుకడపదార్థము, ఒకకణములోని మధ్యబిందువుకేక మూలబిందువు; 2. బీజము. (న్యూక్లస్.)

ఆద్యోపయుక్తి. పా. తొలిప్రయోజనము.

అధరైజ్డుకాపిటల్. ఆం. నియుక్తమూలధనము.

ఆధారధాతువు. పా. (టెన్యూస్ ఫండమెంటల్ ఆల్గ్రౌండు.) సాలఉత్పన్న కరణధాతువు.

ఆధారనియామములు. పా. స్వీకృతసిద్ధాంతములు.

ఆధారము. పా. (ఫల్కరమ్.) త్రాసు నడిమిముల్లు.

ఆధారరేఖ. పా. మట్టపుగీత.

ఆధారవాక్యము. పా. పూర్వసిద్ధాంతము.

ఆధారశృంగము. పా. (కోన్ఫ్రూబిన్ డెసెండింగ్ రామస్ ఆఫ్.)

ఆధిపత్యము. పా. సర్వాధికారము.

ఆధూమ్రికవిసర్పిణి. పా. (హెర్పిస్ఇరిస్.)

ఆధ్యాత్మికశాస్త్రము. పా. (మెటాఫిజికల్ సైన్సు.)

ఆకాతెర్. ఆం. పుష్పముయొక్క కింజల్కము, పురుషాంగము, పరాగకోశము, (జీలకఱ్ఱపాయవంటి) పుష్పాడితిత్తి.

ఆనందితము: సం. విశే. చూ, ముదితము. 2.

ఆనుకంపికమజ్జాతంతువు. పా. (నర్వ్సింపెతెటిక్.)

ఆనుదైర్ఘ్యవిచ్ఛేదనము. పా. (లాంగిట్యూడినల్ సెక్షన్.)

ఆనురూప్యము. పా. సాదృశ్యము.

ఆనుషంగికము. పా. (కాన్సిక్వెంటు.)

ఆనుషంగికాధికారములు. పా. సంసిద్ధకాధికారములు.

ఆపన్నయగుస్త్రీ చండాలురచేత బలాత్కరింపఁబడుట. పా. ఇందుకు ప్రాయశ్చిత్తము:— తనపాపమును ౧౦ మంది బ్రాహ్మణుల సభలో విన్నవించుట. పిదప (1) గొంతుకలు లోతుగలగొయ్యయందు గోమయము ఉదకము

ఉంచి దానియందు ఆహారములేనిదై ఉపవాసము ఒక రాత్రియు పగలును ఉండవలయును. (2) మఱునాఁడుదయమున ఆగొయ్యినుండి లేచి శిఖతోఁగూడ వపనముచేసికొని యవాన్నమును దినవలయును. (3) తరువాత 3 దినములుపవసింపవలయును. (4) తరువాత ఒక దినమంతయు కంఠపరిమాణముగల నీటియందుండవలెను. (5) తరువాత శంఖపుష్పియనెడి ఓషధియొక్క తీఁగె, మూలము, ఆకు, పువ్వు, ఫలము, బంగారు, పంచగవ్యము వీనిలోఁ గాచిన యుదకమును త్రాగవలయును. (6) తరువాత 6 దినములు మొదలుకొని పుష్పవతియగునంతవఱకు ఒంటిపూఁట భుజింపవలయును. (7) ఈ విధముగా వ్రతము నాచరించునంత కాలము ఇంటియందుండఁగూడదు, ఇంటికి వెలుపలనే యుండవలయును. (8) ఈవిధముగా ఆచరించినపిదప బ్రాహ్మణభోజనము పెట్టి గోద్వయము దక్షిణగానిచ్చిన పరిశుద్ధయగును (ఇది రేతస్సేకాంతమగు సంభోగ విషయకమగు ప్రాయశ్చిత్తము.) నాలుగువర్ణములు స్త్రీలకు నిదేవిధముగా చాంద్రాయణకృచ్ఛ్రము నాచరించిన పరిశుద్ధులగుదురు. భూస్త్రీలుసములు. ప్రాయశ్చిత్తానంతరము వారినిచేర్చుకొనవలయును. గాని పరిత్యజింపఁదగదు. రేతస్సేకము కానియెడల ఒక ప్రాజాపత్యకృచ్ఛ్రము చాంద్రాయణము నాచరించినయెడల పరిశుద్ధురాలగును. ఇత్యాది.

ఆపవర్త్యము పా. భాజ్యము, గుణిజము. (మల్టిపిల్.)

ఆపస్తంబము. పా. కల్పసూత్రములలో నొకటి: చూ., కల్పసూత్రములు.(అగ్నివైశ్యసూత్రే.):- అథాతస్సూత్ర గణానాం వ్యాఖ్యాస్యామః; బోధాయన మాపస్తంబం సత్యాషాఢం ద్రాహ్యాయణ మాగస్త్యం శాండిల్య మాశ్వలాయనం శాంభవీయం కాత్యాయనమితి నవాని పూర్వసూత్రాణి; వైఖానసం శౌనకీయం భారద్వాజ మాగ్నివైశ్యం జైమినీయం (మా) వాధూలమాధ్యందిన కాండిన్యం కౌషీతక మితి నవాన్యపరసూత్రాణి. అష్టాదశసంఖ్యా కాశ్శరీరా స్సంస్కారా ఇతి" అని అగ్నివైశ్యసూత్రమున పరిగణింపఁబడినవి. ఈ పదునెనిమిది సూత్రములు వేదబోధితములై బ్రాహ్మణ్యాపాదకములై కర్మజ్ఞానసాధనములై బ్రహ్మవిద్యాసంబంధ సూచకములుగా బ్రాహ్మణులకు పరంపరాప్రాప్తమై వేదశాఖాప్రవర్తకులగు మహాఋషుల ననుసరించి దాయభేదముగ శైవవైష్ణవాది మతప్రవర్తనము గలవగుచున్నవి.

ఆఫ్గనిస్థానము. పా. ఖం.—ఆశియా; వి స్తీ.— 24,50,00; జన. 65,00,000; ముఖ్యపట్టణము. కాబూలు.

ఆప్తవాక్యము. పా (టెస్టిమొని) సాక్ష్యము.

ఆఫ్రికాదేశీయుడు. పా. నీగ్రో

ఆబిచ్యుయరి. ఆం. చనిపోయినవానిఁ గూర్చి వ్రాఁత.

ఆభాసము. పా. మిథ్యాహేతువు.

ఆమగోత్రబ్రాహ్మణులు. పా. పంచగౌడులలో నొకతెగయగు సారస్వతులలోని మూఁడవ తెగవారు. వీరు వాజసనేయ శాఖవారు. శుక్లయజుర్వేదులు. ఈశాఖవారు జమ్ము, జస్రోటా ప్రదేశములందును తత్సమీపవన్యప్రదేశములందును కానిపించెదరు. వీరిలో సంబంధబాంధవ్యములు కలవారు మద్యమాంసాశనులు దేవ్యుపాసకులునై యున్నారు. (వీరుమూఁడవతెగవారు.—ఆమగోత్రబ్రాహ్మణులు.—కేసరబ్రాహ్మణులు, శిబరిబ్రాహ్మణులు, వైద్యబ్రాహ్మణులు.): చూ బ్రాహ్మణులు.

ఆమత్వచము. పా. శ్లేష్మత్వక్కు.

ఆమరసవాహిని. పా. (థొరాసిక్ డక్ట్.) క్షీర శోషవాహిని; ధాతూపవాహిని; ఉరోనాళిక.

ఆమవాతము. పా. కీళ్లవాతము.

ఆమశూల. పా. ఆమాశయశూల.

ఆమాశయము. పా. జీర్ణాశయము.

ఆమాశయ వికారజ్వరము. పా. పిత్తజ్వరము.

ఆమాశయశూల. పా. ఆమశూల.

ఆముక్తమాల్యద. పా. ఈ గ్రంథకర్త కృష్ణదేవ రాయలు. (15. శతాబ్ది)

ఆమ్లక్షీరరసము. పా. క్షీరామ్లము.

ఆమ్లజని. పా. ప్రాణవాయువు.

ఆమ్లజనిదము. పా. (ఆసిడ్.)

ఆమ్లజనిలవణములు. పా. (ఆక్సిసాల్ట్సు.)

ఆమ్లజనివారిణి. పా. (రెడ్యూసింగ్ ఏజెంటు.)

ఆమ్లజానామ్లములు. పా. (ఆక్సిఆసిడ్సు.)

ఆమ్లపిత్తము. పా. పులిత్రేనుపులు.

ఆమ్లోషితము. పా. నిర్గతామ్ల.

ఆయతనము. పా. ఘనఫలము. (వాల్యూమ్.)

ఆయతనసంఘట్టనము. పా. పరిమాణసంఘట్టనము.

ఆయతము. పా. దీర్ఘచతురశ్రము. (రెక్టాంగిల్.)

ఆయత్తవిధి. పా. సంక్రామిక శాసనము.

ఆయాసమరణజాతకుఁడు. పా. 1. శనిరాహువు లష్టమమందుండి, లగ్నాధిపతియు, శుక్రుఁడును జతుర్థమందుండునపుడును; 2. లగ్నాధిపతియు, శనియు, ద్వాదశమందుండి, షష్టమమున రాహువుండి, వీరిలో నెవరిదైన దశవచ్చియున్నను; 3. శనిరాహువులు దశమమందుండి, లగ్నాధిపతియు, గురువును, ద్వాదశమందుండునపుడును; 4. జన్మలగ్నమునకైనను, కారకునికైనను, తృతీయము పాపులచేఁ గూడఁబడినను, చూడఁబడినను ఆయాసమరణము కలుగును.

ఆయుధనామ విశేషములు. పా. వర్ణన.—"సీ. భిండివాలాసి కోదండ భల్లాతక, నారాచరోపాణనఖరవజ్ర । ముష్టిముద్గర శూలముసలభుశుండిక, ప్రాసపరి కూర్మకర్పటకటారి । నాగరాయోదండ కణయకుంతాతళ, పరశుతోమరచక్రపరిఘ పట్టు । సములు వంకిణి కాది సబళంబు చిప్పఁటె, సెలకట్టెయాదిగా నిలనుతింపఁ॥ గీ. దనరు ముప్పదిరెండాయుధయులు మఱియుఁ, జేఱుతచెయ్యమ్ము గండకత్తెర తుపాకి, గొరకను సుగాలమును గ్రద్దగోళ్లబుట్టి చూరిబాణాధరించు నభీరుఁడెపుడు." హంసవింశతి. 1, అ. 205: చూ, బాణము. 1.

ఆయుధవిసర్జనము. పా. అస్త్రసన్యాసము

ఆయుర్వేదము. పా. 1. వైద్యశాస్త్రము. (మెడిసిన్.); 2 అం. ఉపవేదచతుష్టయములో నొకటి: చూ, ఉపవేదచతుష్టయము.

ఆయురారోగ్యపు లెక్కలు. పా. (వైటల్ స్టేటిస్టిక్సు.)

ఆరణ్యపర్వము. పా. వర్ణన.—"క. ఆరణ్యపర్వమనఁగా, నారణ్యప్రముఖ షోడశాంతఃపర్వాధారమయి సకలనూరిస, భీరమ్యంబగు తృతీయపర్వము వెలయుఁజ్." భార. ఆది. 1, అ. 51.

ఆరక్షణము. పా. అస్కంధేయత.

ఆరాధ్యబ్రాహ్మణులు. పా. ఆంధ్రులలోని పంచద్రావిడులలో నొక తెగవారు. శుక్లయజుర్వేదులు కొందఱును కృష్ణయజుర్వేదులు కొందఱును కలరు. కాత్యాయన ఆపస్తంబ సూత్రప్రవర్తకులైయుండియు బ్రాహ్మణ్యాపాదకమను శారీరసంస్కారములలో 15 సంస్కారములను మాత్రమాచరించి 16 వ సంస్కారము మాత్రమెప్పుకొనక మృతశరీరులను ఖననమాచరింపుచు ఆరాధన రూపముగ

పరేతకృత్యము లాచరింపుచు దేవతాంతరముల నొప్పుకొనక శివుని దైవముగ భావించి ఆత్మార్థరూపమగు శివార్చనచేయుచు శైవచిహ్నధరులై వర్తింపుచున్నారు: చూ, బ్రాహ్మణులు. (చూ, ఆంధ్రులు.)

ఆరోగ్యరక్షణము. పా. పారిశుద్ధ్యము, శౌచము.

ఆరోగ్యరక్షణోపాయములు. పా. శౌచవిధులు.

ఆరోగ్యశాస్త్రము. పా ప్రజారోగ్యశాస్త్రము. (హైజీన్.)

ఆరోగ్య (రక్షణ) స్థానము. పా. (శానిటోరియమ్.)

ఆరోపము. పా. భ్రాంతి.

ఆరోహణశ్రేణి. పా. ఉచ్చశ్రేణి. (సీరీస్ ఎసెండింగ్.)

ఆర్చిటెక్చర్. అం. శిల్పశాస్త్రము. వాస్తుశాస్త్రము.

ఆర్చియాలజీ, అం. పురాతన వస్తుశాస్త్రము.

ఆర్థవజీవి. పా. పరాన్నభుక్కు.

ఆర్జెంటైన్. పా ఖం—దక్షిణ అమెరికా; విస్తీ—11,82,000; జన—10,52,20,35; ముఖ్యపట్టణము—బ్యూనసైరిస్.

ఆర్డినెన్సు. అం. శాసనవిధి.

ఆర్తి. అం. సంచారీభావభేదము. ఉదా.—"అబ్బాలకు నొడలంటుల ముత్తెపుసరులు మన్మథ జ్వరముచే గ్రాగి పేలిపోవుచున్నవి.": చూ, సంచారీభావభేదములు.

ఆర్ద్రభ్రమణము. పా. (హైడ్రోట్రోపిజమ్)

ఆర్థికనీతి. పా. (ఎకనమిక్ పాలసీ.)

ఆర్థికసామ్యము. పా, (ఎకనమిక్ ఈక్వాలిటీ.)

ఆల్కహాలు. అం. మద్యసారము.

ఆల్జిబ్రా. అ. బీజగణితము, అక్షరగణితము.

ఆల్టర్నేటివు. అం. వికల్పము.

ఆల్టిట్యూడ్. అం. లంబము; ఔన్నత్యము; ఉన్నతాంశము; ఉచ్చము; పొడవు; ఎత్తు.

ఆలంబనవిభావము. అం. ఉదా.—"రతిమన్మథులంబోలె నాసీతారాములు కలసి పరస్పరశోభాహేతువులైరి.": చూ. విభావములు

ఆలకంబోతు. పా. వాలిడి, తోకలేని కోతి: చూ, వానరము.

ఆలూరుకుప్పనకవి. పా. ఇతనిగ్రంథము శంకరవిజయము. (19 శతాబ్ది)

ఆలోచనక్రమము. పా. (ప్రోసెస్ ఆఫ్ థాట్.)

ఆలోచనసూత్రములు. పా (లాస్ ఆఫ్ థాట్.)

ఆల్టర్నేటివుప్లీ. పా. పక్షాంతరవాదము.

ఆల్డర్మన్. అం మ్యునిసిపలు సంఘములో నొక గౌరవసభ్యుడు.

ఆల్బుకారా. పా. (ప్రూన్సు.)

ఆవరణత్వచము. పా ఆవరణత్వక్కు.

ఆవరణభూతము. పా.(సరౌండింగ్ మీడియమ్.)

ఆవర్త. పా (పీరియాడిక్.)

ఆవర్తకంఠనాడీస్థమజ్జాతంతువు. పా (నర్వ్ లారింగల్ రికరెంటు.)

ఆవర్తకసన్నిపాతజ్వరము పా. పరివర్తిజ్వరము.

ఆవర్త శమాంకము. పా. (రికరింగ్ డెసిమల్.)

ఆవర్తదశాంశము. పా. (డెసిమల్ రికరింగ్.)

ఆవర్తము. పా. నియమితకాలము, ప్రవృత్తికాలము.

ఆవిరి. పా. సజలబాష్పము. (వేపర్)

ఆవిరియంత్రము. పా. (స్టీమ్ యింజన్.)

ఆవిరియగుట. పా. బాష్పీకరణము.

ఆవిష్కారకరణము. పా. ఆవిష్కృతి.

ఆవిష్కృతి పా. (డిస్ కవరీ.)

ఆవిరిస్నానము. పా. బాష్పనిమజ్జనము.

ఆవులఅంటురోగము. పా. గోస్తనవ్యాధి.

ఆవృతఫలజాతి. పా. (యూట్రికల్.)

ఆవేక్షణము. పా. పోలీసునిఘా.

ఆశ్రమవాసపర్వము. పా. వర్ణన—"క. అమితార్థయుక్తితో నా, శ్రమవాసాది త్రిపర్వ

సహితంబయి యా, శ్రమవాస పర్వముత్త మకథలను వెలయఁ బంచదశపర్వంబై." భార. ఆది. 1, ఆ 62.

ఆశ్రయగుణము. పా. ప్రభుభక్తి.

ఆశ్రయాసిద్ధి (తర్క). పా. (అన్ నోన్ సబ్జెక్టు.)

ఆశ్రితులు. పా. పక్షీయులు

ఆశ్వయుజశుద్ధనవమి పా వర్ణన.— "సీ. ఆరయంగధరణి మహానవమియనంగ, సొబగొందు నాశ్వయుజ శుద్ధనవమి,యందుఁ బ్రొద్దున లేచి యత్యంతభక్తితో భారతీదేవిని బ్రస్తుతించి ధ్యానంబుఁ జేసి పుస్తకనికరంబుఁ బూజించి నైవేద్య మర్పించి వేల్చి, ధనధాన్య వస్తువాహనభూషణాంబర, తాంబూలముఖ్యదానంబు లొసఁగి. "గీ. భోజనంబులు పెట్టి విప్రులను దనుప,నీప్సితార్థంబులెల్ల నీడేఱుచుండుఁ,గాన నవమీవ్రత మహత్త్వగరిమ నెన్నఁ, బద్మజునకైన సాధ్యమే పాండుతనయ." శివధర్మము. 5, ఆ

ఆశ్వలాయనము పా. కల్పసూత్రములలో నొకటి: చూ, కల్పసూత్రములు. (చూ, ఆపస్తంభము)

ఆసన్నభయసూచకము. పా. గడబిడ.

ఆసిడ్డు. ఆం. పులుపు. చూ, ఆమ్లము.

ఆసిడ్డుకమ్మర్షియల్. ఆం. కల్తీద్రావకము.

ఆసిడ్డుబోరిక్. ఆం. టంకామ్లము.

ఆసేధము. పా. (అరెస్టు) మరాయి.

ఆస్ట్రేలియా. పా. ద్వీపము. విస్తీ.–80,00,000; జన-64,88,707; ముఖ్యపట్టణము. కాన్ బెరా.

ఆస్తరు. హిం. దుస్తులలోపల వేసి కుట్టెడుగుడ్డ.

ఆస్తికర్త. పా. వారసు.

ఆస్తిజాబితా. పా. (ఇన్వెంటరీ.) ఆస్తిపట్టీ

ఆస్తిపట్టీ పా. ఆస్తిజాబితా.

ఆస్తిపరివర్తనము. పా. (ట్రాన్సుఫర్ ఆఫ్ ప్రాపర్టీ.)

ఆస్యపాకము పా. నోటిపూఁత.

ఆస్యవలయస్నాయువు పా. కపోలకాపేశి. ముఖముద్రిణిపేశి.

ఆహతతరంగములు. పా. (బ్రేక్ — వాటర్సు.)

ఆహారవిఘులు. పా. పథ్యపానములు.

ఇ.

ఇంజెక్షన్. ఆం. రక్తనాళములలోనికి మందు పిచికారీచేయుట.

ఇండియారబ్బర్. ఆం. సందర్శిణి.

ఇందుమతీపరిణయము. పా. 1. గ్రంథకర్త.— కుమారధూర్జటి. (16 శతాబ్ది); 2 గ్రంథకర్త.— మతుకపల్లి నృసింహకవి. (19 శతాబ్ది.)

ఇంద్రియగోచరత. పా. (సెన్ సిబిలిటీ.) సూక్ష్మగ్రాహ్యత.

ఇంద్రియవికారము. పా. (సెన్ సేషన్.) నిర్వికల్పజ్ఞానము, భావన.

ఇన్ టరెస్టు. ఆం. వడ్డీ, వృద్ధి.

ఇన్ టరెస్టుకాంపౌండు. ఆం. వడ్డీకివడ్డీ, చక్రవృద్ధి.

ఇన్ టరెస్టుసింపిల్. ఆం. బారువడ్డి. అసలుకు వడ్డీ.

ఇన్ ఫ్లుయెంజా. ఆం. దుష్టప్రతిశ్యాయ జ్వరము, విషశైత్యజ్వరము.

ఇనాక్యులేషన్. ఆం. రక్తనాళము లోనికి రోగప్రతిబంధకరసము నెక్కించుట.

ఇష్టకర్మము. పా. (సప్రోజిషన్)

ఈ.

ఈదుమపల్లి భవానీశంకరుఁడు. పా. ఇతనిగ్రంథము ధర్మఖండము. (18 శతాబ్ది.)

ఈనాము. దే. వి:చూ, మాన్యము(రూ–ఇనాము)

ఉ

ఉక్లియాలబ్రాహ్మణులు. పా. నేపాళదేశపు బ్రాహ్మణులలో నొకరు: చూ, బ్రాహ్మణులు.

ఉఖలాముసలకసంధి. పా. ఉదూఖల సంధి. (బంతిగిన్నెలు.)

ఉత్కళబ్రాహ్మణులు. పా. పంచగౌడులలో నొకతెగయగు ఉత్కళులను నొకతెవారు. ఉత్కళదేశమునే ఓఢ్రదేశమని యందురు. అందువసించు బ్రాహ్మణులుత్కళులు మత్స్యములను మాంసమును భుజించెదరు. కాంస్యపాత్రి భోజనమే ప్రధానము. గోపాలక, వాటికలచేతి యుదకము నుపయోగించెదరు. వీరిభాష ఓఢ్రము. వీరిలో అగ్రిభక్తుబ్రాహ్మణులు, ఆచార్యబ్రాహ్మణులు, కారాబ్రాహ్మణులు, కోటికీబ్రాహ్మణులు, ఘాటియాబ్రాహ్మణులు, తేలీబ్రాహ్మణులు, దాజపండాబ్రాహ్మణులు, పండా బ్రాహ్మణులు, దేవతా పండాబ్రాహ్మణులు, నందబ్రాహ్మణులు, నిశంకబ్రాహ్మణులు, పళోలబ్రాహ్మణులు, పర్ణగాపా బ్రాహ్మణులు, పాడియా బ్రాహ్మణులు; మిశ్రబ్రాహ్మణులు:— మారీబ్రాహ్మణులు, వహాశ బ్రాహ్మణులు, వాఘ్రబ్రాహ్మణులు; కాసీనబ్రాహ్మణులు:— శతపస్తి బ్రాహ్మణులు, శిష్టకారోణోబ్రాహ్మణులు, సాంతో బ్రాహ్మణులు అనియు కలరు: చూ, బ్రాహ్మణులు.

ఉత్తమలోకప్రాప్తిరహితుఁడు. పా. ఎల్లప్పుడు కూడాన్నమును తిని బలిసియున్న వాఁడు. ఇతఁడెల్లప్పుడు వేదమును పఠించుచున్నను, జపమును హోమమును సలుపుచున్నను ఉత్తమలోక ప్రాప్తి లేనివాఁడు అగును.

ఉత్తరధ్రువము. పా. (నార్తుపోల్.)

ఉత్తరరామాయణము పా. ఈగ్రంథకర్త — కంకంటిపాపరాజు (18 శతాబ్ది.)

ఉత్తరహరివంశము పా. ఈ గ్రంథకర్త నాచన సోమనాథుఁడు (14 శతాబ్ది)

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము. పా. ఈగ్రంథకర్త.—తక్కెళ్ళపాటి లింగన. (18శతాబ్ది.)

ఉత్తరాధికారము. పా. వారసత్వము, దాయాధికారము, వంశపారంపర్యము.

ఉత్తేజకము. పా. తాపజనకము.

ఉత్తేజకౌషధము. పా. (స్టిమ్యులెంట్)

ఉదాహరణానుమతసిద్ధాంతము. పా ప్రతిష్ఠాపనము, విశేషపరీక్షాపూర్వక సాధారణానుమానము.

ఉదూఖలసంధి. పా. ఉఖలాముసలసంధి.

ఉద్భటారాధ్యచరిత్రము. పా. ఈగ్రంథకర్త.- తెనాలి రామలింగకవి (16 శతాబ్ది.)

ఉన్నవ యోగానందసూరి. పా. ఇతనిగ్రంథము.- పద్మినీపరిణయము.

ఉపజాతి. పా. అంతర్జాతి, తెగ.

ఉపజిహ్వక. పా. గొంతులోని గదవలు.

ఉపధాతువులు. పా. మనమేయుద్భిజ్జము నయి న ను స మూ ల ము గ దీ సి ర సా య న పృథక్కరణముఁ జేసినయెడల నందు సామాన్యముగా నీక్రింది మూలద్రవ్యములుఁ గానఁ నగును. ఉపధాతువులు:— కర్బనము, అమ్లజని. ఉదజని, నత్రజని, గంధకము, భాస్వరము, హరినము; ధాతువులు:—ఖటికము, లోహము, పొటాసియము, సోడియము, మగ్నము. ఇవిగాక కొన్నిటిలో సైలము, అదము, మాంగనము గూడ అప్పుడప్పుడు స్వల్పముగా నుండును.

ఉపపత్రము. పా. కణుపుపుచ్ఛము. (స్టిప్యూల్.

ఉపశమనస్నానము. పా. అతపస్నానము వల్ల

గలిగిన యన్యపదార్థము. అన్యపదార్థము ఉపపదార్థ మాశ్రయించినచో దిగిపోవును.

ఉపరిస్థాపనము. పా. ఆచ్ఛాదనము.

ఉపాధ్యాయ బ్రాహ్మణులు. పా. పంచగౌడులలో నొకతెగయగు కన్యాకుబ్జములలోని యొకతెగవారు, యజుర్వేదులు. కృషిజీవనపరులు: చూ, బ్రాహ్మణులు.

ఉపాస్థి. పా. (కార్టిలేజ్.) తరుణాస్థి, కోమలాస్థి, కూర్చ.

ఉభయతీర్థపవిత్రుఁడు. నీటిని మెరకను రెంటిని తాఁకుచు ఆచమనమొనర్చినవాఁడు.

ఉరఃకుహరము. పా హృదయకుహరము.

ఉరిచిబ్రాహ్మణులు. పా. శైవబ్రాహ్మణులలోని కర్ణాటకులలో నొకతెగవారు: చూ, బ్రాహ్మణులు.

ఉరిజాతకుఁడు పా. 1 కుజుఁడు షష్టసప్తమాధిపతులతోఁగలిసి, పాపులచేఁ జూడఁబడి, శుభసంబంధములేక వీనికిదశవచ్చినను; 2. సింహము లగ్నమై శని, కుజ, బుధ, రవి, రాహువులు ద్వితీయమందుండి, శుభగ్రహసంబంధములేక రాహు మహాదశ వచ్చినప్పుడును; 3. ద్వితీయ షష్టమాధిపతులు రాహువుతోఁగాని, కేతువుతోఁగాని కూడి షష్టాష్టమ ద్వాదశములలో నుండి శుభసంబంధములేక వీరిదశ వచ్చినప్పుడును; 4 షష్టమాధిపతి శుక్రునితోఁ గూడి రవి, రాహు, శనులలో నొకనిచేఁ జూడఁబడి, శుభసంబంధములేక, క్రూరాంశలయందుండి వీరిదశలు వచ్చినప్పుడును; 5. అష్టమాధిపతి యందుద్రేక్కాణము పాశ. భుజంగ, నిగళ సంజ్ఞలుఁ గలిగియుండినదైనను; 6. అష్టమాధిపతియందు ద్రేక్కాణాధిపతి శని రాహువులతోఁగూడి శుభసంబంధములేక వారిదశలు వచ్చినప్పుడును; 7. దశమాధిపతి శనికుజులతోఁ గలిసి, సప్తమమునను న్నను, శనిచేఁజూడఁబడినను ఉరిదీయుట సంభవించును.

ఉరోనాళిక. పా. అమరసవాహిని.

ఉల్కలు. పా. (షూటింగ్ స్టార్స్.)

ఉషఃకాలము. పా. (ట్విలైట్.)

ఉషాకళ్యాణము. పా. ఈ గ్రంథకర్త—కైపమాయనకవి. (18 శతాబ్ది.)

ఊ.

ఊరుద్వయము. అం. హస్తక్షేత్రములు పదుమూఁడింటిలో నొకటి. చూ, హస్తక్షేత్రములు.

ఊరులు. అం. మధ్యమక్షేత్రములు అయిదింటిలో నొకటి: చూ, మధ్యమక్షేత్రములు.

ఊరువృత్తము. అం. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

ఊరూక్రియలు. అం. వలితము, కంపితము, స్తంభితము, ఉద్వర్తితము, వివర్తితము. (5.)

ఊర్ణనాభము. అం అసంయుతహస్తములు అయిదింటిలో నొకటి: చూ, అసంయుతహస్తములు.

ఊర్ధ్వగము. అం. హస్తప్రచారములు పదునైదింటిలో నొకటి: చూ, హస్తప్రచారములు.

ఊర్ధ్వజానువు. అం. 1. ఆకాశచారులు పదునారింటిలో నొకటి: చూ, ఆకాశచారులు; 2. కరణములు నూటయెనిమిదింటిలో నొకటి: చూ, కరణములు.

ఊర్ధ్వపుండ్రధారణము. పా. వర్ణన—"క. విను మూర్ధ్వపుండ్రధారణ, మొనరించినయట్టి భూసురోత్తముఁడు జగం, బునఁ బెల్లుఁబూజ్యుఁడై శుద్ధి, ననుపమ సురయానమెక్కి హరిపురి కరుగున్‌. క. తిరుమణివెట్టిన సద్విజు, వదనఁ జూచిన వణఁగుఁ బాపవర్గంబెల్లం, గరమర్థి జేరి మ్రొక్కినఁ, బరికింపఁగ సకల పాపములుఁ జెందుననా." పద్మ. ఉ, ఖ, ఆ. ఏకాది

వారలైనను, భూజనములు నుతింప భూతిం బూనినమాత్రం, దేజమున సర్వమానవ. భూజితులై శివపదంబుఁ బొందుదురనఘా" (బ్రహ్మోత్తరఖండము. ౮, అ.

ఊర్ధ్వమండలము. అం. నృత్తహస్తములు ఇరువది తొమ్మిదింటిలో నొకటి: చూ, నృత్తహస్తములు.

ఊర్ధ్వము. అం. 1 బాహుపరిచారములు పదింటిలో నొకటి: చూ, బాహుపరిచారములు; 2 హస్తక్షేత్రములు పదుమూఁడింటిలో నొకటి: చూ, హస్తక్షేత్రములు.

ఊర్ధ్వముఖము అం హస్తపరిచారములు పన్నెండింటిలో నొకటి: చూ, హస్తపరిచారములు.

ఊర్ధ్వానేకప్రోధి. అం అశ్వముయొక్క చిత్రవర్ణములు ముప్పదింటిలో నొకటి: చూ, చిత్రవర్ణములు.

ఊర్ధ్వప్రేంఖము. అం. సంచారివర్ణగతాలంకారములు ఇరువదియైదింటిలో నొకటి: చూ, సంచారివర్ణగతాలంకారములు. (చూ, అలంకారము. 3.)

ఊర్ధ్వకాష్ఠి. పా. జంఘకాష్ఠి. (హైబోజ.)

ఋ.

ఋగ్వేదకవి వేంకటాచలకవి. పా ఇతని గ్రంథము చంపూరామాయణము (17. శతాబ్ది.)

ఋతువులేర్పడు విధము. ప. (ది సీజన్సు.) భూమి తన కక్ష్యమీఁద సూర్యునిచుట్టును తిరుగునప్పుడు దానియక్షము కక్ష్యకు 66½ అంశములు వంగి సదాసమానాంతరముగా నుండుటచేత ఋతువు లెట్లేర్పడుచున్నవో చూతము. భూమి తన అక్షముమీఁద తిరుగునప్పుడు సూర్యునివైపుగల అర్ధభాగమునకే సూర్యుని వేఁడిమియు, వెలుతురును గలుగుచున్నవి. దూరముననున్న అర్ధభాగము అంధకారములోనుండి వేఁడిమిని పొందుటలేదు. ఇట్లు సూర్యునినుండి భూమిమీఁదఁ బడు వేఁడిమి, సూర్యుఁడు ఆకాశమునందు ఎత్తుగానున్నప్పుడు ఎక్కువగానుండును. సూర్యకిరణములు ఎక్కువఓరలనుండి భూమిమీఁద పడినప్పుడు భూమికి తగులువేఁడిమి చాల తక్కువగుచున్నది. మఱియు సూర్యుఁడు చాలకాలము భూమిమీఁద ప్రకాశించునప్పుడు. చాలవేఁడిమి భూమిమీఁదపడుటచే భూమి యధికముగా వేఁడెక్కును. ఈసంగతులను జ్ఞాపకముంచుకొని భూమియొక్క [illegible] గమనస్థానములఁగూర్చి చర్చింతము. ఉత్తరార్ధగోళమునందలి మార్పులను చూతము. మార్చి 21 వ, తేదీని సంభవించు మహావిషువత్తునందు భూమియొక్క రెండు ధ్రువములును సూర్యునికి సమానదూరముననున్న 1 వ స్థానమునందు పగలును, రాత్రియును సమాన పరిమాణము గలిగియున్నవి. ఈస్థానమును వదలి రెండవస్థానమగు కర్కాటక సంక్రాంతి స్థానమువద్దకు పోవుకొలఁది, క్రమక్రమముగా ఉత్తరధ్రువము సూర్యునివైపు వంగుటచే పగటి పరిమాణము క్రమక్రమముగా రాత్రికంటె నెక్కువగుచువచ్చును. మఱియు క్రమక్రమముగా మధ్యాహ్నసూర్యుఁడు ఆకాశమునందెక్కుచుండును. ఈరెండు కారణములచేతను మార్చి 21 మొదలు జూను 21 వఱకును, దినదినమును వేఁడిమి ఎక్కువగుచుండును. ఈ మూఁడు నెలలకును వసంతఋతువు (స్ప్రింగు) అనిపేరు; పగలు రాత్రికంటె నెక్కువగుటచే పగలు వేఁడియెక్కినది రాత్రి చల్లఁబడుదానికంటె నెక్కువయి. ఇట్లు క్రమక్రమముగాఁ జెందినవేఁడిమి అభివృద్ధిఁజెందుచున్నది కర్కాటకసంక్రాంతియగు 2 స్థానమునుండి హారిపదమగు 3 వ స్థానమును

చేయులోపల, భూమియొక్క ఉత్తరధ్రువము, క్రమక్రమముగా సూర్యునినుండి దూరమగుచుండియు, దక్షిణ ధ్రువముకంటె సమీపముననుండుటచే, పగలు రాత్రికంటెను ఎక్కువగనేయుండి, భూమిమీఁదబడు వేఁడిమి యొక్కయు మిగుల ఎక్కువయినది క్రమక్రమముగా తగ్గుచు, 3 వ స్థానమును చేరునప్పటికి రెండు ధ్రువములును సూర్యునికి సమదూరములోనుండి పగలును రాత్రియు సమపరిమాణముగలవగుచున్నవి. ఈ మూఁడు నెలలును గ్రీష్మఋతువు; 3 వ స్థానమునుండి నాలవ స్థానమునకు పోవునప్పుడు దక్షిణధ్రువము క్రమక్రమముగా సూర్యునిసమీపమునను ఉత్తరధ్రువము సూర్యునికి దూరముగను, వంగుటచే రాత్రులు పగటికంటె యెక్కువగుటయు, మధ్యాహ్నసూర్యుఁడు ఆకాశమునవింకను దిగుటయు, ఈరెండు కారణములచేతను వేఁడిమి చాలవఱకుతగ్గి దినములు చల్లఁబడుటయు తటస్థించుచున్నది. హరిపదమగు మూఁడవస్థానమునుండి మకర సంక్రాంతియగు నాలవస్థానమునకు భూమిపోవుటకు పట్టు మూఁడు నెలలకును శరదృతువు (ఆటము) అనిపేరు; 4 వ స్థానమునుండి మొదటిస్థానమునకు వచ్చునప్పుడు దక్షిణధ్రువము సూర్యుని సమీపమునకు క్రమక్రమముగా వచ్చినను ఉత్తరధ్రువముకంటె సూర్యునికి సమీపమున నుండుటచే చలి నానాట వృద్ధియైనది క్రమక్రమముగా క్షీణించును. ఈ మూఁడు నెలలును శీతకాలము. హేమంతఋతువనిపేరు; ఉత్తరధ్రువము సూర్యునికి సమీపముగానున్నప్పుడు, దక్షిణధ్రువము దూరముగానుండుటచేతను, ఉత్తరార్థగోళమునందు పగలు రాత్రికంటె దీర్ఘముగానున్నప్పుడు దక్షిణార్థగోళములో రాత్రిపరిమాణము పగటికంటె నెక్కువగుటచేతను, ఉత్తరార్థగోళమున గ్రీష్మఋతువుగానున్న కాలమందు, దక్షిణార్థగోళమున హేమంతఋతువుగానున్నది. ఇటులనే యితరఋతువులను గ్రహించునది. ఈ ఋతుభేదములు సమశీతోష్ణమండలములయందు చక్కఁగా కనఁబడును. [illegible] ఈ ఋతుభేదములును, సూర్యుఁడా యారాసులలో ప్రవేశించు కాలములును పాశ్చాత్యపద్ధతి ననుసరించి వ్రాయఁబడెను. మనవారు రెండు నెలలొక్కొక ఋతువుగా సంవత్సరమును ఆఱు ఋతువులుగా భాగించియున్నారు

ఎ.

ఎజెక్టుమెంటు. ఆం. స్వాధీన భ్రంశనము, ఉద్వాసనము.

ఎడపాటి ఎఱ్ఱనకవి పా. ఇతనిగ్రంథము మల్హాణచరిత్ర.

ఎద్దీనెనఁగొట్టంబునఁగట్టుచున్నట్లు. లో. ఉదా.— "సార్థివుండెద్దీనెననం గొట్టంబునం గట్టింపుము నువాఁడయ్యేనేని లెంకలుకొంకుమాని యిచ్చకువచ్చినట్లు లేనికార్యంబులకు లోఁచి యశోహానింబుట్టించి పరలోకఁ దూలించేయుదురు." (నీతిచంద్రిక.—మిత్రభేదము.) (దున్నపోతు ఈనిన దూడను గట్టుమనినరీతి.)

ఎఱ్ఱనకవి. పా. ఇతని గ్రంథము కాళ్ళక్కకము. (16 శతాబ్ది.)

ఎఱ్ఱమిల్లి లక్ష్మీనారాయణ పా. ఇతనిగ్రంథము వాసవదత్తాపరిణయము. (19 శతాబ్ది)

ఎఱ్ఱాప్రగడ, పా. ఇతని గ్రంథములు.—లక్ష్మీనృసింహావతారము నృసింహపురాణము, హరివంశము, భారతారణ్య పర్వశేషము. (18. శతాబ్ది.)